GOVERNMENT OF TAMIL NADU

పదకొండవ తరగతి

HIGHER SECONDARY FIRST YEAR

చరిత్ర

HISTORY

TELUGU MEDIUM

Department of School Education

Untouchability is Inhuman and a Crime

11th_History_Telugu_Medium_FM.indd 1 25-03-2023 10:12:43

Government of Tamil Nadu

First Edition - 2021

Revised Edition - 2022, 2023

Reprint - 2024

(Published under New Syllabus)

Content Creation

State Council of Educational
Research and Training

© SCERT 2021

Printing & Publishing

Tamil NaduTextbook and
Educational Services Corporation
www.textbooksonline.tn.nic.in

11th_History_Telugu_Medium_FM.indd 2 25-03-2023 10:12:43

ఈ పాఠ్యగ్రంథమును అభ్యసించడం ఎలా?

అభ్యసన లక్ష్యాలు — పాఠ్య పరిధిని పరిచయం చేయును.

పరిచయం — పాఠంలో చర్చింపబోవు అంశాలను పరిచయం చేయును.



శబ్ద సహిత సజీవ చిత్రాలతో ఆచరణాత్మక అభ్యసనానికి విద్యార్థులను ప్రోత్సహించును.



సమాచార పేటికల్లో విద్యార్థులకు పాఠ్యం పట్ల కుతూహలం రేకెత్తించెడి అదనపు సమాచారాన్ని అందించును.

ఇన్ఫోగ్రాఫ్స్ — సంక్లిష్టమైన పాఠ్య భావాలను దృశ్యమాలికలుగా ఇవ్వడం వలన విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభముగా చేరును.

కృత్యములు — విద్యార్థులు వైయుక్తికంగా లేదా సమూహంగా 'ఆచరణ ద్వారా అభ్యసన' చేయుటకు తోడ్పడును.

సారాంశము — పాఠ్యం చివర్లో ఆ పాఠంలోని ముఖ్యాంశాలు పునశ్చరణ చేయబడును.

మూల్యాంకనము — స్వీయ అధ్యయనానికి, స్వీయ మూల్యాంకనానికి తోడ్పడును.

పదకోశము — పాఠంలోని కీలక పదాలు మరియు క్రొత్త సాంకేతిక పదాలకు అర్థం, భావం ఇవ్వబడియుండును.

పరిశీలనా గ్రంథాలు — క్షుణ్ణమైన విస్తార అభ్యసనానికి తోడ్పడు ఆధార గ్రంథాలు మరియు అంతర్జాల వనరుల జాబితా.

అంతర్జాల కృత్యము — సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అభ్యసన చేయుట. తద్వారా విద్యార్థులకు పాఠ్యసంబంధిత అంతర్జాల/ డిజిటల్ వనరుల సాయంతో అభ్యసనా సౌలభ్యత చేకూరును.

11th_History_Telugu_Medium_FM.indd 3 25-03-2023 10:12:43

విషయసూచిక

అధ్యాయములు	పాఠ్యశీర్షిక	పుట సంఖ్య	నెల
1	ప్రాచీన భారతదేశం: ప్రారంభం నుండి సింధు నాగరికత వరకు	1	జూన్
2	ప్రాచీన భారతదేశం: తామ్రశిలాయుగం, బృహత్ శిలాయుగం, ఇనుప యుగం మరియు వేదకాల సంస్కృతులు	23	జూన్
3	ప్రాదేశిక రాజ్యములు మరియు నూతన మతముల ఆవిర్భావము	44	జూన్
4	రాజ్యములు మరియు సామ్రాజ్యముల ఆవిర్భావం	60	జూలై
5	దక్షిణ భారతదేశంలో సామాజిక క్రమవికాసం	80	జూలై
6	మౌర్యులకు తర్వాత రాజకీయాలు మరియు సమాజం	96	జూలై
7	గుప్తులు	110	జూలై & ఆగస్టు
8	హర్షుడు మరియు ప్రాంతీయ రాజ్యాల ఆవిర్భావము	127	ఆగస్టు
9	దక్షిణ భారతదేశంలో సాంస్కృతిక అభివృద్ధి	142	ఆగస్టు
10	అరబ్బులు మరియు తురుష్కుల రాక	162	ఆగస్టు
11	తరువాతి చోళులు మరియు పాండ్యులు	187	సెప్టెంబరు
12	బహమనీ మరియు విజయనగర రాజ్యములు	211	అక్టోబరు
13	సాంస్కృతిక సమ్మేళనం: భారతదేశములో భక్తి ఉద్యమము	228	అక్టోబరు
14	మొఘలు సామ్రాజ్యము	239	అక్టోబరు
15	మరాఠీయులు	270	అక్టోబరు & నవంబరు
16	ఐరోపీయుల రాక	291	నవంబరు
17	బ్రిటీష్ పరిపాలన యొక్క ప్రభావములు	317	నవంబరు
18	ఆంగ్లేయ పాలనకు ప్రారంభకాల ప్రతిఘటనలు	335	నవంబరు & డిసెంబరు
19	ఆధునికత వైపు	358	డిసెంబరు
	కాలమాన పట్టిక	372	
	పదకోశము	376	

K80JV

E-book

628BE

Assessment

11th_History_Telugu_Medium_FM.indd 4 25-03-2023 10:12:44

అధ్యాయము

1

ప్రాచీన భారతదేశం: ప్రారంభం నుండి సింధు నాగరికత వరకు

అభ్యసన లక్ష్యాలు

- భారతదేశంలో శిలాయుగపు మానవులను గురించి తెలుసుకొనుట.
- భారతదేశంలో ప్రాచీన శిలాయుగం మరియు మధ్య శిలాయుగం నాటి సమాజం గురించి అర్థం చేసుకొనుట.
- నవీన శిలాయుగపు పురోగతి, ప్రాముఖ్యతను అధ్యయనం చేయుట.
- సింధు సంస్కృతి యొక్క విశిష్ట లక్షణాలను గురించి పరిజ్ఞానం పొందుట.

పరిచయం

భారతదేశంలో ప్రాచీన కాలం నుండే సంస్కృతి మరియు నాగరికతలు అభివృద్ధి చెందిన ఆధారాలు ఉన్నవి. ప్రాచీన శిలాయుగం నుండే భారతదేశంలో వివిధ మానవ సమూహాలు వివిధ కాలాలలో వలసలు వెళ్ళి, సాంస్కృతిక అంశాలను ఆకళింపు చేసుకొని, విభిన్న జీవావరణ ప్రాంతాలను ఏర్పరచిరి. ప్రతి సమూహం వారి నివాస ప్రాంతంలో తమ జీవనశైలిని అనుసరించి వారి సొంత సంస్కృతిని పెంపొందించి, తర్వాత విభిన్న ఆచారములు మరియు పద్ధతులు ఏర్పరచిరి. ఆహారం కొరకు అడవులలో సంచార జీవనం చేయుట నుండి క్రమంగా మానవులు సింధు ప్రాంతంలో కంచుయుగం నాటి పరిపక్వ జీవన దశకు చేరుకొనిరి.

భారతదేశ చరిత్రలో శిలాయుగం నాటి ప్రారంభదశ నుండి సింధులోయ నాగరికత పతనం వరకు ఈ అధ్యాయం దృష్టి సారిస్తున్నది. ఇది నవీన శిలాయుగ సంస్కృతి గురించి కూడా వివరిస్తున్నది.

ఆధారములు (Sources)

ఈ సుదీర్ఘకాల భారతదేశ చరిత్రను అవగతం చేసుకోవడానికి పురావస్తు అవశేషాలు ఎంతగానో ఉపకరిస్తాయి. పురావస్తు ప్రదేశాలు, భూగర్భ అవక్షేపములు, జంతువుల ఎముకలు మరియు శిలాజములు, రాతి పనిముట్లు, ఎముకల పనిముట్లు, శిలలపై కనిపించిన చిత్రలేఖనాలు మరియు కళాకృతులు వీటిలో ముఖ్యమైనవి. ఈ కాలంలో ఎటువంటి లిఖిత ఆధారములు లేవు. కానీ, హరప్పా ప్రజలు ఉపయోగించిన లిపిని ఇప్పటికీ చదువలేకపోతున్నాము.

శిలాయుగపు ప్రజలు మరియు వారి పర్యావరణ సంబంధాలను అర్థం చేసుకోవడానికి జంతు (Fauna) మరియు వృక్ష (Flora) అవశేషాలు ముఖ్య ఆధారములు. నల్లబారిన విత్తనాలు, పుప్పొడి, వృక్షాల శిలాజములు వంటి ఆధారములు శిలాయుగపు ప్రజలు అనుసరించిన వ్యవసాయ పద్ధతులను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుచున్నవి.

మానవ జన్యువులు కూడా చరిత్ర పూర్వయుగపు మానవులను గురించి తెలుసుకోవడానికి ఎంతగానో ఉపకరిస్తుంది. మైటోకాండ్రియా DNA (mt-DNA) అధ్యయనం చరిత్ర పూర్వయుగపు వలసల గురించి సమాచారం అందిస్తున్నది. చరిత్ర పూర్వ యుగపు కాలం నాటి ఎముకల నుండి సేకరించిన DNA ను ఉపయోగించి శాస్త్రవేత్తలు పురాతన మానవ విస్తరణ గురించి అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

చరిత్రకు మరో ముఖ్య ఆధారం భాష. ఇండో–ఆర్యన్, ద్రావిడ, ఆస్ట్రో–ఆసియాటిక్ మరియు టిబెటో–బర్మన్ భాషా కుటుంబాలు భారతదేశంలో విరాజిల్లాయి. భారతదేశ చరిత్రలో ఈ భాషలు వివిధ దశలలో జరిగిన వలసల కాలంలో రూపొంది అభివృద్ధి చెందాయి.

11th_History_Telugu_Medium_Unit_1.indd 1 28-02-2023 13:45:39

1.1 చరిత్ర పూర్వయుగపు భారతదేశం (Pre-historic India)

లిపి అభివృద్ధి చెందని కాలాన్ని చరిత్ర పూర్వ యుగం అంటారు. దీనిని శిలాయుగము అని కూడా అందురు. చరిత్ర పూర్వయుగం గురించి చెప్పుకోవాలంటే మనం దక్షిణ ఆసియా మొత్తాన్ని అంటే భారతదేశం, పాకిస్తాన్, శ్రీలంక, నేపాల్ మరియు బంగ్లాదేశ్‌లను సంపూర్ణంగా పరిగణనలోకి తీసుకోవాలి.

ప్రాచీన కాలపు మానవ పూర్వీకులు మొట్టమొదటగా ఆఫ్రికాలో ఆవిర్భవించి, తరువాత ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు వలస వెళ్ళి ఉండవచ్చు. ఆఫ్రికా నుండి మొదట వలస వెళ్ళిన ప్రాచీన మానవ పూర్వీకులు హోమో ఎరిక్టస్ (*Homo erectus*). 20వ శతాబ్దపు చివరి నాటికి చరిత్ర పూర్వయుగపు కాలాన్ని లెక్కించుటకు ఒక మిలియన్ సంవత్సరాలకు ముందు కాలాన్ని (MYR) పరిగణనలోకి తీసుకొన్నారు. కానీ, భారతదేశంలో ప్రాచీన మానవులు ఒకటి నుండి రెండు మిలియన్ల మధ్యకాలంలో జీవించినట్లు ఇటీవలి పరిశోధనలు తేటతెల్లం చేస్తున్నాయి.

సాధారణంగా లిపి ఆవిష్కరణకు ముందు కాలాన్ని శిలాయుగం, కంచు యుగం మరియు ఇనుప యుగం అని మూడు భాగాలుగా విభజించవచ్చును. కావున, వారు ఉపయోగించిన వస్తువుల ఆధారంగా (ఉదాహరణకు బూడిద రంగు మట్టి పాత్రల సంస్కృతి లేక ఇనుప యుగపు సంస్కృతి) లేదా భౌగోళిక ప్రాంతం (సింధు) లేదా మొదటగా గుర్తించిన ప్రాంతం (ఉదాహరణగా అచేలియన్ లేదా హరప్పా) ఆధారంగా సంస్కృతులను గుర్తించిరి.

చరిత్రలో ప్రాచీన కాలాన్ని పాత రాతియుగం లేక ప్రాచీన శిలాయుగం (Palaeolithic Age) అని పిలిచిరి. ఈ కాలాన్ని క్రింది విధంగా విభజించిరి.

- దిగువ ప్రాచీన శిలాయుగ సంస్కృతి
- మధ్య ప్రాచీన శిలాయుగ సంస్కృతి
- ఎగువ ప్రాచీన శిలాయుగ సంస్కృతి

ప్రాచీన శిలాయుగం తరువాత కాలాన్ని మధ్య శిలాయుగం (Neolithic Age) అని పిలిచెదరు. మధ్య శిలాయుగం తర్వాత కాలాన్ని నవీన శిలాయుగం (Mesolithic Age) అని పిలిచెదరు. ఈ కాలంలో పశుపోషణ, మొక్కలు పెంపకం అభివృద్ధి చెంది, ఆహార ఉత్పత్తికి దారితీశాయి. ఈ సంస్కృతుల వర్గీకరణ స్తరశాస్త్రం (stratigraphic), కాలక్రమానుగత మరియు శిలల (రాతి పనిముట్లు) ఆధారంగా చేయబడినది.

దిగువ ప్రాచీన శిలాయుగ సంస్కృతి

ప్రాచీన శిలాయుగ కళాకృతులు భారత ఉపఖండంలోని వివిధ ప్రాంతాల నుండి లభ్యమైనవి. దిగువ ప్రాచీన శిలాయుగపు కాలం నాటి మానవ పూర్వీకులగు హోమో ఎరిక్టస్ భారతదేశంలో నివసించినట్లు భావిస్తున్నారు. ప్రాచీన శిలాయుగపు మొదటి పనిముట్లను 1863లో రాబర్ట్ బ్రూస్ ఫుటే చెన్నై సమీపం పల్లావరంలో గుర్తించెను. దక్షిణ భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో ఇతడు పరిశోధనలు చేపట్టి, అనేక చరిత్ర పూర్వ యుగపు స్థలాలను గుర్తించెను. దీనికి తరువాత భారతదేశంలో అనేక ప్రాంతాలలో ప్రాచీన శిలాయుగ ప్రాంతాలను గుర్తించి త్రవ్వకాలు చేపట్టిరి.

రాతి పనిముట్లు (Lithic Tools)

చరిత్ర పూర్వయుగపు అధ్యయనం ప్రధానంగా రాతి పనిముట్లుపై ఆధారపడి ఉంటుంది. రాతి పనిముట్లు లభ్యమయ్యే ప్రాంతాల ఆధారంగా చరిత్ర పూర్వయుగ ప్రాంతాలను గుర్తిస్తారు. పూర్వీక మానవులు పెద్ద రాతిబండల నుండి కఠిన రాతిని ఉపయోగించి గులకరాళ్ళను, చెక్కుడు రాళ్లను తయారు చేసారు. ఈ విధంగా పెద్ద బండరాళ్ళను తొలిచి రాతి గొడ్డళ్ళను, రాతి మచ్చు కత్తి, రాతి కత్తులు వంటి వాటిని తయారు చేసిరి. చరిత్ర పూర్వయుగపు

అటవీ మరియు పెంపుడు వృక్ష – జంతు జాతులు
వన్య మరియు పెంపుడు వృక్ష – జంతు జాతులు సాధారణంగా స్వతంత్రంగా పెరుగుతాయి. అయితే, వాటిని పెంచుకునేటప్పుడు వాటి జీవన విధానం మరియు భౌతిక లక్షణాలు (స్వయం ఉత్పత్తి వంటివి) మారుతాయి. అదేలాగా, పెంపుడు మొక్కల విత్తనాల పరిమాణం చిన్నవిగా మారుతాయి. పెంపుడు జంతువుల విషయంలో అది వాటి క్రూరత్వాన్ని కోల్పోతాయి.

11th_History_Telugu_Medium_Unit_1.indd 2 28-02-2023 13:45:39

అచేలియన్ మరియు సోహనియన్

పరిశోధనల ఆధారంగా భారతదేశంలో రెండు స్వతంత్ర సాంప్రదాయ పరిశ్రమలు గుర్తించబడినవి. అవి: చేతి గొడ్డళ్ళు (అచేలియన్) మరియు నున్నటి గుండురాళ్ళు మరియు కత్తెర రాళ్ళు (సోహనియన్). సోహన్ పరిశ్రమలో మచ్చు కత్తి మరియు మచ్చు రాళ్ళను మాత్రమే ఉపయోగించిరి. పాకిస్తాన్‌లోని సోహన్ నదీ లోయ ప్రాంతంలో విరాజిల్లుట వలన ఈ పరిశ్రమకు సోహన్ పరిశ్రమ అని పేరు వచ్చినది. ఈ రెండు సంస్కృతి సాంప్రదాయాలను ఏ కాలంలో కూడా విభిన్నమైనవిగా పరిగణించుటకు వీలుకాదు. సోహన్ పరిశ్రమలో అచేలియన్ పనిముట్లు లభ్యమైనందున, సోహన్ పరిశ్రమ స్వతంత్రమైనది కాదని ఇటీవలి అధ్యయనాలు తేటతెల్లం చేస్తున్నాయి.

మానవుల పనిముట్లను పరిశీలిస్తే చక్కటి ఆలోచనతో, సరైన రూపంలో మరియు అత్యున్నత జ్ఞానంతో సమర్థవంతమైన నైపుణ్యంతో రూపొందించినట్లు అర్థమవుతుంది. వారు ఈ పనిముట్లను జంతువుల వేటకు, వాటిని వధించుటకు, వాటి చర్మం వొలుచుటకు, ఎముకలలోని మూలుగ కోసం వాటిని విరుచుటకు, దుంపలు మరియు మొక్కలు నుండి ఆహార సేకరణ కొరకు ఉపయోగించేవారు.

ప్రాచీన శిలాయుగపు పరిశ్రమలు తొలి, మధ్య మరియు మలి అచేలియన్ పరిశ్రమలుగా విభజింపబడినవి. తొలి అచేలియన్ పనిముట్లలో బాహు పలకాలు, అండాకారములు, రాతి గొడ్డళ్ళు, మచ్చు కత్తులు మరియు కత్తెర రాళ్ళు ముఖ్యమైనవి.

అచేలియన్ సాంప్రదాయం భారతదేశంలోని పశ్చిమ కనుమలు, తీర ప్రాంతాలు, ఈశాన్య భారతదేశంలో కానరాలేదు. అత్యధిక వర్షపాతమే దీనికి కారణమై ఉండవచ్చును. అనానుకూల పరిస్థితులు మరియు ముడిపదార్థముల కొరత ఈ ప్రాంత విస్తరణకు అడ్డు అయివుండవచ్చును. కావున, ఈ ప్రాంతాలలో నివాసం ఏర్పరచుటకు చరిత్ర పూర్వయుగపు మానవులకు అవసరం ఏర్పడకపోయి ఉండవచ్చు. ఈ స్థలాలు చాలా వరకు మధ్య భారతదేశం, ఆగ్నేయ భారతదేశం (చెన్నై) లో కనిపించును. ఇవి అధిక వర్షపాతం పొందేవి. కావున, సతతహరితంగా అధిక వనరులతో విరాజిల్లినవి.

విస్తరణ (Distribution)

దిగువ ప్రాచీన శిలాయుగపు పనిముట్లు గంగానదీ తీరంలోని కొన్ని ప్రాంతాలు, దక్షిణ తమిళనాడు మరియు పశ్చిమ కనుమలలోని పర్వత ప్రాంతాలు తప్ప భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో లభ్యమైనవి. చెన్నై సమీపంలోని అత్తిరంబాక్కం, పల్లావరం మరియు గుడియం, కర్ణాటకలోని హన్స్గీ, ఇసాంపూర్ మరియు మధ్యప్రదేశ్‌లోని భీంభెట్కా కొన్ని ముఖ్యమైన ప్రాచీన శిలాయుగపు ప్రాంతాలు. ఇక్కడ అచేలియన్ పనిముట్లు లభ్యమైనవి.

కాలానుక్రమం (Chronology)

సుమారు రెండు మిలియన్ల సంవత్సరముల కాలం నాటి నుండి దిగువ ప్రాచీన శిలాయుగం ప్రారంభమైనట్లు ఇటీవలి పరిశోధనలు వెల్లడించాయి. ఈ సంస్కృతి 60 వేల సంవత్సరముల పాటు కొనసాగింది.

మానవ మరియు జంతు శిలాజములు

ఆఫ్రికాలో వలె కాకుండా భారతదేశంలో హోమినిన్ (హోమో సెపియన్స్‌లకు ముందటి పూర్వీకులు) శిలాజముల ఆధారములు చాలా తక్కువ. రాబర్ట్ బ్రూస్ ఫూట్ అత్తిరంబాక్కంలో కనుగొనిన శిలాజానికి సంబంధించిన సరైన సమాచార గ్రంథం ఒకటి కలదు. ఇది ప్రస్తుతం ఎక్కడ ఉన్నదో తెలియరాలేదు. భారతదేశంలో సమగ్రంగా తెలిసిన మానవ శిలాజములు మధ్యప్రదేశ్‌లోని హోషంగాబాద్ సమీపంలో హత్నోరా వద్ద లభించెను. 1982లో బాసల్‌లో సమ్మిళతమై లభ్యమైన హోమిలిన్ పుర్రెలోని ఒక భాగమును భద్రపరిచిరి. దీనిని అర్చాయిక్ హోమోసెపియన్స్ విభాగానికి చెందినదిగా పరిగణించిరి. భారతదేశంలో లభ్యమైన మానవ పూర్వీకుల శిలాజములలో ఇది మాత్రమే కలదు.

ప్రాచీన మానవులు నివసించిన పురాతన పర్యావరణ ప్రాంతాలను అర్థం చేసుకోవడానికి జంతు శిలాజములు ఉపయోగపడుతున్నది. నర్మదా నదీ లోయ ప్రాంతంలో ఎలిఫాస్ నమాడికస్ (చరిత్ర పూర్వయుగపు భీకర దంతాల ఏనుగు),

11th_History_Telugu_Medium_Unit_1.indd 3 28-02-2023 13:45:39



అత్యంత ప్రాచీన హోమోసేపియన్స్ యొక్క పుర్రె శిలాజం.



ఎలిఫాస్ నమాడికస్



బాస్ నమాడికస్/ ఇండియన్ ఎనుబోతులు

స్టీగోడన్ గణేశా (మిక్కిలి పెద్ద ఆకారపు ఏనుగు), బాస్ నమాడికస్ (అడవిదున్న) మరియు (యిక్వస్ నమాడికస్) కనుమరుగు అయిపోయిన గొప్ప గుర్రం వంటి జంతువుల శిలాజాలు లభ్యమైనవి. గుర్రపు దంతాలు, నీటి గుర్రపు ఆధారాలు (ఎనుబోతు(నీల్గై) తో పాటు 17 జంతువుల కాలి గిట్టలు) అత్తిరంబాక్కం నందు కనుగొనబడినది. చరిత్ర పూర్వయుగపు కాలంలో చెన్నై సమీప ప్రాంతంలో బహిరంగ మరియు తేమ గల భూప్రాంతము ఉన్నట్లు దీనిని బట్టి తెలియుచున్నది.

> యిక్వస్ (*Equus*) అనే పదము గుర్రాలు, గాడిదలు మరియు కంచర గాడిద వంటి జంతువుల వర్గాన్ని సూచిస్తున్నది.

జీవన విధానం (Way of Life)

దిగువ ప్రాచీన శిలాయుగ సంస్కృతిలో ప్రజలు జంతువులను వేటాడేవారు. చెట్ల వేర్లను, గింజలు మరియు పండ్లను సేకరించిరి. క్రూర జంతువులు వేటాడి, చంపి మిగిల్చిన జంతువు మాంసాన్ని మరియు ఎముకలను భుజించేవారు. వారు బహిరంగ ప్రదేశాలు, నదీ లోయలు, గుహలు మరియు రాతి గుహలలో నివసించినట్లు మధ్యప్రదేశ్‌లోని భీంభెట్కా మరియు చెన్నై సమీపంలోని గుడియం వద్ద ఆధారములు లభించినవి. హోమోఎరిక్టస్ జాతికి చెందిన చరిత్ర పూర్వయుగపు మానవులకు, ప్రస్తుత మానవ జాతికి చెందిన హోమోసెఫియన్స్ వలె భాషా పరిజ్ఞానం లేదు. వారు కొన్ని శబ్దాలు లేదా పదాలు ఉపయోగించి సంజ్ఞల ద్వారా భావాలను వ్యక్తీకరించిరి. వారు రాతి గొడ్డలిని ఉపయోగించి హస్త లాఘవంతో రాతిని మలిచి, రాతి పనిముట్లను తయారు చేయు పరిజ్ఞానాన్ని కలిగియుండిరి.

మధ్య ప్రాచీన శిలాయుగపు సంస్కృతి

ప్రాచీన కాలం నుండి సుమారు 4 లక్షల సంవత్సరములకు తరువాత శిలా సాంకేతికతలో మార్పులు చోటు చేసుకొన్నవి. మానవ పూర్వీకులలో చీలికలు ఏర్పడినవి. ఈ కాలంలో హోమోఎరిక్టస్ జాతికి చెందినవారు నివసించారు. కొన్ని మధ్య శిలాయుగపు రాతి పనిముట్లయందు ఆధునిక పోకడలు కనిపించును. శారీరక రూపమును చూసినట్లయితే, ఆధునిక మానవుల ఆవిర్భావం సుమారు మూడు లక్షల సంవత్సరాలకు పూర్వం జరిగినట్లు తెలియుచున్నది. భారతదేశంలో మధ్య ప్రాచీన శిలాయుగపు దశను మొట్టమొదటగా హెచ్.డి. సంకాలియా నెవాసా సమీపంలోని ప్రవర నది వద్ద గుర్తించెను. దీని తరువాత ఈ కాలానికి చెందిన అనేక ప్రాంతాలు గుర్తించబడినవి. సుమారు 3.85 లక్షల నుండి 1.72 లక్షల సంవత్సరాల మధ్యకాలమునకు చెందిన మధ్య ప్రాచీన శిలాయుగపు ప్రాంతమును అత్తిరంబాక్కం వద్ద గుర్తించిరి. భారతదేశ మధ్య ప్రాచీన శిలాయుగం, ఆఫ్రికన్ మధ్య ప్రాచీన శిలాయుగపు సంస్కృతి కంటే ప్రాచీనమైనదిగా ఉండవచ్చును.

పరిశ్రమలు మరియు పనిముట్ల రకాలు

మధ్య ప్రాచీన శిలాయుగపు పనిముట్ల రకాలలో రాతి గొడ్డళ్ళు, మచ్చు కత్తులు, చిన్న గొడ్డలి, వధ్యశిలలు, తురుముడి కత్తి, పిడిసాన (బరమా) రాత్రి మొనలు, రాతి బాణాలు మరియు చెక్కిన రాతి కత్తులు ముఖ్యమైనవి. చెక్కుడు రాతి కత్తుల పరిశ్రమ మధ్య ప్రాచీన శిలాయుగంలో ప్రాముఖ్యతను పొందినది. తురుముడి కత్తి, రాతి మొనలు మరియు పిడిసాన

11th_History_Telugu_Medium_Unit_1.indd 4 28-02-2023 13:45:41

(బరమా) వంటి రాతి పనిముట్లను ఈ కాలంలో ఉపయోగించిరి. తురుముడి కత్తిని కొయ్య (కలప) మరియు చర్మం వొలిచే పనిలో ఉపయోగించిరి.

కాలానుక్రమం

భారతదేశంలో మధ్య ప్రాచీన శిలాయుగ సంస్కృతి క్రీ.పూ. (సా.శ.పూ) 3,85,000–40,000 మధ్యకాలంలో కొనసాగినది. ఆఫ్రికా మధ్య శిలాయుగ భారతదేశ మధ్య శిలాయుగ సంస్కృతి ఐరోపాలోని నియాండర్తల్స్‌కు చెందిన హోమో సెఫియన్స్‌కు చెందినది. భారతదేశంలో ఈ జాతికి చెందిన హోమినిన్ శిలాజ ఎముకలు, ఆనవాళ్ళు ఎక్కడా కానరాలేదు.

విస్తరణ

మధ్య ప్రాచీన శిలాయుగపు ప్రాంతాలు నర్మద, గోదావరి, కృష్ణా, యమునా మరియు ఇతర నదీలోయ ప్రాంతాలలో కనిపించెను.

జీవన విధానము మరియు ముఖ్య లక్షణాలు

మధ్య శిలాయుగపు ప్రజలు బహిరంగ ప్రదేశాలు, గుహలు మరియు రాతి గృహాలలో నివసించిరి. వారు వేటాడి ఆహారాన్ని సేకరించిరి. భారతదేశంలో మధ్య ప్రాచీన శిలాయుగపు ముఖ్య లక్షణాలు:

- పనిముట్లు చిన్నవిగా మారెను.
- ఇతర పనిముట్లతో పోల్చినప్పుడు రాతి గొడ్డళ్ళ ఉపయోగం తగ్గెను.
- రాతి పనిముట్లు ఉత్పత్తిలో నైపుణ్యాన్ని ఉపయోగించిరి.
- చెర్ట్, జాస్పర్, ఎర్రస్ఫటికం (చాల్సిడొనీ) మరియు క్వార్ట్జ్ వంటి రాళ్ళను ముడిశిలలుగా వినియోగించుకొనిరి.

ఎగువ ప్రాచీన శిలాయుగపు సంస్కృతి

మధ్య ప్రాచీన శిలాయుగపు సంస్కృతికి తరువాతి దశను ఎగువ ప్రాచీన శిలాయుగ సంస్కృతి అని పిలిచెదరు. ఈ కాలంలో పనిముట్ల సాంకేతికత ఆవిష్కరణ మరియు మానవ పరిజ్ఞాన సామర్థ్య పురోగతి గుర్తుంచుకోదగినవి. సుమారు మూడు లక్షల సంవత్సరాలకు పూర్వం ఉప సహారా ఆఫ్రికా ప్రాంతంలో మొదటగా ఆవిర్భవించిన ఆధునిక మానవులు, సుమారు 60 వేల సంవత్సరముల నాటికి ఆసియాలోని వివిధ ప్రాంతాలకు వలస వెళ్ళి స్థిరపడిరి. వారు అంతకు పూర్వమే అక్కడ ఉన్న ప్రజల ప్రాంతాలను ఆక్రమించి ఉండవచ్చును. ఈ విధంగా ఏర్పడిన సమూహాలే భారతదేశంలో ఎగువ ప్రాచీన శిలాయుగపు సంస్కృతి ఏర్పడడానికి కారణమై ఉండవచ్చును.

రాతి పనిముట్లు మరియు పరిశ్రమలు

ఎగువ ప్రాచీన శిలాయుగపు రాతి పరిశ్రమ కత్తిరెక్క (బ్లేడు) మరియు ఎముకల పనిముట్ల సాంకేతికతపై ఆధారపడి యుండెను. సూక్ష్మరాతి పనిముట్లు (Microliths) ఎగువ ప్రాచీన శిలాయుగంలో ప్రవేశపెట్టబడినవి. ఈ పనిముట్లను వివిధ రకాల సిలికా నిండిన ముడి పదార్థములను ఉపయోగించి తయారు చేసిరి. ఎముకలతో చేసిన పనిముట్లు మరియు జంతు శిలాజాలు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు గుహలలో లభ్యమైనవి.

కాలానుక్రమం

భారతదేశంలో వివిధ ప్రాంతాల వద్ద ఎగువ ప్రాచీన శిలాయుగపు సంస్కృతి కనిపించెను. ప్రస్తుత కాలానికి మునుపు 40,000 నుండి 10,000 సంవత్సరముల మధ్య కాలం ఎగువ ప్రాచీన శిలాయుగమునకు చెందినదిగా చెప్పబడుతున్నది.

విస్తరణ

ఈ కాలంలో ప్రజలు గుహలు మరియు బహిరంగ ప్రాంతాలలో నివసించిరి. కర్ణాటకలోని వెరల్భావి, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు గుహలు, తెలంగాణలోని గోదావరిఖని, మధ్యప్రదేశ్‌లోని "సోన్" నదీలోయ వద్ద గల బఘోర్ I మరియు బఘోర్ III మరియు మహారాష్ట్రలోని పాట్నే మొదలైనవి భారతదేశంలో గల కొన్ని ముఖ్యమైన ఎగువ ప్రాచీన శిలాయుగపు ప్రాంతాలు. శ్రీలంకలో సూక్ష్మరాతి పనిముట్లు మరియు హోమినిన్ శిలాజములు లభ్యమైనవి. పగిలిన ఆస్ట్రిచ్ (నిప్పు కోడి) పక్షి గుడ్లు, గుడ్ల పెంకులు మరియు మణుకులు ఆంధ్రప్రదేశ్‌లోని జ్వాలాపురం, మహారాష్ట్రలోని పాట్నే మరియు శ్రీలంకలోని బటడోంబాలెనా మరియు ఫాహియాన్ గుహలలో లభించెను.

11th_History_Telugu_Medium_Unit_1.indd 5 28-02-2023 13:45:41

ఎగువ ప్రాచీన శిలాయుగపు త్రికోణ శిలాకృతి

ఉత్తరప్రదేశ్‌లోని బాఘోర్ వద్ద కనుగొనబడిన ఎగువ ప్రాచీన శిలాయుగపు శిలాకృతులు భారతదేశంలో మొట్టమొదటి ఆధారంగా గుర్తించబడినది. ఇక్కడ లభ్యమైన ప్రాచీన శిలాయుగపు శిలాకృతి కత్తిరించని రాళ్ళ వృత్తంతో చుట్టుముట్టబడిన ఇసుక చట్టు రాతితో కనిపిస్తున్నది. ఇది ఆధునిక శిలాకృతి రూపంలోనే ఉంటుంది.



ఎగువ ప్రాచీన శిలాయుగపు త్రికోణ శిలాకృతి



సారూప్యమున్న సమకాలీన శిలాకృతి

ఆస్ట్రిచ్ పక్షి గుడ్డు చిప్పలు

భారతదేశంలోని చరిత్ర పూర్వయుగపు ప్రాంతాలలో కొన్ని ఆస్ట్రిచ్ పక్షి ఆనవాళ్ళు లభ్యమైనట్లు ఆధారములు ఉన్నవి. ఈ పక్షి గుడ్ల చిప్పలను ఉపయోగించి మణులను తయారు చేసేది. వీటిలో పాట్నేలో లభించినవి 25 వేల సంవత్సరాలకు ముందు నాటివి. ఇవి భీంభెట్కా మరియు పాట్నేలో లభించెను.



మహారాష్ట్రలోని పాట్నేనందు లభ్యమైన ఎగువ ప్రాచీన శిలాయుగపు కాలం నాటి ఆస్ట్రిచ్ పక్షి గుడ్డు చిప్పలు

జీవన విధానము మరియు ముఖ్య లక్షణాలు

ఎగువ ప్రాచీన శిలాయుగంనాటి కళ చిత్రలేఖన రూపంలో బయల్పడినది. ఈ కాలంనాటి మణులు మరియు ఆభరణాలు కూడా లభ్యమైనవి. రాతి కత్తుల పరిశ్రమ ఈ కాలంలో పురోగతి సాధించెను. భీంభెట్కాలో లభించిన కొన్ని పచ్చరంగు చిత్రలేఖనాలు ఎగువ ప్రాచీన శిలాయుగం నాటివిగా పురావస్తు ఆధారాలు తెలుపుతున్నాయి.

మధ్య శిలాయుగపు సంస్కృతి

మధ్య శిలాయుగపు కేంద్రాలు భారతదేశంలో అనేక ప్రాంతాలలో కనిపించెను. ఇవి తీర ప్రాంతాల నుండి కొండ ప్రాంతాల వరకు, ఇసుక తిన్నెలు, రాతి గుహలు, డెల్టా ప్రాంతాలు, సరస్సు ప్రాంతాలు, అటవీ ప్రాంతాలు, కొండలు మరియు పర్వత ప్రాంతాలు, రాతి గుట్టలు మరియు సముద్రతీర ప్రాంతాలు వంటి వివిధ పర్యావరణ ప్రాంతాలలో కనిపించెను.

భారతదేశంలో మధ్య శిలాయుగపు ప్రాంతాలు పైస్రా (బీహార్), లాంగ్‌నజ్ (గుజరాత్), బఘోర్ – II , చోపాని మండో, సరయ్ నహర్ రాయ్, మహా దహా మరియు ధండమా (అన్నియూ ఉత్తరప్రదేశ్), సంకనకల్లు (ఆంధ్రప్రదేశ్), కిబ్బనహళ్ళి (కర్ణాటక) నందు కనిపించెను. రాతి గుహలు లెహకియా, భగైకోర్, ఆధంఘర్ మరియు భీంభెట్కా వద్ద కనుగొనబడెను.

ముంబై సముద్రతీర ప్రాంతాలు, తమిళనాడులోని తూత్తుకుడి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం తెరీ ప్రాంతాలలో మధ్య శిలాయుగపు ఆధారాలు లభ్యమయ్యెను.

తెరీ (Teri): ఇసుక తిన్నెల వలన ఏర్పడిన తీరప్రాంత భూభాగాన్ని తెరీ అందురు. ఈ భూస్వరూపాలు మంచు యుగపు ద్వితీయార్థంలో ఏర్పడి ఉండవచ్చును.

శీతోష్ణస్థితి (Climate)

మంచు యుగానికి తరువాత ఏర్పడిన భూతాపం వలన మానవ సమూహాలు వివిధ ప్రాంతాలకు పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళి, వివిధ పర్యావరణ ప్రాంతాలను ఆక్రమించిరి. ఋతుపవన పరిస్థితులు అప్పటికే ప్రారంభమయ్యెను. కొన్ని ప్రాంతాలు అత్యధిక వర్షపాతాన్ని పొందెను. పశ్చిమ రాజస్థాన్‌లోని దిద్వానా మంచినీటి సరస్సులు పూర్వం 10,000–3500 సంవత్సరముల మధ్య కాలంలో రూపొంది

11th_History_Telugu_Medium_Unit_1.indd 6 28-02-2023 13:45:41

ఉండవచ్చును. ఈ కాలానికి చెందిన జంతువుల ఎముకలు మధ్య శిలాయుగపు కాలమునాటి ఉష్ణమండల ఆకు రాల్చు అడవులను సూచిస్తున్నవి.

కాలక్రమము

మధ్య శిలాయుగపు సంస్కృతి కాలము ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో వేర్వేరుగా ఉన్నది. ఈ సంస్కృతి కొన్ని ప్రాంతాలలో వ్యవసాయ యుగానికంటే ముందు కాలానికి సంబంధించినది. లెవంట్‌నందు (తూర్పు మధ్యధరా ప్రాంతం) ఇది క్రీస్తు పూర్వం (సా.శ.పూ) 20,000 నుండి 9,500 సం॥ మధ్యలో నెలకొనియున్నట్లు తెలియుచున్నది. భారతదేశంలోని మధ్య శిలాయుగ సంస్కృతి సా.శ.పూ. 10,000 సంవత్సరముల కాలానికి చెంది ఉండవచ్చును. భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా కేరళ మరియు తమిళనాడు నందు సా.శ.పూ. 1000 సంవత్సరముల వరకు అనగా ఇనుప యుగ ప్రారంభము వరకు కొనసాగి ఉండవచ్చును. శ్రీలంకలో లభించిన సూక్ష్మరాతి పనిముట్లు సుమారు 28,500 సంవత్సరాలకు ముందు కాలానికి చెందినదిగా ఉండవచ్చును.

ఆర్థిక పరిస్థితులు (Economy)

ఈ కాలంలో క్రూర జంతువులను వేటాడుట, మొక్కల నుండి ఆహారాన్ని సేకరించుట మరియు చేపల వేట ప్రజల ముఖ్య వృత్తిగా ఉండెను. ప్రారంభ దశలో వ్యవసాయం చేసెడివారు కాదు. మధ్య శిలాయుగపు చివరినాటికి మానవులు జంతువులను పెంచి పోషించిరి. ఇది నవీన శిలాయుగ జీవనానికి మార్గాన్ని ఏర్పరచెను. మధ్య భారతదేశంలో రాళ్ళపై కనిపించిన చిత్రలేఖనాలు వేటాడుట, బోనులో బంధించుట, చేపల వేట మరియు మొక్కల నుండి ఆహార సేకరణ వంటి వాటిని గురించి తెలియచేస్తున్నది.

ఈ కాలానికి చెందిన జంతువు అవశేషాలను చూసినట్లయితే, ప్రజలు ఈ కాలంలో క్రూర పశువులు, దున్నలు, జింకలు, ముళ్ళపందులు, చుక్కల జింకలు, హరిణి జాతి జింక, వరాహ జింక, చిన్న కొమ్ములు గల జింక, నక్క, తాబేలు, చేపలు, అడవి కుందేలు మరియు ఉడుము మొదలైన వాటిని వేటాడారని తెలియుచున్నది. ఖడ్గమృగం మరియు ఏనుగుల ఎముకలు కూడా లభ్యమైనవి. వారు రాతి గుండ్లు, విల్లంబులు మరియు బోనులను ఉపయోగించిరి. స్త్రీలు మరియు పురుషులు కలిసి, వివిధ రకాల జంతువులను వేటాడినట్లు భీంభెట్కాలోని చిత్రలేఖనం సూచిస్తున్నది.

ప్రజలు నిప్పును ఉపయోగించి ఆహారాన్ని కాల్చి భుజించి ఉండవచ్చును. పశువులు, గొర్రెలు, మేకలు, పందులు మరియు కుక్కలు వంటి పెంపుడు జంతువుల ఎముకలు కనెవాల్, లోతేశ్వర్, రతన్‌పూర్ మరియు మధ్యప్రదేశ్‌లోని ఆధంఘర్ మరియు భీంభెట్కానందు లభ్యమయ్యెను. కనెవాల్ ప్రాంతంలో ఒంటె ఎముకలు కూడా లభ్యమయ్యెను.

తాత్కాలిక నివాసాలు మరియు ఇండ్లు

మధ్య శిలాయుగపు ప్రజలు ఎక్కువగా సంచార జీవులు. వారు జంతువుల మరియు మొక్కల ఆహారం కోసం సంచరించేవారు. వారు తాత్కాలిక గుడిసెలు మరియు గుహలు లేదా రాతి గుహలలో తలదాచుకునేవారు. గుంతలలో వృత్తాకార గుడిసెలు మరియు కాల్చిన మట్టిగడ్డలతో కూడిన వెదురు ఆనవాళ్ళు బయల్పడినవి. అనేక గుహలు మరియు నివాసాలలో చిత్రలేఖనం కనిపించెను. తాత్కాలిక గుడిసెలను నశించే వస్తువులను ఉపయోగించి నియమించిరి. ఉత్తరప్రదేశ్‌లోని చోపానిమండో మరియు ధండమా, రాజస్థాన్‌లోని బాఘోర్ మరియు థిల్వారానందు అండాకార మరియు వృత్తాకార గుడిసెలు మరియు రంగుల తడికల ఆనవాళ్ళు బయల్పడినవి.

సమాధులు (Burials)

మధ్య శిలాయుగ ప్రజలు మృతదేహాలను పూడ్చిపెట్టేవారు. ఇది వారి నమ్మకాలను మరియు మానవ సంబంధాలను తెలియజేస్తున్నది. మానవ అస్థిపంజరాలు ఉత్తరప్రదేశ్‌లోని మహదహా, ధండమా, సరయ్ నహర్ రాయి వద్ద బయల్పడినవి. మహదహా వద్ద పురుషునితో పాటు స్త్రీని కూడా ఖననం చేసినట్లు ఆధారములున్నవి. ఒక సమాధిలో ఏనుగు దంతంతో చేసిన పతకం (కంఠహారం) కూడా కనిపించెను.

11th_History_Telugu_Medium_Unit_1.indd 7 28-02-2023 13:45:41

కళ (Art)

ప్రాచీన మానవుల మనుగడలో కళలు ఒక అంతర్భాగంగా ఉండెను. వీటి ఆధారాలు ఐరోపానందు పెద్ద మొత్తంలో లభ్యం కాగా, భారతదేశంలో కొన్ని ప్రాంతాలలో మాత్రమే కనిపించెను. రాజస్థాన్‌లోని చంద్రావతి వద్ద స్ఫటికరాయిపై (chert stone) చెక్కిన రేఖాచిత్రాలు, భీంభెట్కా వద్ద ఎముకలు మరియు దంతాలపై చెక్కిన రేఖాచిత్రాలు వారి కళాదృష్టికి నిదర్శనాలు. మధ్య భారతదేశం మరియు మధ్యప్రదేశ్‌లోని రాతి గుహలలో అనేక కుడ్య చిత్రలేఖనాలు బయల్పడినవి. అవి ఆనాటి ప్రజల వేట, జంతువులకు వలవేయడం, చేపల వేట మరియు నృత్యం గురించి తెలియజేస్తున్నది. భోపాల్ సమీపంలోని భీంబెట్కా, మధ్యప్రదేశ్‌లోని రైసన్ మరియు పచ్‌మర్ఢీ మరియు ఉత్తరప్రదేశ్‌లోని దక్షిణ మిర్జపూర్ మొదలైన ప్రాంతాలలో అనేక కళాచిత్రములు బయల్పడినవి. హెమటైట్ రకపు విలువైన ఇనుపరాయి, వాటి రాపిడి ఆనవాళ్ళు కనిపించినవి. ఈ కాలపు ప్రజలు పుష్పములు మరియు ఆకులతో తమను తాము అలంకరించుకొనేవారు.

1.2 చారిత్రక కాలంలో వేట మరియు ఆహార సేకరణ

వేటకు మరియు ఆహార సేకరణ కొరకు సూక్ష్మ రాతి పనిముట్ల వినియోగాన్ని నవీన శిలాయుగం, ఇనుప యుగము మరియు చారిత్రక కాలంలో కూడా కొనసాగించిరి. గొప్ప సంపన్న వర్గాల ప్రజలు నగరాల్లో నివసిస్తున్నప్పటికీ, పేద వర్గాల ప్రజలలో వీరు కూడా భాగస్వాములుగా ఉండిరి. ఈనాటికీ కొంతమంది ప్రజలు అడవులలో మరియు బాహ్య ప్రపంచానికి దూరంగా అండమాన్ వంటి ప్రాంతాలలో నివసిస్తూ వేటను మరియు ఆహారసేకరణను వృత్తిగా కొనసాగిస్తూ జీవిస్తున్నారు. ఇటువంటి అనేక వర్గాల ప్రజలు 19 మరియు 20వ శతాబ్దాల్లో కూడా నివసిస్తున్నట్లు ఎడ్గర్ థర్‌స్టన్ రచించిన దక్షిణ భారత కులాలు మరియు జాతులు (*Castes and Tribes of Southern India*) అను గ్రంథం తెలియజేస్తున్నది. వారు ఆదిమానవులు కాదని ఈ గ్రంథం వివరిస్తున్నది. వారు వేట మరియు ఆహార సేకరణను ఉపాధిగా ఎంచుకుని జీవిస్తున్నట్లు పరిగణించెను. సింధూలోయ నాగరికత ఉచ్ఛ దశలో ఉన్నప్పుడు తమిళనాడునందు సూక్ష్మరాతి యుగపు వేటగాళ్ళు జీవించిరి. ఆంధ్ర మరియు కర్ణాటక ప్రాంతంలో నవీన శిలాయుగపు వ్యవసాయ – పశుపోషణ కొనసాగింది.

మధ్య శిలాయుగపు సంస్కృతి లక్షణాలు

- మధ్య శిలాయుగపు ప్రజలు తాత్కాలిక నివాసాలలో నివసించిరి.
- వారు గుహలందు మరియు బహిరంగ స్థలాలలో నివసించిరి.
- వారు మృతదేహాలను ఖననం చేసేవారు.
- వారు కళానైపుణ్యాన్ని కలిగియుండిరి.
- వారు విస్తృతమైన భౌగోళిక ప్రాంతాలకు విస్తరించియుండిరి.
- ఈ కాలము నుండే భారతదేశంలో వివిధ ప్రాంతాలలో సాంస్కృతిక అంశాలు కొనసాగినట్లు గుర్తించబడినది.
- వారు ఉపయోగించిన సూక్ష్మరాతి పనిముట్లను బట్టి వారు చిన్న చిన్న జంతువులను మరియు పక్షులను వేటాడినట్లు తెలియుచున్నది.

1.3 తొలి నవీన శిలాయుగపు సంస్కృతి మరియు వ్యవసాయం ప్రారంభము

నవీన శిలాయుగములో గుర్తించుకోదగినవి వ్యవసాయ ప్రారంభము మరియు పశుపోషణ. ఇది భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన దశ. నవీన శిలాసంస్కృతి తొలి ఆధారాలు ఈజిప్టులోని సారవంతమైన నెలవంక ప్రాంతము, మెసపటోమియా, భారతదేశంలోని సింధు ప్రాంతము మరియు గంగా నదీలోయ ప్రాంతంతో పాటు, చైనాలో కూడా కనిపించెను. సా.శ.పూ (BCE) 10,000–5,000 మధ్యకాలంలో ఈ ప్రాంతంలో వ్యవసాయం ప్రారంభమయ్యెను. ఇది అనేక రకాల సాంస్కృతిక అభివృద్ధికి దారిచూపింది.

11th_History_Telugu_Medium_Unit_1.indd 8 28-02-2023 13:45:41

పశుపోషణ మరియు వ్యవసాయం ప్రారంభ ఫలితంగా పెద్ద మొత్తంలో ఉత్పత్తి అయిన ధాన్యము మరియు మాంసాహారము సరఫరా జరిగింది. నదీ తీర ప్రాంతంలో నిక్షేపం అయిన సారవంతమైన మట్టి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడింది. ఫలితంగా మిగులు ధాన్యము ఉత్పత్తి చేయబడింది. మిగులు ఆహార ఉత్పత్తి తొలి నాగరికత ఆవిర్భావంలో ముఖ్య భూమికను పోషించింది. పెద్ద సంఖ్యలో గ్రామాలు ఏర్పడినవి. మట్టి కుండల తయారీ అభివృద్ధి చెందినది. శాశ్వత నివాసాల నిర్మాణం జరిగాయి. కావున, ఈ కాలంలో జరిగిన సాంస్కృతిక అభివృద్ధిని నవీన శిలాయుగపు విప్లవంగా పిలుస్తారు.

భారతదేశంలో నవీన శిలాయుగపు సంస్కృతి వివిధ ప్రాంతీయ సంస్కృతులుగా విభజన చెంది, వివిధ కాలాలలో విరాజిల్లాయి. భారతదేశ వాయువ్య ప్రాంతం మరియు పాకిస్తాన్‌లో ఇది ముందుగానే ప్రారంభమైనది. ఈశాన్య భారతదేశంలో నవీన శిలాయుగపు సంస్కృతులు చాలా ఆలస్యంగా తొలి చారిత్రక యుగకాలంలో ప్రారంభమైంది.

వాయువ్య భారతదేశంలో నవీన శిలాయుగపు సంస్కృతి

వాయువ్య భారతదేశంలో నవీన శిలాయుగపు సంస్కృతి ముందుగా ప్రారంభమైనట్లు మొక్కల పెంపకం మరియు పశుపోషణ ఆధారాల ద్వారా తెలుస్తున్నది. మెహర్గర్, రాణా గుండాయ్, సరాయి కలా మరియు జలీల్ పూర్ వంటివి కొన్ని ముఖ్యమైన నవీన శిలాయుగపు ప్రాంతాలు. ప్రస్తుతం ఈ ప్రాంతాలు పాకిస్తాన్‌లో కలవు.

సుమారు సా.శ.పూ 7000 సంవత్సరముల కాలం నాటి తొలి నవీన శిలాయుగపు ఆధారములు మెహర్గర్ ప్రాంతంలో లభ్యమైనవి. వీరు గోధుమ మరియు బార్లీ పండించిరి. గొర్రెలు, మేకలు మరియు పశువులను పెంచి పోషించిరి. ఈ సంస్కృతి సింధూ నాగరికతకు దారితీసింది.

సా.శ.పూ. 7000–5500 సంవత్సరముల మధ్య వరకు మెహర్గర్‌లోని నవీన శిలాయుగపు కాలాన్ని మొదటి సాంస్కృతిక దశగా చెప్పవచ్చును. ఈ కాలానికి చెందిన ప్రజలు మట్టిపాత్రలను ఉపయోగించలేదు. కానీ, ఆరు వరుసల బార్లీ, ఎమ్మెర్ మరియు ఎయిన్‌కాన్ గోధుమ, రేగుపండ్లు మరియు ఖర్జూరమును పండించిరి. గొఱ్ఱెలు, మేకలు మరియు పశువులను పోషించిరి. వారు మట్టితో ఇళ్ళ నిర్మాణాన్ని చేపట్టిరి. మృతదేహాలను ఖననం చేసిరి. వారు సముద్రపు గవ్వలు, సున్నపురాయి, తాబేలు చిప్పలు, వైఢూర్యాలు, ఇసుక చట్టురాయితో చేయబడిన ఆభరణాలను ధరించిరి.

సా.శ.పూ. 5500–4800 సంవత్సరముల మధ్య కాలాన్ని మెహర్గర్ రెండవ దశగాను, సా.శ.పూ.

మెహర్గర్‌లోని తొలి నవీన శిలాయుగపు దంతచికిత్స

చరిత్ర పూర్వయుగము నాటి మానవ పూర్వీకులకు ఔషధ మొక్కలపై పరిజ్ఞానం ఉండెను. వారి ఆరోగ్య సంరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోగలిగారు. ఎప్పుడైతే జీవనశైలిలో మార్పులు ఏర్పడెనో, క్రొత్త వ్యాధులు పుట్టుకొచ్చినవి. అయినప్పటికీ, వారు దానికి తగిన నివారణ చర్యలను కనుగొనిరి.

నవీన శిలాయుగ కాలము నుండి ప్రజలు పండించిన ధాన్యాలను, వండించిన ఆహారాన్ని భుజించేవారు. ఇది దంత మరియు ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీసింది. మెహర్గర్‌నందు సరిచేయబడ్డ మానవ దంతము (జీవించిన మనిషి యొక్క దంతం) మొదటి ఆధారం లభ్యమయ్యెను. దీనిని దంత చికిత్సకు ప్రారంభముగా చెప్పవచ్చును.



నవీన శిలాయుగపు మట్టి ఇండ్లు– మెహర్గర్

11th_History_Telugu_Medium_Unit_1.indd 9 28-02-2023 13:45:42



భారతదేశంలోని నవీన శిలాయుగ ప్రాంతాలు

4800–3500 మధ్యకాలాన్ని మూడవదశగాను పేర్కొనిరి. టెర్రాకోట బొమ్మలు మరియు మెరుగు పట్టిన పింగాణి పూసలు లభించెను. స్త్రీలు ధరించే ఆభరణాల ఆధారములు కూడా లభించినవి. సుదూర ప్రాంతాల వ్యాపారం కూడా జరుగుచుండెను. బడక్షన్ ప్రాంతంలో మాత్రమే వైఢూర్యాలు లభ్యమైనవి. సింధు నాగరికత ఉచ్ఛ స్థితికి చేరుకొన్న తర్వాత మెహర్గర్ పట్టణమును వదిలిపెట్టిరి.

కాశ్మీరు యొక్క నవీన శిలాయుగపు సంస్కృతి

కాశ్మీరు ప్రాంతంలోని నవీన శిలాయుగ సంస్కృతి హరప్పా నాగరికతకు సమకాలీనమైనది. ఈ సంస్కృతికి సంబంధించిన ఒక ముఖ్య కేంద్రమగు బుర్జహోమ్, బృహత్ శిలాయుగం మరియు తొలి చరిత్ర కాలానికి ఆధారముగా ఉన్నది. ఈ ప్రాంతంలో ప్రజలు భూగర్భ గృహాల్లో (సుమారు 4 మీటర్ల లోతు) నివసించి, శీతల వాతావరణం నుండి తమను కాపాడుకొనిరి. ఇండ్లు అండాకారంలో అడుగుభాగంలో వెడల్పుగా, పైభాగంలో సన్నగా ఉండెను. భూగర్భగృహ నిర్మాణాల సమీపంలో గడ్డితో నిర్మించిన పైకప్పులు లభించినవి. కాశ్మీరులోని నవీన శిలాయుగపు కాలంలో ప్రజలు గొర్రెలు, మేకలను పోషించి, వ్యవసాయాన్ని చేపట్టిరి. బుర్జహోమ్‌లోని నవీన శిలాయుగపు ప్రజలు హరప్పా నాగరికత ప్రజలతో వ్యాపారం చేసిరి. వారు చేతితో తయారు చేసిన మట్టి పాత్రలను ఉపయోగించిరి. వారు రాతి గొడ్డళ్ళను, ఉలి, గండ్ర గొడ్డలి, బాణా కర్ర, రాతి గునపం మరియు రాతి మొనలను ఉపయోగించిరి. దబ్బణమును ఉపయోగించి చర్మాన్ని కుట్టి, బట్టలుగా ధరించి, వాతావరణం నుండి తమను

11th_History_Telugu_Medium_Unit_1.indd 10 28-02-2023 13:45:42

కాపాడుకొనిరి. తురుముడిని ఉపయోగించి చర్మాలను పదును పెట్టేవారు.

నవీన శిలాయుగపు కాలంనాటి రెండు దశలు గుర్తించబడినవి. వాటిని పీంగాణి మరియు పీంగాణేతర దశలుగా విభజించిరి. పీంగాణేతర కాలంలో పీంగాణికి సంబంధించిన ఆధారాలేవీ లభించలేదు. పీంగాణి దశలో మట్టి పాత్రలు వినియోగించినట్లు ఆధారములు ఉన్నవి. పీంగాణి దశలో ప్రజలు మట్టి ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టిరి. వారు రాగి బాణాలను ఉపయోగించిరి. వారు నల్ల మట్టి పాత్రలను కూడా వినియోగించిరి. అంతేకాక రంగుల చిత్రాలు మరియు అలంకరణ మట్టి కుండలు మరియు మణులను ఉపయోగించిరి. ఈ ప్రాంతంలో బయల్పడిన ఒక సమాధియందు ఒక అడవి కుక్క ఎముకలు మరియు ఒక దుప్పి కొమ్ము గుర్తింపదగినది. ఒక రాతి మీద మలచిన వేట దృశ్యం మరియు కుక్క మరియు సూర్యుని చిత్రాలు ఈ ప్రాంతంలో కనిపించింది.

గోధుమ, బార్లీ, సాధారణ బఠాణీ గింజలు మరియు కాయధాన్యాలు త్రవ్వకాలలో బయల్పడినవి. పశువులు, గొఱ్ఱెలు, మేకలు, పందులు, కుక్కలు మరియు పక్షులను ఈ కాలపు ప్రజలు పెంచి పోషించిరి. ఎర్ర జింక, కాశ్మీర్ జింక, కొండ గొఱ్ఱె, ఎలుగుబంటి మరియు తోడేలు వంటి క్రూర జంతువుల ఎముకలు బయల్పడినవి. ప్రజలు వీటిని వేటాడేవారని అర్థమగుచున్నది.

మెహ్రర్‌నందు బృహత్ శిలాయుగ సంస్కృతి కాలంలో ఎఱ్ఱ మట్టికుండలు మరియు లోహపు వస్తువులు వినియోగించినట్లు ఆధారములున్నవి. కాయధాన్యాలు వినియోగాన్ని బట్టి ఇక్కడి ప్రజలు మధ్య ఆసియాతో సంబంధాలు యేర్పరుచుకొన్నట్లు తెలియుచున్నది. ఇక్కడి ప్రజలు హరప్పా నాగరికతతో సహ సంబంధాలు కలిగియున్నట్లు తెలియుచున్నది.

మధ్య భారతదేశం మరియు గంగాలోయ ప్రాంతంలో నవీన శిలాయుగ సంస్కృతి

గంగాలోయ ప్రాంతం మరియు మధ్య భారతదేశములోని లెహురదేవా మరియు చోపాని ముండా వద్ద నవీన శిలాయుగ ప్రాంతాలు గుర్తించబడినవి. లెహురదేవా వద్ద సా.శ.పూ. 6500 సంవత్సరాల కాలం నాటి వరి సాగుకు సంబంధించిన ఆధారములు బయల్పడినవి.

ఈ ప్రదేశాలలో పగ్గం తాడు గుర్తులు గల మట్టి పాత్రలు బయల్పడినవి. కోల్డీవా, చిరాంధ్, శనువార్, మహగరా వంటివి ఈ ప్రాంతంలోని ముఖ్యమైన నవీన శిలాయుగపు కేంద్రాలు. ఈ కేంద్రాలలోనే మట్టిపాత్రలు బయల్పడినవి. జంతువులు మరియు మొక్కల పెంపకం ఆనవాళ్ళు కూడా కనిపించినది.

ఆరు వరుసల బార్లీ, వివిధ రకాల గోధుమలు, వరి, బఠాణీలు, పెసలు, బుడ్డ శెనగలు, ఆవాలు, అవిస గింజలు మరియు పనస వంటి పంటలు మధ్య భారతదేశంలో సాగులో ఉన్నట్లు ఆధారములు ఉన్నవి. క్రూర జంతువుల ఎముకలతోబాటు గొఱ్ఱెలు, మేకలు మరియు పశువుల ఎముకలు కూడా లభ్యమైనవి.

నవీన శిలాయుగ ప్రజలు వినియోగించిన మట్టి పాత్రలపై తాడు గుర్తులు ఉన్నట్లు గుర్తించబడినది. వారు సూక్ష్మరాతి పనిముట్లు, ఎముకలు మరియు దుప్పి కొమ్ములను పనిముట్లుగా ఉపయోగించిరి. టెర్రాకోట వస్తువులు కూడా లభ్యమైనవి. ఈ కేంద్రాలు సుమారు సా.శ.పూ. 2వ సహస్రాబ్ది (2000వ సం॥) మధ్యకాలం వరకు కొనసాగి ఉండవచ్చు.

తూర్పు భారతదేశంలో నవీన శిలాయుగ సంస్కృతి

తూర్పు భారతదేశంలో బీహారు మరియు పశ్చిమ బెంగాల్‌నందు అనేక నవీన శిలాయుగపు ప్రాంతాలు కనుగొనబడినవి. కుర్చాయ్, గోల్బైసాసన్, శంకర్‌జంగ్‌లతోపాటు బిర్భన్పూర్ మరియు చిరాంధ్ వంటివి ఈ ప్రాంతంలోని కొన్ని ముఖ్యమైన నవీన శిలాయుగపు కేంద్రాలు. ఈ సంస్కృతి లక్షణాలు తూర్పు మరియు ఆగ్నేయ ఆసియా నవీన శిలాయుగపు లక్షణాలతో పోలికలు కలిగి ఉన్నవి. ఈ ప్రాంతాలలో నవీన శిలాయుగమునకు సంబంధించిన మొనదేలిన గొడ్డలి, చీర్ణము మరియు గండ్రగొడ్డలి వంటివి లభించినవి.

దక్షిణ భారతదేశంలో నవీన శిలాయుగ సంస్కృతి

దక్షిణ భారతదేశంలో నవీన శిలాయుగపు సంస్కృతి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మరియు వాయువ్య తమిళనాడునందు కనిపించెను.



11th_History_Telugu_Medium_Unit_1.indd 11 28-02-2023 13:45:42

ఈ కేంద్రాలు ప్రధానంగా బూడిద మట్టిదిబ్బలు చుట్టూ కనిపించెను. సుమారు 200 కంటే ఎక్కువగా నవీన శిలాయుగపు కేంద్రాలు, నవీన శిలాయుగ సముదాయంలో ఒక భాగంగా గుర్తించబడినది. ఇవి ప్రధానంగా నీటివనరులు గల గ్రానైట్‌రాళ్ళ కొండల సమీపంలో కనిపించినవి. ఈ కేంద్రాలు గోదావరి, కృష్ణా,పెన్నా, తుంగభద్ర మరియు కావేరి నదీతీర ప్రాంతాలలో గుర్తించబడినవి. కర్ణాటకలోని సంగనకల్లు, టెక్కల కోట, బ్రహ్మగిరి, మాస్కీ, పిక్లీహల్, వట్కల్, హెమ్మిజ్, హల్లూర్ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని నాగార్జునకొండ, రామాపురం, వీరాపురం మరియు తమిళనాడులో పైయ్యంపల్లి మొదలైనవి దక్షిణ భారతదేశంలోని ప్రధాన శిలాయుగపు కేంద్రాలు.

కొన్ని తొలి నవీన శిలాయుగపు కేంద్రాలు బూడిద మట్టిదిబ్బలను కలిగియుండెను. ఆంధ్రప్రదేశ్‌లోని ఉట్నూరు మరియు పాల్వాయ్; కర్ణాటకలోని కొడెకల్, కుప్గల్ మరియు బుడిహాల్‌లలో బూడిద మట్టి దిబ్బలు కనిపించెను. మెత్తటి బూడిద మరియు శిథిలమైపోయిన ఆవుపేడ పొరలు ఈ ప్రాంతంలో కనిపించెను. ఈ మట్టిదిబ్బలు చుట్టూ ఇండ్ల నిర్మాణాలు మరియు సమాధుల ఆనవాళ్ళు బయల్పడినవి.



నవీన శిలాయుగపు రాతి గొడ్డళ్ళు

ఈశాన్య భారతదేశంలో నవీన శిలాయుగ సంస్కృతి

ఈశాన్య భారతదేశంలో నవీన శిలాయుగపు సంస్కృతి చాలా ఆలస్యంగా ప్రారంభమయ్యెను. ఈశాన్య భారతదేశంలో నవీన శిలాయుగ సంస్కృతి సా.శ.పూ. 2000–1500 సం॥ మధ్యకాలంలో లేదా ఆలస్యంగా కూడా ప్రారంభమై ఉండవచ్చును. అస్సాం, మేఘాలయ, నాగాలాండ్ మరియు అరుణాచల్‌ప్రదేశ్‌లలో పెద్ద గొడ్డలి మరియు చిన్న గొడ్డలి లభించెను. అస్సాం ప్రాంతంలో డయోజలీ హెడింగ్ మరియు శారుతారు ముఖ్యమైన నవీన శిలాయుగపు కేంద్రాలు. ఈ ప్రాంతంలో పోడు వ్యవసాయం (Cultivation) సాగు చేసినట్లు ఆధారములు లభించెను. దుంపలు మరియు చేమ గడ్డలు, భవన నిర్మాణ రాళ్ళు, మరణించినవారి కొయ్య స్మారక చిహ్నాలు మరియు ఆస్ట్రో– ఆసియా భాషల మనుగడ ఈ ప్రాంత ముఖ్య లక్షణాలు. ఇది ఆగ్నేయ ఆసియా సాంస్కృతిక లక్షణాల పోలికను ప్రతిబింబిస్తున్నది.

1.4 సింధు నాగరికత (The Indus Civilisation)

భారతదేశంలో సింధు నాగరికత పట్టణీకరణ మొదటి దశను సూచిస్తుంది. సింధు ప్రాంతంలో నాగరికత పతాక స్థాయిలో ఉండినప్పుడు, మధ్య శిలాయుగం మరియు నవీన శిలాయుగపు అనేక సంస్కృతులు భారతదేశములోని ఇతర ప్రాంతాలలో ఉండినట్లు తెలియుచున్నది.

నామకరణ వ్యవస్థ, దశలు మరియు కాలానుక్రమం

సా.శ.పూ. 3వ మిలీనియంలో వాయువ్య భారతదేశం మరియు పాకిస్తాన్‌లో కనిపించిన నాగరికతను సింధు నాగరికత అంటారు. ఈ నాగరికతను మొదట గుర్తించిన ప్రదేశం హరప్పా కాబట్టి, దీనిని హరప్పా నాగరికత అని కూడా పిలుస్తారు. ఈ నాగరికత అకస్మాత్తుగా కనుమరుగయ్యెను. ఈ ప్రదేశంలోని నవీన శిలాయుగపు గ్రామాలు ప్రారంభము నుండి సా.శ.పూ. సుమారు 7000 సంవత్సరముల వరకు నవీన శిలాయుగపు మెహర్గర్ ప్రాంతములో ఉండినట్లు తెలియుచున్నది. హరప్పా సంస్కృతిని వివిధ దశలుగా విభజించిరి.

- తొలి హరప్పా సంస్కృతి సా.శ.పూ. 3000–2600
- మధ్య హరప్పా సంస్కృతి సా.శ.పూ. 2600–1900
- మలి హరప్పా సంస్కృతి సా.శ.పూ. 1900–1700

మధ్య హరప్పా సంస్కృతి కాలంలో పట్టణీకరణ దశ పరిణితి చెందియుండినది. తరువాత క్షీణించడం ప్రారంభమైనది.

సింధూలోయలోని హరప్పా ప్రాంతాన్ని మొట్టమొదట క్రీ.శ.1826లో చార్లెస్ మాసన్

11th_History_Telugu_Medium_Unit_1.indd 12 28-02-2023 13:45:42

మరియు 1831లో అమ్రీబై అలెగ్జాండర్ బర్న్స్ సందర్శించారు. లాహోర్ నుండి ముల్తాన్ వరకు రైలు మార్గాన్ని నిర్మించుట కొరకు హరప్పా ధ్వంసం చేయబడినది. ఈ ప్రదేశానికి చెందిన ముద్ర భారతీయ పురావస్తు (Archaeological Survey of India) సంస్థ మొదటి సర్వేయర్‌గా పనిచేసిన అలగ్జాండర్ కన్నింగ్‌హంకు లభించినది. అలెగ్జాండర్ కన్నింగ్‌హం 1853, 1856 మరియు 1875లలో ఈ స్థలాన్ని సందర్శించెను. అయితే, సర్ జాన్ మార్షల్ (భారతీయ పురావస్తు శాఖ) మొదటి డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించి, ఆ ప్రదేశంలో పరిశోధనలు ప్రారంభించే వరకు, ఆ స్థలం ప్రాముఖ్యత మరియు అనుబంధ నాగరికత గురించి గ్రహించబడలేదు. భారతదేశంలో పురావస్తు శాస్త్రాభివృద్ధిలో సర్ జాన్ మార్షల్ ముఖ్యమైన పాత్రను పోషించిరి.

తరువాత 1940వ సం॥ చివరిలో మోర్టీమర్ వీలర్ హరప్పా ప్రదేశాల్లో త్రవ్వకాలను చేపట్టిరి. భారతదేశ ఉప ఖండ విభజన తరువాత, హరప్పా ప్రాంతాలు కొన్ని పాకిస్తాన్‌కు చేరాయి. అందువలన పురావస్తు శాస్త్రవేత్తలు భారతదేశం వైపు నుండి హరప్పా ప్రదేశాలను కనుగొనడానికి ఆసక్తి చూపిరి. కలిబంగన్, లోథల్, రాఖీగార్హీ మరియు డోలవీరా వంటి భారతదేశ ప్రదేశాల్లో పురావస్తు త్రవ్వకాలు జరుపబడెను. 1950కు తరువాత నిర్వహించిన అన్వేషణలు మరియు త్రవ్వకాలు హరప్పా నాగరికతను మరియు దాని స్వభావాన్ని అర్థం చేసుకోవడానికి దోహదపడుచున్నది.

భౌగోళిక ప్రాంతం మరియు నివాసాలు

సింధు నాగరికత మరియు దాని సమకాలీన నాగరికతలు ఇండియా మరియు పాకిస్తాన్‌లో దాదాపుగా 1.5 మిలియన్ చ.కి.మీ విస్తీర్ణంలో వ్యాపించియుండెను. పాకిస్తాన్ – ఇరాన్ సరిహద్దుకు పశ్చిమంలో సుత్కాజెన్‌థోర్; ఉత్తరంలో షార్తుగై (ఆఫ్ఘనిస్తాన్); తూర్పులో ఆలంఘిర్‌పూర్ (ఉత్తరప్రదేశ్, ఇండియా); దక్షిణంలో దైమాబాద్ (మహారాష్ట్ర, ఇండియా) నివాస ప్రాంతాలు ఈ నాగరికతకు ఎల్లలుగా ఉండెను. దీని ప్రధాన కేంద్ర ప్రాంతాలు పాకిస్తాన్, గుజరాత్, రాజస్థాన్ మరియు హర్యానా.

నాగరికత ప్రారంభ కాలం

వ్యవసాయం మరియు పశువుల పెంపకం వృత్తులు మొట్టమొదట ప్రారంభమైన ప్రపంచ ప్రాంతాల్లో సింధుప్రాంతం (మెహర్గర్) ఒకటి. సింధు నాగరికతలోని నవీన శిలాయుగ సంస్కృతి మరియు తర్వాతి పట్టణ నాగరికతలకు మధ్య గల కొనసాగింపు గురించి మనకు తెలియదు. తొలి హరప్పా సంస్కృతి సింధు ప్రాంతమంతటా గ్రామాలు మరియు పట్టణాల అభివృద్ధి దిశను చవిచూసింది. పరిణితి చెందిన హరప్పా దశలో నగర కేంద్రాలు అభివృద్ధి చెందాయి.

ప్రణాళికాబద్ధమైన నగరాలు

హరప్పా (పంజాబ్, పాకిస్తాన్), మొహంజోదారో (సింధు, పాకిస్తాన్), డోలవీరా, లోథల్, సుర్కొట్టడా (గుజరాత్, భారతదేశం), కలిబంగన్ (రాజస్థాన్, భారతదేశం), బనవాలి మరియు రాఖీగార్హీ (హర్యానా భారతదేశం) అనునవి హరప్పా నాగరికత కాలంలోని ప్రధాన నగరాలు. హరప్పా నాగరికత నగరాల్లో కోటలు, చక్కటి ప్రణాళికాబద్ధమైన వీధులు, రహదారులు, మురుగునీటి కాలువలు మొదలగునవి గుర్తించబడినవి. నగర ప్రణాళిక అంతయూ పౌర సంబంధాల యంత్రాంగం నియంత్రించింది. హరప్పా ప్రజలు పచ్చి ఇటుకలు మరియు కాల్చిన ఇటుకలను, రాళ్ళను కట్టడాల నిర్మాణములకు ఉపయోగించిరి. నగరాలు సమాంతర నమూనాలో, మురుగునీటి కాలువలు క్రమపద్ధతిలో నిర్మించబడ్డాయి. ఇండ్లను పచ్చిమట్టి ఇటుకలతో నిర్మించగా, కాలువలను కాల్చిన ఇటుకలతో నిర్మించారు. ఇండ్లు ఒకటి కంటే ఎక్కువ అంతస్థులు కలిగియుండెను.

మొహంజోదారో ఒక ప్రణాళికాబద్ధమైన నగరం. ఇది ఒక సమతల భూభాగంపై నిర్మించబడింది. ఇది రెండు విభిన్న ప్రాంతాలను కలిగియున్నది. ఒకటి నగర కోటగా, మరొకటి దిగువ నగరంగా గుర్తించబడింది. ఇండ్లలో కాల్చిన ఇటుకలతో నిర్మించిన స్నానపు గదులు ఉన్నాయి. కొన్ని ఇండ్లలో పై అంతస్థు ఉనికిని సూచించే మెట్లు ఉన్నాయి. ఇండ్లలో ఒకటి కన్నా ఎక్కువ గదులు ఉండేవి. చాలా ఇళ్లలో కేంద్ర ప్రాంగణం ఉండేది.

నగర కోట ప్రాంతంలో ముఖ్యమైన నివాసాలు ఉన్నవి. వీటిని సాధారణ ప్రజలు లేదా ఎంపిక చేసిన నివాసితులు ఉపయోగించి

11th_History_Telugu_Medium_Unit_1.indd 13 28-02-2023 13:45:42

ఉండవచ్చును.మొహంజోదారోలో ఒక భవనం గిడ్డంగిగా గుర్తించబడినది.

గొప్ప స్నానవాటిక (Great Bath) ఒక ప్రాంగణంలో ఉన్న కొలను. దీనికి నాలుగు వైపులా కాలిబాట ఉండినది. ఉత్తర మరియు దక్షిణం వైపు మెట్లు ఉన్నవి. కొలనుకు అన్ని ప్రక్కల గదులు చక్కగా నిర్మించబడినవి. ఇందులో కొన్ని నిర్మాణాలను ధాన్యాగారములుగా గుర్తించిరి. ఈ నిర్మాణంలోని ఇటుకలకు జిప్సంతో పూతను పూసిరి ఇందువలన నీటి స్రావము అరికట్టబడినది. ఇందులో నీటి గొట్టములు ఉండినవి. ఈ స్నానవాటిక కర్మ స్నానంతో సంబంధం కలిగియున్నదని అభిప్రాయపడిరి.



గొప్ప స్నానవాటిక

జీవనోపాధి మరియు ఆర్థిక ఉత్పత్తి

హరప్పా ప్రజల జీవనోపాధికి వ్యవసాయం ఒక ముఖ్యమైన ఆధారము. హరప్పా ప్రజలు గోధుమ, బార్లీ, కాయధాన్యాలు, శెనగలు, నువ్వులు మరియు జొన్నలు వంటి విభిన్నమైన పంటలను సాగు చేశారు. వ్యవసాయ మిగులు అనేక పరిణామాలకు ముఖ్యమైన ఉద్దీపన. వారు ద్వంద్వ పంట పద్ధతిని అవలంబించారు.

హరప్పా ప్రజలు నాగలిని ఉపయోగించిరి. వారు భూమిని దున్ని విత్తనములు నాటినట్లు తెలియుచున్నది. కలిబింగన్ వద్ద దున్నినటువంటి భూములు కనుగొనబడ్డాయి. వారు సాగుచేయుటకు కాలువలు మరియు బావి నీటిపారుదల అను రెండింటిని ఉపయోగించిరి.

పురావస్తు శాస్త్రజ్ఞులు పురాతన వ్యవసాయం, మానవులకు మరియు పర్యావరణమునకు మధ్య గల సంబంధాన్ని అధ్యయనం చేసిరి.

పశువుల పెంపకం

హరప్పా ప్రజలు పశుపోషణను ఆచరించిరి. వారు గొఱ్ఱెలు, మేకలు మరియు కోళ్ళను పెంచారు. వారికి గేదె, పంది మరియు ఏనుగుతో సహా అనేక ఇతర జంతువుల పరిజ్ఞానం కూడా ఉండినది. కానీ, వారికి గుర్రం తెలియదు. హరప్పా పశువులను 'జెబూ' అని పిలిచేవారు. ఈ పెద్దజాతి ఆవులు, వారి ముద్రలలో ప్రాతినిధ్యం వహించాయి. వారు చేపలు మరియు పక్షులను కూడా ఆహారంగా తీసుకొనిరి. హరప్పా ప్రాంతాలలో పంది, జింక మరియు గారియల్ (*gharial*) వంటి ఆధారములు కనుగొనబడ్డాయి.

హస్తకళాకృతుల ఉత్పత్తి

హరప్పా ఆర్థిక వ్యవస్థలో హస్తకళాకృతుల ఉత్పత్తి ఒక ముఖ్యమైన భాగం. పూసలు మరియు ఆభరణాల తయారీ, గవ్వలతో తయారు చేసిన గాజులు మరియు లోహపు పని ప్రధానమైన హస్తకళలు. వారు విలువైన లేత ఎరుపురంగు రాయి, చంద్రకాంత రాయి, స్ఫటికం మరియు గవ్వలు (shells), పీంగాణి మరియు టెర్రాకోట లేదా కాల్చిన మన్ను వంటి లోహాల నుండి పూసలు మరియు ఆభరణాలను తయారుచేసిరి. పూసలు అసంఖ్యాక నమూనాలు, అలంకరణలతో తయారు చేయబడినవి. ఇవి మెసపటోమియాకు ఎగుమతి చేయబడ్డాయి. మెసపటోమియా త్రవ్వకాల నుండి పలు కళాకృతులు బయల్పడినవి.

హరప్పాలోని కొన్ని నిర్దిష్ట ప్రదేశాలు హస్తకళల వస్తూత్పత్తిలో ప్రత్యేకత కలిగి ఉన్నాయి. క్రింది పట్టిక ప్రధాన హస్త కళాకృతుల ఉత్పత్తి కేంద్రాలను సూచిస్తున్నది.

వస్తువులు	ఆధారిత ప్రదేశాలు
గవ్వలు (Shell)	నాగేశ్వర్ మరియు బాలాకోట్
వైఢూర్యము	షార్తుగై
మణులు	లోథల్
నురుగురాయి	దక్షిణ రాజస్థాన్
రాగి	రాజస్థాన్ మరియు ఓమన్

11th_History_Telugu_Medium_Unit_1.indd 14 28-02-2023 13:45:43

మట్టిపాత్రల తయారీ (Pottery)

హరప్పా ప్రజలు రోజువారీ ఉపయోగం కోసం వివిధ రకాల మట్టిపాత్రలను ఉపయోగించిరి. వారు బాగా కాల్చిన కుండలను ఉపయోగించిరి. వారు ఎర్రని పూతవేసిన మట్టి కుండలపై రకరకాలైన నల్లని బొమ్మలను చిత్రించిరి. కుండలు అమర్చు స్టాండ్‌లు, నిలువు జాడీలు, చిల్లులుగల జాడీలు, పానపాత్ర (సన్నని మెడ, వెడల్పైన అడుగు భాగం), S- ఆకారపు జాడీ, పళ్ళెములు, వంటపాత్రలు, గిన్నెలు మరియు కుండలు వంటి మట్టిపాత్రలు తయారు చేయబడినవి. సాధారణంగా కుండలపై రాగి ఆకులు, చేప పొలుసుల నమూనా, అంతర్ ఖండిత వృత్తాలు, వంకర టింకర గీతలు, క్షితిజసమాంతర వాయిద్యాలు, వృక్షాలు మరియు జంతుజాల నమూనాలతో రేఖాగణిత మూలాంశములు చిత్రించబడినవి. హరప్పా ప్రజల మట్టిపాత్రలపై అందమైన అలంకరణలు ఉండినవి.



రంగు పూయబడిన హరప్పా మట్టిపాత్రలు

లోహములు, పనిముట్లు మరియు ఆయుధాలు

హరప్పా నాగరికత కాంస్యయుగ నాగరికతకు చెందినది. హరప్పా ప్రజలు రాగి మరియు కాంస్య పనిముట్లు తయారుచేయు నైపుణ్యమును కలిగి యుండిరి. వారు కాంస్య పనిముట్లను ఉత్పత్తి చేసినప్పటికీ, వారికి వ్యవసాయం మరియు చేతిపనుల ఉత్పత్తికి వివిధ రకాల పనిముట్లు అవసరమైనవి. హరప్పా ప్రజలు చెర్ట్ బ్లేడ్‌లు (chert blades), రాగి వస్తువులు, ఎముకలు మరియు ఏనుగు దంతపు పనిముట్లను ఉపయోగించారు. వారు వాడిమొన పరికరాలు, ఉలులు, సూదులు, చేపల గాలములు, క్షవరం చేసుకొను కత్తులు, తూకపు త్రాసులు, అద్దాలు, కాటుక రాయి వంటి సాధనములను రాగితో తయారు చేశారు. రోహ్రీచెర్ట్ (Rohrichert)తో తయారుచేసిన చెర్ట్ బ్లేడ్లను హరప్పా ప్రజలు ఉపయోగించారు. వారి ఆయుధాలలో బాణపు ములుకులు, మొనదేలిన ఈటెలు, ఉలి, గొడ్డళ్ళు ఉండినవి. వారికి ఇనుమును గురించి పరిజ్ఞానము లేదు.

రోహ్రీ చెర్ట్ (Rohri chert) : పాకిస్తాన్‌లోని రోహ్రీ అను ప్రాంతంలో 'చెర్ట్' అను చక్కటి అవక్షేప శిల కనుగొనబడెను. దీనిని హరప్పా ప్రజలు రాతి బ్లేడ్లు మరియు పనిముట్ల తయారీకి ఉపయోగించారు.

వస్త్రములు మరియు ఆభరణములు

హరప్పా సంస్కృతి ప్రజలు దుస్తులు ధరించిరి. లోహము, రాతితో తయారుచేయబడిన ఆభరణాలను ఉపయోగించారు. ప్రత్తి మరియు పట్టును గురించి పరిజ్ఞానం కలిగియుండిరి. మతగురువుగా గుర్తించబడిన చిత్రములను పూల అలంకరణలతో కూడిన శాలువాలాంటి వస్త్రాన్ని ధరించినట్టు చిత్రీకరించిరి. స్త్రీలు టెర్రకోట బొమ్మలు, వివిధ రకాల ఆభరణాలను ధరించారు. మొహంజోదారో వద్ద లభించిన నాట్యకత్తె చిత్రం మోచేయి పైవరకు పెద్ద సంఖ్యలో గాజులు ధరించినట్లు చూపబడినది. వారు లేత ఎరుపు రంగురాయి (Carnelian), రాగి మరియు బంగారు ఆభరణాలను తయారు చేశారు. వాటిలో కొన్ని అందమైన నమూనాలు కలిగియున్న వాటిని మెసపటోమియాకు ఎగుమతి చేశారు. పీంగాణి రాతితో చేయబడిన వస్తువులు మరియు గవ్వలతో చేసిన గాజులు మొదలైనవి ఉపయోగంలో ఉండినవి. ఉత్పత్తి చేయబడిన ఆభరణములు వాణిజ్య కార్యకలాపాల్లో భాగంగా విక్రయించబడినవి లేదా వస్తు మార్పిడి చేయబడినవి.

వర్తకం మరియు వస్తు మార్పిడి

హరప్పా ఆర్థిక వ్యవస్థలో వర్తకం మరియు వస్తు మార్పిడి ముఖ్యపాత్ర వహించింది. హరప్పా ప్రజలు మెసపటోమియాతో మరియు భారతదేశంలోని వివిధ సంస్కృతులతో సన్నిహిత వర్తక సంబంధాలను కలిగి ఉండిరి. ఓమన్, బహ్రెయిన్, ఇరాక్ మరియు ఇరాన్‌లందు సుమేరియా నాగరికత ప్రదేశాలలో హరప్పా ప్రజల ముద్రలు మరియు వస్తువులు కనుగొనబడ్డాయి. క్యూనిఫారం శాసనం మెసపటోమియా మరియు హరప్పా ప్రజల మధ్య (వర్తక)

11th_History_Telugu_Medium_Unit_1.indd 15 28-02-2023 13:45:43

ఉండిన వాణిజ్య సంబంధాలను గురించి పేర్కొన్నది. క్యూనిఫారం శాసనాల్లోని "మెలుహా" ప్రస్తావన సింధు ప్రాంతాన్ని సూచిస్తుంది. ఓమన్‌లో హరప్పా కూజా కనుగొనబడింది. హరప్పా ముద్రలు, తూకములు, పాచికలు మరియు పూసలు మెసపటోమియాలో కనిపించాయి. లేత ఎరుపు రాయి (Carnelian), నవరత్నాలలో వెలికితీసిన వైఢూర్యం, రాగి, బంగారం మరియు వివిధ రకాల కలపను మెసపటోమియాకు ఎగుమతి చేశారు. హరప్పా ప్రజలు భారతదేశానికి వెలుపల ఉన్న వివిధ ప్రాంతాలతో సంబంధాలు కలుగ చేసుకొని, ముడిపదార్థములను సేకరించి, వస్తువులను ఉత్పత్తి చేశారు.

తూకములు మరియు కొలతలు

హరప్పా ప్రజలు సక్రమమైన తూకములు మరియు కొలతల పద్ధతులను అభివృద్ధి చేసిరి. వారు వాణిజ్య సంబంధాలలో పాల్గొన్నందువలన, వారికి క్రమబద్ధమైన ప్రామాణిక కొలతలు అవసరమైనవి. హరప్పా నాగరికత ప్రాంతం నుండి ఘనాకార చెర్ట్ తూనికరాళ్ళు వెలికి తీయబడ్డాయి. తూనికల నిష్పత్తి ద్విసంఖ్యామానానికి అనగా 1:2; 4:8; 16:32గా రెట్టింపు అవుతుంది. 16వ నిష్పత్తి యొక్క చిన్న తూకపు కొలత 13.63 గ్రాముల బరువు ఉంటుంది. వారు తూనిక త్రాసులను కూడా ఉపయోగించారు. దీనిలో ఒక అంగుళం 1.75 సెం.మీ. వారు ద్వి-సంఖ్యామాన పద్ధతిని (1,2,4,8,16,32 మొ॥) ఉపయోగించారు. దీనిని ఆభరణాలు మరియు లోహముల తూకము కోసం ఉపయోగించి ఉండవచ్చు.

ముద్రలు, ముద్రికలు మరియు ముద్రాక్షర లిపి

హరప్పా సంస్కృతి ప్రాంతాలలో నురుగురాయి (steatite), రాగి, టెర్రకోట మరియు ఏనుగు దంతాలు మొదలగు వివిధ మాధ్యమాలతో చేయబడిన ముద్రలు బయల్పడినవి. హరప్పా ప్రజల లిపిని చదువుటకు ఇప్పటివరకు వీలుకాకున్నది. హరప్పా ప్రాంతంలో సుమారు 5000 అక్షర లిపి భాగాలను కనుగొనిరి. వీటిలోని అతిపెద్ద వచనంలో 26 సంకేతాలు ఉన్నాయి. కొంతమంది పండితులు అవి ద్రావిడ భాష కుటుంబానికి చెందినవని అభిప్రాయపడిరి. ఎగుమతి చేయబడిన రవాణా వస్తువులపై ముద్రలను గుర్తింపుగా ఉపయోగించి, వారి యాజమాన్యాన్ని సూచించి ఉండవచ్చు.



అక్షర లిపి కలిగిన ముద్ర

కళలు మరియు వినోదము

హరప్పా ప్రాంతములలో లభించిన టెర్రకోట మట్టి శిల్పములు, మట్టి పాత్రలపై చిత్రించిన చిత్రలేఖనాలు మరియు కంచు ప్రతిమలు హరప్పా ప్రజల కళా నైపుణ్యమునకు నిదర్శనములు. నురుగురాయితో (steatite) చేయబడిన 'మత గురువు' మరియు రాగితో తయారు చేయబడిన 'నాట్యగత్తె' శిల్పాలు (ఈ రెండునూ మొహంజోదారోలో లభ్యమైనవి) హరప్పా, మొహంజోదారో మరియు డోలవీరాలో లభ్యమైన రాతి శిల్పాలు, ముఖ్యమైన కళాఖండాలు, ఎద్దులబండి బొమ్మలు, గిలకలు, చక్రములు, బొంగరాలు, చలువరాళ్ళు మరియు ఒంటికాలి మనిషి వంటి ఆట బొమ్మలు హరప్పా ప్రజలకు వినోదంపై గల ఆసక్తిని తెలుపుచున్నది.



మతగురువు

నమ్మకాలు మరియు దైవ విశ్వాసం

సింధు ప్రజలు ప్రకృతిని ఆరాధించారు. వారు రావి చెట్టును పూజించిరి. కొన్ని టెర్రకోట బొమ్మలు మాతృదేవతామూర్తులను పోలియున్నవి. కలిబంగన్ వద్ద అగ్నిగుండములను గుర్తించారు. వారు మృతదేహాములను పాతిపెట్టిరి. సమాధులను విస్తృతంగా నిర్మించి ఖనన సంస్కారములు చేసినట్లు నివేదించబడినది. హరప్పా ప్రజల ఖననాల్లో మట్టి

11th_History_Telugu_Medium_Unit_1.indd 16 28-02-2023 13:45:44

కుండలు, ఆభరణాలు, నగలు, రాగిరేకులు, అద్దాలు, మరియు పూసలను ఉపయోగించినట్లు ఆధారములు లభ్యమైనవి. ఇది తర్వాతి జన్మపై వారికి గల నమ్మకాన్ని సూచించుచున్నది.



హరప్పా ప్రజల సమాధులు

రాజకీయ పరిపాలన (Polity)

మట్టి కుండలు, ముద్రలు, తూకములు మరియు ఇటుకలు మొదలగు వాటిలో ఏకరూపత ఒక రాజకీయ ఉనికిని తెలుపుచున్నది. కార్మిక సమీకరణ కూడా రాజకీయ వ్యవస్థ ఉనికిని సూచిస్తున్నది. హరప్పా మరియు మొహంజోదారోయందు నగరం – రాజ్యం వంటి రాజకీయ పాలన ఉండి ఉండవచ్చును. సాంస్కృతిక వస్తువులు మరియు కొలత ప్రమాణాల్లో ఏకరూపత హరప్పా నాగరికత కాలంలో కేంద్ర అధికారమును సూచిస్తుంది.

నాగరికత రచయితలు మరియు భారతీయ సంస్కృతి

హరప్పా ప్రజల లిపిని అవగతం చేసుకొనుటకు వీలు కానందున హరప్పా నాగరికత కాలంనాటి రచయితలను గురించి పరిపూర్ణంగా తెలుసుకొనుటకు వీలుకాకున్నది. వారు ద్రావిడ భాషలో సంభాషించినట్లు కొంతమంది విద్వాంసులు అభిప్రాయపడిరి. సింధు నాగరికత పతనం తరువాత హరప్పా ప్రజలు తూర్పు మరియు దక్షిణ దిశల వైపు పయనించినట్లు పురావస్తు ఆధారములు తెలుపుచున్నవి. హరప్పా ప్రజలలో కొందరు భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు తరలి వెళ్ళినట్లు తెలియుచున్నది. కేవలం వీరి లిపిని అవగతం చేసుకొన్నప్పుడే దీనికి ఖచ్చితమైన సమాధానం దొరుకుతుంది.

సింధు నాగరికత యొక్క సమకాలీన సంస్కృతుల

సింధు ప్రాంతంలో పశుకాపరులు, రైతులు మరియు వేటగాళ్ళతో సహా అనేక సమూహాలు నివసించాయి. సింధు ప్రాంతంలో గ్రామాలు మరియు పెద్ద పట్టణములు ఉన్నాయి. ఆనాటి ప్రజల జీవనం మిశ్రమంగా ఉండెను. కన్యాకుమారి నుండి కాశ్మీర్ మరియు గుజరాత్ నుండి అరుణాచల్ ప్రదేశ్ వరకు వేటగాళ్ళు, పశుకాపరులు మరియు రైతులు మొదలగు అసంఖ్యాక ప్రజా సమూహాలు ఈ కాలంలో ఉనికిలో ఉండవచ్చును. ఈ సమూహాల యొక్క సాంస్కృతిక మరియు పర్యావరణ పరిజ్ఞానం భారతీయ సంస్కృతికి దోహదం చేసినందున, వారి చరిత్ర కూడా ముఖ్యమైనది.

భారతదేశం యొక్క వాయువ్య భాగంలో సింధు నాగరికత అభివృద్ధి చెందుతుండిన సమయములో, భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో అనేక సంస్కృతులు అభివృద్ధి చెందుతుండినవి. భారత ఉపఖండములోని దక్షిణ భాగంలో కేరళ మరియు శ్రీలంకలో వేటాడి ఆహారము సేకరించు సమూహాలు నివసించాయి. పడవలను తయారు చేయు పరిజ్ఞానం ఉన్న హరప్పా ప్రజలు దక్షిణ భారతదేశంతో సంబంధాలు మరియు పరస్పర చర్యలు కలిగి ఉండవచ్చు. కానీ, దీనిపై స్పష్టమైన పురావస్తు ఆధారములు అందుబాటులో లేవు. దక్షిణ భారతదేశం యొక్క ఉత్తర భాగం అనగా కర్ణాటక మరియు ఆంధ్ర ప్రాంతాలలో నవీన శిలాయుగ సంస్కృతులతో పశుపోషణ మరియు నాగలి వ్యవసాయం జరుగుతుండెను. దక్కను మరియు పశ్చిమ భారతదేశంలో కాంస్య యుగ సంస్కృతి ప్రబలంగా ఉండిన సమయంలో, నవీన శిలాయుగ సంస్కృతి కాశ్మీరు, గంగాలోయ, మధ్య భారతదేశం మరియు తూర్పు భారతదేశంతో సహా ఉత్తర భారతదేశంలో విస్తరించెను. ఆ విధంగా హరప్పా నాగరికత కాలములో భారతదేశము వివిధ సంస్కృతుల మేళవింపుతో విరాజిల్లినది.

పతనం (Decline)

సింధులోయ నాగరికత సా.శ.పూ. 1900 వ సం॥ నుండి క్షీణించింది. శీతోష్ణస్థితి మార్పులు,

11th_History_Telugu_Medium_Unit_1.indd 17 28-02-2023 13:45:45

సింధు నాగరికత మరియు తమిళ నాగరికత

భారతదేశ చరిత్రలో సింధు నాగరికత మొదటి పట్టణీకరణ దశను సూచిస్తున్నది.

సింధు నాగరికత యొక్క మూలం మరియు లిపి హక్కు గురించిన చారిత్రక ప్రశ్నలు చర్చనీయాంశమైనవి. సింధు లిపి ఇంకా ఖచ్చితంగా అర్థం చేసుకొనబడలేదు. అందువలన రచయిత తత్వం ఖచ్చితంగా లేదు. దక్షిణ భారతదేశంలోని బృహత్ శిలాయుగపు ఖనన పాత్రలపై కనిపించే కళాఖండాలు మరియు పురావస్తు త్రవ్వకాల్లో బయల్పడిన ప్రాంతాల పేర్లు సింధు మరియు తమిళ సంస్కృతుల మధ్య సంబంధాలను తెలుపుచున్నది.

మధ్య శిలాయుగ కాలము నుండి తమిళనాడు మరియు దక్షిణ భారతదేశంలో అనేక సమూహములకు చెందిన ప్రజలు నివసిస్తున్నారని పురావస్తు ఆధారములు తెలుపుచున్నది. వీరిలో కొన్ని సమూహాలు సింధు ప్రాంతము నుండి వలస వచ్చారనెడి అంశాన్ని ఎవరూ తోసిపుచ్చలేరు. అయినప్పటికీ, ఖచ్చితమైన నిర్ధారణకు ముందు మరికొన్ని పరిశోధనలు అవసరం.

పురాతన తమిళ పట్టణాలైన అరిక్కమేడు, కీళడి మరియు ఉరైయూర్ వంటి ప్రాంతాల్లో భారతదేశము యొక్క రెండవ పట్టణీకరణ దశ అభివృద్ధి చెందింది. ఈ పట్టణాలు సింధూ నగరముల నుండి చాలా భిన్నంగా ఉన్నవి.

సింధు నాగరికత పట్టణములు మరియు నగరములు



11th_History_Telugu_Medium_Unit_1.indd 18 28-02-2023 13:45:45

మెసపటోమియాతో వాణిజ్య పతనం మరియు నిరంతర కరువు కారణంగా నదులు, నీటి వనరులు అడుగంటడం వంటివి సింధు నాగరికత క్షీణించుటకు కారణములని చరిత్రకారులు అభిప్రాయపడిరి. సింధు నాగరికత పతనానికి దండయాత్రలు, వరదలు మరియు నదీ ప్రవాహాల దిశా మార్పు వంటివి కూడా కారణాలు. కాలక్రమేణా ప్రజలు సింధు ప్రాంతము నుండి దక్షిణం మరియు తూర్పు దిశగా తరలిరి.

సారాంశము

- భారతదేశ చరిత్ర పూర్వ చారిత్రకకాలంలో సుమారు రెండు మిలియన్ సంవత్సరాల క్రితం ప్రారంభమైనది.
- చరిత్ర పూర్వకాలము నుండి అనేక ప్రజా సమూహాలు ఈ భూమిలోకి ప్రవేశించాయి. ఈ సమూహములు తమ పర్యావరణానికి అనుగుణంగా మరియు పర్యావరణ వనరుల ప్రకారం నిర్దిష్ట జీవన విధానాలను సృష్టించాయి.
- భారతదేశంలో సుమారు రెండు మిలియన్ల సంవత్సరాల క్రితం చేతి గొడ్డలిని తయారుచేయు ప్రజలు నివసించారు. వివిధ సమాజాలు మధ్య శిలాయుగ కాలము నుండి భారతదేశమంతటా వ్యాపించడం ద్వారా, భారతదేశంలో సాంస్కృతిక పునాదులు వేశాయి.
- ఈ అన్ని సమూహముల సంయుక్త సహకారము నేటి భారతదేశం యొక్క బహుళ సంస్కృతికి దోహదపడింది.
- భారతదేశంలోని విభిన్న భాషలు మరియు సంస్కృతులు భారతీయ చరిత్రతో ముడిపడి ఉన్న సంక్లిష్ట ప్రక్రియలను వెల్లడిస్తాయి.
- మొదటి పట్టణీకరణ దశ సింధులోయ నాగరికత కాలంలో సా.శ.పూ. 2600న ఉద్భవించింది. సింధులోయ నాగరికత వాయువ్య భారతదేశంలో ఒక ప్రధాన సాంస్కృతిక వ్యవస్థగా రూపొందిన సమయంలో, భారతదేశం అంతటా అనేక సమకాలీన సంస్కృతులు విరాజిల్లాయి.

F13SL

మూల్యాంకనము

I. సరియైన జవాబును ఎన్నుకొనుము.

1. లిపి అభివృద్ధికి ముందుకాలాన్ని _____ అంటారు.
   అ) పూర్వచారిత్రక యుగం
   ఆ) చారిత్రక యుగం
   ఇ) ప్రాచీన శిలాయుగం
   ఈ) నవీన శిలాయుగం
2. చరిత్ర పూర్వకాలమును _____ అని పిలిచిరి.
   అ) ప్రాచీన శిలాయుగం ఆ) నవీన శిలాయుగం
   ఇ) రాగి యుగం ఈ) ఇనుప యుగం
3. ప్రాచీన శిలాయుగ పనిముట్లు మొట్టమొదట _____ సంవత్సరంలో గుర్తించబడినది.
   అ) 1860 ఆ) 1863
   ఇ) 1873 ఈ) 1883
4) మధ్యప్రదేశ్‌లోని సోన్ లోయకు చెందిన భాఘోర్ I మరియు భాఘోర్ III భారతదేశంలోని _____ ప్రాంతాలు.
   అ) దిగువ ప్రాచీన శిలాయుగ
   ఆ) మధ్య ప్రాచీన శిలాయుగ
   ఇ) ఎగువ ప్రాచీన శిలాయుగ
   ఈ) నవీన శిలాయుగ
5. మెహర్గర్ ప్రాంతానికి _____ సంస్కృతితో సంబంధం కలదు.
   అ) ప్రాచీన శిలాయుగం
   ఆ) నవీన శిలాయుగం
   ఇ) మధ్య శిలాయుగం
   ఈ) సున్నపురాతియుగం
6. _____ శాసనములు మెసపటోమియా మరియు హరప్పా నాగరికతల మధ్య గల వాణిజ్య సంబంధములను తెలుపుచున్నది.
   అ) క్యూనిఫారం ఆ) హైరోగ్లిఫిక్స్
   ఇ) దేవనాగరి ఈ) ఖరోష్టి

11th_History_Telugu_Medium_Unit_1.indd 19 28-02-2023 13:45:45

7. _____ నెలకొన్న ముఖ్యమైన ప్రాంతము 'బుర్జహోమ్'
   అ) కాశ్మీర్ యొక్క నవీన శిలాయుగ సంస్కృతి
   ఆ) గంగాలోయ ప్రాంతం యొక్క నవీన శిలాయుగ సంస్కృతి
   ఇ) తూర్పు భారతదేశం యొక్క నవీన శిలాయుగ సంస్కృతి
   ఈ) దక్షిణ భారతదేశం యొక్క నవీన శిలాయుగ సంస్కృతి
8. ప్రాచీన హరప్పా నాగరికత కాలము _____
   అ) సా.శ.పూ. 3000–2600
   ఆ) సా.శ.పూ. 2600–1900
   ఇ) సా.శ.పూ. 1900–1700
   ఈ) సా.శ.పూ. 1700–1500
9. హరప్పా ప్రజల ముఖ్య జీవనోపాధి _____
   అ) వ్యవసాయం
   ఆ) మట్టిపాత్రల తయారీ
   ఇ) కళాకృతుల తయారీ
   ఈ) చేపల వేట
10. సింధు నాగరికత _____ నుండి క్షీణించెను.
    అ) సా.శ.పూ. 1800 ఆ) సా.శ.పూ. 1900
    ఇ) సా.శ.పూ. 1950 ఈ) సా.శ.పూ. 1955

II. సంక్షిప్త జవాబులు వ్రాయుము.

1. పూర్వ చారిత్రక కాలమును అధ్యయనం చేయుటకు మూలాధారము లేవి?
2. ప్రాచీన శిలాయుగ కాలాన్ని ఎట్లు విభజింపవచ్చును?
3. హోమినిన్ గురించి ఒక లఘు వ్యాఖ్యానం వ్రాయుము.
4. మధ్య శిలాయుగ సంస్కృతిని నిర్వచింపుము.
5. హరప్పా నాగరికతను వివిధ దశలుగా ఎట్లు విభజించారు?
6. గొప్ప స్నానవాటికపై లఘు వ్యాఖ్యానం వ్రాయుము.
7. సింధు నాగరికత క్షీణతకు కారణాలను తెలుపుము.

III. క్లుప్తంగా జవాబులు వ్రాయుము.

1. అచేలియన్ మరియు సోహనియన్ పరిశ్రమలపై లఘు వ్యాఖ్యానం వ్రాయుము.
2. భారతదేశ మధ్య ప్రాచీన శిలాయుగం యొక్క ప్రధాన లక్షణాలు ఏవి?
3. భారతదేశంలో మధ్య శిలాయుగ ప్రాంతాలను పేర్కొనుము.
4. మధ్య శిలాయుగ సంస్కృతి యొక్క ప్రత్యేక లక్షణాలను వివరించుము.
5. సింధు నాగరికత యొక్క సరిహద్దు స్థావరాలేవి?
6. హరప్పా ఆర్థిక వ్యవస్థ యొక్క హస్తకళా ఉత్పత్తులపై లఘు వ్యాఖ్యానం వ్రాయుము.
7. హరప్పా ప్రజల నమ్మకాలు మరియు మత విశ్వాసములు గురించి మీకేమి తెలియును?

IV. క్రింది ప్రశ్నలకు వివరముగా జవాబులు వ్రాయుము.

1. చరిత్ర పూర్వయుగపు భారతదేశమును గురించి వివరించుము.
2. దిగువ మరియు మధ్య ప్రాచీన శిలాయుగ సంస్కృతులను పోల్చుము.
3. "కాశ్మీర్ ప్రాంతంలోని నవీన శిలాయుగ సంస్కృతి హరప్పా నాగరికతకు సమకాలీనమైనది". ఈ ప్రకటనను సమర్థించుము.
4. దక్షిణ భారతదేశంలో నవీన శిలాయుగ సంస్కృతులు ఎక్కడ కనిపించెను? వాటి ముఖ్య లక్షణాలను పేర్కొనుము.
5. సింధు నాగరికతను హరప్పా నాగరికత అని కూడా అంటారు ఎందుకు?
6. ప్రణాళికబద్ధమైన హరప్పా మరియు మొహంజోదారో నగరములను గురించి వ్రాయుము.

కృత్యము

1. ప్రాచీనకాల ప్రజలు ఉపయోగించిన వస్తువుల గురించి తెలుసుకొనుటకు మీ దగ్గరలో గల మ్యూజియంను సందర్శించండి.

11th_History_Telugu_Medium_Unit_1.indd 20 28-02-2023 13:45:45

2. ప్రాచీన శిలాయుగ పనిముట్ల రకాలను చిత్రీకరించండి.
3. మానవ పరిణామంలోని వివిధ దశలపై ఒక చార్టును తయారు చేయండి.
4. సింధు నాగరికత వ్యాప్తి పటమును గీచి, ఆ నాగరికతను ఇప్పటి వరకు కనుగొన్న ప్రాంతాలను గుర్తించుము.

ఉపాధ్యాయుల మార్గదర్శకంతో చేయదగిన కృత్యాలు

1. 'భారతదేశంలో శిలాయుగం'పై పవర్ పాయింట్‌ను తయారు చేయుము.
2. సింధులోయ నాగరికతపై పవర్ పాయింట్‌ను తయారు చేయుము.
3. భారతదేశ నవీన శిలాయుగ సంస్కృతులపై పవర్ పాయింట్‌ను తయారు చేయుము.
4. భారతదేశం యొక్క చారిత్రక పూర్వయుగ కళలపై పవర్ పాయింట్‌ను తయారు చేయుము.

పరిశీలనా గ్రంథాలు

1. Irfan Habib. *The Indus Civilization. The People's History of India series.* Tulika, 2002.
2. Jonathan Mark Kenoyer. *Ancient Cities of the Indus Valley Civilization.* Oxford University Press, 1998.
3. L.Gregory Possehl, *The Indus Age: The Beginnings.* New Delhi. Oxford & IBH, 1999.
4. R.S.Sharma, *India's Ancient Past.* Oxford University Press, 2005.
5. Romila Thapar. *From Lineage to State: Social Formations in mid First Millennium BC in the Ganga Valley.* Oxford University Press, 1984.
6. Romila Thapar. *Early India from the Origins to 1300 AD.* Penguin, 2015.
7. Upinder Singh. *A History of Ancient and Early Medieval India.* Pearson, 2008.

అంతర్జాల వనరులు

1. http://www.paleophilatelie.eu
2. http://www.homepages.ucl.ac.uk/~tcrndfu/web_project/arch_back.html

11th_History_Telugu_Medium_Unit_1.indd 21 28-02-2023 13:45:45

A-Z పదకోశము

Nilgai	a deer with small horns	చిన్న కొమ్ములు కలిగిన జింక
Jasper	a precious stone in yellow, red and brown colour	పసుపు, ఎరుపు మరియు గోధుమ రంగులో గల ఒక విలువైన రాయి
quartz	semi-precious stone with varying colour	అనేక రంగులు గల తక్కువ విలువ గల రాయి (మణులు)
Levant	Eastern Mediterranean Region	తూర్పు మధ్యధరా సముద్ర ప్రాంతాలు
gazelle	a kind of deer	ఒక రకమైన జింక
adzes	chisel-like tool fastened to wooden handle	కొయ్యపిడి గల ఉలి లాంటి పనిముట్లు
agate	a kind of hard precious stone	కఠినమైన విలువైన రాయి
carnelian	reddish variety of stone used in jewellery	ఆభరణాలలో ఉపయోగించు ఎరుపు రంగు రాయి.
legume	a kind of botanical family in which seeds are found in pods	చిక్కుడు జాతికి చెందిన కాయలు
nomenclature	system of naming	వస్తువుల పేర్లను తెలుపుట.
lentil	a kind of pulse	ఒక రకమైన కందిపప్పు
goblet	a cup with handle at the base	అడుగు భాగమున పిడిగల ఒక కప్పు.
adduced	showed as proof	సాక్ష్యంగా చూపునది.
conglomerate	rock consisting of gravel or pebbles	గులకరాళ్ళు గల బండరాయి



అంతర్జాల కృత్యము

ప్రాచీన భారతదేశం: ప్రారంభం నుండి సింధు నాగరికత వరకు

Virtual Museum URL:

https://naturalhistory.si.edu/VT3/_

MZ92G

11th_History_Telugu_Medium_Unit_1.indd 22 28-02-2023 13:45:46

అధ్యాయము

2

ప్రాచీన భారతదేశం: తామ్రశిలాయుగం, బృహత్ శిలాయుగం, ఇనుప యుగం మరియు వేదకాల సంస్కృతులు

అభ్యసన లక్ష్యాలు

- భారతదేశంలో తామ్ర శిలాయుగ కాలము యొక్క లక్షణాలను అర్థము చేసుకొనుట.
- బృహత్ శిలాయుగ, ఇనుపయుగ సంస్కృతులను గురించి తెలుసుకొనుట.
- ఆర్యులు, ఆర్యేతరులు మరియు వేద సంస్కృతులను గురించి గ్రహించుట.
- ప్రాచీన వేదకాలం మరియు తరువాత వేదకాల సమాజముల మధ్య గల వ్యత్యాసములను తెలుసుకొనుట.

UDMBP

పరిచయం

భారతదేశ చరిత్రలో కాలక్రమంగా సాంప్రదాయక దృశ్యం సింధునాగరికత నుండి వేద సంస్కృతి ద్వారా మహాజనపదుల యుగానికి మారినది. కానీ, సింధు నాగరికత క్షీణించిన తరువాత సా.శ.పూ 2000 నుండి 600 వరకు పరిశీలిస్తే, కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు మరియు అరుణాచలప్రదేశ్ నుండి గుజరాత్ వరకు విభిన్న సంస్కృతులు మరియు వివిధ భాషలను మాట్లాడే ప్రజలు ప్రాచీన భారతదేశములో నివసించినట్లు స్పష్టమైనది.

ఈ అధ్యాయము తరువాతి హరప్పా సంస్కృతికాలం, తామ్రశిలాయుగం, బృహత్ శిలాయుగం, ఇనుప యుగం, వేద సంస్కృతులు మరియు ఆర్యులను గురించి వివరిస్తున్నది. సింధునాగరికతను గురించి మునుపటి అధ్యాయంలో నేర్చుకొన్నాము. ఈ అధ్యాయం సా.శ.పూ 3000 సం॥ మహాజనపదుల ఆవిర్భావం వరకు భారతదేశ చరిత్రలో సంభవించిన సామాజిక మరియు ఆర్థిక మార్పులపై దృష్టి సారిస్తోంది.

ఆధారములు (Sources)

సా.శ.పూ. 1900లో సింధునాగరికత క్షీణించిన తరువాత భారతదేశ చరిత్ర నవీన శిలాయుగం, బృహత్ శిలాయుగం, తామ్రయుగం, ఇనుప యుగం మరియు వేదకాల సంస్కృతులకు చెందిన సంచార జాతులు, వేటాడి ఆహారమును సేకరించు సమూహాలు, పాక్షిక సంచార జాతులు మరియు వ్యవసాయం – పశుపోషణ సమూహములకు నిలయంగా ఉండెను. (సా.శ.పూ 3000 నుండి 600 వరకు) సుదీర్ఘకాల చరిత్రకు సంబంధించిన రెండు విధములైన చారిత్రక ఆధారములు ఉండినవి. వాటిలో ఒకటి పురావస్తు పరిశోధనలు చేసిన ప్రాంతాలు, మట్టికుండలు, మొక్కల అవశేషాలు, లోహ వస్తువులు మొదలైనవి మరొకటి వేద సాహిత్యములు అగును. ఈ యుగానికి లిఖిత పూర్వమైన ఆధారములు లేవు. ఎందుకనగా వేద సాహిత్యాలు కాలక్రమేణ మౌఖిక శిక్షణ ద్వారా సంక్రమించాయి. ఈ కాలములో సింధు నాగరికతకు చెందిన గుర్తులు (ఇప్పటికీ చదువుటకు వీలులేకున్నది) తప్ప, ఇతర (లిఖిత) వ్రాత పద్ధతిని ప్రజలు అభివృద్ధి చేసుకొనలేకపోయిరి. వేద గ్రంథాలలో చెప్పబడిన అనేక ప్రజాసమూహాలు మరియు పురావస్తు పరిశోధనల ద్వారా సంస్కృతులను పరస్పరం సంబంధపరుచుట సులభమైన పనికాదు. సింధునాగరికతకు చెందిన ప్రజలు మరియు ఇతర పురావస్తు సంస్కృతులు గురించి అనేక సిద్ధాంతములు ఉన్నాయి. విభిన్న సంస్కృతులు, వివిధ రకాల జీవన విధానాలను చేపట్టిన సమూహములతో కలిసి జీవించారు.

ప్రాచీన వేదకాల సంస్కృతికి భారతదేశములోని తామ్రయుగ సంస్కృతులకు పోలికలు ఉన్నాయి. అదేవిధముగా తరువాత వేద సంస్కృతికి ఉత్తర భారతదేశంలోని ఇనుపయుగంనాటి బూడిద రంగు

11th_History_Telugu_Medium_Unit_2.indd 23 28-02-2023 13:45:45

పూత పూసిన కుండల సంస్కృతికి పోలికలున్నాయి. సింధునాగరికత సమయంలో కొన్ని భూభాగాల్లో మాత్రమే ఉన్న నగర సంస్కృతులు వలె కాకుండా, వ్యవసాయం మరియు సాంకేతిక పరిజ్ఞానం విస్తరణ మరియు అభివృద్ధిని ఈ కాలంలో భారతదేశంలోని అనేక ప్రాంతాలలో చూడవచ్చు. హస్తకళా ఉత్పత్తి మరియు జనాభా పెరుగుదల వృద్ధి చెందాయి. ఈ కాలంలోనే భారతదేశం అంతటా బలమైన సాంస్కృతిక పునాది ఏర్పడినది. ఇది చివరికి ప్రాచీన చారిత్రక కాల ప్రారంభముతో ముగిసినది. ఈ కాలంలోనే భారతదేశంలో గ్రామీణ స్థావరాలు కొరకు విస్తృతమైన పునాదులు వేయబడ్డాయి.

వేదకాల సాహిత్యము (Literature of the Vedic Age)

భారతదేశములో రచించిన తొలి గ్రంథాలలో వేదాలు (విద్ = తెలుసుకొనుట విద్య) ఒకటి. వేదాల భాషను వేద సంస్కృతం అని వర్ణించారు. వేదములు నాలుగు: ఋగ్వేదం (ప్రాచీనమైనది), యజుర్వేదం, సామవేదం మరియు అధర్వణవేదము. వేద గ్రంథాలు బ్రాహ్మణుల ద్వారా కంఠస్థం (వేద పఠనం) చేయబడి, మౌఖికంగా తరతరాలకు అందజేయబడింది. వ్రాత పద్ధతి పరిచయం జరిగిన తరువాతికాలంలో వేదాలు లిఖిత రూపంలో వ్రాయబడ్డాయి. వేదముల మొట్టమొదటి లిఖిత ప్రతులు సా.శ. 10–11వ శతాబ్ధమునకు చెందినవి. రాజకీయం, సమాజం, మతం మరియు తత్వశాస్త్రముల గురించి సమాచారాన్ని కలిగియున్నందువలన, అవి చరిత్ర వ్రాయడానికి మూలమైనవి.

వేద శ్లోకముల యొక్క సంకలన గ్రంథాన్ని 'సంహిత' అంటారు. ఋగ్వేద – సంహిత అనునది ప్రాచీన వేదగ్రంథం. ఋగ్వేదం సా.శ.పూ. 1500 మరియు 1000 సం॥ల మధ్యకాలానికి చెందినది. ఋగ్వేదంలో మొత్తం 10 పర్వములు (Books) ఉన్నాయి. 2 నుండి 7 వరకు గల పర్వములు ప్రాచీనమైనవి మరియు 1,8,9 మరియు 10 పర్వములు తరువాతి కాలమునకు చెందినవిగా పరిగణించబడుతాయి.

సంహితలు ఆచార గ్రంథాలు. ఇవి ఆచారముల యొక్క సామాజిక మరియు మత ప్రాముఖ్యతను వివరిస్తున్నవి. సంహిత బ్రాహ్మణికాలు అనబడు గ్రంథాలను కల్గియుండును. ఒక్కో 'బ్రాహ్మణికం' అరణ్యకం మరియు ఉపనిషత్తును కల్గియుండును. ఇవి శ్లోకాలు మరియు ఆచారములను గురించి వాఖ్యానాలను కలిగియుండును. అరణ్యకాలలో అడవులలో నివసించే ఋషులు రహస్యంగా చేపట్టవలసిన ఆధ్యాత్మిక కర్మ సూచనలు ఉన్నవి. ఉపనిషత్తులు తాత్విక చింతనలను కలిగియుండును.

యజుర్వేదం, సామవేదం మరియు అధర్వణ వేదాలు తరువాతి కాలమునకు చెందినవిగా పరిగణించబడినది. సామ, యజుర్ మరియు అధర్వణ వేదాల సంహితలు మరియు వేదాలలో పొందుపరచబడిన బ్రాహ్మణికాలు అరణ్యకాలు మరియు ఉపనిషత్తులు తరువాతి కాలపు వేద గ్రంథములగును. సామవేదంలో సంగీతం; యజుర్వేదంలో ఆచారాలు మరియు శ్లోకాలు; అధర్వణ వేదంలో మాయ మరియు మంత్ర జాలములు ఉన్నాయి.

జెండ్ అవెస్తా

'జెండ్ అవెస్తా' జొరాస్ట్రియ మతమునకు చెందిన పారశీకులు / ఇరానియుల గ్రంథం. ఈ గ్రంథం ఇండో-ఇరానియన్ భాషలను మాట్లాడే ప్రజల నివాస భూములు మరియు దేవతలను గురించి వివరించును. ఇది భారతదేశములోని ఉత్తర మరియు వాయువ్య భాగాలను సూచిస్తున్నది. దీనిలో వేదాలతో భాషా సారూప్యతను చూపించే పదాలు ఉన్నాయి. ఆర్యులు భారత ఉపఖండానికి వెలుపలి ప్రాంతాలకు చెందినవారనుటకు పరోక్ష సాక్షాధారముగా ఉన్నది.

2.1 భారతదేశములో ఆర్యులకు పూర్వకాలం, హరప్పా సంస్కృతికి తర్వాతికాలం మరియు తామ్రయుగ సంస్కృతులు

హరప్పా సంస్కృతికి పూర్వ సంస్కృతులే భారతదేశంలో అతి ప్రాచీనమైన తామ్రశిలాయుగం సంస్కృతులు అగును. ఇది పరిణతి చెందిన హరప్పా నాగరికత ప్రారంభానికి ముందునుండి, తరువాతకాల ప్రారంభం వరకు కొనసాగినది. భారతదేశములో కనబడు ఇతర తామ్రశిలాయుగ సంస్కృతులు

11th_History_Telugu_Medium_Unit_2.indd 24 28-02-2023 13:45:45

పట్టణ హరప్పా సంస్కృతికి కొంచెం ముందు వెనుకలుగా సమకాలీనమైనవి. ఇవి హరప్పా సంస్కృతి క్షీణించిన తరువాత కూడా కొనసాగినవి. భారతదేశము యొక్క నవీన శిలాయుగ సంస్కృతులు కొన్ని హరప్పా సంస్కృతికి సమకాలీనమైనవిగాను, దానికి తరువాత కాలమునకు సంబంధించినవిగాను ఉండెను. పూర్వ ప్రాచీన పట్టణ దశకు చెందిన హరప్పా సంస్కృతి వలె కాకుండా, తామ్రశిలాయుగ సంస్కృతులు సాధారణమైన గ్రామీణ ప్రకృతిని కలిగియుండినది. వ్యవసాయం మరియు పశుపోషణ ప్రధాన వృత్తిగా ఉండెను. వారు తరువాతి కాలంలో రాగి మరియు రాతి బ్లేడ్లు మరియు మట్టి కుండలతోపాటు నాసిరకపు ఇనుప వస్తువులను ఉపయోగించారు. ఈ కాలపు ప్రజలు స్థిర లేదా పాక్షిక స్థిర నివాసాల్లో జీవించారు. భారతదేశములోని పశ్చిమ, వాయువ్య ప్రాంతాల ప్రాచీనకాలపు వ్యవసాయ సంస్కృతులు, నవీన శిలాయుగ సంస్కృతులను పోలిస్తే తామ్రశిలాయుగ సంస్కృతులతో అధిక సంబంధాలు కలిగి ఉన్నాయి.

తామ్రశిలాయుగ సంస్కృతి ప్రజలు వ్యవసాయంతోపాటు అదనంగా పశుపెంపకం వృత్తిని ప్రారంభించారు. వారు పశువులు, గొర్రెలు, పందులు, మేకలు మరియు గేదెలను పెంచిరి. తాబేళ్ళు మరియు పక్షులు వారి నివాస స్థావరాల్లో ఉన్నట్లు ఆధారములు కనుగొనబడ్డాయి. వారు నివసించిన ఇండ్లు రాతితోను, కాల్చని మట్టి ఇటుకలు, మట్టితోను మరియు కొయ్య కలపతో పొడవైన రాతి బండల పునాదులపై నిర్మించబడ్డాయి. గోడలు వెదురు చట్రాలతో తయారుచేశారు. ధాన్యాలు నిల్వచేయడానికి ఉద్దేశించిన 'గాదెలు' (చక్కగా తయారుచేసిన కుహరాలు) కూడా కనుగొనబడ్డాయి. ఈ కాలపు ప్రజలు నలుపు మరియు ఎరుపు రంగు పూత పూయబడిన మట్టిపాత్రలను ఉపయోగించారు.

ఈ ప్రదేశాలలో అధిక మోతాదులో రాగి వస్తువులు ఉత్పత్తి చేయబడ్డాయి. వారు చదునైన గొడ్డళ్ళు, గాజులు, ఉంగరాలు, కాటుకరాయి (antimony), శలకాలు (rods), కత్తులు, బ్లేడ్లు, సాకెట్‌లేని గొడ్డలి, విలక్షణమైన బాణపు ములుకలు, మచ్చు కత్తులు మరియు ఉలి వంటి రాగి వస్తువులను ఉపయోగించారు.

గోధుమ రంగు మట్టికుండల సంస్కృతి (Ochre Coloured Pottery Ware Culture)

గోధుమ రంగు మట్టికుండల సంస్కృతి ఉత్తర భారతదేశములో త్రామశిలాయుగ కాలంనాటిది. ఈ మట్టికుండలు ఎరుపు రంగుపై ముదురు పసుపు రంగు పూసినట్లు కనిపిస్తాయి. (వీటిని తాకినపుడు గోధుమ రంగు వస్తుంది) అందుకే వీటిని గోధుమ పసుపు రంగు మట్టికుండలు అని పిలుస్తారు. ఇది నలుపు రంగు నమూనాలను కలిగి ఉన్నాయి. ఈ గోధుమరంగు మట్టి కుండలు జాడీ, నిల్వ జాడీలు, గిన్నెలు మరియు బేసిన్లు రూపంలో ఉంటాయి.

గోధుమ రంగు మట్టికుండల సంస్కృతి సా.శ.పూ 2600 – 1200 నాటిది మరియు సింధు–గంగ మైదాన ప్రాంతాలలో కనబడు ప్రాచీన వేద సంస్కృతితో సంబంధములు కలిగి ఉండవచ్చు. ఈ సంస్కృతిని క్షీణించిన హరప్పా సంస్కృతిగా కొందరు భావించగా, దీనికి హరప్పా సంస్కృతితో ఎలాంటి సంబంధము లేదని మరికొందరు అభిప్రాయపడ్డారు. గోధుమ రంగు మట్టికుండల సంస్కృతి ప్రదేశాలలో రాగితో చేయబడిన బొమ్మలు మరియు వస్తువుల ఉత్పత్తి ఎక్కువగా ఉన్నందువలన, దీనిని "రాగి నిల్వల సంస్కృతి" (copper hoard culture)అని కూడా పిలుస్తారు. ఇది ఒక గ్రామీణ సంస్కృతి అగును. వీరు వరి, బార్లీ మరియు చిక్కుడు వంటి పంటలను సాగుచేసినట్లు ఆధారాలు ఉన్నాయి. వీరి గ్రామీణ జీవనం పశువులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు మరియు కుక్కల పెంపకంతో ముడిపడి ఉండెను. తడికలు, చెక్క పలకలపై మట్టిని పూసిన గోడలు మరియు పై కప్పులతో ఇండ్లు ఉండినవి. వారు రాగి మరియు కాల్చిన మట్టితో చేయబడిన ఆభరణాలను ఉపయోగించిరి. కాల్చిన మట్టితో చేయబడిన జంతువుల బొమ్మలు కూడా కనుగొనబడినవి.



గోధుమ పసుపు రంగు మట్టి కుండల పెంకులు

11th_History_Telugu_Medium_Unit_2.indd 25 28-02-2023 13:45:45



W3XGA

దక్షిణ భారతదేశంలో తామ్రశిలాయుగ సంస్కృతులు (Chalcolithic Cultures of South India)

దక్షిణ భారతదేశంలో పూర్తిస్థాయి తామ్రశిలాయుగ సంస్కృతికి చెందిన సాంస్కృతిక ఆధారాలు లభ్యంకాలేదు. రంధ్రాలు మరియు గొట్టాలు అమర్చిన పాత్రలు కొన్ని ప్రాంతములలో కనుగొనబడ్డాయి. ఈ ప్రదేశాలలో ఉలి మరియు చదునైన గొడ్డలి వంటి రాగి, కాంస్య పనిముట్లు కనిపిస్తున్నాయి. ఈ ప్రాంతములో రాతి పనిముట్లు ఉపయోగించడం కూడా కొనసాగించారు. నలుపు మరియు ఎరుపు రంగు కుండలు కనుగొనబడ్డాయి. ఈ యుగపు ప్రజలకు పశుపోషణ మరియు వ్యవసాయం జీవనాధారంగా ఉన్నాయి. వీరు చిరుధాన్యాలు, పప్పుదినుసులు మరియు ఉలవలు పండించారు. పండ్లు, ఆకులు మరియు దుంపలను సేకరించారు.

2.2 ఉత్తర భారతదేశములో ఇనుపయుగం (Iron Age in North India)

ఉత్తర భారతదేశములో ఇనుపయుగం బూడిద రంగు పూత సంస్కృతికి సమకాలీనమైనది. బూడిద రంగు పూత సంస్కృతి కాలం సా.శ.పూ 1100 నుండి సా.శ.పూ 800 సం॥ల కాలం నాటిది. ఉత్తర భారతదేశంలో గంగా-యమునా లోయలో బూడిద రంగు పూత మట్టిపాత్రలు 1000 పైగా ప్రాంతాల్లో గుర్తించబడ్డాయి. బూడిద రంగు పూత సంస్కృతి తూర్పు గంగాలోయ మరియు మధ్య భారతదేశములో నలుపు మరియు ఎరుపు రంగు పూత సంస్కృతికి తరువాత వెలసినదిగా చెప్పవచ్చును.

బూడిద రంగు పూత కుండలు రేఖాగణిత నమూనాలతో నిండి ఉన్నాయి. బూడిద రంగు వేయబడిన సామగ్రి కాలములోనే ప్రాచీన రాజకీయ నిర్మాణాలకు పునాది పడింది. ఇది వేద గ్రంథాల్లోని కురు-పాంచాల రాజ్యములతో పరస్పర సంబంధం కలిగియున్నది. బూడిద రంగు పూత సాంస్కృతిక దశకు తరువాత ఉత్తర భారతదేశములో మెరుగువేయబడిన నలుపు రంగు సంస్కృతి (Northern Black Polished Ware culture-NBPW) ఉద్భవించినది. ఇది మహాజనపదాలు మరియు మౌర్యుల కాలముతో ముడిపడియున్నది.

11th_History_Telugu_Medium_Unit_2.indd 26 28-02-2023 13:45:45

బూడిద రంగు పూత ప్రాంతాలు వ్యవసాయం, పశువుల పెంపకం మరియు నివాస స్థావరాల అభివృద్ధిని వెల్లడిస్తాయి. ఇవి భారతదేశ ఉత్తర భాగంలో పెద్ద ఎత్తున రూపొందిన జనాభా పెరుగుదలను సూచించును. ఉత్తర భారతదేశములో ఇనుప యుగం బూడిద రంగు సంస్కృతిలో సహజీవనం చేయగా, దక్షిణ భారతదేశంలోని ఇనుప యుగ సంస్కృతి బృహత్ శిలాయుగ సమాధులతో ముడిపడియున్నది.

2.3 తమిళనాడులో బృహత్ శిలాయుగం / ఇనుప యుగం (Megalithic/ Iron Age in Tamilnadu)

నవీన శిలాయుగకాలపు ప్రజలు అనుసరించిన ఖనన విధానం బృహత్ శిలాయుగ కాలము వరకు కొనసాగినది. ఖననము చేసిన స్థలములో పెద్ద రాతి ఫలకలను ఉపయోగించి నిర్మించిన వృత్తాకార సమాధిని 'బృహత్ శిల' (Megalithic) అంటారు. ఇటువంటి బృహత్ శిలలు తమిళనాడునందు అనేక ప్రాంతాలలో కనుగొనబడ్డాయి. మరణించిన వ్యక్తిని కాల్చి, ఆ అస్థికలను ఒక కలశంలో వుంచి పాతిపెట్టు మరో ఖనన విధానం కూడా వాడుకలో ఉండెను. ప్రస్తుత తూత్తుకుడి జిల్లాలోని ఆదిచ్చనల్లూరులో దీనికి సంబంధించిన ఆధారాలు లభించాయి. తమిళనాడులోని శ్మశానవాటికలందు నలుపు రంగు కుండలను వాడడం విశేషం. శ్మశానవాటికలలో ఎక్కువగా నలుపు రంగు కుండలు కనబడుట ఆసక్తికరముగా ఉన్నది. ఇలాంటి కుండలు మానవ నివాసాలలో కనబడవు. కాల్చి బూడిద చేయు ఖనన విధానంలో రాతి శిలల వాడకం దాదాపుగా ఉండదు. అయినప్పటికీ, ఈ ఖనన విధానాలు బృహత్‌శిలాయుగ వర్గమునకు చేర్చబడినవి. ఇక్కడ వినియోగించిన మట్టి కుండలు, ఇనుప వస్తువులు, పాక్షిక విలువైన రాళ్ళు మరియు పూసలు పూడ్చిపెట్టు రాతి ఖననాలందు కనుగొనిన వస్తువులకు పోలిక ఉండుటయే కారణం.

బృహత్ శిలాయుగ ఖనన పద్ధతుల ముగింపు సా.శ. 2వ – 3వ శతాబ్దములకు కేటాయించబడినవి. ఈ కాలంలో అశోకుని బ్రాహ్మీ లిపికి సమానమైన బ్రాహ్మీ లిపి ఉన్నట్లు కొడుమనల్ (ఈరోడ్డు జిల్లా) నందు ఆధారాలు కనుగొనబడినవి. బృహత్ శిలాయుగ సాంప్రదాయం తరువాతి శతాబ్దాలలో కొనసాగుతున్నట్లు ఆధారాలు ఉన్నాయి. సంఘ కాల ప్రజలు కూడా ఈ విధమైన ఖననమును గుర్తించుకొనిరి. వైగై లోయ ఎగువ భాగంలో సా.శ.పూ 3 నుండి 2వ శతాబ్దాలకు చెందిన తమిళ–బ్రాహ్మీ లిపి శాసనాలు లిఖించబడిన నాలుగు ఆదిమ స్మారక శిలలు కనుగొనబడెను. తమిళ సంఘ సాహిత్యంలో వివరించిన పశువుల అపహరణ పోరాటాల్లో వీరోచితంగా పోరాడిన విజేతలకు గుర్తుగా ఏర్పరచిన స్మారక శిలల సాంప్రదాయం యొక్క ప్రామాణికతకు ఈ శాసనాలు మద్దతు ఇస్తున్నాయి. కొన్ని సంగ సాహిత్యపద్యాలు సా.శ.పూ మొదటి శతాబ్దం ప్రారంభం నాటికి లేదా అంతకు ముందు కాలానికి చెందినవిగా ఉండవచ్చని కొందరు చరిత్రకారులు అభిప్రాయపడిరి. యుద్ధములో చనిపోయిన యుద్ధవీరుల జ్ఞాపకార్థం స్మారక శిలలను నిర్మించెడి సంప్రదాయం బృహత్ శిలాయుగంనాటి స్మారక శిలకు (Menhirs) కొనసాగింపుగా భావించబడినది. స్మారక చిహ్నాలు (మెన్హిర్), నిలువుగా ఉన్న స్మారక రాళ్ళు, పెద్ద బండలు లేదా బండరాళ్ళతో చేసిన ఫలకలు తమిళనాడులో ఇప్పటికీ కనిపించే బృహత్‌శిలాయుగం నాటి సమాధులుగా పరిగణించబడుచున్నాయి.

> పాక్షిక మానవ శిలాజాలు మరియు ఇనుప వస్తువులతో నిండిన నలుపు మరియు ఎరుపు రంగు మట్టి పాత్రలు తమిళనాడు క్రిష్ణగిరి జిల్లాలోని 'వడమాల్‌కుండ' వద్ద ఇటీవల గుర్తింపబడెను. కొన్ని రాతి దిమ్మెలు కూడా కనుగొనబడ్డాయి. తిరుపూర్ జిల్లా, కుందాడం సమీపంలోని సింగారిపాళ్యెం వద్ద అనేక శతాబ్దాల నాటి స్మారక శిలలు కనుగొనబడినవి. ఉప్పారు నదీతీరంలో ప్రాచీన మానవ నివాసాలు ఉండేవని ఇవి సూచిస్తున్నాయి.

2.4 తమిళనాడులోని బృహత్ శిలాయుగ ప్రాంతాలు

ఆదిచ్చనల్లూరు

తిరునల్వేలికి 22 కిలోమీటర్ల సమీపంలో ఉన్న ఆదిచ్చనల్లూరు తూత్తుకుడి జిల్లాలో ఉన్నది. 1876లో, జర్మన్ మానవజాతి శాస్త్రవేత్త మరియు ప్రకృతి శాస్త్రవేత్త

11th_History_Telugu_Medium_Unit_2.indd 27 28-02-2023 13:45:45

'ఆండ్రూ జాగోర్' ఆదిచ్చనల్లూరు వద్ద పురావస్తు త్రవ్వకాలు చేపట్టెను. ఈ త్రవ్వకంలో బయల్పడిన మట్టిపాత్రలు, వివిధ పరిమాణాల్లోని వంట పాత్రలు, అనేక ఆకారముల కుండలు, గణనీయమైన సంఖ్యలో ఇనుప ఆయుధాలు, పనిముట్లు, ఎముకలు మరియు పుర్రెల నమూనాలను సేకరించాడు.ఇవి ప్రస్తుతము బెర్లిన్ మ్యూజియంలో భద్రపరచబడి ఉన్నాయి.



ఖనన ప్రాంతాలు – ఆదిచ్చనల్లూరు

దీనికి తర్వాత, అప్పటి తిరునల్వేలి జిల్లా కలెక్టర్ ఎ.జె. స్టువర్ట్ మరియు ప్రసిద్ధ భాషాశాస్త్రవేత్త బిషప్ కాల్డ్‌వెల్ ఆదిచ్చనల్లూరును సందర్శించి, అది ఒక స్ఫటిక శిలల ప్రాంతంగా (quartz site) గుర్తించారు. వెంటనే అక్కడ గనుల త్రవ్వకమును నిషేధించిరి. ఆ ప్రాంతంలో అలెగ్జాండర్ రియా నేతృత్వంలో పురావస్తు త్రవ్వకాలు చేపట్టబడెను. ఇక్కడ లభించిన ఆధారాలతో అలెగ్జాండర్ రియా ఒక సమగ్ర నివేదికను ఛాయాచిత్రాల ద్వారా వివరించెను. ఈ వివరాలు భారత పురావస్తు శాఖ (ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా– ASI) యొక్క 1902–03 వార్షిక నివేదికలో ప్రచురించబడ్డాయి. దాదాపు వంద సంవత్సరాల తరువాత, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ASI) మరలా త్రవ్వకాలు చేపట్టి, అనేక విషయములను సేకరించిరి. ఈ నివేదిక ప్రస్తుతం నిర్మాణదశలో ఉన్నది.

ఆదిచ్చనల్లూరు శశ్మాన వాటికలో క్రింది ఆధారాలు లభించాయి.

- అనేక రకములైన అస్థి కలశములు మరియు మట్టికుండలు.
- ఇనుప పనిముట్లు (బాకులు, కత్తులు, ఈటెలు మరియు బాణాలు) మరియు ఎముకలు, రాతి ఆయుధాలు, కొన్ని రాతి పూసలు మరియు కొన్ని బంగారు ఆభరణములు.
- గేదె, మేక, గొర్రెలు మరియు కోడిపుంజు మొదలగు పెంపుడు జంతువులు మరియు పులి, జింక, ఏనుగు వంటి అడవి జంతువులను ప్రతిబింబించెడి కంచుతో చేయబడిన వస్తువులు.
- వస్త్రము మరియు కలప (కొయ్య) నమూనాలు.

కాంస్య వస్తువులు మరియు ఆభరణాలపై జంతువుల చిత్రములను చెక్కడం ఆదిమానవుల పనితీరును సూచిస్తుంది. (కాల్డ్‌వెల్ ఆ ప్రదేశాలను సందర్శించినప్పుడు ఒక రాగి కంకణము కనిపెట్టెను.) కుండలను తయారుచేయుటలోను, కాంస్య లోహములను కరిగించుటలోను, నేత, రాయి మరియు చెక్కపనిలోను ఆదిచ్చనల్లూరు ప్రజలు నైపుణ్యమును కనబరిచిరి. వరి మరియు కొన్ని రకాల ధాన్యాల పొట్టు కనిపెట్టబడెను. ఈ ధాన్యాలు వాడుకలో ఉండినట్లు మనకు తెలియుచున్నది. ఇనుప ఆయుధాలు యుద్ధం మరియు జంతువుల వధలో ఉపయోగించబడ్డాయి. తద్వారా ఆదిచ్చనల్లూరు ప్రజలు వేద మతాన్ని అనుసరించేవారు కాదని కాల్డ్‌వెల్ నిర్ధారించారు.

పైయంపల్లి

వేలూరు జిల్లాలోని తిరుపత్తూరు తాలూకాలో ఉన్న ఒక గ్రామం పైయంపల్లి. ఇక్కడ భారత పురావస్తు శాఖ 1960లో త్రవ్వకాలను చేపట్టెను. ఈ బృహత్ శిలాయుగ ప్రాంతంలో నలుపు మరియు ఎరుపు రంగు మట్టి కుండలను కనుగొన్నారు. ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మరణించిన వ్యక్తుల అస్థికలను ఒక పాత్రలో ఉంచి ఖననం చేసిన ఆనవాళ్ళు లభించాయి. రేడియా కార్బన్ డేటింగ్ ఆధారంగా ఈ ప్రాంత సంస్కృతి సా.శ.పూ. 1000కి చెందినదిగా గుర్తించబడినది.

కొడుమనాల్ (Kodumanal)

ఈరోడ్ నుండి 40 కిలోమీటర్ల దూరంలో కావేరి నదికి ఉపనదియైన నోయల్ నది యొక్క ఉత్తర ఒడ్డున కొడుమనాల్ ఉంది. 1980 మరియు 1990 మధ్యకాలంలో ఇక్కడ పలుమార్లు పురావస్తు త్రవ్వకాలు జరుపబడెను. తాజాగా 2012లో కూడా త్రవ్వకాలు జరిగినవి. కొడుమనాల్‌లోని భూగర్భ నివాసాలు (కందకాలు) మరియు బృహత్ శిలాయుగ ఖనన ప్రాంతాలలో వెలికితీసిన వస్తువులలో కుండలు, ఆయుధాలు, ఉపకరణాలు, ఆభరణాలు మరియు పూసలు ముఖ్యంగా కురువింద రాయి, మొహోంజదారో వద్ద లభించిన రాళ్ళను పోలి

11th_History_Telugu_Medium_Unit_2.indd 28 28-02-2023 13:45:46



డాల్మేన్ – మల్లచంద్రం



మెన్హిర్, కుమరి కల్పాలయం. తిరుపూర్





తమిళ బ్రాహ్మీ శాసనం స్మారక శిల – పులిమాన్‌కోంబై

ఉన్నాయి. పురాతన కాలంలో ఈ ప్రాంతానికి కురువింద రాయి గురించి తెలియదు. వీటిని బయటి ప్రాంతముల నుండి తీసుకువచ్చి ఉండవచ్చును.

సంఘకాల సాహిత్య గ్రంథమగు పదిట్రుపత్తు నందు చేర రాజుకు చెందిన 'కొడుమనం' అను ప్రాంతం రత్నాలకు ప్రసిద్ధి చెందినదిగా చెప్పబడింది. కావున, నేటి 'కొడుమనల్' యొక్క ప్రాచీన నామమే 'కొడుమనం' అని కొందరు పురాతత్వవేత్తలు అభిప్రాయపడిరి. ఇక్కడ రోమన్ నాణెముల గుప్తనిధులు కనుగొనబడ్డాయి. కావున, ఇక్కడ నుండి రోమన్ ప్రపంచానికి రత్నాల ఎగుమతుల ఫలితంగా, ఈ ప్రాంతంలో భారీగా రోమన్ బంగారు నాణెములు లభించి ఉండవచ్చును.



ఖనన ప్రాంతము – కొడుమనాల్

శంఖాలు మరియు గాజులు, కొలిమి అవశేషాలు, బూడిద మసితో నిండిన గచ్చు మరియు తమిళ–బ్రాహ్మీ శాసనాలతో కూడిన మట్టి కుండలు కూడా ఈ ప్రదేశములో లభించాయి. ఖనన గొయ్యిలు, అస్థి కలశాలు మరియు గదులతో కూడిన సమాధులు మరియు కుండ పెంకులలో చెక్కబడిన పేర్లు బహుళజాతి సమూహాల నివాసాలను సూచిస్తాయి. కుండ పెంకులపై ఉన్న రాతలు, గీతలు నాటి ప్రజల కార్యకలాపాలను గురించి సమాచారం ఇస్తుంది. ఖనన స్థలంలో లభించిన స్మారక చిహ్నాలు బృహత్ శిలాయుగం నాటివిగా గుర్తింపబడ్డాయి. వై.సుబ్బరాయలు అభిప్రాయం ప్రకారం, కొడుమనల్ సంఘ సాహిత్య గ్రంథాల రచనాకాలానికి చెందినదగును. (సా.శ.పూ. 2వ శతాబ్దం నుండి సా.శ. 2వ శతాబ్దం వరకు)

2.5 ఆర్యులు మరియు ఋగ్వేద సమాజం (The Aryans and Rig Vedic Society)

ఇప్పటి వరకు మనం పూర్వ హరప్పా సంస్కృతులు, తామ్రశిలాయుగం మరియు బూడిద రంగు పూసిన మట్టిపాత్రల సంస్కృతులను గురించి చర్చించాము. ఇప్పుడు వేద గ్రంథాల నుండి లభించిన ఋజువులను పరిశీలిద్దాం. ఈ ఋజువులు భౌతిక సంస్కృతి గురించి మాత్రమే తెలియజేయు పురావస్తు ఆధారములకు భిన్నంగా, ప్రజల జాతి మరియు సాంస్కృతిక గుర్తింపులపై వెలుగునిస్తుంది. వేదాలలో కనిపించు ప్రస్తావనల కారణంగా, ఆర్యులను గురించిన ప్రశ్న భారతదేశ ప్రారంభ చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన సమస్యలలో ఒకటి అగును.

ఆర్యులు

ఐరోపావారు భారతదేశమును వలస రాజ్యంగా చేయుటకు ప్రారంభించిన తరువాతే భారతదేశ చరిత్రను వ్రాయడానికి ప్రయత్నములు జరిగాయి. వారు భారతదేశం యొక్క చరిత్రను పురావస్తు ఆధారాలు, సాహిత్య ఆధారాలు మరియు దేశ ప్రజల సాంప్రదాయ మౌఖిక కథనాల ఆధారంగా రూపొందించారు. ఆసియా మరియు ఆఫ్రికా ప్రాంతాలు అప్పట్లో ఐరోపావారి పాలనలో ఉండినవి. ఈ కాలంలోనే వలస రాజ్యాల ప్రయోజనం కొరకు

11th_History_Telugu_Medium_Unit_2.indd 29 28-02-2023 13:45:47

ఆర్యులు అనబడు భావనలు అభివృద్ధి చేయబడినవి. ఈ కాలంలోనే ప్రజలను వర్గీకరించి, వేరుచేయడానికి 'జాతి' అను సిద్ధాంతం వ్యాపించింది. ఈ ఆలోచనలు కొన్ని వలసవాద జాత్యహంకార ఆలోచనలను ప్రతిధ్వనించాయి. నీలి కన్నులు కలిగిన తెల్లజాతి వారితో ఆర్యుల సిద్ధాంతం ముడిపెట్టబడింది. నాజీలు తమ రాజకీయ ప్రయోజనాల కొరకు ఆర్యుల సిద్ధాంతమును ఉపయోగించారు. ఇది చివరికి భారీ మారణహోమానికి దారి తీసింది. ఇటీవలి అధ్యయనాలు ఆర్యులు అనే పదం జాతిని సూచించడం లేదని, నిజానికి ఇండో-ఆర్యన్ భాషలను మాట్లాడే ప్రజలను మాత్రమే సూచించునని స్పష్టం చేశాయి.

భాషా శాస్త్రజ్ఞులు చారిత్రక ఋజువుల ఆధారంగా మౌఖిక మరియు లిఖితపూర్వక భాషలలో అధ్యయనం చేస్తారు. వారు తమ అధ్యయనాలలో శబ్దవ్యుత్పత్తి శాస్త్రం, తులనాత్మక భాషా శాస్త్రం, సాహిత్య విమర్శ, చరిత్ర మరియు భాషా శాస్త్రమును ఉపయోగింతురు.

ఋగ్వేదం సంస్కృతంలో ఉన్నప్పటికీ, వాటిలో ముండా మరియు ద్రావిడ భాషలలోని 300 పదాలు గుర్తించబడ్డాయి. ఇది పూర్వ నివాసులతో సాంస్కృతిక మిశ్రమాన్ని సూచించును.

ఆర్యులు పెంపుడు గుర్రాలను మరియు రథాలను ఉపయోగించారని వేదములు తెలుపుచున్నవి. వారి రథాలకు ఆకులు (spoked) కలిగిన చక్రాలు ఉండెను. వీరు విల్లంబులను ఉపయోగించారు. వ్యవసాయం మరియు పశుపోషణ వాడుకలో ఉండెను. వారు మరణించిన వారిని ఖననం చేసి (పాతిపెట్టి), దహన సంస్కారములు చేశారు. ఇండో-ఆర్యన్ భాషలను మాట్లాడే వారిలో అగ్ని ఆరాధన మరియు సోమపానీయ వాడకం ప్రబలంగా ఉండినవి.

ఇండో-ఐరోపీయులు మరియు ఇండో-ఆర్యుల ఉనికి అంశము ఇప్పటికీ చర్చనీయాంశంగానే ఉన్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుండి భారతదేశానికి వలస వచ్చారని చాలామంది పండితుల అభిప్రాయం. ఇండో-ఆర్యులు విభిన్న కాలాల్లో వివిధ సమూహాలుగా భారతదేశమునకు వలసలు వచ్చి ఉండవచ్చునని నమ్ముతారు. ఈ వాదనకు బలం చేకూర్చడానికి తగిన సాక్ష్యాలు ఉన్నాయి. ఆర్యుల సాంస్కృతిక అంశాలు తూర్పు ఐరోపా మరియు మధ్య ఆసియా ప్రాంతాలలో వ్యాపించాయి. భౌగోళికంగా భారతదేశం, పశ్చిమ ఆసియా మరియు ఐరోపాలతో అనుసంధానించబడి ఉండుట దీనికి కారణమగును. తూర్పు ఐరోపా, మధ్య ఆసియా మరియు నల్ల సముద్రం యొక్క ఉత్తర ప్రాంతం ఆర్యుల మాతృభూమి అను వాదనను పండితులు అంగీకరించారు. బాక్ట్రియా-మార్జీనా పురావస్తు సముదాయం సా.శ.పూ. 1900-1500 సం॥కాలం నాటి ఆర్యుల సంస్కృతితో దగ్గర సంబంధం కలిగి ఉంది.

ఆధునిక ఇరాక్‌నందు సా.శ.పూ. 2200 సం॥ చెందిన ఇండో-యూరోపియన్ భాషల్లోని పేర్లు కలిగిన శాసనాలు లభించాయి. అనటోలియా శాసనం (సా.శ,పూ 1900-1700), కస్సైటి శాసనం, ఇరాక్ (సా.శ.పూ. 1600), సిరియాలోని మిట్టాని శాసనాలు (సా.శ.పూ. 1400), వేద దేవతలకు సమానమైన పేర్లను సూచించే భోగాజ్ గోయ్ శాసనాలు (సా.శ.పూ. 1400) ఇండో-యూరప్‌ల సాధారణ భాషా లక్షణాలను కలిగి ఉన్నాయి. కానీ, భారతదేశంలో ఆలాంటి శాసనాలు ఏవీ లభ్యం కాలేదు. కాబట్టి, ఆర్యులు భారతదేశమునకు వలస వచ్చినవారే అని బలంగా చెప్పవచ్చును.

వేదాల్లోని 'అశ్వ' మరియు అనేక ఇతర పదాలు ఇండో-ఆర్యన్ భాషల సాధారణ మూలాలను కలిగియున్నాయి. ఋగ్వేదంలో అశ్వ (గుర్రము) అనే పదము 215 సార్లు; వృషభ (ఎద్దు) అనే పదం 170 సార్లు సంభవిస్తుంది. పులులు, ఖడ్గమృగాలు వంటి ఉష్ణమండల ప్రాంత జంతువులు ఋగ్వేదంలో కనిపించవు. ఋగ్వేదంలో పట్టణ జీవితానికి సంబంధించిన ఆధారాలు లేవు. హరప్పా సంస్కృతిలో గుర్రం ఉన్నట్లు ఆధారాలు లేవు. కావున, ఆర్యులు హరప్పా సంస్కృతికి చెందినవారు కారు. ఈ రోజుల్లో పురాతన వలసలను అర్థం చేసుకోవడానికి DNA అధ్యయనాలు కూడా ఉపయోగించబడుతున్నాయి. ఇండో-యూరోపియన్ల భాష మాట్లాడేవారిలో M17 అను జన్యుక్రమము (DNA) కనుగొనబడింది.

11th_History_Telugu_Medium_Unit_2.indd 30 28-02-2023 13:45:47

2.6 ఋగ్వేద సంస్కృతి (Rig Vedic Culture)

ఋగ్వేద సంహిత ప్రాచీన వేదకాలమునకు సంబంధించిన పురాతన గ్రంథం. ప్రాచీన వేదకాల సంస్కృతి సా.శ.పూ 1500 నుండి 1000 సం॥ మధ్య కాలానికి చెందినది. ఈ కాలపు రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక అంశాలు ఋగ్వేద శ్లోకాలలో ప్రతిధ్వనించాయి.

భౌగోళిక అమరిక (Geography)

భారత ఉపఖండములో ప్రాచీన ఆర్యులు తూర్పు ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, పంజాబ్ మరియు పశ్చిమ ఉత్తరప్రదేశ్ అంచు (Friuges) ప్రాంతాలలో నివసించారు.

దాసులు మరియు దాస్యులు (Dasas and Dasyus)

ఋగ్వేదం ఆర్యుల గురించి మాత్రమే కాకుండా, భారతదేశములో ఆర్యులు ఎదుర్కొన్న ఆర్యేతర ప్రజలు గురించి కూడా వివరించెను. ఋగ్వేదకాల ఆర్యులు భారతదేశమునకు వచ్చినప్పుడు స్థానిక దాసులు లేదా దాస్యులతో విభేదాలు కల్గినవి. విభిన్న సాంస్కృతిక ఆచారాలు, సాంస్కృతిక కట్టుబాట్లు కల్గిన స్థానిక నల్లటి ప్రజల నుండి ఆర్యులు విభిన్నంగా కనిపించిరి.

ఋగ్వేదములో అనేక ఇతర సమూహాలను గురించి ప్రస్తావనలు ఉన్నాయి. సిమ్యూ మరియు కికారూ అనబడువారు దాస్యుల సమూహంలో చేర్చబడిరి. కులితార కుమారుడు శంభర అనునతడు 90కోటలు లేక స్థావరాలకు నాయకుడుగా ఉండెను. అనేక సైనిక దళములకు నాయకుడు వర్చిన్. భరత వంశానికి చెందిన దివోదాసుని చేత శంభర నాయకుడు ఓడింపబడెనని ఋగ్వేదంలో చెప్పబడింది.

రాజకీయ పరిస్థితులు మరియు రాజకీయ ఘర్షణలు (Polity and Political Clashes)

ఋగ్వేదకాలంలో రాజకీయ భావన అభివృద్ధి చెందింది. ఋగ్వేదంలో జనాస్, విస్, గణ, గ్రామ మరియు కుల వంటి వివిధ నివాసాలు మరియు విభాగాల ప్రస్తావన ఉంది. వేదాలు ఆర్యులు మరియు ఆర్యుల శత్రువులను గురించి, శత్రువులతో ఆర్యులు చేపట్టిన యుద్ధాలను గురించి తెలుపుచున్నవి. పశువులు మరియు భౌతిక సంపద కోసం అధికంగా యుద్ధాలు జరిగాయి. ఆర్యులు యుద్ధంలో దోచుకొన్న సంపదను సమానంగా పంచుకొనిరి. వారు ఆర్యేతరులతో పోరాడడమే కాకుండా, తమలోతాము కూడా పోట్లాడిరి. వారు తమ యుద్ధములలో దేవతల అనుగ్రహమును ఆశించిరి. ప్రార్థనలు, క్రతువులు మరియు ఆచారములు వారి ప్రాపంచిక జీవితంలో మద్దతునిస్తాయని గట్టిగా విశ్వసించిరి. ఇంద్రుడిని



11th_History_Telugu_Medium_Unit_2.indd 31 28-02-2023 13:45:50

పురంధరుడు అని పిలిచిరి. అనగా నివాస స్థావరాల నాశనకారి అని అర్థం. కావున, కంచెలు లేక ప్రణాళికబద్ధమైన నగరాలు నిర్మింపబడెను.

మత గురువు వశిష్టుల ఆశీస్సులు పొందిన పాలక ఆర్య వంశాలు భరత మరియు త్రిషు. భరత వంశ పాలనకు తర్వాత ఇండియా 'భరత వర్ష' అని పిలువబడెను. భరత వంశ పాలనను పదిమంది ప్రముఖులు వ్యతిరేకించారు. వారిలో ఐదుగురు ఆర్యులు. మరో ఐదుగురు ఆర్యేతరులు. వీరి మధ్య జరిగిన యుద్ధాన్ని 'దశరాజ గణముల యుద్ధం'గా పిలిచిరి. నేటి 'రావి' నదిగా చెప్పబడిన 'పౌరుష్ణి' నదీ ఒడ్డున ఈ యుద్ధం జరిగెను. ఈ యుద్ధంలో భరత రాజు 'సుధాముడు' గెలుపొందెను. అతను భరత వంశము యొక్క పాలనకు ప్రధాన కారకుడు. ఓడిపోయిన వంశాలలో 'పురు' ఒకటి. పురు మరియు భరతులు ఒక కూటమిని ఏర్పరచుకొన్నారు. తరువాత వారు కురు వంశమును ఏర్పాటు చేశారు. కురు వంశీయులు పాంచాల రాజులతో పొత్తుపెట్టుకొన్నారు. వీరిరువురు ఎగువ గంగా లోయపై తమ ఆధిపత్యాన్ని స్థాపించారు.

సామాజిక విభాగాలు (Social Divisions)

వేదకాల ప్రజలు ఆర్యేతర ప్రజల నుండి తమనుతాము వేరుపరచుకొనిరి. రంగు మరియు వర్ణాన్ని సూచించడానికి ఆర్యులు వర్ణం అనే పదాన్ని ఉపయోగించారు. ఋగ్వేదము ఆర్య వర్ణం మరియు దాస వర్ణాలను సూచిస్తుంది. దాసులు మరియు దాస్యులు ఆర్యులచే ఓడింపబడి, బానిసలుగా చూడబడిరి. తరువాత కాలంలో వారు శూద్రులుగా పరిగణింపబడ్డారు. సమాజమును యుద్ధ వీరులు (క్షత్రియులు), మత గురువులు (బ్రాహ్మణులు) మరియు సామాన్య ప్రజలుగా వర్గీకరించిరి. ఋగ్వేదకాలం చివరిలో 'శూద్రులు' అనబడు మరో వర్గ ప్రజలు కనిపించారు. బానిసత్వం సాధారణ అంశంగా ఉండెను. మతగురువులకు బానిసలు కానుకగా ఇవ్వబడిరి. కానీ, కిరాయి కార్మికుల గురించి ఎటువంటి ప్రస్తావన లేదు. గుర్రపు రథాలు మరియు కంచు వస్తువులను సమాజంలో కొందరు మాత్రమే ఉపయోగించారు. ఇది సామాజిక వ్యత్యాసాన్ని సూచిస్తుంది. ప్రారంభంలో వేదకాల సమాజం సమతుల్యంగా ఉండేది. తరువాత కాలంలోనే సామాజిక వ్యత్యాసాలు రూపొందాయి. ఋగ్వేదంనందలి 'పురుష సూక్తం' ప్రకారం సమాజంలో వివిధ వర్ణాలు ఉండినవి. అవి: ప్రకృతి పురుషుని నోటి నుండి బ్రాహ్మణులు, భుజాల నుండి క్షత్రియులు, తొడల నుండి వైశ్యులు మరియు పాదాల నుండి శూద్రులు ఉద్భవించిరి. ఈ సామాజిక విభజనలు తొలి వేదకాల చివరి దశలో రూపొందినట్లు భావిస్తారు. యుద్ధవీరులు, మతగురువులు, పశుపోషకులు, రైతులు మరియు మంగలి వంటి వివిధ వృత్తి సమూహాలు కూడా ప్రస్తావించబడినవి. పానిస్ (*Panis*) అనువారు ఎద్దులబండిలో సరకులను మోసుకెళ్ళి వ్యాపారం చేసిరి.కొన్ని వేద పద్యాలలో పానిస్‌లను శత్రువులని కూడా చెప్పబడినది.

తెగ మరియు కుటుంబం (Tribe and Family)

ఋగ్వేద సమాజంలోని సామాజిక నిర్మాణమునకు రక్తసంబంధం (బంధుత్వం) ఆధారంగా ఉండినది. ప్రజలను నిర్దిష్ట వంశాలతో గుర్తించారు. వంశ తెగలు ఏకమై 'జన' అను సమూహాన్ని ఏర్పరుస్తాయి. 'జన' అనే పదానికి 'తెగ' అని అర్థం. ఇది ఋగ్వేదములో 21 సార్లు ప్రస్తావించబడింది. కానీ, జనపదం అనునది ఒకసారి కూడా ప్రస్తావించబడలేదు. విస్ అనే పదం సామాన్య ప్రజలను సూచిస్తుంది. ఆ పదం 170 సార్లు ప్రస్తావించబడింది. వారు (*vis*) గ్రామాలలో నివసించారు. కుటుంబం (గృహం) తెగలోని ప్రధాన సామాజిక విభాగం. కుటుంబ పెద్ద గృహపతి. గృహపతి భార్యను 'సపత్ని' అని పిలిచిరి. ఆనాటి కుటుంబాలు బహుశా ఉమ్మడి కుటుంబాలుగా ఉండవచ్చును.

స్త్రీలు (Women)

స్త్రీలకు సమాజంలో గౌరవనీయమైన స్థానం ఉంది. కానీ, దీనిని గురించి స్పష్టంగా చెప్పడం అసాధ్యం. సమాజం మగపిల్లలు మరియు పశువులకు ప్రాధాన్యతనిస్తూ, పితృస్వామ్య సమాజంగా ఉండెను. నిత్య పోరాటాలతో నిండిన నాటి సమాజం పుత్ర సంతానమునకు అధిక ప్రాముఖ్యత నిచ్చినది. భూభాగములపై ఆధిపత్యాన్ని నెలకొల్పడానికి మరియు యుద్ధము చేయడానికి మగపిల్లలు అవసరం. పదిమంది కుమారులు కల్గినచో దానిని దేవుని అనుగ్రహంగా భావించిరి. మహిళలు సభలు, సమావేశాలు మరియు యజ్ఞయాగాది క్రతువులలో పాల్గొనిరి. 'వివాహం' వాడుకలో ఉండెను. కానీ,

11th_History_Telugu_Medium_Unit_2.indd 32 28-02-2023 13:45:50

ఆదిమ ఆచారాలు కూడా అనుసరింపబడెను. బహుభర్తృత్వం (Polyandry) మరియు వితంతు పునర్వివాహం ఆచరణలో ఉండెను. 16–17 సంవత్సరాల వయస్సులో వివాహాలు జరిగినట్లు పండితులు తెలిపిరి. కానీ, బాల్య వివాహముల గురించి స్వల్ప ఆధారాలు మాత్రమే లభించాయి.

ఆర్థిక వ్యవస్థ : వ్యవసాయం (Economy: Agriculture)

ఋగ్వేద కాలంలో వ్యవసాయాభివృద్ధిని గురించి పురావస్తు ఆధారాలు సూచిస్తున్నాయి. నాగలి (ploughshare) ఋగ్వేదంలో ప్రస్తావించబడింది. పంట పొలాన్ని 'క్షేత్రం' అనియూ, పొలం పండించుటను 'కృషి' అని వ్యవహరించారు. లాన్గ్లా మరియు సురా అనే పదాలు పొలం దున్నకాన్ని సూచించును. సితా (*sita*) అను పదము దుక్కి (దున్నబడిన భూమి)ని సూచించును. పంట పొలాలకు నీటి పారుదల కొరకు రాట్నాల సాయంతో పశువులను అమర్చి కపిల తోలకం మరియు ఏతం తొక్కడం వంటి విధానాల్లో బావుల నుండి నీటిని వెలికితోడి పారించిరి. వేర్వేరు ఋతువులందు విత్తనాలు విత్తుట, కోత కోయుట మరియు నూర్పిడి చేయుట వంటి ప్రక్రియలను గురించి వారు గ్రహించియుండిరి. వారు బార్లీ (యవం) మరియు గోధుమ పంటలను సాగు చేశారు.

పశువుల పెంపకం (Pastoralism)

పశువుల పెంపకం ఆర్యులకు ఒక ముఖ్యమైన ఆర్థిక కార్యకలాపం. అయినప్పటికీ, వారు వ్యవసాయము కూడా చేశారు. పశువులను సంపదగా భావించారు. ఋగ్వేదములో యుద్ధములకు 'గవిష్టి' అను పేరు ప్రస్తావింపబడెను. గవిష్టి అంటే పశువులను వెదకడం. (ఇది వర్గాలకు (గోష్టి)కి కూడా సమకాలీన పదం). ఈ కాలంలో మతగురువులకు ఆవులు మరియు మహిళా బానిసలను దానంగా ఇచ్చిరి. కానీ, భూమిని ఇవ్వలేదు. కావున ఇది పశు సంపద (పశు పోషణ) యొక్క ప్రాముఖ్యతను తెలుపుతున్నది. ఈ భూములలో ఎవరికీ వ్యక్తిగత భూములు లేవు.

హస్తకళా ఉత్పత్తులు (Craft Production)

వడ్రంగి, రథం తయారీదారులు, చేనేత కార్మికులు మరియు తోలు కార్మికులు వంటి చేతివృత్తులవారిని గురించి ఋగ్వేదం ప్రస్తావించినది. రాగి లోహపు వినియోగం ఋగ్వేదకాల పరిణామాభివృద్ధిలో చెప్పుకోదగిన అంశము. ఋగ్వేదంలోని 'అయస్' అను పదం రాగి మరియు కంచును సూచిస్తుంది. ఋగ్వేద కాలంలో కర్మర అనబడు కంసాలి వృత్తిని గురించి ప్రస్తావించబడినది. మహిళలు నూలు వడికేవారు. వారిని 'సిరి' (*siri*) అను పదం సూచించగా, 'తచ్చన్' అను పదం వడ్రంగి పనివారిని సూచించును. చల్లని వాతావరణానికి అవసరమగు ఉన్ని బట్టలను నేయడం కూడా చెప్పబడింది. ప్రత్యేక నిపుణులను కల్గియున్న పూర్తిస్థాయి (శాశ్వత) హస్తకళా ఉత్పత్తులు కూడా జరుగుతుండేవి.

వర్తకము, వస్తు మార్పిడి మరియు పునఃపంపిణీ (Trade, Exchange and Redistribution)

తొలి వేదకాలంలో వ్యాపారులు ఉండిననూ, వర్తక కార్యకలాపములు పరిమితముగానే ఉండెను. 'ఫణి'లను వర్తకులుగా గుర్తించిరి. వారు బహుశా సంచార వ్యాపారస్తులుగా ఉండవచ్చు. 'పర్' అనేపదానికి వస్తు మార్పిడి అని అర్థం. వ్యాపార లావాదేవీల్లో 'నిష్క' అనబడు బంగారు లేదా వెండి ఆభరణములను ద్రవ్యమారకంగా ఉపయోగించిరి. ఒక మత గురువు 100 గుర్రాలు మరియు 100 నిష్క నాణెములను క్రతువుల నిర్వహణకు దక్షిణగా (రుసుముగా) అందుకొనెను. దానములు మరియు దక్షిణల ద్వారా ప్రజలకు వనరులను పునఃపంపిణి చేసిరి. 'దక్షిణ' అనేది ఒక నిర్దిష్ట సేవకు ఇచ్చెడి రుసుము మరియు సంపదను పంపిణీ చేసే సాధనము. పశువుల పంపిణి (గోదానం) పశుపోషణ కార్యకలాపాలు మరియు ఆర్థిక ఉత్పత్తి విస్తరణకు సహాయపడుతుంది.

రవాణా (Transport)

ఎద్దుల బండ్లు, గుర్రాలు మరియు గుర్రపు రథాలను రవాణా కొరకు ఉపయోగించారు. సముద్రము (సముద్రా) మరియు పడవులు (నావ) గురించిన ఆధారాలు ఉన్నాయి. 100 తెడ్డులతో నడిపే పడవలు ప్రస్తావించబడ్డాయి.

11th_History_Telugu_Medium_Unit_2.indd 33 28-02-2023 13:45:50

రాజకీయం మరియు పరిపాలన
(Polity and Administration)

ఋగ్వేద కాలమునాటి రాజకీయ సమాజం ఒక గిరిజన సమాజం. ఆయా తెగల నాయకులు రాజ్యాధిపతిగా ఉండెను. అతనిని 'రాజన్' అని పిలిచేవారు. రాజులు బహుళ అంతస్థులు కలిగిన రాజభవనాలలో నివసించారు. వారు మతగురువులకు పశువులు, రథములు, గుర్రములు, ఆభరణములు మరియు బంగారమును బహుమతులుగా అర్పించారు. 'రాజన్' వంశపారంపర్య నాయకుడు. అతను బహుశా 'సమితి' అనే శాసనసభచే ఎన్నుకోబడును. రాజు యొక్క ప్రధాన కర్తవ్యము తన రాజ్యంలోని తెగను / ప్రజలను రక్షించడం. రాజులు సంపదను రక్షించుట కొరకు యుద్ధాలు చేశారు. దేవతల కరుణ కొరకు ప్రార్థనలు చేశారు. రాజుకు ప్రజలపై మరియు రాజ్య భూభాగముపై అధికారం ఉండినది.

వేద సమాజం ఒక యుద్ధ నియంత్రిత సమాజం. విల్లంబులు, బాకులు, గొడ్డళ్ళు మరియు ఈటెలు వారి ప్రధాన యుద్ధ ఆయుధాలు. యుద్ధాల ద్వారా సేకరించిన పన్నులు మరియు కొల్లగొట్టబడిన సంపద రాజుచే పునఃపంపిణి చేయబడినది. దాసులు లేదా బానిసలను దానమిచ్చుట గురించి కూడా వివరణలు ఉన్నాయి. పురు రాజైన త్రాసదాస్యుడు 50 మంది మహిళా బానిసలను బహుమతిగా ఇచ్చాడు. అధిపతిని 'గోప' లేదా 'గోపతి' అని పిలుస్తారు. అనగా 'ఆలమందల పెద్ద' అని అర్థం.

సభ, సమితి, విధాత మరియు గణం వంటి సభలు ఋగ్వేదంలో ప్రస్తావించబడెను. సభ అనునది పెద్దలు లేదా ఉన్నత వర్గ ప్రజలచే కూడినది. సమితి అనునది సామాన్య ప్రజలతో కూడినది. సభ మరియు విధాత అనునది తెగల సమూహమగును. వారు సైనిక మరియు మతపరమైన కార్యక్రమాలను నిర్వహింతురు. సభ మరియు విధాతలకు స్త్రీలు హాజరయ్యారు. రాజు తన కార్యకలాపములకు సమితి మరియు సభ యొక్క మద్ధతును కోరెను. ఈ సభల యొక్క స్వభావమును గురించి ఇంకనూ చర్చలు జరుగుతున్నాయి. వేద సమాజం గురించి మనకున్న అవగాహన చాలావరకు వివిధ కాలాలకు చెందిన పదజాలముల వివరణపై ఆధారపడి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఈ పదజాలాలకు నిజమైన అర్థమును కనుగొనుట చాలా కష్టం.

పురోహితుడు లేదా మతగురువు రాజునకు సలహాదారుడుగా ఉండెను. వేదకాల మతగురువులు రాజుకు సలహాలిచ్చి, వారిని ప్రేరేపించి మరియు వారి పనులను ప్రశంసించుట ద్వారా తమ సేవలకు ప్రతిఫలం పొందారు. సైన్యానికి అధిపతి సేనాని. పన్ను వసూలు చేసే అధికారుల గురించి ఎలాంటి ఆధారాలు లేవు. బహుశా ప్రజలు రాజుకు 'బలి' అనెడి స్వచ్ఛంద పన్నును అందించి ఉండవచ్చును. కొంతమంది పండితులు 'బలి' అనునది స్వచ్ఛందమైన పన్ను కాదని, అది ఒక విధింపు సుంకమని వాదించారు. న్యాయ పరిపాలన గురించి ప్రస్తావన లేదు. భూభాగాన్ని నియంత్రించిన అధికారిని 'వ్రజపతి' అని పిలిచేవారు. అతను 'గ్రామిణి' అనే పోరాట సమూహాల నాయకులకు సహాయం చేశారు. గ్రామము మరియు పోరాట సముహాలకు నాయకుడు 'గ్రామిణి'.

వైదిక మతము మరియు ఆచారములు
(Vedic Religion and Rituals)

వేద సమాజంలో మతం మరియు ఆచారములు ముఖ్యమైన పాత్ర పోషించాయి. ఋగ్వేదంలో ప్రకృతి శక్తులగు సూర్యుడు, చంద్రుడు, నదులు, పర్వతాలు మరియు వర్షము దైవాంశములుగా చెప్పబడింది. వారు ప్రకృతిని మరియు బహుళ దేవతలను ఆరాధించారు. వారికి అత్యంత ప్రీతిపాత్రుడగు దైవం ఇంద్రుడు. అతడిని 'పురంధరుడు' అని పిలిచేవారు. భగవంతుడు మరియు ప్రజలకు మధ్యవర్తిగా 'అగ్ని దేవుడు' భావింపబడెను. సూర్యుడు చీకటిని తొలగించు దేవుడు. ఉషా అను స్త్రీ దేవతను వేకువజాము దేవతగా గుర్తించిరి. అదితి, పృధ్వి మరియు సినివాలి (శ్రీవల్లి) ఇతర ముఖ్యదేవతలు.

జలదేవతయగు వరుణుడు ఇంద్రునికి తర్వాతి ముఖ్యదైవముగా ప్రామ్యుత వహించెను. ఇతడు ప్రకృతి క్రమాన్ని వికసింపజేయును. వృక్షాలకు అధిపతియగు దేవుడు "సోమ". కావున, ఇతని పేరు ఆధారంగా 'సోమపానీయం' పేరు పెట్టబడింది. 'సోమ' అనెడి మత్తుపానీయం తయారీ గురించి ఋగ్వేదము యొక్క అనేక శ్లోకాల్లో వివరించబడినది. "మారుత్" శక్తికి అధిపతియగు దేవుడు. శివుడు లేదా రుద్రుని గురించి కొన్ని ఆసక్తికరమైన సూచనలు కూడా ఉన్నాయి.

నిత్య జీవిత సమస్యలకు మరియు అనేక ఇతర సమస్యలకు పరిష్కారంగా క్రతువులను ఆచరించారు.

11th_History_Telugu_Medium_Unit_2.indd 34 28-02-2023 13:45:50

కావున, నాటి సమాజంలో మత గురువులు ప్రముఖ పాత్ర పోషించారు.

సామాజిక లక్షణములు (Characteristics of Society)

తొలి వేదకాలంలో వంశములు మరియు గిరిజన తెగలు సమాజమును ఏర్పాటు చేశారు. రాజుకు పరిమిత అధికారము మాత్రమే ఉండినది. ఆర్యులు మరియు ఆర్యేతరుల సమూహములు భూభాగముపై ఆధిపత్యం కొరకు పోరాడాయి. వర్ణ విభజన మరియు ఆర్యుల గుర్తింపు భావన ఉన్నప్పటికీ, సామాజిక విభజనలు అంతగా పాతుకుపోలేదు. పశుపోషణ ప్రధానమైన వృత్తి. పశువుల కేంద్రీకృత ఘర్షణలు సాధారణమైనప్పటికి వ్యవసాయము ఒక ముఖ్యమైన పాత్ర పోషించినది. పురావస్తు ప్రదేశాలు లోహం, వడ్రంగి, మట్టి కుండలు మరియు దుస్తులతో సహా వివిధ రకాల హస్తకళా ఉత్పత్తులను ఆధారాలుగా సూచిస్తున్నాయి.

2.7 తరువాతి వేదకాల సంస్కృతి (Later Vedic Culture)

తరువాతి వేదకాల సంస్కృతి సా.శ.పూ 1000 నుండి 700–600 మధ్య కాలం నాటిది. ఇనుపయుగానికి చెందిన బూడిద వర్ణ మట్టికుండల సంస్కృతి తరువాతి వేదకాల సంస్కృతితో సంబంధం కలిగి ఉన్నది. దీనిని అనేక ప్రదేశాలలోని త్రవ్వకాల్లో పురావస్తు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ కాలం రాజకీయ, సామాజిక, ఆర్థిక సంక్లిష్టతకు మరియు పరిణామాలకు ఆధారముగా ఉన్నది.

తరువాతి వేదకాల గ్రంథాలు (The Late Vedic Texts)

తరువాతి వేదకాల గ్రంథాలు ఋగ్వేద సంహితలకు తరువాత కూర్చబడింది. యజుర్, సామ మరియు అథర్వణ వేదాలు ఋగ్వేదమునకు తరువాత కాలంలో రచించబడినవి.

ఆర్యుల తూర్పు దిశ విస్తరణ (Eastward Expansion of the Aryans)

తరువాతి వేదకాలంలో ఆర్యులు పంజాబు నుండి పశ్చిమ ఉత్తరప్రదేశ్ వరకు గంగా యమున అంతర్వేది ప్రాంత దిశగా జీవనోపాధి కొరకు విస్తరించారు. భారతదేశము యొక్క చరిత్ర సంస్కృతుల విస్తరణ, భూభాగముల వనరుల కోసం వివిధ సమూహాల మధ్య జరిగిన పరస్పర చర్యలు మరియు యుద్ధముల ద్వారా గుర్తించబడినది. ఆర్యులు గంగాలోయ తూర్పుభాగమునకు వలస వెళ్ళగా, ఇండో–ఇరానియన్‌లు ఇరాన్ ప్రాంతము నుండి పంజాబు ప్రాంతానికి వలస వచ్చారని సూచించబడినది. తరువాతి వేద గ్రంథాలు ఇండో–గంగా విభజన ప్రాంతం మరియు ఎగువ గంగా లోయలో ఉన్న కురుపాంచాల ప్రాంతమును గురించి వివరిస్తున్నాయి. ఋగ్వేదంలో ఆర్యుల ఆగ్నేయ సరిహద్దుగా పేర్కొన్న ప్రాంతము ఐతరేయ బ్రాహ్మణికంలో భూమధ్య ప్రాంతముగా జాబితా చేయబడింది. తరువాత వేదకాలంలో గంగాలోయలో ఆర్యులు నివాసములు ఏర్పరచుకొన్నట్లు తెలుస్తున్నది. నీరు మరియు భూవనరులు, తక్కువ ఆధిక్యత కలిగిన భూభాగములు మరియు జనాభా ఒత్తిళ్ళు అవసరం వలన ఆర్యుల విస్తరణ ప్రేరేపించబడినది.

కురులు, పాంచాలులు, వషులు మరియు ఉషినారలు ఈ కాలమునకు చెందిన తెగలు. తరువాతి వేద గ్రంథాలు సరస్వతి, ధృస్తవతి మొదలైన నదుల పేర్లను సూచిస్తున్నాయి. సా.శ.పూ. 1000 సం॥లో వేదకాల ఆర్యులు తూర్పు ఉత్తరప్రదేశ్‌లో ఉన్న కోసల, ఉత్తర బీహార్‌లో ఉన్న వైదేహి వైపు వెళ్ళారు. ఇక్కడ వేదకాల ప్రజలు తామ్ర శిలాయుగ (Chalcolithic) భౌతిక సంస్కృతిని అనుసరించి ఆ ప్రాంత ప్రజలను ఎదుర్కొన్నారు. వేదాల్లోని ముండా భాషా పదాలు ఎగువ గంగాలోయలో ముండా భాషను మాట్లాడే ప్రజలు జీవించినట్లు సూచిస్తున్నాయి. ఈ కాలంలో కోసల మరియు వైదేహి ప్రాంతములు ఆర్యుల తూర్పు సరిహద్దు విస్తరణ ప్రాంతంగా ఉండెను. వేదకాలం చివరి నాటికి పాంచాల మరియు వైదేహి ఆర్యుల వశమైనది. దీని తరువాత తూర్పు దిక్కులో ఉన్న ప్రాంతాలు అన్యదేశములుగా చూడబడింది. అథర్వణ వేదంలో అంగ మరియు మగధ (బీహార్) రాజ్యాలు శత్రువులుగా చెప్పబడెను. అదేవిధంగా బెంగాలుకు చెందిన పుండ్రులు (Pundras), ఆంధ్రులు ఐత్రేయ బ్రాహ్మణికాల్లో ఆర్యేతరులుగా గుర్తింపబడిరి. ఈ ప్రాంతాలు ఆర్యుల

11th_History_Telugu_Medium_Unit_2.indd 35 28-02-2023 13:45:50



సంస్కృతి వలన ప్రభావితం కాలేదని ఇవి సూచిస్తుంది. ఆర్యీకరణ (Aryanization) ప్రక్రియ క్రమంగా వాయువ్యం నుండి ఆగ్నేయం వరకు ముఖ్యంగా గంగాలోయలోకి వ్యాపించింది.

తరువాతి వేదకాల సంస్కృతి మరియు ఇనుము (Later Vedic Culture and Iron)

ఈ కాలంలో ఇనుము పనిముట్లు చేయుటకు ఉపయోగించిన ఒక ముఖ్యమైన లోహము. దీనిని శ్యామ-అయస్ లేదా క్రిష్ణ-అయస్ లేదా చీకటి లోహం అని పిలిచేవారు. గంగాలోయ ప్రాంతములోని అడవులను వ్యవసాయ భూములుగా మార్చడంలో ఇనుము ముఖ్యపాత్రను పోషించింది. వేదకాలం ముగిసే నాటికి ఇనుము గురించి పరిజ్ఞానము తూర్పు ఉత్తరప్రదేశ్ మరియు వైదేహిలకు ప్రాకినది. ఇనుము సా.శ.పూ. 700లో కనుగొనబడినదని నమ్మబడెను. అయితే, ఇటీవలి పరిశోధనలలో ఇనుము సా.శ.పూ. 1200 లేదా అంతకు మునుపే కనుగొనబడెనని తెలిపిరి. ప్రాచీనకాల పరిశోధనలు గంగాలోయ ప్రాంతాల వలస రాజ్యాభివృద్ధిలో ఇనుముకు అధిక ప్రాధాన్యత ఇచ్చినది. అయితే, ఆధునిక శాస్త్రవేత్తలు జనాభా విస్తరణకు ఇనుము మాత్రమే ప్రధాన కారణము కాదని వాదించిరి.

నివాసాలు మరియు భూభాగములు (Settlements and territories)

వ్యవసాయం అభివృద్ధి చెందడంతో తరువాతి వేదకాల ప్రజలు స్థిర జీవితాన్ని గడిపారు. ఇది

11th_History_Telugu_Medium_Unit_2.indd 36 28-02-2023 13:45:50

ప్రాదేశిక విభాగాల ఏర్పాటుకు దారి తీసింది. 'జనపద' అనే భూభాగాన్ని సూచించే పదం సా.శ.పూ. 800 కాలంనాటి బ్రాహ్మణికాలలో కనుగొనబడినది. ఈ ప్రాంతంలో బూడిద రంగు కుండల సంస్కృతి కలిగిన సుమారు 1000కి పైగా ప్రాంతములున్నాయి. ఇది గంగాలోయలో క్రొత్త స్థావరాలు ఏర్పడి, జనసాంద్రతతో ఉండెనని సూచిస్తుంది. ఇక్కడి ప్రజలు మట్టి-ఇటుకలతో కట్టిన ఇండ్లలో లేదా గడ్డి మరియు బంకమట్టితో గల గోడల ఇండ్లలో నివసించారు. తరువాతి వేదకాలంలో పట్టణాలకు పునాదులు ఉద్భవించాయి. తరువాతి వేదకాలం తీవ్రమైన సాంస్కృతిక వినిమయకాలము అగును. తరువాతి వేద గ్రంథాలలో 'నగర' అనే పదం వాణిజ్య గృహాలను తెలియజేశాయి. ఏదేమైనా, పెద్ద పట్టణాలు వేదకాలం చివరిలో మాత్రమే కనిపించాయి. హస్తినాపురం మరియు కౌశాంభి మొదలైన ప్రాంతాలు ప్రాచీన పట్టణ నివాసాలుగా పరిగణించబడ్డాయి. ఈ కాలపు భౌతిక వస్తు సంస్కృతి మరింత వైవిధ్యాన్ని కల్గి, తొలి వేదకాలం కంటే అధిక అభివృద్ధిని సూచించుచున్నది. ప్రభువులు, రాకుమారులు మరియు మతగురువులు మొదలగువారి మద్ధతుతో మిగులు ఉత్పత్తి జరిగిందని ఊహించవచ్చు.

రాజకీయ వ్యవస్థ
(Political Organization)

తొలి వేదకాల యుగంలో వంశ/తెగ రాజకీయాలు ప్రబలంగా ఉండెను. రాజును సభలు ఎన్నుకొన్నాయి. తరువాత వేదకాలంలో సభలు ముఖ్యత్వం కోల్పోయి, రాజు యొక్క అధికారము పెరిగింది. విధాత సభల ప్రభావం కనుమరుగైనది. సమితి మరియు సభ ఈ కాలంలో కూడా కొనసాగినవి. పెద్ద రాజ్యాల ఆవిర్భావం సభల అధికారమును తగ్గించినది.

రాజన్ అనునతడు యుద్ధములో సైన్యాన్ని నడిపించే నాయకుడుగా ఉండెను. సామ్రాట్, సామ్రాజ్య వంటి భావనలు అభివృద్ధి చెందినవి. అవి రాజు అధికారం మరియు ఆశయాలను పెంచినట్లు సూచిస్తున్నాయి. వాజపేయ, రాజసూయ వంటి వివిధ యాగాల పనితీరుతో రక్తసంబంధ వారసత్వం చట్టబద్ధమైనది. రాజు భూభాగంపై, ప్రజలపై మరియు వనరులపై మరింత పట్టు సాధించెను. రాజుకు పట్టాభిషేకం నిర్వహించెడి పురోహితుడు రాచకార్యాలు మరియు వారసుల ఎంపికలో కీలకపాత్ర పోషించెను. ఏకఛత్రాధిపత్యం పొందిన రాజన్ సామాజిక క్రమాన్ని నియంత్రించేవాడు. వనరులను నియంత్రించడానికి స్రౌత్ యాగాలు (కొన్ని ప్రయోజన సాధక యాగములు) జరిగాయి. రాజులు ఆవులు, గుర్రాలు, రథాలు, బంగారం, బట్టలు మరియు బానిస స్త్రీలను మతగురువులకు సమర్పించారు. రాజు సింహాసనం అధిష్టించినపుడు సాంప్రదాయ క్రతువును నిర్వహించెడి పురోహితునకు 1000 బంగారు నాణెములు, పశువులను దానముగా ఇచ్చెనని ఐతరేయ బ్రాహ్మణికంలో చెప్పబడింది. ఈవిధంగా మత గురువు రాజ్యపాలన మరియు రాచరిక ప్రభుత్వ స్థాపనలో ముఖ్యత్వం వహించెను.

తమ అధీనంలోని భూభాగాన్ని 'రాష్ట్రం' అనియూ, సార్వభౌమ అధికారమును 'రాజ్యం' అని పిలిచిరి. రాజు ప్రజల నుండి 'బలి' అనెడి స్వచ్ఛంద లేదా నిర్భంద పన్ను అందుకొనెను. ఇటువంటి స్వచ్ఛంద సహకారములు కాలక్రమేణా 'కప్పం'గా (tributes) మారెను. మహాభారతంలో చారిత్రక అభివృద్ధి మరియు భూభాగాల అధికార పోరాటములకు ఆధారాలు ఉన్నాయి. రామాయణం కూడా ఆర్యుల విస్తరణ మరియు అడవులందు స్థానిక ప్రజలతో సంఘర్షణలను సూచిస్తున్నది.

తరువాతి వేదకాలంలో ప్రాదేశిక నిర్మాణములు మరియు వంశాభివృద్ధి శక్తివంతముగా వంశము నుండి మారినవి. సా.శ.పూ. మొదటి సహస్రాబ్ది (1000 సం॥) రాజ్యము దిశగా పరిణామాభివృద్ధి జరిగెనని రోమిలా థాపర్ పేర్కొనెను. రాజ్యస్థాయిలో రాజకీయ వ్యవస్థ సా.శ.పూ. 500 సం॥ తరువాతనే ఉద్భవించింది. ఈ సమయంలో తరువాతి వేదకాల సమాజం కూడా పరివర్తనం చెంది, అనేక వంశములు ప్రాదేశిక స్థాయిని పొందాయి. వేదకాలంలోని జనపద అనే పదమే దీనికి నిదర్శనం. సా.శ.పూ. మొదటి సహస్రాబ్ది మధ్యకాలంలో రాజ్యం మరియు గణ సంఘాలు (అల్ప సంఖ్యాకులు) వంటి రాజకీయ వ్యవస్థలు తరువాతి వేదకాలంలో అభివృద్ధి చెందాయి.

> సాధారణంగా పూర్వీకుల నుండి సంక్రమించిన తరతరాల సంతతిని (వారసత్వ సమూహం) 'వంశము' (Lineage) అంటారు.

11th_History_Telugu_Medium_Unit_2.indd 37 28-02-2023 13:45:51

మనము ఇంతకు ముందు చూసినట్లుగా భరత మరియు పురు వంశాలు కలిసి 'కురు' వంశమును ఏర్పరిచిరి. వారు పాంచాలులతో కలిసి గంగా–యమున అంతర్వేది భూభాగాన్ని ఆక్రమించారు. పాంచాల రాజ్య భూభాగం వాయువ్య ఉత్తరప్రదేశ్‌లో ఉన్నది. కురు–పాంచాల ఒక ప్రధాన వంశ తెగగా అయ్యింది. వారి రాజధాని హస్తినాపురం. పాండవులు మరియు కౌరవుల మధ్య జరిగిన యుద్ధం మహాభారతం యొక్క ప్రధాన ఇతివృత్తం. వీరిద్దరు కురువంశానికి చెందినవారు. హస్తినాపురం వరదలకు గురికాగా, కురు వంశము అలహాబాదు సమీపములోని కౌశాంబికి వెళ్ళారనుట సాంప్రదాయ కథనం.

తరువాతి వేదకాల సమాజంలో యాగములు మరియు ఆచారములు ముఖ్యత్వం వహించింది. రాజు మరింత స్వతంత్రుడయ్యాడు. రాజు ప్రజల నుండి దూరమయ్యెను. ఆచారములు రాజ్యాధికారంపై ఆధిపత్యం చలాయించాయి. రాజన్యులు మరియు బ్రాహ్మణుల అధికారం మరియు పలుకుబడి పెరిగింది. అశ్వమేధయాగం పేరుతో గుర్రాన్ని వదిలిరి. అది స్వేచ్ఛగా సంచరించిన భూభాగాలన్ని ఆ రాజు యొక్క అధికారానికి లోబడి ఉండెను. ఒకవేళ ఆ గుర్రాన్ని ఎవరైనా నిలువరించినప్పుడు, అతనితో రాజు యుద్ధం చేసి, తన అధికారాన్ని నిలుపుకోవాలి. 'వాజపేయ' యాగంలో గుర్రాల స్వారీ చేయబడును. ఇలాంటి వినూత్న ఆచారాలు రాజు యొక్క అధికారాన్ని పెంచడానికి సహాయపడ్డాయి.

సామాజిక వ్యవస్థ (Social Organization)

తరువాతి వేదకాలంలో ఏర్పడిన సామాజిక మార్పులు వేద గ్రంథాలలో చాలా స్పష్టంగా ఉన్నాయి. సామాజిక వర్ణ విభజన మరింతగా అధికరించెను. విద్యాబోధన బ్రాహ్మణుల వృత్తిగా భావించబడినది. బ్రాహ్మణుల సతీమణులకు మరియు ఆవులకు ముఖ్యమైన హోదా ఇవ్వబడినది. 'రాజన్య' అను పదం క్షత్రియులను సూచిస్తుంది. యుద్ధవీరులు మరియు పాలకులగు రాజన్యులు ప్రజల నుండి 'బలి' పన్నును స్వీకరించిరి.

వర్ణ వ్యవస్థలో అనూహ్య మార్పులు జరిగినవి. వైశ్య శూద్ర వర్ణాలకు భిన్నంగా బ్రాహ్మణులు మరియు క్షత్రియులు అనే రెండు ఉన్నత వర్గాల అధికారములు పెరిగినవి. పంచ వంశ బ్రాహ్మణికంలో బ్రాహ్మణులకంటే క్షత్రియులే ఉన్నతులని, క్షత్రియులు ప్రథమ స్థానంలో ఉండిరని చెప్పబడింది. అయితే, శతపత బ్రాహ్మణికంలో క్షత్రియుల కంటే బ్రాహ్మణులే ఉన్నతమైనవారని సూచిస్తున్నది. తరువాతి వేదకాల గ్రంథాలలో పేర్కొన్నట్లు పురోహితుడు (మతగురువు) యొక్క ప్రాముఖ్యత అధికంగా ఉండెను. క్షత్రియులు బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని తీవ్రంగా ఆక్షేపించిరి. బ్రహ్మచర్యం, గృహస్థం, వానప్రస్థం మరియు సన్యాసం అనెడి నాలుగు ఆశ్రమాలను జీవన శైలిలో అనుసరించాలన్న బ్రాహ్మణుల ఉపదేశాలను వ్యతిరేకించిరి. దీని ఫలితంగా జైన, బౌద్ధ మరియు అజీవక మతాలు ఉద్భవించాయి.

నాటి సమాజంలో నాలుగు వర్ణ వ్యవస్థలు లోతుగా నాటుకుపోయి, స్థిరపడిపోయాయి. సాంప్రదాయ ఆచారాలు బ్రాహ్మణులు అధికారం పొందడానికి సహాయపడినవి. సైనిక ప్రభువులైన రాజన్యులు (క్షత్రియులు) విభేదించినప్పటికీ, ఆచారాల నిర్వహణలో బ్రాహ్మణులు ముఖ్యమైనవారైనందున రాజులు వారిని ఆదరించిరి. 'ద్విజ' (రెండు జన్మలు) భావన అభివృద్ధిచెందింది. ఉపనయనం (పవిత్రమైన జంధ్యాధారణం) సమాజంలోని ఉన్నత వర్గ ప్రజలకు మాత్రమే పరిమితం చేయబడింది. ఈ ఆచారం విద్యాభ్యాస ప్రారంభాన్ని సూచిస్తుంది. సమాజంలోని నాల్గవ వర్ణ ప్రజలకు (శూద్రులు) ఇటువంటి ప్రత్యేక హక్కులు తిరస్కరింపబడెను. శూద్రులు గాయత్రి మంత్రాన్ని జపించరాదు. స్త్రీలకు కూడా ఉపనయనం మరియు గాయత్రి మంత్ర జపమును నిషేధించిరి. రాజు మిగిలిన మూడు వర్ణాల మద్ధతుతో అధికారమును చలాయించెను. రాజులు బ్రాహ్మణుల ఆదరణ పొందేవారని, వారు ఆగ్రహించినచో రాజు తన పదవి నుండి తప్పింపబడెనని 'ఐతరేయ' బ్రాహ్మణికం సూచిస్తున్నది.

కొన్ని చేతివృత్తి సమూహాలు సమాజంలో ఉన్నత హోదాను పొందగలిగాయి. ఉదాహరణకు రథములు చేయు రథకారులు పవిత్రమైన జంధ్యధారమును ధరించే హక్కు కలిగియుండిరి. వైద్యులు సామాన్య ప్రజలుగా గుర్తింపబడిరి. వారు వ్యవసాయం, పశుపోషణ మరియు చేతివృత్తి పనులందు పాల్గొనిరి.

11th_History_Telugu_Medium_Unit_2.indd 38 28-02-2023 13:45:51

తరువాత వారు వ్యాపారులుగా మారారు. వైశ్యులు రాజులుకు పన్ను చెల్లించారు. కొన్ని సామాజిక సమూహాలను శూద్రులు కంటే తక్కువ స్థాయిలో ఉంచారు.

'గోత్రం' అనే భావన తరువాతి వేదకాలంలో ఉద్భవించింది. గోత్రం అంటే గోపాక (గోవుల మంద) (cowpen) అని అర్థము. ఇది ఒక సాధారణ పూర్వీకుల నుండి వచ్చిన వ్యక్తుల సమూహాన్ని (సంతతిని) సూచించును. ఒకే గోత్రానికి చెందిన వారిని అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళుగా భావించారు. కావున, ఏకగోత్రం కల్గినవారు ఒకరితోఒకరు వివాహ సంబంధములు చేసుకొనేవారుకాదు. సాధారణ మానవ పూర్వీకులకు చెందిన అనేక ఏకరీతి సంతతి సమూహాలుండినవి. ఇలాంటి అనేక సమూహాలు ఏకమై ఒక 'తెగ'గా మారెను.

కుటుంబ వ్యవస్థ (Family)

కుటుంబం మరింత నిర్మాణాత్మకంగా మారింది. అంటే బాగా వ్యవస్థీకృతమైంది అని అర్థం. కుటుంబం ఒక ముఖ్యమైన సామాజిక విభాగంగా ఉండెను. పితృస్వామ్య సంతతితో కుటుంబం పితృస్వామ్యంగా ఉండేది. కుటుంబ సంబంధాలు క్రమానుగతంగా ఉండేవి. బహుభార్యత్వం (Polygyny) వాడుకలో ఉండెను. కుటుంబ సంక్షేమం కొరకు అనేక గృహ ఆచారాలు కూడా అభివృద్ధి చేయబడ్డాయి. వివాహం చేసుకొని భార్యతో సంసారం చేయు వ్యక్తి కుటుంబ 'యజమాని' అనబడెను.

జీవితంలోని వివిధ దశలను సూచించే చాతుర్వర్ణ ఆశ్రమాల భావన తర్వాతి వేదకాలంలో అంతగా ప్రాచుర్యం పొందలేదు. వీటిలో బ్రహ్మచర్యం, గృహస్థం మరియు వనప్రస్థం గురించి ప్రస్తావించినప్పటికీ, 'సన్యాసము' అభివృద్ధి చెందలేదు.

స్త్రీలు (Women)

సమాజం మరింత నిర్మాణాత్మకంగా మారడం, పితృస్వామ్య కుటుంబం మరింత ప్రాముఖ్యతను సంతరించుకోవడంతో స్త్రీల పరిస్థితి (గౌరవం) క్షీణించింది. తండ్రి కుటుంబానికి పెద్దగా ఉండెను. తరువాతి స్థానంలో పెద్ద కుమారుడు ముఖ్యత్వం వహించెను. ఋగ్వేదకాలంలో స్త్రీలు సాంప్రదాయ ఆచారాలలో పాల్గొన్నప్పటికీ, తరువాతి వేదకాలంలో వారిని మినహాయించారు. కుమార్తెలు ఇబ్బందులకు మూలమని భావింపబడెను. స్త్రీలు పశువులను పెంచడం, పశువుల నుండి పాలు పితకడం మరియు నీరు తీసుకురావడం వంటి ఇంటి పనులకు మాత్రమే పరిమితం చేయబడిరి.

ఆర్థిక వ్యవస్థ (Economy)

తర్వాతి వేదకాలంలో ఆర్థిక కార్యకలాపాలు చాలా వైవిధ్యంగా ఉండినవి. వ్యవసాయం, పశుపోషణ, చేతివృత్తులు మరియు వాణిజ్యం ఆర్థికాభివృద్ధికి దోహదపడ్డాయి.

వ్యవసాయం (Agriculture)

తర్వాతి వేదకాలంలో వ్యవసాయ కార్యకలాపాలు వృద్ధి చెందాయి. శతపత బ్రాహ్మణికంలో రాజులు భూమిని దున్ని సాగును ప్రారంభించు ఆచారములు ఉండెనని ప్రస్తావించబడినది. పెరుగుచున్న జనాభాకు అనుగుణంగా వ్యవసాయ పంటలకు రాజులు ఇచ్చిన ముఖ్యత్వం మరియు ప్రోత్సాహమును ఇది సూచించుచున్నది. బలరామదేవుడిని నాగలితో చిత్రీకరించియుండుట వ్యవసాయ సాగుబడి ప్రాముఖ్యతను సూచిస్తుంది. వేదకాల ప్రజలు బార్లీ, వరి మరియు గోధుమలను సాగుచేశారు. పంజాబు ప్రాంతానికి గోధుమలు ప్రధాన ఆహారం. వేదకాల ప్రజలు గంగా–యమున అంతర్వేది ప్రాంతంలో వరి బియ్యం వాడకం ప్రారంభించారు. వేదక్రతువులందు గోధుమలకంటే బియ్యమును ఎక్కువగా వాడడం గమనించవచ్చు.

పశుపోషణ (Pastoralism)

పశువుల పెంపకం ముఖ్యమైన వృత్తిగా చేపట్టబడెను. గోవులను పవిత్రంగా భావించారు. పశువులు సంపద మార్పిడి మరియు పునఃపంపిణిలలో భాగమయ్యాయి. దక్షిణగా గోదానం అందించుట పరిపాటి అయ్యింది. పశుపోషణ వ్యవసాయానికి అనుబంధంగా మారింది.

హస్తకళల ఉత్పత్తి (Craft Production)

తరువాతి వేదయుగంలో కళలు మరియు చేతి వృత్తులు విస్తరించబడినవి. ప్రాచీన వేదకాలంతో

11th_History_Telugu_Medium_Unit_2.indd 39 28-02-2023 13:45:51

పోలిస్తే చేతి పనుల ప్రత్యేకత లోతుగా నాటుకొన్నవి. ఎందుకంటే ఈ కాలంలో ఎక్కువ వృత్తి సమూహములను ప్రస్తావించబడినది. సా.శ.పూ. 1200 నుండి లోహపు పనికి సంబంధించిన ఆధారములు గుర్తించబడినవి. రాగి, తగరము, బంగారం కంచు మరియు సీసము వంటి లోహములను ప్రస్తావించారు. ఈ లోహములను కరిగించుటకు ప్రత్యేక వృత్తి సమూహాలు పనిచేశాయి. రాగి లోహాన్ని ఆయుధాలు మరియు వేట పరికరములను తయారు చేయుటకు ఉపయోగించారు. స్త్రీలు వస్త్రములు నేయడం చేపట్టారు. తోలుపని, కుండల తయారీ మరియు వడ్రంగి పనులు అత్యంత ప్రాచుర్యం పొందియుండెను. కుమ్మరులను 'కులాల' మరియు ఉన్నినేత నేయువారిని 'ఉర్నాసూత్ర' వంటి పేర్లతో సూచించిరి. విల్లంబుల తయారీదారులు, తోళ్ళ తయారీదారులు, చర్మకారులు, రాళ్ళు కొట్టేవారు, వైద్యులు, స్వర్ణకారులు మరియు జ్యోతిష్కులు మొదలగు ప్రత్యేక వృత్తి సమూహాలు ఈ గ్రంథాలలో పేర్కొనబడినవి. ఈ కాలంలో వైద్యులు, చాకలివారు, వేటగాళ్ళు, పడవ నడిపేవారు, జ్యోతిష్కులు మరియు వంటవారు మొదలగు వృత్తులు ప్రస్తావించబడ్డాయి. మావటితో ఉన్న ఏనుగు గురించిన ఆధారాలు అధర్వణ వేదంలో కనిపిస్తాయి. అటువంటి వృత్తి సమూహాల పెరుగుదల సూచనలు సామాజిక పరివర్తనను సూచిస్తున్నాయి.

వేదకర్మలు మరియు యాగములు చేయుటకు ప్రత్యేకమైన పౌరోహిత్య సేవకులు ఉండిరి. మతగురువు వివిధ ఆచారములను చేయడం ద్వారా, రాజగురువులుగా చట్టబద్ధం అయ్యారు. పశువులు మరియు ఇతర జంతువుల సంఖ్య ఆధారంగా సంపద అంచనా వేయబడినది. విరాళములను గురించి 20 ఒంటెలు, 100 బంగారు కంఠహారాలు, 300 గుర్రాలు మరియు 10000 ఆవులు దక్షిణగా ఇచ్చినట్లు పేర్కొనబడినది.

వ్యాపారం మరియు వస్తుమార్పిడి (Trade and Exchange)

తర్వాతి వేదకాలంలో వ్యాపారం మరియు వస్తుమార్పిడి వృద్ధి చెందినది. పురావస్తు త్రవ్వకాల ఆధారంగా సరకులను ఒక ప్రదేశము నుండి మరొక ప్రదేశానికి తరలించినట్లు తేలినది. నిర్దిష్ట వస్తువులపై వాణిజ్యం చేసిన చిల్లర వ్యాపార సమూహాలు ఉండినవి. నాణెములు చలామణిలో ఉన్నట్లు ఎటువంటి ఆధారాలు లేనందున, వస్తుమార్పిడి వ్యవస్థ అమలులో ఉండవచ్చు. సా.శ.పూ. 600 సం॥ తరువాత నాణెముల పరిచయం జరిగింది.

మత విశ్వాసాలు మరియు నమ్మకాలు (Religious Faith and Belief System)

తరువాతి వేదకాలంలో ఎగువ గంగా – అంతర్వేది ప్రాంతము ఆర్యుల సంస్కృతికి కేంద్రముగా ఉండినది. ఈ ప్రాంతమునే కురు–పాంచాల భూభాగంగా అభివర్ణించారు. వేదకాల దేవతలైన అగ్ని మరియు ఇంద్రుడు ప్రాముఖ్యతను కోల్పోయారు. ప్రజాపతి ప్రధాన దేవుడయ్యెను. క్రతువులకు అధిపతిగా శివుడు 'రుద్రుడు' పేరుతో పూజింపబడెను. శతపత బ్రాహ్మణికం పశుపతి, సర్వ, భావ మరియు బాహిక మొదలైన రుద్రుని పేర్లను జాజితా చేసింది. విష్ణువు ప్రజలను రక్షించేవాడు. కానీ, విష్ణు అవతారముల గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. ప్రతి వర్ణానికి ప్రత్యేక దైవం (కులదైవం) ఉండెను.

ఆచారాలు (Rituals)



వేదకాల సమాజంలో ఆచారములు ముఖ్యత్వం వహించినది. యాగములు మరియు ఆచారములు అనేక సమస్యలను పరిష్కరిస్తాయని ప్రజలు విశ్వసించారు. యాగాలు మరియు ఆచారాల నిర్వహణ సంక్లిష్టంగా మారాయి. ఎక్కువ సమయం, అధిక ఖర్చుతో కూడుకొన్నవి. దీనివలన ఆచార క్రతువులకు గిరాకీ పెరిగి, సంపన్నులు మాత్రమే వాటిని అధిక ఖర్చుతో నిర్వహించి, సమాజంలో ప్రత్యేక వర్గంగా ఎదిగిరి. తద్వారా ఇటువంటి ఆచారములు చేయడానికి ఎక్కువ ఖర్చు పెట్టుటకు సిద్ధంగా ఉండిరని తెలుపుతున్నది. ఆచారములు సక్రమంగా నిర్వహించుటకు విరాళములు ఇచ్చుటకు ముందుకొచ్చిరి. ఇటువంటి ఆచారములు చేయుట ద్వారా సమస్యలను పరిష్కరించవచ్చును, అనెడి వైఖరి మరియు సంపదతో ఏదైనా సాధించవచ్చు

11th_History_Telugu_Medium_Unit_2.indd 40 28-02-2023 13:45:51

అను ఆలోచన స్పష్టమైనది. ఉపనిషత్తులు ఈ అభిప్రాయాన్ని ఖండించాయి. వాటికి బదులుగా ఆత్మానుభూతిని ప్రోత్సహించాయి. ఆచారములకు వ్యతిరేకత, మతగురువుల అపార సంపద వంటివి ప్రజల్లో విముఖతను పెంచాయి. దీని ఫలితంగా, జైన మరియు బౌద్ధమతాలు ఆవిర్భవించాయి. వారు క్రమశిక్షణను, సరియైన మానవ చర్యలను సూచించారు.

తత్వశాస్త్రం మరియు విద్య (Philosophy and Education)

ఈ కాలంలో తత్వశాస్త్రం, సాహిత్యం మరియు విజ్ఞానశాస్త్ర విభాగాలు అభివృద్ధి చెందాయి. సాహిత్యం, వ్యాకరణం, గణితశాస్త్రం, నీతిశాస్త్రం మరియు ఖగోళశాస్త్రం వంటి వివిధ అభ్యసనా శాఖలు అభివృద్ధి చెందాయి. విద్య పురుషులకు మాత్రమే పరిమితం చేయబడింది. వేద గ్రంథాల అభివృద్ధి జరిగి, ఉచ్చారణ, వ్యాకరణం మరియు మౌఖిక అభ్యాసానికి (కంఠస్థం) వేద విద్యావిధానంలో ప్రాముఖ్యతనిచ్చారు. వీటిలో భాగంగా ఉచ్చారణ మరియు జ్ఞాపకశక్తి పెంపొందడానికి శిక్షణనిచ్చారు. వివిధ పాఠ్యాంశాల అభివృద్ధి కొన్ని ప్రాపంచిక సమస్యలకు పరిష్కారమును కనుగొనుట మరియు జ్ఞానసముపార్జన అన్వేషణగా పరిగణించబడింది. అడవులలో నివసించెడి ఋషులకు సంబంధించిన గ్రంథాలు 'అరణ్యకాలు'.

ఈ కాలంలో తాత్విక విచారణతో కూడిన ఉపనిషత్తులు (దగ్గరగా కూర్చోవడం) గ్రంథములు కూర్చబడినవి. అవి వేద గ్రంథాలలో చివరి భాగంగా పొందుపరచినందున, వాటిని 'వేదాంతాలు' అని పిలుస్తారు.

'సత్యమేవ జయతే' అను పదం ముండకా ఉపనిషత్తు నుండి గ్రహించబడినది.

వారు జ్ఞానం, ఆత్మావగాహన లేదా, బ్రహ్మం (పరమాత్మ), ధ్యానం, జనన మరణ చక్రం యొక్క సాక్షాత్కారముపై దృష్టి నిలిపారు. వారు కర్మ మరియు సత్ప్రవర్తన, స్వీయ నిగ్రహం, దయ మరియు ఔదార్యం వంటి ఆలోచనలను సద్గుణములుగా తెలియజేసిరి. వేదకాల జీవితంలో కర్మ ఆధిపత్య అంశాలున్నప్పటికీ, కొంతమంది యోగులు జ్ఞానం మరియు సద్గుణ ప్రవర్తనలను అన్వేషించిరి మరియు అనుసరించిరి.

మీకు తెలుసా?

వలస రాజ్య పండితులు ప్రాచీన భారతీయ సాహిత్యముపై ఆసక్తి పెంచుకోవడానికి చాలాకాలానికి పూర్వమే, 1657లో మొఘలు యువరాజు ధారా షుకో ఉపనిషత్తులను పర్షియా భాషలోనికి అనువదించెను.

ఇతర జీవనకోణములు (Other aspects of Life)

తర్వాతి వేదకాల సంస్కృతిలోని సంగీతం మరియు లలితకళలకు ఆధారాలున్నాయి. వీణ, వేణువు మరియు డోలు వంటి సంగీత వాయిద్యములను గ్రంథాలలో సూచించారు. పశుపోషణ, వ్యవసాయ అభివృద్ధితో ధాన్యాలు, పాలు, నెయ్యి మరియు వివిధ రకముల శాఖీయ ఆహారము మరియు పానీయములను గైకొనిరి. వారు లోహములు, బంగారం, రాగి ఆభరణములు, పట్టు వస్త్రములు వాడినట్లు ఆధారాలు కనుగొనబడ్డాయి. లోహపు అద్దాలను కూడా ఉపయోగించారు. పురావస్తు ప్రదేశాల్లో పూసలు మరియు ఆభరణములు గుర్తింపబడెను. తరువాత వేదకాలం చివరిలో గాజు పూసల రూపకల్పన కూడా అభివృద్ధి చేయబడింది.

తరువాతి వేదకాల సామాజిక లక్షణాలు (Characteristics of Later Vedic Society)

తరువాతి వేదకాలం వంశ తెగలతో గుర్తించబడినది. గంగాలోయలోని అనేక ప్రాంతాలలో చిన్న రాజ్యాలు అభివృద్ధి చెందాయి. ఇవి సా.శ.పూ. 600 తరువాత రాజ్య అభివృద్ధికి దారితీసాయి. జనపదం మరియు రాష్ట్రం వంటి ప్రాదేశిక భూభాగాలు అభివృద్ధి అయినవి. రాజు అత్యున్నత అధికారం పొందియుండెను. సామాజిక విభజనలకు లోతైన పునాదులు పడెను. వర్ణ వ్యవస్థ బాగా అభివృద్ధి చెందింది.

11th_History_Telugu_Medium_Unit_2.indd 41 28-02-2023 13:45:51

సారాంశము

- సింధు నాగరికత క్షీణించిన తరువాత ఉత్తర భారతదేశమంతటా అనేక సంస్కృతులు అభివృద్ధి చెందాయి. రాగి, ఆ తరువాత ఇనుము లోహాలు విస్తృతంగా ఉపయోగించబడెను. వ్యవసాయ మిగులుకు దారితీసే సాగు ప్రాంతాల విస్తరణకు ఇనుము సహాయపడింది. ఇది అనేకమంది ప్రజలకు ఆహారం ఇవ్వడానికి వీలుగా, వలస మరియు జనాభా పెరుగుదలకు అనుగుణంగా తోడ్పడింది. సింధు నాగరికత క్షీణించిన తరువాత కొన్ని ప్రజా సమూహాలు తూర్పు దిశకు వెళ్ళాయని చివరి హరప్పా సంస్కృతులు తెలుపుచున్నాయి.
- గోధుమ రంగు పూత కుండల (OCP) సంస్కృతులతో సహా, తామ్రయుగ సంస్కృతి భారతదేశములోని వివిధ ప్రాంతాలలో అభివృద్ధి చెందింది.
- సా.శ.పూ. 1500లో ఆర్యులు భారతదేశానికి వలస వచ్చిరి. ఈ కాలమునకు వేద గ్రంథాలు ఒక ముఖ్యమైన ఆధారముగా ఉన్నాయి.
- సంస్కృతంలోని తొలి గ్రంథమైన ఋగ్వేదం ప్రాచీన వేదకాలంనాటి సమాజం మరియు సంస్కృతిని చిత్రీకరిస్తుంది.
- యజుర్వేదం, సామవేదం మరియు అథర్వణ వేదములు ఆధారంగా కల్గిన తరువాతి వేదకాలము సంక్లిష్టమైన మరియు దృఢమైన సమాజంగా పరిణామం చెందింది.

మూల్యాంకనము

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. వేద శ్లోకముల యొక్క ముఖ్య సేకరణ అనునది
   అ) బ్రాహ్మణికాలు ఆ) సంహిత
   ఇ) అరణ్యకాలు ఈ) ఉపనిషత్తులు

2. ఎగువ గంగా అంతర్వేది ప్రాంతమును ఏమని పిలిచిరి?
   అ) కురు-పాంచాల ఆ) గంగాలోయ
   ఇ) సింధులోయ ఈ) వైదేహి

3. ఆదిచ్చనల్లూరు ---------- జిల్లాలో కలదు.
   అ) కోయంబత్తూరు ఆ) ఈరోడు
   ఇ) తూత్తుకుడి ఈ) వేలూరు

4. క్రింది వాటిని సరిచూడుము.
   (i) సేనాని – సైన్యాధ్యక్షుడు
   (ii) గ్రామిణి – గ్రామ పాలకుడు
   (iii) బలి – స్వచ్ఛంద ప్రజా పన్ను
   (iv) పురోహితుడు – గవర్నరు
   వీటిలో సరికాని జత ఏది?
   (అ) i (ఆ) ii (ఇ) iii (ఈ) iv

5. **కథనం (A) :** తొలి వేదకాలంలో బాల్య వివాహములకు ఆధారములు లేవు.
   కారణం (R) : తరువాతి వేదకాలంలో స్త్రీలు ఆచారముల నుండి మినహాయించబడ్డారు.
   అ) కథనం మరియు కారణం సరియైనవి; కారణం కథనమునకు సరియైన వివరణ.
   ఆ) కథనం మరియు కారణం సరియైనవి; కారణం కథనమునకు సరియైన వివరణ కాదు.
   ఇ) కథనం సరియైనది, కారణం తప్పు
   ఈ) కథనం మరియు కారణము రెండూ సరియైనవి.

II. సంక్షిప్తముగా సమాధానములు వ్రాయుము.

1. వేదయుగము నాటి సాహిత్యమును జాబితా చేయుము.
2. 'జెండ్ అవెస్తా' గురించి వ్రాయుము.
3. తొలి వేదయుగంలో స్త్రీల స్థానమును గురించి తెల్పుము.
4. ఋగ్వేదకాల దేవతలను తెల్పుము.
5. భారతదేశములో ఇనుపయుగం గురించి మీకు ఏమి తెలియును?

11th_History_Telugu_Medium_Unit_2.indd 42 28-02-2023 13:45:51

III. క్లుప్తంగా సమాధానాలు వ్రాయుము.

1. దక్షిణ భారతదేశంలోని తామ్రశిలాయుగ సంస్కృతిని గురించి క్లుప్తంగా తెల్పుము.
2. తొలి వేదయుగం నాటి భౌగోళిక ప్రాంతమును జాబితా చేయుము.
3. ఋగ్వేద కాలంలోని సామాజిక విభజనలను తెల్పుము.
4. పశుపోషణ సమాజం యొక్క లక్షణాలను విశ్లేషించండి.
5. ప్రాచీన వేదకాల సమాజం మరియు తరువాతి వేదకాల సమాజాల మధ్య తేడాలను గుర్తించుము.

IV. వివరముగా సమాధానాలు వ్రాయుము.

1. భారతదేశంలో గోధుమ రంగు పూత మట్టికుండల సంస్కృతిని గురించి వివరించుము.
2. తమిళనాడులో కనుగొనబడిన బృహత్‌శిలాయుగ ప్రాంతాలను గురించి చర్చించుము.
3. వేదకాలం నాటి రాజకీయం మరియు పరిపాలనపై ఒక వ్యాసాన్ని వ్రాయుము.

కృత్యము

1. తమిళనాడులో ఇటీవల జరిగిన పురావస్తు త్రవ్వకాలు మరియు వాటి ఫలితాలపై ఒక స్క్రాపు పుస్తకాన్ని తయారుచేయండి.
2. ఆర్యులు మరియు ద్రావిడులపై అనేక దృక్కోణాలలో చర్చించుము.

పరిశీలనా గ్రంథాలు

1. Irfan Habib and Vijay Kumar Thakur, *The Vedic Age and the Coming of Iron, c. 1500–700 BC, A People's History of India,* Vol. *3* (New Delhi: Aligarh Historians Society, Tulika Books).
2. R.S. Sharma, *India's Ancient Past*. Oxford University Press, 2005.
3. Romila Thapar. *From Lineage to State: Social Formations in Mid-First Millennium BC in the Ganga Valley*. Oxford University Press, 1984.
4. Romila Thapar. *Early India: From the Origins to 1300 AD*. Penguin, 2015.
5. Upinder Singh, *A History of Ancient and Early Medieval India.* Pearson, 2008.

అంతర్జాల వనరులు

1. https://sol.du.ac.in/mod/book/view.php?id=1608&chapterid=1627&1628
2. https://holisticthought.com/the-later-vedic-period-in-india/
3. https://www.culturalindia.net/indian-history/ancient-india/vedic-civilization.html

పదకోశము

ingots	Molten bar of iron	కరిగించిన ఇనుప కడ్డీ
spouted vessel	kettle like vessel	పొడవాటి మూతి గల పాత్ర
consensus	widespread agreement	ఏకాభిప్రాయం
oblation	offering to god	మొక్కుబడి
surmise	guess	అంచనా
proliferated	grow rapidly	వేగంగా పెరుగుదల
mundane issue	worldly problem	నిత్యజీవిత సమస్య

11th_History_Telugu_Medium_Unit_2.indd 43 28-02-2023 13:45:51

అధ్యాయము

3

ప్రాదేశిక రాజ్యములు మరియు నూతన మతముల ఆవిర్భావము

F9RKW

అభ్యసన లక్ష్యాలు

ఈ పాఠము ద్వారా విద్యార్థులు క్రింది విషయములను గురించిన అవగాహన పొందెదరు.

- గంగా మైదానాల వైపు ఆర్యుల వలస మరియు ఇనుప సాంకేతికత ఉపయోగం.
- రెండవ నగరీకరణ మరియు మహాజనపదముల ఆవిర్భావం.
- రాజకీయ మార్పులతో కూడిన సాంఘీక మరియు ఆర్థిక మార్పులు.
- బౌద్ధ, జైన, అజీవక మతములు ఏర్పరచిన నూతన చైతన్యం మరియు ఆలోచనలు.
- తమిళ దేశములో ఆవిర్భవించిన మత విశ్వాసములు.

పరిచయం

ఆర్యులు సుమారు సా.శ.పూ. 1000లో తూర్పు దిశగా వలస వెళ్ళుటకు ప్రారంభించిరి. ఆ సమయమందు వారు దట్టమైన అడవులను ఎదుర్కొనిరి. అడవులను నరికివేయుటలో ఇనుము ముఖ్యపాత్ర పోషించెను. గంగా మైదానముల సారవంతమైన మన్ను మరియు ఇనుప నాగళ్ళు వ్యవసాయ ఉత్పత్తిని పెంచినవి. కుండల తయారీ, వడ్రంగి పనులు మరియు లోహ పనులు వంటి హస్తకళల ఉత్పత్తిలో ఇనుము ముఖ్యపాత్ర వహించినది. తద్వారా నగరీకరణకు మార్గం సుగమం అయినది. ఇదే కాలఘట్టంలో సమాజంలో ఆచరించబడుతున్న ఆచారములు మరియు సనాతన విశ్వాసాలను ప్రశ్నించు ఆలోచనలు ప్రారంభమైనవి. ఈ ఆలోచనలు నూతన సిద్ధాంతములు మరియు నమ్మకములు ఏర్పడుటకు కారణమైనవి. ఈ విధముగా రూపొందిన పలు మత సిద్ధాంతములలో జైనమతం మరియు బౌద్ధ మతములు ప్రజలను ఆకర్షించినవి. ఆ కాలమందు ఏర్పడిన ప్రాంతీయ గుర్తింపులు మరియు నూతన మత సిద్ధాంతములు మొదలగువాటిని గురించి ఈ పాఠమునందు పరిశీలించెదము.

ఇనుప సాంకేతికత ప్రభావము: భిన్న అభిప్రాయములు

- దక్షిణ బీహారునందు లభించు ఇనుప ఖనిజములను అన్వేషించి వాటిపై ఏకాధిపత్యమును చెలాయించు ఉద్దేశ్యముతో ఇండో–ఆర్యులు తూర్పు దిశగా వలస వెళ్ళిరి. మగధ సామ్రాజ్యము రాజకీయ ఆధిపత్యము పొందుటకు ఇనుపదాతు వనరులే కారణముగా ఉండినవి. – డి.డి.కొశాంబి
- గంగాలోయ ప్రాంతములలో భూవిస్తీర్ణం అధికమగుటకు ఇనుప నాగళ్ళు మరియు ఇనుప గొడ్డళ్ళు ముఖ్య కారణముగా ఉండినవి. – ఆర్.ఎస్.శర్మ
- అరణ్యములు నిర్మూలనకు, మిగులు వ్యవసాయ దిగుబడికి ఇనుప నాగళ్ళు మరియు ఇనుప గొడ్డళ్ళు కారణమనుట కట్టుకథ. ఎందుకనగా, 16,17వ శతాబ్దము వరకు కూడా గంగాలోయ ప్రాంతము దట్టమైన అరణ్య ప్రాంతముగానే ఉండినది. – మక్కన్‌లాల్
- గంగాలోయ ప్రాంతపు అడవులు నిప్పు మూలముగాను నశించియుండవచ్చు. – ఎ.గోష్ మరియు నిహారంజన్ రే.

11th_History_Telugu_Medium_Unit_3.indd 44 28-02-2023 13:45:56

మూలములు (Sources)

రామాయణం, మహాభారతం మొదలగు ఇతిహాసములు, ధర్మశాస్త్రములు, త్రిపీటకములు, జాతక కథలు వంటి బౌద్ధ గ్రంథములు, జైన గ్రంథములు, గ్రీకుల సిద్ధాంతములైన అర్రియన్ మొదలగునవి ఈ కాలఘట్టమునకైన సాహిత్య మూలములు. పురావస్తు త్రవ్వకాలు వీటిని ధృవీకరించు విధంగా ఉన్నవి.

1. తోపుడు పారలు, కొడవళ్ళు, కత్తులు, కొక్కీలు, చీలలు, బాణములు, పాత్రలు, అద్దములు వంటి వస్తువులు పెద్ద మొత్తములో ఇనుప సాంకేతికత ఉపయోగమును ధృవీకరించుచున్నవి.
2. దుస్తులు, పూసలు, మట్టి పాత్రలు, దంతపు వస్తువులు, గాజు వస్తువులు మరియు ఇతర లోహ హస్తకళా వస్తువులు కనుగొనబడినవి.
3. టెర్రకోటా కళాఖండములు పెద్ద మొత్తములో కనుగొనబడినవి.

పలు నగరములయందు త్రవ్వకాలు జరిపినపుడు పూర్వ ప్రాచీన నగరములకు సంబంధించిన చిహ్నములు కనుగొనబడినవి. ఆ వివరములు దిగువ ఇవ్వబడినవి.

1. ఆడంబర పాత్రలు, నగరములకు చెందినవిగా గుర్తింపు పొందిన ఉత్తర ప్రాంతపు నలుపు నగీషీ పాత్రలు ("urban hallmark") పురావస్తు త్రవ్వకాలలో లభించినవి.
2. రాజగృహ మరియు కౌశాంబి నగరముల వలే, నగరములు కందకములచే ఆవరించబడి యుండినవి.
3. ఇళ్ళు కాల్చబడని ఇటుకలతోను, కొన్ని ప్రాంతములలో కాల్చిన ఇటుకలతోను నిర్మించబడినవి.
4. గంగాలోయ ప్రాంతమునందు ఉండిన కాలువలు, బావులు, మురుగునీటి గుంటలు వంటి వసతులు అచ్చట రెండవ నగరీకరణ జరిగియుండుటను ధృవీకరించుచున్నవి.

3.1 గంగా మైదానములలో ఏర్పడిన అభివృద్ధి (Developments in the Gangetic Plain)

ఈ అభివృద్ధి కాలఘట్టములో, మధ్య గంగామైదానములయందు వ్యవసాయము అభివృద్ధి చెందినది. మాగాణి వ్యవసాయం ద్వారా ఇతర పైరుల కంటే వరి ఉత్పత్తి పెరిగినది. తద్వారా వ్యవసాయ మిగులు ఏర్పడినది. రక్షిత నీటి పారుదల వసతులు మాత్రమే మిగులు వరి దిగుబడికి కారణముగా ఉండలేదు. ఇనుప సాంకేతికత కూడా ముఖ్యపాత్ర వహించినది. ఇనుప గొడ్డళ్ళు అడవులు నిర్మూలనకు దోహదపడినవా? ఇనుప నాగళ్ళు వ్యవసాయ ఉత్పత్తిని పెంచినవా? అనెడి ప్రశ్నలున్నప్పటికి, హస్తకళాఖండముల ఉత్పత్తిలో ఇనుప సాంకేతికత ముఖ్యపాత్ర పోషించెననుటలో ఎట్టి భిన్న అభిప్రాయం లేదు. ఇనుప పరికరముల పరిచయం పలు చేతివృత్తులలో ఏర్పరిచిన మార్పులను పరిగణించినచో మాత్రమే ఇనుప సాంకేతికత ప్రభావమును సరిగ్గా అర్థము చేసుకొనగలము. వ్యవసాయ మిగులు, సాంకేతికత పరిచయం మొదలగువాటి వలన దొరికిన విరామ సమయం, చేతివృత్తుల అభివృద్ధికి దోహదపడినది. ఈ మార్పు మంచి వాణిజ్యమునకు దారితీసినది.

రెండవ నగరీకరణ (Second Urbanisation)

వ్యవసాయ మిగులు, చేతివృత్తులు, వాణిజ్య అభివృద్ధి. పెరుగుచుండిన జనాభా మొదలగునవి గంగా మైదాన ప్రాంతములలో నగరముల ఏర్పాటుకు కారణమైనవి. ఈ ఘటన భారత చరిత్రలో రెండవ నగరీకరణగా పేర్కొనబడినది. మొదటి నగరీకరణ హరప్పా నాగరికతా సమయములో ఏర్పడెను. గంగా ప్రాంతములో క్రింది వివిధ నగరములు ఏర్పడినవి.

1. రాజగృహ, శ్రావస్థి, కౌశంభి, చంపా వంటి రాజకీయ పరిపాలనా కేంద్రములు.
2. ఉజ్జయిని, తక్షశిల వంటి వాణిజ్య కేంద్రములు.
3. వైశాలి వంటి పుణ్య స్థలములు.

11th_History_Telugu_Medium_Unit_3.indd 45 28-02-2023 13:45:56



వైశాలి

3.2 జనపదములనుండి మహాజనపదములకు (Janapadas to Mahajanapadas)

మునుపటి వేదకాలము (సా.శ.పూ. 1000–600) వంశావళి ఆధారిత తెగ పరిపాలన నుండి ఒక ప్రాంతీయ రాజ్యమనెడి మార్పును చవిచూసినది. తూర్పు దిక్కుగా వలస పోయిన 'జన' తెగలు పలు ప్రాంతములలో స్థిర నివాసం ఏర్పరచుకొనసాగిరి. ప్రజల ఆదరణ 'జన' (తెగ) నుండి జనపదమునకు (ప్రాంతము) మారినది. "జనపద" అను పదమునకు జనతెగ తన కాలును మోపిన ప్రాంతము అని అర్థము. జనపదములు వనరులు కొరకు, రాజకీయ ఆధిక్యత కొరకు ఒకదానితోనొకటి పోట్లాడుకొనినవి. కొన్ని జనపదములు తమ ప్రాంతమును విస్తీర్ణము చేసి, 'జన' తెగలను తమ అధికార పరిధిలోనికి తెచ్చినవి. ఇట్టి జనపదములు మహాజనపదములుగా అభివృద్ధి చెందినవి.

ఒక దేశమునకు ప్రాంతము, ప్రజలు, ప్రభుత్వము సార్వభౌమత్వం మొదలగునవి ముఖ్య అంశములు. ఈ అంశములన్నియు కొన్ని జనపదములలో ఉండినవి. మహాజనపదములు ప్రజలను (జనములను) పరిపాలించిన ప్రాదేశిక సామ్రాజ్యముల ఆవిర్భావమును ప్రతిబింబించినవి. రాజ్యమునకు రాజు నాయకత్వం వహించెను. అతనికి కేంద్ర పరిపాలనా యంత్రాంగం సహాయం చేసినది. రాజు సార్వభౌమాధికారిగా ఉండెను. రాజు వ్యవసాయ మిగులుపై పన్ను విధించి మిగులును పునఃపంపిణీ చేసెను. క్రమానుగత సమాజంలో అధికారం మరియు అణచివేత మూలముగా చట్టము మరియు క్రమశిక్షణను నిర్ధారణ చేసెను. ఈ అంశములు గంగా ప్రాంతములలో రాజ్యముల ఆవిర్భావమును గుర్తించుచున్నవి.

పదహారు మహాజనపదములు (Sixteen Mahajanapadas)

పురాణాలు, బౌద్ధ, జైన సిద్ధాంతముల ప్రకారం పదహారు మహాజనపదములు ఉండినవి. అవి:

1. గాంధార
2. కాంభోజ
3. అస్మక (అస్సాకా)
4. వత్స
5. అవంతి
6. సూరసేన
7. సేధి
8. మల్ల
9. కురు
10. పాంచాల
11. మత్స్య
12. వజ్జి (వృజ్జి)
13. అంబ
14. కాశి
15. కోసల
16. మగధ

మహాజనపదములు వాటి పరిపాలనా అధికార పరిధి ప్రకారం గణసంఘములుగాను, ముఖ్యరాజ్యములుగాను విభజింపబడినవి.

గణ సంఘములు (Gana-Sanghas)

గంగానది ప్రాంతములోని పూర్వపు రాజ్యములు జనపదములు అని పిలువబడినవి. వీటిలో ముఖ్య రాజ్యాలు, గణతంత్ర రాజ్యాలు, చిన్న రాజ్యములు మరియు పౌర పాలన ప్రాంతములుయుండినవి. పురాతన గ్రంథాలలో పదహారు మహాజనపదములు ప్రస్తావించబడినవి. ఇందులో తెగలను కేంద్రముగా చేసుకొని మండలిచే పరిపాలించబడిన గణసంఘములు కూడా కలవు. ఇందులో విరిజ్జి గణసంఘము అత్యంత ప్రబలమైనది. ఇది మిథిలై ప్రాంతములో ఉండినది. దీని రాజధాని నగరము వైశాలి. ఈ రాజ్యములు తమంతట తాము నిర్ణయం తీసుకొనే రాజు అధికారంలో ఉండియుండలేదు. ఈ రాజ్యములందు పలు తెగల సమూహముల నాయకులచే ఉమ్మడిగా నిర్ణయములు తీసుకొనబడినవి. ఇందులో కోసల, కాశీ వంటి చిన్న రాజ్యములు కూడా ఉండినవి. ఇక్ష్వాకు, వృష్ణి వంటి తెగ సమూహముల పేర్లు మరియు ప్రారంభకాల

11th_History_Telugu_Medium_Unit_3.indd 46 28-02-2023 13:45:57

రాజ్యముల పేర్లు రెండు ఇతిహాసములైన రామాయణం మరియు మహాభారతములలో ప్రస్తావించబడియుండుట ఆసక్తికరమైన విషయము.

రాచరికములు లేదా రాజ్యములు (Monarchies or Kingdoms)

గంగా మైదానములందుండిన మహాజనపదములన్నియూ రాచరిక రాజ్యములుగా ఉండినవి. వైదిక సనాతన ధర్మం ఈ రాజ్యాలలో స్థిరపడిన ఆచారముగా ఉండినది. గణ సంఘముల వలేకాక మతగురువులు మహాజనపదములలో ఉన్నత స్థానమును అనుభవించుచుండిరి. రాజ్యములు రాజులచే పరిపాలించబడినవి. కేంద్రీకృత పరిపాలన ఆచరణలో ఉండినది. పలు మత సంప్రదాయముల ద్వారా బ్రాహ్మణ మత గురువులు రాజుకు చట్టబద్ధత ఇచ్చిరి. రాజ్యాధికారం వంశపారంపర్యంగా కొనసాగినది. మరియు రాజ్య వారసత్వం దాదాపుగా పెద్ద కుమారునికే దక్కినది. రాజుకు పరిషత్, సభ అను మండలిలు సహాయపడినవి. ఈ మండలిలు రాజుకు సలహా అందించునవిగా ఉండినవి. వ్యవసాయ మిగులును రాజు భూఆదాయం ద్వారా మాత్రమే కాక ఇతర పన్నుల ద్వారా స్వాధీనం చేసుకొనెను. వ్యవసాయ భూమిపై విధించబడు పన్ను 'బలి' అని పిలువబడినది. ఉత్పత్తిలో ఒక భాగముగా పొందబడు పన్ను 'బాగా' అని పిలువబడినది. 'కర' మరియు 'శుల్క' అనునవి ఈ కాలమునందు విధించబడిన ఇతర పన్నులు. రాజు ఈ విధముగా రాజ్య పరిపాలనను, సైన్యమును నిర్వహించుటకు కావలసిన రాబడిని పన్నుల రూపంలో వసూలు చేసెను.

ధనిక భూస్వాములు "గృహపతి" అని పిలువబడిరి. వీరు దాసులు లేదా కర్మకారులుగా పిలువబడే పని మనుషులను నియమించుకొనిరి. చిన్న భూస్వాములు కసాకా లేదా క్రిసాకా అని పిలువబడిరి. సమాజము వర్ణ ఆధారముగా స్థాయిలుగా విభజింపబడియుండినది. ఇది సామాజిక అంతస్తుకు గుర్తింపుగా ఉండినది. వ్యవసాయదారులు మరియు హస్తకళాకారులు శూద్రులుగా పిలువబడిరి. ఈ కాలమునందు ఇతర సామాజిక వర్గములవారు కూడా ఉండిరి. వీరు శూద్రుల తరువాతి స్థానమున ఉంచబడి, అంటరానివారిగా పరిగణింపబడిరి. వీరు ఊరికి వెలుపల నివాసం ఉండుటకు బలవంతపరచబడిరి. వారు తమ జీవనమునకు, ఉపాధికిగాను వేటాడుట మరియు ఆహార సేకరణను నమ్మియుండిరి. వారు ప్రత్యేకపరచబడి, నగరీకరణ జరుగుచుండిన సమయములో చిన్నపాటి ఉద్యోగాలకు మాత్రం పరిమితంచేయబడిరి. మీరు తమకంటూ ప్రత్యేక భాషను కలిగియుండిరి. అది ఇండో ఆర్యుల భాష కంటే భిన్నముగా ఉండినది.

3.3 భిన్నమైన ఆలోచనాపరుల ఆవిర్భావం (Emergence of Heterodox Thinkers)

సా.శ.పూర్వపు ఆరు మరియు ఐదవ శతాబ్దములలో ఉత్తర భారతదేశం గుర్తించదగిన మేథోమేల్కొలుపును పొందినది. ఈ మేల్కొలుపు భారతదేశమంతటా గొప్ప ప్రభావమును చూపినది. తదుపరి శతాబ్దములలో కూడా భారతీయ సంస్కృతిపై ఈ ప్రభావము కొనసాగినది. అప్పటికి ఆచరణలో ఉన్న సిద్ధాంతమును కొన్ని వైదిక సిద్ధాంత కర్తలు ప్రశ్నించడం ద్వారా ఈ మేథోమేల్కొలుపు ఏర్పడినది. ఈ కాలమునందే కోశల, గౌతమ బుద్ధుడు, మహావీరుడు, అజితకేశకాంబలి మొదలగు పలు సిద్ధాంతకర్తలు ఇహలోక సంతోషములను త్యజించి, ఆకాలమందుండిన సామాజిక, సాంస్కృతిక పరిస్థితులను గూర్చిన సుదీర్ఘ ఆలోచనలతో గంగామైదానములలో తిరుగులాడుచుండిరి. ఈ సన్యాసులకు గంగామైదానమంతటా సంచరించడం, నూతన సిద్ధాంతములను ఉపదేశించడం, వాటిని ఆదరించడం అనునవి వాడుకగా ఉండినది. ఈ సన్యాసుల సిద్ధాంతములు నూతన పరిపాలనా సిద్ధాంతములు, నగరీకరణ ఆవిర్భావము, హస్త కళలు, సుదూర వాణిజ్యపు అభివృద్ధి మొదలగు వాటి ద్వారా అతివేగంగా మారుచుండిన సమాజపు అవసరములను తెలియజేసినవి. ఈ మేధావులు వేద సిద్ధాంతములైన ఆత్మ, మనస్సు, శరీరం మొదలగువాటిని ప్రశ్నించిరి. తద్వారా నూతన మతముల ఆవిర్భావమునకు మార్గం సుగమం చేసిరి. వీరందరూ వేద మత సిద్ధాంతములను ప్రశ్నించినప్పటికీ, వారిలో పోటీ మనస్తత్వం మరియు వైరుద్యాలు ఉండినవి. కాలక్రమేణా వీటిలో బౌద్ధమతం మరియు జైనమతం మిక్కిలి జనాదరణ కలిగిన మతములుగా మారినవి.

11th_History_Telugu_Medium_Unit_3.indd 47 28-02-2023 13:45:57



11th_History_Telugu_Medium_Unit_3.indd 48 28-02-2023 13:45:57

మేథో మేల్కొలుపుకైన కారణములు (Causes of Intellectual Awakening)

సా.శ.పూ. 6వ శతాబ్దం తీవ్రమైన మేథోమేల్కొలుపుకైన కాలము. ఈ మేల్కొలుపుకు పలు కారణములు కలవు.

1. రాజ్య స్థాపన, మరియు వేద మతపు కఠిన నియమములు, ఆలోచన మరియు చర్యల స్వాతంత్ర్యమును కట్టడి చేసినవి. మత నమ్మకములకు వ్యతిరేఖమైన కలహముగా అవైదిక సిద్ధాంతములు మారియుండినవి.
2. ప్రాదేశిక గుర్తింపుల ఆవిర్భావం సాంఘీక, ఆర్థిక, రాజకీయ మార్పులను వేగవంతం చేసినది. అంతకు మునుపు ఉండిన సామాజిక నిర్మాణంపై అసంతృప్తి చెందిన ఉన్నత వర్గ ప్రజలు వాటిని వ్యతిరేఖించి నూతన మతములు ఆవిర్భవించుచున్న మగధ లేక మధ్య గంగా మైదానముల వైపు వెళ్ళిరి.
3. వేద మతము సమాజమునందలి అన్ని వర్గములకు వ్యాప్తిచెందలేదు. అందువలన క్రొత్తగా ఉద్భవించిన మతములను అనుసరించడం ప్రజలకు క్లిష్టముగా ఉండలేదు.
4. నగరీకరణ, వాణిజ్య విస్తరణ మొదలగువాటి వలన వ్యాపారులు, మరియు సేథ్‌లు (*sethis*) అను ఒక నూతన వర్గము ఏర్పడినది. ఈ వర్గము తమ ఆర్థిక హోదాకు సమానమైన సామాజిక హోదాను కోరుకొనినది.
5. వేదములలో ఆశ్రమములుగా విభజింపబడిన జీవిత శైలి బ్రాహ్మణులకే పరిమితం చేయబడినది. ఇట్టి శైలి క్షత్రియులకు నిరాకరింపబడుటను, వారు కొరతగా భావించిరి.

> "ప్రజల మేథోఉత్సుకతను అణచివేయు ప్రయత్నములు జరుగునపుడు, వారి మనస్సు దానికి వ్యతిరేఖముగా తిరుగుబాటు చేయును. ఈ అనివార్యమైన ప్రతిచర్యలు అన్ని రకముల అధికారిక అధికారములను సహింపలేని మనోభావనగా వెల్లడి అగును. అది సంప్రదాయమైన మతపు కట్టుబాట్ల వలన దీర్ఘకాలంగా అణచివేయబడిన జీవితం నుండి ఆవేశంగా వెల్లడగు భావనగా ఉన్నది"
> – డా॥ఎస్.రాధాకృష్ణన్, తత్వవేత్త, మాజీ భారత రాష్ట్రపతి.

అవైదిక మతములు (Heterodox Sects)

దేశదిమ్మరులుగా సంచరించుచుండిన సన్యాసులు మరియు బోధకులు పలు శిష్యులను ఆకర్షించి, పలు మతశాఖలను ఏర్పరచిరి. వీరి సిద్ధాంతములు వైదిక మత నియమాలను వ్యతిరేఖించడం, (మత నియమాలను దృఢపరచు చట్టములను గౌరవించ వలసిన అవసరమును దైవ కృప తొలగించుననెడి నమ్మకం) భౌతికవాదం మరియు ప్రాణాంతక అంశములను కలిగియుండినవి. ఆకాలమునందు పలు అవైదిక మతములు ఆచరణలోనికి వచ్చినవి. 'శమనపాల సుత్త' అను బౌద్ధ గ్రంథము అజాతశత్రు బౌద్ధమత స్థాపకుడైన గౌతమ బుద్ధుని కలిసినట్లు తెలియజేయుచున్నది. ఇందులో ఈ సమావేశమునకు ముందు పలు మతశాఖలకు చెందిన నాయకులైన పురాణ కశప్ప, మక్కాలి గోశాల, అజిత కేశకంబలి, పకుద కాత్సాయన, సంజయ బేలతీపుట్ట మరియు నిగంత నటపుట్ట పుట్ట (మహావీరుడు)లతో అజాతశత్రు తత్వ సంబంధిత వివాదములు చేసినట్లు ప్రస్తావించబడినది. ఈ మత నాయకులు దీర్ఘకాలం దేశదిమ్మరులుగా (చిర–పప్పాజితో) మతములను ఏర్పరచినవారిగా (తీతకరో) తమ నియమనిబంధనల నాయకులుగా (జ్ఞానచారియో)గా వర్ణించబడిరి. ఈ మత శాఖలు బౌద్ధమతపు ముఖ్యపోటీదార్లుగా ఉండినవి. అజాతశత్రు ఈ మతములను అందీకరించక బౌద్ధమతమును మాత్రమే అంగీకరించెనని ఈ గ్రంథము తెలియజేయుచున్నది.

3.4 అజీవకులు (Ajivikas)

ఆ కాలమునందు సన్యాసులు సమూహములుగా ఉండిరి. అట్టి సమూహములలో ఒకదాని నుండి అజీవకం ఆవిర్భవించినట్లు నమ్మబడుచున్నది. బౌద్ధ గ్రంథముల ప్రకారం అజీవకం అను మతశాఖను 'నందవాచ్చ' స్థాపించినట్లు తెలియుచున్నది. ఇతనికి పిదప వచ్చినవారు కిసా సంకికా, మక్కాలి గోసల అజీవకులలో గొప్పవాడిగాను, మూడవ నాయకుడిగాను ఉండెను. గోసల మహావీరుడిని మొదటిసారి నలందాలో కలిసెను. వీరి స్నేహం ఆరేండ్లు కొనసాగింది. కొద్దికాలమునకే వీరు సిద్ధాంత వైరుద్యాల వలన విడిపోయిరి. పిదప గోసల శ్రావస్థికి వెళ్ళెను.

11th_History_Telugu_Medium_Unit_3.indd 49 28-02-2023 13:45:57

అచ్చట హాలహాల అని పిలువబడిన ధనిక కుమ్మరి – స్త్రీచే ఆదరించబడెను. ఇతను పునరుజ్జీవన సిద్ధాంతమును నమ్మెను. ఇతను వేద సన్యాసుల పలు కఠిన తపస్సులను పరిహాసించి, విమర్శించెను. ప్రత్యర్థ మతములగుటచే బౌద్ధ మరియు జైన గ్రంథములు గోసలుని చెడు వ్యక్తిగా చిత్రీకరించినవి. శ్రావస్థి అజీవక శాఖ యొక్క ప్రధాన కేంద్రముగా ఉండినది. అజీవకులు నగ్న సన్యాసులు. నియత లేక విధి అనునది అజీవకుల ప్రధాన సిద్ధాంతము. "సర్వం ముందుగానే తీర్మానించబడినందున ఈ ప్రపంచమునందు మారతగినది ఏదియూ లేదు. దుఃఖమును తొలగించుటకు ఒకరు పలు జన్మములను ఎత్తవలెను" అను భావన వీరి ముఖ్య సిద్ధాంతము. అజీవకం ప్రకారం జీవితంలో అనివార్యమైన 6 అంశములు కలవు. అవి: లాభం, నష్టం, సుఖం, దుఃఖం, జీవితం మరియు మరణం. గోసలుని మరణం పిదప పురాణ కస్సప్ప మరియు పకుద కాత్సాయన అను మతగురువులు అజీవక మతమున పునరుజ్జీవింపజేసిరి.

"చర్యలకు, మంచి, చెడు యోగ్యత ఉండవని" పురాణ కస్సప అభిప్రాయపడెను. చిత్రవధ, గాయపరచుట, హత్యగావించడం వలన ఎటువంటి హాని జరగదని అభిప్రాయపడెను. అదేవిధముగా ఉదారవాదం, స్వీయకట్టుబాటు, నిజాయితి తత్వం వలన ఎటువంటి లాభము లేదు. ఎందుకనగా సర్వం ముందుగానే నిర్ణయించబడియుండుట వలన మానవులు తమ చర్యల వలన దేనిని మార్చలేరు. అతని ప్రకారం ఏ పని చేయకుండుట ఒకటే మార్గం. పకుధ కాత్సాయనుడు ప్రపంచం ఏడు అంశములతో కూడుకొనినదని విశ్వసించెను. అవి: అనిర్మితమైనవి, తగ్గించలేనివి, సృష్టించబడనివి, ఫలితములు లేనివి, శిఖరముల వలే నిలకడైనవి, స్తంభముల వలే దృఢమైనవి, వేరొక రూపముగా మారగలిగినవి, ఒకదానికొకటి జోక్యం కలుగజేయనివి, ఒకదానికొకటి సంతోషమునో, వేదననో లేక సంతోషం, వేదన అను రెండింటిని ఇవ్వనివి.

కుమ్మరులు, బ్యాంకర్లు వంటి ధనిక శిష్యులు అజీవకమునకు గలరు. బౌద్ధ, జైన మతములతో పోల్చినపుడు అజీవకవమునకు ప్రాబల్యం తక్కువైనప్పటికి ఈ మతం దేశమంతటా వ్యాపించినది.

అజిత కేశకంబలి (కేశములచే తయారుచేయబడిన కంబలిని ధరించిన అజితుడు) ఒక భౌతికవాది. ఇతను ప్రతి మానవుడు నిప్పు, నీరు, గాలి, జ్ఞానం అను నాలుగు ప్రాథమిక మూలకములచే సృష్టించబడెనని, మరణం పిదప ఈ మూలకములు భూమికి తిరిగి చేరునని, మరణం పిదప జీవితం లేదని నమ్మెను. "ఉదారవాదం బుద్ధిహీనులచే నేర్పించబడును. మరణానికి పిదప గల జీవితాన్ని గూర్చి బోధించు వారి మాటలు అసత్యము. శరీరం నశించినపుడు బుద్ధిమంతుడు, బుద్ధిహీనులు మొదలగువారందరూ పూర్తిగా నశించుదురు. మరణం పిదప వారు జీవించరు" అని కేశకాంబలి అభిప్రాయపడెను.

తమిళనాడులో అజీవకులు

మణిమేఘలై, నీలకేశి, శివజ్ఞాన సిద్ధియర్ మొదలగు గ్రంథములు అజీవక మత సూక్తులను తెలుపుచున్నవి. నీలకేశి యొక్క సత్యాన్వేషణ ఆమెను బుద్ధుని వద్దకు మరియు పురాణుని వద్దకు తీసుకెళ్ళినవి. పురాణుడు అజీవకుల నాయకుడిగా ఉండెను. చోళులు అజీవకులపై పన్ను విధించిరి.

లోకాయత మరియు సర్వాగ (Lokayata and Carvaka)

"లోకాయత" అను పదము భౌతికవాద ఆలోచనలను సూచించును. ఈ ఆలోచనలను వెల్లడించిన ఇరువురిలో ఒకరైన "సర్వకుని" పేరు మీదుగా భారత భౌతికవాదం సర్వకం అని పిలువబడుచున్నది. సర్వకుడు మరియు అజిత కేశకంబలి భారత భౌతికవాదమును ఒక వ్యవస్థీకృత తత్వముగా స్థాపించిన వారిగా చెప్పబడుచున్నది. సర్వకుడు సంశయవాదం అను భావనను అభివృద్ధి చేసెను. అనుభవముల ద్వారానే జ్ఞానమును అన్వేషించగలమని ఇతను నమ్మెను. అంతేగాక ఇతను వేదముల అధికారమును ప్రశ్నించెను.

అవైదిక మతముల మధ్య పోటీ (Rivalry among Heterodox Sects)

ఆకాలంలో పలు అవైదిక మతముల మధ్య భారీ పోటీ ఏర్పడెను. ఈ విషయము ఆ కాలమునందలి పలు మతగ్రంథముల ద్వారా తెలియుచున్నది. బౌద్ధ మరియు జైన గ్రంథములు అవైదిక మతములను

11th_History_Telugu_Medium_Unit_3.indd 50 28-02-2023 13:45:57

గూర్చి తెలియజేయుటయేగాక వీటిని చిన్నచూపు చూసినవి. భగవతి సూత్రం అను జైన గ్రంథము మక్కలీ గోసలుని హీనముగా చిత్రీకరించెను. బుద్ధ గోషుడు కూడా తన గ్రంథమునందు ఇతనిని పరిహాసము చేసెను. ఒక బౌద్ధ జాతక కథ ఈ అవైదిక సన్యాసులను మిణుగుల పురుగులతో పోల్చి, వీరి సన్నని ప్రకాశం, సూర్యుని ప్రకాశమునకు ముందు, అనగా బుద్ధుని ప్రకాశమునకు ముందు వెలవెల పోయినదని వర్ణించినది.

3.5 జైనమతం (Jainism)

ఆ కాల ఘట్టమునందుండిన పలు మత శాఖలలో వర్ధమాన మహావీరుడు నాయకత్వం వహించిన మతశాఖ (బౌద్ధ సాహిత్యంలో నిగంథ నటపుట్ట అని ఇతను గుర్తించబడెను.) జైన మతముగా వర్ధిల్లింది. ప్రారంభ కాలంలో ఈ మత శాఖ నిర్గ్రంథగా (బంధాల నుండి విముక్తి) గుర్తించబడినది. మహావీరుడు 'జినుడు' అని పిలువబడినందున (ప్రపంచమును జయించిన వాడు) ఇతని మతశాఖ జైనమతముగా పిలువబడినది. జైన పురాణముల ప్రకారం జైనమతమును మొట్టమొదట మహావీరుడు స్థాపించలేదు. మహావీరుడు 24 తీర్థంకరులలో చివరివాడు. జైన గ్రంథముల ప్రకారం ఆ మతమును వృషభనాథుడు స్థాపించెను. ఇతను మొదటి తీర్థంకరునిగా పరిగణింపబడెను. యజుర్వేదములో వృషభనాథుడు, అజితనాథుడు మరియు అరిష్టనేమిలను గూర్చి ప్రస్తావించబడినది. మహావీరుడు తన మత సభ్యులను సన్యాసులుగాను, సన్యాసం స్వీకరించక తనను అనుసరించు వారిగాను సమీకరించెను.

మహావీరుని జీవితం (Life of Mahavira)

వర్ధమానుడు దాదాపు సా.శ.పూ. 540లో వైశాలికి సమీపమున గల కుంద గ్రామములో జన్మించెను. ఇతను గణ సంఘమును పరిపాలించు ఒక కుటుంబ సభ్యుడు. ఇతని తల్లియైన త్రిశాల లిచ్ఛావి రాకుమారి. ఈమె లిచ్ఛావి నాయకుడైన చేతవి సహోదరి. మహావీరుడు తన తల్లి మార్గమున మగధ, అంగ మరియు విదేహ దేశముల నాయకులతో సన్నిహితుడు. ఇతను తన చిన్ననాటి నుండే ఆధ్యాత్మిక భావనలకు ఆకర్షితుడయ్యెను. తన తల్లిదండ్రుల



మహావీరుని పుట్టుక సంబంధిత జైన చిత్రలేఖనం

మరణం పిదప తన ముప్పైవ యేట ఇంటి నుండి వెలువడెను. నిజమైన జ్ఞానమును వెతుకుచూ 12 సంవత్సరములు సంచరించెను. తీవ్రమైన తపస్సును ఆచరించుటతోపాటు తన వస్త్రములను విడనాడెను. తన సంచార సమయంలో అతను గోసాలను కలుసుకొని, అతనితో 6 సంవత్సరములు ఉండెను. పిదప అభిప్రాయ విభేదాల కారణముగా విడిపోయెను. తన 13వ సంచార సంవత్సరములో, 42 సంవత్సరాల వయస్సులో వర్ధమానుడు జ్ఞానోదయం పొందెను. తరువాత అతను తీర్థంకరుడు అయ్యెను. ఇతను 'జినుడు' (జయించిన వాడు) మరియు మహావీరుడు అని పిలువబడెను. ఇతను 30 సంవత్సరముల పాటు మత బోధనలు చేసెను. ధనికులు మరియు ఉన్నత వర్గ ప్రజలు ఇతనిని ఆదరించిరి.

వర్ధమానుడు సా.శ.పూ. 468లో తన 72వ యేట రాజగృహకు సమీపమున గల పవపురిలో మరణించెను. జైన నమ్మకముల ప్రకారం, అతను ఉపవాసం ఉండి మరణించినట్లు తెలియుచున్నది. ఇతని మరణం లేదా చివరి విముక్తి జైనులకు ఒక సంతోషకరమైన ఘటనగా ఉన్నది.

మహావీరుడిని చాలా మంది ప్రజలు అనుసరించిరి. ఆరంభకాలంలో పలు సమూహముల నుండి ఇతనికి అనుచరులు వచ్చిరి. కాలక్రమేణా జైన మతం వ్యాపారులకు, వడ్డీ వ్యాపారులకు పరిమితమైనది. జైన మతము అహింసను సూచించినందువలన వ్యవసాయం తదితర ఇతర వృత్తులు చేయుటకు వీలుపడకుండెను. ఎందుకనగా ఈ వృత్తులయందు తెలిసీతెలియక జీవహింస జరగవచ్చు.

11th_History_Telugu_Medium_Unit_3.indd 51 28-02-2023 13:45:58

మహావీరుని మరణానంతరం సుమారు 500 సంవత్సరముల తరువాత సా.శ.పూ. 79 లేదా 82లో జైన మతంలో ఒక విభాగము ఏర్పడెను. మగధ రాజ్యము మిక్కిలి కరువుచే బాధింపబడిఉండినది. భద్రబాహు నాయకత్వమున గల కొంత మంది సన్యాసులు తమ కఠిన తపస్సులను కొనసాగించుటకు దక్షిణ దిక్కుగా పయనించిరి. వీరు వస్త్రహీనులుగా తిరుగులాడిరి. వీరు దిగంబరులుగా (వస్త్రములు ధరించనివారు) పిలువబడిరి. ఇతర జైన అనుచరులు స్థూలభద్రుని నాయకత్వమున మగధ రాజ్యములోనే ఉండిరి. వీరిని శ్వేతంబరులు (తెల్లని వస్త్రములను ధరించినవారు) అని పిలిచెదరు. ఈ చీలిక మగధ రాజ్యంలో జైన మత వ్యాప్తిని బలహీనపరిచినది. అయిననూ గుజరాత్, రాజస్తాన్, మధ్యప్రదేశ్, ఒడిస్సా, కర్ణాటక మొదలగు ప్రదేశములలో జైన మతమునకు తీవ్ర అనుచరులు ఉండిరి.

భద్రబాహు మరణం తరువాత, స్థూలభద్రుడు పాటలీపుత్రంలో ఒక గొప్ప మహాసభను జరిపెను. ఇది జైన నియమావళిని సమీకరించినది. ఈ సమీకరణం 12 అంగములను (భాగములను) కలిగియుండినది. ఇటువంటి మరియొక మహాసభ సా.శ.పూ. 5వ శతాబ్దములో గుజరాత్‌లో గల వల్లభిలో జరిగెను. ఈ మహాసభయందు 12 ఉప అంగములు చేర్చబడినవి. జైన సన్యాసులు మత గ్రంథములతో బాటు ఇతర సాహిత్య గ్రంథములను కూడా రచించిరి. అచ్చరంగ సూత్రం, సూత్రకృతంగ మరియు కల్పసూత్ర గ్రంథములు ప్రారంభకాల జైన గ్రంథముల కోవకు చెందినవి. ఈ కాలపు జైన గ్రంథములు దాదాపు సాధారణ ప్రజల వాడుక భాషయైన అర్ధ–మగధి భాషలో రచించబడినవి.

జైన తత్వములు (Tenets of Jainism)

జైనమతపు ముఖ్య సిద్ధాంతము అహింస. జైనమతము సూచించిన విధముగా అహింసను మరే మతము సూచించలేదు. ఇవి మానవ భావోద్వేగాలను విమర్శించినవి. జైన మతం దైవ ఉనికిని ఒప్పుకొనలేదు. ఈ మతపు ప్రారంభకాల సమయంలో విగ్రహారాధన లేదు. "దేవుని ఆరాధించుట వలననో, బలులను అర్పించుట వలనో మోక్షమును పొందలేము; న్యాయబద్ధమైన మంచి నడవడిక ద్వారా మాత్రమే బాధల నుండి విముక్తి కలుగును" అని జైనమతము తెలియజేసినది.


మహావీరుడు

మహావీరుడు వేదముల అధికారమును నిరాకరించెను. జైనమతము వైదిక మతమును నిరాకరించు మతము. జైనమత సిద్ధాంతం ప్రకారం, ప్రపంచమునకు ఆది మరియు అంతము లేదు. అది ఎన్నటికీ స్థిరముగా ఉండును. అది క్రమమైన అభివృద్ధిని, తగ్గుదలను కలిగియుండును. జైనమతము ద్వంద్వవాదమును సమర్థించెను. ప్రపంచము ఆత్మతోను (జీవం), వస్తువుతోను (అజీవం) ఏర్పడినది. ఈ రెండు శాశ్వతమైనవి. జీవం మరియు ఆత్మ రెండూ కలిసినపుడు కర్మ (చర్య) ఏర్పడును. ఇది జీవనం మరియు మరణం అను అంతులేని చక్రమునకు దారితీయును. ఈ కర్మ నుండి ఒకరు విముక్తి పొందవలెననెచో కఠినమైన తపస్సులను చేయవలెను. కాబట్టి జైన మతమునకు సంబంధించినంత వరకు సన్యాసులు మాత్రమే జననం, మరణం అను చక్రము నుండి విడుదల పొందవచ్చు.

త్రిరత్నములు (Triratnas)

జైనమత అనుచరులు కొన్ని కఠిన నియమములను పాటించవలెను. జైనులు త్రిరత్నములుగా పిలువబడే మూడు సిద్ధాంతములను పాటించవలెను. అవి:

(1) సరియైన నమ్మకము (సంయాగ్ – దర్సన)
(2) సరియైన జ్ఞానము (సంయాగ్ – జ్ఞాన)
(3) సరియైన నడవడిక (సంయాగ్ – మహావ్రత)

ఐదు గొప్ప ప్రమాణాలు (Five Great Vows)

సన్యాసులు ఐదు గొప్ప ప్రమాణాలను (పంచ మహావ్రత) అనుసరించవలెను.

11th_History_Telugu_Medium_Unit_3.indd 52 28-02-2023 13:45:58

(1) జీవహింస చేయకుండుట (అహింస)
(2) దొంగలింపకుండుట (ఆస్తేయ)
(3) అసత్యము పలుకకుండుట (సత్య)
(4) బ్రహ్మచర్యము (బ్రహ్మచర్య)
(5) ఆస్తిని కలిగియుండకుండుట (అపరిగ్రహ)

అహింస (Non-Violence)

ఐదు గొప్ప ప్రమాణాలను సన్యాసులు మరియు అనుచరులు పాటించవలెను. వీటిని అనుచరుల కంటే సన్యాసులు నిష్టగా పాటింపవలెను. జైన మతం అహింసకు అధిక ప్రాముఖ్యతను ఇచ్చుట వలన గాలిలో గల జీవరాశులను పొరపాటున కూడా శ్వాసించకుండుటకు ఈ మతపు తీవ్ర అనుచరులు తమ నోరు మరియు ముక్కును మస్లిన్ బట్టతో కప్పియుంచుదురు. చీమలు వంటి జీవులను పొరపాటున త్రొక్కకుండుటకు జైన సన్యాసులు తాము నడిచే బాటను ఈకలతో ఊడ్చుకొంటూ వెళ్ళెదరు. వ్యవసాయం వంటి వృత్తులలో జీవరాశులను చంపుటకుగాని, గాయపరచుటకుగాని అవకాశమున్నందువలన జైనులు ఈ వృత్తులను చేయకుండిరి. అందువలన వారు వ్యాపారము మరియు వడ్డీ వ్యాపారములలో ప్రఖ్యాతిగాంచిరి. నగరీకరణలో వారికి దగ్గరి సంబంధం ఉండినది.

జైనమతం ఒక సమతావాద మతం. ఇది పుట్టుక ద్వారా కలిగెడి ఎటువంటి హెచ్చుతగ్గులను అనుమతించదు. "సమాజంలో ఒకరి స్థానమును నిర్ణయించునవి వారి చర్యలే గాని పుట్టుక కాదు" అని తెలిపినది. "ఒకడు తన చర్యల మూలముగా బ్రాహ్మణునిగా, క్షత్రియునిగా, వైశ్యునిగా, శూద్రునిగా మారుచున్నాడు" అని జైనమతం భావించుచున్నది. పుట్టుక ద్వారా కలుగు ఉన్నతిని జైనమతము పాపముగా అభిప్రాయపడుచున్నది. స్త్రీలు కూడా సన్యాసత్వం పొందుటకు అనుమతించబడిరి. కానీ, స్త్రీలు ముక్తిని పొందలేరు. మంచి కార్యములు చేసి పుణ్యమును చేకూర్చుకొనడం ద్వారా ఒక స్త్రీ, పురుషునిగా మరుజన్మ ఎత్తి, తదుపరి ప్రయత్నించి ముక్తిని పొందవచ్చు.

తమిళనాడుయందు జైనమతము (Jainism in Tamilnadu)

సా.శ. 3వ శతాబ్దములో జైనమతం తమిళనాడులో వ్యాపించినది. మధురై మరియు చుట్టు ప్రదేశాలలో పెద్ద మొత్తములో జైన పడకలు గల గుహాలు కనుగొనబడినవి. కోప్పెరుంచోళుడు ఉపవాసం ఉండి మరణించెనని పురనానూరు గ్రంథములో ప్రస్తావించబడిన విషయము 'సల్లేఖన' అను జైనమత ఆచారమునకు నిదర్శనముగా ఉన్నది. ప్రారంభకాల తమిళ సాహిత్యములో జైనమతపు తీవ్ర ప్రభావమును గ్రహించవచ్చును. నాలడియార్, పయమొయి, జీవకచింతామణి, యాప్పెరుం కలకారిగై, నీలకేశి మొదలగునవి తమిళములో గల ముఖ్య జైన గ్రంథములు. సా.శ.470లో మధురైలో వజ్రనంది అనునతనిచే ఒక ద్రావిడ జైన సంఘము స్థాపించబడినది. ఇతను పూజ్యపదుని శిష్యుడు. తమిళనాడులో జైనమతం వ్యాప్తి చెందినందువలన పలు జైన ఆలయములు కూడా నిర్మించబడినవి. కాంచీపురమునకు సమీపమున రమ్యమైన పైకప్పు చిత్రలేఖనములను కలిగియున్న తిరుప్పరుత్తికుంట్రం ఆలయము ఇందులకు చక్కటి నిదర్శనం. కాంచీపురంనందలి ఈ ప్రాంతము 'జైన కాంచి'గా పిలువబడుచున్నది.





జైన కాంచి, తిరుప్పరుత్తికుంట్రం

11th_History_Telugu_Medium_Unit_3.indd 53 28-02-2023 13:46:00

భారతదేశంలో జైనమత పతనం
(Decline of Jainism in India)

1. రాజుల ఆదరణను కోల్పోవుట
2. జైనులు దిగంబరులుగా మరియు శ్వేతంబరులుగా చీలిపోవడం
3. ఒక మత ఉద్యమముగా పనిచేయు స్ఫూర్తిని కాలక్రమేణా జైనమతం కోల్పోయినది.
4. వర్గ మనోభావం
5. కఠిన నియమములు
6. బౌద్ధమతం ప్రత్యర్థిగా వ్యాప్తి చెందడం వలన జైనమతం తన ప్రాబల్యమును కోల్పోయినది.

3.6 బౌద్ధమతం (Buddhism)

బౌద్ధమతం అవైదిక మతములలో మిక్కిలి ప్రబలమైనది. ఇది పలు రాజులచే అంగీకరించబడి అత్యంత పలుకుబడిని పొందినది. ఈ మత సిద్ధాంతములు అత్యంత ప్రభావం చూపినందువలన ఆశోకుడు ఈ మత సిద్ధాంతములను ప్రభుత్వ సిద్ధాంతములుగా అంగీకరించెను. గత వెయ్యి సంవత్సరములలో బౌద్ధమతం భారతదేశంలో కనుమరుగైనప్పటికీ భారతదేశమును దాటి ఇతర దేశములకు వ్యాపించినది. నేటికీ ఆగ్నేయ మరియు తూర్పు ఆసియా దేశాలలో బౌద్ధమతం విస్తృతంగా అనుసరించబడుచున్నది. 20వ శతాబ్దము మధ్యలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌చే బౌద్ధమతం భారతదేశంలో మరలా పునరుద్ధరించబడినది.

బుద్ధుని జీవితం
(Life of Buddha)



గౌతమ బుద్ధుడు

గౌతమ బుద్ధుడు శాక్య తెగ యొక్క రాజైన శుద్ధోదనుడు మరియు అతని రాణియైన మాయాదేవి (మహామాయ)ల కుమారుడు. ఇతని వాస్తవ నామము సిద్ధార్థుడు. అతని తల్లియైన మాయాదేవి ఇతనిని గర్భము దాల్చిన సమయములో, ఆరు దంతములు కలిగిన ఒక తెల్ల ఏనుగు తన గర్భములోనికి ప్రవేశించినచట్లు కల కనెను. "పుట్టబోవు శిశువు ప్రపంచమంతటికీ గొప్ప చక్రవర్తిగా లేదా ప్రపంచమంతటికీ గొప్ప ఆచార్యునిగా ఉండును" అని మేథావులు గణించి చెప్పిరి. మహామాయ తన పుట్టింటికి వెళ్ళు దారిలో కపిలవస్తుకు సమీపమున గల లుంబినీలో గల ఒక ఉద్యానవనమునందు సిద్ధార్థుడు జన్మించెను. సిద్ధార్థుడు రాకుమారుడిగా విలాసవంతమైన జీవితమును గడిపెను. అతను యశోదరను వివాహమాడెను. వారికి రాహులుడు అను కుమారుడు కలిగెను. ఒక రోజు బుద్ధుడు తన రథసారధి చన్నాతో రథములో రాజభవనమును వదలి వచ్చిన సమయములో, ఒక వృద్ధుడిని, ఒక రోగిని, భిక్షాటన చేయు సన్యాసిని చూసెను. ప్రజల బాధలను చూసి కలత చెంది ఒక శాశ్వత సత్యాన్వేషణలో అర్ధరాత్రి సమయములో అంతఃపురమును విడిచివెళ్ళెను. బుద్ధునికి ప్రియమైన గుర్రమైన కాంతకతో ఇతని రథసారధియైన చన్నా అతనిని నగరమునకు దూరముగా వదలివెళ్ళెను. సిద్ధార్థుడు తన వెంట్రుకలను కత్తిరించి, వాటిని తన దుస్తులు మరియు ఆభరణములతోపాటు తన తండ్రికి పంపించెను. ఈ సంఘటన 'మహాభిరష్క్రమణ'గా పిలువబడుచున్నది.

జ్ఞానమును వెదుకుచూ సంచరించుచుండిన సిద్ధార్థుడు కొంతకాలమునకు 'అలర కలమా' అనునతని వద్ద శిష్యునిగా ఉండెను. ఉద్దకరామపట్టు అను సన్యాసి వద్ద సలహాలను పొందెను. ఇతని మార్గము సిద్ధార్థునికి తృప్తిని కలిగించలేదు. కావున, కఠిన తపస్సును చేసి మరణపు అంచుల వరకు వెళ్ళెను. ఒక రోజు సిద్ధార్థుడు పాలు అమ్ము సుజాత అను స్త్రీ ఇచ్చిన పాలచే వండిన అన్నమును భుజించి, బుద్ధగయలో ఒక మర్రిచెట్టు క్రింద ధ్యానము



మహాబోధి ఆలయం, గయ

11th_History_Telugu_Medium_Unit_3.indd 54 28-02-2023 13:46:01

చేయసాగెను. 49 రోజుల ధ్యానానికి పిదప బుద్ధుడు తన 35వ యేట జ్ఞానమను పొందెను. అది మొదలుకొని అతను బుద్ధుడు, అనగా జ్ఞానమును పొందినవాడుగా పిలువబడెను. వారణాసికి సమీపమున గల జింకల వనములో అతను తన మొదటి ఉపదేశమును ఇచ్చెను. ఈ ఘటన 'ధర్మచక్ర పరివర్తన' అని పిలువబడినది. అతను నాలుగు ఉత్తమ సత్యములను మధ్యస్త మార్గమును గురించి ప్రస్తావించెను. అతను ఒక సంఘమును స్థాపించి, తన బోధనలను సుదూర ప్రాంతములకు వ్యాప్తి చేసెను. బుద్ధుడు మరియు అతని శిష్యులు ఒక సంవత్సరమునకు 8 మాసములు ప్రయాణమును కొనసాగిస్తూ, వర్షాకాలమైన నాలుగు మాసములు మాత్రము ఒకేచోట బస చేసిరి. బుద్ధుడు తన 80వ యేట కుషినగరములో మరణించెను. ఈ ఘటన 'పరినిర్యాణం'గా సూచించబడినది. సరిపుట్ట, మహామొగ్గల్లన్న, మహాకాత్యాయన మరియు ఆనంద అనువారు బుద్ధుని ప్రధాన శిష్యులు. బుద్ధుడిని రాజులు మొదలుకొని సాధారణ ప్రజలు వరకు పెక్కువారు అనుసరించిరి.

బౌద్ధ సమాఖ్యలు (Buddhist Councils)

బుద్ధుని మరణానంతరం, బౌద్ధమత నియమాలు మరియు ఇతర విషయములు బౌద్ధ సంఘములలోని గురువులచే తీర్మానించబడినవి. ఈ కాలములో 4 బౌద్ధ సమాఖ్యలు జరుపబడినవి. మొదటి బౌద్ధ సమాఖ్య అజాతశత్రు కాలంలో రాజగృహాలో జరిగెను. ఈ సమాఖ్యకు ఉపాళి అధ్యక్షత వహించెను. ఇతను ఈ సమాఖ్యలో వినయ పీఠకమును చదివెను. రెండవ బౌద్ధ సమాఖ్య బుద్ధుని మరణానికి వంద సంవత్సరముల తరువాత వైశాలిలో జరిగెను. బౌద్ధమతము స్థవిరవదిన్‌లు లేదా పెద్దల ఉపదేశమును నమ్మువారు అని, మహాసంగిక లేదా గొప్ప సమాఖ్య యొక్క సభ్యులు అను రెండు విభాగాలుగా విడిపోయినది. మూడవ సమాఖ్య పాటలీపుత్రంలో జరిగనది. ఈ సమాఖ్యను అశోకుడు సమావేశపరచెను. ఇంతలో స్థవిరవదిన్‌లు తమను స్థిరంగా మార్చుకొనిరి. తమకు వ్యతిరేకంగా ఉండిన వారిని మతమునుండి తొలగించిరి. అభిదమ్మ పీఠకంలో 'కథావత్తు' అను చివరి భాగము చేర్చబడినది. నాల్గవ బౌద్ధసమాఖ్య కనిష్కుని కాలములో కాశ్మీరునందు జరిగినది. సర్వాస్తివాదులు అనబడువారు బౌద్ధమతపు ముఖ్య విభాగపువారు. ఈ విభాగపు ఉద్దేశ్యములు 'మహావిభాష'లో సమీకరించబడినవి.



బౌద్ధ సంఘము

బౌద్ధమత శాఖలు

మహాసంగికులు, స్థవిరవదిన్‌లు, సర్వాస్థివదిన్‌లు అనునవి బౌద్ధమత ముఖ్య శాఖలుగా ఉండినవి. మహాసంగికులు, సర్వాస్థివాదులు మధ్య నూతన అభిప్రాయములు ఏర్పడినవి. ఇవి బౌద్ధమతములో మహాయానం, హీనయానం అను శాఖల స్థాపనకు కారణమైనవి. భారతదేశములో మహాయానము ప్రజాదారణను పొందినది. బౌద్ధమత ముఖ్య విద్యాకేంద్రముగా నలందా విశ్వవిద్యాలయము వెలసిల్లినది. ఈ విశ్వవిద్యాలయమును బెంగాలుకు చెందిన 'పాల' వంశ రాజులు ఆదరించిరి. చైనా మరియు జపాన్‌కు కూడా మహాయానం వ్యాపించినది. హీనయానం శ్రీలంక, బర్మా, థాయ్‌లాండ్ మొదలైన ఆగ్నేయ దేశాలకు వ్యాపించినది. గుప్తుల పాలన యొక్క చివరి కాలంలో 'వజ్రాయానం' అను ఉరుము మెరుపుల మార్గము ఆవిర్భవించినది. ఇది బెంగాలు మరియు బీహార్ ప్రాంతములలో ప్రసిద్ధిగాంచినది. ఈ మత శాఖ స్థానిక పురాతన భావములచే ప్రభావితమైనది. విక్రమశిలా విశ్వవిద్యాలయము వజ్రాయాన బౌద్ధమతశాఖకు ముఖ్యమైన విద్యానిలయంగా ప్రసిద్ధి చెందినది. భారతదేశములో భక్తి ఉద్యమము యొక్క అభివృద్ధి కారణముగా బౌద్ధమతము క్షీణతకు గురి అయినది. ఒకానొక సమయములో బౌద్ధమతము హిందూ మతములో కలిసిపోవుటకుండెను. కొన్ని పారంపర్యంలలో బుద్ధుడు విష్ణువు అవతారంగా పరిగణించబడెను.

11th_History_Telugu_Medium_Unit_3.indd 55 28-02-2023 13:46:01

ఆకలిగొనిన ఆడ పులి: ఒక జాతక కథ

మంచి నడవడికకు, ఆధ్యాత్మిక జీవితమునకు పేరుగాంచిన ఒక కుటుంబములో జన్మించిన బోధిసత్వుడు గొప్ప మేధావిగా, ఆచార్యునిగా ఎదిగెను. ధనాపేక్ష ఏమాత్రంలేకుండా, అరణ్యంలో సన్యాస జీవితమును గడిపెను. అరణ్యమునందు అతను అప్పుడే ప్రసవించి, ఆకలితో ఉన్న ఆడ పులిని చూచెను. ఆ పులి ఆకలి వలన తను ప్రసవించిన బిడ్డను తినుటకు సన్నద్ధమయ్యెను. తనకు సమీపమున ఏ ఆహారము కనుగొననందున బోధిసత్వుడు తన శరీరమునే ఆ పులికి ఆహారముగా అందించెను.

బౌద్ధ సాహిత్యము (Buddhist Literature)

బౌద్ధ గ్రంథములు పాళి భాషలో సమీకరించబడినవి. పాళి బౌద్ధ చట్టములు 'త్రిపీఠకములు' (మూడు బుట్టలు) అని పిలువబడినవి. అవి: వినయ పీఠకం, సుత్త పీఠకం మరియు అబిదమ్మ పీఠకం. వినయ పీఠకము సన్యాసమును గురించిన నియమాలను, విధులను గూర్చి తెలియజేయును. సుత్త పీఠకము బుద్ధుని బోధనలను తెలియజేయును. అబిదమ్మ పీఠకం బౌద్ధమత తత్వములను గూర్చి ప్రస్తావించెను. బుద్ధుని బోధనలను తెలియజేయు సుత్త పీఠకం, ఐదు భాగములుగా అనగా నికాయములుగా వర్గీకరించబడినది. ఇందులో తేరాగత మరియు తేరిగత (పెద్ద మత గురువులు మరియు సన్యాసినుల శ్లోకములు) జాతక కథలు (బోధిసత్వునిగా పూర్వ జన్మలలో బుద్ధుని చర్యలను గురించిన కథలు) కలవు.

గ్రీకు–బాక్ట్రియా రాజైన మినాండర్‌కు బౌద్ధ సన్యాసియైన నాగసేనునికి మధ్య జరిగిన వివాదమును తెలియజేయు మిలింద పన్హ, శ్రీలంక చారిత్రక వృత్తాంతములైన దీపవంశం (దీవి వృత్తాంతములు) మహావంశ (గొప్ప వృత్తాంతములు) మొదలగునవి ఇతర బౌద్ధ సాహిత్య గ్రంథములు.

బుద్ధుని నాలుగు గొప్ప సత్యములు (Four Noble Truths of Buddha)

1) బాధను గురించిన గొప్ప సత్యము : జననం, వయస్సు, మరణం, అసహ్యకరమైనవి, వేరుపరచడం, నెరవేరని ఆశను గూర్చినది.
2) దుఃఖము యొక్క కారణమును గురించిన గొప్ప సత్యము: సంతోషం, అధికారం, మరియు దీర్ఘ ఆయువుకైన ఆశయే దుఃఖమునకైన కారణము.
3) దుఃఖము యొక్క ముగింపును గూర్చిన గొప్ప సత్యము: (నిర్వాణ) దుఃఖము నుండి సంపూర్ణమైన విడుదల.
4) కర్మ లేదా జనన చక్రము నుండి వెలువడుటకు నిర్వాణ స్థాయిని చేరవలెను. ఈ స్థాయిని చేరుటకు అష్టాంగ మార్గమును లేదా మధ్యస్థ మార్గమును అనుసరించవలెను.

బుద్ధుని మధ్యస్థ మార్గము లేదా అష్టాంగ మార్గము (Buddha's Middle or Eightfold Path (Astangika Marga))

1) సరియైన దృక్పథాలు; 2) సరియైన సంకల్పాలు; 3) సరియైన వాక్కు; 4) సరియైన నడవడిక; 5) సరియైన జీవనశైలి; 6) సరియైన ప్రయత్నం; 7) సరియైన ఆలోచన; 8) సరియైన ధ్యానం.

బుద్ధుడు దైవం గూర్చి సూచించలేదు మరియు ఉపదేశించలేదు. అతను దైవ ఉనికిని అంగీకరించలేదు మరియు తిరస్కరించలేదు. బౌద్ధమతం సమతావాదమును సూచించినది. అందరి వద్ద అహింసను, సమతావాదమును బోధించినది. అయినప్పటికీ, అహింస విషయానికి వస్తే జైనమతమంత తీవ్రతను బౌద్ధమతం చూపలేదు. బౌద్ధమతం వృధా చేయుటకు వ్యతిరేఖమైనది. అది వ్యాపారమును, పొదుపును ఆదరించినది. ఆయుధములు, జీవులు, మాంసము మొదలగువాటి అమ్మకమును బౌద్ధమతము అనుమతించలేదు.

తమిళనాడులో బౌద్ధమతము (Buddhism in Tamilnadu)

బౌద్ధమతము తమిళనాడులో సుమారు సా.శ.పూ 3వ శతాబ్దము నుండి వ్యాపించినది. దక్కను ప్రాంతములో కనిపించు అశోకుని శిలాశాసనములు భారతదేశపు దక్షిణ ప్రాంతములో బౌద్ధమతం ప్రబలినదని తెలియజేయుచున్నవి. కావేరిపూంపట్టినములో సా.శ.4వ శతాబ్దములో ఒక బౌద్ధ భవనం ఉండినట్లు పురావస్తు ఆధారములు తెలియజేయుచున్నవి. చరిత్ర మేధావియైన నోబొరు కరషిమ, పట్టినపాలై గ్రంథములో,

11th_History_Telugu_Medium_Unit_3.indd 56 28-02-2023 13:46:01

ఆ కాలంలో కావేరిపూంపట్టినంలో మాంసాహారమును త్యజించి, జంతు బలిని వ్యతిరేఖించిన వ్యాపారులు ఉండినట్లు సూచించెను. తద్వారా తమిళనాడునందు బౌద్ధమత ప్రభావమును తెలుసుకొనవచ్చును. సంగం కాలమునకు తదుపరి రచించబడిన, జంట ఇతిహాసములలో ఒకటైన సిత్తలైసాత్తనార్‌చే రచించబడిన మణిమేఘులై ఒక బౌద్ధ సాహిత్య గ్రంథము. అదేవిధముగా కుండలకేశి కూడా ఒక బౌద్ధ సాహిత్య గ్రంథము. సా.శ. ప్రారంభములో కాంచీపురం బౌద్ధమతం ప్రసిద్ధిగాంచిన కేంద్రముగా ఉండినది. నలందా విశ్వవిద్యాలయమునకు అధ్యక్షత వహించిన దిన్నగ మరియు ధర్మపాలుడు కాంచీపురమునకు చెందిన ప్రసిద్ధికెక్కిన బౌద్ధ పండితులు. తమిళనాడును సందర్శించినట్లుగా నమ్మబడుచున్న హుయాన్‌త్సాంగ్ తన ప్రయాణ సూచికలలో (గ్రంథములో) అశోకునిచే కాంచీపురంలో కట్టబడిన పలు స్థూపములను గూర్చి ప్రస్తావించెను.

పల్లవ రాజైన రెండవ నరసింహావర్మ కాలంలో (సా.శ. 695–722) ఒక చైనీయుల రాజు కోరిక మేరకు, నాగపట్నంలో ఒక బౌద్ధ ఆలయం నిర్మించబడినది. చైనా సన్యాసియైన వు-హింగ్ ఈ మఠమును సందర్శించెను. సా.శ. 1006లో, మొదటి రాజరాజుని పరిపాలనా కాలంలో శ్రీవిజయ రాజైన మార-విజయోత్తుంగ, నాగపట్నంలో ఒక బౌద్ధ ఆలయమును నిర్మించెను. ఇది 'సూలామణి-వర్మ-విహార' అని పిలువబడినది.

భారతదేశంలో బౌద్ధమత పతనం (Decline of Buddhism in India)

బౌద్ధమతంలో సమయానికిసమయం అనేక శాఖలు ఏర్పడినవి. అందులో ఏర్పడిన శాఖలైన హీనయాన, మహాయాన, వజ్రాయన, తంత్రాయాన మరియు సహజయాన బౌద్ధమతపు వాస్తవత్వమును కోల్పోవజేసినవి. ప్రారంభములో ఉత్తర భారతదేశంలో వాడుక భాషలుగా ఉండిన పాళి, ప్రాకృతముల ద్వారా బౌద్ధమత సందేశములు వ్యాప్తి చేయబడినవి. కనిష్కుని పరిపాలనాకాలంలో నాల్గవ బౌద్ధ సమాఖ్య జరుపబడిన నాటినుండి అవి సంస్కృత భాషలో వ్యాప్తిచేయబడినవి. కావున పామర ప్రజలకు బౌద్ధమతమునకు మధ్య అంతరం ఏర్పడెను.

హర్షవర్ధుని కాలం పిదప బౌద్ధమతం రాజుల ఆదరణను కోల్పోయినది. దీనికి ప్రత్యామ్నాయంగా, వేదమతం మొట్టమొదటగా పుష్యమిత్రసుంగుని వద్ద నుండి రాజ ఆదరణను పొందినది. భక్తి ఉద్యమమునకు చెందిన రామానుజుడు, రామానందుడు మొదలగువారు వేదమత ఖ్యాతిని చాటి చెప్పిరి.



తోరమాణుడి నాణెములు

హూనుల దండయాత్రలు బౌద్ధమతమునకు గొప్ప నష్టమును కలుగజేసినవి. హోన్ పరిపాలకులైన తోరమాణుడు, మిహిరకులుడు మొదలగువారు బౌద్ధులపై తీవ్రమైన ద్వేషమును కలిగియుండిరి. వారు వాయువ్య భారతదేశంలో నివసించిన బౌద్ధ మతస్థులను దాదాపుగా నశింపజేసిరి. దీనికి రాజపుత్ర రాజులు సహకరించిరి. వీరు బౌద్ధ సిద్ధాంతాలైన అహింసను స్వీకరించలేకపోయిరి. రాజపుత్రులు బౌద్ధ మతస్థులను హింసించి చంపిరి. చివరిగా అరేబియులు మరియు తురుష్కుల దండయాత్రలు బౌద్ధ సన్యాసులను భారతదేశమునుండి వెలువడింపజేసి నేపాల్, టిబెట్, శ్రీలంక మొదలగు దేశములలో ఆశ్రయం కోరజేసినవి. తత్ఫలితంగా బౌద్ధమతం భారతదేశం నుండి మెల్లగా కనుమరుగయినది.

సారాంశము

- సా.శ.పూ. 1000–700 కు మధ్యకాలంలో వ్యవసాయ భూముల విస్తరణలో ఇనుము గుర్తించదగిన పాత్రను పోషించినది.
- వ్యవసాయ మిగులు, హస్తకళావృత్తుల అభివృద్ధి వాణిజ్య విస్తరణ, జనాభా పెరుగుదల మొదలగునవి గంగా మైదానములో, నగరములు మరియు మార్పిడి కేంద్రములు ఏర్పడుటకు దారితీసినవి.
- మహాజనపదములు, వాటి రాజకీయ భావనల ఆధారంగా గణసంఘములుగాను, ముఖ్యరాజ్యములుగాను వర్గీకరించబడినవి.

11th_History_Telugu_Medium_Unit_3.indd 57 28-02-2023 13:46:01

- అజీవకుల సిద్ధాంతం ప్రకారం, లాభము, నష్టం, సుఖం, దుఃఖం, జీవనం, మరణం అనునవి మానవ జీవితం యొక్క 6 అనివార్యమైన కారకాలు.
- మహావీరుని త్రిరత్నములు, మరియు బుద్ధుని అష్టాంగ మార్గము సా.శ.పూ ఆరవ శతాబ్దములో భారతదేశమునందు నూతన మేధోమేల్కొలుపును ఏర్పరచినవి.
- సా.శ.పూ మూడవ శతాబ్దము నుండి జైన, బౌద్ధ మతముల ప్రభావం తమిళనాడులో వ్యాప్తి చెందినది.

మూల్యాంకనము

6QE4C

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. బుద్ధుడు తన మొదటి ఉపదేశమును _____లో చేసెను.
   అ) సాంచి ఆ) వారణాసి
   ఇ) సారనాథ్ ఈ) లుంబిని
2. అజాతశత్రువుకు బుద్ధునికి మధ్య జరిగిన సమావేశాన్ని ప్రస్తావించిన బౌద్ధ గ్రంథము _____
   అ) జీవకచింతామణి ఆ) అచ్చరంగ సూత్రము
   ఇ) కల్పసూత్రం ఈ) సమనబాలసుత్త
3. భగవతి సూత్రము ఒక _____ గ్రంథము.
   అ) బౌద్ధ ఆ) జైన ఇ) అజీవక ఈ) వేద
4. వ్యవసాయమును అభివృద్ధి చేయుటలో _____ ముఖ్యపాత్ర వహించినది.
   అ) ఇనుము ఆ) కంచు ఇ) రాగి ఈ) ఇత్తడి
5. ఉత్తర భారతదేశంలో 16 మహాజనపదములలో _____ శక్తివంతమైన రాజ్యముగా ఉండినది.
   అ) కోశల ఆ) అవంతి ఇ) మగధ ఈ) కురు

II. లఘు సమాధాన ప్రశ్నలు

1. మన అధ్యయమునకు మూలముగా గల త్రిపీఠకములను గార్చి వ్రాయుము.
2. సర్వాగ సిద్ధాంతము గూర్చి నీకేమి తెలియును?
3. మహావీరుని బోధనల యొక్క ముఖ్య సిద్ధాంతమేమి?
4. జనపదములకు మహాజనపదములకు మధ్య గల భేదములను తెలుపుము.
5. తమిళనాడు యొక్క బౌద్ధ చరిత్రలో నాగపట్నం యొక్క ప్రాముఖ్యత ఏమి?

III. క్లుప్తముగా సమాధానములిమ్ము.

1. అడవులను చదునుచేయడంలో ఇనుము యొక్క భాగస్వామ్యమును మదింపు చేయుము.
2. గంగా మైదానములలో ఏర్పడిన నగరముల ఆవిర్భావమునకు కారణములిమ్ము.
3. రెండవ నగరీకరణ పిదప, అభివృద్ధి చెందిన నగరములను గూర్చి వ్రాయుము.
4. సా.శ.పూ. ఐదవ, ఆరవ శతాబ్దమునకు చెందిన అవైదిక మేధావులను గుర్తించుము.
5. తమిళనాడులో జైనమత ప్రభావమును తెలియజేయుము.

IV. విపులముగా సమాధానములిమ్ము.

1. సా.శ.పూ 6వ శతాబ్దములో ఏర్పడిన మేధోమేల్కొలుపుకైన కారణములేవి?
2. అజీవక మతమును గూర్చి ఒక జ్ఞాపికను వ్రాయుము. మరియు భారతదేశములో ఈ మత వ్యాప్తిని తెలియజేయుము.
3. జైనమతములో ఏర్పడిన శాఖలను వివరించుము.
4. బుద్ధుని అష్టాంగ మార్గమును వివరించుము.
5. భారతదేశములో బౌద్ధమత క్షీణతకు గల కారణములేవి?

కృత్యము

1. భారతదేశ పటములో 16 మహాజనపదముల స్థానమును గుర్తించుము.
2. భారతదేశములో గల బౌద్ధమత చిహ్నములను గూర్చిన వార్తలతో కూడిన ఒక ఆల్బమ్‌ను తయారుచేయుము.

11th_History_Telugu_Medium_Unit_3.indd 58 28-02-2023 13:46:01

పరిశీలనా గ్రంథాలు

1. A.L. Basham, *The Wonder That Was India*, 3rd edition, Sidgwick & Jackson, 1977.
2. Abraham Eraly, *Gem in the Lotus: The Seeding of Indian Civilization*, Penguin, 2000.
3. B.M. Barua, *The Ajiviakas* , University of Calcutta, 1920.
4. Hajime Nakamura, *Indian Buddhism*.
5. S. Radhakrishnan, *Indian Philosophy*, vol. 1, George, Allen & Unwin, 1973.
6. Upinder Singh, *A History of Ancient and Early Medieval South India*, Pearson Longman, 2009.
7. Noboru Karashima, *A Concise History of South India*, OUP, 2014.
8. J.M. Somasundaram Pilllai, *A History of Tamil Literature*, Annamalainagar, 1968.
9. Himanshu Prabha Ray, "Writings on the Maritime History of Ancient India" in Sabyasachi Bhattacharya, ed., *Approaches to History: Essays in Indian Historiography*, ICHR in association with Primus Books, 2011.

అంతర్జాల వనరులు

1. http://www.philtar.ac.uk
2. http://www.columbia.edu
3. http://www.himalayanart.org

A-Z పదకోశము

scepticism	doubt	అపనమ్మకం
pervade	spread	వ్యాప్తి
moat	a deep wide trench filled with water	కందకము
lineage	ancestry	వంశము
primogeniture	An exclusive right of inheritance by the first son	పెద్ద కుమారునికే వారసత్వం అను సిద్ధాంతం
coercion	compulsion	బలవంతపరచడం
preeminent	famous	ప్రసిద్ధి చెందిన
stratified	having a class structure	వర్గ ఆధారంగా ఏర్పరచబడిన
contemplating	meditating/pondering	ఆలోచించడం
espousing	supporting	ఆదరించుట
belittle	degrade	చిన్నచూపు చూడటం
contemptible	hated	ద్వేషించదగిన
heretics	a person who differs in opinion from established religion/dogma	వైదిక మతమునకు ఎదురైన
refrain	avoid	నివారించడం
schism	division	విభాగం (చీలిక)
frugality	economical	పొదుపైన
vouch	confirm	నిర్ధారించు
smother	suppress	అణచివేయు

అంతర్జాల కృత్యము

ప్రాదేశిక రాజ్యములు మరియు నూతన మతముల ఆవిర్భావం

అనుసంధానమును బ్రౌజ్ చేసి చూడుము.

ఫినిష్: http://geacron.com/home-en/

11th_History_Telugu_Medium_Unit_3.indd 59 28-02-2023 13:46:02

అధ్యాయము

4

రాజ్యములు మరియు సామ్రాజ్యముల ఆవిర్భావం

అభ్యసన లక్ష్యాలు

ఈ పాఠ్యాంశము ద్వారా క్రింద ఇవ్వబడిన అంశాలను గురించి తెలుసుకొనుట

- భారతదేశంలో మొదట ముఖ్యమైన రెండు సామ్రాజ్యముల ఆవిర్భావము.
- పర్షియన్ మరియు గ్రీకు దండయాత్రల ప్రాముఖ్యత.
- సా.శ.పూ. 6 నుండి 3వ శతాబ్దాల మధ్య కాలంలో సామాజిక, రాజకీయ మార్పులు.
- మౌర్యులకు పూర్వం పరిపాలన మరియు సామాజిక, ఆర్థిక పరిస్థితులు.
- అశోకుని ధర్మ పరిపాలన గురించి అతని శాసనాల ద్వారా తెలుసుకొనుట.

పరిచయం

సా.శ.పూ. 6వ శతాబ్దము నుండి 3వ శతాబ్దము వరకు ఉత్తర భారతదేశములో పలు ముఖ్యమైన రాజకీయ, సామాజిక మార్పులు రూపొందినవి. భారతదేశములో జైనమతము మరియు బౌద్ధమతము అను రెండు నూతన మతములు ఆవిర్భవించినవి. అనేకమంది ప్రజలు వీటిని అనుసరించారు. ఈ రెండు మతములు వైదిక మతమునకు విరుద్ధము. క్రొత్తగా ఏర్పడిన జైన, బౌద్ధ మతాలు బోధించిన క్రొత్త నమ్మకాలు అప్పటివరకు కేవలం వైదిక ఆచారములపైనే కేంద్రీకృతమైనున్న విభిన్న విశ్వాసాలను కలిగిన విభిన్న ప్రజా సమూహాల ఆలోచనలు గణనీయమైన మార్పులకు గురియైనవి. రాజరికం ఏర్పడిన ఈ కాలంలో చిన్న రాజ్యములు మరియు జాతుల సముదాయములు యుద్ధములను జయించి, ఒక సామ్రాజ్యమును రూపొందించాయి. వీటిని చక్రవర్తి మరియు ఏక్‌రాట్ అను ఉన్నత పేర్లతో పరిపాలించిరి. ఆ విధముగా నేటి బీహారు, తూర్పు ఉత్తరప్రదేశ్‌లతో కూడిన గంగా మైదానంపై కేంద్రీకృతమై, ఒక పెద్ద సామ్రాజ్యము ఏర్పడినది. ఇది ఈ ప్రాంతము యొక్క సామాజిక, ఆర్థిక మరియు పరిపాలనా నిర్మాణాన్ని మార్చివేసింది.

జీవనదులైన గంగ మరియు దాని ఉపనదులు, సమతల మైదానములు, నీటివనరుల ఆధారము వలన ఆ ప్రాంతము ఒక రాజ్యముగా ఏర్పడుటకు అనుకూల పరిస్థితులను ఏర్పరచినది. ఈ నదులు వ్యాపార, వాణిజ్యములకు మరియు రాకపోకలకు ప్రయాణ మార్గములుగా ఉపయోగపడినవి. బుద్ధునికి సమకాలీనుడైన బింబిసారుడు మగధను ఒక సామ్రాజ్యముగా రూపొందించుటకు ప్రారంభించెను. తర్వాత దీనిని బింబిసారుని కుమారుడు అజాతశత్రువు మరియు నందులు ఒక పటిష్ట సామ్రాజ్యముగా ఏర్పరచిరి. చంద్రగుప్త మౌర్యుడు స్థాపించిన మౌర్య వంశంతో ఈ సామ్రాజ్య కీర్తిప్రతిష్టలు ఉన్నత స్థాయికి చేరినవి. చంద్రగుప్త మౌర్యుడు, బిందుసారుడు మరియు అశోకుడు అను మొదటి ముగ్గురు గుర్తించబడ్డ చక్రవర్తులుగా ఉండిరి. అశోకుని తర్వాత మౌర్య సామ్రాజ్యము కొద్దికొద్దిగా పతనము చెందినది.

ఆధారములు (Sources)

మౌర్యవంశంలో చంద్రగుప్తుడు, అతనికి తరువాత వచ్చిన ఇద్దరు రాజుల పేర్లు అందరికీ తెలిసినదే. కానీ, రాజుల జీవితాన్ని, జీవన విధానమును పునఃసమీక్షించుటకు ప్రారంభ చరిత్రకారులు మిక్కిలి శ్రమించారు. మౌర్య రాజులు గూర్చి జైన, బౌద్ధ మత సాహిత్యములలో మరియు హిందూమత సాహిత్యంలో (బ్రాహ్మణికాలు) కొన్ని అంశములు ఉండినను, వాటిని గురించి ప్రత్యేకమైన సాహిత్యములు, శాసనములు లేవు. శ్రీలంకలో లభించిన 'పాళీ'

11th_History_Telugu_Medium_Unit_4.indd 60 28-02-2023 13:46:02

భాషలోని 'మహావంశము' అను చారిత్రక గ్రంథము ఒక ముఖ్యమైన ప్రత్యేక ఆధారమగును. కొద్దికొద్దిగా లభించిన ఈ ఆధారముల మూలంగాను, వాయువ్య భారతదేశముపై అలెగ్జాండర్ దండయాత్ర చేసిన తర్వాత భారతదేశము గూర్చి గ్రీకు చరిత్రకారుల రచనలు మూలంగా ధృవీకరించబడినది.

చరిత్ర యొక్క ప్రారంభ కాలమును గూర్చి తెలుసుకొనుటకు చరిత్రకారునికి ఒక గొప్ప సమాచారమును అందించే సాధనాలుగా పురావస్తు శాస్త్రము, శిలాశాసనములు ఉన్నవి. ప్రత్యేకముగా పురావస్తు శాస్త్రము ముఖ్యమైనదిగా ఉన్నది. ఎందుకనగా పురావస్తు త్రవ్వకాల ద్వారా నగరము యొక్క రూపాన్ని అంటే నగర నిర్మాణం, భవన నిర్మాణం మరియు సంస్కృతిని తెలుసుకొనవచ్చును. ఆ కాలపు ప్రజలకు తెలిసిన లోహములు, వారు ఉపయోగించిన సాధనాలు, సాంకేతిక పరిజ్ఞానము మరియు రోజువారీ జీవన సంస్కృతిని గురించి తెలుసుకొనుటకు వీలు కల్పించును.

గంగా మైదాన ప్రాంతములోని పురావస్తు పరిశోధనలు కాలక్రమంలో ఆ ప్రాంతములో స్థాపించబడిన పట్టణ కేంద్రాల స్వభావము గురించి నమ్మకమైన దృఢమైన ఋజువులను అందిస్తున్నాయి. ఈ కాలమునకు చెందిన శిలాశాసనములు అధికముగా లేవు. విస్తృతంగా తెలియపరచిన అశోకుని శిలాశాసనములు దేశములోని అనేక ప్రాంతాలలో కనుగొనబడినవి. 1837లో జేమ్స్ ప్రిన్సెప్ సాంచిలోని శిలాశాసనము బ్రాహ్మిలిపిలో నున్నదని సమాచారమును తెల్పిన తరువాతనే, మౌర్యుల కాలమును పునఃనిర్మాణం చేయుటకు సాధ్యమైనది. అదే సమయంలో దేశంలోని ఇతర ప్రాంతాలలో మౌర్యరాజుల శిలాశాసనముల సమాచారములు లభించినవి. 20వ శతాబ్దంలో పురావస్తు త్రవ్వకాల ద్వారా సింధు నాగరికత పట్టణాలైన హరప్పా – మొహంజోదారోలను కనుగొనే వరకు, 19వ శతాబ్దంలో భారతదేశములో కనుగొనబడిన అతి ప్రాచీనమైన పురాతన చారిత్రక కళాఖండములు ఇవియే. మౌర్య రాజుల అన్ని శిలాశాసనములలో ఒక ప్రఖ్యాతి గాంచిన రాజు పేరు అశోకుడు దేవానాంప్రియ (దేవతలకు ప్రియమైన), ప్రియదర్శి (దయార్ద్ర దృష్టి) అని సూచింపబడినది. మౌర్య సామ్రాజ్యమునకు చెందిన శిలాశాసనములు దేశమంతటా పూర్తిగా లభ్యమైనందువలన విశాల సామ్రాజ్యమును పరిపాలించియుండవచ్చని తెలియుచున్నది. అయినను పురాణాలు, బౌద్ధమత సాహిత్య గ్రంథములు అశోకుడను చక్రవర్తిని గురించి తెలుపుచున్నవి. అనేక శిలాశాసనముల అర్థములను ఒక్కొక్కటిగా కనుగొన్నప్పుడు 1915లో దేవానాం ప్రియ, ప్రియదర్శిని అనునది అశోకుడుగా నిర్ధారించబడినది. ఇది మౌర్య చరిత్రను పునఃనిర్మాణం చేయుటకు సాధ్యమైనది.

ఇక రెండు వెనుకటి చారిత్రక ఆధారాలను పరిశీలిద్దాం. మొదటిది గుజరాత్ గిర్నార్ సమీపంలోని జునాగఢ్ రాతిశాసనం. ఇది సా.శ.పూ. 130 – 150 మధ్య కాలమునకు చెందినది. ఈ ప్రాంతమును సందర్శించిన రుద్రదాముడు కాలములో ఈ శిలాశాసనము చెక్కించబడినది. ఇది చక్రవర్తి చంద్రగుప్తుని ప్రావిన్షియల్ ప్రతినిధియైన పుష్యగుప్తుని సూచిస్తుంది. ఇది రెండు కారణముల వలన ముఖ్యమైనది. (i) మౌర్య సామ్రాజ్యం పశ్చిమాన గుజరాత్ వరకు విస్తరించినదని సూచిస్తుంది. (ii) చంద్రగుప్తుడు మరణించి నాలుగు శతాబ్దములు గడిచిన తరువాత కూడా దేశములోని పలు ప్రాంతాల్లో అతని పేరు ప్రసిద్ధి చెందియుండుట గుర్తించబడియున్నది. రెండవ ఆధారము సాహిత్య రచనలు అగును. ఇది విశాఖదత్తుని ముద్రారాక్షసము అను నాటకము. సా.శ.పూ. 4వ శతాబ్దములో కొంతకాలము తరువాత గుప్తులకాలమందు మిగిలిన భాగం వ్రాయబడినది. ఈ నాటకము చంద్రగుప్తుడు మగధ సింహాసనాన్ని అధిష్టించుటను తెలియజేయుచున్నది. చంద్రగుప్తుని పై దండయాత్రను నివారించుటకు అతని ముఖ్య సలహాదారు చాణక్యుడు (కౌటిల్యుడు, విష్ణు గుప్తుడు) రూపొందించిన వ్యూహాల జాబితాను తెలియజేయుచున్నది. ఈ నాటకం చంద్రగుప్తుని గురించి ఇతర సమకాలీన ఆధారములు నుండి సేకరించిన సమాచారములను ఆధారముగా చేసుకొనుట వలన దీనిని ఒక నిర్ధారించబడిన ఆధారముగా తీసుకొనవచ్చును. చంద్రగుప్తుని కీర్తి అతను మరణించిన కొన్ని సంవత్సరముల తరువాత కూడా బహిరంగ ప్రసంగములలో గుర్తింపు ఉండుట వలన అతనికి ఆదరణ తగ్గలేదని ఆధారము మూలంగా తెలుసుకొనవచ్చును. ప్రస్తుతము ఇది అదనపు విలువైన ఆధారములుగా గుర్తింపబడినది.

11th_History_Telugu_Medium_Unit_4.indd 61 28-02-2023 13:46:02

4.1 హార్యాంక వంశ నేతృత్వంలో మగధ ఆవిర్భావం (Rise of Magadha under the Haryanka Dynasty)

16 మహాజనపదములలో ప్రారంభములోనే కాశీ ఒక శక్తివంతమైన రాజ్యముగా ఉండినది. తరువాత కోసల ఆధిపత్యము చెలాయించింది. మగధ, కోసల, వృజ్జి, అవంతిల మధ్య ఆధిపత్య పోరాటం ప్రారంభమై, చివరికి మగధ శక్తివంతమైన మహాజనపదముగా, తొలి భారతీయ సామ్రాజ్యముగా ఏర్పడినది. హార్యాంక వంశమునకు చెందిన బింబిసారుడు మొదటి రాజుగా గుర్తింపబడెను. ఇతడు వివాహ సంబంధముల ద్వారా మరియు యుద్ధముల ద్వారా మగధ సామ్రాజ్య సరిహద్దులను విస్తరింపజేసెను. కోసల రాజైన ప్రసేనజిత్‌కు తన సోదరిని ఇచ్చి వివాహం చేసినందుకు ప్రతిఫలముగా కాశీని వరకట్నంగా (కన్యాశుల్కం) పొందెను. ఇతడు లిచ్ఛావి మరియు మద్ర రాకుమార్తెలను వివాహం చేసుకునెను. అవంతి రాజుతో స్నేహపూర్వక సంబంధాన్ని కొనసాగించెను. అయితే, అంగ రాజ్యమును సైనిక బలముతో కలుపుకొనెను. ఆ విధముగా మగధ ఒక శక్తివంతమైన ముఖ్య సామ్రాజ్యముగా ఏర్పడినది. తన పాలనలో వివిధ మతములను, మత నాయకులను బింబిసారుడు ఆదరించెను. ఇతడు బుద్ధుడిని కూడా కలిశాడు.



బింబిసారుడు

అజాతశత్రువు తన తండ్రి బింబిసారుని చంపి రాజయ్యెను. వెంటనే ప్రసేనజిత్తు బింబిసారునికి వరకట్నంగా ఇచ్చిన కాశీని ఉపసంహరించుకొనెను. ఇది మగధ మరియు కోసల రాజ్యముల మధ్య వివాదానికి దారి తీసినది. ప్రసేనజిత్తు పదవీచ్యుతుడై మగధ రాజధానియగు రాజగృహమందు మరణించేవరకు యుద్ధము కొనసాగినది. తర్వాత కోసల దేశము మగధ దేశములో విలీనమైనది. లిచ్ఛావీలతో యుద్ధం చేసి దానిని జయించెను. అజాతశత్రువు లిచ్ఛావీలను, మల్లలను జయించెను. అజాతశత్రువు బుద్ధుడుని కలిసినట్లు నమ్మబడుతున్నది. సా.శ.పూ. 461లో అజాతశత్రువు చనిపోవు కాలానికి మగధ శక్తివంతమైన రాజ్యముగా ఉండినది.

హార్యాంక వంశమునకు తర్వాత శిశునాగ వంశము పాలనకు వచ్చినది. వారణాసి రాజప్రతినిధి శిశునాగుడు చివరి హార్యాంక రాజును చంపి సింహాసనమును అధిష్టించెను. శిశునాగులు 50 సం॥ పరిపాలించిరి. తరువాత మహాపద్మనందుడు శిశునాగులను ఓడించి, మగధను స్వాధీనం చేసుకొనెను.

4.2 నందులు: భారతదేశంలో మొదటి సామ్రాజ్య స్థాపకులు (Nandas: The First Empire Builders of India)

అజాతశత్రువు మరణించిన సుమారు 100 సంవత్సరాల తరువాత సా.శ.పూ. 362లో నందులు మగధ సామ్రాజ్యమునకు రాజులైరి. మొదటి నందరాజు మహాపద్మనందుడు మగధ సింహాసనాన్ని స్వాధీనం చేసుకొనినట్లు నమ్మబడుచున్నది. నందుల పరిపాలన క్రింద సామ్రాజ్యము బాగా విస్తరించినది. నందుల సంపద, అధికారమును విస్తృతంగా

విస్తృత అధికార వర్గాన్ని సృష్టించడానికి మరియు పరిపాలన నడపడానికి, ఆర్థిక వనరులను, ప్రజలను సమీకరించడానికి, కేంద్రీకృత రాజ్యానికి కొత్త పరిపాలనా వ్యవస్థ అవసరం. పన్నుల ద్వారా ప్రభుత్వ వ్యయానికి అవసరమైన నిధులను సేకరించడానికి రెవెన్యూ మేనేజ్‌మెంట్ బాడీని ఏర్పాటు చేయడం అవసరం. ఇటువంటి రాజకీయ నిర్మాణం నగరాలను పరిపాలనా కేంద్రాలుగా మార్చడానికి దారితీసింది. ఇది గ్రామీణ ప్రాంతాలకు భిన్నంగా ఉంటాయి. సామ్రాజ్యాన్ని విస్తరించడానికి మరియు రక్షించడానికి పెద్ద స్థిరమైన సైన్యము అవసరమైనది.

11th_History_Telugu_Medium_Unit_4.indd 62 28-02-2023 13:46:03

తెలుసుకొనిన శత్రువులు భయపడునట్లు ఉండిరి. మహాపద్మనందుని తరువాత అతని 8 మంది కుమారులు పరిపాలించిరి. వీరందరూ నవనందులు అని పిలువబడిరి. సామ్రాజ్యమును విస్తరించు పనిలో నందులు అనేక క్షత్రియ తెగలను, క్షత్రియ పాలకుల కూటములను నాశనం చేసిరి. కొంతవరకు స్వతంత్ర రాజ్యాలను పరిపాలించిన రాజులను వారు బానిస రాజులుగా చేసుకొనిరి. ఈ విధముగా సర్వాధికారమును కలిగిన రాజ్యమును ఏర్పరిచిరి. ఒరిస్సాలోని భువనేశ్వర్‌కి దగ్గర ఉన్న ఉదయగిరిలో కనబడు హథిగుంపా (ఏనుగుల గుహలు) శిలాశాసనము సా.శ.పూ. 300 సంవత్సరములకు ముందు నందరాజు నిర్మించిన నీటి కాలువ నిర్మాణమును గూర్చి తెలుపుచున్నది. దీని ద్వారా నంద రాజ్యము ఎంత వరకు విస్తరించియున్నదో తెలియుచున్నది. నందులు చక్కటి పరిపాలకులుగా మరియు శక్తివంతులుగా ఉన్నప్పటికిని ప్రజలలో మంచి పేరు పొందలేదు.

4.3 పర్షియన్లు మరియు మాసిడోనియన్ల దండయాత్ర (Persian and Macedonian Invasions)

సా.శ.పూ. 6వ శతాబ్దము నుండి వాయువ్య భారతదేశము పర్షియన్లు మరియు గ్రీకులతో సాంస్కృతిక సంబంధాలను కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. సింధు ప్రాంతములోని గాంధారము, దాని పరిసర ప్రాంతములు పర్షియాలోని ఆర్కిమెనిడ్ (Achaemenid) సామ్రాజ్యంలో ఒక చిన్న భాగం అని తెలుసుకోవడం ఆశ్చర్యంగా ఉన్నది. సా.శ.పూ. 530లో పర్షియన్ చక్రవర్తి సైరస్ భారతదేశముపై దాడిచేసి కపిషా నగరాన్ని నాశనం చేశాడు. గ్రీకు చరిత్రకారుడు హెరోడోటస్ చెప్పిన ప్రకారం గాంధారం ఆర్కిమెనిడ్ సామ్రాజ్యంలో "20"వ మరియు ధనిక (చత్రఫి) రాజ్యంగా ఉండెను. అలెగ్జాండర్ దండయాత్ర వరకు అది పర్షియా సామ్రాజ్యంలో ఒక భాగంగా ఉండినది. సింధు ప్రాంతములో పర్షియన్లు ఉన్నారని మొదటి డోరియన్ శాసనాలు సూచిస్తున్నాయి. 'గదర, హరావతి మరియు మక ప్రజలు' ఆర్కిమెనిడ్ సామ్రాజ్యపు పౌరులుగా చెప్పబడిరి.

మీకు తెలుసా?

ఇరాన్‌లోని పెర్సెపోలిస్ శాసనంలో "హిందూ" అనే పదం కనుగొనబడింది. 'హిందు' తన సామ్రాజ్యంలో ఒక భాగమని ఒకటవ డేరియస్ పేర్కొనెను. సాధారణంగా సింధు నదిని సూచించే "సింధు" అనే పదం పర్షియన్ భాషలో "హిందూ" అయినది. వారు సింధూలోని S (ఎస్) ను తొలగించి "ఇందు" అన్నారు. దాని తరువాత హిందూగా ప్రసిద్ధి చెందినది. దాని నుండి ఇండియా అనే పేరు వచ్చింది.

తక్షశిల (Taxila)

తక్షశిల ప్రస్తుత పాకిస్థాన్‌లోయున్నది. సా.శ.పూ 5-4 శతాబ్దాల మధ్యకాలంలో ఇది పర్షియా ఆర్కిమెనిడ్ సామ్రాజ్యంలో భాగంగా ఉండినది. తూర్పు మరియు పడమర మధ్య వాణిజ్య రహదారిపై తక్షశిల ఉన్నందున, ఇది ప్రాముఖ్యత చెందినది. తక్షశిల ఒక ముఖ్యమైన విద్యా సాంస్కృతిక కేంద్రంగా ఏర్పడినది. విద్య కోసం విద్యార్థులు చాలా దూరము నుండి అక్కడికి వచ్చారు. 1940లో సర్ జాన్ మార్షల్ త్రవ్వకాలలో ఈ నగరము కనుగొనబడింది. ఏ నాగరికతలోను లేనట్టి అత్యధిక మేధోవిజయాలను సృష్టించినట్లు తక్షశిలను భావిస్తారు ప్రసిద్ధ సాహిత్య రచన "అష్టాధ్యాయి" అను గ్రంథమును పాణిని వ్రాసినట్లు తెలుస్తున్నది.

పర్షియన్ సంబంధాల ప్రభావం (Impact of Persian Contact)

సా.శ.పూ. 6వ శతాబ్దము మధ్యలో భారతదేశము యొక్క వాయువ్య భాగము పర్షియన్ సామ్రాజ్య ఆధిపత్యములోనికి రావడముతో, ఈ ప్రాంతము పర్షియన్ మరియు భారతీయ సంస్కృతుల సమ్మేళనంగా మారింది. పర్షియన్ సంబంధాలు పురాతన భారతదేశము యొక్క కళ, వాస్తుశిల్పం, ఆర్థిక వ్యవస్థ, పరిపాలనపై ప్రభావం చూపినది. ఈ సాంస్కృతిక ప్రభావం గాంధార ప్రాంతములో అధికంగా ఉండినది. వాయువ్య భారతదేశములో ఉపయోగించిన కరోష్టి లిపి అభివృద్ధి చాలా ముఖ్యమైన ప్రభావం చూపింది. ఈ కరోష్టి లిపిని గాంధార ప్రాంతములో అశోకుడు తన శిలాశాసనములో ఉపయోగించెను. ఇది అరామిక్ నుండి తీసుకొనబడినది. దీనిని పర్షియా

11th_History_Telugu_Medium_Unit_4.indd 63 28-02-2023 13:46:03

యొక్క ఆర్కిమెనిడ్ సామ్రాజ్యంలో విస్తృతంగా ఉపయోగించిరి.

అరామిక్‌లాగా కరోష్ఠి కుడి నుండి ఎడమకు వ్రాసెడి అక్షర లిపిని కలిగిన భాష. పర్షియన్ భాషలో సిగ్‌లాయి అను వెండి నాణెములు ఈ ప్రాంతం నుండి రూపొందించబడింది. భారతదేశములోని పురాతన నాణెములు మహాజనపద రాజ్యాల కాలం నాటివి. భారతీయ నాణెం అయిన 'కర్సా' (Karsa) ఒక పర్షియన్ భాషా పదము. పర్షియన్ నాణెములను చూడటం ద్వారా ఈ నాణెములు సృష్టించబడి ఉండవచ్చును. ఈ నాణెములు భారతదేశం మరియు పర్షియా మధ్య వాణిజ్య సంబంధాన్ని సూచిస్తుంది. అశోకుని శిలాశాసనములు ఆర్కిమెడిన్ రాజు డేరియస్ శిలాశాసనాలు దీనికి ఆధారంగా ఉండవచ్చు. అశోకుని శిలాశాసనములు ఇరానియన్ పదమైన 'డిపి'కి బదులుగా 'లిపి' అనే పదాన్ని ఉపయోగించియుండవచ్చు.

సంస్కృతము మరియు పర్షియన్ భాషల మధ్య పరస్పర సంబంధము

ఋగ్వేదము మరియు 'జెండ్ అవెస్తా'కు మధ్య అనేక భాషాసారూప్యతలు ఉన్నాయి. ఆర్యులు అనే పదాన్ని ప్రాచీన పర్షియన్లు కూడా ఉపయోగించారు. భారతీయ భాషాసాంస్కృతిక విశ్లేషకుడు థామస్ బారో చెప్పిన ప్రకారం ఉచ్చరణ మాత్రమే కాలక్రమేణ మారి ఉండవచ్చును. సా.శ.పూ. 1380 ముందునాటికి చెందిన బోగాస్ కోయి (ఈశాన్య సిరియా) శాసనం హిట్టిట్టైట్ రాజు మరియు మిటన్నీ రాజుల మధ్య ఒక ఒప్పందము ప్రస్తావించింది. ఇందిర, ఉరున్న (వరుణ) మిత్రా మరియు నాస్తయ (అశ్వినీ దేవతలు) వంటి కొన్ని ఋగ్వేద దేవతల పేర్లను ఇది ప్రస్తావించింది.

మౌర్యుల కళ మరియు వాస్తు శిల్పం పర్షియన్ ప్రభావమునకు చిహ్నాలుగా ఉన్నాయి. మౌర్యుల స్తంభాలు, అశోకుని స్తంభాలు ఆర్కిమెనిడ్ సామ్రాజ్యంలో కనిపించే స్తంభాలు మాదిరిగానే ఉన్నవి. స్తంభాల శిఖరంపై పర్షియన్ ప్రభావం యొక్క బెల్ లాంటి శిఖరం, ముఖ్యంగా సారనాథ్ స్తంభము యొక్క సింహ శిఖరం మరియు రాంపూర్వాల్ స్తంభం యొక్క బెల్-టాప్ ఆర్కిమెనిడ్ స్తంభాలపై కనిపించే మాదిరిగా ఉన్నాయి. అదేవిధముగా పాటలీపుత్రంలోని ప్యాలెస్ స్తంభాల అవశేషాలు ఆర్కిమెనిడ్ రాజధానిలోని స్తంభాల హాలుకు గొప్ప సారూప్యతను కలిగి ఉన్నది. ఏదేమైనా హస్తకళాకారులు, పర్షియన్ కళ మరియు వాస్తు శిల్పంతో ప్రేరణ పొందినప్పటికీ, వారి పనికి ఖచ్చితమైన భారతీయ పాత్రను ఇచ్చారు.

4.4 అలెగ్జాండర్ దండయాత్ర (Alexander's Invasion)

ధననందుని పరిపాలనా కాలంలో అలెగ్జాండర్ వాయువ్య భారతదేశముపై దండయాత్ర (సా.శ.పూ. 327 –325) చేసెను. అనేక విధములుగా అలెగ్జాండర్ దండయాత్ర భారతదేశ చరిత్రలో ఒక నూతన మలుపు తిరిగినది. ఇది తర్వాతి శతాబ్దాలలో భారతదేశము మరియు పశ్చిమ దేశాల మధ్య సంబంధాలకు నాంది పలికింది. గ్రీకు చరిత్రకారులు భారతదేశము గురించి వ్రాయడం ప్రారంభించారు. గ్రీకు గవర్నర్లు మరియు రాజులు భారతదేశం యొక్క వాయువ్య భాగాన్ని పరిపాలించారు. ఇది భారతీయ పాలన మరియు కళలలో క్రొత్త శైలులను సృష్టించినది. పంజాబ్‌ను ఆక్రమించిన తరువాత అలెగ్జాండర్ మగధ సామ్రాజ్యాన్ని ఆక్రమించే లక్ష్యంతో మరింత తూర్పు వైపు వెళ్ళడానికి ప్రయత్నించాడు. అయితే, అప్పటికే బాగా అలిసిపోయిన అతని సైనిక దళాలు తూర్పున గల గొప్ప చక్రవర్తి (నందులు) మరియు వారి సైన్యమును గురించి విన్న పిదప అంత బలమైన శత్రువుతో యుద్ధం చేయడానికి నిరాకరించాయి.



అలెగ్జాండర్ చక్రవర్తి

11th_History_Telugu_Medium_Unit_4.indd 64 28-02-2023 13:46:04

సా.శ.పూ. 326లో పర్షియన్‌లను ఓడించిన తర్వాత అలెగ్జాండర్ భారత ఉపఖండములోకి ప్రవేశించినప్పుడు, తక్షశిల రాజైన అంబి అతనికి లొంగిపోయి, అతని ఆధిపత్యాన్ని అంగీకరించాడు. అలెగ్జాండర్ యొక్క ప్రత్యేకమైన చారిత్రక యుద్ధము జీలం నది మరియు బియాస్ నదుల మధ్య ప్రాంతమును పరిపాలించిన పోరస్ (పురుషోత్తముడు)తో జరిగినది. రెండు సైన్యాలు హైడ్రాస్పెస్ యుద్ధంలో కలుసుకున్నాయి. ఈ యుద్ధంలో పోరస్ అలెగ్జాండర్ చేత పట్టుబడ్డాడు. తర్వాత అతను తన ఆధిపత్యాన్ని అంగీకరించాలనే షరతుతో పోరస్‌కు సింహాసనాన్ని తిరిగి ఇచ్చాడు. ఇది అతని గౌరవమునకు ప్రేరణ పొందింది. యుద్ధంలో అలసిపోయిన సైనికులు సంశయించినప్పుడు, అలెగ్జాండర్ మరింత ముందుకు వెళ్ళడానికి ఇష్టపడలేదు. తిరుగు ప్రయాణంలో అలెగ్జాండర్ అంతుతెలియని తీవ్ర జ్వరంతో బాబిలోనియాలో మరణించెను.



పోరస్ అలెగ్జాండర్ వద్ద లొంగిపోవుట – 1865
అలంజో చాపెల్ ఆధునిక చిత్తరువు

భారతదేశముపై అలెగ్జాండర్ దండయాత్ర ప్రభావము

అలెగ్జాండర్ దండయాత్ర భారత ఉపఖండములోని వాయువ్య భాగంలో గ్రీకు చక్రవర్తులు ఏర్పడడానికి దారితీసినది. పశ్చిమ దేశాలకు వాణిజ్య మార్గములు తెరవబడ్డాయి. నాలుగు వాణిజ్య రహదారులు ఉపయోగములో ఉండెను. దీనివలన గ్రీకు వ్యాపారులు మరియు చేతివృత్తులవారు భారతదేశమునకు వచ్చిరి. ఇది భారతదేశమునకు, గ్రీకుదేశమునకు మధ్య ప్రత్యక్ష సంబంధమును సులభతరము చేసినది. గ్రీకు వాణిజ్యము పెరగడం ప్రారంభించడంతో వాయువ్య భారతదేశములో అనేక గ్రీకు స్థావరాలు స్థాపించబడ్డాయి. కాబూల్ సమీపంలోనున్న అలెగ్జాండ్రియా, పాకిస్థాన్‌లోని పెషావర్ సమీపంలో బుకిఫెల్లా మరియు సింధులోని అలెగ్జాండ్రియా వంటి కొన్ని గ్రీకు స్థావరాలు ఏర్పడ్డాయి.

భారతదేశం గురించి గ్రీకులు వ్రాసిన రచనలు కొంతవరకు అతిశయోక్తి అయినప్పటికీ, అవి భారతదేశము గురించి చాలా అరుదైన సమాచారాన్ని అందించాయి. అలెగ్జాండర్ మరణము ద్వారా వాయువ్యంలో ఏర్పడిన శూన్యత చంద్రగుప్త మౌర్యుడు మగధ సింహాసనాన్ని స్వాధీనము చేసుకోవడానికి సహాయపడింది. వాయువ్యంలో మరెన్నో చిన్న రాజ్యాలను జయించి, అతని సామ్రాజ్యంలో విలీనం చేయబడింది.

4.5 మౌర్య సామ్రాజ్యం (Mauryan Empire)

గ్రీకు చరిత్రకారుల సమకాలీన రచనల ఆధారంగా అలెగ్జాండర్ భారతదేశముపై దండెత్తినప్పుడు చంద్రగుప్తుడు, తక్షశిలలో నివసించిన యువకుడు అని తెలియుచున్నది. గ్రీకు చరిత్రకారులు అతని పేరును సాండ్రాకోటస్, సాండ్రాకోట్టస్ అని తెలుపుచున్నారు. ఇవి "చంద్రగుప్తుడు" అనే పదం యొక్క వక్రీకరణలు. అలెగ్జాండర్ ప్రేరణతో చంద్రగుప్తుడు చాలా సంవత్సరాల తరువాత నందులకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేసి, వారిని తరిమి కొట్టాడు. జనాదరణ లేని రాజుపై తిరుగుబాటు చేయడానికి ప్రజలను ప్రేరేపించడం ద్వారా లేక జనాదరణ లేని ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ప్రజల మద్దతు పొందడం ద్వారా అతడు దీనిని సాధించెను.



అశోక శిలాశాసనము – జునాగఢ్

11th_History_Telugu_Medium_Unit_4.indd 65 28-02-2023 13:46:04

సా.శ.పూ. 321లో చంద్రగుప్తుడు మౌర్య సామ్రాజ్యమును స్థాపించి, దానికి మొదటి చక్రవర్తి అయ్యెను. ఇతను తన సామ్రాజ్యమును గుజరాత్ వరకు విస్తరించాడని జునాగఢ్ శిలాశాసనము ద్వారా తెలియుచున్నది. స్థానిక చరిత్ర ప్రకారం, అతను సాధించిన మరొక విజయం ఏమిటంటే అలెగ్జాండర్ వదిలిపెట్టిన గ్రీకు జనరల్స్‌తో పోరాడి వారిని తరిమి కొట్టెను. దీనివలన సామ్రాజ్యమును విస్తరించే ప్రణాళికకు మార్గం సుగమం అయినది. అతని పాలనలో మరియొక ముఖ్యమైన సంఘటన అలెగ్జాండర్ జనరల్స్‌లో ఒకరైన సెల్యుకస్‌తో యుద్ధం. అలెగ్జాండర్ మరణం తర్వాత సెల్యుకస్ పంజాబ్ వరకు విస్తరించిన ప్రాంతాన్ని తన రాజ్యంగా ఏర్పరచెను. సా.శ.పూ 301 కి ముందు చంద్రగుప్తుడు అతని మీద యుద్ధం చేసి ఓడించి, పంజాబ్ ప్రాంతం నుండి తరిమివేశాడు. చివరికి ఇద్దరూ ఒక ఒప్పందం చేసుకొన్నారు. దీని ప్రకారం చంద్రగుప్తుడు సెల్యుకస్‌కు 500 యుద్ధ ఏనుగులను ఇచ్చెను. సెల్యుకస్ తన రాయబారిని చంద్రగుప్తుని ఆస్థానమునకు పంపెను. ఆ రాయబారి పేరు మెగస్తనీస్. ఇతనికి మనము చాలా ఋణపడియున్నాము. ఎందుకంటే చంద్రగుప్తుని గురించి మనకు తెలిసిన విషయాలు చాలా వరకు ఇతను రచించిన 'ఇండికా' గ్రంథములోనివే. అయితే, ఈ గ్రంథం యొక్క మూలప్రతి అలభ్యమైననూ, గ్రీకు చరిత్రకారులు చంద్రగుప్తుని పరిపాలనా నిర్వహణ గురించి మెగస్తనీసు చెప్పిన అంశాలను ఉటంకించారు.



సెల్యుకస్ నికేటర్

చంద్రగుప్తుడు (Chandragupta)

చంద్రగుప్తుడు మంచి పరిపాలనా దక్షుడని స్పష్టముగా తెలియుచున్నది. తన విస్తారమైన రాజ్యమును పరిపాలించుటకు ఒక బలమైన పరిపాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చినది. (పరిపాలనా యంత్రాంగం, ప్రభుత్వ విధానం తరువాత భాగంలో వివరించబడియున్నది) రాజకీయ తంత్రమునకు పేరుపొందిన చాణక్యుని ఆలోచనలు పరిపాలనకు ఉపయోగపడినవి. చంద్రగుప్తుని సమకాలీన బౌద్ధ మరియు జైన గ్రంథములందు చాణక్యుని గురించి ఏమి తెలుపబడలేదు. అయినా, అందరికీ పరిచయమైన మౌఖిక కథల ద్వారా చంద్రగుప్తుని పాలనకు చాణక్యుని జ్ఞానం, ఆలోచనే ముఖ్య కారణమని చెప్పబడుచున్నది. విష్ణుగుప్తుడు అని పిలువబడే కౌటిల్యుడు లేదా చాణక్యుడు ఒక బ్రాహ్మణుడు. నందులకు తీవ్ర శత్రువు. అతను నందులను పడగొట్టడానికి మరియు చంద్రగుప్తుని మగధ చక్రవర్తిగా చేయడానికి పథకం రచించాడని చెప్పబడినది. చాణక్యుడు సాంప్రదాయ రాజకీయ పరిపాలనపై ప్రసిద్ధ గ్రంథము "అర్థశాస్త్రం"ను వ్రాశాడు. మగధ రాజ్యం పై రాబోయే దండయాత్రలను అడ్డుకోవడానికి అతడు అనుసరించిన మోసపూరిత ఉపాయాలు, అద్భుతమైన వ్యూహాలు 'ముద్రారాక్షస' నాటకంలోని ఇతివృత్తం.



చంద్రగుప్తుడు
ఆధునిక చిత్రణము

బిందుసారుడు (Bindusara)

చంద్రగుప్తుని కుమారుడైన బిందుసారుడు సా.శ.పూ. 297లో శాంతియుతమైన, సహజమైన మార్పుతో అధికారమును చేపట్టెను. చంద్రగుప్తునికి ఏమి జరిగినదో తెలియదు. కొన్ని జైన గ్రంథాల ప్రకారం అతను ప్రాపంచిక జీవితాన్ని త్యజించి జైన సన్యాసి అయి ఉండవచ్చునని, జైన ఇతిహాసముల ప్రకారం చంద్రగుప్తుడు కర్ణాటకలోని శ్రావణ బెళగొళ సమీపములోని చంద్రగిరిలో సన్యాసిగా నివసించాడని తెలియుచున్నది. బిందుసారుడు మంచి ప్రతిభావంతుడైన రాజు. పశ్చిమ ఆసియాలోని గ్రీకు రాజ్యములతో మంచి సంబంధాలను కొనసాగించడంతో అతను తన తండ్రి అడుగు జాడలను అనుసరించాడు. ఈయనకు చాణక్యుడు మరియు ఇతర మంత్రులు సలహాలనొసంగిరి. ఇతని కుమారులు సామ్రాజ్యంలోని ఇతర ప్రాంతములకు రాజప్రతినిధులుగా నియమించబడ్డారు. బిందుసారుని సైనిక విజయాలను గురించి ఎక్కువగా తెలియలేదు. అయినా, సామ్రాజ్యం చెక్కుచెదరకుండా ఉండి, బిందుసారునికి తరువాత అతని కుమారుడైన అశోకునికి అప్పగించబడినది.

బిందుసారుడు "25 సం॥"లు పరిపాలించాడు. అతను సా.శ.పూ. 272 లో మరణించి ఉండాలి.

11th_History_Telugu_Medium_Unit_4.indd 66 28-02-2023 13:46:05

బిందుసారుడు ఎంపిక చేసిన వారసుడు అశోకుడు కాదు. 4 సం॥లకు తర్వాత సా.శ.పూ. 268లో అశోకుడు రాజయ్యెను. బహుశా ఈ నాలుగు సంవత్సరాల్లో బిందుసారుని కుమారుల మధ్య వారసత్వ పోరాటాలు జరిగియుండవచ్చును. అశోకుడు తక్షశిల యందు రాజప్రతినిధిగా ఉండెను. అప్పుడు స్థానిక అధికారులతో ప్రజల తిరుగుబాటును అశోకుడు అక్కడ అణచి వేసెను. తరువాత అవంతి రాజధాని, ముఖ్య నగరము, వాణిజ్య కేంద్రమైన ఉజ్జయినిలో రాజప్రతినిధిగా ఉండెను. చక్రవర్తిగా అతను అద్భుతమైన స్మారక కట్టడాలను నిర్మించి ప్రసిద్ధి చెందెను. పాటలీపుత్రంలోని త్రవ్వకాలలో ఈ విషయాలు బయల్పడినవి. అతను పశ్చిమ ఆసియాతో సన్నిహిత సంబంధాల, సంప్రదాయాన్ని కొనసాగించాడు. రెండు ప్రక్కల మంచి సంబంధాలను కాపాడుకోవడానికి రాయబారులను పంపారు.

అశోకుడు (Ashoka)



అశోక చక్రవర్తి దేవానాంప్రియ

అశోకుని పాలనలో అతి ముఖ్యమైన సంఘటన అతను రాజైన ఎనిమిదవ సంవత్సరంలో కళింగపై (ప్రస్తుత ఒరిస్సా) దాడి చేయడము. అధికారికముగా నమోదు చేసిన మౌర్యుల ఏకైక దాడి ఇదే. యుద్ధములో మరణించిన వారి సంఖ్య, గాయపడిన తర్వాత మరణించిన వారి సంఖ్య మరియు బహిష్కరించిన వారి సంఖ్య పదివేలు కంటే ఎక్కువ. ఈ యుద్ధము ఇతర యుద్ధముల కంటే ఘోరమైనదిగా ఉండవలెను. ఎందుకంటే ఈ యుద్ధం మగధ సామ్రాజ్యము నుండి వైదొలిగిన కళింగను శిక్షించడానికి చేసిన యుద్ధమగును. (హథీగుంపా శిలాశాసనము కళింగ నంద సామ్రాజ్యంలో భాగమని పేర్కొంది) ఈ విధ్వంసము పట్ల అశోకుడు తీవ్ర మనస్థాపమునకు గురయ్యెను. యుద్ధం వల్ల కలిగే బాధలతో సతమతమైన తర్వాత మానవతా విలువలకు ప్రాధాన్యతనిచ్చి బౌద్ధ మతంలోనికి మారాడు. అతని క్రొత్త విలువలు మరియు నమ్మకాలు అతని శాసనములలో నమోదు చేయబడ్డాయి. ఇవి శాంతి, నైతిక విలువలు లేదా దమ్మ (సంస్కృతంలో ధర్మం) పట్ల ఆయనకున్న అభిరుచిని మనకు సూచిస్తాయి.

అశోకుని శాసనములు (Edicts of Ashoka)

అశోకుని శాసనములు మౌర్య సామ్రాజ్యం గురించి నమ్మదగిన ఆధారములుగా ఉన్నవి. 14 ప్రధాన శిలా శాసనములు, 2 కళింగ శాసనాలు, 7 స్తంభ శాసనాలు, కొన్ని చిన్న రాళ్ళపై చెక్కిన శిలాశాసనాలు మిక్కిలి చిన్న స్తంభాలపై చెక్కిన శిలాశాసనాలు మొదలగు మొత్తం 33 శాసనాలు ఇప్పటివరకు లభ్యమైనవి. శిలాశాసనాలు ప్రధానంగా ఆఫ్ఘనిస్తాన్‌లోని కాందహార్, వాయువ్య పాకిస్తాన్‌లోని షాబాజ్గర్హి మరియు మన్సెరా, నుండి ఉత్తరాన ఉత్తరాఖండ్ జిల్లా, పశ్చిమాన గుజరాత్ మరియు మహారాష్ట్ర, తూర్పున ఒరిస్సా, దక్షిణాన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా వరకు విస్తరించియున్నాయి. చిన్న రాళ్ళపై చెక్కిన శాసనాలు ఉత్తర నేపాల్ (లుంబిని) లో ఉన్నాయి. ఈ శాసనాలు ఎక్కువగా బ్రాహ్మి లిపిలో ఉన్నాయి. మరికొన్ని శాసనాలు మగధి మరియు ప్రాకృతంలో ఉన్నాయి. కాందహార్ శాసనాలు గ్రీకు మరియు అరామిక్ లిపిలో ఉన్నాయి. వాయువ్య పాకిస్థాన్‌లోని రెండు శాసనములు కరోష్టి లిపిలో ఉన్నాయి.

మౌర్య సామ్రాజ్య శాసనాల భౌగోళిక విస్తరణ అశోకుడు పాలించిన పెద్ద సామ్రాజ్యం యొక్క పరిధిని చూపిస్తుంది. అతని రెండవ శాసనము మౌర్య సామ్రాజ్యము యొక్క సరిహద్దుల వెలుపల ఉన్న రాజ్యాలను పేర్కొన్నది. అవి: చోడులు (చోళులు), పాండ్యులు, సత్యపుత్ర, కేరళపుత్ర (చేరులు), తామిరభరణి, యోన (యవన) రాజు అంతియోక (అంతియోకస్) మరియు అంతియోకస్‌కు మిత్ర దేశాలు. ఈ శాసనములు శాంతి, న్యాయం, నీతి అను వాటి మీద అశోకునికి ఉన్న నమ్మకము, ప్రజల మంచి జీవన విధానము మీద ఆయనకున్న బాధ్యతను బలపరచుచున్నది. హింసాయుత యుద్ధముల ద్వారా ఒక చక్రవర్తి తన రాజ్యాన్ని విస్తరించి బలపరచవలయుననే లక్ష్యాన్ని పూర్తిగా నిరాకరించి, శాంతి, ధర్మాన్ని తన రాజ్యంలో అశోకుడు నెలకొల్పెను.

11th_History_Telugu_Medium_Unit_4.indd 67 28-02-2023 13:46:05



బ్రాహ్మి లిపిలో అశోకుని శాసనము, బ్రిటీష్ మ్యూజియం (సా.శ.పూ. 238)



అశోకుని శాసనము – సారనాథ్



శిలాశాసనము – కాందహార్, ఆఫ్ఘనిస్థాన్



అశోకుని శిలాశాసనము – దౌళి, ఒడిస్సా

మూడవ బౌద్ధ సంఘము
(Third Buddhist Council)

అశోకుని పాలనలో జరిగిన ముఖ్యమైన సంఘటనల్లో ఒకటి సా.శ.పూ 250లో రాజధాని పాటలీపుత్రము నందు మూడవ బౌద్ధ సంఘ సమావేశం జరిగింది. అశోకునికి బౌద్ధమతము పై ఏర్పడిన ప్రేమాభిమానం వలన ఈ మతానికి రాజ్యాదరణ లభించినది. బౌద్ధమతమును ఇతర ప్రాంతములకు వ్యాప్తి చేయడానికి, ప్రజలను మత మార్పిడి చేయడానికి ప్రచారకులను పంపడం ఈ సమావేశము యొక్క ముఖ్య తీర్మానము అగును. ఈ విధముగా బౌద్ధమతము మతమార్పిడి చేయు మతముగా మారినది. సామ్రాజ్యానికి వెలుపల ఉన్న ప్రాంతములైన కాశ్మీరు, దక్షిణ భారతదేశము వంటి ప్రాంతములకు ప్రచారకులను పంపారు. అశోకుడు బౌద్ధమత వ్యాప్తికి తన పిల్లలైన మహేంద్రుడు (మహీంద), సంఘమిత్రలను శ్రీలంకకు పంపెను. వీరు బుద్ధగయలోని బోధి చెట్టుకొమ్మను శ్రీలంకకు తీసుకెళ్ళారని చెప్పబడుతున్నది.



సాంచి స్థూపము యొక్క దక్షిణ ద్వారం మీద చెక్కిన అశోకుని రామగ్రామ సందర్శన దృశ్యం

అశోకుని మరణం సా.శ.పూ.232లో సంభవించినది. అతని పరిపాలన, నిర్వహణ, అహింసపై విప్లవాత్మకమైన అభిప్రాయాలు సమకాలీన మనోభావములపై అలజడి సృష్టించినను అది ఆ కాలపు వాస్తవికతకు అనుగుణముగా లేదు. అతని మరణం తరువాత మగధ నెమ్మదిగా విచ్ఛిన్నమై 50 సం॥ లోపు అంతరించిపోయింది. కానీ, అశోకుని మరణానికి, మౌర్య సామ్రాజ్య విచ్ఛిన్నానికి రెండు శతాబ్దాలకు ముందు భారతదేశ

11th_History_Telugu_Medium_Unit_4.indd 68 28-02-2023 13:46:08

చరిత్రలోనే ఈ సామ్రాజ్యం చిరస్మరణీయమైనదిగా, అతిపెద్ద మార్పు కలిగిన కాలముగా ఉండినది. ఈ సామ్రాజ్యం ఉపఖండములో మూడింట రెండు వంతుల వరకు వ్యాపించింది. పరిపాలనను సరిదిద్దు అధికార సంస్థ అభివృద్ధి చెంది, ఆర్థిక విస్తరణ జరిగినది. అంతేగాక క్రొత్త మతాలు మరియు తత్వాలు ఉద్భవించాయి. ఇవి ఇప్పటికీ ఉన్న సనాతన ఆచారములను ప్రశ్నించాయి.

4.6 మౌర్యుల రాజ్యం మరియు రాజకీయ పరిస్థితులు (The Mauryan State and Polity)

ప్రభుత్వ ఆదాయానికై పన్ను విధించడం, న్యాయ పరిపాలన, స్వదేశీ భద్రత మరియు విదేశీ దండయాత్ర నుండి రక్షణ కల్పించడమే మౌర్య ప్రభుత్వము యొక్క ప్రధాన అంశమగును. దీనికి చాలా పెద్ద అధునాతన నిర్వహణ యంత్రాంగము మరియు కంపెనీలు అవసరమైనవి. మెగస్తనీసు నుండి సమాచారమును అందుకున్న గ్రీకు చరిత్రకారులు మౌర్య సామ్రాజ్యాన్ని కేంద్రీకృత రాజ్యంగా సూచిస్తారు. కేంద్రీకృత రాజ్యం అంటే విస్తారమైన సామ్రాజ్యంలోని అన్ని ప్రాంతములలో ఒకే విధానమైన పరిపాలన వ్యవస్థను కలిగియున్నదని అర్థము. ఆనాటి సమాచార వ్యవస్థ మరియు రవాణా సౌకర్యాలను చూసినప్పుడు వికేంద్రీకృత పరిపాలనా వ్యవస్థగా ఉండాలి.

ఈ అధికార క్రమమనునది గ్రామాలు, నగరాలు, మాగాణాలు, రాజధానులు మరియు ప్రధాన నగరాల శ్రేణులుగా ఉన్నాయి. అధికార వర్గానికి పన్ను వసూలుకైన ఒక నైపుణ్యము లేదా మెరుగైన విధానము అవసరమైనది. ఎందుకంటే పన్ను వసూలు నుండి వేతనము ఇవ్వబడినది. అందువలన అధికార వర్గం మెరుగైన పన్ను వసూలు విధానాన్ని ఏర్పరచినది. అదే విధముగా పన్నుల మూలముగా లభించు ఆదాయమును నమ్మి మౌర్య సామ్రాజ్యములో ఒక పెద్ద సైనికదళం ఉండినది. ఉన్నత అధికారులకు వేతనం అధికముగా ఉండినది. అర్థశాస్త్రములో చెప్పబడిన విధముగా ముఖ్యమంత్రి, పురోహితులు మరియు సైనిక దళాధిపతుల వేతనం 48,000 పానాలు. సైనిక వీరులకు 500 పానాలు. ఈ మొత్తమును పదాతిదళము, అశ్వదళముల సంఖ్యతో గుణించి లెక్కపెడితే, సైన్యమునకు, నిర్వహణ శాఖ ఉద్యోగులకు కావలసిన ఎక్కువ మొత్తం నిధి ఆధారం గురించి అర్థము చేసుకొనవచ్చును.

అర్థశాస్త్రము

పరిపాలనను బట్టి మిక్కిలి వివరణాత్మకమైన రికార్డులను లేక విషయములను అర్థశాస్త్రంలో చూడవచ్చును. అయితే, ఈ అర్థశాస్త్రము మౌర్య సామ్రాజ్య కాలానికి కొన్ని శతాబ్దములకు వెనుకటిదని పరిశోధకుల ఉద్దేశ్యమును గుర్తించవలయును. ఏదేమైనా అర్థశాస్త్రం ఒక మంచి పరిపాలన కోసం మార్గదర్శకాలను నిర్దేశించినది అని గుర్తించుకోవాలి. ఈ గ్రంథములో చెప్పబడిన సమాచారములతోను, అశోకుని శిలాశాసనములు, మెగస్తనీసు రచనల్లోని విషయములను సేకరించి చూచిన, మౌర్య సామ్రాజ్యము మనము ఊహించిన దాని కన్నా గొప్పగా ఉండును.

మాగాణ పరిపాలన (Provincial Administration)



రాజ్య పరిపాలనా నాయకుడు రాజు. అతనికి మంత్రి మండలి, ఒక మత గురువు (అతనిని చాలా ముఖ్యమైన వ్యక్తిగా భావించిరి) మరియు మహా మంత్రులు అని పిలువబడిన కార్యదర్శులు సహాయం చేశారు. రాజధాని అయిన పాటలీపుత్రమును రాజే ప్రత్యక్షంగా పరిపాలించిరి. మిగిలిన మౌర్య సామ్రాజ్య ప్రాంతములు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలుకు సమీపంలో ఉన్న సువర్ణగిరి, ఉజ్జయిని (అవంతి, మాళ్వా), వాయువ్యములోని తక్షశిల, ఆగ్నేయంలో (ఒరిస్సా), దోసాలి అని పిలిచే నాలుగు మాగాణాలుగా విభజించి, వీటిని రాజప్రతినిధులు పరిపాలించారు. వీరు మౌర్య రాజ్యానికి చెందిన రాకుమారులు. ప్రతి ప్రాంతములో ఒకే రకమైన ఆదాయం మరియు న్యాయ పరిపాలన ఉండినది. పన్ను వసూలు సంహర్త (సమహర్త) యొక్క బాధ్యత. ఒక విధముగా అతను ఖర్చులకు బాధ్యత వహించుట వలన అతను ఆర్థిక మంత్రిగా ఉండేవాడు. అతను అన్ని మాగాణాలను, నగరాలను, గనులను,

11th_History_Telugu_Medium_Unit_4.indd 69 28-02-2023 13:46:08



అడవులను, వాణిజ్య రహదారులను ఇతర ఆదాయ వనరులను పర్యవేక్షించాల్సి వచ్చింది. పన్ను వసూలు చేయు రికార్డులను నిర్వహించడం కోశాగార నిర్వాహకుడి బాధ్యత. మంత్రులందరూ కలిసి ప్రతి విభాగానికి సంబంధించిన ఖాతాలను రాజుకు సమర్పించాలి. ప్రతి విభాగములో కేంద్ర మరియు స్థానిక పరిపాలనకు పెద్ద సంఖ్యలో పర్యవేక్షకులు మరియు సహాయ అధికారులు ఉండిరి.

జిల్లా మరియు గ్రామ పరిపాలన (District and Village Administration)

తదుపరి దశ పరిపాలన క్రింద జిల్లాలు, పట్టణాలు మరియు గ్రామాలు వచ్చినవి. జిల్లా పరిపాలన 'స్థానిక' చేపట్టగా, 5 నుండి 10 గ్రామములకు 'గోప' బాధ్యత వహించారు. నగర పరిపాలన 'నాగరిక' ఆధీనములో ఉండినది. గ్రామాలు కొంత స్వయం ప్రతిపత్తి కలిగి ఉండెను. ప్రతి గ్రామమునకు కేంద్ర ప్రభుత్వం మరియు ఆ గ్రామ పెద్దల బృందము సంయుక్తంగా నియమించిన 'గ్రామణి' ఆధ్వర్యములో పనిచేస్తుంది. పలు శతాబ్దముల కాలంగా అప్పుడు కూడా వ్యవసాయం జాతీయ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన రంగముగా దోహదపడింది. రాజు సాధారణముగా ఉత్పత్తిలో 1/6 వంతు హక్కు కలిగియుంటాడు. కానీ, వాస్తవానికి దానికంటే అధికమైన హక్కు కలిగి ఉండి, ఉత్పత్తిలో నాలుగింట ఒక వంతు పన్ను వసూలింపబడెను.

11th_History_Telugu_Medium_Unit_4.indd 70 28-02-2023 13:46:09

ఆదాయ వనరులు (Source of Revenue)

ఆర్థిక వ్యవస్థలో అతి ముఖ్యమైన వ్యవసాయ రంగం యొక్క ఆదాయాన్ని పెంచడానికి, వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేయడానికి గిడ్డంగులు మరియు నియంత్రిత మార్కెట్లు వంటి సౌకర్యాలతో ఉత్పత్తి మరియు మార్కెటింగ్‌పై సమగ్ర ప్రభుత్వ నియంత్రణ ఉండాలని అర్థశాస్త్రం సూచిస్తుంది. భూమి పన్నులు, ప్రభుత్వము నీటిపారుదల సౌకర్యం కల్పిస్తే నీటిపారుదలపై పన్ను, పట్టణ గృహాలపైన గృహ పన్ను, వ్యాపారం కోసం తీసుకొన్న వస్తువులు, నాణెముల ముద్రణ, ప్రభుత్వము నడిపే వ్యాపారంపై లాభం వంటి వాటిపై పన్ను మరియు ప్రవేశ పన్ను మొదలగు ఇతర పన్నుల రూపంలో ఆదాయం లభించెను. రాజుకు చెందిన భూములు, అడవులు, గనులు మరియు ఉప్పు ఉత్పత్తి మొదలగు గుత్తాధిపత్య వనరులు ఇతర ముఖ్య ఆధార వనరులు.

న్యాయ పరిపాలన (Judicial Administration)

న్యాయ పరిపాలన న్యాయస్థానాలచే నిర్వహింపబడెను. అన్ని ప్రధాన నగరాలలో న్యాయస్థానాలుండెను. రెండు రకాల న్యాయస్థానాలు ఉన్నాయని ప్రస్తావించబడింది. ధర్మాస్తియ (*Dharmasthiya*) న్యాయస్థానాలు వివాహం మరియు వారసత్వంతో సహా ఇతర పౌర హక్కులకు సంబంధించిన విచారణను చేపట్టును. ఈ న్యాయస్థానాలలో ముగ్గురు న్యాయమూర్తులు మరియు ముగ్గురు అమాత్యులు (కార్యదర్శులు) ఉండేవారు. వీరికి ధర్మశాస్త్రం గురించి బాగా తెలుసు. మరొక న్యాయస్థానము కంటకశోధన (*kantakasodhana*). ఇందులో ముగ్గురు న్యాయమూర్తులు, ముగ్గురు కార్యదర్శులు ఉండేవారు. ఈ న్యాయస్థానాల యొక్క ప్రధాన పని సాంఘిక విద్రోహ శక్తులను మరియు వివిధ రకాలైన నేరాలను విచారించడం అగును. ఇది నేటి ఆధునిక పోలీసు వ్యవస్థలాగా పనిచేసింది. సాంఘిక వ్యతిరేక కార్యకలాపాలపై సమాచారాన్ని పొందడానికి క్రమమైన గూఢచర్య వ్యవస్థ పనిచేసింది. నేరాలకు శిక్ష చాలా కఠినముగా ఉండినది. న్యాయ వ్యవస్థ యొక్క ప్రధాన ఉద్దేశ్యము రోజువారీ జీవితంలో చాలా అంశాలను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకురావడం.

అశోకుని ధర్మ రాజ్యం (Ashoka's Dharmic State)

అశోకుని పాలన ఒక మంచి రాజు యొక్క న్యాయ పరిపాలన నమూనాగా ఉన్నది. అతను యుక్తార్లు (దిగువ అధికారులు) రజ్జుకులు (గ్రామ నిర్వాహకులు) మరియు ప్రదేశీకులు (జిల్లా నాయకులు) మొదలగువారు ప్రతి 5 సం॥ ఒకసారి పర్యటించి ప్రజలకు ధర్మమును బోధించాలని తెలియజేసెను. (ప్రధాన శిలాశాసనము 3) ప్రజలందరూ తమ పిల్లలు మరియు తన సొంత పిల్లల కోసం ఏమి చెయ్యాలి అనుకుంటామో, దానినే ప్రజలందరికీ చేయవలయును. వారు ఈ లోకంలోను, పరలోకంలోను మంచి మరియు ఆనందాన్ని పొందాలనే బాధ్యతాయుతముగా వ్యవహరించాలని అధికారులను మరియు నగర న్యాయమూర్తులను ఆదేశించారు. అధికారులందరూ పక్షపాతం లేకుండా వ్యవహరించాలని, సరియైన కారణము లేకుండా ప్రజలను ఖైదు చేయకూడదని, హింసించకూడదని అశోకుడు ఆదేశించెను. ఈ రెండింటిలో అతి జాగ్రత్త కలిగియుండాలని ఆజ్ఞాపించెను. తన ఆదేశములు దేశములో అమలులో ఉన్నదో లేదో అని చూడడానికి ప్రతి 5 సం॥లకు ఒకసారి ఒక అధికారిని పంపిస్తానని ప్రకటించాడు. (కళింగ శిలాశాసనము –1)

సమర్థుడైన రాజు తన దేశములో ఏమి జరుగుతుందో పూర్తిగా తెలుసుకోవాలని అశోకుడు గ్రహించాడు. అతడు ఎక్కడున్నా సరియైన సమాచారమును మరియు సరియైన సలహాలను స్వీకరించాడు. (ప్రధాన శిలాశాసనము –6). అన్ని మతాలు శాంతికి మరియు మతాధికారులందరి గౌరవం కోసం సహకరించాలని ఆయన అన్నారు. (ప్రధాన శిలాశాసనము 7–12). వైద్య సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అనియు, మానవులకు మరియు జంతువులకు వైద్యం అందించాలని ఆస్పత్రులకు ఆదేశించెను. జంతువులను చంపుటను నివారించాలని, అన్ని జీవుల పట్ల గౌరవం చూపించాలని ఆదేశించాడు. (ప్రధాన శిలాశాసనం–2). ఈ ఆలోచనలను తన శాసనంలో పదే పదే నొక్కి చెప్పబడినది. అశోకుని

11th_History_Telugu_Medium_Unit_4.indd 71 28-02-2023 13:46:09

శాసనాల ద్వారా మానవత్వము, దయగల ప్రభుత్వమును చూస్తాము. అధికారులు మరియు దేశ పౌరులు అందరూ ఆయనకు విధేయత చూపి ధర్మబద్ధంగా జీవించాలని తన శాసనములు మళ్లీమళ్లీ ఆదేశిస్తుంది.



11th_History_Telugu_Medium_Unit_4.indd 72 28-02-2023 13:46:09

4.7 ఆర్థిక మరియు సామాజిక స్థితిగతులు (Economy and Society)

వ్యవసాయం (Agriculture)

మౌర్య సామ్రాజ్య ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా ఉండినది. ప్రభుత్వము యొక్క మొత్తం ఆదాయంలో ప్రభుత్వం వాటా మరియు ఉపాధి పరంగా ఇది అతిపెద్ద రంగము. అక్కడి సారవంతమైన భూములు సంవత్సరానికి రెండు బోగములు (రెండు పంటలు) ఉత్పత్తి చేస్తుందని గ్రీకులు ఆశ్చర్యముతో నమోదు చేశారు. ఆహార ధాన్యాలతో పాటు చెరకు మరియు ప్రత్తి వంటి వాణిజ్య పంటలను ఉత్పత్తి చేశారు. నారనిచ్చెడి చెట్లపై తేనె గూళ్ళు ఉండేవని మెగస్తనీస్ ఆశ్చర్యపడెను. వ్యవసాయము అపారమైన మిగులును అందిస్తూనే ఉండటంతో, ఈ మిగులు వాణిజ్య ఉత్పత్తికి మించి ఆర్థిక వ్యవస్థను రూపొందించడంలో కీలకమైన అంశంగా మారింది.

చేతివృత్తులు మరియు వస్తువులు (Crafts and Goods)

రకరకాల హస్తకళా నైపుణ్యముతో తయారుచేసిన వస్తువులు ఆర్థిక వ్యవస్థను సుసంపన్నం చేసినది. ఈ వస్తువులను నిత్యావసర వస్తువులు లేదా వినియోగ వస్తువులు, ఆడంబర వస్తువులు లేదా అలంకార వస్తువులు అని వర్గీకరించవచ్చును. దేశ వ్యాప్తంగా లభించే ప్రత్తిని బట్టి, ప్రత్తి వస్త్రాల కోసం నూలు వడుకుట మరియు నేత నేయడం వ్యవసాయమునకు తరువాతి ప్రధాన వృత్తిగా మారింది. సాధారణ ప్రజలు ఉపయోగించే ముతక రకము నుండి ధనిక రాజకుటుంబాలు ఉపయోగించు (తేలిక) నాజూకు రకము వరకు పట్టు వస్త్రాలను వివిధ శైలిలో ఉత్పత్తి చేశారు. కాశి (వారణాసి), వంగ (బెంగాల్), కామరూప (అస్సాం), మధురై మరియు అనేక ఇతర ప్రదేశాలలో ప్రత్యేక పట్టు వస్త్రాలు ఉత్పత్తి చేయబడినట్లు అర్థశాస్త్రం పేర్కొంది. ఒక్కొక్క ప్రాంతము ప్రత్యేకమైన బట్టలు తయారు చేయడంలో నైపుణ్యత కలిగి ఉండెను. రాజు మరియు దర్బారు సభ్యులు బంగారు మరియు వెండి జరీతో తయారు చేసిన దుస్తులను ధరించేవారు. పట్టు గురించి కూడా వారికి తెలుసు. పట్టును సాధారణంగా చైనీస్ పట్టు అని పిలుస్తారు. మౌర్య సామ్రాజ్యంలో విస్తృతమైన సముద్ర వ్యాపారము జరిగినదని ఇది సూచిస్తుంది.

లోహములు మరియు లోహ వృత్తులు ఒక ప్రత్యేకతను పొందియుండినది. స్థానిక లోహ కార్మికులు ఇనుము, రాగి మరియు ఇతర లోహములను ఉపయోగించి అనేక పరికరములను, గృహ ఉపకరణములను, వంట పాత్రలను మరియు ఇతర ఉపయోగకర వస్తువులను తయారు చేసిరి. ఇనుము ధాతువు నుండి ఇనుమును వేరుపరచుట కొన్ని శతాబ్దాలకు ముందే తెలుసుకొని ఉండిరి. అయితే సా.శ.పూ. 500 కు తర్వాత సాంకేతికత అభివృద్ధి చెందుట వలన, కొలిమిలో చాలా ఎక్కువ ఉష్ణోగ్రతల వద్ద ఇనుమును పోత పోయుటకు సాధ్యమైనది. ఈ కాలంలో ఇనుము ఉత్పత్తి యొక్క పరిమాణం మరియు నాణ్యత బాగా మెరుగు పడిందని పురావస్తు ఆధారాలు చెబుతున్నాయి. ఇనుము ధాతువు, సాంకేతిక పరిజ్ఞానం యొక్క పురోగతి ఆర్థిక వ్యవస్థ యొక్క ఇతర భాగాలకు చాలా విస్తృత ప్రభావమును చూపించినది. గొడ్డలి వంటి అధునాతన ఇనుము సాధనాలతో వ్యవసాయం కోసం పెద్ద ఎత్తున అడవులను ధ్వంసం చేయడం సాధ్య పడింది. మెరుగైన నాగలి సహాయమున దున్నుట, నాణ్యమైన రంపం మరియు కలప చెక్కలతో హస్త కళల నైపుణ్యత మెరుగుపరచాయి. వడ్రంగి వృత్తి మెరుగుదల ఓడలు, క్యారేజీలు, రథాలు, ఇళ్ళు మరియు ఇతర పనులకు సహాయపడ్డాయి. రాతి వృత్తులు రాళ్ళను కత్తిరించడం మరియు పాలిష్ వేయడం అత్యంత సాంకేతిక వృత్తిగా మారింది. ఈ నైపుణ్యాన్ని సాంచిలోని స్థూపము మరియు అశోకుని రాతి స్తంభాలకు ఉపయోగించిరి. అత్యంత పాలిష్ చేసిన నున్నపు రాయిని ఈ పనిలో చూడవచ్చును.



సాంచి స్థూపము

11th_History_Telugu_Medium_Unit_4.indd 73 28-02-2023 13:46:09

బంగారము, వెండి నగలు, పరిమళ ద్రవ్యాలు, చెక్కబడిన దంతాలు మొదలగు అలంకరణ వస్తువులు అధికంగా ఉత్పత్తి చేయబడ్డాయి. ఔషధాలు, మందులు, మట్టిపాత్రలు, వార్నిష్‌లు, జిగుర్లు వంటి అనేక రకాల వస్తువులు మౌర్య సామ్రాజ్యంలో తయారు చేయబడినట్లు ఆధారములు లభించినవి. ఈ విధముగా ఆర్థిక వ్యవస్థ జీవించడానికి కావలసిన వాటిని ఉత్పత్తి చేయు స్థాయి నుండి మెరుగైన, వాణిజ్యపరమైన హస్తకళ వస్తువులను ఉత్పత్తి చేయు స్థాయికి వృద్ధి చెందినది.

చేతివృత్తి పరిశ్రమలు చాలా నగరములలో వంశపారంపర్యంగా అనుసరింపబడెను. సాంప్రదాయంగా ఆయా వృత్తులను తండ్రికి తర్వాత కుమారులు చేయుచుండిరి. హస్తకళాకారులు సాధారణంగా వ్యక్తిగతంగా పనులు చేయుచుండిరి. అయినను వస్త్రాలు మొదలైన ఇతర వస్తువులను ఉత్పత్తి చేయుటకు భవనము పోలిన వర్క్‌షాప్‌లు ఉండినవి. ప్రతి హస్తకళలకు ప్రముఖ (పముఖ) మరియు జేష్ఠ (పెద్ద) అనెడి నాయకులు ఉండిరి. వ్యాపారవేత్తలు ఒక శ్రేణిగా రూపొందారు. అందువల్ల ఉత్పత్తిలో వ్యక్తి కంటే సంస్థాగత గుర్తింపు ఎక్కువయ్యెను. శ్రేణుల మధ్య ఏర్పడే సమస్యలను "మహాసేతి" పరిష్కరించేవారు. నగరములలో హస్త కళాకృతుల ఉత్పత్తి సజావుగా సాగడానికి ఇది సహాయపడింది.

వాణిజ్యము (Trade)

వాణిజ్యం లేదా వస్తు మార్పిడి అనునది ఆర్థిక వైవిధ్యత మరియు వృద్ధికి సహజమైన సారూప్యత అవుతుంది. జీవనాధార అవసరాలను తీర్చినప్పుడు మిగులుకు ఉపయోగ విలువ లేదు. కావున, మిగులుకు మార్పిడి విలువ ఉంటే తప్ప, జీవనాధారానికి మించిన మిగులు ఉత్పత్తి వ్యర్థం. అందువలన ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా విస్తరించినప్పుడు అటువంటి విస్తరణ యొక్క ప్రయోజనాలను గ్రహించడంలో మార్పిడి ఒక ముఖ్యమైన భాగము అగును. ఒక గ్రామ మార్కెట్లో వస్తుమార్పిడి నుండి, ఒక జిల్లాలోని గ్రామాలు మరియు పట్టణాల మధ్య సుదూర భూభాగ వాణిజ్యంలో నగరాల మీదుగా మరియు ఇతర దేశాలకు సరిహద్దుల మీదుగా వాణిజ్యం జరుగుతుంది. మౌర్య సామ్రాజ్యం అందించినట్లుగా వాణిజ్యానికి అనుకూలమైన రాజకీయ వాతావరణం అవసరం. ఇది చాలా పెద్ద ప్రాంతములో శాంతి మరియు స్థిరత్వాన్ని నిర్ధారిస్తుంది. గంగా మైదానములోని నదులు ఉత్తర భారతదేశమంతటా వస్తువులను రవాణా చేయడానికి ప్రధాన మార్గంగా ఉన్నాయి. రహదారి ద్వారా వస్తువులు పశ్చిమ భూభాగానికి రవాణా చేయబడ్డాయి. దేశానికి ఉత్తర భాగంలోని నగర మార్గాలు ఆగ్నేయంలోని నగరాలు మరియు మార్కెట్లతో అనుసంధానించబడ్డాయి. నైరుతిలో రహదారి మార్గాలు విదిషా మరియు ఉజ్జయిని వంటి పట్టణాల గుండా వెళుతున్నాయి. వాయువ్య రహదారి మార్గం మౌర్య సామ్రాజ్యాన్ని మధ్య మరియు పశ్చిమ ఆసియాతో అనుసంధానించింది. ఓడల ద్వారా విదేశీ వాణిజ్యం కూడా జరిగెనని, వ్యాపారులు చేపట్టిన సుధీర్ఘ ప్రయాణాలను బౌద్ధ జాతక కథలు సూచిస్తాయి. సముద్ర మార్గాన వ్యాపారము బర్మా, మలయా ద్వీప సమూహం మరియు శ్రీలంకతో జరిగింది. అయితే ఓడలు చాలా చిన్నవి. కావున, తీరప్రాంతాన్ని ఆనుకొని ప్రయాణించి ఉండవచ్చును.

వ్యాపార సమూహాల గురించి మనకు పెద్దగా సమాచారము తెలియలేదు. సాధారణంగా, సుదూర వాణిజ్యానికి భద్రత కోసం ఒక కారవాన్‌తో కలిసి వర్తక బృందాలు ప్రయాణించేవి. కారవాన్ నాయకుడు 'మహాసార్థవాహ' అనబడెను. అడవులు



వెనుక వైపు అర్ధచంద్రాకార పర్వత చిహ్నం కలిగిన మౌర్యుల నాణెము



కర్షపాన – బిందుసారుడు

11th_History_Telugu_Medium_Unit_4.indd 74 28-02-2023 13:46:10

మరియు ఎడారి మార్గాలు ప్రతికూల వాతావరణంతో ఎల్లప్పుడూ ప్రమాదకరమైనవి. అర్థశాస్త్రం వాణిజ్యము యొక్క ప్రాముఖ్యతను మరియు దాని సున్నితమైన పనితీరును నిర్ధారిస్తుంది. రహదారుల నిర్మాణము మరియు మంచి స్థితిలో నిర్వహించడం ద్వారా వాణిజ్యం సులభతరం చేయబడినది. వస్తువులను రవాణా చేసేటప్పుడు, వస్తువుపై విధించు సుంకమును వసూలు చేయుటకు అన్ని వాణిజ్య మార్గములలో సుంకపు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. మోసాలను నివారించుటకు పట్టణ మార్కెట్లను మరియు హస్త కళాకారులను నిశితంగా పరిశీలించి నియంత్రించాలి. అర్థశాస్త్రము దేశీయ, విదేశీయ వాణిజ్యంలో విక్రయించే వ్యవసాయ ఉత్పత్తులు మరియు తయారు చేసిన వస్తువుల సుదీర్ఘ జాబితాను వివరించింది. వీటిలో భారతదేశములోని అనేక ప్రాంతాలు, చైనా, శ్రీలంక వంటి ప్రదేశాల నుండి వచ్చిన వస్త్రం, ఉన్ని, పట్టు, వాసన ద్రవ్యాలు, కలప, రత్నాలు, జంతువుల చర్మములు మొదలగునవి ఉండును. ఈజిప్టు ద్వారా పశ్చిమ దేశాలలో గల వాణిజ్య సంబంధాలను గ్రీకు ఆధారాలు వివరించాయి. నీలిమందు, ఏనుగు దంతాలు, తాబేలు బొప్పెలు, ముత్యాలు, సుగంధ ద్రవ్యాలు మరియు అరుదైన కలప వంటివి ఈజిప్టు దేశాలకు ఎగుమతి చేయబడినవి.

నాణెములు మరియు నగదు
(Coins and Currency)

నాణెముల వినియోగం గురించి తెలిసినప్పటికీ, ఆధునిక కాలమునకు పూర్వ ఆర్థిక వ్యవస్థల్లో వస్తు మార్పిడి పద్ధతి చలామణిలో ఉండింది. మౌర్య సామ్రాజ్యంలో వెండి నాణెములు (పాన) అధికముగా ఉపయోగించబడ్డాయి. ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో ముద్రిత నాణెములు కనుగొనబడ్డాయి. అయితే, వీటిలో కొన్ని మునుపటి కాలమునకు చెందినవిగా ఉండవచ్చును. ఈ విధముగా నాణెములు వాడుకలో ఉన్నప్పటికీ, మౌర్యుల ఆర్థిక వ్యవస్థ డబ్బుపై ఎంతవరకు ఆధారపడి ఉందో అంచనా వేయడం కష్టం.

పట్టణీకరణ ప్రక్రియ
(Process of Urbanisation)

వ్యవసాయ భూభాగంలో నగరాలు మరియు పట్టణాలను సృష్టించే ప్రక్రియను పట్టణీకరణం అందురు. పరిపాలనా ప్రధాన కార్యాలయంగాను, పుణ్యక్షేత్రములుగాను, షాపింగ్ కేంద్రాలగాను మరియు ముఖ్యమైన వాణిజ్య రహదారులకు సమీపంలో ఉండటం వంటి వివిధ కారణాల వల్ల పట్టణాలు అభివృద్ధి చెందాయి. పట్టణ నివాసాలు ఏ విధముగా గ్రామాలు లేదా గ్రామీణ నివాసాలకు భిన్నంగా ఉంటాయి? మొట్టమొదటగా నగరాలు మరియు పట్టణాలు తమకు కావాల్సిన సొంత ఆహారాన్ని ఉత్పత్తి చేయడం లేదు. తమ ప్రాథమిక ఆహార అవసరాలకు వ్యవసాయ మిగులుపై ఆధారపడి ఉన్నవి. పట్టణ ప్రాంతాల్లో చాలామంది నివసిస్తుండటం వలన జనసాంద్రత చాలా ఎక్కువగా ఉండును. వ్యవసాయేతర కార్మికులు, చేతి వృత్తివారు పని కోసం పెద్ద సంఖ్యలో నగరాలకు వస్తారు. అందువల్ల వారు వస్తువుల ఉత్పత్తికి మరియు వివిధ రకాల సేవలకు శ్రమను అందిస్తారు. వీరు తయారు చేసిన వస్తువులను తెచ్చి, వ్యవసాయ ఉత్పత్తులతో పాటు మార్కెట్‌లలో అమ్ముతారు. నగరాలలో వివిధ సేవా సంబంధిత కార్యకలాపాలలో పాల్గొనే వ్యక్తులు ఉంటారు. తమిళ సంఘ సాహిత్యం మరియు తమిళ ఇతిహాసాలు మధురై, కాంచీపురం మరియు పూంబుహార్ వంటి నగరాల గురించి వివరణాత్మక చిత్రాన్ని అందిస్తాయి. వివిధ రకాల వస్తువులను విక్రయించే ఇళ్ళు, వివిధ రకాల వస్తువులను అమ్మే వ్యాపారులతో మార్కెట్లు నిండిపోతున్నాయనే వాస్తవాన్ని ఇవి సూచిస్తాయి. ఈ సాహిత్య రచనలు కాలంతో కొంచెం వెనుకబడినప్పటికీ, ఆనాటి సాంకేతిక పరిజ్ఞానం పరంగా భిన్నంగా లేదు. దీనిని నగర జీవన విధానానికి ఖచ్చితమైన వర్ణనగా తీసుకొనవచ్చును. మౌర్యుల సమకాలీన నగరముల దృశ్యాల చిత్ర ప్రాతినిధ్యం సాంచి శిల్పాలందు కనుగొనబడెను. ఇది రాజ పర్యటనను సూచించుచున్నది. నగరాలలో రహదారులు, బహుళ అంతస్తుల భవనాలు, ప్రజల సమూహములు చిత్రీకరించబడ్డాయి.

సా.శ.పూ. 6వ శతాబ్దంలో పట్టణీకరణం

వ్యవసాయానికి పునాది ఏర్పరచుటయే పట్టణీకరణకు అవసరం. ఇది సింధు గంగా మైదానంలో ఉద్భవించింది. హస్తినాపురం, అయోధ్య

11th_History_Telugu_Medium_Unit_4.indd 75 28-02-2023 13:46:10

వంటి నగరాల సూచనలు ప్రారంభ కాలం నుండి కనబడుచున్నవి. సా.శ.పూ. ఆరవ శతాబ్దం కాలంలో నదీతీర ప్రాంతములలో పట్టణీకరణ గంగా, యమున బేసిన్ వరకు వ్యాపించింది. కౌశాంబి, భిటా, వైశాలి, రాజగృహం వంటి అనేక క్రొత్త నగర కేంద్రాలు ప్రస్తావించబడ్డాయి. బుద్ధుని బోధనలన్నియు పట్టణ ప్రాంతాలలోనే జరిగాయని తెలియుచున్నది. వ్యవసాయ విస్తరణ, వరిసాగు, నదీ డెల్టా ప్రాంతములు వ్యవసాయానికి అనుకూల పరిస్థితులను కల్పించుట వలన నగరాలు సృష్టించబడ్డాయి. జీవ నదుల నుండి లభించు నీటి ఆధారంగా సారవంతమైన భూములలో రెండు పర్యాయములు వరిని ఉత్పత్తి చేయడానికి వీలు కల్పించాయి. దీనివలన నగరములకు కావలసిన పెద్ద మొత్తములో వ్యవసాయ మిగులు సాధ్యమైనది. నగరములోను, గ్రామములోను ఇనుప సాంకేతిక పరిజ్ఞానము ఆర్థిక వ్యవస్థలో పెద్ద ప్రభావమును చూపించింది. మగధ విస్తరించినప్పుడు ఉజ్జయిని వంటి పలు మాగాణాలు ఆ సామ్రాజ్యంలో కలుపబడినది.

గృహ నిర్మాణం మరియు పట్టణ ప్రణాళిక (Housing and Town Planning)

పట్టణాలు సాధారణముగా నదీతీరంలో అమరి ఉండేవి. రవాణా సౌలభ్యము కొరకు ఈ విధముగా ఏర్పాటు చేయబడి ఉండవచ్చు. వీటి చుట్టూ కందకాలు ఉండేవి. రక్షణ కోసం కోట గోడలు నిర్మించారు. ఇందులో ప్రభుత్వ ధనం కలిగి ఉన్న ఖజానాలు ఉన్నందువలన, వ్యాపార కేంద్రాలైనందువలన, ప్రజలు, వ్యాపారులు ధనవంతులుగా ఉండినందువలన, ఎప్పుడైనను ఈ నగరాలపై దాడి చేసే ప్రమాదం ఉందని గ్రహించారు. ఈ నగరముల సంపద అధికమైనప్పుడు బంకమన్ను, ఇటుకలతో లేదా కాల్చిన ఇటుకలతో కట్టబడి, గృహముల నాణ్యత పెంచబడినది. నగరములలో మురుగు కాలువలు, నీటి గొట్టపు బావులు మరియు బంక మట్టి గుంటలు, అదే విధముగా ఆరోగ్యం మరియు గృహ వసతులు ఉండెను. మునుపటి కాలం కంటే మౌర్యుల కాలంలో జీవన విధానం మెరుగై ఉండినదని త్రవ్వకాలలో తేలింది. ఇండ్లు ఇటుకలతో నిర్మించబడ్డాయి. నగరాలలో మురుగునీటి గుంటలు ఉండేవి. వివిధ రకాల ఇనుప వస్తువుల వాడకం పెరిగింది.

పాటలీపుత్ర నగరము

పాటలీపుత్రము మౌర్య సామ్రాజ్యం యొక్క రాజధాని. ఇది గంగా మరియు సోన్ నదుల సంగమ ప్రాంతము వద్ద నిర్మించబడిన సమాంతర చతుర్భుజ ఆకారము కలిగిన అతిపెద్ద సంపన్న నగరముగా వర్ణించబడినది. ఇది 14 కిలోమీటర్ల కంటే ఎక్కువ పొడవు మరియు రెండున్నర కిలోమీటర్ల వెడల్పుతో ఉంటుంది. వెలుపల భద్రత కోసం చెక్కతో అమర్చిన గుండ్రని గోడ ఉండేది. శత్రువులపై బాణాలు వేయడానికి దానిలో అక్కడక్కడ రంధ్రాలు ఉన్నాయి. నగరమునకు 64 ద్వారాలు, 570 పర్యవేక్షణా గోపురములు ఉండెను. గోడ వెలుపల వెడల్పైన, లోతైన కందకము ఉండేది. నదుల నుండి కందకమునకు నీరు తీసుకొచ్చేవారు. రక్షణ కోసం, మురుగు నీటి కోసం కందకము ఉపయోగపడినది. నగరము లోపల చాలా అందమైన కోటలు ఉన్నాయి. దీని జనాభా సంఖ్య అధికముగా ఉండును. నగరాన్ని 30 మందితో కూడిన సభ్యుల సంస్థ నిర్వహించింది. అశోకుడు ఇక్కడ అనేక స్తంభాలతో వేదికను నిర్మించి నగర వైభవాన్ని పెంచెను.

కళలు మరియు సంస్కృతి

మౌర్యుల కాలానికి చెందిన అనేక కళాకృతులు మరియు సాహిత్యము కాలగర్భంలో కలిసిపోయాయి. మౌర్య కాలంలోని సంస్కృత భాష సాహిత్యము, వ్యాకరణ ఉపాధ్యాయుడైన పాణిని (సా.శ.పూ. 500 సం॥) రచనల వలన, నందుల సమకాలీనుడు, పాణిని గ్రంథమునకు వ్యాఖ్యానము వ్రాసిన కాత్యాయనుడు వలన వృద్ధి చెందెను. జైన, బౌద్ధ సాహిత్యములు ఎక్కువగా పాలి భాషలో వ్రాయబడ్డాయి. ఈ కాలంలో సంస్కృతంలో చాలా సాహిత్య రచనలు వ్రాసినట్లు తెలుస్తోంది. తర్వాతి రచనలలో ఇవి ప్రస్తావించబడినప్పటికీ, అవి మనకు అందుబాటులో లేవు.

అర్థశాస్త్రం ఈ కాలంలోని ప్రదర్శన కళలను, సంగీత వాయిద్యాలను, గాయకులను, సంగీత నృత్యములను మరియు నాటకములను సూచిస్తుంది. ఆభరణాలు, దంతపు శిల్పాలు, కొయ్యబొమ్మలు

11th_History_Telugu_Medium_Unit_4.indd 76 28-02-2023 13:46:10

మరియు రాతి శిల్పాలు వంటి విలాస వస్తువులు మౌర్యుల కళా విశిష్టతకు తార్కాణములు.

అనేక మతాలు, కులాలు మరియు వర్గాలు మౌర్య సమాజంతో సహజీవనం చేశాయి. వాటి మధ్య ప్రత్యక్ష విభేదాలు లేదా తేడాలు ఉండుటకు ఎలాంటి సూచనలు లేవు. ఈ కాలంలోనే అనేక ప్రాంతాలలో (ప్రాచీన తమిళనాడుతో సహా) వేశ్యలకు (courtesans) సామాజిక సోపానక్రమంలో ప్రత్యేక స్థానం కల్పించారు. వారి సేవా సహకారములు ఎంతో విలువైనవి.

మౌర్య సామ్రాజ్య పతనము (Decline of the Mauryan Empire)

- అశోకుని వారసులు బలహీనులుగాను, అసమర్థులుగాను ఉన్నందువలన, కేంద్రీకృత మౌర్య పరిపాలన అధిగమించలేనిదిగా మారింది. బలహీనమైన కేంద్ర పరిపాలన, మారుమూల ప్రాంతాల మధ్య సమాచార అంతరాలు ఏర్పడుట వలన స్వతంత్ర / స్వయంప్రతిపత్తి కలిగిన రాజ్యాల పుట్టుకకు కారణమయ్యెను.
- అశోకుని మరణం తరువాత సామ్రాజ్యము రెండుగా విడిపోయింది. ఇది వాయువ్య దిశ నుండి ఇండో-గ్రీకులు, శకులు మరియు కుషాణులు భారతదేశంపై దండయాత్ర చేయడానికి దారితీసింది.
- మౌర్య సామ్రాజ్యము యొక్క చివరి చక్రవర్తి బృహద్రథుడు అతని సైన్యాధిపతియైన పుష్యమిత్ర శుంగుడు (సా.శ.పూ. 185) చేత హత్య చేయబడ్డాడు. తర్వాత పుష్యమిత్ర శుంగుడు శుంగ వంశ పాలనను స్థాపించాడు. శుంగ వంశము సుమారు వంద సంవత్సరాలకు పైగా భారతదేశాన్ని పరిపాలించెను.

సారాంశము

- కాలక్రమేణ గణ – సంఘములు అతిపెద్ద 16 మహాజనపదములుగా మారింది. దీనిలో మగధ మిక్కిలి శక్తివంతమైనది.
- మగధ యొక్క మొదటి చక్రవర్తి బింబిసారుడు. అతనికి తర్వాత అతని కుమారుడు అజాతశత్రువు రాజ్యమేలెను. మహాపద్మనందుడు నంద వంశమును స్థాపించెను.
- సా.శ.పూ. 326 లో అలెగ్జాండర్ వాయువ్య భారతదేశముపై దండయాత్ర చేయడం పాశ్చాత్య వాణిజ్యానికి దారితీసింది. అలెగ్జాండర్ మరణము తరువాత చంద్రగుప్తుడు మౌర్య సామ్రాజ్యమును స్థాపించెను.
- మౌర్య చక్రవర్తులలో చంద్రగుప్తుడు, బిందుసారుడు, అశోకుడు అను ముగ్గురు చక్రవర్తులు కేంద్రీకృత రాజ్యాన్ని స్థాపించిరి. వారి పరిపాలన గూర్చి అర్థశాస్త్రము మరియు ఇండికా గ్రంథములలో వివరించబడింది.
- ఈ కాలంలో వాణిజ్యం ఎక్కువ అభివృద్ధి చెందినందువలన, మౌర్య సామ్రాజ్యము భారతీయ చరిత్రలో కొత్త శకానికి దారితీసింది.
- మౌర్య సామ్రాజ్యం దేశ విస్తరణ మరియు సంఘటితం చేసే పాత సాంప్రదాయాన్ని కొనసాగించినది. ఆ సమయంలో విప్లవాత్మక మార్పు కోసం అశోకుడు అధికారులను మరియు ప్రజలను "ధర్మం" ను అనుసరించాలని మరియు హింస నుండి విముక్తి చెంది మంచి జీవితాన్ని గడపాలని కోరినట్లు తెలియుచున్నది.
- సాంకేతికత, ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధిని కేంద్రంగా చేసుకొన్న ఒక గొప్ప ఆధునిక రాజ్యాన్ని మౌర్య సామ్రాజ్యం సృష్టించింది. ఈ కారణంగా మౌర్య సామ్రాజ్యం భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించింది.

మూల్యాంకనము

NM1Q9

I. సరియైన జవాబును ఎన్నుకొనుము.

1. అశోకుని స్తంభ శాసనాల్లో బ్రాహ్మి లిపిని కనిపెట్టినవాడు _____.

అ) థామస్ సాండర్స్

ఆ) జేమ్స్ ప్రిన్సెప్

ఇ) సర్ జాన్ మార్షల్

ఈ) విలియం జోన్స్

11th_History_Telugu_Medium_Unit_4.indd 77 28-02-2023 13:46:10

2. మగధ యొక్క మొదటి చక్రవర్తి హార్యాంక వంశమునకు చెందిన _____.

అ) బింబిసారుడు ఆ) అజాతశత్రువు

ఇ) అశోకుడు ఈ) మహాపద్మనందుడు

3. శ్రీలంకలో లభించిన పాలి భాషలో వ్రాయబడిన _____ అను గ్రంథము మౌర్యుల చరిత్రను గురించి తెలుసుకొనుటకు ముఖ్యమైన ఆధారమగును.

అ) మహావంశము ఆ) దీపవంశము

ఇ) బ్రాహ్మణికాలు ఈ) ముద్రారాక్షసం

4. _____ అను విశాఖదత్తుని నాటకం చంద్రగుప్తుడు మగధ సామ్రాజ్య సింహాసనాన్ని అధిరోహించినట్లు తెలుపుచున్నది.

అ) ముద్రారాక్షసము ఆ) రాజతరంగిణి

ఇ) అర్థశాస్త్రం ఈ) ఇండికా

5. మెగస్తనీసు రచించిన _____ చంద్రగుప్తుని రాజదర్బారు మరియు అతని పరిపాలనను వివరించును.

అ) ఇండికా ఆ) ముద్రారాక్షసం

ఇ) అష్టాధ్యాయి ఈ) అర్థశాస్త్రం

6. _____ మంచి పరిపాలనకు మార్గదర్శి అయిన గ్రంథము.

అ) అర్థశాస్త్రం ఆ) ఇండికా

ఇ) రాజతరంగిణి ఈ) ముద్రారాక్షసం

II. క్లుప్తంగా జవాబులిమ్ము.

1. బింబిసారుడు ఏ విధముగా మగధ సామ్రాజ్యమును విస్తరించెను?
2. మహా పద్మనందుని గురించి వ్రాయుము.
3. ఏ కారణము వలన అలెగ్జాండర్ పోరస్‌కు తిరిగి సింహాసనమును ఇచ్చెను?
4. కేంద్రీకృత రాజ్యం యొక్క ముఖ్య లక్షణాలు ఏమిటి?
5. మౌర్య రాజ్యమును గురించి అధ్యయనం చేయుటకు ఉపయోగపడే సాహిత్య ఆధారములను వ్రాయుము.
6. అలెగ్జాండర్ దండయాత్ర ఏవిధముగా భారతదేశ చరిత్రలో మలుపును ఏర్పరచింది?

III. సంక్షిప్త రూప జవాబులిమ్ము.

1. పురావస్తు పరిశోధనల ద్వారా వెల్లడైన విధంగా నగరం యొక్క లక్షణాలను పేర్కొనుము.
2. గంగా మైదానములో వెలసిన ఏకాధిపత్య రాజ్య లక్షణాలను వివరింపుము.
3. భారతదేశముపై అలెగ్జాండర్ దండయాత్ర ప్రభావాలను పేర్కొనుము.
4. అశోకుని కళింగ దండయాత్ర గురించి నీకు ఏమి తెలుసు?
5. మౌర్యుల కాలంలో విస్తృతమైన వస్త్ర వాణిజ్యమును గురించి వివరించుము.
6. భారతదేశం మరియు పశ్చిమ ఆసియా, మధ్య ఆసియా మధ్య వర్తకం చేసిన వస్తువుల గురించి ఒక గమనిక వ్రాయుము.

IV. వివరణాత్మక జవాబులిమ్ము.

1. మౌర్య సామ్రాజ్యమును గురించి అధ్యయనం చేయుటకు తోడ్పడు ఆధారములను వివరించుము.
2. మౌర్యుల పాలనలోని ముఖ్యాంశములను వివరించుము.
3. భారతదేశంపై పర్షియన్‌ల ప్రభావం గురించి వివరించుము.
4. అశోకుని శాసనములను గూర్చి ఒక జ్ఞాపిక వ్రాయుము.

కృత్యము

1. అశోకుని శాసనాల్లోని సమాచారము గురించి ఒక చార్ట్ తయారు చేయుము.
2. కళింగ దండయాత్ర ఫలితాలను గురించి చర్చించుము
3. ప్రస్తుత పరిపాలన వ్యవస్థతో మౌర్యుల పరిపాలనా వ్యవస్థను పోల్చుము.
4. సాంచి–సారనాథ్ స్తంభములు, మగధ మరియు మౌర్య చక్రవర్తుల చిత్రములతో ఒక చిత్ర సంపుటి (ఆల్బం) తయారుచేయుము.

పరిశీలనా గ్రంథాలు

1. A.L. Basham, *The Wonder That Was India: A Survey of the History and Culture of the Indian Sub-continent*

11th_History_Telugu_Medium_Unit_4.indd 78 28-02-2023 13:46:10

before the Coming of the Muslims, Picador, 2004.
2. Abraham Eraly, *Gem in the Lotus: The Seeding of Indian Civilization*, Penguin, 2000.
3. B.M. Barua, *The Ajivikas*, University of Calcutta, 1920.
4. D.N. Jha, *Ancient India in Historical Outline*, Manohar, New Delhi, 2010.
5. Dhammika, Ven. S. *The Edicts of King Ashoka – an English Rendering*. 1993/94.
6. John Keay, *India*: A *History*. 2000.
7. K.A. Nilakanta Sastri, (ed.) *The Age of the Nandas and Mauryas* (reprint), 1996.
8. Romila Thapar, *Ashoka and the Decline of the Mauryas* (rev. ed.), 1997.
9. Romila Thapar, *The Penguin History of Early India: From the Origins to AD 1300,* Penguin Books, 2002.
10. S. Radhakrishnan, *Indian Philosophy, vol. 1,* George, Allen & Unwin, London
11. Upinder Singh, *A History of Ancient and Early Medieval India: From the Stone Age to the 12th Century,* Pearson, Delhi, 2008.
12. Wm. Theodore D. Bary, ed., *Sources of Indian Tradition, vol. 1,* Columbia University Press, New York, 1958.

అంతర్జాల వనరులు

1. http://www.philtar.ac.uk/encyclopedia/hindu/ascetic/ajiv.html
2. http://www.columbia.edu/itc/religion/f2001/edit/docs/samannaphala.pdf

పదకోశము

antithetical	contrasting	విరుద్ధమైన
inciting	inducing	ప్రేరేపించడం
acrimonious	bitter	క్రూరమైన
manoeuvring	planned action	యుక్తి
adversary	enemy	విరోధి
negate	nullify	నిరాకరించడం
proselytizing	attempt to convert one's religion	మతమార్పిడి
empathetic	showing concern for others	తాదాత్మ్యం

11th_History_Telugu_Medium_Unit_4.indd 79 28-02-2023 13:46:10

అధ్యాయము

5

దక్షిణ భారతదేశంలో సామాజిక క్రమవికాసం

అభ్యసన లక్ష్యాలు

- సా.శ.పూ 3 నుండి సా.శ.5వ శతాబ్దానికి మధ్య దక్షిణ భారతదేశంలో రూపొందిన సామాజిక మరియు రాజకీయ పరిణామాలను అర్థం చేసుకొనుట.

పరిచయం

సా.శ.పూ 1వ శతాబ్దంలో దక్కన్ ప్రాంతమునందలి ప్రస్తుత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర భూభాగాల్లో శాతవాహనులు బలమైన సామ్రాజ్యాన్ని స్థాపించిరి. దక్షిణ భారతదేశంలోని చేర, చోళ, పాండ్య రాజులు శాతవాహనులకు సమకాలికులు. అయితే సా.శ.పూ. 3వ శతాబ్దానికి చెందిన అశోకుని శాసనాల్లో తమిళ రాజుల (3 రాజ్యాలు) చిహ్నాలు ఉండడం వలన, శాతవాహనుల కంటే రెండు శతాబ్దాలకు ముందే తమిళ రాజులు పాలనకు వచ్చినట్లు చెప్పవచ్చును. దక్కన్ మరియు తమిళ రాజ్యాల్లోని కొన్ని రాజకీయ మరియు సామాజిక పరిణామాలు పలు సారూప్యాలతో పాటు వ్యత్యాసాలను కూడా కలిగి ఉండినవి.

ఆధారాలు (Sources)

పురావస్తు ఆధారాలు (Archaeological)

- పూర్వ చారిత్రక యుగానికి చెందిన సమాధులు, ప్రదేశాలు.
- అరికమేడు, కొడుమనల్, ఆలంగుడి మరియు ఉరైయూర్ పురావస్తు త్రవ్వకాలలో బయటపడిన ఓడరేవులు, నిర్మాణ అవశేషాలు మొదలగునవి.
- స్థూపములు మరియు చైత్యాలను కలిగియున్న ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటకలోని బౌద్ధ క్షేత్రాలు (అమరావతి, నాగార్జునకొండ మొ॥)

స్థూపములు: బంకమట్టితో నిర్మితమైన పొడవాటి నిర్మాణము స్థూపం. మరణించిన వారి అస్థికలు ఉంచబడి, దానిపై స్థూపం కట్టబడెను. బుద్ధుని పవిత్ర అస్థికలు ఉంచిన సమాధిపై బౌద్ధ స్థూపములు నిర్మించబడెను. బుద్ధుని అస్థికలు ఉంచిన ఎనిమిది పవిత్ర స్థలాల్లో, బౌద్ధ స్థూపములు నిర్మించబడెను. స్థూపం యొక్క పైభాగంలోని అర్ధచంద్రాకృతి విశ్వముగా, బుద్ధ ప్రతిమ ఆధ్యాత్మిక ప్రపంచానికి రారాజుగా భావించబడెను. స్థూపము చుట్టూ ప్రదక్షిణ చేయుటకు మార్గము ఏర్పరచబడి ఉండును.

నాణెములు (Numismatic)

- ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలందు శాతవాహనులు మరియు శాతవాహనులకు ముందు కాలంనాటి రాజులకు చెందిన నాణెములు.
- చేర, చోళ, పాండ్యులు మరియు సంఘ కాలపు సామంతరాజుల నాణెములు.
- రోమనుల రాగి, వెండి మరియు బంగారు నాణెములు.

లిఖిత ఆధారాలు (Epigraphic)

- ఆంధ్ర –కర్ణాటక ప్రాంతాల్లో లభించిన ప్రాకృత భాషలో వ్రాయబడిన అశోకుని శాసనాలు.
- తమిళనాడు మరియు కేరళలో మాంగుళం, జాంబై మరియు పుగలూర్ గుహల్లోని తమిళ–బ్రాహ్మీ లిపి శాసనాలు.

11th_History_Telugu_Medium_Unit_5.indd 80 28-02-2023 13:46:16

- ఆంధ్రప్రదేశ్‌లో లభించిన శాతవాహనుల శాసనాలు మరియు బౌద్ధ శాసనాలు.
- తమిళనాడులో మరియు భారతదేశానికి వెలుపల బెరినికే, ఖుషిర్ అల్ ఖాదిం (ఈజిప్టు) వంటి ప్రాంతాల్లో లభ్యమైన మట్టి పాత్రలు మరియు కంకణాలపై గల లఘు శాసనాలు.

సాహిత్య ఆధారాలు (Literary)

- సంఘ కాలంనాటి మరియు సంఘ కాలానికి తర్వాతి తమిళ రచనలు.
- ఆర్థిక వ్యవస్థ మరియు రాజ్య వృత్తులను గురించి కౌటిల్యుడు రచించిన 'అర్థశాస్త్రం'.
- ఆంధ్రులు మరియు శాతవాహనుల వంశ పాలనను గురించి తెలియజేయు పురాణాలు.
- 'మహావంశం' వంటి బౌద్ధ చారిత్రక గ్రంథాలు.
- శాతవాహనరాజు హాలుడు ప్రాకృత భాషలో రచించిన 'గాథా సప్తశతి'.

ప్రాచీన తమిళ సాహిత్యం (Classical Tamil Literature)

ప్రాచీన తమిళ సాహిత్యం తొళ్‌కాప్పియం, ఎట్టు తొగై (Eight anthologies), పత్తుపాట్టు (Ten Idylls) మొదలగు సాహిత్య గ్రంథాల యొక్క సమ్మేళనం. అత్యంత ప్రాచీన తమిళ వ్యాకరణము 'తొళ్‌కాప్పియం' పద్య కావ్యాలను మాత్రమే కాకుండా, నాటి కాలపు సమాజం మరియు సంస్కృతిని గురించి వివరించుచున్నది. పదినెన్ కీళ్ కనక్కు (18 minor works) మరియు ఐంపెరుం కాప్పియంగల్ (Five Epics) సంఘ యుగ తర్వాతి కాలానికి (సా.శ.4–6వ శతాబ్దం) చెందినవి. ఇవి నాటి కాలపు విభిన్నమైన సామాజిక మరియు సాంస్కృతిక అమరికను తెలియజేస్తున్నాయి.

విదేశీ రచనలు (Foreign Notices)

క్రింద ఉదహరించిన గ్రీకు మరియు లాటిన్ ఆధారాలు సుదూర ప్రాంతాల సాంస్కృతిక మరియు వాణిజ్య సంబంధాలను గురించి తెలియజేస్తున్నాయి.

- 1వ శతాబ్దానికి చెందిన ప్రాచీన గ్రీకు గ్రంథం 'పెరిప్లస్ ఆఫ్ ఎరిత్రియన్ సీ'.
- 1వ శతాబ్దంలో ప్లినీ ద ఎల్డర్ రచించిన 'నేచురల్ హిస్టరీ'.
- 2వ శతాబ్దంలో టాలమీ రచించిన 'జాగ్రఫీ'.
- "ప్యుటింగేరియన్ టేబిల్" అని పిలువబడు ఒక రోమన్ భూ పటము.

సంఘ కాల కవయిత్రులు: సంఘ సాహిత్య సంపుటిని రూపొందించిన 450 మంది కంటే ఎక్కువ సంఖ్యలోని కవులందు దాదాపు 30 మంది కవయిత్రులు (మహిళా కవులు) ఉండిరి. వీరు 150 కంటే ఎక్కువ పద్యాలను రచించిరి. వీరిలో అత్యంత ప్రసిద్ధి చెందిన వారు 'అవ్వయారు'. మిగిలినవారిలో అల్లూరు నాన్‌ముల్లైయార్, కాక్కైపాడినియార్, కవర్‌పెందు, నల్‌వెల్లియార్, ఒక్కూర్ మాసాత్తియార్ మరియు పారిమకళిర్ మొదలగువారు పేర్కొనదగిన తమిళ కవయిత్రులు.

ఎట్టుతొగై మరియు పత్తుపాట్టు సంకలనాల్లో 2400 పద్యములు ఉన్నాయి. 3 నుండి 800 పంక్తులు నిడివి కల్గిన ఈ పద్యాలను పానర్ మరియు పులవర్ స్వరపరిచిరి.

ఎనిమిది నీతి పద్య గ్రంథములు (ఎట్టుతొగై): 1. నట్రినై; 2 కురుంతొగై; 3 ఐంగురునూరు; 4 పదిట్రుప్పత్తు; 5. పరిపాడల్; 6. కలితొగై; 7. అగనానూరు; 8. పురనానూరు.

పది కావ్య గీతికలు (పత్తుపాట్టు): 1 తిరుమురుగాట్రుప్పడై; 2 పొరునారాట్రుప్పడై; 3 సిరుపానాట్రుప్పడై; 4. పెరుంపానాట్రుప్పడై; 5 ముల్లైపాట్టు; 6 మధురై కాంజి; 7 నెడునల్వాడై; 8 కురింజిపాట్టు; 9 పట్టినపాలై; 10. మలైపడుకడం

పద్దెనిమిది లఘు కావ్యాలు (పదినెన్ కీళ్‌కనక్కు): సంఘయుగ తరువాతి కాలానికి చెందిన ఈ పద్దెనిమిది రచనలు నీతిని మరియు విలువలను బోధిస్తాయి. వీటిలో అత్యంత అగ్రగణ్య రచనలు తిరుక్కురళ్ మరియు నాలిడియార్.

శిలప్పదిగారం మరియు మణిమేఖలై అనబడు రెండు ముఖ్యమైన తమిళ ఇతిహాసాలు ప్రాచీన సమాజం యొక్క సంస్కృతి మరియు మత చరిత్రను తెలియజేస్తాయి.

11th_History_Telugu_Medium_Unit_5.indd 81 28-02-2023 13:46:16

5.1 మౌర్యుల కాలంలో దక్షిణ భారతదేశము (South India during Mauryan times)

దక్షిణ భారతదేశంలోని రాజకీయ పరిస్థితులను గురించి మొట్టమొదటగా అశోకుని శాసనాలు (సా.శ.పూ 270 – 30) తెలియజేశాయి. అశోకుని రెండవ శిలాశాసనం చోళ, పాండ్య, కేరళపుత్ర మరియు సత్యపుత్ర వంటి మౌర్య సామ్రాజ్యానికి పొరుగున ఉన్న రాజ్యాలను గురించి తెలిపెను. మౌర్య సామ్రాజ్యంలో రెండు రకాల వైద్య చికిత్సలు అందించిరి. అనగా మానవులకు మరియు పశువులకు కూడా వైద్యం అందించబడెను. నాటి మౌర్య సామ్రాజ్యంలో నేటి ఉత్తర కర్ణాటక ప్రాంతం మరియు ఆంధ్రప్రదేశ్‌లు ఉండెననియూ, తమిళ రాజ్యాలు స్వతంత్ర్య పొరుగు రాజ్యాలనియూ రెండవ శాసనం పేర్కొనుచున్నది.

మౌర్యుల అధికారం క్షీణించిన పిదప, శాతవాహనుల పాలన ప్రారంభానికి ముందు కాలంలో పలు స్వతంత్ర రాజ్యాలు పుట్టుకొచ్చాయి. ఈ రాజులను గురించి అధిక సమాచారం లభించక పోయినప్పటికీ, వారి కాలంనాటి నాణెములు మరియు శాసనాల ద్వారా వారు చిన్న భూభాగాలను పరిపాలన చేయుచుండిరనుట స్పష్టంగా తెలియుచున్నది.

5.2 శాతవాహనుల కాలంలో దక్షిణ భారతదేశం

సా.శ.పూ. 1వ శతాబ్దంలో శాతవాహనులు దక్కనులోకి ప్రవేశించారు. వీరు ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక మరియు మధ్యప్రదేశ్ ప్రాంతాలను పరిపాలించిరి. ఇటీవలి పురావస్తు ఆధారాల ప్రకారం, తొలుత శాతవాహనులు తెలంగాణ ప్రాంతాన్ని పాలించిరి. తర్వాత గోదావరి నదీ పరివాహక ప్రాంతంలోని ప్రతిష్టాన్ (మహారాష్ట్రలోని పైఠాన్) రాజధానిగా మహారాష్ట్రను పాలించిరి. దీనికి తర్వాత కోస్తాంధ్ర స్వాధీనానికి తూర్పుగా పయనించిరి. ప్లినీ' రచనల ప్రకారం నాటి ఆంధ్రదేశంలో చుట్టూ ప్రాకారాలు కల్గిన 30 పట్టణాలు, భారీ సంఖ్యలోని కాల్బలము, గజబలం మరియు గుర్రపు బలగాలు ఉండెను.



11th_History_Telugu_Medium_Unit_5.indd 82 28-02-2023 13:46:18

శాతవాహన రాజులలో గొప్పవాడు గౌతమీపుత్ర శాతకర్ణి. ఇతడు శక రాజు 'నహపన'ను ఓడించి, నాణెములపై నహపన చిత్రాన్ని తొలగించి తన చిత్రాన్ని ముద్రించెను. ఇతని తల్లి గౌతమీ బాలశ్రీ పొందుపరచిన నాసిక్ శాసనంలో "గౌతమీపుత్ర శాతకర్ణి శకులు, పల్లవులు మరియు యవనులను ఓడించెన"ని పేర్కొనెను. ఇతడు వేదాల్లో చెప్పబడిన అత్యంత ప్రతిష్టాకరమైన "అశ్వమేధ యాగము"ను కూడా నిర్వహించెను.



వశిష్ఠీపుత్ర పులుమాయి

గౌతమీపుత్ర శాతకర్ణికి తర్వాత రాజైన అతని కొడుకు వశిష్ఠీపుత్ర పులుమాయి శాతవాహన సామ్రాజ్య సరిహద్దులను విస్తరించెను. ఇతడు ప్రవేశపెట్టిన ముద్రిత నాణెములు దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాల్లో లభించాయి. శాతవాహన రాజులలో మరో గొప్పవాడైన రాజు యాజ్ఞశ్రీ శాతకర్ణి. ఇతడు అతని కాలంలోని విదేశీ వాణిజ్యాన్ని సూచించెడి విధంగా నాణెములపై ఓడ (నౌక) ప్రతిమను ముద్రించెను.

శాతవాహన రాజు హాలుడు 700 శృంగార పద్య కావ్యాలతో గాహ సత్తసాయి (*Gaha Sattasai*) (సంస్కృతంలో గాథాసప్తశతి) అను గ్రంథాన్ని రచించెను. మహారాష్ట్ర ప్రాకృత లిపిలోని ఈ గ్రంథము తమిళ సంఘకాల కావ్యములందలి ఇతివృత్తాలకు దగ్గరి సంబంధాన్ని కలిగి ఉంది.

సా.శ.3వ శతాబ్దం చివరి కాలానికి శాతవాహనుల సామ్రాజ్యం పతనమై, ఇక్ష్వాకుల పాలన ప్రారంభమైంది. దీనికి తర్వాత ఆంధ్ర రాజ్యంలో పల్లవులు, ఉత్తర కర్ణాటకలో కడంబాలు పాలించారు.

శాతవాహనుల కాలం – ముఖ్యత్వం
(Importance of Satavahana Period)

'భూదానం' అనునది శాతవాహనుల కాలంలోని ప్రధాన అభివృద్ధి అగును. ఈ భూదానమును స్వీకరించిన వారిలో బౌద్ధ భిక్షువులు మరియు బ్రాహ్మణులే ఎక్కువ. బౌద్ధ భిక్షువులకు దానంగా ఇవ్వబడిన భూములకు భూమిశిస్తు మినహాయింపు ఇవ్వబడెనని నానేఘాట్ శాసనాల ద్వారా తెలియుచున్నది. తద్వారా ప్రారంభ కాలంలో మత గురువులు అత్యున్నత హోదాను కలిగి యుండిరనుటను మనం గ్రహించవచ్చును. ఈ భూదానాలు సొంత భూములుండి, వ్యవసాయం చేయని భూస్వాములు ఒక సమూహంగా రూపొందుటకు దోహదపడింది. ఇది భూమిని ఆధారంగా చేసుకున్న సామాజిక సోపానక్రమం మరియు సామాజిక వ్యత్యాసాలు (వర్గాలు) రూపొందడానికి దారితీసింది.

ప్రారంభంలో దక్కనులోని ప్రధాన భూభాగాలు కలిగిన పెద్ద రాజ్యం రూపొందించబడెను. బుద్ధుని స్మారకార్థం రాతిని తొలిచి నిర్మించిన పలు గుహాలయాలు కొంకణ తీర ప్రాంతమునందలి వాణిజ్య మార్గాల్లో నిర్మించబడ్డాయి. ఈ కాలంలో ఇండియా–రోమన్ దేశాల మధ్య విస్తృతంగా వాణిజ్య సంబంధాలు రూపొందియుండెను.



నానేఘాట్ శాసనము

5.3 సంఘ యుగము (The Sangam Age)

సాధారణ శక యుగ ప్రారంభానికి ముందుగా మూడు శతాబ్దాలు, సాధారణ శకంలోని తొలి మూడు శతాబ్దాలకు మధ్య కాలమును (సా.శ.పూ. 3 నుండి సా.శ 3వ శతాబ్దం వరకు) 'సంఘ యుగము' అని విస్తృతంగా వ్యవహరించుచున్నారు. ఈ కాలానికి చెందిన వివరాలు 'సంఘ సాహిత్యం' ద్వారా లభించాయి. లిఖిత ఆధారాలను ఒకవైపు ఉంచి, పురావస్తు ఆధారాలను పరిశీలించినచో, మనం విశ్వసిస్తున్న సంఘ యుగ కాలం ఇంకా రెండు శతాబ్దాలు ముందుగానే రూపొందెనని చెప్పగలము. సాధారణంగా సంఘ యుగ కాలమును తమిళనాడు యొక్క చరిత్రకు ప్రారంభ కాలముగా పరిగణిస్తారు.

11th_History_Telugu_Medium_Unit_5.indd 83 28-02-2023 13:46:19

మూవేందర్ (The Muvendar)

సా.శ.పూ. మూడవ శతాబ్దం నాటికి ముందు తమిళ పాలక రాజ్యాలను గురించి అశోకుడు గుర్తించి యుండిననూ, క్రీ.శ 1వ శతాబ్దానికి మరియు తదనంతర కాలానికి చెందిన సంఘ సాహిత్యం ద్వారా మాత్రమే వారి పేర్లు బహిర్గతమయ్యాయి. ముగ్గురు తమిళ పాలకులు (రాజవంశాలు) 'మూవేందర్' అని పిలువబడిరి. వారు చేరులు, చోళులు మరియు పాండ్యులు. వీరు తమిళ భూభాగంలోని వ్యవసాయ ప్రాంతాలు, వాణిజ్య మార్గాలు మరియు పట్టణాలపై ఆధిపత్యం కలిగియుండిరి. అయితే, అశోకుని శాసనంలో మూడు తమిళ రాజులతో పాటు పేర్కొన్న 'సత్యపుత్ర' (అదియమాన్) అను పేరు సంఘ సాహిత్య పద్యాల్లోని వేలిర్ పాలకుడిగా స్పష్టమగుచున్నది.

చోళులు తమిళనాడులోని కేంద్ర మరియు ఉత్తర భూభాగాలను పాలించిరి. వీరి ప్రధాన పాలనా ప్రాంతము కావేరి డెల్టా, తదనంతర కాలంలో 'చోళమండలం' గా పిలువబడింది. చోళుల రాజధాని ఉరైయూరు (తిరుచ్చిరాపల్లికి సమీపంలోని పట్టణం). వీరి ప్రత్యామ్నాయ రాజ నివాస గృహమైన 'పుహార్' ఒక ప్రముఖ రేవు పట్టణము కూడా. చోళుల చిహ్నము పులి. హిందూ మహాసముద్ర తీరంలోని వివిధ ప్రాంతాల వర్తకులను కావేరి పట్టణం అమితంగా ఆకర్షించింది. కరికాల చోళుని కాలంలో ఈ ప్రాంతం అత్యంత సందడి కలిగిన వాణిజ్య కార్యకలాపాలతో నిండియుండెనని సంఘ కాల కవి కతియలూరు ఉరుత్తిరంగన్ననార్ సంకలనం గావించిన 'పట్టినపాలై'లో ఉదహరించబడి ఉన్నది.

సంఘ కాలపు గొప్ప రాజుగా ఇళంజిత్‌చెన్ని కుమారుడగు "కరికాలుడు" కీర్తింపబడుచున్నాడు. ఇతని పరిపాలనను గురించి 'పట్టినపాలై' గ్రంథం నిశితంగా వివరిస్తున్నది. 11 మంది వేలిర్ ప్రభువుల మద్దతుతో వెన్ని వద్ద చేరులు మరియు పాండ్యులను ఓడించుట కరికాలుని గొప్ప విజయంగా వర్ణింపబడెను. ఇతడు అటవీ భూములను వ్యవసాయ భూములుగా తీర్చిదిద్దెను. కావేరి నదీ తీరం నుండి నీటి కాలువలను త్రవ్వించి, సాగు జలాలను అందించెను. కావేరి నదిపై ఆనకట్టలను నిర్మించెను. మరొక చోళరాజైన "పెరు నార్కిల్లి" వేద సాంప్రదాయ 'రాజసూయ యజ్ఞము'ను నిర్వహించెను. కరికాలుడు మరణించిన పిదప పుహార్ మరియు ఉరైయూరుకు చెందిన చోళరాజ వంశీయుల మధ్య వారసత్వ పోరాటాలు జరిగాయి.



కరికాలుడు (ఆధునిక చిత్రము)

చేరులు కేరళలోని కేంద్ర మరియు ఉత్తర భూభాగాలను, తమిళనాడులోని కొంగు ప్రాంతాన్ని పాలించిరి. వీరి రాజధాని 'వంజి'. పశ్చిమ తీరంలోని ముసిరి మరియు తొండి ఓడరేవులు చేరుల ఆధిపత్యంలో ఉండెను. నేటి "కరూరు"ను నాటి 'వంజి' అని కొందరు చెప్పగా, నేటి కేరళలోని తిరువంజైక్కలం నాటి 'వంజి' అని కొందరు పరిశోధకులు గుర్తించిరి. చాలామంది చారిత్రకులు చేరులలో రెండు శాఖలు ఉండెననియూ, అందులో పోరైయా శాఖ నేటి తమిళనాడులోని కరూరు కేంద్రంగా పరిపాలన చేసిరని ఏకీభవించుచున్నారు.

'పదిట్రుపత్తు' గ్రంథము 8 మంది చేర రాజులు, వారి భూభాగాలు మరియు గొప్పతనం గురించి తెలియజేయుచున్నది. కరూరు సమీపంలోని పుగలూరులో లభించిన శాసనాల ప్రకారం చేర రాజులలో మూడు తరాలు ఉండెను. చేరన్ ఇరుంపొరై తన పేరుతో నాణెములను ముద్రించెను. ఇమయవరంబన్, నెడుంజేరలాదన్ మరియు చెంగుట్టువన్ మొదలగువారు చేర రాజులలో ప్రఖ్యాతి చెందినవారు. చెంగుట్టువన్ పలు సామంత రాజులను ఓడించెను. ఇతడు సముద్ర దొంగలను అణచి వేయుట ద్వారా ప్రముఖ 'ముసిరి' ఓడరేవుకు రక్షణ కల్పించెనని చెప్పబడుతున్నది. సెంగుట్టువన్ యొక్క ఉత్తర భారతదేశ దండయాత్రను గురించి



ఇళంగో అడిగళ్‌తో చేరన్ చెంగుట్టువన్
(ఆధునిక చిత్రం)

11th_History_Telugu_Medium_Unit_5.indd 84 28-02-2023 13:46:20

శిలప్పదిగారంలో ప్రస్తావన ఉన్నప్పటికీ, సంఘ సాహిత్యంలో ఆ ప్రస్తావన కానరాలేదు. 56 సంవత్సరాలు పాలించిన ఇతడు ఛాందసవాద మరియు సంప్రదాయ విరుద్ధ మత శాఖలను సమానంగా చూసెను. కొందరు చేర రాజులు రోమన్ నాణెముల వలె, రాగి మరియు వెండి నాణెములను తమిళ – బ్రాహ్మీముద్రతో వెలువరిచారు. ఇతర చేర రాజులు వెలువరచిన నాణెములందు విల్లంబులు ముద్రింపబడెను. కానీ, వీటిపై ఎలాంటి అక్షర లిపి వ్రాయబడలేదు.

పాండ్యులు మధురైను రాజధానిగా చేసుకొని పాలించిరి. బంగాళాఖాతంలో తామ్రపరణి నది కలియు సంగమ స్థలం సమీపంలోని 'కొర్కై' పాండ్యుల ప్రధాన ఓడరేవు. ముత్యాల వేట మరియు శంఖాల వేటకు కొర్కై ప్రసిద్ధిగాంచెను. పెరిప్లస్ గ్రంథంలో కొర్కైను 'కాల్కై' అని సూచించిరి. పాండ్యుల చిహ్నం చేప. పాండ్యుల నాణెములపై ఒకవైపు ఏనుగు, మరోవైపు చేప (నాజూకైన చేప) చిహ్నం ముద్రింపబడెను. వీరు దక్షిణ కేరళపై దండెత్తి, కొట్టయం సమీపంలోని నెల్కిందా ఓడరేవుపై ఆధిపత్యం సాధించిరి. వీరు సాంప్రదాయ తమిళ భాషను పోషించిరి. సంఘ సాహిత్య పద్యాలను సంకలనం గావించిరి. సంఘ సాహిత్యంలో పలు చేర రాజుల ప్రస్తావన ఉన్నప్పటికీ, వారి వారసులు మరియు పాలనాకాలం గురించి స్పష్టమైన వివరణ లేదు.


పెరువళుది నాణెము

మాంగుళం తమిళ – బ్రాహ్మి లిపి శాసనము నందు సా.శ.పూ. 2వ శతాబ్దానికి చెందిన 'నెడుంజెళియన్' అనబడు పాండ్య రాజు పేరు ప్రస్తావించబడెను. ముదుకుడుమి – పెరువళుది, మరొక నెడుంజెళియన్, ఇతర పాండ్య రాజులు మరియు తలైయాలంకణం విజయం గురించి 'మధురై క్కాంజి'లో చెప్పబడింది. సా.శ.పూ 8వ శతాబ్దానికి చెందిన వేల్విక్కుడి రాగి ఫలకలలో ముదుకుడుమి – పెరువళుది బ్రాహ్మణులకు భూదానం చేసినట్లు చెప్పబడియున్నది. పలు వేద సాంప్రదాయ క్రతువులను నిర్వహించినందుకు గుర్తుగా పెరువళుది నాణెములపై తన ప్రతిమను ముద్రించెను.

చేర, చోళ మరియు ఐదుగురు వేలిర్ రాజుల (తితియాన్, ఎలిని, ఎరుమైయురన్, ఇరుంగోవెన్ మాన్ మరియు పొరునన్) ఉమ్మడి సైన్యాలను తలైయాలంకణం వద్ద ఓడించిన ఘనత నెడుంజెళియన్‌కు చెల్లును. ఒక వేలిర్ రాజును ఓడించి మిలాలై మరియు ముత్తూరు (పుదుక్కోట్టై జిల్లా) అనబడు రెండు ముఖ్య భూభాగాలను స్వాధీనం చేసుకున్న ఘనత కూడా ఇతనిదే. ఇతడు కొర్కై దైవంగా తిరునల్వేలి తీరంలో నివసించెడి దక్షిణ పరతవర్ (southern Paratavar) అనబడు సాహస వీరులగు మత్స్యకార సమాజానికి ఆరాధ్యదైవంగా కీర్తింపబడెను.


నెండుజెళియన్
(ఆధునిక చిత్రం)

5.4 తమిళ జీవన ప్రాంతాల్లో సామాజిక నిర్మాణం (Social Formation in Tamil Eco-zones)

సంఘ కాలపు సామాజిక అమరికను గురించి అర్థం చేసుకోవడానికి సంఘ సాహిత్యం ఎంతగానో సహాయపడుతుంది. తినై భావన ప్రకారంగా తమిళ రాజ్యం ఐదు విభిన్న భూభాగాలుగా లేదా పర్యావరణ ప్రాంతాలుగా 'ఐందినై' అను పేరుతో విభజింపబడి ఉండెను. కురింజి, ముల్లై, మరుదం, నెయిదల్ మరియు పాలై అనునవి ఐందినై ప్రాంతాలగును. ఒక్కో ప్రాంతము ఆయా పరిసరాలకు అనుగుణంగా ఆరాధ్య దైవం, ప్రజలు మరియు సాంస్కృతిక జీవనంలో ఒక్కో రకమైన వైవిధ్యాలను కలిగియుండును. అవి:

కురింజి	పర్వత ప్రాంతం: వేట మరియు ఆహార సేకరణ
ముల్లై	అటవీ ప్రాంతం: పోడు వ్యవసాయం (బదిలీ సేద్యం), పశుపోషణ
మరుదం	నదీ తీర ప్రాంతం: దున్నకం మరియు నీటిపారుదల కలిగిన వ్యవసాయం
నెయిదల్	సముద్ర తీర ప్రాంతం: చేపల వేట మరియు ఉప్పు తయారీ
పాలై	ఎడారి ప్రాంతం: వ్యవసాయానికి అనువైనది కాదు. ప్రజల ప్రధాన వృత్తి పశువుల అపహరణ మరియు దోపిడి.

11th_History_Telugu_Medium_Unit_5.indd 85 28-02-2023 13:46:20

5.5 తమిళ రాజకీయ స్థితిగతులు (Tamil Polity)

ఒక రకంగా పైన పేర్కొనిన 'తినై' వర్గీకరణ నాటి కాలపు సాంఘిక, ఆర్థిక అభివృద్ధిలో అసమానతను వివరించును. అదేవిధంగా రాజకీయ స్థితిగతుల్లోనూ అసమానతలను ఇవి సూచిస్తాయి. నాటి కాలంలో: 1) కిళార్ 2) వేలిర్ 3) వేందర్ అనబడు మూడు స్థాయిలు కలిగిన పాలకులు ఉండిరి. గ్రామాలు లేదా చిన్న భూభాగాలకు (తర్వాతికాలంలో 'నాడు') నాయకులు "కిళార్". ప్రత్యేక భూభాగాల్లో నివసించిన గిరిజన సమూహాల నాయకుడికి "వేలిర్" (Velir) అని పేరు. సారవంతమైన పెద్ద భూభాగాలను పాలించెడి రాజుకు "వేందర్" అని పేరు.

సారవంతమైన మూవేందర్ రాజ్యాల మధ్య కొండ ప్రాంతాలు మరియు అటవీ ప్రాంతాలతో నిండిన విభిన్న భౌగోళిక పరిసర ప్రాంతాలను సంఖ్యలో అధికంగా గల వేలిర్‌లు పాలించిరి. ప్రకృతి వనరులు అధికంగా ఉన్న పెద్ద భూభాగాలను అదియమాన్, పారి, అయ్, ఇవ్వి మరియు ఇరుంగో వంటి నాయకులు పాలించిరి. వీరు కవులను మరియు వాగ్గేయకారులను పోషించిరి. సైనిక బలగాలు కలిగిన వీరి మధ్య పశువుల మందను చేపట్టుటకై అప్పుడప్పుడు యుద్ధాలు జరిగేవి. కొన్ని సందర్భాల్లో మరో రాజు లేదా మూవేందర్ నుండి రక్షించుకోవడానికి వీరందరూ ఐక్యమయ్యే వారు.

మూవేందర్‌ల రాజకీయ వ్యవస్థను గురించి చారిత్రకుల్లో భిన్నాభిప్రాయాలు నెలకొని ఉన్నాయి. తొలి మరియు ప్రబలమైన అభిప్రాయం ప్రకారం, సంఘ యుగం నాటి సమాజం అత్యంత వ్యవస్థీకృతమైన రాజకీయ సమాజాన్ని కలిగియుండెను. ఇటీవలి దశాబ్దాల్లో చేర, చోళ మరియు పాండ్యులు రాజ్యాధికారానికి ముందు సామంత రాజులుగా ఉండిరి అని కూడా చెప్పబడింది. సమీపకాల వాదనల ప్రకారం:

1. సామాజిక విస్తరణ గుర్తింపబడలేదు.
2. నిర్దిష్ట ప్రాంతీయ/ప్రాదేశిక సంస్థలేవియూ లేవు.
3. వ్యవసాయాభివృద్ధి మరియు రాజ్యానికి అవసరమైన మిగులు ఉత్పత్తిని బాధించెడి విధ్వంసక యుద్ధ పరికరాలు ఏవియూ అనుమతించబడలేదు.
4. ఉత్తర భారతదేశ రాజ్యాల్లోలాగా పన్ను విధించిన దాఖలాలు ఏవియూ లేవు.

దీనికి స్పందనగా క్రింది ప్రతివాదనలు ముందుంచబడెను:

- సంఘ సాహిత్యాన్ని నిశితంగా పరిశీలించినచో, మరుదం ప్రాంతంలో సామాజిక వైవిధ్యాలు గోచరించుచున్నవి.
- సా.శ.1 వ శతాబ్దానికి చెందిన గ్రీకు – రోమను రచనల ద్వారా మూవేందర్‌లు మరియు వారి స్థితి ఆధారిత ప్రాదేశిక సంస్థలు స్పష్టంగా తెలియుచున్నవి.
- 'పురత్తినై' గ్రంథంలో ప్రాదేశిక విస్తరణకు సంబంధించిన యుద్ధ సామగ్రియే ప్రధాన ఇతివృత్తం.
- వాణిజ్య మార్గాలు (రహదారులు) మరియు కావేరిపట్టణం ఓడరేవులో పన్ను విధింపుకైన ఆధారాలు ఉదహరింపబడెను. కొండ ప్రాంతాలు మరియు ముసిరి ఓడ రేవు నుండి చేర రాజు వనరులను (వస్తువులను) స్వీకరించినట్లు చెప్పబడియున్నది.
- సా.శ.పూ.1వ శతాబ్దం చివరి నుండి సా.శ. 3వ శతాబ్దానికి మధ్య కాలంలో వాణిజ్యం ప్రధాన భూమికను పోషించెను.

వేందర్‌ల రాజకీయ పురోగమనం (Political Ascendancy of the Vendar)

ఇనుప యుగానికి (సా.శ.పూ 1100–300) చెందిన సామంత ప్రభువుల (పరిపాలకులు) నుండి తొలి చారిత్రక యుగం నాటి వేందర్‌లు ఉద్భవించిరి. నిర్దిష్ట సామంత ప్రభువు విశాలమైన మరియు ఆధిక్యత కలిగిన పశు పోషణ ప్రాంతం: వ్యవసాయ భూభాగాలపై ఆధిపత్యం సాధించి, అత్యున్నత హోదాను (వేందర్) పొందును. ఇతర చిన్న భూభాగాలను సామంత రాజులుగా (వేలిర్) ఉంటారు. ఉదాహరణకు అశోకుని శాసనాలలో సత్యపుత్రులుగా పేర్కొనబడిన అదియమాన్‌లు బలహీనులగుటవలన, వారు చోళ, పాండ్య మరియు చేర వేందర్‌లలాగా రాజహోదాను పొందలేకపోయిరి.

వేందర్‌లు సామంతుల సాయంతో, ఇతర ఇద్దరు వేందర్‌లతో యుద్ధం చేసేవారు. దీనికొరకు వేందర్‌లు వేలిర్ నాయకుల బలగాలతో పాటు, సొంత సైనిక బలగాన్ని కలిగి ఉండిరి. సంఘ కాలానికి చెందిన

11th_History_Telugu_Medium_Unit_5.indd 86 28-02-2023 13:46:20

వేందర్‌లు తమ అధికార బలాన్ని గుర్తించుట కొరకు "బిరుదములు" (Titles) లేదా హోదా గుర్తింపులకు కొలమానం అందించిరి. కడుంగో, ఇమయవరంబన్ మరియు వానవరంబన్, పెరువళుది వంటి బిరుదములను సాధారణ ప్రజలు మరియు వేలిర్‌ల నుండి తమను గుర్తించుటకు ఉపయోగించిరి.

రాజులు (వేందర్‌లు) తమ పేరు ప్రతిష్టలను, తమ రాజ్యంలోని పట్టణాల గొప్పదనాన్ని చాటిచెప్పడానికై, తాము వినోదించుట కొరకు, తమ ఆస్థానంలో (అవైయం) కవులను, వాగ్గేయకారులను, విద్వాంసులను పోషించారు. ఉదాహరణకు 'పట్టినపాలై' రచనకుగాను ఉరుత్తిరన్ కన్ననార్‌ను చోళ రాజు కరికాలుడు పెద్దమొత్తంలో బంగారు నాణెములతో సత్కరించెను.

5.6 సమాజం మరియు ఆర్థిక స్థితిగతులు (Society and Economy)

సంఘ కాలంలో వేందర్‌లు శత్రు రాజ్యాలను స్వాధీనం చేసుకొనుట కొరకు, తమ రాజ్య విస్తరణ కొరకు యుద్ధాలు చేసిరి. యుద్ధాలు, యుద్ధ పరికరాలు వంటి భయానక పరిస్థితుల వలన సామాజిక అసమానతలు రూపొందాయి. కొన్ని మత కేంద్రాల్లో యుద్ధ బాధితులు మరియు బానిసలు కూడా ఆశ్రయం పొందినట్లుగా ఆధారాలు తెలుపుచున్నవి. ఆర్థిక ఉత్పత్తి ప్రక్రియల్లో మహిళలు కూడా క్రియాశీలకంగా పాల్గొనిరి. సంఘ కాలంలో చెప్పుకోదగిన సంఖ్యలో మహిళా కవయిత్రులు ఉండిరి.

ఇత్తడి పాత్రలు, పూసలు, నగిషీ పనులు, దుస్తులు, నత్తగుల్లలతో చేసిన గాజులు, ఆభరణాలు, గాజు, లోహపు పని మరియు మట్టి పాత్రల తయారీ వంటి హస్త కళాకృతులు వాడుకలో ఉండినట్లు ఆధారాలు లభించాయి. అరికమేడు, ఉరైయూర్, కాంచీపురం, కావేరి పట్టణం, మధురై, కొర్కై మరియు పట్టణం (కేరళ) వంటి పట్టణ కేంద్రాలు ప్రధాన హస్త కళాకృతుల తయారీ కేంద్రాలుగా ఉండినవి. రాత్రిపూట అంగళ్ళతో పాటు పగటిపూట అంగళ్ళలో భారీగా హస్త కళాకృతులు అమ్ముడయ్యేవని 'మధురైక్కాంజి' తెల్పుచున్నది. హస్తకళాకృతుల తయారీకి తోడ్పడు ముడి పదార్థాలు మరియు ఆభరణాలు అన్ని ప్రాంతాల్లోనూ లభించుట లేదు. విలువైన రాళ్ళు, నగిషీ రాళ్ళు, ఇతర వస్తువుల మారకంతో లభించుచుండెను. ముడి పదార్థాలు కర్మాగార కేంద్రాల్లో పలు విభిన్న వస్తువులుగా రూపొందించబడి విక్రయ సంతలకు తరలింపబడి వస్తు మారక పద్ధతిలో వర్తకం చేయబడెను.

మట్టి ఫలకాల శాసనాల్లోని వ్యక్తుల పేర్లు తమిళేతరులను ముఖ్యంగా పట్టణాలు, చేతి పనిముట్ల తయారీ కేంద్రాల్లోని వ్యాపారులను గురించి తెలియజేయుచున్నవి. తమిళ రాజ్యంలో విదేశాలకు చెందిన వ్యాపారులు కూడా ఉండిరి. "మణిమేఖలై" గ్రంథంలో మగధకు చెందిన హస్తకళాకారులు, మరాఠీ మర యంత్ర నిపుణులు, మాళవ దేశపు కమ్మరులు మరియు యవన దేశపు వడ్రంగులు తమిళ కళాకారులతో సమన్వయమై పని చేసినట్లు చెప్పబడింది. తమిళ–బ్రాహ్మీ శాసనాల్లో వనిగన్, చట్టన్ మరియు నిగమ మొదలగు వాణిజ్య సంబంధిత పదములు ఉన్నవి. ఉమనర్ అని పిలువబడిన ఉప్పు వ్యాపారులు తమ కుటుంబంతో పాటు ఎడ్లబండిపై ప్రయాణించి, వర్తకం చేపట్టిరి. సంచార వర్తకులను 'చట్టు' (*Chattu*) అని పిలిచిరి.

నాణెములు వినియోగంలో ఉన్నప్పటికీ వస్తుమార్పిడి పద్ధతిలో అధికంగా వర్తక కార్యకలాపాలు జరిగాయి. రోమన్ నాణెములు 'వెండి బంగారంగా' (బులియన్) వినియోగింపబడెను. సుదూర ప్రాంత వాణిజ్యం ఉండెననియు, రోమన్ సామ్రాజ్యం మరియు ఆగ్నేయ ఆసియాతో వాణిజ్య సంబంధాలు ఉండెనని పలు పురావస్తు ఆధారాలు చెబుతున్నాయి. తీర ప్రాంతానికి సులభ ప్రయాణం, తూర్పు మరియు పశ్చిమ సముద్ర వాణిజ్య మార్గాల్లో అమరి ఉండుట వంటి కారణాల వల్ల దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాలు విదేశీ వాణిజ్యంలో కీలకపాత్రను పోషించాయి. తొలి చారిత్రక యుగం నాటి ఓడరేవులందు లభించిన రోమన్ గృహోపకరణాలు, గాజు వస్తువులు మరియు ఇతర వస్తువులు సముద్రమార్గ వాణిజ్య కార్యకలాపాలకు ఆధారాలు. రోమన్‌ల సంపద మరియు ఇతర విదేశీ వ్యాపారుల రాక వంటివి సంఘ సాహిత్యం కంటే గొప్ప పురావస్తు ఆధారాలుగా తోడ్పడుచున్నవి. రోమనుల బంగారు మరియు వెండి నాణెములు కోయంబత్తూర్ గుప్త నిక్షేప ప్రాంతాల్లోనూ, దక్షిణ భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లోను లభించాయి.

11th_History_Telugu_Medium_Unit_5.indd 87 28-02-2023 13:46:20



కీళడి పురావస్తు త్రవ్వకాలను గురించి తమిళనాడు ప్రభుత్వ పురావస్తు శాఖ నివేదికలోని ప్రత్యేక అంశాలు:

4వ దశ కీళడి పురావస్తు త్రవ్వకాలు (2018) నుండి లభించిన 6 కర్బన నమూనాలు అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం, మియామీనందలి బీటా అనలిటిక్ ల్యాబ్‌కు AMS డేటింగ్ కొరకు పంపబడి, విశ్లేషణ ఫలితాలు అందాయి. దాని ప్రకారం 353 సెం.మీ లోతులో లభ్యమైన నమూనా సా.శ.పూ. 580 శతాబ్దానికి చెందినట్లు స్పష్టమైంది.

అక్షరాస్యత

త్రవ్వకాల్లో తమిళ – బ్రాహ్మి లిపి కలిగిన మట్టి పెంకులు (కుండ పెంకులు) బయల్పడ్డాయి. సా.శ.పూ. 580 శతాబ్దానికి చెందిన ఈ మట్టి పెంకుల ఆధారంగా ద్వారా సా.శ.పూ. 6వ శతాబ్దానికి చెందిన తమిళ ప్రజలు అత్యధిక అక్షరాస్యతను పొందియుండిరని తెలియుచున్నది.


గ్రాఫిటి


కువిరన్ – అటా(న్)

వ్యవసాయం మరియు పశు పెంపకం


బాస్ ఇండికస్


కొమ్ములు

పూణే, డెక్కన్ కాలేజీకి చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ పరిశోధనశాలలో కీళడియందు లభించిన 70 జంతు శిలాజ నమూనాలపై పరిశోధనలు చేయబడి, ఫలితాలు నివేదింపబడినవి. ఈ నివేదిక ప్రకారం ఆ శిలాజాలు గోవు/ఎద్దు (బాస్ ఇండికస్), ఎనుము (బుబాలస్ బుబాలిస్), గొర్రె (ఒవిస్ అరీస్), మేక (కాప్రా హిర్కస్), ఎనుబోతు (బోసిలాఫస్ ట్రాగోకేమిలస్), నల్లటి దుప్పి (ఆంటిలోప్ సెర్వికాప్రా), అడవి పంది (సస్స్క్రోఫా) మరియు నెమలి (పావో క్రిస్టాటస్) జాతులకు చెందినవిగా గుర్తింపబడినది.

నిర్మాణ సాంకేతికత

కీళడి త్రవ్వకాలలో లభించిన ఇటుకలు, ఇతర సంఘ యుగ సంస్కృతి ప్రాంతాల్లో లభించిన పురావస్తు ఇటుకల కొలత ఓకే పరిమాణంతో 1:4:6 నిష్పత్తిలో ఉన్నాయి. తద్వారా సంఘ కాల తమిళులు నిర్మాణ సాంకేతిక కళలో ఆరితేరినవారని తెలియుచున్నది.


ఇటుక గోడలు

చేనేత పరిశ్రమ


నూలు వడికెడు కదుర్లు

180 నూలు వడికెడి శంఖాకార కదుర్లు, 20 మొనదేలిన ఎముక శీర్షాలు (పూర్వ చారిత్రక కాలంలో బట్టలపై అలంకరణ చేయుటకు సూదిలాగా వినియోగించారు), వ్రేలాడు మగ్గం బరువులు, మట్టితో చేసిన రాళ్ళు, రాగి సూది వంటి పురావస్తు అవశేషాల ద్వారా సంఘకాలపు ప్రజలు నేత, నూలు వడుకుట, నూలు పడుగు మరియు రంగుల అద్దకం వంటి దుస్తుల తయారీ వృత్తిలో ఉండినట్టు స్పష్టమగుచున్నది.

వర్తకము

కీళడి త్రవ్వకాల్లో గోమేధికం మరియు గురువింద రాళ్ళతో చేసిన తేలికపాటి పూసలు లభించాయి. వీటిని తయారు చేయుటకైన ముడి పదార్థాలను బహుశా వాయువ్య భారతదేశం నుండి మహారాష్ట్ర మరియు గుజరాత్ మార్గం ద్వారా తెప్పించి ఉండవచ్చును.

కీళడిలో లభించిన ఎర్రటి వస్తువుల విశిష్టత ఏమనగా, అవి సా.శ.పూ. 2వ శతాబ్దంలో రోమునందు వినియోగించిన అర్రెటిన్‌వేర్ వస్తువులను పోలియుండుటయే.


గోమేధికాలు మరియు పూసలు


నగిషీ వస్తువులు (దేశవాళీ)

11th_History_Telugu_Medium_Unit_5.indd 88 28-02-2023 13:46:24

ఆభరణాలు మరియు పూసలు



కర్ణ భూషణాలు

చెవిపోగు సూది



గురువింద రాయి స్ఫటికరాయి



సబ్బు రాయి (నురగ రాయి)



గాజు పూసలు

కీళడి త్రవ్వకాలలో లభించిన బంగారు ఆభరణాలు (7 ముక్కలు), రాగి ఆభరణ శకలాలు; గాజు మరియు విలువైన రాళ్ళతో చేసిన పూసలు; దంతం మరియు గవ్వ పెంకులతో చేసిన గాజులు, దువ్వెనలు వంటి వస్తువులు నాటి ప్రజల ఉన్నత సంస్కృతికి, ఆర్థిక సంపత్తికి మచ్చు తునకలు. ఈ ప్రదేశంలో గాజు, జిగురు, స్ఫటికం, పింగాణీ, గోమేధికం, గురువింద మరియు కాల్చిన మట్టి మొదలగు వాటితో చేయబడిన 4,000 పూసలు లభ్యమైనవి.



ఇనుప వస్తువులు

ఇనుప గోర్లు మరియు కత్తి యొక్క భాగాలు కూడా లభించాయి.

కాల్చిన మట్టిబొమ్మలు (టెర్రకోట బొమ్మలు)

కాల్చిన బంకమట్టితో తయారైన మానవులు (13), జంతువులు (3), క్రీడా సామాగ్రి (చదరంగం) మరియు బొమ్మలు (600) మరియు కర్ణాభరణాలు (28) ప్రతిమలు లభ్యమయ్యాయి.



టెర్రకోట బొమ్మలు



చదరంగ క్రీడా సామాగ్రి



చిల్ల పెంకులు

క్రీడా సామగ్రి మరియు కాలక్షేప కృత్యాలు

పాచికలు, చిల్ల పెంకులు మరియు క్రీడా సామాగ్రి వంటివి ప్రాచీన ప్రజల వాస్తవిక జీవన శైలిని మరియు కాలక్షేప కృత్యాలను ప్రతిబింబిస్తున్నాయి.

చిన్న మట్టి పెంకులను (కుండ పెంకులు) వాటి అంచులు నున్నగా ఉండేటట్లుగా చేస్తారు. చిల్ల పెంకులు (sillu) అనబడు వీటితో చిన్న పిల్లలు ఇంకుడు గుంత, తొక్కుడు బిళ్ళ వంటి ఆటలు ఆడుతారు.

11th_History_Telugu_Medium_Unit_5.indd 89 28-02-2023 13:46:30

కీళడి రాత లిపి మరియు సింధు రాత లిపి మధ్య సారూప్యతలు







వైగై నదీతీరంలోని కీళడి ప్రాంతమందు పురావస్తు త్రవ్వకాల్లో లభించిన ఆనవాళ్ళు సింధు నది నాగరికత వలే, 6వ శతాబ్దంలో తమిళనాడులో నగర నాగరికత ఉండెనని స్పష్టం చేస్తున్నాయి.



పొరునై: తమిళనాగరికతకు ఊయల తొట్టి: తమిళనాడులో ప్రవహిస్తున్న ఒకేఒక జీవనది పొరునై (తామ్రపర్ణి). ఇది తిరునల్వేలి మరియు తూత్తుకుడి జిల్లాలగుండా ప్రవహిస్తుంది. పొరునై నదీ పరివాహక ప్రాంతంలోని ఆదిచ్చనల్లూరులో జర్మన్ అన్వేషకుడు డా॥జాగోర్ మొట్టమొదటగా 1876లో పురావస్తు త్రవ్వకాలను చేపట్టెను. తర్వాత 1899–1905సం॥ కాలంలో ఆంగ్ల పురావస్తుశాస్త్రవేత్తయగు అలెగాండర్ రియా త్రవ్వకాలను చేపట్టెను. త్రవ్వకాల్లో లభించిన పురాతన వస్తువులను ఇతడు మద్రాసు గవర్నమెంటు మ్యూజియంలో భద్రపరిచెను. ఒక శతాబ్దానికి తర్వాత 2004వ సం॥ భారత పురావస్తుశాఖ త్రవ్వకాలను చేపట్టి; పరిశోధనా వివరాలను ఇటీవలే ప్రచురించింది. తదనంతరం తమిళనాడు పురావస్తుశాఖ ఆధ్వర్యంలో (2019–2021) ఆదిచ్చనల్లూరులోని ప్రాచీన శశ్మానవాటికలు మరియు నివాస శిథిలాల ప్రాంతంలో పురావస్తు త్రవ్వకాలు ప్రారంభమయ్యెను. సంగసాహిత్యం మరియు గ్రీకు సాహిత్యాల్లో కాననగు ప్రాచీన ఓడరేవు 'కొర్కై' నందు తమిళనాడు పురావస్తుశాఖ 1968లో త్రవ్వకాలు జరిపెను. కొర్కై వద్ద ప్రస్తుతం కొనసాగుతున్న (2020–21) త్రవ్వకాల్లో లభిస్తున్న ఆనవాళ్ళు కొర్కై ఓడరేవు మరియు దాని విదేశీ సంబంధాలను గురించి ఆసక్తికరమైన అంశాలను తెలియజేస్తున్నాయి.

– ఆదిచ్చనల్లూరుకు కొద్ది మైళ్ళ దూరంలోనే ఉన్న 'శివకాలై' ప్రాంతంలో 2019వ సం॥ తమిళనాడు పురావస్తుశాఖ త్రవ్వకాలను చేపట్టగా, ఒక శిథిలమైన మట్టిపాత్రలో పొట్టు తీసిన (దంపుడు) వరిబియ్యం లభించెను. కాలాన్ని లెక్కించుటకొరకు ఈ శిథిలాల నమూనా అమెరికా దేశంలోని ఫ్లోరిడా రాష్ట్రంలోయున్న మియామి ఆధారిత బీటా అనలిటిక్ లేబరేటరీకి పంపించిరి. ఈ పరిశోధనాశాలలో చేపట్టిన రేడియోకార్బన్ డేటింగ్ విశ్లేషణలో ఆ శిథిలాలు సా.శ.పూ. 1155కు ముందు కాలంనాటిదని తేలింది. అంటే తామ్రపర్ణి నాగరికత 3200 సం॥ కాలంనాటిదని అర్థము.



ఆదిచ్చనల్లూరు, శివకాలై మరియు కొర్కై పురావస్తు త్రవ్వకాల్లో లభించిన వస్తువులు

సమాధులు: – 3 నుండి 12 అడుగుల లోతులో రాగిగచ్చుపై పూడ్చిపెట్టిన శవాల శిలాజాలు లభించాయి. వాటితోబాటు లభించిన మానవ ఎముకలు, పాత్రలు, బంగారం, అధిక తగరం కల్గిన కంచు మరియు ఇనుముతో చేసిన వస్తువులు బహుశా మరణించిన వ్యక్తికి చెందినవిగా ఉండవచ్చును.

11th_History_Telugu_Medium_Unit_5.indd 90 28-02-2023 13:46:33

బంగారు తలపట్టీ: చిన్న రంధ్రాలు మందమైన రేకులతో చేయబడి, చివరిలో ఒక తీగతో సంధానంపబడిన, చిన్న త్రిభుజాకార రంధ్రాలను కల్గియున్న వెడల్పాటి వృత్తాకార బంగారు తలపట్టీ (శిరోభరణం, కిరీటం, మకుటం).



అధిక తగరం కల్గిన కంచు: అధికస్థాయిలో తగరాన్ని కల్గిన కంచుతో చేయబడిన చిన్న మరియు పెద్ద పరిమాణంలోని పాత్రలు.





సింధు త్రవ్వకాల్లో లభించినది.



ఆదిచ్చనల్లూరు త్రవ్వకాల్లో లభించినది.

స్త్రీమూర్తి ప్రతిమలు: ఆదిచ్చనల్లూరులో లభించిన స్త్రీమూర్తి ప్రతిమలు సింధు నాగరికత కాలానికి చెందిన స్త్రీమూర్తి ప్రతిమలను పోలియున్నది.



ఇనుప పనిముట్లు: ఈటెలు, బల్లెములు, పొడవాటి బాకులు మొత్తం 32 లభించాయి.



కాల్చిన మట్టిపాత్రలు (నలుపు మరియు ఎరుపు): 500 కంటే ఎక్కువైన తమిళి (తమిళ్-బ్రాహ్మి) లిపిరాతను కలిగియున్న వివిధ ఆకారాల్లోని ఎరుపు రంగు మరియు నలుపు రంగులోని కాల్చిన మట్టిపాత్రలు.





ఆభరణాలు: రాగి మరియు ఇనుముతో చేయబడిన ఉంగరాలు; బంగారం, గాజు, దంతం, ఎముక మరియు గవ్వలతో చేయబడిన పూసలు మరియు గాజులు.



నీరు మరియు మురుగు కాల్వల నిర్వహణ: 29 ఇటుకల వరుసలతో మధ్యభాగంలో పెద్ద నీటితొట్టిని ఉంచి, దాని నుండి 9 టెర్రాకోట పైపుల చివరలు ఇంటి లోపలికి అనుసంధానించబడిన కటింగ్-ఎడ్జ్ సాంకేతిక పరిజ్ఞానం.



గవ్వ గాజుల పరిశ్రమ: పూర్తి గవ్వలు, పాక్షిక గవ్వలతో చేసిన గాజులు వంటివి కొర్కైలో ఉండిన గవ్వల పరిశ్రమకు ఆధారాలుగా ఉన్నాయి. సంఘ సాహిత్య పద్యాల్లో గవ్వగాజుల తయారీదారుల నివాసాలను గురించి చెప్పబడినది.

విదేశీ వాణిజ్యం గురించి తెలియజేయు మట్టిపాత్రలు మరియు నాణెములు.

విదేశాలకు చెందిన పీంగాణి పాత్రలు, నలుపు రంగు మట్టిపాత్రలు సా.శ.పూ. 6వ శతాబ్దానికి ముందు కాలంలో విదేశీ వాణిజ్యంలో తమిళుల సంబంధాలను స్పష్టం చేస్తున్నాయి.

11th_History_Telugu_Medium_Unit_5.indd 91 28-02-2023 13:46:42



ఆభరణ రాళ్ళు పట్టణం



రోమనుల గృహోపకరణాలు



రోమనుల గాజు జాడీలు

5.7 తత్వ సిద్ధాంతం మరియు మతం (Ideology and Religion)

దక్షిణ భారతదేశం మరియు శ్రీలంకలో బౌద్ధమత వ్యాప్తి అశోకుని పాలనకు ముందు కాలంలోని మత కార్యకలాపాలకు ఆధారమగును. అశోకుని కుమారై గయలోని బోధి వృక్షపు శాఖను శ్రీలంకకు తీసుకెళ్ళినట్లు స్పష్టమైంది. అశోకుని పాలనకు ముందే చంద్రగుప్త మౌర్యుడు కర్ణాటకకు (శ్రావణ బెళగొళ) చేరుకున్నట్లు ఆధారాలున్నాయి. శాతవాహనులు, సంఘకాల రాజులు మరియు ఇక్ష్వాకులు వేద సాంప్రదాయాలను ఆదరించిరి. సంఘ సాహిత్యంలో బ్రాహ్మణుల రాక మరియు వేద క్రతువుల నిర్వహణ గురించి చెప్పబడింది. అయితే, 'వర్ణాశ్రమ' భావజాలం తమిళ ప్రాంతంలో వేరూనడానికి అప్పుడే ప్రారంభమైంది.

దక్షిణ భారతదేశంలో బౌద్ధమతం విస్తృతంగా ఉండెననుటకు ఆధారాలున్నాయి. ఆంధ్రప్రదేశ్ నందలి కృష్ణ మరియు గోదావరి డెల్టానందు ముఖ్యమైన బౌద్ధ క్షేత్రాలు ఉండెను. అమరావతి, నాగార్జునకొండ మొదలగు ప్రాంతాల్లో జరిగిన పురావస్తు త్రవ్వకాలు బౌద్ధమతం ఎంత లోతుకు పాతుకు పోయిందో తెలియజేశాయి. తమిళనాడులోని కావేరి పట్టణం మరియు కాంచీపురం ప్రాంతాల్లో బౌద్ధ స్తూపాలు ఉండెననడానికి ఆధారాలు ఉన్నాయి. కాని, జైనమతంతో పోల్చినచో బౌద్ధమతం కొన్ని ప్రాంతాలకే పరిమితంగా ఉండెనని తెలుస్తోంది. తమిళనాడులోని అసంఖ్యాకమైన రాతి గుహాలయాల్లో లభించిన తమిళ బ్రాహ్మి శాసనాలు, తమిళ దేశంలో జైనమత ఆధిక్యాన్ని తెలియజేస్తున్నాయి. సాధారణ ప్రజలపై జైనమత ప్రభావం గురించి తెలియ రాలేదు. అయితే, పలువురు వర్తకులు మరియు భక్తులు సన్యాసులకు రాతి గృహాలను, కానుకలను అందించినట్లు పలు ఆధారాలు లభ్యమయ్యాయి. సంఘ కాలానికి తర్వాతి శతాబ్దాల్లో జైనులు తమిళ సాహిత్యాభివృద్ధికి ఎంతగానో సేవ చేశారు.



అమరావతి స్తూపం

5.8 కలభ్రాల యుగం-సంఘ యుగ తర్వాతి కాలం (Age of Kalabhras - Post Sangam Period)

తమిళ చరిత్రలో సంఘ యుగం మరియు పల్లవ పాండ్యుల కాలానికి మధ్య కాలము అనగా సా.శ. 300 నుండి సా.శ. 600 వరకు మధ్యగల కాలమును 'కలభ్రాల యుగము' అని పిలుస్తారు. ఈ కాలంలో మూడు తమిళ రాజ్యాలు పతనం చెంది, ఆ రాజ్యాధికారాన్ని యుద్ధోన్మాద కలభ్రాలు వశం చేసుకొనుట వలన, ప్రాచీన చరిత్రకారులు ఈ కాలాన్ని రాజ్యాధిపత్య విరామకాలం" (interregnum) లేదా "చీకటి యుగము"గా వర్ణించిరి. ఈ కాలంలో ప్రాచీన తమిళ సంస్కృతికి చెందిన ఉత్తమ లక్షణ చిహ్నాలు ఎన్నో అంతరించాయని చెప్పవచ్చును.

11th_History_Telugu_Medium_Unit_5.indd 92 28-02-2023 13:46:44



బుద్ధుని విగ్రహం, నాగార్జునకొండ

కలభ్రాల కాలములోని ఈ సైద్ధాంతికతను సరియని ఏనాడు అనలేము.

అయితే, ఈ కాలంలోనే సంఘ సాహిత్య గ్రంథాలుగా చెప్పబడు 18 లఘు సాహిత్య రచనలతో పాటు (పదినెన్ కీల్కనక్కు) ప్రఖ్యాత తమిళ రచన 'తిరుక్కురళ్' రచింపబడెను. తమిళ ఇతిహాసాలగు శిలప్పదిగారం మరియు మణిమేఖలై కూడా ఈ కాలానికి చెందినవే. ఈ కాలంలోనే ఛాందసవాద వ్యతిరేక మతాలు, జైనమతం మరియు బౌద్ధమతం సమాజంపై అత్యధిక ప్రభావాన్ని చూపాయి. నాటి కాలపు పురాణాలకు ఆధారిత మతతత్వ బోధనలు కలభ్రాలపై ఒత్తిడిని పెంచుటయే, వారి క్రూర ప్రవృత్తికి కారణముగా ఉండవచ్చును.

ఈ మధ్యంతర కాలము ఉత్తర తమిళనాడును పాలించిన పల్లవులు మరియు దక్షిణ ప్రాంతాన్ని పాలించిన పాండ్యుల ఆధ్వర్యంలో సా.శ.6వ శతాబ్దానికి తర్వాత తమిళ సమాజాల్లో విస్తృత మార్పుకు శ్రీకారం చుట్టింది. అప్పటి నుండి ఈ క్రొత్త నాయకత్వాలు జైన మరియు బౌద్ధ మత పోషకులైరి. తర్వాత వీరు వేద పురాణాలకు ఆలవాలమైన సనాతన భక్తి ఉద్యమంలోని శైవమతం మరియు విష్ణు మతాలను ఆదరించిరి. అయితే, సమాజంపై జైన, బౌద్ధ మతాల ప్రాబల్యం ఎక్కువగా ఉండుట వలన, భక్తి ఉద్యమ సాధువుల నుండి ప్రజలు దూరంగా (జాగరూకతతో) ఉండడానికి దోహదపడ్డాయి.

శివగంగై జిల్లాలోని పులాంగురిచ్చి వద్ద లభించిన 5వ శతాబ్దం మధ్యకాలానికి చెందిన శాసనాలలో, చేందన్ మరియు కుర్రన్ (Chendan and Kurran) అనబడు ఇద్దరు రాజుల పేర్లు ఉండినవి. అయితే, వారి కుటుంబం, వంశం పేరేది లేదు. కొందరు పరిశోధకులు వీరిరువురూ కలభ్రా రాజులని అభిప్రాయపడిరి. సా.శ.6వ శతాబ్దపు తృతీయాంకంలో పాండ్యులు కలభ్రాల పాలనను అంతమొందించిరి.

సారాంశము

- సా.శ.పూ. 3వ శతాబ్దం నుండి దక్షిణ భారతదేశ చరిత్రకు సంబంధించిన తమిళంలోని లిఖిత ఆధారాలు, శాసనాలు మరియు సాహిత్యం స్పష్టమైన ఆధారాలను అందించాయి.
- ఇనుప యుగంలో సామంత ప్రభువులుగా ఉండిన చేరులు, చోళులు మరియు పాండ్యులు సంఘ యుగమునందు 'వేందర్' అనబడు రాజులుగా పరిణామం చెందిరి.
- ఆంధ్ర, కర్ణాటక మరియు మహారాష్ట్ర ప్రాంతాలను పాలించిన శాతవాహనులు మూవేందర్‌లకు సమకాలికులు.
- దక్షిణ భారతదేశంలో బౌద్ధ, జైన మతాలు గట్టిగా వేళ్ళూనుకొని ఉండెను. పాలకులపై వేద తత్వాలు పెను ప్రభావాన్ని చూపించాయి.
- హిందూ మహాసముద్ర ప్రాంతాలు మరియు రోమన్ సామ్రాజ్యంతో సముద్రమార్గ వ్యాపార సంబంధాలను తమిళ / సంఘకాల రాజులు కలిగియుండిరి.
- కలభ్రాల (మధ్యంతర) కాలంలో కూడా అంతకుముందులాగానే సాంస్కృతిక కార్యకలాపాలు కొనసాగినవి.

11th_History_Telugu_Medium_Unit_5.indd 93 28-02-2023 13:46:44

మూల్యాంకనము

I. సరియైన జవాబును ఎన్నుకొనుము.

1. కరికాలుడు _____ యొక్క కుమారుడు

అ) చెంగన్నన్ ఆ) కడుంగో

ఇ) ఇళంజెట్‌చెన్ని ఈ) అదియమాన్

2. క్రింది వానిలో సరికాని జత ఏది?

(i) తలయాళంగణం – నెడుంజెళియన్

(ii) పట్టినపాలై – ఉరిత్తిరన్ కన్ననార్

(iii) గజబాహు – సిలోన్

(iv) తిరువంజిక్కళం – చోళులు

అ) (i) ఆ) (ii) ఇ) (iii) ఈ) (iv)

3. రాజసూయ యజ్ఞం నిర్వహించినతడు _____

అ) పెరునార్కిల్లి

ఆ) ముదుకుడిమి పెరువళుది

ఇ) శీముఖ

ఈ) అదియమాన్

4. ఇక్ష్వాకులు పాలించిన రాజ్యము _____

అ) ఆంధ్ర – కర్ణాటక ప్రాంతం

ఆ) ఒడిస్సా

ఇ) దక్కన్ ప్రాంతం

ఈ) బాణవశి

5. క్రింది వాక్యాలను చదివి, సరికాని వాక్యాన్ని గుర్తించుము.

(i) కలభ్రాలు శైవులు

(ii) కలభ్రాలు పల్లవులను, పాండ్యులను ఓడించిరి.

(iii) ఇక్ష్వాకులు వేద సాంప్రదాయాలను ఆదరించిరి.

(iv) ఉప్పు వ్యాపారులు "ఉమనర్" అని పిలువబడిరి.

అ) (i) మరియు (ii)

ఆ) (ii) మరియు (iii)

ఇ) (i) మరియు (iii)

ఈ) (iii) మరియు (iv)

II. క్లుప్తంగా జవాబులు వ్రాయుము.

1. వస్తు మార్పిడి పద్ధతి గురించి వ్రాయుము.

2. మధురైక్కాంజి గురించి నీకేమి తెలియును?

III. సంక్షిప్తంగా జవాబులు వ్రాయుము

1. సంఘ కాలంనాటి తమిళ ప్రాంతంలోని ఐదు జీవావరణ మండలాలు (భూభాగాలు) ఏవి?

2. తొలినాటి చోళ రాజులలో కరికాలుడు గొప్పవాడు. వ్యాఖ్యానించుము.

3. గౌతమీపుత్ర శాతకర్ణి విజయాలను పేర్కొనుము.

4. కిళార్ మరియు వేలిర్‌ల మధ్య వ్యత్యాసాలేమి?

IV. విపులంగా జవాబులు వ్రాయుము

1. సంఘ కాల పరిపాలన పూర్వ సామంతుల పాలనగా పరిగణించబడింది. దీనిపై నీ అనుకూల లేదా ప్రతికూల వ్యాఖ్యానమునిమ్ము.

2. మూవేందర్ రాజ్య పరిపాలనా నిర్మాణమును వర్ణించుము.

3. కలభ్రాలు ఎవరు? పులాంగురిచ్చి శాసనాల ద్వారా వారిని గురించి నీవు గ్రహించినదేమి?

4. సంఘ కాలంలో మరియు సంఘ యుగానికి తర్వాతి కాలంలోని వర్తకము, సుదూర వాణిజ్యము గురించి విశదీకరించుము.

కృత్యము

1. తిరుక్కురళ్‌నందలి వివిధ తత్వ భావనలను గురించి చర్చించుము.

2. మీకు దగ్గరలోని ప్రాచీన రేవు పట్టణమును సందర్శించుము. ఆ ప్రాంతంలోని శిథిలాలు మరియు స్థానిక ప్రజల జ్ఞాపకాలను, గత స్మృతులను గురించి తెలుసుకొనుము.

పరిశీలనా గ్రంథాలు

1. R.Champakalakshmi, *Trade, Ideology and Urbanization in South India*. Oxford University Press, 1996.

2. K.A. Nilakanta Sastri, *A History of South India*. Oxford University Press, 1955.

11th_History_Telugu_Medium_Unit_5.indd 94 28-02-2023 13:46:45

3. Noboru Karashima, ed., *A Concise History of South India: Issues and Interpretations.* Oxford University Press, 2014.
4. Rajan Gurukkal, *Social Formation in South India*. Oxford University Press, 2009.
5. Romila Thapar, *Early India*. Penguin.
6. R. Sathyanathier, *History of India*, Vol. I, 1972 (Reprint).
7. Upinder Singh, *A History of Ancient and Early Medieval South India.* Pearson Longman, 2009.

A-Z పదకోశము

numismatic	study of coins	నాణెముల అధ్యయనం
munificence	generosity	దానం, దాతృత్వం
corroborate	confirm	ధృవీకరించు
exalted	dignified	గొప్ప
insignia	emblem	అధికార చిహ్నం
interregnum	the interval	మధ్యంతర కాలం
amalgamate	combine, come together	సమైక్యం
commemoration	celebration in honour of or in memory of	స్మారకోత్సవం

11th_History_Telugu_Medium_Unit_5.indd 95 28-02-2023 13:46:45

అధ్యాయము

6

మౌర్యులకు తర్వాత రాజకీయాలు మరియు సమాజం

PT2D6

అభ్యసన లక్ష్యాలు

- భారతదేశముపై గ్రీకుల సాంస్కృతిక ప్రభావాన్ని తెలుసుకొనుట.
- ఇండో-గ్రీకు పాలకులు మరియు వారి సహకారాన్ని గురించి తెలుసుకొనుట.
- మధ్య ఆసియా నుండి శకులు, పార్థియన్, పహ్లవలు మరియు కుషాణుల దండయాత్రను గురించి పరిజ్ఞానం పొందుట.
- భారతదేశము మరియు మధ్య ఆసియా మధ్య గల సంబంధాల ప్రాముఖ్యతను గురించి తెలుసుకొనుట.
- కళ మరియు సాహిత్యముపై పరస్పర ప్రభావాన్ని గురించి తెలుసుకొనుట.
- రోమ్‌తో వాణిజ్యం మరియు ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం గురించి తెలుసుకొనుట.

పరిచయం

అశోకచక్రవర్తి మరణము మరియు మౌర్య సామ్రాజ్య పతనం తర్వాత నాలుగు శతాబ్దాలలో భారతదేశము యొక్క కొన్ని ప్రాంతాలు పశ్చిమ మరియు మధ్య ఆసియా నుండి ఇండో-గ్రీకులు, శకులు మరియు కుషాణులచే ఆక్రమించబడ్డాయి. వీరంతా భారతదేశములో విశాల భూభాగాల్లో ఆధిపత్యం సాగించారు. ఇది భారతీయ సమాజంలో విదేశీ సంస్కృత మరియు కళారూపాల స్వాంగీకరణకు దారితీసెను. తత్ఫలితంగా, విశాలమైన వాణిజ్య అనుసంధానం ద్వారా మధ్యధరా ప్రపంచము, చైనా మరియు మధ్య ఆసియాతో భారతదేశము ఏకీకృతం అయినది.

6.1 ఇండో - గ్రీకు సంబంధాలు

ప్రారంభము

అలెగ్జాండర్ (సా.శ.పూ 327-325) వాయువ్య భారతదేశముపై దండెత్తి పంజాబును ఆక్రమించినప్పటి నుండి గ్రీకులకు మరియు భారతీయులకు మధ్య పరస్పర సంబంధాలు ప్రారంభమైనవి. అతను తన సైన్యముతో పశ్చిమానికి తిరిగి వెళ్ళునప్పుడు తాను జయించిన ప్రాంతాలను ప్రాంతీయ గవర్నర్ల పాలన క్రిందికి విడిచిపెట్టెను. చంద్రగుప్త మౌర్యుని ప్రారంభకాల దండయాత్రలు విదేశీ చొరబాటుదారులకు వ్యతిరేఖమైనవిగా ఉండెను.

అలెగ్జాండర్ యొక్క అత్యంత సమర్థవంతుడైన సైన్యాధికారి సెల్యుకస్ నికేటర్ సా.శ.పూ. 311కి తర్వాత ఫ్రైజియా (టర్కీ) నుండి సింధూ నది వరకు అతి పెద్ద సామ్రాజ్యాన్ని నిర్మించి పాలించెను. సా.శ.పూ 305లో చంద్రగుప్తుడు సెల్యుకస్ నికేటర్‌ని యుద్ధంలో ఓడించెను. అయితే ఇది అలెగ్జాండర్ యొక్క గవర్నర్లకు జరిగిన ఘోరమైన ఓటమి కాదు. బదులుగా చంద్రగుప్తుడు సెల్యుకస్‌తో ఒక శాంతి ఒప్పందం చేసుకున్నారు. సింధూ వరకు తను జయించిన ప్రాంతాలను సెల్యుకస్ తిరిగి అప్పగించెను. దానికి బదులుగా 500 యుద్ధపు ఏనుగులను పొందెను. ఇంకనూ వివాహ ఒప్పందం కూడా కుదుర్చుకున్నారు. గ్రీకులు మరియు మౌర్య చక్రవర్తులకు మధ్య దౌత్య సంబంధాలు రూపొందుటకు శాంతి ఒప్పందం దోహదపడెను. గ్రీకు రాయబారిగా మెగస్తనీసు మౌర్యుల యొక్క రాజధాని అయిన పాటలీపుత్రమునకు పంపబడెను. భారతదేశానికి వచ్చిన మొదటి విదేశీ రాయబారి మెగస్తనీసు.

11th_History_Telugu_Medium_Unit_6.indd 96 28-02-2023 14:33:15

చంద్రగుప్తుని కుమారుడు బిందుసారుడు, పశ్చిమ ఆసియాలోని గ్రీకు రాజులతో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించెను. ఈజిప్టు రాయబారులను రెండవ టాలమి పంపించడం, సిరియాకు చెందిన అంతీయోకస్‌తో బిందుసారుని ఉత్తర ప్రత్యుత్తరాలు గురించి గ్రీకు చరిత్రకారులు పేర్కొన్నారు. అదే వంశపారంపర్యంగా అశోకుడు కూడా స్నేహపూర్వకంగా ఉండేవారు. అతని యొక్క 13వ శిలాశాసనంలో ఐదు యవన (*yona*) రాజుల గురించి వివరాలు నమోదుచేయబడ్డాయి. వారు సిరియాకు చెందిన రెండవ అంతియోకస్ తియోస్, ఈజిప్టుకు చెందిన రెండవ టాలమి ఫిలడెల్ఫస్, మాసిడోనియాకు చెందిన ఆంటీగోనస్, సైరిన్‌కు చెందిన మగస్, కొరింథుకు చెందిన అలెగ్జాండరు. ఇది గ్రీకులతో అశోకుని సంబంధాలు పశ్చిమ ఆసియాను దాటి గ్రీసు కేంద్ర ప్రాంతాల వరకు విస్తరించియున్నదని తెలియజేస్తున్నది.

భారతదేశమంతటా గ్రీకులకు ఉపయోగించిన యవన (లేదా యోన) అనే పదాన్ని చూడవచ్చు. 'యోన' అనుపదం పర్షియా భాష నుండి ఉద్భవించినది. ఇది గ్రీకులను సూచిస్తుంది. భారతదేశములో గ్రీకు మూలం కల్గినవారిని 'యవనులు' అని వ్యవహరించిరి. ఇందులో మిశ్రమ జాతి మరియు పోనిషియనులు కూడా ఉన్నారు.

ఈ మార్పిడి, ఉత్తర ప్రత్యుత్తరాలు మరియు ఆఫ్ఘనిస్తాన్ వరకు గల మౌర్య సామ్రాజ్య విస్తరణ భారతదేశము నుండి పశ్చిమ ఈజిప్టు వరకు మంచి వ్యాపార సంబంధాలకు దారితీశాయి. భూమార్గ వ్యాపారాన్ని వాయువ్య ఆఫ్ఘనిస్తాన్ (బాక్ట్రియా) మార్గం ద్వారా చేపట్టారు. దానితోపాటు పర్షియా అఖాతం, ఎర్రసముద్రం మార్గం ద్వారా పాక్షిక వ్యాపారాలు జరిగాయి. అనేక సొగసైన వస్తువులు (తాబేలు చిప్పలు, దంతాలు, ముత్యాలు, ఇండిగో రంగులు మరియు సుగంధ ద్రవ్యాలు) జటామాంసి అనే ఔషధం, సువాసన గల నూనె, సుగంధ ద్రవ్యంగా ఉపయోగించే దాల్చిన చెక్క ఆకు భారతదేశము నుండి ఎగుమతి చేయబడెను.

పాటలీపుత్రంలోని స్మారక చిహ్నాలపై గ్రీకుల సంస్కృతి ప్రభావం చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఇంకనూ మౌర్య సామ్రాజ్య పరిపాలన వ్యవస్థకు పర్షియన్ మరియు గ్రీకుల పాలనా వ్యవస్థ ప్రేరణగా ఉండునని కొందరు చరిత్రకారుల అభిప్రాయం. పశ్చిమ భారతదేశంలో ఇండో గ్రీకు రాజ్యాల అభివృద్ధి మిశ్రమ సంస్కృతీ ప్రభావాన్ని కలుగజేయడం ద్వారా, ఒక విశిష్ట కళ రూపొందడానికి దోహదపడింది.

ఇండో-గ్రీకు రాజులు

ఉత్తర ఆఫ్ఘనిస్తాన్ (బాక్ట్రియా) నుండి సిరియా వరకు సెల్యూసిడ్ సామ్రాజ్యం సా.శ.పూ. 250కి తర్వాత క్షీణించడం ప్రారంభమైనది. బాక్ట్రియా గవర్నర్ డియొడోడస్ రెండవ అంతియోకస్‌పై తిరుగుబాటు చేసి, బాక్ట్రియాకు స్వతంత్ర పాలకుడు అయ్యెను. సా.శ.పూ. 212లో గ్రీకు అయిన యూథీడేమస్ బాక్ట్రియాకు రాజయ్యెను. సెల్యూసిడ్ చక్రవర్తి మూడవ అంతియోకస్ యూథిడేమస్‌ను లొంగదీసుకోలేకపోయెను. కావున, అతనితో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడానికి అంగీకరించాడు. ఎందుకనగా తన ఆధిపత్యంలో ఉన్నటువంటి పశ్చిమ ప్రాంతాలుపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది కనుక మూడవ ఆంతీయోకస్ కాబూల్ నది వరకు వచ్చి శుభగసేన అని పిలువబడే స్థానిక భారతీయ రాజును ఓడించగలిగాడు. ఈ రాజును గురించి అధిక విషయాలు తెలియదు. ఈ ప్రాంతంలో ఒక స్వతంత్ర రాజు గురించి ప్రస్తావించడం సా.శ.పూ 236లో అశోకుని మరణం తర్వాత మౌర్య సామ్రాజ్యం యొక్క కేంద్ర అధికారము బలహీనపడెననుటను సూచించుట కొరకే.

డిమిట్రీయస్

యుథిడేమస్ తర్వాత అతని కుమారుడు (సుమారు సా.శ.పూ. 200లో) డిమిట్రీయస్ పరిపాలనకు వచ్చెను. అంతేగాక మరొక డిమిట్రీయస్, డిమిట్రియస్-II (సుమారు సా.శ.పూ. 175) పేరుగాంచిన మరో డిమిట్రియస్ తొలి గ్రీకు రాజుల యొక్క విభిన్న నాణెములు వారి అద్భుతమైన పరిపాలనను కనబరిచే విధంగా ఉన్నది. గ్రీకుల నాణెములు వెండి నాణెములు మాదిరిగా రూపొందించబడి వాటిలో ఒక ప్రక్కన రాజు ఆకారము, మరొక ప్రక్కన రాజు పేరు కలిగియుండును. నాణెములందు అనేక రకములైన తలపాగాలతోపాటు రాజుల యొక్క శరీర ఆకారము కూడా చిత్రించబడ్డాయి. ఈ కాలమునకు చెందిన

11th_History_Telugu_Medium_Unit_6.indd 97 28-02-2023 14:33:15

అనేక నాణెముల ఆధారంగా ఇండో-గ్రీకు రాజుల పరిపాలనను గురించి స్పష్టంగా గ్రహించడానికి వీలగుచున్నది.

ఆ కాలంనాటి భారతదేశ చారిత్రాత్మక రచనలు అయోధ్య (సాకేత) మరియు దానికి తూర్పున ఉన్న మగధ మీద యవనుల దండయాత్ర గురించి తెలియజేస్తున్నది. గ్రీకులలో అంతర్గత సంఘర్షణల గందరగోళం ఉండినట్లు, కాబట్టి, ఈ ప్రాంతాలు వారిచే ఆక్రమించబడలేదని తెలుస్తున్నాయి. చివరి మౌర్య పాలకుడికు తర్వాత రాజైన సుంగ చక్రవర్తియైన పుష్యమిత్రుడికి యవనులు కొన్ని ప్రాంతాలను విడిచిపెట్టిరి. డిమిట్రీయస్ భారతదేశముతో కలిగియున్న సంబంధాలకు నాణేలు సాక్ష్యాధారముగా ఉన్నాయి. అతనిచే జారీ చేయబడిన చతురస్రాకారపు ద్విభాషా నాణెములందు ముందు భాగంలో గ్రీకు భాషా లిపి, వెనుక భాగంలో ఖరోష్టి (వాయువ్య పాకిస్థాన్ యొక్క ప్రాంతీయ భాష) భాషా లిపి వ్రాయబడియుండెను.



డిమిట్రీయస్ - II

సుమారు సా.శ.పూ165లో బాక్ట్రియా పార్థియనులు మరియు శకుల వశమయ్యెను. దీనికి తర్వాత మధ్య మరియు దక్షిణ ఆఫ్ఘనిస్తాన్ ప్రాంతాలు మరియు వాయువ్య భారతదేశ ప్రాంతాలను యవనులు పాలించిరి. రాజ్యాధిపత్యం కొరకు గ్రీకుల మధ్య ఆధిపత్య పోరాటాలు జరిగాయి. వారి నాణేల నుండి 30కి పైన రాజుల పేర్లు గుర్తించబడినవి. వారందరరూ స్వయం ప్రతిపత్తి పాలకులుగా పరిపాలించి, వారి సొంత నాణేలను జారీ చేశారు.

మెనాండర్

ఇండో-గ్రీకు రాజులలో సుప్రసిద్ధ రాజైన మెనాండర్ (సుమారు సా.శ.పూ 165/145-130) దేశ వాయువ్యంలో ఒక విశాలమైన రాజ్యాన్ని పరిపాలించినట్లు తెలుస్తున్నది. అతని యొక్క నాణేలు కాబూల్ మరియు సింధు మైదానం నుండి పశ్చిమ ఉత్తర ప్రదేశం వరకు విస్తరించి ఉన్న ప్రాంతాలలో కనుగొనబడ్డాయి. ఇది అతని యొక్క విశాలమైన రాజ్యానికి ఒక మంచి గుర్తింపు. (అతని యొక్క నాణేలలో కనబడే విధంగా అతను ఒక ధైర్యసాహసవంతునిగా తెలియకపోయినా) ఇతడు పాందాల, మధుర రాజులతో కలిసి గంగా ప్రాంతాలపై దాడిచేసినట్లు చెప్పబడుతున్నది. అతనిని కళింగ (ఒడిశా) రాజైన కారవేలుడు కూడా అడ్డుకొనుటకు వీలుకాలేదని హతిగుంప శిలాశాసనాలు చెబుతున్నాయి. పాటలీపుత్రాన్ని మెనాండర్ విజయవంతంగా ఎదుర్కొనెను. అయితే, ఆ విజయాన్ని నిలబట్టలేక వెనుదిరిగెను. అతని యొక్క నాణేల్లో అతను ఒక రాజుగా మరియు రక్షకుడిగా మాత్రమే వర్ణింపబడెను. కానీ, ఒక గొప్ప విజేతగా వివరించబడలేదు.



మెనాండర్

మిలిండా-పిన్హ (మిలిండా-ప్రశ్నలు) అనే బౌద్ధ గ్రంథంలో మెనాండర్ ఒక గొప్ప నాయకుడిగా చెప్పబడింది. ఇందులో తన గురువు నాగసేనునితో బౌద్ధమతం గూర్చిన ప్రశ్నోత్తరాల చర్చల్లో మెనాండర్ పాల్గొన్నట్లు చెప్పబడింది. అతను బౌద్ధాన్ని స్వీకరించి, బౌద్ధ మత వ్యాప్తికి కృషి చేసినట్లు నమ్మబడుచున్నది.

ఇండో-గ్రీకు రాజులలో మరొక సుప్రసిద్ధ రాజు యాంటీఅల్కిడాస్ (Antialkidas) లేదా యాంటీఅల్కిడాస్ (సుమారు సా.శ.పూ. 110వ సంవత్సరం) గురించిన సమాచారాలని మనం తెలుసుకొనుటకు అతని యొక్క రాయబారియైన హిలీయోడోరస్ కారణం. ఇతడు భాగభద్రుని ఆస్థానమునకు రాయబారిగా పంపబడెను. కృష్ణుడు (వాసుదేవుడు) అనే దైవం యొక్క జ్ఞాపకార్థంగా పై భాగం గరుడ ఆకారాన్ని కలిగి ఉన్న గరుడ ధ్వజం అను స్థూపం (స్తంభం) ఇతనిచే రాజధాని నగరంలో మలచబడి, ప్రతిష్టింపబడెను. హీలియోడోరస్ వైష్ణవునిగా మారినట్లు తెలుస్తున్నది. (మధ్యప్రదేశ్‌లోని విదిశా నగరంలో ఒక బహిరంగ స్థలం మధ్యలో ఆ స్తంభం నేటికీ నిలిచియున్నది.)

11th_History_Telugu_Medium_Unit_6.indd 98 28-02-2023 14:33:16

గ్రీకులతో భారతదేశ పరస్పర సంబంధాలు ఇండో-గ్రీకు రాజులతో మాత్రమే పరిమితం కాలేదు. ఉపఖండం పూర్తిగా గ్రీకులు వ్యాప్తి చెంది ఉన్నారని, వారి ఉనికిని గూర్చిన సమాచారం నమోదు చేయబడినది. గ్రీకు మూలాలు కల్గిన వర్తకులు, నావికులు మరియు ఇతరులు నిరంతరం భారతదేశమునకు ప్రయాణం సాగించినందున, పరస్పర సంబంధాలు కొనసాగాయని తెలుస్తున్నది.

6.2 శకులు, పార్థియన్లు మరియు కుషాణులు

వాయువ్య భారతదేశము నుండి ఇండో-గ్రీకు సామ్రాజ్యాలు శకులు (సిథియనులు), పార్థియన్లు (పాహ్లావిస్), కుషాణులు (చైనాలో యు-ఇ-సి లేదా యు.ఇ.జి తెగలు) అనబడు అనేక మధ్య ఆసియా సంచారజాతులచే పతనం చెందాయి. వారు పేర్లతో బిరుదులను (అధికంగా "రారాజు") కలిగిన నాణేలను అధిక మొత్తములో జారీచేసే గ్రీకుల పద్ధతిని అనుసరించినప్పటికీ, ఇది మన చరిత్రలో ఒక గందరగోళం కాలం అగును. భారతదేశమునకు వచ్చి పరిపాలనను చేపట్టిన అనేక సంచారజాతుల రాజవంశస్థులను కనుగొనుట కష్టము.



రుద్రదాముని జునాగడ్ శాసనం

ఇందులో తలెత్తే మొదటి ప్రశ్న సంచార గిరిజనులు యుద్ధాలు మరియు దండయాత్రల వైపు ఎందుకు, ఎలా మళ్ళారు? అనునదే. మధ్య ఆసియాలోని వలసలు మరియు సంక్లిష్ట రాజకీయ పరిస్థితుల ఫలితంగా సంచారజాతులు భారతదేశంలోకి దండయాత్ర చేసిరి. మధ్య ఆసియాలోని తూర్పు భాగంలో సంచార తెగలను నిలువరించుటకు, వారి దోపిడీల నుండి తమ గ్రామాలను వ్యవసాయ భూములను రక్షించుటకు యు.ఇ-చి పాలకులు చైనా గొప్ప గోడను నిర్మించారు. ఫలితంగా యు.ఇ-చి సంచార తెగ పశ్చిమ దిశ వైపునకు నెట్టబడి, ఆ ప్రాంతంలో నివసించు శకులు తూర్పు ఇరాన్‌కు నెట్టబడిరి. అక్కడ సెల్యూసిడ్ సామ్రాజ్యము క్షీణించినందున పార్థియన్ల పాలన కొనసాగుతుండెను.

శకులు (Sakas)

తూర్పు ఇరాన్ నుండి పార్థియన్ల పాలకుడు మిత్రడేటస్‌చే తరిమివేయబడిన శకులు వాయువ్య భారతదేశం వైపు పయనించి, చివరిగా సింధు మైదానం మరియు సౌరాష్ట్రకి మధ్య ప్రాంతంలో స్థిరపడ్డారు. భారతదేశం యొక్క మొట్టమొదటి మాయుస్ లేదా మోవ/మోగు శక వంశపాలకుడు (సా.శ.పూ. 80) ఇండో-గ్రీకు పాలకుల మధ్య చీలికలు ఏర్పరచి గాంధారను ఆక్రమించెను. ఇతనికి తర్వాత పాలనకు వచ్చిన అజెస్ మిగిలిన ఇండో-గ్రీకు రాజులను ఓడించి, శకుల పరిపాలనను తూర్పు మధుర వరకు విస్తరించాడు.

భారతదేశంలో శకులు హిందూ సమాజంలో కలిసిపోయారు. హిందూ పేర్లను పెట్టుకున్నారు మరియు మతవిశ్వాసాలను అవలంభించుటకు ప్రారంభించారు. వారి నాణేలకు ఒకవైపు హిందూ దేవతల చిత్రాలు ముద్రించబడి ఉన్నాయి. శకులు తమ భూభాగాలను నిర్వహించడానికి క్షత్రపాస్ లేదా సత్రపాలులను ప్రాంతీయ గవర్నర్లుగా నియమించారు. క్షత్రపాలలో చాలామంది మహా క్షత్రపాలు అని బిరుదాలు కల్గిన స్వతంత్ర పాలకులుగా ఉండిరి.

ప్రసిద్ధిగాంచిన శక క్షత్రపాలలో ఒకరు రుద్రధాముడు. (సా.శ.130 నుండి 150) ప్రసిద్ధి చెందిన జునాగడ్ రాతి శాశనంలో (గుజరాత్) అతని విజయాలను గూర్చిన మెచ్చుకోదగిన ప్రస్తావన కలదు. ఈ శిలాశాసనం ప్రకారం శాతవాహనులను కూడా అతను యుద్ధంలో ఓడించెను. ఇతని కాలములో భారతదేశ సమాజంలోకి శకుల విలీన (స్వాంగీకరణ) ప్రక్రియ సంపూర్ణం పొందెననుటను ఇతని పేరు సూచిస్తున్నది.

11th_History_Telugu_Medium_Unit_6.indd 99 28-02-2023 14:33:17

కుషాణులు

మొదట కాబూలును జయించిన (సుమారు సా.శ.43) పార్థియన్ గోండోపెరెన్స్ చేత శకులు స్థానభ్రంశం చెందారు. కుషాణులచే కాబూలు లోయను కోల్పోయిన అతడు భారతదేశములో శకులకు వ్యతిరేకంగా అనేక విజయాలను సాధించాడు. అతని పాలన గురించిన ఆధారాలు పెషావర్ జిల్లాలో కనుగొనబడ్డాయి. పార్థియనులకు వ్యతిరేకముగా తమకు సహాయం చేయమని శకులు కుషాణులను (యు.ఇ-చి) కోరిరి. ఆఫ్గనిస్థాన్‌ను జయించిన మొదటి కుషాణుల రాజు కుజుల కాడ్ఫిసస్ (Khujula Kadphises), రెండవవాడు విమా కాడ్ఫిసస్ (Wima Kadphises). ఈ ఇద్దరు రాజులు కుషాణుల రాజ్యాన్ని గాంధార, పంజాబు మరియు తూర్పున ఉత్తరప్రదేశ్‌లోని మధుర వరకు గల గంగా యమునా నదుల సంగమ ప్రాంతము వరకు వ్యాపింపజేసిరి.

కనిష్కుడు

కుషాణులలో ప్రసిద్ధిగాంచిన రాజు కనిష్కుడు. ఇతడు సా.శ.78 నుండి సా.శ.101 లేదా 102 వరకు పరిపాలించాడని చెప్పబడుతున్నది. భారతదేశ క్యాలెండర్‌నందు శక శతాబ్దము యొక్క ప్రారంభము సా.శ.78గా తీసుకోబడింది. అయితే, కనిష్కుని కాలం గురించి చరిత్రకారుల నడుమ భిన్నాభిప్రాయాలు ఉండటంతో అతని పాలన సా.శ.78కి సా.శ.144కు మధ్య ఎప్పుడో ప్రారంభమైనదని చెప్పబడుతున్నది. కనిష్కుడు బౌద్ధమతం యొక్క తీవ్రమైన అనుచరుడు. ఇతడు నాల్గవ బౌద్ధమత మహా సంఘం లేదా మండలి సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. (మూడవ మహా సంఘం సమావేశం అశోకుని కాలంలో పాటలీపుత్రం నందు జరిగింది) మహాయానం బౌద్ధ మత ఆధిపత్య శాఖగా మారింది. బౌద్ధమతాన్ని బోధించడానికి చైనాకు పంపిన మతబోధకులను కనిష్కుడు ఆదరించెను.



కనిష్కుడు



కనిష్కుని నాణెము

కుషాణుల నాణేలు అధిక నాణ్యత కల్గినవిగా మరియు రోమన్ నాణేల బరువు ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయి. కుషాణు పాలకులు "రారాజు" సీజర్. సమస్త ఉర్వినాధుడు మొదలగు ఇతర అనేక బిరుదములను కల్గియుండిరి. ఈ నాణేలలో రాజుల యొక్క నిజమైన పేర్లు ఎక్కువగా లేకుండెను. కాబట్టి కుషాణుల గురించి మనకు లభించిన ఆధారాలు తుల్యమైనవిగా లేవు. కనిష్కుని నాణేలతో పాటు మధుర సమీపంలో కనబడు అతని విగ్రహం కోటు, బెల్టు మరియు బూట్లను ధరించి కనిపిస్తుంది. ఇది అతను మధ్య ఆసియాకు చెందిన వాడనుటను తెలియజేస్తున్నది.

1970 సం॥లో పూర్తయిన చైనా మరియు పాకిస్తానుల సంయుక్త పథకమైన కారకోరం రహదారి పురావస్తు శాస్త్రవేత్తలు మరియు చరిత్రకారుల పరిశోధనలకు మంచి ఫలితాన్ని ఇచ్చింది. హూంజా (Hunza) రాతి శాసనంలో మొదటిరెండు కాడ్ఫిసస్‌ల గురించి (Kadphises) మరియు కుషాను దేవపుత్ర (దేవుని కుమారుడు) మహారాజు కనిష్కుని గురించి ప్రస్తావించబడింది. కనిష్కుని సామ్రాజ్యం మధ్య ఆసియా నుండి తూర్పు భారతదేశం వరకు విస్తరించి ఉందని ఈ శాసనం నిర్ధారిస్తుంది. అతను మగధ, కాశ్మీరు మరియు సింకియాంగ్‌లోని కోటానులను జయించాడని బౌద్ధమత ఆధారాలలో వ్రాయబడివున్నది.

కారకోరమ్ రహదారిలో లభించిన కళాఖండాలు బౌద్ధ సన్యాసులు బౌద్ధమతాన్ని వ్యాప్తిచేయాలనే ఉద్దేశంతో చైనాకు ప్రయాణించే మార్గం ఇదేనని నిర్ధారించుచున్నవి. బౌద్ధమత సన్యాసులను అనుసరించి వ్యాపారులు కూడా ఈ రహదారి గుండా ప్రయాణించారు. కాబట్టి, ఇది పశ్చిమ దేశాల నుండి భారతదేశానికి చైనా పట్టు మరియు గుర్రాలను దిగుమతి చేసుకోవడానికి ఒక ప్రధాన వాణిజ్య మార్గంగా మారింది. భారతీయ వ్యాపారులు మధ్య ఆసియాలోని వివిధ పట్టణాలలో తమ ఉనికిని బలంగా చాటుకొన్నారు. వీరు చైనా మరియు రోమన్ సామ్రాజ్యల మధ్య విలాసవంతమైన వాణిజ్యంలో మధ్యవర్తులుగా మారే అవకాశాన్ని ఉపయోగించుకున్నారు. ఎందుకంటే పశ్చిమ దేశాల వ్యాపారులు మధ్య ఆసియా నుండి తూర్పు వైపు వెళ్ళడానికి ఇష్టపడలేదు.

11th_History_Telugu_Medium_Unit_6.indd 100 28-02-2023 14:33:18



కుషాణు రాజుల పేర్లు ఎక్కువగా 'ష్కా' తో ముగుస్తాయి. (హువిష్కా మరియు వసిష్క అలాగే మలి కనిష్కులు మరియు వాసుదేవ) వీరు కనీసం ఒక శతాబ్దం పాటు పరిపాలించారు. కానీ, వారి గురించి పెద్దగా సమాచారం ఏమీ లభించలేదు. కుషాణుల సామ్రాజ్యం విచ్ఛిన్నం కావడం ప్రారంభమైనది. ఫలితంగా సత్రపాలు (కుషాణులు కూడా మాగాణములను పరిపాలించడానికి సత్రపాలను నియమించే పద్ధతిని కొనసాగించారు) వివిధ ప్రాంతీయ రాజధానులలో తమను తాము స్వతంత్ర పాలకులుగా ఏర్పాటు చేసుకోగలిగారు.

కళ మరియు సాహిత్యం



కుషాణుల పాలనలో కళ మరియు సాహిత్యం గొప్ప సృజనాత్మక శక్తితో వర్ధిల్లింది. ఇది పాక్షికంగా రాజుల ఆదరణ మరియు మహాయాన బౌద్ధమతం యొక్క పెరుగుదల వంటి కారణాల వలన సాధ్యపడింది. మహాయానం బుద్ధుడిని మానవ రూపంలో ఆరాధించింది. గ్రీకు ప్రభావం కలిగిన ఇండో-గ్రీకు శైలిలోని శిల్పం మరియు కళ గాంధార కళ అని పిలువబడుతుంది. బుద్ధుని విగ్రహాలు ముఖ్యంగా తక్షశిల మరియు వాయువ్య ప్రాంతాలలో చెక్కబడ్డాయి. గ్రీకు సాంప్రదాయం నుండి ప్రేరణ పొంది, సాంప్రదాయ దుస్తులతో మరియు అందమైన ఆకులతో అలంకరించినట్లు ఈ శిల్పాలు కనబడుతున్నాయి. మధుర సమీపంలో చెక్కబడిన క్లిష్టమైన ఎర్ర ఇసుక రాతి శిల్పాలు గురించి కూడా ఇక్కడ ప్రత్యేకంగా ప్రస్తావించాలి.


గాంధార కళ

అజంతా గుహల నుండి ముంబాయిలో గల కన్హేరి గుహల వరకు బౌద్ధులు పశ్చిమ భారతదేశంలోని కొండలలో రాతి గుహలను చెక్కడం ప్రారంభించారు. విహారాలను, చైత్యాలను కలిగియున్న ఈ గుహలు మత కేంద్రాలుగా

11th_History_Telugu_Medium_Unit_6.indd 101 28-02-2023 14:33:18

పనిచేశాయి. ఈ గుహలోని బుద్ధుని పెద్ద విగ్రహాలు మహాయాన సంస్కృతి ప్రకారం చెక్కబడెను. తర్వాతీ శతాబ్దాల్లో ఇవి అజంతా గుహలలో కనబడే విధంగా చాలా అద్భుతమైన కుడ్య చిత్రాలతో అలంకరించబడ్డాయి.

బౌద్ధ మతగురువు నాగార్జునుడు, బౌద్ధ తత్వవేత్తయగు అశ్వఘోషుడు, పార్శ్వనాథుడు మొదలగువారిని కనిష్కుడు పోషించెను. అశ్వఘోషుని ప్రఖ్యాత రచన బుద్ధ చరిత. ఇతడు తొమ్మిది అరకము కలిగిన "సరిపుత్ర ప్రకరణ" అనే మొదటి సంస్కృతిక నాటక రచయితగా ప్రసిద్ధుడు. దక్షిణ భారతదేశములో నూరు సంవత్సరాలకు మునుపు కనుగొనబడిన ప్రఖ్యాత నాటక రచయిత 'భానుడు' రచించిన పలు నాటకాలు కనిష్కుని కాలానికి చెందినవిగా గుర్తింపబడినవి.

గాంధార కళ: సాంస్కృతిక ప్రభావాలు చోటుచేసుకున్న గాంధార ప్రాంతం గ్రీకు మరియు రోమన్ సంస్కృతిచే ఎక్కువగా ప్రభావితమైంది. సా.శ. మొదటి శతాబ్దంలో గాంధార శిల్ప కళ అభివృద్ధి చెందింది. కుషాను సామ్రాజ్య కాలంలో రోమ్‌తో ఉన్న సంబంధాల ప్రభావంతో రోమన్ కళ భారతదేశ కళలతో మేళవింపబడి వాయువ్య భారతదేశం పూర్తిగా అనుసరించబడ్డాయి. ఆధ్యాత్మిక స్థితిలో, అర్ధ నిమిలిత నేత్రాలతో గల ధ్యానముద్రలోని బుద్ధుని విగ్రహాల ద్వారా గాంధార శిల్ప కళ ప్రసిద్ధి చెందినది.

ప్రఖ్యాతి చెందిన హిందూ మత సాహిత్య రచనలగు మనుస్మృతి, వాత్సాయన కామసూత్రాలు, కౌటిల్యుని అర్థశాస్త్రం మొదలగు రచనలు సా.శ. 2వ శతాబ్దంలో తుది మెరుగులు దిద్దుకున్నాయని తెలుస్తున్నది.

6.3 తమిళ రాజ్యములు

భారతదేశము యొక్క ఉత్తరభాగంలో జరిగిన రాజకీయ మార్పుల వలన దక్షిణ భారతదేశం ప్రభావితం కాలేదు. సా.శ.పూ ఒకటవ శతాబ్దంలో నేటి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మొదలగు రాష్ట్రాలు దక్కను ప్రాంతంలో శాతవాహనుల పరిపాలనలో ఉండెను. వీరి పాలన మౌర్య సామ్రాజ్యాన్ని ఆధారకేంద్రంగా కలిగియుండకపోవడం వలన, శాతవాహనుల సామంత రాజులు కొంత వరకు స్వతంత్ర పాలన హక్కులను కలిగియుండిరి.



శాతవాహన రాజు గౌతమీపుత్ర శాతకర్ణి

ఉత్తర భారతదేశములో అనేక సామ్రాజ్యాలు ఏర్పడుట వలన దక్షిణాదిలోని తమిళప్రాంతము పలు చిన్న చిన్న రాజ్యాలుగా విభజన చెందియుండెను. తమిళ రాజ్యాన్ని ప్రధానంగా 'మూవేందర్'గా వర్ణింపబడిన చేర, చోళ, పాండ్య రాజ్యాలు పాలించాయి. పాండ్యుల రాజధాని మధురై, చోళుల రాజధాని ఉరయ్యూరు (ప్రస్తుతం తిరుచ్చి శివారులోని ఒక ప్రాంతం), చేరుల రాజధాని వంజి (నేటి కరూర్) గురించి సా.శ.పూ. 3వ శతాబ్దంలోనే మౌర్య రాజులు మూవేందర్‌ను తెలుసుకొనియుండిరి. అశోకుడు తన రెండవ శిలాశాసనంలో మూవేందర్‌ను తమ సామ్రాజ్య సరిహద్దుల్లోని రాజులుగా గుర్తించియుండెను. వాటితోబాటు చిన్న ప్రాంతాలను పాలించిన అనేక సైనిక ప్రభువులు, సామంత రాజులు (వేలర్లు అని పేరు) కూడా ఉన్నారు.

సా.శ.పూ. 3వ శతాబ్దము నుండి సా.శ. మూడవ శతాబ్దానికి చెందిన 'సంఘ సాహిత్యం' అనబడు తమిళ సాహిత్య సంకలన గ్రంథాల ద్వారా తమిళ రాజ్యాల గురించి ప్రత్యేకమైన సమాచారం లభించుచున్నది. తర్వాతి కాలంలో రచించబడిన తమిళ కావ్యాలగు శిలప్పదిగారం మరియు మణిమేఘలై కావ్యాలను కూడా సంఘ సాహిత్యానికి జత చేయవచ్చును. తమిళ ప్రాంతాలతో అత్యంత లాభదాయకమైన వాణిజ్యం రోమనులు మరియు గ్రీకు చరిత్రకారులు, భూశాస్త్రవేత్తల యెడల అత్యంత ఆసక్తిని కల్గించెను. వారి రచనలు తమిళ ఆధార గ్రంథాల్లో విడివడిన అంశాలను, ముఖ్యంగా వ్యాపార సంబంధమైన సమాచారములను పూర్తిచేయు విధంగా అమరియున్నవి. సా.శ. మొదటి శతాబ్దమునకు చెందిన "పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ" అనబడు గ్రీకు రచన భారతదేశ ఓడరేవులు మరియు అక్కడ జరిగిన వ్యాపారాలు మొదలగు సమాచారాలను అందించెడి ఒక అత్యంత

11th_History_Telugu_Medium_Unit_6.indd 102 28-02-2023 14:33:18

నమ్మకమైన ఆధారమగును. పురావస్తు పరిశోధనలు ఈ ఆధారాల్లో లభించిన సమాచారాన్ని నిర్ధారించినవి.

అంతర్జాతీయ వ్యాపారం యొక్క నిర్వచనాలు

సాధారణ శకం ప్రారంభంలో రెండు ముఖ్యమైన అభివృద్ధులు ఐరోపా మరియు భారతదేశమునకు మధ్య గల వ్యాపార ఆకృతిని మార్పుగావించాయి. ఇందులో మొదటిది చివరి సా.శ.పూ. (1వ శతాబ్దం) ముగిసే కాలానికి గ్రీకు రాజ్యాలను ప్రక్కకు నెట్టి మధ్యధరా వ్యాపార ప్రపంచంలోనే అతీంద్రియ శక్తిగా రోమ్ ఎదిగింది. గణతంత్ర రోమ్ సా.శ. 27లో అగస్టస్ చక్రవర్తి ఆధ్వర్యంలో రోమ్ సామ్రాజ్యంగా మారింది. ఐరోపా మరియు ఉత్తర ఆఫ్రికాల్లో ఆక్రమణల ద్వారా ఆర్జించిన భారీ సంపదలతో రోమ్ ప్రపంచంలో అతిపెద్ద మరియు సంపన్న నగరంగా అభివృద్ధి చెందింది. రోమ్ యొక్క సంపద వలన భారతదేశం యొక్క వివిధ ఉత్పత్తులకు ముఖ్యంగా తమిళ దేశం యొక్క సుగంధ ద్రవ్యాలు మరియు వస్త్రాలకు గిరాకీ పెరిగి, తత్ఫలితంగా వాణిజ్యం గొప్పగా విస్తరించింది.



రోమన్ వాణిజ్య నౌక

సా.శ. మొదటి శతాబ్దంలో ఈజిప్టు నావికుడు హిప్పాలస్ (Hippalus) అరేబియా సముద్రంలో వీచెడి ఋతుపవనాల కాలక్రమమును కనుగొనడం అభివృద్ధిలో రెండవ మెట్టు. ఇంతవరకు భారతదేశమునకు మధ్యధరా సముద్రమునకు మధ్య జరిగెడి వ్యాపారం, అరబ్బుల నియంత్రణలో ఉండెను. అరబ్బులు లవంగంపట్ట మరియు మిరియాలు వంటి సుగంధ ఉత్పత్తులను రోమ్‌కు ఎగుమతి చేయుటలో గుత్తాధిపత్యం కలిగియుండిరి. అయితే ప్రత్యక్ష సముద్ర మార్గాన్ని గురించిన సమాచారం అందరికీ తెలిసిన తర్వాత రోమన్ వాణిజ్య నౌకలు భారతదేశం యొక్క పశ్చిమ సముద్రతీరమునకు ప్రత్యక్షముగా వెళ్ళుటకు ప్రారంభించాయి. సముద్రదొంగల దోపిడీని నివారించుటకై తీరం వెంబడి ప్రయాణించుటను నివారించిరి. దీనికి తర్వాత భూ వాణిజ్య మార్గాలు కూడా పూర్తిగా ఆగిపోయింది. ఎందుకనగా భూమార్గం ద్వారా వ్యాపారులు ఇరానులో పార్థియనుల దాడులకు గురియగిరి, కనుక రోమ్ నుండి పెరుగుతున్న డిమాండ్ మరియు భారతదేశానికి ప్రత్యక్ష సముద్ర మార్గం తెలిచినందువలన భారతదేశానికి వచ్చుచుండు సంవత్సరమునకు ఇరవై నౌకల సంఖ్య, ఒక రోజుకు ఒక నౌకగా పెరిగింది.

6.4 తమిళగం మరియు రోమ్ మధ్య వాణిజ్యం

రోమ్ ఒక గణతంత్ర రాజ్యంగా ఉన్నప్పటి నుండియే రోమ్‌కు తమిళనాడుకి మధ్య వ్యాపార సంబంధాలు అభివృద్ధి చెందియుండెను. ఆ కాలమునకు సంబంధించిన రోమ్ నాణేలు, కళాఖండాలు వంటి పురావస్తు ఆధారాలు ఇండో-రోమ్‌ల వ్యాపార నిలయం అని పిలువబడిన పాండిచ్చేరికి సమీపంలోని అరికమేడులో దొరికాయి. సాధారణ శకం మొదటి శతాబ్దమునకు మునుపు రోమ్ యొక్క నౌకలు భారతదేశం పశ్చిమ తీరం దాటి కుమరి ఖండము (Cape Comorin)ను చుట్టుకొని వెళ్ళుటకు ప్రయత్నించలేదు. అందువలన పశ్చిమ తీరప్రాంతంనందున్న ఓడరేవులు రోమనులతో వాణిజ్యం చేయుటకైన ముఖ్యమైన ఓడరేవులుగా ఉండెను. పశ్చిమ తీరం నుండి రోమ్ వ్యాపారస్తులు భూమార్గం ద్వారా పాల్‌ఘాట్ లోయను దాటి తూర్పులోనున్న ఉత్పత్తి కేంద్రాలకు పయనించారు. కోడుమనల్ (ఈరోడ్), పడియూర్ (తిరుప్పూర్), వాణియంబాడి (వేలూరు) మొదలగు ప్రాంతాలలో రోమ్ నగరంనందు అధికమైన గిరాకి కలిగిన నవరత్నాలు, గోమేధకం వంటి విలువైన రంగురాళ్ళు దొరికెడి గనులు ఉండెను. ఇంకా ఈరోడ్ సమీపమున ఉన్న చెన్నిమలైలో ఉత్పత్తి చేయబడిన ఇనుము మరియు ఉక్కు రోమ్‌కి ఎగుమతి చేయబడెను. (ఇనుము మరియు ఉక్కు అవశేషాలు ఇక్కడ పురావస్తు త్రవ్వకాల్లో కనుగొనబడ్డాయి). ఇందువలననే నాటికాలపు రోమన్ నాణేలు కోయంబత్తూర్, ఈరోడ్, సేలం, కరూర్ మొదలగు జిల్లాలలో ఎక్కువగా లభించాయి.

11th_History_Telugu_Medium_Unit_6.indd 103 28-02-2023 14:33:19

సా.శ. మొదటి శతాబ్దం చివరిలో రోమ్ యొక్క నౌకలు తమిళనాడు తూర్పుతీరంలో ఉన్న చోళమండలం తీరంలోని ఓడరేవులకి ప్రయాణం ప్రారంభించాయి. ఈ ఓడరేవులు అనేకం పెరిప్లస్ (*Periplus*) గ్రంథంలో పేర్కొనబడెను. పశ్చిమతీర ప్రాంతంలో అమరియున్న ముఖ్య ఓడరేవులు "నౌరా" (కన్ననూర్), తిండిస్ లేదా తొండి (పొన్నాని) మొదలగునవి. ఇది చేర రాజులు పరిపాలించిన తమిళ భూభాగం యొక్క ఉత్తర సరిహద్దులో ఉండెనని చెప్పబడుచున్నది. ముసిరి లేదా ముసిరీస్ అనునది దక్షిణమున అమరియుండిన ఒక ముఖ్య ఓడరేవు. దీని సాంప్రదాయ నామము కొడుంగళ్యూరు. ఇటీవలే పట్టణం ఓడరేవుకు కొన్ని కిలోమీటర్ల సమీపంలో జరిగిన ముసిరి పురావస్తు తవ్వకాల్లో గుర్తించబడింది. నిత్యం సందడిగా ఉండిన తీర వ్యాపార కేంద్రం ముసిరి. ముసిరికి చెందిన ఒక వ్యాపారస్తునికి అలెగ్జాండ్రియాకు చెందిన ఒక వ్యాపారస్తునికి మధ్య సంతకమైన వ్యాపార ఒప్పంద పత్రం సమీపకాలంలో కనుగొనబడెను. బెరడు (papyrus) మీద వ్రాయబడిన ఈ ఒప్పందం వ్యక్తిగత వ్యాపారస్తులు కూడా నౌకల ద్వారా అనేకమైన వస్తువులను రవాణా చేసిరనుటను తెలియజేస్తున్నది. సంఘసాహిత్యం గ్రంథాలు అనుసరించి ముసిరి నగరం రెండు రకాల వాణిజ్య కేంద్రంగా ఉండినట్లు తెలిపాయి. దేశం లోపలి నుండి ఓడల ద్వారా



ముసిరి పాపిరస్ పత్రం

బియ్యాన్ని తీసుకుని వెళ్ళి, తిరుగు ప్రయాణంలో చేపలను తీసుకొని వచ్చేవారు. తద్వారా నిత్యావసర వస్తువుల వ్యాపారంలో వస్తు మార్పిడి విధానాన్ని అనుసరించినట్లు తెలుస్తున్నది. అదేసమయంలో నల్లమిరియాలు సంచీల్లో నింపి తేబడి, విదేశీ వ్యాపారస్తులకు, వారు తెచ్చిన బంగారానికి బదులుగా విక్రయించబడినవి.

భారతదేశము నుండి రోమ్‌కి వెళ్ళే ఓడలలో అత్యధికముగా ముత్యాలు, దంతాలు, పట్టువస్త్రాలు, మిరియాలు మరియు జటామాంసి తైలం (సంపన్న రోమనులు ఉపయోగార్థం గంగామైదాన ప్రాంతము నుండి తీయబడిన సుగంధ తైలం) లవంగ పట్ట, దాల్చిన చెక్క ఆకు, వజ్రాలు, తాబేలు చిప్పలు మొదలగునవి ఎగుమతి చేయబడెను. రోమనుల నౌకలు చోళ మండల తీరంలో వ్యాపారాన్ని ప్రారంభించినందువలన, ఆ ప్రాంతానికి చెందిన నాణ్యమైన నూలు వస్త్రాలు కూడా ఎగుమతి చేయబడెను. రోమ్ నగరము నుండి దిగుమతి చేయబడిన ముఖ్యమైన వస్తువులు నాణేలు, పుష్పరాగము, నీలాంజనం, పగడాలు, రాగి, తగరం, ముడిగాజు, మద్యపానం మరియు సీసం మొదలగునవి. తమిళప్రాంతముల నుండి ఎగుమతి చేయబడిన వస్తువుల యొక్క విలువ, రోమ్ నుండి దిగుమతి చేయబడిన వస్తువుల యొక్క విలువ కంటే ఎక్కువగా ఉండెను. సా.శ. మొదటి శతాబ్దం రెండవ భాగంలో టైబిరీయస్ చక్రవర్తి పాలన వరకు ఈ వ్యాపారం ఉచ్ఛ స్థితిలో ఉండెను. వ్యాపార అసమతుల్యత పెరుగుతున్నందున నాణేలను, వెండిని ఎగుమతి చేయటం వలన వాణిజ్య అసమతుల్యత ఏర్పడి, దానిని సమతుల్యం చేయుట కష్టమైనది. భారతదేశముతో నున్న వ్యాపార సంబంధాల వలన రోమనులకి ఒక్కో సంవత్సరానికి 55 మిలియనులు సెస్టర్స్ (ప్రాచీన రోమన్ల రూపాయలు) నష్టం జరిగిందని ఫిర్యాదు వచ్చింది. వెస్పాసియన్ చక్రవర్తి (Vespasian) రోమ్ యొక్క సంపన్న వర్గముల ఆడంబర వస్తువులపై నిషేధ చట్టాన్ని అమలు చేసెను. దీనికి తర్వాత భారతదేశం నుండి నూలు వస్త్రాలు, మిరియాలు వంటి తక్కువ విలువ కలిగిన వస్తువులు మాత్రమే రోమ్ దిగుమతి చేసుకొనెను.

పారంపర్య భూమార్గమైన పట్టు రహదారి మార్గంలో దోపిడీల ప్రమాదం ఎక్కువగుటచే,

11th_History_Telugu_Medium_Unit_6.indd 104 28-02-2023 14:33:19

వ్యాపార శైలిలో కొన్ని మార్పులు కనిపించినవి. చైనా నుండి పట్టువస్త్రాలు, నూలు సముద్రమార్గం ద్వారా చోళమండల ఓడరేవులకు తీసుకొనిరాబడి, అక్కడ నుండి వాటిని తిరిగి రోమ్‌కు పంపేవారు. ఆగ్నేయ ఆసియా దేశాలు మరియు సుదూర తూర్పు దేశాలతో తమిళ ప్రాంతానికి మధ్య ఉండిన వ్యాపార సంబంధాల గురించి లభించెడి సమాచారం చాలా తక్కువ. అయితే, తాబేలు చిప్పలు (రోమ్‌కి ఎగుమతి చేసిన ముఖ్యమైన వస్తువు) హిందూ మహాసముద్రంలోని మలయా (Malaya)కు సమీపమున ఉన్న దీవుల నుండి, చైనా నుండి పట్టు దిగుమతి చేసుకోబడెను. జావా మరియు శ్రీలంకతో కూడా స్థిరమైన వ్యాపార సంబంధాలు కొనసాగెనని, వ్యాపారం విస్తరించెనని తమిళ సాహిత్యంలో చెప్పబడింది. ఈ దేశాల మధ్య సన్నిహిత సంబంధాలకు బౌద్ధమతం అనుసంధానంగా ఉండినది.

విదేశీ వ్యాపారులు (యవనులు)

విదేశీ వాణిజ్యం మరియు నౌక రవాణా విస్తరణ విదేశీ వ్యాపారులను మరియు నావికులను తమిళ ప్రాంతానికి తీసుకువచ్చింది. ఋతుపవనాల యొక్క కాలానుగుణ స్వభావం మరియు నాటి సాంకేతిక పరిజ్ఞానం, సుదీర్ఘ సముద్రయానాలకు ఆతిథ్య దేశాలలో ఎక్కువకాలం ఉండటానికి అవకాశం కల్పించాయి. ఈ విదేశీ వ్యాపారస్తులపట్ల తమిళ సమాజం యొక్క ప్రతిస్పందనపై ఆసక్తికరమైన అంశాలున్నాయి. కోరమండల తీరమునందలి చాలా ముఖ్యమైన ఓడరేవు పుహార్. యవన వ్యాపారులు ఓడరేవు ప్రాంతంలో నిర్మించిన ప్రత్యేకమైన నివాస గృహాల్లో బసచేసిరి. వీరు స్వతంత్రంగా వ్యాపారం చేసుకోవడానికి అనుమతింపబడిరి. వీరు అందమైన వస్తువులను, విక్రయ నైపుణ్యతలను ప్రదర్శించిరి. తద్వారా పరదేశీయులు, అనాగరీకులు, బిగ్గరగా కఠినంగా మాట్లాడేవారు అని భావించుచుండిన ప్రాంతీయ తమిళ ప్రజల మన్ననలు పొందిరి.

యవనులు లోహపు పనులు మరియు వడ్రంగి వృత్తులు కూడా చేశారని పలు ఆధారాలు తెలియజేస్తున్నాయి. యవనుల కండ్లు బూడిద రంగులో లేదా నీలి రంగులో ఉన్నందున క్రూర నేత్రాల యవనులు (hard-eyed – తీక్షణ దృష్టి కలవారు) అని వర్ణించబడ్డారు. 'యవన' అనెడి పదం తూర్పు మధ్యధరా సముద్ర ప్రాంతం నుండి వచ్చిన వారందరిని గుర్తించే సాధారణ పేరుగా మారింది. యవన అనే పదమునకు గ్రీకులు అని అర్థం ఉన్నంత మాత్రమున వీరందరినీ గ్రీకులు అని చెప్పలేము.

వాణిజ్యం మరియు ఆర్థిక వ్యవస్థ: విశాల రూపం

వాణిజ్య విస్తరణ యొక్క పరిమాణం ఈ కాలంలో స్పష్టంగా కనిపించే ఆర్థిక వ్యవస్థ యొక్క ఉత్పత్తి స్థానంలో భారీ మార్పులను సంతరించుకొనుట ద్వారా ప్రధాన సాక్ష్యాధారంగా ఉంది. గోమేధకం, తవ్వి తీసిన రత్నాలు వంటి ప్రాథమిక ఉత్పత్తుల విషయంలో కూడా డిమాండ్ (గిరాకి) పెరిగి, గనులలో పని చేయడానికి ఎక్కువ శ్రామికులు, ఎక్కువ పనిముట్లు, ఎక్కువ పెట్టుబడికి దారితీసింది. వస్త్రాల విషయంలో నేత కార్యకలాపాలలో మరియు నేత కోసం తప్పి చేయడానికి స్పిన్నింగ్ వంటి అనుబంధ కార్యకలాపాలలో గణనీయమైన పెరుగుదల ఉండేది. మరియు ముడి పదార్థాలు సరఫరాను పెంచడానికి ఎక్కువ ప్రత్తిని కూడా పండించుట జరిగింది. పెరుగుతున్న వాణిజ్యం ఆర్థిక వ్యవస్థ యొక్క విస్తరణకు దారితీసింది.

వాణిజ్యం వృద్ధి చెందడం వలన వ్యాపారులు ఎక్కువగా కనిపించారు. పెద్ద నగరాల మార్కెట్లలో ఆహారధాన్యాలు, వస్త్రాలు, బంగారం, ఆభరణాలు వంటి నిర్దిష్ట వస్తువుల వ్యాపారులు మాత్రమే ఉండేవారు. వీరు భూమార్గాల ద్వారా విదేశీ వ్యాపారం కూడా సంస్థాగత సదుపాయాలు కలిగిన వాణిజ్య సంబంధాలు వాణిజ్య కార్యకలాపాల అభివృద్ధికి ఎంతగానో దోహదం చేశాయి.

అయితే, వ్యాపార ప్రక్రియల్లో ఎలాంటి నగదును వినియోగించారనెడి ముఖ్యమైన ప్రశ్న ఒకటి తలెత్తుతుంది. దీనికి జవాబు ఇచ్చుట చాలా కష్టం. నవీన కాలమునకు మునుపు వస్తు మార్పిడి విధానం చాలా ముఖ్యమైనదిగా ఉన్నట్లు తెలుస్తుంది. ఉదాహరణకు తమిళ ప్రాంతాలకు చెందిన ఉప్పు వ్యాపారులు తూర్పుతీర అంతర్భాగంలో నుండి తమ వాహనాల మీద ఉప్పును తీసుకొని గుంపులుగా వెళ్ళేవారు. వారు తమ ఉప్పును డబ్బుకి అమ్మకం చేయక, దానికి సమానమైన విలువ కలిగిన ఇతర అవసరమైన వస్తువులకు మార్పిడి చేసేవారు. ఉప్పును అరుదుగా మాత్రమే నగదుకు

11th_History_Telugu_Medium_Unit_6.indd 105 28-02-2023 14:33:19

విక్రయించేవారు. అయితే భూమార్గం, సముద్రమార్గ వ్యాపారం మరియు నగర మార్కెట్‌లలో క్రయ విక్రయాలకు నగదు (డబ్బు) మారక మాధ్యమంగా వినియోగించారని సాహిత్య రచనలు స్పష్టం చేస్తున్నాయి.



రోమనుల నాణేలు



చేరుల నాణెములు

వివిధ ప్రాంతాలలో కనిపించే రోమన్ నాణేలు ఈ అంశాన్ని నిర్ధారించాయి. చలామణిలో ద్రవ్య సరఫరాను పెంచడానికి స్వదేశంలోనే రోమను నాణేలను పోలిన నాణేలను స్థానికంగా ముద్రించారు. అమరావతి నది సమీపంలో భారీ స్థాయిలో చేరుల నాణేలు కనుగొనబడ్డాయి. ఉత్తర భారతదేశంలో మిక్కిలి పెద్ద మొత్తంలో ఇండో-గ్రీకు మరియు కుషాణుల నాణేలు కనుగొనబడ్డాయి. ఇవి నగదు వినియోగానికి సంబంధించి ఒక నిర్ధిష్ట అంచనాకు దోహదపడ్డాయి. ప్రాచీన కాలంలో మారకమాధ్యమంగా డబ్బు (నగదు) వినియోగింపబడెననుటను ఈ అంశాలన్నియూ స్పష్టం చేస్తున్నాయి.

ముగింపు

ఈ పాఠంలో మనం చర్చించిన శతాబ్దాలు సుస్థిరిత నెలకొన్న కాలంకాదు. ఉత్తర భారతదేశముపై దండయాత్ర చేసిన ఇతరులు తాము జయించిన ప్రాంతాలను ఏకంచేసి, సుస్థిరత కలిగిన, బలమైన సామ్రాజ్యాలుగా రూపొందించలేకపోయిరి. కనిష్కుడు కూడా కొంతకాలం మాత్రమే పాలించాడు. కనిష్కుని మరణం తర్వాత అతని సామ్రాజ్యం మెల్లగా క్షీణించింది. తమిళ ప్రాంతాలలో ఒక సామ్రాజ్యం ఉద్భవించుటకు కావలసిన ఐక్యతా శక్తి లేకుండెను. ఈ ప్రాంతాలు పలు సంస్థానాలుగా, చిన్న, చిన్న రాజ్యాలుగా విడిపోయి ఉండెను. ఈ కాలంలో ఉత్తర మరియు దక్షిణ ప్రాంతాల్లో రెండింటిలోనూ జరిగిన ముఖ్యమైన అభివృద్ధి భారీ వ్యాపార విస్తరణ అగును. ఉత్తర భారతదేశ వ్యాపార సంబంధాలు తూర్పున చైనా వరకు, పశ్చిమ భారతదేశ సంబంధాలు సముద్రము వరకు విస్తరించి యుండెను. దక్షిణ ప్రాంతానికి సంబంధించినంత వరకూ స్వదేశీ వ్యాపారం మరియు వస్తుమార్పిడి విధానంతో విదేశీ వ్యాపారం పశ్చిమ ఆసియా దేశాలు వరకు, తూర్పున చైనా వరకూ, విస్తరించి ఉండెను. దీని కారణంగా రూపొందిన గణనీయమైన ఆర్థిక అభివృద్ధి మరియు ఆర్థిక శ్రేయస్సులో ఈ ప్రభావాన్ని చూడవచ్చు. ఈ విషయాన్ని పురావస్తు త్రవ్వకాల్లో బయల్పడిన నగరాలు మరియు తమిళ సాహిత్యంలో పేర్కొనియున్న పట్టణ కేంద్రాలు ధృవీకరిస్తున్నాయి.

సారాంశము

- అలెగ్జాండర్ మరణానంతరం భారతదేశంలో అతని సైన్యాధిపతి సెల్యుకస్‌నికేటర్ వాయువ్య భారతదేశం ప్రాంతాలలో పాలనా అధికారాన్ని దక్కించుకొనెను. దీనికి తర్వాత క్రమంగా దౌత్య సంబంధాలు రూపొందాయి.
- సెల్యూసిడ్ సామ్రాజ్యం బలహీనపడిన తర్వాత వచ్చిన ఇద్దరు ఇండో-గ్రీకు రాజులందు గొప్పవాడుగా ఖ్యాతి చెందిన మెనాండర్ సామ్రాజ్యాన్ని పరిపాలించాడు.
- ఇండో-గ్రీకు సామ్రాజ్యాలు శకులు, పార్థియనులు మరియు కుషాణులుచే పతనం చెందాయి. తమ ప్రాంతాలను పాలించుట క్షాత్రపాలన లేదా మాగాణారాజులను శకులు నియమించారు.
- శక రాజులలో మిక్కిలి ప్రసిద్ధిగాంచినతడు రుద్రనాయుడు. అతని తర్వాత, శకుల పాలనను పార్థియన్లు, తర్వాత పార్థియన్ల పాలనను కుషాణులు అంతమొందించిరి.
- కుషాణులలో పేరుగాంచిన రాజు కనిష్కుడు. బౌద్ధమతము నందు మహాయానాన్ని ఇతడు అనుసరించెను. ఇతని కాలంలో గాంధార శిల్పకళ అభివృద్ధి చెందింది.

11th_History_Telugu_Medium_Unit_6.indd 106 28-02-2023 14:33:20

- కనిష్కుడు బౌద్ధమత తత్వవేత్తలైన అశ్వఘోషుడు, పార్శ్వనాథుడు, వసుమిత్రుడు మరియు నాగార్జునుడు మొదలగువారిని ఆదరించెను.
- దక్షిణ భారతదేశములో శాతవాహనుల పరిపాలన సా.శ.మొదటి శతాబ్దములో స్థాపించబడింది. తమిళ ప్రాంతములు (చేర, చోళ, పాండ్య) మూవేందరుల అధికారంలో ఉండెను.
- తమిళనాడుకు మరియు రోమ్ నగరమునకు మధ్య వ్యాపారం అభివృద్ధి చెందింది. చోళమండల (తూర్పు) తీరంలోని పుహార్ నగరం (పూంబుహార్) ఒక ముఖ్యమైన ఓడరేవుగా ఉండెను. యవన వ్యాపారులు రేవు పట్టణాల్లో నివసించారు.

8902E

మూల్యాంకనము

I. సరియైన జవాబును ఎన్నుకొనుము.

1. అలెగ్జాండర్ యొక్క అత్యంత సమర్థవంతమైన సైన్యాధ్యక్షుడు ----------
   అ) సెల్యూకస్ నికేటర్ ఆ) ఆంటిగోనస్
   ఇ) ఆంటియోకస్ ఈ) డిమిట్రీయస్
2. సెల్యూకస్ నికేటర్‌చే మెగస్తనీసు పాటలీపుత్రానికి -------- రాయబారిగా పంపబడెను.
   అ) రోమను ఆ) గ్రీకు
   ఇ) చైనా ఈ) బ్రిటీష్
3. నిరంతరం రాయబారుల మార్పిడి మరియు ఉత్తర ప్రత్యుత్తరాల వలన --------
   అ) భారతదేశము నుండి పశ్చిమ వైపు జరిగెడి వ్యాపారం క్షీణించెను.
   ఆ) భారతదేశము నుండి పశ్చిమమునకు జరిగెడి వ్యాపారానికి సహాయపడెను.
   ఇ) భారతదేశము నుండి తూర్పు వైపు నిరంతర వ్యాపారానికి సహాయపడెను.
   ఈ) పైవేవీకావు
4. ఇండో-గ్రీకు రాజులలో ప్రసిద్ధి చెందినవారు ----------
   అ) యుథీడేమస్ ఆ) డిమిట్రీయస్
   ఇ) మెనాండర్ ఈ) యాంటియాల్సిడస్
5. కుషాణుల నాణేలు --------- నాణేలు కంటే విలువైనవిగా ఉండెను.
   అ) రోమను ఆ) గ్రీకు
   ఇ) గుప్తుల ఈ) శాతవాహనుల
6. ఇండో-గ్రీకు కళ మరియు శిల్ప శైలిని --------- అని పిలుస్తారు.
   అ) మధుర కళ ఆ) గాంధార కళ
   ఇ) బాగ్ కళ ఈ) పాల కళ
7. క్రింది వాటిలో సరికాని జత ఏది?
   అ) బుద్ధ చరిత్ర – అశ్వఘోషుడు
   ఆ) పెరిప్లస్ ఆఫ్ ఎరిత్రియన్ సీ – మెగస్తనీసు
   ఇ) అర్థశాస్త్రం – కౌటిల్యుడు
   ఈ) కామసూత్రాలు – వాత్సాయనుడు
8. శక క్షత్రపులలో ప్రసిద్ధుడు ----------
   అ) మొగ ఆ) రుద్రదాముడు
   ఇ) అజీస్ ఈ) యశోవర్ముడు
9. ఐరోపా మరియు భారతదేశమునకు మధ్య గల వ్యాపార ఆకృతులు సాధారణ శక ప్రారంభంలో మార్పు చెందడానికి కారణం
   (i) సా.శ.పూ. చివరి శతాబ్ద అంతములో మధ్యధరా ప్రపంచ శక్తిగా రోమ్ అవతరించెను.
   (ii) అరేబియా సముద్రంలో వీచెడి ఋతుపవనాల కాలక్రమం సాధారణ శకం మొదటి శతాబ్దములో హిప్పాలస్‌చే కనుగొనబడెను.
   అ) (i) సరి
   ఆ) (ii) సరి
   ఇ) (i) మరియు (ii) సరి
   ఈ) (i) మరియు (ii) సరికాదు.

11th_History_Telugu_Medium_Unit_6.indd 107 28-02-2023 14:33:20

10. ----- ప్రాంత పురావస్తు త్రవ్వకాల్లో రోమను నాణేలు బయల్పడెను.

అ) అరికమేడు ఆ) ఆదిచ్చనల్లూరు

ఇ) పుహార్ ఈ) పల్లావరం

II. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులిమ్ము

1. భారతదేశం మధ్యధరా ప్రపంచం, మధ్య ఆసియా మరియు చైనాతో ఐక్యతా సంబంధాలకు దోహదపడిన కారణాలేవి?
2. చంద్రగుప్తుడు మరియు సెల్యూకస్ నికేటర్ మధ్య జరిగిన యుద్ధ ఫలితాలు ఏవి?
3. 'యవన' అను పదమునకు అర్థమేమి?
4. దేశ వాయువ్య ప్రాంతములో ఒక పెద్ద సామ్రాజ్యాన్ని మెనాండర్ పరిపాలించాడని చెప్పడాన్ని వివరించుము.
5. 'క్షాత్ర పాల'ను గూర్చి క్లుప్తముగా వ్రాయుము.
6. క్రింది అంశాలను గురించి జాబితా రూపొందించుము.

   అ) భారతదేశము నుండి రోమ్‌కు ఎగుమతి చేయబడిన వస్తువులు

   ఆ) రోమ్ నుండి భారతదేశమునకు దిగుమతి చేయబడిన వస్తువులు

7. వాణిజ్యం మరియు వర్తక అభివృద్ధిలో వ్యాపారుల పాత్రను వివరించుము.

III. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తముగా జవాబులిమ్ము

1. డిమిట్రీయస్ నాణేల ప్రత్యేకతను గూర్చి వ్రాయుము.
2. మెనాండర్‌ను గూర్చి మీకు తెలిసినదేమిటి?
3. ప్రాచీన రోమనుల నాణేలు, కోయంబత్తూరు, ఈరోడు, సేలం, కరూరు జిల్లాల్లో అధికంగా లభించుటకు కారణమేమి?
4. "రెండు వ్యాపార వలయాలకు కేంద్రభాగం ముసిరి" – ఎలాగనుటను తెల్పుము.
5. మారక మాధ్యమంగా ద్రవ్యం (డబ్బు) యొక్క ప్రాముఖ్యతను వివరింపుము.
6. గ్రీకులతో భారతదేశ సంబంధాల యొక్క సాంస్కృతిక ప్రభావాన్ని గూర్చి వివరింపుము.

IV. క్రింది ప్రశ్నలకు వివరంగా జవాబులిమ్ము.

1. "పశ్చిమ భారతదేశంలో ఇండో–గ్రీకు రాజుల పాలన భారత వాణిజ్యం మరియు సాంస్కృతిక సంబంధాలను బలపరిచెను." – వివరించుము.
2. కళలకు మరియు సాహిత్యానికి కనిష్కులు చేసిన సేవలను వివరించుము.
3. మధ్యధరా ప్రపంచములో రోమనులు గొప్ప శక్తిగా ఎదిగిన విధానాన్ని వివరింపుము.
4. సా.శ. 1వ శతాబ్దములోని తమిళ రాజ్యాలను గూర్చి వివరించుము.

కృత్యము

1. మెగస్తనీసు భారతదేశము గూర్చి వ్రాసిన అద్భుతమైన విషయాలను సేకరించుము.
2. ఇండో–గ్రీకుల నాణేలను పరిశోధించండి.
3. మహాయాన, హీనయాన బౌద్ధమత శాఖల మధ్య గల పోలికలు మరియు వ్యత్యాసాలను తెల్పుము.
4. ప్రపంచ పటము నందు ముఖ్యమైన వ్యాపార కేంద్రముగా నుండిన రోమ్ ప్రాంతాలను తెల్పుము.

పరిశీలనా గ్రంథాలు

1. John Keay, *India: A History*. Harper Collins.
2. R.C. Majumdar, *History and Culture of the Indian People: The Age of Imperial Unity* (vol. II). Bharatiya Vidya Bhavan's
3. Kanakalatha Mukund, *Merchants of Tamilakam: Pioneers of International Trade*. Penguin Books India.
4. K.A. Nilakanta Sastri, *The Age of the Nandas and Mauryas*. Motilal Banarsidass.
5. Romila Thapar, *Early India: From the Origins to A.D.1300*. Penguin Books India.

11th_History_Telugu_Medium_Unit_6.indd 108 28-02-2023 14:33:20

పదకోశము

acculturation	adapting to the surrounding culture	ఇతర సంస్కృతులను స్వీకరించుట
eponymous	the person after whom someone is named	జ్ఞాపకార్థ నామము
daunting	discouraging	నిరుత్సాహపరచుట
embellished	add beauty	అలంకరించు
squabble	argument	వాదన
doab	a fertile tract of land between two adjacent rivers	అంతర్వేది (రెండు నదులకు మధ్య ఉండెడి భూభాగం)



అంతర్జాల కృత్యము

మౌర్యులకు తర్వాత రాజకీయాలు మరియు సమాజము

ఈ కృత్యం దేశపటములను శోధించును. అన్ని ప్రాంతాల్లోని వివిధ దేశాలు, వాటి రాజధానులు, పతాకాలు మరియు నగరాలను గురించి "**Settera Map Quiz**" అనెడి విద్యాప్రభావశీల క్రీడ ద్వారా తెలుసుకోవచ్చును.



సోపానాలు:

- బ్రౌజర్‌ను తెరచి URL ను టైపు చేయుము లేదా QR సంకేతాన్ని స్కాన్ చేయుము.
- ఫ్రీ మ్యాప్ క్విజ్ పేజీ తెరపై కనబడును.
- క్రింద వైపుకు వచ్చి ఏదేని ఖండము లేదా దేశాన్ని ఎంపిక చేసుకొనుము. (ఉదా॥ ఇండియా నగరాలు)
- క్విజ్ కృత్యాల ద్వారా వివిధ ప్రదేశాలను, దేశపటములందు శోధించి తెలుసుకొనవచ్చును.

Browse in the link

Web: https://online.seterra.com/en/

Mobile : https://play.google.com/store/apps/details?id=com.seterra.free

*చిత్రములు సూచన కొరకు మాత్రమే.

11th_History_Telugu_Medium_Unit_6.indd 109 28-02-2023 14:33:20

అధ్యాయము

7

గుప్తులు

అభ్యసన లక్ష్యాలు

- భారతదేశ చరిత్రలో గుప్తుల పరిపాలన యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొనుట.
- భూదానాల ప్రాముఖ్యత, మరియు గుప్తుల సామ్రాజ్య, వ్యవసాయ, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావాన్ని అర్థం చేసుకొనుట.
- గుప్తుల కాలములో సామాజిక వ్యవస్థ, ప్రజల ఆర్థిక, సాంఘిక జీవన శైలిని గూర్చి తెలుసుకొనుట.
- గుప్తుల కాలములోని సంస్కృతి, కళ మరియు విద్యాభివృద్ధి గూర్చి తెలుసుకొనుట.

పరిచయం

మౌర్య సామ్రాజ్యానికి అనంతరం అనేక చిన్న రాజ్యాలు ఆవిర్భవించి అంతరించినవి. సా.శ 300 నుండి 700 వరకు సామ్రాజ్య పాలన యొక్క సాంప్రదాయక విధానము వృద్ధిచెంది, అనేక ప్రాంతాల్లో పలు రాజ్యాలు ఆవిర్భవించాయి. ఈ కాలములో గుప్తుల రాజ్యము ఒక శక్తివంతమైన సామ్రాజ్యంగా ఉద్భవించి, భారత ఉపఖండం యొక్క రాజకీయ ఏకీకరణకు బీజమైనది. గుప్తులు శక్తివంతమైన కేంద్ర ప్రభుత్వమును ఏర్పాటుచేసి, అనేక రాజ్యములను తమ ఆధిపత్యంలోకి తీసుకొచ్చిరి. గుప్తుల కాలంలో భూస్వామ్య వ్యవస్థ వేళ్ళూనుకోవడానికి ప్రారంభించింది. సమర్థవంతమైన సంఘటిత వాణిజ్య విధానం (విదేశీ వర్తకము) ద్వారా గుప్తుల ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందింది. ఈ కాలంలో సంస్కృతభాషలో గొప్ప గ్రంథాలు వ్రాయబడెను. లలిత కళలు, శిల్పకళ మరియు వాస్తు నిర్ధారణలో ఉన్నత స్థాయి సాంస్కృతిక పరిణితి చోటుచేసుకొనెను.

ఉన్నత వర్గాల జీవన ప్రమాణాలు శిఖరాగ్రానికి చేరుకొన్నాయి. విద్య, కళ, విజ్ఞానశాస్త్ర అధ్యయనం ప్రగతిని సాధించిననూ, ప్రభుత్వ భూస్వామ్య వ్యవస్థ ప్రజలను ఏదో ఒక రకమైన కష్టాల్లోకి నెట్టివేసింది. కొంతమంది చరిత్రకారులు గుప్తుల కాలం స్వర్ణయుగం అని ప్రకటించినప్పటికీ, ఇది పూర్తిగా ఖచ్చితమైనది కాదు. అయితే, గుప్తులపాలనా కాలమంత సంస్కృతి ఫరిడవిల్లిన కాలమని, సాంప్రదాయ కళలకు కాణాచియైన కాలమని పలువురు నిపుణులు అభివర్ణించిరి.

ఆధారములు

గుప్తుల కాలంనాటి చరిత్రకు మూడు రకాల ఆధారాలు ఉన్నాయి.

I. సాహిత్యాధారములు (Literary sources)

- నారదస్మృతి, విష్ణుస్మృతి, బృహస్పతిస్మృతి మరియు కాత్యాయన స్మృతి గ్రంథాలు.
- రాజును ఉద్దేశించి కమండకుడు రచించిన సా.శ.400 'నీతిసార' అనెడి రాజనీతి గ్రంథం.
- విశాఖదత్తుడు రచించిన దేవీచంద్రగుప్తం మరియు ముద్రారాక్షసం గుప్తుల అభివృద్ధిని గురించి వివరాలు అందిస్తాయి.
- బౌద్ధ మరియు జైన గ్రంథాలు
- కాళిదాసు రచనలు
- చైనా యాత్రికుడు ఫాహియాన్ రచనలు.

II. శాసనాధారాలు

- మెహ్రౌలీ ఇనుప స్తంభ శాసనం – మొదటి చంద్ర గుప్తుని విజయాలు.

11th_History_Telugu_Medium_Unit_7.indd 110 28-02-2023 14:33:45

- అలహాబాదు స్తంభ శాసనం – సముద్ర గుప్తుని వ్యక్తిత్వం మరియు 33 పంక్తులతో సంస్కృతం మరియు నాగరి లిపిలో హరిశేనుడు రచించిన ప్రశంసాపత్రం.



మెహ్రౌలీ ఇనుప స్తంభం

III. నాణెములు

- గుప్త రాజులు జారీ చేసిన నాణెములందు చిత్రప్రతిమలు మరియు చిత్ర వ్యాఖ్యానాలు ఉండెను. గుప్త రాజుల బిరుదులు, వారు ఆచరించిన వైదిక కర్మలను గురించి, ఈ బంగారు నాణెములు తెలుపుచున్నవి.

గుప్త వంశ స్థాపన – మూలాలు

గుప్త రాజవంశం యొక్క మూలం మరియు పూర్వీకులను గురించిన ఆధారాలు పరిమితం. గుప్త రాజులు నిరాడంబరమైన మూలాలనుండి ఉద్భవించినట్లు తెలుస్తుంది. గుప్త వంశము యొక్క మూడవ పాలకుడు మొదటి చంద్రగుప్తుడు లిచ్ఛావి యువరాణి కుమారదేవిని వివాహమాడెను. ఈ వివాహం అతని వారసుల నమోదు పత్రంలో గర్వంగా ప్రస్తావించబడింది. గుప్తుల ఎదుగుదలకు రాజ కుటుంబంతో వివాహ సంబంధాలు దోహదపడ్డాయని ఇది సూచిస్తుంది. ప్రాచీన గణ-సంఘ విభాగానికి చెందిన లిచ్ఛావి రాజ్య భూభాగం గంగా మరియు నేపాల్ టెరాయ్ మధ్య అమరియున్నది. అలహాబాదు స్తంభ శాసనం ప్రకారం మొదటి చంద్ర గుప్తుని జ్యేష్ట పుత్రుడు సముద్రగుప్తుడు. ఇతను ప్రయాగకు పశ్చిమాన మధుర వరకు సారవంతమైన భూభాగమంతయూ స్వాధీనపరచుకొనెను. దక్షిణాన పల్లవుల రాజధాని కాంచీపురం వరకు, కళింగం ద్వారా విజయవంతంగా దాడిచేశాడు. మగధ, అలహాబాద్ మరియు అయోధ్య (అవధ్) మొదలగునవి గుప్తుల సామ్రాజ్యంగా వుండినదని పురాణాలు చెబుతున్నాయి.

7.1 మొదటి చంద్రగుప్తుడు – సామ్రాజ్య స్థాపనం

గుప్త వంశ స్థాపకుడు (మొదటి గుప్తవంశ రాజు) శ్రీ గుప్తుడు (సా.శ.240-280). తరువాత అతని కుమారుడు ఘటోత్కచుడు (సా.శ. 280-319) పాలించెను. వీరిరువురూ శాసనాలలో మహారాజులుగా పేర్కొనబడిరి. ఘటోత్కచుని కుమారుడు మొదటి చంద్రగుప్తుడు సా.శ.319 నుండి 335 వరకు పరిపాలించెను. ఇతను గుప్త సామ్రాజ్యంలో మొదటి గొప్ప రాజుగా పరిగణించబడ్డాడు. చంద్రగుప్తుడు "మహారాజాధిరాజు" (ఇతర రాజుల కంటే గొప్ప రాజు) బిరుదును కలిగియుండెను. అతని సామ్రాజ్య హోదా ఇతరుల రచనల నుండి గ్రహించబడినది. ఇతని కాలానికి చెందిన ఇతర శాసనాలు లేదా నాణెములు ఏవియూ లభించలేదు.

7.2 సముద్ర గుప్తుడు

మొదటి చంద్రగుప్తుడు సా.శ. 335లో తన జ్యేష్ఠ పుత్రుడైన సముద్ర గుప్తుని వారసునిగా నియమించెను. అశోక స్తంభంపై చెక్కిన సుదీర్ఘమైన ప్రశస్తి (శాసనం) అతను మౌర్య సామ్రాజ్య వారసత్వుడని పేర్కొన్నట్లు సూచిస్తున్నది. ఈ ప్రశస్తి సముద్ర గుప్తుడు దండయాత్రలందు స్వాధీనం చేసుకొన్న రాజ్యాల జాబితాను తెలియజేస్తున్నది.

సముద్ర గుప్తుడు ఢిల్లీ మరియు పశ్చిమ ఉత్తరప్రదేశ్ పరిసరాల్లోని నలుగురు రాజులను జయించి, విజేతగా నిలిచాడు. దక్షిణ మరియు తూర్పు దేశాల రాజులు సముద్ర గుప్తునికి కప్పము చెల్లించిరి. ఈ ప్రాంతాల నుండి తూర్పు తీరం వెంబడి కాంచీపురం వరకు సముద్ర గుప్తుడు దండయాత్ర చేసెను. గంగా మైదాన పశ్చిమ భాగంలో తొమ్మిది మంది రాజులను తన సైనిక బలంతో జయించెను. అటవీ రాజులు (మధ్య భారతదేశం మరియు దక్కనులోని గిరిజన నాయకులు), అస్సాం, బెంగాలు మొదలైన తూర్పు ప్రాంత రాజ్యాలు, నేపాల్, పంజాబ్ రాజ్యాలు కప్పం చెల్లించవలెనని నిర్బంధం చేయబడినది. మాళ్వా మరియు యౌధేయులు సహా రాజస్థాన్ ప్రాంతంలోని 9 మంది స్వతంత్ర రాజులు గుప్తుల ఆధిపత్యమును అంగీకరించాల్సి వచ్చెను. దీనితోపాటు దైవపుత్ర షాహానుషాహీ (కుషాణు బిరుదు), శక రాజులు, శ్రీలంక రాజులు వంటి విదేశీ రాజ్యాలు కూడా గుప్తులకు కప్పం చెల్లించినట్లు శాసనాలు తెలుపుచున్నవి.

11th_History_Telugu_Medium_Unit_7.indd 111 28-02-2023 14:33:45



11th_History_Telugu_Medium_Unit_7.indd 112 28-02-2023 14:33:46



అలహాబాదు స్తంభం

చరిత్రకారులు సముద్ర గుప్తుని "ఇండియన్ నెపోలియన్" అని పిలిచిరి. ఈ ప్రకటన మరువరానిది. దక్షిణ ప్రాంత రాజులు కప్పం చెల్లించగా, ఉత్తరప్రాంత రాజ్యాలు సముద్ర గుప్తుని సామ్రాజ్యంలో విలీనం చేయబడ్డాయి. పశ్చిమ భారతదేశములోని రాజులను ఓడించలేకపోయినందువలన, సముద్ర గుప్తుని ప్రత్యక్ష అధికారము గంగానది తీరము వరకు పరిమితమైనది. రాజస్థాన్ గిరిజన రాజ్యాలు ఇతనికి కప్పం చెల్లించాయి. అయితే, పంజాబ్ మాత్రం అతని రాజ్య సరిహద్దులో లేదు. సముద్ర గుప్తుని దండయాత్ర ఆ ప్రాంతాల్లోని గిరిజన గణతంత్ర రాజ్యాల శక్తిని విచ్ఛిన్నం చేసినందున, ఇది నిరంతర హూణుల దండయాత్రలకు దారి తీసింది.

కుషాణులతో గుప్తుల సంబంధాలను గురించి ఖచ్చితంగా తెలియడం లేదు. కానీ శ్రీలంకకు సంబంధించి దాని పాలకుడు మేఘవర్మ అప్పుడప్పుడు సముద్ర గుప్తునికి కానుకలను పంపేవాడు. ఇతడు గయలో బౌద్ధ విహారాన్ని నిర్మించుటకు సముద్ర గుప్తుని అనుమతి కోరాడు. సముద్ర గుప్తుని పాలన సుమారు 40 సం॥ కొనసాగింది. ఇటువంటి దండయాత్రలను ప్రణాళిక ప్రకారము నిర్వహించడానికి అతనికి తగిన కాల అవకాశం లభించియుండెను. తన సైనిక విజయాలను ప్రకటించుటకుగాను అతను అశ్వమేధయాగం నిర్వహించాడు.



వీణ మీటుతున్న సముద్రగుప్తుడు

సముద్ర గుప్తుడు తన ఆస్థానంలో హరిశేనుడు వంటి పండితులను ఆదరించెను. సంస్కృత సాహిత్యాన్ని ప్రోత్సహించెను. ఇతను వైష్ణవ మతాన్ని ఆచరించిననూ, వసుబంధు అను గొప్ప బౌద్ధ పండితుని పోషించెను. కావ్యప్రియుడు, సంగీత ప్రియుడు అగుటచే ఇతనికి 'కవిరాజు' అను బిరుదు కలదు. ఇతని నాణెములందు తాను వీణ (Lute) మీటుతున్న చిహ్నాన్ని ముద్రించాడు.

7.3 రెండవ చంద్రగుప్తుడు

తన తాత పేరు కల్గిన రెండవ చంద్రగుప్తుడు సా.శ.375 నుండి సా.శ.415 వరకు 40 సంవత్సరములు చాలా సమర్థవంతంగా పరిపాలించాడు. తన సోదరుడైన రామగుప్తుడితో వారసత్వ సంఘర్షణకు తర్వాత రెండవ చంద్రగుప్తుడు "విక్రమాదిత్య" బిరుదు పొంది సింహాసనాన్ని అధిష్టించాడు. రెండవ చంద్రగుప్తుడు పాటలీపుత్రమును రాజధానిచేసుకొని, యుద్ధముల ద్వారా, వివాహ బాంధవ్యముల ద్వారా తన రాజ్య సరిహద్దులను విస్తరింపజేసెను. అతను తన కుమార్తె ప్రభావతిని దక్కను ప్రాంతమును పాలించెడి వాకాటక రాజకుమారుడికిచ్చి వివాహం గావించెను. పశ్చిమ భారతదేశ పాలకులగు శక రాజులపై దండయాత్ర చేయుటకు ఈ వివాహ బాంధవ్యము ఇతనికి ఎంతగానో ఉపయోగపడినది. ఇతను నాలుగు శతాబ్ధములుగా పాలించు శక వంశ రాజులపై విజయం సాధించి, పశ్చిమ మాళ్వా మరియు గుజరాతులను జయించెను.



రెండవ చంద్రగుప్తుడు

11th_History_Telugu_Medium_Unit_7.indd 113 28-02-2023 14:33:46

మధుర మరియు పాటలీపుత్రం గురించి ఫాహియాన్ రచన

మధురలో అసంఖ్యాకమైన ప్రజలు సంతోషముగా జీవించిరి. వారు తమ కుటుంబాన్ని నమోదు చేసుకోవలసిన అవసరం లేకుండెను. రాజుకు సొంతమైన భూమిని సాగుచేయువారు మాత్రం ధాన్యంలో కొంత భాగాన్ని చెల్లించవలసి ఉంటుంది. నేరం యొక్క స్వభావాన్ని అనుసరించి నేరస్థులకు మితమైన మరియు భారీ జరిమానా విధించబడెను.



పదేపదే తిరుగుబాటు చేస్తే తిరుగుబాటు చేసిన వారి కుడి చేతులు కత్తిరించబడుతాయి. దేశ వ్యాప్తంగా ప్రజలు ఎలాంటి జీవ హింసను చేయలేదు మరియు ఎటువంటి మత్తుపానియములు సేవించలేదు.

పాటలీపుత్ర నివాసులు ధనవంతులు మరియు భాగ్యవంతులు. వీరు దాతృత్వం మరియు దయాగుణంలో ఒకరితో ఒకరు పోటీపడుచుండిరి. నగరాల్లో వైశ్య కుటుంబాలు స్వచ్ఛందమైన దానాలను, ఔషధాలను పంపిణీ చేయడానికి సత్రములను నిర్మించియుండిరి. అన్ని వర్గాల పేదలు, నిరాశ్రయులు, అనాథలు, వితంతువులు, సంతానహీనులు, వికలాంగులు మరియు నిర్భాగ్యులు మొదలగువారికి కావలసిన సాయం అందింపబడెను.

రోమన్ సామ్రాజ్యంతో వాణిజ్య సంబంధముల వలన గుప్త సామ్రాజ్య సంపద వృద్ధి చెందింది. తూర్పు మరియు పశ్చిమ భారతదేశములపై విజయం తరువాత రెండవ చంద్రగుప్తుడు హూణులను, కాంభోజ, కిరాతక వంటి ఉత్తర భారతదేశ రాజ్యాలను ఓడించెను. ఇతడొక గొప్ప విజేత మరియు సమర్థవంతుడైన పాలకుడు. ఇతనికి విక్రమ, దేవగుప్త, దేవరాజ, సింహవిక్రమ, విక్రమాదిత్య మరియు శకారి అను ఇతర పేర్లు (నాణెములందు) కూడా ఉన్నాయి.

రెండవ చంద్ర గుప్తుని ఆస్థానంలో ఉండిన తొమ్మిది మంది కవులను 'నవరత్నాలు' అని అంటారు. వీరు కళలు, సాహిత్యము, విజ్ఞానశాస్త్ర రంగాల్లో పేరు గాంచియుండిరి. నవరత్నాలలో ప్రముఖ సంస్కృత కవి కాళిదాసు, సంస్కృతపండితుడు హరిశేనుడు, నిఘంటువు రచయిత అమరసింహుడు, వైద్యుడు ధన్వంతరి కూడా కలరు. చైనా యాత్రికుడు మరియు బౌద్ధ పండితుడైన ఫాహియాన్ రెండవ చంద్ర గుప్తుని కాలంలో భారతదేశాన్ని సందర్శించెను. ఇతడు గుప్త సామ్రాజ్య సిరిసంపదలను గూర్చి తన రచనలలో తెలియజేసెను. రెండవ చంద్రగుప్తుడు వెండి నాణేలను జారీ చేసిన మొదటి గుప్త పాలకుడిగా పేరుపొందెను. ఇతని కాలములో గుప్త సామ్రాజ్య విస్తరణ శిఖరాగ్ర స్థాయికి చేరుకొనెను.

రెండవ చంద్ర గుప్తునికి తర్వాత అతని కుమారుడైన మొదటి కుమార గుప్తుడు పరిపాలించెను.

హూణుల ఆవిర్భావము గురించి ఖచ్చితమైన వివరాలు లభ్యం కాలేదు. రోమన్ చరిత్రకారుడైన టాసిటస్ ప్రకారం, హూణులు కాస్పియన్ సముద్రతీరంలో నివసిస్తున్న ఆటవిక తెగ ప్రజలు. వీరు రోమన్ సామ్రాజ్య పతనానికి కారకులైరి. అత్తిలా (Attila) నాయకత్వంలోని హూణులు ఐరోపాలో క్రూరత్వానికి, మృగప్రాయానికి పేరొందినవారు. హూణులలోని ఒక శాఖయగు శ్వేత హూణులు (white Huns) మధ్య ఆసియా నుండి భారతదేశమునకు వచ్చిరి. కుషాణుల పాలనకు వంద సంవత్సరాల తరువాత వారి దండయాత్ర ప్రారంభమైనది.



11th_History_Telugu_Medium_Unit_7.indd 114 28-02-2023 14:33:47

ఇతడు నలంద విశ్వవిద్యాలయాన్ని స్థాపించెను. ఇతనిని చక్రాదిత్య అని కూడా పిలిచిరి. మొదటి కుమార గుప్తుని కుమారుడైన స్కంధ గుప్తుడు గుప్త వంశంలోని చివరి గొప్ప రాజుగా కీర్తి పొందెను. ఇతను హూణుల దండయాత్రను సమర్థవంతంగా ఎదుర్కొనెను. అయిననూ, హూణులు మరలమరల దండయాత్ర చేయుట వలన సామ్రాజ్యము యొక్క ఖజానా ఖాళీ అయ్యెను. సా.శ. 467లో స్కంధ గుప్తుడు మరణించిన తరువాత గుప్త సామ్రాజ్యము పతనము చెందెను. ఇతని తరువాత అనేక గుప్త రాజులు రాజ్య పాలన కొనసాగించి, గుప్త సామ్రాజ్య క్షీణతను నివారించుటకు ప్రయత్నించిరి. గుప్త వంశములోని చివరి రాజు విష్ణు గుప్తుడు. ఇతడు సా.శ. 540 నుండి 550 వరకు పరిపాలించాడు.

7.4 గుప్తుల పరిపాలనా విధానము

రాజు

గుప్తవంశ వారసత్వ రాజ్యపాలకుల కాలక్రమమును వారి బిరుదుల ఆధారంగా గుర్తింపవచ్చును. గుప్తవంశ రాజులు మహారాజాధిరాజు, పరమభట్టారకుడు, పరమేశ్వర మొదలైన బిరుదులను స్వీకరించిరి. పరమ దైవత (దేవుని భక్తుడు), పరమ భాగవత (వాసుదేవ కృష్ణుడి భక్తుడు) మొదలైన వ్యవహారిక నామాలతో దైవాంశ సంభూతులుగా చెప్పబడిరి. గుప్తవంశ రాజు దైవీక హోదాను కూడా కలిగి ఉండిరని కొందరు చరిత్రకారులు అభిప్రాయపడిరి. ఉదాహరణకు సముద్ర గుప్తుడు అలహాబాద్ శిలా శాసనంలో పురుషునిగా (మహోన్నతునిగా) పోల్చబడెను. ఈ వాదనలు ద్వారా రాజు నుండి దైవిక హోదాను పొందడానికి వారు చేసిన ధర్మకార్యాలను ప్రతిబింబాలుగా చూడవచ్చునని చెప్పిరి.

మంత్రులు మరియు ఇతర అధికారులు

ముద్రలు, శిలాశాసనముల ద్వారా అధికార శ్రేణులు మరియు హోదాలను గూర్చి తెలియుచున్నది. దీనియందలి విషయాలను కొన్ని సందర్భాలలో అర్థం చేసుకొనలేకపోతున్నాము. 'కుమారమాత్య' అనబడే పదము ఆరు వైశాలి ముద్రలలో ప్రస్తావించబడినది. ఈ బిరుదు ఒక అధికార కార్యాలయమునకు (అధికరణ) చెందిన ఉన్నత అధికారిని గూర్చి తెలియజేయుచున్నది. 'అమాత్య' అను హోదా అనేక బిటా ముద్రలపై ఉండెను. 'కుమారమాత్య' అనేది అమాత్యులలో చాలా ముఖ్యమైన పదవి. ఆ పదవి యువరాజులకు సమాన హోదాను కలిగియుండినట్లు తెలుస్తుంది. ఒకానొక వైశాలి ముద్ర ప్రకారం లిచ్ఛావి రాజ్య పట్టాభిషేక సమయములో పవిత్ర కొలను నిర్వహణ బాధ్యత కుమారమాత్య తీసుకొన్నట్లు తెలియుచున్నది.

కుమారమాత్య పదవిలో నుండు వ్యక్తులు, కొన్ని సందర్భాలలో అదనపు హోదాలను కూడా కలిగియుండిరి. ఈ బాధ్యతలు వంశపారంపర్యంగా సంక్రమించెడివి. ఉదాహరణకు అలహాబాద్ ప్రశస్తిని (ప్రశంసా శాసనం) రూపొందించిన హరిశేనుడు ఒక కుమారమాత్యుడు, సంధివిగ్రహిక మరియు మహాదండనాయకుడు అగును. ధ్రువభూతి యొక్క కుమారుడు ఒక మహాదండనాయకుడు.

మంత్రి పరిషత్తు

గుప్త రాజుల పరిపాలనకు మంత్రి పరిషత్తు సహాయమును అందించెను. అలహాబాద్ శిలాశాసనముల ప్రకారము విధానసభ లేదా విధాన పరిషత్తు అనునది బహుశా మంత్రులతో కూడుకున్న సభ అగును. ఇందులో సంధివిగ్రహిక లేదా మహాసంధివిగ్రహిక (శాంతి మరియు యుద్ధ మంత్రి) అనబడు సంప్రదింపుల బాధ్యత కలిగిన ఉన్నతస్థాయి అధికారి ఉండెనని తెలియుచున్నది. యుద్ధము ప్రారంభించుట, పొత్తులు మరియు ఒప్పందాలు కుదుర్చుకొనుట, ఇతర రాష్ట్రాలతో చర్చలు, ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుట వంటి కార్యాలను కూడా ఈ ఉన్నతస్థాయి అధికారి పర్యవేక్షించును.

ఉన్నతస్థాయి అధికారులు దండనాయక అని, ఉన్నత హోదా కలిగిన న్యాయమూర్తులు లేదా సైనిక అధికారులు 'మహాదండనాయక' అని పిలువబడిరి. ఒకానొక శాసనముద్రలో అగ్నిగుప్తుడు అనబడు మహాదండనాయకుడు ఉండినట్లు తెలియుచున్నది. అలహాబాద్ ప్రశస్తి ప్రకారము ముగ్గురు మహాదండనాయకులు ఉండిరి. సాధారణముగా ఈ పదవులు వంశపారంపర్యంగా సంక్రమించెను. మహాశ్వపతి (అశ్వదళాధిపతి) హోదా కలిగిన మరొక వ్యక్తి సైనిక బాధ్యతలు నిర్వహించినట్లు సూచించుచున్నది.

11th_History_Telugu_Medium_Unit_7.indd 115 28-02-2023 14:33:47

సామ్రాజ్య విభజన

గుప్త సామ్రాజ్యము దేశము లేదా భుక్తి అను పలు రాష్ట్రాలుగా విభజింపబడినది. ఉపరిక హోదా కలిగిన గవర్నర్లు వీటిని పరిపాలించిరి. ఉపరిక ప్రత్యక్షముగా రాజుచే నియమించబడును. సాధారణముగా ఇతడు జిల్లా పరిపాలనాధికారి మరియు జిల్లా బోర్డు అధికారి బాధ్యతలను నిర్వహించును. ఉపరికులు నిర్వహణ అధికారంతోపాటు అశ్వదళం, గజదళం మరియు సైనిక నిర్వహణ అధికారం కూడా కల్గియుండిరి. దామోదర్‌పూర్ ఫలకలలో మూడు ఉపరికులకు మహారాజా అనే బిరుదు ఉండుట వలన, పరిపాలనా క్రమంలో అతని ఉన్నత స్థాయి తెలియజేయబడింది. సా.శ. 165వ సం॥కు చెందిన బుధగుప్తుని ఏరన్ స్తంభ శాసనం ప్రకారం మహారాజా సురశ్మిచంద్ర అనబడు లోకపాలుడు, కాళింది మరియు నర్మద నదుల మధ్య భూభాగమును పరిపాలించెనని తెలియుచున్నది. లోక్‌పాలుడు అనగా రాష్ట్ర గవర్నరు అని అర్థము.

గుప్త సామ్రాజ్యపు రాష్ట్రాలు 'విషయ' అనబడు జిల్లాలుగా విభజింపబడెను. 'విషయ' నిర్వహణాధికారి విషయపతి. విషయపతిని రాష్ట్ర గవర్నరు నియమించును. విషయపతి యొక్క పరిపాలనలో నగరమందలి ముఖ్య వ్యక్తులు సాయపడిరి.

జిల్లా స్థాయికి దిగువ గల పరిపాలన విభాగాలు

జిల్లా స్థాయికి దిగువన విది, భూమి, పాతక మరియు పేట అని పిలువబడే నిర్వహణ విభాగాలుండినవి. ఆయుక్తక విది – మహత్తర అనే అధికారులున్నట్లు ఆధారాలు కలవు. గ్రామ స్థాయిలో గ్రామిక మరియు గ్రామాధ్యక్ష వంటి కార్యనిర్వాహకులను గ్రామస్థులు ఎన్నుకొనేవారు. బుధగుప్తుని దామోదర్‌పూర్ రాగి ఫలకలో మహత్తర నేతృత్వములోని అష్టకుల – అధికరణ (ఎనిమిది మంది సభ్యుల) గూర్చి ప్రస్తావించబడినది. మహత్తర అను పదానికి గ్రామ పెద్ద, గ్రామాధికారి మరియు కుల పెద్ద వంటి పలు అర్థాలు కలవు. రెండవ చంద్ర గుప్తుని కాలంనాటి సాంచీ శాసనంలో పంచమండలి అనబడు వ్యాపార సంస్థ పేరు ప్రస్తావించబడెను.

సైన్యం

ముద్రికలు మరియు శాసనాలు ద్వారా బలాధికృత మరియు మహాబలాధికృత (పదాతిదళ మరియు అశ్వదళ అధిపతి) వంటి సైనిక హోదాలు ఉండినట్లు తెలియుచున్నది. సేనాధిపతి అనబడు వాడుక పదము గుప్తుల శాసనాల్లో లేదు. కానీ, ఈ పదం కొన్ని వాకాటక శిలాశాసనాల్లో కనిపిస్తుంది. ఒక వైశాలి ముద్ర సైనిక గిడ్డం గుల కార్యాలయమైన రణ భాండాగార – అధికరణ గురించి తెలియజేయుచున్నది. మరొక వైశాలి ముద్రలోని 'దండపాక్షిక అధికరణ' అను పదము బహుశా జిల్లాస్థాయి పోలీసు కార్యాలయమై ఉండవచ్చును.

మహాప్రతిహార (రాజభవన లేదా అంతఃపుర సైనికాధికారి), ఖాధ్యాతపాకితా (అంతఃపుర వంటశాల నిర్వహణాధికారి) మొదలగువారు రాజాస్థానముతో ప్రత్యేక సంబంధములను కలిగియుండిరి. ఒకే వ్యక్తి మహాప్రతిహార మరియు తారావారగా ఉండెనని ఒక వైశాలి ముద్ర తెలియజేయుచున్నది. వేర్వేరు విభాగాలకు కార్యనిర్వహణాధికారిగా యుండిన అమాత్యులు మరియు సచివులు పరిపాలనలో ఉన్నత విభాగాలలో విధులను నిర్వహించెడివారు. దూతకులు (Dutakas) అను గూఢచారి వ్యవస్థ అమలులో నుండెను. ఆయుక్తకులు అనబడు మరొక ఉన్నత అధికార శ్రేణికి చెందినవారు కూడా ఉండిరి.

7.5 ఆర్థిక పరిస్థితి

గుప్తుల కాలమునందు కమండకుడు 'నీతిసారము' అను గ్రంథమును రచించెను. ఈ గ్రంథము రాజ్య ఖజానా ప్రాముఖ్యతను మరియు వివిధ రకాల ఆదాయ వనరులను గూర్చి తెలియజేయుచున్నది. సముద్ర గుప్తుడు వంటి రాజుల యొక్క అనేక ప్రతిష్టాత్మక సైనిక దండయాత్రలకు మిగులు ఆదాయం నుండి నిధులు సమకూర్చబడినవి. గుప్తుల శాసనములు రెవెన్యూ శాఖకు సంబంధించిన ఆదాయ వనరులను తెలియజేయుచున్నవి. రాజాస్థానములోని దస్తావేజుల సంరక్షకుడిగా 'అక్షపతలాధికృత' ఉండేవారు. గుప్తుల శాసనములోని క్షిప్త, బలి, ఉద్రంగ, ఉపరికర, ఇరణ్యవేష్టి అనబడు పదములకు నిర్బంధ శ్రామికులని అర్థము.

వ్యవసాయం మరియు కర్షక వ్యవస్థ

నీటిపారుదల సదుపాయాల కల్పన వలన గుప్తుల కాలంలో వ్యవసాయం వృద్ధిచెందినది. ప్రభుత్వ మరియు వ్యక్తిగత సాగుదారులే కాకుండా,

11th_History_Telugu_Medium_Unit_7.indd 116 28-02-2023 14:33:47

బౌద్ధులు మరియు జైన సంఘాలు తమకు దానంగా లభించిన వ్యర్థ బంజరు భూములను సంస్కరించి సాగులోకి తెచ్చిరి. పంట పొలాలకు కంచె వేయబడెను. పంటలను భద్రంగా కాపాడాలని, పంటలకు నష్టం కల్పించెడివారు శిక్షింపబడుదురని సర్కారు రైతులకు సూచించెను.

గుప్తుల కాలంలో వరి, గోధుమ, బార్లీ, బఠానీలు, పప్పుదినుసులు, చెరకు, నూనె గింజలు మొదలగు పంటలు పండించేవారు. దక్షిణ భారతదేశమునందు మిరియాలు, యాలకులు వంటి సుగంధద్రవ్యములు అధికముగా లభించునని కాళిదాసు రచనల ద్వారా తెలియుచున్నది. మరాహమిహరుడు పండ్లచెట్ల పెంపకముపై విస్తృతమైన సలహాలను తన రచనల్లో సూచించెను.

రాజు భూమి యొక్క ఏకైక యజమానియని పహార్‌పూర్ రాగి శాసనం తెలియజేయుచున్నది. అతను భూమిని దానం చేసినప్పటికీ, దానిపై సార్వభౌమ హక్కును కలిగియుండెను. వ్యక్తిగత స్థిరాస్థుల ఉనికి మరియు సరిహద్దులు రికార్డ్ కీపర్ (ధ్రువపత్రాలను భద్రపరచు అధికారి) మరియు పలుకుబడి కలిగిన స్థానిక వ్యక్తుల ద్వారా గుర్తించబడినవి. పహార్‌పూర్ ఫలక శాసనం ప్రకారం 'ఉస్తపాల' అనే అధికారి జిల్లా భూ లావాదేవీల రికార్డులను మరియు 'గ్రామ అకౌంటెంట్' గ్రామీణ భూ రికార్డులను సంరక్షించి, నిర్వహించుచుండిరి. గుప్తుల కాలం నాటి వివిధ రకాల భూములు

క్షేత్రం	సాగు భూమి
ఖిల	బంజరు భూమి
అప్రహత	అటవీ భూమి/ వ్యర్థ భూమి
వస్తి	నివాస భూమి
గపట సరాహ	పచ్చికబయళ్ళు

నీటిపారుదల (Irrigation)

వ్యవసాయానికి నీటిపారుదల యొక్క ప్రాముఖ్యత, భారతదేశంలో ప్రాచీన కాలంలోనే గుర్తించబడింది. ఆ కాలంలో రెండు రకములైన కాలువగట్లు ఉండినట్లు 'నారద స్మృతి' ద్వారా మనకు అర్థమగుచున్నది. మొదటిది 'బార్ధియా', ఇవి పంట పొలాలను వరదల నుండి రక్షించు కాలువలు. రెండవది 'ఖారా'. ఇవి నీటిపారుదల సరఫరాకు ఉపయోగించిన కాలువలు. ముంపును నివారించుటకు 'జలనిర్గమ' అనబడు ప్రవాహ కాలువలు నిర్మించబడెనని అమరసింహుడు ప్రస్తావించబడింది. నీటిపారుదల కాలువలను నదుల నుండి మాత్రమే కాకుండా చెరువులు, సరోవరముల నుండి కూడా నిర్మించిరి. గుజరాత్‌లోని 'గిర్నార్' పర్వత పాదముల వద్ద ఉన్న సుదర్శన సరోవరం అత్యున్నత ప్రసిద్ధి చెందిన సరోవరం.

రైతుల పరిస్థితి

రైతుల పరిస్థితి పూర్తిగా దిగజారినది. కుల వర్గీకరణ మరియు ఇతరులకు వివిధ అధికారులు మరియు దానాల మూలంగా భూములను మంజూరు చేయడం వలన రైతుల పరిస్థితి దయనీయంగా మారినది. రైతులు శాశ్వత కౌలుదార్లు కాకుండా అడ్డుకొను విధంగా యజమానుల ఇష్టానుసార కౌలు విధానం రైతులను క్రుంగదీసింది. (అనగా ముందస్తు హెచ్చరిక లేకుండా కౌలు హక్కును రద్దు చేయడం) రైతులు వివిధ రకాల పన్నులను చెల్లించాల్సి ఉండేది.

పరిశ్రమలు: గనుల త్రవ్వకం మరియు లోహ పరిశ్రమ

గనుల త్రవ్వకం మరియు లోహ పరిశ్రమ గుప్తుల కాలంలో అత్యంత అభివృద్ధి చెందిన పరిశ్రమలు గనుల ఉనికిని గూర్చి అమరసింహుడు వరాహమిహిరుడు మరియు కాళిదాసు మొదలగువారు ప్రస్తావించిరి. ఈ కాలములో 'బీహార్' నుండి ఇనుప ఖనిజము మరియు రాజస్థాన్ నుండి రాగి ఖనిజము అధికముగా త్రవ్వి తీయబడినది.

ఇనుముతో పాటు బంగారము, రాగి, తగరం, సీసం, ఇత్తడి, కంచు, వెండి, మైకా, మాంగనీసు, ఆంటిమోని, ఎఱ్ఱ సున్నపురాయి (సంచిలజాత), ఎఱ్ఱ పాషాణం మొదలగు లోహాలను కూడా ఉపయోగించిరి. సమాజంలో రైతులకు తరువాత లోహపు పనివారికి ప్రాముఖ్యత ఇవ్వబడినది. ఇంటికి ఉపయోగించు పాత్రలు, వస్తువులు, ఆయుధములు మొదలగువాటిని తయారు చేయడానికి లోహ ఖనిజమును ఉపయోగించిరి. ఇనుము లోహమును కనుగొన్న తరువాత ఇనుప నాగలి వాడకం పెరిగి,

11th_History_Telugu_Medium_Unit_7.indd 117 28-02-2023 14:33:47

విభిన్న భూకమతాలు

భూకమతముల రకములు	భూ హక్కుల స్వభావము
నివి ధర్మ	రాజులు ధార్మిక సంస్థలకు భూమిని దానమిచ్చుట అను ఆచారము ఉత్తర, మధ్య భారతదేశము, మరియు బెంగాలునందు అమలులో నుండెను.
నివి ధర్మ అక్షయన	ఒక స్థిరమైన ధార్మిక సంస్థ, సంస్థ యొక్క హక్కుదారుడు సంస్థ ఆదాయమును ధర్మకార్యాలకు వినియోగించుకోవచ్చును.
అప్రద ధర్మ	భూదాన గ్రహీత భూమి నుండి లభించెడి ఆదాయమును అనుభవించవచ్చు. అయితే, ఆ భూమిని ఇతరులకు బహుమతిగా / దానముగా ఇచ్చు అధికారము గ్రహీతకు లేదు. దాన గ్రహీతకు భూమిపై ఎలాంటి పరిపాలనా హక్కులు ఉండవు.
భూమిచ్ఛిద్రన్యాయ	మొట్టమొదటిసారి బంజరు భూమిని సాగుభూమిగా మార్చు వ్యక్తికి ఆ భూమిపై భూయాజమాన్య హక్కులు లభించును. ఈ భూమికి పన్ను మినహాయింపు ఉండెను.

ఇతర భూదానాలు

అగ్రహార దానాలు	బ్రాహ్మణులకు దానంగా ఇవ్వబడు భూములు. ఇవి శాశ్వత హక్కుతో వారసత్వంగా సంక్రమించును. వీటికి పన్ను చెల్లింపు లేదు.
దేవాగ్రహార దానాలు	ఇవి బ్రాహ్మణులకు మరియు వ్యాపారులకు ఇచ్చు బహుమానాలు దేవాలయ నిర్వహణ మరియు మరమ్మత్తుల కొరకు దానమొసగు భూములు.
లౌకిక దానాలు	గుప్తుల ఆధిపత్యంలోని సామంత ప్రభువులకు ఇచ్చెడి భూదానం.

వివిధ రకాల పన్నులు

పన్ను	స్వభావము
భాగ	రైతుల పంట దిగుబడిలో 1/6వ వంతు రాజుకు చెల్లించాలి.
భోగ	గ్రామ ప్రజలు రాజులకు నిర్ణీత కాలాల్లో పండ్లు, వంట చెరకు, పువ్వులు రూపంలో చెల్లించు పన్ను.
కార	గ్రామ ప్రజలు ఒక నిర్ణీత కాలంలో చెల్లించే పన్ను (ఇది వార్షిక పన్నుకు అదనం)
బలి	ప్రజలు రాజుకు స్వచ్ఛందంగా సమర్పించే పన్ను. కొన్నాళ్ళ తరువాత ఇది నిర్బంధ పన్నుగా మారినది.
ఉద్యాంగ	నీటి పన్ను లేదా రక్షకభటుల నిర్వహణ పన్ను. ఇది ఒక అదనపు పన్ను.
ఉపరికార	ఇది కూడా ఒక అదనపు పన్ను. పండితులు ఈ పన్నుల ఉద్ధేశాన్ని గురించి వేర్వేరు రకాలుగా వివరించిరి.
హిరణ్య	బంగారు నాణేలపై చెల్లించే పన్ను. అయితే, ఆచరణలో నిర్ణీత పంటల వాటాను హిరణ్య పన్నుగా రాజుకు చెల్లించిరి.
వాత–భూత	వాయు (వాత) మరియు ఆత్మ(భూత) సంస్కారాల నిమిత్తం వసూలు చేసే వివిధ రకాల పన్ను
హాలివకార	నాగలి కలిగిన ప్రతి వ్యవసాయదారుడు చెల్లించే పన్ను.
శుల్క	సరకులను పట్టణాలు లేదా రేవు పట్టణముల నుండి తీసుకొనివచ్చునప్పుడు వ్యాపారస్తులు రాజుకు చెల్లించే పన్ను.
క్షిప్త మరియు ఉపక్షిప్త	భూముల క్రయ,విక్రయాలకు సంబంధించిన పన్ను.

11th_History_Telugu_Medium_Unit_7.indd 118 28-02-2023 14:33:47

భూమిని లోతుగా దున్నడానికి వీలు కలిగింది. ఇందువలన గుప్తుల కాలంలో వ్యవసాయ పంటల శాతం గణనీయంగా పెరిగింది.

గుప్తుల కాలంలో లోహ పరిశ్రమ ఉన్నతస్థాయిలో ఉండెననడానికి ఢిల్లీలోని కుతుబ్‌మినార్ భవన సముదాయములోని మెహ్రౌలీ ఇనుప స్తంభం ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది. రెండవ చంద్ర గుప్తుని కాలంలో నిర్మించబడిన ఈ ఏకశిలా ఇనుప స్తంభం పలు శతాబ్దాలుగా త్రుప్పు పట్టకుండా నిలిచియున్నది. గుప్తుల కాలంలో (ఇనుప) లోహపు కార్మికుల గొప్ప హస్తకళా నైపుణ్యమునకు ఇది ఒక గొప్ప నిదర్శనం. నాణెముల ముద్రణ, లోహమును కరిగించుట, మట్టిపాత్రల తయారీ, టెర్రకోట పనులు మరియు కలప చెక్కడం మొదలగు ఇతర ప్రత్యేక చేతి వృత్తులు గుప్తుల కాలమునకు చెందినవి.

గుప్తుల కాలంలో లోహ సాంకేతిక పరిజ్ఞానంలో చోటుచేసుకొన్న గణనీయమైన అభివృద్ధికి సాక్ష్యం రాజముద్రలు, బుద్ధ విగ్రహములు మరియు ఇతర దేవతా విగ్రహములను లోహాలతో తయారుచేయుట. ఇనుము, బంగారము, వెండి, రాగి, తగరము, సీసం వంటి లోహములను కరిగించే ప్రక్రియలో ప్రజలు వృధాకు ప్రత్యేక రుసుము చెల్లించాల్సి వచ్చెను.

వర్తకం మరియు వాణిజ్యం

గుప్తుల ఆర్థిక అభివృద్ధిలో వ్యాపారస్తుల పాత్ర అత్యంత ప్రముఖమైనది. ఈ కాలంలో శ్రేష్టి మరియు సార్థవాహ అనే రెండురకాల వర్తకులు ఉండేవారు. శ్రేష్టి అనునతడు సాధారణంగా ఒక ప్రదేశంలో స్థిరంగా నివసిస్తూ, వ్యాపార శ్రేణిలో అధిక పలుకుబడి మరియు సిరిసంపదలతో సామాజిక ఉన్నత స్థితిలో ఉంటూ, ఆ ప్రదేశంలో పరిపాలనాపరమైన ఆధికత్యను చూపేవాడు. 'సార్థవాహ' అనునతడు తన వస్తువులను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్ళి, లాభములకు అమ్ముకొని జీవించెడి సంచార వ్యాపారి.

నిత్యావసర సరుకులు మరియు ఆడంబర వస్తువులతో వ్యాపారం చేసెడివారు. వాటిలో మిరియాలు, చందనం, దంతము, ఏనుగులు, గుఱ్ఱాలు, బంగారం, రాగి, ఇనుము, మైకా మొదలగు వస్తువులు ఉన్నాయి. హస్తకళాకారులు, వర్తకులు మరియు వర్తక సంస్థలను గూర్చి విస్తారమైన శాసనాలు మరియు ముద్రికలు ద్వారా తెలియుచున్నది. (వర్తక సంస్థ (గిల్డ్) అనేది వ్యక్తుల సంస్థ లేదా వ్యాపార సంఘం) వర్తక సంఘంలో చేతివృత్తులవారు, వ్యాపారులు మరియు వృత్తి సమూహాలు ఉండినట్లు తెలియుచున్నది. వస్తువుల తయారీలో మరియు వాణిజ్య సంస్థలకు గిల్డ్ ప్రధాన సంస్థగా కొనసాగాయి. వారు స్వయంప్రతిపత్తి కలిగిన వాణిజ్య చట్టాలను కలిగి ఉండిరి. వీటిని ప్రభుత్వాలు గౌరవించాయి. ప్రతి వర్తకుడు సభ్యుడుగా ఉండిన ఈ వ్యాపార సంఘ చట్టాలను సాధారణ పరిపాలనా శాఖ రూపొందించెను.

నారదస్మృతి మరియు బృహస్పతి స్మృతి వాణిజ్య సంఘాల (గిల్డ్) కార్యకలాపాలను వివరిస్తాయి. గిల్డ్‌లో ఒక ప్రధానాధికారి మరియు ఇద్దరు, ముగ్గురు లేదా ఐదుగురు కార్యనిర్వాహక అధికారులు ఉండిరి. గిల్డ్ చట్టాలు వ్రాతపూర్వక పత్రాలలో లిఖింపబడి ఉన్నాయి. బృహస్పతి స్మృతి గిల్డ్‌లు వారి సభ్యులకు న్యాయం చేసేవని సూచిస్తుంది మరియు ఈ నిర్ణయాలు రాజుచేత ఆమోదించబడేవని తెలియుచున్నది. గిల్డ్ యొక్క దాతృత్వ కార్యకలాపాల గురించి కూడా ప్రస్తావించబడియున్నది. ఉదాహరణకు ప్రయాణికులకు ఆశ్రయం కల్పించడం, సమావేశ భవనాలను నిర్మించడం, దేవాలయాలు మరియు తోటల పెంపకము మొదలగు దాతృత్వ కార్యకలాపాలను నిర్వహించాయి. జిల్లాస్థాయి పరిపాలనా సంస్థలలో గిల్డ్ ప్రధానాధికారి ఒక ముఖ్యమైన పాత్ర పోషించెనని శాసనాల్లో చెప్పబడింది. సంచార వ్యాపారులు మరియు హస్త కళాకారుల ఉమ్మడి వ్యాపార సంస్థల గురించి కూడా ప్రస్తావించబడింది. గిల్డ్‌లు కూడా బ్యాంకుల వలే వ్యవహరించాయి. ఈ శాసనంలో దాతల పేర్లు ప్రస్తావించబడ్డాయి.

గుప్తుల కాలంలో 'ఉసురి', పద్ధతి (అధిక వడ్డీరేటుకు ఋణాలు ఇవ్వడం) ఆచరణలో ఉండినది. గుప్తుల కాలంనాటి ఆధారాలు డబ్బు లావాదేవీలు, అధిక లాభం కొరకు ఋణాలు ఇవ్వడం, పుచ్చుకోవడం జరిగెనని వివరిస్తున్నాయి. భారతదేశము యొక్క పశ్చిమ తీరంలో కాలియానా (కళ్యాన్), చౌల్ నౌకాశ్రయము మరియు మలబార్ తీరంలో మాబార్ (మలబార్), మంగారౌత్(మంగళూరు), సలోపటణ, నలోపటణ మరియు పండోపటణ మార్కెట్లు ప్రముఖ వ్యాపార

11th_History_Telugu_Medium_Unit_7.indd 119 28-02-2023 14:33:47

నిలయాలుగా ఉండెను. బెంగాల్‌నందలి తామ్రలిప్తి తూర్పుతీరంలోని ముఖ్య వాణిజ్య కేంద్రమని ఫాహియాన్ పేర్కొన్నాడు. ఒకవైపు పర్షియా, అరేబియా మరియు బైజాంటియం దేశాలతోనూ, మరోవైపు శ్రీలంక, చైనా మరియు ఆగ్నేయాసియా దేశాలతోను గుప్త సామ్రాజ్యం వాణిజ్య సంబంధాలను కలిగియుండెను. భారతదేశము మరియు చైనా దేశాల మధ్య సముద్ర మార్గము ద్వారా ముత్యాల వ్యాపారం గురించి ఫాహియాన్ వివరించాడు. భారతదేశము నుండి ఎగుమతి చేసిన వస్తువులు అరుదైన రత్నాలు, ముత్యాలు, నాణ్యమైన వస్త్రాలు మరియు సుగంధ ద్రవ్యాలు. భారతీయులు చైనా నుండి పట్టు మరియు ఇతర వస్తువులు దిగుమతి చేసుకొన్నారు.

గుప్తులు అధిక సంఖ్యలో బంగారు నాణెములను, తక్కువ సంఖ్యలో వెండి మరియు రాగి నాణెములను ముద్రించి, చలామణిలోకి తెచ్చిరి. గుప్తుల తరువాత కాలంలో బంగారు నాణెముల చలామణి క్షీణించినది.

7.6 సాంస్కృతిక వికాసము

కళలు మరియు వాస్తునిర్మాణం

గుప్తుల యుగంలో నాగరా మరియు ద్రావిడ శైలిలను అభివృద్ధి చేయడం ద్వారా భవిష్య భారతీయ వాస్తు శిల్ప చరిత్రలో నిర్మాణాత్మక మరియు సృజనాత్మక కళాభివృద్ధికి అవకాశము కలిగినది.

రాతి గుహాలయాలు మరియు దేవాలయాల నిర్మాణము (Rock-cut and Structural Temples)

రాతిని తొలచి నిర్మాణము చేయబడిన గుహాలయాలు మరియు దేవాలయాలు పాత పద్ధతిలోనే ఉండెను. అయినప్పటికి ముఖభాగం యొక్క అలంకరణలో మరియు లోపలి భాగములోనున్న రాతి స్తంభాల రూపకల్పనలో నవీన మార్పులను తీసుకురావడం ద్వారా గుప్తుల నిర్మాణకళ అద్భుతమైన క్రొత్తదనాన్ని కలిగియుండెను. ప్రసిద్ధి చెందిన రాతి గుహాలయాలు అజంతా, ఎల్లోర (మహారాష్ట్ర) మరియు బాగ్ (మధ్యప్రదేశ్) ప్రదేశాలలో గుర్తించబడినవి. ఉదయగిరి (ఒడిసా)లోని గుహలు కూడా ఈ కోవకు చెందినవి.



అజంతా గుహాలయాలు

దేవాలయాల నిర్మాణాల్లో క్రింది ప్రత్యేకతలు కనిపించుచున్నది. 1. చదునైన పైకప్పు గల చతురస్రాకార దేవాలయాలు 2. విమాన గోపురము (రెండు అంతస్థులు)తో కూడిన చదునైన పై కప్పు గల దేవాలయములు. 3. వలయాకార గోపుర శిఖరం కలిగిన చతురస్రాకార దేవాలయములు. 4. దీర్ఘచతురస్రాకార దేవాలయములు. 5. వృత్తాకార దేవాలయములు.

రెండవ సమూహానికి చెందిన దేవాలయాలు అనేక లక్షణాలను కలిగియున్నాయి. మూడవ సమూహంలోని దేవాలయాల్లో ప్రత్యేక ఆకర్షణగా నాగరా శైలి యొక్క ప్రధాన లక్షణమైన గర్భగుడిని కప్పి ఉంచే శిఖర ఆవిష్కరణ ఉండినది.

స్థూపాలు (Stupas)

గుప్తుల కాలంలో స్థూపాలు కూడా పెద్ద సంఖ్యలో నిర్మించబడ్డాయి. అయితే, వీటిలో ఉత్తమ నిర్మాణాలు – సామత్ (ఉత్తరప్రదేశ్), రత్నగిరి (ఒడిస్సా) మరియు మీర్‌పుర్‌ఖాస్ (సింధ్) ప్రదేశాలలో కలవు.

శిల్పకళ – రాతి శిల్పము

గుప్తుల శిల్పకళకు గొప్ప నిదర్శనం సారనాథ్‌లోని బుద్ధుని విగ్రహము. పురాణ శిల్పములలో ఉదయగిరిలోని ఒక గుహాలయ ప్రవేశ ద్వారము వద్దనున్న గొప్ప వరాహ శిల్పము అత్యంత ఆకర్షణీయముగా నున్నది.

లోహపు విగ్రహాలు

విగ్రహాలను పెద్ద ఎత్తున పోతపోయు గొప్ప సాంకేతిక హస్తకళా నైపుణ్యం గుప్తుల కాలంలో ఉండెను. గుప్తుల లోహ శిల్పాలకు రెండు ఉదాహరణలు 1) బీహార్‌లోని నలంద వద్ద 18

11th_History_Telugu_Medium_Unit_7.indd 120 28-02-2023 14:33:47

అడుగుల ఎత్తు గల బుద్ధుని రాగి విగ్రహము. 2) సుల్తాన్ గంజ్‌లోని ఏడున్నర అడుగుల ఎత్తు కలిగిన బుద్ధుని విగ్రహము

చిత్రలేఖనం



అజంతా కుడ్య చిత్రం

గుప్తుల కాలం శిల్పకళ కంటే చిత్రలేఖన కళకు ఎక్కువ ప్రసిద్ధి చెందినది. ఈ కాలానికి చెందిన కుడ్యచిత్రాలు, అజంతా, బాగ్, బాదామి మరియు ఇతర ప్రదేశాలలో కనిపిస్తాయి.

సాంకేతికంగా కూడా కుడ్య చిత్రాల ఉపరితల చిత్రీకరణ చాలా సరళమైన రీతిలో జరిగినది. అజంతా యొక్క కుడ్య చిత్రాలు నిజమైన ఫ్రెస్కోలు (భిత్తి చిత్రాలు) కావు. తొలుత గోడలపై లేపనాలు పూయబడి, తడి ఆరిన వెంటనే వాటిపై భిత్తిచిత్రాలు గీయబడి, ఆపై వాటిమీద సహజ రంగులు పూయబడి కుడ్య చిత్రాలుగా చిత్రించబడ్డాయి. అజంతా మరియు బాగ్‌లలో కనిపించు చిత్రములు మధ్యదేశపు చిత్రకళ శైలిలోని ప్రసిద్ధి చెందిన చిత్రములగును.

టెర్రకోట బొమ్మలు మరియు మట్టిపాత్రల పరిశ్రమ

కాల్చిన బంకమట్టి బొమ్మలను మత మరియు లౌకిక ప్రయోజనార్థం ఉపయోగించారు. నాటి విష్ణువు, కార్తికేయ, దుర్గ, నాగ మరియు ఇతర దేవతా ప్రతిమలను నేటికీ చూడవచ్చును.

అక్షచిత్ర, రాజ్‌ఘర్, హస్తినాపూర్, బషర్ మొదలగు ప్రదేశాలలో లభించిన మట్టికుండల అవశేషాల ద్వారా గుప్తుల కాలంనాటి మట్టిపాత్రల వినియోగ ఆధారాలు లభించాయి. ఈ కాలమునకు చెందిన కుండల యొక్క అత్యంత విలక్షణమైన ప్రత్యేకత ఏమనగా 'ఎఱ్ఱమట్టి కుండ'లగును.

సంస్కృత సాహిత్యము

గుప్తులు సంస్కృతమును అధికార భాషగా చేసిరి. వారి శిలాఫలకములన్నియు సంస్కృతభాషలో వ్రాయబడ్డాయి. గుప్తుల కాలము స్మృతి సాహిత్యము యొక్క చివరి దశను దర్శించెను.

'స్మృతులు' అనునవి నీతి నియమాలు, రాజకీయం, సంస్కృతి మరియు కళ వంటి అనేక విషయాలను కలిగియున్న భారతీయ మత గ్రంథాలు. ధర్మశాస్త్రాలు మరియు పురాణాలు స్మృతి సాహిత్యానికి ప్రధాన మూలాలు.

బౌద్ధ సాహిత్యం

తొలుత బౌద్ధ రచనలు పాలి భాషలో వ్రాయబడినవి. కానీ, తరువాత దశలో సంస్కృతం విస్తృతంగా ఉపయోగించబడినది. మిశ్రమ సంస్కృతంలోని ఈ రచనలు చాలావరకు గద్య రూపంలో పరిచ్ఛేదములుగా వ్రాయబడెను. ఆర్య దేవ మరియు ఆర్య ఆసంగ అనువారు గుప్తుల కాలానికి చెందిన కవులు. తర్కశాస్త్రంపై మొదటి ప్రామాణిక బౌద్ధ రచనను వసుబంధు రచించెను. వసుబంధు శిష్యుడు దిగ్నాగుడు కూడా అనేక సాహిత్య గ్రంథాలను రచించెను.

జైన సాహిత్యం

జైనమతము యొక్క క్రమానుగత సాహిత్యం మొదట ప్రాకృత భాషలోనే రచింపబడెను. తరువాత మాత్రమే సంస్కృతములో వ్రాయబడినది. అతి కొద్ది కాలములోనే జైనమతము చాలామంది గొప్ప పండితులను రూపొందించెను. వారి కృషి వలన హిందూ మత ఇతిహాసాలు మరియు పురాణాలు జైన సిద్ధాంతాలు ప్రాచుర్యం పొందాలనెడి ఉద్దేశంతో జైన కథనాన్ని ఆపాదించి పునర్నవీకరించి వ్రాయబడినవి. జైన అనువాద రామాయణమును విమలుడు రచించెను. సిద్ధసేన దివాకర జైనులలో తర్కశాస్త్రానికి పునాది వేసెను.

ప్రధానంగా పద్దెనిమిది పురాణాలు (అష్టాదశ పురాణాలు) కలవు. అందులో బాగా ప్రాచుర్యం పొందినవి: బ్రహ్మ పురాణం, పద్మపురాణం, విష్ణు పురాణం, స్కంధ పురాణం, శివ పురాణం, మార్కండేయ పురాణం, మహా పురాణం, అగ్ని పురాణం, భవిష్య పురాణం, మత్స్య పురాణం మరియు శ్రీమద్భాగవత పురాణం.

11th_History_Telugu_Medium_Unit_7.indd 121 28-02-2023 14:33:48

లౌకిక సాహిత్యం

సముద్రగుప్తుడు కవిరాజు అను కీర్తిని పొందెను. ఇతని ఆస్థానములోనే కాళిదాసు, అమరసింహుడు, విశాఖదత్తుడు, ధన్వంతరి వంటి ప్రసిద్ధ నవరత్నాలు (తొమ్మిది మంది కవులు) ఉండిరని విస్తృతంగా నమ్మబడుతున్నది. కాళిదాసు రచించిన ప్రసిద్ధ నాటకాలు శాకుంతలము, మాళవికాగ్నిమిత్రము, విక్రమోర్వశీయం మొదలగునవి. శూద్రకుడు (మృచ్ఛఖటికము), విశాఖదత్తుడు ముద్రారాక్షసం మరియు దేవిచంద్ర గుప్తం మరియు అంతగా ప్రాచుర్యం పొందని ఎందరో కవులు మరియు నాటక రచయితల రచనలు శాస్త్రీయ యుగంలో సాహిత్య మరియు సామాజిక విలువలకు దోహదపడ్డాయి. ఈ కాలము నాటి నాటకాల యొక్క ఆసక్తికరమైన లక్షణం ఏమిటంటే ఉన్నత వర్గ ప్రజలు సంస్కృతం మాట్లాడగా, సామాన్య ప్రజలు ప్రాకృత భాషలో మాట్లాడుచుండిరి.

ప్రాకృత భాషా సాహిత్యం

ప్రాకృత భాషకు మరియు సాహిత్యమునకు రాజదర్బారుకు వెలుపల అత్యంత జనాధరణ ఉండెను. గుప్తుల యుగము అనేక ప్రాకృత భాషా రూపాల పరిణామానికి సాక్ష్యంగా నిలిచింది. మధురలో సూరసేని, దాని సామీప్యంలోని అయోధ్య మరియు బుందేల్‌ఖండ్‌లో 'అర్ధమగధి' మరియు ఆధునిక బీహార్‌లో మగధి మొదలగు ప్రాకృత భాషా రూపాలు ఉండెను.

నలంద విశ్వవిద్యాలయము

'మహా విహార' అను పేరుపొందిన నలంద విశ్వవిద్యాలయము భారతదేశములోని ప్రాచీన మ గధ రాజ్యంలో అతిపెద్ద బౌద్ధ విహారమగును. ఇది పాట్నాకు ఆగ్నేయ దిశలో సుమారు 95 కిలోమీటర్ల దూరంలో బీహార్‌షరీఫ్ నగరమునకు దగ్గరగా ఉన్నది. ఇది సా.శ.5వ శతాబ్దము నుండి 12వ శతాబ్దము వరకు ప్రసిద్ధి చెందిన విద్యాకేంద్రముగా ఉండెను. ఇది యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ వారసత్వ ప్రాంతమగును.

అత్యంత క్రమబద్ధీకరించిన వేద విద్యా విధానాల స్ఫూర్తితో భారతదేశములో ప్రాచీన కాలపు విశ్వవిద్యాలయాలైన నలంద, తక్షశిల మరియు విక్రమశీల మొదలైన ఉన్నత విద్యా పీఠములు రూపొందెను. 5వ మరియు 6వ శతాబ్దములో నలంద విశ్వవిద్యాలయము గుప్త సామ్రాజ్య ఆదరణతో, తరువాత కనోజ్ చక్రవర్తి హర్షుని ఆదరణతో అభివృద్ధి చెందినది. గుప్తుల నుండి వారసత్వంగా వచ్చిన ఉదార సాంస్కృతిక సాంప్రదాయాలు 9వ శతాబ్దము వరకు వృద్ధి చెందుటకు తోడ్పడినది. దాని తరువాత కాలములో క్రమక్రముగా క్షీణించినది. ఈ కాలములో తూర్పు భారతదేశములో పాల వంశ రాజులచేత బౌద్ధ మతము ప్రజాదరణ పొందినది.



నలంద విశ్వవిద్యాలయము

ఉన్నత స్థాయిలో అభివృద్ధి చెందిన సమయంలో ఈ విశ్వవిద్యాలయము స్వదేశీ మరియు విదేశీ పండితులను మరియు విద్యార్థులను ఆకర్షించెను. చైనా, టిబెట్, కొరియా మరియు మధ్య ఆసియా మొదలగు సుదూర దేశాల నుండి విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయములో అభ్యసించిరి. ఈ ప్రాంతములో జరిగిన పురావస్తు పరిశోధనల ఆధారంగా ఈ విశ్వవిద్యాలయమునకు ఇండోనేషియాలోని శైలేంద్రరాజ వంశముతో సంబంధము ఉండినట్లు తెలియుచున్నది. ఈ వంశమునకు చెందిన ఒక రాజు ఈ విశ్వవిద్యాలయము యొక్క ప్రాంగణములో ఒక బౌద్ధ విహారాన్ని నిర్మించెను.

సా.శ. 1200లో మమ్లూక్ వంశానికి చెందిన ఢిల్లీ సుల్తాన్ భక్తియార్ ఖిల్జీ దండయాత్ర వలన, నలంద విశ్వవిద్యాలయము నాశనము చేయబడి, క్షీణించినది. ఈ మహా విహారం (నలంద) కొంతకాలం సమీపంలోని ఒక తాత్కాలిక కట్టడములో కొనసాగినప్పటికీ, అది కాల గమనములో కనుమరుగైనది. సర్వే ఆఫ్ ఇండియా శాఖ ఆధ్వర్యంలో జరిగిన త్రవ్వకాలలో ఈ ప్రాంతము

11th_History_Telugu_Medium_Unit_7.indd 122 28-02-2023 14:33:49

యాధృచ్ఛికంగా కనుగొనబడినది. 1915లో ప్రణాళికాబద్ధంగా ప్రారంభమైన ఈ పురావస్తు త్రవ్వకాల ద్వారా 12 హెక్టార్ల (30 ఎకరాల) భూవిస్తీర్ణములో 11 బౌద్ధ విహారాలు మరియు ఇటుకలతో నిర్మించిన 6 దేవాలయాలు కనుగొనబడినవి. ఆ తరువాత అనేకమైన శిల్పాలు, నాణెములు, ముద్రలు మరియు శాసనాలు కూడా కనుగొనబడ్డాయి. అవన్నీ సమీపములో నున్న నలంద పురావస్తు మ్యూజియంలో భద్రపరచబడియున్నవి. ఇప్పుడు నలంద ఒక ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రముగా మరియు బౌద్ధ విహార కేంద్రముగా ఉన్నది. ఇటీవల భారత ప్రభుత్వం దక్షిణ మరియు ఆగ్నేయాసియా దేశాల సహకారముతో ఈ విశ్వవిద్యాలయమును పునరుద్ధరించినది.

గుప్తుల విజ్ఞానశాస్త్రము

గణితము మరియు ఖగోళ శాస్త్రము



సున్న (0) మరియు దశాంశ సంఖ్యా వ్యవస్థ యొక్క ఆవిష్కరణ గుప్తుల కాలంనాటి మేథావుల ఘనత అగును. ఆర్యభట్ట తాను రచించిన "సూర్య సిద్ధాంత" గ్రంథమునందు (సా.శ. 5వ శతాబ్దము చివరి నుండి 6వ శతాబ్దము ప్రారంభము వరకు) సూర్య గ్రహణాల సంభవానికి గల నిజమైన కారణాలను పరిశోధించెను. భూమి యొక్క చుట్టుకొలతను గూర్చి ఆర్యభట్ట వేసిన అంచనాలు ప్రస్తుతకాల అంచనాలకు దగ్గరగా నున్నది. భూమి తన కక్ష్యలో తన చుట్టూ తానే తిరుగుచున్నదని కనిపెట్టిన తొలి ఖగోళ శాస్త్రజ్ఞుడు ఆర్యభట్ట. అంకగణితం, రేఖాగణితము మరియు బీజగణితము మొదలగువాటిని గూర్చి వివరించెడి 'ఆర్యభట్టీయం' అను గ్రంథమును కూడా ఇతడు రచించెను.

వరాహమిహిరుడు రచించిన బృహత్‌సంహిత (సా.శ. 6వ శతాబ్దం) అను గ్రంథము ఖగోళ శాస్త్రము, భౌతిక భూగోళశాస్త్రము, వృక్షశాస్త్రము మరియు సహజ చరిత్రల యొక్క సర్వశాస్త్ర నిఘంటువగును. పంచ సిద్ధాంతిక, బృహత్‌జాతకము మొదలగునవి ఇతని యొక్క ఇతర రచనలు. బ్రహ్మ గుప్తుడు (6వ శతాబ్దము చివరి నుండి 7వ శతాబ్దము ప్రారంభము వరకు) గణితము మరియు ఖగోళశాస్త్రముపై బ్రహ్మపుట- సిద్ధాంత మరియు ఖండఖాద్యక అను ప్రఖ్యాత గ్రంథాలను రచించెను.

వైద్య విజ్ఞానము

ఔషధాల తయారీలో లోహములను ఉపయోగించుట, పాదరసము మరియు ఇనుము మొదలైన వాటి వాడకమును గూర్చి వరాహమిహిరుడు మరియు ఇతర శాస్త్రజ్ఞుల రచనలను పరిశీలించినప్పుడు, గుప్తుల కాలములో రసాయన శాస్త్రము అద్భుతమైన అభివృద్ధి సాధించినట్లు తెలియుచున్నది. 'నవనీతకం' అను వైద్యశాస్త్ర గ్రంథము రోగ నిర్ధారణ, రోగమునకు సంబంధించిన ఔషధాలు మరియు ఔషధాల తయారీ పద్ధతిని గూర్చి తెలియజేయుచున్నది. పాలకాప్యుడు రచించిన హస్త ఆయుర్వేద గ్రంథము పశు వైద్యమునకు సంబంధించిన గ్రంథమగును. ఇది గుప్తుల కాలంలో వైద్యశాస్త్రము సాధించిన పురోగతిని గూర్చి తెలియజేయుచున్నది.

7.7 గుప్త సామ్రాజ్య పతనం

గుప్త వంశములోని చివరి రాజు విష్ణు గుప్తుడు సా.శ. 540 నుండి 550 వరకు పరిపాలించాడు. రాజకుటుంబములోని అంతర్గత పోరాటములు మరియు విభేదములు గుప్త సామ్రాజ్య క్షీణతకు కారణమైనవి. బుధగుప్తుని పరిపాలనా కాలంలో మాళ్వా మేకల మరియు కోసల రాజ్యాలపై పశ్చిమ దక్కనుకు చెందిన వాకాటక పాలకుడైన నరేంద్రసేన దాడి చేసెను. తరువాత మరొక వాకాటక రాజైన హరిశేనుడు గుప్తుల నుండి మాళ్వా మరియు గుజరాత్‌ను జయించెను. రెండవ చంద్రగుప్తుని మనుమడు స్కంధగుప్తుని పాలనలో హూణులు వాయువ్య భారతదేశముపై దండయాత్ర చేసిరి. హూణులను విజయవంతముగా స్కంధగుప్తుడు తరిమికొట్టిననూ, అతని సామ్రాజ్యం ఆర్థికముగా క్షీణించినది. సా.శ. 6వ శతాబ్దములో హూణులు మాళ్వా, గుజరాత్, పంజాబ్ మరియు గాంధారములను ఆక్రమించిరి. హూణుల దండయాత్రల వలన గుప్తుల సామ్రాజ్యము బలహీనమైనది. దీని వలన ఉత్తర ప్రాంతములోని మాళ్వాకు చెందిన యశోధరుడు, ఉత్తరప్రదేశ్‌లోని యౌకానీలు, సౌరాష్ట్రములో మైత్రేయులు(మైత్రకులు)

11th_History_Telugu_Medium_Unit_7.indd 123 28-02-2023 14:33:49

మరియు బెంగాల్‌లోని ఇతర సామంత రాజులు స్వతంత్ర పాలకులుగా ఉద్భవించిరి. కాలక్రమేణ గుప్త సామ్రాజ్య అధికారం మగధకు మాత్రమే పరిమితం చేయబడినది. వారు సామ్రాజ్య విస్తరణపై మరియు సైనిక విజయాలపై దృష్టి పెట్టలేదు. కాబట్టి, బలహీనమైన పాలకులతోపాటు విదేశీ మరియు స్థానిక పాలకుల నుండి ఎదురైన ఎడతెగని దండయాత్రలు వంటి కారణాలు గుప్త సామ్రాజ్య క్షీణతకు కారణమైనవి. సా.శ. 6వ శతాబ్దము ప్రారంభములో గుప్త సామ్రాజ్యము విచ్ఛిన్నమై, అనేక ప్రాంతీయ సామంత రాజులచే పరిపాలించబడినది.

భూస్వామ్య వ్యవస్థ: మధ్య యుగపు భారతదేశములో భూస్వామ్య వ్యవస్థ అనునది ఒక సామాజిక అమరిక. చారిత్రకారులు ఆర్.ఎస్.శర్మ భూస్వామ్య లక్షణాల జాబితాను రూపొందించెను. రాజుల భూదానాలు; లబ్ధిదారులకు ఆర్థిక మరియు న్యాయ హక్కులను బదిలీ చేయడం; రైతులు,చేతివృత్తులవారు, వ్యాపారులకు హక్కులను మంజూరు చేయడం; బలవంతపు శ్రామికుల సంఖ్య వృద్ధి; పంటమిగులును ప్రభుత్వమే స్వీకరించడం; మరియు నాణెముల ముద్రణలో క్షీణత; అధికారుల జీతభత్యములను భూరాబడి వసూళ్ళ ద్వారా తీసుకొనుటకు అనుమతించుట; సామంతులు లేదా జమీందారులకు బాధ్యతల అప్పగింత మొదలగునవి.

సారాంశము

- మౌర్య సామ్రాజ్య పతనానంతరం గుప్త సామ్రాజ్యం ఒక గొప్ప శక్తిగా అవతరించినది.
- గుప్త వంశ స్థాపకుడు శ్రీ గుప్తుడు.
- సముద్ర గుప్తుడు (సా.శ. 335 నుండి 375) పలు రాజ్యాలను జయించి గుప్త సామ్రాజ్యమును తీర్చిదిద్దెను.
- రెండవ చంద్రగుప్తుడు వైవాహిక బాంధవ్యాలు మరియు దండయాత్రల ద్వారా గుప్త సామ్రాజ్యాన్ని మరింత విస్తరింపజేసెను.
- కుమార గుప్తుడు నలంద విశ్వవిద్యాలయమును స్థాపించెను.
- స్కంధ గుప్తుడు హూణులను తరిమికొట్టెను. కానీ, హూణుల దండయాత్ర వలన అతని ఖజానా ఖాళీ అయ్యెను.
- గుప్త వంశ రాజులు దైవిక హోదా కలిగియుండిరి. వీరికి పాలనలో మంత్రి మండలి, అధికారుల బృందం సహాయం చేసింది.
- గుప్త వంశ రాజులు కళ, సాహిత్యం, విజ్ఞానశాస్త్రములను ఆదరించిరి. కాళిదాసు, హరిశేనుడు, అమరసింహుడు, ధన్వంతరి, వరాహమిహిరుడు మొదలగువారు గుప్త ఆస్థానాన్ని అలంకరించియుండిరి.
- హూణుల దండయాత్ర వలన గుప్త సామ్రాజ్య ఖజానా ఖాళీ కావడం మరియు తర్వాత పరిపాలించిన గుప్తవంశ వారసుల బలహీనత గుప్త సామ్రాజ్య పతనానికి దారితీసింది.

మూల్యాంకనము

WODMH

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము.

1. గుప్తుల కాలమును గూర్చి అత్యల్పంగా నమ్మదగిన ఆధారమేది?
   (అ) సాహిత్య ఆధారములు
   (ఆ) శాసనాధారములు
   (ఇ) నాణెముల ఆధారములు
   (ఈ) కథలు మరియు పురాణములు

2. జతపరచుము

రచయితలు	సాహిత్య గ్రంథాలు
(అ) ధన్వంతరి	- 1. సూర్యసిద్ధాంతము
(ఇ) వరాహమిహిరుడు	- 2. అమరకోశం
(ఇ) ఆర్యభట్ట	- 3. బృహత్‌సంహిత
(ఈ) అమరసింహుడు	- 4. ఆయుర్వేదం

   (అ) 4, 3, 1, 2 (ఆ) 4, 1, 2, 3
   (ఇ) 4, 2, 1, 3 (ఈ) 4, 3, 2, 1

3. 'కవిరాజ' బిరుదు కల్గినతడు _____
   (అ) మొదటి చంద్రగుప్తుడు (ఆ) సముద్ర గుప్తుడు
   (ఇ) రెండవ చంద్రగుప్తుడు (ఈ) శ్రీ గుప్తుడు

11th_History_Telugu_Medium_Unit_7.indd 124 28-02-2023 14:33:49

4. _____, అను చైనా యాత్రికుడు సా.శ. 5వ శతాబ్దమునందలి భారత సమాజమును గూర్చి రచించెను.

(అ) ఇట్‌సింగ్ (ఆ) హూయాన్‌త్సాంగ్
(ఇ) ఫాహియాన్ (ఈ) వాంగ్-యువాన్-సి

5. క్రింది వాటిలో గుప్తుల కాలమునాటి గుహాలయము కానిది ఏది?

(i) ఉదయగిరి గుహ (ఒడిస్సా)
(ii) అజంత మరియు ఎల్లోరా గుహలు (మహారాష్ట్ర)
(iii) ఎలిఫెంటా గుహ (మహారాష్ట్ర)
(iv) బాగ్ – మధ్యప్రదేశ్

(అ) i (ఆ) ii
(ఇ) iii (ఈ) iv

6. తర్కము ఆధారముగా తొలి క్రమానుగత బౌద్ధ గ్రంథాన్ని రచించినవాడు

(అ) దిగ్నాగుడు (ఆ) వసుబంధు
(ఇ) చంద్రోకమియా (ఈ) వరాహమిహిరుడు

II. సంక్షిప్తముగా సమాధానము వ్రాయుము.

1. స్కంధ గుప్తుని కాలం వరకు పరిపాలించిన గుప్త వంశ రాజుల జాబితాను కాలక్రమానుగతంగా వ్రాయుము.
2. హూణులను గూర్చి నీకేమి తెలియును?
3. మధురను గూర్చి ఫాహియాన్ తెలిపిన విషయములను వ్రాయుము.
4. బౌద్ధమత పండితులు, వారు రచించిన సాహిత్య గ్రంథాలను జాబితా చేయుము.
5. అలహాబాద్ శిలాస్తంభ శాసన ప్రాముఖ్యతను వ్రాయుము.

III. క్లుప్తముగా సమాధానము వ్రాయుము.

1. గుప్త సామ్రాజ్య పరిపాలనా విభాగాలను వివరించుము.
2. విక్రమశీల విశ్వవిద్యాలయమును గురించి క్లుప్తముగా వ్రాయుము.
3. గుప్తుల కాలములో జైన సాహిత్య అభివృద్ధిని గూర్చి వ్రాయుము.
4. గుప్తుల కాలంలోని విజ్ఞానశాస్త్ర అభివృద్ధిని గూర్చి వ్యాఖ్యానించుము.
5. గుప్త సామ్రాజ్య పతనానికి కారణములు ఏమిటి? ఏవైనా మూడు కారణములను తెలుపుము.

IV. విపులముగా సమాధానము వ్రాయుము.

1. గుప్తుల కాలం "ప్రాచీన భారతదేశానికి స్వర్ణయుగం". కారణాలు వివరించుము.
2. గుప్తుల కాలంలో భూముల వర్గీకరణ మరియు భూకమతాలను గూర్చి వివరించుము.
3. గుప్తుల కాలంలో వాణిజ్య సమూహముల పాత్రను గూర్చి వివరించుము.

పరిశీలనా గ్రంథాలు

1. R.Champakalakshmi, *Trade, Ideology and Urbanization in South India 300 BC to 1300*, Oxford University Press, 1996
2. Kulke Herman (ed), *The State in India (1000-1700)*, Oxford University Press, 1997.
3. Romila Thapar, *A History of India*, Vol. I, Penguin, 1980.
4. Romila Thapar, *Early India: From the Origins to AD 1300* (Penguin Paperback), 2003.
5. Upinder Singh, *A History of Ancient and Early Medieval India from the Stone Age to the 12th Century*, Pearson, 2009
6. R.S.Sharma, *Indian Feudalism*, Macmillan, 1980
7. KesavanVeluthat, *The Political Structure of Early Medieval South India*, Orient Longman, 1993.

అంతర్జాల వనరులు

1. https://en.wikipedia.org/wiki/Gupta_Empire
2. https://www/ancient.eu/Gupta_Empire

11th_History_Telugu_Medium_Unit_7.indd 125 28-02-2023 14:33:49

A-Z పదకోశము

hegemony	dominance	ఆధిపత్యము
lexicographer	compiler of a dictionary	నిఘంటుకర్త
epithet	title	బిరుదు
coffer	treasury	ఖజానా
perpetual	everlasting	శాశ్వతమైన
exorbitant	excessive	అత్యధికమైన
facade	front	ముందు భాగం / ప్రాంగణం
ransack	plunder	దోపిడి
dissension	disagreement	అభిప్రాయ భేదం
incessant	ceaseless	నిరంతరాయంగా



అంతర్జాల కృత్యము

గుప్తులు

ఈ కృత్యము ద్వారా నీవు ప్రపంచ చారిత్రక సంఘటనలను పరస్పర కాలమాన రేఖల ద్వారా తెలుసుకోవచ్చును.



సోపానాలు:

- బ్రౌజర్‌ను తెరచి ఇచ్చిన URL టైపు చేయండి లేదా QR కోడ్‌ను స్కాన్ చేయండి.
- స్క్రీన్‌లో కాలమానరేఖల పేజిని చూడవచ్చును.
- సెర్చ్ ఆప్షన్‌లను క్లిక్ చేసి ఏదేని ఒక కాలరేఖను ఎంచుకోండి. (ఉదా॥ గుప్తుల సామ్రాజ్యం)
- కాలమాన పట్టిక సాయంతో ఇతర రాజ్యాల వివరాలను కూడా చిత్రసహితంగా చూడవచ్చును.

అనుసంధానం చేయుటకు

Web: https://www.timetoast.com/categories

PSLCH

*చిత్రాలు సూచన కొరకు మాత్రమే.

11th_History_Telugu_Medium_Unit_7.indd 126 28-02-2023 14:33:50

అధ్యాయము

8

హర్షుడు మరియు ప్రాంతీయ రాజ్యాల ఆవిర్భావము

అభ్యసన లక్ష్యాలు

I హర్షుడు

- హర్షుని పూర్వీకులు మరియు అతని సమకాలికులను గురించి తెలుసుకొనుట.
- హర్షుని సైనిక దండయాత్రలను గురించి తెలుసుకొనుట.
- హర్షుని పరిపాలనా స్వభావమును గురించి తెలుసుకొనుట.
- హర్షుని మతవిధానమును గురించి తెలుసుకొనుట.
- చైనా యాత్రికుడైన హుయాన్‌త్సాంగ్ రచనల ఆధారముగా భారత ప్రజల సాంఘిక – సాంస్కృతిక జీవన విధానమును గురించి తెలుసుకొనుట

II పాల వంశీయులు

- తూర్పు భారతదేశములో బలమైన ప్రాంతీయ శక్తిగా ఎదిగిన పాల వంశీయుల చరిత్రను గురించి తెలుసుకొనుట.
- పాల వంశపు రాజులలో ప్రముఖ పరిపాలకులైన ధర్మపాలుడు, దేవపాలుడు మరియు మొదటి మహీపాలుడు మొదలగువారి రాజ్య పరిపాలనా సేవలను గురించి తెలుసుకొనుట.
- గంగా మైదాన ప్రాంతమున మహాయాన బౌద్ధమత వ్యాప్తికి పాల వంశీయులు చేసిన సేవను అర్థము చేసుకొనుట.
- పాల వంశీయులు సాహిత్యము, కళలు మరియు వాస్తునిర్మాణాభివృద్ధికి చేసిన కృషిని గురించి తెలుసుకొనుట.

III రాష్ట్రకూటులు

- రాష్ట్రకూటుల గొప్పతనమును గురించి తెలుసుకొనుట.
- మొదటి కృష్ణుని కాలము నుండి మూడవ కృష్ణుని కాలము వరకు విజయవంతముగా రాజ్యపాలన చేసిన రాష్ట్రకూట రాజులు మరియు వీరు ఉత్తర దిక్కున పల్లవ రాజ్య విస్తరణను నిలువరించిన విషయమును గురించి తెలుసుకొనుట.
- రాష్ట్రకూటుల ఆదరణతో కన్నడ సాహిత్యము అభివృద్ధి చెందిన విధానమును అంచనా వేయుట.

I హర్షుడు

పరిచయం

గుప్తుల పతనము తరువాత ఉత్తర భారతదేశము అనేక చిన్న చిన్న రాజ్యములుగా విడిపోయినది. హూణులు పరిపాలించిన ప్రాంతాలు (ప్రస్తుత పంజాబ్, రాజస్థాన్, మాల్వా) మినహా ఇతర చిన్నచిన్న రాజ్యాలకు ప్రాంతీయ గుర్తింపు ఏర్పడినది. మైత్రేయులు సౌరాష్ట్ర (గుజరాత్) లో వల్లభిని రాజధానిగా చేసుకొని ఒక శక్తివంతమైన రాజ్యమును ఏర్పాటు చేసిరి. ఆగ్రా మరియు అయోధ్య మౌఖరీ వంశస్థులచే స్వతంత్ర సార్వభౌమ రాజ్యముగా ఏర్పడినది. వాకాటకులు దక్కన్ ప్రాంతంలో పాలనాధికారాన్ని తిరిగి పొందారు. ఈ రాజ్యముల మధ్య వైరము మరియు సంఘర్షణ ఉండినప్పటికీ, ఢిల్లీకి ఉత్తరమున సట్లెజ్ మరియు

11th_History_Telugu_Medium_Unit_8.indd 127 28-02-2023 14:33:26

యమునా నదుల మధ్య నెలకొనిన థానేశ్వర్ పుష్యభూతి వంశస్థులచేత స్వతంత్ర్య రాజ్యముగా పరిపాలించబడినది. ఇది హర్షుని పరిపాలనలో మరింత ప్రాముఖ్యతను సంతరించుకొన్నది. గుప్త సామ్రాజ్యమునకు సమానముగా ఉండిన విశాలమైన సామ్రాజ్యమును సా.శ. 606 నుండి 647 వరకు హర్షుడు పరిపాలించెను..

ఆధారములు

I. సాహిత్య ఆధారములు

- బాణుడు రచించిన హర్షచరిత
- హుయాన్త్సాంగ్ రచించిన సి-యూ-కి-

II. లిఖిత శాసన ఆధారములు

- మధుబన్ రాగి ఫలక శాసనాలు
- సోంపేట (Sonpat) రాగి ముద్ర శాసనములు
- బాంక్షేరా రాగి ఫలక శాసనములు
- నలంద బంకమట్టి ముద్ర శాసనములు
- ఐహోలు శాసనము

మీకు తెలుసా? బాణుని హర్షచరిత ఒక రాజు యొక్క మొట్టమొదటి జీవిత చరిత్ర గ్రంథమగును. ఇది భారతదేశ సాహిత్య చరిత్రలో నూతన అధ్యాయమును సృష్టించినది.

8.1 పుష్యభూతి వంశస్థులు (Pushyabhutis)

వర్ధన వంశ స్థాపకుడు పుష్యభూతి. ఇతడు థానేశ్వరమును రాజధానిగా చేసుకొని రాజ్యమును పరిపాలించెను. గుప్త సామ్రాజ్యములో సామంత రాజుగా (సైనికాధ్యక్షుడు) ఉండిన ఇతడు గుప్తుల పతనము తరువాత రాజ్యపాలన చేపట్టెను. ప్రభాకర వర్ధనుడు (సా.శ.580-605) రాజ్యపాలనకు వచ్చిన తరువాత పుష్యభూతి వంశం మరింత బలంగా, శక్తివంతంగా మారెను. ప్రభాకర వర్ధనుడు గూర్జరులు మరియు హూణులతో విజయవంతంగా పోరాడి, తన అధికారమును మాల్వా మరియు గుజరాత్ వరకు విస్తరింపజేసెను. ఇతడు కనోజ్‌ను (ప్రస్తుత కాన్పూర్ దగ్గర) పరిపాలించిన మౌఖరీ వంశస్థుడైన గృహవర్మకు తన కుమార్తె రాజశ్రీని ఇచ్చి వివాహము చేసి, కనోజ్‌ను తన సామంత రాజ్యముగా చేసుకొనెను. ఒక మహా సామ్రాజ్యమును స్థాపించాలని కలలుగన్న ప్రభాకరవర్ధనుని లక్ష్యము అతని చిన్న కుమారుడైన హర్షవర్ధనునిచే నెరవేరినది.

ప్రభాకరవర్ధనుని మరణము తరువాత అతని పెద్ద కుమారుడైన రాజ్యవర్ధనుడు (సా.శ.605-606) సింహాసనమును అధిష్టించెను. బెంగాల్‌ను పరిపాలించిన గౌడరాజు శశాంకునిచే రాజ్యవర్ధనుడు మోసపూరితముగా హత్యగావించబడెను. దీని ఫలితముగా రాజ్యవర్ధనుని తమ్ముడు హర్షుడు థానేశ్వరమునకు రాజయ్యెను. హర్షుడు పొరుగున ఉన్న చిన్నచిన్న రాజ్యాల బలహీనతలను ఆసరగా చేసుకొని వాటిపై దండెత్తి తన సామ్రాజ్యములో కలుపుకొనెను. వాయువ్య భారతము నుండి పొంచియున్న దండయాత్రల నుండి తన సామ్రాజ్యమును రక్షించుకొనుటకు హర్షుడు తన రాజధానిని థానేశ్వరము నుండి కనోజ్‌కు మార్చెను. పశ్చిమ గంగా మైదాన ప్రాంతములో కనోజ్ ఒక గొప్ప సారవంతమైన ప్రాంతముగా ఉండెను

కనోజ్ పరిపాలకుడుగా హర్షుడు: కనోజ్ ప్రముఖులు (మౌఖరీ రాజ్య రాజధాని) మంత్రియైన 'భోని' యొక్క సలహామేరకు సింహాసనమును అధిష్టించమని హర్షుని ఆహ్వానించిరి. దీనిపై అనాసక్తిగా ఉండిన హర్షుడు చివరికి అవలోహితేశ్వర బోధిసత్వుని సలహామేరకు 'రాజపుత్ర' మరియు 'శీలాదిత్య' అను బిరుదుతో అధికారమును చేపట్టెను. హర్షుని పరిపాలనలో థానేశ్వరము మరియు కనోజ్ అను రెండు రాజ్యములు ఒక్కటయ్యెను. పర్యవసానముగా హర్షుడు తన రాజధానిని కనోజ్‌కు మార్చెను.

8.2 హర్షుని సైనిక దండయాత్రలు

హర్షుడు సా.శ. 606లో సింహాసనాన్ని అధిష్టించిన పిమ్మట, తన చెల్లెలు రాజశ్రీ వ్యవహారముపై దృష్టిని సారించెను. ఈమె మాళ్వా రాజైన దేవగుప్తుని దుష్ట ప్రయత్నమునుండి తప్పించుకొని, వింధ్య పర్వత ప్రాంతములకు పారిపోయినది. హర్షుడు వెంటనే వింధ్య పర్వత ప్రాంతములకు వెళ్ళి దేవగుప్తుని చంపి, అగ్నిప్రవేశము చేయబోవు తన చెల్లెలను రక్షించి, ఆమెను ఓదార్చి తన సామ్రాజ్యమునకు తీసుకొనివచ్చెను. తరువాత రాజశ్రీ బౌద్ధమతమును

11th_History_Telugu_Medium_Unit_8.indd 128 28-02-2023 14:33:26

స్వీకరించెను. హర్షుడు బౌద్ధమతంలోకి మారడానికి ఈమె కీలకపాత్ర పోషించెను.



హర్షుని నాణెము

బాణుని 'హర్షచరిత' ప్రకారము హర్షుడు ఒక మహాసామ్రాజ్యమును నిర్మించు ప్రయత్నముతో, లొంగిపోవుటకుగాని లేదా యుద్ధమునకుగాని సిద్ధపడవలెనని క్రింది రాజులకు హెచ్చరికలు జారీచేసెను:

1. బెంగాల్‌ను పరిపాలించిన గౌడరాజు శశాంకుడు.
2. వల్లభిని పరిపాలించిన మైత్రేయులు మరియు బ్రోచ్‌ను పరిపాలించిన గూర్జరులు.
3. దక్కను ప్రాంతమును పరిపాలించిన చాళుక్య రాజు రెండవ పులికేశి.
4. సింధు, నేపాల్, కాశ్మీర్, మగధ, ఓడ్రా (ఉత్తర ఒడిస్సా) మరియు కొంగోడా (ప్రాచీన ఒడిస్సాలోని మరో భౌగోళిక ప్రదేశం) మొదలగు ప్రాంతాలను పరిపాలించిన రాజులు.

శశాంకునిపై కక్ష సాధించడం హర్షుని తక్షణ కర్తవ్యముగా ఉండెను. నేడు 'అస్సాం'గా పిలువబడుతున్న కామరూప (ప్రాగ్జ్యోతిషం) రాజుతో హర్షుడు కూటమిని ఏర్పరచుకొనెను. అయితే, హర్షునికి శశాంకునికి మధ్య జరిగిన యుద్ధమును గురించిన ఆధారములేవియూ మనకు లభించలేదు. ఏదేమైనప్పటికీ శశాంకుని మరణము తరువాత మగధ, గౌడ, ఓడ్రా మరియు కొంగోడా ప్రాంతములు కల్గిన గౌడ సామ్రాజ్యాన్ని హర్షుడు తన సామ్రాజ్యములో కలుపుకొనినట్లు తెలియుచున్నది.



శశాంకుని నాణెములు

హర్షునికి మైత్రేయులకు మధ్య నెలకొనిన శతృత్వము హర్షుని కుమార్తెతో మైత్రేయ యువరాజు ధృవభట్టునికి జరిగిన వివాహ బాంధవ్యముతో ముగిసినది. తరువాత వల్లభి రాజ్యము హర్షునికి సామంత రాజ్యముగా మారెను.

చాళుక్య రాజు – రెండవ పులికేశి

హర్షుడు తన సామ్రాజ్యమును దక్షిణంగా దక్కన్ ప్రాంతము వరకు విస్తరింపజేయుటకు ప్రయత్నించెను. దక్కన్ ప్రాంతాన్ని పాలించుచుండిన చాళుక్య రాజైన రెండవ పులికేశి హర్షుని ఓడించెను. ఈ విజయమునకు గుర్తుగా రెండవ పులికేశి 'పరమేశ్వర' అను బిరుదు పొందెను. పులికేశి రాజధానియైనవాతాపిలో కనిపించు శాసనాధారములు ఈ విజయమునకు గుర్తుగానున్నవి.



రెండవ పులికేశి (ఆధునిక చిత్రీకరణ)

హర్ష సామ్రాజ్య విస్తరణ

హర్షుడు 41 సం॥ పాటు పరిపాలించెను. అతని పరిపాలనా ప్రాంతము జలంధర్ (పంజాబ్‌లో కలదు), కాశ్మీర్, నేపాల్ మరియు వల్లభి మొదలగు ప్రాంతములతో కలిసియుండెను. బెంగాల్‌ను పాలించిన శశాంకుడు హర్షునితో శతృత్వమును కలిగియుండెను. హర్షుని సామ్రాజ్యములో అస్సాం, బెంగాల్, బీహార్, కనోజ్, మాల్వా, ఒడిస్సా, పంజాబ్, కాశ్మీర్, నేపాల్ మరియు సింధ్ మొదలగు ప్రాంతములు ఉండినట్లు చెప్పబడినప్పటికీ, అతని వాస్తవ సామ్రాజ్య సరిహద్దు గంగ, యమున నదీ ప్రాంతములను మాత్రము దాటలేదు. హర్షుని మరణము తరువాత హర్ష సామ్రాజ్యము అనతికాలములోనే చిన్నచిన్న రాజ్యములుగా విడిపోయినది.

చైనాతో హర్షుని సంబంధములు

హర్షుడు చైనాతో స్నేహ సంబంధములు కలిగియుండెను. అతని సమకాలికుడైన తాంగ్

11th_History_Telugu_Medium_Unit_8.indd 129 28-02-2023 14:33:27



11th_History_Telugu_Medium_Unit_8.indd 130 28-02-2023 14:33:27

చక్రవర్తి 'తైసుంగ్' సా.శ. 643లో, తరువాత సా.శ. 647వ సం॥లో హర్షుని ఆస్థానమునకు తన రాయబారిని పంపెను. రెండవసారి సందర్శించినపుడు కొద్దిరోజుల క్రితమే హర్షుడు మరణించినట్లు చైనా రాయబారి తెలుసుకొనెను. హర్షుని తరువాత ఒక బలహీనమైన రాజు అధికారమును చేపట్టినట్లు తెలుసుకొన్న చైనా రాయబారి, అతనిని పదవి నుండి తొలగించడానికి సైన్యమును సమీకరించు ఉద్దేశముతో నేపాల్ మరియు అస్సాం ప్రాంతములకు వెళ్ళెను. దీని తరువాత ఆ రాజు ఖైదు చేయబడి, చైనాకు తరలించబడెను.

పరిపాలన (Administration)

బర్టన్ స్టెయిన్ అను చరిత్రకారుని ప్రకారము, గుప్తులకంటే ముందే వర్ధనులు కేంద్రీకృత పరిపాలనా విధానాన్ని కలిగియుండినట్లు తెలియుచున్నది. ఈ ప్రాంతము పాటలీపుత్రము మరియు మధుర మొదలగు నగరములకు మధ్య గంగామైదాన ప్రాంతము వరకే పరిమితమైనది. కానీ, ఈ ప్రాంతములో కేంద్రీకృత పరిపాలన ఉండినట్లు తెలియరాలేదు. గుప్తులకు హూణులు బలీయమైన శత్రువులు కాగా, వర్ధనులకు అలాంటి ప్రత్యర్థులు లేరు.

సా.శ. 632 సం॥కు చెందిన రాగి ఫలక శాసనముల ప్రకారము ఇద్దరు బ్రాహ్మణులకు భూమిని దానం చేసినట్లు తెలియుచున్నది. దానముగా ఇవ్వబడిన భూములకు రక్షకులుగా ఉండిన కొంతమంది రాజాధికారుల పేర్లు పేర్కొనబడివున్నాయి. వీరిలో మహాసామంతులనబడు కొందరు ప్రభుత్వమునకు విధేయులుగా ఉండినప్పటికీ, వీరిని క్రింది స్థాయి వారిగానే గుర్తించిరి. మరికొందరు స్వతంత్ర మహారాజులైనప్పటికీ, హర్షునికి పన్ను చెల్లించు సామంతరాజులుగా మాత్రమే పరిగణింపబడిరి. వీరు కాకుండా మరొక రకమైన పాలకులు కూడా ఉండెడివారు. వీరు హర్షునికి తమ విధేయతను చూపించడమే కాకుండా, తమను హర్షుని సేవకులుగా ప్రకటించుకొనిరి. ఉత్తర భారతదేశములో హర్షుని రాజ్యాధికార స్వభావము ఈ విధముగానే ఉండెను.

మంత్రిమండలి (Council of Ministers)

హర్షుని పరిపాలనా కాలములో మంత్రిమండలి అమరిక గుప్తుల కాలములో మాదిరిగానే ఉండినది. చక్రవర్తికి తన విధి నిర్వహణలో మంత్రిమండలి (మంత్రి పరిషత్తు) సహకరించెను. రాజును ఎన్నుకొనుటలో మరియు విదేశాంగ విధానమును రూపొందించుటలో మంత్రిమండలి ముఖ్యపాత్రను పోషించెను. మంత్రిమండలిలో ప్రధానమంత్రి పదవి అత్యంత ముఖ్యమైనది.

ముఖ్య అధికారులు (Key Officials)

1. అవంతి	–	విదేశీ సంబంధాలు మరియు యుద్ధములు
2. సింహానంద	–	సైనికాధిపతి
3. కుంతల	–	అశ్వికదళ ప్రధానాధిపతి
4. స్కంధగుప్త	–	గజదళ ప్రధానాధిపతి
5. దీర్ఘధ్వజ	–	ప్రభుత్వ రాయబారులు
6. బాణు	–	దస్తావేజుల సంరక్షకుడు.
7. మహాప్రతీహార	–	రాజభవన రక్షకుల ప్రధానాధిపతి
8. సర్వఘట	–	నిఘా సేవల విభాగాధిపతి

రెవిన్యూ పరిపాలన

భాగ, హిరణ్య మరియు బలి అనబడు మూడు రకముల పన్నులు హర్షుని కాలములో వసూలు చేయబడెను. భాగ అనగా భూమి పన్ను. ఇది వస్తు రూపములో చెల్లించబడెను. వీరి పరిపాలనలో పంట ఉత్పత్తిలో ఆరవ వంతు భూమి పన్నుగా వసూలు చేయబడెను. హిరణ్య అనునది రైతులు మరియు వ్యాపారులు నగదు రూపములో చెల్లింపవచ్చును. బలి అను పన్ను గురించిన ఆధారాలు లభ్యం కాలేదు. ప్రభుత్వమునకు చెందిన భూమి నాలుగు భాగములుగా విభజించబడినది.

భాగము I – ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణ కోసం

భాగము II – మంత్రులు మరియు ప్రభుత్వ అధికారుల జీతభత్యములు చెల్లించుటకు

భాగము III – కవులు, కళాకారులకు బహుమతులిచ్చుట

భాగము IV – ధార్మిక సంస్థల దాతృత్వము కొరకు

న్యాయ పరిపాలన

క్రిమినల్ చట్టాలు గుప్తుల కాలముకంటే హర్షుని కాలములోనే కఠినముగాఉండెను. నేరాలను

11th_History_Telugu_Medium_Unit_8.indd 131 28-02-2023 14:33:27

విచారించి తీర్పులిచ్చుటకు 'మీమాంశక' అనబడు న్యాయమూర్తులు నియమించబడిరి. దేశ బహిష్కరణ, శరీర అవయవములను ఖండించుట మొదలగు సాధారణ శిక్షలు మరియు కఠిన శిక్షలు అమలులో ఉండెను. చట్ట ఉల్లంఘన, రాజుకు వ్యతిరేకముగా కుట్రలు చేయుట (రాజద్రోహం) మొదలగువాటికి జీవిత ఖైదు శిక్షగా ఉండెను.

చైనా యాత్రికుడైన హుయాన్త్సాంగ్ భారతదేశములో దాదాపు 13సం॥ (సా.శ. 630-643) వరకు నివసించెను. అతడు చైనాకు తీసుకువెళ్ళుటకు పవిత్ర గ్రంథాలను మరియు ప్రాచీన స్మారక చిహ్నాలను సేకరించెను. అతడు బుద్ధుని జీవితమునకు సంబంధించిన ముఖ్యమైన యాత్రా స్థలములను సందర్శించినందున అతనిని 'యాత్రికుల యువరాజు' (ప్రిన్స్ ఆఫ్ పిలిగ్రిమ్స్) అని పిలిచిరి. హర్షుని కాలమునాటి సామాజిక, ఆర్థిక, మత మరియు సాంస్కృతిక పరిస్థితులను గురించి సమగ్ర సమాచారము హుయాన్త్సాంగ్ యొక్క సి-యూ-కి గ్రంథము ద్వారా మనకు తెలియుచున్నది.

హుయాన్త్సాంగ్ ప్రకారము చట్టము అమలు చేయు సంస్థలు బలమైనవిగా ఉన్నందున, చక్కటి శాంతి భద్రతలు సామ్రాజ్యమంతటా ఉన్నట్లు తెలియుచున్నది. ఆ సమయములో భారతదేశములో అమలులో ఉండిన ప్రధానమైన శిక్షలు, జరిమానాలు గురించి హుయాన్త్సాంగ్ తన గ్రంథములో పేర్కొనెను. తీవ్రమైన నేరములకు దేహదండన అమలులో ఉండెను. కానీ, మరణదండన అమలులో లేకుండెను. సామాజిక క్రమశిక్షణను ఉల్లంఘించిన వారికి శరీర అవయవముల ఖండన ఆచరణలో ఉండెను. హర్షుడు ప్రజలతో సత్సంబంధములు నెలకొల్పుటకు తరచుగా రాజ్య పర్యటన చేసెడివాడు. అతడు ప్రజలకు అందుబాటులో ఉండెను. తనకు పన్ను చెల్లించు సామంత రాజులపై నిఘా ఉంచెను.

సైనిక నిర్వహణ

సైనిక క్రమశిక్షణ మరియు సైనిక పటిష్టతపై హర్షుడు చాలా శ్రద్ధ వహించెను. ఇతని సైన్యములో గజదళము, అశ్వికదళము మరియు కాల్బలము ఉండెను. అశ్వములను దిగుమతి చేసుకొన్నట్లు తెలియుచున్నది. సాధారణ సైనికులు చాత మరియు బాత అని పిలువబడిరి. అశ్వదళాధిపతులను బృహదీశ్వరులు అని పిలిచిరి. పదాతి దళాధిపతులు 'బలాధికృతులు' మరియు 'మహాబలాధికృతులు' అని పిలువబడిరి. హర్షుని సైన్యము నాలుగు (చతురంగ బలాలు) భాగములుగా విభజింపబడియుండినట్లు హుయాన్త్సాంగ్ పేర్కొనెను. ఒక్కొక్క సైనిక విభాగము యొక్క బలము, సైనికుల నియామక ప్రక్రియ, సైనికులకు ఇచ్చు జీతభత్యములు వంటి వివరములు కూడా ఇతని రచనల ద్వారా తెలియుచున్నవి.

సామ్రాజ్య విభజన (Division of the Empire)

హర్షుని సామ్రాజ్యము అనేక మాగాణములుగా విభజించబడెను. కానీ, వీటి ఖచ్చితమైన సంఖ్య ఎంతో తెలియదు. ఒక్కొక్క మాగాణము అనేక 'భుక్తి' లుగా విభజింపబడెను. ఒక్కో భుక్తి అనేక విషయములుగా (జిల్లాలుగా) విభజింపబడెను. ప్రతి విషయము అనేక పతాకాలుగా, ఒక్కో పతాకము పలు గ్రామాలుగా విభజింపబడెను.

స్థానిక పరిపాలనను పర్యవేక్షించుటకు పలు అధికారులు ఉండినట్లు 'హర్షచరిత్ర' ద్వారా తెలియుచున్నది. ఈ గ్రంథమునందు వారి బిరుదులు మాత్రమే పేర్కొనబడియున్నవి. కానీ, వారి విధులు మరియు అధికారములు తెలియరాలేదు. ఉదాహరణకు భోగపతి, ఆయుక్త, ప్రతిపాలక-పురుష మొదలగు బిరుదులు కల్గినవారు స్థానిక పరిపాలనను నిర్వహించెడివారు.

నగరములు మరియు పట్టణములు

హుయాన్త్సాంగ్ యొక్క సి-యూ-కి గ్రంథము ఆనాటి భారతదేశపు పట్టణములు మరియు నగరముల నిర్మాణ సౌందర్యమును మరియు భద్రతా చర్యలను గురించి తెలియజేయుచున్నది. ఇతని అభిప్రాయము ప్రకారము హర్ష సామ్రాజ్యము చైనా వలె అసంఖ్యాకమైన గ్రామాలను, నగరాలను మరియు పట్టణములను కలిగియుండెను. 'పాటలీపుత్రము' తన ప్రాముఖ్యతను కోల్పోయి, దాని స్థానమును 'కనోజ్' ఆక్రమించినట్లు తెలియుచున్నది. 'కనోజ్'లోని ఎత్తైన భవనాలు, అందమైన ఉద్యానవనాలు మరియు అరుదైన వస్తు సేకరణతో కూడిన మ్యూజియమ్‌లు ఉండెను. ఈ ప్రాంతములో నివసించిన మానవుల అద్భుతమైన మరియు ప్రకాశవంతమైన రూపము, వీరు ధరించిన ఖరీదైన వస్త్రములు, విద్య మరియు

11th_History_Telugu_Medium_Unit_8.indd 132 28-02-2023 14:33:27

కళల పట్ల వీరికి గల శ్రద్ధాసక్తులను గురించి ఈ గ్రంథము తెలియజేయుచున్నది.

హుయాన్‌త్సాంగ్ అభిప్రాయము ప్రకారము అనేక పట్టణములు బయటి ప్రహరీ గోడలను మరియు లోపలి ద్వారములను కలిగియుండినట్లు తెలియుచున్నది. ఈ గోడలు వెడల్పుగాను, ఎత్తుగాను ఉండినప్పటికీ, వీధులు మరియు దారులు ఇరుకైనవిగా ఉండెడివి. నివాస గృహములు, చెక్కతో చేయబడిన డాబాలు (Balcony) సున్నముతో పూతపూయబడి ఉండెను. స్వచ్ఛత మరియు పరిశుభ్రత కొరకు నేలను ఆవు పేడతో అలికెడివారు. పెద్ద సత్రములు, ప్రభుత్వ కట్టడాలు, బౌద్ధ మఠాలు మరియు విహారములు మొదలగు అద్భుతమైన బహుళ అంతస్థుల నిర్మాణములు ఉండెను. కాల్చిన ఇటుకలు, ఎర్ర ఇసుకరాయి మరియు పాలరాతితో వీటి నిర్మాణము జరిగియుండెను. హర్షుడు పెద్ద సంఖ్యలో విహారాలు, మఠాలు మరియు స్థూపాలను గంగా నది ఒడ్డున నిర్మాణము చేసినట్లు తెలియుచున్నది.

యాత్రికుల బస, పేదలు మరియు రోగుల సంరక్షణ కొరకు హర్షుడు ధార్మిక సంస్థలను (ధర్మ సత్రాలను) నిర్మించెను. అన్ని పట్టణాలలో ఉచిత వైద్యశాలలు మరియు విశ్రాంతి గృహాలను (ధర్మశాలలు) నిర్మించెను. ప్రయాణికులు మరియు బయటి వ్యక్తులు ఇచ్చట ఉండి, ఉచిత వైద్య చికిత్సను పొందెడివారు.

మత విధానము (Religious Policy)

హర్షుడు సా.శ.631 వరకు శైవ మతాన్ని అనుసరించెను. కానీ, అతని సోదరి రాజశ్రీ మరియు బౌద్ధ బిక్షువు హుయాన్‌త్సాంగ్‌ల ప్రోత్సాహముతో హర్షుడుబౌద్ధమతాన్నిస్వీకరించెను. ఇతడుమహాయాన బౌద్ధమత శాఖను అనుసరించెను. అయినను అన్ని మతములను ఆదరించెను. ఆ మతములకు చెందిన పండితులు వారి ప్రసంగములను వినుటకు తగిన ఏర్పాట్లు చేసెను. జీవహింస చేయుటను, మాంసము భుజించుటను నిషేధించెను. హర్షుడు సా.శ.643లో రెండు బౌద్ధమత సమావేశములను ఏర్పాటుచేసెను. మొదటిది కనోజ్‌లోను, రెండవది ప్రయాగలోను జరిగినట్లు తెలియుచున్నది.

కనోజ్ సమావేశములో కామరూపాధిపతి భాస్కరవర్మన్ మరియు 20 మంది రాజులు పాల్గొనినట్లు తెలియుచున్నది. అసంఖ్యాకమైన బౌద్ధ, జైన మరియు వేదపండితులు ఇందులో పాల్గొనిరి. బుద్ధుని బంగారు విగ్రహమును ఒక మఠాలయములో ప్రతిష్టించి, మూడడుగులు కల్గిన చిన్న బుద్ధుని ప్రతిమను పురవీధులలో ఊరేగింపుగా తీసుకెళ్ళినట్లు తెలియుచున్నది. ఈ ఊరేగింపులో హర్షుడు మరియు ఇతర రాజులు కూడా పాల్గొనినట్లు తెలియుచున్నది.

ప్రయాగలో బౌద్ధమత సమావేశము (Buddhist Assembly at Prayag)



హర్షుడు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి 'మహామోక్షపరిషత్' అనబడు బౌద్ధమత సమావేశమును ప్రయాగలో (గంగ, యమున సంగమ స్థలం) నిర్వహించినట్లు తెలియుచున్నది. ఇతడు తన సంపదలను బౌద్ధ బిక్షువులకు, పేదలకు పంచినట్లు తెలియుచున్నది. సమావేశము జరుగుచున్న నాలుగు రోజులు కూడా హర్షుడు బౌద్ధ సన్యాసులకు రకరకాల బహుమతులు మరియు వస్తువులను దానముగా ఇచ్చెను.

'యాత్రికుల యువరాజు' అని పిలువబడు హుయాన్‌త్సాంగ్ హర్షుని పరిపాలనా కాలములో భారతదేశమును సందర్శించెను. సా.శ. 612వ సం॥ చైనాలో జన్మించిన ఇతడు తన 20వ యేట బౌద్ధ భిక్షువుగా మారెను. ఇతడు ఉత్తర మరియు దక్షిణ భారతదేశమునందు చేసిన పర్యటనల్లో పలు పుణ్యక్షేత్రాలను దర్శించెను. ఇతడు నలంద విశ్వవిద్యాలయములో 5 సం॥ నివసించి, విద్యనభ్యసించెను. బుద్ధుని మీద హుయాన్‌త్సాంగ్‌కు గల నిండైన భక్తి భావము మరియు బౌద్ధమత పరిజ్ఞానం చూసి హర్షుడు ఆశ్చర్యం చెందెను. 150 బౌద్ధ స్మారక చిహ్నములు, బంగారము, వెండి మరియు చందనముతో తయారుచేసిన అసంఖ్యాకమైన బుద్ధుని విగ్రహాలు, 657 సంపుటాలు కలిగిన లేఖన ప్రతులను హుయాన్‌త్సాంగ్ భారతదేశము నుండి తనతోపాటు చైనాకు తీసుకెళ్ళెను.


హుయాన్‌త్సాంగ్

11th_History_Telugu_Medium_Unit_8.indd 133 28-02-2023 14:33:28

బౌద్ధమత సిద్ధాంతాలు హిందూ సమాజములో లోతుగా నాటుకుపోయినట్లు హుయాన్‌త్సాంగ్ తన రచనల్లో పేర్కొనెను. ప్రజలకు పూర్తి మత స్వేచ్ఛ ఇవ్వబడినట్లు, వేర్వేరు మతస్థుల మధ్య స్నేహపూర్వక సంబంధములు ఏర్పడినట్లు తెలియుచున్నది. హర్షుడు బౌద్ధమత బిక్షువులకు వేద పండితులతో సమానముగా అనేక రకములైన బహుమతులను పంచిపెట్టెను.

కుల వ్యవస్థ (Caste System)

హుయాన్‌త్సాంగ్ ప్రకారము హిందూ సమాజములో కుల వ్యవస్థ లోతుగా విస్తరించినట్లు, సమాజములో నాలుగు రకములైన (చతుర్వర్ణ వ్యవస్థ) వృత్తులు ప్రాచీన కాలములో ఆచరించిన విధముగానే ఉండినట్లు తెలియుచున్నది. ప్రజలు ఇతరులను మోసగించకుండా నిజాయితీగా నడుచుకొనిరి. మాంసపు దుకాణములవారు (కసాయివారు), చేపలుపట్టువారు, నాట్యగత్తెలు, వీధులు శుభ్రము చేయువారు మొదలగువారు నగరమునకు బయట నివసించేవారు. కుల వ్యవస్థ పటిష్టంగా ఉండినప్పటికీ, సమాజంలోని వివిధ వర్గాల మధ్య తగాదాలు జరిగినట్లు తెలియరాలేదు.

మహిళల స్థితి (Status of Women)

ఆ కాలములోని స్త్రీల పరిస్థితి మరియు వివాహ పద్ధతులను గురించి హుయాన్‌త్సాంగ్ తెలియజేసెను. స్త్రీలు పరదా (ముసుగు) ధరించు ఆచారము అమలులో ఉండెను. కానీ, ఉన్నత వర్గమునకు చెందిన స్త్రీలలో ముసుగు ధరించు ఆచారము లేదు. తన ప్రసంగములు వినునప్పుడు రాజశ్రీ ముసుగు ధరించి ఉండలేదని అతడు తెలియజేసెను. 'సతి' అను ఆచారము అమలులో ఉండినట్లు, ప్రభాకరవర్ధనుని భార్యయైన యశోమతిదేవి తన భర్త మరణించిన తరువాత అగ్నిప్రవేశము చేసినట్లు తెలియుచున్నది.

జీవన విధానము (Lifestyle)

హర్షుని పరిపాలనా కాలంలో ప్రజల జీవన విధానమును గురించి తెలుసుకొనుటకు హుయాన్‌త్సాంగ్ రచనలు ఉపయోగపడుతున్నవి. ప్రజలు సాధారణ జీవితమును అనుభవించిరి. ప్రత్తి మరియు పట్టు వస్త్రములను వివిధ రకాల రంగులలో ధరించెడివారు. నేత వస్త్రముల తయారీ ఈ కాలములో ఉన్నత స్థితికి చేరుకొనెను. స్త్రీ పురుషులు బంగారము, వెండి ఆభరణములను ధరించెడివారు. పూలమాలలు, విలువైన రాళ్ళు పొదిగిన రాజముద్రలు, ఉంగరములు, ముంజేతి కంకణములు, కంఠాభరణములను రాజ వంశస్థులు ధరించెడివారు. ధనికులైన వర్తకులు ముంజేతి కంకణములు ధరించారు. స్త్రీలు అలంకరణ సామగ్రిని ఉపయోగించినట్లు తెలియుచున్నది.

ఆహారపు అలవాట్లు (Dietary Habits)

భారతీయులు శాఖాహారులుగా ఉండినట్లు హుయాన్‌త్సాంగ్ రచనల ద్వారా తెలియుచున్నది. వంటల తయారీలో ఉల్లిపాయలు మరియు వెల్లుల్లిని చాలా అరుదుగా ఉపయోగించిరి. సాధారణముగా చక్కర, పాలు, నెయ్యి మరియు బియ్యమును వంటల తయారీలో ఉపయోగించెడివారు. కొన్ని సందర్భాలలో చేపల మాంసము భుజించెడివారు. ఇతర జంతువుల మాంసముపై నిషేధముండెను.

విద్య (Education)

ఆశ్రమములో విద్య బోధింపబడెను. విద్య మత సంబంధమైనదిగాఉండెను. సాహిత్య గ్రంథములెన్నో రచింపబడెను. వేదములు మౌఖికముగా బోధింపబడినవి. కానీ, అక్షర రూపములో వ్రాయబడలేదు. సమాజములో సంస్కృతము విద్యాధికుల భాషగా ఉండెను. వైయుక్తికంగా విద్యనార్జించు వయస్సు 9 నుండి 30 సం॥ మధ్య ఉండెను. విద్యయే పలువురికి జీవన పరమావధిగా ఉండెను. వీధులలో సంచరించు సాధువులు మరియు భిక్షువులు విజ్ఞానము మరియు సంస్కృతితో ప్రసిద్ధి చెందిరి. ప్రజలు వీరి నీతినియమాలను ఎంతో గౌరవించిరి.

కళలు మరియు సాహిత్య పోషకుడిగా హర్షుడు

హర్షుడు సాహిత్య మరియు సాంస్కృతిక కార్యకలాపాలను పోషించెను. ఈ విధమైన కార్యక్రమాలను అమలుచేయుట కొరకు ప్రభుత్వ ఆదాయములో 1/4 వంతు ఖర్చుచేయబడింది అని తెలియుచున్నది. హర్షచరిత మరియు కాదంబరి రచనకర్త భాణుడు హర్షుని ఆస్థాన పండితుడు. హర్షుడు స్వయముగా రచించిన ప్రియదర్శిని, రత్నావళి, నాగానందం నాటకాల ద్వారా హర్షుడు సాహిత్యాభిమాని అని తెలియుచున్నది. హర్షుడు విద్యాభివృద్ధికి ధారాళంగా దానాలు చేసెను. ఇతని కాలములో దేవాలయములు గొప్ప విద్యాకేంద్రములుగా వెలుగొందినవి. ప్రసిద్ధి చెందిన గొప్పగొప్ప విద్యావేత్తలు కనోజ్, గయ, జలంధర్, మణిపూర్ మరియు ఇతర

11th_History_Telugu_Medium_Unit_8.indd 134 28-02-2023 14:33:28

ప్రదేశాలలోని ఆశ్రమాలలో విద్యను బోధించిరి. ఈ కాలములో నలంద విశ్వవిద్యాలయము యొక్క కీర్తిప్రతిష్టలు ఉన్నత స్థితికి చేరుకొనెను.

నలంద విశ్వవిద్యాలయము (Nalanda University)

హుయాన్‌త్సాంగ్ నలంద విశ్వవిద్యాలయ కీర్తిప్రతిష్టతలను గురించి తన రచనలలో పొందుపరచెను. బౌద్ధ దేశాలగు చైనా, జపాన్, మంగోలియా, టిబెట్, శ్రీలంక, మధ్య ఆసియా, మరియు ఆగ్నేయాసియా దేశాలకు చెందిన విద్యార్థులు, పండితులు ఈ విశ్వవిద్యాలయములో బసచేసి విద్యనభ్యసించినట్లు తెలియుచున్నది. అస్సాం ప్రాంతమునకు చెందిన శీలభద్రుడు అనెడి బౌద్ధ పండితుడు హుయాన్‌త్సాంగ్ పర్యటనా సమయమున నలంద విశ్వవిద్యాలయములో అధిపతిగా ఉండెను. అంతర్జాతీయ ఖ్యాతిగడించిన నలందలో 10,000 మంది విద్యార్థులు అభ్యసించుచుండిరి. ధర్మపాల, చంద్రపాల, శీలభద్ర, బద్రిహరి (భర్తృహరి), జయసేన, దేవకార మరియు మాతాంగ మొదలగు ప్రముఖులైన అధ్యాపకులతో నలందా విశ్వవిద్యాలయము రాజ పోషణను కలిగియుండెను.

II పాల వంశస్థులు (The Palas)

హర్షుని మరణము తరువాత ప్రతీహారులు (జలోర్–రాజస్థాన్), పాలులు (బెంగాలు) మరియు రాష్ట్రకూటులు (దక్కన్ ప్రాంతం) గంగ–యమున నదీ సంగమ ప్రాంతం మరియు దాని చుట్టూ ఉన్న ఇతర ప్రాంతాలపై ఆధిక్యత కొరకు పోటీపడిరి. పాలవంశస్థులు తూర్పుగంగా మైదానము యొక్క విస్తారమైన ప్రాంతములను నియంత్రించిరి. వ్యవసాయము నుండి మాత్రమే కాకుండా, ఆగ్నేయాసియాలో విస్తృత వాణిజ్య సంబంధముల ద్వారా కూడా పాలులు ఆదాయమును పొందిరి. బెంగాల్‌లోని బౌద్ధమతము వలన తూర్పు భారతదేశము జావా మరియు సుమత్రాలకు మధ్య సంబంధములేర్పడెను.

8.3 బెంగాల్‌లో పాల వంశ పరిపాలన

గౌడ పరిపాలకుడైన శశాంకుడు (సా.శ. 590–625) ప్రాచీన బెంగాల్ యొక్క మొట్టమొదటి ప్రసిద్ధి చెందిన రాజుగా నమ్మబడుతున్నది. గౌడ సామ్రాజ్య పతనము తరువాత కేంద్రీకృత అధికారము లేకపోవుటచే, చిన్నచిన్న సామంత రాజుల మధ్య యుద్ధాలు పునరావృతమయ్యెను. కావున, సా.శ. 750వ సం॥ ముఖ్య నాయకులందరూ చేరి, చర్చించి 'గోపాల' అనే క్షత్రియ ప్రభువును వీరి నాయకునిగా నిర్ణయించిరి. ఇలాగే గతంలో ఎన్నికైన వారిని చంపిన 'రాక్షసుడిని' చంపగల సామర్థ్యము గోపాలునికి ఉన్నందున ఇతడు రాజుగా ఎన్నికయ్యాడు. గోపాలునికి పూర్వీకులెవ్వరు రాజుగా లేనప్పటికీ, అతడొక రాజ్యాన్ని స్థాపించుటలో విజయవంతమయ్యెను. గోపాలుని యొక్క రాజకీయ అధికారాన్ని పలువురు స్వతంత్ర ప్రభువులు గుర్తించిరి. వంగ లేదా తూర్పు బెంగాల్ ఇతని వాస్తవిక రాజ్యమగును.

> 9వ శతాబ్దము నుండి 12వ శతాబ్ద ప్రారంభకాలానికి మధ్య పాటలీపుత్రమును రాజధానిగా చేసుకొని పాలవంశస్థులు తూర్పు భారతదేశమును పరిపాలించిరి. వీరి రాజ్యములో సంస్కృతము, ప్రాకృతము మరియు పాలీ భాషలు వాడుకలోఉండెను. వీరు మహాయాన బౌద్ధ మతమును అనుసరించిరి.

పాల వంశ పరిపాలకులు (Pala Rulers)

మొదటి గోపాలునికి తరువాత రాజైన అతని కుమారుడు ధర్మపాలుడు (సా.శ.770–815) పాల రాజ్యమును శక్తివంతమైనదిగా మార్చెను. బీహార్ మరియు బెంగాల్‌ను ఇతడు ప్రత్యక్షముగా పరిపాలించెను. ఇతనిచే నియమించబడినవారు కనోజ్‌ను పరిపాలించిరి. పంజాబ్, రాజపుతానా, మాల్వా మరియు బీరార్ పాలకులు ఇతని సార్వభౌమత్వమును అంగీకరించిరి. ఇతడు పరమేశ్వర, పరమ భట్టారక మరియు మహారాజాధిరాజ మొదలగు బిరుదులను పొందెను.

ధర్మపాలుడు గొప్ప బౌద్ధమత పోషకుడుగా నిరూపించుకొనెను. ఇతడు బీహార్‌లోని భాగల్‌పూర్ జిల్లాలో విక్రమశీల అను బౌద్ధ విహారమును స్థాపించెను. తరువాత ఇది గొప్ప బౌద్ధమత విద్యాకేంద్రముగా మరియు సాంస్కృతిక కేంద్రముగా అభివృద్ధి చెందెను. ఇతడు నేటి పహరాన్‌పురాలోని సోమాపుర (నేటి బంగ్లాదేశ్) వద్ద అతిపెద్ద బౌద్ధ విహారమును నిర్మించెను. ధర్మపాలుడు బీహార్‌లోని ఓదంతపురి వద్ద కూడా బౌద్ధ ఆరామమును నిర్మించెను. ఇతడు బౌద్ధ రచయిత అయిన హరిభద్రను పోషించినట్లు తెలియుచున్నది.

11th_History_Telugu_Medium_Unit_8.indd 135 28-02-2023 14:33:28

ధర్మపాలుని కుమారుడైన దేవపాలుడు తన సామ్రాజ్యమును తూర్పున కామరూప (అస్సాం) వరకు విస్తరింపజేసెను. ఇతడు రాష్ట్రకూటులు తమకు ఉమ్మడి శత్రువులు అనెడి భావన ఆధారంగా ఇతర రాజ్యపాలకులతో పొత్తు పెట్టుకొని, రాష్ట్రకూట పాలకుడైన అమోఘవర్షుని ఓడించెను. దేవపాలుడు గొప్ప బౌద్ధమత పోషకుడు. దేవపాలుడు నలంద వద్ద తాను నిర్మించిన ఆశ్రమాన్ని నిర్వహించుటకు సువర్ణదీప (సుమత్ర) లోని శైలేంద్ర వంశపు రాజు 'బలపుత్రదేవ'కు ఐదు గ్రామాలను మంజూరు చేసెను. పాల వంశీయుల పాలనా కాలములో కూడా నలంద గొప్ప బౌద్ధ విద్యాకేంద్రముగా ప్రసిద్ధి చెందినట్లు తెలియుచున్నది.

దేవపాలుని తరువాత విక్రమపాలుడు కొన్నేళ్ళపాటు రాజ్యమును పాలించి తరువాత సింహాసనమును త్యజించి, సన్యాసి జీవితమును గడిపెను. విక్రమపాలుని కుమారుడైన నారాయణపాలుడు కూడా శాంత స్వభావుడుగాను, వేదాంత స్వభావశీలిగాను ఉండెను. ఈ అవకాశమును సద్వినియోగము చేసుకొన్న రాష్ట్రకూటులు మరియు ప్రతీహారులు నారాయణపాలునిపై దండెత్తి పాలులను ఓడించిరి. మిహిరభోజుని నాయకత్వములో జలోర్‌నందు ప్రతీహారుల ప్రగతి మరియు పాలుల భూభాగములను రాష్ట్రకూటులు ఆక్రమించుకోవడం వలన పాలవంశ క్షీణత అనివార్యమయ్యెను. గతంలో పాలవంశీయుల పట్ల విధేయత చూపిన సామంత రాజులు కూడా తమను స్వతంత్ర రాజులుగా ప్రకటించుకొనిరి.

రాజ్యపాల, మూడవ గోపాల మరియు రెండవ విక్రమపాలుని పరిపాలనా కాలములో పాలవంశము యొక్క క్షీణత వేగవంతమయ్యెను. అయితే, అదృష్టవశాత్తు రెండవ విక్రమపాలుని కుమారుడైన మొదటి మహీపాలునిచే పాలవంశ రాజ్య పునరుద్ధరణ జరిగినది. సా.శ. 1020–1025 మధ్య ఉత్తర భారతదేశముపై రాజేంద్రచోళుడు దాడి చేయడం ఇతని కాలంలో జరిగిన ముఖ్య సంఘటన. అయితే, చోళులు గంగానదిని దాటకుండా మొదటి మహీపాలుడు అడ్డుకొనెను.

మహీపాలుని 15 సం॥ల పరిపాలనకు తరువాత అసమర్థత కలిగిన నలుగురు రాజులు రాజ్యపాలన చేసిరి. పాల రాజవంశము కోల్పోయిన కీర్తిని తిరిగి పొందటానికి చివరి పాలరాజగు రామపాలుడు యత్నించెను. ఇతడు సుమారు 53 సం॥ పరిపాలించెను. ఇతని మరణము తరువాత పాల రాజవంశము యొక్క ఉనికి మగధ(బీహార్)లోని కొంత ప్రాంతమునందు, కొంతకాలం వరకు మాత్రమే పరిమితమైనది. తర్వాతి కాలంలో ఉత్తర బెంగాలులో శక్తివంతుడైన రాజుగా రూపొందిన సేన రాజవంశమునకు చెందిన విజయసేనుడు, చివరి పాల వంశపురాజైన మదనపాలుడిని (సా.శ. 1130–1150) బెంగాల్ నుండి తరిమికొట్టి, సేన వంశ పాలనను స్థాపించెను.

మతము (Religion)

పాల వంశస్థులు మహాయాన బౌద్ధమతమును పోషించిరి. బౌద్ధ తత్వవేత్త అయిన హరిభద్రుడు పాలవంశ స్థాపకుడైన ధర్మపాలునికి ఆధ్యాత్మిక గురువు. బౌద్ధ విహారములు కొనసాగుచున్న కొద్ది ప్రదేశాలలో బెంగాల్ కూడా ఒకటి. వ్యాపారులు మరియు చేతి వృత్తులవారు పెద్ద సంఖ్యలో ఇస్లాం మతంలోకి మారడం వలన రాజ్యము మరియు బౌద్ధ మతము త్వరలో క్షీణించినది.

కళలు మరియు వాస్తు శిల్పం

ఈ కాలపు గొప్ప కళాకారులు ధీమన్ మరియు అతని కుమారుడు విటాపాలుడు. వీరిరువురు గొప్ప చిత్రకారులు, వాస్తునిపుణులు మరియు కాంస్య శిల్పముల తయారీదారులు. ప్రసిద్ధి పొందిన పాలుల శిల్పకళ గుప్తుల కళలచే ప్రభావితమైనది. మొదటి మహీపాలుడు సారనాథ్, నలంద మరియు బౌద్ధ గయ ప్రాంతాలలో అనేక పవిత్ర నిర్మాణాలను నిర్మించెను మరియు మరమ్మత్తులు చేసెను. సుప్రసిద్ధ బౌద్ధమఠాలయమైన ఓదంతపుర (బీహార్) గోపాలునిచే నిర్మించబడినది. ధర్మపాలుడు విక్రమశీల మరియు సోమపుర (బంగ్లాదేశ్) మహావిహారములను స్థాపించెను.



సోమపుర మహావిహారం (బంగ్లాదేశ్)

11th_History_Telugu_Medium_Unit_8.indd 136 28-02-2023 14:33:29

సాహిత్యము (Literature)

విక్రమశీల మరియు నలంద విశ్వవిద్యాలయాల్లో అతీష, సారాహ, తిలోప, ధనశీల్, ధనశ్రీ, జినమిత్ర, ముక్తిమిత్ర, పద్మనావ, విరాచన్ మరియు శీలభద్ర మొదలగు ప్రముఖ బౌద్ధ పండితులు ఉండిరి. తత్వశాస్త్ర సాహిత్యములో గుర్తింపు పొందిన పాలగ్రంథాలలో గౌడపాదుడు రచించిన ఆగమశాస్త్రం మరియు శ్రీధర్‌భట్ట రచించిన న్యాయకుండలి మొదలగునవి పేర్కొనదగినవి. చక్రపాణిదత్త, సురేశ్వర్ గధాధరవైద్య, జీమూతవాహన మొదలగువారు అనేక వైద్య గ్రంథాలను రచించిరి. పాలులు సంస్కృత పండితులను కూడా పోషించిరి. వీరి కాలములో అనేక బౌద్ధ తాంత్రిక రచనలు రచింపబడి, సంస్కృతములోకి అనువదించబడ్డాయి. నిజమైన తాంత్రిక రచనలు భారతీయ మరియు టిబెటన్ గ్రంథాల యొక్క మూలగ్రంథాల మిశ్రమము. జానపద పాటల సంకలనమైన 'మహీపాలగీత్' (మహీపాలుని పాటలు) బెంగాల్ గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికీ ప్రాచుర్యములో ఉన్నాయి. తర్వాతి పాలవంశ రాజైన రామపాలుని జీవిత చరిత్రను రామచరితము అనెడి ఇతిహాస గ్రంథంగా సంధ్యాకర్ నంది రచించెను. గిరిజనుల నాయకులు అటవీ ఉత్పత్తులను రాజులకు బహుమతిగా అందించి, వారితో స్నేహసంబంధాలను ఏర్పరచుకొను విధానము గురించి ఇందులో చెప్పబడియున్నది.



విక్రమశీల విశ్వవిద్యాలయము

III రాష్ట్రకూటులు (The Rashtrakutas)

ప్రతీహారులు మరియు రాష్ట్రకూటుల మధ్య శతృత్వము రెండు రాజవంశములకు వినాశకరమైనవిగా రూపొందెను. కనోజ్‌ను సందర్శించిన అరబ్ యాత్రికుడైన అల్ మసూది రెండు పాలక రాజవంశాల మధ్య శతృత్వమును గురించి తన రచనలలో పేర్కొనెను. ప్రతీహారుల నుండి కనోజ్ ఆక్రమణ లక్ష్యంతో రాష్ట్రకూటులు విజయము సాధించి, సా.శ.10వ శతాబ్దము వరకు పాలన చేసిరి. వీరు కన్నడ భాషను మాట్లాడు ప్రాంతములో నివాసముండు 'రస్తికాస్ లేదా 'రతికాస్' వంశానికి చెందినవారని అశోకుని శిలాశాసనము ద్వారా తెలియుచున్నది.

8.4 రాష్ట్రకూట వంశ ఆవిర్భావము

రాష్ట్రకూటులు తొలుత వాతాపిని రాజధానిగా చేసుకొని పాలించిన పశ్చిమ చాళుక్యులకు సామంతులుగా ఉండిరి. వీరిలో అంతకు పూర్వమే పాలకులు ఉండినప్పటికీ, దంతిదుర్గుడు మాత్రమే ఈ వంశములో గొప్ప పరిపాలకుడైనట్లు తెలియుచున్నది. బీరార్‌లో చిన్న ప్రాంతమునకు అధిపతిగానున్న దంతిదుర్గుడు చాళుక్యరాజైన రెండవ విక్రమాదిత్యుని (సా.శ.733–746) మరణము తరువాత సరిహద్దు ప్రాంతముల ఆక్రమణతో తన సామ్రాజ్యమును విస్తరింపజేసెను. ఇతడు నందిపురి గూర్జర రాజ్యమును, మాల్వా, తూర్పు మధ్యప్రదేశ్ మరియు బీరార్ మొత్తాన్ని ఆక్రమించెను. సా.శ.750 నాటికి ఇతడు మధ్య మరియు దక్షిణ గుజరాత్ ప్రాంతమును, మధ్యప్రదేశ్ మరియు బీరార్ ప్రాంతములను పూర్తిగా తన ఆధీనములోనికి తెచ్చుకొని, గొప్ప పాలకుడుగా అవతరించెను.

దంతిదుర్గుడు తన స్థానమును పదిలము చేసుకొన్న తరువాత, చివరి చాళుక్యరాజైన కీర్తివర్మన్ (సా.శ.746–753) ను ఓడించి, 'మహారాజాధిరాజ', 'పరమేశ్వర' మరియు 'పరమభట్టారక' బిరుదులను స్వీకరించెను. పల్లవ రాజు రెండవ నందివర్మన్‌కు తన కుమార్తెను ఇచ్చి వివాహం చేయుట ద్వారా పల్లవులతో సత్సంబంధములను ఏర్పరచుకొనెను. సా.శ. 758లో దంతిదుర్గుని మరణము తరువాత, అతని పినతండ్రియైన మొదటి కృష్ణుడు సింహాసనము అధిష్టించెను.

మొదటి కృష్ణుడు మరియు అతని వారసులు

మొదటి కృష్ణుడు (సా.శ.756–775) మైసూరును పరిపాలించిన గంగరాజులను ఓడించెను. అతనికి తరువాత అతని పెద్ద కుమారుడైన రెండవ గోవిందుడు సా.శ.775లో పాలనకు వచ్చెను. ఇతడు తూర్పు చాళుక్యులను ఓడించెను. ఇతడు రాజ్య పాలనా వ్యవహారాలను తన సోదరుడైన ధృవునకు విడిచిపెట్టెను. ధృవుడు తనకు తానే పాలకుడుగా పట్టాభిషిక్తుడయ్యెను. ధృవుని పాలనలో (సా.శ. 780–794) రాష్ట్రకూటుల అధికార బలం

11th_History_Telugu_Medium_Unit_8.indd 137 28-02-2023 14:33:29

పతాకస్థాయికి చేరింది. పశ్చిమ గంగరాజును అణగ దొక్కిన తరువాత ధృవుడు పల్లవరాజైన దంతివర్మను ఓడించెను. వేంగి పాలకుడు (నేటి ఆంధ్ర) అతని ఆధిపత్యాన్ని అంగీకరించెను. దక్షిణాదిలో తన ఆధిపత్యమును స్థాపించిన తరువాత, ధృవుడు తన దృష్టిని కనోజ్ చుట్టు పక్కల ప్రాంతాల వైపు మళ్లించెను. ఈ ప్రాంతాలపై ఆధిపత్యం కోసం పోటీపడుతుండిన ప్రతీహార రాజు వత్సర్య మరియు పాలవంశ పాలకుడైన ధర్మపాలుని ధ్రువుడు ఓడించెను. అతడు తన మూడవ కుమారుడైన మూడవ గోవిందుని తన సింహాసన వారసుడిగా నియమించెను.

మూడవ గోవిందుడు (సా.శ. 794–814) మునుపెన్నడూ కానరాని విజయవంతమైన పరిపాలనను అందించెను. పల్లవరాజైన దంతికుడు మూడవ గోవిందునకు లొంగిపోయెను. వేంగీ పాలకుడైన విష్ణు వర్ధనుడు తల్లితరపున తాతగా ఉన్నందున, అతడు మూడవ గోవిందుని అధికారాన్ని ప్రశ్నించలేదు. ఆ విధముగా మూడవ గోవిందుడు దక్కన్ ప్రాంతముపై ఏకఛత్ర ఆధిపత్యమును సాధించెను. తత్ఫలితముగా రాష్ట్రకూట సామ్రాజ్య కీర్తి ప్రతిష్టలు శిఖరాగ్ర స్థాయికి చేరినది.

మూడవ గోవిందుని తరువాత అతని కుమారుడైన అమోఘ వర్షుడు (సా.శ. 814–878) రాజ్యపాలన చేపట్టి 64సం॥ పాటు పరిపాలించెను. అతని మొదటి 20సం॥ పాలన పశ్చిమ గంగరాజులతో అంతులేని యుద్ధాలకు సాక్ష్యముగా నిలిచినది. అమోఘ వర్షుడు తన కుమార్తెను గంగా యువరాజుకిచ్చి వివాహము చేయుట వలన శాంతి నెలకొన్నది. అమోఘ వర్షుడు గొప్ప సాహిత్య పోషకుడు. ఇతడు ప్రఖ్యాతిచెందిన దిగంబరాచార్య జైనసేనుడు, సంస్కృత వ్యాకరణ పండితుడైన శకటయానుడు, గణిత మేధావియైన మహా వీరాచార్యుడు మొ॥ వారిని ఆదరించెను. ఇతడు స్వయముగా కవి. ఇతడు రచించిన "కవిరాజ మార్గము" మొట్టమొదటి కన్నడ భాషా పద్య సాహిత్యమగును. అమోఘ వర్షునికి తరువాత అతని వారసులు విశాలమైన సామ్రాజ్యమును నిలకడగా పాలించిరి. వీరిలో మూడవ కృష్ణుడు (సా.శ. 939–968) గొప్ప పాలకుడిగా ఉండెను.

మూడవ కృష్ణుడు రాష్ట్రకూట వంశము యొక్క చివరి గొప్ప పాలకుడు. ఇతడు పరిపాలనకు వచ్చిన వెంటనే అతని బావమరిది 'బుతుంగ' సహకారముతో చోళ రాజ్యముపై దండెత్తెను. సా.శ.943లో కాంచీపురము మరియు తంజావూరులను చేపట్టెను. అతని సైన్యము ఆర్కాట్, చెంగల్‌పట్టు, వేలూరు ప్రాంతాలను కలిగియుండిన తొండై మండలాన్ని ఆధీనములో ఉంచుకొనియుండెను. సా.శ.949వ సం॥ తక్కోలం (ప్రస్తుత వేలూరు జిల్లా) అనుచోట జరిగిన యుద్ధములో చోళరాజు రాజాదిత్యుని సైన్యమును ఓడించెను. మూడవ కృష్ణుడు రామేశ్వరం వరకు దండెత్తి, అక్కడ ఒక విజయ స్తంభమును నిర్మించెను. తద్వారా దక్కన్ ప్రాంతముపై పూర్తి అధికార స్థాపనలో విజయవంతమయ్యెను. అతని నాయకత్వంలో రాష్ట్రకూటులు కనోజ్‌ను తమ ఆధీనములోకి తీసుకొనిరావడానికి ఉత్తర భారత దేశ పరిపాలకుల మధ్య జరిగిన పోటీలో పాల్గొనిరి. కనోజ్‌ను చేపట్టుటకు జరిగిన నిరంతర సంఘర్షణల కారణముగా, ఆ ప్రాంతములోని సామంత రాజులు స్వతంత్రులగుటకు ప్రయత్నించిరి. వీరి ధిక్కరణ వలన ఉత్తరభారతదేశమును ఒకే రాజ్యముగా పాలించే అవకాశం చేజారింది. వాయువ్యము నుండి ఎదురగు దండయాత్రలు కూడా శక్తివంతమైన రాజ్య స్థాపన ప్రయత్నములకు అడ్డుగాఉండెను. కానీ, మూడవ కృష్ణునికి తరువాత పాలించిన వారసులు బలహీనులగుట వలన రాష్ట్రకూటుల పతనాన్ని అడ్డుకోలేకపోయిరి.

మతము (Religion)

రాష్ట్రకూటుల పాలనలో శివుడు, విష్ణువుల ఆరాధన ప్రఖ్యాతిగాంచెను. ఎల్లోరాలోని ప్రసిద్ధి చెందిన రాతితో తొలచిన శివాలయం మొదటి కృష్ణునిచే నిర్మించబడినది. ఈ ముద్రలలో గరుడ వాహనుడైన విష్ణువు లేదా యోగ భంగిమలో కూర్చొన్న శివుని చిత్రాలు ఉన్నాయి. దంతిదుర్గుడు ఉజ్జయిని వద్ద హిరణ్యగర్భ యాగమును (క్రతువు) నిర్వహించెను. దేవాలయములోని దేవతలకు తులాభారము (తమ బరువుకు సమానమైన బంగారాన్ని దానముగా ఇచ్చుట) వంటి దాన ప్రక్రియలు నిర్వహించినట్లు ఆధారాలు లభించాయి.

> హిరణ్యగర్భం అనగా బంగారు గర్భం అని అర్థము. మతగురువుల బృహత్ క్రతువుల మధ్య ఒక వ్యక్తి బంగారంతో చేయబడిన తల్లి గర్భం నమూనాలో చొరబడి, బయటికి వచ్చినచో, ఆ వ్యక్తి దేవతా స్వరూపంగా, పునర్జీవిగా భావింపబడును. శాతవాహన రాజైన గౌతమీపుత్ర శాతకర్ణి క్షత్రియ హోదాను పొందుటకు హిరణ్య గర్భ క్రతువును నిర్వహించెను.

11th_History_Telugu_Medium_Unit_8.indd 138 28-02-2023 14:33:29

మొదటి అమోఘవర్షుడు, నాల్గవ ఇంద్రుడు, రెండవ కృష్ణుడు మరియు మూడవ ఇంద్రుడు మొదలగు తరువాతి కాలపు రాజులు జైనమతమును పోషించిరి. బౌద్ధమతము పతనమవ్వగా, ముఖ్యమైన బౌద్ధ కేంద్రము 'కన్హేరి'లో మాత్రమే ఉండెను.

సాహిత్యము (Literature)

రాష్ట్రకూట రాజులు గొప్ప విద్యా పోషకులు. వీరి పాలనలో కన్నడ మరియు సంస్కృత సాహిత్యము గొప్ప అభివృద్ధిని సాధించినవి. మొదటి అమోఘవర్షుడు 'ప్రశ్నోత్తరమాలిక' అను సంస్కృత గ్రంథమును, 'కవిరాజమార్గ' అనెడి కన్నడ గ్రంథమును రచించెను. జీవసేనుడు 'ఆదిపురాణము' అను జైన గ్రంథమును రచించెను. రెండవ కృష్ణుని ఆధ్యాత్మిక గురువైన 'గుణభద్ర' జైనమత గ్రంథమైన 'మహాపురాణము'ను రచించెను. ప్రాచీన కన్నడ సాహిత్యపు త్రిరత్నాలు అని పిలువబడు కవిచక్రవర్తి పొన్న, ఆదికవి పంప మరియు కవిచక్రవర్తి రణ్ణ మొదలగువారు రాష్ట్రకూట రాజైన మూడవ కృష్ణునిచేత మరియు పశ్చిమ చాళుక్య రాజులైన తైలప మరియు సత్యాశ్రేయ మొదలగువారిచే ఆదరింపబడిరి.

వాస్తుకళ (Architecture)

రాష్ట్రకూటులు భారతీయ కళాభివృద్ధిలో ప్రముఖపాత్ర పోషించిరి. మహారాష్ట్రలోని ఎల్లోరా, ఎలిపెంటా రాతి గుహాలయాలు వీరి కాలానికి చెందినవి. ఎల్లోరా గుహాలయ ఆవరణము బౌద్ధ, జైన మరియు హిందూ మత చిహ్నాల కళానైపుణ్యమునకు నిదర్శనముగానున్నది. మొదటి అమోఘవర్షుడు జైనమతమును ఆదరించెను. ఇతని కాలమునకు చెందిన ఐదు జైన గుహాలయాలు ఎల్లోరాలో ఉన్నవి.

ఎల్లోరాలో ఏకశిలతో నిర్మించబడిన కైలాసనాథ దేవాలయము అత్యంత సుందరమైన నిర్మాణమగును. 8వ శతాబ్దములో మొదటి కృష్ణుని కాలములో నిర్మించబడిన ఈ దేవాలయము ఏక శిలను తొలచి నిర్మించబడిన నిర్మాణమగును. ఇది చాళుక్య రాజు రెండవ విక్రమాదిత్యుడు పల్లవులను జయించినందుకు జ్ఞాపకార్థముగా కర్ణాటకలోని పట్టడకల్ అనుచోట నిర్మించిన లోకేశ్వరాలయమును పోలియున్నది. దశావతారములోని భైరవుడు, కైలాస పర్వతమును కదుల్చుచున్న రావణుడు; నాట్యమాడుచున్న శివుడు, విష్ణువు మరియు సంగీతము ఆలకిస్తున్న లక్ష్మీదేవి శిల్పములు ఈ దేవాలయము యొక్క గొప్ప శిల్పకళా నైపుణ్యానికి కొన్ని మచ్చుతునకలు.

ఎలిపెంటాలోని ప్రధాన గర్భగుడి ఎల్లోరాలో నిర్మించబడిన గర్భగుహల కంటే గొప్పదిగానున్నది. నటరాజు మరియు సదాశివుని శిల్పములు అందములోను, కళానైపుణ్యములోను ఎల్లోరా శిల్పముల కంటే అద్భుతమైనవిగా వెలుగొందుచున్నవి. వీటికి తర్వాత అర్ధనారీశ్వరుడు, మహేశమూర్తి శిలలు ప్రఖ్యాతిగాంచినవి. వీటిలో మహేశమూర్తి (శివుడు) యొక్క మూడు ముఖములు కలిగిన 25 అడుగుల ఎత్తైన చలువరాతి విగ్రహము భారతదేశములోని అత్యంత సుందర శిల్పాల్లో ఒకటిగా కీర్తింపబడుచున్నది. కైలాసనాథుని దేవాలయ ద్వార మంటపం మరియు ఎల్లోరా మహేశమూర్తి గర్భగృహ పైకప్పు గోడలపై చిత్రించబడిన వర్ణచిత్రాలు నేటికీ గొప్పగా కనువిందు చేయుచున్నవి.



కైలాసనాథ దేవాలయము – ఎల్లోరా



ఎల్లోరా శిల్పములు



ఎలిపెంటా గుహలు

11th_History_Telugu_Medium_Unit_8.indd 139 28-02-2023 14:33:30

సారాంశము

I హర్షుడు

- గుప్తులు మరియు వర్ధనుల పరిపాలనా కాలం మధ్యలో అనేక స్వతంత్ర సంస్థానములు రూపొందినవి. ఉత్తర భారతదేశములో బలమైన కేంద్రీయశక్తి లేదు.
- హూణులు, వల్లభికి చెందిన మైత్రేయులు, కనోజ్‌కు చెందిన మౌఖరీలు, మాండసర్‌కు చెందిన యశోధర్మ, థానేశ్వరానికి చెందిన పుష్యభూతి మరియు మగధను పాలించిన తరువాతి గుప్తులు ఉపప్రాంత (సామంత) రాజ్యాలుగా ఉండెను.
- చైనాతో హర్షుడు వాణిజ్య సంబంధములను కొనసాగించెను. ఇతని కాలములో ప్రజల సామాజిక, మతపరమైన పరిస్థితులను గురించి చైనా యాత్రికుడైన హుయాన్‌త్సాంగ్ రచనల ద్వారా తెలియుచున్నవి.
- హర్షుడు బౌద్ధమతమును స్థాపించెను. కనోజ్ మరియు ప్రయాగలలో బౌద్ధమత సమావేశములను నిర్వహించెను.

II పాలులు

- పాలవంశ స్థాపకుడైన గోపాలుడు చిన్న రాజ్యపాలకుల మరియు సామంత రాజులచేత ఎన్నికచేయబడెను.
- ధర్మపాలుడు, దేవపాలుడు మరియు మొదటి మహీపాలుడు మొదలగువారు తమ రాజ్యములను సమర్థవంతముగా పరిపాలించిరి.
- పాలులు విక్రమశీల మరియు నలంద విశ్వవిద్యాలయములకు అందించిన ఆదరణ, బౌద్ధ, జైన మరియు సంస్కృత సాహిత్యముల అభివృద్ధికి తోడ్పడినవి.

III రాష్ట్రకూటులు

- మొదటి కృష్ణుడు నుండి మూడవ కృష్ణుడు పరిపాలన కాలములో రాష్ట్రకూట రాజ్యము శక్తివంతమైన రాజ్యముగా ఉండెను.
- రాష్ట్రకూటులు కన్నడ మరియు సంస్కృత పండితులను ఆదరించిరి.
- ఎల్లోరా మరియు ఎలిఫెంటా గుహాలయాలు వీరి కళాసేవకు తార్కాణాలు.

మూల్యాంకనము

V894D

I. సరియైన జవాబును ఎన్నుకొనుము.

1. ప్రభాకరవర్ధనుడు తన కుమార్తె రాజశ్రీని -------- కు ఇచ్చి వివాహము జరిపించెను.
   అ) గ్రహవర్మ ఆ) దేవగుప్తుడు
   ఇ) శశాంకుడు ఈ) పుష్యభూతి
2. హర్షుడు ---------- సలహాతో కనోజ్ సింహాసనమును అధిష్టించుటకు అంగీకరించెను.
   అ) గ్రహవర్మ ఆ) అవలోకితేశ్వర భోధిసత్వ
   ఇ) ప్రభాకరవర్ధనుడు ఈ) పోని
3. ---------- అనునతడు విదేశీ సంబంధాలు మరియు యుద్ధ నిర్వహణామంత్రి అనబడును.
   అ) కుంతల ఆ) బాణు
   ఇ) అవంతి ఈ) సర్వఘట
4) హర్షుడు రచించిన గ్రంథము ----------
   అ) హర్షచరిత్ర ఆ) ప్రియదర్శిక
   ఇ) అర్థశాస్త్రం ఈ) విక్రమోర్వశీయం
5. క్రింది వాక్యములలో సరికానిది ఏది?
   అ) ధర్మపాలుడు సోమపుర మహావిహారమును స్థాపించెను.
   ఆ) రామచరితమును రామపాలుడు రచించెను.
   ఇ) బెంగాల్‌లోని గ్రామీణ ప్రాంతములలో ఇప్పటి వరకు మహీపాలుని పాటలు ప్రఖ్యాతి చెందియున్నవి.
   ఈ) గౌడపాదుడు ఆగమశాస్త్రమును రచించెను.

II. సంక్షిప్తముగా జవాబులిమ్ము.

1. హర్షుని సామ్రాజ్యమును గురించి తెలియజేయు శాసన ఆధారములేవి?
2. హర్షుడు కనోజ్‌కి ఏవిధముగా రాజయ్యెను?
3. మొదటి మహీపాలుని గొప్పతనమును తెలుపుము.
4. తక్కోలం యుద్ధం యొక్క ప్రాముఖ్యత తెలుపుము.
5. పాలుల పాలనలో నలందా విశ్వవిద్యాలయము యొక్క ప్రాముఖ్యతను తెలుపుము.

11th_History_Telugu_Medium_Unit_8.indd 140 28-02-2023 14:33:30

III క్లుప్తముగా జవాబులిమ్ము.

1. చైనాతో హర్షుని సంబంధములు.
2. హర్షుని క్రిమినల్ న్యాయ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యత.
3. అజంతా, ఎల్లోరా గుహాలయాల ప్రాముఖ్యత.
4. కన్నడ సాహిత్యమునకు రాష్ట్రకూటుల సేవలు.
5. జైనులకు రాష్ట్రకూటులు అందించిన ఆదరణ.

IV వివరముగా జవాబులిమ్ము.

1. హర్షుని మత విధానమును గురించి వివరించుము.
2. ఉత్తర భారతదేశములోని పరిస్థితులను గురించి హుయాన్‌త్సాంగ్ ఏ విధముగా వర్ణించెను?
3. బౌద్ధమతానికి పాలులు చేసిన సేవలను వివరించుము.
4. రాష్ట్రకూటుల గొప్పతనమును వివరించుము.

కృత్యము

1. బౌద్ధమత సమావేశము గురించి ఒక నమూనా నాటకమును ప్రదర్శించుము.
2. చర్చావేదిక

(i) భక్తియార్‌ఖిల్జీ నలందా విశ్వవిద్యాలయమును ఒక కోటగా భావించి దానిపై దాడిచేసెను.

(ii) బౌద్ధగ్రంథముల సేకరణకై హుయాన్‌త్సాంగ్ భారతదేశాన్ని సందర్శించెను.

పరిశీలనా గ్రంథాలు

1. Burton Stein (2004), *A History of India*, Oxford University Press.
2. R.K. Mukerjee, *A History of India.*
3. Romila Thapar (2002), *Early India*, Penguin, Haryana.
4. R.Sathianthaier (1972),*History of India*, Vol. I, S. Viswanathan Printers, Chennai.
5. A.S.Altekar (1934), *The Rastrakutas and Their Times*, Poona.
6. V.D.Mahajan (1990), *Ancient India*, Chand & Co., New Delhi.
7. T.V.Mahalingam (1955), *The South Indian Polity*, Madras.
8. R.D. Banerjee (1915), *The Palas of Bengal*, Calcutta.
9. R.C.Majumdar (1915), *History of Bengal*, Calcutta.

అంతర్జాల వనరులు

1. https://en.m.wikipedia.org.....wiki>pala
2. https://www.tutorialsprint.com>anicient....
3. https//www.brittannica.com
4. https//en.m.wikipedia.org

A-Z పదకోశము

quinquennial	occurring once in five years	ఐదు సం॥లకు ఒక పర్యాయము జరుగునది
bhikshu	Buddhist monk	బౌద్ధ సన్యాసి (బౌద్ధ భిక్షువు)
immolate	killing oneself by jumping into fire	అగ్ని ప్రవేశము
reckon	calculate	లెక్కించు
preceptor	teacher	గురువు
booty	plunder	దోపిడీ సొమ్ము
espoused	supporting a cause	సహాయకారి
hewn	chiselled	చెక్కబడిన / మలిచిన
ascribed	assigned	కేటాయించు / అప్పగించు

11th_History_Telugu_Medium_Unit_8.indd 141 28-02-2023 14:33:31

అధ్యాయము

9

దక్షిణ భారతదేశంలో సాంస్కృతిక అభివృద్ధి

అభ్యసన లక్ష్యాలు

- మధ్యయుగ ప్రారంభంలో దక్షిణ భారతదేశపు రాజ్యము మరియు సమాజములను గురించి అర్థం చేసుకొనుట.
- చాళుక్యులు మరియు పల్లవుల మధ్య ఏర్పడిన రాజకీయ సంఘర్షణల సహజత్వమును తెలుసుకొనుట.
- చాళుక్యులు మరియు పల్లవుల సంఘర్షణల ఫలితంగా దక్షిణ భారతదేశంలో ఏర్పడిన సాంస్కృతిక మార్పులను గ్రహించుట.
- అజంతా, ఎల్లోరా, మామల్లపురంలోని చారిత్రక స్మారక చిహ్నాల కళా వైభవం గురించి తెలుసుకొనుట.
- మధ్యయుగ భారతదేశంలోని భక్తి ఉద్యమములు మరియు భాషా సాహిత్య అభివృద్ధిని గురించి అధ్యయనం చేయుట.

పరిచయం (Introduction)

సాధారణ శకం 6 నుండి 9 (సా.శ. 6–9) శతాబ్దాల మధ్య కాలంలోని దక్షిణ భారతదేశ రాజకీయ చరిత్రలో బాదామి చాళుక్యులు (వాతాపి లేదా పశ్చిమ చాళుక్యులు) మరియు కంచి పల్లవులకు మధ్య రూపొందిన ఘర్షణలే ప్రధాన భూమికను పోషించాయి. ఈ కాలంలో సంస్కృతి మరియు సాహిత్య రంగాలు గొప్పగా అభివృద్ధి చెందాయి. భక్తి సాహిత్యం, కళలు మరియు వాస్తు నిర్మాణ రంగాలు కూడా కనీవినీ ఎరుగని రీతిగా ఎదిగాయి. భారత ఉపఖండమంతటా ప్రభావం కనబరిచిన భక్తి ఉద్యమం ఈ కాలంలోనే తమిళ రాజ్యంలో ఊపిరి పోసుకుంది.

ఆధారాలు (Sources)

దేవాలయాల గోడలు, స్తంభాలపై చెక్కబడిన శిలాశాసనాలు మరియు తామ్ర శాసనాలు నాటికాలపు చరిత్రకు సాక్ష్యాధారాలుగా ఉన్నాయి. కన్నడ, తెలుగు, తమిళం మరియు సంస్కృత భాషల్లోని చాళుక్యుల శాసనాలు; బ్రాహ్మణులకు అందించిన భూ దానాలు; రాజులు, రాజ కుటుంబీకుల మత దానాలు రాతి శాసనాల్లో లిఖించబడి సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయి. రెండవ పులికేశి యొక్క ఆస్థాన పండితుడు 'రవి కీర్తి' సంస్కృత భాషలో లిఖించిన "ఐహోలు శాసనము" చాళుక్యుల చరిత్రకు గొప్ప సాక్ష్యాధారము. కన్నడ సాహిత్య రచన 'కవిరాజ మార్గ', కన్నడ భాషలో 'పంప' రచించిన "విక్రమార్జున విజయం" (దీనినే పంప – భారతం అని కూడా అంటారు.) మరియు తెలుగులో నన్నయ రచించిన మహాభారతం మొదలగు గ్రంథాలు మధ్యయుగ చరిత్రకు ముఖ్య ఆధారాలుగా తోడ్పడుతున్నాయి.

మధ్యయుగ చరిత్రకు తమిళ సాహిత్యాన్ని గొప్ప ఆధారంగా పరిగణించవచ్చును. తమిళనాడులో ఊపిరి పోసుకున్న భక్తి ఉద్యమం యొక్క గొప్పదనమును ఆళ్వారులు మరియు నాయన్మారుల కీర్తనలు ప్రతిబింబించుచున్నవి. వైష్ణవ ఆళ్వారుల కీర్తనలు "నాలాయిర దివ్య ప్రబంధము"గా సంకలనం చేయబడెను. శైవ నాయన్మారుల కీర్తనలు "పన్నిరు తిరుమురై" గా సంకలనం చేయబడెను. అప్పర్ (తిరునావుక్కరసర్), సంబంధర్ (తిరుజ్ఞాన సంబంధర్) మరియు సుందరర్ సంయుక్తంగా రచించిన "తేవారం"; మాణిక్కవాసగర్ రచించిన "తిరువాసగం" నేటికీ పవిత్ర గ్రంథాలుగా కీర్తింపబడుచున్నాయి. తర్వాతి కాలంలో సేక్కిళార్ రచించిన "పెరియపురాణం" కూడా పలు చారిత్రక విషయాలను అందించుచున్నది. మొదటి మహేంద్రవర్మ సంస్కృతంలో రచించిన 'మత్త విలాస ప్రహసనం' పల్లవుల చరిత్రకు గొప్ప సాక్ష్యాధారంగా ఉన్నది.

11th_History_Telugu_Medium_Unit_9.indd 142 28-02-2023 14:33:36

పరమేశ్వరవర్మని కూరం తామర ఫలక శాసనము: (పంక్తి 12) తూర్పు కొండల్లో సూర్యచంద్రులు ఉదయించినట్లుగా, నరసింహవర్మని మనుమడు తన వంశవృక్షం నుండి ఉదయించెను. ఇతడు యువరాజు కిరీటానికే మణిహారం; ఇతడి శిరస్సు ఎప్పుడూ (ఎక్కడా) వంగ లేదు; శత్రు రాజుల గజ బలాన్ని పారద్రోలిన సింహం; నరసింహుని ఆశీస్సులు పొందినతడు; అతడే యువరాజుగా వచ్చాడు కాబోలు; చేర, చోళ, పాండ్య, కలభ్రాల రాజులను పలుమార్లు ఓడించిన ధీశాలి; అతడొక సహస్ర బాహుబలి (వేయి భుజాలు కలిగిన కార్త వీర్యార్జునిలాగా); వందల కొలది యుద్ధాల్లో వెయ్యి చేతులతో పోరాడినతడు; పరియాల , మణి మంగళం, సురమారా యుద్ధాల్లో విజయాక్షరాలను పులికేశి వీపుపై లిఖించి, వెనక్కి పరిగెత్తించిన వాడు; కుడ ముని (అగస్త్యుడు) రాక్షసుడైన వాతాపిని సంహరించినట్లు, వాతాపి నగరాన్ని నాశనం చేసెను.

సముద్రగుప్తుని అలహాబాద్ స్తంభ శాసనం, చాళుక్య రాజు రెండవ పులికేశి యొక్క ఐహోలు శాసనం మొదలగు పలు శిలాశాసనాలు పల్లవ–చాళుక్య యుద్ధాలను గురించి తెలియజేస్తున్నాయి. పరమేశ్వర వర్మ యొక్క కూరం తామ్ర శాసనాలు, మూడవ నందివర్మని వేలూర్ పాళయం తామ్ర శాసనాలు తమ రాజుల విజయాలను కీర్తించుచున్నవి. నాణెములు కూడా మధ్యయుగ కాలపు ఆర్థిక పరిస్థితులను తెలియజేయుచున్నవి. 'పాళీ' భాషలో వ్రాయబడిన బౌద్ధ గ్రంథాలు దీప వంశం, మహా వంశం; చైనా యాత్రికులైన హుయాన్ త్సాంగ్,ఇట్సింగ్‌ల యాత్రా గ్రంథాలు; 10వ శతాబ్దానికి చెందిన అరబ్బు యాత్రికులు మరియు సులేమాన్, అల్– మసూది, ఇబిన్ హవుకా మొదలగు భూగోళ శాస్త్రజ్ఞుల యాత్రా రచనలు నాటి దక్షిణ భారతదేశపు సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను వివరించుచున్నవి. ఐహోలు, వాతాపి, పట్టడక్కల్‌నందలి దేవాలయ శిల్పాలు మధ్యయుగ సంస్కృతిని ప్రతిబింబించుచున్నవి.

I చాళుక్యులు మరియు పల్లవులు

9.1 చాళుక్యులు (Chalukyas)

చాళుక్యులందు రెండు రాజవంశాలు ఉన్నాయి. ఒకటి బాదామి (వాతాపి) చాళుక్యులు, రెండవది కళ్యాణి చాళుక్యులు. ఈ పాఠంలో వాతాపి చాళుక్యులను గురించి చెప్పబడింది. మొదటి పులికేశి (సా.శ. 543–566) వాతాపి వద్ద గల దుర్గం చుట్టూ కోటను నిర్మించడంతో శక్తివంతమైన చాళుక్య వంశ పాలన ప్రారంభమైంది. కడంబాలకు (కడంబర్) సామంతునిగా ఉండిన మొదటి పులికేశి, స్వతంత్ర రాజుగా ప్రకటించుకొనెను. ఇతడు యజ్ఞయాగాదులను, అశ్వమేధ యాగాన్ని నిర్వహించెనని చెప్పబడుతున్నది. చాళుక్య రాజధానియగు 'వాతాపి'ని నిర్మించినతడు 'కీర్తివర్మ' (సా.శ. 566–597). మొదటి పులికేశి మనవడగు రెండవ పులికేశి (సా.శ.609–642) మంగలేశుని ఓడించి, చాళుక్య సింహాసనం అధిష్టించెనని ఐహోలు శాసనంలో చెప్పబడియున్నది. రెండవ పులికేశి యొక్క దండయాత్రల్లో చెప్పుకోదగినది నర్మదా నదీ తీరంలో హర్షవర్ధనుని ఓడించడం. మాల్వా, కళింగ మరియు తూర్పు దక్కను రాజులు రెండవ పులికేశి యొక్క సార్వభౌమత్వమును అంగీకరించిరి. బన్వాశి కడంబాలను, తలక్కాడు గంగా రాజులను (మైసూరు) పులికేశిని జయించెను. కాంచీపురంపై ఇతడు చేసిన దండయాత్రలో పల్లవ రాజు మొదటి మహేంద్రవర్మ చేతిలో ఓడిపోయెను. ఇది పల్లవులు, చాళుక్యుల మధ్య దీర్ఘకాల శతృత్వానికి దారితీసింది. పల్లవరాజు మొదటి నరసింహవర్మ (సా.శ.630–668) చాళుక్యులపై దండెత్తి రెండవ పులికేశి ఓడించి, వాతాపిని స్వాధీనం చేసుకొనెను. ఈ యుద్ధములో రెండవ పులికేశి మరణించెను. దీని తరువాత చాళుక్యరాజ్యపు తూర్పు ప్రాంతాలపై చాలాకాలంపాటు పల్లవులు ఆధిపత్యం చలాయించిరి. 8వ శతాబ్దపు మధ్యకాలంలో వాతాపి చాళుక్యులను రాష్ట్రకూటులు ఓడించిరి. తద్వారా వాతాపి చాళుక్యుల పాలన అంతమయ్యెను.

చాళుక్యుల పరిపాలన

రాజ్యము (State)

రాజ్య పాలనలో 'రాజు' పాలనాధిపతిగా ఉండెను. రాజుకు అనంతరం రాజు పెద్ద కుమారుడే రాజు కావలెనన్న సాంప్రదాయం ఖచ్చితముగా పాటింపబడలేదు. సాధారణంగా రాజు యొక్క పెద్ద కొడుకు 'యువరాజు'గా బాధ్యతలు నిర్వర్తించును. సాహిత్యం, శాసనాలు, తత్వము మరియు యుద్ధ శాస్త్రాల్లో యువరాజుకు శిక్షణ

11th_History_Telugu_Medium_Unit_9.indd 143 28-02-2023 14:33:36



ఇవ్వబడును. చాళుక్య రాజులు ధర్మశాస్త్రం మరియు నీతిశాస్త్రములను ఆధారం చేసుకొని పరిపాలన చేసిరి. మొదటి పులికేశి మనుశాస్త్రము, పురాణాలు, ఇతిహాసములందు పాండిత్యం పొంది ఉండెను. ప్రారంభ కాలంలో చాళుక్య రాజులు మహారాజు, క్షత్రియుడు, శ్రీ పృథ్వీవల్లభుడు మొదలగు బిరుదులు కలిగి ఉండిరి. హర్షవర్ధనుని జయించిన తర్వాత రెండవ పులికేశి "పరమేశ్వరుడు" అను బిరుదును పొందెను. దీని తర్వాత భట్టారక, మహారాజాధిరాజ వంటి బిరుదులు ప్రఖ్యాతి చెందెను. పల్లవ రాజులు ధర్మ మహారాజాధిరాజ, మహారాజాధిరాజ, ధర్మ మహారాజ, మహారాజ వంటి గొప్ప బిరుదాలను పొందియుండిరి. రాజు అగ్నిస్తోమ, వాజపేయ మరియు అశ్వమేధ యాగములను నిర్వహించెనని 'హిరహడగల్లి తామ్ర శాసనాలు' పేర్కొన్నవి.

చాళుక్యుల అధికార రాజచిహ్నం "మగ అడవి పంది". ఇది మహా విష్ణువు యొక్క 'వరాహ' అవతారమును సూచించును. శివుని వాహనమగు 'నంది' (ఎద్దు) పల్లవ రాజుల అధికారిక చిహ్నం.

రెండవ పులికేశి యొక్క ఐహోలు శాసనము: ఐహోలునందలి మెగుడి దేవాలయం (కర్ణాటకలో ఉంది) కొండపై నిర్మించబడింది. ఈ జైన దేవాలయం యొక్క తూర్పు గోడపై 19 పంక్తులు కలిగిన సంస్కృత శాసనము (శక సంవత్సరం: 634-635 కు చెందింది) కలదు. దీనిని లిఖించినతడు 'రవి కీర్తి' అనెడి పండితుడు. ఇది చాళుక్య రాజుల ప్రశస్తిని కీర్తించుచున్నది. ముఖ్యంగా నాటి పాలకుడైన రెండవ పులికేశి 'సత్యాశ్రాయ' (సత్యానికి నిలయం) అని కీర్తింపబడెను. ఈ శిలాశాసనం చాళుక్యుల చరిత్రను, యుద్ధ విజయాలను ప్రత్యేకించి హర్షవర్ధనునిపై సాధించిన విజయాన్ని తెలియజేస్తున్నది.

11th_History_Telugu_Medium_Unit_9.indd 144 28-02-2023 14:33:36

రాణీవాసపు స్త్రీలు (అంతఃపుర స్త్రీలు)

చాళుక్య వంశానికి చెందిన మొదటి జయసింహుడు రాణీవాసపు స్త్రీలను (యువరాణులు) మాగాణ గవర్నర్లుగా నియమించెను. వీరిచే నాణెములు కూడా వెలువరించబడెను. "విజయ భట్టారిక" అనెడి చాళుక్య యువరాణి శాసనాలను వెలువరించెను. పల్లవరాణీవాసపుస్త్రీలు పరిపాలనలో జోక్యం చేసుకోలేదు. అయితే, వీరు ప్రార్థనా మందిరాలను, దేవాలయాలను నిర్మించిరి. వివిధ దేవతా విగ్రహాలను ప్రతిష్టింపజేసిరి. కాంచీపురము నందలి కైలాసనాథ దేవాలయములోని శిలాశాసనమునందు రాజసింహుని పట్టపురాణి 'రంగపతాక' యొక్క ప్రతిబింబము చెక్కబడియున్నది.

రాజు మరియు మంత్రి మండలి

చాళుక్య రాజ్య అధికారాలన్నీ రాజు చేతిలో ఉండెను. మంత్రిమండలిని గూర్చి శిలాశాసనాల్లో ప్రస్తావించబడలేదు. అయితే, 'మహాసంధి -విగ్రహిక' అనబడు అధికారిని గూర్చి ప్రస్తావన చేయబడింది. శాసనాలందు నాలుగు మంత్రులను గూర్చి తెలుపబడింది. వారు: ప్రధాన (ముఖ్యమంత్రి), మహాసంధి విగ్రహిక (విదేశీ వ్యవహారాల మంత్రి), అమాత్య (రెవిన్యూ మంత్రి) మరియు సమహర్త (కోశాగార మంత్రి). పరిపాలనా సౌలభ్యం కొరకు చాళుక్యులు తమ రాజ్యాన్ని పలు పాలనా విభాగాలుగా విభజించిరి. అవి: విషయం, రాష్ట్రం, నాడు మరియు గ్రామం. శాసనాలందు విషయపతి, సామంత, గ్రామ భోహి మరియు మహత్ర అనే పేర్లు లిఖింపబడెను. రాజాజ్ఞను అమలు చేయు అధికారాన్ని విషయపతి పొందియుండెను. 'సామంతులు' భూస్వాములు. వీరు రాజుల అధికారానికి లోబడి వ్యవహరించిరి. గ్రామభోహి మరియు గ్రామకుడ అనెడివారు గ్రామ పరిపాలకులు. 'మహత్రా' అనునది గ్రామపెద్ద.

మాగాణం మరియు జిల్లా పరిపాలన

చాళుక్య రాజులు మాగాణాల పరిపాలనాధికారిగా (గవర్నర్లు) యువరాజులను నియమించిరి. ఈ గవర్నర్లు రాజ, మార్గ రాజ, రాజాదిత్య, రాజ పరమేశ్వర వంటి బిరుదులను ఉపయోగించిరి. సైన్యమును నిర్వహించిన గవర్నర్‌లు మహా-సామంత బిరుదమును పొందియుండిరి. 'విషయ'లకు ప్రధానాధికారిగా 'విషయపతి' నియమింపబడెను. విషయలు మరలా 'పుక్తి' అనే పేరుతో విభజింపబడెను. పుక్తి యొక్క పాలనాధికారి పోగపతి.

గ్రామ పరిపాలన

గ్రామాలందు సాంప్రదాయ రెవెన్యూ అధికారిని 'నల కవుండ' అని పిలిచిరి. గ్రామ పరిపాలనలో ముఖ్య అధికారిగా వ్యవహరించెడి 'కముండ' లేదా 'పోకిగన్' రాజుచే నియమింపబడును. గ్రామ ఆదాయ వ్యయ నిర్వాహకుడు (కోశాధికారి) కరణం లేదా గ్రామణి. గ్రామ శాంతిభద్రతలను 'మహాజనం' అనబడు బృందం పర్యవేక్షించెను. గ్రామ రక్షణ మరియు శాంతిభద్రతల నిర్వహణ కొరకు 'మహాపురుష్' అనబడు ప్రత్యేక అధికారి నియమింపబడెను. నగరపాలనను 'పురపతి' లేదా 'నగరపతి' నిర్వహించెను.

మతము

చాళుక్య రాజులు శైవులు మరియు వైష్ణవులను ఆదరించిరి. వీరు శైవ మరియు విష్ణు దేవాలయాలను నిర్మించిరి. గంగా తీర ప్రాంతాల నుండి బ్రాహ్మణులు రప్పించబడి, దేవాలయాల్లో ప్రతినిత్యం పూజలు, యాగాలు మరియు పండుగలు నిర్వహింపబడెను. మొదటి కీర్తివర్మ, మంగలేశ (597-609) మరియు రెండవ పులికేశి (609-642) మొదలగు చాళుక్య రాజులు యజ్ఞములను నిర్వహించిరి. వీరు పరమ-వైష్ణవ, పరమ-మహేశ్వర వంటి బిరుదులను అలంకరించిరి. చాళుక్యులు 'కార్తికేయ' అనబడు యుద్ధ దేవతను ప్రముఖంగా ఆరాధించిరి. శైవ మఠాలు శైవ బోధనా కేంద్రాలుగా విలసిల్లాయి. చాళుక్యరాజులు అజీవక మత శాఖలను కూడా ఆదరించిరి. జైన కేంద్రాలకు భూములను దానము చేసిరి. రెండవ పులికేశి ఆస్థాన పండితుడైన రవి కీర్తి ఒక జైనుడు. రెండవ కీర్తివర్మ కాలంలో ఒక గ్రామాధికారి 'అనెగిరి' అను చోట జైన దేవాలయాన్ని నిర్మించెను. యువరాజు 'కృష్ణ' జైన సన్యాసియగు 'గుణభద్ర'ను గురువుగా స్వీకరించెను. చాళుక్య రాజ్యంలో పలు బౌద్ధ దేవాలయాలు ఉండేవని, అందులో మహాయాన మరియు హీనయాన బౌద్ధ తెగలకు చెందిన 5000 మంది బౌద్ధ సన్యాసులు ఉండేవారని చైనా యాత్రికుడు "హుయాన్ త్సాంగ్" పేర్కొనియుండెను.

సాహిత్యం మరియు విద్య

చాళుక్యులు ఐహోలు మరియు మహాకూడం నందలి స్తంభ శాసనాలందు సంస్కృత భాషను వినియోగించిరి. ఏడవ శతాబ్దానికి చెందిన

11th_History_Telugu_Medium_Unit_9.indd 145 28-02-2023 14:33:37

ఒక చాళుక్యరాజుచే వాతాపిలో లిఖించిన శిలాశాసనము నందు స్థానిక ప్రాకృత భాష కన్నడం (స్థానిక ప్రాకృతం – ప్రజలు మాట్లాడే భాష), సాంస్కృతిక (సాహిత్య) భాష సంస్కృతం అని చెప్పబడియున్నది. రెండవ పులికేశి యొక్క సైన్యాధ్యక్షుడొకరు 'శబ్దావతారం' అనెడి వ్యాకరణ గ్రంథమును సంస్కృతంలో రచించెను.

చాళుక్యుల వాస్తునిర్మాణకళ (Chalukya Architecture)

చరిత్ర ప్రకారం, దక్కను ప్రాంతంలో మొట్టమొదటగా చాళుక్యరాజులే మృదువైన ఇసుక రాయిని (soft sandstones) ఉపయోగించి దేవాలయాలను నిర్మించే సాంకేతికతను ఆవిష్కరించిరి. బాదామి యందు రెండు విష్ణు దేవాలయాలు, ఒక శివాలయం, ఒక జైన తీర్థంకరుల దేవాలయం నిర్మింపబడెను. చాళుక్యులు నిర్మించిన దేవాలయాలను రాతిని తొలిచి నిర్మించిన దేవాలయాలు (రాతి గుహాలయాలు) మరియు కట్టడ దేవాలయాలు (structural temples) అని రెండు రకాలుగా వర్గీకరింపవచ్చును. పట్టడకల్ మరియు ఐహోలు దేవాలయాలు కట్టడ దేవాలయాలకు గొప్ప తార్కాణములు.

ఐహోలు (అయ్యవోల్) (Aihole [Ayyavole])

634వ సం॥ నిర్మింపబడిన ఐహోలు మధ్యయుగ కాల అయ్యవోల్ వ్యాపార సంఘము యొక్క వ్యాపార కేంద్రంగాను, రాజధానిగాను ప్రఖ్యాతి చెందియుండెను. ఐహోలునందు దాదాపుగా 70 దేవాలయాలు ఉన్నాయి. ఇందులో అత్యంత ప్రాచీనమైన రాతి దేవాలయం లడ్‌కాన్ దేవాలయం (Lad Khan temple). ఉత్తరాది శైలికి భిన్నంగా నిర్మించబడిన ఈ దేవాలయంనందలి మొత్తం కట్టడాన్ని మోస్తున్న నిలువెత్తు స్తంభము ప్రత్యేక ఆకర్షణగా నిలిచివుంది. బౌద్ధ చైత్య నమూనాలో కట్టబడిన దుర్గాదేవి ఆలయం కూడా ఇక్కడ ఉంది. ఎత్తైన చదును తలంపై అర్ధ వృత్తాకారంలో ఈ గుడి నిర్మించబడింది. దీర్ఘచతురస్రాకారంలో నిర్మించబడిన మరొక దుర్గాదేవి గుడి కూడా ఉంది. చాళుక్యులు జైన దేవాలయాలను కూడా నిర్మించిరి. చాళుక్యుల వాస్తు నిర్మాణ కళావైభవానికి గొప్ప ఉదాహరణ 'మెగుడి జైన దేవాలయం'. ఐహోలునందు గుహ మంటపాలు కూడా నిర్మించబడి ఉన్నాయి.



ఐహోలు దుర్గ దేవాలయం

వాతాపి (బాదామి)

బాదామిలో నాలుగు గుహాలయాలు ఉన్నాయి. ఇందులో అత్యంత పెద్దది మంగలేశుడు నిర్మించిన విష్ణు దేవాలయం. శేషతల్పంపై పవళించిన విష్ణుమూర్తి విగ్రహం, నరసింహుని విగ్రహాలు చాళుక్యుల శిల్పకళా సంపదకు గొప్ప తార్కాణములు. చాళుక్యులు మతాతీతమైన సాధారణ నిర్మాణ శైలిని అనుసరించిరి. దేవాలయ పోషకులు మరియు కట్టడ నిపుణుల లౌకికవాద వైఖరిని ఈ శైలి ప్రతిబింబించుచున్నది.

పట్టడకల్

నేటి కర్ణాటక రాష్ట్రం, బాగల్‌కోట జిల్లాలో ఉన్న ఒక ప్రశాంతమైన గ్రామము పట్టడకల్. ఇది రాజులు (మతాచార) క్రతువులు నిర్ణయించెడి ప్రదేశము. రెండవ విక్రమాదిత్యుడు కాంచీపురమును జయించిన సంఘటనకు గుర్తుగా, అతని పట్టపురాణి లోకమహాదేవి ఉత్తర్వుల మేరకు విరూపాక్షదేవాలయం నిర్మించబడింది. పల్లవ రాజు రాజసింహుడు మామల్లపురంలో నిర్మించిన రాతి దేవాలయ నమూనాలో విరూపాక్ష దేవాలయం చాళుక్యులచే నిర్మించబడింది. సాధారణంగా దేవాలయ శిలాఫలకాల్లో ఆ దేవాలయాలను కట్టించిన రాజుల పేర్లు తప్ప, ఆలయ శిల్పులను గురించి తెలియజేయడం చాలా అరుదు.



విరూపాక్ష దేవాలయము, పట్టడకల్

11th_History_Telugu_Medium_Unit_9.indd 146 28-02-2023 14:33:38

అయితే విరూపాక్ష దేవాలయ నిర్మాణ నిపుణులు, శిల్పులు మరియు ఆలయ రూపకర్తల సంతకాలు దేవాలయ కుడ్యములపై పొందుపరచబడి యున్నాయి. తూర్పు ద్వార మంటప కుడ్యంపై దేవాలయ వాస్తు శిల్పిని (స్తపతి) గూర్చి కన్నడ భాషలో శాసనం చేయబడి ఉంది. ఇందులో వాస్తు శిల్పికి 'త్రిభువనాచార్య' (త్రిలోక సృష్టికర్త) అను బిరుదం ఇవ్వబడినట్లు వ్రాయబడింది.

పట్టడకల్ గ్రామానికి ఆగ్నేయ చివరిభాగంలో 'పాపనాథ దేవాలయం' ఉంది. విరూపాక్ష దేవాలయ నమూనాను అనుసరించి కట్టిన ఈ దేవాలయ గోపురంపై ఉత్తరాది శైలిలో 'గోపుర శిఖరం' నిర్మించబడింది. దేవాలయం వెలుపలి ప్రాకారాలు పూర్తిగా రామాయణంలోని పాత్రలు మరియు ప్రధాన ఘట్టాలతో అలంకరించబడ్డాయి. తూర్పు గోడపై గల కన్నడ శాసనమునందు గర్భగుడిని నిర్మించిన వాస్తుశిల్పి 'రేవడి ఒవజ్జా' పేరు వ్రాయబడింది. పట్టడకల్‌నందు చాళుక్యులు పది దేవాలయాలకు పైగా నిర్మించిరి. ఇవి చాళుక్యుల వాస్తు కళకు నిదర్శనాలు. శైలిని అనుసరించి ఈ దేవాలయాలను ఇండో–ఆర్యన్ నిర్మాణ శైలి మరియు ద్రావిడ నిర్మాణ శైలిగా విభజింపవచ్చును.

చిత్రలేఖనము (Painting)

వాతాపి విష్ణు దేవాలయమునందు (బాదామి గుహాలయం) పలు చిత్రలేఖనాలు కలవు. చాళుక్యులు 'వాకాటక శైలి' చిత్రలేఖనాన్ని అనుసరించిరి. వీటిలో విష్ణుమూర్తి అవతార దృశ్యాలు ఎక్కువగా ఉన్నాయి. చాళుక్యుల చిత్రలేఖనాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన చిత్రలేఖనం రాజు 'మంగలేశ' (597–609) నిర్మించిన రాజభవనంలో ఉంది. ఈ చిత్రలేఖనం రాజ కుటుంబీకులు మరియు సభికులు నాట్యాన్ని చూస్తున్నట్లుగా చిత్రించబడింది.

9.2 పల్లవులు (Pallavas)

పల్లవుల పుట్టుక గురించి చరిత్రకారుల్లో ఏకాభిప్రాయం లేదు. సా.శ.2వ శతాబ్దంలో జరిగిన శకులు శాతవాహనుల యుద్ధకాలంలో, పశ్చిమ భారతదేశం నుండి తూర్పు తీరానికి వలస వచ్చిన 'పార్థియన్‌లే' పల్లవులు. "పహల్వ" అను పదం "పల్లవ"గా మారెనని కొందరు చరిత్రకారుల నమ్మకం. కానీ, పార్థియన్‌లు దక్షిణ భారతదేశంలో జన్మించినవారు లేదా ఉత్తర భారతీయులతో సంకరం చెందినవారని నేటి చరిత్రకారులు విశ్వసిస్తున్నారు.

పల్లవులు ఉత్తర పెన్నా మరియు దక్షిణ వెల్లార్ నదులకు మధ్య గల భూభాగానికి చెందినవారు. సింహవర్మని కొడుకు సింహవిష్ణు కావేరి ప్రాంతం వరకు దండెత్తి, చోళుల భూభాగాన్ని ఆక్రమించి, తన తండ్రి స్థాపించిన పల్లవ వంశ పాలనను సుస్థిరపరిచెను. కావేరి వరకు దండెత్తి కలభ్రర్లను పూర్తిగా మట్టుపెట్టిన సింహవిష్ణు పాండ్యులతో కూడా యుద్ధానికి తలపడెను. సింహవిష్ణుకు తర్వాత అతని కొడుకు మొదటి మహేంద్రవర్మ (సా.శ.590–630) పల్లవ రాజయ్యెను. జైన మతమును అనుసరించుచుండిన ఇతడిని 'అప్పర్' శైవమతస్థునిగా మార్చెను. కళాపోషకుడైన ఇతడు స్వయానా ఒక కవి మరియు సంగీత విద్వాంసుడు కూడా .


నరసింహవర్మ

మహేంద్రవర్మ పాలనాకాలంలో రెండవ పులికేశి పల్లవ రాజ్యంలోని ఉత్తర ప్రాంతాలపై దండెత్తి పల్లవుల రాజధానియగు కాంచీపురము సమీపం వరకు ఆక్రమించుకొనెను. మొదటి నరసింహవర్మ కాలంలో (630–668) పల్లవులు పలుమార్లు చాళుక్యులపై దండెత్తి విజయం పొందారు. ఈ దండయాత్రలో శ్రీలంక యువరాజగు మారవర్మ పల్లవులకు సాయపడెను. తర్వాతి కాలంలో ఇతడు శ్రీలంకకు రాజయ్యాడు. ఈ యుద్ధములో మొదటి నరసింహవర్మ చాళుక్యుల రాజధాని 'వాతాపి'ని చేపట్టెను. రెండవ పులికేశి చంపబడెను. నరసింహవర్మ చేరులు, చోళులు మరియు కలభ్రర్లను ఓడించెను. శ్రీలంక రాజు మారవర్మకు సాయపడుటకై నరసింహవర్మ తన నౌకాబలాన్ని రెండుసార్లు లంకకు పంపించెను. అయిననూ, శ్రీలంక రాజు మారవర్మ కాలక్రమాన తన రాజ్యాన్ని కోల్పోయెను.

11th_History_Telugu_Medium_Unit_9.indd 147 28-02-2023 14:33:38



పల్లవులు–చాళుక్యుల మధ్య శతృత్వ పోరాటాలు దీర్ఘకాలం కొనసాగిననూ, మధ్యలో కొంతకాలం శాంతి నెలకొన్నది. పల్లవ రాజు మొదటి పరమేశ్వరవర్మ పాలనలో (670–700) చాళుక్య రాజు విక్రమాదిత్యుడు పల్లవ రాజ్యంపై దాడి చేసెను. గంగరాజులు మరియు పాండ్య రాజుల సాయంతో పరమేశ్వరవర్మ విక్రమాదిత్యుని ఎదిరించి పోరాడెను. తత్ఫలితంగా దక్షిణ ప్రాంతంలో పల్లవులు మరియు పాండ్యుల మధ్య పోరాటాలు రూపొందెను. 9వ శతాబ్దపు ప్రారంభంలో దంతివర్మ పరిపాలనలోని కాంచీపురముపై రాష్ట్రకూట రాజు మూడవ గోవిందుడు దండయాత్ర చేసెను. దంతివర్మ కొడుకైన మూడవ నందివర్మ పశ్చిమ గంగరాజులు మరియు చోళుల సహాయంతో శ్రీపురంబియం (తిరుపురంబియం) యుద్ధమునందు పాండ్యులను ఓడించెను. మూడవ నందివర్మ మనుమడు అపరాజితుడు తొండైమండలముపై దండెత్తి వచ్చిన చోళరాజైన మొదటి ఆదిత్యుని చేతిలో మరణించెను. దీనితో పల్లవుల పాలన అంతమై, తొండైమండలము చోళుల పాలనలోకి వచ్చింది.

చేరుల గురించిన ప్రస్తావన: సా.శ. 6–9 వరకు కేరళ రాజ్యమును చేర పెరుమాళ్ళు పాలించిననూ, 9వ శతాబ్ద ప్రారంభం వరకు చేరుల చరిత్రను గురించి అతి తక్కువ వివరాలే లభించుచున్నవి.

పల్లవుల పరిపాలన:

పల్లవుల కాలంలో 'రాజ్యాధికారం' దైవ హక్కు మరియు సాంప్రదాయ వారసత్వ హక్కు అని భావించబడెను. పల్లవ రాజులు ఉన్నత బిరుదములను పొందియుండిరి. 'మహారాజాధిరాజ' వంటి ఉత్తరాది బిరుదాలను కూడా అలంకరించుకొనిరి. పాలనలో రాజుకు మంత్రిమండలి సహకరించెను. తర్వాతి పల్లవుల కాలంలో రాజ్యపాలనలో మంత్రిమండలిదే కీలక పాత్రగా ఉండెను. కొందరు మంత్రులు బిరుదులను కూడా పొందియుండిరి. తొలుత భూస్వాములుగా ఉండిన వీరు, తర్వాత మంత్రులుగా నియమింపబడిరి. 'అమాత్యులు' మరియు 'మంత్రులు' మధ్య కొన్ని వ్యత్యాసాలు ఉండెను. మంత్రి అనగా రాజనీతిజ్ఞుడు (diplomat)

11th_History_Telugu_Medium_Unit_9.indd 148 28-02-2023 14:33:39

అని, అమాత్య అనగా 'సలహాదారు' (counsellor) అని అర్థం. మంత్రుల సభకు 'మంత్రి మండలి' అని పేరు. రాజు యొక్క వ్యక్తిగత కార్యదర్శి 'రహశ్యాధికృత'. కోశాగార అధికారికి 'మాణిక్క పండారం కాప్పాన్' అని పేరు. (మాణిక్క =విలువైన; పండారం=ధనాగారం; కాప్పాన్=నిర్వాహకుడు.) దానధర్మాల నిర్వహణాధికారి 'కొడుక్కాపిళ్ళై'. వీరు పల్లవరాజుల ప్రత్యక్ష నియంత్రణలో ఉండేవారు. మాణిక్క పండారం యొక్క పర్యవేక్షకుడు 'కోశాధ్యక్ష'. న్యాయస్థానాలు 'అధికర్ణ మండప' అనియూ, న్యాయాధిపతులు 'ధర్మాధికారులు' అనియు పిలువబడెను. నందివర్మ పల్లవుని కాశకుడి శాసనాలందు అపరాధ చెల్లింపులను గురించి చెప్పబడియున్నది. ఉన్నత న్యాయస్థానాల్లో (రాజధాని) 'కరణదండం', జిల్లాస్థాయి న్యాయస్థానాల్లో 'అధికరణదండం' అనెడి అపరాధాలను విధించిరి.

రాష్ట్ర గవర్నరుకు జిల్లాస్థాయి అధికారులు పాలనలో సాయపడిరి మరియు సలహాలను అందించిరి. వీరు ప్రాంతీయ ప్రజా సంఘాలతో మమేకమై ఉండిరి. ఈ సంఘాలు ప్రాంతీయంగా కులం, కుల వృత్తి , కళాకారులు మరియు కార్మిక వృత్తులు (నేత, నూనె తీత), భ్రుత్యులు, పూజారులు, విద్యార్థులు, సన్యాసులు మొదలగు సంబంధాల ప్రాతిపదికగా ఏర్పరచబడెను. గ్రామాలందు ప్రజా పరిషత్తులు (గ్రామసభలు) మరియు జిల్లా ప్రాతినిధ్య సంస్థలు ఉండెను. ఇవి సంవత్సరానికి ఒకసారి సమావేశం నిర్వహిస్తాయి. చిన్న స్థాయిలోని సంఘాలు అనేకసార్లు సమావేశాలను నిర్వహించెను. సమావేశ తీర్మానాలను అమలుపరచుట ఈ చిన్న సభల బాధ్యత.

భూ దానములు (Land Grants)

రాజ్యంలోని భూమి మొత్తం రాజు అధీనంలోనే ఉండును. రాజు అధికారులకు భూ ఆదాయమును, బ్రాహ్మణులకు భూ దానమును ఇచ్చెను. లేదా భూస్వాములు, జమీందార్ల ద్వారా భూమిని రైతులకు కౌలుకు ఇచ్చి పంటలు పండింపబడెను. భూములు రైతులకు కౌలుకివ్వడమే ఎక్కువగా పాటింపబడెను. రాజుకు సొంతమైన భూములు జమీందారులకు కౌలుకివ్వబడెను. కౌలు కాలమునకు తగినట్లుగా గ్రామాల హోదా నిర్ణయింపబడెను. వివిధ వర్ణాలతో నిండియున్న గ్రామాలు భూమి పన్ను చెల్లించాయి. ఒక బ్రాహ్మణుడు లేదా బ్రాహ్మణ సముదాయానికి గ్రామాలు దానంగా ఇవ్వబడినవి. వీటికి బ్రహ్మదేయ గ్రామాలని పేరు. వీరు ప్రభుత్వానికి ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన పని లేదు. కావున, ఇతర గ్రామాల కంటే బ్రహ్మదేయ గ్రామాలు సంపన్న జీవితం చవిచూశాయి. దేవాలయాలకు 'దేవదాన' గ్రామాలు /భూములు ఇవ్వబడెను. ఆ భూములందు లభించెడి ఆదాయం దేవాలయానికే కేటాయించబడెను. దేవాలయాలందు పలు సేవల్లో ప్రజలను నియమించడం ద్వారా, దేవాలయాలు గ్రామాలకు ఉపాధిని కల్పించాయి. తద్వారా 'దేవదానం' పొందిన దేవాలయాలు తర్వాతి శతాబ్దాల్లో అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. పల్లవుల కాలంలో బ్రహ్మదేయ మరియు దేవదాన గ్రామాలు సుసంపన్నమై యుండెను.

1879వ సంవత్సరం పుదుచ్చేరి సమీపంలోని "ఉరుకాట్టుకోట్టం" అను ప్రాంతంలో రెండువైపులా రాగి వలయంతో మూయబడి, "ఎద్దు" మరియు "లింగం" (పల్లవుల చిహ్నం) ముద్రింపబడిన 11 రాగి ఫలకాలు లభించాయి. ఇది పల్లవరాజు నందివర్మ (సా.శ.753) యొక్క 22 వ సంవత్సరపు పాలనాకాలంలో దానంగా ఇవ్వబడిన గ్రామమని ఈ శాసనాల్లో నమోదు చేయబడి ఉన్నది. సంస్కృతంలో రాజును కీర్తిస్తూ ప్రారంభమైన ఈ శాసనంలో గ్రామ దానం గురించిన వివరాలు తమిళంలో చెప్పబడి, చివరకు సంస్కృతంతో ముగింపు వాక్యాలు లిఖింపబడి ఉంది.

గ్రామీణ జీవితము (Village Life)

గ్రామములకు 'గ్రామసభ' ఆధారంగా ఉండెను. గ్రామ సభ గ్రామమునందలి మౌలిక వసతులు, ధర్మాదాయం, భూములు, నీటిపారుదల, వ్యవసాయం, నేరదండన, జనాభా లెక్కల సేకరణ మరియు ఇతర అంశాలను పర్యవేక్షించును. బస్తీలు, నగరాలందు ప్రభుత్వ న్యాయాధికారుల నేతృత్వంలో న్యాయస్థానాలు ఉండెను. 'సభ' అనగా పరిపాలనా సంస్థ అని అర్థము. గ్రామస్తులందరూ సభ్యులుగా నున్న 'ఊరార్'తో కలసి

11th_History_Telugu_Medium_Unit_9.indd 149 28-02-2023 14:33:39

సభ పనిచేయును. దీని కంటే ఉన్నత స్థానంలో ఉన్న జిల్లా సభ 'నాడు'తో కలిసి పని చేసెను. ఈ సభ యొక్క విధులను, కార్యాచరణను బ్రాహ్మణ సభ లేదా బ్రహ్మదేయ గ్రామాలు నిర్వహించుచుండెను. గ్రామ సభలకు, ప్రభుత్వ యంత్రాంగాలకు మధ్య సంధాన కర్తగా 'గ్రామ పెద్ద' వ్యవహరించెను.

చెరువు నీటి పారుదల

'ఏరిపట్టి' లేదా 'చెరువు క్రింది భూములు' అనబడునది దక్షిణ భారతదేశంలో మాత్రమే కనబడును. వ్యక్తిగత దానం క్రింద ఇవ్వబడిన ఈ భూముల నుండి లభించెడి పన్ను (కొలు) గ్రామ చెరువుల నిర్వాహణకు వినియోగింపబడును. చెరువులందు వాననీరు నిల్వ చేయబడి, ఆ చెరువు క్రింది ఆయకట్ట భూములందు పంటల సాగుబడికి వినియోగించబడును. ఈ చెరువులు పూర్తిగా గ్రామ ప్రజల కృషితో రాళ్ళు మరియు మట్టిని ఉపయోగించి నిర్మించబడును. చెరువులకు తర్వాతి స్థానంలో ఉండునది "వ్యవసాయ బావులు". చెరువుల్లోని నీరు కాలువల ద్వారా పంటలకు అందింపబడును. తగినంత మోతాదులో చెరువు నుండి నీటిని కాలువల్లోకి విడుదల చేయడానికి అనువుగా 'తూము' (sluice) ఏర్పాటు చేయబడి ఉండును. చెరువు నీటి పంపకాలను 'చెరువు నీటి బృందం' పర్యవేక్షించును. కేటాయించిన నీటి కంటే ఎక్కువ మోతాదులో నీటిని వాడుకొన్న రైతులపై అదనపు పన్ను విధింపబడెను.

భూ ఆదాయం – పన్ను విధింపు (Revenue and Taxation)

రాగి ఫలకాలపై (తామ్ర శాసనాలు) నమోదు చేయబడియున్న భూదాన వివరాలే భూఆదాయం మరియు పన్ను విధింపులను గురించి వివరాలను తెలియజేస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయం ప్రధానంగా గ్రామీణ వనరుల నుండియు మరియు వ్యాపార సంస్థలు, నగర సంస్థల నుండియు లభించేది. గ్రామములందు రెండు విధాలైన పన్నులు వసూలింపబడెను. గ్రామీణ రైతులు తమ పంటలో 1/6 నుండి 1/10 వంతు వరకు పన్నుగా చెల్లించిరి. గ్రామీణ రైతుల నుండి పన్నులను "ఊర్" వసూలు చేసి, రాజ్య పన్నుల అధికారికి చెల్లించును. మరొక విధమైన స్థానిక పన్నులు వసూలింపబడి, గ్రామ అభివృద్ధి కొరకు వినియోగింపబడెను. ఈ పన్నును చెరువుల మరమ్మత్తు, దేవాలయాల పునరుద్ధరణ వంటి వాటికి వినియోగించిరి. భూ ఆదాయ పన్ను రాజ్య నిర్వహణకు సరిపోని పక్షంలో, పశుకాపరులు, కల్లు దుకాణాదారులు, పెళ్ళిళ్ళవారు, కుమ్మరులు, కంసాలులు, చాకలివారు, నేతగాళ్లు, వస్త్ర ఉత్పత్తిదారులు, వ్యాపార మధ్యవర్తులు, వార్తాహరులు, నెయ్యి ఉత్పత్తిదారులు మొదలగు వారిపై పన్నులు విధింపబడెను.

యుద్ధమునందు కొల్లగొట్టబడి, తేబడిన ధనరాశులు రాజ్య ఖజానాలో చేర్చబడెను. పల్లవులు యుద్ధములకు అధిక ముఖ్యత్వము ఇచ్చిరి. నందివర్మ కాలంలోని ముఖ్య సంఘటనలు ప్రధానంగా పల్లవుల సైన్యం ఒక కోటపై దాడి చేస్తున్నట్లుగా ఉన్న యుద్ధ సంఘటనలు కాంచీపురంలోని వైకుంఠ పెరుమాళ్ దేవాలయమునందు శిల్పాలుగా చెక్కబడియున్నాయి. ఎత్తైన ప్రహరీ గోడను కలిగి ఉన్న కోటపై సైనికులు దాడి చేస్తున్నట్లుగా, సమీపంలో ఏనుగులు నిలబడి ఉన్నట్లుగా శిల్పాలు చెక్కబడి ఉన్నాయి.



వైకుంఠ పెరుమాళ్ దేవాలయం – కాంచీపురం

పల్లవుల సైనికబలం (Pallava Army)

రాజ్య ఆదాయంలో అధిక భాగం సైన్య నిర్వహణకు కేటాయింపబడెను. రాజు ఒక నిర్దిష్ట సైన్యమును తన ప్రత్యక్ష నిర్వహణలో ఉంచుకొనెను. సైనిక బలగంలో కాల్బలము, అశ్వబలాలు ఎక్కువగా; గజబలం తక్కువగా ఉండెను. యుద్ధంలో రథాలు వినియోగింపబడలేదు. చాలా యుద్ధాలు రాళ్ళు రప్పలతో నిండిన కొండ దుర్గాలందు జరుగుట వలన, రథాలను వినియోగించుటకు అనువుగా

11th_History_Telugu_Medium_Unit_9.indd 150 28-02-2023 14:33:40

లేవు. అశ్వబలం వలన విజయావకాశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ, అశ్వాలను దిగుమతి చేసుకునేందుకు అధిక ధనం కావలసి వచ్చెను. పల్లవులు నౌకా బలాన్ని కూడా కలిగి యుండిరి. వీరు మామల్లపురం, నాగపట్టణములందు ఓడరేవులను నిర్మించిరి. అయితే, పల్లవుల నౌకాబలం, వారికి తర్వాత వచ్చిన చోళుల నౌకాబలం కంటే చాలా తక్కువ.

వ్యాపారము (Trade)

పల్లవుల ప్రధాన వాణిజ్య కేంద్రము కాంచీపురం. వ్యాపారులు వస్తు విక్రయానికై ప్రభుత్వం నుండి అనుమతిని పొందియుండిరి. తొలుత వస్తుమార్పిడి పద్ధతి ద్వారా వ్యాపారం జరిగిననూ, తదనంతరం పల్లవులు బంగారం మరియు వెండి నాణెములను ప్రవేశపెట్టిరి. వ్యాపారులు తమకంటూ 'మణి గ్రామం' అనెడి సంక్షేమ సంస్థలను నెలకొల్పిరి. సుగంధ ద్రవ్యాలు, నూలు దుస్తులు, విలువైన రాళ్ళు (ఆభరణ రాళ్ళు) మరియు ఔషధ మొక్కలు జావా, సుమత్రా, కంబోడియా, శ్రీలంక, చైనా, బర్మా (మయన్మార్) వంటి విదేశాలకు ఎగుమతి చేయబడెను. మామల్లపురం ముఖ్య జలమార్గముగా (ఓడరేవు) ఉండెను.

సుదేశి, నానాదేశి, ఐనూరువర్ వంటి వ్యాపారులు, వ్యాపార సంఘాలను ఏర్పరచుకొనిరి. వీరి ప్రధాన కార్యాలయం 'ఐహోలు' వద్ద ఉండెను. విదేశీ వ్యాపారులు 'నానాదేశి' అనబడిరి. నానాదేశి సంస్థ మధ్యభాగంలో 'ఎద్దు' చిహ్నాన్ని కలిగిన జెండాను వినియోగించెను. వీరు 'వీర శాసన' అధికారాన్ని కలిగి యుండిరి. వాణిజ్యసంఘాల యొక్క వ్యాపార లావాదేవీలు ఆగ్నేయాసియా అంతటా విస్తరించి ఉండెను. వాణిజ్యసంఘ నాయకులు పట్టణస్వామి, పట్టణకిళార్ మరియు దండనాయక బిరుదులను; సభ్యులు 'అయ్యావోల్– పరమేశ్వరియార్ అను బిరుదులను కలిగియుండిరని శాసనాల ద్వారా తెలియుచున్నది.

సముద్రమార్గ వాణిజ్యం (Maritime Trade)

విశాలమైన వ్యవసాయ భూములతో నిండిన గంగా మైదానం వలే కాకుండా, పల్లవులు మరియు చాళుక్యులు మితమైన వ్యవసాయ భూములను కలిగి, మితమైన భూఆదాయమే పొందిరి. రాజ్యానికి అధిక ఆదాయాన్ని సమకూర్చెడి వాణిజ్యం కూడా అభివృద్ధి పొందియుండలేదు. పల్లవులు ఆగ్నేయాసియాతో సముద్రమార్గ వాణిజ్యం చేయుచుండిరి. కాంభోజ (కంబోడియా), చంప (అన్నాం) మరియు శ్రీ విజయ (పశ్చిమ మాల్వా ద్వీపకల్పం మరియు సుమత్రా) దేశాలతో సముద్రమార్గ వాణిజ్యాన్ని నిర్వహించిరి. పశ్చిమ తీరంలోని పాశ్చాత్యులతో విదేశీ వాణిజ్యాన్ని తీర సమీపంలో ఉన్న విదేశీయులు ముఖ్యంగా అరబ్బులు నిర్వహించుచుండిరి. ప్రారంభంలో సరుకులను అందజేసిన భారతీయ వ్యాపారులు, తదనంతరం తామే విదేశాలతో ప్రత్యక్ష వర్తక సంబంధాలను పెంపొందించుకొనిరి. ఈ వ్యాపార సంబంధాలు అరేబియా ద్వారా రూపొందాయి. అయితే, ఈ సంబంధాలు వ్యాపారానికి మాత్రమే పరిమితమయ్యాయి.

సమాజము (Society)

సాహిత్యం, ఖగోళశాస్త్రం, న్యాయశాస్త్రం మొదలగు రంగాల్లో నిష్ణాతులైన బ్రాహ్మణులు రాజులకు సలహాదారులుగా ఉండిరి. వీరు ఉపాధ్యాయ వృత్తినే కాకుండా, వ్యవసాయం, వర్తకం, యుద్ధ సైనికులు వంటి వివిధ వృత్తులను కూడా చేపట్టిరి. పన్ను చెల్లింపు, మరణ శిక్షల నుండి వీరికి మినహాయింపు ఇవ్వబడెను. సమాజంలో బ్రాహ్మణులు అగ్రస్థానం వహించిరి. వీరికి తర్వాతి స్థానం సత్– క్షత్రియులు ఆక్రమించిరి. క్షత్రియులందరూ సైన్యంలో చేరలేదు. కొందరు వర్తకము నిర్వహించిరి. వేదాలను చదివెడి అర్హత వీరికి ఇవ్వబడింది. సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు విద్యాభ్యాస హక్కు నిరాకరించబడినది. వర్తకులు తమ భద్రత కొరకు సైనికులను పోషించిరి. వర్తక సంఘాలను ఏర్పరచుకొనిరి. సమాజంలోని అట్టడుగు వర్గాలు వ్యవసాయం, పశువుల పెంపకం, హస్తకళలు వంటి వివిధ వృత్తులను చేపట్టిరి. పారిశుద్ధ్య కార్మికులు, మత్స్యకారులు, చాకలివారు, వెదురు అల్లికలు చేయువారు, తోలు వస్తువుల కార్మికులు మొదలగు ప్రజలు వర్ణ వ్యవస్థ నుండి దూరంగా ఉంచబడిరి.

పల్లవుల పాలనా కాలంలో దక్షిణ భారతదేశముపై ఉత్తరాది ప్రభావము లేదా ఆర్యీకరణము (Aryanisation) అధికముగా ఉండెనని పలువురు చరిత్రకారులు విశ్వసించిరి. భూ దానాలకు సంబంధించిన రాజ శాసనాలే దీనికి నిదర్శనం. కుల

11th_History_Telugu_Medium_Unit_9.indd 151 28-02-2023 14:33:40

వ్యవస్థ పటిష్టంగా ఉండెను. సంస్కృత భాషకు అధిక ప్రాముఖ్యత ఇవ్వబడెను.

కాంచీపురం ముఖ్యమైన విద్యా కేంద్రముగా విరాజిల్లింది. వేదాలను అనుసరించెడివారు "శివుడి"ని దేవునిగా కొలిచారు. మహేంద్రవర్మ తన పాలనా కాల మధ్యభాగంలో జైనమతం నుండి శైవ మతానికి మొట్టమొదటగా మారెను. అయితే, ఇతడు జైన మతంపై ద్వేషభావాన్ని పెంచుకొని పలు విహారాలను ధ్వంసం చేసెను. బౌద్ధమతం, జైనమతాలు తమ అస్తిత్వాన్ని కోల్పోయాయి. కాంచీపురమునందు 100 బౌద్ధ మఠాలయాలు, 10,000 మంది మహాయాన బౌద్ధ గురువులు ఉండిరని చైనా యాత్రికుడు హుయాన్‌త్సాంగ్ పేర్కొనెను. వైష్ణవ సాధువులగు ఆళ్వారులు, శైవ సాధువులైన నాయన్మారులు పల్లవుల కాలంలో జీవించియుండిరి.

బ్రాహ్మణుల ఆధిపత్యం పెరుగుదల

దక్షిణ భారతదేశంలో ఆర్యుల సంస్కృతి ప్రాతినిధ్యం పొందినదని చెప్పడానికి బ్రాహ్మణులకు అందించబడిన ఉన్నత స్థానమే ప్రధాన సాక్ష్యం. రాజుల నుండి అధిక స్థాయిలో భూదానాలను పొందిన బ్రాహ్మణులు అత్యంత సంపన్నులుగా జీవించిరి. పల్లవుల కాలంలో ఆర్యీకరణం విజృంభించినదని చెప్పడానికి విద్యాసంస్థలు ప్రారంభించబడటం ప్రధాన కారణంగా భావించవచ్చును. పల్లవుల పాలనకు పూర్వం జైనులు మరియు బౌద్ధుల నేతృత్వంలో విద్యా కేంద్రాలు ఉండేవి. అయితే, కాలక్రమేణా బ్రాహ్మణులు గురువుల స్థానాన్ని ఆక్రమించుకున్నారు. సంస్కృత, ప్రాకృత భాషల్లో తమ సంస్కృతిని వ్యాపింపజేసిన జైనులు చివరికి తమిళ భాషను ఉపయోగించసాగిరి. జైన మతం అత్యంత ప్రాముఖ్యతను పొందియుండిననూ, తర్వాతి శతాబ్దాలలో హిందూమతం యొక్క ఆధిక్యత అధికమయ్యెను. దీనికి తోడు మొదటి మహేంద్రవర్మ జైనమతాన్ని విడనాడి శైవునిగా మారడంతో, జైనుల ప్రాబల్యం పూర్తిగా మసకబారింది. జైనులు మధురై మరియు కాంచీపురమునందు విద్యా కేంద్రాలను నెలకొల్పిరి. కర్ణాటకలోని శ్రావణ బెళగొళ యందు జైన ఆధ్యాత్మిక కేంద్రము ఏర్పరచబడెను. అయితే, చాలామంది జైన సన్యాసులు అడవులు, కొండగుహలందు ఒంటరిగా జీవించడానికే ఇష్టపడిరి.

విహారాలు మరియు మఠములు (Monasteries and Mutts)

విద్యా కేంద్రాలుగా విలసిల్లిన బౌద్ధ విహారాలు కాంచీపురం, కృష్ణ మరియు గోదావరి తీర ప్రాంతాలందు ఉండెను. నాటి కాలంలో సనాతన వాదులు (చాంధసవాదులు) మరియు ఛాందస వ్యతిరేక వాదుల మధ్య సంఘర్షణలు నిత్యకృత్యంగా ఉండడంవల్ల, బౌద్ధ కేంద్రాలు బౌద్ధమత సిద్ధాంతాలను బోధించసాగింది. వేద విద్యకు రాజుల ఆదరణ లభించుటచే, బౌద్ధమత విద్యకు ఆదరణ తగ్గసాగింది.

నలందా విశ్వవిద్యాలయానికి సమానంగా సరితూగగలిగిన కంచి విశ్వవిద్యాలయంతో పాటు, ఇతర సంస్కృత విద్యాలయాలు కొద్దిగా మాత్రమే ఉండెను. సంస్కృతం రాజభాషగా గుర్తింపబడుట వలన, విద్యా కేంద్రాల్లో సంస్కృతాన్ని అభ్యసన మాధ్యమంగా అనుసరించిరి. సాహిత్య రంగంలో కూడా సంస్కృత భాషకు ప్రాధాన్యత కల్పించబడెను. 8వ శతాబ్దమునందు మఠములు ఎక్కువ ప్రాధాన్యతను కలిగి ఉండెను. విశ్రాంతి గృహము, భోజనశాల మరియు విద్యా కేంద్రముల ఉమ్మడి కలయికతో ఉండే కేంద్రాలే 'మఠములు'. ఈ మఠములు మఠ స్థాపకుల మత ప్రచారానికి పరోక్షంగా తోడ్పడ్డాయి.

సంస్కృత భాషకు ప్రాధాన్యత

మొదటి మహేంద్రవర్మ సంస్కృతంలో 'మత్త విలాస ప్రహసనము' అను గ్రంథమును రచించెను. దక్షిణ భారతదేశమునందు సంస్కృతంలో వ్రాయబడిన రెండు విలక్షణ గ్రంథాలు సంస్కృత సాహిత్యానికి పెద్ద పీట వేశాయి. అవి: భారవి రచించిన కిరాతార్జునీయం; దండిన్ రచించిన దశకుమార చరిత్ర. అతి గొప్ప అలంకారశాస్త్రమగు 'కావ్యదర్శ' అను సాహిత్య ప్రబంధాన్ని రచించిన దండిన్, కాంచీపురానికి చెందిన కవిపండితుడు. ఇతడు పల్లవ రాజుల ఆస్థానంలో కొంతకాలం ఉండెను.

రాతి గుహాలయాలు

పల్లవుల కాలంలో రాతిని తొలిచి నిర్మించిన రాతి గుహాలయాలను మొదటి మహేంద్రవర్మ పరిచయం చేసెను. సాంప్రదాయ ఇటుకలు, కొయ్య

11th_History_Telugu_Medium_Unit_9.indd 152 28-02-2023 14:33:40

కలప, లోహం మరియు సున్నపు కల్వ వంటి నిర్మాణ వస్తువులను ఉపయోగించకుండా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల గర్భగుడి నిర్మించబడినదని మహేంద్రవర్మని మండగపట్టు శాసనాల్లో పేర్కొనబడియున్నది. మహేంద్రవర్మని రాతి గుహాలయాలు స్తంభాలు కలిగిన మండపంలాగా లేదా ముందు భాగంలో మండపము, వెనుక భాగం లేదా ప్రక్క భాగంలో గర్భగుడిని కలిగి ఉండెను.



మహేంద్రవర్మ పల్లవుని రాతి గుహాలయము

II ఎల్లోరా– అజంతా మరియు మామల్లపురం

మహారాష్ట్రనందలి ఔరంగాబాద్ జిల్లాలో గల ఎల్లోరా మరియు అజంతా ప్రాంతాలు పలు గుహలు మరియు గుహాలయాలకు నిలయంగా ఉన్నాయి. ఎల్లోరా గుహలు శిల్పాలకు, అజంతా గుహలు చిత్రలేఖనాలకు ప్రపంచ ప్రఖ్యాతిగాంచినవి. ఇవి సా.శ.500–950 కాలానికి చెందినవి. అయితే, ఈ కాలానికంటే రెండు వందల సంవత్సరాలకు ముందే గుహాలయాల నిర్మాణం ప్రారంభమైంది. మొదటి గుహాలయం "అజీవికలు" కోసం ఏర్పరచబడింది. వీటిలో కొన్ని గుహాలయాలు అసంపూర్ణంగా ఉన్నాయి.

9.3 ఎల్లోరా (Ellora)

ఎల్లోరా గుహలయాల్లో 34 గుహలు చరణాద్రి కొండలందు ఉన్నవి. త్రికోణమితి, నిర్మాణ నిపుణత్వం (ఇంజనీరింగ్), లోహశాస్త్రము వంటి వాస్తుశిల్ప కళానైపుణ్యం భారతీయ వాస్తుశిల్పులకు లేకుండినచో, ఇలాంటి అద్భుత నిర్మాణాలు రూపొందేవి కావు. ఈ గుహల సముదాయాన్ని నిర్మించినవారు చాళుక్యులు మరియు రాష్ట్రకూటులు. ఇలాంటి గుహాలయాల నిర్మాణానికి మొట్టమొదట పూనుకొనినవారు అవైదిక (సనాతనవాద వ్యతిరేకులు) మతస్థులు. దీనికి తర్వాతనే సనాతన మతస్థులు తమ ఛాందస సిద్ధాంతాల వ్యాప్తికి గుహాలయాలను ఒక మాధ్యమంగా వినియోగించుకున్నారు. కాలక్రమేణా అజీవక, బౌద్ధ, జైన, బ్రాహ్మణ మతస్థులు పలు గుహాలయాలను నిర్మించిరి. ప్రారంభ కాలంలోని గుహాలయాలు నిరాడంబరంగా, ఎలాంటి కళాభిరుచి లేకుండా ఉండెను. అయితే, తర్వాతి కాలంలో సౌందర్యం ఉట్టిపడేలా కళాత్మకంగా రూపొందించబడెను.

ఎల్లోరాలోని 5 గుహలందు కుడ్య చిత్రలేఖనాలు (Mural painting) కలవు. అయితే, కైలాసనాథ దేవాలయంలోని కుడ్యచిత్రాలు భద్రంగా కాపాడబడుతున్నాయి. జైన దేవాలయాల్లోని కుడ్యచిత్రాలు కూడా పరిరక్షింపబడెను. ఈ కుడ్య చిత్రాలయందు పక్షులు, జంతువులు, వృక్షాలు, పుష్పాల చిత్రీకరణ అద్భుతంగా ఉంది. దీంతోపాటు ఆశ, ప్రేమ, ఆప్యాయత వంటి మానవ భావోద్వేగాల చిత్రీకరణలో కళాకారుల ప్రతిభ అత్యద్భుతంగా ఆవిష్కృతమై ఉంది.

> **మీకు తెలుసా?** యునెస్కో సంస్థ 1983వ సంవత్సరం ఎల్లోరా గుహలను 'ప్రపంచ వారసత్వ ఆస్తి'గా ప్రకటించింది.

అవైదిక మతం I/బౌద్ధ గుహలు

ఎల్లోరాలో 12 బౌద్ధ గుహాలయాలు కలవు. ఒక్కో బౌద్ధ గుహాలయము ఒక్కో నిర్మాణ విశిష్టతను కలిగి ఉంది. కొన్ని చిన్న పరిమాణంలో ఉన్నాయి. మరికొన్ని రెండంతస్థులు లేదా మూడంతస్థులుగా నిర్మించబడ్డాయి. బౌద్ధ భిక్షువులు ఇక్కడే నివసిస్తూ, శిష్యులకు విద్యను బోధించుటకు అనువైన విద్యానిలయాలుగా ఇవి రూపొందించబడ్డాయి. భిక్షువుల మత బోధనలకు అనువుగా మధ్యలోని పెద్ద గుహ, దాని ప్రక్కలోని చిన్న గుహ వినియోగింపబడెను. 6వ గుహయందు మడత మేజాపై ఉన్న లేఖన ప్రతిని ఒక వ్యక్తి చదువుతున్నట్లుగా చిత్రీకరించబడిన శిల్పం ఈ విషయాన్ని ద్రువీకరించుచున్నది. ఈ గుహలందు బుద్ధుని జీవిత ఘట్టాలు చిత్రీకరించబడి ఉంది.

11th_History_Telugu_Medium_Unit_9.indd 153 28-02-2023 14:33:41

ఈ గుహల్లోని బుద్ధుని ప్రతిమలు మూడు విలక్షణ భంగిమల్లో ఉండడం విశేషం. అవి: 1. ధ్యాన బుద్ధుడు (ధ్యానముద్ర); 2. ధర్మోపదేశ బుద్ధుడు (వ్యాఖ్యాన ముద్ర); 3. కుడిచేతి చూపుడువ్రేలితో నేలను తాకియున్న బుద్ధుడు (భూమి–స్పర్శ ముద్ర).



ధ్యాన భంగిమలోని బుద్ధుడు – ఎల్లోరా

దేవతలు (Goddesses)

బౌద్ధ గుహలందు తార, కదిరవాణి–తార, సుంద, వజ్రదత్తీశ్వరి, మహామయూరి, సుజాత, పందర మరియు భృకుటి మొదలగు దేవతా శిల్పాలు చెక్కబడెను. 12వ గుహయందు నడుముపై వడ్డాణము, తలపై నాగుపామును ధరించిన ఒక భారీ స్త్రీమూర్తి విగ్రహం కలదు. అదే గుహ యందు కదిరవాణి – తార అనబడు దేవతామూర్తి నాగుపామును చేతిలో ధరించినట్లున్న విగ్రహం కూడా కలదు.

అవైదిక మతం II / జైన గుహలు

ఎల్లోరాలో కొన్ని జైన గుహాలయాలను కూడా చూడవచ్చును. మిగిలిన గుహల కంటే భిన్నంగా ఉన్న ఈ గుహలు అసంపూర్ణంగా ఉన్నాయి. చుట్టూ సేవకులను కలిగియున్న యక్ష– మాతంగ, మహావీరుడు, పార్శ్వనాథుడు, గోమఠేశ్వరుని రూపాలు వీటిలో చెక్కబడి ఉన్నాయి.

వైదిక మత (సనాతన) గుహలు

తొలినాటి సనాతన గుహలు చిన్నవిగానూ సర్వసాధారణంగాను ఉండెను. ఇవన్నియూ చతురస్రాకారంలో ఉన్నవి. అయితే, కైలాసనాథ గుహ (16వ గుహ) మాత్రము ఏకశిలయందు రూపొందిన అతిపెద్ద గుహాలయము. ఇది శివుని నివాసమగు కైలాసమును ప్రతిబింబించుచున్నది. రెండు అంతస్థులు కలిగిన ఈ గుహాలయంలో పై అంతస్థునందు కైలాసనాథుని దేవాలయం కలదు. క్రింది అంతస్థునందు ఏనుగు శిల్పాలు చెక్కబడి, చూడడానికి కైలాసమును ఏనుగులు మోస్తున్నట్లుగా కనబడుతున్నది. దేవాలయపు వెలుపలి భాగము నగిషీ (richly carved) చేయబడిన కిటికీలు, హిందూ పురాణ దేవతలు మరియు స్త్రీపురుషుల శృంగార భంగిమలు మొదలగు శిల్పాలతో అలంకరించబడి ఉంది. ఎడమవైపు శైవ దేవతలతో, కుడివైపు వైష్ణవ దేవతా చిత్రాలతో నిండి ఉంది. దేవాలయ ఆవరణలో రెండు పెద్ద ధ్వజ స్తంభాలు మరియు నంది మండపం ఉన్నాయి. శివపార్వతుల వివాహ మహోత్సవం, రావణుడు కైలాస గిరిని పైకెత్తుటకు ప్రయత్నించుట, దుర్గాదేవి మహిషాసురుని సంహరించుట వంటి సుందర శిల్పాలు ఇక్కడ కలవు. దేవాలయ కుడ్యముపై దేవతామూర్తుల ఆయుధాలు, వాయిధ్యాలు వంటి చతురస్రాకార చిత్రాలు వరుసగా అమర్చబడి ఉన్నాయి. మొసలిపై కూర్చున్న గంగాదేవి, తాబేలుపై కూర్చున్న యమున (నదీ దేవత) శిల్పాలు కనువిందుగా దర్శనమిస్తున్నాయి.

9.4 అజంతా

మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌కు ఉత్తర దిశగా 100 కిలోమీటర్ల దూరంలో అజంతా గుహలు ఉన్నాయి. ఇక్కడ అగ్ని శిలల నుండి తొలిచిన దాదాపు 30 గుహలు ఉన్నాయి. ఇవి కుడ్య చిత్రాలకు ప్రసిద్ధిగాంచాయి. వీటియందు కొన్ని శిల్పాలు కూడా చెక్కబడి ఉన్నాయి. హీనయాన బౌద్ధ మతస్థులే మొట్టమొదటగా అజంతా గుహలను రూపొందించారు. సా.శ.పూ. 200 నుండి సా.శ. 200 మధ్యకాలంలో దక్కను పీఠభూమి ప్రాంతాలను ఏలిన రాజులు గుహల నిర్మాణానికి సహకారం అందించిరి. గుహల నిర్మాణానికి సాయపడిన వర్తకులు, రాజులు మరియు ఇతర దాతలను గురించి శాసనాల్లో పేర్కొనబడియున్నది. అజంతా గుహల నిర్మాణంలో మొదటి దశ సా.శ.పూ. 200 – సా.శ. 200 కాలానికి చెందినది. రెండవ దశ సా.శ. 200–సా.శ. 400 కాలానికి చెందినది.

11th_History_Telugu_Medium_Unit_9.indd 154 28-02-2023 14:33:41

చిత్రలేఖనము (Paintings)



బోధిసత్వుడు – అజంతా

అజంతా గుహలు కుడ్య చిత్రాలకు ప్రసిద్ధి. మొదటి దశకు చెందిన కుడ్యచిత్రాలు తొమ్మిది మరియు పదవ గుహలందు ఉన్నాయి. అజంతా కుడ్య చిత్రాలను చిత్రించిన చిత్రకారులు అత్యంత సూక్ష్మమైన సాంకేతిక నైపుణ్యతలను అనుసరించిరి. మొదటగా రాతి కుడ్యముపై చెట్ల బెరడు, వరి ఊక (తవుడు), శిలారేణువులు మరియు ఇసుక మిశ్రమాన్ని పూతగా వేస్తారు. దీనిపై పలుచగా సున్నం పూస్తారు. సున్నం పూత రంగులను పీల్చుకొంటుంది. రంగుల అద్దకం కోసం పలుచటి గుడ్డను కుడ్యతలముపై అతికించి ఉండిన విషయం ఈ మధ్యనే గుర్తించబడింది.

ప్రకృతిలో లభించెడి సహజ వనరులు మరియు ధాతువుల నుండి రంగులు తయారు చేయబడ్డాయి. నలుపు, ఎరుపు, తెలుపు, పసుపు, నీలం మరియు ఆకుపచ్చ రంగులు ఎక్కువగా ఉపయోగించబడింది. అజంతా కుడ్యచిత్రాలందు కంఠహారములు, తోరణాలు, సిగలు (తలపాగాలు), చెవి దుద్దులు, మానవుల చేతి భంగిమలు మొదలగు అంశాలు అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దబడియుండును. జీవం ఉట్టిపడే కథా చిత్రాలు అత్యంత సుందరంగా, సందేశాత్మకంగా ఉన్నాయి. బుద్ధుని జీవిత ఘట్టాలు మరియు జాతక కథా దృశ్యాలు అజంతా చిత్రాల యొక్క ప్రధాన కథా వస్తువు.

కిన్నెరలు, విద్యాధరులు, యక్షులు మరియు గంధర్వులు వంటి దివ్యపురుషుల రూపాలు అజంతా గుహల్లోని కుడ్య చిత్రాలు మరియు శిల్పాలయందు చిత్రింపబడెను. రెండవ దశకు చెందిన చిత్రాలందు బోధిసత్వుని రూపం భారీ స్థాయిలో చిత్రింపబడెను. మానవ చిత్రాలందు పలురకాల భావోద్వేగాలు చిత్రింపబడియున్ననూ, అందులో ఈ చిత్రలేఖనాల్లో కరుణ మరియు శాంతములకు అధిక ప్రాముఖ్యత ఇవ్వబడినది. వెలుగునీడలు అత్యంత చాకచక్యంగా చిత్రింపబడ్డాయి. వేర్వేరు రంగులు కలిగిన మానవ చిత్రాలు నాటి వివిధ కులాల ప్రజలకు ప్రతిబింబంగా భావించబడుతున్నది.

వాస్తు నిర్మాణ కళ మరియు శిల్పకళ

వాస్తునిర్మాణకళను ఆధారంగాచేసుకొని అజంతా గుహలను రెండు విధాలుగా వర్గీకరించవచ్చును. అవి: చైత్యములు మరియు విహారములు (*chaityas* and *viharas*). చైత్యములు పొడవైన గది, విలువంపు పైకప్పును కలిగియుండును. వెనుక చివరి భాగంలో బుద్ధుని ప్రతిమ ఉండును. గర్భగృహంలోని బుద్ధుని రూపము కారుణ్యమూర్తిగా దర్శనమిచ్చును. భారీతనం ఈ శిల్పాల ప్రత్యేకత. తన బిడ్డలతో ఉన్న యక్షిణి మరియు హరితి శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. ఇందులోని ఒంటరి బోధిసత్వుని శిల్పం మరొక ప్రత్యేక ఆకర్షణ. కుడ్య చిత్రాలు మరియు శిల్పాలందు బోధిసత్వ అవలోకితేశ్వరుని చిత్రణము ప్రధానంగా చోటు చేసుకొంది.



12వ అజంతా గుహ – విహారములు

9.5 మామల్లపురం

మామల్లపురం (మహాబలిపురం) నందలి సముద్రతీర దేవాలయం రాజసింహునిచే (సా.శ.700–728) నిర్మించబడిన పల్లవుల స్మారక నిర్మాణమగును. ఈ దేవాలయంలో మూడు గర్భగుడులు ఉన్నాయి. వీటిలో ముఖ్యమైనది శివుడు మరియు విష్ణుమూర్తి యొక్క గర్భగుడులు. బయటి ప్రాకారం విష్ణువుకు అంకితం చేయబడింది. ప్రాకారానికి లోపలివైపు కళాత్మక చిత్రాలు మరియు శిల్పాలు అలంకరించబడింది. దక్షిణ భారతదేశము నందలి అతి ప్రాచీనమైన మరియు ముఖ్యమైన కట్టడ దేవాలయం ఇదియే. భారీ కొండ శిలతో ఐదు అంతస్థులుగా నిర్మించబడి, ఈ ప్రాంతంలోని ఇతర ఆలయాలకు భిన్నంగా ఉన్న ఈ దేవాలయం రాతిని

11th_History_Telugu_Medium_Unit_9.indd 155 28-02-2023 14:33:42

తొలిచి నిర్మించబడిన కట్టడమగును. మామల్లపురం దేవాలయాలపై ఉన్న ఏకశిలా విమానాలు పల్లవుల కళా విశిష్టతకు నిదర్శనాలు.



సముద్రతీర దేవాలయం – మామల్లపురం

మామల్లపురంలోని 'పంచపాండవుల రథములు' ఏకశిలా నిర్మితము. అర్జునుని రథము నందు సూక్ష్మ శిల్పకళా నైపుణ్యముతో శివుడు, విష్ణువు, మిథునం మరియు ద్వారపాలకుల శిల్పాలు చెక్కబడియున్నాయి. పంచ పాండవుల రథాల్లో అత్యంత సుందరమైనది ధర్మరాజు రథం. చతురస్రాకార తలము, మూడంతస్థుల విమానము దీని ప్రత్యేక ఆకర్షణ. దీర్ఘచతురస్రాకారంలో చెక్కబడిన భీముని రథమునందు హరిహర, బ్రహ్మ, విష్ణు, స్కంధుడు, అర్ధనారీశ్వరుడు మరియు గంగాధరుడు మొదలగు శిల్పాలు కలవు. మామల్లపురంలోని కళావైభవానికి తలమానికంగా ఉండునది "ఆకాశగంగ భూమిపైకి జాలువారే దృశ్యము". (ఈ దృశ్య శిల్పాన్ని అర్జునుని తపస్సు లేదా భగీరథ తపస్సు అని కూడా వర్ణిస్తారు.) స్థానిక కథలను పురాణ పాత్రలకు అన్వయించి శిల్పులు చెక్కిన దృశ్యమాలికలు మానవులు మరియు జంతువుల మధ్య గల జీవన సౌందర్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. కృష్ణ మంటపంలో గోవులు, ఆల మందలు, గోపబాలురు వంటి గ్రామీణ దృశ్యాలు అత్యంత సుందరంగా, కళాత్మక నైపుణ్యముతో చెక్కబడియున్నవి.



పంచ పాండవుల రథాలు

ముగింపు

పల్లవుల కాలంలో రాతి గుహాలయాల నిర్మాణం సర్వసాధారణం. దక్కనులోని ఐహోలు, వాతాపి మరియు కాంచీపురం, మామల్లపురం నందలి దేవాలయాలు పల్లవుల వాస్తునిర్మాణ కళావైభవానికి చక్కటి నిదర్శనాలు.

దక్కను బాణీలోని శిల్పాలు గుప్తుల శిల్పకళను పోలి ఉండెను. పల్లవుల శిల్పాలు బౌద్ధ సంస్కృతిని ప్రతిబింబించాయి. అయిననూ, దక్కన్ మరియు తమిళ రాజ్యాల శిల్పకళలు ఉత్తర భారతీయ కళల నుండి పుట్టినవి కావు. ఇవి స్వతంత్రమైనవి. ప్రాచీన సాంప్రదాయాల నుండి తమ అస్తిత్వాన్ని రూపొందించుకున్నాయి. ప్రత్యేక గుణమును కలిగియుండిన ఈ కళలు నాటి కాలంలోని తమ ప్రజల ప్రజ్ఞాపాటవాలను స్పష్టంగా ప్రతిబింబించాయి.

III. భక్తి ఉద్యమం మరియు సాహిత్యము

9.6 తమిళ భక్తి ఉద్యమము

దక్షిణ భారతదేశంలో నెలకొన్న ప్రాంతీయ రాజకీయ పరిస్థితులు సిద్ధాంతాల ప్రాతిపదికగా పలు రాజ్యాలు ఏర్పడుటకు కారణమైంది. ఈ తరుణంలో మతం ఒక్కటే ప్రజల మధ్య సమైక్యతను పెంపొందించెడి మాధ్యమంగా నిలిచింది. తమిళ భూభాగమునందు ఉత్తరాన కంచి పల్లవులు, దక్షిణాన మధురై పాండ్యులు భక్తి ఉద్యమమును ప్రోత్సహించిరి. ఆర్థిక బలం, అధికార ప్రాబల్యమున్న వాణిజ్య వర్గాలందు భక్తి ఉద్యమాన్ని వ్యాపింపజేసిరి. స్థానిక దేవాలయాలు భక్తి ఉద్యమ కేంద్రాలుగా విలసిల్లాయి. ప్రజా హృదయాల్లో భావోద్వేగాలను రగిలించిన దైవభక్తి వారిని సమైక్యపరిచింది.

మధ్యయుగ తమిళ రాజ్య చరిత్రలో భక్తి ఉద్యమము ఒక మత ఉద్యమ అధ్యాయాన్ని లిఖించింది. తమిళ భక్తి ఉద్యమ వ్యాప్తి సా.శ. 6 నుండి 9వ శతాబ్దం వరకు తీవ్రంగా ఉండెను. ఆళ్వారులు, నాయన్మారుల కీర్తనలే తమిళ భక్తి ఉద్యమానికి పునాదిరాళ్ళు. వీరు తమ కీర్తనలను సంగీతముతో అన్వయించి పాడడం వల్ల, అవి జనప్రాచుర్యం చెందాయి. వీరు స్థానిక, ప్రాంతీయ, సాంస్కృతిక అంశాలను సమైక్యం గావించారు. 12 మంది ఆళ్వారులు, 64 మంది నాయన్మార్లు తమిళ రాజ్యంలోని వివిధ

11th_History_Telugu_Medium_Unit_9.indd 156 28-02-2023 14:33:43

సామాజిక వర్గాల నుండి రూపొందిన వారే. 12 మంది ఆళ్వారులందు 'ఆండాళ్', నాయన్మారులందు కవయిత్రి కారైక్కాల్ అమ్మయార్ , పాండ్య దేశపు రాణి మంగయర్కరశియార్ మొదలగు మహిళలు ఉండిరి. భక్తి ఉద్యమ సాధువులచే పునరుజ్జీవం పొందిన శైవమతం మరియు విష్ణుమతాలు బౌద్ధ, జైన మతాల ఉనికికి సవాలుగా నిలిచాయి. నిశితంగా పరిశీలించినచో, తమిళనాడులో నేటికీ భక్తి ఉద్యమ ప్రభావశీలతను గమనించవచ్చును.

ఆధారాలు

తేవారం, నాలాయిర దివ్య ప్రబంధం, పెరియ పురాణం, తిరుతొండర్ తొగై, మాణిక్య వాసగర్ రచించిన 'తిరువాసగం' వంటి భక్తి కీర్తనలే భక్తి ఉద్యమ చరిత్రకు ముఖ్య సాక్ష్యాధారాలు. దేవాలయాలు, దేవాలయాల్లోని శాసనాలు, ప్రాకార శిల్పాలు, చిత్రలేఖనాలు వంటివి కూడా భక్తి ఉద్యమ చరిత్రకు ఆధారాలుగా ఉన్నాయి.

భక్తి ఒక తత్వము (Bhakti as Ideology)

భక్తి అను పదానికి సేవ, సత్యము, మత విశ్వాసం మరియు ఆరాధన వంటి భిన్నార్థాలు కలవు. అయితే, దీనికి విస్తృతార్థం కూడా ఉంది. భక్తి అనునది మానవ ఉద్వేగాలు, ఆస్వాదన మరియు సున్నితత్వం (sensitivity) వంటి అంశాల నిర్మాణ ప్రక్రియ. భక్తి ఉద్యమ కీర్తనలందు మూడు ప్రధాన భావనలు ఇమిడి ఉన్నాయి. మొదటిది భగవంతునిపై ప్రేమ; రెండవది దైవకృప తమకు మాత్రమే లభించాలనెడి వైదిక మనోభావాన్ని వ్యతిరేకించుట; మూడవది జైన, బౌద్ధ మతాలలో మతసహనం లేదని బహిరంగ ఖండన తెలియజేయడం.

భక్తి మరియు కళలు

జానపద నాట్యంతో ప్రారంభమైన దేవాలయ నాట్యకళ కాలక్రమేణా ఆధ్యాత్మిక భావనలతో నిండిన నాట్యముగా తుదిరూపం దిద్దుకొంది. పల్లవుల కాలం నుండియే శిక్షణ పొందిన నాట్యకళా బృందాలు సంపన్న దేవాలయాలందు ప్రదర్శనలిచ్చేవి. పురాణాలు, ఇతిహాస ఘట్టాలు దేవాలయ కుడ్యాలపై శిల్పాలుగా, రాతి శిల్పాలుగా మలచబడెను. దీని తర్వాత సంగీతం, నాట్యం వంటి లలితకళలను పెంపొందించుటకై దేవాలయాల్లో కళాకారులను ప్రభుత్వాలు నియమించాయి. తమిళ కవులు, భక్తి ఉద్యమకారుల కీర్తనలు అత్యంత ప్రాచుర్యం చెంది, దేవాలయాల్లో నిత్యం పారాయణం చేయు స్థాయికి ఎదిగింది. నాటి కాలంలో వినియోగించిన ముఖ్యమైన సంగీత వాయిద్యము 'యాళ్'. సా.శ. 5వ శతాబ్దమునందు 'యాళ్' స్థానములో బేరి పండు ఆకారంలో ఉన్న 'వీణ' చేరింది. రెండు శతాబ్దాల తర్వాత ఈ వీణ గుమ్మడికాయ పరిమాణంలోని అడుగు భాగాన్ని, పొడవాటి తంత్రి మీటల భాగాన్ని కలిగిన నేటి ఆధునిక రూపాన్ని సంతరించుకొంది.

9.7 ఆళ్వారులు మరియు నాయన్మారులు

ఆళ్వారులు



ఆళ్వారులు

ఆళ్వారులు వైష్ణవ మత కీర్తనలు రచించిరి. ఈ కీర్తనలు అన్నింటినీ 9వ శతాబ్దం చివరిలో 'నాదముని' అను వైష్ణవ పండితుడు 'నాలాయిర దివ్య ప్రబంధము'గా సంకలనం గావించెను. నాదముని శ్రీరంగంలోని రంగనాథ దేవాలయమునందు ఆలయ పూజారిగా పనిచేస్తూ, ఈ నాలుగు వేల కీర్తనలను సంకలనం చేసెను. 9వ శతాబ్దంలో పాండ్య రాజైన 'శ్రీమార శ్రీవల్లభ' కాలంలో శ్రీవిల్లిపుత్తూరునందు పెరియాళ్వార్ నివసించియుండెను. ఇతని కూతురు ఆండాళ్ (గోదాదేవి). ఈమె రచించిన 'తిరుప్పావై' కీర్తనలు అద్వితీయం. ఆండాళ్ కీర్తనల్లోని ప్రధాన నాయకుడు శ్రీకృష్ణుడు. ఈ కీర్తనలు శ్రీకృష్ణుని బాల్యమును ప్రధాన వస్తువుగా తీసుకొని రచించబడెను. నేటి తూత్తుకుడి జిల్లాలో ఉన్న కురుగూరుకు (ఆళ్వార్ తిరునగరి) చెందిన నమ్మాళ్వార్ ఆళ్వారులందు గొప్పవాడుగా ప్రసిద్ధి చెందెను. నమ్మాళ్వార్ 'తిరువాయ్‌మొళి' మొదలగు నాలుగు గ్రంథాలను రచించెను. నాలుగు వేదాల

11th_History_Telugu_Medium_Unit_9.indd 157 28-02-2023 14:33:43

సారాన్ని గ్రహించి ఈ గ్రంథాలు వ్రాయబడినట్లు వైష్ణవుల విశ్వాసం. వైష్ణవ కీర్తనలకు (భక్తిరస గీతాలు) 12వ శతాబ్దం నుండి పండితులచే విపుల వ్యాఖ్యానాలు (ప్రవచనాలు) వ్రాయబడెను.

నాయన్మారులు

శైవ నాయన్మారులందు ముఖ్యమైనవారు తిరునావుక్కరసర్ (అప్పర్), తిరుజ్ఞాన సంబంధర్, సుందరర్ మరియు మాణిక్కవాసగర్. వీరి కీర్తనలను తొమ్మిదవ శతాబ్దమునందు నంబియాండర్ నంబి 'తిరుమురై' అను పేరుతో సంకలనం చేసెను. 'తేవారం' అనబడు మొదటి ఏడు తిరుమురైలను తిరుజ్ఞాన సంబంధర్ (1–3), అప్పర్ (4–6) మరియు సుందరర్(7) రచించిరి. ఎనిమిదవ తిరుమురైనందు మాణిక్కవాసగర్ రచించిన కీర్తనలు కలవు. సేక్కిళార్ రచించిన 'పెరియపురాణం' 12వ తిరుమురై అగును. 63 మంది నాయన్మారుల చరిత్రను, వారి జీవితంలోని అద్భుత సంఘటనలను గూర్చి పెరియపురాణం వివరించుచున్నది. పెరియపురాణంతోపాటు మొత్తం 12 తిరుమురైలు చేరి 'పన్నిరు తిరుమురై' అని పిలువబడుతున్నది.



నాయన్మారులు

భక్తి ఉద్యమ ప్రభావము

భక్తి ఉద్యమము సమాజమునందు పలు మార్పులను ఏర్పరిచింది. దీనికి పరాకాష్ట దేవాలయాల నిర్మాణం. ఈ దేవాలయాలు ప్రధానంగా తమిళ భూభాగాల్లో వెలిశాయి. తర్వాతి చోళుల కాలంలో దేవాలయాలు గొప్ప సాంఘిక, ఆర్థిక నిలయాలుగా రూపొందాయి. భక్తి ఉద్యమము ఉత్తరాది బ్రాహ్మణులను రప్పించి, దేవాలయ పూజాదికాల్లో వారికి స్థానం కల్పించుటకు నాటి పాలకులను రాజకీయంగా పురిగొల్పెను. కాలక్రమంలో రాజకుటుంబీకులు, ప్రాంతీయ పాలకులు, ప్రముఖ వ్యక్తులు దేవాలయ ఉత్సవాలను నిర్వహించెడి సాంప్రదాయం రూపొందెను. ఉత్సవాల నిర్వహణ కోసం పలు ధార్మిక సంస్థలు ఏర్పరచబడెను. తమిళ భూభాగంలో రాజ్యము (ప్రభుత్వం) రూపొందుటకు భక్తి ఉద్యమం ప్రత్యక్షంగా దోహదపడింది. దేవాలయ ఉత్సవాలు పరోక్షంగా వివిధ సామాజిక వర్గాలను మతపరంగా (ఆధ్యాత్మికంగా) సంఘటితం గావించింది. కొన్ని శతాబ్దాల్లో భక్తి ఉద్యమము భారతదేశమంతటా వ్యాప్తి చెంది, హిందూమతంలో పెనుమార్పులకు దోహదపడింది.

9.8 ఆదిశంకరులు (788–820)

భక్తి ఉద్యమము సేవ, శరణు మరియు త్యాగము అనెడి లక్ష్యాల ప్రాతిపదికగా సమాజంలోని వివిధ వర్గాల ప్రజలను రాజకీయంగా సంఘటిత పరిచింది. ఈ లక్ష్యాలను నిరక్షరాస్యులైన సామాన్య ప్రజలు కూడా సులభంగా గ్రహింపగల్గిరి. దీనికి ప్రధాన కారణం సులభశైలిలో, వివరణాత్మకంగా, సామాన్య తమిళంలో లయబద్ధంగా వ్రాయబడిన భక్తి సాహిత్యమే. ఆదిశంకరుల రాకతో భక్తి ఉద్యమ సాహిత్యం సంస్కృతభాషను అనుసరింపసాగెను.

ఆదిశంకరుల ఆగమనం

సమస్త భారతదేశమంతటినీ ఒక రాజ్య ఛత్రము క్రిందకు తీసుకురావడానికి నాటి రాజ్య పాలకులకు ఒక ఉమ్మడి సిద్ధాంతం కావలసి ఉండెను. అట్టి సిద్ధాంతము కేరళలోని కాలడికి చెందిన 'శంకరుల'చే ప్రతిపాదించబడెను. ఇతడు మాయా సిద్ధాంతమును (doctrine of Maya (illusion)) ప్రతిపాదించెను. దీనిపై పలు మత గురువులతో వివాదించి, విజయం సాధించెను. శంకరుని అద్వైత మత (non-dualism) సిద్ధాంతము వేదాంతం లేదా ఉపనిషత్తుల తత్వాలపై ఆధారపడి రూపొందినదగును. బౌద్ధమత నిర్మూలనం మరియు స్మార్త మత (smarta mathas) ఏర్పాటుకు శంకరులు ప్రయత్నించెను. తత్ఫలితంగా శృంగేరి, ద్వారక, బద్రీనాథ్ మరియు పూరి మొదలగు ప్రాంతాల్లో మఠములు రూపొందాయి. వీటిని బ్రాహ్మణ మఠాధిపతులు నిర్వహించిరి. ఇతడు శైవ, వైష్ణవాలను వేద మతంలోని సమాన అంశాలుగా భావించెను. మఠ వ్యవస్థల ఏర్పాటు, సంస్కృత ఆగమ గ్రంథాల పరిరక్షణకు శంకరుని విద్యాలయాలు ప్రాముఖ్యత ఇచ్చెను.

11th_History_Telugu_Medium_Unit_9.indd 158 28-02-2023 14:33:44

9.9 శ్రీ రామానుజులు (1017-1138)

శ్రీ రామానుజులు శ్రీపెరంబుదూరులో జన్మించాడు. ఆదిశంకరుల సిద్ధాంతాలను అనుసరించెడి కాంచీపురానికి చెందిన 'యాదవ ప్రకాశర్' వద్ద తత్వ విద్యను అభ్యసించాడు. యుక్త వయస్కుడైన రామానుజులు గురువు యొక్క బోధనలతో ఏకీభవించలేదు. ఇతడు శ్రీరంగంలోని వేద పాఠశాల వైపు ఆకర్షితుడైనందువలన, కాంచీపురంలో ఒకసారి యామునాచార్యులచే గుర్తించబడి, శ్రీరంగానికి రావాలన్న ఆహ్వానం అందుకున్నాడు. శ్రీరంగం చేరుకున్న కొంతకాలానికి యామునాచార్యులు మరణించారు. శ్రీ రామానుజులు శ్రీరంగం మఠాధిపతిగా నియమితుడైనాడు. మఠమును, దేవాలయాన్ని తమ నియంత్రణలోకి తెచ్చుకున్న రామానుజులు పలు వర్గాలను సంఘటితం గావించాడు. ఆలయ ఆచారాలను పునర్నిర్మించాడు. రామానుజులు ఒక గొప్ప గురువు, సంస్కరణవాది మరియు వ్యవస్థీకృతవాది. ఇతడు ఆదిశంకరుని అద్వైత సిద్ధాంతమును నిరాకరించెను. వైష్ణవ సమాజాభివృద్ధి కోసం బ్రాహ్మణేతరులందరినీ ఐక్యం గావించాడు. ఇతడు ప్రతిపాదించిన 'విశిష్టాద్వైత' సిద్ధాంతం ప్రజలను ఆలోచింపజేసింది. తత్ఫలితంగా విశిష్టాద్వైతం ప్రత్యేకతను సంపాదించుకుంది. ఇతడు మరణించిన వంద సంవత్సరాల తరువాత, ఇతని శిష్యగణంలో వైరుధ్యాలు ఏర్పడి వేదాంత దేశిగర్ మరియు మనవాళ మాముని నేతృత్వంలో విశిష్టాద్వైతం రెండు శాఖలుగా విడిపోయింది. వర్ణాశ్రమ ధర్మానికి వెలుపల ఉన్న ప్రజలందు భక్తి సిద్ధాంతమును బోధించుటకు రామానుజులు ప్రయత్నించెను. ఆలయ యాజమాన్యాన్ని ఒప్పించి, వర్ణాశ్రమ ధర్మానికి వెలుపల ఉన్న ప్రజలను సంవత్సరానికి ఒకసారి దేవాలయంలోకి అనుమతింప చేసెను. తన మత విశ్వాసాలకు, ఉనికికి గల ప్రమాదాన్ని గుర్తించిన రామానుజులు చివరికి తన నివాసం నుండి రహస్యంగా నిష్క్రమించెనని భావింపబడుచున్నది.



శ్రీ రామానుజులు

ముగింపు

దక్షిణ భారతదేశమునందు భక్తి ఉద్యమ కాలంలో ఏర్పడిన అభివృద్ధి, ఉత్తరాది దక్షిణాది సంస్కృతుల మిశ్రమ కలబోతకు దారి తీసింది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో రూపొందిన భక్తి ఉద్యమ బహిర్గతాలు తమిళ భక్తి ఉద్యమం యొక్క ప్రభావ ఫలితము. ఉపఖండమునందలి అధిక సంఖ్యాక ప్రజల సంఘటిత సమాజానికి ఇది దోహదం చేసింది. భక్తి ఉద్యమం యొక్క ముఖ్యత్వమును గురించి ఎం.జి.ఎస్. నారాయణన్ మరియు కేశవన్ వేలుదత్‌లు క్రింది విధంగా వ్యాఖ్యానించిరి. "భక్తి అనెడి సంఘటిత శక్తి రాజులు, బ్రాహ్మణులు, మత గురువులు మరియు సామాన్య ప్రజలను సామరస్య రీతిలో సంఘటితపరచడం ద్వారా, కుల ప్రాతిపదికగా ఏర్పడియున్న ఆధునిక హిందూ రాజ్యాల అధికారం మరింత బలపరచుటకు తోడ్పడింది".

సారాంశము

I చాళుక్యులు మరియు పల్లవులు.

చాళుక్యులు

- వాతాపి చాళుక్యుడైన రెండవ పులికేశి ఉత్తరాన హర్షుడు, దక్షిణాన పల్లవులు దక్కను ప్రాంతంలో అధికారాన్ని ఏర్పరచుకొనుటను అడ్డుకొనెను.
- కళ, వాస్తు నిర్మాణంలో చాళుక్యులు చేసిన ఎనలేని కృషికి ఐహోలు, వాతాపి, పట్టడకల్ దేవాలయాలే నిదర్శనాలు.
- చాళుక్యులు మాగాణం, జిల్లా మరియు గ్రామస్థాయిలో సమగ్ర పాలనా వ్యవస్థను రూపొందించారు. వీరు వైదిక మరియు అవైదిక మతాలను సమానంగా ఆదరించారు.

పల్లవులు

- కాంచీపురమును రాజధానిగా చేసుకొని పల్లవరాజులు తొండై మండలమును పాలించిరి.
- మొదటి మహేంద్రవర్మ, మొదటి నరసింహవర్మ ఉత్తర ప్రాంతంలో చేపట్టిన దండయాత్రలు పల్లవులు మరియు చాళుక్యుల మధ్య దీర్ఘకాల శతృత్వానికి దారితీసింది.

11th_History_Telugu_Medium_Unit_9.indd 159 28-02-2023 14:33:44

- వాస్తునిర్మాణ కళకు పల్లవుల పాలన ప్రసిద్ధి పొందింది. దీనికి మామల్లపురం గొప్ప ఉదాహరణ.

II ఎల్లోరా, అజంతా మరియు మామల్లపురం.

ఎల్లోరా

- ఎల్లోరా అన్ని మతాలకు చెందిన శిల్పకళలకు అత్యంత ప్రసిద్ధి. ఉదాహరణ అజీవిక మతం, జైనమతం, బౌద్ధమతం, బ్రాహ్మణ మతం.
- కైలాసనాథ గుహాలయ ఫలకాల్లో పౌరాణిక–ఇతిహాస పాత్రలు, సన్నివేశాలు చిత్రీకరింపబడింది.

అజంతా

- అజంతాలో 30 గుహలు కలవు. ఇందులోని ఐదు గుహలందు కుడ్యచిత్రాలు ఉన్నాయి. బుద్ధుని జీవిత ఘట్టాలు మరియు జాతక కథలు ఇక్కడ చిత్రించబడి ఉన్నాయి.
- చైత్యములు మరియు విహారములందు బుద్ధుని విగ్రహాన్ని మినహాయిస్తే, బోధిసత్వునికి కూడా ప్రత్యేక స్థానం ఇవ్వబడింది.

మామల్లపురం

- పల్లవుల వాస్తునిర్మాణకళకు మామల్లపురం నందలి సముద్రతీర దేవాలయం గొప్ప ఉదాహరణ.
- ఆకాశగంగ, అర్జునుని తపస్సు వంటి ప్రసిద్ధ శిల్పాలు పల్లవుల శిల్పకళకు గొప్ప తార్కాణాలు.

III భక్తి ఉద్యమము

- ఆళ్వారులు మరియు నాయన్మారుల భక్తి కీర్తనలు తమిళ రాజ్యంలో భక్తి ఉద్యమానికి బీజం వేశాయి.
- పల్లవులు, పాండ్యులు భక్తి ఉద్యమమును ఆదరించిరి. భక్తి అనెడి సిద్ధాంతము సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను మతం పేరిట సంఘటితం చేసింది.
- ఈ కాలంలో ఉత్తర మరియు దక్షిణ భారత దేశాల "మిశ్రమ సంస్కృతి" రూపొందింది.

మూల్యాంకనము

I. సరియైన జవాబును ఎంపిక చేయుము.

1. క్రింది వాటిలో సరికాని జత ఏది?
   అ) మూడవ గోవిందుడు – వాతాపి
   ఆ) రవికీర్తి – రెండవ పులికేశి
   ఇ) విషయం – రాష్ట్ర కూటంలు
   ఈ) నమ్మాళ్వార్ – కురుగూరు

2. జతపరచుము

ఎ) సింహవిష్ణు	– 1. చాళుక్య రాజు
బి) మొదటి జయసింహన్	– 2. పల్లవ రాజు
సి) మొదటి ఆదిత్యుడు	– 3. ఓడరేవు
డి) మామల్లపురము	– 4. చోళరాజు

   అ) 4, 3, 1, 2 ఆ) 4, 1, 2, 3
   ఇ) 2, 1, 4, 3 ఈ) 4, 3, 2, 1

3. కాంభోజ అనునది నేటి _____
   అ) అస్సాం ఆ) సుమత్రా
   ఇ) అన్నాం ఈ) కంబోడియా

4. జైనుల పవిత్ర ఆధ్యాత్మిక కేంద్రము _____
   అ) శ్రావణబెళగొళ ఆ) మధురై
   ఇ) కంచి ఈ) కళుగుమలై

5. చాళుక్య రాజులు వేదక్రతువులు నిర్వర్తించుట కొరకు దేవాలయం నిర్మించిన చోటు _____
   అ) ఐహోలు ఆ) బాదామి
   ఇ) మెగుడి ఈ) పట్టడకల్

6. ఇతర దేశాల వర్తకులు _____ అని పిలువబడిరి.
   అ) పట్టణస్వామి ఆ) నానాదేశి
   ఇ) విదేశీ ఈ) దేశి

11th_History_Telugu_Medium_Unit_9.indd 160 28-02-2023 14:33:44

7. ఆదిశంకరులు ప్రతిపాదించిన సిద్ధాంతము _____

ఆ) అద్వైతం ఆ) విశిష్టాద్వైతం
ఇ) శైవ సిద్ధాంతం ఈ) వేదాంతం

II. క్లుప్తంగా జవాబులిమ్ము.

1. తిరుపురంబియం యుద్ధము గురించి నీకు ఏమి తెలియును?
2. ఐహోలు శిలాశాసనమును గూర్చి క్లుప్తంగా తెలుపుము.
3. చాళుక్యుల కాలంనాటి ఏదేని రెండు ముఖ్యమైన కన్నడ సాహిత్య గ్రంథాలను పేర్కొనుము.
4. వైష్ణవ మతాన్ని సంఘటిత సామాజిక మతముగా మార్చుటకై రామానుజులు చేసిన సేవలను తెలుపుము.

III. సంక్షిప్తంగా జవాబులిమ్ము.

1. పల్లవుల పరిపాలనా విభాగాలు
2. ఎల్లోరాలోని కైలాసనాథ గుహాలయము
3. ప్రసిద్ధి చెందిన ముగ్గురు శైవ సాధువులు (నాయన్మారులు)
4. తమిళదేశంలో వైష్ణవ మత అభివృద్ధికి ఆళ్వారులు చేసిన కృషి
5. చాళుక్యుల కాలంలో రాణీవాసపు స్త్రీల ముఖ్యత్వం

IV విపులంగా జవాబులిమ్ము.

1. పల్లవ రాజులు జారీ చేసిన భూదానముల యొక్క ముఖ్యత్వమేమిటి?
2. పల్లవ రాజుల సముద్రమార్గ వాణిజ్య కార్యకలాపాలను పేర్కొనుము.
3. మామల్లపురంనందలి సముద్రతీర దేవాలయం యొక్క వాస్తునిర్మాణ నైపుణ్యతను వర్ణించుము.

కృత్యము

1. ఉత్తర మరియు దక్షిణ భారతదేశములోని భక్తి ఉద్యమమును విశ్లేషించుము.
2. ఆళ్వారులు మరియు నాయన్మారుల జీవిత చరిత్రను పరిశోధించుము.

పరిశీలనా గ్రంథాలు

1. Champakalakshmi, R., *Religion, Tradition, and Ideology: Pre-Colonial South India,* Oxford University Press, 2011.
2. Noburu Karasimha, *A Concise History of South India*, Oxford University Press, 2014
3. Burton Stein, *History of India,* Oxford University Press, 2002
4. K.A. Nilakanta Sastri, *A History of South India: From Pre-historic Times to Fall of Vijayanagar,* Oxford India Paperbacks, 1997.
5. R. Sathianathier, *History of India,* Vol. I, 1972 (Reprint)

పదకోశము

insignia	రాజముద్ర	అధికారిక చిహ్నం
mercantile	వాణిజ్య	వ్యాపార సంబంధిత
protagonist	ప్రవక్త / ప్రబోధకుడు	ప్రచారం చేయునతడు
edifice	భవంతి	భవనము
connotation	భావము	అర్థ వివరణ
erudite	నిశిత శోధన	లోతుగా అధ్యయనం చేయుట
esoteric	సూక్ష్మ జ్ఞానులకు	నిగూఢ జ్ఞానం కలిగిన వారికి

11th_History_Telugu_Medium_Unit_9.indd 161 28-02-2023 14:33:45

అధ్యాయము

10

అరబ్బులు మరియు తురుష్కుల రాక

AHC8X

అభ్యసన లక్ష్యాలు

- అరబ్బుల సింధూ దండయాత్ర మరియు గజనీ మహమ్మద్, ఘోరీ మహమ్మద్‌ల సైనిక దాడుల ఫలితములను నేర్చుకొనుట.
- వేర్వేరు రాజవంశాల ఆధ్వర్యంలోని ఢిల్లీ సుల్తానుల పరిపాలనా విధానమును తెలుసుకొనుట.
- సుల్తానుల కాలంలో భారతదేశ సాంఘిక మరియు ఆర్థిక పరిస్థితులను తెలుసుకొనుట.
- భారతదేశ సాహిత్యము, కళలు, సంగీతము మరియు వాస్తు కళలు మొదలగు రంగాల్లో ఇస్లాం యొక్క ప్రభావమును తెలుసుకొనుట.

పరిచయం

13 మరియు 16వ శతాబ్దముల మధ్య కాలములో (1200– 1550) ఇస్లాం సంస్థలు మరియు ఇస్లాం సంస్కృతులు భారతదేశములో కాలుమోపినవి. ఈ కాలము యొక్క చరిత్రను వేర్వేరు దృక్కోణములలో చరిత్రకారులు వివరించియున్నారు. విజయాలు మరియు అపజయములను మాత్రమే ఆధారముగా చేసుకొని సుల్తాన్ పరిపాలనను మదింపు వేయుట పరిపాటి. ప్రత్యేక వ్యక్తిని లక్ష్యముగా చేసుకొని వ్రాయబడు చరిత్రను ఆమోదించని చరిత్రకారులు, సుల్తానుల పరిపాలన భారతదేశ ఆర్థిక మరియు సాంస్కృతిక అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించినదని, దీని మూలముగా భారతదేశములో ఒక మిశ్రమ సంస్కృతి ఉద్భవించుటకు మార్గమేర్పడెనని పేర్కొనిరి. వంశ చరిత్ర రచనల ఆధారముగా చరిత్రపై దృష్టి సారించెడి చరిత్రకారుల దృష్టిలో మధ్యయుగకాల ప్రభుత్వాలు అధికార వర్గముల ప్రతినిధులుగానే పని చేసినవి. కావున, మొఘలుల పరిపాలనతో పోల్చి చూసినప్పుడు సుల్తానుల పరిపాలనలో సంస్థాగత అభివృద్ధి చాలా తక్కువ అని అభిప్రాయపడిరి. ఈ విధముగా సుల్తానుల పరిపాలన యొక్క వాస్తవికతను నిర్ణయించుటలో మేధావుల మధ్యనే ఇంకనూ ఏకాభిప్రాయము ఏర్పడలేదు.

ఈ పాఠము రెండు ఉద్దేశ్యములను కలిగియున్నది. (అ) సుల్తానుల కాలములోని రాజులు, సంఘటనలు, సిద్ధాంతాలు మరియు ప్రజల పరిస్థితులను గురించి ఒక సాంప్రదాయ అధ్యయనమును విద్యార్థులకు పరిచయము చేయుట. (ఆ) విద్యార్థులు అధ్యయన అంశాల ద్వారా మంచి చెడులను పరిశీలించి, క్రొత్త ప్రశ్నలను సంధించు విధముగా పాఠ్య నిర్మాణమును చేపట్టుట.

అరబ్బుల రాక: నేపథ్యము

భారతదేశమునకు మరియు అరేబియాకు మధ్య వాణిజ్య సంబంధములు ఏర్పడుటకు భౌగోళిక స్వరూపము సహకరించినది. ఇస్లాం ఆవిర్భావమునకు ముందే సముద్రమార్గ వర్తకములో అరబ్బులు నిమగ్నమైయుండిరి. భారతదేశం యొక్క తూర్పు మరియు పశ్చిమ తీరములతో సముద్ర మార్గ వర్తక సంబంధములను కలిగియుండిరి. వీరు దక్షిణ భారతదేశము యొక్క పశ్చిమ (మలబారు) మరియు తూర్పు (కోరమండల్/చోళమండలం) సముద్ర తీరములలో స్థిరపడిరి. మలబార్ స్త్రీలను వివాహము చేసుకొని అక్కడే స్థిరపడిన అరబ్బులు "మాప్పిళ్ళై" (అల్లుళ్ళు) అని పిలువబడిరి. 712వ సంవత్సరములో చేపట్టబడిన అరబ్ దండయాత్ర, దాని తర్వాత జరిగిన గజనీ మరియు ఘోరీల దండయాత్రలు, ఇక్కడ కొల్లగొట్టి తీసుకొని వెళ్ళిన సంపదతో

11th_History_Telugu_Medium_Unit_10.indd 162 28-02-2023 14:34:20

మధ్య ఆసియాలో వారి పరిపాలనను బలోపేతము చేయు లక్ష్యమును కలిగినవిగా ఉండెను. గజనీ మహమ్మద్ మరియు ఘోరీ మహమ్మద్ జరిపిన ఆకస్మిక దాడులు విజేతలు మరియు పరాజితులు అనే సంబంధములను ఏర్పరచినవి. ఖురసన్ దేశపు (తూర్పు ఇరాన్) షా, చెంఘిజ్ ఖాన్ ఆఫ్ఘనిస్తాన్ మీద దండెత్తినందువలన, ఉత్తర ఇండియా సుల్తానులకు ఆఫ్ఘనిస్తాన్‌తో గల సంబంధములు తెగిపోయినవి. మంగోలియా దండయాత్రలు ఘోరీ మరియు గజనీ సుల్తానుల పాలనను నాశనము చేసి, ఉచ్ మరియు ముల్తాన్ పాలకుడైన సుల్తాన్ నజీర్ – ఉద్ – దిన్ ఖుబాచా (1206–1228) యొక్క ఖజానాను ఖాళీ చేసెను. ఈ విధముగా, ఉత్తర భారతదేశములో తమ ఆధిపత్యమును విస్తరించుకొను సదవకాశము సుల్తాన్ ఇల్టుమిష్‌కు ఉండెను. అది ఢిల్లీని రాజధానిగా చేసుకొని భారతదేశ మాగాణములను ఇస్లాం పరిపాలకులు సుమారు నాలుగు శతాబ్దములు పరిపాలించుటకు మార్గమయ్యెను.

ఈ కాలమును ముస్లిం యుగము అని వర్ణించుట పరిపాటి (ఆచారము). మధ్య భారతదేశమును పాలించిన వీరు వేర్వేరు ప్రాంతాలకు మరియు వేర్వేరు జాతులకు చెందినవారు అగుదురు. అరబ్బులు, తురుష్కులు, పర్షియన్లు మరియు మధ్య ఆసియావారు సైన్యములోను మరియు పరిపాలనలోను పాలుపంచుకొనిరి. ఇల్టుమిష్ ఒక ఇల్బారి తురుష్కుడు (Ilbari Turk) అతని యొక్క సైనిక బానిసలు అనేకమంది బుఖారా, సమర్‌ఖండ్ మరియు బాగ్దాద్‌లకు చెందిన వర్తకులచే ఢిల్లీకి తీసుకురాబడి బానిసలుగా విక్రయించబడిరి. వీరు తురుష్క మరియు మంగోలియన్ సంతతికి చెందినవారు. బానిసలు ఇతర జాతులకు చెందిన వారైననూ (ముఖ్యముగా, మధ్య భారతదేశములోని మిహిర్ నుండి చెరపట్టబడిన హిందుఖాన్) ఇల్టుమిష్ వారందరికీ తురుష్కుల పేర్లనే పెట్టెను.

ఈ కాలమునకు (1206–1526) చెందిన ఢిల్లీ సుల్తానుల రాజ్యము ఒకే వంశవృక్షానికి చెందినది కాదు. దాని పాలకులు 5 వేర్వేరు వంశాలకు చెందిన వారు. అ) బానిస వంశము (1206–1290), ఆ) ఖిల్జీ వంశము (1290–1320), ఇ) తుగ్లక్ వంశము (1320–1414), ఈ) సైయద్ వంశము (1414–1451) ఉ) లోడి వంశము (1451–1526)

ఢిల్లీ సుల్తానుల గురించి అధ్యయనం చేయుటకు సహాయపడు చారిత్రక ఆధారాలు

- అల్ – బెరూని: తారిక్ – అల్ – హింద్ (అరబిక్ భాషలో రచించబడిన భారతదేశ తత్వశాస్త్రము మరియు మతము)
- మిన్‌హజ్ ఉజ్ సిరాజ్: తబకత్ – ఇ – నసిరి (1260) (అరబిక్ భాషలో రచింపబడిన ప్రపంచ ఇస్లామిక్ చరిత్ర)
- జియా వుద్దీన్ బారని: తారిక్ – ఇ – ఫిరోజ్ షాహి (1357) (ఫిరోజ్ తుగ్లక్ వరకు గల ఢిల్లీ సుల్తానుల చరిత్ర)
- అమిర్ ఖుస్రు: మిప్‌తా ఉల్ పుతు (జలాలుద్దీన్ ఖిల్జీ యొక్క విజయములు); ఖజైన్ ఉల్ పుతు (అలా–ఉద్–దిన్ ఖిల్జీ యొక్క విజయములు – పర్షియా భాషలో)
- తుగ్లక్ నామా (పర్షియా భాషలో తుగ్లక్ వంశ చరిత్ర)
- షామ్స్ – ఇ – సిరాజ్ అఫీఫ్: తారిక్ ఇ ఫిరోజ్ షాహి (ఢిల్లీ సుల్తానుల గురించి పర్షియన్ భాషలో బారని రచించిన చారిత్రక వృత్తాంతం)
- గులాం యాహ్యా బిన్ అహ్మద్: తారిక్ – ఇ – ముబారక్ షాహి (సయ్యద్ పాలకుడు ముబారక్ షా పాలనలో పర్షియా భాషలో రచించబడినది)
- ఫెరిష్టా: భారతదేశంలో ముస్లిం పరిపాలనా చరిత్ర (పర్షియన్ భాష)

పర్షియన్ చారిత్రక వృత్తాంతాలు (chronicles), ఢిల్లీ సుల్తానుల గురించి అతిశయోక్తిగా వర్ణించియున్నవి. పేర్కొనదగిన సుల్తానుల పాలనలో జరిగిన సంఘటనలు ఎలాంటి విమర్శ లేకుండా ఆధునిక విద్యా పాండిత్యములో చేర్చబడ్డాయి. – సునిల్ కుమార్ రచించిన ఎమర్జెన్స్ ఆఫ్ ఢిల్లీ సుల్తానేట్.

10.1 సింధ్ ప్రాంతంపై అరబ్బుల దండయాత్ర (The Arab Conquest of Sind)

ఇరాక్ యొక్క అరబ్ గవర్నర్ హజజ్ – బిన్ – యూసఫ్ సముద్రపు దొంగలను నెపముగా చూపి,

11th_History_Telugu_Medium_Unit_10.indd 163 28-02-2023 14:34:20

సింధ్ రాజు దహర్ పైకి, నేల మార్గము మరియు సముద్ర మార్గము ద్వారా సైనిక దళములను దండయాత్రకు పంపెను. కానీ, ఈ రెండు సైనిక దళములు ఓడిపోయినవి; మరియు వాటి దళపతులు కూడా చంపబడిరి. తర్వాత హజాజ్, ఖలీపా అనుమతితో 6000 బలమైన అశ్వదళములు, యుద్ధ సామాగ్రిని మోయుచున్న ఒక పెద్ద ఒంటెల దళముతో కూడిన ఒక సంపూర్ణమైన సైన్యమును 17 సంవత్సరములు వయస్సు కలిగిన తన మేనల్లుడు మహమ్మద్ – బిన్ – ఖాసిం నాయకత్వంలో పంపెను.

మహమ్మద్ – బిన్ – ఖాసిం

అపార సైన్యంతో దహర్ విడిది చేసియున్న బ్రాహ్మణాబాద్ కోటపైకి మహమ్మద్ బిన్ ఖాసిం ముట్టడి చేపట్టెను. బ్రాహ్మణులు అధికముగా నివసించుచున్న ఈ ప్రాంతమును దహర్ యొక్క పూర్వీకులు బౌద్ధ రాజవంశము నుండి వశపరచుకొని పరిపాలించుచుండిరి. సైన్యము మరియు పరిపాలనా పదవులలో బ్రాహ్మణులే వుండిరి. దీనివలన ఆ నగరము బ్రాహ్మణాబాద్ అని పిలువబడినది. దహర్ రాజుకు, అతని ప్రధాన మంత్రికి మధ్య అభిప్రాయ భేదములు ఏర్పడియుండెను. మహమ్మద్ బిన్ ఖాసిం దండయాత్ర చేసిన సమయములో, ప్రధానమంత్రి అతనికి ద్రోహము చేసినందువలన, దహర్ సైన్యంలోని ఒక భాగము యుద్ధం నుండి వైదొలగినది. ప్రజలు కూడా రాజు మీద అసంతృప్తి కలిగిన పరిస్థితులలో, మహమ్మద్ – బిన్ – ఖాసిం బ్రాహ్మణాబాద్‌ను సులభముగా వశపరచుకొనెను. దహర్‌ను తరిమికొట్టిన ఖాసిం రోహ్‌రిలో జరిగిన పోరాటంలో అతనిని చంపివేసెను. దాని తర్వాత ఖాసిం యొక్క సైన్యము సింధ్‌లోని దేబల్ ఓడరేవును వినాశనము చేసి మూడు రోజులు దోపిడీ చేసినది. సింధు ప్రజలను లొంగిపొమ్మని; వారు తమ మతమును అవలంభించుటకు సంపూర్ణ రక్షణ ఇచ్చెదనని ఖాసిం వాగ్దానము చేసెను. తను దోపిడీ చేసిన సంపదలో ఐదవ వంతును ఖలీపాకు పంపిన ఖాసిం, మిగిలిన దానిని తన సైనికులకు పంచి పెట్టెను.

అరేబియన్ల సింధ్ దండయాత్ర ఒక "ఫలితము లేని విజయము" గానే వర్ణించబడినది. ఎందుకంటే, ఇది దేశం యొక్క అంచులను మాత్రమే తాకినది. ఖాసిం దండయాత్రకు తర్వాత సుమారు మూడు శతాబ్దములు ఆక్రమణల నుండి విరామమును పొందినది.

గజనీ మహమ్మద్

ఇదే సమయంలో మధ్య ఆసియాలోనున్న అరబ్ సామ్రాజ్యము కూలిపోయి, దాని యొక్క అనేక మాగాణములు తమను స్వతంత్ర రాజ్యములుగా ప్రకటించుకొనెను. వీటిలో సామానిద్ (Samanid) రాజ్యము ఒకటి. తర్వాత ఇది కూడా కూలిపోయి అనేక స్వతంత్ర రాజ్యములు ఉద్భవించినవి. సామానిద్ రాజ్యంలో ఖురసన్ గవర్నర్‌గా నున్న తురుష్క బానిస అయిన అలాప్తిజిన్, 963లో తూర్పు ఆఫ్ఘనిస్థాన్‌లో నున్న గజనీ నగరమును ముట్టడించి, ఒక స్వతంత్ర రాజ్యమును స్థాపించెను. ఆ తర్వాత కొంతకాలానికే అలాప్తిజిన్ మరణించెను. అతని వారసులుగా వచ్చిన ముగ్గురూ అసమర్థులగుటచేత; ప్రభువులు (nobles) సబుక్తజిన్‌ను సింహాసనంపై కూర్చోబెట్టిరి.

భారతదేశములో ఇస్లాం సామ్రాజ్యమును దక్షిణ దిశగా విస్తరించుటకు సబుక్తజిన్ చర్యలు చేపట్టెను. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన షాహి రాజు జయపాలుని ఓడించి, ఆ మాగాణమును పాలించు బాధ్యతను తన పెద్ద కొడుకు అయిన గజనీ మహమ్మద్‌కు అప్పగించెను. 997 వ సం॥ సబుక్తజిన్ మరణించిన సమయములో గజనీ మహమ్మద్ ఖురసన్‌లో ఉండెను. దీనివలన, సబుక్తజిన్ యొక్క చిన్న కొడుకు ఇస్మాయిల్ వారసునిగా ప్రకటించబడెను. తర్వాత, తన సోదరుడు ఇస్మాయిల్‌ను ఓడించి, 27 సంవత్సరముల వయస్సు గల గజనీ మహమ్మద్ సింహాసనమును అధిష్టించెను. గజనీ మహమ్మద్ పదవి స్వీకరణను అంగీకరించిన ఖలీఫా, గజనీకి ఒక రాచరిక "అంగీ" ని బహుమతిగా పంపిస్తూ, యామిని – ఉద్ – దౌలా (సామ్రాజ్యము యొక్క కుడి చేయి) బిరుదమును ప్రదానం చేసెను.

> అరబ్బులు మరియు ఇరానియన్లు భారతదేశమును "హింద్" అనియు, భారతీయులను "హిందువులు" అనియు పేర్కొనిరి. కానీ, భారతదేశములో ఇస్లాం మతము ఉద్భవించిన తర్వాత "హిందు" అను పదము ఇస్లామేతర భారతీయులందరినీ సూచించుటకు వాడబడెను.

11th_History_Telugu_Medium_Unit_10.indd 164 28-02-2023 14:34:20

గజనీ మహమ్మద్ యొక్క సైనిక దండయాత్రలు

గజనీ మహమ్మద్ తన 32 సంవత్సరముల పాలనాకాలంలో భారతదేశముపై 17 సార్లు దండయాత్ర చేసెను. అధిక సంపదలను కలిగిన దేవాలయములను దోపిడీ చేయడమే అతని యొక్క ముఖ్య ఉద్దేశము అయినను, దేవాలయములను ధ్వంసము చేయడం, విగ్రహములను పగులగొట్టడం వంటి సంఘటనలు జరిగినవి. దీనిని గజనీ మహమ్మద్ సైనికులు తమ దైవము యొక్క అజేయమైన శక్తి ఫలితముగా భావించిరి. ఇతర మతస్తులను సంహరించుట, వారి ప్రార్థనా స్థలములను నాశనము చేయుటలో గజనీ మహమ్మద్ సైన్యం యొక్క మతోన్మాదం బహిర్గతమగుచున్నది. అయితే, ప్రజలను ఇస్లాంలోకి మత మార్పిడి చేయుటకు అతడు ఏ విధమైన ప్రయత్నము చేయలేదు. తమ ప్రాణమును, ఆస్తులను కాపాడుకొనుటకు ముస్లిములుగా మారినవారు కూడా, గజనీ మహమ్మద్ దండయాత్ర ముగింపునకు వచ్చిన తర్వాత తమ మాతృమతములోకి తిరిగివెళ్ళిరి.

షాహి పాలకుడు ఆనందపాలుని ఓడించిన గజనీ మహమ్మద్, తర్వాత పంజాబును దాటి సింధు–గంగా మైదానములోనికి చొచ్చుకొనిపోయెను. కనోజ్‌ను చేరుటకు ముందు మధురపై దాడి చేసెను. తర్వాత గజనీ మహమ్మద్ 1025లో గుజరాత్ సముద్ర తీరములో నున్న దేవాలయ నగరమైన సోమనాథపురము మీద దాడిచేసి దోచుకొనెను. సోమనాథపుర దేవాలయ దోపిడీని గురించి ప్రస్తావించిన బ్రిటిష్ వలసవాద మరియు భారతదేశ జాతీయవాద చరిత్రలు గజనీ మహమ్మద్‌ను ఒక దోపిడీదారునిగా చిత్రించినవి. గజనీ యొక్క ఈ దోపిడీలను, మతాధిక్యమునకు సంబంధించినవి అని చెప్పడం కంటే, రాజకీయ మరియు ఆర్థిక స్వభావమును కలిగినవని చెప్పడమే సరైనది అని చాలామంది చరిత్రకారులు వాదించుచున్నారు. మధ్యయుగ భారతదేశములో ప్రార్థనా స్థలములను నాశనము చేయుట, దైవ విగ్రహములను ధ్వంసము చేయుట వంటి చర్యలు ఒకరి అధికారమును బహిరంగపరచునవిగానే భావించబడెను. గజనీ మహమ్మద్ యొక్క సైనిక దాడులు మరియు అతని చర్యలు అటువంటివే అగును.

గజనీ మహమ్మద్ దోపిడీ చేసిన సంపద అతని పెద్ద సైన్యమును పోషించుటకు అవసరమైనది గానే ఉండెను. తురుష్కుల సైన్యము అనునది నిరంతరమైన మరియు వృత్తి నైపుణ్యము పొందిన సైన్యము అగును. అది ఉన్నతమైన విలువిద్య వీరుల సమూహమును కేంద్రముగా చేసుకొని నిర్మించబడినది. వీరందరూ డబ్బుకు కొనుగోలు చేయబడిన బానిసలు. వీరికి శిక్షణనిచ్చి ఆయుధములు ఇవ్వబడినవి. భారతదేశములోని హిందూ రాజ్యాలందు మరియు ఇరాన్‌లోని ముస్లిం రాజ్యాల నుండి కొల్లగొట్టబడిన సంపద నుండి వీరికి జీతము ఇవ్వబడినది.

ఈ దాడుల్లో కొల్లగొట్టబడిన సంపదను గురించి పర్షియన్ ఆధారములు అతిశయోక్తి వాదనలు చేసినవి. ఉదాహరణకు 1029లో రే (Ray) అను ఇరాన్ నగరమును కొల్లగొట్టినందువలన గజనీ మహమ్మద్‌కు 5,00,000 దినార్లు విలువచేసే నగలు, 2,60,000 దినార్లు విలువ చేసెడి నాణెములు, 30,000 దినార్లు విలువచేసే బంగారు మరియు వెండి పాత్రలు లభించినట్లు పేర్కొనబడినది. ఇదే విధముగా, సోమనాథపురమును (1025) కొల్లగొట్టినందువలన 20 మిలియన్ల దినార్లు విలువ చేసే వస్తువులు గజనీ మహమ్మద్‌కు లభించినట్లు నమ్మబడుచున్నది. చరిత్రకారుడు రోమిలా థాపర్, "సోమనాథపురము దండయాత్ర గురించిన ఆధారములు 13వ శతాబ్దమునకు తర్వాతి అరబ్బు క్రానికల్స్ (రికార్డులు) నుండి లభించుచున్నవి. కానీ, సమకాలిక జైనమతం దీనిని ధృవీకరించుటలేదు" అని పేర్కొనెను. "ఈ విధమైన ఆకస్మిక సైనిక దాడులు మరియు దోపిడీలు ఆర్థిక, మత వ్యతిరేకతను కలిగినవే తప్ప, జాతి వివక్ష స్వభావమును కలిగినవి కావు. సమకాలీన యుద్ధ విధానాల ద్వారా ఏర్పడిన భారీ వినాశనమును, మధ్య యుగ పాలకుల దోపిడీ విధానమును అవి బహిర్గతము చేయుచున్నవి" అని పేర్కొనెను.

గజనీ మహమ్మద్ మరణించిన తర్వాత గజనీ వంశానికి చెందిన వారసుల మధ్య (సోదరులు, దాయాదులు మరియు మేనమామలు) వారసత్వ ఘర్షణలు చెలరేగెను. అయినను, 42 సంవత్సరములకంటే అధికముగా పాలించిన సుల్తాన్ ఇబ్రహీమ్, 17 సంవత్సరములు పాలించిన అతని కుమారుడు మసూద్ వంటివారు దీనికి మినహాయింపుగా ఉండిరి. ఉత్తరమున ఘోరీల

11th_History_Telugu_Medium_Unit_10.indd 165 28-02-2023 14:34:20



సోమనాథ దేవాలయము

నుండి, పడమర సెల్‌జుక్ తురుష్కుల నుండి గజనీ వంశమునకు నిరంతర ముప్పు వుండెను. ఇది సామ్రాజ్యమునకు భారీ వినాశనాన్ని కలిగించినది. దీని వలన, గజనీ వంశము యొక్క తరువాతి పాలకులు లాహోర్ ప్రాంతములో మాత్రమే అధికారము చెలాయించుటకు వీలయ్యెను. ఇది కూడా 30 సంవత్సరములు మాత్రమే కొనసాగెను. 1186లో ఘోరీ పాలకుడు ముయిజ్ – ఉద్ – దిన్ మహమ్మద్ పంజాబు మీద దాడిచేసి లాహోర్‌ను ఆక్రమించుకొనెను. గజనీ వంశములోని చివరి పాలకుడు ఖురవ్ షా 1192లో ఖైదు చేయబడి, చంపబడెను. అతని మరణముతో గజనీ సామ్రాజ్యము అంతమయ్యెను.

గణిత శాస్త్రవేత్త, తత్వవేత్త, ఖగోళ శాస్త్రవేత్త మరియు చరిత్రకారుడు అయిన అల్ – బెరూని గజనీ మహమ్మద్‌తో కలిసి భారతదేశమునకు వచ్చెను. ఇతడు 'కితాబ్–ఉల్–హింద్' అను గ్రంథమును రచించుటకు ముందు సంస్కృతమును నేర్చుకొనెను. హిందు మత గ్రంథములను మరియు తాత్విక గ్రంథములను అధ్యయనము చేసెను. యూక్లిడ్ యొక్క గ్రీకు గ్రంథమును కూడా సంస్కృతములోనికి అనువాదించెను. ఆర్యభట్ట రచించిన గొప్ప గ్రంథమైన ఆర్యభట్టీయమును (భూమి తన కక్ష్యలో తిరుగుట వలన రాత్రి, పగలు ఏర్పడును వంటి సమాచారమును కలిగిన గ్రంథము) పాశ్చాత్య దేశములకు పరిచయం గావించెను. ఇతడు భారతదేశమునకు మరియు ప్రపంచములోని ఇతర దేశములకు మధ్య "సాంస్కృతిక వారధిగా" ఉండెను.

ఘోరీ మహమ్మద్

గజనీ చేపట్టిన దండయాత్రలు దోపిడీని లక్ష్యముగా కలిగియుండినవి. దీనిని విస్తరించి నిరంతరంగా కొల్లగొట్టిన సంపదను భద్రపరచి ఉంచడానికి అనుగుణంగా సైనిక దుర్గములను (garrisons) ఘోరీలు స్థాపించిరి. ఘోరీ మహమ్మద్ తాను ఆక్రమించుకొన్న భూభాగములలో పెట్టుబడులు పెట్టెను. 1180 మరియు 1190లలో ఆధునిక పంజాబు, సింధు, హరియానా మాగాణములందు అతడు సైనిక దుర్గాలను స్థాపించెను. త్వరలోనే ఈ సైనిక స్థావరములు, సైన్యములో చేరే అవకాశము కొరకు ఎదురుచూచుచున్న కిరాయి సైనికులను ఆకర్షించినవి. ఈ కిరాయి సైనికులు సుల్తాన్ రాజ్యము యొక్క ఆర్థిక, సైనిక వ్యవహారములను నిర్వహణ చేయు పనిలో నియమించబడిరి. ఉత్తర భారతదేశములో 1190 నుండి సుల్తానుల సైన్యాధికారులు ఉన్నత సైనిక తరగతి నుండి తీసివేయబడిరి. యుద్ధ విద్యలోను మరియు పాలనలోను శిక్షణ పొందిన ఈ బానిసలు నేలతోను, వ్యవసాయ క్షేత్రముతోను, శ్రమతోను సంబంధము గల బానిసలకు భిన్నముగా ఉండిరి. ప్రారంభంలో ఉచ్, లాహోర్, ముల్తాను అనునవి ముఖ్యమైన అధికార కేంద్రములుగా పరిగణింపబడినవి. 1175లో ముల్తాను మీద దండయాత్ర చేసిన ఘోరీ మహమ్మద్, దానిని ఇస్మాయిలి పాలకుని నుండి స్వాధీనపరచుకొనెను. ఉచ్ కోట కూడా పోరాటము లేకుండా స్వాధీనమయ్యెను. గుజరాత్ చాళుక్యులు మౌంట్ అబు వద్ద ఘోరీ మహమ్మద్‌కు ఒక ఘోరమైన ఓటమిని కలిగించిరి (1179). ఈ ఓటమి తర్వాత ఘోరీ మహమ్మద్ తన దండయాత్ర క్రమమును మార్చి, సింధ్ మరియు పంజాబులో తన అధికారమును పదిలపరచుకొనెను.



ఘోరీ మహమ్మద్
(ఆధునిక చిత్రణము)

పృథ్వీరాజ్ చౌహాన్

అజ్మీర్ చౌహాన్‌లకు చెందిన సైనిక స్థావరమగు తబర్‌హిందా (భటిండా) కోటపై మహమ్మద్ ఘోరీ దాడి చేసెను. అజ్మీర్ పాలకుడు పృథ్వీరాజ్ చౌహాన్

11th_History_Telugu_Medium_Unit_10.indd 166 28-02-2023 14:34:21

తబర్‌హిందా వద్ద ఘోరీ మహమ్మద్‌ను 1191వ సం॥ మొదటి తరైన్ యుద్ధములో ఎదుర్కొనెను. ఈ యుద్ధములో పృథ్వీరాజ్ చౌహాన్ ఒక సంపూర్ణ విజయమును సాధించెను. కానీ, ఇది ఒక సరిహద్దు పోరాటముగానే పరిగణింపబడినందువలన అక్కడ తన స్థానాన్ని పదిరపరచుకొనలేదు. ఘోరీలు మరలా దాడి చేయగలరని అతడు ఊహించలేదు. తరైన్ యుద్ధములో మహమ్మద్ ఘోరీ గాయపడెను. ఒక అశ్వసైనికుడు అతనిని ఒక సురక్షితమైన స్థలమునకు తీసుకొని పోయెను. పృథ్వీరాజ్ చౌహాన్ అంచనాలకు విరుద్ధముగా, తర్వాతి సంవత్సరములో (1192) మహమ్మద్ ఘోరీ అజ్మీర్ మీద మళ్ళీ దండయాత్ర చేసెను. ఘోరీ సామర్థ్యమును పృథ్వీరాజ్ చౌహాన్ తక్కువగా అంచనా వేసెను. ఘోరీకి వ్యతిరేకముగా ఒక చిన్న సైన్యమునకు నాయకత్వము వహించి యుద్ధము చేసెను. ఈ రెండవ తరైన్ యుద్ధములో పృథ్వీరాజ్ ఓడిపోయెను. చివరికి పట్టుబడెను. ఈ యుద్ధము భారతదేశ చరిత్రలో ఒక మలుపు లాంటిది. యుద్ధములో గెలుపొందిన ఘోరీ, మళ్ళీ అజ్మీర్ పాలనను పృథ్వీరాజ్‌కే అప్పగించెను. తర్వాత రాజద్రోహ నెపముతో అతనిని చంపివేసెను. తన విశ్వసనీయ జనరల్ అయిన కుతుబ్-ఉద్-దిన్ ఐబక్‌ను భారతదేశమునందు తనకు సామంతునిగా (ప్రతినిధిగా) నియమించెను.



పృథ్వీరాజ్ చౌహాన్
(ఆధునిక చిత్రణము)

కనోజ్ పాలకుడు జయచంద్ర

కనోజ్ పాలకుడు జయచంద్రతో యుద్ధము చేయుటకు మహమ్మద్ ఘోరీ మళ్ళీ భారత దేశమునకు వచ్చెను. ఘోరీకి వ్యతిరేకముగా జరిగిన యుద్ధములో రాజపుత్ర నాయకులు ఎవ్వరూ జయచంద్రను ఆదరించలేదు. వారు పృథ్వీరాజ్ పక్షమున నిలిచిరి. జయచంద్ర కుమార్తె సంయుక్తను పృథ్వీరాజ్ అపహరించినందువలన, వీరిద్దరి మధ్య శత్రుత్వము ఏర్పడెను. దీనివలన వేరుగా నిలబడిన జయచంద్రను సులభముగా ఓడించిన మహమ్మద్ ఘోరీ, అపారమైన సంపదతో తిరిగివెళ్ళెను. మార్గ మధ్యములో సింధు నదీ తీరమునందు బసచేసిన సమయములో గుర్తు తెలియని వ్యక్తులచే చంపబడెను.

రాజపుత్ర రాజ్యములు (Rajput Kingdoms)

10వ శతాబ్ద ప్రారంభములో రెండు బలమైన రాజపుత్ర రాజ్యములైన గుర్జార ప్రతీహారులు మరియు రాష్ట్రకూటులు తమ అధికారమును కోల్పోయినవి. తోమర్ (ఢిల్లీ), చౌహాన్ (రాజస్థాన్), సోలంకి (గుజరాత్), పరమర్ (మాళ్వా), గడవాలా (కనోజ్), చందేలా (బుందేల్ ఖండ్) మొదలగునవి ఉత్తర భారతదేశములోని ముఖ్యమైన పాలక రాజ వంశములు అగును. ప్రముఖ చౌహాన్ వంశ పాలకులు విగ్రహరాజ మరియు పృథ్వీరాజ్, పరమర రాజ వంశమునకు చెందిన భోజ, గడవాలా పాలకుడు జయచంద్ర, చందేలులకు చెందిన యశోవర్మన్, కీర్తివర్మన్ మొదలగు వారందరూ సమర్థవంతులగు రాజపుత్ర రాజులుగా ప్రఖ్యాతి గాంచిరి. రాజపుత్ర వంశీయులు సహజంగానే ధైర్యసాహసాలు నిండిన సమరాంగణ వీరులు. తురుష్కులు మరియు రాజపుత్రులు ఉపయోగించిన ఆయుధములో చిన్న తేడా మాత్రమే ఉండెను. కానీ, సైనిక క్రమశిక్షణలోను, శిక్షణలోను రాజపుత్రులు అలసత్వమును ప్రదర్శించిరి. అదే సమయములో పరిస్థితులకు తగినట్లు వ్యూహ రచన చేయుటలో తురుష్కులు ఆరితేరియుండిరి. తురుష్కుల అశ్వదళము భారతీయుల అశ్వదళము కంటే మెరుగ్గా ఉండెను. రాజపుత్ర సైన్యము గజదళముపై అధికముగా ఆధారపడెను. ఏనుగులతో పోల్చినపుడు, గుర్రములు అనేక రెట్లు వేగమును కలిగియున్నవి. ఇది యుద్ధములో తురుష్కులకు అనుకూలముగా మారినది. కావున, వారు యుద్ధములో శత్రువులను సులభముగా ఓడించిరి.

లక్ష్మణుని దేవాలయము, విశ్వనాథుని దేవాలయము మరియు కందరియ మహాదేవుని దేవాలయములతో కూడిన ప్రపంచ ప్రసిద్ధ ఖజురహో ఆలయ సముదాయము ఖజురహో నుండి పాలన సాగించిన బుందేల్ ఖండ్ చందేలులచే నిర్మించబడినది.

11th_History_Telugu_Medium_Unit_10.indd 167 28-02-2023 14:34:21

10.2 బానిస వంశము (The Slave Dynasty)

మహమ్మద్ ఘోరీ మరణము తర్వాత అధికారము చేపట్టుట కొరకు పలువురు పోటీపడిరి. వారిలో ఒకరు కుతుబ్-ఉద్-దిన్ ఐబక్. ఇతడు ఢిల్లీలో సింహాసనమును అధిష్టించెను. కానీ, అతని మామ ఇల్‌దిజ్ తర్వాతి పది సంవత్సరముల వరకు ఐబక్ పాలనకు ఒక ముప్పుగానే ఉండెను. బానిస వంశములోని ముగ్గురు ముఖ్యమైన పాలకులు - కుతుబ్-ఉద్-దిన్ ఐబక్, ఇల్టుమిష్ మరియు బాల్బన్.

బానిస వంశమును "మమ్లక్" వంశము అని కూడా పిలుతురు. "మమ్‌లక్" అను పదమునకు "ఆస్తి (property) అని అర్థము". "మమ్‌లక్" అను పదమునకు అరబిక్ భాషలో "బానిస హోదా" అని అర్థము.

కుతుబ్-ఉద్-దిన్ ఐబక్ (1206-1210)

కుతుబ్-ఉద్-దిన్ ఐబక్ చిన్న వయసులోనే గజనీలో సుల్తాన్ మహమ్మద్ ఘోరీకి ఒక బానిసగా విక్రయించబడెను. అతని సామర్థ్యమునకు మరియు విధేయతకు ఆకర్షితుడైన మహమ్మద్ ఘోరీ, భారతదేశములో తాను జయించిన ఒక మాగాణమునందు అతనికి గవర్నర్ బాధ్యతను అప్పగించెను. బీహార్ మరియు బెంగాల్‌ను జయించుటలో ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన మహమ్మద్ బిన్ భక్తియార్ ఖిల్జీ అనబడు ఒక తురుష్క జనరల్ కుతుబ్-ఉద్-దిన్ ఐబక్‌కు సహాయపడెను. కుతుబ్-ఉద్-దిన్ ఐబక్ నాలుగు సంవత్సరములు (1206-1210) పాలించెను. అతడు బుద్ధిశాలి మరియు నిజాయితీ కల్గిన పాలకుడు. 1210వ సం॥ లాహోర్‌లో చౌగాన్ (Horse polo) ఆట ఆడు సమయములో జరిగిన విపత్తు వలన మరణించెను.

ప్రసిద్ధి చెందిన నలందా బౌద్ధ విశ్వవిద్యాలయమును సైనిక స్థావరముగా పొరపాటుపడి భక్తియార్ ఖిల్జీ ధ్వంసం చేసెనని ఆరోపించబడెను. చైనా యాత్రికుడు హుయాన్ త్సాంగ్ తన యాత్రాగ్రంథములో నలందా గురించి వివరముగా తెలిపియున్నారు. నలందా విశ్వవిద్యాలయ గ్రంథాలయంలో వ్యాకరణము, సాహిత్యము, తర్కము, ఖగోళశాస్త్రము మరియు వైద్యశాస్త్రానికి సంబంధించిన వందల వేలకొలది రాతప్రతులు మరియు గ్రంథములు తురుష్కుల దాడులలో మాయమైనవి.

ఇల్టుమిష్ (1211-1236)

తురుష్క జాతికి చెందిన షమ్స్-ఉద్-దిన్ ఇల్టుమిష్ (1211-1236) కుతుబుద్దీన్ యొక్క బానిస. ఇల్టుమిష్ వర్గానికి చెందిన ఉన్నత బానిసలు అనేకమంది తురుష్క మరియు మంగోలియా సంతతికి చెందినవారు. వారిని బుఖారా, సమర్ ఖండ్ మరియు బాగ్దాద్ వంటి వాణిజ్య కేంద్రముల నుండి వర్తకులు ఢిల్లీకి తీసుకొనివచ్చిరి. అయినను, వీరందరికీ ఇల్టుమిష్ తురుష్క పట్టములను ఇచ్చెను. తన యొక్క ఉన్నత జాతికి చెందిన సైనిక బానిసల ((*Bandagan*) బండగన్) మీదనే అతడు నమ్మకమును కలిగివుండెను. దూరముగానున్న ప్రాంతములకు వారినే గవర్నర్లుగాను మరియు జనరల్‌లుగాను నియమించు ఆచారమును పాటించెను. అదే సమయంలో మంగోలియా జాతికి చెందిన అనుభవజ్ఞులైన సైనికాధికారులు ఉత్తర భారతదేశములోనికి వలస వచ్చిననూ, తన పాత సంప్రదాయమును ఇల్టుమిష్ మార్చుకొనలేదు.

కుతుబుద్దీన్‌కు బానిస మరియు అల్లుడు అయిన షమ్సుద్దీన్ ఇల్టుమిష్, కుతుబుద్దీన్ ఇబెక్ కుమారుడైన ఆరంషాను పాలనకు రాకుండా చేసి తానే ఢిల్లీ సింహాసనమును అధిష్టించెను. తన పాలన కాలములో అతడు గ్వాలియర్, రణతంబోర్ (Ranthambor), అజ్మీర్, జలోర్ మొదలగు ప్రాంతములలో రాజపుత్రుల మధ్య నెలకొన్న అంతర్గత కలహాలను అంతమొందించెను. లాహోర్‌లోను మరియు ముల్తానులోను "నజీరుద్దీన్ ఖుబాచ్చా" సవాలును ఎదురించి విజయము సాధించెను. బెంగాల్ గవర్నర్ అలివర్దన్ (Alivardan) కుట్రకేసును త్రోసిపుచ్చెను. మంగోలియా చెంఘిజ్‌ఖాన్‌కు, మధ్య ఆసియాలో ఖ్వారీజ్‌మీ షా జలాలుద్దీన్‌కు మధ్య శత్రుత్వము ఉండెను. జలాలుద్దీన్ ఇల్టుమిష్ సహాయమును కోరెను. ఇల్టుమిష్ అతనికి సహాయపడుటకు నిరాకరించెను. జలాలుద్దీన్‌ను అతడు ఆదరించియున్నచో భారతదేశ

11th_History_Telugu_Medium_Unit_10.indd 168 28-02-2023 14:34:21

రజియా సుల్తానా (1236-1240): ఈమె ఇల్టుమిష్ యొక్క కుమార్తె. రజియా సింహాసనమును అధిష్టించుటకు తురుష్క ప్రభువులు తీవ్ర వ్యతిరేకతను తెలియజేసిరి. వీరు సృష్టించిన అనేక అడ్డంకులను ఎదుర్కొని రజియా సింహాసనమధిష్టించెను. మొరాకో దేశమునకు చెందిన యాత్రికుడు ఇబిన్ బటుటా (Ibn Battuta) ప్రకారము " గుఱ్ఱము మీద పురుషులు స్వారీ చేయు విధముగా, చేతిలో విల్లు బాణముతో పరివారము తను చుట్టూ ఉండగా రజియా గుఱ్ఱము మీద స్వారీ చేసెను". ఆమె తన ముఖమును పరదాతో కప్పలేదు. కానీ, ఆమె మూడున్నర సంవత్సరములు మాత్రమే పరిపాలించెను. జలాలుద్దీన్ యాకుత్ అను ఒక అబిసీనియన్ బానిసను ఆమె గుఱ్ఱపు లాడా విభాగమునకు అధికారిగా (అమీర్-ఇ-అఖుర్) ఉన్నత పదవిలో నియమించెను. ఇది తురుష్క ప్రభువులకు కోపము తెప్పించెను. యాకుత్‌కు రాణి రజియాకు మధ్య గల సాన్నిహిత్యమును ఎక్కువగా చూపి, ప్రభువులు ఆమెను పదవి నుండి దించుటకు ప్రయత్నించిరి. రజియాకు ప్రజల మద్దతు ఉన్నందువలన ఢిల్లీలో ఆమెను ఏమీ చేయుటకు వీలుకాలేదు. దక్షిణ పంజాబులో తిరుగుబాటు చేసిన గవర్నర్ అల్తూనియాను శిక్షించుటకు ఆమె చర్యలు చేపట్టిన సందర్భమును కుట్రదారులు ఉపయోగించుకొని ఆమెను పదవి నుండి తొలగించిరి.

బండగన్ అనునది "బండా" అను పదము యొక్క బహువచనము. ఈ పదమునకు సైనిక బానిస అని అర్థము. సైనిక అనుభవము, రాజుతో సాన్నిహిత్యము మరియు విశ్వాసము మొదలగు అంశాల ఆధారముగా వారు వర్గీకరింపబడిరి. ఈ విశ్వాసము వారు గవర్నర్లుగాను మరియు సైనిక అధికారులుగాను నియమింపబడుటకు మార్గము చూపెను. ఉత్తర భారతదేశములోని "ఘోరీద్ బండగన్" మొయుజుద్దీన్ ఘోరీ యొక్క బానిసలు అగుదురు. ఈ బానిసలకు సొంత సామాజిక గుర్తింపు లేదు. కావున, వారి యజమానులు వారికి క్రొత్త పేర్లను పెట్టిరి. "నిస్బా" అను పదమును కలిగిన ఆ పేర్లు వారి సామాజిక లేక ప్రాదేశిక గుర్తింపును సూచించినవి. బానిసలు తమ యజమానుల యొక్క నిస్బాను (nisba) కలిగియుండిరి. అందువలన మొయుజుద్దీన్ బానిస మొయుజ్ అను నిస్బాను కలిగివుండును. సుల్తాన్ షమ్ సుద్దీన్ ఇల్టుమిష్ యొక్క బానిస "షమ్సి బండగన్" అని పిలువబడెను.

చరిత్ర ఎంతో మార్పు చెందియుండును. మంగోలులు భారతదేశమును సులభముగా నాశనము చేసియుందురు. ఢిల్లీలో 243 అడుగుల ఎత్తు గల "కుతుబ్ మినార్" అను ఒక విజయ గోపుర నిర్మాణమును పూర్తి చేయుటలోను, సుల్తాను పాలన కాలములో రెండు ప్రాథమిక నాణెములయిన రాగి మరియు వెండి (*tanka*) టంకాలను పరిచయము చేయుటలోను, ఇల్టుమిష్ పాలన ఘనత సాధించింది.

బానిస వంశీయులు బలహీనులగుటచే, ఇల్టుమిష్ మరణము తరువాత అతని వారసులు సింహాసనమును అధిష్టించుటకు అనుకూలత లేకుండెను. పది సంవత్సరముల కాలంలోనే ఒక కొడుకు, ఒక కుమార్తె (సుల్తాన రజియా) మరొక కొడుకు, ఒక మనువడు మొదలగు అనేకమంది పాలనకు వచ్చిరి. చివరికి అతని కనిష్ట పుత్రుడు సుల్తాను నజీర్-అల్-దీన్ మహ్మమద్ - II (1246-1266) రాజయ్యెను. ఇల్టుమిష్ యొక్క వారసులు తమ తండ్రిచే నియమింపబడిన గవర్నర్‌లు మరియు సైనికాధికారులకు వ్యతిరేకముగా పోరాడిరి. పైస్థాయి ప్రభువులు అయిన వారు తరచుగా ఢిల్లీ రాజకీయములలో జోక్యము చేసుకొనిరి. ఇల్టుమిష్ వారసులకు నిబంధనలు (కట్టుబాట్లు) విధించిరి. పైస్థాయి రాజ కుటుంబ బానిసలకు బదులుగా (*bandagan-i-khas*) క్రిందిస్థాయి బండగన్‌లను నియమించినను, వారికంటే ముందే అధికారము చెలాయించినవారు సర్వాధికారము గల, ఏక చక్రాధిపత్య సుల్తాన్ పాలన గురించి పాలకులు కలిగి ఉండాల్సిన దూరదృష్టిని కలిగియుండలేదు.

తూర్పున లక్నోవతి (ఆధునిక బెంగాల్), పడమర పంజాబు మరియు సింధూ మాగాణములలో నియమించబడిన బానిస గవర్నర్లు ఢిల్లీ నియంత్రణ నుండి వైదొలగి స్వతంత్ర రాజ్యములుగా ప్రకటించుకొనిరి. ఢిల్లీ సుల్తాను యొక్క ప్రధాన భూభాగాలలో (ఢిల్లీ మరియు దాని చుట్టు గల ప్రాంతములు) బానిస గవర్నర్లు తమను ఏకీకృతం చేసుకొని, తమ ఇరుగు పొరుగు రాజులతో పొత్తు పెట్టుకొని, సుల్తాను జోక్యమును నిరోధించిరి. షంషీ బండగన్‌కు మరియు ఢిల్లీ సుల్తానులకు మధ్య రెండు

11th_History_Telugu_Medium_Unit_10.indd 169 28-02-2023 14:34:21

దశాబ్దములపాటు సంఘర్షణలు ఏర్పడెను. దీని తరువాత 1254లో వాయువ్యంలోని "షివాలిక్" భూభాగముల సర్వసేనాధిపతిగా ఉండిన ఉలుఘ్ ఖాన్ ఢిల్లీని స్వాధీనము చేసుకొనెను. ఉలుఘ్ఖాన్ ఇల్టుమిష్ పాలనలో ఒక యువ బానిసగా ఉండెను. అతడు రాజ అధికార ప్రతినిధి అను అర్థము నిచ్చు నయిబ్-ఇ-ముల్క్ (*na'ib-i mulk*) అను బిరుదును పొంది ఉండెను. తరువాత 1266లో సుల్తాన్ ఘియాజ్ ఉద్దీన్ బాల్బన్ అను పేరుతో ఢిల్లీ సింహాసనాన్ని స్వాధీనము చేసుకొనెను..

బాల్బన్ (1266-1287)

బాల్బన్ సుల్తాను అయిన వెంటనే ఢిల్లీ సుల్తాను రాజ్యమును అస్థిరపరచిన ప్రభువుల రాజకీయ కుట్రలు ముగింపునకు వచ్చినవి. బాల్బన్ తన అధికారమును స్థిరపరచుకొనుటకు తనను ధిక్కరించే గవర్నర్లు మరియు వారి స్థానిక మిత్ర పక్షాలమీదను దాడి చేసెను. ఢిల్లీ చుట్టు ప్రక్కల వున్న ప్రాంతములలోను, అంతర్వేది (*doab*) లోను బాల్బన్ జరిపిన దాడులను భరాణి ప్రస్తావించినాడు. ఈ దాడులలో అడవులు నాశనము చేయబడినవి, క్రొత్త రహదారులు మరియు కోటలు నిర్మించబడినవి. అటవీ నిర్మూలన భూములను క్రొత్తగా సైన్యములో చేరిన ఆఫ్ఘనులకు మరియు ఇతరులకు కౌలు లేని భూములుగా (మాఫ్రూజీ) (*mafruzi*) ఇవ్వబడి పైరు చేయబడెను. వాణిజ్య రహదారులు మరియు గ్రామ సంతలను సంరక్షించుటకు నూతన కోటలు నిర్మించబడినవి.

బాల్బన్ మరియు శాంతిభద్రతలు

గంగా, యమునా నదుల మధ్య గల అంతర్వేది ప్రాంతములో శాంతిభద్రతలు క్షీణించెను. రాజపుత్ర జమీందారులు కోటలను నిర్మించి, సుల్తాను యొక్క ఆజ్ఞను ధిక్కరించిరి. వాయువ్యంలో "మేవాట్" చుట్టు గల దండకారణ్య ప్రాంతములలో "మియోలు" అనబడు ఒక ముస్లిమ్ తెగ ఎటువంటి శిక్షలకు లోనుకాకుండా దోపిడీలు చేయుచుండిరి. దీనిని ఒక సవాలుగా స్వీకరించిన బాల్బను తానే ముందుండి మేవాటీల మీద దాడులు చేసెను. అతని సైనికులు "మియోలు"ను వెంటాడి వేటాడి చంపిరి. అంతర్వేది ప్రాంతములో రాజపుత్రుల బలమైన కోటలు ధ్వంసము చేయబడినవి. అడవులు నిర్మూలించబడినవి. రహదారులను సంరక్షించుటకు మరియు తిరుగుబాటును ఎదుర్కొనుటకు ఆ ప్రాంతమంతటా ఆఫ్ఘను సైనికుల కాలనీలు స్థాపించబడినవి.

తుగ్రిల్ ఖాన్‌ను శిక్షించుటకు దాడి

బాల్బన్ తిరుగుబాట్లను క్రూరముగా అణచివేసెను. తనకు అనుకూలుడగు తుగ్రిల్ ఖాన్ అనబడు బానిసను బెంగాలు గవర్నరుగా నియమించెను. కానీ, త్వరలోనే తుగ్రిల్ ఖాన్ బహిరంగముగానే తిరుగుబాటు చేసెను. దానిని అణచివేయుటకు బాల్బన్ పంపిన అవధ్ గవర్నర్ "అమిన్ ఖాన్" పరాజయంతో వెనుతిరిగెను. దీనివలన కోప్పడిన బాల్బన్ ఇంకనూ రెండు సైనిక దళములను పంపగా, అవి కూడా ఓటమి చెందినవి. ఏర్పడిన ఎదురుదెబ్బల వలన అవమానము పొందిన బాల్బన్ తానే బెంగాలుకు వెళ్ళెను. బాల్బన్ సమీపించుటను విన్న తుగ్రిల్ ఖాన్ పారిపోయెను. బాల్బన్ అతనిని వెంబడించి మొదట లక్నోకు తరువాత త్రిపురకు వెళ్ళెను. అక్కడే బాల్బన్ సైనికులు తుగ్రిల్ ఖాన్‌ను పట్టుకొని హత్యచేసిరి. తరువాత బెంగాలు గవర్నరుగా బాల్బన్ కొడుకు "బుగ్రాఖాన్" నియమించబడెను. బాల్బను మరణము తరువాత బుగ్రాఖాన్ ఒక స్వతంత్ర రాజ్యమును స్థాపించెను. కానీ, ఇతడు ఢిల్లీ సింహాసనమును కోరలేదు. దీనివలన ఢిల్లీలో నాయకత్వ సంక్షోభము ఏర్పడెను. దీనికితోడు అతని కుమారుడు "కైకుబాద్" (Kaiqubad) వేశ్యాలోలుడై, భోగలాలసత్వంలో మునిగిఉండెను.

మంగోలుల బెదిరింపులకు వ్యతిరేకముగా చేపట్టిన చర్యలు

మంగోలుల బెదిరింపులను ఎదుర్కొను విధముగా బాల్బన్ తన సైన్యమును బలోపేతము చేసెను. బటిండా, సునమ్ మరియు సుమనా ప్రాంతములలోనున్న కోటలలో అదనపు దళములను ఏర్పాటు చేసి బలోపేతము చేసెను. అదే సమయములో ఇరాన్ యొక్క మంగోలు వైశ్రాయి మరియు చెంఘిజ్ ఖాన్ మనవడగు హులగుఖాన్‌తో మంచి సంబంధాన్ని కొనసాగించడానికి అతడు ప్రయత్నము చేసెను. 'సట్లేజ్‌ను దాటి ముందుకు రాము' అనే వాగ్దానమును మంగోలియన్ల నుండి పొందుటలో బాల్బన్ విజయము సాధించెను. 1259లో ఢిల్లీకి ఒక

11th_History_Telugu_Medium_Unit_10.indd 170 28-02-2023 14:34:21

మంగోలు అను పదము మధ్య ఆసియాలో మంగోలియా భాషను మాట్లాడు అన్ని సంచార జాతులను సూచించును. 12వ శతాబ్దములో వారు చెంఘిజ్‌ఖాన్ నాయకత్వములో ఒక పెద్ద రాజ్యమును స్థాపించిరి. నవీన రష్యా యొక్క అత్యధిక భాగము, చైనా, కొరియా, ఆగ్నేయాసియా, పర్షియా, ఇండియా, మధ్యతూర్పు దేశములు మరియు తూర్పు ఐరోపా మొదలగు ప్రాంతములు చెంఘిజ్ ఖాన్ ఆధీనములో ఉండెను. వేగవంతమైన గుర్రములు, అద్భుతమైన అశ్వదళము యొక్క యుద్ధ వ్యూహములు, నూతన సాంకేతిక పరిజ్ఞానము మరియు మార్పు రాజకీయములలో చెంఘిజ్‌ఖాన్ యొక్క నైపుణ్యము మంగోలియన్ల విజయమునకు కారణములుగా ఆపాదించబడినవి.

సుహృద్భావ బృందమును (goodwill mission) పంపి హులగుఖాన్ ఈ సంజ్ఞను ప్రేరేపించెను. మంగోలియా దాడుల నుండి సరిహద్దులను కాపాడుటకు బాల్బన్ అభిమాన పుత్రుడైన మహమ్మద్ ఖాన్‌కు ముల్తాన్ గవర్నర్ బాధ్యతలు అప్పగించబడినవి. హులగుఖాన్‌తో సన్నిహిత సంబంధము ఉండిననూ, మంగోలులతో ఏర్పడిన ఒక పోరాటములో మహమ్మద్ ఖాన్ చంపబడెను. ఈ విషాదము వలన 1286లో బాల్బన్ మరణించెను.



బాల్బన్ సమాధి (న్యూఢిల్లీ)

10.3 ఖిల్జీ వంశము (1290-1320)

జలాలుద్దీన్ ఖిల్జీ (1290-1296)

బాల్బన్ కుమారుడు కైకుబాద్ రాజ్యపాలనకు అనర్హుడిగా ఉండెను. దీనివలన అతని మూడు సంవత్సరముల వయస్సు గల కుమారుడైన కైమార్స్ (Kaymars)ను సింహాసనముపై కూర్చోబెట్టిరి. సామ్రాజ్య నిర్వహణ బాధ్యతను నిర్వర్తించెడి మంత్రులు మరియు గవర్నర్‌లను నియమించుటలో ప్రభువుల మధ్య ఏకాభిప్రాయము కుదరలేదు.

దీనితోపాటు ప్రభువులు ఒకరి మీద ఒకరు కుట్రపన్నిరి. ఈ గందరగోళ పరిస్థితులలో ఒక క్రొత్త నాయకుడు, సైన్యాధిపతి అయిన మాలిక్ జలాలుద్దీన్ ఖిల్జీ ఎదురులేని వీరుడుగా ఉద్భవించెను. కైకుబాద్ పేరుతో పాలన సాగించిన జలాలుద్దీన్, అతనిని చంపుటకు ఒక అధికారిని పంపెను. తొందరలోనే జలాలుద్దీన్ అధికారికముగా సింహాసనమును అధిష్టించెను. జలాలుద్దీన్ ఒక ఆఫ్ఘను కాదు, తురుష్కుడు కాదు అనే విషయం ఆధారముగా వ్యతిరేకతను ఎదుర్కొనెను. వాస్తవముగా ఖిల్జీలు ఆఫ్ఘనిస్థాన్‌లో తురుష్క పాలన ఏర్పాటు చేయుటకు ముందే అక్కడ స్థిరపడినవారు. కాబట్టి, వారు ఆఫ్ఘనిస్థానీ తురుష్కులు. అనేక యుద్ధములలో జలాలుద్దీన్ విజయము సాధించెను. తన వృద్ధాప్యంలో కూడా మంగోలియా సమూహాలకు వ్యతిరేకముగా కవాతు నిర్వహించిన అతడు, భారతదేశములోనికి వారి ప్రవేశమును విజయవంతముగా అడ్డుకొనెను (1292).

కారా (Kara) గవర్నర్‌గా నియమింపబడిన, జలాలుద్దీన్ ఖిల్జీ యొక్క మేనల్లుడు మరియు అల్లుడైన అలా-ఉద్-దిన్ మాళ్వాపై దండెత్తి, అపారమైన సంపదను దోచుకొనెను. ఈ విజయము దక్కనులో గల యాదవరాజుల రాజధాని దేవగిరిపై దాడిచేయుటకు అతనిని ప్రేరేపించినది. ఢిల్లీకి తిరిగివచ్చిన అలా-ఉద్-దిన్ జలాలుద్దీన్‌ను హత్యచేయించి, ఢిల్లీ సింహాసనమును అధిష్టించెను.

అలా-ఉద్-దిన్ ఖిల్జీ (1296–1316)

అలా-ఉద్-దిన్ మరియు ప్రభువులు

అలా-ఉద్-దిన్ పాలనకు వచ్చిన మొదటి సంవత్సరమంతా శత్రువులను తొలగించి ఢిల్లీలో తన స్థానమును పదిలపరచుకొనెను. వెంటనే అతడు ప్రభువుల మీద ఒక స్థిరమైన పట్టు



అలా-ఉద్-దిన్ ఖిల్జీ (ఆధునిక చిత్రణము)

11th_History_Telugu_Medium_Unit_10.indd 171 28-02-2023 14:34:22

సాధించుటలో దృష్టి పెట్టెను. అనేక మంది ఉన్నత అధికారులను అతడు పదవి నుండి తొలగించెను. ముఖ్యముగా, జలాలుద్దీన్‌కు వ్యతిరేకముగా తమ విధేయతను మార్చుకొని, అవకాశవాదముతో తనతో కలిసిన ప్రభువుల మీద అతడు కఠినముగా వ్యవహరించెను.

మంగోలుల బెదిరింపులు (Mongol Threats)

మంగోలుల దాడులు అలా-ఉద్-దిన్‌కు పెను సవాలుగా మారినవి. అతని రెండవ పరిపాలనా సంవత్సరములో (1298) మంగోలులు ఢిల్లీపై విరుచుకుపడిరి. అలా-ఉద్-దిన్ పంపిన సైన్యము మంగోలులను తరిమికొట్టడంలో విజయము సాధించినది. మరుసటి సంవత్సరములో మంగోలులు మరింత సైన్యముతో మళ్ళీ దాడి చేసినపుడు ఢిల్లీ శివారు ప్రాంత ప్రజలు ఢిల్లీలోనికి పారిపోయి ఆశ్రయము పొందిరి. ఈ సమస్యను అలా-ఉద్-దిన్ కూడ ఎదుర్కొనెను. దీని పర్యవసానముగా జరిగిన పోరాటములో మంగోలులు తరిమివేయబడిరి. అయిననూ, మంగోలులు 1305వ సం॥ దోబ్ (doab) ప్రాంతము గుండా ప్రవేశించి మళ్ళీ దాడిచేసిరి. ఈసారి, మంగోలులను ఓడించిన సుల్తాను సైన్యము, అధిక సంఖ్యలో వారిని చెరపట్టి చంపివేసెను. అయినను మంగోలుల బెదిరింపులు కొనసాగినవి. చివరి ప్రధాన మంగోలియా దాడి 1307-08లో జరిగినది. మంగోలులకు లభించిన కఠినమైన ఎదురుదెబ్బ, వారిని భారతదేశంలోకి ప్రవేశించకుండా అడ్డుకొనినది.



మంగోలుల దాడి

సైనిక దండయాత్రలు (Military Campaigns)

సుల్తాను రాజ్యము తన రాజకీయ ఆశయాలను నిలబెట్టుకోవడానికి, దాని యొక్క ఉత్తర భారతదేశమందలి వ్యవసాయ వనరులను సమర్థవంతముగా ఉపయోగించుకొనుటకు వీలుకాలేదు. కొల్లగొట్టడము మరియు దోపిడీ కోసము చేసిన కనికరములేని సైనిక దాడుల ద్వారా ఇది స్పష్టమగుచున్నది. దేవగిరి (1296, 1307, 1314), గుజరాత్ (1299-1300), రణతంబోర్ (1301), చిత్తోర్ (1303) మరియు మాళ్వా (1305) మొదలగు ప్రాంతముల మీద అలా-ఉద్-దిన్ జరిపిన దాడులు, అతని సైనిక మరియు రాజకీయ అధికారమును ప్రకటించుటకు, సంపదను కొల్లగొట్టుటకు చేసినవే అగును. ద్వీపకల్పములో అతని మొదటి లక్ష్యము పశ్చిమ దక్కనులో నున్న దేవగిరి. 1307వ సంవత్సరమున దేవగిరి కోటను స్వాధీనము చేసుకొనుట కొరకు మాలిక్ కాపూర్ నాయకత్వములో ఒక పెద్ద సైన్యమును అలా-ఉద్-దిన్ పంపెను. దీని తర్వాత తెలంగాణా ప్రాంతములోనున్న వరంగల్ యొక్క కాకతీయ పాలకుడు ప్రతాప రుద్రదేవుడు 1309లో ఓడింపబడెను. 1310లో ఓటమి చెందిన హోయసల పాలకుడు మూడవ వీర భల్లాలుడు, అతని సంపదనంతటినీ ఢిల్లీ బలగాలకు అప్పగించెను.

తర్వాత మాలిక్ కాపూర్ తమిళనాడుకు బయలుదేరెను. భారీ వర్షాలు మరియు వరదలు మాలిక్ కపూర్ యొక్క పురో గమనమును అడ్డుకొన్ననూ, చిదంబరం మరియు శ్రీరంగం వంటి దేవాలయ నగరాలను, పాండ్యుల రాజధాని మధురైను దోపిడీ చేసెను. తమిళ ప్రాంతములలోనున్న ముస్లిములు మాలిక్ కాపూర్‌ను ఎదిరించి పాండ్యుల తరపున పోరాటము చేసిరి అను విషయము ఇక్కడ గుర్తించదగినది. 1311లో అపారమైన సంపదతో మాలిక్ కాపూర్ ఢిల్లీకి తిరిగి వెళ్ళెను.

అలా-ఉద్-దిన్ యొక్క స్వదేశీ సంస్కరణలు

అలా-ఉద్-దిన్ సువిశాల భూభాగములను జయించిన తర్వాత ప్రభుత్వమును స్థిరీకరణ చేయు లక్ష్యముతో విస్తృతమైన పరిపాలనా సంస్కరణలను చేపట్టెను. ప్రభువులు సేకరించి వుంచిన సంపద వారికి విశ్రాంతిని, సుల్తాను మీద కుట్రలు పన్ను అవకాశమును కల్పించునని అలా-ఉద్-దిన్ అభిప్రాయపడెను. అతడు చేపట్టిన మొదటి చర్య-సంపదను వారినుండి లాక్కోవడమే అగును. సుల్తాన్ యొక్క సమ్మతితో మాత్రమే ప్రభువుల

11th_History_Telugu_Medium_Unit_10.indd 172 28-02-2023 14:34:23

నలభై మంది బృందము (చహల్‌గని)

అర్హతలోను మరియు అధికార తరగతిలోను (rank) సుల్తానుకు తర్వాత స్థానాన్ని ప్రభువులు కల్గి ఉండిరి. పరిపాలనా నిర్వహణలో వారు ఒక నిర్ణయాత్మక పాత్రను పోషించిరి. ప్రభువులే పాలక వర్గముగానున్నను, వారు తురుష్కులు, పారశీకులు, అరబ్బులు, ఈజిప్టియన్లు మరియు భారత ముస్లిములు మొదలగు వేర్వేరు తెగలకు, ప్రాంతాలకు చెందినవారు. ఇల్టుమిష్ నలభై మంది సభ్యులతో కూడిన ఒక కమిటీని నియమించి, దాని ద్వారా వ్యక్తులను ఎన్నుకొని వారిని సైన్యములోను మరియు పౌర పరిపాలనలోను నియమించెను. ఇల్టుమిష్ మరణము తర్వాత రుక్నుద్దీన్ ఫిరోజ్‌ను సింహాసనముపై కూర్చోబెట్టాలనే ఇల్టుమిష్ కోరికను తిరస్కరించగల శక్తివంతమైన స్థాయిని ఆ నలభై మంది సభ్యుల కమిటీ పొందియుండెను. రజియా తన సంక్షేమము కొరకు అబిసీనియా బానిస యాకుత్ (Yakut) నాయకత్వములో తురుష్కేతర ప్రభువులు మరియు భారత ముస్లిం ప్రభువులతో కూడిన ఒక కమిటీని నియమించెను. అయిననూ, వారిద్దరినీ హత్య చేయదలచిన తురుష్క ప్రభువులు దీనిని తీవ్రంగా వ్యతిరేకించిరి. ఈ విధముగా రాజు యొక్క జ్యేష్ఠ కుమారుడే పాలనకు వారసుడు అనే సిద్ధాంతము లేనందువలన, సింహాసనమును దక్కించుకొనువారికి, తురుష్క ప్రభువులు మద్దతు పలికిరి. ఇది సుల్తానును ఎన్నుకొనుటకు సహాయపడింది లేక పాలనను అస్థిరపరచుటకు దోహదపడింది. ప్రభువులు అనేక సమూహములుగా ఏర్పడి, సుల్తానుకు వ్యతిరేకముగా కుట్రలు పన్నుటలో నిమగ్నమైరి. కాబట్టి, ఆ నలభై మంది సభ్యులు సుల్తాను రాజ్య స్థిరత్వమునకు ఒక పెద్ద అపాయమును ఏర్పరచును అని చెప్పి, బాల్బన్ చహల్‌గనిని రద్దు చేసెను. దీని మూలముగా "తురుష్క ప్రభువుల" ఆధిపత్యమునకు ముగింపు పలికెను. అతని ఆజ్ఞలను ధిక్కరించే ప్రభువుల భూములను స్వాధీనము చేసుకొనెను. అలా-వుద్-దిన్ ఖిల్జీ గూఢచారులను నియమించి, తురుష్క ప్రభువుల రహస్య మరియు దొంగచాటు చర్యలు ఏవైనా వున్నచో, తనవద్ద నేరుగా వచ్చి తెలియజేయునట్లు ఆజ్ఞాపించెను. వారిపై కఠినమైన చర్యలు చేపట్టెను.

కుటుంబముల మధ్య వివాహ సంబంధములు అనుమతించబడినవి. కానుకగానో, మతపరమైన దానముగానో పొంది, యాజమాన్య హక్కు కలిగియున్న గ్రామములను మళ్ళీ రాజ అధికారము మరియు నియంత్రణలోనికి తెచ్చుటకు సుల్తాను ఆజ్ఞ జారీ చేసెను. గ్రామాధికారుల వంశపారంపర్య హక్కులను తొలగించి, వారి అధికారాలకు పరిమితులు విధించెను. అవినీతి అధికారులను కఠినముగా దండించెను. మద్యపానము మరియు మత్తు పదార్థాల వాడకాన్ని నిషేధించెను.



అలా-ఉద్-దిన్ ఖిల్జీ యొక్క రాగి నాణెములు

జూదగాళ్ళు నగరము నుండి తరిమివేయబడిరి. అయినను, నిషేధ ఉల్లంఘనలు విస్తృతముగా జరిగినందువలన, సుల్తాను కట్టుబాట్లను సడలించు నిర్బంధములోనికి నెట్టబడెను. రైతుల నుండి భూమిపన్ను ప్రత్యక్షముగా వసూలు చేయబడినవి. దీనివలన గ్రామాధికారులు సాంప్రదాయముగా అనుభవిస్తూ వచ్చిన పన్ను వసూలు చేయు హక్కును కోల్పోయిరి. అలా-ఉద్-దిన్ విధించిన పన్ను ఒత్తిడి ధనికుల మీద ఉండెను. కానీ, పేదవారి మీదలేదు. తన విస్తారమైన సామ్రాజ్యములోని అన్ని ప్రాంతాల మధ్య సమాచార సాన్నిహిత్యం పెంపొందడానికి అలా-ఉద్-దిన్ తపాలా విధానమును ఏర్పాటు చేసెను.

వాణిజ్య సంస్కరణలు

అలా-ఉద్-దిన్ ఒక పెద్ద నైపుణ్యము గలిగిన సైన్యమును నిర్వహించవలసి యుండెను. యుద్ధ వీరులకు దోపిడీ చేసిన సంపదలో వాటా ఇవ్వకుండా, డబ్బు రూపములో జీతమును ఇచ్చిన మొదటి సుల్తాను

11th_History_Telugu_Medium_Unit_10.indd 173 28-02-2023 14:34:23

అలా–ఉద్–దిన్. యుద్ధ వీరులకు తక్కువ వేతనము ఇవ్వబడినది. దీనివలన ధరలను పర్యవేక్షించి, నియంత్రించ వలసియుండెను. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించుటకుగాను, దొంగబజారు మరియు వస్తువులను దాచియుంచుట మొదలగు వాటి వివరములను సేకరించుటకు ఒక విస్తృతమైన గూఢచార వ్యవస్థను ఏర్పాటు చేసెను. వాణిజ్య సంతలో జరుగు క్రయ విక్రయములు మరియు బేరసారాలు వంటి అన్ని వివరములను సుల్తాను గూఢచారుల ద్వారా తెలుసుకొనెను. నిత్యావసర వస్తువుల ధరల గురించి మార్కెట్ పర్యవేక్షకులు, వార్తాహరులు మరియు గూఢచారులు రోజువారీ నివేదికలను సమర్పించవలెను. ధరల నిబంధనలను ఉల్లంఘించినవారు కఠినముగా శిక్షింపబడిరి. బరువులో ఏదైనా లోపము కనిపించినచో, విక్రయదారుని శరీరము నుండి దానికి సమానమైన బరువు గల మాంసము కోసి, వారి కళ్ళెదుటే విసిరివేయబడెను.

అలా–వుద్–దిన్ యొక్క వారసులు



అలా–ఉద్–దిన్ సమాధి (న్యూఢిల్లీ)

అలా–ఉద్–దిన్ తన జ్యేష్ఠ పుత్రుడైన షేర్ఖాన్‌ను తన వారసునిగా ప్రకటించెను. అయినను, ఆ సమయములో మాలిక్ కాపూర్ అలా–ఉద్–దిన్‌కు అత్యంత విశ్వాసపాత్రునిగా వుండెను. కావున, మాలిక్ కాపూర్ తానే పరిపాలనా బాధ్యతలను తీసుకొనెను. కానీ, పరిపాలనకు వచ్చిన కేవలము 35 రోజులలోనే అతడు ప్రభువుల చేత హత్యగావించబడెను. దాని తర్వాత వరుసగా హత్యలు జరిగినవి. దీని కారణముగా మంగోలుల దాడులను సమర్థవంతంగా ఎదుర్కొన్న ఘాజీ మాలిక్ 1320లో ఘియాస్–ఉద్–దిన్–తుగ్లక్ అను పేరుతో సింహాసనమును అధిష్టించెను. ఖిల్జీ పాలకుడు ఖుస్రాత్‌ను చంపి, ఖిల్జీ వంశము నుండి ఎవ్వరూ సింహాసనమును ఆశించకుండా అడ్డుకొనెను. ఈ విధంగా ప్రారంభమైన తుగ్లక్ వంశపాలన 1414 వరకు కొనసాగింది.

10.4 తుగ్లక్ వంశము (The Tughlaq Dynasty)

ఘియాజుద్దీన్ తుగ్లక్ (1320–1325)

ఘియాజుద్దీన్ తుగ్లక్ ప్రభువుల వర్గముతో సామరస్యంగా వ్యవహరించెను. ఘియాజుద్దీన్ తన యొక్క ఐదవ పాలనా సంవత్సరములో (1325) మరణించెను. మూడు రోజుల తర్వాత జానాఖాన్ అను అసలు పేరు కల్గిన అతని కుమారుడు సింహాసనమును అధిష్టించి, మహమద్ బిన్ తుగ్లక్ అను బిరుదును పొందెను.

మహమ్మద్–బిన్–తుగ్లక్ (1325–1351)

మహమ్మద్–బిన్–తుగ్లక్ ఒక విద్యావంతుడు, మంచి గుణములు కలవాడు మరియు ప్రతిభ గల పాలకుడు అయినను దయలేనివాడు, క్రూరమైనవాడు మరియు నీతిమాలినవాడు అని కీర్తి గడించాడు. ఢిల్లీ సమీపమున గల మీరట్ వరకు దండెత్తి వచ్చిన మంగోలియా సైన్యమును మహమ్మద్–బిన్–తుగ్లక్ సమర్థవంతముగా తరిమికొట్టెను. కానీ, అలా–ఉద్–దిన్‌లాగా తన ప్రణాళికలను విజయవంతముగా అమలుచేయు సంకల్ప బలము మహమ్మద్‌కు లేకుండెను.

రాజధాని మార్పు

ఢిల్లీ నుండి దక్షిణ భారతదేశమును పాలించుట కష్టమని మహమ్మద్–బిన్–తుగ్లక్ భావించెను. కావున, రాజధానిని దౌలతాబాద్‌కు మార్చు ధైర్యమైన ప్రయత్నమును చేపట్టెను. మహారాష్ట్రలోనున్న దేవగిరికి మహమ్మద్–బిన్–తుగ్లక్ పెట్టిన మారుపేరే దౌలతాబాద్. భారతదేశము మధ్యలో అమరియున్న దేవగిరికి, రాతికొండపైన ఒక బలమైన కోటను కలిగియున్న సౌలభ్యత కూడ వుండెను. సైనిక మరియు రాజకీయ ప్రయోజనములను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమైన అధికారులను, సూఫీ సన్యాసులతో సహా అనేక ప్రముఖులను దేవగిరికి మారమని సుల్తాను ఆజ్ఞాపించెను. అయినను ఈ ప్రణాళిక విఫలమయినది. దౌలతాబాద్ నుండి ఉత్తర భారతదేశమును పాలించుట కష్టము అని

11th_History_Telugu_Medium_Unit_10.indd 174 28-02-2023 14:34:24

మహమ్మద్ బిన్ తుగ్లక్ త్వరలోనే గ్రహించెను. కాబట్టి, రాజధానిని మళ్ళీ ఢిల్లీకి మార్చుటకు ఆజ్ఞ జారీచేసెను.

నాణెముల చలామణి (Token Currency)



తుగ్లక్ నాణెములు

మహమ్మద్ బిన్ తుగ్లక్ చేపట్టిన మరొక ముఖ్యమైన ప్రయోగము నాణెములను పరిచయము చేయుట. ఈ చలామణి విధానము అప్పటికే చైనాలోను మరియు ఇరాన్‌లోను ఆచరణలో ఉండెను. భారతదేశములో నాణెముల విలువ, వాటిలోనున్న వెండి ఆధారముగానే నిర్ణయించబడెను. కానీ, తుగ్లక్ ప్రయత్నము అవసరమైన సమయానికంటే ముందు చేపట్టిన ప్రయత్నముగా మారెను. తుగ్లక్ ప్రవేశపెట్టిన కాంస్య నాణెములను నకిలీ నాణెములుగా ముద్రించుట సులభమయ్యెను. ప్రభుత్వము చేత దానిని నివారించుటకు వీలుకాలేదు. కాంస్య నాణెములను ఉపసంహరించుకొనెడి స్థాయికి వాటి విలువ పడిపోయెను. దీనివలన ప్రభుత్వము వెండి నాణెములను ముద్రించెను. తత్ఫలితంగా ఖజానాపై అధిక భారము పడెను.

సుల్తాన్ చేపట్టిన వినూత్న చర్యలు

వ్యవసాయమును విస్తరించు మహమ్మద్ బిన్ తుగ్లక్ యొక్క ప్రణాళిక వినూత్నమైనది. అయినను, అది కూడ ఘోరంగా విఫలమయినది. దోబ్ (Doab) మైదాన ప్రాంతములో ఒక దీర్ఘకాల తీవ్ర



11th_History_Telugu_Medium_Unit_10.indd 175 28-02-2023 14:34:24

దుర్భిక్షము ఏర్పడిన సమయములో ఈ ప్రయత్నము చేపట్టబడినది. తిరుగుబాటు చేసిన రైతుల పట్ల తుగ్లక్ నిర్దయతో వ్యవహరించెను. రైతులు కఠినముగా శిక్షింపబడిరి. ఈ దుర్భిక్షానికి, భరింపశక్యంకాని ఏక పక్ష భూమిపన్ను విధింపు తోడయ్యింది. వ్యవసాయమును గమనించుకొనుటకు ఒక ప్రత్యేక విభాగమును (దివాన్-ఇ-అమిర్‌కోహి) సుల్తాను ఏర్పాటు చేసెను. పశువులను, విత్తనములను కొనుగోలు చేయుటకు మరియు బావులను త్రవ్వుటకు రైతులకు ఋణములు ఇచ్చినను అది సత్ఫలితమును ఇవ్వలేదు. పంటలను పర్యవేక్షించుటకు నియమింపబడిన అధికారులు సమర్థవంతముగా పనిచేయలేదు. ప్రభువులు మరియు ముఖ్యమైన అధికారులు విభిన్న నేపథ్యములను కలిగియుండిరి. సుల్తాను యొక్క స్వభావము అతనికి అనేకమంది శత్రువులను సంపాదించి పెట్టెను.

దూరములోనున్న ప్రాంతములను సమర్థవంతముగా పరిపాలించుటకు వీలుకాదు అని గ్రహించిన అలా-ఉద్-దిన్ వాటిని స్వాధీనము (అనుసంధానము) చేసుకోలేదు. వాటి మీద తమ ఆధిపత్యమును నిలుపుకొనుటకే అతడు ఇష్టపడెను. కానీ, మహమ్మద్ బిన్ తుగ్లక్ తాను జయించిన అన్ని ప్రాంతములను అనుసంధానము చేసుకొనెను. కావున, అతని అంతిమ కాలములో, అతడు వరుస తిరుగుబాట్లను ఎదుర్కొనెను. అతని అణచివేత చర్యలు ప్రజలను అతని నుండి దూరము చేసినవి. బెంగాలు, మధురై, వరంగల్, ఔద్, గుజరాత్, సింధు మొదలగు దూర ప్రాంతములలో ఒకదాని తర్వాత ఒకటిగా తిరుగుబాట్లు చెలరేగినవి. తిరుగుబాటు దారులతో పోరాడుటలోనే సుల్తాన్ తన అంతిమ కాలమును గడిపెను. గుజరాత్‌లో ఒక తిరుగుబాటు నాయకుని వెంటాడుటలో నిమగ్నమైయున్న సమయములో అతని ఆరోగ్యము క్షీణించి, తన 26వ పరిపాలనా సంవత్సరము (1351) చివరిలో మహమ్మద్ బిన్ తుగ్లక్ మరణించెను.

ఫిరోజ్‌షా తుగ్లక్ (1351-1388)

ఫిరోజ్ యొక్క తండ్రి రజబ్, ఇతడు ఘియాజుద్దీన్ యొక్క తమ్ముడు. వీరిద్దరూ అల్లావుద్దీన్ ఖిల్జీ పరిపాలనా కాలములో ఖురసన్ నుండి వచ్చిరి. రజబ్ (Rajab) ఒక జాట్ యువరాణిని పెళ్ళాడెను. ఫిరోజ్‌కు ఏడు సంవత్సరముల వయస్సులో ఆమె చనిపోయెను. ఘియాజుద్దీన్ సింహాసనమును అధిష్ఠించినపుడు, ఫిరోజ్ 12000 బలమైన అశ్వదళములకు కమాండర్‌గా (దళపతిగా) నియమించబడెను. తర్వాత సుల్తాను రాజ్యము యొక్క నాలుగు విభాగములలో ఒక విభాగము యొక్క నిర్వహణ బాధ్యతలు ఫిరోజ్‌కు ఇవ్వబడెను. మహమ్మద్ బిన్ తుగ్లక్ తన వారసుని ప్రకటించకుండానే చనిపోయెను. మహమ్మద్ యొక్క సోదరి, తన కుమారునికి పాలనా హక్కు ఇవ్వవలయునని కోరెను. దానికి ప్రభువులు మద్దతు తెలపలేదు. మహమ్మద్ యొక్క మిత్రుడు ఖాన్-ఇ-జహాన్ ప్రతిపాదించిన మహమ్మద్ యొక్క పుత్రుడు కేవలము పసిపిల్లవాడుగా వుండెను. కాబట్టి, ఫిరోజ్ సింహాసనమును అధిరోహించెను.

ఫిరోజ్ తుగ్లక్ వద్ద ఒక ఉన్నతాధికారిగానున్న, ప్రసిద్ధి చెందిన ఖాన్-ఇ-జహాన్ ఇస్లాంలోనికి మారిన ఒక బ్రాహ్మణుడు. మొదట కణ్ణు (Kannu) అని పిలువబడిన అతడు వరంగల్‌పై (ప్రస్తుత తెలంగాణా) జరిగిన సుల్తాను దాడిలో బందీగా చిక్కాడు.

ప్రభువులతో రాజీ విధానము (Conciliatory Policy towards Nobles)

ప్రభువుల వర్గముతోను మరియు మత పెద్దలతోను ఫిరోజ్ తుగ్లక్ రాజీ ధోరణిని అవలంబించెను. అలా-ఉద్-దిన్ పాలనలో కొల్లగొట్టబడిన సంపదను మళ్ళీ వారికే అప్పగించెను. అలా-ఉద్-దిన్ ఖిల్జీ పాటించని ఒక సాంప్రదాయ విధానమైన అధికారులను పారంపర్యముగా నియమించు పద్ధతిని మళ్ళీ పరిచయము చేసెను. ప్రభుత్వ అధికారుల జీతభత్యములను పెంచెను. ఆర్థిక పాలనను కట్టుదిట్టము చేయుటకు, అనేక పన్నులను తగ్గించెను. అదే సమయములో ప్రభుత్వ నిధులను వ్యర్థముగా ఖర్చుపెట్టబడలేదు అను విషయమును కూడ నిర్ధారించుకొనెను. అతనికి ముందు పరిపాలించిన వారు చేపట్టిన వేర్వేరు కఠిన శిక్షలను రద్దుచేసెను. బానిసల మీద ఫిరోజ్ ఒక నిజమైన సానుభూతిని కల్గియుండెను. వారి సంక్షేమము కొరకు ఒక ప్రత్యేక ప్రభుత్వ విభాగమును ఏర్పాటు చేసెను. 1,80,000 మంది బానిసల శ్రేయస్సుకు బానిస విభాగము కృషి చేసెను. చేతి వృత్తులలో శిక్షణనిచ్చి, వారిని రాజదర్బారులు / కర్మాగారాలందు నియమించిరి.

11th_History_Telugu_Medium_Unit_10.indd 176 28-02-2023 14:34:24

ఫిరోజ్ యొక్క "యుద్ధ విముఖత" విధానము (Firuz Policy of No Wars)

ఫిరోజ్ తుగ్లక్ ఎటువంటి యుద్ధములు చేయలేదు. అయితే, తిరుగుబాట్లను అణచివేయుటకు చేపట్టిన బెంగాల్ దండయాత్ర దీనికి మినహాయింపు అగును. అతని సైన్యము బెంగాలు నుండి వెనుదిరుగు మార్గములో అకస్మాత్తుగా ఒరిస్సాలోనికి ప్రవేశించినది. కప్పమును చెల్లించుటకు ఒప్పుకొను వాగ్దానమును ఆ ప్రాంతము యొక్క రాజు నుండి పొందుటకు ఇది సహాయపడెను. అతని కాలములో రెండు మంగోలియా దండయాత్రలు జరిగినవి. ఆ రెండునూ విజయవంతముగా త్రిప్పికొట్టబడినవి. అతని కాలములో ఏకైక పెద్ద దండయాత్ర ఏదనగా సింధు మీద చేపట్టినదే అగును (1362). శత్రువులను వారు వచ్చిన దారిలోనే తరిమివేయుటలో ఫిరోజ్ విజయవంతమయ్యెను. అయినను అతని శత్రువులు మరియు అతని కాలములో సంభవించిన ఒక కరువు సుల్తానుకు మరియు అతని సైన్యమునకు దుఃఖమునే మిగిల్చినవి. అయినను, ఫిరోజ్ సైన్యము వీటిని ఎదుర్కొని సింధును చేరెను. సింధు పాలకుడు సుల్తానుకు లొంగిపోయి కప్పమును చెల్లించుటకు సమ్మతించెను.

మత విధానము (Religious Policy)

ఫిరోజ్ సనాతన ఇస్లాంను ఆదరించెను. మత పెద్దలను (theologians) సంతృప్తిపరచుటకు తన రాజ్యమును ఇస్లామిక్ రాజ్యముగా ప్రకటించెను. మత విరోధులు హింసించబడిరి మరియు ఇస్లాం వ్యతిరేక చర్యలు నిషేధించబడినవి. ఇస్లామేతరులకు జిజియా పన్ను విధించెను. బ్రాహ్మణులు కూడ దానిని చెల్లించవలెనని బలవంతము చేసెను. అయినను నూతన దేవాలయ నిర్మాణములను అతడు నిషేధించలేదు. అతని యొక్క సాంస్కృతిక ఆసక్తి మతము, వైద్యము మరియు సంగీతములకు సంబంధించిన పలు సంస్కృత గ్రంథములను అనువాదము చేయుటకు దారి చూపినది. ఫిరోజ్ ఒక నిష్ణాతుడైన పండితుడు. ఇతడు ఇస్లామేతర పండితులను కూడా ఉదారముగా పోషించెను. ఇతనికి సంగీతం అంటే ఇష్టం. పలు విద్యా సంస్థలను, అనేక మసీదులను, రాజభవనములను మరియు కోటలను నిర్మించెను.

> జిజియా అనునది ఇస్లాం రాజ్యములచే, వారి భూభాగములలో నివసించు ఇస్లామేతర ప్రజల మీద తలకు ఇంత అని విధించి వసూలు చేయబడిన ఒక పన్ను అగును. భారతదేశములో మొట్టమొదటిసారిగా ఇస్లామేతరుల మీద జిజియా పన్నును విధించినవారు కుతుబ్-ఉద్-దిన్ ఐబక్. మొఘలు రాజు అక్బర్ 16వ శతాబ్దములో జిజియా పన్నును రద్దుచేసెను. కానీ, 17వ శతాబ్దములో ఔరంగజేబు మళ్ళీ ఆ సుంకమును ప్రవేశపెట్టెను.

ప్రజాపనులు (Public Works)

ఫిరోజ్ అనేక నీటిపారుదల ప్రాజెక్టులను చేపట్టెను. సట్లేజ్ నది నుండి హన్సి (Hansi) వరకు త్రవ్విన కాలువ మరియు యమునా నదిలో త్రవ్విన మరొక కాలువ అతని యొక్క ప్రజాపనుల విధానమును బలపరచుచున్నవి.

తన కుమారుడు ఫతేఖాన్‌ను మరియు మనవడు ఘియాజుద్దీన్‌ను ఢిల్లీ సుల్తాను రాజ్యమునకు ఉమ్మడి పాలకులుగా చేసిన తర్వాత 1388లో ఫిరోజ్ మరణించెను.

ప్రభువులకు అనుమతించబడిన వంశపారంపర్య హక్కు సైన్యమునకు కూడా వర్తించబడినది. ఇది ఢిల్లీ సుల్తాను రాజ్యమును బలహీనము చేసెను. మళ్ళీ అధికారమును చేజిక్కించుకొన్న ప్రభువుల రాజకీయ కుట్రలు ప్రభుత్వమును అస్థిరపరచినవి. ఫిరోజ్ మరణించిన ఆరు సంవత్సరములలోపల అతని తర్వాత నలుగురు పాలకులు పాలించిరి.



ఫిరోజ్‌షా తుగ్లక్ సమాధి

తైమూర్ దండయాత్ర (Timur's Invasion)

చివరి తుగ్లక్ పాలకుడు నజీరుద్దీన్ మహమ్మద్ షా (1394–1412). ఇతని పరిపాలనా కాలములోనే

11th_History_Telugu_Medium_Unit_10.indd 177 28-02-2023 14:34:25

మధ్య ఆసియా నుండి తైమూర్ దండయాత్ర జరిగినది. తైమూర్ 12వ శతాబ్దమునకు చెందిన గొప్ప మంగోలు చక్రవర్తి చెంఘిజ్‌ఖాన్ యొక్క రక్తసంబంధీకుడుగా పేర్కొనబడిన తురుష్కుడు. వాస్తవముగా ఎటువంటి వ్యతిరేకత లేకుండా తైమూర్ ఢిల్లీని దోచుకొనెను. తైమూర్ రాక వార్తను విన్న సుల్తాన్ నజీరుద్దీన్ ఢిల్లీని వదిలి తప్పించుకొని పారిపోయెను. మేస్త్రీలు, రాళ్ళు కొట్టేవాళ్ళు, వడ్రంగి మొదలగు భారతీయ చేతివృత్తులవారిని బంధించి తీసుకు వెళ్ళిన తైమూర్, వారిని తన రాజధాని సమర్‌ఖండ్‌లో భవనములను నిర్మించుటలో నిమగ్నము చేసెను. నజీరుద్దీన్ 1412 వరకు పాలించగలిగెను. తర్వాత పతనమగుచున్న ఢిల్లీ సుల్తాను సామ్రాజ్యమును సయ్యద్ మరియు లోడి వంశములు 1526 వరకు పాలించిరి.



తైమూర్

10.5 సయ్యద్ వంశము (1414–1451)

పంజాబు యుద్ధ కవాతులలో తనసంక్షేమమును పర్యవేక్షించుటకు ఖిజర్ ఖాన్‌ను తైమూర్ తన సహాయకుడిగా నియమించెను. (1414–21) లో ఖిజర్ ఖాన్ ఢిల్లీని స్వాధీనము చేసుకొని సయ్యద్ వంశ పాలనను స్థాపించెను. (1414–51) ఖిజర్ ఖాన్ స్థాపించిన సయ్యద్ వంశములో 1451 వరకు నలుగురు సుల్తానులు పాలించిరి. ప్రారంభ సయ్యద్ సుల్తాన్‌లు తైమూర్ యొక్క కుమారునికి కప్పము చెల్లించి పాలన సాగించిరి. యాహియా బిన్ అహ్మద్ సిర్‌హిండి స్వరపరచిన తారిక్-ఇ-ముబారక్ షాహిలో వారి పాలన గురించి పేర్కొనబడినది. వారి పాలన ముగిసే సమయానికి సుల్తాన్ సామ్రాజ్యము ఢిల్లీ నగరమునకు మాత్రమే పరిమితమైనది.

మీకు తెలుసా?

ఢిల్లీ సుల్తానుల మొత్తము చరిత్రలో పాలనా హక్కును ఇష్టపూర్వకముగా త్యజించి, ఢిల్లీకి దూరముగా ఒక చిన్న పట్టణమునకు వెళ్ళి, మూడు దశాబ్దాల కాలం సంతృప్తిగాను మరియు ప్రశాంతంగాను జీవించిన ఏకైక సుల్తాను సయ్యద్ వంశమునకు చెందిన ఆలంషా.– అబ్రహాం ఎర్లీ ***The Age of Wrath***.

10.6 లోడి వంశము (1451–1526)

లోడి వంశ పాలనను స్థాపించిన వారు బహ్‌లూల్ లోడి (1451–1489). ఇతని పరిపాలనలో షార్కి రాజ్యము (బెంగాలు) స్వాధీనము చేసుకొనబడినది. ఇతని కుమారుడు సికందర్ లోడి (1489–1517) 1504లో రాజధానిని ఢిల్లీ నుండి ఆగ్రాకు మార్చెను. చివరి లోడి వంశ పాలకుడైన ఇబ్రహీం లోడి మొఘలు సామ్రాజ్య స్థాపకుడైన బాబర్‌చే మొదటి పానిపట్టు యుద్ధము (1526) లో ఓడింపబడెను.



ఇబ్రహీం లోడి
(ఆధునిక చిత్రణము)

10.7 సుల్తాను రాజ్య పరిపాలన

రాజ్యము మరియు సమాజము

సుల్తాను రాజ్యము ఒక ఇస్లామిక్ రాజ్యముగా అధికారికముగా ప్రకటించబడినది. అనేకమంది సుల్తానులు ఖలీపా నాయకత్వమును తాము ఆమోదించునట్లు చెప్పినను, వారు సంపూర్ణ అధికారము గల పాలకులుగానే మెలగిరి. సైనిక అధిపతిగా, సాయుధ దళాల సర్వసైన్యాధ్యక్ష అధికారాన్ని వారు కలిగియుండిరి. న్యాయాధిపతిగా అత్యున్నత న్యాయస్థానము కూడా వారే. భూమి మీద దేవుని ప్రతినిధిగా తాను పాలించునట్లు బాల్బన్ పేర్కొనెను. మత ప్రతిపాదనలను తాము పట్టించుకోమని తెలిపి అలా-ఉద్-దిన్ ఖిల్జీ సంపూర్ణ అధికారమును కోరెను. అయినను ప్రజల సంక్షేమమునకు అత్యవసరమైన వాటినే చేసెను.

ఢిల్లీ సుల్తానుల రాజ్యము ఒక అఖిల భారత సామ్రాజ్యముగా పరిగణింపబడు అర్హతను కలిగియుండెను. మహమ్మద్ బిన్ తుగ్లక్ పాలన యొక్క అంతిమ కాలములో కొన్ని చిన్న ప్రాంతములు

11th_History_Telugu_Medium_Unit_10.indd 178 28-02-2023 14:34:25

తప్ప, ఉపఖండపు చివరననున్న జమ్ముకాశ్మీర్ మరియు కేరళలతో కూడిన సమస్త భారతదేశము ఢిల్లీ యొక్క ప్రత్యక్ష పాలన క్రిందకు వచ్చినది. రాజ వారసత్వమునకు సంబంధించి, బాగా నిర్వచించబడిన మరియు ఆమోదించబడిన నియమాలు వుండలేదు. కాబట్టి, సుల్తానుల కాలములో వారసత్వపు పోటీ సర్వ సాధారణముగా ఉండెను. "ఇక్తా" (ముక్తిల్ లేక వాలిలు) సొంతదారులు పన్నులు వసూలు చేసిరి. రాజసేవకు మరియు సైనిక దళములను నిర్వహణ చేయుటకు సుల్తానుకు ఆ పన్నులు అవసరమయ్యెను. సుల్తానులు కొన్ని ప్రాంతములను తమ ప్రత్యక్ష నియంత్రణలో (*khalisa*) వుంచుకొనిరి. ఈ ప్రాంతములలో వసూలగు ఆదాయము నుండియే సుల్తానుల సొంత దళముల (హాష్‌మ్-ఇ-ఖాల్‌బ్) అధికారులకు మరియు సైనికులకు జీతము ఇవ్వబడినది.

ప్రాంతముల విస్తరణకు అనుగుణముగా ఆర్థిక వనరులు కూడా పెరిగినవి. ఉత్పత్తిలో సగ భాగము అనెడి సూత్రముననుసరించి భూమిపన్ను కఠినముగా వసూలు చేయబడెను. పారంపర్యంగా పన్ను వసూలు చేయువారు (చౌదురీలు) మరియు గ్రామ అధికారులు (*khots*)మొదలగు వారి ఆర్థిక అవసరములను తగ్గించి నియంత్రించబడెను. నిరంతరాయముగా చేపట్టిన పన్ను వసూలు ఒక తీవ్రమైన వ్యవసాయ తిరుగుబాటును, ముఖ్యముగా ఢిల్లీ సమీపమున గల అంతర్వేది (Doab)లో రేకెత్తించినది. ఈ తిరుగుబాట్లు మరియు దుర్భిక్షము (కరువు) ఢిల్లీ మరియు అంతర్వేది ప్రాంత రైతులకు ఋణములు అందించుట అనెడి ఒక వ్యవసాయ అభివృద్ధి ప్రణాళికను తెచ్చునట్లు మహమద్ బిన్ తుగ్లక్‌ను నిర్బంధించినది.

సైనిక దాడులు, సంపద యొక్క క్షీణత, అడవుల నిర్మూలన, అంతర ప్రాంతీయ వాణిజ్యము అనునవి ప్రజలు వలసపోవుటను ప్రోత్సహించినవి. మతవాదులు మరియు మేధావులను సమైక్యపరచినవి. సుల్తాను యొక్క రక్షక దళములు గల పట్టణములు మరియు కోటలలోను సామాజిక క్రమము, నివాస స్థావరములు మొదలగు వాటిలో ఏర్పడిన మార్పులు పరిపాలనా సమస్యలను సృష్టించినవి. 14వ శతాబ్దమంతా సుల్తాను రాజ్యము పెరుగుతున్న వైవిధ్యమైన జనాభాను ముక్తి (*muqti*) అనబడు మాగాణ గవర్నర్ల మూలముగా నియంత్రించుటకు ఆశపడెను. కానీ, సుల్తానుల సమర్థత, స్థానిక ఆదాయ వనరులు, రాజకీయ సమూహములతో చెలిమి వంటి అంశాలు మహమ్మద్ బిన్ తుగ్లక్ లాంటి దూకుడైన నిరంకుశ చక్రవర్తులు కూడా స్వల్పకాలము మాత్రమే పాలింప వీలగునని నిరూపించాయి.

తురుష్క-ఆఫ్ఘన్ రాజకీయ విజయముల తర్వాత మధ్య ఆసియా నుండి పెద్ద మొత్తములో ముస్లిం సమూహములు వలస పోయిరి. భారతదేశము "అవకాశముల దేశముగా" (land of opportunity) పరిగణింపబడినది. అన్ని దశలలోను సమాజము ప్రత్యేక హక్కుల ఆధారముగా అమరియుండెను. మతగౌరవమునకు దూరముగా ప్రభువుల వర్గములన్నీ మెరుగైన సాంఘిక ఆర్థిక జీవనమును అనుభవించిరి. యావత్ ప్రపంచములోనున్న సమకాలిక పాలకులతో పోల్చినపుడు సుల్తానులు మరియు ప్రభువులు ప్రత్యేక హక్కులతో ఉన్నత ప్రామాణిక జీవన శైలిని అనుభవించిరి. ప్రారంభములో తురుష్కులు మాత్రమే ప్రభువులుగా వుండిరి. సుదీర్ఘ కాలము వరకు ఆఫ్ఘనులు, ఇరానియన్లు మరియు భారత ముస్లిములు ప్రభువుల వర్గము నుండి మినహాయించబడిరి.

ఇస్లాంలో ఒక వ్యక్తికి ఇవ్వబడు వ్యక్తిగత హోదా అనునది పుట్టుక ఆధారముగా కాకుండా సామర్థ్యములు మరియు సాధనలు ఆధారముగా మాత్రమే ఉండడంవలన, ఇస్లాంలోనికి మారిన వారు సమాజములో సమానముగానే భావింపబడిరి.

మతము

బహుదేవతలను ఆరాధించు హిందువుల వలె కాకుండా ముస్లిములు ఏక ధర్మవాదమును పాటించిరి. నమ్మకాలు మరియు ఆచారముల యొక్క ఒక ప్రాథమిక అమరికకు వారు కట్టుబడియుండిరి. భగవద్గీతలో చెప్పినట్లు హిందు మతములో చాలా కాలముగా ఏకధర్మవాదము వుండినది. అయినను, అల్-బెరూని పేర్కొన్నట్లు ఏకధర్మ వాదమునకు, ఇస్లాంకు వున్న సామీప్యము ఈ సిద్ధాంతమును అంచులనుండి మధ్యలోనికి తీసుకు వచ్చుటకు సహాయపడినది. 13వ శతాబ్దములో కర్ణాటకలో బసవణ్ణ స్థాపించిన


అల్-బెరూని

11th_History_Telugu_Medium_Unit_10.indd 179 28-02-2023 14:34:26

భారతదేశములో ఇస్లాం పాలన ప్రాముఖ్యము ఏమనగా ఇస్లాం పాలకుల దాడులు, అపహరణలు నిత్యకృత్యమైననూ, హిందువులతో దీర్ఘకాలము సహజీవనము చేయు మనోవైఖరులు ప్రారంభ కాలము నుండి కనిపించుటయే. భారతదేశమును జయించిన మహమ్మద్ ఘోరీ తన బంగారు నాణెములు కొన్నింటిలో లక్ష్మీదేవి యొక్క చిత్రమును ముద్రించియుండెను. 1325లో మహమ్మద్ బిన్ తుగ్లక్ జైన పూజారులకు అధికారులందరూ తగు భద్రతను కల్పించవలెనని ఆజ్ఞ జారీచేసెను. అతడు కూడా, హోలి పండుగలో పాల్గొనుటతోపాటు, యోగులతో మంచి స్నేహ పూర్వకముగా ఉండెను.

"బహు దేవతారాధకులను, హిందువులను, మంగోలులను, నాస్తికులను పట్టుపరుపుల మీద కూర్చొబెట్టి సకల మార్యదలు చేయుదురు" అని ఇస్లాం పాలకుల గురించి భరాణి విమర్శించి వ్రాసెను. ఇంకనూ "హిందువులు చెల్లించు పన్ను ఆధారముగా దేవాలయములను నిర్మించుటకు, వేడుకలు జరుపుకొనుటకు, ముస్లిం సేవకులను నియమించుకొనుటకు అనుమతించబడిరి. ముస్లిములకు సమానముగా హిందువులకు కూడ రాయ్, రానా, తాకూర్, షా, మహతా, పండిత్ వంటి ప్రభుత్వ బిరుదులు ఇవ్వబడినవి" అని భరాణి వ్రాసియున్నారు.

లింగాయత్ శాఖ ఒకే దేవుని (పరమ శివుడు) నమ్మినది. ఆ శాఖ కుల వ్యత్యాసములను ఖండించినది. స్త్రీలకు ఉన్నత స్థానము ఇచ్చినది. బ్రాహ్మణుల గుత్తాధిపత్య అర్చకత్వమును తొలగించినది. దీనికి సమాంతరముగా తమిళనాడులో సిద్ధర్‌లు ఆవిర్భవించిరి. ఒకే దేవుని గురించి తమిళములో పాడిన వారు జాతిని, బ్రాహ్మణత్వమును మరియు పునర్జన్మను ఖండించిరి. దక్షిణ భారతదేశంలోని భక్తి ఉద్యమమును మరియు ఏకధర్మ వాదమును ఉత్తర భారతదేశమునకు తీసుకువెళ్ళుటలో ఇద్దరు ముఖ్యపాత్ర పోషించిరి. వీరిలో మాహారాష్ట్రకు చెందిన నామ్‌దేవ్ ఒకరు. విగ్రహారాధనను మరియు కుల వ్యత్యాసములను వీరు వ్యతిరేకించిరి. ఏకధర్మ వాదమును కఠినముగా పాటించిరి. రెండవవారు రామానుజుని అనుచరుడు రామానందుడు.

ఆర్థిక వ్యవస్థ (Economy)

ఢిల్లీ సుల్తాను రాజ్యము కొన్ని ముఖ్యమైన ఆర్థిక మార్పులను చేపట్టినది. దీనిలో ఒకటి భూమి పన్నును డబ్బు రూపములో వసూలు చేయుట. దీని కారణముగా ఆహార ధాన్యములు మరియు ఇతర గ్రామీణ ఉత్పత్తులు పట్టణములకు వెళ్ళిపోయినవి. దీనిమూలముగా నగరీకరణము ఒక క్రొత్త దశకు దారితీసినది. 14వ శతాబ్దములో ఢిల్లీ మరియు దౌలతాబాద్ (దేవగిరి) ప్రపంచములోని గొప్ప నగరములుగా ఉద్భవించినవి. ముల్తాన్, కారా, అవధ్, గౌర్, కాంబే (ఖంబత్), గుల్బర్గా వంటి ఇతర పెద్ద నగరములు కూడ ఉండినవి.

13వ శతాబ్దము యొక్క ప్రారంభము నుండియే రాగి నాణెములతోపాటు బంగారు మరియు వెండి నాణెములను కూడ ఢిల్లీ సుల్తానులు ప్రవేశపెట్టుటను ప్రారంభించిరి. ఇది వాణిజ్యము వేగవంతమగుటను సూచించును. పశ్చిమ సరిహద్దు ప్రాంతములలో మంగోలియా దాడులు విజయవంతమైనను, నేల మార్గములోను మరియు సముద్రమార్గములోను జరిగిన భారతదేశము యొక్క విదేశీ వాణిజ్యము ఈ కాలములో గణనీయముగా అభివృద్ధి చెందినది అని ఇర్ఫాన్ హబిబ్ అభిప్రాయపడిరి.

వాణిజ్యము మరియు నగరీకరణ (Trade and Urbanization)

సుల్తానులు మరియు ప్రభువులు ఆడంబర వస్తువులను చాలా ఇష్టపడినందువలన అంతర్గత వాణిజ్యము పునురుజ్జీవనము పొందినది. గుప్త సామ్రాజ్య పతనము తర్వాత భారతదేశములో అరుదుగా జారీ చేయబడిన బంగారు నాణెములు భారతదేశ ఆర్థిక వ్యవస్థ యొక్క పునరుజ్జీవనమును సూచించు విధముగా మరోసారి కనిపించడం ప్రారంభమయినవి. అయినను, శాస్త్రీయ యుగమునందు ఆర్థిక వ్యవస్థలో ఒక ముఖ్య పాత్ర పోషించిన వర్తక సమూహాలు సుల్తానుల కాలములో ఉండెననుటకు ఎలాంటి ఆధారాలు లేవు. సుల్తాను రాజ్యము అనేక ముఖ్యమైన పట్టణములు మరియు నగరములతో కూడిన ఒక నగర ఆర్థిక వ్యవస్థచే నడపబడినది. ఢిల్లీ, లాహోర్, ముల్తాను, కారా, లక్నో, అన్‌హిల్ వారా, కాంబే మరియు దౌలతాబాద్ అను నగరములు జైన మార్వారీలు, హిందూ ముల్తానీలు,

11th_History_Telugu_Medium_Unit_10.indd 180 28-02-2023 14:34:26

ముస్లిం బోరాలు, ఖురసానీలు, ఆఫ్ఘనులు మరియు ఇరానీయుల వర్తక కార్యకలాపముతో వృద్ధిచెందినవి. ఎగుమతులు– దిగుమతుల వాణిజ్యము, నేల మార్గము మరియు సముద్రమార్గము ద్వారా బాగా వర్ధిల్లియుండెను. గుజరాతీలు మరియు తమిళులు సముద్ర మార్గ వ్యాపారములో ఆధిపత్యము చెలాయించిరి. అదే సమయములో హిందూ ముల్తానీలు, ముస్లిం ఖురసానీలు, ఆఫ్ఘనులు మరియు ఇరానీయులు మధ్య ఆసియాతో నేలమార్గ వాణిజ్యములో ఆధిపత్యము చెలాయించిరి.

పారిశ్రామిక నైపుణ్యము (Industrial Expertise)

చైనీయులచే కనుగొనబడి అరేబియన్లచే నేర్చుకొనబడిన కాగితపు తయారీ సాంకేతికత ఢిల్లీ సుల్తానుల కాలములో భారతదేశములో పరిచయము చేయబడినది.చైనీయులు కనిపెట్టిన నూలు వడికెడు రాట్నము (spinning wheel) 14వ శతాబ్దములో ఇరాన్ గుండా భారతదేశమునకు వచ్చినది. ఇది నేత కార్మికుల ఉత్పత్తి సామర్థ్యమును ఆరు రెట్లు పెంచుటకు తోడ్పడినది. నూలు ఉత్పత్తిని అధిక పరిమాణములో పెంచినది. దాని తర్వాత మగ్గములలో కాలితో అణిచెడి పరికరాలు (treadles) పరిచయము చేయబడినవి. నూలు ఉత్పత్తి పెరిగిన విధముగానే నేత పనిని వేగపరచుటకు ఇది తోడ్పడినది. 15వ శతాబ్దములో బెంగాలులో పట్టుపురుగుల పెంపక (Sericulture) కేంద్రములు స్థాపించబడినవి. ఇటుకులు మరియు మోర్టార్‌ను అధికముగా ఉపయోగించి మంచి సాంకేతికత కూడిన కట్టడముల నిర్మాణ కార్యకలాపములు ఉచ్ఛస్థితికి చేరినవి.

విద్య (Education)

ఇస్లామిక్ ప్రపంచపు విద్యా సాంప్రదాయములు పరిచయము చేయబడినవి. దీనిలో ప్రాథమికముగా ఉన్న విద్యాకేంద్రం "మక్తాబ్" (*maktab*). ఇక్కడ గురువు/ఉపాధ్యాయుడు పిల్లలకు చదవడం, రాయడం నేర్పించెను. ఉన్నత స్థాయిలో వేర్వేరు పాఠ్యాంశాలను ప్రత్యేకమైన పండితుల దగ్గర విద్యార్థులు అభ్యసించిరి. ఉన్నత విద్య యొక్క సంస్థాగత రూపమైన "మదర్సా" 11వ శతాబ్ద మధ్యకాలంలో ఆసియా మరియు ఇరాన్‌లందు విస్తారముగా ఏర్పాటు చేయబడి, ఇతర ముస్లిం దేశములకు వ్యాపించినది. సాధారణముగా మదర్సా ఒక భవనమును కలిగియుండినది. ప్రత్యేక ఉపాధ్యాయులు విద్యను బోధించిరి. విద్యార్థులు బస చేయుటకు, గ్రంథాలయమునకు మరియు మసీదుకు కొన్ని గదులు కేటాయించబడియుండెను. ఫిరోజ్ తుగ్లక్ ఢిల్లీలో ఒక పెద్ద మదర్సాను కట్టించెను. ఆ అద్భుతమైన కట్టడము ఇంకను ఉన్నది. ముఖ్యముగా అక్కడ "ఖురాన్ వ్యాఖ్యానము, ప్రవక్త యొక్క సూక్తులు మరియు ముస్లిం చట్టములు (*fiqh*)" బోధించబడెను అని భరాణి యొక్క వివరణ నుండి తెలియుచున్నది. సికందర్ లోడి (1489–1517) తన అధీనములోనున్న నగరములలో గల మక్తబ్‌లలోను, మదర్సాలలోను ఉపాధ్యాయులను నియమించెను. వారికి భూమి లేక డబ్బు కేటాయించిరి అను విషయము తెలియుచున్నది.

చారిత్రక వృత్తాంత రచన (Historiography)

అరబిక్ మరియు పర్షియా భాషలతోపాటు లౌకిక శాస్త్రాలు కూడా భారతదేశమునకు వచ్చినవి. మరొక గుర్తించదగిన విషయము క్రమబద్ధమైన చరిత్ర వృత్తాంత రచనలు. అరబ్బుల సింధు దండయాత్ర గురించి వ్రాయబడిన గ్రంథము చచ్‌నామా (*Chachnama*). (9వ శతాబ్దమునకు చెందిన ఒక అరబిక్ మూల గ్రంథమునకు 13వ శతాబ్దములో వ్రాయబడిన పర్షియన్ అనువాదము). ఢిల్లీనందు 1260లో వ్రాయబడిన మిన్‌హజ్ సిరాజ్ యొక్క తబకత్–ఇ–నసిరి వలె, తర్వాతి కాలపు చరిత్రలో తార్కిక క్రమము మరియు పొందిక లేకున్నను, అది చారిత్రక పరిశోధనలో పురోగతిని సూచించునదిగా వుండెను.

సూఫిజమ్ (Sufism)

13వ మరియు 14వ శతాబ్దములలో సూఫీ మతమునందు రెండు అత్యంత ప్రభావవంతమైన విభాగములు ఆవిర్భవించినవి. అవి ముల్తాను కేంద్రముగా సుహ్రావార్ది మరియు ఢిల్లీ మరియు ఇతర ప్రాంతములందు చిష్టీ అనునవి. అత్యంత ప్రసిద్ధి చెందిన చిష్టీ సన్యాసి షేక్ నిజాముద్దీన్ (1307–1322) పూర్వ దైవనమ్మక దశలోని శాస్త్రీయ సూఫీమతమును గురించి తన ప్రసంగాల ద్వారా శాస్త్రీయ వివరణలను అందించెను.

11th_History_Telugu_Medium_Unit_10.indd 181 28-02-2023 14:34:26

జలాలుద్దీన్ రూమి (1207–1273), అబ్దుర్ రహ్మాన్ జమి (1414–1492) అనువారి పర్షియా కవితల ద్వారాను, తర్వాత భారతదేశంలో అఫ్రాఫ్ జహంగిర్ సిమ్నాని (15వ శతాబ్దపు ప్రాంతములో) చేపట్టిన ప్రయత్నముల ద్వారాను ఇబన్ అల్–అరబి (1240లో మరణించెను) యొక్క అభిప్రాయములు ప్రభావము పొందనారంభించినపుడు సూఫీయిజమ్ దైవ నమ్మకము (pantheistic) కలిగినదిగా మారినది. గణనీయముగా అర్హత కలిగిన దైవనమ్మకము భారతీయ ఇస్లామిక్ ఆలోచనలో ఆధిపత్యము చెలాయించుటకు ప్రారంభమైన అదే సమయములో, ఆది శంకరాచార్యుని యొక్క దైవ నమ్మక ఆలోచన వేద ఆలోచనలో అదనపు ప్రభావమును పొందియుండెను.

ఖలీపా/ఖాలీఫేట్: మహమ్మద్ నబి యొక్క వారసులుగా పరిగణింపబడు ఖలీపాలు సమస్త ఇస్లామిక్ ప్రపంచము యొక్క పౌర మరియు మత సంబంధమైన వ్యవహారముల మీద అధికారము కలిగియుండెను. 1258లో బాగ్దాద్ నగరమును మంగోలియన్లు ఆక్రమించుకొను వరకు ఖలీపా ఆ నగరమును పాలించెను. తర్వాత ఈజిప్టులో 1516–17వ సంవత్సరములలో ఆటోమాన్‌లు విజయము సాధించు వరకు పాలించెను. దీని తర్వాత ఆటోమాన్ సుల్తానులే ఖలీఫా పదవిని అనుభవిస్తూ వచ్చిరి. ఆటోమాన్ సామ్రాజ్యము రద్దుచేయబడి (1920) ముస్తఫా కమాల్ అత్తూర్క్ యొక్క నాయకత్వములో తురుష్క గణతంత్రము (Turkish Republic) ఆవిర్భవించినపుడు ఖలీపా హోదా అంతరించినది.

కులము మరియు మహిళలు

సుల్తానుల పాలన భారత "భూస్వామ్య పద్ధతి" నుండి స్వీకరించబడిన సామాజిక సంస్థలలో కొన్నింటిని మార్పు చేయలేదు. భారతదేశంలో బానిసత్వం అప్పటికే ఉంది. పదమూడవ మరియు పదనాల్గవ శతాబ్దములలో బానిసల సంఖ్య గణనీయంగా పెరిగింది. యుద్ధము మరియు పన్ను చెల్లించని సందర్భాలలో ప్రజలు బానిసలుగా చేసుకోబడిరి. వారిని గృహములలో సేవకులుగా, చేతిపనులు చేయుటలో అమర్చిరి. గ్రామ సమాజం, కులవ్యవస్థ చాలావరకు మారలేదు. లింగ అసమానత ఆటంకాలు లేకుండా ఆచరణలో కొనసాగింది. మధ్యయుగ కాల భారతీయ మహిళలలో నిరక్ష్యరాస్యత విస్తృతంగా కనబడెను. అంతేకాక హిందు మతంలోని ధనిక స్త్రీలు విద్యనభ్యసించడం అవమానకరంగా భావించబడినది. ఉన్నత తరగతి ముస్లీము సమాజంలో మహిళలు బుర్కా ధరించాల్సిన అవసరం ఉండినది. అంతేకాక వారి కుటుంబ సభ్యులు తప్ప వేరే పురుషులతో ఎటువంటి సంబంధము లేకుండా జెనానాలో (*zenana*) (మహిళలు నివసించు చోటు) ఏకాంత పరచబడిరి. ధనిక మహిళలు మూయబడిన పల్లకిలో పయనించిరి.

బుర్కా ధరించినప్పటికినీ కొన్ని విషయములలో ముస్లీం మహిళలు హిందూ మహిళలతో పోల్చినపుడు, సమాజంలో ఉన్నతమైన హోదా మరియు స్వేచ్ఛ కలిగివుండిరి. వారు తమ తల్లిదండ్రుల ఆస్తిని పొందుటకు, విడాకులు పొందుటకు హక్కును కలిగి వుండిరి. ఇటువంటి హక్కులు హిందూ మహిళలకు లేదు. రాజపుత్రులలో ఉండినట్లుగా పలు హిందూ సమాజములలో కూడా ఆడశిశువు జన్మించుట ఒక పాపంగా భావించిరి. ముస్లీం సంప్రదాయములో వితంతువుల సతీసహగమనము ఆచరణలో లేదు. ముస్లిం మహిళల విద్యకు ఆటంకం ఏదియూ లేకుండెను. అయితే, వీరు బహు భార్యత్వమును ఆదరించిరి.

సుల్తాన్ ఫిరోజ్ తుగ్లక్ 1,80,000 మంది బానిసలను కలిగివుండెను. ఇందులో 12,000 మంది హస్త కళాకారులు. అతని ప్రధాన మంత్రి ఖాన్ జహన్ మఖ్‌బుల్ 2,000 మంది మహిళా బానిసలను కలిగి వుండెను.

మిశ్రమ సంస్కృతి యొక్క పరిణామము (Evolution of Syncretic Culture)

భారతీయులతో తురుష్కుల సంబంధము, భవన నిర్మాణము, కళలు మరియు సాహిత్యములో కూడా దాని ప్రభావము చూపించింది.

భవన నిర్మాణకళ

భారతదేశంలో విలువంపు (Arch) గుమ్మటాలు, నేల మాళిగలు, సున్నపు రాయి మిశ్రణము వాడకం మరియు సరాసెనిక్ లక్షణాలు వంటి నిర్మాణ శైలులు ప్రవేశ పెట్టబడ్డాయి. పాలరాయి, ఎరుపు, బూడిద,

11th_History_Telugu_Medium_Unit_10.indd 182 28-02-2023 14:34:26

పసుపు రంగు ఇసుక రాళ్ళ వాడకం భవనాలకు అత్యధిక అందాన్ని చేకూర్చినవి. సుల్తానులు అంతకు ముందేవున్న భవనాలను తమ అవసరాలకు అనుగుణంగా సవరించుకొనిరి. ఢిల్లీ కుతుబ్‌మినార్‌కు ప్రక్కన వున్న కుతుబుద్దీన్ ఐబెక్ "ఖ్వాత్ ఉల్ ఇస్లామ్" మసీదు మరియు "అద్-హే-దిన్ ఖాజోప్రా" దీనికి తార్కాణములు. ఒక జైన మఠముపై నిర్మించబడిన హిందూ దేవాలయాన్ని "ఖ్వాత్-ఉల్-ఇస్లామ్" మసీదుగా మార్పుచేసిరి. ఒక మసీదుగా మార్చడానికి ముందు "అద్-హే-దిన్-ఖాజోప్రా" ఒక జైన మఠాలయముగా ఉండినది.

పశ్చిమ ఆసియానుండి హస్తకళాకారుల రాకతో విలువంపులు మరియు గుమ్మటాల నిర్మాణశైలి ఖచ్చితత్వమునకు పరిపూర్ణతకు చేరుకొన్నాయి. క్రమముగా స్థానిక కళాకారులు కూడా దీనిలో శిక్షణ పొందారు. బాల్బన్ సమాధి యొక్క మొదటి అంతస్థు విలువంపుతో అలంకరించబడినది. ఖ్వాత్-ఉల్-ఇస్లామ్ మసీదుకు ఒక ప్రవేశ ద్వారముగా అల్లాఉద్దీన్ ఖిల్జీ నిర్మించిన "అలాయ్ దార్వాజా" మొదటి వాస్తవిక గుమ్మటము. ఘియాజుద్దీన్ తుగ్లక్ మరియు మహమ్మద్ బీన్ తుగ్లక్‌లు ఢిల్లీలో తుగ్లకా ఖాద్ వద్ద యమునా నదిపై నిర్మించిన మానవ నిర్మిత సరస్సు మరియు దాని మధ్యలో అమర్చియుండిన కోట గుర్తించుకోదగినది. ఘియాజుద్దీన్ తుగ్లక్ సమాధి, ఒక ఎత్తైన వేదికపై గుమ్మటాలు కలిగిన ఏటవాలు గోడ నిర్మాణమును పరిచయము చేసినది. ఫిరోజ్ తుగ్లక్ యొక్క కట్టడములు ముఖ్యముగా అతని విలాస భవనమైన "అవుజ్ ఖాస్" (Hauz Khas) భారతీయ మరియు సారాసెనిక్ శైలులను అనుసరించి ఒక దానికి తర్వాత మరొక అంతస్థు వచ్చే విధంగా మిళితం చేసి కట్టబడింది. ఇది సమైక్య భావమునకు ప్రతీకగా నిలుచుచున్నది.



అలై దర్వాజా

శిల్పము మరియు చిత్రలేఖనము

భవనాలను జంతువులు మరియు మానవ చిత్రాలతో అళంకరించడం ఇస్లామిక్ ధర్మమునకు విరుద్ధమైనదని సనాతన ఇస్లామిక్ వేదాంత శాస్త్రము భావించినది. కావున, ఇస్లాముకు పూర్వము నిర్మించిన కట్టడములలో కనిపించెడి బాగుగా చెక్కబడిన సజీవ ప్రతిమలకు బదులుగా పుష్పములు మరియు జ్యామితి ఆకృతులు చెక్కబడినవి. చేతితో రాసిన ఖురాన్ సూక్తులతో భవనాలను ప్రత్యేకంగా అలంకరించెడి అరబ్బిక్ చిత్రలేఖన కళ కట్టడములకు మరింత శోభను చేకూర్చింది.

సంగీతము మరియు నాట్యము

సంగీతమనునది సామాజిక ధోరణులను స్పష్టంగా వ్యక్తీకరించెడి ఒక కళారంగము. రబాబ్ (Rabab) మరియు సారంగి వంటి సంగీత వాయిద్యాలను ముస్లీములు పరిచయము చేసిరి. భారతీయ సంగీతము ప్రపంచములో ఉన్న సంగీతములకన్నా గొప్పదని "అమీర్ ఖుస్రూ" బహిరంగంగా ప్రకటించారు. సూఫీల గానశిక్షణ ప్రేమ గీతాలను సంగీతంతో మేళవించి శ్రావ్యబద్ధంగా గానం చేయుట వంటి సంగీత మెళకువలు సంగీత కళాభివృద్ధికి దోహదపడినవి. సూఫీ సన్యాసి ఫిర్ బోధన్ (Pir Bhodan) సుల్తానుల కాలంనాటి

ఇల్టుమిష్‌చే నిర్మాణము పూర్తయినప్పుడు 72.5 మీటర్లు ఎత్తు ఉండిన కుతుబ్ మీనర్ ఫిరోజ్‌షా తుగ్లక్ చేపట్టిన మరమ్మతు పనుల కారణంగా 74 మీటర్లుగా పెరిగింది. 379 మెట్లు కలిగిన కుతుబ్ మీనార్, ఎత్తైన కట్టడంగా ప్రసిద్ధి చెందెను. అంతస్థులను గుర్తించే విధంగా నిలిచియున్న బాల్కనీలు క్రమబద్ధమైన ఏటవాలు గోపురం మరియు కోణీయ వేణువులాంటి అలంకారము, కట్టడం చుట్టూ వలయాకారాలు వలె అందంగా గోచరిస్తాయి.



11th_History_Telugu_Medium_Unit_10.indd 183 28-02-2023 14:34:27

గొప్ప సంగీత కళాకారునిగా ఖ్యాతిచెందెను. సంగీత అభివృద్ధికి ప్రభుత్వ ఆదరణ లభించినది. ఫిరోజ్ తుగ్లక్ సంగీతముపై చూపించిన ఆసక్తి "రాగ్ దర్బన్" (*Rag Darpan*) అను భారతీయ సంస్కృత సంగీత పుస్తకమును పారశిక భాషకు అనువాదించడంతో సమకాలీకరణకు దారితీసింది. నాట్యమునకు రాజదర్బారు ఆదరణ లభించింది. సంగీతకారులు, నృత్యకారులైన స్రత్ ఖాటన్ మరియు మీర్ అబ్రోజ్ జలాలుద్దీన్ ఖిల్జీ రాజదర్బారులో ఉండినట్లు జియా ఉద్దీన్ భరాణి తన రచనలందు పేర్కొనెను.

సాహిత్యము


అమీర్ ఖుస్రూ

"అమీర్ ఖుస్రూ" పారశీక పద్య, గద్య కావ్యాల రచనల్లో సుప్రసిద్ధుడుగా పరిగణింపబడెను. అతడు రచించిన ను సిఫిర్ (*Nu Siphr*) తొమ్మిది ఆకాశములు) అను గ్రంథములో తనను భారతీయునిగా పిలుచుకోవడం గర్వంగా భావించెను. ఆ గ్రంథములో అతడు, "భారతదేశము యొక్క శీతోష్ణస్థితి, భాషలు ముఖ్యంగా సంస్కృత భాష, కళలు, సంగీతం, ప్రజలు మరియు భారతదేశ జంతుజీవాలను ప్రశంసించెను. ఇస్లామిక్ సూఫీ సన్యాసులు సాహిత్యముపై పెను ప్రభావాన్ని కలుగజేశారు. సూఫీ సన్యాసి "నిజాముద్దీన్ – అవులీయా (Auliya)" యొక్క సంభాషణలను "ఫవైద్–ఉల్–ఫవాద్" అను గ్రంథములో "అమీర్ హస్సన్" పొందుపరచెను. జియా ఉద్దీన్ భరాణి, షంస్–ఉద్–ఇన్ సిరాజ్ అఫీఫ్, మరియు అబ్దుల్ మాలిక్ ఇజామీ మొదలగు వారి రచనలతో ఒక బలమైన చరిత్రను రచించే ఆలోచన ఏర్పడింది. జియా ఉద్దీన్ భరాణి గొప్ప పారశీక గద్య రచయితగా (ఆద్యునిగా) పేరుపొందెను. అబ్దుల్ మాలిక్ ఇజామి రచించిన "ఫుతు–ఉస్–సలాటిన్" అను కవితా సంకలనములో గజనీ మహమ్మద్ కాలము నుండి మహమ్మద్ బీన్ తుగ్లక్ కాలం వరకు ఇస్లామీయుల పాలనా చరిత్రను నమోదు చేసెను.

సంస్కృత గ్రంథములను అనువదించుట ద్వారా పర్షియా సాహిత్యము అభివృద్ధి చెందినది. పర్షియన్ పదాలకు సమానర్థకమైన హైందవీ (హిందూదేశ పదాలు) పదజాలంతో నిండియున్న నిఘంటువులను సంకలనము చేశారు. వీటిలో ముఖ్యమైనవి పక్రుదీన్ ఖవాస్ రచించిన "పర్హాంగ్–ఇ–కవాస్" మరియు మహమ్మద్ షడియాబాది రచించిన "మిఫ్టా–ఉల్–ఫ్యాజాలా" అనునవి. చిలుకల గ్రంథము (Book of Parrots) అనబడు టుటినామా (*Tuti Namah*) గ్రంథము "జియా నక్షాబి" పర్షియా భాషలోకి అనువదించిన సంస్కృత కథల సంకలనమగును. మహాభారతము మరియు రాజతరంగిణి కూడా పర్షియా భాషలోకి అనువాదం చేయబడింది.

సంస్కృత సాహిత్యము యొక్క పురోగతిని ఢిల్లీ సుల్తానుల పాలన అడ్డగించలేదు. సంస్కృతము మేధోవికాస భాషగా కొనసాగింది. సామ్రాజ్యము యొక్క వివిధ ప్రాంతాలలో స్థాపించబడిన సంస్కృత పాఠశాలలు, విద్యాసంస్థలు అభివృద్ధిచెందినవి. ఢిల్లీలోని 1276వ సంవత్సరమునకు చెందిన ప్రాచీన పాలం బావోలి సంస్కృత శిలాశాసనము సుల్తాను బాల్బన్ సుపరిపాలన కాలంలో విష్ణువు ఎటువంటి ఆందోళన లేకుండా క్షీర సాగరంలో శయనించి ఉన్నాడని సూచించుచున్నది. సంస్కృత సాహిత్యముపై అరబ్బు మరియు పర్షియన్ భాషల ప్రభావాన్ని అనువాదముల ద్వారా తెలుసుకొనవచ్చును. శ్రీవర (Shrivara) రచించిన "కథాకౌతుక" అను సంస్కృత గ్రంథములో యూసుఫ్ మరియు జులైకా కథను సంస్కృత ప్రేమకావ్యముగా రచించెను. కాశ్మీర్ రాజుల చరిత్రయైన భట్టావతార జైనవిలాస్ (*Zainavilas*) అను గ్రంథమును రచించుటకు ఫిరదౌసి రచించిన "షానామా" గ్రంథమును మార్గదర్శకముగా తీసుకొనెను.

సారాంశము

- 712వ సంవత్సరములో మహమ్మద్ బీన్ ఖాసిమ్ చేపట్టిన సింధు దండయాత్ర.
- 11వ శతాబ్దపు మొదటి ముప్పై సంవత్సరములు, దోపిడి లక్ష్యంగా ఘజినీ మహమ్మద్ దండయాత్రలు జరిగాయి.
- 12వ శతాబ్దపు చివరలో జరిగిన మహమ్మద్ ఘోరీ దండయాత్ర 1206లో కుతుబుద్దీన్ ఐబెక్ ఢిల్లీ సుల్తానుల పాలనను స్థాపించుటకు దారి తీసినది.

11th_History_Telugu_Medium_Unit_10.indd 184 28-02-2023 14:34:27

- సుల్తానుల ఆధునిక సైనిక వ్యూహాల కారణంగా 13వ శతాబ్దపు ప్రారంభములో రాజపుత్ర రాజులు తమ ఆధిపత్యాన్ని కోల్పోయారు.
- ఢిల్లీ సుల్తానులు ఐదు వంశములకు చెందిన వారగుదురు.
- ఈ పాఠములో మూడు ముఖ్య సుల్తాను వంశములైన బానిస వంశము, ఖిల్జీ వంశము, తుగ్లక్ వంశములకు ముఖ్యత్వము ఇవ్వబడినది.
- అలా-ఉద్-దిన్ ఖిల్జీ ప్రవేశపెట్టిన ప్రగతిశీల సైనిక మరియు మార్కెట్టు సంస్కరణలు.
- మహమ్మద్ బీన్ తుగ్లక్ యొక్క వినూత్న చర్యలు నాటి కాలమునకు అతిముఖ్యమైనవి అయినను అతని పతనమునకు దారితీసినవి.
- ఫిరోజ్ తుగ్లక్ యొక్క సంస్కరణలు మరియు నడవడికలు అతనికి ప్రజల ఆదరణను తెచ్చిపెట్టింది.
- సంస్కృతీ సమ్మేళనం సాహిత్యం, కళ, సంగీతము మరియు వాస్తుశిల్ప రంగాలలో పరస్పర అన్యోన్య ప్రభావములు రూపొందెను.

మూల్యాంకనము

IQ8XZ

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1) 8వ శతాబ్దములో అరబ్బులు దండయాత్ర చేసినపుడు సింధు పాలకుడు --------
   అ) హజాజ్ ఆ) మహమ్మద్-బిన్-ఖాసిం
   ఇ) జయసింహ ఈ) దాహర్

2) గజిని మహమ్మద్ భారతదేశముపై -------- సార్లు దండయాత్ర చేసెను.
   అ) 15 ఆ) 17
   ఇ) 18 ఈ) 19

3) పాలం బావోలి శిలాశాసనము -------- భాషలో వున్నది.
   అ) సంస్కృత ఆ) పర్షియన్
   ఇ) అరబిక్ ఈ) ఉర్దూ

4) ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఖజురహో దేవాలయమును నిర్మించినవారు --------
   అ) రాష్ట్రకూటులు ఆ) తోమర్‌లు
   ఇ) చందేలూలు ఈ) పరమార్‌లు

5) మమ్‌లక్ అను అరబిక్ పదము ---------- హోదాను సూచించును.
   అ) బానిస ఆ) రాజు
   ఇ) రాణి ఈ) సైనికుడు

6) ఇబిన్ బటుటా ఒక -------- దేశ యాత్రికుడు.
   అ) మొరాకో ఆ) పర్షియా
   ఇ) టర్కీ ఈ) చైనా

7) రాజ పదవిని త్యజించి ఢిల్లీకి దూరముగా 30 సంవత్సరములు ప్రశాంతముగా జీవించిన ఒకే ఒక సుల్తాను ----------
   అ) ముబారక్ షా ఆ) ఆలమ్ షా
   ఇ) ఖిజర్ ఖాన్ ఈ) తుగ్రిల్ ఖాన్

8) జతపరిచి, సరియైన జవాబును ఎన్నుకొనుము.
   అ) రామచంద్ర - 1) కాకతీయ
   ఆ) ఖాన్-ఇ-జహాన్ - 2) పద్మావత్
   ఇ) మాలిక్ మహమ్మద్ జైసి - 3) మాన్‌సింగ్
   ఈ) మన్ మందిర్ - 4) దేవగిరి
   అ) 2,1,4,3 ఆ) 1,2,3,4
   ఇ) 4,1,2,3 ఈ) 3,1,2,4

II. సంక్షిప్త జవాబులు వ్రాయుము.

1. మహమ్మద్ గజనీ పాలకుడు అగుట.
2. గజనీ మహమ్మద్‌చే పోషించబడిన పండితులు.
3. తురుష్కుల దండయాత్ర సమయములో ఉత్తర భారతదేశాన్ని పాలించుచుండిన ముఖ్యమైన రాజపుత్ర వంశములు.
4. నలభై మంది వ్యవస్థ (Forty System)
5. ఇస్లాం సంగీతకారులు పరిచయము చేసిన సంగీత వాయిద్యాలు.

11th_History_Telugu_Medium_Unit_10.indd 185 28-02-2023 14:34:27

III. క్లుప్తముగా జవాబులు వ్రాయుము.

1. మహమ్మద్ బిన్ ఖాసిం యొక్క సైనిక దాడులకు తక్షణ కారణములను తెలుపుము.
2. భారతదేశములో గజనీ మహమ్మద్ యొక్క సైనిక దాడులకు కారణములేవి?
3. రజియా సుల్తానా అధికారము నుండి ఎందుకు తొలగించబడినది?
4. మాలిక్ కాపూర్ యొక్క దక్షిణ భారతదేశ దండయాత్రల గురించి వ్రాయుము.
5. మహమ్మద్-బిన్-తుగ్లక్ యొక్క ప్రయోగములు విఫలమగుటకు కారణములేవి?

IV. వివరముగా జవాబులు వ్రాయుము.

1. గజనీ మహమ్మద్ యొక్క దోపిడీ దాడులు మతపరమైన అభిజాత్యముగా కాకుండా, రాజకీయ మరియు ఆర్థిక లక్షణాలను కలిగియున్నవి. వివరించుము.
2. భారతదేశ చరిత్రలో రెండవ తరైన్ యుద్ధము ఒక ప్రధాన మలుపు అని నీవెట్లు నిరూపించ గలవు?
3. గజనీ మహమ్మద్ మరియు ఘోరీ మహమ్మద్ మధ్య గల సారూప్య భేదాలను పేర్కొనుము.
4. అలా ఉద్దీన్ ఖిల్జీ యొక్క ఆర్థిక సంస్కరణలను చర్చించుము.
5. ఫిరోజ్‌షా తుగ్లక్ యొక్క పాలనను అంచనా వేయుము.
6. ఢిల్లీ సుల్తానుల యొక్క పరిపాలనా విధానమును గురించి వివరించుము.

కృత్యములు

1. ఢిల్లీ సుల్తానుల చిత్రములను మరియు వారు వదలి వెళ్ళిన స్మారక చిహ్నముల చిత్రములను సేకరించి, వాటిని అతికించి ఒక ఆల్బం తయారుచేయుము.
2. పృథ్వీరాజ్ మరియు సంయుక్తల జీవితమును (episode) నాటకముగా ప్రదర్శించుము.

పరిశీలనా గ్రంథములు

1. Satish Chandra, *History of Medieval India*, Orient BlackSwan, 2009.
2. Irfan Habib, *Medieval India I: Essays in the History of India,* Oxford University Press, 1999.
3. Irfan Habib, *Medieval India: The Study of Indian Civilization*, National Book Trust, (2008).
4. Sunil Kumar, *The Emergence of Delhi Sultanate*, Permanent Black, 2010.
5. Abraham Eraly, *The Age of Wrath*, Penguin, 2014.

A-Z పదకోశము

chauvinism	aggressive support to one's own group or creed	తీవ్ర జాతీయవాదము
investiture	ceremony to install someone in authority or office	పట్టాభిషేకము
magnum opus	a great work of literature, history or art	మహత్తర కావ్యం
treacherous	unreliable, betraying	వంచన
intrigue	plotting to do something illegal or harmful	కుట్ర
conciliatory	willing to accept mediation in a dispute	రాజీ, సయోధ్య, సంధి
exuberance	liveliness	సజీవమైన, ఉత్సాహము
punitive	punishing	శిక్షాత్మక
garrison	troops stationed in a fortress	సైనిక శిబిరం
collision	clash or conflict	ముట్టడి, సంఘర్షణ
incursion	invasion	ఆకస్మిక దండయాత్ర

11th_History_Telugu_Medium_Unit_10.indd 186 28-02-2023 14:34:27

అధ్యాయము

11

తరువాతి చోళులు మరియు పాండ్యులు

అభ్యసన లక్ష్యాలు

తరువాతి కాల చోళులు మరియు పాండ్యుల రాజ్యములను గురించిన జ్ఞానమును పొందుటకు విద్యార్థులను అనుమతించడం ఈ పాఠం యొక్క ముఖ్య లక్ష్యాలు.

I చోళులు

- చోళ పాలకుల విజయములు
- చోళుల ప్రాంతములోని సాంస్కృతిక పరిణామము
- అభివృద్ధి చెందిన వ్యవసాయం మరియు నీటిపారుదల వ్యవస్థ ఆవిర్భావము.
- మధ్యయుగ తమిళ సమాజంలో దేవాలయముల పాత్ర.
- చోళుల కాలంలోని సముద్రమార్గ విదేశీ వాణిజ్యం.

II పాండ్యులు

- మధురై రాజధానిగా పాండ్యుల అభివృద్ధి.
- మాలిక్‌కపూర్ యొక్క దండయాత్ర మరియు పాండ్య రాజ్య పతనము.
- సుల్తాన్ అల్లావుద్దీన్ ఖిల్జీని ఆహ్వానించిన వారసత్వ వివాదం.
- పాండ్యుల పాలనలో నీటిపారుదల, వ్యవసాయము మరియు వాణిజ్యము.
- దక్షిణ తమిళనాడులో మతము మరియు సంస్కృతి.

పరిచయం

ప్రారంభ చారిత్రక కాలంలో తమిళ దేశాన్ని పాలించిన మూడు శక్తివంతమైన రాజవంశములలో చోళులు ఒకరు. సంఘకాల సాహిత్యములలో మూవేందర్‌గా వర్ణించబడిన వారిలో ఒకరైన చోళులు శౌర్య సాహసాలకు మరియు తమిళ భాషాపోషణకు ప్రసిద్ధి చెందారు. పలు సాహిత్య గీతాలు వారి కీర్తిని గురించి ప్రశంసించాయి. ఏదేమైననూ సంఘకాలం తరువాత సా.శ. 9వ శతాబ్దము వరకు వాటిని గురించి తెలియజేయుటకు ఎటువంటి దస్తావేజులు లేవు. మధ్యకాలంలో తమిళగం అధిగమించిన మార్పులు ఈ ప్రాంతములో భారీ పరివర్తనను తెచ్చి, దీర్ఘకాలిక రాచరిక రాజ్యాల ఆవిర్భావమునకు కారణమయ్యెను. అందులో చోళులు కూడా ఒకరు.

వ్యవసాయం విస్తరించడానికి నదీ లోయలు దోహదపడ్డాయి. ఇది శక్తివంతమైన రాజ్యముల ఆవిర్భావమునకు దారితీసింది. వ్యవసాయ విజృంభణ ఫలితంగా అధిక ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేయబడినవి. కానీ, ఈ అధిక సంపద అసమానత్వ పంపిణీకి దారితీసింది. మునుపటి కాలమునకు భిన్నంగా సమాజం క్రమంగా చాలా విభిన్నంగా మారింది. ఉత్తర భారతదేశం నుండి వచ్చిన విద్యా సంస్థలు మరియు భావజాల ఆలోచనలు, దేవాలయములు మరియు అవి ప్రాతినిధ్యం వహించిన మతము భారతదేశములో క్రొత్త శక్తిగా ఉద్భవించాయి. నాయన్మార్లు మరియు ఆళ్వారుల నేతృత్వంలోని భక్తి ఉద్యమం భావజాలంను మరియు వారు ప్రాతినిధ్యం వహిస్తున్న విశ్వాసమును ప్రాచుర్యం చేసింది. అదే విధంగా ఉత్తర భారతదేశంలో ఉద్భవించిన రాజకీయ ఆలోచనలు మరియు సంస్థలు త్వరలో దక్షిణాది రాజ్యాల వైపు రాసాగాయి. అన్ని క్రొత్త పరిణామముల యొక్క

11th_History_Telugu_Medium_Unit_11.indd 187 28-02-2023 14:35:18

సంచిత ఫలితం ఒక రాచరిక పాలనకు దారి తీసింది. ప్రాచీన చోళ వంశానికి చెందిన వారసులు ఈ రాచరిక పాలనకు అధ్యక్షత వహించిరి.

చోళ రాజ్యం అంతరించిన తరువాత, మధురైలోని వైగై నదీ పరివాహక ప్రాంతములలో తమ పరిపాలనను ప్రారంభించిన పాండ్యులు 14వ శతాబ్దంలో బలమైన రాజ్యాన్ని రూపొందించారు. చోళుల వలె పాండ్యులు కూడా వ్యవసాయ రంగము మరియు వర్తక రంగములలో గణనీయమైన ఆదాయమును పొందారు. పాండ్యుల పరిపాలనలో వాణిజ్య వ్యాప్తి విదేశాలలో కూడా కొనసాగినది. పాండ్య రాజ్యంలో ఒక భాగముగా ఉన్న తిరునల్వేలి ప్రాంతము ఇతర దేశములకు అనగా మలబార్ తీరప్రాంతములకు ధాన్యం, ప్రత్తి, ప్రత్తి వస్త్రములు మరియు ఎద్దులను ఎగుమతి చేసింది. అంతేకాక పశ్చిమ మరియు ఆగ్నేయ ఆసియాతో వాణిజ్య సంబంధాలు పెరిగాయి. పాండ్య రాజులు మత, సాంస్కృతిక మరియు రాజకీయ అంశాలను మేళవించడం ద్వారా సాంస్కృతిక వారసత్వమును రూపొందించిరి. ఇది గుప్తుల యుగము నాటి శాస్త్రీయ సజాతీయతకు పూర్తి భిన్నంగా ఉండెను.

I చోళులు

చోళ వంశము – పుట్టుక (Origin of the Dynasty)

సంఘయుగము తరువాత మనకు లభించిన దస్తావేజులు / రుజువుల ఆధారముగా చోళులు కావేరి ప్రాంతములోని పల్లవుల అధీనములో ఉండిరని మనకు తెలియుచున్నది. విజయాలయ అనునతడు (సా.శ.850–871) ముత్తరయ్యార్ అనునతని నుండి కావేరి డెల్టా ప్రాంతాలను జయించడంతో చోళుల పునరుజ్జీవనము ప్రారంభమైనది. అతను తంజావూరు నగరమును నిర్మించి, 850వ సంవత్సరములో చోళ రాజ్యమును స్థాపించెను. కాబట్టి, చరిత్రకారులు వారిని తరువాతి చోళులు లేదా ఇంపీరియల్ చోళులు అని పిలిచిరి. రాగి రేకులలో అతని వారసులను గురించిన ఆధారాలు మనకు అందుబాటులో ఉన్నవి. వారి పూర్వీకులలో "కరికాల చోళుడు" సంఘ యుగపు చోళులలో ప్రఖ్యాతి చెందినవాడు. వారి వంశ వృక్షములోని తొలి రాజు పేరు "చోళ" అని పేర్కొనబడినది. కిల్లి, కొచ్చంగానన్ మరియు కరికాలన్ అనబడువారు చోళ వంశ వృక్షములోని వారని రాగి రేకులపై ముద్రించబడినది.



బృహదీశ్వరాలయ శాసనాలు

పరాంతక I (907–955) నుండి కులోత్తుంగ III (1163–1216) వరకు విజయాలయ చోళుని యొక్క ప్రముఖ వారసులు చోళులకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిరి. పరాంతక చోళుడు చోళ రాజ్య సరిహద్దులను విస్తరించడానికి మరియు రాజ్య సుస్థిరతకు గట్టి పునాది వేసెను. తంజావూరులోని అత్యంత అందమైన బృహదీశ్వర ఆలయమును నిర్మించిన రాజరాజ I (985–1014) మరియు అతని కుమారుడు రాజేంద్ర I (1014–1044) చోళులు వారి పూర్వీకులు చేపట్టిన రాజ్య అభివృద్ధిని ఏకీకృతం చేసి, ద్వీపకల్ప భారతదేశమంతటా చోళ ఆధిపత్యమును స్థాపించిరి.

ఆధారాలు

రాగి ఫలకాలు మరియు రాతిపై చెక్కిన పదివేలకు పైగా శాసనములు వంటి ప్రాథమిక వనరుల ద్వారా మనము చోళుల చరిత్రను గురించి తెలుసుకొనవచ్చును. శాసనములపై ప్రధానంగా పాలకులు మరియు ఇతర వ్యక్తులు దేవాలయములకు చేసిన దానము మరియు విరాళాలను గురించిన వివరాలు నమోదు చేయబడినది. భూముల లావాదేవీలు మరియు పన్నులు (సేకరణ మరియు మినహాయింపులు రెండూ) వంటి అంశాలు అందులో పేర్కొనబడి ఉన్నాయి. తరువాతి కాలంనాటి శాసనాలు సమాజంలోని భేదములను, కులాలు, ఉప కులాలను మరియు సామాజిక నిర్మాణం గురించిన సమాచారమును అందించును. రాతి శాసనాలే కాకుండా, రాగి ఫలకాలలో కూడా రాజుల ఆదేశాలు ఉన్నవి. వంశ వృక్షము, యుద్ధాలు, ఆక్రమణలు, పరిపాలనా విభాగములు, స్థానిక పాలన, భూ హక్కులు మరియు విధించిన వివిధ పన్నుల

11th_History_Telugu_Medium_Unit_11.indd 188 28-02-2023 14:35:19

వివరాలు వాటిపై లిఖించబడియున్నవి. చోళుల కాలంలో సాహిత్యం కూడా అభివృద్ధి చెందినది. మతపరమైన తమిళ రచనలలో శైవం మరియు వైష్ణవానికి సంబంధించిన గ్రంథములు ఉండెను. కళింగత్తుప్పరణి, కులోత్తుంగ చోళన్ పిళ్ళై తమిళ్, మూవరులా గొప్ప ఇతిహాసమైన కంబ రామాయణం వంటి గ్రంథాలు ఈ కాలమునకు చెందినవి. నేమినాదం, వీరచోళీయం మరియు నన్నూల్ అనునవి ప్రసిద్ధ వ్యాకరణ రచనలు. ఈ కాలములో "పాండిక్కోవై" మరియు "తక్కయాగప్పరిణి" అను ఇతర ముఖ్యమైన సాహిత్య రచనలు చేయబడెను.

భూభాగం (రాజ్యము) (Territory)

సాంప్రదాయకంగా తమిళదేశంలో చోళ రాజవంశము యొక్క పాలనలో ఉండిన ప్రాంతములను 'చోనాడు' లేదా 'చోళనాడు' అని అందురు. వారి ప్రధాన రాజ్యమైన 'చోళమండలం' కావేరి నది డెల్టా ప్రాంతములో కేంద్రీకృతమైనది. ఈ పదము ఐరోపా భాషలో 'కోరమండల్'గా మారినది. దక్షిణ భారతదేశంలోని తూర్పుతీర మైదాన ప్రాంతాలను ఈ విధంగా పిలుస్తారు. ప్రస్తుత పుదుక్కొట్టై, రామనాథపురం జిల్లాలు మరియు పశ్చిమ తమిళనాడులోని కొంగునాడు మొదలగు ప్రాంతాలు సైనిక విజయాల ద్వారా చోళ రాజ్యంలో చేరియుండెను. 11వ శతాబ్దం నాటికి, దండయాత్రల ద్వారా చోళులు తొండైనాడు (తమిళ దేశము యొక్క ఉత్తర భాగము), పాండ్య నాడు (తమిళ దేశము యొక్క దక్షిణ భాగము), గంగైవాడి (దక్షిణ కర్ణాటక భూభాగము) మరియు మలైమండలం (కేరళ భూభాగం) వరకు చోళ సామ్రాజ్యమును విస్తరించారు. చోళులు సముద్రములపై పయనించి విదేశాలకు వెళ్ళి శ్రీలంక యొక్క ఈశాన్య భాగములను స్వాధీనం చేసుకొని తమ అధీనంలో ఉంచుకొన్నారు. ఈ ప్రాంతమును "ముమ్ముడి –చోళమండలం" అని అందురు.



మొదటి రాజేంద్ర చోళుని 'కరంతై' రాగి ఫలక శాసనము

11.1.1 చోళ సామ్రాజ్య నిర్మాణము (Empire Building)

చోళ రాజులలో అత్యంత ప్రసిద్ధి చెందిన వారు రాజరాజ I. ఇతను నౌకాదళముతో పశ్చిమ తీర ప్రాంతములను, శ్రీలంక మరియు హిందూ మహాసముద్రములో ఉన్న మాల్దీవులను జయించాడు. శ్రీలంకపై రాజరాజ చోళ I యొక్క సైనిక విజయం వలన దాని ఉత్తర మరియు తూర్పు ప్రాంతాలు చోళుల ప్రత్యక్ష నియంత్రణలోకి వచ్చినవి. రాజరాజ చోళుడు I తన రాజ్యంలో క్రొత్తగా విలీనమైన ప్రాంతములను పరిపాలించుటకు ఒక తమిళ ముఖ్య అధికారిని నియమించి దేవాలయములను నిర్మించవలెనని ఆదేశించారు. దీనిని స్థానికంగా శివ దేవాలే (శివ మందిరం) అని పిలుస్తారు. శ్రీలంకలో నియమింపబడిన చోళ అధికారి, మహాటిట్ట అను ప్రదేశములో ఒక దేవాలయమును నిర్మించారు. ఈ ఆలయమును రాజరాజేశ్వర ఆలయం అని అంటారు.



గురువు కరువూర్ దేవర్‌తో రాజరాజ I.

రాజరాజ చోళుడు I జీవించి ఉన్నప్పటికీ, తమ కుమారుడైన రాజేంద్ర I ను అతని వారసుడుగా నియమించాడు. రెండేళ్ళపాటు వారు సంయుక్తంగా చోళ రాజ్యమును పరిపాలించిరి. రాజేంద్ర I, తన తండ్రి యొక్క సైనిక దళముతో పశ్చిమ చాళుక్యులను ముట్టడించెను. పర్యవసానంగా చోళ సామ్రాజ్యం యొక్క సరిహద్దు తుంగభద్ర నది వరకు విస్తరించినది. రాజరాజ I మధురైను ముట్టడించినపుడు, పాండ్యులు తమ సింహాసనం మరియు ఆభరణములతో తప్పించుకొని శ్రీలంకలో ఆశ్రయం పొందారు. ఆ తరువాత రాజేంద్ర I శ్రీలంకను జయించి పాండ్య సింహాసనం మరియు ఇతర రాచరికపు ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

1023లో రాజేంద్ర I ఉత్తర భారతదేశమునకు తన దండయాత్రను కొనసాగించి అక్కడి సైనికదళమును స్వాధీనం చేసుకొన్నాడు. అతను తన దండయాత్రను గోదావరి నది వరకు కొనసాగించి,

11th_History_Telugu_Medium_Unit_11.indd 189 28-02-2023 14:35:19

తర్వాత సైన్యాధ్యక్షునికి సైన్యాన్ని అప్పగించి అతని నేతృత్వంలో దండయాత్రను కొనసాగించమని ఆదేశించాడు. ఆయన ఉత్తర భారతదేశంలో సాధించిన విజయములకు జ్ఞాపకార్థంగా "గంగైకొండ చోళపురము"ను నిర్మించెను.

చోళుల పాలనలో తమిళుల నావికాదళ విజయములు గరిష్ట స్థాయికి చేరుకొన్నాయి. కోరమండల్ మరియు మలబార్ తీరములు రెండూ కూడా చోళుల నియంత్రణలో ఉండెను. చోళుల నావికాదళం యొక్క ఆధిపత్యం కొన్ని దశాబ్దాలపాటు బంగాళాఖాతము నందు స్థిరముగా ఉండెను. రాజేంద్రుని యొక్క నావికాదళం శ్రీవిజయపై (దక్షిణ సుమత్రా) దాడి చేసెను. శ్రీవిజయ రాజ్యము 700 నుండి 1300 సం॥ల మధ్య ఆగ్నేయ ఆసియాలో నావికాదళము మరియు సముద్ర వాణిజ్యమునందు అత్యంత ప్రగతి చెందిన రాజ్యము. అదేవిధంగా సామంత రాజ్యమైన ఖేడా (కడారం)ను కూడా రాజేంద్ర స్వాధీనం చేసుకొన్నాడు. కావున, రాజేంద్ర చోళునికి 'కడారం కొండాన్' అను పేరు వచ్చెను.

1003లో రాజరాజ I మరియు 1009లో రాజేంద్ర I చే పశ్చిమ చాళుక్య సామ్రాజ్యముపై చేపట్టబడిన చోళుల దండయాత్రలు చాలా విజయవంతమైనవి. రాజేంద్ర I తన కొడుకును పంపించి చాళుక్యుల రాజధానియైన కళ్యాణిని ధ్వంసం చేయించాడు. కళ్యాణి నుండి తెచ్చిన ద్వారపాలకుని విగ్రహాన్ని కుంభకోణం సమీపంలోని "దారాసురం" ఆలయంలో అమర్చారు. ఇప్పటికీ మనము ఆ విగ్రహాన్ని చూడవచ్చును. రాజేంద్ర I ముడికొండ చోళన్ (కిరీటమును ధరించిన చోళుడు), గంగైకొండాన్ (గంగానది ప్రాంతమును జయించినవాడు), కడారంకొండాన్ (కడారంను జయించినవాడు) మరియు పండిత చోళన్ అను బిరుదములను పొందెను.

11.1.2 చోళుల పరిపాలన (Chola Adminstration)

రాజు

చోళుల పరిపాలన గురించి చరిత్రకారులు భిన్న అభిప్రాయాలను కలిగి ఉన్నారు. చోళుల పాలనలో వంశ పారంపర్య రాచరికం అధ్యక్షత వహించింది. ఆ కాలమునాటి సాహిత్యము మరియు శాసనములలో చోళరాజులు కీర్తింపబడిరి. రాజులు భగవంతునితో సమానంగా పెరుమాన్ లేదా పెరుమగన్ (పెద్దమనిషి), ఉలగుడయ పెరుమాళ్ (ప్రపంచ ప్రభువు) మరియు ఉలగుడైయనయనర్ (ప్రపంచ ప్రభువు) వంటి పేర్లతో పిలువబడిరి. తరువాతి కాలంలో చక్రవర్తి మరియు త్రిభువన చక్రవర్తి (మూల్లోకాల చక్రవర్తి) అను బిరుదులను స్వీకరించారు. పట్టాభిషేక సమయంలో, పట్టాభిషేకం చేసుకొన్న రాజుల పేరుకు 'దేవ' అనే ప్రత్యయాన్ని చేర్చు సాంప్రదాయం ఆచరణలో ఉండెను. రాజులు దేవుని సహచరుడు (తంబిరాన్ తోళర్) అని చెప్పుకోవడం ద్వారా చట్టబద్ధతను పొందినారు.

చోళ పాలకులు, బ్రాహ్మణులను ఆధ్యాత్మిక గురువులుగా లేదా రాజగురువులుగా (రాజ్య మార్గదర్శిగా) నియమించారు. రాజరాజ I మరియు రాజేంద్ర I శాసనములలో రాజగురువు మరియు సర్వశివుల పేర్లను ప్రస్తావించిరి. అందువలన చోళరాజులు బ్రాహ్మణులకు బ్రహ్మదేయములు మరియు చతుర్వేదిమంగళాలు అను పేరుతో భూములను దానం ఇచ్చిరి.

మాగాణములు (Provinces)

ఇంతకు ముందు చెప్పినట్లుగా చోళుల భూభాగము (మాగాణాలు) విజయాలయ చోళుని కాలం నుంచి క్రమంగా విస్తరించింది. ఈ మాగాణ ప్రాంతములు "సామంత రాజులు" ("feudatories".) నియంత్రణలో ఉండెనని చరిత్రకారులచే అభివర్ణించబడింది. రాజరాజ I ఈ మాగాణములను ఏకీకృతంచేసి ఒక్కో మాగాణానికి ఒక గవర్నరును నియమించారు. పాండ్య రాజ్యములో చోళ –పాండ్య, శ్రీలంకలో చోళ లంకేశ్వర, దక్షిణ కర్ణాటకలోని గంగైవాడి ప్రాంతమునకు చోళగంగ గవర్నర్లుగా నియమింపబడిరి. (ఈ మూడు ప్రాంతాలు తరవాత ముమ్మడి చోళమండలము అని పిలవబడింది.) ఇరుక్కువేలర్లు, ఇలంగోవేలర్లు, మనవర్లు మరియు బాణర్‌లు మొదలగు సామంత రాజ్యాలు చోళుల రాజ్యంలో విలీనం చేయబడ్డాయి. ఈ సామంత రాజులు కూడా చోళుల పరిపాలనలో పలు బాధ్యతాయుత పదవులందు నియమింపబడిరి.

సైన్యము

చోళులు చక్కటి వ్యవస్థీకృత సైన్యమును కొనసాగించిరి. సైన్యము మూడు సాంప్రదాయ విభాగాలుగా విభజింపబడింది. అవి: పదాతిదళం,

11th_History_Telugu_Medium_Unit_11.indd 190 28-02-2023 14:35:19

అశ్వదళం, గజదళం. అంతేకాక విల్లు బాణముతో యుద్ధం చేయువారు, కత్తితో యుద్ధం చేయువారు, కొండువర్ మొదలగువారు ఉండిరి. సైన్యములో రెండు రకములైన శ్రేణులు ఉండెను. అవి: ఎగువ శ్రేణి, దిగువ శ్రేణి. (పెరుందనం మరియు సిరుదనం). 13వ శతాబ్దమునకు చెందిన ఒక చైనా భౌగోళిక శాస్త్రవేత్త ప్రకారం చోళ సైన్యం 60 వేల యుద్ధ ఏనుగులను కలిగియుండెను. ఈ ఏనుగుల వీపుపై యుద్ధవీరులు ఉండుటకు అనుగుణమైన 'ఇల్లు' లాంటి నిర్మాణాలు ఉంటాయి. వీటిలో నుండి యుద్ధవీరులు యుద్ధం చేయుచుండిరి. విదేశాలలో చోళులు చేపట్టిన దండయాత్రలు అత్యంత ప్రాముఖ్యత పొందాయి. చోళుల నౌకాదళమునందు 'అసంఖ్యాకమైన' యుద్ధనౌకలు ఉండెనని చరిత్రకారులు విస్మయపడిరి. సాధారణముగా సైనికులు పడైప్పట్రు (మిలటరీ హోల్డింగ్) హక్కులను ఆస్వాదించారు. రాజధాని నగరంలో స్థాపించబడిన సైనిక శిబిరాన్ని పడైవీడు అని అందురు. స్వాధీనం చేసుకున్న భూభాగంలోని సైనిక కేంద్రములను నిలైప్పడై అని పిలిచిరి. సైనిక విభాగపు అధ్యక్షుని తొలుత 'నాయగం' అనియు, పిదప 'పడైముదలి' అనియు పిలిచిరి. సైనికదళ అధిపతిని "సేనాపతి", "దండనాయగం" అని పిలిచిరి.

స్థానిక పరిపాలన (Local Organisation)

చోళుల కాలంలో వివిధ స్థానిక పాలనా సమూహములు చురుకుగా పనిచేసినవి. అవి: ఊరార్, సభయార్, నగరత్తార్ మరియు నట్టార్ అనునవి. ఇవి స్వయం ప్రతిపత్తి కలిగి పాలనను నిర్వహించాయి. ఈ స్థానిక పాలనా వ్యవస్థ పైననే చోళుల పాలనాపునాదులు రూపొందింపబడ్డాయి.

ఊరార్ (Urar)

వ్యవసాయము విస్తరించిన గ్రామీణ ప్రాంతాలలోని నివాసాలను "ఊర్" అని అందురు. గ్రామములలో భూస్వాములుగా ఉన్న వారిని "ఊరార్" అని అంటారు. ఊరార్ అనువారు గ్రామంలోని రైతులకు ప్రతినిధులుగా ఉండెడివారు. దేవాలయముల నిర్వహణ, చెరువులను నిర్మించడం మరియు వాటిలోని నీటిని సరఫరా చేయడం వంటివి ఊరార్‌కు అప్పగించబడినవి. ఆదాయ సేకరణ, శాంతి భద్రతల నిర్వహణ, రాజు ఆదేశములను పాటించడం మొదలగు విధులను కూడా వీరు నిర్వర్తించారు.

సభయార్ (Sabhaiyaar)

రైతులు / భూస్వాముల నివాస స్థావరములను 'ఊర్' అని పిలిచిరి. అధిక సంఖ్యలో రైతులు నివాసమున్న ప్రాంతము 'వేలాన్‌వగై' అని పిలిచిరి. బ్రాహ్మణుల నివాసములు 'బ్రహ్మదేయం' అని పిలవబడెను. బ్రాహ్మణుల నివాస స్థావరములలో ఉన్న "సభ" అనునది దేవాలయాలు, వాటికి సంబంధించిన ఆస్తులు మరియు వ్యవహారములను నిర్వహించెను. ఆలయ భూములకు అనుసంధానించబడిన నీటిపారుదల చెరువులను నిర్వహించే బాధ్యత దీనికి కలదు. ఊర్ మాదిరిగానే సభ (సభయార్) కూడా పరిపాలన, భూ ఆదాయము మరియు న్యాయశాఖ వంటి కార్యకలాపములను నిర్వహించడంలో రాజ్య ప్రతినిధిగా పని చేసినది.

నగరత్తార్ (Nagarattaar)

నగరం అనునది వ్యాపారస్తుల నివాస ప్రాంతాలు. అయిననూ, తాపీ పని (ఇండ్లు కట్టుట), కమ్మరి, కంసాలి మరియు కుమ్మరి, నేత వృత్తి మొదలగు చేతివృత్తుల వారు కూడా ఈ స్థానములందు నివసించిరి. వీటికి నగరత్తార్ ప్రాతినిధ్యం వహించారు. వీరు దేవాలయముల నిర్వహణలో సంబంధం కలిగి ఉండిరి. వీరు దేవాలయాల నిర్వహణకు ఆర్థిక సహాయం కూడా చేసిరి. రాజరాజ I పరిపాలనా కాలంలో మామల్లపురం 'మానగరం' అనే సంస్థ చేత పరిపాలింపబడినది. నగరములలో స్థానిక వస్తువులు మార్పిడి చేయబడినవి. చైనా రచనల ప్రకారం పట్టు, పింగాణి, కర్పూరం, లవంగాలు, గంధపు చెక్కలు మరియు ఏలకులు వంటి వస్తువుల వినిమయం జరిగెను. స్వదేశీ వాణిజ్యం మరియు విదేశీ వాణిజ్యమును అభివృద్ధి చేయుటకు కులోత్తుంగ చోళుడు సుంకము (పన్ను) సేకరణను ఉపసంహరించుకొన్నాడు. అందువలన అతడు "సుంగం తవిర్త చోళన్" అను బిరుదు పొందెను.

నాట్టార్ (Nattar)

నాడు అనునది అనేక ఊర్‌ల (గ్రామముల) యొక్క సమూహంగా ప్రకటింపబడినది. కాలువలు, చెరువులు వంటి నీటిపారుదల వనరుల చుట్టూ ఉన్న బ్రహ్మదేయములను మినహాయించి, తక్కినవన్నియు 'నాడు' అనబడెను. వేలాన్‌వగై గ్రామాలకు చెందిన భూస్వాములు (రైతుల) యొక్క సమాఖ్య "నాట్టార్"

11th_History_Telugu_Medium_Unit_11.indd 191 28-02-2023 14:35:19

స్థానిక ఎన్నికలు మరియు ఉత్తర మేరూర్ శాసనములు బ్రహ్మధేయాలలో (బ్రాహ్మణులకు ఇవ్వబడిన పన్ను రహిత భూములు) ఒకటిగా ఉన్న ఉత్తరమేరూర్ (చారిత్రక నామము ఉత్తరమల్లూరు చతుర్వేది మంగళం) వద్ద లభించిన రెండు శాసనములు (సా.శ.919 మరియు 921) స్థానిక ఎన్నికల నిర్వహణ మరియు స్థానిక పాలనను గూర్చి తెలియజేయుచున్నవి. బ్రాహ్మణుల నివాసాల కోసం పనులు నిర్వహించడానికి వేర్వేరు సమూహములకు చెందిన సభ్యులను ఎన్నుకొనే పద్ధతి ఇందులో సూచించబడినది. దీని ప్రకారం గ్రామమును 30 విభాగాలుగా విభజించారు. ప్రతి విభాగానికి ఒత సభ్యుడు ఎంపిక చేయబడును. ఒక్కో సభ్యుడు ఒక్కో కమిటీని నిర్వహణ చేయును. అవి: చెరువుల నిర్వహణ కమిటీ, పబ్లిక్ వర్క్స్ కమిటీ, తోట పనులు కమిటీ, కరువు ఉపశమన కమిటీ మరియు బంగారు సంబంధిత కమిటీ మొదలగునవి. సభ్యత్వం కోసం పోటీదారుల అర్హతను స్పష్టంగా చెప్పబడినవి. పురుషులు మాత్రమే ఎన్నికలలో పోటీ చేయవచ్చు. పోటీదారుల వయస్సు 35 సంవత్సరాలకు పైబడి 70 ఏళ్ళ లోపల ఉండాలి. ఆస్తి మరియు సొంత ఇంటిని కలిగి ఉండాలి. వేదములలో మరియు వ్యాఖ్యానములలో నిపుణులై యుండవలెను. ఒక వర్గంలో పోటీ చేయగల వారందరి పేర్లను ప్రత్యేక తాటి ఆకులపై వ్రాసి ఒక కుండలో ఉంచబడును. పిదప సభలోని ఒక చిన్న కుర్రాడిని పిలిచి, కుండలో వ్రాసి ఉంచిన తాటి ఆకుల్లో ఒకదానిని తీయమని ఆదేశించెడివారు. ఆ కుర్రవాడు తీసిన తాటి ఆకులో ఉన్న పేరును గుర్తించి, అతడు సభ్యుడిగా ఎన్నుకొనబడెనని ఆ శాసనములందు వివరించబడినది.



అనబడింది. నాట్టార్‌లు చోళుల రాచరిక వ్యవస్థకు మూల స్తంభాలుగా పనిచేశారు. వారు రాష్ట్ర పరిపాలన, ఆర్థిక మరియు న్యాయ బాధ్యతలను నిర్వర్తించారు. వారు వంశపారంపర్యంగా భూమి హక్కులను కలిగి ఉండిరి. భూమి పన్ను వసూలించి, దానిని సంబంధిత 'నాడు' నుండి రాజు ఖజానాకు పంపించే బాధ్యత కలిగి ఉండిరి. నాడు యొక్క భూస్వాములు, అసుదైయన్ (భూమిని కలిగి ఉన్నవారు), అరయన్ (నాయకుడు) మరియు కీళవన్ (పెద్దమనిషి) వంటి గౌరవ బిరుదులను కలిగి ఉండిరి. నాట్టుకణక్కు మరియు నాట్టువియవన్ వంటి కార్యకర్తలు నాట్టార్‌ల యొక్క కార్యకలాపాలను నమోదు చేసిరి.

11.1.3 ఆర్థిక వ్యవస్థ (Economy)

వ్యవసాయము (Agriculture)

చోళుల కాలంలోని ముఖ్యమైన అభివృద్ధి చర్యల్లో ఒకటి వ్యవసాయం విస్తరించబడటం. ప్రజలు సారవంతమైన నదీ లోయలలో మరియు నదులు లేని ప్రాంతాలలో కూడా స్థిరపడినారు. చెరువులు, బావులు మరియు కాలువలను త్రవ్వడం ద్వారా నీటిపారుదలకు ఏర్పాట్లు చేశారు. ఇది అధిక ఆహారధాన్యాల ఉత్పత్తికి దారితీసింది. దీనివలన భారీ సామాజిక అంతరాలు రూపొందాయి. మిగులు పంట ఉత్పత్తి నుండి భూమి పన్ను వసూలు చేయబడెను. దీనికై 'పురవువరి తినైక్కలం' అని పిలువబడు భూఆదాయపు శాఖ ఏర్పరచబడెను. దీని అధ్యక్షుడు "పురవువరి- తినైక్కల్ నాయగం" అని పిలువబడెను.

భూ రెవిన్యూ మరియు సర్వే (Land Revenue and Survey)

భూమి పన్నును అంచనా వేసే ప్రయోజనాల కోసం, చోళులు విస్తృతమైన భూ సర్వేలు మరియు ఆదాయ సుంకముల విధింపును చేపట్టిరి. రాజరాజ I (1001), కులోత్తుంగ I (1086) మరియు కులోత్తుంగ III (1226) భూ సర్వే కోసం అధికారులను నియమించారు. కావున, పన్ను విధింపు కొరకు భూముల సర్వే మరియు భూముల వర్గీకరణ చేయబడింది. రాష్ట్రంలోని ఇతర కార్యకర్తల వలె 'నడువగై సెయిగిర' అని పిలువబడిన ఈ సర్వేయర్లు కూడా భూస్వామ్య వర్గాల నుండి వచ్చారు. వివిధ భూమి కొలత అంశములైన కులి, మా, వెలి, పట్టి, పదగం మొదలైనవి స్థానిక వైవిధ్య కొలతలని తెలియుచున్నది. సాధారణంగా పన్నులు వివిధ రూపములలో వసూలు చేయబడును. పన్నులందు ఇరై, కానికడన్, ఇరైకట్టిన- కానికడన్ మరియు కడమై అను రకములు ఉన్నాయి. వీటిలో ముఖ్యమైనది కుడిమై పన్ను. భూమిని కౌలుకు తీసుకుని పండించెడి రైతులు మరియు భూస్వాములకు చెల్లించు పన్నును పౌరపన్ను (కుడిమై) అని అందురు. భూమి యజమానులకు ఉదయన్, అరయన్, కిళవర్

11th_History_Telugu_Medium_Unit_11.indd 192 28-02-2023 14:35:20

వంటి గౌరవ బిరుదులు ఉన్నాయి. భూమి యొక్క సారం మరియు భూస్వామి యొక్క సామాజిక హోదా ప్రకారం పన్ను నిర్ణయించబడింది. రాజు మరియు స్థానిక ముఖ్యులు ఒప్పటి (Opati) పన్ను వసూలించిరి. దేవాలయములకు మరియు బ్రాహ్మణులకు పన్ను చెల్లించకుండా మినహాయింపు ఇచ్చారు. పంట రూపంలో చెల్లించే వరి పన్నును "ఇరైకట్టిన- నెల్లు" అని అందురు. ఇలాంటి పన్ను నిర్వాహణలు ఎక్కువగా కావేరీ మైదానములలో అనుసరించబడెనే కానీ, ఇతర మారుమూల ప్రాంతములలో లేదు. గ్రామ స్థాయిలో పన్నులు వసూలు చేసి, రాష్ట్రమునకు చెల్లించవలసిన బాధ్యత 'ఊరార్'దే. రాజ్య స్థాయిలో నాట్టార్లు ఈ బాధ్యతను నెరవేర్చారు.

పన్ను రూపంలో వసూలు చేయబడిన వరిని "కళం" ఆధారంగా నిర్ణయించిరి. ఒక కళం అనునది 28 కిలోగ్రాములకు సమానము. రాజరాజ I పన్ను వసూలును క్రమబద్ధీకరించారు. ఒక వెలి (6.5 ఎకరాలు) భూమిపై "100 కళముల" పన్ను వసూలు చేయబడింది. సారవంతమైన భూమి మరియు పంటల సంఖ్యను ప్రామాణికంగా చేసుకొని "వెలి" పన్నును నిర్ణయించిరి.

నీటిపారుదల (Irrigation)

ఆచరణలో ఉన్న నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచడానికి చోళులు అనేక చర్యలు చేపట్టారు. వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయంతో ఎక్కువభాగం రాజ్య ఖజానాకు చెల్లించబడుట వలన, చోళులు నీటి వనరుల నిర్వహణపై తమ దృష్టిని కేంద్రీకరించారు. వడి వాయ్క్కాల్ అనబడు కాలువల ద్వారా సాంప్రదాయంగా కావేరీ డెల్టాలో వర్షపు నీటిని నిల్వ చేసిరి. వడి అనునది ఉత్తరం నుండి దక్షిణ దిశకు ప్రవహించును. వాయ్క్కాల్ అను కాలువ తూర్పు నుండి పడమరకు ప్రవహించును. "వడి" అనునది నీటిని విడుదల చేయడానికి ఉపయోగించు కాలువ. వాయ్క్కాల్ అనునది నీటిని సేకరించెడి కాలువగా సూచింపబడును. వాయ్క్కాల్ ద్వారా వ్యవసాయ భూములకు ప్రవహించు నీటిని వడికి మళ్ళించి, మరొక వాయ్క్కాల్ కాలువకు వెళ్ళేటట్లు చేయబడింది. వర్షపు నీటి పారుదల సహజ ప్రక్రియ. అటువంటి సహజ కాలువలను సవరించడం ద్వారా నీటిపారుదల కాలువలు సృష్టించబడతాయి. ఈ విధముగా నిలువ చేసిన వర్షపునీటిని వడి మరియు వాయ్క్కాల్ ద్వారా చుట్టు ప్రక్కల ఉన్న ప్రాంతాలకు సరఫరా చేసిరి. ఈ వ్యవస్థ అన్ని భూములకు, నగరములకు సజావుగా నీటిని తరలించడానికి సహాయపడింది.

గంగైకొండ చోళపురం వద్ద రాజేంద్ర చోళ I చేసిన నీటిపారుదల పనులు ప్రఖ్యాతి చెందాయి. ఇతడు అక్కడున్న చెరువు చుట్టూ 16 మైళ్ళ పొడవు కలిగిన ఒక ఘనమైన రాతి కట్టను నిర్మించాడు. రాజేంద్ర దీనిని "జలమయ జయస్తంభం" అని వర్ణించాడు. అంటే "నీటి యాజమాన్యంలో విజయస్తంభం" అని అర్థం. అరబ్ యాత్రికుడు అల్‌బెరూనీ వంద సంవత్సరాల తరువాత ఈ ప్రదేశాన్ని సందర్శించాడు. ఆ కట్టడమును చూసి ఆశ్చర్యం చెంది క్రింది విధంగా పలికాడు. "మా ప్రజలు చూసి, చాలా ఆశ్చర్యపోతారు. అయితే, దానిని మాటల్లో వర్ణించుటకు అసాధ్యం. అలాంటి నిర్మాణమును వారిచే నిర్మించుటకు వీలుకాదు".ఆధారము: జవహర్లాల్ నెహ్రూ రచించిన ది గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరి.

అనేక కాలువలకు రాజులు, రాణులు మరియు దేవతల పేర్లను పెట్టారు. ఉదాహరణకు ఉత్తమ చోళ – వాయ్క్కాల్, పంచ–వనమాదేవి–వాయ్క్కాల్ మరియు గణపతి – వాయ్క్కాల్ అని పేర్కొనబడినది. ఊర్–వాయ్క్కాల్‌ను చాలా మంది భూయజమానులు సమిష్టిగా ఉపయోగించారు. 'నాడు' స్థాయిలోని కాలువను నాట్టు – వాయ్క్కాల్ అని అందురు. నీటి సరఫరా కోసం వంతుల వారీ పద్ధతిని అనుసరించారు. చోళుల శాసనములందు చోళవారధి, కలియనేరి, పల్లవులు సృష్టించిన వైరమేగతటాకం, బాహుర్ పెద్ద చెరువు మరియు రాజేంద్ర చోళపెరియ ఏరి మొదలగు పెద్ద చెరువులు జాబితా చేయబడినవి. నీటిపారుదల పనుల ఆవర్తన లేదా కాలానుగుణ నిర్వహణ మరియు మరమ్మతు పనులందు వేతన రహిత ప్రజా భాగస్వామ్యం అనుసరింపబడింది.

నీటి నిర్వహణ (Water Management)

వివిధ రకముల నీటి హక్కులు కేటాయించబడినవి. ఈ హక్కులు చెరువులు

11th_History_Telugu_Medium_Unit_11.indd 193 28-02-2023 14:35:20

మరియు బావుల నుండి లభించే నీటి వాటాను నియంత్రిస్తాయి. కాలువలను లోతుగా త్రవ్వుట, విస్తరించుట మరియు నీటిపారుదల వ్యవస్థను మరమ్మతు చేయుట వంటి హక్కులు ఉండెను. నీటి కేటాయింపు "నిర్ద్రిండవారు" (కేటాయించిన విధముగా నీటి వాటా) గా వర్ణించబడినది. కుమిళ్ (నీటి తూము) లేదా తలైవాయ్ (ప్రధాన కాలువ) ద్వారా నీటిని సరఫరా చేయుదురు. నీటి హక్కుల ఉల్లంఘన మరియు బ్రహ్మధేయ స్థావరములకు బహుమతిగా ఇచ్చిన నీటి వనరులను ఆక్రమించకుండా రాజశాసన ఆదేశాలు ప్రజలను హెచ్చరించాయి. సాధారణముగా గ్రామానికి సొంతమైన నీటి చెరువును "ఎంగళ్ కుళం" (మా చెరువు) అని పిలిచెడివారు. విరాళములు మరియు దానముల రూపంలో, భూ లావాదేవీలు నీటి హక్కులతో పాటు కలిసియుండెను. ఆవర్తన కాలానుగుణ నిర్వహణ మరియు మరమ్మతు కోసం ప్రజలు ఉచిత శ్రమను ఇవ్వడం ఆచరణలో ఉండెను. 'వెట్టి' మరియు 'అమంజి' అనబడు వేతన రహిత శ్రామికులు గ్రామ స్థాయిలోని ప్రజా పనులను నిర్వహించుచుండిరి.



చోళుల శాసనము – కవినాట్టు కన్మాయ్

చోళుల ఆధ్వర్యములో గ్రామ సభలచే "ఏరి ఆయం" అను పన్ను వసూలు చేయబడినది. దీనిని నీటి చెరువుల మరమ్మతు (repair) కోసం ఉపయోగించిరి. కొన్ని సందర్భములలో "అరయన్" అనబడు స్థానిక నాయకులు తుఫానులో నాశనమైన చెరువులను మరమ్మతు చేసి పునరుద్ధరించారు. చెరువుల నుండి వచ్చు నీటిని గ్రామస్తులు మరియు దేవాలయములు పంచుకొన్నాయి. తలైవాయర్, తలైవాయ్–చన్రార్ మరియు ఏరి–అరైయార్కల్ అనబడు ప్రత్యేక సమూహములు నదులు మరియు చెరువుల నుండి తూములు, ప్రధాన కాలువల ద్వారా నీటిని సరఫరా చేయు బాధ్యతను కలిగియుండిరి. "కుళం" బాధ్యత వహించే వ్యక్తుల సమూహము "కుళత్తార్" అని పిలువబడును. తరువాతి కాలంలో దేవాలయములకు నీటిపారుదల నిర్వహణ బాధ్యతను అప్పగించారు.

11.1.4 సమాజము మరియు దాని నిర్మాణము (Society and its Structure)

చోళుల కాలంలో ప్రబలంగా ఉన్న వ్యవసాయ సమాజంలో, సామాజిక స్థితి మరియు సోపానక్రమం యొక్క ప్రధాన నిర్ణయాధికారి భూస్వామి. పన్ను మినహాయింపులో అగ్రశ్రేణియగు బ్రహ్మధేయ స్థావరములో బ్రహ్మధేయ కిళావర్లు అని పిలువబడు బ్రాహ్మణ భూస్వాములు, స్థానిక రైతులను స్థానభ్రంశం (కుడి నీక్కి) చేశారు. దేవాలయములకు బహుమతిగా ఇచ్చిన భూమిని దేవదానం అని అంటారు. వాటిని బ్రహ్మధేయముల వలె పన్ను నుండి మినహాయించారు. వీరి కాలంలో దేవాలయములు అనేక కార్యకలాపాలకు కేంద్రంగా ఉండెను.

"వేలాన్‌వగై" భూస్వాములు సామాజిక సోపాన క్రమంలో తదుపరి స్థానంలో ఉన్నారు. ఎలాంటి భూములు లేని ఉలుకుడి (కౌలుదార్లు) అనబడువారు బ్రహ్మధేయ మరియు వేలాన్‌వగై భూస్వాములకు చెందిన భూములను సాగుబడి చేసిరి. భూస్వాములు 'మేల్వారం' (పంటలో ఎక్కువ వాటా)ను పొందగా, కీళ్‌వరం (తక్కువ వాటా) ఉలుకుడి శ్రామికులకు లభించెడిది. కార్మికులు (పనిసెయ్‌మక్కల్) మరియు బానిసలు (అడిమైగల్) సామాజిక సోపాన క్రమంలో క్రింది వరుసలో ఉండిరి.

వ్యవసాయ సమాజ ప్రపంచానికి వెలుపల సాయుధ సైనికులు, చేతివృత్తులవారు మరియు వ్యాపారులు ఉండిరి. జనాభాలో గణనీయమైన భాగమును కలిగి ఉన్న పశువుల పెంపకందారులను గురించి ప్రస్తావించెడి ఆధారాలు కూడా ఉన్నాయి. గిరిజనులు మరియు అటవీ నివాసులు ఖచ్చితముగా నివసించి ఉండిరి. కానీ, వీరిని గురించి ఎక్కువ సమాచారం మనకు లభించుట లేదు.

మతము (Religion)

శివుడు, విష్ణువు మరియు ఇతర దేవతల ఆరాధన ప్రాతినిధ్యం వహించే పురాణ హిందూమతము

11th_History_Telugu_Medium_Unit_11.indd 194 28-02-2023 14:35:20

చోళుల కాలంనాటికి ప్రాచుర్యం పొందియుండెను. ఈ దేవతలకు అతి పెద్ద సంఖ్యలో దేవాలయములు నిర్మించబడినవి. ఈ దేవాలయమునకు విస్తారమైన భూములు అందించబడ్డాయి. జనాభాలో గణనీయమైన భాగము వారి ఆధిపత్యంలోనికి వచ్చినది.



బృహదీశ్వరాలయంలోని లింగోద్భవుడు

చోళ పాలకులు గొప్ప శైవులు. పరాంతక I (907–953) మరియు ఉత్తమ చోళ (970–985) రాజులు శైవ మతాన్ని ప్రోత్సహించడానికి భూములను బహుమతిగా ఇచ్చారు. ఫ్రెస్కో పెయింటింగ్‌లో రాజరాజ I తన భార్యలతో కలసి తంజావూరు బృహదీశ్వర ఆలయంలో శివుడిని ఆరాధించిన్నట్లుగా తెలియుచున్నది. రాజరాజ I యొక్క బిరుదులలో 'శివపాద శేఖరన్' బిరుదు కూడా ఒకటి. అనగా శివుని పాదములను పట్టుకొనెడివాడు అని అర్థం.

చోళుల కులదైవమైన శివుడు రెండు రూపములలో పూజింపబడెను. లింగ రూపంలోని లింగోద్భవర్‌ను, మానవ రూపంలోని నటరాజ విగ్రహమును చోళులు పూజించెడివారు. కావేరి డెల్టాలోని ఈ ఆలయాలను కేంద్రంగా చేసుకుని భూపటమును రూపొందించినచో, కాలము, ప్రదేశాలకు సంబంధించిన ఒక వ్యవసాయ, రాజకీయ, భౌగోళిక పటమును మనకు అందించగలదు. శిల్పములు మరియు చిత్రలేఖనములలో త్రిపురాంతక (రాక్షసుల యొక్క మూడు మాయా నగరములను నాశనం చేయువాడు) రూపంలోని శివునికి పదేపదే ప్రాతినిధ్యం ఇవ్వబడుట ద్వారా శివయోధునిగా చిత్రింపబడెను. తద్వారా ఇది పాలకుడికి చట్టబద్ధతను ఇవ్వడానికి సహాయపడినదని మనకు తెలియుచున్నది. విగ్రహ రూపంలో శివుడు నటరాజు లేదా ఆడల్‌వల్లన్ (నృత్యరాజు) అనునవి చిత్రించబడెను. శైవ సాధువులైన నాయన్మార్లు అనేక శ్లోకములను (కీర్తనలను) శివునిపై రచించారు. ఇవి తమిళ సంగీతము, నృత్యము మరియు నాటకములకు ప్రధాన వస్తువుగా నిలిచాయి. శివుని గురించి స్తుతించిన ఈ కీర్తనలు వివిధ సామాజిక వర్గాలకు చెందిన భక్తులను అమితంగా ఆకర్షించాయి.

నంబి ఆండార్ నంబి అనునతడు శైవ మత గ్రంథాలను సేకరించి, వాటిని 'తిరుమురై' అను పేరుతో సంకలనం గావించెను. దేవాలయ ప్రాంగణములలో ప్రతిరోజు తిరుమురై కీర్తనలను ఆలపించుటకు "ఓదువర్" మరియు "పదిగం పాడువోర్" నియమింపబడిరి. కీర్తనలను గానం చేసే గాయకులను "విన్నపమ్ సెయ్‌వోర్" అని పిలిచెడివారు. సంగీత వాయిద్య కళాకారులు నియమింపబడిరి. బాలికలు కూడా దేవుని సేవ కోసం అంకితం చేయబడిరి. వారికి శిక్షణ ఇవ్వడానికి సంగీత విద్వాంసులను మరియు నాట్య గురువులను నియమించారు.

ఈ కాలంలో "శైవ సిద్ధాంతం" అత్యంత ప్రాచుర్యం పొందింది. శైవ సిద్ధాంత ఆధార గ్రంథమైన "శివజ్ఞాన బోధం"ను మెయ్‌కండర్ రచించెను. తర్వాతి కాలంలో పలు శైవమఠాలు రూపొంది, శైవ సిద్ధాంతమును ప్రబోధించాయి. "శివజ్ఞాన బోధం" అను శైవ తత్వశాస్త్రము "మెయ్‌కండర్" అనునతనిచే స్వరపరచబడినది. శైవ సిద్ధాంత శాస్త్రము అని పిలువబడు "పదనాలుగు గ్రంథములు" ఈ తత్వశాస్త్రమునందు సంకలనం చేయబడ్డాయి.

కాలక్రమేణా శైవమతముపై చోళ పాలకుల భక్తి బలమైన అభిరుచిగా మారింది. కులోత్తుంగ చోళ II కాలంలో ఈ అభిరుచి బాగా ప్రాచుర్యం చెందింది. రాజ మతములైన శైవ మరియు వైష్ణవ మతాల మధ్య మతపరమైన ఘర్షణలు రూపొంది, వైష్ణవ మతంపై చిన్నచూపు పెరిగింది. ఇది వైష్ణవ మత స్థాపకుడైన శ్రీ రామానుజులు చోళ దేశం నుండి వెళ్ళిపోయి, కర్ణాటకలోని మేల్కోటై అనుచోట స్థిరపడడానికి దారితీసింది.

దేవాలయ నిర్మాణకర్తలు (Builders of Temples)



నాట్యగత్తె మరియు వాయిద్యకారుడు – బృహదీశ్వర ఆలయం

చోళులు అసంఖ్యాక దేవాలయములను నిర్మించి, పోషించారు. తంజావూరు, గంగైకొండ చోళపురం, దారాసురం అను ప్రాంతములలో చోళరాజులు నిర్మించిన దేవాలయములు వారి కట్టడ నిర్మాణము, చిత్రలేఖనము, శిల్పకళ మరియు ప్రతిమా శాస్త్ర

11th_History_Telugu_Medium_Unit_11.indd 195 28-02-2023 14:35:21

బృహదీశ్వర దేవాలయము



రాజరాజేశ్వరం మరియు బృహదీశ్వరాలయం అని పిలువబడు తంజావూరు పెరియ కోయిల్‌ను చోళుల నిర్మాణకళ, చిత్రలేఖనము, శిల్పకళ మరియు ప్రతిమా శాస్త్ర కళలకు అద్భుతమైన ఉదాహరణగా చెప్పవచ్చును. ఈ ఆలయం రాజరాజు యొక్క రాజకీయ ఆధిపత్యానికి చట్టబద్ధతను కల్పించింది. గర్భగుడిపై రూపొందించిన 190 అడుగులు ఎత్తు గల విమానము 80 టన్నుల బరువున్న రాతితో కప్పబడియున్నది. గర్భగుడి వెలుపలి గోడలపై ఉన్న లక్ష్మి, విష్ణువు, అర్ధనారీశ్వరుడు మరియు భిక్షకుడు (భిక్షాటన చేస్తున్న శివుని రూపం) వంటి శిల్పాలు ప్రత్యేక ఆకర్షణలుగా ఉన్నాయి. పురాణములు మరియు కావ్యములలో ఉన్న దృశ్యములు ఆలయ గోడలపై శిల్పములు మరియు చిత్రలేఖనాలు ద్వారా ప్రదర్శింపబడెను. నాట్యగత్తెలు, సంగీత కళాకారులు, సంగీత విద్వాంసులు మొదలగువారు 'నాడు' అను వివిధ ప్రాంతముల నుండి ఎంపిక చేయబడి దేవాలయాలకు అంకితం చేయబడిరి. దేవాలయములో భక్తి పాటలను పాడుటకు సంగీత కళాకారులు నియమింపబడియుండిరి.

కళలకు భాండాగారాలుగా ఉన్నాయి. దేవాలయములు సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ కార్యకలాపాలకు కేంద్రముగా ఉండెను. రాజులు, దేవాలయ అధికారులు, నృత్యకారులు, సంగీత విద్వాంసులు, ఆలయ పూజారులు మరియు మత గురువులు మొదలగు వారితో కూడిన దేవాలయ వ్యవస్థ, రాజుల ఆస్థాన సభ వంటి అమరికను కలిగియుండెను. వీరు దేవాలయాల్లో విడదీయరాని అంగముగా ఉండిరి. ప్రారంభ దశలో వాస్తుకళ పరంగా చోళరాజులు నిర్మించిన దేవాలయములు నిరాడంబరంగా ఉండెను. రాజుల సమాధులపై దేవాలయాలను నిర్మించెడి (పల్లిప్– పడై) ఆచారం కూడా నాటి కాలంలో ఉండెను.

ఆలయం ఒక సామాజిక నిలయం (Temple as a Social Institution)

చోళుల దేవాలయములు సామాజిక వేడుకలకు వేదికగా మారినవి మరియు సామాజిక నిలయాలుగా పని చేసినవి. ఈ దేవాలయములు సామాజిక, రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంలో సమాజమునకు కేంద్ర స్థలముగా ఉండెను. ప్రధాన ఆలయ అధికారులుగా కోయిరామర్, కోయిల్ కనక్కు (ఆలయ అకౌంటెంటు), దేవకన్మి (దేవుని ప్రతినిధి), శ్రీ వైష్ణవర్, కాంటేసర్ (ఆలయ నిర్వాహకుడు) మరియు ఇతరులు ఉండిరి. వారు నృత్యం, సంగీతం, చిత్రకళ మరియు నాటకం మొదలగు కళల అభివృద్ధిని ప్రోత్సహించిరి. రాజరాజ I జీవితం ఆధారంగా రూపొందిన 'రాజరాజ నాటకం' అను నాటకమును తంజావూరు ఆలయంలో ప్రదర్శించారు. చిత్తిరై తిరువిళా, కార్తీగై మరియు ఐప్పసీ విళా మొదలగు మత పండుగలను జరుపుకొనుచుండిరి. ఆలయ ప్రాంగణములో కీర్తనలను పాడుట ద్వారా మౌఖిక అక్షరాస్యత ప్రోత్సహించబడింది. సాంప్రదాయ నృత్య రకములైన కుడక్కూత్తు మరియు సాక్కైకూత్తు మొదలగునవి శిల్పములు మరియు చిత్రముల రూపంలో కీళపలివూరు మరియు తిరువొట్రియూర్ దేవాలయాలలో చిత్రీకరించబడినవి. తంజావూరు బృహదీశ్వరాలయంలో నృత్యం మరియు కర్ణం వంటి నాట్య భంగిమలు శిల్పాలుగా చెక్కబడ్డాయి. సంప్రదాయ తమిళ సంగీత వాయిద్యాలు కూడా ఈ విధంగా చిత్రీకరించబడినవి.

దేవాలయాల్లో అఖండ దీపాలను నిరంతరంగా వెలిగించడానికి పశుకాపరులు భక్తితో తమ పశువులను విరాళముగా ఇచ్చెడివారు. విరాళాలను అందించిన దాతల పేర్లు ఆలయమందలి రాజ శాసనములలో చెక్కబడినవి. ఈ విధంగా వారు రాజ కుటుంబీకులతో సాన్నిహిత్యాన్ని సంపాదించుకొన్నారు. శంకరపాడియర్ అని పిలువబడు చమురును ఉత్పత్తి చేయువారు, ఆలయములకు చమురును సరఫరా చేసి, దేవాలయ కార్యకలాపాలలో భాగమయ్యారు. కరువు కాలంలో వారిలో కొందరు స్వచ్ఛంద ఆలయ సేవకులుగా మారినారు.

11th_History_Telugu_Medium_Unit_11.indd 196 28-02-2023 14:35:22



ప్రజలకు రుణాలిచ్చుట, విరాళములు మరియు దానములను స్వీకరించుట, కొనుగోలు చేయుట వంటి కార్యకలాపాలను నిర్వహించడం ద్వారా దేవాలయములు బ్యాంకులవలె పనిచేయుచుండెను. వేదములు, సంగీతము మరియు కళలలో శిక్షణ ఇవ్వడం కోసం ఇవి విద్యా కేంద్రాలుగా పనిచేసినవి. శిల్పకళ మరియు లోహపు పనిని కూడా ప్రోత్సహించిరి. ఆలయ నిర్వహణ లెక్కలను తనిఖీ చేసెడి ఆడిటర్‌ను 'కోయిల్కణక్కు' అని పిలిచెడివారు.

గంగైకొండచోళపురము (Gangaikonda Chozhapuram)

ఉత్తర భారతదేశంలో సాధించిన విజయములకు జ్ఞాపకార్థముగా రాజేంద్ర I తంజావూరు బృహదీశ్వరాలయం వలే, గంగైకొండ చోళపురంలో కూడా ఒక ఆలయమును నిర్మించెను. అతను తన రాజధాని సమీపంలో, చోళ గంగం అను నీటి చెరువును నిర్మించెను. ఇదియే జల స్తంభం (నీటి స్తంభం) అని పిలువబడును. గంగైకొండ చోళపురం చోళ రాజులకు పట్టాభిషేక మహోత్సవం నిర్వహించెడి ముఖ్యమైన స్థలముగాను ప్రసిద్ధి చెందినది. గర్భగుడికి వెలుపల గోడలపై అర్ధనారీశ్వరుడు, దుర్గాదేవి, విష్ణువు, సూర్యుడు, చండేశ అనుగ్రహమూర్తి మొదలగు దేవతల శిల్పములు ప్రత్యేకంగా అమర్చబడియున్నవి.


గంగైకొండచోళపురంలోని అనుగ్రహమూర్తి

దారాసురం దేవాలయము (Darasuram Temple)

రాజరాజ II (1146–1172) చే నిర్మించబడిన దారాసురం ఆలయం చోళుల నిర్మాణమునకు అద్భుతమైన ఉదాహరణగా చెప్పవచ్చును. ఆలయ గర్భగుడి గోడలపై పెరియపురాణంనందలి సంఘటనలు సూక్ష్మచిత్రములుగా చెక్కబడినవి.

వర్తకము (Trade)

వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదల మరియు హస్తకళల పరిశ్రమ ఉత్పాదకత పెరగడం వలన వస్తుమార్పిడి పద్ధతి వాణిజ్య అభివృద్ధికి దారితీసింది. ప్రారంభ రోజులలో దక్షిణ భారతదేశానికి

11th_History_Telugu_Medium_Unit_11.indd 197 28-02-2023 14:35:22

శంభువరాయర్లు (Sambuvarayars) : రాజాధిరాజ మరియు కులోత్తుంగ చోళ III మొదలగు చోళ రాజుల పరిపాలన కాలంలో, ఉత్తర ఆర్కాట్ మరియు చెంగల్పట్టు ప్రాంతమునకు చెందిన శక్తివంతమైన సామంతరాజులే శంభువరాయర్లు. వీరు తమ చక్రవర్తి సామ్రాజ్యములకు మద్దతుగా యుద్ధములలో పాల్గొనుచుండిరి. అయితే, వీరు తమలోతాము తరచుగా కలహించుకొనుచుండిరి. 13వ శతాబ్దం చివరి నుండి పాండ్యుల పాలన ముగింపు వరకు, పాలారు ప్రాంతంలో శంభువరాయర్లు రాజకీయంగా ప్రభావం చూపించుచుండిరి. వారి రాజ్యము "రాజ గంభీర రాజ్యం" అని ప్రఖ్యాతి చెందినది. వీరి యొక్క రాజధాని 'పడైవీడు' అను స్థలం. వీరచోళ శంభువరాయని (1314–1315) యొక్క అనేక శిలా శాసనములు కనుగొనబడినవి. శంభువరాయలు అత్యున్నత బిరుదులను పొందియుండెను. ఉదాహరణకు సకలలోక చక్రవర్తి వెంద్రు మన్‌కొండ శంభువరాయన్ (1322–1322) మరియు సకలలోక చక్రవర్తి రాజనారాయణ శంభువరాయన్ (1337–1338) మొదలగునవి. సకలలోక చక్రవర్తి రాజనారాయణ శంభువరాయన్ 20 సంవత్సరములు రాజ్యమును పరిపాలించెను. ఇతడు విజయనగరమునకు చెందిన కుమారకంపన చేత ఓడింపబడెను. కుమారకంపన దక్షిణ దిక్కులో గల మధురైపై దాడి చేసి, మధురై సుల్తానును ఓడించి, విజయమును సాధించాడు.

పరిచయంలేని ధర, లాభం మరియు మార్కెట్టు మొదలగు అంశములపై చోళుల కాలంనాటి వర్తకమునందు పరిచయం చేయబడెను. ఈ కాలం నాటి అంజువన్నత్తార్ మరియు మణిగ్రామత్తార్ అను రెండు వ్యాపార వర్గములను గురించి మనకు తెలియుచున్నది. అంజువన్నత్తార్ సమూహము యూదులు, క్రైస్తవులు, ముస్లింలు మొదలగు పశ్చిమ ఆసియన్లను కలిగియుండెను. వీరు సముద్రమార్గ వ్యాపారస్తులు అగుదురు. వీరు పశ్చిమ తీర ప్రాంతములలో రేవు పట్టణాలందు వ్యాపారం కొరకు స్థిరనివాసం ఏర్పరచుకొన్నారు, స్థానికంగా వ్యాపారం చేయువారు మణిగ్రామత్తార్ అని పిలువబడిరి. వీరు కొడంబలూరు, ఉరైయూరు, కోవిల్పట్టి మరియు పిరణ్మలై వంటి స్థానిక నగరములలో నివసించెడివారు. కాలక్రమేణా ఈ రెండు వ్యాపార వర్గములు ఒకటిగా కలిసి 'ఐనూట్రువర్', దిశై–ఆయిరత్తు– ఐనూట్రువర్ మరియు వళన్‌జియర్ అను పేర్లతో వర్తకమును నిర్వహించిరి. వీరి ప్రధాన కార్యాలయము కర్ణాటకలోని 'ఐహోళ్' అను ప్రాంతంలో ఉండెను. 'ఐనూట్రువర్' వాణిజ్య బృందం విదేశీ వాణిజ్యమును చేపట్టినది. ఈ విదేశీ వాణిజ్యం ఆగ్నేయ ఆసియా దేశములలో జరిగినది. మునై–సందై (పుదుక్కోట్టై), మైలాపూర్, తిరువొత్రియూరు (చెన్నై), నాగపట్టినం, విశాఖపట్టణం మరియు కృష్ణ పట్టణం (దక్షిణ నెల్లూరు) మొదలగు నగరములు సముద్ర వ్యాపారమునకు ముఖ్య కేంద్రాలుగా ఉండెను. జాతీయ వాణిజ్యమును జంతువులు మరియు పడవలు ద్వారా కొనసాగించుచుండిరి. చోళుల కాలంలో ఎగుమతి చేయబడిన వస్తువులు చందనము, నల్లతుమ్మ (ఎబోని కలప), సుగంధ ద్రవ్యములు, విలువైన రత్నములు, మిరియాలు, నూనె, వరి, ధాన్యములు మరియు ఉప్పు మొదలగునవి. చోళులు దిగుమతి చేసుకొన్న వస్తువులు కర్పూరము, రాగి, తగరము పాదరసము మొదలగునవి. వర్తకులు కూడా నీటిపారుదల వ్యవహారాలపై ఎక్కువ ఆసక్తిని చూపిరి. 'వళంజియర్' అను వర్తకుల సమూహము, పుదుక్కోట్టైలో 'ఐనూట్రువప్పేరేరి' అను నీటి సరస్సును నిర్మించిరి.

11.1.5 చోళులు – విద్యా పోషకులు (Cholas as Patrons of Learning)

చోళరాజులు గొప్ప విద్యా పోషకులుగా వర్ధిల్లిరి. పలు విద్యా నిలయాలను నెలకొల్పి సంస్కృత విద్యకు గొప్ప మద్దతు ఇచ్చారు. ఆ సమయంలో అక్షరాస్యత విస్తృతంగా వుండినదని శిలాశాసనముల ద్వారా తెలియుచున్నది. కంబ రామాయణం మరియు పెరియపురాణం అను గొప్ప సాహిత్య గ్రంథములు చోళుల కాలానికి చెందినవి. రాజేంద్ర I ఎన్నాయిరం (దక్షిణ ఆర్కాటు జిల్లా) వద్ద ఒక వేద కళాశాలను స్థాపించెను. ఈ వైష్ణవ కళాశాలలో 340 మంది విద్యార్థులు మరియు 14 మంది ఉపాధ్యాయులు ఉండిరి. ఇక్కడ వేదములు, వేదాంతము మరియు వ్యాకరణము బోధింపబడెను. ఇతని తరువాత

11th_History_Telugu_Medium_Unit_11.indd 198 28-02-2023 14:35:22

వచ్చిన రాజులు కూడా ఇతనినే అనుసరించిరి. దీని ఫలితంగా మరో రెండు సంస్కృత కళాశాలలు ప్రారంభించబడినవి. వీటిలో ఒకటి 1040వ సంవత్సరం పాండిచ్చేరి సమీపంలోని త్రిభువని అనుచోట, మరొకటి 1067వ సంవత్సరం చెంగల్పట్టు జిల్లాలోని తిరుముకుడల్ వద్ద స్థాపించబడినవి. ఈ సంస్కృత విద్యా కేంద్రములలో వేదములు, సంస్కృత వ్యాకరణము, మతము మరియు తత్వశాస్త్రము బోధింపబడినవి. ఉపాధ్యాయులకు, వారి పదవీ కాలమునకు తగినంత జీతమును భూమి రూపంలో చెల్లించెడివారు.

చోళ సామ్రాజ్య పతనము (The End of Chola Rule)

చోళ రాజవంశ పాలన 9వ శతాబ్దము నుండి 13వ శతాబ్దం వరకు శక్తివంతంగా ఉండెను. 12వ శతాబ్దపు చివరిలో స్థానిక పాలకుల్లో చైతన్యం అధికమైనది. ఇది కేంద్ర చోళ ప్రభుత్వ బలమును తగ్గించినది. తరచుగా జరిగిన పాండ్యుల దండయాత్రల వలన, చోళుల ప్రభుత్వం తన కంటే తక్కువ శక్తివంతమైన హోయసల రాజ్యముపై ఆధారపడే స్థాయికి బలహీనమైనది. 1264లో పాండ్యరాజు జటావర్మ సుందరపాండ్యన్ I చోళ రాజధానియైన గంగై కొండ చోళపురమును స్వాధీనము చేసుకొన్నాడు. దీనికి ముందుగానే తెలుగు చోళులు కాంచీపురమును స్వాధీనం చేసుకొన్నారు. తక్కిన చోళ భూభాగాలు పాండ్యుల అధీనములోనికి వచ్చెను. 1279వ సంవత్సరము మారవర్మ కులశేఖర పాండ్యన్ I అనునతడు చివరి చోళ రాజైన రాజేంద్ర చోళ III ను ఓడించెను. దీనితో చోళుల పాలన ముగిసి, పాండ్యుల పాలన ప్రారంభమైనది.

II పాండ్యులు (PANDYAS)

పాండ్యులు దక్షిణ భారతదేశమును పాలించిన 'మూవేందర్' రాజులలో ఒకరు. అశోకుడు తన శాసనములలో చోళులు, చేరులు, పాండ్యులు మరియు సత్యపుత్రులు అను రాజవంశీయులను దక్షిణ భారతదేశ పాలకులుగా పేర్కొనియుండెను. చరిత్రలో ముత్యాల పరిశ్రమకు ప్రఖ్యాతి చెందిన 'కోర్కై' పాండ్యులకు ప్రారంభ కాల రాజధానిగా మరియు ఓడరేవుగా ప్రసిద్ధి చెందినది. తరువాత వీరు మధురైను రాజధానిగా చేసుకొనిరి.

మధురై మరియు దాని చుట్టూ ఉన్న పరిసర ప్రాంతములలో పాండ్యుల యొక్క అనేక తమిళ శిలా శాసనములు దొరికినవి. ఈ శాసనములలో మధురై నగరము 'మతిరై' అని పేర్కొనబడెను. తమిళ గ్రంథములలో 'మధురై' "కూడల్" అను పేరుతో పిలువబడినది. అనగా "సభాకూటమి" అని అర్థం. "పులిమాన్ కోంపై" అను గ్రామమునందు ఇటీవల దొరికిన పాండ్య రాజ్యానికి చెందిన తమిళ శిలాశాసనంలో 'కూడల్' అను పదము ప్రస్తావించబడినది. 'పత్తుపాట్టు' సంకలనంలోని పట్టినపాలై మరియు మధురైకాంజీ గ్రంథాల్లో 'కూడల్' నగరం పాండ్యులకు రాజధానిగా ఉండెనని వర్ణించబడినది. ఎట్టుతొగై గ్రంథములో కూడా ఈ పదము ఉపయోగింపబడినది. చారిత్రాత్మకంగా మధురై మరియు కూడల్ అను రెండు పదములు పరస్పర ప్రత్యామ్నాయంగా వాడుకలో ఉండినవి.

ఆధారములు

చరిత్ర ప్రకారము సంగ కాల పాండ్యులు సా.శ.పూ. మూడవ శతాబ్దం నుండి సా.శ. మూడవ శతాబ్దం వరకు పాలించిరి. పురావస్తు త్రవ్వకాల నుండి లభించిన మెగాలితిక్ కాలపు వస్తువులు, తమిళ బ్రాహ్మీ శాసనములు మరియు సంగకాల తమిళ సాహిత్య పద్యములు మొదలగు వివిధ చారిత్రక ఆధారముల ద్వారా సంగం కాలంనాటి పాండ్యుల చరిత్ర రూపొందించబడెను. 6వ శతాబ్దం చివరి నాటికి పాండ్యులు దక్షిణ తమిళనాడులో తమ ఆధిపత్యాన్ని స్థాపించారు. ఏడవ శతాబ్దం నుండి 9వ శతాబ్దము వరకు పాండ్యుల పరిపాలనను గురించి నిజమైన సమాచారము మనకు రాగిరేకుల ద్వారా లభించుచున్నది. వీటిలో నెడుంజెలియన్ యొక్క వేల్వికుడి దానశాసనం చాలా ముఖ్యత్వమును పొందినది. పాండ్య రాజుల ఆజ్ఞలు, పాండ్య రాజుల వంశపారంపర్య పేర్ల పట్టిక, వారి విజయములు, పరిపాలనా ప్రాంతాలు, బ్రాహ్మణులకు మరియు దేవాలయములకు ఇచ్చిన విరాళములు, దానములు మొదలగునవి రాగిరేకుల ద్వారా మనకు స్పష్టంగా తెలియుచున్నది. రాతితో చెక్కిన దేవాలయములు, చెరువులు, సరస్సులు మరియు నీటి కాలువలను నిర్మించిన వారిని గురించి మనకు శిలాశాసనముల ద్వారా తెలియుచున్నది. అంతేకాక, మార్కోపోలో, వాసఫ్ మరియు ఇబిన్ బటూటా వంటి విదేశీ

11th_History_Telugu_Medium_Unit_11.indd 199 28-02-2023 14:35:22

యాత్రికులు వ్రాసిన చారిత్రక గ్రంథముల ద్వారా పాండ్య రాజ్యం యొక్క రాజకీయ, సామాజిక మరియు సాంస్కృతిక పరిస్థితులు గురించి తెలుసుకోవచ్చును. మధురై తల వరలారు, పాండీ కోవై మరియు మధురై తిరుప్పనిమాలై అను గ్రంథముల ద్వారా మనకు మధురైని పాలించిన తర్వాతి పాండ్య రాజుల గురించి తెలియుచున్నది.

సంగం అను పదము సా.శ. ఏడవ లేదా 8వ శతాబ్దానికి చెందిన ఇరైయనార్ అగప్పొరుల్ అను గ్రంథములో ఉపయోగించబడింది. అయితే, పల్లవులకు పూర్వము గల సాహిత్యములో "సంగం" అను పదము ప్రస్తావించబడలేదు. తరువాత కాలంలో మధ్యయుగకాల గ్రంథములైన 'తిరువిళైయాడల్' మరియు 'పెరియపురాణం' అనువాటిలో సంగం అను పదమును 'విశ్వవిద్యాలయము' అను అర్థముతో ఉపయోగించారు.

మీకు తెలుసా? "మణిమేగలై" గ్రంథమును రచించిన "సీతలైసాత్తనార్" అనునతడు మధురైకి చెందినవాడు.

రాజ్యము (Territory)

పాండ్యులు పరిపాలించుచుండిన భూభాగములు పాండ్యమండలము, దక్షిణమండలము మరియు పాండ్యనాడు అని పిలువబడెను. (వైగై) మరియు తామరపర్ణి పరివాహక ప్రాంతములను మినహాయించి) రాళ్ళు, కొండలు మరియు పర్వత ప్రాంతములతో నిండిన ఇతర ప్రాంతములలో పాండ్య రాజ్యము విశాలంగా వ్యాప్తి చెందినది. పుదుక్కోట్టై గుండా ప్రవహించు వెల్లారు నది పాండ్య రాజ్యమునకు ఉత్తర సరిహద్దుగాను, హిందూ మహాసముద్రం దక్షిణ సరిహద్దుగాను, పశ్చిమ కనుమలు పశ్చిమ సరిహద్దుగాను, బంగాళాఖాతము తూర్పు సరిహద్దుగాను ఉండెను.

11.2.1 పాండ్యుల పునరుజ్జీవనము (Pandya Revival : 600–920)

కలభ్రాల పతనానంతరం పాండ్యుల పునరుజ్జీవనము ప్రారంభమైనదని తెలియుచున్నది. ఒకప్పుడు గిరిజనులుగా ఉన్న కలభ్రాలు త్వరలో మైదానములలో స్థిరపడి బౌద్ధ మరియు జైన మతములను ప్రోత్సహించిరి. కలభ్రాల నుండి పాండ్య రాజ్యమును కడుంగోన్ అనునతడు స్వాధీనము చేసుకొన్నట్లుగా రాగి రేకుల ద్వారా తెలియుచున్నది. అతని తరువాత ఇద్దరు రాజులు వరుసగా పాలించారు. వారిలో 'చేందన్' అనునతడు గొప్ప యుద్ధయోధుడు. అతను చేరులను ఓడించినందువలన, 'వనవన్' అను బిరుదును పొందెను. ఇంకొకడు ప్రారంభకాల పాండ్య రాజులలో గొప్పవాడైన 'అరికేసరి మారవర్మన్' (624–674). ఇతడు 624వ సం॥ లో సింహాసనమును అధిష్టించాడని వైగై శాసనాల ప్రకారం తెలియుచున్నది. ఇతను మహేంద్రవర్మన్ I మరియు నరసింహవర్మన్ I అనువారికి సమకాలికుడుగా యుండెను. అతను తన కాలంలోని చేర, చోళ, పల్లవ మరియు సింహళ రాజులను ఓడించాడని శాసనములు మరియు రాగిరేకుల ద్వారా తెలియుచున్నది. జైన మతస్థులను ద్వేషించిన కూన్‌పాండియన్‌ను అరికేసరిగా గుర్తించిరి.

మీకు తెలుసా? తిరుజ్ఞాన సంబంధర్ అను శైవ సన్యాసి అరికేసరిని జైనమతము నుండి శైవ మతమునకు మార్పించెను.

అరికేసరి పాలనకు తరువాత "కోచ్చడైయాన్ రణధీర" (700–730), మారవర్మన్ రాజసింహ I (730–765) పాండ్య సింహాసనమును అధిష్టించిరి. వీరి తరువాత జటిల పరాంతక నెడున్‌జడయన్ (వరగుణ I) (765–815) రాజ్య పరిపాలన చేసిరి. ఇతడే ప్రసిద్ధి చెందిన వేల్విక్కుడి భూ దాత. పాండ్య వంశములో అత్యుత్తమమైన పాలకుడు. ఇతను చేరులను, పల్లవులను విజయవంతంగా ఓడించాడు, ఇతను తన పాండ్య సామ్రాజ్యమును తంజావూరు, తిరుచ్చిరాపల్లి, సేలం, కోయంబత్తూరు మొదలగు ప్రాంతముల వరకు వ్యాపింపజేసెను. ఇతను అనేక శివ మరియు విష్ణు దేవాలయములను నిర్మించుటలో పేరు ప్రఖ్యాతి చెందినవాడు. ఇతని తరువాత రాజైన శ్రీమార శ్రీవల్లభ (815–862) సిలోన్‌పై దాడి చేసి, అక్కడ తన అధికారమును స్థాపించెను. అయితే, పల్లవ రాజైన నందివర్మన్ III (846–869) చేత ఓడించబడెను. తదుపరి అధికారంలోకి వచ్చిన వరగుణన్ II శ్రీపురంబియమ్ యుద్ధములో

11th_History_Telugu_Medium_Unit_11.indd 200 28-02-2023 14:35:23



జైనులు హింసింపబడుట

జైన మతస్తులు హింసించి చంపబడినారను విషయానికి సంబంధించి సంఖ్యాపరమైన సందేహం ఉన్నప్పటికీ, చంపబడిన సంఘటనలో ఎలాంటి సందేహం లేదు.

పల్లవ రాజైన అపరాజితుని (885–903) చేత ఓడింపబడెను. ఇతనికి తర్వాత పరిపాలనకు వచ్చిన పరాంతక వీరనారాయణ్, రెండవ రాజసింహన్ మొదలగువారు పరాంతక చోళుని నేతృత్వంలోని చోళ రాజ్య వికాసాన్ని అడ్డుకోలేకపోయిరి. మొదటి పరాంతకుని చేతిలో పరాజయం పొందిన రెండవ రాజసింహన్ 920లో దేశాన్ని విడిచి పారిపోయెను.

పాండ్యుల పునర్వికాసము (1190–1310) (Rise of Pandyas Again)

12వ శతాబ్దం చివరి త్రైమాసికంలో ఆదిరాజేంద్రన్ మరణము తరువాత, పాండ్య ప్రాంతము నందలి చోళుల పరిపాలనాధిక్యత బలహీనపడెను. దీనిని సద్వినియోగం చేసుకొని తామే స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరుచుకోవాలని పాండ్య నాయకులు భావించిరి. రెండవ రాజరాజ చోళునితో పోరాడిన శ్రీవల్లభ పాండియన్ తన కొడుకును యుద్ధములో పోగొట్టుకొనెను. ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకొని ఐదుగురు పాండ్య సామంతరాజులు 1వ కులోత్తుంగునితో (1070–1120) యుద్ధము చేసి ఓడిపోయారు. 1190వ సం॥లో సడయవర్మన్ శ్రీవల్లభుడు, 1వ కులోత్తుంగుని నేతృత్వంలో పాండ్య దేశ పరిపాలన ప్రారంభించెను. మధురైలో జరిగిన స్నాతకోత్సవంలో సడయవర్మన్ శ్రీవల్లభుడు రాజుగా పట్టాభిషేకం చేసుకుని, ఒక రాజదండం ధరించి సింహాసనంపై కూర్చున్నాడు. ఈ సంఘటనకు జ్ఞాపకార్థంగా సుందర చోళపురం అనెడి వ్యవసాయ ప్రాంతమును, సుందరచోళ చతుర్వేది మంగళము అని నామకరణం చేసి, దానిని బ్రాహ్మణులకు దానము చేసెను.



మార్కోపోలో వెనీషియా (ఇటాలియన్) యాత్రికుడు, పాండ్య రాజ్యమును సందర్శించిన విదేశీ యాత్రికుడు. ఇతను పాండ్యరాజులు నిజాయితీ కలిగిన పరిపాలనను మరియు విదేశీ వ్యాపారులు మంచి ప్రవర్తనను కలిగియుండిరన్నవిషయమునుతెలియజేసినాడు. అంతేకాక, అతని గ్రంథములందు నాటి భారత సమాజంలోని సతీసహగమనం మరియు రాజులు ఆచరించెడి బహుభార్యత్వమును గురించి నమోదు చేసినాడు.

చోళుల పతనానంతరం, 13వ శతాబ్దంలో పాండ్య రాజ్యము ఎక్కువ ప్రభావవంతమైన తమిళ రాజవంశముగా మారినది. వారి యొక్క రాజధాని మధురై. 'కయల్' వారికి నౌకాశ్రయముగా ఉపయోగపడినది. వెనీస్ యాత్రికుడైన మార్కోపోలో 1288 మరియు1293వ సంవత్సరం రెండుసార్లు కయల్ నగరమును సందర్శించారు. ఆ సందర్భంలో కయల్ నౌకాశ్రయము చైనీయులు మరియు అరబ్బులకు వర్తక కేంద్రంగా ఉండెనని మార్కోపోలో చెప్పెను.

11th_History_Telugu_Medium_Unit_11.indd 201 28-02-2023 14:35:24

సడైయవర్మన్ సుందరపాండ్యన్

సడయవర్మన్ (జటావర్మన్) సుందరపాండ్యన్ (1251–1268) తర్వాతి పాండ్య రాజ్యము యొక్క విశిష్ట పాలకుడు. ఇతడు తమిళనాడు మొత్తాన్ని తన స్వాధీనంలోకి తీసుకొని వచ్చి, తన రాజకీయ అధికారమును ఆంధ్రప్రదేశంలోని నెల్లూరు వరకు వ్యాపింపజేసెను. ఆయన పాలనలోనే పాండ్య రాజ్యం యొక్క కీర్తి ప్రతిష్టలు పతాక స్థాయికి చేరుకొన్నది. హోయసలుల అధిపత్యానికి అడ్డుకట్ట వేయబడింది. అనేక శాసనములలో అతనిని గురించి ఎంతో గొప్పగా చెప్పబడినది. 'మలనాడు' అధిపతియైన చేరరాజును సుందర పాండ్యుడు జయించి తనకు కప్పం చెల్లించునట్లు ఒప్పందం చేసుకొనెను. చోళుల పతనము మాళ్వా ప్రాంతమును పాలించుచుండిన భోజరాజు వీర సోమేశ్వరుడు సుందర పాండ్యునిపై దండెత్తుటకు ధైర్యమునిచ్చెను. కన్ననూరులో ఇద్దరి మధ్య జరిగిన యుద్ధంలో సుందర పాండ్యుడు వీరసోమేశ్వరుని ఓడించి మాళ్వా ప్రాంతమును దోచుకొన్నాడు. పిదప సేందమంగళమును కూడా తన స్వాధీనంలోకి తెచ్చుకొన్నాడు. కడలూరు కేంద్రముగా ఉత్తర తమిళనాడును శక్తివంతంగా పాలించిన కాడవళ్లను, సుందరపాండ్యుడు అణచి వేసి, వారిని కప్పము చెల్లించవలెనని ఆదేశించెను. అతను పశ్చిమ ప్రాంతమును మరియు ప్రస్తుత ఆర్కాట్ మరియు సేలం మధ్య ఉన్న ప్రాంతములను స్వాధీనం చేసుకొన్నాడు. పిదప కాంచీపురం రాజును యుద్ధములో చంపి, వారి రాజ్యమును కూడా వశపరుచుకొనెను. చంపబడిన కాంచీపురం రాజు సోదరుడు పాండ్యరాజుకు తన విధేయతను ప్రకటించుట ద్వారాకాంచీపురమును మరలా పొంది రాజ్యపాలనను కొనసాగించి పాండ్యరాజుకు కప్పము చెల్లించుటకు అంగీకరించెను. అయితే, అతనితో పాటు సుందరపాండ్యన్‌కు విశ్వాసులగు విక్రమపాండియన్ మరియు వీరపాండియన్‌లు కలిసి ఒకటిగా పరిపాలించిరి. వీరపాండియన్ ఈళం (శ్రీలంక), కొంగు మరియు చోళమండలాలను స్వాధీనం చేసుకున్నట్లుగా (1253–1256) పత్రముల ద్వారా మనకు తెలియుచున్నది.

మారవర్మన్ కులశేఖరన్

సుందరపాండ్యుని తరువాత మారవర్మ కులశేఖరన్ 40 సంవత్సరాలు రాజ్యమును విజయవంతముగా అభివృద్ధిపథంలో పరిపాలించెను. ఆయన పాలనలో శాంతి, శ్రేయస్సు నెలకొన్నవి. అతను 1268లో సింహాసనమును అధిరోహించి 1312 వరకు పరిపాలించెను. అతనికి ఇద్దరు కుమారులు. మొదటి కొడుకు మూడవ జటావర్మన్ సుందరపాండ్యుడు, రెండవ కొడుకు వీరపాండియన్. 1302లో తన చిన్న కుమారుడైన వీరపాండ్యుని యువరాజుగా పట్టాభిషేకం చేసెను. దీనిని చూసి పెద్దకుమారుడు సుందరపాండ్యుడు కోపగ్రస్థుడై తన తండ్రియైన మారవర్మ కులశేఖరుడుని చంపి, సింహాసనమును అధిష్టించెను. సుందరపాండియన్ మరియు వీరపాండియన్‌ల మధ్య యుద్ధము నిశ్చయమైనది. వీరపాండియన్ యుద్ధములో సుందరపాండ్యన్‌ను జయించి సింహాసనమునకు తిరిగి వచ్చెను. పెద్ద కొడుకు సుందరపాండ్యన్ ఢిల్లీకి పారిపోయి అల్లాఉద్దీన్ ఖిల్జీని ఆశ్రయము కోరెను. ఈ సంఘటనలే ఖిల్జీ యొక్క సైన్యాధిపతి మాలిక్‌కపూర్ తమిళనాడుపై దాడి చేయడానికి దారి చూపింది.

మాలిక్ కపూర్ దండయాత్ర

మాలిక్ కపూర్ 1311లో మధురైకి చేరుకొన్న సమయంలో అక్కడ ప్రజలెవ్వరూ లేరు. వీరపాండియన్ అప్పటికే తప్పించుకొని పారిపోయినాడు. మాలిక్ కపూర్ 512 ఏనుగులు, 5,000 గుఱ్ఱములు, 500 వజ్రాల మూటలు, ముత్యాలు, రత్నాలు, మాణిక్యములు మరియు ఆభరణములను మధురై నుండి దోచుకొని వెళ్ళెనని అల్లాఉద్దీన్ ఖిల్జీ యొక్క ఆస్థాన కవి అమీర్‌ఖుస్రు తన రచనలలో తెలియజేశాడు. మాలిక్‌కపూర్ మధురై చొక్కనాధుని ఆలయమును కూల్చివేసి చాలా అమూల్యమైన వస్తువులను దోచుకొన్నాడని తెలియుచున్నది. ఈ సంపదను ఉపయోగించుకొని అల్లాఉద్దీన్ ఖిల్జీ ఢిల్లీలో ప్రత్యర్థులను తన వైపుకు ఆకర్షించునట్లు తన బలమును పెంచుకొన్నాడు.

మాలిక్ కపూర్ దండయాత్రకు తరువాత పాండ్య రాజ్యమును పలు విభాగాలుగా పాండ్య రాజ కుటుంబ సభ్యులు విభజించారు. మధురైలో ఢిల్లీ సుల్తానుకు కట్టుబడిన ప్రభుత్వము ఏర్పరచబడి, దాని పరిపాలన 1335వ సంవత్సరం వరకు కొనసాగెను. మధురై ముస్లిం పాలకుడు గవర్నర్ జలాలుద్దీన్ ఆసన్‌షా వారికి కట్టుబడకుండా,

11th_History_Telugu_Medium_Unit_11.indd 202 28-02-2023 14:35:24

1335లో తనకుతానే మధురైకు స్వతంత్ర రాజుగా ప్రకటించుకొన్నాడు.

11.2.2 రాజ్యము (State)

పాండ్యులు మధురైని తమ రాజధానిగా చేసుకొన్నారు. మధురై నగరము కూడల్ మరియు తమిళ కెళుకూడల్‌గా ప్రసిద్ధి చెందినది. పాండ్య రాజులను కూడల్కోన్, కూడల్ నగరకావలన్, మధురాపుర పరమేశ్వరన్‌గా సంబోధించు సాంప్రదాయము ఆచరణలో ఉండెను. ప్రారంభకాల పాండ్యుల బిరుదులు: పాండ్య అధిరాజన్ పాండ్య మహారాజన్, మన్నర్ మన్నన్, అవని శేఖరన్, ఏకవీరన్, సకల భువన చక్రవర్తి మొదలగునవి. తరువాతి పాండ్యులకు సంస్కృతంలో ఉన్న బిరుదులు: కోదండరామన్, కోలాహలన్, భువనేకవీరన్ మరియు కలియుగ రామన్. స్వచ్ఛమైన తమిళంలోని బిరుదములు: సెంబియన్, వానవన్, తెన్నవన్ అనునవి. పాండ్యులు అరబ్ దేశముల నుండి గుర్రాలను దిగుమతి చేసుకొన్నారు. తద్వారా వారితో దీర్ఘకాల వాణిజ్యము మరియు సాంస్కృతిక సంబంధములు ఏర్పడినవి. వారు ఈ గుఱ్ఱములతో సైన్యమును బలపరిచిరి. అందువల్లనే పాండ్యులు తమ సైనిక బలమును స్థిరపరచుకొన్నారు.

రాజ భవనము మరియు సింహాసనము

పాండ్యుల రాజభవనము తిరుమాళిగై, మనపరన తిరుమాళిగై అని పిలువబడెను. రాజులు సింహాసనంపై కూర్చొని పరిపాలన కర్తవ్యమును నిర్వహించెడివారు. సామంత రాజులపై పాండ్య రాజుల చట్టపరమైన ఆధిపత్యాన్ని చాటే విధంగా సింహాసనమునకు పేరు పెట్టడం జరిగింది. ఉదాహరణకు మున్నైయతరయన్, పాండియత్తరైయన్, కళింగత్తరయన్ మొదలగు రాజులు తమ సింహాసనముపై నుండి మౌఖికంగా ఉత్తర్వులను జారీ చేసెడివారు. ఈ ఉత్తర్వులను 'తిరుమంతిర ఓలై' అని పిలిచెడివారు.

రాజ అధికారులు (Royal Officials)

అధికారుల బృందం రాజ ఉత్తర్వులను అమలు చేయుచుండిరి. ప్రధాన మంత్రిని 'ఉత్తర మంత్రి' అని పిలిచెడివారు. మాణిక్క వాసగర్, కులచ్చిరయ్యార్ మరియు మారంకరి అనువారు పాండ్యులకు మంత్రులుగా ఉండిరి. రాజుల అధికారిక కార్యాలయమును 'ఎళుత్తుమండపము' అని పిలిచెడివారు. అగపరివారముదళిగల్ అనువారు రాజుకు వ్యక్తిగత సహాయకులుగా యుండిరి. మారన్ ఎయినన్, సాత్తన్ గణపతి, ఏనాదిసాత్తన్, ధీరధీరన్, మూర్తిఎయినన్ మొదలగువారు ఉన్నత స్థాయి రాజ అధికారులు. పల్లివేలన్, పరాంతకన్ పల్లివేలన్, మారన్ ఆదిత్తన్ మరియు తెన్నవన్ తమిళవేల్ అను బిరుదులు సైన్యాధికారులకు ఇవ్వబడెను.

రాజకీయ విభాగములు (Political Divisions)

పాండ్య మండలము (పాండ్యనాడు) అనేక 'వలనాడులు' గా విభజింపబడెను. ఒక వలనాడు అనేక నాడులు మరియు కుర్రం (kurram) లుగా విభజింపబడెను. నాడు మరియు కుర్రం అనునవి మంగళం, నగరం, ఊరు, కుడి (గుడిసె) మొదలగు వివిధ రకాల ప్రజా సమూహాలతో నిండిన నివాస ప్రాంతాలను కలిగియుండెను. "కుళక్కీల్" అనునది పాండ్య మండలములోని ఒక ప్రత్యేక రాజకీయ విభాగముగా ఉండెను. ఇది చెరువు నీరు ప్రవహించెడి పరివాహక ప్రాంతము. మదురై నగరం "మడక్కుళక్కీల్ మధురై" అని ఒక శిలాశాసనంలో పేర్కొనబడియున్నది.

వ్యవసాయ భూముల్లోని పంటల పరిమాణములను అంచనా వేయడం మరియు పన్నులు వసూలు చేయడం 'నాట్టార్'ల యొక్క పని. భూ సర్వేల సమయంలో 14 మరియు 24 అడుగుల పొడవైన కర్రలను కొలతకు ఉపయోగించారు. కొలత ముగిసిన తర్వాత అధికారులు భూములను విరాళముగా ఇచ్చెడివారు. 'సాలభోగం' భూమి బ్రాహ్మణులకు కేటాయించబడినది. లోహ కార్మికులకు కేటాయించిన భూమిని 'తట్టార్‌కాని' అని అందరు. వడ్రంగి కార్మికులకు కేటాయించిన భూమిని "తచ్చర్ మాన్యము" అని అందురు. విద్యా బోధన కోసం బ్రాహ్మణులకు కేటాయించిన భూమిని "భట్టావృత్తి" అని అందురు.

పరిపాలన మరియు మతము: 7 నుండి 9 వ శతాబ్దము వరకు

తిరునల్వేలి జిల్లా "మనూర్" లో లభించిన సా.శ.800 సంవత్సర కాలంనాటి శిలాశాసనముల ద్వారా పాండ్యుల గ్రామ పరిపాలన గురించిన

11th_History_Telugu_Medium_Unit_11.indd 203 28-02-2023 14:35:24

విషయాలు మనకు తెలియుచున్నది. దీని ప్రకారం పాండ్యుల గ్రామ పాలన గ్రామ మండలి సమూహముల రూపంలో చోళుల యొక్క స్థానిక పాలనా వ్యవస్థను పోలియుండెను. పౌర మరియు సైనిక అధికారాలు ఒకే వ్యక్తి వద్ద ఉండెను. ఈ కాలమునకు చెందిన పాండ్యరాజులు తమిళం మరియు సంస్కృత భాషను ఆదరించిరి. శైవ, వైష్ణవ సన్యాసులు (ఆళ్వారులు మరియు నాయన్మారులు) తమిళ సాహిత్య అభివృద్ధికి చాలా కృషి చేసిరి. ఈ కాలం తీవ్రమైన మత సంఘర్షణల కాలముగా గుర్తించబడినది. భక్తి ఉద్యమం పెరుగుదల ఇతర మత పండితులను చర్చలకు ఆహ్వానించింది. ఇటువంటి చర్చలలో బౌద్ధమతం మరియు జైనమతం విఫలమయ్యాయని భక్తి సాహిత్యాలు తెలుపుతున్నాయి.

11.2.3 ఆర్థిక పరిస్థితి (Economy)

సమాజము

రాజులు మరియు సామంతులు నీటిపారుదల వసతులను కల్గిన నివాస ప్రాంతాలను మంగళం మరియు చతుర్వేది మంగళం అను పేర్లతో బ్రాహ్మణులకు ఇచ్చారు. ఈ నివాసములకు రాజులు మరియు దేవతల పేర్లను పెట్టిరి. ఉన్నత స్థాయిలో ఉన్న బ్రాహ్మణులకు బ్రహ్మాదిరాజన్ మరియు బ్రహ్మరాయన్ అను బిరుదులను ఇచ్చిరి.

వర్తకము

మొట్టమొదటగా ఇస్లామీయులను ఉత్తరం నుండి తమిళనాడుకు తీసుకువచ్చినది మాలిక్ కపూర్ దండయాత్ర కాదు. 7వ శతాబ్దపు ప్రారంభంలోనే దక్షిణ భారతదేశము యొక్క పశ్చిమ తీరంలో అరబ్బులు నివాసాలను ఏర్పరచుకొనిరి. ఈ విధముగా వారు తూర్పుతీరంలో తమిళులతో తమ వ్యాపారమును విస్తరించినారు. తూర్పు తీరంలోని రాజులు అరబ్ వ్యాపారుల పట్ల చాలా ఉదారముగా వ్యవహరించిరి. ఈ రాజ్య శాసనాలందు నౌకాశ్రయ పన్ను మరియు కస్టమ్స్ సుంకాలను నుండి విదేశీ వర్తకులకు మినహాయింపు ఇవ్వబడినది. "కయల్" ఓడరేవు వద్ద అరబ్ నాయకుడగు మాలిక్ -ఉల్ -ఇస్లాం జమాలుద్దీన్ ఒక వ్యాపార సంస్థను ప్రారంభించెను. ఈ సంస్థ పాండ్యులకు విదేశీ గుర్రములను సరఫరా చేయుచుండెను.

> పాండ్యుల కాలపు గుఱ్ఱముల వాణిజ్యమును గురించి 'వాసఫ్' అను యాత్రికుడు తన రచనల్లో క్రింది విధంగా పేర్కొనెను. "సుమారు 10,000 గుఱ్ఱములు 'కయల్' రేవు పట్టణమునకు మరియు భారతదేశంలోని ఇతర నౌకాశ్రయములకు దిగుమతి చేయబడినవి. ఇందులో 1400 గుర్రములు జమాలుద్దీన్‌కు చెందినవి. ఒక్కో గుర్రం యొక్క సరాసరి ధర 220 "ఎరుపు బంగారు" దినార్లు.

నిగమత్తోర్, నానాదేశి, దిసై -ఆయిరత్తు ఐనూట్రువర్, మణిగ్రామత్తార్ ఐనూట్రువర్ మరియు పదినెన్ -విషయత్తార్ మొదలగు పేర్లతో వ్యాపారులు పిలవబడినట్లుగా శిలాశాసనములలో లిఖించబడెను. వీరు తమ వ్యాపార సమూహములను కొడంబలూరు మరియు పెరియకుళం అను చోట్లలో స్థాపించారు. మిరియాలు, ముత్యాలు, విలువైన రాళ్ళు, గుఱ్ఱములు ఏనుగులు, మొదలగువాటి క్రయవిక్రయాలతో వ్యాపారం చేయుచుండిరి. 13 మరియు 14వ శతాబ్దములలో గుఱ్ఱముల వర్తకం విరివిగా కొనసాగినది. వేడుకలు మరియు యుద్ధములలో ఉపయోగం కోసం గుఱ్ఱములు అధికముగా కావలెనని, పాండ్యరాజులు గుఱ్ఱములపై ఎక్కువ పెట్టుబడులు పెట్టారని మార్కోపోలో మరియు వాసఫ్ తమ యాత్రా గ్రంథములలో పేర్కొన్నారు. గుఱ్ఱముల వ్యాపారులను 'కుదిరై- శెట్టి' అని పిలిచిరి. వీరు విదేశీ వ్యాపారంలో కూడా (సముద్ర వ్యాపారం) ఆరితేరిన వారుగా ఉండిరి.

పాండ్యుల కాలంలో తూర్పు తీరంలోని కయల్పట్టిణం (ప్రస్తుతం తూత్తుకుడి జిల్లాలో ఉంది) పూర్తిస్థాయిలో నిరంతరం పనిచేయుచున్న రేవుపట్టణంగా ఉండెను. బంగారు నాణెములు అధిక చలామణిలో ఉండెను. వ్యాపారములో కాసు, పళన్‌కాసు, అన్‌రాడునర్ పళన్‌కాసు, కనం, కలంజు మరియు పొన్ అను వివిధ పేర్లు కలిగిన బంగారు నాణెములు మారక ద్రవ్యంగా వినియోగింపబడెను. వర్తకులు ఆయిరత్తు ఐనూట్రువార్ ఉడయార్ మరియు చొక్కనాయగి అమ్మన్ మొదలగు దేవతలను ఆరాధించిరి. వర్తకుల నివాస ప్రాంతమైన "తెరు" నందు నిర్ణీత కాలవ్యవధిలో "తవళం" అనబడు ఉత్సవాలు నిర్వహింపబడెను.

11th_History_Telugu_Medium_Unit_11.indd 204 28-02-2023 14:35:25



నదులు, సరస్సులు మరియు చెరువులు వంటి నీటి నిలయాల నుండి నీటిని సరఫరా చేయుటకు తూము (ముఖద్వారము) ఏర్పాటు చేయబడెను. శిలాశాసనములలో ఇవి కుమిలి, మడై మరియు మదగు అను పేర్లతో చెప్పబడినది.



శ్రీవిల్లిపుత్తూరు చెరువు తూము

నీటిపారుదల

పాండ్య రాజులు పెద్ద సంఖ్యలో నీటిపారుదల వనరులను అభివృద్ధి చేసిరి. ఈ నీటి నిలయాలకు వాసుదేవపేరేరి, వీరపాండ్య పేరేరి, శ్రీవల్లభ పేరేరి, పరాక్రమ పాండియపేరేరి అనెడి పాండ్య రాజుల పేర్లను ఉంచిరి. చెరువులకు తిరుమాలేరి, మారనేరి, కలియనేరి, కాడనేరి మొదలగు పేర్లను ఉంచిరి. వైగై మరియు తామ్రపర్ణి నదులకు ఇరువైపుల కాలువలు త్రవ్వి, వాటి ద్వారా నీటిని చెరువులకు అందించుటకు వసతి కల్పించబడినది. వైగై నది కరకట్టపై ఉన్న సేన్‌దన్ మారన్ శిలాశాసనము ద్వారా, నీటిని సరఫరా చేయుటకు సేందన్‌మారన్ వైగై నదికి తూములను ఏర్పాటు చేసెనని తెలియుచున్నది. శ్రీమారన్ శ్రీవల్లభన్ కట్టించిన అతిపెద్ద నీటి చెరువు ఇప్పటికీ వాడుకలో ఉన్నది. ఉత్తర జిల్లాల్లో పల్లవులు అమలు చేసినట్లుగా, దక్షిణ జిల్లాల్లో పాండ్యులు నీటిపారుదల పద్ధతులను ప్రవేశపెట్టారు.

చెరువుగట్టులను నిర్మించునప్పుడు, పురాతన ప్రాచీన రాతికట్టడ కళాకారులు నూలును ఉపయోగించి గట్లను సరిసమానముగా నిర్మించిరి. చెరువులకు లోపలివైపు ఉన్న కట్టడ భాగమును బలోపేతం చేయడానికి రాతి దిమ్మెలను ఉపయోగించడం పాండ్యుల నిర్మాణ పద్ధతులలోని ప్రత్యేకత. తరువాతి పాండ్యుల కాలంలో (1212) తిరువణ్ణామలై ఆలయ భూములకు పెన్నా నది నుండి కాలువలను త్రవ్వించి నీటిపారుదల సౌకర్యాలను ఏర్పాటు చేసిరి. ఎడారి ప్రాంతమైన రామనాథపురంలో చాలా సరస్సులు నిర్మించబడినవి. ఇటువంటి ప్రాంతములలో నీటిపారుదల సౌకర్యములు స్థానిక సంస్థలు, స్థానిక నాయకులు, అధికార పర్యవేక్షణలచేత జరపబడుచుండెను. నీటి పారుదల మరియు నీటి వనరుల నిర్వహణ ఎక్కువగా స్థానిక సంస్థలే నిర్వహించెను. కొన్ని సమయములలో వర్తకులు కూడా చెరువులను నిర్మించెడివారు.

ఇరుప్పైకుడి-కిళవన్ అను స్థానిక నాయకుడు అనేక చెరువులను నిర్మించి, పాత చెరువులను పునర్నిర్మించాడు. భూములను ఎక్కువగా కలిగియున్న భూస్వామ్య వర్గాలు 'భూమి పుత్రులు' అని పిలువబడెను. చరిత్రపరంగా వారు స్థానిక నివాసులు కాబట్టి, 'నాట్టుమక్కల్' అని పిలిచెడివారు. ఈ స్థానిక సభికుల బృందం 'చిత్తిరమేళిపెరియనాట్టార్' అని పిలువబడెను.

సాహిత్యము (Literacy)

పాండ్యుల పాలనలో అనేక విధములుగా అక్షరాస్యతను వ్యాప్తి చేసిరి. దేవాలయములలో భక్తి గీతాలు పాడువారిని నియమించడం ద్వారా అక్షరాస్యతను ప్రోత్సహించుటకు చర్యలను చేపట్టిరి. నాటక వేదికలపై అక్షరాస్యతను పెంపొందించెడి నాటకములను ప్రదర్శించెడివారు. సంస్కృత విద్యను ప్రోత్సహించడానికి 'భట్టావృత్తి' మరియు 'సాలభోగం' అను పేర్లతో విద్యాసంస్థలను ఏర్పాటు చేసిరి. బ్రాహ్మణులు కడిగై (ఘటిక), సాలై, విద్యా

11th_History_Telugu_Medium_Unit_11.indd 205 28-02-2023 14:35:25

స్థానం మొదలగు విద్యాలయాల్లో సంస్కృతమును అభ్యసించెడివారు. 12వ శతాబ్దంలో మఠములను స్థాపించి, తద్వారా మతపరమైన విద్యను అందించుటకు అనువుగా వాటిని దేవాలయాలతో అనుసంధానించిరి. తమిళ సాహిత్యము అభివృద్ధికి మరియు మహాభారతమును అనువాదము చేయుట కొరకు పాండ్యులు తమిళ సంఘమును (తమిళ అకాడమీ) ఏర్పాటు చేసినారని రాగి రేకుల ద్వారా తెలియుచున్నది. పాండ్యుల కాలంలో తిరుప్పావై, తిరువెంపావై, తిరువాసగం, తిరుక్కోవై మరియు తిరుమందిరం మొదలగు ముఖ్యమైన తమిళ సాహిత్య రచనలు చేయబడినవి.

11.2.4 మతము (Religion)

తొలుత జైనమతమును అనుసరించిన పాండ్యులు, పిదప శైవ మతానికి మారినట్లు ఆలయ శాసనములు మరియు శిల్పములు స్పష్టంగా తెలియజేయుచున్నాయి. వీరికాలంలో మతం, వాస్తు నిర్మాణ కళల్లో రూపొందిన మార్పుకు వారు రాతిని తొలిచి నిర్మించిన గుహాలయాలు సాక్ష్యాలుగా ఉన్నాయి. మధ్యయుగ పాండ్యులు మరియు తర్వాతి పాండ్యులు పలు ప్రాచీన ఆలయములను పునఃనిర్మాణం చేసి, వాటికి బంగారం మరియు భూమి దానముగా ఇచ్చిరి. శ్రీరంగము మరియు చిదంబరం దేవాలయముల గర్భగుడిపై ఉన్న విమానములు బంగారు పూతతో అలంకరించబడినవి. సడయవర్మన్ సుందరపాండియన్ శ్రీరంగం ఆలయములో రాజుగా పట్టాభిషిక్తుడయ్యాడు. దీని జ్ఞాపకార్థం ఒక విష్ణువు విగ్రహం దేవాలయమునకు దానముగా ఇవ్వబడెను. ఈ ఆలయం లోపలి గోడలు మరియు ఇతర 3 గోపురాలు బంగారు రేకులతో తాపడం చేయబడెను.

పాండ్యులు వేద సాంప్రదాయాల వ్యాప్తి కొరకు కృషి చేసిరి. వేదకర్మలు ఆచరించిన 'పల్యాగసాలై ముదుకుడిమి 'పెరువళుది' అనునతడు సంఘ కాలమునాటి పాండ్యరాజు. గొప్ప పాండ్య రాజులందరూ అశ్వమేధయాగము, వాజపేయ యజ్ఞము మరియు హిరణ్యగర్భ మొదలగు వేద క్రతువులను నిర్వహించిరని వేల్వికుడి రాగి రేకులు మరియు శాసనాల ద్వారా తెలియుచున్నది. పాండ్యరాజులు శైవమతము మరియు వైష్ణవ మతమును సమానముగా చూసుకొన్నారని శాసనాలు సూచిస్తున్నవి. కొంతమంది రాజులు శైవమతము, మరికొంతమంది వైష్ణవ మతమును తీవ్రంగా ఆచరించినప్పటికి, రెండు వర్గాలకు చెందిన దేవాలయాల నిర్మాణమునకు మద్దతు ఇచ్చారు. దేవాలయములకు విరాళములు ఇవ్వడం, పన్ను మినహాయింపు, పురాతన దేవాలయముల పునఃనిర్మాణము, గోపురములను నిర్మించుట మరియు మండపములను విస్తీర్ణపరుచుట మొదలగు కార్యకలాపాలను చేపట్టిరి.

దేవాలయములు

పాండ్యులు చిత్రవిచిత్రములుగా దేవాలయములను నిర్మించిరి. అవి: సమాధి ఆలయములు (సుందర పాండీశ్వరము), గుహ దేవాలయములు మరియు కట్టడ నిర్మాణ దేవాలయములు. మధ్యయుగ పాండ్యులు మరియు తర్వాతి పాండ్యులు క్రొత్త దేవాలయములను నిర్మించలేదు. దానికి బదులుగా



గుహ దేవాలయము
ఆనైమలై (సా.శ.800)



జైన శిల్పాలు – కళుగుమలై



సిత్తన్నవాసల్

11th_History_Telugu_Medium_Unit_11.indd 206 28-02-2023 14:35:26

క్రొత్త గోపురములను నిర్మించుట, వీధుల నిర్మాణము మరియు మండపములను కట్టించి, వాటిని విస్తృతపరచుట మొదలగు కార్యకలాపాలలో ఉత్తీర్ణులుగా ఉండిరి. ప్రారంభయుగ పాండ్యుల కాలంలో కట్టిన దేవాలయములు నిరాడంబరంగా చిన్నవిగా ఉండెను. ఈ దేవాలయములలో శివుడు, విష్ణువు, గణేశుడు, సుబ్రమణ్యుడు, సూర్యుడు, కొట్రవై మొదలగు దేవతా విగ్రహాలు ప్రత్యేకంగా చెక్కబడి ఉండెను. పాండ్యుల కాలంలో మధురై మీనాక్షి దేవాలయము చక్కగా నిర్వహింపబడెను. అదనపు గోపురములు మరియు మండపములను కట్టించారు.

ప్రారంభ కాల పాండ్యులు నిర్మించిన గుహ దేవాలయములు పిళ్ళయార్‌పట్టి, తిరుమయం, కుంద్రక్కుడి, తిరుచ్చెందూర్, కళుగుమలై, కన్యాకుమారి మరియు సిత్తన్నవాసల్ అను చోట్లలో చూడవచ్చును. సిత్తన్నవాసల్, అరిత్తాపట్టి, తిరుమలైపురము మరియు తిరునేడున్‌కరై దేవాలయములలో చిత్రలేఖనాలు కనువిందు చేస్తున్నాయి. సిత్తన్నవాసల్ గుహ దేవాలయంలో దొరికిన తొమ్మిదవ శతాబ్దపు శాసనముల ద్వారా ఈ గుహ దేవాలయం యువ గౌతమునిచే నిర్మించబడినదని తెలియుచున్నది. ఇదే కాలమునకు చెందిన మరొక శాసనము ద్వారా శ్రీమారన్ శ్రీ వల్లభన్ ఈ ఆలయమును పునరుద్ధరించినట్లుగా తెలియుచున్నది. ఆలయం యొక్క గోడలు, పైకప్పు మరియు స్తంభములపై కనిపించు చిత్రములు చాలా అద్భుతమైన కళాకృతులు. ఈ చిత్రములు నాట్యగత్తె, రాజు మరియు రాణి మొదలగువారికి ప్రతీకగా గీయబడినవి. కొన్ని జలచర జీవులు, పువ్వులు, పక్షులు మరియు క్షీరదాలతో నిండియున్న ఒక సరోవరం (సరస్సు) చిత్రం కూడా గీయబడియున్నది.

తమిళనాడులో పాండ్యుల చరిత్ర లేనిచో, భారతదేశమునకు సంబంధించిన సముద్రయాన చరిత్ర సంపూర్ణతను పొందియుండేది కాదు. పాండ్యుల కాలంలో తూర్పు తీరం పొడవునా అనేక రేవు పట్టణములు ఉండెను. ఆసియాకు చెందిన వంశీకులతో పాండ్యులు వైవాహిక సంబంధములు కలిగియుండిరి. తద్వారా సముద్ర వర్తక కార్యకలాపాలలో పాండ్యులు శాశ్వతమైన ముద్రను వదిలి వెళ్ళారని స్పష్టంగా తెలియుచున్నది.

చింతామణి, మైలాపూర్, తిరువొట్రియూర్, తిరువాడనై మరియు మహాబలిపురం మొదలగు స్థలములు చురుకైన సముద్రమార్గ వాణిజ్య కేంద్రాలుగా ఉండేవని శాసనముల ద్వారా తెలియుచున్నది.

సారాంశము

I చోళులు

- చోళుల పాలనను విజయాలయ చోళుడు (850–871) పునఃరుద్ధరించెను. దీనిని మొదటి పరాంతక చోళుడు (907–955) మరింత బలపరిచెను.
- మొదటి రాజరాజ చోళుడు (985–1014) చోళ సామ్రాజ్యమును స్థాపించి, తంజావూరులో బృహదీశ్వరాలయమును నిర్మించి, చోళ రాజవంశమునకు కీర్తి ప్రతిష్టలు సంపాదించెను.
- మొదటి రాజేంద్ర చోళుడు చేపట్టిన సముద్రానంతర విదేశీ దండయాత్రల ద్వారా కేదా (కడారం) శ్రీవిజయ వరకు చోళ సామ్రాజ్యము వ్యాప్తి చెందింది. అతను ఉత్తర భారతదేశమును జయించిన జ్ఞాపకార్థంగా 'గంగైకొండ చోళపురం' ఆలయమును నిర్మించెను.
- చోళుల కాలంనాటి చెరువు మరియు కాలువ నీటి పారుదల వ్యవస్థల అభివృద్ధి వ్యవసాయము మరియు వాణిజ్యాభివృద్ధికి దారితీసింది.
- దేవాలయములు సమాజ కేంద్రములుగా మారడంతో కళలు, విద్య పట్ల ప్రజాదరణ పెరిగింది.
- చోళ రాజుల చేత నిర్మించబడిన తంజావూరు, గంగైకొండ చోళపురం మరియు దారాసురం దేవాలయములు చోళుల కాలంలో అభివృద్ధి చెందిన వాస్తు నిర్మాణం, శిల్పకళ, చిత్రలేఖనం మరియు శిల్పకళలకు చక్కటి నిదర్శనాలుగా చెప్పవచ్చును.
- చోళుల కాలంలో సముద్ర మార్గ వాణిజ్యం అభివృద్ధి చెంది చందనము, ఎబోని, సుగంధ ద్రవ్యములు, విలువైన రాళ్ళు, నూనె,

11th_History_Telugu_Medium_Unit_11.indd 207 28-02-2023 14:35:26

మిరియాలు, వరి, ధాన్యములు మరియు ఉప్పు మొదలగు వస్తువులు ఎగుమతి చేయబడెను. కర్పూరం, రాగి, తగరం మరియు పాదరసము మొదలగు వస్తువులు దిగుమతి చేయబడెను.

II పాండ్యులు

- కలభ్రాల తర్వాత 6వ శతాబ్దం ముగింపులో పాండ్యులు వారి సామ్రాజ్యమును దక్షిణ తమిళనాడులో స్థాపించిరి.
- చోళుల పతనం తరువాత 13వ శతాబ్దంలో పాండ్య రాజవంశం యొక్క పునర్జీవనం ద్వారా తమిళనాడు పునరుద్ధరించబడింది.
- పాండ్యులు రాతి గుహదేవాలయాలు మరియు నిర్మాణ దేవాలయములను నిర్మించారు.
- మార్కోపోలో మరియు అరేబియా యాత్రికుల ప్రకారం రేవుపట్టణమగు కయల్ నగరము వాణిజ్యము మరియు వస్తు మార్పిడికి కేంద్రముగా నుండెను.

మూల్యాంకనము

GQTLZ

I. సరియైన జవాబును ఎన్నుకొనుము.

1. ---------- యొక్క నావికా దండయాత్రలు శ్రీవిజయ వరకు వ్యాపించెను.
   అ) కులోత్తుంగ III ఆ) రాజేంద్ర I
   ఇ) రాజరాజ I ఈ) పరాంతక

2. చోళ సామ్రాజ్యం యొక్క కేంద్రస్థానము -------- నదీ డెల్టా ప్రాంతంలో ఉన్నందున దీనిని చోళమండలమని అందురు.
   అ) వైగై ఆ) కావేరి
   ఇ) కృష్ణ ఈ) గోదావరి

3. రాజరాజ I మరియు రాజేంద్ర I సంయుక్తంగా చోళ రాజ్యమును ---- సంవత్సరములు పరిపాలించిరి.
   అ) 3 ఆ) 2
   ఇ) 5 ఈ) 4

4. ఒక "కలం" అనగా ------
   అ) 28 కి.గ్రా ఆ) 27 కి.గ్రా
   ఇ) 32 కి.గ్రా ఈ) 72 కి.గ్రా

5. "కేదా" (కడారం) అను ప్రదేశము ------ లో ఉన్నది.
   అ) మలేషియా ఆ) సింగపూర్
   ఇ) థాయిలాండ్ ఈ) కాంబోడియా

6. రాజరాజ I కాలములో మామల్లపురం యొక్క పరిపాలనా బాధ్యత -------- సమూహముచే నిర్వహింపబడింది.
   అ) నాట్టార్ ఆ) మానగరం
   ఇ) నగరత్తార్ ఈ) ఊరార్

7. జతపరచుము
   అ) సైనిక శిబిరం 1. పడై వీడు
   ఆ) గస్తీ కేంద్రము 2. దండ నాయగం
   ఇ) అధిపతి 3. నిలైప్పడై
   ఈ) సైన్యాధ్యక్షుడు 4. పడైముదలి
   అ) 1,3,4,2 ఆ) 4,2,1,3
   ఇ) 2,1,3,4 ఈ) 2,3,1,4

8. ---------- పై విజయము సాధించిన జ్ఞాపకార్థంగా రాజేంద్ర I గంగైకొండ చోళపురమును నిర్మించెను.
   అ) శ్రీలంక ఆ) ఉత్తర భారతదేశము
   ఇ) కేరళ ఈ) కర్ణాటక

9. ---------- అనునది పాండ్యుల మొట్టమొదటి రాజధాని.
   అ) మధురై ఆ) కయల్‌పట్టిణం
   ఇ) కోర్‌కై ఈ) పుహార్

10. సా.శ. 800 సంవత్సర కాలము నాటి 'మానూర్' (మన్నోర్) శిలాశాసనాల ద్వారా ---- పరిపాలన గురించి తెలియుచున్నది.
    అ) కేంద్ర ఆ) గ్రామ
    ఇ) సైనిక ఈ) మగాణాల

11th_History_Telugu_Medium_Unit_11.indd 208 28-02-2023 14:35:27

11. ఎడారి ప్రాంతమైన రామనాథపురంలో పాండ్య రాజులచే -------- రూపొందింపబడెను.

అ) కందకాలు ఆ) తూములు

ఇ) ఆనకట్టలు ఈ) చెరువులు

II. క్లుప్తముగా జవాబులను వ్రాయుము.

1. చోళుల కాలంనాటి చారిత్రక రూపంలోని సాహిత్య రచనలు ఏవి?
2. చోళ మండలమును "ముమ్మడి చోళమండలము" అని ఎందుకు పిలిచెదరు?
3. రాజేంద్ర I స్వీకరించిన బిరుదులను తెలుపుము.
4. భూమి కొలతకు వినియోగించిన వివిధ కొలత పద్ధతులను తెలుపుము.
5. చోళ రాజులు, రాణులు మరియు దేవతల పేర్లతో నిర్మించబడిన నీటికాలువల పేర్లు వ్రాయుము.
6. తమిళ సంగము (Tamil academy) గురించి వ్రాయుము.
7. పాండ్య రాజ్యముపై మాలిక్ కపూర్ చేసిన దండయాత్ర యొక్క ఫలితములేవి?

III. సంగ్రహముగా జవాబులను వ్రాయుము.

1. రాజరాజ చోళుని యొక్క నౌకాదళమును గురించి వ్రాయుము.
2. రాజేంద్ర చోళుని "కడారంకొండాన్" అని ఎందుకు పిలుస్తారు?
3. చోళుల కాలంనాటి వర్తక సంఘముల ప్రాధాన్యతను గురించి తెలుపుము.
4. చోళుల కాలంలో విధించబడిన పన్ను రకములను తెలుపుము.
5. చోళుల పాలనలోని సామాజిక సోపాన క్రమము గురించి వ్రాయుము.
6. చోళుల కాలంనాటి విద్యాసంస్థలు కొన్నింటిని తెలుపుము.
7. ప్రారంభకాల పాండ్యుల చేత నిర్మించబడిన రాతి-గుహ దేవాలయములు ఏవి?
8. పాండ్య రాజ్యమును సందర్శించిన విదేశీ యాత్రికులను గురించి వ్రాయుము.

IV. విశదమైన జవాబులను వ్రాయుము.

1. నీటి పారుదల మరియు నీటి నిర్వహణ పథకముల ఫలితముగా చోళుల పాలనలో వ్యవసాయము అధికరించినది - విశ్లేషించుము.
2. చోళుల వాస్తు నిర్మాణ నైపుణ్యతను తెలుపుము.
3. "దేవాలయం ఒక సామాజిక సంస్థ", ఎట్లు?
4. పాండ్యుల పాలనలో వర్ధిల్లిన వర్తక వాణిజ్యమును గురించి వ్రాయుము.
5. చోళులు మరియు పాండ్యుల వాస్తు నిర్మాణ శైలి యొక్క సారూప్య, భేదాలను స్పష్టీకరించుము.

కృత్యము

1. వార్తాపత్రికలు మరియు ఇంటర్నెట్ వనరుల ద్వారా చోళులను గురించి ప్రచురించిన విషయాలను సేకరించుము.
2. చోళ రాజులు జయించిన ప్రదేశములను ఆసియా పటములో గుర్తించుము.

పరిశీలనా గ్రంథాలు

1. Noburu Karasimha (ed.), *A Concise History of South India,* Oxford University Press, 2014
2. Y. Subbarayulu, *South India under the Cholas,* Oxford University Press, 2011.
3. Burton Stein, *History of India,* Oxford University Press, 2002.
4. R. Champakalakshmi, *Trade, Ideology and Urbanization in South India, 300 BC to 1300,* Oxford University Press, 1996.
5. K.A. Nilakanta Sastri, *Colas,* University of Madras, 1955.
6. R. Sathianathier, *History of India,* Vol. I, 1949.

11th_History_Telugu_Medium_Unit_11.indd 209 28-02-2023 14:35:27

A-Z పదకోశము

circa	approximately	సరాసరిగా – సుమారు
anointment	ceremony associated with induction of a person in office/position	పదవీ స్వీకరణ సమయంలో నిర్వహించే క్రతువు – పట్టాభిషేకము
homogeneity	same kind	ఒక వర్గమునకు చెందిన
ransack	plunder	దోపిడి
hegemony	dominance especially by one state over other state or one social group over others	ఆధిపత్యము
heterodox	not following accepted beliefs/faiths	వేదాలపై అవిశ్వాసం
ravage	devastate	విధ్వంసము
venerated	worshipful	ఆరాధించుట
preceptor	teacher	గురువు /ఉపాధ్యాయుడు
extoll	praise enthusiastically	మహిమాన్వితమైనది
perpetual	ever lasting	నిరంతరమైనది
bustling	busy	చురుకైన
ensued	resulted	తర్వాత సంభవించు
allegiance	loyalty	విశ్వాసము
slain	kill	చంపుట
genealogy	family tree	వంశవృక్షము



అంతర్జాల కృత్యము

తరువాతి చోళులు మరియు పాండ్యులు



యునెస్కో సాంస్కృతిక కేంద్రం యొక్క సహకారంతో స్మారక చిహ్నాలను దర్శిద్దాం.

సోపానాలు

- ఇవ్వబడిన .. లేదా ... సంకేతం సాయంతో అంతర్జాల పుటలోకి ప్రవేశించుము.
- తెరపై 'వరల్డ్ హెరిటేజ్ సెంటర్' ప్రత్యక్షమగును.
- డబుల్ క్లిక్ లేదా జూమ్ చేసి ప్రదేశాలను ఎన్నుకొనుము. (ఉదా॥ చోళుల గొప్ప దేవాలయాలు)
- మానవ సంస్కృతికి సంబంధించిన చిత్రములు, ఛాయాచిత్రాలు మరియు వార్తా విశేషాలను గురించి తెలుసుకోవచ్చును.

3BPAV

అంతర్జాల సంధానము

Web link: http://whc.unesco.org/en/interactive-map

Mobile: https://play.google.com/store/apps/details?id =com.tripbucket.unesco

* చిత్రాలు సూచనకు మాత్రమే.

11th_History_Telugu_Medium_Unit_11.indd 210 28-02-2023 14:35:27

అధ్యాయము

12

బహమనీ మరియు విజయనగర రాజ్యములు

B58T7

అభ్యసన లక్ష్యాలు

క్రింద పేర్కొనిన విషయాలను గ్రహింపవచ్చును.

I

- బహమనీ మరియు విజయనగర రాజ్యాల గురించి తెలియజేయు ఆధారాలు.
- బహమనీ సుల్తాన్లు యొక్క పునాది మరియు బలోపేతం.
- బహమనీ మరియు విజయనగర రాజ్యాల మధ్య సుదీర్ఘ యుద్ధాలు.
- మహమ్మద్ గవాన్ సైనిక విజయాలు మరియు సాధనలు.
- గోల్కొండ కోట యొక్క సైనిక ప్రాముఖ్యత.

II

- సంగమ వంశ సోదరులచే విజయనగర రాజ్య స్థాపన మరియు అభివృద్ధి.
- విజయనగరం మరియు బహమనీయుల సంఘర్షణకు కారణాలు మరియు దాని పరిణామాలు.
- సాలువ రాజవంశం యొక్క స్వల్పకాలిక పాలనకు తరువాత వచ్చిన తుళువ రాజవంశమునకు చెందిన కృష్ణదేవరాయల విశిష్టత మరియు గొప్ప అభివృద్ధి.
- తల్లికోట యుద్ధం మరియు విజయనగర సామ్రాజ్య పతనం.
- విజయనగర రాజ్యం యొక్క పరిపాలన, సమాజం మరియు ఆర్థిక వ్యవస్థ.
- నాయక రాజ్యాల ఉద్భవం.

పరిచయం

14వ శతాబ్దం ప్రారంభంలో ఢిల్లీ సుల్తానులు దక్షిణాన రాజ్య విస్తరణకు సిద్ధమవుతున్నప్పుడు దక్కను మరియు దక్షిణ భారతదేశం నాలుగు రాజ్యాలుగా విభజించబడియుండెను. అవి: దేవగిరి యొక్క యాదవులు (పశ్చిమ దక్కన్ లేదా ప్రస్తుత మహారాష్ట్ర), ద్వార సముద్రం యొక్క హోయసాలలు (కర్ణాటక), వరంగల్ యొక్క కాకతీయులు (నేటి తెలంగాణలోని తూర్పు భూభాగం), మరియు మధురైలోని పాండ్యులు (దక్షిణ తమిళనాడు). ఈ పురాతన రాజ్యాలు 1304 మరియు 1310లలో మాలిక్ కపూర్ చేపట్టిన రెండు దండయాత్రలలో ఒకదాని తరువాత ఒకటి ఓడిపోయాయి. ఢిల్లీ సుల్తానుల దాడితో వారు సేకరించిన సంపదలో ఎక్కువ భాగాన్ని కోల్పోయారు. తుగ్లక్ రాజవంశము సైనిక దళములచే దక్షిణ భారతదేశంపై తమ దండయాత్రలను కొనసాగించారు. మహమ్మద్-బీన్-తుగ్లక్ (1325-1351) తన విస్తారమైన సామ్రాజ్యాన్ని సమర్థవంతంగా పరిపాలించడానికి తన రాజధానిని ఢిల్లీనుండి దేవగిరికి (దౌలతాబాద్ అనే పేరు మార్చాడు) మార్చాడు. కానీ, ఆ ప్రయత్నం విఫలమయ్యింది. ప్రజలు పలు బాధలకు గురయ్యారు. అతను తన రాజధానిని తిరిగి ఢిల్లీకి మార్చినప్పుడు తన ఆధీనములో ఉన్న దక్షిణ ప్రాంతీయ గవర్నర్లు తమను తాము స్వతంత్ర రాజులుగా ప్రకటించుకొనిరి. ఈ కారణంగా 1333లో మధురై స్వతంత్ర సుల్తానేట్‌గా ఏర్పడింది. 1345లో జాఫర్ ఖాన్ ఉత్తర కర్ణాటకలో తనను తాను స్వతంత్ర రాజుగా ప్రకటించుకొని, తన రాజధానిని దేవగిరి నుండి గుల్బర్గాకు మార్చాడు. అతను బహమన్- షా అనే బిరుదుతో బహమనీ రాజవంశమును (1347-1527) స్థాపించాడు.

11th_History_Telugu_Medium_Unit_12.indd 211 28-02-2023 14:35:22

కొన్ని సంవత్సరాల క్రితం 1336లో విజయనగర సామ్రాజ్యం సంగమ రాజవంశ సోదరులైన హరిహర మరియు బుక్కరాయల చేత 'విజయనగరం' (ప్రస్తుత హంపి) రాజధానిగా తుంగభద్రా నది ఒడ్డున ఏర్పడింది. తర్వాత ఈ రెండు (బహమనీ, విజయనగరం) రాజ్యాలు రెండు శతాబ్దాలుగా సారవంతమైన రాయచూర్ అంతర్వేది ప్రాంతాన్ని నియంత్రించడానికి, వారి సైన్యాలకు గుర్రాలను దిగుమతి చేసుకోవడానికి మరియు పశ్చిమ తీరంలో గోవా మరియు హోన్నవర్ నౌకాశ్రయాలను నియంత్రించడానికి రాజవంశాలు అవిశ్రాంతంగా మరియు తీవ్రంగా పోరాడాయి.

ఆధారాలు

ఈ కాలం గురించి తెలుసుకోవడానికి సాహిత్యం, శాసనాలు మరియు పురావస్తు శాస్త్రం వంటి వివిధ ఆధారాలు ఉన్నాయి. బహమనీ రాజవంశం యొక్క ఆస్థాన చరిత్రకారులు బహమనీ మరియు విజయనగర రాజ్యాల మధ్య విభేదాల గురించి పర్షియన్ భాషలో రాశారు. వాటిలో కొన్ని పక్షపాత సమాచారాన్ని కలిగి ఉన్నప్పటికీ, వారి యుద్ధాలు, అంతఃపుర కుట్రలు మరియు రెండు రాజ్యాల్లోని ప్రజల జీవితాలు మరియు విషాదాలు కంటికి కనబడే విధంగా ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నాయి. చాలా శాసనాల్లో ఎటువంటి సందేశాలు లేవు. విజయనగర రాజవంశానికి మద్దతుగా రాసిన 'మనుచరిత్ర', 'సాలువాభ్యుదయం' వంటి తెలుగు, కన్నడ సాహిత్యాలు విజయనగర రాజుల వంశవృక్షం, రాజకీయాలు మరియు సమాజం గురించిన సమాచారాన్ని అందిస్తాయి. తెలుగులో వ్రాయబడిన సాహిత్య గ్రంథం 'రాయవాచకము' కృష్ణదేవరాయల ఆధ్వర్యంలోని నాయంకర వ్యవస్థ గురించి ఆసక్తికరమైన సమాచారాన్ని ఇస్తుంది. 14 నుండి 16వ శతాబ్దం వరకు దక్షిణ భారతదేశానికి వచ్చిన విదేశీ ప్రయాణికులు యాత్రా గ్రంథాలను వ్రాశారు. నాటి కాలపు రాజకీయాలు, సమాజం మరియు సంస్కృతి యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ఇవి సహాయపడుతాయి. మొరాకో యాత్రికుడు ఇబన్ బటూటా(1335-45), పర్షియాకు చెందిన అబ్దుర్ రజాక్ (1443-45), రష్యాకు చెందిన నికితిన్ (1470-74), పోర్చుగీసు యాత్రికులగు డొమింగో పియస్ మరియు నూనిజ్(1520-37) చాలా ఎక్కువ సమాచారం అందించిరి.

కన్నడం, తెలుగు మరియు తమిళ భాషలలో వేలాది శాసనములు మరియు సంస్కృత భాషలో అనేక రాగి ఫలక శాసనాలు సాహిత్య ఆధారాలతో మరింత సమాచారమును అందిస్తున్నాయి. దేవాలయాలు, రాజభవనాలు, కోటలు మరియు మసీదులకు సంబంధించిన పురావస్తు ఆధారాలు కూడా ఉన్నాయి. నాణెములు కూడా విస్తృతంగా సమాచారమును అందించుచున్నవి.

I

12.1 బహమనీ రాజ్యం (Bahmani Kingdom)

అల్లాఉద్దీన్ హసన్ బహమన్ షా (1347-1358)

కృష్ణా మరియు తుంగభద్ర నదుల మధ్య అమరియున్న సారవంతమైన రాయచూర్ దోబ్‌ను ఆక్రమించడంపై బహమనీ మరియు విజయనగర రాజ్యాల మధ్య ఏర్పడిన శత్రుత్వం రాజ్యం యొక్క ప్రారంభ చరిత్రను గుర్తించడమే కాకుండా ఈ

విజయనగర రాజులు 'వరహా' అని పిలవబడే బంగారు నాణెములను పెద్ద సంఖ్యలో జారీచేశారు. వాటిని తమిళంలో పొన్ మరియు కన్నడలో హొన్ను అని పిలుస్తారు. ఈ బంగారు నాణేలపై వివిధ హిందూ దేవతలు, ఎద్దు, ఏనుగు మరియు అద్భుతమైన గండబేరుండా (రెండు గరుడ పక్షులు తన ముక్కు మరియు పంజాతో ఏనుగును పొడిచే విధంగా) కొన్ని చిత్రాలు కనబడును. రాజు పేరు నాణెం మీద నాగరి లేదా కన్నడ లిపిలో చెక్కబడి యుండేది.



శ్రీకృష్ణ దేవరాయలు - బంగారు నాణెములు

11th_History_Telugu_Medium_Unit_12.indd 212 28-02-2023 14:35:23

శత్రుత్వం రెండు శతాబ్దాల పాటు కొనసాగింది. బహమన్ షా వరంగల్ యొక్క తూర్పు భాగం మరియు ఒడిస్సా పాలకులకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని ప్రారంభించాడు. సున్నితమైన పరిపాలన కోసం ఢిల్లీ సుల్తానుల వ్యవస్థను అనుసరించి అతను తన భూభాగాన్ని నాలుగు విభాగాలుగా విభజించాడు. ఈ ప్రాంతాన్ని తరాఫ్స్ (tarafs) అని పిలిచేవారు. ఈ నాలుగు ప్రాంతాలకు ప్రతి దానికి ఒక్కొక్క గవర్నర్‌ను నియమించాడు. వారు తమ ప్రాంతంలోని దళాలను కూడా తమ ఆదేశం మేరకు నడిపించారు. (గుల్బర్గా, దౌలతాబాద్, బీదర్ మరియు బీరర్) వంటి నాలుగు ప్రావిన్సుల ప్రాంతీయ పరిపాలన మరియు పన్ను వసూలుకు ప్రాంతీయ గవర్నర్లు పూర్తిగా బాధ్యత వహించేవారు. బలమైన రాజుల క్రింద సమర్థవంతంగా పనిచేసిన ఈ వ్యవస్థ, అసమర్థ రాజుల కాలంలో ప్రమాదకరంగా మారింది. 11 సంవత్సరములు బహమన్ షా తన రాజకీయ ప్రత్యర్థులను అణచివేసి సమర్థవంతంగా పరిపాలించాడు. వరంగల్ రాజ్యం మరియు రెడ్డి రాజ్యాలైన కొండవీడు మరియు రాజమండ్రి నుండి వార్షిక పన్ను వసూలు చేయడానికి ఆయన చేసిన ప్రయత్నం అనేక యుద్ధాలకు దారితీసింది. అతను అన్నింటిలో విజయం సాధించి, తాను సాధించిన విజయాల జ్ఞాపకార్థంగా నాణేలపై రెండవ అలెగ్జాండర్ అనే బిరుదుతో తన పేరును ముద్రించాడు.

మొదటి మహమ్మద్ (1358–1375)

బహమన్ షా తర్వాత అధికారంలోకి వచ్చిన మొదటి మహమ్మద్ విజయనగర రాజులతో సుదీర్ఘ యుద్ధాలు చేశాడు. వాటిలో చాలావరకు రాయచూరు అంతర్వేది ప్రాంతంతో సంబంధం కలిగి ఉన్నాయి. రెండు వైపులా భారీ ప్రాణ నష్టం జరిగినప్పటికీ ఈ ప్రాంతాన్ని ఎవరూ పూర్తిగా నియంత్రించలేకపోయారు. అతను చేసిన రెండు భీకర యుద్ధాలు ప్రయోజనాన్ని చేకూర్చలేకపోయాయి. 1363లో అతను వరంగల్ పై దాడిచేసి దానిని స్వాధీనం చేసుకున్నాడు. వరంగల్ యుద్ధం భారీ నష్టాన్ని తెచ్చిపెట్టింది. కానీ, గోల్కొండ కోట అతని వశమైనది. అక్కడి ఖజానా, రత్నాలు బహమనీ రాజ్యానికి అధీనం అయ్యింది. అక్కడి రత్నాల సింహాసనం కూడా బహమనీ రాజ్య సింహాసనం అయ్యింది.

ఆకాశపు నీలి రంగుతో కూడిన రత్నాలు, విలువైన రాళ్ళు, మణులు, రత్నాలతో చేయబడిన సింహాసనం పర్షియన్ రాజుల సింహాసనంగా ఉండినట్లు ఫిరదౌసి రచించిన 'షానామా'లో పేర్కొనబడినది.

మొదటి మహమ్మద్ ఢిల్లీ సుల్తానుల పరిపాలనను అనుకరించి తను ఉత్తమ ప్రభుత్వ వ్యవస్థను అనుసరించాడు. అతని పరిపాలన తరువాత వచ్చిన మరాఠా పాలకులకు ఒక ఉదాహరణగా నిలిచింది. ఇతడు 8 మంత్రులతో కూడిన 'మంత్రి పరిషత్తు' (కౌన్సిల్) ను ఏర్పాటు చేశారు. దీని ప్రకారం 1) వాకిల్– ఉస్– సుల్తానా; సైన్యాధ్యక్షుడు, రాజుకు తర్వాతి స్థానంలో ఉన్నవాడు. 2) వజీర్– ఇ– కుల్; ఇతర మంత్రుల పనిని పర్యవేక్షించేవాడు 3) అమీర్– ఇ – జుమ్లా; ఆర్థిక మంత్రి 4) వజీర్– ఇ –అష్రాఫ్; విదేశాంగ మంత్రి, ప్రజా వ్యవహారాల మంత్రి, వేడుకలకు అధ్యక్షత వహించే బాధ్యత. 5) నాజిర్; ఆర్థిక సహాయ మంత్రి 6) పీష్వా ప్రభుత్వ దళాల కమాండర్– ఇన్– చీఫ్ 7) కొత్వాల్: పోలీస్ ముఖ్య అధికారి, మరియు రాజధాని న్యాయమూర్తి 8) సదర్– ఎ –జహన్; ప్రధాన న్యాయమూర్తి మత వ్యవహారాల మంత్రి.

రహదారి దొంగలను అణచివేయుటకు కఠినమైన చర్యలు తీసుకున్నారు. సంస్థాగత మరియు భౌగోళిక సమైక్యత ఇతని ప్రభుత్వానికి బలమైన పునాది వేసింది. గుల్బర్గాలో ఇతడు రెండు మసీదులను నిర్మించాడు. ఒక మసీదు 1367లో పూర్తయింది. ఇది ఒక ఆకర్షణీయ భవనం. మొదటి మహమ్మద్ షా తర్వాత కొంతమంది సుల్తాన్లు దాదాపు వంద సంవత్సరాలు పరిపాలించిరి. వారు అసమర్థులు. వారు తరచూ తమ పొరుగున ఉండిన దక్షిణ పాలకులతో పోరాడారు. కానీ, ఏ భూభాగాన్ని పొందలేదు. 1425లో వరంగల్ మరియు దాని తూర్పు భాగాలను ఒడిస్సా పాలకులు స్వాధీనం చేసుకున్నారు. 1429లో రాజధాని గుల్బర్గా నుండి బీదర్‌కు మార్చబడింది. తరువాత మూడవ మహమ్మద్ (1463–1482) పాలన ప్రస్తావించదగినది. ఎందుకంటే, అతని ఉత్తమ మంత్రి అయిన మహమ్మద్ గొప్ప రాజనీతిజ్ఞుడు.

11th_History_Telugu_Medium_Unit_12.indd 213 28-02-2023 14:35:23

గోల్కొండ కోట: వరంగల్‌ను రాజధానిగా చేసుకుని పాలించిన కాకతీయ రాజవంశానికి చెందిన రాజు రాజాకృష్ణదేవ్ గోల్కొండ కోటను గ్రానైట్ కొండపై నిర్మించారు. 1495–1496 సమయములో ఈ కోట సుల్తాన్ కాళీ కుతుబ్ ఖాన్‌కు జాగీర్ (భూమి మంజూరు) గా ఇవ్వబడింది. అతను ఈ మట్టి కోటను నల్ల రాళ్ళ గ్రానైట్‌తో కోటగా పునర్నిర్మించాడు. ఆ తరువాత ఈ కోటలో భాగమైన నగరము 'మహమ్మద్ నగర్' అని పిలువబడింది. తర్వాత కాలంలో ఇది బహమనీ రాజవంశం ఆధీనంలోకి వచ్చింది. తరువాత కుతుబ్ షాహి రాజవంశం గోల్కొండను స్వాధీనం చేసుకుని, రాజధానిగా చేసుకుంది. కుతుబ్ షా రాజవంశం యొక్క ఐదవ సుల్తాన్ మహమ్మద్–క్విలీ–కుతుబ్ షా పాలనలో ఈ కోట ఒక గంభీరమైన కోటగా మారెను. తరువాతి తరాలు గోల్కొండను అనేక మార్పులు చేర్పులతో మరింత బలపరిచారు. కోట లోపల ఒక అందమైన నగరం కూడా ఏర్పడింది. గోల్కొండ 17వ శతాబ్దంలో అద్భుతమైన వజ్రాల సంత (మార్కెట్) గా పేరుగాంచి, గోల్కొండ వజ్రం అనే గుర్తుగా ప్రపంచానికి ప్రసిద్ధి చెందిన వజ్రాలను అందించింది. వాటిలో కోహినూరు ఒకటి.

గోల్కొండ కోట హైదరాబాద్ నుండి పదకొండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండపై 120 మీటర్ల ఎత్తులో నిర్మించబడింది. ఈ కోట ధ్వనిపరంగా అత్యుత్తమ నిర్మాణ లక్షణాలతో ప్రసిద్ధి చెందింది. ఈ కోట యొక్క ఎత్తైన ప్రదేశము పాలాహిసార్ అని పిలవబడింది. ఈ కొండపై గల నిర్మాణాలలో ఒకటైన దర్బార్ గది నుండి కొండ దిగువన ఉన్న ప్యాలెస్‌కు పోవుటకు రహస్య భూగర్భ సొరంగ మార్గం ఉన్నది.

గోల్కొండ కోటలో కుతుబ్షాహీల సమాధులు కూడా ఉన్నాయి. గోల్కొండ వెలుపల రెండు వ్యక్తిగత మండపాలు ఉన్నాయి. ఇవి ప్రధాన నిర్మాణ ఆకర్షణల యొక్క ముఖ్య అంశాలతో ఒకటిగా పరిగణించబడతాయి. ఈ కోటలో మరో నాలుగు చిన్న కోటలు ఉన్నాయి. వీటిలో ఫిరంగులు, వంతెనలు, రాజభవనాలు, గదులు, దేవాలయాలు మరియు మసీదులు కూడా ఉన్నాయి. కోట ప్రవేశ ద్వారాన్ని ఫతే దర్వాజా లేదా విక్టరీ గేట్ (విజయ ద్వారం) అని పిలుస్తారు. ఔరంగజేబు ఈ గోల్కొండ కోటను 1687లో ఎనిమిది నెలలపాటు ముట్టడి చేశాడు, కానీ, ఫలించలేదు. కానీ, ఆఫ్ఘన్ ద్వారద్వారపాలకుని నమ్మకద్రోహం కారణంగా చివరికి ఈ కోట ఆక్రమించబడింది.



గోల్కొండ కోట

మహమ్మద్ గవాన్

పర్షియాలో జన్మించిన మహమ్మద్ గవాన్ ప్రఖ్యాత ఇస్లామిక్ వేదాంత వేత్త మరియు పర్షియన్ భాష మరియు గణితశాస్త్రంలో నిపుణుడు. అతడు గొప్ప కవి మరియు రచయిత కూడా. ఇతడు బీదర్‌లో ఒక మదరసాను స్థాపించి, దానిలో ఒక పెద్ద గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశాడు. ఈ గ్రంథాలయంలో 3000 లిఖితపూర్వక గ్రంథములుండెను. దీనిని బట్టి ఇతని యొక్క పాండిత్యాన్ని గ్రహించవచ్చును. ఇతడు మూడవ మహమ్మద్ యొక్క ప్రధానమంత్రిగా అద్భుతమైన నిర్వహణ నైపుణ్యాలతో బహమనీ రాజ్య అభివృద్ధికి కీలక పాత్ర పోషించారు.

గవాన్ కొంకణం, ఒరిస్సా మరియు విజయనగర రాజులపై విజయవంతంగా యుద్ధం చేశాడు. ఉత్తమ నిర్వహణ పద్ధతులను

11th_History_Telugu_Medium_Unit_12.indd 214 28-02-2023 14:35:23



తెలుసుకొనిన ఇతడు పర్షియా రసాయన శాస్త్రవేత్తల మార్గదర్శకత్వంలో మందుగుండు సామాగ్రి తయారీ మరియు వాడకాన్ని నేర్పడానికి వారిని ఉపయోగించాడు. దీనితో బెల్గాం మరియు విజయనగర రాజులపై చేసిన యుద్ధంలో గన్ పౌడర్‌ను ఉపయోగించాడు. గవర్నర్ల అధికారాన్ని నియంత్రించడం ద్వారా మెరుగైన పరిపాలన కోసం గవాన్ గట్టి పునాది వేశారు. ప్రాంతీయ పరిపాలనను సులభతరం చేయడానికి బహమనీ రాజ్యాన్ని నాలుగు నుండి ఎనిమిది ప్రావిన్సులుగా విభజించారు. ఇది ప్రతి గవర్నర్ పాలనలో ఉన్న ప్రాంతాన్ని పరిమితం చేయడమే కాకుండా, ప్రాంతీయ పరిపాలనను మరింత నిర్వహించదగినదిగా చేశాడు. ప్రతి ప్రావిన్సుకు విడివిడిగా గవర్నర్లను నియమించాడు. గవాన్ తన ప్రత్యక్ష నియంత్రణలో కొన్ని జిల్లాలను తీసుకొన్నాడు. గవర్నర్ల సైనిక శక్తిని తగ్గించారు. గవర్నర్‌కు ఒక కోట మాత్రమే అనుమతించబడి ఇతర కోటలను సుల్తాను యొక్క ప్రత్యక్ష నియంత్రణలోకి తీసుకువచ్చారు. ప్రభుత్వ అధికారులకు జీతాలకు బదులుగా భూములు ఇచ్చారు.

11th_History_Telugu_Medium_Unit_12.indd 215 28-02-2023 14:35:23

గవాన్ ప్రవేశపెట్టిన పరిపాలనా సంస్కరణలు రాజ్య హోదాను పెంచాయి. కానీ, ప్రాంతీయ గవర్నర్ల అధికారాలు తగ్గించబడ్డాయి. వీరిలో ఎక్కువ మంది దక్కన్‌కు చెందినవారు. కాబట్టి, దక్కను ముస్లింలు మరియు విదేశీ ముస్లింలు అను ఈ రెండు వర్గాలలో ఇప్పటికే ఉన్న శత్రుత్వం మరింత తీవ్రమైంది. ఈ రెండు వర్గాల మధ్య వివాదం పరిపాలనా పరమైన అంతరాయం మరియు పతనానికి కారణమైంది. గవాన్ అభివృద్ధిపై అసూయపడినవారు గవాన్ సుల్తానుకు వ్యతిరేకంగా కుట్ర చేస్తున్నాడని పేర్కొంటూ ఒక నకిలీ లేఖను తయారు చేసి సుల్తాన్ చేతికి అందేలా చేశారు. గవాన్ తనపై ఆధిపత్యం చెలాయించాలని చూస్తున్నాడని అప్పటికే భావించిన సుల్తాన్ అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. సుల్తాన్‌తో ఏర్పడిన సంఘర్షణకు గవాన్ క్షమాపణలు చెప్పినా కానీ, సుల్తాన్ క్షమించడానికి సిద్ధంగా ఉండలేదు. రాజుకు వ్యతిరేకంగా వ్యవహరించినాడని గవాన్ చంపబడ్డాడు. గవాన్ మరణానంతరం మూడవ మహమ్మద్ పరిపాలన పతనానికి దారితీసింది.

కళ మరియు వాస్తుశిల్పం

బహమనీ రాజులు గుల్బర్గా, బీదర్ మరియు బీజాపూర్ వంటి నగరాల్లో అనేక భవనములను నిర్మించారు. అనేక మసీదులు, మదరసాలు మరియు గ్రంథాలయాలను నిర్మించారు. గుల్బర్గాలోని జామీ మసీదు, హైదరాబాదులోని గోల్కొండ కోట, బీజాపూర్‌లోని గోల్గుంబాజ్, బీదర్‌లోని చాంద్ మినార్‌లు వాస్తు శిల్పానికి అద్భుతమైన ఉదాహరణలు. బహమనీ సుల్తానులు ఇండో- సారా సెనిక్ శైలి నిర్మాణాన్ని అభివృద్ధి చేశారు.

బహమనీ రాజ్య పతనము

బహమనీ సుల్తాన్ మూడవ మహమ్మద్ మరణానంతరం బహమనీ రాజ్యపతనానికి దారితీసింది. ఆ తరువాత అతని వంశానికి చెందిన ఐదు మంది రాజులు పరిపాలించారు. బహమనీ రాజ్యాన్ని నాలుగు స్వతంత్ర రాజ్యాలుగా విభజించారు. (బీజాపూర్, అహ్మద్‌నగర్, బీరర్ మరియు గోల్కొండ) తరువాత బహమనీ సుల్తానుచే తోలుబొమ్మలు పాలించబడిన బీదర్ ఐదవ రాష్ట్రంగా అయ్యింది. కాలక్రమేణా బీదర్ మరియు బీరర్‌లను అనుసంధానించడం ద్వారా బీజాపూర్ ఒక శక్తివంతమైన రాజ్యంగా మారింది. అదే సమయంలో అహ్మద్‌నగర్ మరియు గోల్కొండ స్వతంత్ర రాజ్యాలుగా ప్రకటించబడ్డాయి. ఏదిఏమైనా వారు చివరికి బీజాపూర్‌తో కలిసి తమ ఉమ్మడి శత్రువైన విజయనగరంతో పోరాడారు. 1565లో జరిగిన తళ్ళికోట (రాక్షసి- తంగడి) యుద్ధంలో విజయనగరం పూర్తిగా నాశనం చేయబడింది. ఆ తరువాత ఒక శతాబ్దంలో దక్కను సుల్తానురాజ్యాలు ఒకదాని తర్వాత ఒకటి మొఘల్ సామ్రాజ్యంచే స్వాధీనం చేసుకోబడింది.

II

12.1 విజయనగర సామ్రాజ్యం (Vijayanagar Empire)

స్థాపన మరియు విస్తరణ (Origin and Expansion)

విజయనగర సామ్రాజ్య పునాదికి సంబంధించిన అనేక సాంప్రదాయ కథలు ఉన్నాయి. సమకాలీన శిలాశాసనాల ప్రకారం, సంగమని కుమారులైన హరిహర మరియు బుక్క అను ఇద్దరు సోదరులు కొంతకాలం హోయసల రాజైన మూడవ బల్లాలుని వద్ద పనిచేసిన తరువాత, తమను తాము స్వతంత్ర రాజులుగా ప్రకటించుకొని, 1336లో క్రొత్త రాజ్యానికి పునాది వేశారు. హోయసల రాజైన మూడవ భల్లాలుడు మధురై సుల్తానుచే హత్య చేయబడిన తర్వాత ఈ సంఘటన జరిగినది. మొదట్లో వారి రాజధాని నగరం తుంగభద్రా నది ఉత్తరపు ఒడ్డున ఆనేగొంది సమీపములో ఉండేది. కానీ త్వరలోనే దీనిని దక్షిణ ఒడ్డున హోయసల పట్టణం హొసపట్టణ (హంపి సమీపం) కు మార్చారు. రాజధానిని విస్తరించిన తరువాత విజయానికి చిహ్నంగా దానికి విజయనగర్ (విజయనగరం) అని పేరు మార్చారు. తరువాత తమను విజయనగర లేదా కర్ణాటక విజయనగర రాజులుగా ప్రకటించుకున్నారు. హరిహరుడు తన పట్టాభిషేకమును 1346లో జరుపుకున్నాడు. చిత్రకారులు హరిహరుడు, బుక్కనిచే ప్రారంభించిన ఈ రాజవంశాన్ని వారి తండ్రి లేదా వారి పూర్వీకుల పేరుతో 'సంగమ వంశం' అని పిలిచిరి. విజయనగర రాజులు చాళుక్యుల చిహ్నమైన పంది (వరాహం) చిత్రాన్ని తమ రాజముద్రగా స్వీకరించారు.

11th_History_Telugu_Medium_Unit_12.indd 216 28-02-2023 14:35:23

విజయనగర సామ్రాజ్యమును నాలుగు రాజవంశాలు మూడు వందల సంవత్సరాలకు పైగా విజయవంతంగా పరిపాలించారు. సంగమ రాజ వంశం (1336–1485), సాలువ రాజవంశం (1485–1505), తుళువ రాజవంశం (1505–1570) మరియు అరవీడు రాజవంశం (1570–1650) అని ఈ రాజవంశాల యొక్క చరిత్రను నాలుగు దశల్లో వర్ణించవచ్చును.

పూర్వీకుల సాంప్రదాయ కథనాల ప్రకారం హరిహర మరియు బుక్క సోదరులు తుగ్లక్‌చే తమ సేవ నుండి తొలగించబడిరి. తర్వాత ఢిల్లీ సుల్తానుచే బంధించబడి, వారు ఇస్లాం మతమార్పిడికి నిర్బంధించబడిరి. ఈ విధంగా మతం మారిన ఆ ఇరువురు ప్రసిద్ధ శైవ సాధువులు మరియు సంస్కృత పండితుడైన విద్యారణ్యుడు (మాధవ అని కూడా పిలుస్తారు) యొక్క ఆదేశాల మేరకు మరలా హిందుమతాన్ని స్వీకరించి విజయనగర రాజ్యం స్థాపించారని, విజయనగర సామ్రాజ్య స్థాపనకు విద్యారణ్యుడు కీలకపాత్ర పోషించారని చెప్పబడినది. కానీ ఇది సందేహమే! దీనికి కారణం కొన్ని శాసనాల ప్రకారం విద్యారణ్యుడు 14వ శతాబ్దం చివరిలో నివసించారు. అంటే విజయనగర సామ్రాజ్యం ఏర్పడిన 60 సంవత్సరాల తర్వాత జీవించాడని తెలుస్తున్నది.

దక్షిణ భారతదేశంలో స్థానిక నాయకులు పరిపాలించిన అనేక చిన్న రాజ్యాల మాదిరిగానే మొదట్లో విజయనగరం కూడా ఉండేది. 13వ శతాబ్దంలోని మూడు పెద్ద రాజ్యాలైన తమిళనాడులోని పాండ్యులు, కర్ణాటకలోని హోయసలులు మరియు ఆంధ్రాలోని కాకతీయులు 14వ శతాబ్దం మొదటి మూడు దశాబ్దాలలో ఢిల్లీ సుల్తానుల సైనిక దండయాత్రల ద్వారా దాదాపుగా పతనం చెందాయి. ఈ అల్లకల్లోలమైన రాజకీయ పరిస్థితి హరిహరుని నేతృత్వంలో ఐదుగురు సంగమ సోదరులకు తమ భూభాగములను ఏకీకృతం చేయడానికి మరియు వాటిని విస్తరించడానికి అవకాశాన్ని కల్పించింది. కొంతకాలానికి ముందు ఏర్పడిన మధురై సుల్తాన్ రాజ్యం మరియు 1347లో ఏర్పడిన బహమనీ రాజ్యం ఢిల్లీ ఆధిక్యత నుండి విముక్తి పొంది స్వతంత్ర రాజ్యాలైనాయి. ఢిల్లీ సుల్తానులు బలహీనులు అగుటవలన దక్షిణ భారతదేశంపై పెద్దగా ఆసక్తిని చూపలేదు.

విజయనగర రాజ్యం ఏర్పడి 40 సంవత్సరాలలో ఐదుగురు సోదరులు వేర్వేరు దిశల్లో చేపట్టిన దండయాత్రల ఫలితంగా ఇది ఒక గొప్ప సామ్రాజ్యముగా మారింది. వాస్తవానికి కర్ణాటకలోని హోయసల రాజ్యానికి హృదయంగా ఉన్న ప్రాంతాలు విజయనగర సామ్రాజ్యంలో విలీనం చేయబడ్డాయి. తర్వాత కర్ణాటక తీర ప్రాంతాలను స్వాధీనం చేసుకొన్నారు. ఇది చివరి వరకు రాజ్యంలో ఒక ముఖ్యమైన భాగంగా ఉండెను. ఈ ప్రాంతం గుండా అనేక రేవు పట్టణాలను చేరుకోవడానికి అవకాశం ఉన్నందువలన, ఈ ప్రాంతపు ప్రధానులు లేదా గవర్నర్లు ఈ ప్రాంత పరిపాలనను విజయవంతమైన మార్గంలో నిర్వహించడానికి తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. మొదటి బుక్కరాయలు తన పాలనలో తమిళ రాజ్యంలోని తొండై మండలంపై దృష్టి సారించాడు. ఉత్తర జిల్లాలను కలిగి ఉన్న ఈ తొండై మండలాన్ని సామంతుడగు శంభువరాయలు పాలిస్తూ ఉండేవారు. యువరాజైన మొదటి బుక్కరాయల కుమారుడు కంపన (సాధారణంగా కుమార కంపన అని పిలువబడెను) తన విశ్వాసపాత్రుడైన దళపతి మరయ నాయకుని సహాయంతో తొండై మండల ఆక్రమణ కార్యాన్ని విజయవంతంగా పూర్తి చేశాడు. 1370లో మధురై సుల్తాన్‌ని హత్య గావించడం ద్వారా మధురై సుల్తాను పాలనను ముగింపుకు తెచ్చిన ఘనత కుమార కంపనకు దక్కుతుంది. కుమార కంపన భార్య గంగాదేవి సంస్కృతంలో రాసిన 'మధుర విజయం' అనే గ్రంథంలో ఈ విషయం ప్రస్తావించబడింది. కానీ, మధురైతో పాటు పాండ్య దేశం ఆ సమయంలో విజయనగర సామ్రాజ్యంలో చేరలేదు. వంద సంవత్సరాల తర్వాత సుమారు 1500 సం॥లో పాండ్యదేశం విజయనగర రాజ్యంలో ఒక భాగమైంది. అప్పటివరకు తమిళ రాజ్యం యొక్క ఉత్తర మరియు మధ్య భాగాలు కావేరి డెల్టా ప్రాంతం వరకు సంగమ–సాలువ రాజవంశాల ప్రత్యక్ష పరిపాలనలో ఉండేవి.

విజయనగరం– బహమనీ రాజ్యాల సంఘర్షణ (Vijayanagar – Bahmani conflict)

మొదటి నుండే, బహమనీ మరియు విజయనగర రాజ్యాలు రెండూ నిరంతరం

11th_History_Telugu_Medium_Unit_12.indd 217 28-02-2023 14:35:23

గొడవలు కొనసాగించాయి. భూ కబ్జాలపై పోటీ, దోపిడి, గుర్రాల వ్యాపారంపై నియంత్రణ వంటివి సంఘర్షణకు ప్రధాన కారణాలు. కృష్ణా మరియు తుంగభద్ర నదుల మధ్య గల సంపన్న భరితమైన మరియు సారవంతమైన రాయచుర్ అంతర్వేది ప్రాంతంపై ఆధిపత్యం చెలాయించాలనేదే ఈ ఇరువురి కోరిక. కానీ, ఇద్దరూ పూర్తి విజయాన్ని సాధించలేకపోయారు. చిన్న విజయాల కోసం చాలా రక్తం చిందించారు. విజయనగరము మరియు బహమనీ ఇస్లాము రాజ్యముల మధ్య ఉండిన మత విద్వేషాలే సుదీర్ఘకాల యుద్ధాలకు మూలకారణమని కొందరు చరిత్రకారులు అభిప్రాయపడ్డారు. వాస్తవానికి విజయనగర రాజులు ముస్లిమేతర రాజ్యాలైన వరంగల్, కొండవీడు మరియు ఒరిస్సాలపై పోరాడినప్పుడు, ముస్లింరాజ్యాలు కొన్నిసార్లు విజయనగరానికి అనుకూలంగా మరికొన్నిసార్లు ప్రతిపక్షాలకు మద్ధతుగా సహకరించారు. గోవా మరియు ఇతర ఓడరేవుల ద్వారా గుర్రాల వాణిజ్యాన్ని నియంత్రించడానికి జరిగిన పోటీయే ఈ యుద్ధాలకు మరొక కారణం. ఇరు రాజ్యాల సైన్యానికి గుర్రాల అవసరమై ఉండెను. నిరంతరం పోరాటం జరుగుతున్నప్పటికీ, కృష్ణానది దాదాపు ఈ రెండింటినీ మెరుగుపరిచే సరిహద్దు రేఖగా అమరియుండెను.

కోస్తాంధ్ర ప్రాంతంలోఒరిస్సా గజపతి రాజ్యానికి మరియు విజయనగర రాజ్యానికి మధ్య ఆధిపత్య పోరాటం జరిగింది. రెండవ దేవరాయలు పాలన బాధ్యత వహించేవరకు ఈ సమస్యలో విజయనగరం గొప్ప విజయాన్ని సాధించలేకపోయింది. రెండవ దేవరాయలు (1422–46) కొన్ని యుద్ధాల్లో ఒరిస్సా సైన్యాన్ని ఓడించాడు. కప్పం వసూలు చేయడానికే ఈ యుద్ధాలన్నీ జరిగాయి. కానీ, భూ ఆక్రమణ జరుగలేదు. రెండవ దేవరాయలు దేవరాయలు సంగమ వంశం యొక్క గొప్ప రాజు. అతడు తన అశ్వదళం బలాన్ని పెంచడానికి శిక్షణ పొందిన ముస్లిం అశ్వికదళ వీరులను తన సైన్యంలో నియమించి తన సైనికులకు తర్ఫీదు ఇప్పించాడు. రెండవ దేవరాయలు పాలనలో పర్షియా రాయబారి అబ్దుల్ రజాక్ కొచ్చిన్‌లో జమోరిన్‌ను మరియు విజయనగర ఆస్థానమును సందర్శించాడు. ఆ సమయంలో రెండవ దేవరాయలు విశాలమైన భూభాగాన్ని పాలించెనని, సిలోన్ (శ్రీలంక) రాజు నుండి కప్పం అందుకునే వాడని ఇతడు పేర్కొన్నాడు.

రెండవ దేవరాయలు పాలనానంతరం తరువాత సమస్యలు తలెత్తాయి. వారసత్వ పోరాటాలు, అసమర్ధ రాజులు బాధ్యతలు స్వీకరించిన ఫలితంగా, గణపతి రాజులు ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల్లో తమ ఆధిపత్యం చెలాయించారు. 1460–65 సం॥ల మధ్యకాలంలో గజపతి దళాలు అనేక దాడులు చేశారు. అంతేకాకుండా కావేరీ నదీ తీరంలోని తిరుచిరాపల్లి వరకు విజయవంతంగా దండెత్తి వచ్చిన గజపతి దళాలు మార్గమధ్యంలోని భూభాగాలను నాశనం చేయడమే కాక అనేక దేవాలయములలోని సంపదను దోచుకున్నారు. ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకొన్న సామంతరాజుల స్వతంత్ర రాజులయ్యారు. సాళువ రాజవంశం అధికారాన్ని చేపట్టే వరకు, తిరుమలైదేవర్, కోనేరి దేవర్ వంటి రాజులు కొన్ని దశాబ్దాలపాటు తంజావూరు మరియు తిరుచిరాపల్లి ప్రాంతాలను స్వతంత్ర రాజులుగా పరిపాలించారు.

కాలక్రమేణ రాజకీయ అధికారం విశ్వసనీయ దళపతి అయిన సాళువ నరసింహుని చేతుల్లోకి వెళ్ళింది. అతను గజపతులను ఓడించి, వారి నుండి తన రాజ్యాన్ని రక్షించాడు. మరియు కోస్తాంధ్ర తీరంలోని కొన్ని భాగాలను తిరిగి పొందాడు. అతను 1485లో రాజ్యాన్ని స్వాధీనం చేసుకొని తననుతాను రాజుగా ప్రకటించుకున్నాడు. ఇతడు కొద్దికాలమే పాలన చేసినా సాళువ రాజ వంశ పరిపాలనను ప్రారంభించెను. ఇతని సైన్యాధ్యక్షుడైన (దళపతి) నరస నాయకుడు అను గొప్ప యోధుడు, అతనికి అండగా నిలిచాడు. దక్షిణాదిలో తిరుగుబాటు చేసిన స్థానిక నాయకులను అణచివేశాడు. సాళువ నరసింహుడు చిన్న వయస్కులైన తన కుమారులను నరస నాయకుని సంరక్షణలో ఉంచి, 1491లో మరణించాడు. వాస్తవమైన పాలన అధికారమును చేపట్టిన నరస నాయకుడు తాను మరణించే వరకు రాజ్యాన్ని రక్షించటానికి అనేక చర్యలు చేపట్టాడు. తన మరణానంతరం 1505లో అతని పెద్ద కుమారుడైన వీర నరసింహుడు తుళువ రాజవంశమునకు పునాది వేశాడు. అతను కొద్ది కాలం మాత్రమే పాలించినప్పటికే, అతని పాలన ప్రధాన సంఘటనల ద్వారా గుర్తించబడింది. అతని తరువాత ఆయన సోదరుడు కృష్ణదేవరాయలు సింహాసనం అధిష్టించారు.

11th_History_Telugu_Medium_Unit_12.indd 218 28-02-2023 14:35:23

కృష్ణదేవరాయలు (1509-1529)

కృష్ణదేవరాయలు విజయనగర రాజులలో చాలా గొప్పవారు. అతను తన తండ్రి మరియు సోదరుడు వేసిన బలమైన సైనిక పునాదిపై ఒక గొప్ప సామ్రాజ్యాన్ని నిర్మించాడు. తన దేశం యొక్క గొప్పతనాన్ని నిరంతరంగా ఉంచడానికి అతను అనేక దండయాత్రలు చేశాడు. తన పాలనా ప్రారంభములో మైసూరు సమీపంలో తనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన ఉమ్మత్తూరు రాజును ఓడించి, తనకు సేవ చేసేలా చేశాడు. దీనిని అనుసరించి అతను ప్రధానంగా ఇద్దరితో పోరాడవలసి వచ్చింది. ఒకరు వంశపారంపర్య శత్రువులైన బహమనీ సుల్తానుపై, మరొకరు ఒరిస్సా గజపతి రాజులతో. తన తూర్పు దండయాత్రలో గజపతి రాజుల అధీనంలో ఉన్న ఉదయగిరి వంటి అనేక కోటలను స్వాధీనం చేసుకున్నట్లు అనేక శాసనాలు స్పష్టంగా వివరిస్తున్నాయి. చివరికి సింహాచలం వద్ద తన విజయ స్తంభాన్ని స్థాపించాడు.

బహమనీ దళాలను ఓడించడానికి కృష్ణదేవరాయలు ప్రతి సంవత్సరం ఒకటికంటే ఎక్కువ దండయాత్రలు చేయాల్సి వచ్చింది. బహమనీ దళాలు సంవత్సరానికి ఒకసారి విజయనగరంలోకి చొరబడడమే దీనికి కారణం. ఈ దండయాత్రల సమయంలో మలబార్ మరియు కొంకణ్ తీర ప్రాంతాలలో తమ అధికారాన్ని స్థాపించడానికి ప్రయత్నిస్తున్న పోర్చుగీసువారు శ్రీకృష్ణదేవరాయలకు సైనిక సహాయం చేశారు. ఫలితంగా, భట్కల్ వద్ద ఒక కోటను నిర్మించడానికి అనుమతి పొందారు. ఇతడు గొప్ప విజేత అయినప్పటికీ ఇతని విజయాలు నిరంతరం తమలో తాము కలహించుకుంటున్న బహమనీ సుల్తానులను వారి మనుగడ నిమిత్తం సంఘటితం చేసెను.



కృష్ణదేవరాయలు

కృష్ణదేవరాయలు విజయనగర రాజులలో గొప్ప రాజుగా ప్రశంసించడానికి మరికొన్ని కారణాలు ఉన్నాయి. శ్రీశైలం, తిరుపతి, కాళహస్తి, కాంచీపురం, తిరువణ్ణామలై, చిదంబరంలోని శైవ, వైష్ణవ దేవాలయాలకు ఆయన పెద్ద మొత్తంలో విరాళాలు ఇచ్చారు. అనేక దేవాలయాలలో ఆయన నిర్మించిన గోపురాలు నేటికీ నిలిచి ఉన్నాయి. విజయనగరమును సందర్శించిన నూనిస్ మరియు పియస్ వంటి సమకాలీన విదేశీ యాత్రికులు అతని వ్యక్తిత్వం మరియు విజయనగరం యొక్క ఉన్నత స్థితి శ్రేయస్సు గురించి ప్రశంసలు తెలిపారు. అతని ఆస్థానమును అల్లసాని పెద్దన, నంది తిమ్మన వంటి ప్రముఖ కవులు అలంకరించారు. కృష్ణదేవరాయలు స్వయానా ఒక గొప్ప కవి పండితుడు ఆముక్తమాల్యద (ఆండాళ్ యొక్క కథ) అనే గ్రంథమును రాశారు. అయినప్పటికీ అతని గొప్ప ఘనత ఏమిటంటే వివేకవంతమైన పరిపాలనాదక్షుడుగా అతను నాయకర్ లేదా నాయంకర (Nayankara) వ్యవస్థను పునర్నిర్మించారు. దానికి చట్టపరమైన గుర్తింపు ఇచ్చారు. దీని గురించి విపులముగా పరిపాలనా వ్యవస్థ అను శీర్షిక క్రింద వివరించబడింది.

తళ్ళికోట యుద్ధము(1565)

కృష్ణదేవరాయలు మరణించినప్పుడు అతని కుమారుడు అప్రాప్త వయస్కుడైనందువలన (ఒక చిన్న పిల్లవాడు) అతని తమ్ముడు అచ్యుతదేవరాయలు అధికారమునకు వచ్చాడు. అయితే, త్వరలోనే వారసత్వ వివాదాలు తలెత్తినవి. కృష్ణదేవరాయల అల్లుడు రామరాయలు శిశువును రాజుగా పట్టాభిషేకం చేయడం ద్వారా రాజకీయ వ్యవహారాలలో ఆధిపత్యం చలాయించాలనుకున్నాడు. ఆ సమయంలో అచ్యుతదేవరాయలకు చెల్లప్ప (సాళువ నాయక్ అని కూడా పిలుస్తారు) మద్దతు ఇచ్చాడు. ఇతడు తమిళ ప్రాంతంలో ప్రధాన భాగాన్ని నియంత్రించిన గొప్ప నాయక్. ఏదేమైనా చివరికి చెల్లప్ప తిరుగుబాటుదారుడయ్యాడు. అతన్ని అణచివేయడానికి అచ్యుతదేవరాయలు దక్షిణాదికి పెద్ద దండయాత్ర చేయవలసి వచ్చింది. అతడు దక్కను సుల్తానులతో కూడా యుద్ధాలు చేపట్టాడు. 1542లో ఆయన మరణించాడు. తరువాత అతని మేనల్లుడు సదాశివరాయలు అధికారాన్ని చేపట్టి 30 సంవత్సరాలు (1542-70) పరిపాలించాడు. కానీ,

11th_History_Telugu_Medium_Unit_12.indd 219 28-02-2023 14:35:24

నిజమైన అధికారం రామరాయలు చేతిలో ఉండేది. అతను అనేక సన్నిహిత బంధువుల (అరవీడు వంశానికి చెందిన) మద్దతు పొందడం ద్వారా, తన బంధువులను అనేక వ్యూహాత్మక ప్రాంతాలకు నాయకులుగా నియమించడం జరిగింది.

గొప్ప యోధుడు మరియు సైనిక నిపుణుడు అయిన రామరాయలు బహమనీ సుల్తానులను ఒకరి తరువాత ఒకరితో ఎదుర్కొనిన చాతుర్యతను సామర్థ్యమును కలిగినవాడు. పోర్చుగీసు వారితో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుని బీజాపూర్ సుల్తానుకు గుర్రాల సరఫరాను నిలిపివేశాడు. కొంతకాలం తర్వాత గోల్కొండ, అహ్మద్‌నగర్ సుల్తాన్‌లకు వ్యతిరేకంగా బీజాపూర్ సుల్తాన్‌తో చేతులు కలిపాడు. ఇటువంటి విభజన విన్యాసాలు విజయనగరానికి వ్యతిరేకంగా గొప్ప శత్రుత్వాన్ని పెంచాయి. తత్ఫలితంగా దక్కన్ సుల్తానులు తమ పరస్పర శత్రుత్వమును మరచిపోయి తమ ఉమ్మడి శత్రువైన విజయనగరంపై చివరి యుద్ధం చేయడానికి ఐక్యమయ్యారు. జనవరి 1565న తళ్ళికోట లేదా రాక్షసి-తంగడి వద్ద యుద్ధం జరిగింది. రామరాయలు వృద్ధాప్యంలో ఉన్నప్పటికీ తన వయసుతో సంబంధం లేకుండా ఇతడే సైన్యానికి నాయకత్వం వహించాడు. అతని సోదరులు మరియు బంధువులతో కలిసి యుద్ధరంగంలోకి ప్రవేశించాడు. యుద్ధం యొక్క చివరి దశలో విజయనగరం ఓడిపోయింది. రామరాయలను బంధించి, వెంటనే ఉరితీశారు. విజయవంతమైన బహమనీ సైన్యం తమ చరిత్రలో మొదటిసారిగా విజయనగరంలోకి ప్రవేశించి నెలలు తరబడి అక్కడి సంపదలను దోచుకొని విజయనగరాన్ని ధ్వంసం చేశారు.

మొత్తంలో తళ్ళికోట యుద్ధం విజయనగర సామ్రాజ్య పతనానికి సంకేతంగా పరిగణించబడింది. రాజు సదాశివరాయలు మరియు అతని అనుచరులు పెనుగొండకు తప్పించుకొని పారిపోయారు. రామరాయుని సోదరుడు తిరుమల రాయలు 1570లో తనను తాను రాజుగా ప్రకటించుకుని నాలుగవ రాజవంశమైన అరవీడు రాజవంశ పాలన ప్రారంభించాడు. అతని తరువాత అతని కుమారులు మరియు మనవళ్ళు 1630 వరకు రెండు తరాల పాటు అంతరించిపోతున్న విజయనగర రాజ్యాన్ని పరిపాలించారు. తదనంతరం మరికొందరు శాశ్వత రాజధాని లేకుండా సంచార జాతులై 1670 వరకు



తళ్ళికోట యుద్ధం

పరిపాలించారు. చాలామంది వీరోచిత నాయకులు దేశంలోని వివిధ ప్రాంతాలను నిజమైన అధికారంతో పాలించసాగారు. వారిలో కొందరు రాజుకు విధేయత చూపించగా, మరికొందరు రాజును వ్యతిరేకించారు. ఈ రెండు వర్గాల మధ్య కొన్ని యుద్ధాలు జరిగాయి. 1601లో పెరుంబేడుకు చెందిన యాచమ నాయకుని నేతృత్వంలోని రాజు యొక్క విధేయులు, మరియు వెల్లూరు నాయక్కర్ (వేలూరు) నేతృత్వంలోని ప్రతిపక్షాల మధ్య ఉత్తరమేరూర్‌లో తీవ్రంగా యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో స్వతంత్ర్య రాజ్యాలైన తంజావూరు, మదురై మరియు సెంజీ నాయక రాజ్యాలు వెల్లూరు నాయకునికి మద్దతు ఇచ్చిరి.

12.3 పరిపాలన (Administration)

రాజు సర్వాధికారములను పొందియుండెను. అతడు సైన్యాధ్యక్షుడు కూడా ఆయనకు పలువురు ఉన్నతాధికారులు సహకరించేవారు. ముఖ్యమంత్రిని 'మహాప్రధాని' అని పిలిచేవారు. అతను దళవాయ్ (దళపతి), వాసల్ (అంతఃపుర కాపల), రాయసం (కార్యదర్శి/లెక్కల అధికారి), అడైప్పం (వ్యక్తిగత సహాయకుడు), కార్యకర్త (కార్యనిర్వాహక ప్రతినిధి) మొదలగు దిగువ స్థాయి అధికారులకు అధిపతి. మొదటి హరిహర మరియు అతని తరువాత పాలించినవారు తాము స్వాధీనం చేసుకొన్న భూభాగాలను ఏకీకృతం చేయడానికి, పరిపాలన విభాగాలను. రాజ్యం అను మండలములుగా విభజించారు. ప్రతి రాజ్యానికి ఒక ప్రధాని లేదా అధిపతి (గవర్నరు) నియమించబడ్డారు. అటువంటి ముఖ్యమైన కొన్ని రాజ్యాలు హోయసల, అరగా, బరకూర్ (మంగళూరు) మరియు ముల్వాయి. క్రొత్త భూభాగాలు జయించి స్వాధీనం చేసుకున్నప్పుడు, అవి క్రొత్త రాజ్యాలుగా ఏర్పడ్డాయి. 1400 లో తమిళప్రాంతంలో 5 రాజ్యాలు ఉండేవి, అవి:

11th_History_Telugu_Medium_Unit_12.indd 220 28-02-2023 14:35:24

చంద్రగిరి, పడైవీడు, వలుతలంపట్టు, తిరుచ్చిరాపల్లి మరియు తిరువారూర్. ప్రధాని రాజ కుటుంబ సభ్యుడు లేదా సైన్యాధికారి కావచ్చేగాని, అతను రాజకుటుంబానికి బంధువు కాదు. పరిపాలనలో అతనికి లెక్కాధికారులు మరియు సైన్యాధికారులు సాయపడిరి. ప్రతి రాజ్యము చిన్న పరిపాలనా విభాగాలుగా విభజించబడింది. అవి: నాడు, సీమ, స్థల మరియు కంపన మొదలగునవి. అతి చిన్న పరిపాలనా విభాగం గ్రామం లేదా ఊర్. నాయక వ్యవస్థను తుళువ రాజ వంశానికి చెందిన కృష్ణదేవరాయలు ప్రవేశపెట్టినప్పుడు, రాజ్యాలు తమ పరిపాలన మరియు ఆదాయ ప్రాముఖ్యతను కోల్పోయాయి.

నాయక వ్యవస్థ (Nayak System)

'నాయక్' అనే పదం 13వ శతాబ్దం నుండే వాడబడింది. తెలుగు మరియు కన్నడంలో ఒక సైనిక నాయకుడు లేదా సామాన్య సైనికుడు అనే అర్థంలో వాడబడింది. 13వ శతాబ్దంలో కాకతీయ రాజ్యంలో ఒక నాయకుడు సైనిక సేవకు బదులుగా ఒక నిర్దిష్ట ప్రాంత ఆదాయాన్ని ఇచ్చే పద్ధతిని అనుసరించేవారు. ఇది ఢిల్లీ సుల్తానులు అనుసరించిన 'ఇక్తా' వ్యవస్థను పోలి ఉంటుంది. కానీ, విజయనగర రాజ్యంలో సైనిక సేవకు బదులుగా లాభదాయకమైన భూమిని అందించే విధానం 1500 సం॥ లేదా అంతకంటే ముందు కాలం నాటిది. శాసనాలు ఈ వ్యవస్థను తమిళంలో నాయక్కట్టణం, కన్నడంలో నాయక్కట్టణం, తెలుగులో నాయంకరము అని సూచిస్తాయి. కృష్ణదేవరాయలు మరియు అచ్యుతదేవరాయలు పాలనలో ఈ వ్యవస్థ రూపాన్ని సంతరించుకుంది. దీనికి కొన్ని శాసనాలు మరియు నూనిజ్ మరియు పియస్ రచనలు ఆధారాలుగా ఉన్నాయి.

విజయనగర రాజ్యం 200కు పైగా నాయక రాజ్యాలుగా విభజించబడినట్లు, ఆ నాయకులు నిర్దిష్ట సంఖ్యలో అశ్వికదళం మరియు కాల్బలము (పదాతి దళం)లను నిర్వహిస్తూ, అవసరమైనప్పుడు రాజుకు సైనిక సహాయం అందించేవారని 'నూనిజ్' పేర్కొన్నాడు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం తొమ్మిది రోజులు జరిగెడి మహానవమి ఉత్సవాల్లో వారు రాజుకు కొంత ఆదాయాన్ని అందించేవారనే నూనిజ్ వాదనను తెలుగు రచన 'రాయవాచకము' ధృవీకరిస్తుంది. ఈ ఆనవాయితీ కృష్ణదేవరాయల కాలం నుండియే ఉందని ఈ గ్రంథము పేర్కొంది. తరువాత కాలంలో పాలేగాళ్ల వారసులు (వీరిలో ఎక్కువ మంది పాత నాయకల కుటుంబాలకు చెందినవారు) మద్దతివ్వడం వలన కృష్ణదేవరాయల పాలనతో ఈ వ్యవస్థ పూర్తయినట్లు చెప్పబడింది. నాయకులలో ఎక్కువ మంది కన్నడ, తెలుగు యుద్ధవీరులు స్థానిక నాయకులుగా నియమించబడ్డారు. నాయకుల్లో బ్రాహ్మణ మరియు బ్రాహ్మణేతరులు వంటి వివిధ కులస్థులు ఉండిరి. బ్రాహ్మణేతర నాయకులలో

రామనాథపురం మరియు పుదుక్కోట్టైలో చిన్న రాజ్యాలు (Little Kingdoms in Ramanathapuram and Pudukottai)

రామనాథపురం అను ఒక చిన్న రాజ్యం మధురై ముత్తు కృష్ణప్ప నాయకునిచే 17వ శతాబ్దం ప్రారంభంలో ప్రారంభించబడింది. యుద్ధ సంప్రదాయాన్ని కలిగి ఉన్న ఈ ప్రాంత ప్రజలు పాండ్య, చోళ మరియు విజయనగర రాజులకు సైనికులుగా పనిచేశారు. తిరునెల్వేలి మరియు తమిళ దేశంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించారు. వీరు నాయక (నాయక్) పాలకుల సైన్యములో కూడా పనిచేశారు, సాంప్రదాయ కాపలాదార్లు, గ్రామాలు, దేవాలయాలు మరియు ఇతర సంస్థలలో వంశపారంపర్య సంరక్షకులుగా పనిచేశారు. రామేశ్వరం ఆలయం ఉదయన్ సేతుపతి సంరక్షణలో ఉండేది. (అంటే రామేశ్వరం మరియు సిలోన్ మధ్య గల జలమార్గాన్ని నియంత్రించడంలో వంతెన లేదా వంతెన యొక్క అధిపతి అని అర్థం.)

పుదుక్కోట్టై అనునది మధురై మరియు తంజావూరు నాయక రాజ్యాల మధ్య గల ఒక చిన్న రాజ్యమగును. గతంలో చోళ మరియు పాండ్య రాజ్యాల మధ్యంతర రాష్ట్రంగా ఉండేది. రామనాథపురం ప్రజలలాగే పుదుక్కోట్టై ప్రజలు కూడా యుద్ధ సంప్రదాయానికి చెందిన నివాసులు. ఈ కారణంగా ఈ ప్రాంతం తొండైమాన్ల పాలనలో 'చిన్న రాజ్యం' అను హోదాను పొందగలిగింది. తొండైమాన్లు సేతుపతి, మధురై మరియు తంజావూరు నాయకరాజుల రాజ భవనాలలో ముఖ్యమైన విధులు నిర్వహించారు.

11th_History_Telugu_Medium_Unit_12.indd 221 28-02-2023 14:35:24

సాంప్రదాయ యుద్ధవీరులు, పశుపోషకులు మరియు అటవీ తెగలు (యాదవ, బిల్లమ), వ్యవసాయ కుటుంబం (రెడ్డి), మరియు వ్యాపారులు (బలిజ) మొదలగు వివిధ సామాజిక వర్గాలకు చెందినవారు ఉండిరి. కృష్ణదేవరాయలతో కలసి పనిచేసిన చెల్లప్ప వంటి ఉత్తమ నాయకులు బ్రాహ్మణులు అగుదురు.

కృష్ణదేవరాయలు వంటి బలమైన రాజులు ఉన్నంతకాలం ఈ నాయక వ్యవస్థ సజావుగా నిర్వహించబడింది. ఈ నాయకులు పట్టణ వాణిజ్య కేంద్రాలు (పేటై) మరియు మార్కెట్లను స్థాపించడం ద్వారా సాగుదారులు మరియు చేతివృత్తుల వారిని తమ ప్రాంతాల్లో స్థిరపడటానికి ప్రోత్సహించారు మరియు పన్ను ప్రోత్సాహకాలను అందించారు. నీటిపారుదల సౌకర్యాలను అభివృద్ధి చేసి నిర్వహించారు. వారిలో చాలా మంది ఉన్నత పదవులకు (కమాండర్, గవర్నర్, లెక్కల అధికారులు) నియమించబడ్డారు మరియు రాజుకు ప్రతినిధులుగా వ్యవహరించారు. తళ్ళికోట యుద్ధం తరువాత నాయకులలో ముఖ్యులు చాలామంది విజయనగర రాజుల నుండి స్వతంత్రులయ్యారు. మధురై, తంజావూరు, ఇక్కేరి మొదలైన రాజ్యాలను ఏర్పాటు చేసుకొని, సామంతులను నియంత్రించారు. 17వ శతాబ్దం పెద్ద నాయక రాజ్యాల శతాబ్దంగా ఉండింది.

12.4 సమాజం మరియు ఆర్థిక వ్యవస్థ (Society and Economy)

నిరంతర యుద్ధం మరియు అపారమైన విషాదం మొదలగునవి ప్రారంభ మరియు మధ్యయుగ సమాజాల యొక్క సాధారణ లక్షణాలు. బహమనీ మరియు విజయనగర రాజ్య కాలం దీనికి మినహాయింపు కాదు. ప్రత్యక్ష సాక్షుల రచనలు పెద్ద సంఖ్యలో ఉన్నందున ఈ రాజవంశ పాలన సుదీర్ఘకాలం కనిపిస్తుంది. (ప్రజల స్థానభ్రంశం మరియు వలసలు). శతాబ్దాలుగా కొనసాగుతున్న మరో ముఖ్యమైన పరిణామాలు ఈ అధ్యాయములో మనం చూసే మూడు శతాబ్దాల కాలంలో ఇటువంటి వలసలు ప్రతిచోట చూడవచ్చు. దక్కనులో తురుష్కులు, ఆఫ్ఘన్లు మరియు పర్షియన్లు స్థిరపడడం వల్ల బహమనీ రాజ భవనాల్లో విభేదాలు సంభవించాయి. విజయనగర ప్రాంతాల విషయానికొస్తే కన్నడ మరియు తెలుగు వారసత్వ యోధులు మరియు వారి అనుచరగణం తమిళనాడు మరియు ఇతర ప్రాంతాలలో స్థిరపడ్డారు. నాయక రాజులలో చాలామంది ఈ ద్విభాషా సమూహాలకు చెందినవారే. రైతులు, చేతివృత్తులవారు మరియు ఇతర శ్రామిక సమూహాలు కూడా ఈ వలసలో భాగంగా ఉన్నారు. మరో ప్రధాన ప్రభావం పాలకవర్గం మరియు ప్రజల మధ్య అంతరం విస్తరించడం. విదేశీ సందర్శకులందరూ రాజధాని నగరాలైన విజయనగరం, బీజాపూరులందు పాలకులు, అధికారులు మరియు ఉన్నత స్థాయి ప్రజలు అనుభవిస్తున్న అపారమైన సంపదను మరియు విలాసవంతమైన జీవితాన్ని సూచించడంతోపాటు చాలామంది పేదరికంతో జీవిస్తున్నారని గుర్తించారు. బానిసత్వం ఉనికిని కూడా వారు ప్రస్తావించారు.

ప్రజలపై విధించిన పన్నుల నుండియే ప్రభుత్వం తన ఆదాయాన్ని పొందింది. సంగమ వంశం కాలంలో విజయనగర పాలన క్రొత్త ప్రాంతాలకు వ్యాపించినప్పుడు పన్ను వసూలు చేయు అధికారులు కఠినంగా వ్యవహరించడంతో శ్రామిక ప్రజలు తిరుగుబాటు చేశారు. అలాంటి ఒక తిరుగుబాటు 1430లో తమిళనాడు మధ్య భాగాలలో జరిగింది. ఈ తిరుగుబాటులో ప్రాథమిక ఉత్పత్తిదారులు తమ కులభేదాలు మరిచి ఐక్యమయ్యారు. ప్రధాని (గవర్నర్), సైనికులు మరియు భూస్వాములు అన్యాయంగా అధిక పన్నులు చెల్లించమని ప్రజలను బలవంతం చేయడంతో ఈ తిరుగుబాటు జరిగింది. ఈ విషయంలో విజయనగర రాజులు నేరుగా జోక్యం చేసుకొని పన్ను తగ్గింపును అనుమతించడం ద్వారా తిరుగుబాటు చేస్తున్న ప్రజలను శాంతింపచేసినట్లు తెలుస్తుంది. 16వ శతాబ్దంలో నాయక వ్యవస్థ నేత నేయడం వంటి హస్తకళల అభివృద్ధికి పన్ను మినహాయింపులు ఇచ్చింది.

విజయనగర కాలంలో వ్యవసాయేతర హస్తకళల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. 13వ శతాబ్దం వరకు ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడి ఉండేది. 14 నుండి ద్రవ్య, ఆర్థిక వ్యవస్థ మరింత వాణిజ్యంగా మారింది. ద్రవ్య ఆర్థికయుగ ప్రారంభంతో నాణేలు, డబ్బు వాడకం మరియు ఉపయోగం చాలా రెట్లు పెరిగింది. చేనేత కార్మికులు, లోహపు వృత్తి చేయువారు, వాస్తుశిల్పులు వంటి హస్తకళాకారులు సమాజంలో ఎక్కువ ప్రాచుర్యం

11th_History_Telugu_Medium_Unit_12.indd 222 28-02-2023 14:35:24

పొందారు. వ్యవసాయేతర సమూహాలను ఉమ్మడిగా పట్టాడై (వర్క్ షాప్ ప్రజలు) లేదా 'కసయ వర్గం' అని పిలిచిరి. అంటే నగదు రూపంలో పన్నులు చెల్లించే సమూహం.తమిళనాడు ఉత్తరభాగం, రాయలసీమ మరియు కోస్తాంధ్ర ప్రాంతంలో పెద్ద సంఖ్యలో వాణిజ్య కేంద్రాలు మరియు నేత కేంద్రాలు స్థాపించబడ్డాయి. దక్షిణ భారత నౌకాశ్రయాల నుండి సహజంగా ఎగుమతి చేసే ప్రధాన వస్తువు వస్త్రాలు. 16వ శతాబ్దం నుండి పోర్చుగీసు మరియు భారతదేశానికి వచ్చిన ఇతర యూరోపియన్ల ప్రధాన ఆకర్షణలలో వస్త్ర వ్యాపారం ఒకటి.

12.5 సాహిత్యం (Literature)

విజయనగర రాజులు సాహిత్యానికి అద్భుతమైన పోషకులు. రాజులు సంస్కృతం, తమిళం, తెలుగు మరియు కన్నడ సాహిత్యం మరియు భాషలను ప్రోత్సహించారు. కృష్ణదేవరాయల కాలంలో సాహిత్య వికాసం తారాస్థాయికి చేరుకుంది. అతను కళ మరియు సాహిత్యాన్ని అద్భుతంగా పోషించాడు. మరియు ఇతను 'ఆంధ్రభోజుడు' అని పిలువబడ్డాడు.

అప్పటి ఉత్తమ సంస్కృత పండితులు శయనుడు వేదాలకు వ్యాఖ్యానాలు రాశారు. ఆ వ్యాఖ్యానాలు నేటికీ ప్రమాణిక వ్యాఖ్యానాలుగా పరిగణించబడుతున్నాయి. అతను రెండవ హరిహరుని మంత్రి. ప్రసిద్ధ సంస్కృత పండితులు మాధవాచార్యులు విజయనగర రాజ కుటుంబంతో సన్నిహితంగా ఉండేవాడు. బుక్కరాయల కుమారుడైన కంపన యొక్క భార్య గంగాదేవి అప్పటి గొప్ప రచయితలలో ఒకరు. తన ప్రసిద్ధ రచన 'మధుర విజయం'లో ఆమె తన భర్త మధురను జయించడాన్ని మహాకావ్య శైలిలో వివరించింది. హన్నమ్మ, తిరుమలమ్మ ఆ కాలపు ప్రసిద్ధ కవయిత్రులు. హన్నమ్మ రెండవ దేవరాయల ఆస్థానంలో సందేశకర్తగా (రిపోర్టర్) పనిచేసెను.

కృష్ణదేవరాయలు తమిళ పండితులను పోషించారు. శైవమతం, విష్ణుమతం మరియు జైన మతానికి చెందిన తమిళ పండితులను ప్రోత్సహించారు. తిరుమలైనాధర్ మరియు అతని కుమారుడు పరంజ్యోతియర్ నాటి కాలపు ప్రసిద్ధ పండితులు. చిదంబర పురాణం మరియు చొక్కనాధర్ ఉళా అనే గ్రంథాలను తిరుమలైనాధర్ రచించెను. సేవైచ్చుదువర్ భాగవత పురాణాన్ని తమిళంలోనికి అనువదించారు. వదమలవి

అష్టదిగ్గజాలు (ఎనిమిదిమంది ప్రసిద్ధ కవులు)

1. అల్లసాని పెద్దన 2. నంది తిమ్మన 3. ధూర్జటి 4. మాదయ్యగారి మల్లన 5. అయ్యలరాజు రామభద్రుడు 6. పింగళి సూరన 7. రామరాజ భూషణుడు 8. తెనాలి రామకృష్ణుడు

అన్నగళయం అను రచయిత వైష్ణవ మతంపై ఇరుసమయ ఫిలక్కైన్ అను గ్రంథాన్ని రచించెను.

నాచన సోమనాథుడు సంస్కృతం మరియు తెలుగు భాషలలో గొప్ప పండితుడు. కాళిదాసు యొక్క శాకుంతలమును తెలుగులోకి అనువాదం చేసిన పిల్లలమర్రి పినవీరభద్ర కవి ఆ కాలపు గొప్ప పండితుడు. మొదటి దేవరాయలు గొప్ప విద్యా పోషకుడు. అతని ఆస్థానంలో హరవిలాసం రచయిత ప్రసిద్ధ తెలుగు కవి శ్రీనాథుడు ఉండేవాడు.

కృష్ణదేవరాయలను అభినవ భోజుడు అని పిలిచేవారు. ఎనిమిది మంది గొప్ప తెలుగు కవులు ఆయన ఆస్థానాన్ని అలంకరించారు. వారిని అష్టదిగ్గజాలు అని పిలిచేవారు. అల్లసాని పెద్దన, నంది తిమ్మన, తెనాలి రామకృష్ణుడు తదితరులు ఆయన ఆస్థానపు తెలుగు కవులు. అల్లసాని పెద్దన వారిలో గొప్పవాడు అతనిని "ఆంధ్రకవితా పితామహ" అని వర్ణించారు. అల్లసాని పెద్దన తెలుగులో 'మను చరిత్ర'ను రచించెను. తెనాలి రామకృష్ణుడు చాలా ప్రసిద్ధ పండితుడు మరియు వికటకవి. అతను 'పాండురంగ మహత్యం' గ్రంథ రచయిత. కృష్ణదేవరాయలు తెలుగులో 'ఆముక్తమాల్యద' అనే గ్రంథమును రాశారు. ఇది పెరియాళ్వార్ కుమార్తె గోదాదేవి (ఆండాల్) కథకు సంబంధించినది. అతను సంస్కృతం మరియు తెలుగు భాషా పండితుడు. ఉషాపరిణయం మరియు జాంబవతి కళ్యాణం అతని ప్రసిద్ధ సంస్కృత రచనలు. కృష్ణదేవరాయల పాలన తెలుగు భాషా సాహిత్యం యొక్క సాంప్రదాయ యుగం (శాస్త్రీయ యుగం) అని పరిగణించబడుతుంది. అందువల్ల అతనిని 'ఆంధ్ర పితామహుడు అని కీర్తించారు.

ఆ కాలంలో కన్నడములో పెద్దసంఖ్యలో రచనలు చేయబడ్డాయి. భీమకవి బసవపురాణాన్ని కన్నడంలో అనువదించారు. రెండవ హరిహరుడు 'కర్ణాటక

11th_History_Telugu_Medium_Unit_12.indd 223 28-02-2023 14:35:24

విద్యావిలాస' అనే బిరుదు పొందాడు. కుమార వాల్మీకి రామాయణమును కన్నడ భాషలోకి అనువాదం చేసెను.

12.6 కళ మరియు వాస్తుశిల్పం (Art and Architecture)

విజయనగర పాలకులు గొప్ప వాస్తుశిల్ప నిర్మాతలు. వీరి కాలంలో రాజ భవనాలు, దేవాలయాలు, భారీ మందిరాలు (మహామండపములు) కోటలు, గోపురాలు, ప్రజా భవనాలు, ఆనకట్టలు, చెరువులు మరియు కాలువలు నిర్మించబడ్డాయి. దక్షిణ భారతదేశం యొక్క కళ మరియు వాస్తుశిల్పం విజయనగర పాలనలో క్రొత్త సంపూర్ణతను సంతరించుకొన్నాయి. విజయనగర పాలకులు ద్రావిడ శైలి అని పిలవబడే క్రొత్త శైలి నిర్మాణాన్ని రూపొందించారు. విజయనగర వాస్తు శిల్పం యొక్క ముఖ్య లక్షణాలు ఎత్తయిన రాయ గోపురాలు లేదా ప్రవేశ ద్వారాలు మరియు కళ్యాణ మండపం నిర్మాణాలు అగును. స్థంభాలపై ఉన్న శిల్పాలను విలక్షణమైన లక్షణాలతో చెక్కారు. స్తంభాలపై చిత్రీకరించబడిన అత్యంత సాధారణ జంతువు గుర్రం. పెద్ద మండపాలు వంద స్తంభాలతో నిర్మించబడెను. కొన్ని పెద్ద దేవాలయాలలో వెయ్యి స్థంభాలు ఉన్నాయి. కల్యాణ మండపానికి చక్కటి ఉదాహరణలు వేలూరులోని జలకంఠేశ్వర ఆలయం, అలాగే కాంచీపురంలోని వరదరాజ స్వామి దేవాలయం, ఏకాంబరనాథ దేవాలయం మరియు తిరుచ్చిరాపల్లిలోని జంబుకేశ్వర ఆలయములలో చూడవచ్చును.

విజయనగర రాజుల పరిపాలనలో హంపి, శృంగేరి, తిరుపతి, కాళహస్తి, నంది, కోలార్, శ్రీశైలం వద్ద దేవాలయాలు నిర్మించబడ్డాయి. ఆలయ నిర్మాణంలో క్రొత్త అంశాలు ప్రవేశపెట్టబడ్డాయి. అదనంగా అమ్మన్ ఆలయం అని పిలువబడు ఒక చిన్న ఆలయం ప్రధాన సన్నిధికి వాయువ్యంగా నిర్మించబడింది. తర్వాతి చోళుల కాలంలో ప్రారంభమైన ఈ వ్యవస్థ ఇప్పుడూ ఆచరణలో ఉంది.

రాజు యొక్క అంతఃపురం నగరంలో అత్యంత దృష్టిని ఆకర్షించే భవనంగా ఉండేది. విజయనగర పాలకులు నిర్మించిన దక్షిణ భారత దేవాలయాల యొక్క ప్రత్యేక లక్షణం గోపురాలు అని పిలువబడు ప్రవేశ ద్వారాలు. తిరువణ్ణామలై మరియు చిదంబరం ఆలయాల్లోని రాయ గోపురాలు విజయనగరం యొక్క అద్భుతమైన యుగాన్ని మాట్లాడుతున్నాయి. తరువాత కాలంలో నాయక రాజులు వీటిని కొనసాగించారు.

విజయనగరపాలనా కాలానికి చెందిన ఉత్తమ దేవాలయాలు ప్రపంచ వారసత్వ నగరమైన హంపిలో ఉన్నాయి. వారి రాజధాని అయిన విజయనగరం తుంగభద్రా నదికి దక్షిణ ఒడ్డున ఉంది. తాలి కోట యుద్ధం (సా.శ. 1565) తరువాత ఆ అద్భుతమైన నగరం చెప్పలేని విధ్వంసం మరియు విజేతల కోపం వలన నాశనమయ్యింది. విజయనగర పాలకుల నిర్మాణ విజయాలు మరియు హంపి శిధిలాల గురించి విదేశీ యాత్రికులగు నీకోలో కోంటి మరియు అబ్దుల్ రజాక్ రచనల నుండి మనం తెలుసుకోవచ్చు. ఆలయ నిర్మాణంలో విజయనగర శైలి యొక్క ప్రధాన లక్షణాలు ఏక శిలాస్తంభాలు, అలంకరించబడిన కంకణములు మరియు గోడల బాహ్య అలంకరణ.

కృష్ణదేవరాయలు అత్యుత్తమ వాస్తుశిల్పి. అతను తన తల్లి నాగలాంబ జ్ఞాపకార్థం నాగలాపురం (విజయ నగర సమీపంలో) నగరాన్ని నిర్మించాడు. అతను సామ్రాజ్యంలోని వివిధ ప్రాంతాలలో చెరువులు, గోపురాలు మరియు దేవాలయాలను నిర్మించాడు. వీటిలో అత్యంత ప్రసిద్ధమైనవి విఠలస్వామి ఆలయం మరియు విరూపాక్ష దేవాలయాలు. కృష్ణదేవరాయల పాలనలో నిర్మించిన ప్రసిద్ధ హజారా ఆలయం, లాంగ్హర్ట్స్ వ్యాఖ్యానించినట్లుగా "ఉనికిలో ఉన్న అత్యంత పరిపూర్ణమైన హిందూ దేవాలయ నిర్మాణానికి నమూనాలలోఒకటి". విఠలస్వామి దేవాలయం కూడా విజయనగర శైలికి ఒక చక్కటి ఉదాహరణ. పెర్గూసన్ అనునతడు ఇది "అద్భుతమైన అలంకారంతో, నిర్మాణశైలి పురోగతిని పూర్తిస్థాయిలో చూపిస్తుందని" అభిప్రాయపడ్డాడు. విఠల స్వామి ఆలయంలోని సప్తస్వర సంగీత స్తంభాలు మరియు రాతి రథం వంటివి కొన్ని నిర్మాణ అద్భుతాలు.

వీరభద్ర ఆలయం మరియు లేపాక్షి ఆలయంలోని చిత్రాలు విజయనగర చిత్రకారుల ప్రత్యేకతను చూపుతాయి. విజయనగర పాలకులు రామాయణం, మహాభారతం కథలను వివిధ దేవాలయాల గోడలపై చెక్కించారు. విజయనగర రాజులు సంగీతం, నృత్యం, నాటకం మరియు యక్షగానం వంటి లలిత కళలను పోషించారు. అంతఃపురం మరియు దేవాలయాలలో కళాకారులు ఎంతో గౌరవం పొందేవారు. నరసింహరాయలు

11th_History_Telugu_Medium_Unit_12.indd 224 28-02-2023 14:35:24

మరియు కృష్ణదేవరాయలు మరియు అతని ఇద్దరు రాణుల నిలువెత్తు విగ్రహాలు విజయనగర కళకు చక్కటి ఉదాహరణలు. ఒక కళగా చిత్రలేఖనం విజయనగర సామ్రాజ్యం యొక్క దేవాలయ గోడలపై వ్యక్తీకరణను చూపుతుంది. విరూపాక్ష ఆలయంలోని దశావతారం, గిరిజా కళ్యాణం వంటి చిత్రాలు అద్భుతమైన కళాఖండాలు.

సారాంశము

I

- బహమనీ సామ్రాజ్యాన్ని ఏర్పర్చడానికి బహమన్ షా అందించిన సహకారం మరియు రాజ్యాన్ని బలోపేతం చేయడంలో మొదటి మహమ్మద్ యొక్క పాత్ర వివరించబడింది.
- రాయచూర్ అంతర్వేది (రాయచూర్ ధోబ్) కేంద్రంగా విజయనగరం మరియు బహమనీ రాజ్యాల మధ్య జరిగిన యుద్ధాలు రెండు రాజ్యాలను ఆర్థికంగా బలహీనపరిచాయని సూచించబడినది.
- బహమనీ సుల్తానులు 5 దక్కన్ ప్రాంతాల సుల్తానులుగా రూపొందిన తీరు గురించి వివరించబడినది.
- గోల్కొండ కోట యొక్క అద్భుతమైన నిర్మాణం మరియు దాని ప్రాముఖ్యత వివరించబడింది.

II

- విజయనగర సామ్రాజ్యము సంగమ సోదరులచే స్థాపించబడినది అని తెలుపబడింది.
- రెండు రాజ్యాల మధ్య నిరంతర యుద్ధాలకు దారి తీసిన బహమనీ సుల్తానుల ఉనికికి ఆటంకం కలిగించిన విజయనగరం యొక్క విస్తరణ విధానం వివరించబడింది.
- సాళువ రాజవంశం యొక్క స్వల్పకాలిక పాలన మరియు తుళువ రాజవంశం యొక్క కృష్ణదేవరాయల అద్భుతమైన పాలన గురించి విశ్లేషింపబడెను.
- తళ్ళికోట యుద్ధం మరియు నాయక రాజ్యాల ఆవిర్భావము వివరించబడింది.
- విజయనగర సామ్రాజ్యం యొక్క పరిపాలన, సమాజం మరియు ఆర్థికపరిస్థితులు విశ్లేషించబడ్డాయి.

మూల్యాంకనము

I. సరియైన జవాబును ఎన్నుకొనుము

1. హరిహర మరియు బుక్క విజయనగర సామ్రాజ్యమును స్థాపించుటకు ముందు _____ దగ్గర పనిచేశారు.
   (అ) కాకతీయులు (ఆ) హోయసాలలు
   (ఇ) బీజాపూర్ సుల్తాను (ఈ) యాదవులు

2. క్రింది వాటిని కాలక్రమానుసారంగా అమర్చండి.
   (అ) సంగమ వంశం, అరవీడు వంశం, సాళువ వంశం, తుళువ వంశం
   (ఆ) సంగమ వంశం, సాళువ వంశం, తుళువ వంశం, అరవీడు వంశం
   (ఇ) సాళువ వంశం, సంగమ వంశం, తుళువ వంశం, అరవీడు వంశం.
   (ఈ) సంగమ వంశం, తుళువ వంశం, సాళువ వంశం, అరవీడు వంశం

3. విజయనగర సామ్రాజ్యం యొక్క చిహ్నం _____
   (అ) వరాహం (ఆ) పులి
   (ఇ) చేప (ఈ) బాణము

4. _____ అను కావ్యము గంగాదేవిచే వ్రాయబడింది.
   (అ) మనుచరిత్ర
   (ఆ) ఆముక్తమాల్యద
   (ఇ) పాండురంగ మహాత్మ్యం
   (ఈ) మధుర విజయం

5. _____ సంగమ రాజవంశం యొక్క ఉత్తమ పాలకుడిగా పరిగణించబడ్డాడు.
   (అ) మొదటి దేవరాయలు
   (ఆ) రెండవ దేవరాయలు
   (ఇ) కృష్ణదేవరాయలు
   (ఈ) వీర నరసింహులు

6. కృష్ణదేవరాయలు తన విజయాల జ్ఞాపకార్థం విజయ స్తంభం నిర్మించిన స్థలం _____.
   (అ) బెల్గామ్ (ఆ) కటక్
   (ఇ) సింహాచలం (ఈ) రాజమహేంద్రవరం

11th_History_Telugu_Medium_Unit_12.indd 225 28-02-2023 14:35:24

7. పుదుక్కోట్టై ఏ రెండు ప్రాంతాల మధ్య చిన్న రాజ్యంగా ఉండినది?

(అ) చోళ మరియు విజయనగర రాజ్యాలు

(ఆ) చోళ మరియు పాండ్య రాజ్యాలు

(ఇ) చేర మరియు పాండ్య రాజ్యాలు

(ఈ) చోళ మరియు చేర రాజ్యాలు

8. షా నామా _____ చే వ్రాయబడింది.

(అ) ఫిరదౌషి (ఆ) ఇబన్– బటూటా

(ఇ) నికోలోకంటి (ఈ) డొమింగో పియాస్

9. మహమ్మద్ గవాన్ _____ లో ఒక మదరసా గ్రంథాలయమును స్థాపించాడు. దీనిలో మూడు వేల లిఖితపూర్వక గ్రంథములుండెను.

(అ) బీరర్ (ఆ) బీజాపూర్

(ఇ) బీదర్ (ఈ) అహ్మద్‌నగర్

10. _____ చే గోల్కొండ కోట నిర్మించబడినది.

(అ) కృష్ణదేవరాయలు

(ఆ) సుల్తాన్ క్యూలీ కుతుబ్– ఉల్– ముల్కు

(ఇ) మహమ్మద్ గవాన్

(ఈ) బహమన్ షా

11. సరియైన కథనమును గుర్తించుము.

(అ) విజయనగర రాజులు 5 రాజవంశాలతో సుమారు మూడు వందల సంవత్సరములు పరిపాలించారు.

(ఆ) కోస్తాంధ్ర తీర ప్రాంతాల్లో ఒరిస్సాలోని గజపతి మరియు బహమనీ రాజ్యాల మధ్య భీకర యుద్ధం జరిగింది.

(ఇ) పర్షియన్ రాయబారి అయిన అబ్దుల్ రజాక్ కొచ్చిన్‌లోని జమోరిన్ ఆస్థానమును సందర్శించారు.

(ఈ) బహమనీ రాజులు వివిధ దేవతల చిత్రాలతో పెద్ద మొత్తంలో బంగారు నాణేలు జారీ చేశారు.

12. క్రింది వానిలో సరైన సమాధానమును ఎన్నుకోండి.

(i) మొదటి ముహమ్మదుచే స్థాపించబడిన ఉత్తమ ప్రభుత్వ వ్యవస్థను అతని తర్వాత వచ్చిన సుల్తానులు మరియు మరాఠాలు అనుసరించారు.

(ii) మహమ్మద్ గవాన్ మందుగుండు సామాగ్రిని తయారుచేయడం మరియు దానిని ఉపయోగించడం గురించి తన సైనికులకు శిక్షణ ఇచ్చుటకు పోర్చుగీసుకు చెందిన రసాయనశాస్త్రజ్ఞుడిని నియమించాడు.

(అ) (i) మరియు (ii) సరి

(ఆ) (i) మరియు (ii) తప్పు

(ఇ) (i) సరి (ii) తప్పు

(ఈ) (i) తప్పు (ii) సరి

13. కథనము:– బహమన్ షా వరంగల్ మరియు రెడ్డి రాజ్యాలైన రాజమండ్రి, కొండవీడుపై సంపూర్ణ ఆధిపత్యం చెలాయించి, వార్షిక కప్పం చెల్లించేలా చేశాడు.

కారణం :–ఇది తరచూ యుద్ధాలకు దారితీసింది.

(అ) కథనం సరైనది; కారణం కథనం యొక్క సరైన వివరణ కాదు.

(ఆ) కథనం సరైనది, కారణం తప్పు.

(ఇ) కథనం మరియు కారణం రెండూ తప్పు.

(ఈ) కథనం సరైనది; కారణం కథనం యొక్క సరైన వివరణ.

14. జతపరుచుము

(అ) అబ్దుల్ రజాక్	-	1. రష్యా
(ఆ) నికితిన్	-	2. సాళువ నాయకుడు
(ఇ) డొమింగో పియస్ మరియు నూనిజ్	-	3. పర్షియా
(ఈ) చెల్లప్ప	-	4. పోర్చుగల్

(అ) 1, 2, 3, 4 (ఆ) 4, 3, 2, 1

(ఇ) 2, 1, 4, 3 (ఈ) 3, 1, 4 ,2

II. క్లుప్తంగా సమాధానాలు వ్రాయుము.

1. విజయనగర సామ్రాజ్యం గురించి తెలుసుకోవడానికి సహాయపడే పురావస్తు ఆధారాలు గురించి రాయండి.

2. విజయనగర సామ్రాజ్యం ఎవరిచేత స్థాపించబడింది? దానికి ఆ పేరు ఎలా వచ్చింది?

11th_History_Telugu_Medium_Unit_12.indd 226 28-02-2023 14:35:24

3. విజయనగర మరియు బహమనీ రాజ్యాల మధ్య శత్రుత్వం ఏర్పడడానికి మూడు ముఖ్య కారణాలు పేర్కొనండి.
4. తరాఫ్స్ (tarafs) పై ఒక గమనిక రాయండి.
5. మొదటి మహమ్మద్ గురించి మీకు ఏమి తెలుసు?

III. సంక్షిప్త సమాధానాలు వ్రాయుము.

1. బహమనీ రాజ్యం ఎలా స్థాపించబడింది? దాని స్థాపకుడు ఎవరు?
2. 'నాయక వ్యవస్థ'
3. రాక్షసి– తంగడి యుద్ధం
4. కృష్ణదేవరాయలును విజయనగర సామ్రాజ్యం యొక్క ఉత్తమ పరిపాలకుడిగా ప్రశంసించడానికి గల కారణాలు వివరించండి.
5. 'రెండవ అలెగ్జాండర్' అనే బిరుదుతో పిలవబడింది ఎవరు? ఎందుకు?
6. గోల్కొండ కోట ఎక్కడ నిర్మించబడింది? దాని వైభవాన్ని వివరించండి.

IV. విపులముగా సమాధానాలు వ్రాయుము.

1. విజయనగర సామ్రాజ్యం యొక్క సామాజిక మరియు ఆర్థిక పరిస్థితులను వివరించుము.
2. విజయనగర పాలకుల పరిపాలనా విధానాన్ని వివరించుము.
3. బహమనీ రాజ్యములో మొదటి మహమ్మద్ పాలన గురించి ఒక గమనిక వివరించుము.
4. మహమ్మద్ గవాన్ యొక్క పరిపాలనా విధానం మరియు సైనిక దండయాత్రలను వివరించుము.

కృత్యము

1. భారతదేశ పటంలో విజయనగరం మరియు బహమనీ రాజ్యాల విస్తరణను గుర్తించుము.
2. కృష్ణదేవరాయల ఆస్థానంలో వికటకవి అయిన తెనాలిరాముని గురించి సమాచారం సేకరించుము.

నియోజనాలు

1. విజయనగర కాలానికి సంబంధించిన ముఖ్యమైన దేవాలయాల చిత్రాలు మరియు హంపి శిధిలాల చిత్ర సేకరణను (ఆల్బమ్) సిద్ధం చేయుము.
2. విజయనగరమును సందర్శించిన ముఖ్యమైన విదేశీ యాత్రికులు, వారి జీవిత చరిత్ర గురించి సంక్షిప్త సమాచారం సేకరించుము.

పరిశీలనా గ్రంధాలు

1. Benjamin B. Cohen, *Kingship and Colonialism in India's Deccan* (1850 to 1948), Macmillan, 2007.
2. A.L. Basham, *A Cultural History of India*, Oxford University Press, 1984
3. Firroqui Salma Ahmad, *A Comprehensive History of Medieval India from the Twelfth to the Mid-Eighteenth Century*, Pearson, 2011
4. Burton Stein, The New Cambridge History of India: Vijayanagara, Cambridge University Press.
5. Abraham Eraly, *The Age of Wrath*, Penguin, 2014.

A-Z పదకోశము

Accumulated	gathered	ఆర్జించిన
Patronise	sponsor	పోషకుడు
Accountable	responsible	జవాబుదారీ
Conspiracy	plot	ఉమ్మడి కుట్ర
Vanquished	conquered	జయింపబడిన
Feudatories	chieftains holding land under feudal system	భూస్వామ్య వ్యవస్థ ప్రకారం భూమిని పొందిన సామంత రాజులు
Truncated	reduced in size	పరిమాణం తగ్గించుట

11th_History_Telugu_Medium_Unit_12.indd 227 28-02-2023 14:35:25

అధ్యాయము

13

సాంస్కృతిక సమ్మేళనం : భారతదేశములో భక్తి ఉద్యమము.

అభ్యసన లక్ష్యాలు

6DQYR

క్రింది వాటిని గురించి తెలుసుకొనుట.

- జైన మరియు బౌద్ధమతముల ఆచారములకు వ్యతిరేకముగా ఆదిశంకరుని తత్త్వ నిర్వచనము.
- దక్షిణ భారతదేశములో మత పునరుజ్జీవనము మరియు భక్తి ఉద్యమము యొక్క ప్రభావము.
- శైవ మతమునకు మరియు వైష్ణవ మతమునకు మధ్యగల సంఘర్షణలు.
- జైన మరియు బౌద్ధమతముల యొక్క శ్రమణ శాఖల మధ్య గల సంఘర్షణలు.
- ఉత్తర భారతదేశము యొక్క భక్తి ఉద్యమములోని రెండు పోకడలు: సూఫియిజం యొక్క ప్రభావము మరియు బెంగాలులో వైష్ణవ ఉద్యమము యొక్క ప్రభావము.
- కబీరు, గురు నానక్ మరియు రవిదాసు మొదలగువారు ప్రతిపాదించిన భగవంతుకొక్కడే అను సిద్ధాంతము, రామానుజుల ఆలోచన పాఠశాల యొక్క సంస్కరణ పద్ధతి.

పరిచయం

ఇతర సాంస్కృతిక ఆచారములలాగా మతము కూడా విభిన్నముగా ఉండదు. ప్రస్తుతమున్న పరిస్థితులను తనకు అనుగుణముగా స్వీకరించుకొని మతము ప్రజల యొక్క సాంఘిక మరియు ఆధ్యాత్మిక అవసరములను తీర్చుచున్నది. దీర్ఘకాలిక సాంస్కృతిక చరిత్ర కలిగిన దేశమైన భారతదేశములో మతములు వేర్వేరు ఆచారములతో సమన్వయము చేసుకొని వృద్ధి చెందినవి. ఆర్య భాష మాట్లాడే ప్రజల రాకతో పాటు భారతదేశమునకు వచ్చిన వైదిక మతము సింధూ నాగరికత యొక్క అనేక అంశములను గ్రహించినది. హరప్పాలో మాతృదేవతారాధన ప్రారంభమైనది. సింధూ మైదానములో లభించిన ఒక శిల్పము శివునిగా గుర్తింపబడినది. ఇంద్రుడు, వరుణుడు, అగ్ని మొదలగువారు వైదిక మతము యొక్క ప్రధాన దేవతలగుదురు. శివుడు మరియు విష్ణువు యొక్క ఆరాధన కొద్దికాలము తరువాత అభివృద్ధి చెందినదగును. సాధారణ శకమునకు ముందు మొదటి సహస్రాబ్ది మధ్య కాలములో (సా.శ.పూ 1000) సింధూ – గంగా మైదానములో బౌద్ధమతము మరియు జైనమతము అను రెండు మతములు ఆవిర్భవించినవి. (అజీవిక వంటి ఇతర భిన్నమైన మతముల వలె కాకుండా) ఇవి వైదిక మత ఆచారములను వ్యతిరేకించినవి.

ఇదే విధముగా సాధారణ శకము యొక్క మొదటి సహస్రాబ్ది మధ్యకాలములో దేశము యొక్క దక్షిణ భాగములో భక్తి ఉద్యమము రూపములో ఒక ఉన్నతమైన మత ఆచారము వర్ధిల్లినది. ఒక మత భావనయైన భక్తి యొక్క అర్థము గాఢమైన భక్తితో పరమాత్ముని శరణువేడి మోక్షము పొందుట అగును. భగవద్గీత వంటి మతగ్రంథములు భక్తి మార్గమును గురించి బోధించినందువలన ఈ ఉద్యమము మరింత బలపడినది. ఈ కాల ఘట్టములోని బౌద్ధమతము మరియు జైనమతము మొదలగు వాటి నైతిక, మరియు నాస్తిక ఆచారములకు వ్యతిరేకముగానే ఈ ఉద్యమము ఆవిర్భవించినదని చరిత్రకారులు వాదించుచున్నారు. వైదిక అస్తికత్వము ఈ రెండింటినుండియు కొన్ని అంశములను స్వీకరించినది. ఆదిశంకరుడు ఇతర మత సిద్ధాంతములను వ్యతిరేకించుట కొరకు హిందూ మతమునకు 'అద్వైతము' అను

11th_History_Telugu_Medium_Unit_13.indd 228 28-02-2023 14:35:37

తత్త్వమును అందించెను. అది మేధావులచే ఆదరించబడెను. ప్రసిద్ధి చెందిన శైవ నాయన్మార్లు, వైష్ణవ ఆళ్వార్లు మనస్సును హత్తుకొనే పాటలచే భక్తి సిద్ధాంతమునకు ఒక రూపమును ఇచ్చి, ప్రజల ఆదరణ పొందిరి. చరిత్రకారులు దీనిని భక్తి ఉద్యమము అని పిలుచుచున్నారు. భక్తి ఉద్యమము రాజుల సహకారముతో సాంఘిక, రాజకీయ, మత, సాంస్కృతిక మరియు భాష మొదలగు అంశములలో మిక్కిలి లోతైన మరియు దీర్ఘమైన ప్రభావమును ఏర్పరచినది. ఈ విధముగా దక్షిణ భారతదేశము 7వ శతాబ్దము నుండి 10వ శతాబ్దము వరకు మతపునర్జీవన నిలయముగా వెలసినది. రామానుజులు వంటి వేదాంతవేత్తలచే అది 11వ శతాబ్దములో ఒక తాత్విక మరియు సైద్ధాంతిక ఉద్యమముగా రూపాంతరము చెందినది. భక్తి గేయ రచయితలు ఇచ్చిన ఉత్తేజముతో ఈ ఉద్యమము 14వ శతాబ్దములో భారతదేశమంతటా వ్యాపించినది. మనము ఈ పాఠములో భక్తి ఉద్యమము యొక్క సాధారణ అంశములను, దాని ప్రతిపాదకులను, దాని యొక్క రెండు పోకడలను మరియు ప్రజల యొక్క సాంఘిక మరియు సాంస్కృతిక జీవనములో అది ఏర్పరచిన ప్రభావమును విశ్లేషించెదము.

13.1 దక్షిణ భారతదేశములో భక్తి ఉద్యమము

ఒక గిరిజన సమాజము బాగా నిర్మితమైన సమాజముగా మార్పు చెందునపుడు మరియు శక్తివంతమైన రాచరికపాలన ఉద్భవించునపుడు తన అధికారమును చట్టబద్ధము చేసుకొనుటకు ఏదేని ఒక మతమును ఆదరించవలసిన అవసరము ఏర్పడినది. బౌద్ధమతము మరియు జైనమతము అధికముగా వ్యాపార వర్గములచే ఆదరింపబడెను. ప్రభుత్వములు వాటిని ఆదరించినవి. భక్తి ఉద్యమము భూస్వామ్య జాతుల నుండి ఆవిర్భవించినందువలన అది బౌద్ధమతమును మరియు జైనమతమును విమర్శించినది. దీని ఫలితముగా రాజుల ఆదరణ పొందుటలో సంఘర్షణలు ఏర్పడినవి. భక్తి అనునది జాతి మరియు లింగ భేదములు లేకుండా అందరిచే పాటించబడు పరిస్థితిని కల్పించిన మూలముగా జైనమతము మరియు బౌద్ధమతము బ్రాహ్మణుల ఆధిపత్యమును వ్యతిరేకించినవి.

బౌద్ధ మరియు జైనమతముతో సంఘర్షణ (Conflict with Buddhism & Jainism)

ఆధారములు: భక్తి సాహిత్యము, అనేకముగా పురాణములు మరియు భక్తి ప్రభోదకులను గూర్చిన గ్రంథములు మొదలగునవి తమిళనాడులో మత ఘర్షణలను గురించి సమాచారమును అందించుచున్నవి. 'తేవారము' అనునది అప్పర్ (తిరునావుక్కరసర్), సంబందర్ (తిరుజ్ఞాన సంభందర్) మరియు సుందరర్ అను ముగ్గురిచే రచించబడిన పాటలను కలిగియున్నది. ఇవి మూడును కలిసి 12 శైవ తిరుమురైలలో మొదటి 7 తిరుమురైలుగా స్థానమును పొందుచున్నవి. మాణిక్యవాసగర్ యొక్క భక్తి శ్లోకాలు 8వ తిరుమురై అగును. వీటిలో అనేక పాటలు బౌద్ధులు మరియు జైనులను గురించిన విమర్శనలను వివరించునవి. 63 మంది నాయన్మార్లను గురించి తెలియజేయు సేక్కిళార్ యొక్క 'పెరియపురాణము', భక్తి ఉద్యమము యొక్క ముఖ్యమైన ఆధారమగును. వైష్ణవ సన్యాసులైన 'ఆళ్వార్లు' యొక్క భక్తి శ్లోకాలు 'నాలాయిర దివ్య ప్రబందము'గా సంకలనము చేయబడినవి. భక్తి ఉద్యమ పాటలు యొక్క ప్రాముఖ్యత ఏమనగా అవి ఈ రోజు వరకు ప్రజలచే పఠించబడుచున్నవి, కీర్తింపబడుచున్నవి మరియు ఆరాధించబడుచున్నవి. అవి తమిళ సాహిత్య సాంప్రదాయము యొక్క ముఖ్య భాగముగా విరాజిల్లుచున్నవి.

ప్రారంభ కాల సంఘర్షణలు:

పల్లవుల కాలములో మొట్టమొదటిగా శైవము మరియు వైష్ణవము మధ్య ఒక వైపున, శ్రమణ శాఖలైన బౌద్ధమతము మరియు జైనమతము మధ్య మరొక వైపున సంఘర్షణలు ఏర్పడినవి.

మొదటి మహేంద్రవర్మ జైనమతమును అవలంభించినందువలన ఇతర మతములకు చెందిన వారిని పీడించెను. అప్పర్ ప్రారంభములో జైనుడిగా ధర్మసేనుడు అని పిలువబడుచుండెను. తరువాత తన సోదరి ప్రభావముతో శైవ మతమునకు మారెను. కొద్ది మంది జైనుల సలహాతో మహేంద్రవర్మ అప్పరును మళ్ళీ జైనుడిగా మారమని బలవంత పెట్టెను. దానిని తిరస్కరించినందువలన అప్పర్ హింసించబడెను.

11th_History_Telugu_Medium_Unit_13.indd 229 28-02-2023 14:35:37

చివరికి మహేంద్రవర్మయే శైవమతమునకు మారినందువలన సమస్య ముగింపునకు వచ్చినది.

ఒక ప్రాచీన కథ ప్రకారము 'సంబందర్' వేదాంత చర్చలో జైనులపై విజయము సాధించినందువలన, ఓడిపోయిన జైనులు భూస్థాపితము చేయబడిరి. కూన్ పాండియన్ అని పిలువబడిన మారవర్మన్ అరికేసరి (640–670) శైవ మతము నుండి జైనమతమునకు మారిన తరువాత సంబంధర్ యొక్క ప్రభావముతో మళ్ళీ శైవమతమునకు మారెను. ఒక శైవ కథ ప్రకారము శైవమతమునకు మారిన తరువాత అనేక మంది జైనులను మధురై జిల్లాలో ఉన్న 'సమంతమ్' అను గ్రామములో చంపమని ఇతడు ఆజ్ఞాపించినట్లు తెలియుచున్నది.

శైవ సిద్ధాంతము వంటి తాత్విక పరిశోధన గ్రంథములు బౌద్ధమత మరియు జైనమత తత్వ సంఘర్షణలను విపులముగా వివరించుచున్నవి. శైవ సిద్ధాంత గ్రంథములలో ఒకటైన 'శివజ్ఞాన సిద్ధాంతియార్'లో 'పరపక్కమ్' పేరుతో ఒక ప్రత్యేక విభాగము ఉన్నది. అది బౌద్ధ మరియు జైన వాదములను పూర్తిగా వ్యతిరేకించుచున్నది. భక్తి సాహిత్యములు మరియు వేదాంతవేత్తలను గురించిన గ్రంథములు, సంఘర్షణ ఏర్పడిన సంఘటనలను మరియు ఇతర మతస్థులు ఓడింపబడుటను గూర్చి వివరించుచున్నవి. అటువంటి సంఘర్షణలు చివరిలో హింసాత్మకముగా మారి అనేక మంది సన్యాసులు భూస్థాపితము చేయబడుటతో ముగిసినవి అని శిలాశాసనములు తెలియజేయుచున్నవి.

తాత్విక సంబంధమైన వాదనలు ఒక వైపు జరిగినను, భక్తి ఉద్యమము రాజుల ఆదరణ కలిగియున్నందువలన బౌద్ధ మరియు జైనమతములు ఓటమిని చవిచూసెను. (పతనమునకు దారి తీసెను) 11వ శతాబ్దములో ఈ రెండు మతములు పూర్తిగా పతనము చెందినవి. బౌద్ధమతము తమిళనాడు నుండియు మరియు భారతదేశము నుండియు పూర్తిగా తుడిచిపెట్టుకు పోయినను, తమిళ భాష మాట్లాడు జైనులు తమిళనాడులోని కొన్ని ప్రాంతములలో జీవనము కొనసాగించుచున్నారు. జైన మరియు బౌద్ధ దేవాలయములు మరియు పుణ్య క్షేత్రములు అనేకముగా ధ్వంసము చేయబడినవి, మరియు ఉపయోగకరములేనివిగా మారినవి. అనేక కళాఖండములు నిర్లక్ష్యము చేయబడినవి, మరియు విధ్వంసము చేయబడినవి. నేటికీ తమిళనాడు యొక్క అనేక ప్రాంతములలో తలభాగము ధ్వంసము చేయబడిన బుద్ధుడు మరియు జైన తీర్థంకరుల శిల్పములను చూడవచ్చును.

ఈవిధముగా వున్నప్పటికీ వైదిక మతము మరియు ఇతర మతములు పరస్పరము తమ భావనలను తెలియజేసుకొనినవి. బౌద్ధ మరియు జైనమతముల ప్రధాన సిద్ధాంతమయిన త్యాగమును శైవ మరియు వైష్ణవ మతములు కూడా అంగీకరించినవి. బౌద్ధము మరియు వైష్ణవము అను రెండు మతములు సరళత్వము మరియు ప్రాపంచిక సుఖాలను త్యజించుటను ప్రతిపాదించగా భక్తి ఉద్యమము, ఉత్సవములు మరియు పండుగల పేరుతో జీవితమును కొనియాడినది. శాఖాహారము, అహింస మొదలగు ఉన్నతమైన విలువలు పరస్పర ప్రభావ ఫలితముగా ఏర్పడి ఉండవచ్చును. ఇతర మతములు ఉత్తర భారతదేశ భాషయైన ప్రాకృతిక భాషను ఉపయోగించినందుకు ప్రతిస్పందనగా తమిళ భాషకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడినది. బౌద్ధ మరియు జైనమతములకు భిన్నముగా భక్తి ఉద్యమ ప్రభోదకులు శివుడు మరియు విష్ణువును శరణు వేడుటను మూలముగా విధిరాతను జయించవచ్చునని తెలిపిరి.

బౌద్ధ మరియు జైనమతములతో ఏర్పడిన సంఘర్షణల ఫలితముగా వైదిక మతములు కొన్ని మార్పులకు లోనైనవి.

13.2 ఉత్తర భారతదేశములో భక్తి ఉద్యమము యొక్క వ్యాప్తి

దక్షిణ భారతదేశములో భక్తి ఉద్యమము యొక్క కీర్తి ఉచ్చస్థితికి చేరినపుడు భక్తి సిద్ధాంతము అనునది వైష్ణవ పండితులు మరియు సన్యాసులచే తాత్విక మార్గములోనికి తీసుకుపోబడి వివరించబడినది. రామానుజులు విశిష్టాద్వైతము అను తత్వమును బోధించిరి. అతని యొక్క బోధనలు "పరమాత్మ మరియు జీవాత్మ అనునవి వేర్వేరు కాదు ఒకటే" అను ఆదిశంకరుని అభిప్రాయమును బలపరచెను.

తమిళనాడులో భక్తి ఉద్యమము 7వ శతాబ్దములోనే వర్ధిల్లినను, ఉత్తర భారతదేశములో 15వ శతాబ్దములో మాత్రమే పూర్తిగా వ్యాపించినది. ఈ కాలములో అధిక సంఖ్యలో భక్తి పాటలు రచింపబడినవి. జాతి ఆధారముగా

11th_History_Telugu_Medium_Unit_13.indd 230 28-02-2023 14:35:37

వర్ణీకరణ వెలివేయుట, బహుదేవతారాధన, విగ్రహారాధన మొదలగువాటికి వ్యతిరేకముగా ఉత్తర భారతదేశములో భక్తి ఉద్యమము గళము విప్పినది. మత బోధకులు మూఢనమ్మకములను మరియు అనవసర ఆచారములను విమర్శించిరి. వైష్ణవ భక్తిఉద్యమములో కలిసి దేవుడొక్కడే అను సిద్ధాంతమును నమ్మినవారు ఆనాటి ముఖ్య మతములైన వైదిక మతము మరియు ఇస్లాం మతములనుండి వైదొలగి స్వతంత్ర మార్గమును అవలంభించిరి. ఈ రెండు మతములలోనున్న మూఢ నమ్మకములను మరియు సనాతన ఆచారములను విమర్శించిరి.

టర్కీ దండయాత్రలతో ప్రారంభమైన ఇస్లామియుల రాక వేద పండితులకు మరియు మత గురువులకు పెనుసవాలుగా మారినది. 14వ శతాబ్దము చివరిలో భారతదేశములోని అనేక ప్రాంతములలో ఇస్లాం మతము వ్యాపించినది. అనేక మంది భారతీయులు ఇస్లాంను స్వీకరించిరి. ఇస్లాం, రాజ్య అధికారముతో సమానత్వమును బోధించుటవలన భారతదేశ సమాజములో అట్టడుగు స్థాయిలో వున్న వారిని ఆకర్షించినది.

నూతన రాజకీయ మరియు సాంఘిక పరిస్థితి ప్రధాన మతముల సిద్ధాంతములను అంగీకరించని వారిని ఒక ఉద్యమముగా మార్చినది. ఈ ఉద్యమము జాతి విధానమునకు వ్యతిరేకముగాను వేదములు మరియు పురాణములకు వ్యతిరేకముగాను ఏర్పడినది. సాంస్కృతిక రంగములో కూడా ఈ ఉద్యమము ప్రాంతీయ భాషల అభివృద్ధి మరియు హిందూస్థానీ సంగీత అభివృద్ధి వంటి ప్రభావములను ఏర్పరచినది.

ముస్లీముల రాజకీయ అధికారమునకు వ్యతిరేకముగా భారతీయుల ప్రతిస్పందన వైవిధ్యంగా ఉండెను. ఒక వైపు క్రొత్త మతమునకు వ్యతిరేకముగా ద్వేషము కలిగియున్నను క్రొత్త సవాళ్ళను ఎదుర్కొనుటకు తగినంత బలమును పొందవలెనన్నచో హిందూమతములో సంస్కరణములు చేపట్టవలెనన్న ఉద్దేశము ఏర్పడినది. దీని పర్యావసనముగా కబీరు, గురు నానక్ మరియు రవిదాస్ మొదలగు వారి ఉద్యమములు ఉద్భవించినవి.

13.3 సూఫియిజం యొక్క ప్రభావము (Impact of Sufism)

హిందూమతములో ఉద్భవించిన భక్తి ఉద్యమమువలే, ఇస్లాం మతములో సూఫియిజం అదే విధమైన అభిప్రాయములను కలిగి వుండినది. సూఫీ, వాలీ, దర్వేష్, ఫకీర్ మొదలగు పేర్లు ఇస్లాం సన్యాసులను సూచించును. వీరు ధ్యానము, యోగశిక్షణ, మోక్షము, త్యాగము మొదలగు వాటి మూలముగా అంతర్‌దృష్టిని పెంచి, దైవ స్థితిని పొందిరి. 12వ శతాబ్దములో ముస్లీముల సామాజిక జీవనములో సూఫియిజం ప్రభావమును చూపిన శక్తిగా అవతరించినది.

సూఫియిజం ఇస్లాం మతపు అంతర్గత లేక నిగూఢమైన మరియు ఆధ్యాత్మిక కోణమును సూచించుచున్నది. మతము, సామాజిక వ్యత్యాసములు వంటి ఎల్లలను దాటి సూఫీలు యావత్తు మానవ సమాజము అభివృద్ధికి కృషి చేసిరి. తత్వజ్ఞానులైన వీరు తమ ఉదారవాదమునకుగాను పెద్ద గుర్తింపును పొందిరి. దేవుడు అన్నింటికంటే ఉన్నతమైన సౌందర్యమని సూఫీలు అభిప్రాయపడిరి. ఆ సౌందర్యమును చూసి ఆశ్చర్యపడవలెను దానిని తలచుకొని ఆనందపడవలెను, పూర్తి గమనమును దేవుని మీద ఉంచవలెను అని వీరు బోధించిరి. వీరు దేవుని 'మస్క్' (ప్రియమైనవాడు) అనియు, తమను (సూఫీలను) ఆషిక్‌లు (ప్రేమికులు) అనియు విశ్వసించిరి. తరువాతి కాలములో సూఫీలు అనేక వర్గములుగా విడిపోయిరి. శిష్టి, సురవార్ధీ, క్వాడ్రియా, నస్‌పన్‌దీ మొదలగునవి ఇందులో ముఖ్యమైన వర్గములు అగును.

సూఫియిజం నగర ప్రాంతములోను మరియు గ్రామీణ ప్రాంతములలోను వేళ్ళూరినది. ఇది ప్రజల మీద సాంఘిక, రాజకీయ మరియు సాంస్కృతిక ప్రభావమును చూపినది. సూఫియిజం అన్ని విధములైన మత సంప్రదాయములను, సాంప్రదాయవాదమును మరియు కపటత్వమును వ్యతిరేకించింది. ఈ మతం ఆధ్యాత్మిక చింతన మాత్రమే లక్ష్యముగా గల ఒక నూతన ప్రపంచమును సృష్టించవలెనన్న ఆసక్తిని కలిగియుండెను. రాజకీయ అధికారము కొరకు పోరాడుటయే ఉద్దేశముగా నున్న పరిస్థితిలో యుద్ధముల వలనను, పోటీ

11th_History_Telugu_Medium_Unit_13.indd 231 28-02-2023 14:35:38

వలనను దిగజారిన పరిస్థితుల్లో సూఫీలు శాంతిని మరియు సామరస్యమును పెంపొందించుటకు కృషి చేసిరి. సూఫీల యొక్క గొప్ప భాగస్వామ్యము వలన హిందువులకు మరియు ముస్లిములకు మధ్యగల ద్వేషాభావము తొలగింపబడి, వారి మధ్య సహోదర భావము మరియు ఐకమత్యము పెంపొందించబడినవి.

13.4 భక్తి ఉద్యమము యొక్క విశిష్ట లక్షణములు

1. భక్తి ఉద్యమ సంస్కర్తలు భగవంతుకొక్కడే అను సిద్ధాంతమును బోధించిరి.
2. జనన మరణ చక్రము నుండి విడుదల పొందవచ్చునని నమ్మిరి. దేవుని మీద అపార భక్తి మరియు విశ్వాసము కలిగియుండుట మూలముగా ముక్తి పొందవచ్చునని అభిప్రాయపడిరి.
3 దేవుని యొక్క అనుగ్రహము పొందుటకు స్వీయ శరణాగతి అవసరమని వక్కాణించిరి.
4. గురువు అనునతడు మార్గదర్శిగాను, ఉపదేశకునిగాను నడుచుకొనవలెను.
5. సార్వత్రిక సోదర భావము అను సిద్ధాంతమును బోధించిరి.
6. విగ్రహారాధనను విమర్శించిరి.
7. గాఢమైన భక్తితో పాటలు పాడవలెనని నొక్కి చెప్పిరి.
8. మానవులతో సహా సమస్త జీవరాశులు దేవుని బిడ్డలే అని వాదించిరి. పుట్టుక ఆధారముగా ప్రజలను విభజించు కులవిధానమును ఖండించిరి.
9. ఆచారములు, సాంప్రదాయములు, తీర్థయాత్రలు మరియు వ్రతములను ఖండించిరి.
10. వీరు ఏ భాషను కూడా పవిత్ర భాషగా పరిగణించలేదు. ప్రజలు మాట్లాడు భాషలోనే పాటలను సంకలనము చేసిరి.

13.5 భక్తి ఉద్యమ ప్రతిపాదకులు

కబీరు

కబీరు మధ్యయుగపు భారతదేశము యొక్క మిక్కిలి ప్రసిద్ధిగాంచిన సాంస్కృతిక వ్యక్తిగా పరిగణింపబడుచున్నారు. పవిత్రముగా పరిగణింపబడు ఆచారములను ఇతని యొక్క పాటలు ప్రశ్నించినవి. ఇవి ఆచారములు, సాంప్రదాయములను ఎగతాళి చేసి భగవంతుడు అన్ని చోట్ల వ్యాపించియున్నాడు అను అభిప్రాయమును వెల్లడించినవి. ఇతని బోధనలకు ఆకర్షితులైన ప్రజలు ఇతనిని అనుసరించారు. అతని జీవితమును గురించి అతి కొద్ది సమాచారమే లభ్యమగుచున్నది. నేతపని చేయు కుటుంబమునకు చెందిన ఇతను రామానందుని శిష్యునిగా అతని నుండి వేదాంత తత్త్వమును అభ్యసించెనని చెప్పబడుచున్నది. ప్రసిద్ధి చెందిన "టస్కిరా – ఇ – ఆలియా–ఇ–హింద్" (ముస్లిం సన్యాసుల జీవితములు) అను గ్రంథము ప్రకారము ఇతడు సూఫీ సన్యాసి అయిన "షేక్–తకీ" అనునతని యొక్క శిష్యుడని తెలియుచున్నది. ఉదార మత విశ్వాసము కలిగిన కబీరు హిందూ మరియు ఇస్లాం మతములలో యున్న వర్గ వాదనలను, సంకుచిత స్వభావమును వ్యతిరేకించెను. హిందూ సమాజములోని అణగారిన వర్గములకు చెందిన ప్రజలు అతని బోధనలకు ఆకర్షితులైరి. ఇతను విగ్రహారాధన, బహు దేవతారాధన, కులవాదము మొదలగు వాటిని వదలి వేయమని కోరెను. అదే సమయములో ఇస్లాం మతములోని సంప్రదాయములను కఠినముగా విమర్శించెను. భగవంతుని మీద నిజమైన భక్తి కలిగియున్న అతడు హిందువులను మరియు ముస్లిములను విభజించు అడ్డంకులను తొలగించుటకు ప్రయత్నించెను. భగవంతుని చేరుటకు అతడు కనుగొన్న మార్గము క్రింది స్థాయిలో ఉన్న వారికిని మరియు పై స్థాయిలో ఉన్నవారికిని తగినదిగా ఉండినది. ఇతని పాటలు నేటి వరకు భారతదేశములో అనేక ప్రాంతములలో గానము చేయబడుచున్నవి.


కబీరు

రవిదాస్ (Ravidas)

రవిదాస్ 15, 16వ శతాబ్దముల యొక్క భక్తి ఉద్యమమునకు చెందిన కవి మరియు సన్యాసి. పంజాబు, రాజస్థాన్ మహారాష్ట్ర, మధ్యప్రదేశ్

11th_History_Telugu_Medium_Unit_13.indd 232 28-02-2023 14:35:38

ప్రాంతములకుచెందినప్రజలచే గురువుగా పూజింపబడెను. ఇతనిచే రచింపబడిన భక్తి పాటలు భక్తి ఉద్యమము మీద శాశ్వతమైన ప్రభావమును చూపించినవి. రవిదాస్ మొక్క జీవితమును గూర్చి ఖచ్చితమైన సమాచారము లేదు. లభించిన సమాచారములో కూడా స్పష్టత లేదు. అనేక చరిత్రకారులు ఇతడు తోలు పదును చేయు కుటుంబమునకు చెందినవాడని తెలియజేసిరి. ఇతడు భక్తి ఉద్యమ సన్యాసి మరియు పండితుడైన రామానందుని శిష్యులలో ఒకడు. సిక్కుల మత గ్రంథములలో రవిదాస్ యొక్క పాటలు ప్రత్యేక స్థానమును పొందియున్నవి. జాతి ఆధారముగా సామాజిక విభజన మరియు లింగ భేదము మొదలగువాటికి వ్యతిరేకముగా రవిదాస్ ఉపన్యసించిరి. ఆధ్యాత్మిక స్వేచ్ఛ పొందు ప్రయత్నములో ఐకమత్యమును ప్రచారము చేసెను.



రవిదాస్

గురు నానక్ (1469–1539)

గురు నానక్ అతి పెద్ద సంస్థ యొక్క ప్రభావము గల సన్యాసి అగును. అతనిచే స్థాపించబడిన సిక్కు మతము నిస్సందేహమైన సమకాలికరణ ప్రభావమును చూపించుచున్నది. దేవుడొక్కడే అను సిద్ధాంతమును కలిగిన సిక్కు మతము భగవంతుడొక్కడే అను అభిప్రాయమును మరియు క్రమశిక్షణ విలువలను తప్పకుండా పాటించవలెనని నొక్కి చెప్పుచున్నది. 2వ శతాబ్దములో 10 మంది సిక్కు గురువుల నాయకత్వములో సిక్కు మతము పంజాబు అంతటా వ్యాపించి, అధిక సంఖ్యలో ప్రజలను ఆకర్షించినది. సిక్కు మత బోధన, బలమైన సామాజిక చైతన్యమును ఏర్పరచినది. ఆ కాలములో నెలకొన్న రాజకీయ పరిస్థితుల వలన మొఘలు సామ్రాజ్యముతో సంఘర్షణలు ఏర్పడి, అణచివేతకు గురియై చివరికి గురువుల ప్రాణత్యాగముతో ముగిసింది. సిక్కు మత చివరి గురువు 'గురుగోవింద్ సింగ్'. అతని తరువాత గ్రంథ సాహెబ్ (పవిత్ర గ్రంథము) గురువుగా పరిగణింపబడినది.



గురు నానక్

గురు నానక్ బోధనలు 'ఆది గ్రంథము' అగును. ఇతర సిక్కు మత గురువుల బోధనలు మరియు రామానందుడు, చైతన్యుడు, నామదేవుడు, కబీరు, షేక్ ఫరీద్ వంటి భక్తి ఉద్యమ కవులు మరియు సూఫీ సన్యాసుల యొక్క బోధనలు 'ఆదిగ్రంథము'తో కలిసి 'గురు గ్రంథ సాహెబ్' అని పిలువబడుచున్నది.

చైతన్యుడు (1485–1533)

బెంగాలుకు చెందిన చైతన్యుడు భక్తి ఉద్యమము యొక్క ఒక ప్రత్యేక స్థాయికి ప్రాతినిధ్యము వహించెను. కబీరు మరియు అతని తరువాత వచ్చిన భక్తి ఉద్యమ సన్యాసుల బోధనలకు ఇతని బోధనలు భిన్నముగా వుండెను. అన్ని వ్యత్యాసములను తొలగించి, భగవంతుని అర్థము చేసుకొనుటకు ప్రజలను సమన్వయపరచిన కబీరు వలె కాకుండా చైతన్యుడు ఇతర దేవతల కంటే కృష్ణుడు ఉన్నతమైనవాడని నమ్మెను. మరో విధముగా చెప్పాలంటే చైతన్యుని ఉద్యమము ఒక సమకాళీకరణ ఉద్యమము కాదు, ఇది ఒక పునరుజ్జీవన ఉద్యమము అగును. ఇది విష్ణువు యొక్క అనేక అవతారములలో పరవశము చెందించు కృష్ణుని ఆరాధనకు మరలుట అగును.



చైతన్యుడు

బెంగాలు వైష్ణవులు హిందూ మతమును సంస్కరించుటకు ప్రయత్నించలేదు. దానికి బదులుగా కృష్ణుని మీద భక్తి కలుగునట్లు చేసిరి. అయినను చైతన్యునికి అనేక వర్గముల నుండి శిష్యులు తయారైరి. చైతన్యుడు సమూహ భజనలలో భజన పాటలు పాడుతూ, పరవశించే నాట్యము చేయు అలవాటును పెంపొందించెను. అతని యొక్క ఉద్యమము బెంగాల్‌లోను, ఒడిస్సాలోను ప్రసిద్ధి చెందినది.

నామదేవుడు (Namadeva)

మహారాష్ట్రలోని సతారా జిల్లాలో నరస్‌వామణి అను గ్రామములో ఒక దర్జీకి కుమారుడిగా జన్మించిన నామదేవుడు, జ్ఞానదేవుడు అనే సాధువుచే ప్రభావితమై భక్తి ఉద్యమములో పాలుపంచుకొనెను.



నామదేవుడు

11th_History_Telugu_Medium_Unit_13.indd 233 28-02-2023 14:35:38

పండరీపురములోనున్న విఠలుని (విష్ణు అవతారము) మీద అపారమైన భక్తిని కలిగిన నామదేవుడు తన శిష్యులతో అధిక సమయమును దైవారాధనలోను, తానే రచించిన పాటలను పాడుటలోను గడిపెను. మరాఠి మరియు హిందీ భాషలలో 'అబంగ' (మహారాష్ట్రకు చెందిన హిందూమత గురువులు భగవంతుని స్తుతిస్తూ రచించిన పాటలు) అని పిలువబడు పాటలను రచించెను. అతడు పంజాబు వరకు ప్రయాణము సాగించెను. పంజాబులోను అతని బోధనలు చాలా ప్రసిద్ధి చెందినవి. తదుపరి అవి 'గురు గ్రంథము'లో చేర్చబడినవి. "సంపూర్ణమైన మనస్సుతో భగవంతుని ప్రార్థించండి. మతమునకు అనుగుణముగా జీవించండి. దృఢమైన భక్తితో సర్వస్వము భగవంతునికి అర్పించండి" అనునవే అతని యొక్క బోధనల సందేశములోని సారాంశమగును.

రామానందుడు (1400-1470)

చైతన్యుడుమధ్వాచార్యుల యొక్క (వేదాంతములో ద్వైత సిద్ధాంతమును బోధించినవారు) తత్వ పాఠశాలకు చెందిన వారు. రామానందుడు రామానుజుని యొక్క సిద్ధాంతములను అనుసరించెను. ప్రయాగ (అలహాబాద్) లో జన్మించిన రామానందుడు కాశీలో హిందూ మతతత్వములో ఉన్నత విద్యను అభ్యసించి రామానుజుని పాఠశాలలో అధ్యాపకునిగా నియమింపబడెను. ఉత్తర భారతదేశములోని పవిత్ర స్థలములను సందర్శించిన ఇతడు వైష్ణవమును బోధించెను. "రాముడు మరియు సీత మీద భక్తి కలిగియుండుట" అను తానే ఏర్పరచిన సిద్ధాంతము ఆధారముగా వైష్ణవ మతములో విప్లవాత్మక మార్పులను పరిచయము చేసెను. "దేవుని ముందు అందరు సమానమే" అను సిద్ధాంతమును బోధించెను. కుల వ్యవస్థను నిరాకరించిన ఇతడు ముఖ్యముగా హిందూ మతము యొక్క సంరక్షకులు అని పిలువబడు బ్రాహ్మణుల ఆధిక్యతను వ్యతిరేకించెను. సమాజములోని అట్టడుగు వర్గ ప్రజలు ఇతనిని అనుసరించిరి. రవిదాస్, కబీరు మరియు ఇద్దరు మహిళలు ఇతని యొక్క 12 మంది శిష్యుల పట్టికలో స్థానమును పొందియున్నారు. ప్రాంతీయ భాషయైన హిందీలో తన సిద్ధాంతములను బోధించిన వారిలో మొట్టమొదటి వారు రామానందులే అగుదురు. దీని కారణముగానే అన్ని వర్గముల ప్రజలకు సుపరిచితులైరి. ఇతని యొక్క శిష్యులు మితవాదులు మరియు విప్లవవాదులు అను రెండు వర్గములుగా విడిపోయిరి.


రామానందుడు

మీరాబాయి (Mirabai (1498-1546)

మీరాబాయి రాజస్థాన్‌లోని 'మేర్తా' జిల్లాలో గల 'కుడ్' అను గ్రామములో జన్మించెను. ఈమె జోద్‌పూర్ సామ్రాజ్యమును స్థాపించిన 'రాణా జోదాజి' (Rana Jodhaji) యొక్క ముని మనువరాలు. ఈమె మేవార్ రాజైన రాణాసంగా యొక్క కుమారుడైన బోజరాజును వివాహమాడెను. కృష్ణుని యొక్క పరమ భక్తురాలుగా మారిన ఆమె రాజ భవనము వదలి, 'ప్రేమయే భగవంతుని చేరుటకు మార్గము' అని బోధించు భజన పాటలను పాడుటకు ప్రారంభించెను. భగవంతుని కృష్ణుని రూపములో ఆరాధించవలెననియు జననము, పేదరికము, వయస్సు మరియు లింగము మొదలగువాటి ఆధారముగా కృష్ణుని యొక్క కృప అందరికీ లభించవలెనని బోధించెను. ఆమె యొక్క భక్తి పాటలు మరియు సాహిత్యము గొప్ప సాంస్కృతిక వారసత్వమును కలిగియున్నవి. ఆమె యొక్క బోధనలు దైవ ఆరాధన యొక్క సారాంశమును ప్రతి ఇంటికి తీసుకొని పోయినది.


మీరాబాయి

సూర్ దాస్ (Sur Das)

అక్బరు ఆస్థానములో స్థానము పొందియుండిన సూర్ దాస్ ఆగ్రా యొక్క అంధగాయకుడు అని పిలువబడెను. సూర్ దాస్ ఢిల్లీ సుల్తానుల కాలమునకు చెందిన వైష్ణవ మత బోధకుడైన వల్లభాచార్యుని యొక్క శిష్యుడని విశ్వసించబడుచున్నది. వల్లభాచార్యుని యొక్క 'పుష్టిమార్గ' (దయ యొక్క మార్గమును) ఇతడు స్థాపించెను. సూర్ దాస్ ప్రేమ అనే మతమును ఒక ప్రత్యేక భగవంతుని మీద భక్తి కలిగి వుండుటను

11th_History_Telugu_Medium_Unit_13.indd 234 28-02-2023 14:35:38

బోధించెను. ఇతను కృష్ణ భగవానుని గురించి హిందీ భాషలో ఉత్తేజపూరితమైన పాటలను రచించెను సూర్ దాస్ యొక్క కవితలలో కృష్ణుని యొక్క 'బాలలీల' ఒక గొప్ప కవితగా పరిగణించబడినది. అతనికి కృష్ణుడే భగవంతుడయ్యెను. అతనికి సంబంధించినంత వరకు ప్రేమ అనునది ఉత్తేజపూరితమైన మూల పదార్థమగును. బృందావనములో కృష్ణుని మీద గోపికలు కలిగియున్న అపారమైన ప్రేమను ఇది ప్రతిబింబించుచున్నది అని చెప్పెను. గోపికలు వ్యక్తపరచిన ప్రేమ యొక్క గాఢత అనునది ఒక పరమాత్మ మీద జీవాత్మ కలిగి వున్న సహజమైన ఆకర్షణ యొక్క వ్యక్తీకరణ అని చెప్పెను సూర్ సాగర్, సూర్ సరావళి, సాహిత్యలహరి మొదలగునవి ఇతని ప్రసిద్ధ చెందిన రచనలు. ఇతని యొక్క గొప్ప రచనయైన 'సూర్ సాగర్' లేదా 'సూర్ సముద్రం' అనునది కృష్ణుని యొక్క జననమునుండి మధురకు వెళ్ళు వరకు గల కథలను కలిగియున్నది.



సూర్ దాస్

తుకారాం

తుకారాం 1608వ సం॥ మహారాష్ట్రలోని పూణెకు సమీపమున ఒక గ్రామములో జన్మించెను. ఇతడు ఛత్రపతి శివాజి, ఏకానాథ్, రామదాసు మొదలగువారికి సమకాలికుడు. ప్రారంభములో ఒక వర్తకునిగా వున్న ఇతుడు తరువాత తనకు ఇష్టదైవమైన పండరీపూర్ విఠలునిని స్తుతిస్తూ పాటలు పాడుటలో కాలమును గడిపెను.



తుకారాం

తుకారాం దేవుడు 'నిరకారుడు' అని నమ్మెను. అతనికి సంబంధించినంత వరకు ప్రాపంచిక కార్యకలాపములలో ఆధ్యాత్మికానందము పొందుటకు వీలుకాదు అని తెలిపెను. వైదిక త్యాగములు, వేడుకలు, తీర్థయాత్రలు, విగ్రహారాధన మొదలగువాటిని నిరాకరించెను. దైవ భక్తి, క్షమాగుణము, మనశ్శాంతి మొదలగువాటిని గూర్చి బోధించెను. సమానత్యము మరియు సోదర భావము అను సందేశమును వ్యాప్తి చేసెను. హిందూ ముస్లిముల ఐక్యతకు పాటుపడెను. ఇతడు తన 'అబంగ' పాటలను మరాఠీ భాషలో రచించెను.

13.6 భక్తి ఉద్యమ ప్రభావము (Impact of the Bhakti Movement)

ముక్తి అనునది వర్ణాశ్రమ ధర్మము ప్రకారము మొదటి మూడు జాతులకు చెందిన ప్రజలకు మాత్రమే చెందినది అను నమ్మకమును మార్చి, అది అందరికీ చెందినది అనే అభిప్రాయమును ముందుంచినది. భక్తి ఉద్యమము స్త్రీలకు మరియు సమాజములోని అట్టడుగు వర్గ ప్రజలకు ఆధ్యాత్మిక మోక్షము కొరకు దారి చూపినది. ప్రాంతీయ భాషలలో రచించబడిన భక్తి సాహిత్యముల సంఖ్య పెరిగినది. భక్తి ఉద్యమమునకు చెందిన సాధువులు తత్త్వ జ్ఞాన రంగములో విరాజిల్లి, ద్వైతము, అద్వైతము అను తత్త్వ సిద్ధాంతములకు అందించిరి. ఆ కాలములోని ప్రాంతీయ అలవాట్లు అయిన సామూహిక భజనలు, పండుగలు, వేడుకలు జరుపుట, తీర్థయాత్రలకు వెళ్ళుట, శైవ మరియు వైష్ణవ ఆచారాలు చేయుట మొదలగునవి నేటికినీ అమలులో నున్నవి.

సారాంశము

- సనాతన వైదిక మతము యొక్క అధికారమును బౌద్ధ మరియు జైనమతములు ఏ విధముగా వ్యతిరేకించినవి అను విషయము, మరియు మతము ఏ విధముగా మరియు జాతి లేక లింగ భేదములు లేకుండా అందరికీ చెందినవిగా మార్చబడినది అను విషయము వివరింపబడినది.
- శైవులు, రాజుల మద్దతుతో జైనులు మరియు బౌద్దులను పీడించిన విధానము చర్చించబడినది.
- బౌద్ధ మరియు జైనమతములతో సంఘర్షణలు ఏర్పడినపుడు వైదిక మతములో ఏర్పడిన మార్పులు వివరించబడినవి.
- ఉత్తర భారతదేశములో భక్తి ఉద్యమ వ్యాప్తి మరియు దాని యొక్క విశిష్ట లక్షణములు పరిశీలించబడినవి.

11th_History_Telugu_Medium_Unit_13.indd 235 28-02-2023 14:35:39

- సూఫియిజం ఇస్లాం మతము మీద చూపించిన ప్రభావము. ఒకే దేవుడు అను తత్త్వము కలిగిన మతములు ముఖ్యముగా సిక్కు మతము ఉద్భవించుటలో అది చూపించిన ప్రభావము మొదలగునవి వివరించబడియున్నవి.
- ఉత్తర భారతదేశములో భక్తి ఉద్యమమును ప్రబోధించిన వారి గురించి మరియు చేపట్టిన చర్యల ప్రభావము గురించి వివరించబడినది.

మూల్యాంకనము

GFKCE

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. హిందూమతమునకు అద్వైత సిద్ధాంతమును అందించినవారు ----------

   అ) ఆదిశంకరుడు ఆ) రామానుజుడు

   ఇ) రామానందుడు ఈ) చైతన్యుడు.

2. సనాతన వైదిక శాఖలకు మరియు శ్రమణ శాఖలకు మధ్య ఏర్పడిన సంఘర్షణలను గూర్చి సూచించినది ----------

   అ) రామాయణము

   ఆ) భాగవత పురాణము

   ఇ) పౌరాణిక గ్రంథాలు

   ఈ) బాల లీల

3. కూన్ పాండియన్ అని పిలువబడినవారు -------

   అ) మొదటి మహేంద్రవర్మ

   ఆ) మారవర్మన్ అరికేసరి

   ఇ) నరసింహ వర్మ

   ఈ) సుందర పాండ్యన్.

4. జైనుడిగా ఉన్నప్పుడు అప్పర్ ---------- అని పిలువబడెను.

   అ) హరి సేనుడు ఆ) తీర్థంకరుడు

   ఇ) శివజ్ఞాన సిద్ధియార్ ఈ) ధర్మ సేనుడు

5. ఫకీరు అని పిలువబడువారు ----------

   అ) ముస్లీం సన్యాసి ఆ) బౌద్ధ సన్యాసి

   ఇ) హిందూ సన్యాసి ఈ) సిక్కు గురువు

6. మాధవాచార్యులు ---------- తత్త్వ పాఠశాలకు చెందినవారు.

   అ) ద్వైతము ఆ) అద్వైతము

   ఇ) విశిష్టాద్వైతము ఈ) పుష్టి మార్గము

7. రామానందుని శిష్యుడు ----------

   అ) చైతన్యుడు ఆ) మీరాబాయి

   ఇ) గురు నానక్ ఈ) కబీరు

8. మొట్టమొదట హిందీ భాషలో తన మత తత్త్వ ప్రచారమును చేపట్టినవారు ----- .

   అ) రవిదాస్ ఆ) రామానందుడు

   ఇ) కబీరు ఈ) నామ దేవుడు.

9. అక్బరు ఆస్థానములో ఆగ్రా యొక్క అంధగాయకుడు అని పిలువబడిన వారు -------

   అ) సూర్ దాస్ ఆ) తుకారామ్

   ఇ) రామానందుడు ఈ) మీరాబాయి

10. మరాఠ రాజైన శివాజీకి సమకాలికుడు ---------

    అ) రామానందుడు ఆ) మీరాబాయి

    ఇ) సూర్ దాస్ ఈ) తుకారామ్.

11 సరియైన కథనమును ఎన్నుకొనుము.

   అ) ప్రారంభములో శైవునిగా ఉన్న అప్పర్ తన సోదరి ప్రభావముచే శైవమతము నుండి జైనమతమునకు మారెను.

   ఆ) సూఫీలు భగవంతుని సుందరమైన శిఖరమని అభిప్రాయపడిరి.

   ఇ) రామ భక్తిని ప్రచారము చేయుట ద్వారా బెంగాలు వైష్ణవులు హిందుమతమును సంస్కరించుటకు ప్రయత్నించిరి.

   ఈ) బౌద్ధమత గ్రంథములలో రవిదాస్ యొక్క పాటలు స్థానము పొందియున్నవి.

11th_History_Telugu_Medium_Unit_13.indd 236 28-02-2023 14:35:39

12. **కథనము (A):** మత సంస్కర్తలు భగవంతుడు ఒక్కడే అను సిద్ధాంతమును బోధించిరి.
కారణము (R): వారు విగ్రహారాధనను వ్యతిరేకించిరి.

(అ) కథనము సరి, కారణము కథనమునకు సరియైన వివరణ ఇచ్చుట లేదు.

(ఆ) కథనము తప్పు, కారణము తప్పు.

(ఇ) కథనము సరి, కారణము కథనమునకైన సరియైన వివరణ.

(ఈ) కథనము తప్పు, కారణము సరి.

13. జతపరచుము.

(i) కబీరు	–	1. సాహిత్య లహరి
(ii) సూర్ దాస్	–	2. షేక్ తాఖీ
(iii) సూఫియిజం	–	3. సంబందర్
(iv) కూన్ పాండియన్	–	4. నేతపనివారు.

అ) 2,3,4,1 ఆ) 4.1, 2, 3

ఇ) 2,4, 3, 1. ఈ) 3, 4, 2, 1.

II. క్లుప్తముగా జవాబులిమ్ము:

1. భక్తి ఉద్యమమునకు రామానుజుడు చేసిన సేవ లేవి?
2. భక్తి ఉద్యమములో రవిదాస్ యొక్క పాత్ర గురించి నీకేమి తెలియును?
3. రామానందుని బోధనలేవి?
4. మీరాబాయి యొక్క భక్తి పాటలు మరియు సాహిత్యము గొప్ప సాంస్కృతిక వారసత్వమును కలిగియున్నవి వివరించుము.
5. ఇస్లాం మతము మీద హిందూ సాధువులకు గల రెండు విభిన్న వైఖరులను తెలుపుము.

III. సంక్షిప్తముగా సమాధానములు వ్రాయుము.

1. దక్షిణ భారతదేశము మత పునరుజ్జీవన గృహముగా వెలసినది. వివరించుము.
2. సూర్ దాస్ మరియు తుకారాం యొక్క బోధనలను విశ్లేషించుము.
3. కబీరు యొక్క బోధనలను వివరింపుము.
4. కబీర్ కంటే చైతన్యుడు ఏ విధముగా భిన్నమైనవాడు?
5. భక్తి ఉద్యమము యొక్క ప్రభావములను వివరింపుము.

IV. వివరముగా జవాబులు వ్రాయుము

1. సూఫీయిజం యొక్క ప్రభావమును గురించి వివరించుము.
2. భక్తి ఉద్యమ విశిష్ట లక్షణములను జాబితా పరుచుము.

కృత్యము

1. కబీర్ జీవిత చరిత్ర గురించిన ముఖ్య ఘట్టములను తయారు చేయుము.
2. సంగీతము మరియు కళల మీద భక్తి ఉద్యమము ఏర్పరచిన ప్రభావమును తెలుపుము.

నియోజనాలు

1. భక్తి ఉద్యమ సన్యాసుల చిత్రములను సేకరించి ఒక ఆల్బమ్ తయారు చేయుము.
2. తమిళనాడులో భక్తి ఉద్యమ సాధువులు జన్మించిన ప్రదేశములను సందర్శించి, వారు సేవ చేసిన దేవాలయముల స్థలపురాణములను గురించి సమాచారమును సేకరించుము.

పరిశీలనా గ్రంథాలు

1. S. Krishnasawamy Aiyangar, *Some Contributions of South India to Indian Culture*, University of Calcutta, 1923.
2. R. Champakalakshmi, *Religion, Tradition and Ideology*, Oxford University Press, 2011.
3. Noboru Karashima, *A Concise History of South India*, Oxford University Press, 2014.
4. S.A.A. Rizvi, *Wonder That Was India II*, Picador India, 2005.

11th_History_Telugu_Medium_Unit_13.indd 237 28-02-2023 14:35:39

పదకోశము

Syncretism	Amalgamation of different religious and cultures	సాంస్కృతిక సమ్మేళనం
Hagiographical	Excessive flattering account about the lives of saints	సాధువుల జీవితములను తెలియజేయు పురాణాలు
Intuitive	Feeling to be true even without conscious reasoning	అంతర్ దృష్టి
Bard	Poet	కవి పండితుడు.
Sublimate	Purify	పవిత్రము చేయు
Pervasiveness	Presence felt throughout a place or thing	అంతటా వ్యాపించిన (సర్వాంతర్యామి)
Ecstatic	Joyful, blissful	ఆనందానుభూతి, బ్రహ్మానందము.



అంతర్జాల కృత్యము

సాంస్కృతిక సమ్మేళనం : భారతదేశములో భక్తి ఉద్యమం

ప్రశ్నలు మరియు సమాధానాల ద్వారా సాంఘిక మరియు మత ఉద్యమములను గురించి తెలుసుకొందాం.



సోపానములు

సోపానము 1: ఇవ్వబడిన URL లేదా QR సంకేతమును ఉపయోగించి ఈ కృత్యపు పుటను తెరువుము.

సోపానము 2: సోపానము 2 – “Social Reforms and Religious Movements” అను పుటలో గల ప్రశ్నలకు సమాధానములు ఎన్నుకొనుము.

సోపానము 3: ఎంచుకొనిన సమాధానము సరియైనచో ఆకు పచ్చ రంగు సంకేతము తెరపై కనిపించును.

సోపానము 4: సమాధానము సరికానిచో ‘Show answer’ అను పదమును క్లిక్‌చేసి సమాధానమును తెలుసుకొనుము.

URL:

https://civilserviceaspirants.in/gk/History/Social-reforms-and-religious-movements-1.html

http://www.gyanjosh.com/test/modern-india/socio-religious-movements/0

EKMU1

* చిత్రములు సూచన కొరకు మాత్రమే.

11th_History_Telugu_Medium_Unit_13.indd 238 28-02-2023 14:35:39

అధ్యాయము

14

మొఘలు సామ్రాజ్యము

అభ్యసన లక్ష్యాలు

క్రింది వాటిని గురించి తెలుసుకొనుట.

- భారతదేశములో మొఘలు పరిపాలన స్థాపనం.
- హుమయూన్ అసమర్థతతో పరిపాలనను కొనసాగించలేక పోవుటచే, షేర్ షా ఆధ్వర్యంలో సూర్ వంశ పరిపాలన ఏర్పడుట.
- షేర్ షా యొక్క పరిపాలన సంస్కరణములు
- అక్బర్ పరిపాలన కాలములో మొఘలు సామ్రాజ్య ఏకీకరణ.
- అక్బర్ యొక్క మత మరియు రాజపుత్ర విధానం.
- జహంగీర్ పరిపాలనా ముఖ్యత్వము.
- కళ మరియు వాస్తు శిల్పమునందు షాజహాన్ యొక్క పాత్ర.
- ఔరంగజేబు యొక్క సైనిక విజయములు, అతని విధ్వంసక రాజపుత్ర విధానం, దక్కన్ విధానములు మరియు మరాఠాలకు వ్యతిరేకమైన యుద్ధము.
- మొఘలు పరిపాలన కాలములో భారతదేశం: సాహిత్యము, చిత్రలేఖనము, సంగీతము, వాస్తుశిల్పం, భక్తి ఉద్యమము, సూఫీయిసమ్, సిక్కు మతం, క్రైస్తవ మతం మరియు ఇస్లాం మతాల వ్యాప్తి, వాణిజ్యం, వ్యాపారం, పరిశ్రమ, విజ్ఞాన మరియు సాంకేతిక రంగములో ఏర్పడిన అభివృద్ధి.

పరిచయం

భారతదేశముపై పశ్చిమ మరియు వాయువ్య దిశల నుండి అలెగ్జాండర్ కాలము నుండి ప్రారంభమై పలు శతాబ్దముల వరకు అనేక దండయాత్రలు జరుపడియున్నవి. ఉత్తర భారతదేశములోని పలు ప్రాంతములు ఇండో– గ్రీకులు, శకులు, కుషానులు, ఆఫ్ఘనులు వంటి విదేశీయులచే పరిపాలించబడినవి. మంగోలు చెంగిజ్ ఖాన్, తురుష్కుల తైమూర్ వంటి వారి మార్గదర్శకముతో మొఘలులు భారతదేశములో ఒక సామ్రాజ్యమును ఏర్పరచి మూడు శతాబ్దములకు పైగా పరిపాలించిరి. అయితే, వారందరూ విదేశీ పరిపాలకులుగా పరిగణించబడలేదు, మన దేశమునకు చెందిన రాజవంశస్తులుగానే పరిగణింపబడిరి.

మొఘలు సామ్రాజ్యమును బాబర్ స్థాపించెను. ఈ సామ్రాజ్యము 1526లో పానిపట్ యుద్ధమునందు ఇబ్రహీంలోడిని బాబర్ ఓడించిన తరువాత స్థాపించబడెను. ఈ విధముగా భారతదేశములో ఒక నూతన శతాబ్దము, ఒక నూతన సామ్రాజ్యము ప్రారంభమై 1526 నుండి 1857 వరకు కొనసాగెను. మొఘలు వంశమునకు చెందిన ఆరు ముఖ్య రాజులైన బాబర్, హుమయూన్, అక్బర్, జహంగీర్, షాజహాన్ మరియు ఔరంగజేబు వంటివారు భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర వేశారు. 1707లో ఔరంగజేబు మరణం తరువాత మొఘలు సామ్రాజ్యము క్షీణించసాగింది. అయినను 1707 నుండి 1857 వరకు మొఘలు సామ్రాజ్యము నామమాత్ర సామ్రాజ్యముగా కొనసాగెను. నూట యాభై సంవత్సరముల తరువాత, 1857వ సంవత్సరపు గొప్ప తిరుగుబాటు అనంతరం, రాజకీయ అధికారము బ్రిటీషు యువరాణి వశమైన తరువాత, పరిపాలన మొత్తము బ్రిటిషువారి చేతికి వెళ్ళెను.

మొఘలు సామ్రాజ్య అధికారము ఉన్నత స్థితిలో ఉండిన సమయములో ఆఫ్ఘనిస్థాన్ నుండి బెంగాలు

11th_History_Telugu_Medium_Unit_14.indd 239 28-02-2023 14:35:45

వరకు, కాశ్మీర్ నుండి దక్షిణమున తమిళనాడు వరకు వ్యాపించియుండెను. భారతదేశమంతయూ కేంద్రీకృత (ఒకే విధమైన) పరిపాలన అమరికను మొఘలులు ఏర్పరచిరి. మొఘలులు, ముఖ్యముగా అక్బర్ హిందువులను, మహమ్మదీయులను ఒకే దేశస్థులుగా ఏకీకరించి ఒక సమ్మేళనమైన రాజకీయ పరిపాలన విధానమును ఏర్పాటు చేసెను. ఇంకనూ భారతదేశమును గర్వించు విధముగా గొప్ప కళ, వాస్తుశిల్పం మరియు సాహిత్య వారసత్వాన్ని కూడా విడిచి వెళ్ళారు.

14.1 జహీరుద్దీన్ మహమ్మద్ బాబర్ (1526–1530)


బాబర్

మధ్య ఆసియాలో ఉజ్బెక్స్ (తురుష్క జాతి సమూహము) సఫావిద్‌లు (ఇరాన్ పరిపాలించిన రాజు వంశస్తులు, షియా ముస్లిం తెగను ఆధరించారు) మరియు ఒట్టోమాన్ తురుష్కుల (సున్ని ముస్లిం తెగకు చెందిన వారు) మధ్యలో జరిగిన రాజ్యాధిపత్య పోటీ వలన, సమర్కండ్ రాజైన జహీరుద్దీన్ మహమ్మద్ బాబర్ భవిష్య జీవనోపాధి కోసం వేరే ప్రాంతములను అన్వేషించి వెళ్ళుట అనివార్యమైయ్యెను. చారిత్రాత్మకంగా మధ్య ఆసియా దేశములు పట్టు రహదారి మార్గముగా భారతదేశముతో చేసిన వ్యాపారము, వారు ఇష్టపడి పోవు ప్రదేశము గురించి (భారతదేశం) అవసరమైన సమాచారములను అందించినది. ఒక శతాబ్దమునకు మునుపు తైమూర్ సాధించిన ఘనకార్యాన్ని తాను పునరావృతం చేయాలని కలలుకన్న బాబర్, ఢిల్లీ సుల్తానుల రాజకీయ విచ్ఛిన్నం తరువాత 1526లో ఢిల్లీని రాజధానిగా చేసుకొని మొఘలు సామ్రాజ్యమును స్థాపించడంలో విజయం సాధించాడు.

బాబర్ పదకొండేళ్ళ బాలుడుగా ఉన్నప్పుడు తన తండ్రి నుండి సమర్కండ్‌ను (ప్రస్తుతం ఉజ్బెకిస్తాన్‌లోని ఒక నగరం) వారసత్వముగా పొందెను. అతను శత్రువులచే సింహాసనమును కోల్పోయిననూ వెంటనే దానిని తిరిగి పొందాడు. కానీ, ఇరాన్‌లో శక్తివంతమైన సఫావిద్ సామ్రాజ్యము మధ్య ఆసియాలో ఉజ్బెక్‌లు ఉండినట్లుగా, తాను ఒక గొప్ప సామ్రాజ్యమును ఆగ్నేయములో భారతదేశమునందు స్థాపించగలనని గ్రహించాడు. అతను తైమూర్ వంశమునకు చెందినవాడు కాబట్టి, పంజాబుపై దృష్టి సారించెను. ఎందుకనగా పూర్వము పంజాబులో కొంతభాగము తైమూర్ పాలనలో ఉండెను. 1519 మరియు 1524 మధ్య కాలములో అతను బేర, సియాల్ కోట్, లాహోర్ మొదలగు వాటిపై దండెత్తి హిందూస్తాన్‌ను ఆక్రమించు సంకల్పాన్ని వ్యక్తం చేశాడు. హిందూస్తాన్‌లోని రాజకీయ పరిస్థితులు అతని సాహసోపేత చర్యలకు అనుకూలముగా ఉండెను. కాబుల్ మరియు గజనీలను ఆక్రమించిన బాబర్ సింధూ నదిని దాటి భారతదేశ భూభాగములో ఒక చిన్న సామ్రాజ్యాన్ని ఏర్పరచెను. భారతదేశముపై దండయాత్ర చేయుటకు అనుకూలమైన సమయము దొరికినది. లోడి వంశమునకు చెందిన ఢిల్లీ సుల్తాను ఇబ్రహీంలోడి తన దేశమును విస్తరించడానికి చేసిన ప్రయత్నములు ఆఫ్ఘనులు, రాజపుత్రుల మధ్య అసంతృప్తిని కల్పించెను. భారతదేశముపై దండయాత్ర చేయాల్సిందిగా ఇబ్రహీంలోడి యొక్క ప్రధాన శత్రువు దౌలత్‌ఖాన్‌లోడి, రాజపుత్ర రాజుల కూటమి నాయకుడైన రాణాసంగాచే పంపబడిన రాయబారములను బాబర్ మన్నించెను. బాబర్ భారతదేశముపై దండెత్తినపుడు మొదట తనకు సహాయము చేస్తానని వాగ్దానం చేసి, తరువాత ఉపసంహరించుకొనిన దౌలత్‌ఖాన్‌లోడి యొక్క సైన్యమును లాహోర్‌లో ఓడించెను.

మొదటి పానిపట్టు యుద్ధము (ఏప్రిల్ 21, 1526)

దీని తరువాత బాబర్ లోడిచే పరిపాలించబడిన పంజాబు వైపుకు మరలెను. పలు దండయాత్రల తరువాత బాబర్ ఇబ్రహీంలోడి యొక్క గొప్ప సైన్యమును తక్కువ సంఖ్యగల తన సైనిక దళముతో పానిపట్టు వద్ద ఓడించెను. ఖచ్చితమైన యుద్ధ తంత్రాలను ఉపయోగించి, సైన్య దళములను అమర్చి, ఫిరంగి దళమును (artillery) సమర్థవంతముగా ఉపయోగించడం బాబర్ విజయాలకు కారణమయ్యెను. ఈ విజయము భారతదేశములో నిరంతరముగా స్థిరపడుటకు బాబర్‌కు నమ్మకమును కల్గించెను. బాబర్ ఢిల్లీ మరియు ఆగ్రాలను స్వాధీనం చేసుకున్నప్పటికీ, ఆఫ్ఘనులు మరియు రాజపుత్రులను అణచివేయడం అవసరమయ్యెను.

కాణ్వా యుద్ధము (1527)

తదుపరి బాబర్ రాజస్థాన్, మాళ్వా వంటి ప్రాంతములలో గొప్ప పేరు ప్రతిష్టలు పొందిన

11th_History_Telugu_Medium_Unit_14.indd 240 28-02-2023 14:35:46

సైనిక దళములో ఫిరంగిలను ఉపయోగించుట ఫిరంగిదళము (artillery) అనబడును. వీటిని ఒక ప్రదేశము నుండి మరొక ప్రదేశమునకు తరలింపవచ్చును. సాధారణముగా ఒకరి కంటే ఎక్కువ మందితో వీటిని నిర్వహించవచ్చును. మొట్టమొదట చైనావారిచే ప్రేలుడు మందు కనుగొనబడి సా.శ. 13వ శతాబ్దములో ఐరోపాకు చేరుకొన్నది. ఇది 14వ శతాబ్దపు మధ్య కాలమునుండి తుఫాకులు మరియు ఫిరంగి దళములలో ఉపయోగింపబడెను. బాబర్‌కు ముందు భారతదేశములో జరిగిన యుద్ధాలలో ఫిరంగులను ఉపయోగించినట్లుగా ఆధారములు లేవు.

మేవార్ రాజు చిత్తూరు రాణాసంగతో యుద్ధభూమిలో తలపడాలని నిర్ణయించుకొన్నాడు. అనివార్య సంఘర్షణకు అనుకూలమైన యుద్ధభూమిగా ఆగ్రా సమీపమున గల 'కాణ్వా' అను ప్రాంతమును ఎన్నుకొనెను. తన యొక్క భయపడని గొప్ప సైన్యానికి మరింత బలమును చేకూర్చు విధముగా ఆఫ్ఘన్ ముస్లిములు, ఇబ్రహింలోడి యొక్క సోదరుడు మహమ్మద్‌లోడి, మేవార్ రాజైన హాసన్ ఖాన్ మేవాతి వంటి వారి సహాయముతో, ఆవేశముగా విచ్చేసిన రాణాసంగ యొక్క దళములను బాబర్ దళములు ఎదుర్కొనిరి. మరోసారి సైనిక తంత్రములు, ఫిరంగి దళముల సామర్థ్యముతో, బాబర్ రాణాసంగా యొక్క దళములను ఓడించెను. ఈ విజయము తర్వాత గ్వాలియర్, దోల్‌పూర్ వంటి కోటలను స్వాధీనము చేసుకొనెను. ఇది బాబర్‌కు మరింత బలమును చేకూర్చెను.

చందేరి యుద్ధము (1528)

మాళ్వాపై బాబర్ ఆధిపత్యాన్ని నిర్ణయించినది చందేరిలోని మేదినిరాయ్‌తో జరిగిన ప్రత్యేక చందేరి యుద్ధము. ఈ విజయము తర్వాత బాబర్ అభివృద్ధి చెందుచున్న ఆఫ్ఘనుల విప్లవ నడవడికలకు వ్యతిరేఖముగా మారారు.

గాగ్రా యుద్ధము (1529)

ఇది ఆఫ్ఘనులకు వ్యతిరేఖముగా బాబర్ చేసిన చివరి యుద్ధము అగును. సుల్తాన్ ఇబ్రహీంలోడి యొక్క సోదరుడైన మహమ్మద్‌లోడి మరియు అతని అల్లుడైన సుల్తాన్ నస్‌రత్ షా కలిసి బాబర్‌కు వ్యతిరేఖముగా కుట్ర పన్నిరి. ఈ అపాయాన్ని గ్రహించిన బాబర్ వారిపై దండెత్తెను. గంగానదికి ఉపనదియైన గాగ్రానది ఒడ్డున జరిగిన యుద్ధములో బాబర్ ఆఫ్ఘనులను ఓడించెను. కానీ, ఆగ్రా నుండి లాహోర్‌కు తిరిగి వెళ్ళు మార్గములో బాబర్ 1530లో మరణించాడు.

బాబర్ గురించి ఒక అంచనా

మొఘలు సామ్రాజ్య స్థాపకుడైన బాబర్ పర్షియా మరియు అరబిక్ భాషలయందు పండితుడు. అతని జీవిత చరిత్రను తెలియజేయు తుజుకీ-ఇ-బాబరీ (బాబర్ నామా) ఒక ప్రాచీన ప్రపంచ సాహిత్యముగా పరిగణించబడినది. కొంతకాలము భారతదేశాన్ని పరిపాలించిన ఆఫ్ఘనులు లేదా వారు పాలించిన ప్రధాన ప్రజలు ఆశ్చర్యపడి పొగుడు విధముగా బాబర్ దేనిని చేసినట్లుగా లేదు. అయినను, భారతదేశమును గురించి అతను చేసిన కొన్ని వ్యాఖ్యలు ఆశక్తికరముగా ఉన్నవి.

భారతదేశము దేనికి ప్రసిద్ధి కలిగియున్నదో బాబర్ క్రింది విధముగా వర్ణించెను: హిందూస్థాన్ యొక్క శ్రేష్టత ఏమనగా అది ఒక విశాలమైన దేశము సమృద్ధిగా బంగారు మరియు వెండిని కలిగిన దేశము. హిందూస్థాన్ యొక్క మరొక సౌలభ్యం ఏమనగా ఇచ్చట ఒక్కొక్క వృత్తికి, ఒక్కొక్క తెగకు అత్యధిక సంఖ్యలో కార్మికులు కఠినముగా శ్రమిస్తారు.

కాందహార్ నుండి బెంగాల్ సరిహద్దు వరకు బాబర్‌కు స్వంతమైన ప్రాంతములు సురక్షితముగా ఉండెను. అయితే, ప్రఖ్యాత రాజపుత్ర ఎడారి ప్రాంతములు, రణతంబోర్ కోటలు గ్వాలియర్, చందేరి ప్రాంతములలో రాజపుత్ర నాయకులు తమలోతాము కలహించుకొనుట వలన వ్యవస్థీకృత పరిపాలన లేకుండెను. బాబర్ తన కుమారుడైన హుమయూన్‌కు సమస్యాత్మక కర్తవ్యమును వదలి వెళ్ళెను.

బాబర్ మరణము గురించి ఒక కథ ఉన్నది. అతని కుమారుడైన హుమయూన్ అనారోగ్యముతో ఉండెను. తన కుమారునిపై ఉన్న అత్యంత ప్రేమ వలన అతడు అనారోగ్యము నుండి కోలుకొన్నట్లైతే తన ప్రాణాన్ని సమర్పిస్తానని బాబర్ ప్రార్థించాడు. హుమయూన్ అనారోగ్యము నుండి కోలుకొన్నాడు.

11th_History_Telugu_Medium_Unit_14.indd 241 28-02-2023 14:35:46

14.2 హుమయూన్ (1530-1540 & 1555-1556)

హుమయూన్ సంస్కృతి మరియు విద్యలో గొప్పవాడు. కానీ, తన తండ్రివలె గొప్ప వీరుడు కాడు. బలహీనమైన ఆర్థిక వ్యవస్థ, దోపిడిదారులైన ఆఫ్ఘనులు అను రెండు సమస్యలను ఇతడు ఎదుర్కొనవలసి వచ్చెను. గుజరాత్ రాజైన బహదూర్ షా కూడా అపాయకరంగా ఉండెను. కాబూల్, కాందహార్ ప్రాంతములకు బాధ్యత వహించిన హుమయూన్ సోదరుడు కమ్రాన్ తన యొక్క అధికారమును పంజాబు వరకు విస్తరించెను. బాబర్ మరణించు తరుణములో తన సోదరులను ప్రేమతో చూసుకొంటానని బాబర్‌కు చేసిన ప్రమాణమును గుర్తు చేసుకొంటూ ప్రచ్ఛన్న యుద్ధమును నివారించుటకై పంజాబు మీద కమ్రాన్ యొక్క ఆధిపత్యాన్ని హుమయూన్ అంగీకరించెను.

బీహార్ మరియు ఉత్తరప్రదేశ్ పరిసర ప్రాంతాలలో షేర్‌ఖాన్ (తర్వాత షేర్ షా) అనునతని నాయకత్వములో అభివృద్ధి చెందుచున్న ఆఫ్ఘనుల అధికారము, వారికి వ్యతిరేఖముగా చర్యలు చేపట్టుటకు హుమయూన్‌ను ప్రేరేపించింది. 1532లో దౌర అను ప్రదేశము వద్ద ఆఫ్ఘనులను ఓడించిన హుమయూన్ శక్తివంతమైన చునార్ కోటను చేజిక్కించుకొనెను. నాలుగు నెలల తర్వాత మొఘలులతో విశ్వాసముగా ఉందునని అబద్ధపు వాగ్దానము చేసిన షేర్ షా మాటలను నమ్మి హుమయూన్ చునార్ కోటను విడిచిపెట్టెను. హుమయూన్ తీసుకొనిన, ఈ తప్పుడు నిర్ణయం అతని పతనమునకు దారితీసింది.

తర్వాతి కాలములో అతని శత్రువులు తమను బరపరచుకొను సందర్భములో ఇతడు ఢిల్లీనందు దిన్‌పనాహ్ అను క్రొత్త నగరమును ఏర్పరచుటలో నిమగ్నమై ఉండెను. అదే సమయములో బహదూర్ షా రాజస్థాన్‌ను వశపరచుకొని మొఘలుల శత్రువులకు ఆశ్రయం కల్పిస్తూ, వారిని ప్రేరేపించారు. ప్రమాదాన్ని పసిగట్టిన హుమయూన్ బహదూర్ షా పై యుద్ధము చేసి గుజరాత్ మరియు మాళ్వాను వశపరచుకొని, వాటిని తన సహోదరుడైన అస్కారి పాలనకు అప్పగించెను. గుజరాతీల అల్లర్లను అణచుటకు వీలుకాని సందర్భములో అస్కారి ఆగ్రాకు వెళ్ళుటకు తీర్మానించుకొనెను. అస్కారి ఆగ్రాను స్వాధీనం చేసుకొనెను అను భయంతో మాండులో మకాం వేసిన హుమయూన్, గుజరాత్ మరియు మాళ్వాను విడిచిపెట్టి, తన సైనిక దళములతో సోదరుని వెంబడించెను. రాజస్థాన్‌లో కలుసుకొన్న సహోదరులు సమాధానమైనారు.

బహదూర్ షాకు సంబంధించిన యుద్ధ కార్యక్రమములో హుమయూన్ పూర్తిగా పాలుపంచుకొన్నప్పుడు, షేర్‌ఖాన్ బెంగాల్ పాలకుని ఓడించి తనను తాను మరింత బలపరచుకొనెను. బెంగాల్ కోట మరియు రోహ్తా కోటను వశపరచుకొనెను. చునార్ కోటను వశపరచుకొనిన హుమయూన్ షేర్ ఖాన్‌ను ఎదుర్కొనుటకు బెంగాల్ వైపునకు తరలి వెళ్ళెను. హుమయూన్ గవుర్ లేదా గౌడకు చేరుకొనినప్పుడు, అతని మరొక సోదరుడైన హిండల్ విప్లవము చేస్తున్నట్లుగా సమాచారము అందెను. కాబట్టి, హుమయూన్ ఆ విప్లవమును అణచివేయుటకు ఆగ్రాకు బయలు దేరెను. అప్పటి వరకు మౌనం పాటించిన షేర్ ఖాన్ ఇప్పుడు హుమయూన్ దళములను ఎదురించుటకు ప్రారంభించెను. అతి గొప్ప ప్రమాదాల తర్వాత హుమయూన్ చౌసా అను ప్రాంతమును చేరుకొన్నప్పుడు ఒక గొప్ప యుద్ధము ఏర్పడెను.

చౌసా యుద్ధము (1539)

షేర్‌ఖాన్ తన అత్యున్నత రాజకీయ మరియు సైనిక సామర్థ్యములతో ఈ యుద్ధమునందు విజయం సాధించెను. హుమయూన్ ఘోర పరాజయమును పొందెను. ఈ యుద్ధములో 7000 మొగలాయిల ప్రభువులు మరియు సైనికులు చంపబడిరి. హుమయూన్ తన ప్రాణమును కాపాడుకోవటానికి గంగానదిలో ఈదుకొంటూ తప్పించుకొనెను. ఆగ్రాను చేరుకొన్న అతను సోదరులు అస్కారి మరియు హిండల్ సహాయముతో షేర్‌ఖాన్‌ను ఎదురించుటకు సైన్యమును సమీకరించెను. అంతిమ ఘర్షణ కనోజ్ నందు జరిగెను.

కనోజ్ యుద్ధము (1540)

కనోజ్ యుద్ధములో హుమయూన్ సైనిక దళములు పూర్తిగా ఓడింపబడెను. అతడు రాజ్యము లేని రాజు అయ్యాడు.

14.3 షేర్ షా మరియు సూర్ వంశము

హుమయూన్ కనోజ్ యుద్ధములో పరాజయము పొంది సింహాసనమును కోల్పోయి,

11th_History_Telugu_Medium_Unit_14.indd 242 28-02-2023 14:35:46

మరల 1555లో అధికారాన్ని హస్తగతం చేసుకొన్న కాలం వరకు సూర్ వంశమునకు చెందిన షేర్ షా చేత ఢిల్లీ పరిపాలించబడెను. జాగిర్దార్ కుటుంబములో జన్మించిన ఫరీద్ అని పిలువబడు ఇతడు ఒక పులిని (హిందీలో షేర్) చంపినందువలన 'షేర్ ఖాన్' అని పిలువబడెను. సింహాసనమును అధిష్టించిన తర్వాత 'షేర్ షా' అని పిలువబడెను. తన నైపుణ్యము మరియు సాహసములతో భారతదేశ ఆఫ్ఘనుల నాయకుడైయ్యెను. అతని సైనిక తెలివితేటలు మరియు రాజకీయ నైపుణ్యము వలన హుమయూన్‌కు, ఇతర రాజపుత్ర రాజ్యములకు వ్యతిరేఖముగా పోరాడి విజయమును సాధించెను. యుద్ధము చేయకనే మాళ్వా అతని వశమయ్యెను. మేవార్ రాజైన రాణా ఉదయ్ సింగ్ ఎలాంటి ప్రతిఘటన లేకుండా లొంగిపోయెను. కనోజ్‌ను వశపరచుకొనవలెనను ప్రయత్నములో విఫలమయ్యెను. 1545 లో బాంబు ప్రేలుడు కారణముగా మరణించాడు. అతని తర్వాత రెండవ కుమారుడైన ఇస్లాం షా 1553 వరకు పరిపాలన కొనసాగించెను. చిన్న వయస్సులోనే అతడు మరణించిన సందర్భముగా వారసత్వము గురించి గందరగోళము నెలకొంది. ఈ సందర్భమును హుమయూన్ తనకు అనుకూలముగా ఉపయోగించుకొని, ఢిల్లీ మరియు ఆగ్రాను సూర్ వంశము నుండి తిరిగి స్వాధీనం చేసుకొనెను.



షేర్ షా

షేర్ షా యొక్క సంస్కరణలు (Sher Shah's Reforms)

హుమయూన్ తర్వాత అధికారమునకు వచ్చిన షేర్ షా, కిజిర్ ఖాన్‌ను బెంగాలు గవర్నరుగా నియమించెను. కిజిర్ ఖాన్ బెంగాల్ మాజీ పాలకుడైన సుల్తాన్ మహమ్మద్ కుమార్తెను వివాహమాడెను. అతడు స్వతంత్ర పరిపాలకునిగా వ్యవహరించుటకు ప్రారంభించెను. బెంగాలుకు తిరిగి వచ్చిన షేర్ షా కిజిర్ ఖాన్‌ను బంధించమని ఆదేశించెను. ప్రాంతీయ రాజ్యముల అవిధేయతను గురించి బాగా తెలిసిన షేర్ షా ఒక బలమైన పరిపాలన అమరికను ఏర్పరచుటయే సమస్యలకు శాశ్వత పరిష్కారమని తలచెను. కావున, అతను తన రాజ్యమును మిక్కిలి కేంద్రకృత ప్రభుత్వముగా మార్చెను. ఢిల్లీ సుల్తానుల స్థానిక పరిపాలన అమరికను కొన్ని మార్పులతో అనుసరించబడినది. తమ ఆధీనములో ఉన్న వస్తువులు దొంగలించబడితే గ్రామ పెద్దలే బాధ్యులు అని ఆదేశించడం ద్వారా వారు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించడం ప్రారంభించారు. "రైతు అవినీతిపరుడైతే రాజు అవినీతి పరుడని" షేర్ షా నమ్మాడు. సైనిక దళములు ఒక ప్రాంతము నుండి మరొక ప్రాంతమునకు వెళ్ళునప్పుడు పంటలకు నష్టము ఏర్పడకూడదనుటలో షేర్ షా జాగ్రత్త వహించెను. షేర్ షా శాశ్వతమైన రెవిన్యూ వ్యవస్థను అనుసరించెను. భూములను సరైన పద్ధతితో కొలిచి భూసారమునకు తగినట్లుగా పన్ను నిర్ణయించబడెను. కొన్ని ప్రాంతములలో జాగిర్దారి పద్ధతి మరియు జమీందారి విధానాలు క్రమముగా కొనసాగుటకు అనుమతించెను. ఇతర ప్రాంతములందు మొత్త వ్యవసాయ ఉత్పత్తులకు ఒక నిర్ధిష్ట శాతము వరకు పన్ను విధించబడెను.

జాగీర్‌దారి పద్ధతి:
ఢిల్లీ సుల్తానుల పరిపాలన కాలములో ఈ భూమి కౌలు వ్యవస్థ అభివృద్ధి చెందినది. ఈ విధానములో ఒక నిర్ధిష్ట ప్రాంతమునందు పన్ను వసూలు చేయు అధికారమును, ఆ ప్రాంతాన్ని నిర్వహించు అధికారమును ప్రభుత్వమునకు సంబంధించిన ఒక అధికారి చేతిలో అప్పగించబడును.

జమీందారి పద్ధతి
ఈ పదము మరొక భూయజమాన్య వ్యవస్థను సూచిస్తుంది. పారశీక బాషలో జమిందార్ అను పదమునకు భూమి యజమాని అని అర్థము. మొఘలుల కాలములో ప్రభువుల వర్గమునకు చెందినవారే జమీందారులుగా ఉండిరి. అక్బర్ ప్రభువులకు పూర్వపు రాజు వంశములకు చెందిన మార్గదర్శకులకు భూములను ఇచ్చి వాటిని వారసత్వముగా అనుభవించు హక్కులను ఇచ్చెను. జమీందారులు కౌలుదారులనుండి, వ్యవసాయదారుల నుండి పన్ను వసూలు చేసి కొంత భాగాన్ని మాత్రమే ప్రభుత్వమునకు చెల్లించుచుండిరి.

షేర్ షా వ్యవసాయదారులపై కలిగియున్న విశ్వాసమును, వర్తకులపైనను చూపించెను.

11th_History_Telugu_Medium_Unit_14.indd 243 28-02-2023 14:35:46

వర్తకమును ప్రోత్సహించడానికి వాణిజ్య పన్నులను సరళీకృతం చేశాడు. ప్రవేశ పన్ను, అమ్మకపు పన్ను మాత్రమే వసూలు చేయబడెను. బంగారం, వెండి మరియు రాగి నాణెములలో లోహముల పరిమాణం ప్రామాణీకరించబడెను. ఇది వాణిజ్యమునకు మిక్కిలి వసతిని కల్పించినది. అతని నాణెముల విధానము మొఘలుల కాలము వరకు అనుసరించబడి, ఆంగ్లేయుల నాణెముల విధానమునకు ఆధారమైనది.

వర్తకమును అభివృద్ధిపరచు ఉద్దేశముతో దృఢమైన రహదారి వసతులను షేర్ షా కల్పించెను. పాత రహదారులను మరమ్మతులు చేయడంతోపాటు, నూతన రహదారులను నిర్మించెను. పశ్చిమమున సింధూ ప్రాంతము నుండి బెంగాల్‌లోని సోనార్‌గాన్ వరకు గల గ్రాండ్ ట్రంక్ రహదారిని మరమ్మతులు చేసి, గుజరాత్ తీరప్రాంత ఓడరేవులను ఆగ్రా మరియు జోధ్‌పూర్ రహదారులతో కలుపుతూ, కొత్త రహదారులను నిర్మించెను. లాహోర్ మరియు ముల్తాన్ నగరములను కలుపుతూ కొత్త రహదారిని నిర్మించెను. అన్ని రహదారులలో సరాయ్ అను విశ్రాంతి గృహములు ఏర్పరచి వ్యాపారులు బస చేసేందుకు, భోజనము చేయుటకు సౌకర్యములు కల్పించారు. ఈ వసతులు చురుకైన వాణిజ్యమునకు నమ్మకము కల్పించెను. ఏర్పరచిన సరాయ్‌లు నేటికి ఉన్నాయి. ఈ విధమైన సరాయ్‌లు వాటికి సమీపములో నగరములు ఏర్పాటు చేయుటకు నమ్మకము కల్గించెను.

షేర్ షా ఎక్కువగా స్వచ్ఛంద సేవా కార్యక్రమములను చేశారు. నిరుపేదలకు ఖజానా నుండి సహాయములు అందించెను. షేర్ షా ఒక సనాతనమైన సున్నీ ముస్లిం అగును. నిస్పక్షపాతమైన న్యాయమును ఒసగెను. నేరములు చేసిన వారు ప్రభువులైననూ, బంధువులైననూ వారిని దండించక తప్పలేదు. తిరుగుబాటు మనస్తత్వం కలిగిన జమీందారులు, ప్రభువులు, దోపిడిదారులు మరియు దొంగలను కఠినమైన శిక్షలతో అణచి వేసి శాంతిభద్రతలను నిర్వహించుటలో దృఢమైన నమ్మకము కలిగియుండెను. అత్యంత ప్రఖ్యాతి చెందిన అక్బర్ మరియు తోడర్‌మాల్‌లాంటి ఆర్థిక నిర్వహణ వ్యవస్థకు షేర్ షా యొక్క ఆర్థిక నిర్వహణ మూలాధారముగా ఉండినవి. షేర్ షాకు నూతన నగరములు, భవనములు నిర్మించుటకు తగినంత కాలావకాశము లేకుండెను. ఢిల్లీలో ప్రహారి గోడతో కూడిన ఒక నగరమును నిర్మించుటకు ప్రారంభించెను. తరువాత అది పురాణకిల్లా (Old Fort) అని పిలువబడెను. తన యొక్క సమాధి నమూనాను సాసరం అనుచోట నిర్మించెను.

14.4 హుమయూన్ ప్రవాసం నుండి తిరిగి వచ్చుట

1545లో షేర్ షా మరణానంతరం వచ్చిన బలహీన వారసత్వ రాజులు పది సంవత్సరములు పరిపాలన కొనసాగించిరి. కనోజ్ యుద్ధములో పరాజయము పొంది తప్పించుకొని పారిపోయిన హుమయూన్ పర్షియాలో తలదాచుకొనెను. తరువాత పారశీక దళముల సహాయముతో అఫ్ఘనిస్తాన్ వెళ్ళి, కాందహార్ మరియు కాబూల్‌ను వశపరచుకొనెను. అయితే, అతడు జయించిన ప్రాంతములను శాంతియుతంగా పరిపాలించుటకు అతని సోదరుడు కమ్రాన్ అనుమతించలేదు. సహోదరుల మధ్య పోరాటము తీవ్రమై, చివరిలో సమాధానముతో ముగిసినది. ఇంతలోనే సూర్ సామ్రాజ్యము పలు భాగములుగా విడిపోయెను. కావున, హుమయూన్ దండయాత్ర సులభమైనది. మొగలాయిల రాకను గమనించిన ఆఫ్ఘన్ దళములు పంజాబు నుండి తప్పించుకొని పోవుటకు ప్రారంభించెను. హుమయూన్ మరల చక్రవర్తి అయ్యెను. కానీ, అతి త్వరలోనే ఢిల్లీ కోటలో గల గ్రంథాలయ మెట్ల నుండి జారిపడి మరణించెను. లేన్‌పూల్ యొక్క అందమైన మాటల్లో చెప్పాలంటే, "జీవితమంతా తడబడిన హుమయూన్ చివరికి తడబాటుతోనే కాలుజారి నిష్క్రమించెను."



హుమయూన్ సమాధి

14.5 అక్బర్ చక్రవరి (1556–1605)

రాజపుతన ఎడారుల్లో హుమయూన్ సంచార జీవిత సమయములో అతని భార్య 1542లో ఒక

11th_History_Telugu_Medium_Unit_14.indd 244 28-02-2023 14:35:47

మగబిడ్డకు జన్మనిచ్చెను. అతడే జలాలుద్దీన్ అని పిలువబడిన అక్బర్. అతనికి 14వ ఏట పట్టాభిషేకం జరిగినది. అక్బర్ పట్టాభిషేక సమయంలో శక్తివంతముగా ఉన్న ఆఫ్ఘనులు మరియు రాజపుత్రులు గొప్ప సవాలుగా నిలిచిరి. అయితే, అక్బర్ నైపుణ్యం గల బైరంఖాన్ సంరక్షణను కలిగియుండెను.



అక్బర్ (మ్యూజియం ఆఫ్ ఆర్ట్, లాస్ఏంజిల్స్)

రెండవ పానిపట్టు యుద్ధము (1556)

ఢిల్లీ నుండి వైదొలగిన షేర్ షా యొక్క అనుచరుడు, ఆఫ్ఘన్ రాజైన అధిల్షా యొక్క సేవాధిపతియైన హేము, మొఘలులకు వ్యతిరేఖముగా ఆఫ్ఘన్ సైన్యమునకు మాత్రమే నాయకత్వం వహించుటకు అనుమతించమని రాజును కోరెను. రాజు ప్రోత్సాహముతో హేము ముందుగా గ్వాలియర్‌ను పశపరచుకొని, మొఘలు గవర్నర్‌ను తొలగించెను. దాని తరువాత ఎటువంటి వ్యతిరేఖత లేకుండ ఆగ్రాను ఆక్రమించుకొనెను. హేము యొక్క దాతృత్వ గుణము వలన ఢిల్లీని ఆక్రమించుకొన్నప్పుడు శక్తివంతమైన శత్రువులను జయింప వీలైనది. అక్బర్ 1556 నవంబర్ నెలలో ఢిల్లీ వైపు పయనించి హేముని రెండవ పానిపట్ యుద్ధములో ఎదుర్కొనెను. యుద్ధము హేముకు అనుకూలముగా ముగియు తరుణములో అతని కంటికి బాణం గుచ్చుకొనెను. నాయకుడు లేని ఆఫ్ఘన్ సైన్యమును మొఘలు సైన్యము ఓడించెను. హేము ఖైదు చేసి చంపబడెను. ఈ విజయము అక్బరును ఢిల్లీ మరియు ఆగ్రాకు అధిపతిగా చేసెను. మొఘలు సామ్రాజ్యము పునఃనిర్మించబడెను.



హేము అపజయం

అక్బర్ మరియు బైరంఖాన్

అక్బర్ ఉత్తర భారతదేశమంతటా విజయ బావుటా ఎగురవేసెను. మొదటి నాలుగు సంవత్సరాల అక్బర్ పాలనలో రాజప్రతినిధి బైరంఖాన్ ఆధ్వర్యంలో గ్వాలియర్, అజ్మీర్‌తో సహా కాబూల్ నుండి జౌన్‌పూర్ వరకు మొఘలు సామ్రాజ్యం విస్తరించినది. అతడు సాధించిన విజయముల కారణముగా బైరంఖాన్ ఇతర ప్రభువులను ధిక్కరించడం మరియు హేళన చేయడం ప్రారంభించాడు. అందువలన కోపోద్రిక్తుడైన అక్బర్ బైరంఖాన్‌ను పదవి నుండి తొలగించెను. దీని ఫలితముగా ఏర్పడిన బైరంఖాన్ తిరుగుబాటును అక్బర్ చాకచక్యముతో నిర్వహించెను. చివరిలో అక్బరు ముందు అప్పగించబడిన బైరంఖాన్ అక్బర్ సూచనల మేరకు మెక్కాకు బయలుదేరాడు. దారిలో బైరంఖాన్ ఒక ఆఫ్ఘను చేత చంపబడెను. బైరంఖాన్ కుటుంబము ఢిల్లీకి తీసుకొని రాబడెను. బైరంఖాన్ కుమారుడైన అబ్దుర్ రహీం మహా మేధావిగా ఖాన్-ఇ-ఖానన్ అను బిరుదుతో అక్బర్ ఆస్థానములో ప్రఖ్యాతి గాంచెను.

అక్బర్ దండయాత్రలు

అక్బర్ గొప్ప విజయముతో విశాల సామ్రాజ్యానికి పునాదిరాయి వేశాడు. 1562లో బాజ్ బహుదూర్ నుండి మాళ్వాను జయించి, అతనిని అక్బర్ ఆస్థానములో మున్‌సబ్‌దారిగా నియమించెను. 1564లో మధ్య భారతదేశపు గోండ్వాన ప్రాంతాన్ని రాణి దుర్గాదేవి మరియు ఆమె కుమారుడు వీర్‌నారాయణన్‌తో కఠిన పోరాటమునకు తరువాత ఆక్రమించుకొనెను. మేవార్ రాజైన రాణాఉదయసింగ్ చిత్తూరును కోల్పోయే మునుపు కఠినముగా పోరాడెను. ఆరు నెలల ముట్టడి తరువాత అక్బర్ చిత్తూరును స్వాధీనము చేసుకొనెను. రాణా ఉదయ సింగ్ కొండ ప్రాంతాలలో వెనుకంజ వేసినను, వారి సైన్యాధిపతులు జయమాల్ మరియు పత్తా యుద్ధమును కొనసాగించిరి. వీరితో కలిసి 30,000 మంది రాజపుత్ర సైనికులు చంపబడిరి. జయమాల్ మరియు పత్తా ధైర్యసాహసాలకు అక్బర్ ఆశ్చర్యపడి వారి జ్ఞాపకార్థముగా ఆగ్రాకోట ప్రధాన ద్వారము వద్ద వారి విగ్రహాలను ప్రతిష్ఠించెను. చిత్తూరును స్వాధీనపరచుకొన్న తరువాత రాజపుత్ర రాజ్యములైన రణతంబోర్, కలింజర్, బికనేర్, జోద్‌పూర్, జైసల్మీర్ రాజులు లొంగిపోయారు.

అక్బర్ మధ్య భారతదేశమును స్వాధీనపరచుకొన్న తరువాత సంపన్నమైన సముద్ర మార్గ వర్తకమునకు ప్రసిద్ధిచెందిన గుజరాత్ వైపు

11th_History_Telugu_Medium_Unit_14.indd 245 28-02-2023 14:35:47



11th_History_Telugu_Medium_Unit_14.indd 246 28-02-2023 14:35:47

దృష్టిని మళ్ళించెను. గుజరాత్ రాజైన ముజఫర్‌షా నుండి 1573లో గుజరాత్‌ను వశపరచుకొనెను. దక్కన్ ప్రాంతమును ఆక్రమించుటకు గుజరాత్ ఒక కీలక స్థావరముగా ఉండెను. బీహారు మరియు బెంగాలును పరిపాలించిన దావుద్ ఖాన్‌ను అక్బర్ 1576లో ఓడించి, ఆ ప్రాంతములను మొఘలు సామ్రాజ్యముతో కలుపుకొనెను.

రాజా మాన్‌సింగ్ మరియు భగవాన్ దాస్ సహాయముతో అక్బర్ కాబుల్‌కు చెందిన మీర్జాహకీంను ఓడించెను. కాశ్మీర్ (1586), సింధూ (1591) విజయములు వాయువ్య భారతదేశములో అక్బర్ సామ్రాజ్యాన్ని బలోపేతం చేసింది. ఉత్తర భారతదేశాన్ని రాజకీయపరముగా ఏకీకరణ చేసిన తర్వాత తన దృష్టిని దక్కన్ వైపు మరల్చెను. అక్బర్ సైన్యము 1591లో కాండేష్ ప్రాంతములను వశపరచుకొనెను. చాంద్‌బీబి నుండి బీరర్‌ను 1596లో వశపరచుకొనెను. అహ్మద్‌నగర్ నిజాంషాకి వంశానికి చెందిన చాంద్ బీబి మేనల్లుడైన ముజఫర్‌షాహి అక్బర్ సైన్యమునకు వ్యతిరేఖంగా పోరాడి అహ్మద్‌నగర్‌ను రక్షించెను. 1600లో అహ్మద్‌నగర్ సామ్రాజ్యములో కొంత భాగము మొఘలు సైనికుల వశమైయ్యెను. 1604 సెప్టంబర్ నెలలో అక్బర్ అనారోగ్యమునకు గురియై, 1605 అక్టోబర్ 27న మరణించెను.

రాజపుత్ర విధానము

హిందువుల ఆదర అభిమానములు పొందుటకు అక్బర్ తీవ్రంగా కృషి చేశాడు. ముస్లీమేతర ప్రజలపై విధించబడి ఉన్న జిజియా పన్నును (శిరోజాల సుంకము) హిందూ యాత్రికులపై విధించిన పన్నులను కూడా తొలగించెను. యుద్ధ ఖైదీలను బానిసలుగా మార్చు పద్ధతులను విడిచెను. హిందూ వితంతువులకు సంబంధించిన సతీసహగమన పద్ధతిని రద్దు చేసెను. అతని సామరస్య పూర్వక రాజపుత్ర విధానము ద్వారా రాజపుత్ర రాజకుటుంబాలతో వైవాహిక సంబంధాలు కలుపుట, రాజపుత్రులకు మొఘలుల మంత్రిమండలిలో ఉన్నత పదవులు ఒసగుటకు దారి తీసినది. సహనంతో కూడిన మత విధానం ప్రజల సాంస్కృతిక, భావోద్వేగ ఏకీకరణను నిర్ధారించెను. అక్బర్‌కు ముందు ముస్లిం రాజులు రాజపుత్ర యువరాణులతో వివాహ సంబంధాలు చేసుకొన్నారు. కానీ, అక్బర్ చూపిన విశాల దృక్పథముతో ఈ కుటుంబాలతో సన్నిహితమైన సంబంధములు రెండు వేర్వేరు సంస్కృతులను ఏకీకరించు శక్తిగా మారుటకు అక్బర్ కారణముగా ఉండెను.



జోధా అక్బర్

అక్బర్ అంబర్ రాజ్యానికి చెందిన రాజా బార్‌మాల్ (బిహారిమాల్ అని కూడా పేరు) కుమార్తె హర్కాబాయ్‌ను వివాహ మాడెను. (ఈ హర్కాబాయ్ పలు రచనల్లో జోధా అక్బర్‌గా ప్రసిద్ధి చెందెను). ఇంకను బికనీర్, జైసల్మేర్ వంటి రాజపుత్ర యువరాణులను వివాహము చేసుకొనెను. హర్కాబాయ్‌కి జన్మించిన యువరాజు సలీం తరువాత రాజా భగవాన్ దాస్ కుమార్తెను వివాహమాడెను. రాజ భగవాన్ దాస్ కుమారుడైన రాజామాన్‌సింగ్ అక్బరుకు అత్యంత విశ్వాసపాత్రుడైన సైన్య దళపతి అయ్యెను. వివాహ సంబంధములను నిరాకరించిన రాజపుత్రులు కూడా అక్బర్ మంత్రి మండలిలో ఉన్నత గౌరవము పొందిరి. అక్బర్ రాజపుత్ర విధానము గొప్ప సైనికులను మరియు నిర్వాహకులను సామ్రాజ్యమునకు అందించెను. రెవిన్యూ శాఖలో నైపుణ్యము కలిగిన రాజా తోడల్‌మాల్ దివానుగా గణుతికెక్కెను. బీర్బల్ అనబడు మంత్రి అక్బరుకు మిక్కిలి నమ్మకస్తుడయ్యెను.

మేవార్ మరియు మార్‌వార్ మొఘలు సామ్రాజ్యాన్ని వ్యతిరేకించిన రాజపుత్ర రాజ్యములగును. రాణా ఉదయసింగ్ మరణానంతరము అతని కుమారుడు రాణా ప్రతాప్ సింగ్ అక్బర్ అధికారమును అంగీకరించక, 1597లో మరణించే వరకు ఎదురించి పోరాడెను. 1576లో జరిగిన హల్దీగాటి యుద్ధము మొఘలు సైన్యమునకు రాణా ప్రతాప్‌సింగ్ సైన్యమునకు మధ్య జరిగిన చివరి యుద్ధమగును. మార్‌వార్ (జోధ్‌పూర్) రాజు, మాల్దీయో రాథోర్ కుమారుడైన చంద్రసేన్ 1581 వరకు మొఘలులకు వ్యతిరేఖంగా పోరాడి మరణించెను. కానీ, అతని సోదరులు మొగలాయిల పక్షాన పోరాడారు. ప్రారంభములో ఆగ్రా అక్బర్ యొక్క రాజధానిగా ఉండెను. తరువాత ఫతేపూర్ సిక్రి అను నూతన రాజధానిని అక్బర్ స్థాపించెను. ప్రస్తుతము పాడుపడినప్పటికీ అందమైన మసీదు, గొప్ప బులంద్ దర్వాజా మరియు ఇతర భవనములతో ఇప్పటికీ కనుమిందు చేస్తున్నది.

11th_History_Telugu_Medium_Unit_14.indd 247 28-02-2023 14:35:47

మున్‌సబ్‌దారి పద్ధతి

అక్బర్ వ్యవస్థీకరించబడిన కేంద్రీకృత పరిపాలన పద్ధతిని సృష్టించాడు. ఈ పద్ధతి సామ్రాజ్య విజయములకు ముఖ్య పాత్ర వహించినది. అతను మున్‌సబ్‌దారి పద్ధతిని పరిచయం చేశాడు. ప్రభువులు, పౌర మరియు సైనిక అధికారులందరిని ఏకీకరించి ఒకే అధికారంలోనికి తీసుకొచ్చెను. ఒకొక్కరికి మున్‌సబ్‌దార్ అను బిరుదు ఇవ్వబడెను. మున్సబ్‌బార్ హోదాలో జాట్, సవార్ అని రెండు రకములుండెను. జాట్ అనునది ఒక్కో మున్సబ్‌దారు కల్గియున్న సైనిక వీరుల సంఖ్య. ఒక్కో మున్‌సబ్‌దారు 10 నుండి 10,000 వీరులను కలిగియుండును. సవార్ అనునది మున్‌సబ్‌దారి ఆధీనములో ఉండు గుఱ్ఱముల సంఖ్యను సూచించును. సైనిక వీరుల సంఖ్య, గుఱ్ఱముల సంఖ్య ఒక మున్‌సబ్‌దారు యొక్క ఎగువ స్థాయి లేదా క్రిందిస్థాయిని నిర్ణయించును. మున్‌సబ్‌దారి వ్యవస్థ ప్రభువుల జాతి పునాదిని వైవిధ్యపరిచింది. అక్బర్ ప్రారంభ రోజులలో ప్రభువులు పూర్తిగా మధ్య ఆసియాకు చెందినవారుగాను మరియు పర్షియాకు చెందినవారుగాను ఉండిరి. అయినను మున్‌సబ్‌దారి విధాన పరిచయం తర్వాత రాజపుత్రులు, షేక్ జదా అని పిలువడిన భారత ముస్లింలు కూడా ప్రభువుల పట్టికలో స్థానం సంపాదించారు. మున్‌సబ్‌దారుల జీతము రొక్కముగా నిర్ణయించిననూ, దానికి బదులుగా వారికి భూములను కూడా (జాగీర్) కేటాయించబడెను. (తనకు కేటాయించిన ప్రాంతము నుండి ఒక మున్‌సబ్‌దారు రొక్కమును వసూలు చేసుకోవచ్చు) ఈ మున్‌సబ్‌దారులు అప్పుడప్పుడూ మార్చబడిరి. మున్‌సబ్‌దార్ పదవి అనునది వంశపారంపర్యమైనది కాదు. ఒక మున్‌సబ్‌దారు మరణించినచో అతనికి కేటాయించిన జాగీర్‌ను ప్రభుత్వము తక్షణమే వశపరచుకొనెను.

అక్బర్ యొక్క మత విధానము

అక్బర్ ఒక సనాతన ముస్లింగా జీవితమును ప్రారంభించెను. అయితే, సూఫీ తత్వశాస్త్ర ప్రభావ కారణముగా సామరస్యమైన జీవితాన్ని పాటించారు. ఇతర మత సిద్ధాంతములను తెలుసుకొను ఆసక్తి కలిగిన అతను, అందరికి శాంతి (సుల్-ఇ-కుల్) అను తత్వమును వ్యాపింపజేసిరి. మతములకు మధ్యగల పరిచయముల గురించి అక్బర్ చేపట్టిన తత్వ విమర్శలపై విరక్తి కలిగిన సమకాల జ్ఞాని బదాని అక్బర్ ఎన్నడూ ఇస్లామ్‌ను పట్టించుకోలేదని ఆరోపించారు. అక్బర్ ఇబదత్ ఖానా (1575) అను ప్రార్థనా మందిరమును స్థాపించెను. మొదట్లో ఇస్లామియ జ్ఞానులు ఇక్కడ చేరి ఆధ్యాత్మిక విషయములను గురించి వివాదించేవారు. తర్వాత కాలములో హిందువులను, క్రైస్తవులను, జొరాస్ట్రియన్‌లను, జైనులను మరియు దేవునిపై నమ్మకములేని వారిని ఈ చర్చా వివాదములో కలుసుకొనుటకు ఆహ్వానించారు.

ఇబదత్ ఖానాలో జరిగిన వివాదముల కారణముగా వివిధ మతముల మధ్య చేదు అనుభవము కల్గినందువలన 1582లో అక్బర్ వివాదములను ఆపినారు. కానీ, సత్యమును తెలుసుకొనవలెను అను ప్రయత్నమును అక్బర్ వదులుకోలేదు. అక్బర్ పలు మతములకు చెందిన ప్రఖ్యాతిగాంచిన జ్ఞానులను ఉదాహరణముగా పురుషోత్తమ్, దేవి

మాలిక్ అంబర్



ఇతియోపియా నుండి భారతదేశమునకు ఒక బానిసగా వచ్చిన 'మాలిక్ అంబర్' వివిధ ప్రాంతములు తిరిగి చివరకు అహ్మద్‌నగర్ ప్రధానమంత్రియైన చెంగిజ్‌ఖాన్ వద్దకు చేరెను. మాలిక్ అంబర్ రాజకీయ వివేకము, సైనిక మరియు పరిపాలనా విషయములను చెంగిజ్‌ఖాన్ వద్ద నేర్చుకొనెను. చెంగిజ్‌ఖాన్ మరణానంతరము అతని భార్య మాలిక్ అంబర్‌కు బానిసత్వ విముక్తి కల్గించెను. కఠిన శ్రమతో పలురకములైన బాధ్యతాయుత పదవులలో పనిచేసి చివరిగా దక్షిణ భారతదేశ సుల్తాను రాజ్యముల సైనిక అధిపతిగా, రాజప్రతినిధిగాను వ్యవహరించెను.

దక్కనులో ముస్లింలు మరియు మరాఠీలు తమ రాజకీయ మరియు ప్రాంతీయ గుర్తింపులను కాపాడుకొను ప్రయత్నములో మొఘలు ఆధిపత్యాన్ని వ్యతిరేకించుటకు ఏకమైయ్యారు. ఈ వ్యతిరేఖతకు సూత్రధారిగా మాలిక్ అంబర్ వ్యవహరించెను. 1626 మే14న మాలిక్ అంబర్ తన 78వ యేట మరణించునపుడు, అతని వద్ద శిక్షణ పొందిన మరాఠీయులు ఒక గుర్తింపు పొందిన శక్తిగా మారారు.

11th_History_Telugu_Medium_Unit_14.indd 248 28-02-2023 14:35:48

(హిందూమతము), మెరర్జీరాణా (జొరాస్టర్ మతము), పోర్చుగీస్ అక్వావివా మరియు మాన్‌సరాట్ (క్రైస్తవ మతము), హిరా విజయ సూరి (జైనమతము) వంటివారిని ప్రత్యేకముగా కలుసుకొని సత్యములను గ్రహించుటకు ప్రయత్నించారు. ఇటువంటి వివాదముల ఫలితముగా ఒకే ఒక దేవుడు మాత్రమే కలడని అతను తలచెను. అక్బర్ యొక్క తత్వమును వివరించుటకు అక్బర్, బదాని ఉపయోగించిన సరియైన పదము తౌకిద్-ఇ-ఇలాహి (దీన్ ఇలాహి) అగును. తౌకిద్-ఇ-ఇలాహి అను పదమునకు ప్రత్యక్ష అర్థము ఏకసర్వాంతర్యామి (ఒకే దేవుడు).

ఇది ఒక నూతన మతము కాదు. కానీ, దీనిని ఒక సూఫీ సాంప్రదాయ పద్ధతిగా పరిగణించవచ్చు. అక్బర్ ఫీర్‌గా (సూఫీ గురువు) వేల సంఖ్యలో శిష్యులను (సూఫీ అనుచరులు) కలిగి ఉండెను. ఈ శిష్యులు గురువు చెప్పిన నియమాలను పాటించవలెను. అక్బర్ యొక్క ముఖ్య ఉద్దేశము లౌకిక సూత్రములు, విభిన్న నమ్మకములు కలిగినవారికి సమమైన, సాహస గుణమును కలిగిన, సమానత్వము కూడిన ప్రభుత్వమును ఏర్పరచుట సంస్కృతము, అరబిక్, గ్రీకు మరియు ఇతర భాషా గ్రంథములను పారశీక భాషలో అనువాదము చేయుటకు ఒక భాషా అనువాద శాఖను అక్బర్ ఏర్పరచెను. రామాయణము, మహాభారతము, అధర్వణ వేదము పారశీక భాషకు అనువదించబడెను. అక్బర్‌కు తరువాత తాకిద్-ఇ-ఇలాహి (దీన్ ఇలాహి) కనుమరుగయ్యెను.

14.6 జహంగీర్ (1605–1627)



జహంగీర్

అక్బర్ తరువాత అతని కుమారుడు సలీమ్ నూరుద్దీన్ జహంగీర్ పేరుతో సింహాసనమును అధిష్టించెను. అతను రాజైన తరువాత అతనిని ఎదిరించి, అతని పెద్ద కుమారుడు కుస్రూ సిక్కు మతగురువు అర్జున్‌దేవ్ సహాయముతో కలహము జరిపెను. కలహమును అణచివేసిన జహంగీర్ యువరాజు కుస్రూను బంధించి కళ్ళు పీకించెను. కలహము సృష్టించినందువలన గురు అర్జున్‌దేవ్ చంపబడెను. బెంగాలులో తనకు వ్యతిరేకముగా విప్లవము చేసిన ఆఫ్ఘనిస్తానుడైన ఉస్మాన్‌ఖాన్‌ను జహంగీర్ లొంగదీసెను. రాణా ఉదయ్‌సింగ్, రాణా ప్రతాప్‌సింగ్‌లాంటి వారి పరిపాలన కాలములో మొఘలులకు వ్యతిరేఖత తెలిపిన మేవార్ రాణా ఉదయసింగ్ మనమడు రాణా అమర్‌సింగ్‌పై తన కుమారుడైన యువరాజు కుర్రమ్ (తరువాత కాలములో రాజైన షాజహాన్) నాయకత్వంలో దండయాత్ర చేసి లొంగదీసుకొనెను. తరువాత వారి మధ్యలో చేసుకొన్న ఒప్పందం ప్రకారము అమర్‌సింగ్, జహంగీర్ అధికారమును అంగీకరించి తన రాజ్యములను అప్పగించెను. 1608లో దక్కన్ రాజ్యమైన అహమద్‌నగర్ మాలిక్ అంబర్ నాయకత్వములో తనను స్వాతంత్ర రాజ్యముగా ప్రకటించుకొనెను.

అహ్మద్‌నగర్‌ను ఆక్రమించుకొనుటకు యువరాజు కుర్రమ్ చేసిన పలు ప్రయత్నములు చివరిలో ఓటమితో ముగిసెను. 14 నెలల ముట్టడికి తరువాత కాంగ్రా కోటను వశపరచుకొనెను. 1595లో పారశీకుల నుండి అక్బర్ జయించిన కాందహార్‌ను 1622లో పారశీక రాజైన షా అబ్బాస్ తిరిగి పొందెను. జహంగీర్ మరలా దానిని ఆక్రమించదలచెను. కానీ, యువరాజు కుర్రమ్ చేపట్టిన విప్లవ కారణముగా అతనిచే ఆక్రమించుటకు వీలుకాలేదు.



జహంగీర్ ఆస్థానంలో సర్ థామస్ రో

జహంగీర్ పరిపాలనా కాలము 'విలియం హాకిన్స్' మరియు 'సర్ థామస్ రో' అను ఇద్దరు ఆంగ్లేయుల రాకకు నిదర్శనమైనది. భారతదేశములో ఆంగ్లేయ వాణిజ్య స్థావరాన్ని స్థాపించుటకు సామ్రాజ్య అనుమతిని పొందలేకపోయెను. కానీ, ఇంగ్లాండు రాజైన మొదటి జేమ్స్ పంపిన రాయబారి థామస్‌రో సూరత్‌నందు ఒక వాణిజ్య స్థావరము ఏర్పరచుటకు చక్రవర్తి నుండి అనుమతి పొందుటలో విజయము సాధించెను.

11th_History_Telugu_Medium_Unit_14.indd 249 28-02-2023 14:35:48

జహంగీర్ ప్రభుత్వ వ్యవహారాల కంటే కళ, చిత్రలేఖనం మరియు ఉద్యానవనములు ఏర్పాటు చేయుటలో ఎక్కువ ఆశక్తి కల్గియుండెను. దీని కారణముగా రాజు యొక్క పర్షియన్ భార్య మెహరున్‌నిషా (జహంగీర్‌చే నూర్జహాన్ అని పిలువబడెను.) సింహాసనము వెనుక నిజమైన అధికారమును కలిగి ఉండిరి. నూర్జహాన్ చేపట్టిన రాజకీయ తంత్రముల కారణముగా యువరాజు కుర్రమ్ తన తండ్రికి వ్యతిరేఖముగా విప్లవము చేసెను. కానీ, జహంగీర్ విశ్వాస సైన్యాధిపతి మహబత్‌ఖాన్ చేసిన ప్రయత్నముల వలన కుర్రమ్ జయించుటకు వీలుకాని పక్షములో దక్కనుకు వెనుదిరిగెను. ఆ తర్వాత నూర్జహాన్ కుట్ర కారణముగా మహబత్‌ఖాన్ విప్లవం చేయగా, ఆ విప్లవమును నూర్జహాన్ చాతుర్యముతో నిర్వహించడం వలన మహబత్‌ఖాన్ దక్కనుకు చేరుకొని కుర్రమ్‌తో చేతులు కలిపెను. జహంగీర్ మరణించిన వెంటనే నూర్జహాన్ తన మేనల్లుడు షహర్వాల్‌ఖాన్‌కు పట్టాభిషేకం చేయుటకు ప్రయత్నించెను. కానీ, నూర్జహాన్ సోదరుడు మరియు కుర్రమ్ యొక్క మామగారైన ఆసఫ్‌ఖాన్ చేసిన ప్రయత్నముచే కుర్రమ్ 'షాజహాన్' అను నామముతో మొఘలు సామ్రాజ్య చక్రవర్తిగా సింహాసనమును అధిష్టించెను. 10 సంవత్సరములు రాజ్య పరిపాలన చేసిన నూర్జహాన్ 1627లో జహంగీర్ మరణానంతరము అధికారమును, పలుకుబడిని కోల్పోయెను.

14.7 షాజహాన్ (1627–1658)

షాజహాన్ ఆగ్రాలో సింహాసనమును అధిష్టించినపుడు అతని స్థానం సురక్షితముగాను, ఎలాంటి సవాళ్ళు లేకుండా ఉండెను. అయినప్పటికీ సామ్రాజ్య ప్రస్తుత సంఘటనలు అతని దృష్టిని ఆకర్షించాయి. దక్షిణ ప్రాంతీయ గవర్నరైన ఖాన్‌జహాన్ అను పట్టము పొందిన ఆఫ్ఘన్ పీర్ లోడి శతృత్వాన్ని పెంచుకొనెను. దక్కన్ ప్రభుత్వము నుండి అతనిని బదిలీ చేయమని షాజహాన్ అదేశించినప్పటికీ, అతను అహ్మద్‌నగర్ సుల్తాను అయిన రెండవ మూర్తజా నిజాంషాతో కలిసి షాజహాన్‌కు వ్యతిరేఖముగా కుట్రపన్నారు. పరిస్థితుల తీవ్రతను తెలుసుకొన్న షాజహాన్ నేరుగా దక్కను ప్రాంతమునకు వెళ్ళెను. క్రొత్తగా నియమించబడిన దక్కను గవర్నరు అజంఖాన్ బిరుదం కల్గిన ఇరాదత్‌ఖాన్ మొఘలు సైన్యమునకు నాయకత్వము వహించి, బాల్‌గాట్ అను ప్రాంతమును ముట్టడించెను. సామ్రాజ్య దళములు చేసిన విధ్వంసమును గమనించిన మూర్తజా ఖాన్ జహాన్‌పై తన వైఖరిని మార్చుకొనెను. దీని వలన ఖాన్‌జహాన్ దౌలతాబాద్ నుండి తప్పించుకొని మాళ్వా వైపు వెళ్ళెను. అయినను చివరికి ఖైదు చేయబడి చంపబడెను. దక్కన్‌లో ప్రశాంతత నెలకొనెను. షాజహాన్ దక్కన్ ప్రాంతమును విడిచి వెళ్ళుటకు ముందు ఆ ప్రాంతమును దౌలత్‌బాద్ కలిసిన అహ్మద్‌నగర్, కాందేష్, బీరర్ మరియు తెలంగాణ అను నాలుగు మాగాణములుగా విభజించెను. ఆ నాలుగు మాగాణములకు గవర్నర్‌గా 18 సం॥ వయస్సు నిండిన తన కుమారుడు ఔరంగజేబును నియమించెను.

ఈ విధముగా షాజహాన్ కాలములో మొఘలు సామ్రాజ్య నియంత్రణలోకి దక్కన్ తీసుకురాబడినది. మొఘలుకు బలమైన పోటీదారుడుగా ఉండిన అహ్మద్‌నగర్ మాలిక్ అంబర్ యొక్క బలమైన వ్యతిరేఖతను మీరి మొఘలు సామ్రాజ్యముతో కలుపబడెను. 1636లో షాజహాన్ మహబత్‌ఖాన్ సహాయముతో అహ్మద్‌నగర్ నిజాం షాహి రాజులను లొంగదీసుకొనెను. షియా మతమునకు చెందిన గోల్కండ సుల్తాన్ తన మంత్రి మీర్‌జుమ్లాను ఖైదు చేసి జైలులో బంధించుట కారణముగా చూపి ఔరంగజేబు గోల్కండపై దండెత్తెను. దీనితో ఒప్పందమొకటి కుదుర్చుకొనబడెను. దాని ప్రకారం కుతుబ్‌షాహి మొఘలు సామ్రాజ్య ఆధీనములోని ఒక సామంత రాజ్యమయ్యెను.

దక్కన్ సుల్తానులు

బహమనీ సుల్తానులచే ఒక శతాబ్దము వరకు శ్రేయస్సుతో పాలించబడి, మహారాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్‌లోని ఎక్కువ భాగాన్ని, కర్ణాటకలో కొంత భాగాన్ని కలిగిన దక్కను ప్రాంతము పలు రాజ్యాలుగా విడిపోయి, గోల్కండ (కుతుబ్‌షాహి), బీజాపూర్ (అదిల్‌షాహి), బీరర్ (ఇమత్‌షాహి), బీదర్ (పరీద్‌షాహి), అహ్మద్‌నగర్ (నిజాంషాహి) మొదలగు నూతన ప్రభుత్వాలు రూపొందాయి. ఈ ప్రాంతాలన్నీ ఉమ్మడిగా దక్కను సుల్తాను రాజ్యాలు లేదా దక్షిణ సుల్తాను రాజ్యాలుగా పిలువబడెను.

11th_History_Telugu_Medium_Unit_14.indd 250 28-02-2023 14:35:48

1638లో షాజహాన్ పర్షియన్ సామ్రాజ్యములో నెలకొన్న రాజకీయ కుట్రలను అనుకూలముగా చేసుకొని, అక్బర్‌చే ఆక్రమించబడి బహంగీర్‌చే కోల్పోయిన కాందహార్‌ను మొఘలు సామ్రాజ్యంలో కలుపుకొనెను.

పోర్చుగీసువారు గోవాలో ఒక వైశ్రాయి నేతృత్వంలో ఆధిపత్యం కలిగియుండిరి. అయితే వారు తమ స్థావరాలను బెంగాలులో మారుమూల ప్రాంతమైన హుగ్లీలో కలిగియుండిరి. షాజహాన్ పోర్చుగీసువారిని వారి నివాసముల నుండి తరిమివేయమని ఆదేశించాడు. హుగ్లీలో దాదాపు 200 పోర్చుగీసువారు తమ ఆధీనములో 600 మంది భారతీయ బానిసలను కలిగియుండిరి.



నూర్‌జహాన్

వారిలో ఎక్కువ మందిని పోర్చుగీసువారు బలవంతముగా మత మార్పిడి చేసి క్రైస్తవులుగా మార్చారు. ఇంకనూ గోవాలో పోర్చుగీసువారు తమను కాపాడుకొనుటకు కఠినముగా పోరాడిననూ మొఘలు దళములచే సులభముగా ఓడింపబడిరి.

1641లో షాజహాన్ యొక్క మంత్రి మరియు మామ ఆసఫ్‌ఖాన్ మరణించెను. ఆసఫ్‌ఖాన్ సోదరి షాజహాన్ మాజీ శత్రువైన నూర్జహాన్ 1645 డిసెంబర్ వరకు జీవించియుండిరి. ఆమె పదవి విరమణ తరువాత ఎలాంటి సమస్యలను అతనికి కలిగించలేదు.

ఫ్రాన్స్ రాజు 14వ లూయి యొక్క సమకాలికుడైన షాజహాన్ 30 సంవత్సరములు పరిపాలించెను. అతని కాలములో రాజు కొరకు ప్రఖ్యాతి గాంచిన నెమలి సింహాసనము చేయబడెను. ఇతడు ఆగ్రాలోని యమునా నదీతీరంలో తాజ్‌మహల్‌ను నిర్మించాడు. బెర్నియర్ (ఫ్రెంచి వైద్యుడు, యాత్రికుడు),

మొఘలు కాలమునాటి యూరోపియన్ల స్థావరములు:

పోర్చుగీసువారు : 1510లో అల్బుక్కర్క్ బీజాపూర్ సుల్తాన్ నుండి గోవాను ఆక్రమించుకొని దానిని తూర్పు పోర్చుగీసు సామ్రాజ్యమునకు రాజధాని చేసెను. సాల్‌సెట్, బొంబాయి తూర్పు తీర ప్రాంతములో మద్రాసు సమీపములోని సాంథోమ్ మరియు బెంగాలులోని హుగ్లీ వంటి ప్రదేశములందు పోర్చుగీసు స్థావరములు ఏర్పరచబడెను.

డచ్చివారు : డచ్చివారు మచిలీపట్టణము (1605), పులికాట్ (పలవేర్కాడు) (1610), సూరత్ (1616), భీమిలీపట్టణము (1641), కారైక్కాల్ (1645), చినాసూర (1653), ఖాశింబజార్, బారానగర్, పాట్నా, బాలాసోర్, నాగపట్టణం (1658లో అన్నియూ), కొచ్చిన్ (1663) లాంటి ప్రదేశములందు తమ వ్యాపార స్థావరములను ఏర్పాటు చేశారు.

డానిష్ : డెన్మార్క్ దేశస్తులు భారతదేశములో వాణిజ్య స్థావరములను ఏర్పరచిరి. తమిళనాడులో తరంగంబాడి నందు 1620న నివాస స్థావరమును ఏర్పరచిరి. బెంగాలులోని సేరంపూర్ వారి రాజధానిగా ఉండెను.

ఫ్రెంచ్ : సూరత్ (1668), మచిలీపట్టణం (1669) అప్పట్లో చిన్న గ్రామముగానున్న పాండిచ్చేరి (1673), బెంగాలులోని చంద్రనాగూర్ (1690) వంటి ప్రదేశములు ఫ్రెంచివారి ప్రారంభకాల నివాస స్థావరములగును. ఆ తర్వాత కాలంలో మలబార్‌లోని మాహే, చోళమండల తీరములోని యానాం (రెండునూ 1725లో) మరియు కారైకాల్ (1739) వంటి ప్రాంతములను ఆక్రమించుకొనిరి.

అంగ్లేయులు: మొదట్లో కంపెనీవారు సూరత్‌లో ఒక వ్యాపార కేంద్రాన్ని స్థాపించారు. (1612లో అక్కడ ఒక వ్యాపార కేంద్రం అమర్చబడింది.) తరువాత మద్రాసు (1639), బొంబాయి (1668), కలకత్తా (1690) వంటి ప్రాంతములను పొందెను. కంపెనీ పలు వ్యాపార నివాస ప్రాంతములను కలిగియున్ననూ, బెంగాలులోని విలియంకోట, మద్రాసులోని సెయింట్ జార్జ్‌కోట మరియు బొంబాయిలోని బొంబాయి కాస్టిల్ మొదలగు మూడు ప్రధాన వాణిజ్య కేంద్రాలను కలిగియుండెను.

11th_History_Telugu_Medium_Unit_14.indd 251 28-02-2023 14:35:48

తాజ్‌మహల్ : తాజ్‌మహల్ మొఘలుల వాస్తు శిల్పానికి నిదర్శనమైన ప్రత్యేక కళాఖండం. ఇది భారతదేశ, పారశీక మరియు మహ్మదీయ నిర్మాణముల కలయిక. 1612లో తన వివాహము నుండి ప్రారంభించి, 1631న ప్రసవంలో మరణించేటంత వరకు విడదీయని సహచారిగా ఉన్న తన భార్య ముంతాజ్ మహల్‌కు అమర వైభవాన్ని అందించడానికి షాజహాన్ తాజ్‌మహల్‌ను నిర్మించాడు. పారశీక వంశమునకు చెందిన భారతీయుడు ఉస్తాక్ అహ్మద్ లహౌరి అనునతడు ముఖ్య వాస్తుశిల్పిగా, కట్టడ ప్రణాళికను తయారుచేసిన ఘనత ఆ కాలపు వాస్తుశిల్పులకు చెందినది. ఈ భవనపు ముఖద్వారము, ఉద్యానవనము, మసీదు, సమాధి (నాలుగు గోపురములు) వంటివన్నియూ ఏకీకృత కట్టడంగా నిర్మించబడినది. 1632లో భవన నిర్మాణము ప్రారంభమయ్యెను. భారతదేశము, పారశీకము, ఒట్టోమాన్ సామ్రాజ్యము, ఐరోపా ప్రాంతములనుండి 20వేలకు పైగా కార్మికులు సమాధి కట్టడ పనులను 1638-39లో ముగించుటకు నియమించబడిరి. సమీపములో ఉన్న ఇతర భవనములు 1643లో పూర్తి చేయబడెను. అలంకార పనులు మాత్రము కనీసం 1647 వరకు కొనసాగినవి.



తాజ్‌మహల్

తావర్‌నియర్ (ఫ్రెంచి వజ్రాల వ్యాపారి, యాత్రికుడు), మండెల్‌స్లో (జర్మన్ యాత్రికుడు, సాహసవీరుడు), పీటర్ ముండి (ఆంగ్లేయ వ్యాపారి), మనుక్షి (ఇటలీ రచయిత మరియు యాత్రికుడు) మొదలగు ఐరోపియులు షాజహాన్ పరిపాలన కాలంలో భారతదేశమునకు వచ్చిరి. భారతదేశము గురించి విపులమైన విషయములను రచించి వెళ్ళిరి.

షాజహాన్ చివరి రోజులలో అతని యొక్క నలుగురు కుమారుల మధ్య సింహాసనము కొరకు పోటీ ఏర్పడినది. అతని జ్యేష్ఠ కుమారుడైన దారా షుకో చక్రవర్తి కావలెనని షాజహాన్ ఇష్టపడెను. దారా షుకో చక్రవర్తిగా ప్రకటించబడుట ఇతర సోదరులకు నచ్చలేదు. మూడవ కుమారుడైన ఔరంగజేబు ప్రజలను మరియు పరిస్థితులను అంచనావేయుటలోను, సరియైన ప్రణాళికలు వేయుటలోనూ చిత్తశుద్ధిలేనివాడుగా ఉండెను. దారా షుకో సున్నీ ముస్లిం తెగకు చెందినవాడైనను సూఫీ తత్వముల మీద ఆసక్తి కలిగియుండెను. షాజహాన్ యొక్క నలుగురు కుమారుల మధ్య జరిగిన వారసత్వ పోరులో మూడవ కుమారుడైన ఔరంగజేబు విజయము సాధించెను.

ఔరంగజేబు షాజహాన్‌ను గృహనిర్బంధములో వుంచి, తననుతాను మొఘలు చక్రవర్తిగా ప్రకటించుకొనెనన్న విరిగిన మనసుతో షాజహాన్ ఒక అంతఃపుర ఖైదిగానే 1666 జనవరి నెలలో మరణించెను. తాజ్‌మహల్‌లో అతని భార్య సమాధి ప్రక్కనే ఖననము చేయబడెను.

ఢిల్లీ సింహాసనము కొరకు జరిగిన వారసత్వపోరులో తన సోదరుడైన ఔరంగజేబు చేతిలో ఓడిపోయిన దారా షుకో తత్వజ్ఞాన యువరాజు అని పిలువబడెను. అనేక సంస్కృతులను అక్షరబద్ధం గావించిన ఇతడు, హిందూ మతమునకు మరియు ఇస్లాం మతమునకు దగ్గరి సంబంధము ఉండుటను గ్రహించెను. ఇతడు ఉపనిషత్తులను సంస్కృతము నుండి పర్షియా భాషలోనికి అనువాదము చేసెను.

14.8 ఔరంగజేబు (1658–1707)

ఔరంగజేబు ఆలంఘీర్ పేరుతో (ప్రపంచమును జయించినవాడు) 1658వ సంవత్సరములో సింహాసనము కొరకు వారసత్వ యుద్ధములో తనతో పోటీపడిన దారా షుఖో సుజ మరియు మురాద్‌లపై విజయము సాధించి, సింహాసనమును అధిష్టించెను. అతని యొక్క 50 సంవత్సరముల పరిపాలనను

11th_History_Telugu_Medium_Unit_14.indd 252 28-02-2023 14:35:51

రెండు సమభాగములుగా విభజింపవచ్చును. మొదటి 25 సంవత్సరములు అధికముగా ఉత్తరభారతదేశ రాజకీయములో నిమగ్నమైయుండెను. దక్కన్ ప్రాంతము అతని యొక్క వైశ్రాయిల ఆధీనములో ఉండెను. 1681లో అతని కుమారులలో ఒకడైన యువరాజు అక్బర్ చేసిన తిరుగుబాటు కారణముగా అతడు దక్కనుకు వెళ్ళుటకు వీలయ్యెను. మరలా అతడు ఢిల్లీకి వెనుదిరిగి వెళ్ళలేదు. అసంతృప్తితో కలత చెందిన ఇతడు 1707లో అహ్మద్‌నగర్‌లో కన్నుమూసెను.

మొఘలు సామ్రాజ్యఎల్లలను విస్తరింపజేయుటకు ఔరంగజేబు అనేక దండయాత్రలు చేపట్టెను. వాయువ్యములోను, ఈశాన్యములోను అతడు చేపట్టిన యుద్ధముల వలన ఖజానా ఖాళీ అయ్యెను. ఇతని యొక్క తండ్రి కాలములోనే భూమి పన్ను పండిన పంటలో 1/3 వ వంతు నుండి 1/2వ వంతునకు (సగభాగంగా) పెంచబడినది. ఔరంగజేబు చేపట్టిన దీర్ఘకాలిక యుద్ధములు రైతుల మీద అధిక పన్ను మోపు అవసరమును ఏర్పరచినది. ప్రారంభములో షాజహానాబాద్ అతని యొక్క రాజధానిగా ఉండెను. కానీ, 20 సంవత్సరముల తరువాత తన దీర్ఘ దండయాత్రల సమయములో ఔరంగజేబు ఎక్కడెక్కడ విడిది చేశాడో ఆయా స్థలములకు రాజధాని మారినది.


ఔరంగజేబు

ఉత్తర భారతదేశములో ఔరంగజేబుకు వ్యతిరేఖముగా మూడు ముఖ్య తిరుగుబాట్లు చెలరేగినవి. జాట్‌లు (మధుర జిల్లా), సత్నామీలు (హర్యాన ప్రాంతము), మరియు సిక్కులు మొదలగువారు తిరుగుబాటు చేసిరి. జహంగీరు మరియు షాజహాన్ కాలములోని జాట్‌లు ఎడతెరిపి లేకుండా చేసిన తిరుగుబాటు 1669 సంవత్సరములో తాత్కాలికముగా అణచివేయబడినను, ఔరంగజేబు మరణము తరువాత కూడా దృఢముగానే ఉండిరి. సత్నామీల తిరుగుబాటు స్థానిక హిందూ జమీందారుల మద్దతుతో అణిచివేయబడింది. సిక్కుల తిరుగుబాటు అనునది అధికార పూర్వకముగా సిక్కు గురువు పదవిని అనుభవిస్తూ వచ్చిన తేజ్ బహదూర్‌కు వ్యతిరేఖముగా, ఆ పదవి మీద ఆశ కలిగిన 'రామరాయ్' చేపట్టిన కుట్ర కారణముగా విస్ఫోటనము చెందినది. చివరిలో సిక్కుల 9వ గురువైన 'తేజ్‌బహదూర్' హత్య వలన తిరుగుబాటు ముగిసినది.

అన్ని వర్గములకు చెందిన హిందువుల మీద 'జిజియా పన్ను' విధించవలెనని ఔరంగజేబు తీసుకొన్న నిర్ణయము అంతవరకు చక్రవర్తికి విశ్వాసముగా సేవచేస్తూ వచ్చిన రాజస్థాన్‌కు చెందిన నాయకుల మనస్సులో అలజడి ఏర్పడినది. మార్వర్ పాలకుడు జస్వంత్‌సింగ్ మరణము తరువాత వారసత్వ సమస్య ఏర్పడినది. ఈ సమస్యలో ఔరంగజేబు కలుగజేసుకొని జశ్వంత్‌సింగ్ మనుమడైన ఇంద్రాసింగ్‌ను నామమాత్ర రాజ పదవిలో అమర్చుటకు చేపట్టిన ప్రయత్నముపై జశ్వంత్‌సింగ్ భార్య రాజపుత్ర రాణి 'రాణిహాది' ఆగ్రహము వ్యక్తము చేసెను. 'రాథోర్' రాజపుత్రుల సహకారముతో ఆమె చేపట్టిన తిరుగుబాటు అణచివేయబడెను. మార్వార్ రాజకీయాలలో ఔరంగజేబు కలుగజేసుకొన్నందున కోపము చెందిన మేవారు యొక్క రాణా రాజ్‌సింగ్ తిరుగుబాటులో పాల్గొనెను. ఈ తిరుగుబాటును ఔరంగజేబు కుమారుడైన అక్బర్ ఆదరించెను. అయినను మొఘలు సైన్యమునకు రాణా సైన్యము సరితూగలేనందువలన గెరిల్లా యుద్ధ విధానమును చేపట్టి, 1680లో తాను మరణించేటంతవరకు రాణా పోరాడెను. 1681లో మేవారు యొక్క క్రొత్త రాణాగా పదవి చేపట్టిన రాణా జైసింగ్ ఔరంగజేబుతో ఒక శాంతి ఒప్పందముపై సంతకము చేసెను.

ఔరంగజేబు యొక్క దక్కను విధానము

ఔరంగజేబు యొక్క దక్కను విధానము అనునది పెరుగుచున్న మరాఠీయుల ఆధిపత్యమును నియంత్రించుట 'షియా' తెగకు చెందిన దక్కను సుల్తాను రాజ్యములైన గోల్కొండ, బీజాపూర్ యొక్క తిరుగుబాటు వైఖరికి అడ్డుకట్ట వేయుట మరియు దక్కనులో ఆశ్రయము పొందిన తన కుమారుడైన యువరాజు అక్బర్ యొక్క తిరుగుబాటును అణచివేయుట మొదలగువాటిని లక్ష్యముగా కలిగియున్నది. ఔరంగజేబు 1682లో దక్కనుకు వచ్చెను. 1707లో తన మరణము వరకు దక్కనులోనే నివసించెను. బీజాపూర్ యొక్క 'ఆదిల్‌షా' వంశమునకు చెందిన సుల్తాన్ 'సికందర్ ఆదిల్‌షా' ఔరంగజేబు యొక్క అనేక దండయాత్రలకు

11th_History_Telugu_Medium_Unit_14.indd 253 28-02-2023 14:35:51

ఎదురొడ్డి నిలిచెను. ఔరంగజేబు 1685లో తన కుమారుడైన 'ఆజామ్ షా'ను పంపినను ప్రయోజనము లేదు. తరువాత మరో కుమారుడైన 'షాఆలమ్'ను బీజాపూర్‌ను ఆక్రమించుటకు పంపెను. షియా ముస్లీమైన బీజాపూర్ సుల్తాన్ తన నైపుణ్యముతో కోటను సంరక్షించెను. కానీ, ఔరంగజేబు ప్రత్యక్షముగా యుద్ధరంగములో దిగి, చివరి వరకు పోరాడినట్లు తన సైన్యమునకు ఉత్తేజము కలిగించినందువలన బీజాపూర్ సుల్తాన్ ఓడిపోయెను. గోల్కొండ సుల్తాను 1687లో ఓడింపబడి, గోల్కొండ కైవశము చేసుకోబడినది.

మరాఠీయుల అణచివేత చర్యలు

శివాజీ నాయకత్వములోని మరాఠీలు ఔరంగజేబుకు పెను సవాలుగా ఉండిరి. ఔరంగజేబు తన రెండు ముఖ్య సేనాధిపతులైన సాయిస్తాఖాన్ మరియు జైసింగ్‌లను ఒకరి తర్వాత ఒకరిగా శివాజీని ఖైదు చేయుటకు పంపెను. జైసింగ్ శివాజీని ఖైదు చేసి ఢిల్లీకి తీసుకొని వచ్చెను. కానీ, శివాజీ అక్కడినుండి తప్పించుకొని వెళ్ళి దక్కను చేరెను. శివాజీ గెరిల్లా యుద్ధ విధానమును అనుసరించి 1680లో తన 53 సం॥ వయస్సులో తాను మరణించునంత వరకు మొఘలు సైన్యమును ఎదురించి యుద్ధము చేసెను. శివాజీ కుమారులు కూడా 1707లో ఔరంగజేబు మరణించునంతవరకు అతనిని తీవ్ర శోకమునకు గురిచేసిరి. 1707లో ఔరంగజేబు మరణము భారతదేశ చరిత్రలో ఒక మలుపు అగును. ఎందుకనగా తరువాత 150 సంవత్సరముల వరకు బలహీనులైన వారసులచే పరిపాలించబడిననూ, ఔరంగజేబు మరణముతోనే మొఘలు సామ్రాజ్యము ముగింపునకు వచ్చినది.

ఔరంగజేబు యొక్క ఇతర అణచివేత చర్యలు

సింహాసనము అధిష్టించు పోటీలో తన ముఖ్యప్రత్యర్థియైన తన సోదరుడు 'దారాసుఖో'కు సిక్కులు సహాయపడిరి అనే కారణముగా వారి మీద ఔరంగజేబు ద్వేషమును కలిగియుండెను. ఔరంగజేబు ఆజ్ఞ ప్రకారము గురు తేజ్ బహుదూర్ హత్యగావింపబడెను. ఈ పరిస్థితులలో రాజపుత్రులు తమను స్వతంత్ర రాజులుగా ప్రకటించుకొనిరి. వీరికి వ్యతిరేఖముగా ఔరంగజేబు తన కుమారుడైన యువరాజు అక్బర్ నాయకత్వములో గొప్ప దండయాత్ర చేపట్టెను. కుమారుని యొక్క ద్రోహము తెలియకనే ఔరంగజేబు ఈ నిర్ణయము తీసుకొని ఉండవచ్చును. ఎట్లైనను యువరాజు తననుతానే మొఘలు చక్రవర్తిగా ప్రకటించుకొనెను. నిరంతరము చేపట్టిన చర్యలు అతనిని దక్కనుకు వెళ్ళునట్లు చేసెను. అక్కడ అతడు శివాజీ కుమారుడైన "శంభాజీ" సహాయమును పొందెను. ఔరంగజేబు ప్రత్యక్షముగా రంగములో దిగినపుడు పర్షియాకు తప్పించుకొని పారిపోయిన యువరాజు అక్బర్ మరల తిరిగి రాలేదు. 1689లో "శంభాజీ" ఖైదు చేయబడి చంపబడెను. బీజాపూర్ మరియు గోల్కొండ సుల్తానులు పూర్తిగా లొంగిపోవు స్థితికి నెట్టబడిరి.

ఔరంగజేబు పరిపాలన యొక్క చివరిలో మొఘలు సామ్రాజ్య పతనము ప్రారంభమయ్యెను. ఔరంగజేబు మరణము తరువాత వచ్చిన వారసత్వ రాజ్యములచే సామ్రాజ్య పతనము వేగవంతమయ్యెను.

గోల్ గుంబజ్ :1480 నుండి 1686 వరకు పాలించిన 'ఆదిల్‌షాహి' వంశము యొక్క రాజధాని బీజాపూర్ (నవీన విజయపుర) అగును. ఇది అద్భుతమైన కట్టడములకు, మసీదులకు ప్రసిద్ధి చెందినది. ఈ వంశము యొక్క 7వ పరిపాలకుడైన మహమ్మద్ ఆదిల్‌షా (1627–1656) యొక్క సమాధియే గోల్‌గుంబజ్ (వృత్తాకార గోపురం) అగును. ఆదిల్‌షా దీనిని తాను బ్రతికియున్నప్పుడే కట్టించెను. ఇది అగ్ని పర్వతపు ముదురు నల్లరాళ్ళచే కట్టబడి, బాహ్యతలము సున్నపురాయితో అలంకరించబడి, సాధారణముగాను, అందముగాను తీర్చిదిద్దబడినది. కట్టడము యొక్క నాలుగు మూలలలో నాలుగు అష్టభుజ బురుజులు ఉన్నవి. ఒక్కొక్క బురుజు ఏడు అంతస్థులను, ఒక్కొక్క అంతస్తు అనేక కిటికీలను కలిగి సందర్శకులను ఆశ్చర్యమునకు గురిచేయును. రోమ్ యొక్క పవిత్ర సెయింట్ పీటర్ దేవాలయమునకు తరువాత ప్రపంచములోనే రెండవ పెద్ద గుమ్మటం (గోపురము) ఇదియే అగును. దీని యొక్క లోపలి గోడ పొడవు 135 అడుగులు ఎత్తు 178 అడుగులు. ఇక్కడ కొంచము ఎత్తైన మేడ మీద మహమ్మద్ ఆదిల్‌షా, అతని భార్య 'అరూస్ బీబి', అతని కుమారుడు, మనుమడు, మనుమడి భార్య రంభ మొదలగు ఐదుగురి సమాధులున్నవి.

11th_History_Telugu_Medium_Unit_14.indd 254 28-02-2023 14:35:51



11th_History_Telugu_Medium_Unit_14.indd 255 28-02-2023 14:35:51

సామ్రాజ్యము సులభముగా పాలించుటకు వీలుకాని పరిమాణములో విస్తరించినది. సామ్రాజ్యమునకు బహుదూరములోనున్న ప్రాంతములను పర్యవేక్షించుటకు తగినట్లు నమ్మకస్థులైన సభ్యులను ఔరంగజేబు కలిగియుండలేదు. అతని యొక్క అనేక మంది రాజకీయ ప్రత్యర్థులు మొఘలు ఆధిపత్యమును ధిక్కరించి స్వతంత్ర రాజ్యములుగా ప్రకటించుకొనిరి. దక్కను వ్యవహారములలో ఔరంగజేబు పూర్తిగా జోక్యము చేసుకొన్నందువలన, సామ్రాజ్యము యొక్క ఇతర ప్రాంతములలో ఏర్పడిన వ్యతిరేకతను ఎదుర్కొనుటకు వీలుకాలేదు. ఔరంగజేబు మరణించిన కొద్దికాలములోనే భారత రాజకీయములో మొఘలు సామ్రాజ్యము ఒక బలహీనశక్తిగా మారినది.

ఔరంగజేబు మరల జిజియా పన్నును విధించెను. క్రొత్తగా దేవాలయములు నిర్మించకూడదని ఆజ్ఞజారీ చేసెను. కానీ, పాత దేవాలయములో మరమ్మతు పనులకు అనుమతి ఇచ్చెను. ఈ చర్యలు అతని మత విశ్వాసములో మాత్రమే కాకుండా, రాజకీయ నిర్బంధములో కూడా వేళ్ళూనుకొన్నవి. కానీ, ఒక నిజమైన ముస్లింగా సాధారణముగా విధించబడు భూపన్ను కంటే అధికముగా వసూలు చేయబడు 'అబ్‌వాబ్' అను పన్నును షెరియా చట్టముచే ఆమోదించబడలేదన్న కారణముతో నిలిపివేసెను. అదేవిధముగా దేవాలయములకు సంబంధించిన అతని చట్టములు కూడా పాతవే అగును. ఈ చట్టములు రాజకీయ ద్వేషములు ఉన్న ప్రాంతములలో మాత్రమే ఆచరణకు వచ్చినది. రాజకీయ విధేయత లేని ప్రాంతములలో దేవాలయములు నిర్మించుటకు దానములు చేసెను. షాజహాన్ పరిపాలనా కాలముతో పోల్చినచో ఔరంగజేబు పరిపాలనా కాలములో హిందు అధికారులు అధిక సంఖ్యలో ప్రభుత్వ యంత్రాంగములో పనిచేసిరి అనునది ఇక్కడ ముఖ్యముగా పేర్కొనదగిన అంశము.

14.9 మొఘలుల సమాజము

భారతదేశ జనాభా 16వ శతాబ్దములో 15 కోట్లుగా మరియు 18వ శతాబ్దములో 20 కోట్లుగా అంచనా వేయబడినది. భూవైశాల్యములో అధిక భాగం అడవులుగా ఉన్నందువలన వ్యవసాయ భూముల పరిమాణము తక్కువగానే ఉండియుండవలెను. సమాజము యొక్క ప్రధాన వృత్తి వ్యవసాయమే ఐనందువలన సామాజిక వ్యవస్థలో గ్రామ సమూహమే ప్రధానమైనది అగును. గ్రామముల స్వభావము, నిర్మాణము మరియు పాలనా విధానము మొదలగుని ప్రాంతమునకు ప్రాంతమునకు వ్యత్యాసమున్నను గ్రామ నిర్వహణలో కొన్ని పోలికలు ఉండెను. 'ముకాడమ్' అని పిలువబడిన గ్రామ పెద్దలు గ్రామ పరిపాలన అంగమైన పంచ్ (పంచాయితి) అను వ్యవస్థను ఏర్పాటు చేసిరి. గ్రామ స్థాయిలో పన్నులు వసూలు చేయుట మరియు వాటికి సంబంధించిన ఖాతాల నిర్వహణ ఈ పంచాయితి యొక్క బాధ్యత. ఈ పంచాయితి ఉపయోగములేని భూములను గ్రామ కళాకారులు, దిగువ స్థాయి కార్మికులు, సేవకులు మొదలగువారికి వారు చేసిన సేవలకు ప్రతిఫలముగా అందించినది.

సమాజము యొక్క మధ్యతరగతి వర్గము అనునది మున్‌సబ్దారులు, చిన్న దుకాణదారులు, హకిమ్‌లు (డాక్టర్లు), సంగీత కళాకారులు, చిత్రకారులు, మొఘలుల పరిపాలనలోని క్రింది స్థాయి అధికారులు మొదలగువారిని కలిగియుండినది. జీతమును పొందు వర్గము కూడా ఉండినది. వీరు 'మాదాద్-ఇ-మాష్' అను మాన్యమును మొఘలు చక్రవర్తుల నుండియు, స్థానిక పాలకులు మరియు జమీందారుల నుండియు పొందిరి. వీరు గ్రామ ఉన్నత వర్గముగా మారి, గ్రామములు మరియు నగరములకు అనుసంధానకర్తలుగా యుండిరి. ఢిల్లీ, ఆగ్రా, ఫతేపూర్ సిక్రీ, లాహోర్, అహ్మద్‌నగర్, ముల్తాన్ మొదలగునవి సామ్రాజ్యములోని ప్రధానమైన నగరములగును. అవి సమకాలిక ఐరోపా నగరములైన లండన్, పారీస్ నగరములకు దీటుగా ఉండెను.

ప్రత్యేక హక్కులు మరియు రాయితీలు పొందియున్న వర్తకులకు, సౌలభ్యములేని వర్తకులకు మధ్య జీవన ప్రమాణములోని అసమానత స్పష్టముగా తెలియుచున్నది. సమాజములో క్రింది స్థాయిలో ఉన్న ప్రజలలో పురుషులు లంగోట అను వస్త్రమును మరియు స్త్రీలు చీరలను ధరించిరి. పాదరక్షలు ధరించుట కొందరికి మాత్రమే పరిమితం చేయబడెను. నిరుపేద ప్రజలు మట్టి ఇండ్లలో నివసించిరి. వారి యొక్క ఆహారము గోధుమ, చపాతీలు, పప్పుదినుసులు మరియు కాయగూరలు అగును. మొఘలు సమాజములో హక్కులు మరియు రాయితీలు కలిగియున్న జమీందార్లు మరియు ప్రభువులు కలిగియున్న వర్గము ఆడంబర జీవితమును గడిపెను. మున్‌సబ్‌దారులైన ప్రభువులు జాగీరులను

11th_History_Telugu_Medium_Unit_14.indd 256 28-02-2023 14:35:51



రాజా మాన్‌సింగ్



రాజా తోడర్‌మాల్



రాజా బీర్బల్

(నేల మాన్యము), తమ అర్హతకు తగినట్లు జీతమును పొందుచుండిరి. వీరు అణకువ మరియు విధేయతగా ఉండిరి. ప్రభువులు అధిక సంఖ్యలో సేవకులను, గుర్రములను, ఏనుగులను కలిగియుండిరి. వారు పండ్ల తోటలను, నీటి కాలువలను కలిగియున్న అందమైన గృహాలలో నివసించిరి. చక్కటి దుస్తులను ధరించిరి.

ఆధిక్యత కలిగిన వర్గములు మరియు జాతులకు చెందిన జమీందారులు ఆయుధములు ధరించిన సైన్యముతో భూమిమీదను, వ్యవసాయదారుల మీదను ఆధిపత్యమును కలిగిన రాయితీలను పొందియుండిరి. అబుల్‌ఫాజిల్ తన అయిన్-ఇ-అక్బరీలో జమీందారులు అగుటకు కావలసిన అర్హతలు గల జాతులను పట్టిక చేసెను. అనేకముగా ఉన్నత జాతికి చెందిన హిందువులు మరియు రాజపుత్రులు జమీందారులుగా ఉండిరి. జమీందారులు కౌలు చెల్లించని వ్యవసాయదారుల నుండి భూమిని స్వాధీనం చేసుకొను హక్కును కలిగియుండిరి.

మొఘలు సామాజిక నిర్మాణములో ఉండిన ప్రభువులలో అనేక మంది మధ్య ఆసియా మరియు ఇరాన్ నుండి వచ్చినవారగుదురు. ఆఫ్ఘనులు, భారత ముస్లింలు (షేక్ జాదాస్ అని పిలువబడిరి), రాజపుత్రులు మరియు మరాఠీలు మొదలగువారు సమాజములో ఉన్నత స్థితిని పొందియుండిరి. అక్బరు పరిపాలన కాలములో 15 శాతం కంటే ఎక్కువ మంది ప్రభువులు రాజపుత్రులు అని పరిగణింపబడుచున్నది. రాజా తోడర్‌మల్, రాజా మాన్‌సింగ్ మరియు రాజా బీర్బల్ మొదలగువారు అక్బర్ కాలములో ప్రసిద్ధి చెందిన రాజపుత్ర ప్రభువులు, రాజపుత్రులు ప్రభుత్వ నిర్వహణలో అనేక పదవులకు కాయస్తులు మరియు ఖత్రిస్‌లను నియమించిరి. జహంగీరు, షాజహాన్ మరియు ఔరంగజేబు మొదలగువారు మరాఠీయులను ప్రభువులుగా నియమించిరి. ఉదా॥ శివాజీ తండ్రి షాజి భోంస్లే కొంతకాలము షాజహాన్ వద్ద పనిచేసెను.

భారతదేశములో మెరుగైన జీవనము గడుపుటకు అవకాశము అధికముగా ఉన్నందువలన, మధ్య ఆసియా నుండి నిరంతర వలసలు ఏర్పడినవి. ఈ వలసలు విభిన్న సమీకరణకు, తద్వారా సాంస్కృతిక సుసంపన్నమునకు దారితీసినది. ప్రభువులు జాతి ఆధారముగా విభజింపబడియున్నను, వారు పర్షియా మరియు ఇండియా మూలాలు కలిగిన గాయకులు, సంగీతకళాకారులు మరియు చిత్రకారులను ఆదరించుట మూలముగా ఒక సామరస్య మిశ్రమ సంస్కృతిని పెంపొందించిరి.

సమాజములో కులం (జాతి) ఒక ఆధిపత్య వ్యవస్థగా ఉండెను. క్రింది స్థాయి జాతులవారు తీవ్రమైన అణచివేతకు గురియైరి. సామాజిక తారతమ్యాలకు వ్యతిరేఖముగా భక్తి ఉద్యమము తిరుగుబాటు జెండా ఎగురవేసినను, నిరాశ మరియు ప్రతికూల పరిస్థితులలో చిక్కి భూములులేని రైతులు నిర్బంధ శ్రమకు గురియైరి.

వారసత్వపు ఆస్తిలో మహిళలకు కనీస హక్కులు మాత్రమే ఉండినది. ఉన్నత జాతి మహిళలకు వితంతు పునర్వివాహము నిషేధింపబడినది. స్త్రీలు గృహ కార్యకలాపములతోపాటు , నూలు వడకడం కూడా చేసిరి. వ్యవసాయ పనులలో సహాయము చేసిరి. మొఘలుల పరిపాలన ఉన్నత జాతి సమూహములలోనున్న సతీసహగమన అలవాటును తొలగించుటకు ప్రయత్నములు చేపట్టినది. ముస్లిం

11th_History_Telugu_Medium_Unit_14.indd 257 28-02-2023 14:35:52

వధువులు వివాహము జరుగునపుడు మెహర్ (mehr) (కన్యాశుల్కము– వరుడు వధువుకు తప్పనిసరి చెల్లించవలసిన డబ్బు) పొందు హక్కును కలిగియుండిరి. ఇంకను వారసత్వ ఆస్తులలో పురుషులతో సమానముగా కాకున్నను స్త్రీలు కొంతమేరకు వాటా పొందు హక్కును కలిగియుండిరి.

14.10 ఆర్థిక వ్యవస్థ

మొఘలుల ఆర్థిక వ్యవస్థ అడవులపై ఆధారపడిన వ్యవసాయ ఆర్థికమగును. అడవులు చేతివృత్తుల కళాకారులకు కావలసిన ముడిపదార్థములను అందించినవి. వడ్రంగివారు, ఓడలను నిర్మించేవారు, లక్క సామాన్లను తయారుచేయువారు, కొయ్యబొమ్మలు చెక్కువారు మొదలగువారికి అవసరమైన కలపను అడవులు అందించినవి. నేత కార్మికులకు మరియు నూలు వడకువారికి కావలసిన ముడిపదార్థములు అందించినవి. కావున, ఉత్పత్తి మరియు అడవులకు మధ్య చాలా దగ్గరి సంబంధముండెను.

గ్రామీణ ప్రాంతములలో వివిధ వర్గములకు చెందిన ప్రజలు వ్యవసాయములో నిమగ్నమైయుండిరి. వ్యవసాయమే ఆర్థికమునకు మూలాధారము. ఆస్తి హక్కు నిరాకరించబడిన భూములులేని పేద రైతులు జనాభాలో సుమారు నాల్గవవంతు ఉండిరి. జమీందారులు మరియు గ్రామ పెద్దలు అత్యధిక భూములను కలిగియుండిరి. వాటిలో పనిచేయుటకు కూలివారు నియమింపబడి, వారికి జీతము డబ్బు రూపములోను, వస్తురూపములోను ఇవ్వబడెను. బావి నీటిపారుదలయే ముఖ్య నీటిపారుదలగా ఉండెను.

రబీ మరియు ఖరీఫ్ అను రెండు ఋతువులలో పైరు చేయబడిన పంటల రకములు జాబితా 'అయినీ అక్బరీ'లో ఇవ్వబడినది. పొగాకు మరియు మొక్కజొన్న 17వ శతాబ్దములో పరిచయమైనవి. దాని తరువాతనే మిరపకాయలు మరియు వేరుశెనగ పరిచయమైనవి. అనాసపండు 16వ శతాబ్దములో పరిచయము చేయబడినది. పోర్చుగీసువారు అనేక మామిడి రకములను పెద్ద మొత్తములో నాటిరి. బంగాళాదుంపలు, టమోటో మరియు జామ అనునవి తరువాత వచ్చినవి. 'ఇండిగో' (నీలిమందు) అనునది మొఘలు కాలము యొక్క ముఖ్యమైన వాణిజ్య పంట. బెంగాలు పట్టు ఉత్పత్తిలో అద్భుతమైన పెరుగుదలను సాధించి, ప్రపంచ మార్కెట్టుకు అధిక పట్టు వస్త్రములను ఎగుమతిచేయు ప్రధాన పట్టు ఉత్పత్తి కేంద్రముగా ఉండెను.

రైతులను భూమి పన్ను చెల్లించమని బలవంత పెట్టడం వలన, తమ అదనపు పంట దిగుబడిని సంతలో అమ్మవలసి ఉండెను. మొఘలాయి పాలక వర్గమునకు భూమి పన్ను ప్రధాన ఆదాయము. అది పండిన పంటలో ఒక భాగముగా నిర్ణయించబడియుండెను. ప్రభుత్వ యంత్రాంగము భూమి యొక్క ఉత్పత్తి సామర్థ్యమును మదింపుజేసి భూమిని సర్వే చేసి, మొత్తము విస్తీర్ణము ఆధారముగా చేసుకొని పన్ను నిర్ణయము చేయబడినది. అక్బర్ 'జప్తి' విధానము (తోడర్‌మాల్‌చే పరిచయము చేయబడిన విధానము) ప్రవేశపెట్టెను. భూవిస్తీర్ణము మరియు పండిన పంట ఆధారముగా రైతు రొక్కముగా చెల్లించవలసిన పన్ను నిర్ణయించబడెను. అనేక ప్రాంతములకు చెందిన రైతులు ప్రతి సంవత్సరము చెల్లించవలసిన ఈ పన్నుల వివరములను కలిగిన పట్టికలు 'దస్తారు'లు అని పిలువబడినవి.

పట్టణ ఆర్థిక వ్యవస్థ చేతివృత్తుల పరిశ్రమపై ఆధారపడియుండెను. ప్రత్తిని శుభ్రపరిచేవారు, నూలు తీయువారు (వడుకువారు), నేతపనివారు, రంగులు వేయువారు, ముద్రించువారు మరియు చాకలి మొదలగువారిని ప్రత్తివస్త్ర పరిశ్రమలో అధిక సంఖ్యలో నియమించిరి. ఇనుము, రాగి, వజ్రపు గనులు, తుపాకులు తయారుచేయుట మొదలగునవి ఇతర ముఖ్యపరిశ్రమలగును. కార్ఖానా అనబడు కర్మాగారములో అధిక ధర గల చేతి ఉత్పత్తులు ఉత్పత్తి చేయబడినవి. రాజ కుటుంబమునకు, ప్రభువులకు అవసరమైన ఉత్పత్తులు రాజ భవన కార్ఖానాలో ఉత్పత్తి చేయబడినవి. చేతివృత్తుల కళాకారులు ఉత్పత్తి చేసిన అదనపు ఉత్పత్తులను వర్తకులు స్థానిక మరియు దూరపు సంతలకు పంపించిరి.

వ్యాపారము మరియు వాణిజ్యము

దేశము యొక్క రాజకీయ సమైక్యత, సమర్థవంతమైన శాంతిభద్రతల నిర్వహణ చురుకైన వాణిజ్యమును మరియు వర్తకమును దృఢపరిచినది. అదనపు ఉత్పత్తిని దేశముల యొక్క వేర్వేరు భాగములకు నదీ మార్గములు, రహదారి మార్గములలో, ఎద్దులబండ్లలోను, ఒంటెల బండ్లలోను తీసుకుపోబడినవి. 'బంజారులు' అనబడు వర్తకులు అధిక మొత్తములో సరకులను సుదూర ప్రాంతములకు

11th_History_Telugu_Medium_Unit_14.indd 258 28-02-2023 14:35:52

తీసుకొనిపోవు నైపుణ్యము కలిగియుండిరి. బియ్యము, చక్కెర, మస్లీన్ పట్టు, ఆహారధాన్యాలు మొదలగువాటిని ఎగుమతి చేయుటలో బెంగాలు ప్రధాన కేంద్రముగా ఉండెను. చోళమండల సముద్రతీరము ప్రత్తి వస్త్ర ఉత్పత్తికి ప్రసిద్ధి చెందియుండెను. కాశ్మీరు శాలువలు మరియు తివాచీలు (కార్పెట్లు), హస్తకళా ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన లాహోర్ నుండి సరఫరా చేయబడినవి. వస్తువులను ఒక ప్రాంతము నుండి తీసుకొనిపోవుటకు 'హుండి' అను ఋణపత్రములు సహాయపడెను. ఏకీకృతము చేయబడిన 'సరాయిలు' (విశ్రాంతి గృహములు) వర్తకుల ప్రయాణమును ప్రోత్సహించినవి. హిందు, ముస్లీం మరియు జైన మతము వంటి అన్ని మతములకు చెందిన వర్తకులు ఉండిరి. గుజరాత్‌కు చెందిన 'బోరా' ముస్లీంలు, రాజస్థాన్‌కు చెందిన 'మార్వారీ'లు, చోళమండల తీరమునకు చెందిన 'చెట్టియార్లు' మరియు 'మలబారు' ముస్లీంలు మొదలగువారు ప్రసిద్ధి చెందిన వాణిజ్య సమూహములు.

పశ్చిమ ఆసియా మరియు ఐరోపా దేశముల వాణిజ్యమును ఐరోపావారే నియంత్రించిరి. భారతదేశ వర్తకుల పాత్రను నియంత్రించిరి. అధిక మొత్తములో వనరులను, అతి పెద్ద సైన్యమును కలిగియుండినను మొఘలు సామ్రాజ్యమునకు నౌకాదళ సామర్థ్యము లేకుండెను. తాము ఒక బలమైన నౌకాదళ యుగములో నివసించుచున్నాము అనుటను వారు గమనించలేదు.

ఐరోపావారు సుగంధద్రవ్యములు, ఇండిగో (రంగులు), బెంగాలు పట్టు, మస్లీన్, మెరిసే వస్త్రము మరియు కలంకారి వస్త్రం మొదలగువాటిని దిగుమతి చేసుకొనిరి. దీనికి బదులుగా భారతదేశము అధిక మొత్తములో బంగారం మరియు వెండిని దిగుమతి చేసుకొనెను. మొఘలుల యొక్క వెండి నాణెముల వినియోగం వెండి గిరాకీని పెంచినది.

14.11 మతము

మొఘలుల కాలము పౌరాణిక సాంప్రదాయములలో అన్ని ప్రాథమిక అంశములు నిరంతర వాడుకకు సాక్షిగా యుండెను. అంతులేని విశ్వాసములు, అసంఖ్యాకమైన సాంప్రదాయాలు మరియు అలవాట్లు ఉన్నందువలన, హిందు మతమును ఒక సిద్ధాంతము యొక్క ఒకే శరీరము అని చెప్పుట కఠినమైనది. అయినను పరస్పర చర్యల ద్వారా అనేక ప్రాంతములలో వాడుకలోనున్న సంస్కృత భాష ద్వారా ప్రచారం చేయబడిన హిందుమతము యొక్క అనేక వర్గములు ఒకే విధమైన సాంప్రదాయములను, ఒకే విధమైన దేవతలను కలిగియుండెను. 16 మరియు 17వ శతాబ్దములు వైష్ణవ మతము యొక్క శతాబ్దములగును. రాముని ఆరాధించు సాంప్రదాయమును తన ప్రసిద్ధ భక్తి పాటల ద్వారా చిత్రీకరించిన తులసిదాస్ (రామచరిత మానస్) రాముని భగవంతుని అవతారముగా చిత్రీకరించెను. భక్తి యొక్క లక్ష్యము విష్ణువు యొక్క మరో అవతారమైన కృష్ణుడు అయినపుడు, భక్తి వ్యక్తీకరణ ఇంకనూ భావోద్వేగము పొందింది.

ఈ కాలంలో భక్తి ఉద్యమము చాలా అభివృద్ధి చెందింది. దేశములో అనేక భాగములలో కవులు మరియు సాధువులు జన్మించిరి. వారు ఆచారములను మరియు కులవాదమును విమర్శించిరి. వీరు భక్తిని వ్యక్తపరచుటకు సంస్కృత భాషకు బదులుగా ప్రజలు మాట్లాడు భాషనే ఉపయోగించిరి. వారు, సులభమైన భాషలో సంగీతాన్ని మేళవించి ఆకర్షణీయంగా పాడిన కీర్తనలు జనాదరణ పొందినవి. వల్లభాచార్యుడు అతని కుమారుడైన విఠల్‌నాథ్ అనువారు దయ యొక్క మతము (grace)ను ప్రచారము చేసిరి. ఈ శాఖను అనుసరించిన 'సూర్‌దాస్' సూర్–సరావళి అను గ్రంథమును స్థానిక భాషలో రచించెను. ఏకనాథ్ మరియు తుకారాం అనువారు మహారాష్ట్రకు చెందిన భక్తి ఉద్యమకవులు. కర్ణాటకలో వ్యాసరాయునిచే వ్యాప్తి చేయబడిన 'దశకూట' ఉద్యమము అణగారిన జాతులకు చెందినవారి ఉద్యమముగా మారినది.

భక్తి ఉద్యమము యొక్క అతి ప్రధాన వ్యక్తి కబీరు. నేత కుటుంబానికి చెందిన ఇతను సంపూర్ణమైన 'ఒకే దేవుడు' అను సిద్ధాంతమును ప్రతిపాదించెను. విగ్రహారాధన, ఆచారములు మరియు కులవాదమును ఖండించెను. సరళమైన భాషలో రచించబడిన ఇతని పాటలు ఉత్తర భారతదేశములోని అనేక ప్రాంతములలో మౌఖికముగానే వ్యాపించినవి.

భక్తి ఉద్యమ కవుల గురించి తెలుసుకొనవలసిన ఆశక్తికరమైన అంశము ఏమనగా వారందరూ అణగారిన జాతులకు చెందిన చేతివృత్తి కళాకారులుగాను, సేవకులుగాను ఉండిరి. కబీరు ఒక నేతపనివాడు. రవిదాసు తోలు పదునుచేయువాడు. సైన్ ఒక మంగలి. దాదు ఒక ప్రత్తిని శుద్ధిచేయువాడు. హర్యానాకు చెందిన 'సత్నామి' తెగ వారు తమను కబీరు మరియు అతని

11th_History_Telugu_Medium_Unit_14.indd 259 28-02-2023 14:35:52

యొక్క బోధనలకు మూలపురుషులుగా చెప్పడానికి గర్వపడుచుండిరి. సంస్కృతము మరియు పర్షియా భాషలు పాలనా మరియు మేధో కార్యకలాపముల భాషగా ఉండినను, ప్రాంతీయ భాషలు వాటి సాహిత్య తేజమును ప్రదర్శించినవి.



కబీరు

సిక్కు మతము (Sikhism)

సిక్కు మతము 'దేవుడొక్కడే' అను సిద్ధాంతముతో ఉద్భవించి తరువాత ప్రపంచముచే అంగీకరించబడిన మతములలో ఒకటిగా మారినది. సిక్కుల పవిత్ర గ్రంథమైన 'గురుగ్రంథసాహిబ్' ఇస్లాం మత గురువైన 'షేక్‌ఫరీద్' మరియు భక్తి ఉద్యమ కవులైన నామదేవుడు, కబీర్, సైన్, రవిదాస్ మొదలగువారి బోధనలను కలిగియుండెను. గురునానక్ భగవంతుడొక్కడే అని చెప్పెను. ఆ భగవంతుడు నిరాకారి, సర్వాంతర్యామి అని నమ్మెను. విగ్రహారాధనను, మత ఆచారములను ఖండించెను. ప్రజలందరి మీద దయ చూపుట, నైతిక ప్రవర్తన కలిగియుండుట, క్రమశిక్షణ కలిగియుండవలెనని నొక్కి చెప్పెను. కులవాదమును ఖండించెను.

సూఫీయిసమ్ (Sufism)

ఇరాన్‌లో ఉద్భవించిన సూఫీయిసమ్ లేదా ముస్లీమ్ అనుభూతివాదం భారతదేశములో ప్రబలినది. సనాతన ముస్లిం ఆధ్యాత్మికవేత్తలకు 'షరియాత్' ముందు ఉంచిన కట్టుబాట్లను సూఫీయిసమ్ నెరవేర్చు వరకు అది అంగీకరింపబడినదిగానే ఉండెను. మత సామరస్యమును రూపొందించుటలో సూఫీయిజమ్ కీలక పాత్ర పోషించెను.

క్రైస్తవ మతము (Christianity)

ఐరోపా వర్తకులతోపాటు రాబర్టో-డి-నోబిలి, ఫ్రాన్సిస్ జేవియర్ వంటి క్రైస్తవ మత ప్రచారకులు భారతదేశమునకు వచ్చిరి. ఆరంభకాల క్రైస్తవ మత ప్రచారకులు కాథలిక్‌లు. డానిష్‌వారి సహకారముతో మొదటి లూథరన్ మత ప్రచారసంస్థలు 1706లో తరంగంబాడి (ట్రాంకుబార్) వచ్చిరి. వారిలో జిగన్‌బాగ్ బైబిల్ యొక్క నూతన నిబంధన (New Testament)ను 1714లో తమిళ భాషలోకి అనువాదము చేసెను. అతి త్వరతో పాత నిబంధన (Old Testament) కూడా తమిళంలో అనువాదము చేయబడింది.

14.12 విజ్ఞానము మరియు సాంకేతిక పరిజ్ఞానం (Science and Technology)

ముస్లిం విద్యానిలయములైన 'మదరసాలు' ముస్లిం వేదాంత శాస్త్రము మీద అధిక శ్రద్ధ చూపినవి. వారణాసి వంటి గొప్ప అధ్యయన కేంద్రములలో జ్యోతిష్యము బోధించబడినది. ఐరోపాలోనున్న విశ్వవిద్యాలయములకు ధీటుగా భారతదేశములో ఎలాంటి విద్యా సంస్థలు లేవని ఫ్రాన్స్ యాత్రికుడు 'బెర్నియర్' పేర్కొనెను. దీని వలన విజ్ఞానశాస్త్ర పాఠములను బోధించుట అసాధ్యముగా ఉండెను. అయినను గణితము మరియు అంతరిక్షశాస్త్రము మీద శ్రద్ధ చూపించబడినది. అక్బర్ ఆస్థాన కవియైన 'ఫైజీ' (Faizi) భాస్కరాచార్యుని ప్రసిద్ధ గణిత గ్రంథమైన 'లీలావతి'ని అనువాదము చేసెను. మొఘలుల కాలములో భారతదేశములో ఐరోపావారు ఉండినను భారతదేశ సమాజము మీద ప్రభావమును చూపించలేదు.

నీటిని తోడుటకు పీపాలతో అనుసంధానము చేయబడిన పర్షియన్ చక్రము బాబర్ కాలములో పరిచయము చేయబడెను. వరుస గేర్ చక్రములు పొందుపరచబడిన, కొంచెము క్లిష్టతరమైన నీటిని తోడు యంత్రము ఫతేపూర్ సిక్రీలో నిర్మించబడింది. ప్రేలుడు ఉప్పును ఉపయోగించి నీటిని చల్లబరచు విధానమునకు ప్రాచుర్యము కలిగించిన ఘనత అక్బరుకే దక్కును. 'ఓడ యొక్క ఒంటె' ('ship's camel',) అని పిలువబడు సాంకేతికతను కనుగొన్న ప్రపంచములోనే మొట్టమొదటి వ్యక్తిగా అక్బర్ కీర్తిపొందెను. ఈ సాంకేతికత మూలముగా ఒక పెద్ద ఓడ మీదనే ఇంకొక ఓడ నిర్మించబడును. ఆ విధముగా నిర్మించబడుట వలన, ఆ ఓడలను సముద్రములోనికి తీసుకొనిపోవుటకు సులభమగును.

11th_History_Telugu_Medium_Unit_14.indd 260 28-02-2023 14:35:52

కొన్ని యాంత్రిక పనిముట్లైన బిగించడానికి ఉపయోగించు స్క్రూ, వజ్రమును కత్తిరించుటకు మానవీయంగా నడుపబడే 'బెల్ట్ డ్రిల్' (belt-drill) అనునవి ఉపయోగములో ఉండెను. వ్యవసాయ పనిముట్లు ముందున్న విధముగానే కొనసాగినవి. అవి అనేకముగా కలపతో చేయబడినవి. లోహశాస్త్రములో పోత ఇనుమును ఉత్పత్తి చేయుటకు వీలుకాకపోవడం ఒక పెద్ద లోపముగా ఉండెను. 'ఇర్ఫాన్ హబీబ్' (Irfan Habib) అను చరిత్రకారుడు భారతదేశము వెనుకబాటుతనమును క్రింది విధముగా తెలిపియున్నారు. 'సాంకేతికశాస్త్రములో భారతదేశము యొక్క వెనుకబాటుతనము స్పష్టముగా తెలియుచున్నది. భారత సైన్యములో మ్యాచ్‌లాక్ (matchlock) అనబడు పాత రకపు తుపాకులు అధికముగా వినియోగములో ఉన్నప్పుడు, ఐరోపాలో 'ఫ్లింట్‌లాక్' (flintlock) అనబడు నవీన తుపాకులు ఉపయోగమునకు వచ్చినవి. అధిక ధర గల ఫిరంగులను భారతదేశము ఎడతెరపిగా ఉపయోగించినపుడు ఐరోపాలో అంతకుముందే అవి వినియోగములో ఉండెను. దీనికి కారణము 17వ శతాబ్దములో భారతదేశములో పోత ఇనుమును తయారుచేయుటకు వీలుకాకపోవుటయే'.

వాస్తుకళ (Architecture)



మొఘలు కాలములో వాస్తుకళలో ఏర్పడిన అద్భుతమైన అభివృద్ధి ప్రపంచ వాస్తు నిర్మాణకళకు గొప్ప నిదర్శనం. వృత్తాకారముతో కూడిన ఉబ్బెత్తైన గోపురములు, విస్తృతమైన నమూనాలు, అద్భుతమైన మినార్లు మరియు చిత్రములతో చెక్కబడిన అద్భుతమైన పాలరాతి కట్టడములు మొఘలు వాస్తు శిల్పమునకు నిదర్శనం. బాబర్ మరియు హుమయూన్ కాలములో నిర్మించిన మసీదులు కట్టడ నిర్మాణములో ముఖ్యత్వం వహించలేదు. సూర్ వంశ రాజులచే నిర్మించబడిన ఢిల్లీలోని ఫతేపూర్ సిక్రీ, షేర్ షా సమాధి, బీహార్ ససారాంలోని ఇస్లాంషా సమాధులు కళ్ళు చెదిరే రీతిలో ఉండెను. పురాణకిల్లాతో సహా నిర్మించబడిన కోట మరియు మేడపై నిర్మించిన సమాధులు మరియు దానిచుట్టూ నిర్మించిన కొలనులు నవకల్పనలతో కూడుకున్నది.

అక్బర్ పరిపాలనాకాలంలో మేడ మీద నిర్మించబడిన హుమయూన్ సమాధి చుట్టూ తోటలు నిర్మించబడినవి. పర్షియా శిల్పకళాకారులచే ఏర్పాటు చేయబడిన ప్రణాళికతో భారతదేశ కళాకారులచే నిర్మించబడిన ఈ సమాధులు రాబోవు కాలములో నిర్మించు కట్టడములకు మార్గదర్శకములైనవి. రాజపుత్ర బాణీతో ఆగ్రా కోట ఎరుపు ఇసుక రాయితో నిర్మించబడినది. అక్బర్ యొక్క నూతన రాజధానియైన ఫతేపూర్ సిక్రీ చుట్టూ అనేక స్మారక్తిధాయక కట్టడములు నిర్మించబడియున్నవి. అక్బర్‌చే ఎరుపు ఇసుక రాయి మరియు పాలరాయిచే నిర్మించబడిన ఫతేపూర్ సిక్రీ యొక్క అద్భుతమైన ప్రవేశద్వారము, బులంద్ దర్వాజ నిర్మాణము మొఘలుల సాధనకు నిదర్శనము. ఆగ్రాకు సమీపములోని సికందర్‌లో అక్బరుచే ప్రారంభించబడి, జహంగీరుచే పూర్తిచేయబడిన అక్బర్ సమాధి కొన్ని బౌద్ధ వాస్తు శిల్పములను కలిగియున్నది. నూర్జహాన్ తండ్రియైన ఇతిమద్-ఉద్-దౌలకు జహంగీర్ కట్టించిన సమాధియే పూర్తిగా శ్వేత చలువరాయిచే కట్టబడిన మొఘలుల మొట్టమొదటి కట్టడము.

షాజహాన్ కాలములో మొఘలు వాస్తుకళ పతాక స్థాయిని చేరినది. తాజ్‌మహల్ పూర్తిగా శ్వేత చలువరాళ్ళతో ఎత్తైన ప్రదేశములో నిర్మించబడినది. కేంద్రములో వెనుకకు వంగిన ముఖద్వారముపైన ఉబ్బెత్తైన గుమ్మటము (dome), దాని చుట్టూ నాలుగు మినార్లు, నాలుగు మూలల్లో, నాలుగు గోపురములను (minarets) కలిగిన ఈ స్మారకము ప్రపంచ ప్రసిద్ధి చెందినది. దివానిఆమ్, దివానిఖాస్, మోతిమహల్, హీరామహల్ వంటి అద్భుతమైన కట్టడములు షాజహాన్ కాలము యొక్క వాస్తుకళా నైపుణ్యమును ప్రతిబింబించుచున్నవి. ఎర్రకోట లోపల చలువ రాళ్ళతో నిర్మించబడిన మోతిమసీదు, ఢిల్లీలోని ఎత్తైన ద్వారము గల జుమ్మా మసీదు, వరుసగా ఉన్న గుమ్మటములు, ఎత్తైన మరియు సన్నని మినార్లు మొదలగునవి షాజహాన్‌చే నిర్మించబడిన ముఖ్యమైన రెండు మసీదులు. ఇతడు షాజహానాబాద్ అను పేరుతో ఒక నగరమును (ప్రస్తుత పాత ఢిల్లీ) నిర్మించెను. ఇక్కడే ఎర్రకోట మరియు జుమ్మా మసీదు అమరియున్నవి. ఔరంగజేబు కాలములో లాహోర్‌లో 'బాద్‌షాహి' సమాధి, ఔరంగబాద్‌లో రబీయా-ఉద్-దౌరాణికి

11th_History_Telugu_Medium_Unit_14.indd 261 28-02-2023 14:35:52



బులంద్ దర్వాజ



ఫతేపూర్ సిక్రీ – పంచమహల్



ఎర్రకోట

చలువరాతి సమాధి నిర్మించబడినది. ఈ సమాధి బిబిఖ–మక్బరా (మహిళయొక్క సమాధి) అని పిలువబడుచున్నది.

జహంగీర్ మరియు షాజహాన్ యొక్క షాలిమర్ తోటలు భారతదేశ తోట కళలలో గుర్తింపదగినది. అతి పెద్ద నిర్మాణములేకాకుండా ప్రజల ఉపయోగము కొరకు అనేక ప్రజా పనులను కూడా మొఘలులు చేపట్టిరి. వాటిలో జాన్‌పూర్‌లో గోమతి నదికి నిర్మించిన వంతెన చాలా గొప్పది. ఢిల్లీకి నీటిని సరఫరా చేయు పశ్చిమ యమునా కాలువ మొఘలుల గొప్ప సాధన.

మొఘలు వాస్తుకళ దేశములోని వేర్వేరు ప్రాంతములలో దేవాలయ నిర్మాణముపై కూడా ప్రభావము చూపినది. మధుర సమీపములో గల బృందావనములోనున్న 'గోవింద్‌దేవ్' దేవాలయము, ఒర్చా (మధ్యప్రదేశ్)లో చతుర్భుజ్ అను స్థలములో ఉన్న బీర్‌సింగ్ దేవాలయము మొఘలుల వాస్తుకళ ప్రభావమును తెలియజేయుచున్నవి.

చిత్రలేఖనము

మొఘలుల చిత్రలేఖన కళ అంతర్జాతీయ గుర్తింపు పొందినది. మొఘలుల సూక్ష్మచిత్రములు ప్రపంచములోనే అనేక మ్యూజియమ్‌లలో ముఖ్యస్థానము పొందియున్నవి. గుజరాత్ మరియు మాళ్వా మాగాణములలో గల పురాతన భారత చిత్రలేఖనము, ప్రపంచ చిత్రలేఖనము మీద గాఢమైన ప్రభావమును చూపినది. మధ్య ఆసియా నుండి హుమయూన్‌తో భారతదేశమునకు వచ్చిన సూక్ష్మ చిత్రకళాకారులైన అబ్దుస్ సమద్ మరియు మీర్ సయ్యద్ అలీ అనువారిచే భారతీయ చిత్రకళాకారులు ప్రేరేపితులైరి. సాహిత్య గ్రంథములను వివరించుటయే ఈ చిత్రలేఖనము యొక్క ప్రధాన ఉద్దేశము. పర్షియా భాషలో రచింపబడిన మహాభారతము మరియు అక్బర్ నామాలోని ఇతివృత్తాలు వివిధ చిత్రకారుల యొక్క విభిన్న చిత్రలేఖనాలలో చిత్రింపబడినది. దస్‌వంత్ మరియు బసవన్ మొదలగువారు అక్బర్ ఆస్థానములోని ముఖ్య చిత్రకారులు. ఐరోపా చిత్రలేఖనము పోర్చుగీసు మత ప్రచారకులచే అక్బర్ ఆస్థానములో పరిచయము చేయబడినవి. జహంగీరు కాలములో భావ చిత్రములను గీయుట, జంతు చిత్రములు గీయుట అభివృద్ధి చెందెను. ఈ రంగములో 'మన్‌సూర్' (Mansur) చాలా ప్రసిద్ధి చెందినవారు. మొఘలు సూక్ష్మ చిత్రములు డచ్ దేశపు చిత్రకారుడైన 'రెంబ్రాండ్' మీద ప్రభావము చూపినది. షాజహాన్ చిత్రలేఖన సాంప్రదాయమును కొనసాగించెను. కానీ, ఔరంగజేబు కాలములో చిత్రకారులు దేశము యొక్క అనేక ప్రాంతములకు చెల్లాచెదురైనందువలన, ప్రాంతీయ స్థాయిలో చిత్రకళ వ్యాపించినది.

సంగీతము మరియు నాట్యము

గ్వాలియర్‌కు చెందిన తాన్‌సేన్ అనేక పాటలను స్వరపరుచుట ద్వారా 35 ఇతర సంగీత కళాకారులతోపాటు అక్బరుచే ఆదరింపబడిరని అయిన్–ఇ–అక్బరీ తెలియజేయుచున్నది. జహంగీర్ మరియు షాజహాన్ సంగీత పోషకులు. ఔరంగజేబు సంగీతమునకు వ్యతిరేఖమని అభిప్రాయమున్నను అతని కాలములోనే భారతదేశము యొక్క శాస్త్రీయ సంగీతమును గురించి అనేక గ్రంథములు రచింపబడెను. అతని యొక్క రాణులు, యువరాణులు, యువరాజులు మరియు ప్రభువులు సంగీతమును ఆదరించుటను కొనసాగించిరి. తరువాతి మొఘలు రాజులలో ఒకడైన 'మహమ్మద్‌షా' సంగీత రంగములో ముఖ్య అభివృద్ధి ఏర్పడుటకు కారణముగా ఉండెను. బాబర్ నామా, షాదుషానామా అను గ్రంథములలో సంగీత వాయిద్యములతో నాట్యమాడు స్త్రీల చిత్రములు స్థానమును పొందియున్నవి.

11th_History_Telugu_Medium_Unit_14.indd 262 28-02-2023 14:35:52

సాహిత్యము

మొఘలుల కాలములో పర్షియా, సంస్కృతము మరియు ప్రాంతీయ భాషలు బాగా అభివృద్ధి చెందినవి. మొఘలు సామ్రాజ్యములోను, దక్కన్ రాజ్యములోను పర్షియా భాషయే పరిపాలన భాషగాయుండెను. రాజపుత్ర రాజ్యముల మీద కూడా ఆ భాష ప్రభావము చూపినందువలన, ఆ రాజ్యముల నిర్వహణలో అనేక పర్షియా పదములు స్థానము పొందినవి.



అబుల్ ఫజల్ అక్బర్‌నామాను సమర్పించుట

అబుల్‌ఫజిల్ అక్బర్‌నామా అను గ్రంథములో అక్బర్ యొక్క చరిత్రను సంకలనము చేసెను. మొఘలు పరిపాలన గురించి అతడు 'అయినీ అక్బరీ'లో వివరించియున్నాడు. విజ్ఞానశాస్త్రము, గణాంకశాస్త్రము, భూగోళము మరియు సంస్కృతములపై అయిన్-ఇ-అక్బరీ కలిగియున్న ఆశక్తిని ప్రశంసించవలెను. 'అబ్దుల్ హమీద్ లహోరి' మరియు 'మహమ్మద్ వరీస్' కలిసి రచించిన షాజహాన్ జీవిత చరిత్రయైన 'షాదుషానామా' అయినీ అక్బరీను మార్గదర్శకముగా తీసుకొని రచింపబడినది. ఔరంగజేబు మొదటి పది సంవత్సరముల పరిపాలనా కాలమును గురించి 'ఆలమ్‌గిర్‌నామా' అను గ్రంథమును రచించిన 'మహమ్మద్‌ఖాసిమ్' ఇదే పద్ధతిని పాటించెను. చకటాయి టర్కీ భాషలో రచింపబడిన బాబర్ ఆత్మకథను 'అబ్దుల్ రహీమ్ ఖాన్ ఇ ఖానన్' అను పర్షియా భాషకు అనువాదము చేసెను. 'దబిస్తాన్' అను గ్రంథము వేర్వేరు మతముల



దారా షుకో

విశ్వాసములు మరియు ఆ మతములకు సంబంధించిన గ్రంథములను గురించి తారతమ్యములేని వివరములను కలిగియున్నది. సంస్కృత గ్రంథములను అనువాదము చేయుట వలన పర్షియా సాహిత్యము సుసంపన్నమైనది. అక్బర్ ఆస్థాన కవి మరియు అబుల్ ఫజిల్ సోదరుడైన అబుల్ ఫైజి పర్యవేక్షణలో మహాభారతము పర్షియా భాషకు అనువాదము చేయబడినది. ఉపనిషత్తులు సర్-యి-అక్బర్ (అతి పెద్ద రహస్యము) అను పేరుతో దారా షుకోచేత అనువాదము చేయబడినది గుర్తించదగిన విషయము. అబుల్ ఫైజి యొక్క 'మస్నావీష్', ఉత్బి మరియు నస్రీ మొదలగునవి భారతదేశములో పర్షియా కవిత్వమును సుసంపన్నము చేసినవి.

మొఘలుల కాలములో రచింపబడిన సంస్కృత గ్రంథములు ఆకట్టుకొన్నవి. ఈ కాలపు సంస్కృత సాహిత్యం కావ్యములు మరియు చారిత్రక కవితలకు ప్రసిద్ధి చెందినది. కాశ్మీరు యొక్క పూర్తి చరిత్ర గురించి ప్రజ్ఞాబట్ట రచించిన 'రాజావళి పతాక' అను గ్రంథము అక్బరు పాలనాకాలమునకు చెందినది. పర్షియా గ్రంథములు సంస్కృతములోనికి అనువాదము చేయబడినందువలన గ్రీకు-అరబిక్ పాఠ్యాంశాలు ఇండియాకు సంక్రమించినది. అక్బరు ఆస్థానంలోని ఖగోళశాస్త్రజ్ఞుడైన 'నీలకంఠుడు' తజికా నీలకంఠీ అను ఖగోళ పరిశోధన గ్రంథమును రచించెను. షాజహాన్ ఆస్థాన కవియైన 'జగన్నాథ పండితుడు' 'రస గంగాధర' అను గొప్పగ్రంథమును రచించెను.

మొఘలుల కాలములో సాహిత్య రంగము యొక్క గొప్ప పాత్ర ఏమనగా అనేక భాషలను మాట్లాడు ప్రజలలో ఉర్దూ ఒక వాడుక భాషగా అభివృద్ధి చెందినది. ఈ కాలములో ప్రాంతీయ భాషలు కూడా బలపడి సంపూర్ణమైన అభివృద్ధిని సాధించినవి. అబ్దుల్ రహీమ్ ఖాన్-ఇ-ఖానన్ అనునతడు జీవితము మరియు మానవ సంబంధములను గురించి పారశీక చింతనల మిళితమైన భక్తి పాటలను హిందీ మాండలిక భాషయైన బ్రిజీలో సంకలనము చేసెను. తూర్పు ఉత్తర భారతదేశ ప్రజలు మాట్లాడు హిందీ భాష యొక్క మాండలికమైన అవధి (Awadhi)లో తులసీదాస్ రచించిన పాటలు భక్తి చింతనలకు ప్రసిద్ధి చెందినవి. ఈ కాలములో ఏకనాథుడు, తుకారామ్, రామ్‌దాస్ మరియు ముక్తీశ్వర్ మొదలగువారి సాహిత్య సేవల వలన మరాఠీ సాహిత్యము బాగా అభివృద్ధి చెందినది. ఏకనాథ్ ఇతర భాషల మీద సంస్కృతము యొక్క

11th_History_Telugu_Medium_Unit_14.indd 263 28-02-2023 14:35:52

ఆధిపత్యమును ప్రశ్నించెను. తుకారామ్ పాటలు భగవంతుడొక్కడే అను సిద్ధాంతముపై కుతుహలమును రేకెత్తించినవి. ముక్తీశ్వర్ రామాయణం మరియు మహాభారతములను సాహిత్య మరాఠీలో రచించెను.

విజయనగర సామ్రాజ్య చక్రవర్తియైన శ్రీకృష్ణదేవరాయలు తన 'ఆముక్తమాల్యద' (తమిళ కవయిత్రి ఆండాళ్ మీద కవిత్వము) ద్వారా, మరియు అతని ఆస్థాన కవియైన అల్లసాని పెద్దన తన మనుచరిత్ర గ్రంథము ద్వారా తెలుగు సాహిత్యములో ప్రముఖ దీపస్తంభములు (బీకన్స్) గా అవతరించిరి. ఈ కాలములో తమిళము నుండి వేరుపడిన మలయాళము ఒక ప్రత్యేక సాహిత్య గుర్తింపును పొందినది. రామాయణ మహాభారతములు మలయాళ భాషలో రచింపబడినవి. భక్తి పాటలను స్ఫూర్తిగా తీసుకొని అస్సాం భాషలో ఒక నూతన సాహిత్య సాంప్రదాయమును శంకర దేవా రూపొందించెను. ఖగోళశాస్త్రము, గణితము, ఏనుగులు మరియు గుర్రముల చికిత్సా విధానము గురించి అస్సాం భాషలో గ్రంథములు రచింపబడినవి. రామాయణ మహాభారతములు అస్సాం భాషలో రచింపబడినవి. రాధాకృష్ణుల ప్రేమను చిత్రీకరించు కవితలను కలిగిన చైతన్యుని ఆరాధనా విధానము బెంగాలు సాహిత్యమును అభివృద్ధి చేసినది. గురు అర్జున్‌సింగ్ సంకలనము చేసిన పవిత్ర గ్రంథమైన గురుగ్రంథ్ సాహిబ్‌లో స్థానము పొందిన 'భగవంతుడొక్కడే' అను సిద్ధాంతము మీద విశ్వాసము కలిగిన సిక్కు గురువులు మరియు షేక్ ఫరీద్ మొదలగువారి పాటలు పంజాబు భాష యొక్క పరిణామములో ఒక మైలురాయి.

ఇదే కాలములో తమిళ సాహిత్యము మీద శైవ మరియు వైష్ణవ సాహిత్యము ప్రభావమును చూపించినవి. గొప్ప శైవ కవియైన 'కుమార గురుపరర్' 17వ శతాబ్దపు చివరిలో కాశీని సందర్శించినట్లు తెలియుచున్నది. అతడు మీనాక్షి అమ్మై పిళ్ళై తమిళ్ మరియు నీతినెరివిళక్కమ్ అను రెండు ముఖ్య గ్రంథములను రచించెను. తాయుమానవర్ అనునతను సర్వ మానవుల మీద దయ కలిగి వివిధ శైవ తెగల మధ్య సామరస్యం సాధించుటకు 'సమరస సన్మార్గ' అను భక్తి పాటలను రచించెను. క్రైస్తవ మత ప్రచారకులైన రాబర్టో డి నోబలి, కాన్‌స్టాన్‌టైన్ జోసఫ్ బెస్‌కి (వీరమామునివర్) అనువారు తమిళ భాషాభివృద్ధికి తమవంతు సేవ చేసిరి.

మొఘలు సామ్రాజ్యము సమర్థవంతమైన కేంద్ర పాలన యొక్క గొప్ప మద్ధతుతో అనేక శాఖలుగా విడిపోయిన ప్రాంతాలను రాజకీయముగా సమైక్యపరచుట ద్వారా భారతదేశము మీద అంతులేని ప్రభావమును చూపించినది. ఈ ప్రక్రియలో బహుళ గుర్తింపులను సమైక్యపరుచుట ద్వారా ఒక ప్రత్యేక భారతీయ సంస్కృతి పరిణమించినది.

ప్రపంచము యొక్క ఇతర ప్రాంతములలో



అబ్బాస్ ది గ్రేట్

1556 నుండి 1605 వరకు గల అక్బర్ పాలనాకాలం గొప్ప పాలకుల కాలము. అతనికి అతి సమీప సమకాలికులు ఇంగ్లాండు రాణి ఎలిజబెత్. ఈ కాలములో షేక్స్‌పియర్ జీవించెను. ఈ కాలములోనే ఫ్రాన్స్‌కు చెందిన 'జోర్‌బాన్' వంశము యొక్క మొదటి పాలకుడైన హెన్రీ IV మరియు పర్షియాకు చెందిన సఫావిడ్ వంశము యొక్క అతి బలమైన పాలకుడగు 'మహా అబ్బాస్' తమ రాజ్యాలను పరిపాలించుచుండిరి. ఐరోపాలో జరిగిన స్పానిష్ తిరుగుబాటు ఈ కాలములోనే ప్రారంభమై సుమారు 80 సంవత్సరములు కొనసాగి, 1648లో ముగిసినది.

సారాంశము

- మొఘలు వంశమును స్థాపించుటకు బాబర్ చేసిన నాల్గు యుద్ధములను గురించి వివరించబడినది.
- హుమయూన్ తీవ్ర ఇబ్బందులకు కారణము అతని సోదరులు, ఆఫ్ఘనులతో శతృత్వం మరియు గుజరాత్‌లో బహదూర్‌షా సూర్ వంశము స్థాపించుటను గురించి వివరించబడినది.
- షేర్ షా పుట్టుక మరియు అతని ఆదాయము మరియు ఆర్థిక సంస్కరణలు గురించి విపులముగా సూచించబడినది.
- అక్బర్ యొక్క మునసబ్‌దారి పద్ధతి, మత సహనము కలిగిన సిద్ధాంతము దండయాత్రలు మూలముగా మొఘలు సామ్రాజ్యాన్ని ఏకీకరణము

11th_History_Telugu_Medium_Unit_14.indd 264 28-02-2023 14:35:53

చేయుట మరియు రెండవ పానిపట్టు యుద్ధమును గురించి వివరించబడినది.

- ప్రభుత్వ నిర్వహణలో జహంగీరు యొక్క అసమర్థత వలన తన భార్య నూర్జహాన్ నిజమైన పరిపాలకురాలిగా వ్యవహరించెను అనుట వివరించబడినది.
- మొఘలుల వాస్తు నిర్మాణమునకు షాజహాన్‌చే నిర్మించబడిన తాజ్‌మహాల్ మరియు అతని ముగ్గురు కుమారుల మధ్య జరిగిన వారసత్వ యుద్ధమును గురించి విపులముగా వివరించబడినది.
- ఔరంగజేబు నాయకత్వంలోని మొఘలాయులకు, శివాజీ నాయకత్వంలోని మరాఠీయులకు మధ్య జరిగిన నిరంతర యుద్ధములు, ఔరంగజేబు యొక్క దక్కన్ మరియు రాజపుత్ర విధానాలను గురించి చర్చించబడినది.
- మొఘలుల సమాజము యొక్క విశిష్టత గురించి వివరించబడినది.

మూల్యాంకనము

6I18V

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. 1526వ సంవత్సరమున జరిగిన మొదటి పానిపట్టు యుద్ధములో బాబరు _____ ను సమర్థవంతముగా ఉపయోగించుట వలన విజయము సాధించెను.
   అ) కాల్బలము ఆ) అశ్వదళము
   ఇ) ఫిరంగి దళము ఈ) గజదళము

2. బాబర్ తన చివరి యుద్ధమైన గాగ్రా యుద్ధములో _____ వ్యతిరేఖముగా యుద్ధమును చేసెను.
   అ) ఆఫ్ఘనులు ఆ) రాజపుత్రులు
   ఇ) తురుష్కులు ఈ) మరాఠాలు

3. _____ అనునతడు తన ఉన్నతమైన రాజకీయ మరియు సైనిక సామర్థ్యము వలన చౌసా యుద్ధములో విజయము పొందెను.
   అ) బాబర్ ఆ) హుమయూన్
   ఇ) షేర్‌ఖాన్ ఈ) అక్బర్

4. _____ వ్యవస్థతో భూమి పన్ను వసూలు చేయు బాధ్యత మరియు భూమి నిర్వహణ బాధ్యతను ప్రభుత్వ అధికారులకు అప్పగించబడెను.
   అ) జాగీరుదారి ఆ) మహల్వారీ
   ఇ) జమీందారి ఈ) మున్‌సబ్‌దారి

5. అక్బర్ యొక్క ఆర్థిక పరిపాలన _____ అనుసరించి రూపొందించబడినది.
   అ) బాబర్ ఆ) హుమయూన్
   ఇ) షేర్ షా ఈ) ఇబ్రహీం లోడి

6. యువరాజు కుస్రూను తిరుగుబాటు చేయుటకు ప్రేరేపించినందువలన జహంగీరుచే మరణ దండన విధించబడినవారు _____
   అ) గురు అర్జున్‌దేవ్
   ఆ) గురు హర్ గోవింద్
   ఇ) గురు తేజ్ బహుదూర్
   ఈ) గురు హర్‌రాయ్

7. _____ తన పరిపాలనలో జిజియా పన్నును మరలా విధించెను.
   అ) అక్బర్ ఆ) జహంగీర్
   ఇ) షాజహాన్ ఈ) ఔరంగజేబు

8. 'ఓడ యొక్క ఒంటె' అని పిలువబడు సాంకేతికతను కనుగొన్న ప్రపంచములోనే మొట్టమొదటి రాజు _____
   అ) అక్బర్ ఆ) షాజహాన్
   ఇ) షేర్ షా ఈ) బాబర్

9. _____ కు చెందిన తాన్‌సేన్‌ను అక్బర్ ఆదరించెను.
   అ) ఆగ్రా ఆ) గ్వాలియర్
   ఇ) ఢిల్లీ ఈ) మధుర

10. పాదుషా నామా అనునది _____ యొక్క జీవిత చరిత్ర.
    అ) బాబర్ ఆ) హుమయూన్
    ఇ) షాజహాన్ ఈ) అక్బర్

11. _____ అనునది ఒక ఖగోళ పరిశోధనా గ్రంథము.
    అ) తజిక నీలకంఠి ఆ) రస గంగాధర
    ఇ) మనుచరిత్ర ఈ) రాజావళి పతాక

12. మీనాక్షి అమ్మై పిళ్ళై తమిళ్‌ను సంకలనము చేసినవారు _____
    అ) తాయుమానవర్ ఆ) కుమర గురుపరర్
    ఇ) రామలింగ అడిగళ్ ఈ) శివప్రకాషర్

11th_History_Telugu_Medium_Unit_14.indd 265 28-02-2023 14:35:53

13. సరికాని కథనమును ఎన్నుకొనుము.
అ) భారతదేశము, పర్షియా మరియు ఇస్లాం వాస్తుకళ శైలిలో మొఘలుల వాస్తుకళ యొక్క మారు రూపముగా తాజ్‌మహల్ ఉన్నది.
ఆ) అక్బర్ యొక్క క్రొత్త రాజధాని ఆగ్రా మరియు దాని చుట్టూయున్న ప్రాకారములోపల అనేక స్మారకదాయకములైన భవనములు ఉన్నవి.
ఇ) మోతీ మసీదు పూర్తిగా చలువరాతితో కట్టబడినది.
ఈ) పురాణకిల్లా ఒక ఎత్తైన కోట.

14. సరికాని వాటిని ఎన్నుకొనుము.
అ) ఒక్కొక్క మున్‌సబ్‌దారు ఒకటి నుండి పదివేల వరకు యుద్ధవీరులు కలిగియుండవలెనని జాట్‌లు తీర్మానించిరి.
అ) షేర్ షా యొక్క కరెన్సీ విధానము బ్రిటీషు వారి కరెన్సీ విధానమునకు ఆధారముగా ఉండెను.
ఇ) మొఘలుల దళములకు మరియు రాణా ప్రతాప్‌సింగ్‌కు మధ్య జరిగిన ఒక తీవ్రమైన చివరి యుద్ధము హాల్దిగాటి (1576) యుద్ధము.
ఈ) సిక్కుల పవిత్ర గ్రంథమైన 'గురు గ్రంథసాహెబ్' గురు అర్జున్‌దేవ్‌చే సంకలనము చేయబడెను.

15. క్రింది వాటిలో సరియైన కథనమును కనుగొనుము.
(i) రాణాసంగా యొక్క క్రూరమైన మరియు బలమైన దళములు బాబర్ యొక్క శక్తివంతమైన దళములను ఎదుర్కొన్నవి.
(ii) కనోజ్ యుద్ధమునకు తర్వాత అక్బర్ ఒక రాజ్యములేని రాజయ్యెను.
అ) (i) సరి
ఆ) (ii) సరి
ఇ) (i) మరియు (ii) తప్పు
ఈ) (i) మరియు (ii) సరి

16. క్రింది వాటిలో సరియైన కథనమును కనుగొనుము.
(i) షేర్ షా పశ్చిమమున గల సింధు నుండి బెంగాల్‌లో గల సోనర్‌గాన్ వరకు గల గ్రాండ్‌ట్రంక్ రహదారిని మరమ్మతు చేసెను.
(ii) అక్బర్ తన సైనిక దండయాత్రల ద్వారా ఒక పెద్ద సామ్రాజ్యమునకు పునాది వేసెను.
అ) (i) సరి
ఆ) (ii) సరి
ఇ) (i) మరియు (ii) సరియైనవి.
ఈ) (i) మరియు (ii) రెండూ తప్పు.

17. కథనము : బాబర్ మొదటి పానిపట్టు యుద్ధములో విజయము సాధించెను.
కారణము : బాబర్ ఫిరంగి దళములను ఉపయోగించెను.
అ) కథనము సరియైనది; కథనమునకు కారణము సరియైన వివరణ.
ఆ) కథనము తప్పు; కారణము సరి.
ఇ) కథనము తప్పు; కారణము తప్పు.
ఈ) కథనము సరియైనది; కథనమునకు కారణము సరియైన వివరణ కాదు.

18. కథనము : ఔరంగజేబు పరిపాలన చివరిలో మొఘలు సామ్రాజ్య పతనము ప్రారంభమయ్యెను.
కారణము : ఔరంగజేబు దక్కన్ రాజులతో స్నేహపూర్వకముగా ఉండెను.
అ) కథనము సరియైనది; కథనమునకు కారణము సరియైన వివరణ కాదు.
ఆ) కథనము సరియైనది; కథనమునకు కారణము సరియైన వివరణ.
ఇ) కథనము తప్పు; కారణము సరి.
ఈ) కథనము సరి; కారణము తప్పు.

19. క్రింది వాటిలో సరికాని జతను కనుగొనుము.
అ) భాస్కరాచార్యుడు – నీతినెరి విళక్కమ్
ఆ) అముక్తమాల్యద – శ్రీకృష్ణదేవరాయులు
ఇ) జగన్నాథ పండితుడు – రసగంగాధర
ఈ) అల్లసాని పెద్దన – మనుచరిత్ర

20. జతపరచుము

(అ) అబుల్ ఫజిల్	–	1) ఔరంగజేబు
(ఆ) జమా మసీదు	–	2) అక్బర్
(ఇ) బాద్షాహి మసీదు	–	3) షేర్ షా
(ఈ) పురాణకిల్లా	–	4) షాజహాన్

అ) 2,4,1,3 ఆ) 3,2,1,4
ఇ) 3,1,4,2 ఈ) 1,3,2,4

II. క్లుప్తముగా సమాధానాలు వ్రాయుము.

1) బాబర్ ఇండియాపై దండెత్తుటకు ప్రేరేపించినది ఏది?
2) అక్బర్ బైరంఖాన్‌తో ఏవిధముగా వ్యవహరించెను?
3) లఘు టీకా వ్రాయుము. అ) విలియం హాకిన్స్ ఆ) సర్ థామస్ రో
4) జహంగీర్ పాలన కాలములో నూర్జహాన్ సింహాసనమునకు వెనుక నుండి అధికారమును చెలాయించెను. వివరించుము.

11th_History_Telugu_Medium_Unit_14.indd 266 28-02-2023 14:35:53

5) మొఘలు వాస్తుకళ యొక్క మరో రూపముగా పరిగణింపబడునది ఏది? దాని నిర్మాణమును వివరించుము.
6) ఔరంగజేబుకు వ్యతిరేకముగా ఉత్తర భారతదేశములో చెలరేగిన మూడు ప్రధాన తిరుగుబాట్లు ఏవి?
7) లఘు టీకా వ్రాయుము. అ) సిక్కు మతము ఆ) సూఫీయిసమ్
8) భక్తి ఉద్యమ సాధువులు ప్రజల మధ్య ఏ విధముగా పేరు ప్రఖ్యాతులు పొందిరి?
9) మొఘలుల కాలములో తమిళ సాహిత్య అభివృద్ధి గురించి వ్రాయుము.
10) "చిత్రలేఖన రంగములో మొఘలులు అంతర్జాతీయ గుర్తింపు సాధించియుండిరి." వివరించుము.

III. సంక్షిప్తముగా జవాబులు వ్రాయుము.

1) "జీవితమంతా తడబడిన హుమయూన్ చివరికి తడబాటు వలన జీవితం నుండి నిష్క్రమించెను". వివరించుము.
2) 'దిన్ ఇలాహి' గురించి నీకేమి తెలియును?
3) అక్బర్ యొక్క చిత్తోర్ ముట్టడి.
4) అక్బర్ యొక్క మున్‌సబ్‌దారి విధానము.
5) మొఘలుల పరిపాలనలో స్థాపించబడిన ఐరోపా కర్మాగారములు.
6) దారా షుకో
7) ఖార్జానా
8) కబీర్
9) అబుల్ ఫజల్
10) సూఫీయిసమ్

IV. విపులముగా జవాబులు వ్రాయుము.

1. "ఆర్థిక నిర్వహణలో అక్బర్ యొక్క మార్గదర్శి షేర్ షా". వివరించుము.
2. అక్బర్ యొక్క మతవిధానము ఏ విధముగా ఔరంగజేబు యొక్క మతవిధానమునకు వేరుపడి యుండెను?
3. ఔరంగజేబు యొక్క దక్కన్ విధానము ఏ విధముగా మొఘల సామ్రాజ్య పతనమునకు కారణమయ్యెను?
4. మొఘలుల ఆర్థిక వ్యవస్థ, వర్తకము మరియు వాణిజ్యము గురించి విశ్లేషించుము.
5. మొఘలుల వాస్తుకళ యొక్క గొప్పతనమును గురించి ఒక వ్యాసము వ్రాయుము.

కృత్యము

1. ఇవ్వబడిన భారతదేశ పటములో అ) అక్బర్ ఆ) ఔరంగజేబు సామ్రాజ్యములను గుర్తించుము.
2. మొఘలుల పరిపాలన యొక్క కాలమాన పట్టిక తయారుచేయుము.
3. మొఘలు సామ్రాజ్య పతనము ఏ విధముగా ఐరోపీయన్ల ఆధిక్యత ఏర్పడుటకు దారి చూపినది? వివరించుము.

నియోజనాలు

1. మొఘలుల వాస్తుకళకు సంబంధించిన చిత్రములను సేకరించి ఒక ఆల్బమ్ తయారుచేయుము.
2. తాజ్‌మహల్ నమూనాను తయారుచేయుము.
3. మొఘల్ పాలకుల కాలక్రమ యుద్ధాలను చిత్రసహితంగా (ఇన్‌స్టాగ్రాం నుండి సేకరించి) వివరించుము.

పరిశీలనా గ్రంథాలు

1. Abraham Eraly, *Emperors of the Peacock Throne: The Saga of The Great Mughals,* Penguin Books, New Delhi, 1997.
2. Irfan Habib, *Medieval India, The Story of a Civilization*, National Book Trust, New Delhi, 2007.
3. Stanely Lane-Poole, *Medieval India under Mohammedan Rule (AD 712-1764),* Delhi, 1963.
4. Satish Chandra, *Medieval India*, NCERT, New Delhi,
5. Satish Chandra, *History of Medieval India*, Orient BlackSwan, New Delhi, 2007
6. R. Sathianathaier, *A Political and Cultural History of India, Vol. II.* Madras, 1980.

అంతర్జాల వనరులు

1. https://en.wikipedia.org/wiki/Mughal_Empire
2. https://www.britannica.com/topic/Mughal-dynasty
3. www.historyworld.net/wrldhis/PlainTextHistories.asp?historyid=ab99
4. www.newworldencyclopedia.org/entry/Mughal_Empire
5. https://www.sscnet.ucla.edu/southasia/History/Mughals/mughals.html
6. www.ncert.nic.in/NCERTS/l/gess104.pdf

11th_History_Telugu_Medium_Unit_14.indd 267 28-02-2023 14:35:53

A-Z పదకోశము

ingenuity	inventiveness, cleverness	బుద్ధి కుశలత
forsaking	abandoning	విడిచిపెట్టబడిన
intrigue	secret planning of something illicit, plotting	పన్నాగము
traitorous	disloyal, backstabbing	నమ్మకద్రోహం
emanating	originate, derive, emerge	ఉద్భవించు
shipwright	ship builder	ఓడలు నిర్మించువాడు
lacqueware	articles that have a decorative lacquer coating	లక్కసామాను
reeler	one who winds something on a reel	రాట్నముచే నూలు వడుకువారు
flintlock	an old fashioned type of gun fired by a spark from a flint	రాతి రవ్వలచే కాల్చబడు ఒక పాతరకపు తుపాకి
cupolas	a small dome, on the top of a larger dome, adorning a roof or ceiling	కలశము

మొఘలు సామ్రాజ్య అధ్యయనానికి తోడ్పడు ఆధార గ్రంథాలు

వ. సంఖ్య	గ్రంథ రచయిత	రచన	భాష	విషయం
1.	Babur	*Tuzuk I Baburi*	Turkish	Autobiography of Babur
2.	Mirza Muhammad Haider (Cousin of emperor Babur)	*Tarikh I Rashidi*	Persian	History of Mughals of Central Asia
3.	Gulbadan Begum Daughter of Babur	*Humayun Namah*	Persian	History of Humayun
4.	Abbas Khan Sarwani	*Tarikh I Sher Shahi*	Persian	Describes the contest between Humayun and Sher Shah
5.	Rizaqullah Mushtaqi	*Waqiat I Mushtaqi*	Persian	Elaborates on Sher Shah and Islam Shah
6.	Firishta (in the service of Bijapur Sultan Aadil Shah II)	*Tarikh I Firishta*	Persian	History of Muhammedan Power in India till 1612.
7.	Abul Fazal	*Akbar Namah*	Persian	History of Mughals with special emphasis on Akbar
8.	Abul Fazal	*Ain I Akbari*	Persian	Administration of Akbar
9.	Khwaja Nizamuddin Ahmad	Tabaqat I Akbari	Persian	Deals with Mughals up to Akbar.
10.	Abdul Qadir Badauni (Member of Akbar's Court	Muntakhab-Ut-Tawarikh	Persian	General History of Muslims
11.	Jahangir	Tuzuk-i- Jahangiri	Persian	Autobiography
12.	Mutamid Khan	Iqbal Namah	Persian	Description of the Mughals
13.	Abdul Hamid Lahori	Padshah Namah	Persian	Describes first ten years of reign of Sha Jahan.

11th_History_Telugu_Medium_Unit_14.indd 268 28-02-2023 14:35:53



అంతర్జాల కృత్యము

మొఘలు సామ్రాజ్యము

మొఘలు సామ్రాజ్య కాలరేఖలను రూపొందిద్దాం.



విధానం

సోపానం 1 కృత్యం తెరపై కనబడుట కొరకు URL ను టైపు చేయుము లేదా QR సంకేతాన్ని స్కాన్ చేయుము.

సోపానం 2 టైం, డేట్, ఈవెంట్‌లను క్లిక్ చేసి కాలరేఖను ఎంచుకొనుము. మీ పేరు, ప్రాజెక్టు పేరును చొప్పించి. 'స్టార్ట్' బటన్‌ను క్లిక్ చేయుము.

సోపానం 3 టైం లైన్‌పై క్లిక్ చేసినచో ఒక విండో ప్రత్యక్షమగును. రాజు యొక్క 'Label', 'Short description', 'Full description', and 'choose image' టైపు చేసి, '✓' ను క్లిక్ చేయుము.

సోపానం 4 ఇదేవిధంగా ఇతర రాజులకు కూడా 'టైం లైన్' రూపొందించి, 'ఫినిష్' బటన్ నొక్కుము.

సోపానం 5 మీకు కావలసిన లొకేషన్‌లో 'ఫైనల్' నొక్కి సేవ్ చేయుము.



సోపానం1



సోపానం2



సోపానం3



సోపానం4

URL:

http://www.readwritethink.org/files/resources/interactives/timeline_2/

YDAS7

చిత్రాలు సూచన కొరకు మాత్రమే.

* బ్రౌజర్‌కు అవసరమైనచో ప్లాష్‌ప్లేయర్ లేదా జావాస్క్రిప్టును అనుమతించుము.

11th_History_Telugu_Medium_Unit_14.indd 269 28-02-2023 14:35:54

అధ్యాయము
15

మరాఠీయులు

అభ్యసన లక్ష్యాలు

V4M37

క్రింది అంశాలను గురించి అవగాహన చేసుకోవడం.

- మరాఠీయుల ఆవిర్భావమునకు కారణమైన పరిస్థితులు.
- మరాఠీయుల రాజ్యస్థాపనలో శివాజీ యొక్క పాత్ర.
- శివాజీ యొక్క పాలనా విధానం.
- పీష్వా పాలన మరియు నిర్వహణ.
- తమిళనాడులో మరాఠీయులు ముఖ్యంగా సర్ఫోజీ యొక్క పాత్ర.

పరిచయం

మొఘలుల పతనంలో మరాఠీయులు ముఖ్యమైన పాత్ర పోషించారు. 1670లో శివాజీ నేతృత్వంలో మరాఠీయులు మొఘలు చక్రవర్తుల అధికారాన్ని గట్టిగా ప్రతిఘటించారు. 18వ శతాబ్దపు మధ్యలో, మరాఠా చక్రవర్తి శివాజీ నాయకత్వంలో మధ్య భారతదేశంలో మొఘలుల పాలనను అంతం చేయడంలో వారు విజయం సాధించారు. తంజావూరులో నాయక్ రాజుల పాలన ముగియడంతో, మరాఠా దళపతి వెంకోజీ (శివాజీ యొక్క సవతి సోదరుడు) తమిళనాడులో మరాఠీయుల పాలనను ఏర్పరచుటలో విజయం సాధించిరి. తంజావూరులో 1674లో ప్రారంభమైన మరాఠీయుల పాలన, 1832లో సర్ఫోజీ II మరణించడం వరకు కొనసాగింది.

15.1 మరాఠీయుల ఆవిర్భావమునకు కారణములు

(అ) ప్రజల స్వభావం మరియు భౌగోళిక అంశాలు

మరాఠీయులు నివసించిన ఇరుకైన భూభాగము కొంకణం (Konkan) అని పిలువబడినది. నిటారుగా ఉన్న కొండలు, సులభంగా ప్రవేశించలేని లోయలు మరియు బలవర్ధకమైన పర్వత కోటలు సైనిక రక్షణకు అనువైనవిగా ఉండనవి. యుద్ధ కార్యకలాపాలలో సుదీర్ఘ సంప్రదాయం కలిగిన మరాఠీయులు విశ్వాసం, శౌర్యం, క్రమశిక్షణ, తంత్రం మరియు శత్రువులపై దాడి చేసే సామర్థ్యం వంటి వాటిలో ఎక్కువ నైపుణ్యం కలిగియుండిరి. ప్రారంభంలో బహుమనీ సుల్తానుల క్రింద పనిచేసిన మరాఠీయులు, శివాజీ కాలంలో ప్రఖ్యాతి చెందిరి. శివాజీ మరణానంతరం అహ్మద్‌నగర్, బీజాపూర్, గోల్కొండ, బీదర్ మరియు బీరర్ వంటి సుల్తానుల కింద పనిచేశారు.

బలమైన పదాతిదళం మరియు ప్రమాదకరమైన ఆయుధాలను కలిగి ఉన్న మేఘాలయ సైన్యంతో ప్రత్యక్ష ఘర్షణను మరాఠీయులు విడనాడిరి. 'గొరిల్లా' దాడి విధానము వారి బలం. వారు రాత్రి సమయాలలో మెరుపువేగంతో దాడులకు ప్రణాళిక వేయడంలోను మరియు నిర్వహించడంలో నైపుణ్యం కలిగియుండిరి. అంతేకాక ఉన్నతాధికారుల ఉత్తర్వులకు వేచియుండక యుద్ధ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, యుద్ధ పద్ధతులను మార్చి నిర్వహించు సామర్థ్యాన్ని వారు ప్రదర్శించిరి.


రామదాసు

(ఆ) భక్తి ఉద్యమము మరియు దాని ప్రభావం

భక్తి ఉద్యమం వ్యాప్తి చెందడంతో మరాఠీయులలో ఐక్యతాభావం నెలకొంది.

11th_History_Telugu_Medium_Unit_15.indd 270 25-03-2023 10:10:06

తుకారాం, రామదాస్ మరియు ఏకనాథ్‌లు భక్తి ఉద్యమానికి మార్గదర్శకులుగా ఉండిరి. మరాఠీ భాషలో పాడిన భక్తి పాటలు సమాజంలో నివసించే ప్రజలలో ఒక బంధాన్ని సృష్టించాయి.

"(మరాఠీ దేశంలో) మత పురోభివృద్ధి అనునది బ్రాహ్మణ కులం మీద ఆధారపడి లేదు. ఇది వ్యవస్థలు, ఆచారాలు, వర్గ వ్యత్యాసాలు వంటి వాటికి వ్యతిరేకంగా తన పోరాటానికి సంబంధించినంత వరకు సంప్రదాయ విధానానికి విరుద్ధంగా ఉండెను. అనేక మంది సన్యాసులు బ్రాహ్మణ వర్గంతో సంబంధం లేకుండా, సమాజంలోని అట్టడుగు కులాల వారిగా ఉండిరి". – న్యాయమూర్తి రానడే

(ఇ) బాహ్య కారణాలు

బీజాపూర్ మరియు గోల్కొండ రాజ్యాలు రద్దు చేయబడిన సందర్భంలో మరాఠీయులు తమ జీవనోపాధి కోసం కలిసి పోరాడటానికి ప్రేరేపించబడ్డారు. సుల్తానులకు వ్యతిరేకంగా జరిగిన బీజాపూర్, గోల్కొండ మరియు అహ్మద్ నగర్ మొదలగు దక్కన్ యుద్ధాల కారణంగా మొఘలుల ఖజానా ఖాళీ అయ్యెను. దక్కన్ ప్రాంతంలో చెల్లాచెదురుగా ఉన్న మరాఠీయులను తన నాయకత్వంలో ఐక్యపరచి శివాజీ ఒక బలమైన రాజ్యాన్ని స్థాపించెను. దీనికి రాయ్‌గర్ (రాయగడ్) రాజధానిగా ఉండినది.

15.2 శివాజీ (1627–1680)



శివాజీ

శివాజీ జున్నార్‌కు సమీపంలోని శివనేర్‌యందు షాజీ బోన్సలే మరియు అతని మొదటి భార్య జీజాబాయి దంపతులకు కుమారునిగా జన్మించెను. తల్లి మూలంగా దేవగిరిని పాలించిన యాదవ రాజుల వారసునిగా, తండ్రి మూలంగా మేవార్ యొక్క సిసోడియా వారసునిగా షాజీ ఉండెను. షాజీ బోన్సలే అహ్మద్‌నగర్, అహ్మద్ షా యొక్క అబిస్సినియన్ మంత్రి మరియు మాజీ బానిసఅయిన మాలిక్ అంబర్ (1548–1626) క్రింద పని చేశారు. మాలిక్ అంబర్ మరణానంతరం రాజకీయంలో పాల్గొనిన షాజీ బోన్సలే అహ్మద్‌నగర్‌ను మొఘలాయిలు చేజిక్కించుకున్న తరువాత బీజాపూర్ సుల్తాన్ వద్ద తన పనిని కొనసాగించిరి.

పూనాలో ఉండిన షాజీ బోన్సలే యొక్క జాగీర్దార్ అయిన దాదాజీ కొండదేవ్ సంరక్షణలో శివాజీ మరియు అతని తల్లి ఉంచబడిరి. (సైనిక మరియు నిర్వహణ సేవలను గుర్తించి మంజూరు చేసిన భూమి జాగీర్ అగును.) పూనా చుట్టుప్రక్కల కొండ ప్రాంతాల అనుభవం, జ్ఞానం మరియు బలం కలిగిన మావళి రైతులు మరియు నాయకుల సద్భావనను శివాజీ సంపాదించారు. మత సన్యాసులైన రామదాస్ మరియు తుకారాం కూడా శివాజీని ప్రభావితం చేశారు. సన్యాసి రామదాస్‌ను శివాజీ తన గురువుగా అంగీకరించి గౌరవించారు.

సైనిక విజయాలు

శివాజీ తన 19 సంవత్సరాల వయస్సు నుండి సైనిక వృత్తిని ప్రారంభించెను. 1646లో థోర్నా కోటను బీజాపూర్ సుల్తాను వద్దనుండి ఆక్రమించెను. థోర్నా నుండి 5 మైళ్ళ దూరంలో ఉండిన రాయ్‌గడ్ కోటను కూడా ఆక్రమించి దానిని పూర్తిగా పునర్నిర్మించాడు. 1647లో దాదాజీ కొండదేవ్ మరణానంతరం తన తండ్రి యొక్క భూమిని (జాగీర్) నిర్వహించే బాధ్యతను శివాజీ స్వీకరించెను. దాని తరువాత బారామతి, ఇందపురం, పురంధర్ మరియు గాండ్వాన కోటలు అతని ప్రత్యక్ష నియంత్రణలోనికి వచ్చాయి. మరాఠీయులు అప్పటికే కళ్యాణ్ అను ముఖ్య నగరాన్ని స్వాధీనం చేసుకునియుండిరి.

బీజాపూర్ సుల్తాన్ శివాజీ తండ్రిని అవమానించి, ఖైదు చేసి చెరశాలలో బంధించెను. దక్కన్‌లోని మొఘలాయ రాజప్రతినిధిగా ఉండిన యువరాజు మురాద్‌తో చర్చలు జరిపిన అతడు మొఘలుల సేవలలో చేరుటకు కోరిక వ్యక్తం చేశాడు. 1649లో కొన్ని నిబంధనలతో బీజాపూర్ సుల్తాన్ షాజీను విడుదల చేసెను. 1649 నుండి 1655 వరకు సైనిక కార్యకలాపాలలో శివాజీ పాల్గొనలేదు. ఈ కాలంలో అతడు తన అధికారాన్ని మరియు నిర్వహణను పదిలం చేసుకొనుటలో తన దృష్టిని సారించెను.

1656వ సంవత్సరము నుండి శివాజీ తన సైనిక కార్యకలాపాలను తిరిగి ప్రారంభించెను. సతారా జిల్లాలో జావ్లీ అనే ప్రాంతాన్ని అపార

11th_History_Telugu_Medium_Unit_15.indd 271 25-03-2023 10:10:06

సంపదను స్వాధీనం చేసుకొనెను. ఈ అద్భుత విజయం అతడిని మరాఠీయులలో ప్రాబల్యం చేసింది. యువకులు అతని సైన్యంలో చేరారు. జావ్లీ నుండి పశ్చిమాన రెండు మైళ్ళ దూరంలో ప్రతాప్ గర్ అను కొత్తకోట నిర్మించబడినది.

బీజాపూర్‌పై ఘర్షణ

1656 నవంబర్‌లో బీజాపూర్ యొక్క మహమ్మద్ ఆదిల్‌షా మరణించెను. 18 సంవత్సరముల యువకుడు రెండవ ఆదిల్‌షా అధికారాన్ని స్వీకరించెను. 1657లో బీదర్, కళ్యాణి మరియు పురంధర్‌లను ఔరంగజేబు ఆక్రమించెను. కావున, బీజాపూరు సుల్తాను మరియు శివాజీ ఔరంగజేబుతో రాజీ పడాల్సివచ్చింది. ఆ సమయంలో షాజహాన్ అనారోగ్యానికి గురయ్యాడు. ఢిల్లీలో అతనికి తర్వాత ఎవరు అధికారాన్ని చేపట్టాలనే దానిపై పోటీ ఏర్పడింది. అధికారాన్ని చేపట్టుటకు ఔరంగజేబు ఢిల్లీకి వెళ్ళెను. ఈ సందర్భాన్ని వినియోగించుకుని శివాజీ ఉత్తర కొంకణంపై దాడిచేసి కళ్యాణ్, బివాండి మరియు మాహులి కోటను స్వాధీనం చేసుకున్నాడు

శివాజీ మరియు అఫ్జల్ ఖాన్, 1659

మొఘలాయిలు నుండి ఎటువంటి ప్రమాదం లేనందున బీజాపూర్ సుల్తాను శివాజీపై దాడి చేయుటకు నిర్ణయించెను. అఫ్జల్‌ఖాన్ గొప్ప సైన్యముతో, ఆ పనిలో పాల్గొన్నాడు. "కొండలలో దాగుకొని ఉన్న ఎలుక"ను గొలుసుతో కట్టి లాక్కొని వస్తానని అతడు ప్రగల్భంగా చెప్పుకొన్నాడు. కానీ, కొండ ప్రాంతాలలో పోరాడటం అతనికి కష్టమైనది. యుక్తితో శివాజీని పడగొట్టాలని అనుకున్నాడు. కానీ, అది కూడా విఫలమైంది. దక్షిణ కొంకణం మరియు కొల్హాపూర్ జిల్లాలపై దాడి చేసిన మరాఠా దళాలు ఫన్హాలా కోటను ఆక్రమించెను. బీజాపూర్ సుల్తాన్ స్వయంగా తన దళాలకు నాయకత్వం వహించెను. ఈ యుద్ధం సుమారు ఒక సంవత్సరం కొనసాగింది. కానీ, ఏ భాగాన్ని జయింప వీలుకాలేదు. చివరకి చర్చల తర్వాత శివాజీ తన అధీనంలోని ప్రాంతాలకు పాలకుడుగా అంగీకరించెను.

శివాజీ మరియు మొఘలాయిలు

1658 జూలైలో ఔరంగజేబు మొఘలు చక్రవర్తిగా సింహాసనాన్ని అధిష్టించారు. శివాజీను అణచివేయాలనే ప్రధాన లక్ష్యంతో 1660వ సంవత్సరం షయిష్టాఖాన్ దక్కన్ గవర్నర్‌గా నియమించబడ్డాడు. శివాజీ ఒక ధైర్యమైన ప్రణాళికను రూపొందించారు. ఒక రాత్రి పూనాకు 400 సైనికులతో వివాహ బృందంవలె వెళ్ళి షయిష్టాఖాన్ ఇంటిపై దాడి చేసెను. దీనితో 1663 డిసెంబర్‌లో ఔరంగజేబు షయిష్టాను దక్కన్ నుండి వెనక్కి రప్పించుకున్నాడు.

శివాజీ మరియు జై సింగ్

అరబిక్ సముద్రంలో మొఘలుల ప్రధాన నౌకాశ్రయంగా ఉండిన సూరత్ నగరాన్ని లక్ష్యంగా చేసుకొని శివాజీ 1664లో దాడి చేసెను. అతని సైనికులు ఆ నగరాన్ని దోచుకున్నారు. శివాజీని పడగొట్టుటకు మరియు బీజాపూర్‌ను ఆక్రమించుటకు రాజపుత్ర దళపతి రాజా జై సింగ్ నేతృత్వంలో ఒక సైన్యాన్ని ఔరంగజేబు పంపెను. అప్పుడు యువరాజు ముఅజమ్ (తరువాత మహమ్మద్ షా బహదూర్‌షా అని పిలువబడెను) దక్కన్ గవర్నర్ అయ్యెను. అన్ని దిశలనుండి శివాజీని చుట్టుముట్టడానికి జై సింగ్ పక్కా ప్రణాళికను రూపొందించెను. రాయగడ్ కోటకు కూడా ముప్పు పొంచియుండినది. 1665 జూన్‌లో పురంధర్ కోటను సైన్యం చుట్టుముట్టింది. శివాజీ యొక్క నిర్ణయాత్మక వీరోచిత పోరాటం ఫలించలేదు. 1665 జూన్ 11వ తేది జరిగిన పురంధర్ ఒప్పందం ప్రకారం, శివాజీకి తాను ఆక్రమించిన కోటలను, తన స్వాధీనములో ఉంచుకొనుటకు అనుమతి దొరికింది. మున్సబ్‌దారిగా పనిచేయడానికి, బీజాపూర్‌ను ఆక్రమించుటకు మొఘలులకు సహాయం చేయడానికి ఒప్పుకున్నారు.



శివాజీ మరియు జై సింగ్

ఆగ్రా సందర్శన

మొఘలుల రాజసభను సందర్శించమని శివాజీని జై సింగ్ ఒప్పించారు. శివాజీ వద్ద నమ్మకమైన మాటలు

11th_History_Telugu_Medium_Unit_15.indd 272 25-03-2023 10:10:06

చెప్పిన జై సింగ్, రాజధానిలో శివాజీ రక్షణకు తానే హామీ ఇచ్చెను. 1666 మేలో శివాజీ మరియు అతని కుమారుడు శంభాజీ ఆగ్రాకు చేరుకొన్నారు. కానీ, వారికి అవమానము వేచి ఉండెను. శ్రమ పెట్టినందుకు చక్రవర్తిని దూషించెను. జైలులో బంధించబడిన శివాజీ ఒక పండ్ల బుట్టలో దాక్కొని అక్కడి నుండి తప్పించుకున్నట్లు చెబుతున్నారు.

1666వ సంవత్సరం నుండి శివాజీ తీవ్రమైన యుద్ధ విధానాలను అనుసరించారు. కాబట్టి మరాఠా యోధులు క్రొత్త విజయాలు పొందారు. వాయువ్య దిశలో ఆఫ్ఘన్ తిరుగుబాటు కారణంగా, దానిపై దృష్టి పెట్టిన మొఘలులు శివాజీని ఎదుర్కోలేక పోయారు. శివాజీ తన అంతర్గత నిర్వహణను పునర్నిర్మించడంలో దృష్టి పెట్టెను. యువరాజు ముఅజమ్, దక్కన్ యొక్క రాజప్రతినిధి (వైశ్రాయి) చాలా బలహీనంగా మరియు సోమరిగాను ఉండెను. రాజా జస్వంత్ సింగ్ శివాజీతో స్నేహబంధాన్ని కొనసాగించెను. ప్రశంసించారు. మున్సబ్దార్ 5000 ర్యాంకుకు శంభాజీని నియమించారు.

మొఘలులతో ఘర్షణ (1670)

బీరార్‌లో శివాజీకి ముందు ఇవ్వబడిన జాగీర్ భూమిలో కొంత భాగాన్ని ఔరంగజేబు తీసుకొన్నాడు. దీనితో కోపగించుకొన్న శివాజీ మొఘలుల సేవల నుండి తన సైన్యాన్ని (దళాలను) ఉపసంహరించుకున్నాడు. పురందర్ ఒప్పందం ద్వారా శివాజీ తాను పోగొట్టుకొన్న కోటలను మళ్ళీ స్వాధీనం చేసుకొన్నారు. 1670వ సంవత్సరము ఉత్తర సముద్ర తీరంలోని ప్రధాన నౌకాశ్రయమైన సూరత్‌ను అతను మళ్ళీ ఆక్రమించుకొనెను. 1672వ సంవత్సరము సూరత్ నుండి "చౌత్" లేక నాలుగింట ఒక భాగం సంపాదనను వార్షిక పన్నుగా మరాఠీయులు పొందిరి.



ఔరంగజేబు

పట్టాభిషేకం

1674 జూన్ 6వ తేది శివాజీ రాయ్‌గర్ కోటలో వేద ధర్మముల ప్రకారం సింహాసనాన్ని అధిష్టించాడు. "ఛత్రపతి" (మహారాజు) అను బిరుదును పొందాడు.



రాయగర్ (రాయగడ్) కోట

దక్కన్ దండయాత్రలు

1676లో శివాజీ, దక్షిణాన తన విజయాన్ని ప్రారంభించెను. గోల్కొండ సుల్తాన్‌తో రహస్య ఒప్పందం కుదుర్చుకొనెను. దీనికి బదులుగా శివాజీ కొన్ని ప్రాంతాలను ఇస్తానని హామీ ఇచ్చాడు. సెంజీ మరియు వేలూరును ఆక్రమించిన అతను, తన తండ్రి షాజీకి సొంతమైన ప్రాంతాలను కూడా స్వాధీనపర్చుకున్నారు. తన సవతి సహోదరుడైన వెంకోజి లేదా ఏకోజీకి తంజావూరు పాలనా బాధ్యతను అప్పగించాడు. మధురై నాయకులు పెద్ద మొత్తాన్ని కప్పంగా చెల్లించుటకు వాగ్దానం చేశారు. కర్ణాటక ముట్టడి ప్రయత్నాలు శివాజీకి గౌరవాన్ని మరియు కీర్తిని కలిగించాయి. క్రొత్తగా ఆక్రమించిన సెంజీ, అతని తరువాత బాధ్యత వహించిన వారికి రెండవ శ్రేణి రక్షణ కోటగా మారింది.

శివాజీ చివరి రోజులు

శివాజీ యొక్క చివరి రోజులు సంతోషకరంగా లేవు. అతని పెద్దకుమారుడు సాంభాజీ అతన్ని వదిలి మొఘలుల శిబిరంలో చేరాడు. శంభాజీ తిరిగి వచ్చినప్పుడు ఔరంగజేబుచే ఖైదు చేయబడి, పన్హాలా కోటలో బంధింపబడెను. వరుస యుద్ధాలు శివాజీ ఆరోగ్యానికి హాని కలిగించాయి. అతడు తన 53వ ఏట 1680వ సంవత్సరంలో మరణించాడు.

ఆయన మరణించిన సమయంలో పశ్చిమ కనుమలు, కళ్యాణ్ మరియు గోవా మధ్య గల కొంకణ ప్రాంతం శివాజీ పాలనలో ఉండినవి. దక్షిణమున బెల్గాం నుండి తుంగభద్ర నదీ తీరం వరకు పశ్చిమ కర్ణాటక ప్రాంతాలను కలిగిన భూభాగాలు అతని అధీనంలో ఉండినవి. ఆయన మరణించే సమయంలో వేలూరు, సెంజీ మరియు మరికొన్ని జిల్లాల విషయంలో పరిష్కారం దొరకలేదు.

11th_History_Telugu_Medium_Unit_15.indd 273 25-03-2023 10:10:07



15.3 శివాజీకి తర్వాత మరాఠీయులు

శివాజీ మరణించిన ఒక సంవత్సరం తర్వాత అతని పెద్దకుమారుడు శంభాజీ, మరాఠీ సైన్యమునకు నాయకత్వం వహించి, మొఘలుల ప్రాంతములోనికి ప్రవేశించి బీరర్‌లోని బహదూర్ పూర్‌ను ఆక్రమించి, అపార సంపదను కొల్లగొట్టెను. దీనితో ఆగ్రహించిన ఔరంగజేబు మేవార్‌కు చెందిన రాజపుత్రులతో రాజీ చేసుకొని, దక్కన్ ప్రాంతములోనికి దళాలను నడిపించాడు. 1686లో బీజాపూర్ మరియు 1687లో గోల్కొండను జయించాడు. తనపై తిరుగుబాటు చేసిన తన కుమారుడు రెండవ అక్బరుకు ఆశ్రయమిచ్చిన శంభాజీని శిక్షించుటయే ఔరంగజేబు యొక్క తరువాతి లక్ష్యంగా ఉండినది. 1689లో మొఘలుల సైన్యం శంభాజీని ఖైదు చేసి చంపిరి.

శంభాజీ మరణం మరాఠీయులను స్తంభింపజేయలేదు. అతని చిన్న సహోదరుడు రాజారామ్ తమిళనాడులోని సెంజీకోట నుంచి పోరాటం ప్రారంభించాడు. ఈ పోరాటం పలు సంవత్సరాలు కొనసాగింది. రాజారామ్ 1700లో మరణించడంతో అతని భార్య తారాబాయి నాయకత్వంలో పోరాటం కొనసాగింది. చంటిబిడ్డ తల్లియైన తారాబాయి 50,000 మంది వీరులు కలిగిన అశ్వదళం మరియు పదాతిదళం హైదరాబాద్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడటానికి నాయకత్వం వహించింది. దాని ఫలితంగా రాజధాని దోచుకోబడినది. దీనితో సమీపంలో ఉన్న మచిలీపట్నం నౌకాశ్రయంలో వాణిజ్యం పలు సంవత్సరములకు కుంటుపడినది. 1707లో ఔరంగజేబు మరణించినప్పుడు మరాఠీయులు అనేక కోటలు మరియు బుర్జువాలను తమ నియంత్రణలో ఉంచుకొనియుండిరి.

ఔరంగజేబు మరణానంతరం శంభాజీ యొక్క కుమారుడు సాహూ విడుదల చేయబడి, మరాఠీయుల సింహాసనాన్ని అలంకరించాడు. దీనిని తారాబాయి వ్యతిరేకించారు. దీనితో అంతర్యుద్ధం చెలరేగింది. దీనిలో సాహూ విజయం సాధించి, 1708లో సింహాసనాన్ని అధిష్టించాడు. సింహాసనాన్ని

11th_History_Telugu_Medium_Unit_15.indd 274 25-03-2023 10:10:07

అధిష్టించుటకు పీష్వా బాలాజీ విశ్వనాథ్ అతనికి మద్దతు ఇచ్చారు. దీనికి ప్రతిఫలంగా బాలాజీ విశ్వనాథ్ పీష్వాగా 1713లో నియమించబడెను. తర్వాత సాహూ సతారాకు విశ్రాంతి కోసం వెళ్ళాడు. పూనా నుండి పీష్వా వాస్తవిక పాలన సాగించెను.

కొల్హాపూర్‌ను రాజధానిగా చేసుకొని తారాబాయి ఒక సమాంతర ప్రభుత్వాన్ని నడిపింది. అయితే, రాజా రామ్ యొక్క రెండవ భార్య రాజా బాయి, ఆమె కొడుకు శంభాజీ II, 1714లో తారాబాయి మరియు ఆమె కుమారుని బంధించిరి. శంభాజీ II కొల్హాపూర్ సింహాసనాన్నిఅధిష్టించెను. సాహూ యొక్కసార్వభౌమ అధికారాన్ని వారు అంగీకరించాల్సి వచ్చింది. 1749లో సాహూ మరణం తర్వాత, రామరాజు సింహాసనాన్ని అధిష్టించాడు. అతడు పీష్వాలతో ఒప్పందం కుదుర్చుకోవడంతో నామమాత్రపు నాయకత్వాన్ని చేపట్టారు. దీనివలన తారాబాయి నిరాశ చెందినది. 1761లో తారాబాయి మరియు 1777లో రామరాజు మరణించిరి. రామరాజు దత్త పుత్రుడైన సాహూ II, 1808లో మరణించేంత వరకు నామమాత్రాన రాజుగా ఉండెను. అతని కుమారుడు ప్రతాప్ సింగ్ తదుపరి సింహాసనాన్ని అధిష్టించాడు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్ర పన్నారని ఆరోపిస్తూ, 1839లో బ్రిటిష్ ప్రభుత్వం అతన్ని అధికారం నుండి తొలగించినది. ప్రతాప్‌సింగ్ ఒక ఖైదీగా 1847లో మరణించెను. అతని పెద్ద సహోదరుడు షాజీ అప్పా సాహిబ్, అనబడు షాజీ II 1839లో బ్రిటీష్ వారిచే రాజుగా నియమించబడిరి. అతని తరువాత పాలించుటకు వారసుడు లేకుండానే 1848లో షాజీ II మరణించెను.



తారాబాయి

15.4 మరాఠీయుల పరిపాలన

కేంద్ర ప్రభుత్వం

శివాజీ ఒక గొప్ప యోధుడు మాత్రమే కాదు, గొప్ప పాలకుడు కూడా. రోజువారి పరిపాలనలో అతనికి సహాయపడుటకు ఒక సలహా మండలిని కలిగియుండెను. "అష్ట ప్రధాన్" అని పిలువబడే ఈ మండలిలో ఎనిమిది మంది మంత్రులు ఉండిరి. ఈ మండలి యొక్క ముఖ్యమైన పని సలహాలను ఇవ్వడం. ఆ ఎనిమిది మంది మంత్రులు:

- ముఖ్య ప్రధాని లేక పీష్వా లేక ప్రధానమంత్రి: ఇతని ప్రధాన విధి దేశ ప్రజల ప్రయోజనం మరియు పురోభివృద్ధిపై దృష్టి పెట్టడం. రాజులేని సందర్భాల్లో అతని బాధ్యతలను నిర్వహించును.
- అమాత్య లేక ఆర్థిక మంత్రి: ప్రభుత్వపు అన్ని పద్దులను తనిఖీ చేయడం. ఆమోదంపై సంతకం చేయడం ఇతని పని.
- వాఖ్యానావిస్ లేక మంత్రి: ప్రభుత్వపు కార్యకలాపాలు మరియు న్యాయాలయ కార్యకలాపాలను నమోదు చేయుట.
- సుమంత్ లేక డాబీర్ లేక విదేశాంగ కార్యదర్శి: రాజుకు యుద్ధం మరియు శాంతి గురించి అన్ని సలహాలను ఇచ్చిరి. ఇతర దేశపు రాయబారులు మరియు ప్రతినిధులను స్వాగతించే బాధ్యతను కలిగియుండిరి.
- సచివ్ లేక సురునావిస్ లేక రాజ్య కార్యదర్శి (home secretary): రాజుగారి నిత్య పాలనా వ్యవహారాలను (రాచకార్యాలను) నమోదు చేయును. పర్గాణాల ఖాతాలను కూడా ఇతడు పరిశీలించెను.
- పండిత్ రావ్ లేక ధనాధ్యక్ష లేక సదర్ మరియు ముక్తాసిబ్ లేక మత నాయకుడు: మతానికి సంబంధించిన ఆచారాలు మరియు దానధర్మాలకు బాధ్యత వహించారు. సామాజిక చట్టం మరియు ప్రజా నైతిక అభ్యాసాన్ని నియంత్రించే న్యాయమూర్తిగా అతడు ఉండెను.
- న్యాయాధీశ్ లేక ప్రధాన న్యాయమూర్తి: పౌర మరియు సైనిక న్యాయ పరిపాలనకు బాధ్యత వహించిరి.
- సారీనౌబత్ లేక సైన్యాధికారి: క్రమబద్ధమైన సైనికుల ఎంపిక నిర్వహణ మరియు పరిపాలనను పర్యవేక్షించారు.

న్యాయాధీశ్ మరియు పండిత్ రావ్ తప్ప మిగిలిన అన్ని మంత్రులు సైన్యాన్ని నడిపించడం మరియు దండయాత్రలకు నాయకత్వం వహించాలి. అన్ని ప్రభుత్వ లేఖలు, పత్రాలు మరియు ఒప్పందములలో రాజు మరియు పీష్వాల ముద్ర (seal) ఉండాలి. ఇవి ధనాధ్యక్ష, న్యాయాధీశ్ మరియు సేనాపతి మినహా

11th_History_Telugu_Medium_Unit_15.indd 275 25-03-2023 10:10:07

నాలుగు మంత్రుల ఆమోదమును పొందవలెను. వేర్వేరు మంత్రుల ఆధ్వర్యంలో 18 ప్రభుత్వ శాఖలు ఉండినవి.

మాగాణ ప్రభుత్వం

పరిపాలనా సౌలభ్యం కోసం శివాజీ తన రాజ్యాన్ని నాలుగు మాగాణాలుగా విభజించి, ఒక్కొక్క దానికి ఒక వైశ్రాయి అనబడు రాజప్రతినిధిని నియమించెను. మాగాణాలు అనేక ప్రాంతాలుగా (Pranths) విభజింపబడెను. జాగీర్లు మంజూరు చేయు పద్ధతి రద్దు చేయబడి, అన్ని అధికారులకు రొక్కంగా డబ్బు చెల్లించబడినది. ఒక నిర్దిష్ట ప్రాంతము యొక్క ఆదాయాన్ని ఏ అధికారికి అప్పగిస్తారో, ఆ ప్రాంత ఆస్థుల మూలంగా వచ్చే ఆదాయం మాత్రమే వారికి చెందును. దానితో సంబంధం ఉన్న ప్రజలతో ఆ అధికారికి ఏ విధమైన సంబంధం ఉండదు. ఏ పదవి కూడా వారసత్వము కాదు. ప్రాంతీయ కార్యకలాపాలకు కోట కేంద్రంగా ఉండినది. సాంప్రదాయకంగా గ్రామం అనునది నిర్వహణ యొక్క చివరి విభాగంగా ఉండినది.

భూఆదాయ నిర్వహణ

శివాజీ యొక్క భూ ఆదాయ నిర్వహణ న్యాయమైనదిగాను మరియు ఉత్పత్తిదారులకు అనుకూలమయినదిగాను ఉండినది. భూమిని సర్వే చేసి అంచనా వేయబడినది. మొత్తం ఉత్పత్తిలో 30 శాతం ప్రభుత్వపు పన్నుగా నిర్ణయించబడి, నగదు రూపంలో లేక వస్తువుల రూపంలో చెల్లించబడినది. తరువాత ఈ పన్ను 40 శాతంగా పెంచబడినది. చెల్లించవలసిన పన్ను మొత్తం స్పష్టంగా నిర్ణయించబడినది.కరువు సమయాలలో ప్రభుత్వ డబ్బును మరియు ఆహార ధాన్యాలను ముందస్తుగా రైతులకు ఇచ్చిరి. తర్వాత వారు దానిని విడతలలో తిరిగి చెల్లించిరి. రైతులకు పశువుల కొనుగోలు, విత్తనాలు మరియు ఇతర అవసరాలకు ఋణాలు అందించారు.

చౌత్ మరియు సర్దేశ్‌ముఖి

ప్రభుత్వం వసూలు చేయు ఆదాయం (పన్నులు) అవసరాలను పూర్తిచేయుటకు సరిపోనంతగా లేనప్పుడు, చౌత్ మరియు సర్దేశ్‌ముఖి అను రెండు పన్నులను తన సామ్రాజ్యపు సరిహద్దు ప్రాంతాలు, మొఘలులకు చెందిన మాగాణాలు మరియు బీజాపూర్ సుల్తానుల నుండి ఆక్రమించబడిన ప్రాంతముల నుండి శివాజీ వసూలు చేసెను. మరాఠీయులు ఆక్రమించిన జిల్లాల ఆదాయంలో నాల్గింట ఒక భాగం "చౌత్" పన్ను వసూలు చేయబడినది. సర్దేశ్‌ముఖ్ అను హోదా కారణంగా శివాజీ తన అదనపు ఆదాయంలో 10 శాతమును "సర్దేశ్‌ముఖి" పన్ను మూలంగా పొందెను. దేశాయ్‌లు లేక దేశ్‌ముఖ్‌లకు ముఖ్య నాయకులుగా "సర్దేశ్‌ముఖ్" ఉండిరి. శివాజీ సాంప్రదాయకంగా తన రాజ్యము యొక్క సర్దేశ్‌ముఖ్‌గా ఉండెను.

సైనిక వ్యవస్థ

శివాజీ ఒక స్థిరమైన సైనిక వ్యవస్థను కలిగియుండెను. 'జాగీరు' దానాలను మరియు సంప్రదాయ నియామకాలను ఆయన ప్రోత్సహించలేదు. సైనికులకు గృహములు ఇవ్వబడినవి. వారికి క్రమబద్ధంగా వేతనాలు చెల్లించబడినది. పదాతిదళం, అశ్వదళం, గజదళం మరియు ఫిరంగిదళం అను నాలుగు విభాగములు సైన్యంలో ఉండెను. సైనికులు గెరిల్లా యుద్ధ విధానంలో రాణించినప్పటికీ, వారు సాంప్రదాయక యుద్ధ విధానములోను శిక్షణ పొంది ఉండిరి.

పదాతిదళము రెజిమెంట్లు మరియు బ్రిగేడ్లుగా విభజింపబడినది. తొమ్మిది మంది సైనికులు కలిగిన చిన్న విభాగానికి నాయక్ (కార్పోరల్) నాయకత్వం వహించెను. ఒక్కొక్క విభాగంలోనూ 25 మంది అశ్వదళ వీరులు (సార్జెంట్‌తో సమానమైన అర్హతగల) హవిల్దార్ నాయకత్వం క్రింద పనిచేశారు. ఒక జమాల్దారు క్రింద 5 హవిల్దారులు పనిచేసిరి. ఒక హజారీ 10 జమాల్దారులకు నాయకుడు. సారీనౌబత్ అశ్వ దళానికి (Sauri Naubat) ముఖ్య నాయకుడు (కమాండర్-ఇన్-చీఫ్). అశ్వదళాన్ని రెండు భాగాలుగా విభజించారు. ప్రభుత్వం గుర్రాలు కల్గియున్న సైనిక వీరులను బర్గిర్స్ అనియు, స్వయంగా గుర్రాలను కలిగిన సైనికులు షిలేదార్లు అని పిలువబడిరి. అదనంగా నీరు తీసుకువెళ్ళే అశ్వదళ వీరులు మరియు గుర్రాలకు డెక్కలు (తాళాలు) కట్టువారు కూడా ఉండిరి.

న్యాయ వ్యవస్థ

న్యాయ పరిపాలన సాంప్రదాయకంగా ఉండినది. శాశ్వతమైన న్యాయస్థానాలు లేదా

11th_History_Telugu_Medium_Unit_15.indd 276 25-03-2023 10:10:07

న్యాయ అధికార పరిధి లేదు విచారణ విధానం అందరికీ సాధారణంగానే ఉండెను. గ్రామాలలో పంచాయతీ విధానం ఉండినది. క్రిమినల్ కేసులను పటేల్‌లు విచారించారు. సివిల్ మరియు క్రిమినల్ కేసుల కోసం పై విజ్ఞప్తులను (అపీళ్ళను) ప్రధాన న్యాయమూర్తి న్యాయాధీశ్, స్మృతి గ్రంథాల సాయంతో విచారించారు. "హజీర్ మజ్లిమ్" తుది అపీళ్ళ న్యాయస్థానంగా ఉండినది.

15.5 పీష్వా పరిపాలన (1713-1818)

పీష్వా లేదా ప్రధానమంత్రి అనువారు శివాజీ యొక్క మంత్రుల సభయైన "అష్ట ప్రధాన్"లో ముఖ్యమైనవారు. 18వ శతాబ్దంలో పీష్వాలు ఎక్కువ అధికారాలను పొంది పరిపాలించిరి. బాలాజీ విశ్వనాథ్ అనునతడు మొదటి అత్యంత శక్తివంతమైన పీష్వా.

"పీష్వా" అను పర్షియన్ పదానికి అర్థం "ప్రాథమిక" లేదా "ప్రధానమంత్రి" అగును.

బాలాజీ విశ్వనాథ్ (1713–1720)

అంతర్యుద్ధ ఇబ్బందుల నుండి ప్రభుత్వాన్ని నియంత్రణలోకి తీసుకురావడానికి మరాఠా చక్రవర్తి సాహుకు బాలాజీ విశ్వనాథ్ సహాయం చేసెను. పశ్చిమ సముద్రతీరంలో కనోజీ ఆంగ్రే అధిక శక్తివంతమైన నౌకాదళ అధిపతిగా ఉండెను. అంతర్యుద్ధ సమయంలో కనోజీ ఆంగ్రే తారాబాయికి తన మద్దతును తెలిపి యుండెను. ఐరోపియన్ల వలన ఏర్పడు ప్రమాదమును గూర్చి అతనికి తెలియజెప్పిన పీష్వా, సాహూతో తనకున్న విశ్వాసాన్ని ధ్రువీకరించాడు. జాగీర్లు జారీ చేయు విధానం మళ్ళీ తీసుకురాబడినది. పీష్వా పదవి వంశపారంపర్యంగా మారినది.



బాలాజీ విశ్వనాథ్

బాజీరావు I (1720–1740)

బాలాజీ విశ్వనాథ్‌కు తరువాత అతని కుమారుడు బాజీరావు I 1720లో రాజు సాహూచే పీష్వాగా నియమించబడెను. హైదరాబాదు నిజాం, మాళ్వా రాజపుత్ర గవర్నర్ మరియు గుజరాత్ గవర్నర్‌లను పడగొట్టడం ద్వారా మరాఠా సామ్రాజ్యం యొక్క అధికారాన్ని బాజీరావు పెంచారు. అతను మొఘలుల కట్టుబాటు నుండి బుందేల్ఖండును విడిపించారు. దీనివలన మరాఠీయులకు దాని పాలకులనుండి మూడింట ఒక భాగం భూమి ఇవ్వబడినది. పీష్వాకు సింహస్వప్నంగా ఉండిన ముఖ్య దళపతి త్రయంబక్‌రావ్ 1731లో బరోడా సమీపంలోని దబాయ్ యుద్ధంలో ఓడించబడి చంపబడ్డారు. ప్రధాన దళపతి పదవిని కూడా పీష్వా స్వీకరించెను. 1731లో కుదిరిన వార్నా ఒప్పందం ప్రకారం సాహూ సార్వభౌమత్వాన్ని అంగీకరించమని కొల్హాపూర్ శంభాజీపై ఒత్తిడి కలిగించబడినది.

థానే, సాల్సెట్ మరియు బస్సీన్ వంటి ప్రాంతములు 1738లో పోర్చుగీసువారి నుండి ఆక్రమించబడి, వారిని కొంకణ తీరం నుండి బహిష్కరించిరి. అదే సమయంలో మరాఠీయులతో ఆంగ్లేయులు స్నేహాన్ని ఏర్పరుచుకోవడం ద్వారా, దక్కను ప్రాంతంలో స్వేచ్ఛగా వ్యాపారం చేసే హక్కును పొందారు.



బాజీరావు I

బాలాజీ బాజీరావు (1740–1761)



బాలాజీ బాజీరావు

11th_History_Telugu_Medium_Unit_15.indd 277 25-03-2023 10:10:07

బాజీరావు I మరణించిన తర్వాత, అతని కుమారుడు బాలాజీ బాజీరావు పీష్వాగా అధికారం చేపట్టెను. నానా సాహెబ్ అని పిలవబడే అతడు మంచి నిర్వాహకునిగాను మరియు ఆర్థిక విషయాలలో నైపుణ్యం కలిగినవాడిగాను ఉండెను

కర్ణాటక యుద్ధములు

ఆర్కాడు నవాబు యొక్క అల్లుడు చందా సాహెబ్ తిరుచురాపల్లిని ఆక్రమించిన తరువాత తంజావూరును ముట్టడి చేస్తామని బెదిరించాడు. తంజావూరు మరాఠా పాలకుడు 1739లో సాహు సహాయం కోరాడు. పీష్వా ఈ అభ్యర్థనను అంగీకరించి, తన బావ రఘోజీభోంస్లేను తంజావూరుకు పంపాడు. 1740వ సంవత్సరం రఘోజీబోంస్లే ఆర్కాడు నవాబు దోస్త్ అలీని ఓడించి చంపెను. తిరుచ్చిరాపల్లిని స్వాధీనం చేసుకొని, చందా సాహిబ్‌ను జైలులో బంధించెను. బుందేల్‌ఖండ్ మరియు బెంగాలులో జరిగిన సైనిక దాడులలో పీష్వా పాల్గొనినందువలన దోస్త్ అలీకి తర్వాత నవాబైన మహమ్మద్ అలీ 1743లో ఆర్కాటును సులభంగా ఆక్రమించడంతో పాటు, తిరుచ్చిరాపల్లిని కూడా స్వాధీనం చేసుకొనెను. దీనితో పీష్వా తన బంధువు సదాశివరావును కర్ణాటకకు పంపాడు. మరాఠీయుల అధికారం మళ్ళీ స్థాపించబడినప్పటికీ, వారిచే తిరుచ్చిరాపల్లిని ఆక్రమించుటకు వీలుకాలేదు.

ఉద్గీర్ యుద్ధము (1760)

1748లో నిజాం ఆసఫ్ జా యొక్క మరణం తర్వాత వారసత్వ పోటీ ఏర్పడినది. నిజాం పెద్ద కుమారునికి పీష్వా మద్దతు తెలిపారు. సదాశివరావు నాయకత్వంలో పీష్వా పంపిన సైన్యం 1760లో జరిగిన ఉద్గీర్ యుద్ధంలో శత్రువులను ఓడించినది. మరాఠీయుల సైనిక బలానికి పరాకాష్ఠగా ఈ విజయం ఉండినది. బీజాపూర్, ఔరంగాబాద్, దౌలతాబాద్, అహ్మద్‌నగర్ మరియు బర్గాన్‌పూర్ వంటి ప్రాంతాలను పీష్వా ఆక్రమించెను.

1741 నుండి 1748 వరకు జరిగిన ఆరు దండయాత్రల తర్వాత మరాఠీయులు రాజపుతనను తమ ఆధిపత్యము క్రింద తీసుకువచ్చారు. 1751లో బెంగాలు నవాబు ఒరిస్సాను విడిచిపెట్టి, మరాఠీయులకు కప్పం చెల్లించవలసి వచ్చినది. మొఘలుల పాలనను లక్ష్యంగా చేసుకొని మరాఠీయులు పనిచేసినందువలన వారు 1752లో ఢిల్లీలోకి ప్రవేశించిరి. ఢిల్లీ నుంచి ఆఫ్ఘనులను మరియు రోహిల్లాలను తరిమికొట్టిరి. మరాఠీయుల సహాయంతో వైశ్రాయిగా బాధ్యతలు స్వీకరించిన ఇమాద్-ఉల్-ముల్క్ వారి చేతిలో కీలుబొమ్మగా మారారు. పంజాబును తమ అధీనంలోకి తెచ్చిన తరువాత, ఆఫ్ఘనిస్తాన్‌లో దురాణీ సామ్రాజ్యమును స్థాపించిన అహ్మద్ షా అబ్దాలీ ప్రతినిధిని అక్కడి నుండి తొలగించారు. దీనితో అహ్మద్ షా అబ్దాలీతో పెద్ద పోరాటాన్ని ఎదుర్కోవలసి వచ్చింది.

వాయువ్య దిశలో ఉండిన అధికార కేంద్రాలలో కూడా మరాఠీయులు తమ మిత్రులను ఏర్పాటు చేయాలని ప్రయత్నించిరి. కానీ, మరాఠీయుల మునుపటి కార్యకలాపాల కారణంగా, వాయువ్యదిశలో వారికి వ్యతిరేకమైన మనస్తత్వమును కలిగియుండిరి. సిక్కులు, జూట్ నాయకులు మరియు ముస్లిములు మరాఠీయులను విశ్వసించడానికి సిద్ధంగా లేదు. 1757లో జరిగిన ప్లాసీ యుద్ధములో సిరాజ్-ఉద్-దౌలాకు మరాఠీయులు సహాయం చేయలేదు. కాబట్టి, బెంగాలు నుండి పెద్దగా ఏ సహాయమూ దొరకలేదు. కర్ణాటకలోనూ మరియు బెంగాలులోను ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పీష్వా చేసిన ప్రయత్నాల ఫలితంగా, వారు మరింత పురోగతి సాధించలేకపోయిరి. ఢిల్లీపై పీష్వా యొక్క అనవసరమైన ఆసక్తి పలు ప్రాంతీయ పరిపాలకుల వ్యతిరేకతను సంపాదించినది. 1761లో అహ్మద్ షా అబ్దాలీ పానిపట్ యుద్ధభూమిలో చాలా ఇబ్బందిని సృష్టించాడు.

మూడవ పానిపట్టు యుద్ధము (1761)

భారతదేశ చరిత్రలో 1761లో జరిగిన మూడవ పానిపట్టు యుద్ధం ఒక ప్రధాన మలుపును తెచ్చింది. ఈ యుద్ధంలో మరాఠీయులకు మరియు మొఘలులకు జరిగిన ఓటమి, భారతదేశంలో ఆంగ్లేయుల పాలనకు మార్గం సుగమం చేసింది.

పరిస్థితులు

బలహీనమైన మొఘలు ప్రభుత్వం వాయువ్య దిశలో సరిహద్దుల భద్రతను నిర్ధారించుటకు విఫలమైనది. దీనితో తర్వాతి కాలంలో ఆఫ్ఘనిస్తాన్‌ను పరిపాలించిన నాదిర్‌షా దాడి చేయుటకు కారణమైనది. పదే పదే విజ్ఞప్తి తర్వాత, మొఘలు

11th_History_Telugu_Medium_Unit_15.indd 278 25-03-2023 10:10:07

చక్రవర్తి మహమ్మద్ షా ఆఫ్ఘన్ తిరుగుబాటుదారులకు ఆశ్రయం ఇచ్చాడు. కాబట్టి, 1739లో నాదిర్‌షా యొక్క దాడులు ప్రారంభమయ్యాయి. ఢిల్లీ కొల్లగొట్టబడినది. కోహినూర్ వజ్రం మరియు అతి విలువైన నెమలి సింహాసనాన్ని కూడా నాదిర్‌షా దోచుకెళ్ళెను.

1747లో నాదిర్ షా హత్య తరువాత, అతని సైనిక దళపతులలో ఒకరైన అహ్మద్ షా అబ్దాలీ ఆఫ్ఘనిస్తాన్ పాలకునిగా మారాడు. తన స్థానాన్ని ధృవీకరించిన అతను, తరువాత సైనిక దాడులను ప్రారంభించెను. ముల్తాన్ మరియు పంజాబును అతనికి అప్పగించి, మొఘలు చక్రవర్తి శాంతిని కొనసాగించెను. పంజాబ్ గవర్నర్‌గా మొఘలు చక్రవర్తిచే నియమించబడిన మీర్ మన్ను, అహమ్మద్ షా అబ్దాలీ యొక్క ప్రతినిధిగా మాత్రమే వ్యవహరించ గలిగాడు. మీర్ మన్ను మరణం తర్వాత అతని భార్య ఢిల్లీ యొక్క వజీర్ అయిన ఇమాజ్-ఉల్-ముల్క్ యొక్క సహాయముతో పంజాబు గవర్నరుగా మీర్ మునిమ్‌ను, అబ్దాలీ అంగీకారం లేకుండానే నియమించెను. దీనితో రెచ్చిపోయిన అబ్దాలీ భారతదేశముపై దండెత్తి, పంజాబును ఆక్రమించెను. మీర్ మునిమ్ ఢిల్లీకి పారిపోయెను. అతనిని వెంబడించిన అబ్దాలీ ఢిల్లీని స్వాధీనం చేసుకొన్నాడు. 1757 జనవరి నెల ఢిల్లీ కొల్లగొట్టబడినది. మధుర మరియు బృందావనము ధ్వంసం చేయబడినవి.

ఢిల్లీని వదిలి వెళ్ళడానికి ముందు అబ్దాలీ ఢిల్లీలో తన ప్రతినిధిగా మీర్ బక్షీని నియమించెను. అతని కుమారుడు తైమూర్ షాను లాహోర్ రాజప్రతినిధిగా (వైశ్రాయిగా) చేసెను. అబ్దాలీ ఢిల్లీ నుండి బయలుదేరిన తర్వాత మల్హార్ రావ్ హోల్కర్ మరియు రఘునాథరావ్ నేతృత్వంలోని సైన్యం ఢిల్లీని చేరుకొని, అబ్దాలీ నియమించిన ప్రతినిధిని తొలగించారు. తరువాత వారికి నచ్చిన వ్యక్తిని వజీర్‌గా నియమించిరి. 1758లో సర్హింద్ మరియు లాహోర్‌ను ఆక్రమించుకొనిరి. ఆఫ్ఘన్ సైన్యము ఓడించబడి, తైమూర్ షాను అధికారం నుండి తొలగించిరి.

కాబట్టి, 1759 అక్టోబర్ నెలలో అబ్దాలీ భారతదేశానికి తిరిగి వచ్చి పంజాబ్‌ను స్వాధీనం చేసుకునెను. లాహోరు, ముల్తాన్ మరియు సర్హింద్‌లను మరాఠీయులు విడిచి వెళ్ళవలసిన స్థితి ఏర్పడినది. పంజాబు పరిస్థితిని చక్కదిద్దడానికి మహాదాజీ సింధియా యొక్క సోదరుడు దత్తాజీ సింధియాను పీష్వా పంపెను. కానీ, 1760లో జరిగిన యుద్ధంలో అబ్దాలీ అతనిని ఓడించి చంపెను. సికిందరాలో మల్హార్ రావ్ హోల్కర్ ఓడించబడెను. దాని తర్వాత సదాశివరావు నేతృత్వంలో గొప్ప సైన్యాన్ని పీష్వా ఏర్పాటు చేసెను.

రోహిల్‌ఖండ్‌కు చెందిన నజీబ్-ఉద్-దౌలా మరియు అయోధ్యకు చెందిన షుజా-ఉద్-దౌలాలతో పొత్తు పెట్టుకోవడం ద్వారా అబ్దాలీ ఎదురుదెబ్బ ఇచ్చాడు. ఉత్తరాధికారి కేంద్రాలలో మరాఠీయులకు మిత్రదేశాలు లేవు. అయోధ్య నవాబు, సిక్కులు మరియు జాట్ నాయకులను ద్వేషించిన మరాఠీయులు, రాజపుత్రుల నమ్మకాన్ని కూడా కోల్పోయారు.

పీష్వా యొక్క చిన్న కుమారుడు విశ్వాస్‌రావు నేతృత్వంలో మొత్తం మరాఠీయుల సైన్యం ఉండినది. ఈ దళాలకు నిజమైన దళపతిగా సదాశివరావు ఉండెను. మార్గమధ్యంలో హోల్కర్, సింధియా మరియు గైక్వార్‌లు చేరారు. ఈ సమయంలో మొఘలు చక్రవర్తి ఆలంగీర్ II చంపబడ్డాడు. అతని చిన్న కుమారుడు షా ఆలం II తానే స్వయంగా సింహాసనాన్ని అధిష్టించెను. కానీ, ఈ హత్యకు ప్రణాళిక వేసిన వజీర్, షాజహాన్ III కు పట్టం కట్టాడు. దీనిలో జోక్యం చేసుకున్న సదాశివరావు షాజహాన్ III ను పదవి నుండి తొలగించి షా ఆలం II ను రాజుగా ప్రకటించెను. సదాశివరావు అబ్దాలీ యొక్క సైన్యంపై దాడి చేయుటకు బదులుగా ఆహార కొరత ఏర్పడినంతవరకు చాలాకాలం వేచి చూడాలని భావించెను. అయితే, అబ్దాలీ తన సైన్యాన్ని ఆహార కొరత లేని సారవంతమైన డోబ్ (*doab*) ప్రాంతాలలో నిలిపెను.

పానిపట్టు యుద్ధం యొక్క ఫలితాలు

1761 జనవరి 14వ తేది మూడవ పానిపట్టు యుద్ధం జరిగినది. మరాఠీయుల సైన్యం పూర్తిగా నాశనం చేయబడినది. పీష్వా యొక్క కుమారుడు విశ్వాస్‌రావు, సదాశివరావు మరియు ఎనలేని మరాఠీయ దళపతులు చంపబడ్డారు. హోల్కర్ తప్పించుకుని పారిపోయెను. సింధియా బలగాలు అతన్ని వెంబడించాయి. ఈ విషాద వార్తను విన్న పీష్వా దిగ్భ్రాంతి చెందాడు. గుండెనొప్పితో పీష్వా జూన్ 1761లో మరణించాడు.

11th_History_Telugu_Medium_Unit_15.indd 279 25-03-2023 10:10:07

పానిపట్టు యుద్ధము తరువాత అబ్దాలీ షా ఆలం II ను ఢిల్లీ చక్రవర్తిగా గుర్తించారు. చక్రవర్తి నుండి వార్షిక కప్పమును పొందెను. ప్రారంభంలో తీవ్రంగా క్షోభ చెందిన మరాఠీయులు మొఘలు చక్రవర్తి షా ఆలం యొక్క రక్షకులుగా మారి పది సంవత్సరాలలో ఉత్తరాన తమ అధికారాన్ని స్థాపించుటకు ప్రయత్నించిరి.

పీష్వా మాధవ రావు I (1761- 1772) మరియు అతని వారసులు

1761వ సంవత్సరం బాలాజీ బాజీరావు యొక్క కుమారుడు మాధవరావు, పీష్వా యొక్క చిన్న సహోదరుడు రఘోబా పాలనలో పీష్వాగా పదవి పొందెను. పానిపట్టు యుద్ధంలో కోల్పోయిన మరాఠీయుల అధికారాన్ని తిరిగి పొందటానికి మాధవరావు ప్రయత్నించెను. 1763వ సంవత్సరం హైదరాబాద్ నిజాంతో భీకర యుద్ధం జరిగింది. మైసూరును పాలించిన హైదర్‌అలీపై 1765-1767 మధ్యకాలంలో అతడు జరిపిన దాడులు విజయవంతమయ్యాయి. అయితే, తాను కోల్పోయిన అన్ని ప్రాంతాలను హైదర్‌అలీ త్వరగా తిరిగి స్వాధీనం చేసుకొన్నాడు. కానీ, మాధవరావు 1772లో మళ్ళీ వాటిని ఆక్రమించెను. దీనితో హైదర్‌అలీతో అవమానకరమైన ఒక ఒప్పందంపై సంతకం చేయవలసి వచ్చింది.

రోహిల్లాలను (పథాన్లను) పడగొట్టి, రాజపుత్ర రాజ్యాలను మరియు జాట్ నాయకులను బానిసలుగా చేయడం ద్వారా ఉత్తర భారతదేశంపై పీష్వా తన అధికారాన్ని పటిష్టం చేసుకున్నాడు. తప్పించుకుని పారిపోయిన రాజు షా ఆలం II అలహాబాదులో ఆంగ్లేయుల రక్షణలో ఉండెను. 1771లో అతనిని మరాఠీయులు మళ్ళీ ఢిల్లీకి తీసుకువచ్చారు. రాజు షా ఆలం కోరా మరియు అలహాబాద్ ప్రదేశాలను మరాఠీయులకు ఇచ్చాడు. కానీ, 1772 లో పీష్వా యొక్క ఆకస్మిక మరణం, అతని అద్భుతమైన పాలనకు ముగింపు పలికింది.

మాధవరావు I కి వారసుడు లేకపోవడం వల్ల, అతని చిన్న తమ్ముడు నారాయణరావు 1772 లో పీష్వాగా అయ్యాడు. కానీ, మరుసటి సంవత్సరమే అతన్ని హత్య చేశారు. అతని కుమారుడు సవాయి మాధవరావు (మాధవరావు II) పుట్టి 40 రోజులే అయిన స్థితిలో పీష్వాగా పట్టాభిషేకం చేశారు. మాధవరావు II మరణించిన తరువాత రఘునాథరావు కుమారుడు బాజీరావు II పీష్వా పదవిని చేపట్టాడు. అతడే చివరి పీష్వా.

15.6 ఆంగ్లో-మరాఠీయుల యుద్ధాలు

అ) మొదటి ఆంగ్లో-మరాఠీయుల యుద్ధం (1775-1782)



నానా పడ్నావిస్ పాలనలో మాధవరావు నారాయణ్ పీష్వా బాలుడిగా ఉండినందువలన మాజీ పీష్వా మాధవరావు I యొక్క మామ రఘునాథరావు అధికారాన్ని చేపట్టెను. ఈ సమస్య పాలనలో జోక్యానికి కంపెనీ యాజమాన్యానికి అవకాశం ఇచ్చింది. సాల్‌సెట్టి మరియు బస్సీన్ ప్రాంతాలను రఘునాథరావు తిరిగి పొందుటకు బొంబాయిలోని కంపెనీ యాజమాన్యం సహాయంగా ఉండినది. మహదాజీ సింధియా మరియు నాగపూర్ బోంస్లేలు ఆంగ్లేయులకు విధేయులుగా మారినందువలన, మరాఠీయులు సాల్‌సెట్టి మరియు థానే ప్రాంతాలను ఆంగ్లేయులకు అప్పగించాల్సి వచ్చింది. సాల్‌బాయ్ ఒప్పందం ప్రకారం 1782 లో రఘునాథరావు నిర్బంధ పదవీ విరమణ చేయవలసి వచ్చింది. దీని తరువాత కంపెనీ మరియు మరాఠీయుల మధ్య దాదాపు ఇరవై సంవత్సరాలు శాంతి నెలకొన్నది.



ఆంగ్లో - మరాఠీయుల యుద్ధము

11th_History_Telugu_Medium_Unit_15.indd 280 25-03-2023 10:10:08

ఆ) రెండవ ఆంగ్లో -మరాఠీయుల యుద్ధము (1803-1806)

నానా పడ్నావీస్ మరణం అతని భారీ ఆస్తుల పెనుగులాటకు దారితీసింది. పీష్వా బాజీరావు II అధికారం నుండి తొలగించబడెను. ఆ పరిస్థితిలో బాజీరావు II బ్రిటిష్‌వారి సహాయాన్ని అంగీకరించవలసి వచ్చింది. అప్పటి గవర్నర్ జనరల్‌గా ఉండిన వెల్లస్లీ ప్రభువు పీష్వాపై సైన్య సహకార పద్ధతిని విధించారు. 1802లో బస్సీన్ ఒప్పందం సంతకం చేయబడినది. దీని ప్రకారం 26 లక్షల ఆదాయం సంపాదించే భూమి ఇవ్వాలి. అనేక ప్రముఖ మరాఠీయ ప్రభుత్వాలు ఈ అవమానకరమైన ఒప్పందాన్ని నిరాకరించాయి. కావున, రెండవ ఆంగ్లో – మరాఠీయుల యుద్ధం ప్రారంభమయ్యెను. ధైర్యమైన వ్యతిరేకత చూపినా కూడా మరాఠీయ నాయకులు పూర్తిగా నాశనమయ్యారు. సైన్య సహకార పద్ధతి అంగీకరించబడినది. ఆంగ్లేయులకు దోబ్, అహ్మద్‌నగర్, బ్రోచ్ మరియు పర్వత ప్రాంతములు మొత్తము లభించినవి.

ఇ) మూడవ ఆంగ్లో-మరాఠీయుల యుద్ధం (1817-1818)

బరోడా పాలకుడు (గైక్వార్) ప్రధానమంత్రి అయిన గంగాధర్ శాస్త్రిని, పీష్వా ఆదేశానుసారం త్రయంబక్ హత్య చేసిన తర్వాత పీష్వా బాజీరావు II ఆంగ్లేయులకు వ్యతిరేకంగా మారాడు. పూనాలో నివసించిన మౌంట్ స్టూవర్ట్ ఎల్ఫిన్‌స్టోన్ యొక్క ఒత్తిడితో త్రయంబక్ జైలులో ఉంచారు. అయితే, పీష్వా సహాయంతో హంతకుడు జైలునుండి తప్పించుకొనెను. మరాఠీ కూటమిని ఏర్పాటు చేయుటకు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సింధియా, బోంస్లే మరియు హోల్కర్‌లతో కుట్రపన్నారని పీష్వాపై ఆరోపణలు వచ్చాయి. కాబట్టి, 1817 వ సంవత్సరం పూనా ఒప్పందంపై సంతకం చేయమని ఆంగ్లేయులు పీష్వాను నిర్బంధించిరి. దీని ప్రకారం

- మరాఠీయుల కూటమి నాయకత్వము నుండి పీష్వా వైదొలగిరి.
- కొంకణ ప్రాంతమును ఆంగ్లేయులకు ఇవ్వడంతోపాటు గైక్వార్ యొక్క స్వాతంత్ర్యం గుర్తించబడినది.

తనకు జరిగిన అవమానాన్ని బాజీరావు అంగీకరించలేదు. కాబట్టి, పిండారీలను అణుచుటలో ఆంగ్లేయులు తీవ్రంగా పాల్గొన్న సందర్భంలో, పూనా రాజభవనానికి బాజీరావు II నిప్పంటించారు. పూనాకు త్వరగా చేరుకున్న జనరల్ స్మిత్ దానిని స్వాధీనం చేసుకొనెను. సతారాకు పీష్వా తప్పించుకుని పోవడంతో దానిని కూడా జనరల్ స్మిత్ ఆక్రమించెను. ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి బాజీరావు పరిగెడుతూ ఉండెను. అతని సైన్యాన్ని అస్తా, కిర్కీ మరియు కోర్గాన్‌లందు జనరల్ స్మిత్ ఓడించెను. చివరికి 1818లో బాజీరావు ఎల్ఫిన్‌స్టోన్ వద్ద లొంగిపోయాడు.

మూడవ ఆంగ్లో-మరాఠీయుల యుద్ధ ఫలితాలు

- పీష్వా వ్యవస్థను రద్దుపరిచిన ఆంగ్లేయులు, అన్ని పీష్వా ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నారు. క్రమబద్ధంగా జాగీర్‌లను కలిగియున్న వారి భూములు వారికే ఇవ్వబడింది.
- బాజీరావు II 1851లో మరణించేంత వరకు వార్షిక పింఛను క్రింద జైలు ఖైదీగానే ఉండెను.
- శివాజీ వారసుడైన ప్రతాప్ సింగ్‌ను సతారా నుండి ఏర్పడిన ఒక చిన్న రాజ్యానికి రాజుగా చేయబడెను.
- బాజీరావు I చే పాలింపబడిన భోంస్లే, హోల్కర్ మరియు సింధియా ప్రాంతాలను మరాఠీయుల కూటమి రద్దు చేయబడినది.
- పూనా యొక్క రాజ ప్రతినిధియైన మౌంట్ స్టూవర్ట్ ఎల్ఫిన్‌స్టోన్ బొంబాయి గవర్నర్ అయ్యెను.

15.7 పీష్వాల ఆధ్వర్యంలో మరాఠీయుల పరిపాలన (1714-1818)

పీష్వా ((ప్రధానమంత్రి) అనునతడు శివాజీ యొక్క అష్ట ప్రధానులలో ఒకరు. ఇది వారసత్వంగా (పారంపర్యంగా) వచ్చినది కాదు. రాజు యొక్క అధికారము మరియు ప్రాబల్యం తగ్గిపోవడంతో పీష్వాలు ప్రాముఖ్యతను పొందారు. బాలాజీ విశ్వనాథ్ (1713-1720) యొక్క చాతుర్యం పీష్వా స్థానాన్ని ప్రత్యేకమైనదిగా మరియు వంశపారంపర్యంగా మార్చివేసెను. రాజు యొక్క అధికారాలను ఉపయోగించి మొత్తం పరిపాలనను పీష్వాలు నియంత్రించారు. వారిని మత గురువులు కూడా అంగీకరించిరి.

11th_History_Telugu_Medium_Unit_15.indd 281 25-03-2023 10:10:08

కేంద్ర సచివాలయం (Central Secretariat)

మరాఠీయుల పరిపాలన యొక్క కేంద్రం పూనాలోని పీష్వా ప్రధాన కార్యాలయం అగును. అన్ని జిల్లాల ఆదాయ వ్యయాలను ఈ కేంద్రం చూసుకుంది. గ్రామ మరియు జిల్లా అధికారులు సమర్పించిన ఖాతాలను కూడా అది పరిశీలించినది. అన్ని స్థాయిలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు మరియు హక్కులతో పాటు పౌర, సైనిక మరియు మతపెద్దల ఆదాయ వ్యయాలను తనిఖీ చేసెను. అన్ని ఆదాయాలు, అన్ని రాయితీలు మరియు అధికార పరిధిలోని విదేశీ భూభాగాల నుండి సేకరించిన మొత్తాన్ని రోజువారి రిజిస్టార్‌లో నమోదు చేయబడింది.

మాగాణములు (ప్రావిన్స్)

పీష్వాల పాలనలో మాగాణాలు వివిధ పరిమాణాలలో ఉండినవి. పెద్ద మాగాణాలు సార్–సుబేదార్ అని పిలువబడిన మాగాణ గవర్నర్ల క్రింద ఉండినవి. మాగాణముల క్రింద ఉండిన మండలములు సుభా మరియు ప్రాంతములుగా (*Pranths*) పిలువబడినవి. మామ్లదర్. (Mamlatdar) మరియు కామవిస్టార్‌లు జిల్లాలలో పీష్వాలకు ప్రాతినిధ్యం వహించారు. జిల్లా పరిపాలన శాఖలన్నింటికీ వారిదే బాధ్యత. దేశ్‌ముఖ్ మరియు దేశ్‌పాండేలు జిల్లా స్థాయిలో ఖాతాలను నిర్వహించుండిన అధికారులను, మామ్లధర్ మరియు కామవిస్టార్ల కార్యకలాపాల పర్యవేక్షకులుగాను వుండిరి. ఖాతాలను సరిగ్గా పర్యవేక్షించు ప్రక్రియ అమలులో ఉండెను.

ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా ఉండటానికి మరాఠా ప్రభుత్వం పెద్ద మొత్తంలో "రసద్" అను ముందస్తు డబ్బును మామ్లధర్ మరియు ఇతర అధికారుల నుండి వసూలు చేసింది. జిల్లాలో మొదటిసారిగా నియామకమైన వెంటనే అది వసూలు చేయబడినది. బాజీరావు II కాలంలో ఈ కార్యాలయాలు వేలం వేయబడ్డాయి. గుమాస్తాలు మరియు ఇతర ఉద్యోగులకు సంవత్సరంలో 10 లేదా 11 నెలలు జీతాలు ఇవ్వబడినవి.

గ్రామ పరిపాలన

పరిపాలన యొక్క ప్రాథమిక విభాగంగా గ్రామం ఉండినది. ఇది స్వయం సమృద్ధి కలిగినదిగా ఉండినది. పటేల్ ప్రధాన గ్రామాధికారిగా ఉండెను. అతడు భూ ఆదాయాన్ని కేంద్ర ప్రభుత్వానికి అందజేయు బాధ్యతను కలిగియుండెను. అతనికి ప్రభుత్వం జీతం చెల్లించలేదు. కానీ, అతని పదవి వంశపారంపర్యమైనదిగా ఉండినది. పటేలుకు సహాయకులుగా కులకర్ణి లేదా ఖాతాదారుడు (అకౌంటెంట్) మరియు దస్తావేజు నిర్వాహకుడు ఉండిరి. మతపరమైన వేడుకలు నిర్వహించుటకు వారు సాంప్రదాయక గ్రామ సేవకులుగా ఉండిరి. వడ్రంగి, కమ్మరి మరియు ఇతర గ్రామ వృత్తుల వారు బలవంతపు శ్రమలో (బేగర్) పని చేశారు.

నగర పరిపాలన

నగరాలు మరియు పట్టణాల ప్రధాన అధికారిని కొత్వాల్ అని పిలిచిరి. శాంతి భద్రతలను నిర్వహించడం, ధరలను నియంత్రించడం, సివిల్ కేసులను పరిష్కరించడం మరియు నెలవారీ ఖాతాలను ప్రభుత్వానికి పంపడం వంటివి అతని ప్రధాన పనులు. అతను నగర పోలీసులకు నాయకునిగా మరియు న్యాయాధిపతిగా కూడా పనిచేశాడు.

ఆదాయ వనరులు

భూమి పన్ను ముఖ్య ఆదాయ వనరుగా ఉండినది. శివాజీ పాలనలో అనుసరించిన వ్యవసాయ ఉత్పత్తులను పంచుకునే పద్ధతిని పీష్వాలు మానేశారు. భూమి పన్ను వసూలు చేయడానికి లీజు (కౌలు) విధానాన్ని అనుసరించారు. ప్రభుత్వానికి సంవత్సరానికి కొంత మొత్తం అనే విధంగా భూమి ఇవ్వబడినది. భూసారం ఆధారంగా పన్నులు నిర్ణయించబడ్డాయి. అడవుల నుండి ఆదాయం లభించినది. రుసుము పేరిట చెట్లను నరుకుటకు మరియు పచ్చిక బయళ్ళను ఉపయోగించుకొనుటకు అనుమతులు ఇవ్వబడినవి. గడ్డి, వెదురు, ఇంధన కలప, తేనె వంటి ఉత్పత్తుల అమ్మకం ద్వారా కూడా ఆదాయం వచ్చినది.

ఖచ్చితమైన గణాంకాల ఆధారంగా భూ ఆదాయాన్ని జాగ్రత్తగా అంచనా వేశారు. పంటరకాలు, నీటిపారుదల వసతులు మరియు పంట ఉత్పత్తి ఆధారంగా భూమిని మూడు రకాలుగా విభజించారు. గ్రామస్తులు నిజమైన స్థిర నివాసులుగా ఉండిరి. వారి వద్ద అడవులు కూడా ఉండినవి. వారి నుండి భూమిని వేరు చేయడం అసాధ్యమైన పని. ఉన్నతాధికారులకు తమ హక్కులను తెలియజేయటానికి పటేలు ప్రాతినిధ్యం వహించెను.

11th_History_Telugu_Medium_Unit_15.indd 282 25-03-2023 10:10:08

చౌత్ మరియు సర్దేశ్‌ముఖి వంటివి ఇతర ఆదాయ వనరులుగా ఉండినవి. చౌత్ పన్ను క్రింది విధముగా విభజింపబడినది.

- పాలకులకు 25 శాతము.
- మరాఠీ అధికారులు మరియు సైన్యాన్ని నిర్వహించు సైనిక దళపతులకు 66 శాతము.
- పండిత్ సచివ్‌కు (పుట్టుకతో బ్రాహ్మణుడుగాను, నాయకునిగాను ఉన్న) 6 శాతము.
- పన్ను వసూలు చేయువారికి 3 శాతము.

కష్టమ్స్, ఎక్సైజ్ సుంకం మరియు అటవీ ఉత్పత్తుల అమ్మకం ద్వారా కూడా ఆదాయం లభించింది. ప్రభుత్వానికి నిర్ణీత మొత్తం చెల్లించి లైసెన్స్ పొందిన తర్వాత, స్వర్ణకారులు (Goldsmiths) నాణెములను తయారుచేసిరి. ఒక నిర్దిష్ట ప్రమాణికతను నిర్వహించిరి. ప్రమాణికతలో నిర్వహించుటలో అవకతవకలు జరిగినందున అన్ని ప్రైవేట్ నాణెముల ముద్రణ కర్మాగారాలు 1760లో మూయబడి, ఒకే ఒక కేంద్ర నాణెముల ముద్రణ కర్మాగారం స్థాపించబడినది.

ఇతర పన్నులు కూడా వసూలు చేయబడినవి. 1. దేశముఖ్, దేశ్‌పాండే కలిగి ఉండిన భూమిపై పన్ను. 2. గ్రామ మహార్స్ కలిగి ఉండిన భూమిపై పన్ను. 3. బావుల ద్వారా నీటిపారుదల వసతి కలిగిన భూమిపై పన్ను. 4. బ్రాహ్మణులు మరియు గ్రామ అధికారులు మినహా ఇతరుల నుండి వసూలు చేయబడిన ఇంటి పన్ను. 5. తూనికలు మరియు కొలతలను పరీక్షించడానికి వార్షిక రుసుము. 6. వితంతువులకు పునర్వివాహంపై పన్ను. 7. గొర్రెలు, గేదెలపై పన్ను. 8. పచ్చిక బయళ్ళపై పన్ను (మేత భూములు) 9. నదీ తీరాలలో పుచ్చకాయ పెంపకంపై పన్ను. 10. వారసత్వ హక్కు పన్ను. 11. గుర్రాల అమ్మకాలపై పన్ను మొదలగునవి. మరాఠా ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు భూస్వాములందరికీ పన్ను విధించింది. కుర్జా పట్టి లేదా దస్తీ పట్టి పన్ను చెల్లింపుదారుల వార్షిక ఆదాయానికి సమానమైన పన్ను విధించారు.

న్యాయ వ్యవస్థ కూడా కొంత ఆదాయాన్ని సంపాదించింది. నగదు పత్రాలపై 25 శాతం రుసుము వసూలు చేయబడినది. అక్రమ సంబంధాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న లేదా అనుమానించిన వ్యక్తులపై జరిమానాలు విధించేవారు. వ్యక్తిగత ఉపయోగం కోసం దిగుమతి చేసుకొన్న వస్తువులపై విధించే పన్నుల నుండి బ్రాహ్మణులకు మినహాయింపు ఇవ్వబడినది.

రక్షకభటుల వ్యవస్థ (Police system)

"మహార్స్" రక్షక భటులుగా ఒక్కొక్క గ్రామంలో పనిచేసిరి. కానీ, నేరాలు పెరిగిన సందర్భాల్లో నియంత్రించుటకు పదాతిదళాన్ని ప్రభుత్వం పంపెను. ఆయుధ దళాలను నిర్వహించడానికి అయ్యే ఖర్చును భరించటానికి నివాసితులకు అదనంగా ఇంటి పన్ను విధించారు.

నేరస్తులను కనుగొని, ఖైదు చేయడానికి అదనపు రక్షకభటులను బాజీరావు II నియమించెను. నగర ప్రాంతాలలో కొత్వాల్‌కు న్యాయ మరియు పోలీసు అధికారాలను ఇవ్వబడియుండెను. ధరలను పర్యవేక్షించుట, జనాభా లెక్కలు, సివిల్ కేసులను విచారించుట, ప్రభుత్వానికి కార్మికులను అందించుట మరియు పోలీసు సూపరింటెండెంట్ లేదా నగరికలకు వృత్తి పన్ను విధించుట వంటివి కొత్వాల్ యొక్క అదనపు పనులు.

న్యాయ వ్యవస్థ

న్యాయ వ్యవస్థ క్రమబద్ధమైనదిగా లేదు. క్రమమైన చట్టం ఏదియూ లేదు. అనుసరించాల్సిన చట్టపరమైన విధానాలు లేవు. రాజీ చర్చలకు ప్రాధాన్యత ఇవ్వబడినది. అది విఫలమైతే గ్రామానికి చెందిన పటేల్ మరియు నగరాలలోని ప్రముఖ వ్యాపారుల సారథ్యంలోని పంచాయతీలచే తీర్మానించబడును. పంచాయతీ అనునది చాలా శక్తివంతమైన సంస్థ. పునర్విచారణ కూడా జరిగినది. మామ్లథర్‌ల వద్ద పై విచారణలు చేయబడినవి.

క్రిమినల్ కేసులలో న్యాయశాఖ అధికారుల సోపానక్రమం ఉండినది. అత్యున్నత స్థానంలో రాజాఛత్రపతి ఉండెను. అతని క్రింద పీష్వా, డిప్యూటీ సుబేదార్, మామ్లథార్‌లు మరియు పటేల్ ఉండిరి. కొరడా దెబ్బలు మరియు హింసించుట వంటి వాటిని ఉపయోగించి నేరాలను ఒప్పుకొనునట్లు చేయబడినది.

11th_History_Telugu_Medium_Unit_15.indd 283 25-03-2023 10:10:08

సైన్యం

పీష్వాల ఆధ్వర్యంలో మరాఠీయ సైన్య వ్యవస్థ, మొఘలు సైన్య వ్యవస్థ వలే ఏర్పరచబడినది. సైనికుల నియామకం, జీతాలు, సైనికుల కుటుంబాలకు ఆహార వస్తువులను ఇచ్చుట మరియు అశ్వదళానికి ఇవ్వబడిన ప్రాముఖ్యత వంటివి మొఘలుల సైనిక వ్యవస్థ వలే వుండినది.

శివాజీ అనుసరించిన సైనిక వ్యవస్థ యొక్క ముఖ్య అంశాలను పీష్వాలు అనుసరించిరి. స్థానిక మరాఠీ ప్రాంతాలనుండి శివాజీ సైనికులను ఎంపిక చేశాడు. కానీ, పీష్వాలు రాజ్యపు అన్ని ప్రాంతాల నుండియూ మరియు అన్ని వర్గముల నుండియూ (గిరిజనులతో సహా) సైనికులను నియమించారు. అరబ్బులు, అబిసీనియన్లు, రాజపుత్రులు, రోహిల్లాలు మరియు సిక్కులు సైన్యంలో చోటు చేసుకొని ఉండిరి. పీష్వాల సైన్యంలో సామంత నాయకుల సైనిక వీరులు ఉండిరి. శత్రు నాయకులకు ఇవ్వబడిన ప్రాంతం (జాగీరు) కూడా అదే ప్రాంతంలో ఉండడంతో చాలా గందరగోళం నెలకొంది. దీనితో మరాఠీ రాజ్య ప్రజల సార్వభౌమత్వం బాధింపబడినది.

అశ్వదళం (Cavalry)

అశ్వదళం సహజంగానే మరాఠా సైన్యం యొక్క ప్రధాన శక్తిగా ఉండినది. ప్రతి జాగీర్దారు, ప్రతి సంవత్సరం నిర్ణీత సంఖ్యలో అశ్వదళ సిబ్బందిని సాధారణ ప్రవేశానికి తీసుకురావాలి. వారు కలిగియున్న గుర్రాల నాణ్యత ప్రకారం వారిని మూడు రకాలుగా విభజించారు.

పదాతిదళం మరియు ఫిరంగి దళం (Infantry and Aritillery)

అశ్వదళంలో సేవ చేయుటకు మరాఠీయులు ఎక్కువ ఆసక్తి చూపారు. అందువల్ల పదాతిదళానికి రాజ్యపు ఇతర ప్రాంతాల నుండి నియామకాలు చేయబడినవి. మరాఠీ వీరులతో పోల్చినచో పదాతిదళంలో ఉండిన అరబ్బులు, రోహిల్లాలు, సిక్కులు మరియు సింధియాలకు ఎక్కువ వేతనాలు ఇవ్వబడినది. ఫిరంగి దళంలో ఎక్కువగా పోర్చుగీసువారు మరియు భారతీయ క్రైస్తవులు వుండిరి. తరువాత ఆంగ్లేయులు కూడా చోటు చేసుకొనిరి.

నౌకాదళం (Navy)

మరాఠీయుల ఓడరేవులను రక్షించడానికి మరాఠా నౌకాదళం ఏర్పరచబడినది. సముద్ర దోపిడిని నిరోధించుటకు నౌక రాకపోకలలో సుంకం వసూలు చేయుట చేపట్టారు. బాలాజీ విశ్వనాథ్ కొంకణం, కందేరి మరియు విజయదుర్గ వంటి ప్రాంతాలలో నావికా దళాలను నిర్మించారు. నౌకలను నిర్మించుటకు మరియు మరమ్మతు చేయు సౌకర్యాలు అభివృద్ధి చేయబడినవి.

15.8 తమిళనాడులో మరాఠీయుల పాలన

స్థాపన కారణాలు

కృష్ణదేవరాయలు తన పాలనలో (1509–1529) నాయంకర వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీని ప్రకారం తమిళనాడు సెంజీ, తంజావూరు మరియు మధురై అను మూడు పెద్ద నయాంకరలుగా విభజింపబడినవి. ఈ క్రొత్త విధానం ప్రకారం ఉప నాయకులు పాలేగార్లుగా నియమించబడిరి. పాళయంలు వారి నియంత్రణలో ఉండినవి. మొదట చోళ సామ్రాజ్యంలో ఉండిన తంజావూరు తర్వాత పాండ్య రాజ్యంలో చేరినది. తరువాత అది మధురై సుల్తాను భాగంగా మారినది. చివరికి నాయకర్ చేతుల్లోకి వెళ్ళినది. మధురై నాయక్ మరియు తంజావూరు నాయక్‌ల మధ్య ఉండిన శత్రుత్వం చివరికి 1673లో తంజావూరులో నాయక్‌ల పాలనను ముగింపు తెచ్చినది. మరాఠీ సైన్యాధిపతి వెంకోజీ సారథ్యంలోని బీజాపూరు సేనలు మధురై నాయక్‌ను ఓడించి, తంజావూరును చేపట్టెను. 1676లో మరాఠీయ దళపతి వెంకోజి తనను తంజావూరు రాజుగా ప్రకటించుకొనెను. ఈ విధంగా మరాఠీయుల పాలన తంజావూరులో ప్రారంభమైనది.

కర్ణాటకపై 1677లో దాడి చేసిన శివాజీ వెంకోజీని తొలగించి, తన సవతి సోదరుడు శాంతాజీని ఆ పదవిలో నియమించెను. కానీ, వెంకోజీ మరలా తంజావూరును స్వాధీనం చేసుకొనెను. అతని మరణానంతరం అతని కుమారుడు షాజీ తంజావూరును పాలించెను. షాజీకి వారసుడు లేనందున అతని సహోదరుడు సర్ఫోజీ I తదుపరి

11th_History_Telugu_Medium_Unit_15.indd 284 25-03-2023 10:10:08

రాజా దేశింగు: మరాఠా రాజు రాజారాం మొఘలు దళాల బెదిరింపు కారణంగా రాయగర్ నుండి పారిపోయి సెంజీలో ఆశ్రయం పొందాడు. సైనిక దళపతి జుల్ఫికర్ ఖాన్ నాయకత్వంలోనూ, తరవాత దావూద్‌ఖాన్ నాయకత్వంలోనూ అతనిని వెంబడించిన మొఘలు సైన్యం సెంజీని ఆక్రమించుకొన్నాయి. సెంజీకి వ్యతిరేకంగా జరిగిన మొఘలుల దాడిలో బుందేల్ రాజపుత్ర నాయకుడు స్వరూప్ సింగ్ సెంజీకోట యొక్క కిలాదార్ (కోట సైన్యం యొక్క నాయకుడు) గా 1700లో నియమించబడెను. దాని తర్వాత స్వరూప్ సింగ్ సెంజీ మొత్తాన్ని తన నియంత్రణలోకి తీసుకొచ్చెను. 1714లో అతడు మరణించిన తర్వాత అతని కుమారుడు తేజ్ సింగ్ (దేశింగు) సెంజీ గవర్నరుగా బాధ్యతలు స్వీకరించాడు. మొఘలు చక్రవర్తికి కప్పం కట్టుటకు నిరాకరించడంతో నవాబు సదల్– ఉల్లా–ఖాన్ యొక్క కోపానికి గురి అయ్యాడు. తత్ఫలితంగా జరిగిన యుద్ధంలో 22 సం॥ వయసు మాత్రమే నిండిన రాజా దేశింగు చంపబడ్డారు. అతని చిన్న వయసు భార్య సతీసహగమనమునకు పాల్పడినది. రాజా దేశింగు నవాబుకు వ్యతిరేకంగా చూపిన వీరత్వం, ప్రజలలో జానపద కథలు మరియు జానపద పాటలుగా మారింది.



సెంజీ కోట

పాలకుడు అయ్యాడు. 1712 నుండి 1728 వరకు 16 సంవత్సరాలు అతడు పాలించెను. అతని తర్వాత తుకోజీ సింహాసనాన్ని పొందాడు. అతని తరువాత 1739 నుండి 1763 వరకు ప్రతాప్ సింగ్ పాలించెను. తర్వాత అతని కుమారుడు తుల్జాజీ 1787 వరకు అధికారంలో ఉండెను. తర్వాత పదేళ్ల వయస్సులో సర్ఫోజీ II సింహాసనాన్ని అధిష్టించారు. తుల్జాజీ యొక్క సోదరుడు అమర్‌సింగ్ పాలనను నిర్వహించెను. ఈ వారసత్వ రాజకీయాలను వ్యతిరేకించిన ఆంగ్లేయులు సర్ఫోజీ II పై ఒక ఒప్పందాన్ని విధించారు. దాని ప్రకారం సర్ఫోజీ II తన రాజ్యపాలనను ఆంగ్లేయులకు అప్పగించాల్సి వచ్చింది. సర్ఫోజీ II తంజావూరును పరిపాలించిన మరాఠీయుల సామ్రాజ్యం యొక్క చివరి భోంస్లే పరిపాలకుడు.

సర్ఫోజీ II

సర్ఫోజీ II ఒక గొప్ప పాలకుడు. అతను జర్మన్ మత ప్రచార బృందానికి చెందిన ఫ్రెడరిక్ స్క్వార్జ్ వద్ద విద్యను అభ్యసించినప్పటికీ, చాలామంది ఊహించినట్లుగా అతను క్రైస్తవ మతమునకు మారలేదు. అదేవిధంగా పాశ్చాత్య విజ్ఞానశాస్త్రం మరియు వైద్యాన్ని ఉపయోగించుకొనెడి వైద్యునిగా సర్ఫోజీ II ప్రఖ్యాతి గాంచిరి. అయినప్పటికీ, భారతీయ సంప్రదాయాన్ని శ్రద్ధగా అతను అనుసరించెను. అనేక ఐరోపీయ భాషలను నేర్చుకొని నైపుణ్యాన్ని కలిగిన అతడు అన్ని విభాగాలకు సంబంధించిన పుస్తకాలను కలిగిన ప్రాచుర్యం పొందిన గ్రంథాలయాన్ని కలిగియుండెను. ఒక ముద్రణాలయం స్థాపించడం సర్ఫోజీ యొక్క ఆధునిక ప్రణాళికలో ఒకటి. (మరాఠీ మరియు సంస్కృత భాషల కొరకైన మొదటి ముద్రణాలయం) సరస్వతీ మహల్ గ్రంథాలయమును అభివృద్ధి చేయుట కూడా అతని ప్రణాళికలలో ఒకటిగా ఉండెను. అతని ప్రభుత్వం మూలంగా ఆధునిక ప్రభుత్వ ప్రజా పాఠశాలలు స్థాపించి ఆంగ్లము మరియు ప్రాంతీయ భాషల పాఠాలను ఉచితంగా బోధించడం ముఖ్యమైన ఆధునిక ప్రణాళికగా ఉండెను.



సర్ఫోజీ II

అతని కాలంలో నివసించిన తరంగంబాడి మత ప్రచార బృందానికి చెందిన పండితుడు సి.ఎస్.జాన్ అనుతనిని విద్యా రంగానికి మార్గదర్శకుడిగా రాజు సర్ఫోజీ II భావించారు. జాన్ విద్యా రంగంలో క్రొత్త ప్రయోగాలు మరియు సంస్కరణలను చేపట్టారు.

11th_History_Telugu_Medium_Unit_15.indd 285 25-03-2023 10:10:08

పాఠ్యాంశాలు మరియు బోధనా పద్ధతుల్లో ఆధునిక పద్ధతులను మరియు విద్యార్థులకు వసతి గృహములతో కూడిన పాఠశాలల వ్యవస్థను ప్రవేశపెట్టెను. 1812లో ఆంగ్లేయ వలస ప్రభుత్వమునకు ఆయన సమర్పించిన ముఖ్య ప్రణాళికలో తమిళం మరియు ఆంగ్ల భాషా మాధ్యమంలో భారతీయ విద్యార్థులకు ఉచిత పాఠశాలలను నడిపించవలెనని వేడుకొనెను. క్రైస్తవేతర విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమ విద్య అందుబాటులో లేని సమయం అది.

మద్రాసు గవర్నర్ థామస్ మన్రో 1820లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల కోసం ఒక ప్రణాళికను తన ఆలోచనగా తెలిపెను. కానీ, కంపెనీ ప్రభుత్వం 1841వ సంవత్సరం వరకు క్రొత్త పాఠశాలలను స్థానిక పిల్లల కోసం మద్రాసులో ఏర్పాటు చేయలేదు. దీనికి బదులుగా జర్మన్ మత ప్రచార బృందం ఆంగ్ల మాధ్యమం మరియు స్థానిక భాష పాఠశాలలను కొన్నింటిని దక్షిణ మాగాణాలలో 1707వ సంవత్సరం నుండి ప్రారంభించెను.

సరస్వతీ మహల్ గ్రంథాలయం నాయకరాజులచే నిర్మించబడి, సర్ఫోజీ II రాజుచే సుసంపన్నం చేయబడినది. మరాఠీయ రాజసభ యొక్క రోజువారీ వ్యవహారాలు మరియు 18వ శతాబ్దపు ఫ్రెంచ్– మరాఠీయుల మధ్య జరిగిన పత్రాల రాకపోకలు వంటివి మోడీ లిపిలో పత్రాలుగా కలిగియుండినవి. మరాఠీ భాషను వ్రాయుటకు 'మోడీ' లిపిని వాడిరి. ఇది అరుదైన రాతప్రతులు మరియు అనేక భాషల పుస్తకాలను కలిగిన ఒక భాండాగారంగా ఉన్నది.



సరస్వతీ మహల్ గ్రంథాలయం

సర్ఫోజీ II మత ప్రచార బృందం మరియు వలస ప్రభుత్వమునకు మార్గదర్శకంగా, 1803వ సంవత్సరములోనే తంజావూరులో క్రైస్తవేతర స్థానిక పిల్లల విద్య కోసం మొదటి ఆధునిక ప్రభుత్వ పాఠశాలలను స్థాపించారు. ఉన్నత విద్యా సంస్థలను భారతీయ రాజులు నడిపించినను, వారు ప్రాథమిక పాఠశాలలను లేదా ఎలాంటి పాఠశాలలు మరియు కళాశాలలను నడిపించలేదు అన్నది గమనార్హం.

తంజావూరు మరియు ఇతర పరిసరాల్లోని పేదలు మరియు నిరాశ్రయ (అనాథ) విద్యార్థుల కోసం ఉచిత ప్రాథమిక మరియు మాధ్యమిక పాఠశాలల స్థాపన మరియు నిర్వహణ రాజు సర్ఫోజీ II యొక్క అతి ముఖ్యమైన ప్రాథమిక ప్రయత్నం. అన్ని స్థాయిల పాఠశాలలు, విరాళ పాఠశాలలు, కళాశాలలు మరియు సంస్కృత ఉన్నత విద్య కోసం పాఠశాలలు (*padashalas*) వంటివి కూడా వాటిలో ఉన్నాయి. ఈ పాఠశాలలు రాజ్యంలోని ప్రభువులకు, వేదపండితులకు, నిరాశ్రయులకు మరియు పేదలకందరికీ సేవలు అందించాయి. క్రొత్త లేదా ఆధునిక విద్యా విధానాన్ని ప్రభుత్వం నడిపించిన పాఠశాలల్లో ప్రవేశపెట్టబడడం మరొక ముఖ్యమైన ప్రయత్నం.

గవర్నర్ మన్రో యొక్క విద్యా సర్వే కోసం 1823వ సంవత్సరపు నివేదిక ప్రకారం తంజావూరులోని 44 పాఠశాలల్లో ప్రభుత్వం మూలంగా 21 ఉచిత పాఠశాలలు నడుపబడినవి. క్రైస్తవ మతసంస్థలు 19 పాఠశాలలను, దేవాలయాలు 1 పాఠశాలను నడిపాయి. ఉపాధ్యాయులు స్వయంగా ఉచితంగా (స్వచ్ఛందంగా) మూడు పాఠశాలలను నడిపించిరి. ప్రభుత్వం నడిపిన ప్రభుత్వ ఉచిత పాఠశాలలు అన్నింటిలోనూ సర్ఫోజీ ఆధునిక విద్యను ప్రవేశపెట్టెను.

1803లో స్థాపించబడిన "ముక్తాంబాల్ సత్రం" రాజులకు ఇష్టమైన సత్రం అగును. అక్కడ 1822వ సంవత్సరములో రెండు తరగతి గదుల్లో ఉదయం మరియు సాయంత్రం వేళలో 15 మంది ఉపాధ్యాయులు వివిధ వర్గాలకు చెందిన మొత్తం 464 మంది విద్యార్థులకు విద్యను బోధించారు. కన్నన్‌దాంకుడిలో మత ప్రచారకులు పేద క్రైస్తవ

11th_History_Telugu_Medium_Unit_15.indd 286 25-03-2023 10:10:08

విద్యార్థుల కోసం నడిపిన పాఠశాలను కూడా సర్ఫోజీ II ఆదరించెను.

మానవులు మరియు జంతువులకు ఆయుర్వేద ఔషధాలను తయారుచేయు "ధన్వంతరీమహల్" అను పరిశోధనా సంస్థను సర్ఫోజీ II స్థాపించెను. రోగగ్రస్థుల రికార్డులను నిర్వహించే వ్యవస్థను ప్రవేశపెట్టెను. ఆధునిక వైద్యులు, ఆయుర్వేదం, యునాని మరియు సిద్ధ వైద్యులు ఔషధాల గురించి పరిశోధనలు జరిపారు. 18 అధ్యాయాల పరిశోధనా పుస్తకాన్ని కూడా సర్ఫోజీ రాజు రూపొందించారు. స్వహస్తాలతో గీసిన చిత్రలేఖనాల ద్వారా ప్రధాన మూలికల గురించి సమాచారాన్ని సర్ఫోజీ జాబితా చేసి భద్రపరిచిరి.

ఆధునిక విద్యా విధానంలో సర్ఫోజీ చేసిన క్రొత్త ప్రయత్నాలు తంజావూరు ప్రభువులకు అప్పటి వలస రాజ్యాల సామాజిక మరియు ఆర్థిక వ్యవస్థకు ప్రవేశించడానికి మార్గం కల్పించినవి. ప్రభుత్వ అధికారులు, ముఖ్యంగా బ్రాహ్మణులు యురోపియన్‌ల అనువర్తిత జ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం మరియు కళలు వంటి వాటిలో శిక్షణ పొంది, వారు కాలనీ కాలపు ఆధునికత్వ ఏజెంట్లుగా మారిరి. ఆంగ్లేయులకు సమానంగా ఆంగ్ల విద్యను పొంది ఐరోపియా మరియు భారతీయ ప్రభుత్వాల (రాజ్యాల) మధ్య మధ్యవర్తిత్వం వహించిన హిందూ మరియు క్రైస్తవ అనువాదకులు దుబాసీలు, లేఖకులు మొదలగు అనేక బాధ్యతలను స్వీకరించగలిగారు. సర్ఫోజీ రాజసభలోని ఇద్దరు పండితులు (వారిలో ఒకరు కోట్టైయూరు శివకొళుందు దేశిగర్) ఈస్టిండియా కంపెనీ నిర్వహించిన సెయింట్ జార్జ్ కోట కాలేజీలో అనువాదం మరియు ముద్రణ విభాగాలకు అధిపతులుగా ఉండిరి. సర్ఫోజీ, జాన్ వంటి వారి జీవన వృత్తి మరియు ప్రణాళికలు పోషించిన పాత్రను వలస ఆధిక్యత తమిళనాడులో ఏర్పడిన మార్పుల చరిత్రలో వ్యక్తిగతంగా డానిష్ – తమిళ మత్స్యకార గ్రామం వంటి ప్రాంతాలు మరియు మరాఠీయ – తమిళ రాచరిక పాలన ప్రాంతాలు ప్రతిబింబించి చూపుతున్నాయి.

సాంప్రదాయక భారతీయ కళలైన నృత్యం మరియు సంగీతమును ఆదరించుటలో గొప్ప పోషకునిగా సర్ఫోజీ II ఉండిరి. కుమార సంభవ చాంపు, దేవేంద్ర కురవంజీ మరియు ముద్రా రాక్షసాయ వంటి పుస్తకాలను అతడు రచించెను. కర్ణాటక సంగీతంలో పాశ్చాత్య సంగీత వాయిద్యాలైన క్లారినెట్ మరియు వయోలిన్ వంటి వాయిద్యాలను ఇతడు పరిచయం చేసెను. ప్రఖ్యాతిగాంచిన తంజావూరు చిత్రలేఖన శైలి ప్రాచుర్యం చెందిన ఘనత కూడా ఇతనికే చెల్లును. చిత్రలేఖనం, తోటపని, నాణెములను సేకరించుట, యుద్ధ నైపుణ్య విద్యలు, రథాల పోటీలు, వేటాడుట మరియు ఎద్దుల పోటీ వంటి వాటిలో సర్ఫోజీ II ఆసక్తి కలిగియుండెను. తంజావూరు రాజభవనం ప్రాంగణంలో తమిళనాడులోని మొదటి వన్యజీవుల జంతు ప్రదర్శనశాలను అతడు స్థాపించెను.

సుమారు 40 సంవత్సరాల పాలన తర్వాత 1832 మార్చి 7వ తేది సర్ఫోజీ II మరణించిరి. సామ్రాజ్యమంతటా అతని మరణ సంతాపం అనుసరించబడినది. అతని తుది యాత్రలో 90 వేలకు పైగా ప్రజలు పాల్గొనిరి. అతని అంత్యక్రియల సందర్భంలో మత ప్రచారకుడైన Rev. బిషప్ హీబర్ ఈ విధంగా అన్నారు. "సింహాసనాన్ని అధిష్టించిన అనేక నాయకులను నేను చూసియున్నాను. కానీ, ఇతడు తప్ప వేరే ఎవరి వద్దనూ యువరాజ గుణం అలంకరించబడలేదు".

సారాంశము

- శివాజీ తిరుగుబాటు, సైనిక దండయాత్రలు మరియు బెరంగజేబుతో ఏర్పడిన గొడవల గురించి చర్చించబడ్డాయి.
- శివాజీ పరిపాలనా సంస్కరణలు గురించి వివరించబడ్డాయి.
- శివాజీ యొక్క వారసులు మరియు వారి సాధనలు, దాని కొరకు బాలాజీ విశ్వనాథ్, బాజీరావు మరియు బాలాజీ బాజీరావు వంటి పీష్వాల పాత్ర వంటి వాటిని గురించి చర్చించబడినది.
- మూడవ పానిపట్టు యుద్ధం మరాఠీయులు మరియు మొఘలులపై ఏర్పరచిన ప్రభావాలను గురించి అధ్యయనం చేయబడ్డాయి.
- ఆంగ్లేయుల సైన్య సహకార పద్ధతికి మరాఠీయుల ప్రతిఘటన మరియు దాని ఫలితంగా జరిగిన మూడు ఆంగ్లో – మరాఠా యుద్ధాలు వివరించబడ్డాయి.
- తంజావూరు అభివృద్ధికి మరియు పురోగతికి మరాఠా పాలకుడు సర్ఫోజీ II చేసిన విశేష కృషి విశ్లేషింపబడెను.

11th_History_Telugu_Medium_Unit_15.indd 287 25-03-2023 10:10:08

మూల్యాంకనము

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. శక్తివంతమైన గెరిల్లా యుద్ధ విధానమును _____ సైన్యం అనుసరించెను.
   అ) మరాఠీయులు ఆ) మొఘలులు
   ఇ) ఆంగ్లేయులు ఈ) నాయక్‌లు

2. పురంధర్ ఒప్పందము శివాజీ మరియు _____ ల మధ్య సంతకం చేయబడినది.
   అ) అఫ్జల్‌ఖాన్ ఆ) సయిస్తఖాన్
   ఇ) జై సింగ్ ఈ) ఔరంగజేబు.

3. శివాజీ యొక్క మంత్రి మండలి _____ అని పిలువబడినది.
   అ) అష్ట ప్రధాన్ ఆ) అష్టదిగ్గజాలు
   ఇ) నవరత్నాలు ఈ) పంచ పాండవులు

4. శివాజీ సైనిక వ్యవస్థలో అతి చిన్న సైనిక విభాగానికి నాయకుడు _____
   ఆ) నాయక్ ఆ) హవిల్‌దార్
   ఇ) బర్‌గిర్ ఈ) షైలేదార్

5. మరాఠీయుల సామ్రాజ్యపు అధికారాన్ని మెరుగుపరిచిన పీష్వా _____ అగును.
   అ) బాజీరావు I ఆ) బాలాజీ విశ్వనాథ్
   ఇ) బాలాజీ బాజీరావు ఈ) బాజీరావు II

6. _____ కోహినూర్ వజ్రాన్ని దోచుకొని వెళ్ళెను.
   అ) అహమ్మద్ షా అబ్దాలీ ఆ) నాదిర్ షా
   ఇ) షుజా–ఉద్– దౌలా ఈ) నజీబ్– ఉద్– దౌలా

7. _____ ఒప్పందం ప్రకారం మొదటి ఆంగ్లో–మరాఠీయుల యుద్ధం ముగింపుకు వచ్చినది.
   అ) మద్రాసు ఒప్పందం
   ఆ) పూనా ఒప్పందం
   ఇ) సాల్‌బై ఒప్పందం
   ఈ) బస్సీన్ ఒప్పందం

8. రెండవ ఆంగ్లో – మరాఠీయుల యుద్ధకాలంలో ఆంగ్లేయుల గవర్నర్ జనరల్ _____
   అ) కారన్ వాలీస్ ప్రభువు ఆ) వెల్లస్లీ ప్రభువు
   ఇ) హేస్టింగ్స్ ప్రభువు ఈ) డల్హౌసీ ప్రభువు

9. గ్రామ స్థాయిలో ఆదాయ సేకరణను కేంద్ర ప్రభుత్వమునకు పంపే బాధ్యత వహించినవారు _____
   అ) దేశ్‌ముఖ్ ఆ) కులకర్ణీ
   ఇ) కొత్వాల్ ఈ) పటేల్

10. మానవులకు మరియు జంతువులకు మూలికా ఔషధాలను ఉత్పత్తి చేయుటకు _____ సర్ఫోజీ II చే స్థాపించబడినది.
   అ) సరస్వతీ మహల్
   ఆ) ముక్తాంబాల్ సత్రం
   ఇ) నవ విద్య
   ఈ) ధన్వంతరి మహల్

11. సర్ఫోజీ II చే వ్రాయబడని పుస్తకం ఏది?
   అ) కుమారసంభవ చాంపు
   ఆ) దేవేంద్ర కురవంజి
   ఇ) ముద్రారాక్షసాయ
   ఈ) కుమార సంభవం

12. క్రింది వాటిలో సరియైన కథనం ఏది?
   అ) శివాజీని అణచివేయాలనే ప్రధాన లక్ష్యంతో 1660లో అఫ్జల్‌ఖాన్ దక్కన్ గవర్నర్‌గా నియమింపబడెను.
   ఆ) శివాజీ వారసులను రక్షించుటలో సెంజీ ముందంజలో ఉండినది.
   ఇ) శివాజీ ఆదాయ నిర్వహణ మానవత్వానికి మరియు ఉత్పత్తిదారులకు అనుకూలముగా ఉండిది.
   ఈ) సర్‌దేశ్‌ముఖి అనునది శివాజీ వసూలు చేసిన 15 శాతం అదనపు ఆదాయం.

13. క్రింది వాటిలో సరియైన కథనాన్ని ఎన్నుకొనుము.
   అ) ఆంగ్లేయులు మరాఠీయులతో స్నేహం కలిగి దక్కన్‌లో స్వేచ్ఛగా వ్యాపారాన్ని చేయుటకు హక్కు పొందిరి.
   ఆ) 1749లో ఆర్కాటు నవాబు దోస్త్ అలీని సాహూ ఓడించి, చంపెను.

11th_History_Telugu_Medium_Unit_15.indd 288 25-03-2023 10:10:09

ఇ) పీష్వాల పాలనలో న్యాయవ్యవస్థ క్రమబద్ధంగా ఉండెను.

ఈ) తంజావూరు మరాఠీయుల రాజ్యంలోని బోంస్లే వంశపు చివరి రాజు వెంకోజీ.

14. క్రింది వాటిలో సరైనది ఏది?

(i) శివాజీ ఆధ్వర్యంలో ఉండిన న్యాయవ్యవస్థ పురాతనమైనది.

(ii) స్థిరమైన న్యాయాలయాలు మరియు నియమాలు ఉండెను.

అ) (i) సరి ఆ) (ii) సరి

ఇ) (i) మరియు (ii) సరి

ఈ) (i) మరియు (ii) తప్పు

15. క్రింది వాటిలో సరియైన సమాధానం ఎంచుకోండి.

(i) ఈశాన్య సరిహద్దు ప్రాంతాల భద్రతను నిలకడలేని మొఘలు సామ్రాజ్యం అలక్ష్యం చేసింది.

(ii) ఇది భారతదేశముపై నాదిర్‌షా యొక్క దండయాత్రకు దారితీసినది.

అ) (i) సరి ఆ) (ii) సరి

ఇ) (i) మరియు (ii) సరి

ఈ) (i) మరియు (ii) తప్పు

16. **కథనం (A):** మూడవ పానిపట్టు యుద్ధం ఆంగ్లేయుల భారతదేశ అధికార స్థాపనకు దారితీసినది.

కారణము (R): ఈ యుద్ధంలో పొందిన పరాజయం మరాఠీయులు మరియు మెఘలులకు ఒక గొప్ప దిగ్భ్రాంతిని కలిగించింది.

అ) A సరి; R అనునది A ను వివరించుచున్నది.

ఆ) A సరి; R తప్పు.

ఇ) A మరియు R రెండునూ తప్పు.

ఈ) A సరి; R అనునది A ను వివరించలేదు.

17. **కథనం (A):** పదాతిదళ వీరులు మహారాష్ట్ర నుండి మాత్రమే ఎంపిక చేయబడిరి.

కారణము (R): మరాఠీయులు అశ్వదళంలో పనిచేయుటకు ఇష్టపడిరి.

అ) A తప్పు; R సరి

ఆ) A సరి; R అనునది A ను వివరించుచున్నది.

ఇ) A మరియు R రెండూ తప్పు.

ఈ) A మరియు R రెండూ సరి

18. క్రింది వాటిలో ఏది సరియైన జత కాదు?

అ) శివాజీ – కొండ ఎలుక

ఆ) బాజీరావు I – ఉద్‌గిర్ యుద్ధం

ఇ) తైమూర్ షా – లాహోర్ వైశ్రాయి

ఈ) దేశింగు – సెంజీ

19. జతపరుచుము

(ఎ) అమాత్య – 1. రాచకార్య పత్రాలు

(బి) సుమంత్ – 2. ప్రజా నైతిక విధానాలు

(సి) పండిట్ రావు – 3. యుద్ధం మరియు శాంతి

(డి) వాక్య నావిస్ – 4. ప్రభుత్వ ఖాతాలు

(అ) 4, 1, 2, 3 (ఆ) 1, 2, 4, 3

(ఇ) 4, 3, 2, 1 (ఈ) 1, 4, 2, 3

20. శివాజీ వారసులను కాలానుక్రమంలో వ్రాయండి.

అ) శంభాజీ, సాహూ, రాజారామ్, శంభాజీ II

ఆ) శంభాజీ, రాజారామ్, సాహూ, శంభాజీ II

ఇ) రాజారామ్, శంభాజీ, సాహూ, శంభాజీ II

ఈ) శంభాజీ, శంభాజీ II, రాజారామ్, సాహూ

II. లఘు సమాధానములిమ్ము

1. శివాజీ మరియు అఫ్జల్‌ఖాన్‌ల మధ్య జరిగిన సంఘర్షణ గురించి వ్రాయుము.
2. పురంధర్ ఒప్పందంలోని నిబంధనలు ఏవి?
3. తారాబాయి గురించి చిన్న గమనిక వ్రాయుము.
4. చిన్న గమనిక వ్రాయండి. అ) చౌత్
   ఆ) సర్దేశ్ ముఖి
5. బస్సీన్ ఒప్పందం యొక్క నిబంధనలు ఏవి?
6. మరాఠీయుల సైనిక బలం యొక్క పరాకాష్ఠ దశ ఏది?
7. ఆంగ్లేయులు మరియు పీష్వాలకు మధ్య 1817లో సంతకం చేయబడిన ఒప్పందం గురించి వ్రాయుము.
8. సరస్వతీ మహల్ గ్రంథాలయం గురించి ఒక గమనిక వ్రాయండి.
9. సర్ఫోజీ II క్రైస్తవ మత సంస్థలకు, వలస పాలకులకు ఎట్లు ఆదర్శంగా ఉండెను?
10. కనోజీ ఆంగ్రే గురించి నీకేమి తెలుసు?

III. క్లుప్తముగా సమాధానములిమ్ము

1. మరాఠీయుల పురోభివృద్ధికి కారణాలను తెల్పుము.
2. శివాజీ ఆధ్వర్యంలోని సైనిక వ్యవస్థను వర్ణించుము.

11th_History_Telugu_Medium_Unit_15.indd 289 25-03-2023 10:10:09

3. మూడవ పానిపట్టు యుద్ధం యొక్క ఫలితాలను పేర్కొనుము.
4. 1775–1782 ల మధ్య జరిగిన యుద్ధం గురించి వ్రాయుము.
5. మూడవ ఆంగ్లో–మరాఠీయుల యుద్ధ ఫలితాలేవి?
6. నయంకరా వ్యవస్థ అంటే ఏమిటి?
7. రాజా దేశింగు యొక్క వీరోచిత కృత్యాలను వర్ణించుము.
8. "నవ విద్యా వ్యవస్థ"ను పరిచయం చేసినది ఒక ముఖ్యమైన ప్రయత్నము – ఎలా?

IV. విపులముగా సమాధానములిమ్ము

1. శివాజీ చేపట్టిన సైనిక దండయాత్రలను వివరించుము.
2. శివాజీ యొక్క భూఆదాయ వ్యవస్థ మరియు పీష్వాల భూఆదాయ వ్యవస్థ యొక్క సారూప్య భేదాలను జాబితా చేయుము.
3. బాజీరావు I యొక్క జీవితం మరియు సాధనలను వ్రాయుము.
4. పీష్వాల పాలనలోని ఆదాయ వనరులను వివరించుము.
5. నూతన విద్యా విధానములో సర్ఫోజీ II యొక్క పాత్రను వివరించుము.

కృత్యము

1. ఇవ్వబడిన భారతదేశ పటంలో శివాజీ ఆధ్వర్యంలోని మరాఠా సామ్రాజ్యాన్ని గుర్తింపుము.
2. శివాజీ యొక్క జీవిత చరిత్ర గురించి ఒక గమనిక వ్రాయండి.

ఉపాధ్యాయుని మార్గదర్శనంలో నియోజనాలు

1. మరాఠీ రాజుల కాలమాన పట్టికను సిద్ధం చేయుము.
2. మనము ప్రభుత్వమునకు చెల్లించు పన్నులను జాబితా చేయుము.
3. సరస్వతీ మహల్ గ్రంథాలయాన్ని సందర్శించుము. దానిని నీకు సమీపంలో ఉన్న గ్రంథాలయంతో పోల్చి చూడుము.

పరిశీలనా గ్రంథాలు

1. V.D. Mahajan, *India Since 1526*, S. Chand & Company, New Delhi, 1991
2. Burton Stein, *A History of India*, OUP, 1998.
3. Jadunath Sarkar, *Shivaji and His Times*, Longmans, London, 1920.
4. Peterson, Indira Viswanathan, *Serfoji II: Scholar King of Thanjavur*, Oxford University Press, 2010

అంతర్జాల వనరులు

1. M.G. Ranade, *Rise of the Maratha Power*, archive.org/details/in.ernet
2. Britanica.com -online encyclopaedia

A-Z పదకోశము

impregnable	indestructible	దుర్భేద్యం
ravage	plunder	దోపిడీ
belligerent policy	policy of intense war force	తీవ్రమైన పోరాట విధానం
relentless	unyielding	వదులుకోలేని
ecclesiastical head	head of the Roman Catholic church	చర్చి అధ్యక్షుడు
endorsement	approval	ఆమోదం
breach	violate	ఉల్లంఘన
solidarity	unity for causes	ఐక్యత
pedagogy	teaching method	బోధన కళ

11th_History_Telugu_Medium_Unit_15.indd 290 25-03-2023 10:10:09

అధ్యాయము

16

ఐరోపీయుల రాక

అభ్యసన లక్ష్యాలు

7CL35

క్రింద ఇవ్వబడిన అంశాల గురించి తెలుసుకొనుట

I

- 1600 నుండి 1750 వరకు భారతీయ రాజ్యాలు మరియు సమాజంతో ఐరోపీయుల పరస్పర సంబంధాలు.
- భారతదేశంతో ఆధునిక యుగ ప్రారంభంలో వాణిజ్య సంధానాలు మరియు వాణిజ్య సంస్థలు.
- భారతీయ ఓడరేవులు మరియు హిందూ మహాసముద్ర వాణిజ్యంలో వాటి ప్రాముఖ్యత.
- ఐరోపీయుల వాణిజ్య సంస్థల ప్రవేశం వలన భారతీయ వ్యాపారం, వాణిజ్యం మరియు వ్యాపారులపైన ఏర్పడిన ప్రభావం.

II

- భారతదేశంలో పోర్చుగీస్ వాణిజ్య ఆసక్తులు.
- భారతదేశంలో పోర్చుగీస్ మరియు డచ్‌వారి ప్రభావం.
- ఫ్రెంచ్ మరియు డచ్‌వారి మధ్య పోటీ మరియు యుద్ధాలు.
- డెన్మార్క్ యొక్క వలస స్థావరాలు మరియు వాటి ప్రాముఖ్యత.
- కర్ణాటక ప్రాంతంలో ఫ్రెంచ్ మరియు బ్రిటిష్‌వారి మధ్య వాణిజ్య గుత్తాధిపత్యంపై ఘర్షణలు.
- మూడు కర్ణాటక యుద్ధాల తరువాత అజేయశక్తిగా ఇంగ్లాండ్ ఆవిర్భావం.

పరిచయము

1757లో బెంగాల్ నవాబుకు వ్యతిరేకంగా జరిగిన ప్లాసీ యుద్ధంలో ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ గెలుపొందిన తరువాత, సాంప్రదాయకంగా భారతదేశంలో బ్రిటిష్ పాలన ప్రారంభమైంది. కానీ, ఐరోపీయులు పదహారవ శతాబ్దం ప్రారంభంలోనే భారతదేశానికి వచ్చారు. ఐరోపీయుల సంతలకు అవసరమైన మిరియాలు, దాల్చిన చెక్క, లవంగాలు మరియు ఇతర సుగంధ ద్రవ్యాలు సేకరించుట, హిందూ మహాసముద్ర ప్రాంతాల వాణిజ్యంలో పాల్గొనుట వారి అసలు ఉద్దేశం అగును.

భారతదేశంలో తమకు తాముగా స్థిరపడిన మొదటి ఐరోపీయులు పోర్చుగీసువారు. పదిహేనవ శతాబ్దం చివరిలో వాస్కోడాగామా ఐరోపా నుండి ఆఫ్రికా కేప్ ఆఫ్ గుడ్ హోప్ ద్వారా భారతదేశానికి ప్రత్యక్ష సముద్ర మార్గాన్ని కనుగొన్నారు. తదనంతరం పోర్చుగీసువారు పశ్చిమ సముద్ర తీరంలోని గోవాను 1510లో స్వాధీనం చేసుకున్నారు. అప్పటి నుండి భారతదేశంలో పోర్చుగీసులకు, తూర్పున మలక్కా మరియు జావా ప్రాంతాలకు గోవా ప్రధాన రాజకీయ కార్యాలయమైంది. పోర్చుగీసువారు తమ రాజకీయ దూకుడు మరియు నావికాదళ ఆధిపత్యం కలయిక ద్వారా హిందూ మహాసముద్ర వ్యాపారమును నియంత్రించే నమూనాను పరిపూర్ణం చేసారు. డామన్ మరియు డయ్యూల వద్ద గల వారి కోటలు, సాయుధ నౌకా పరిజ్ఞానం అరేబియా సముద్రంలో నౌకల రాకపోకలను నియంత్రించడానికి వీలు కల్పించింది. దాదాపు ఒక శతాబ్దం తరువాత భారతదేశానికి

11th_History_Telugu_Medium_Unit_16.indd 291 28-02-2023 14:39:42

వచ్చిన ఇతర ఐరోపా దేశాలు ముఖ్యంగా డచ్ మరియు ఆంగ్లేయులు పోర్చుగీస్‌వారి నమూనాలో తమ కార్యకలాపాలను రూపొందించుకున్నారు. అందువలన ఐరోపా వ్యాపార సంస్థల యొక్క ఆగమనం, భారత రాజకీయ అధికారులతో, స్థానిక వ్యాపారులతో మరియు సమాజంతో వాటి సంబంధాలు పతాక స్థాయికి చేరుకొన్న ఫలితమే, 1757లో ఆంగ్లేయుల బెంగాల్ ఆక్రమణకు దారితీసిందని గ్రహించవలెను.

ఈ పాఠంలో రెండు భాగాలు ఉన్నాయి. భారతదేశం యొక్క రాజకీయ చరిత్ర మరియు 1600 తరువాత రాజకీయ రంగంలో ఏర్పడిన మార్పులు గురించి మొదటి భాగంలో చర్చించబడినది. రెండవ భాగంలో భారతదేశంలో ఐరోపా వాణిజ్య సంస్థల రాక మరియు అవి భారతీయ సమాజంపై ఏర్పరచిన ప్రభావం గురించి వివరించబడినది.

I

16.1 రాజకీయ వ్యవహారాలు (Political Affairs)

1600-1650: మొఘల్ సామ్రాజ్యం (The Mughal Empire)

1600 నుండి 1650 సంవత్సరం మధ్య కాలంలో మొఘల్ సామ్రాజ్యం యొక్క అధికారం తారాస్థాయిలో ఉండెను. మొఘలుల సంపద మరియు శక్తి గురించి ఐరోపీయులకు బాగా తెలుసు మరియు ఆంగ్ల కవులు కూడా అద్భుతమైన "భారతదేశం యొక్క సంపద" గురించి రాశారు. పదహారవ మరియు పదిహేడవ శతాబ్దాల సమయంలో ఐరోపాలోని అన్ని ప్రాంతాల యాత్రికులు క్రమం తప్పకుండా భారతదేశాన్ని సందర్శించారు. వారి యాత్రా రచనలు భారతదేశంలో సామ్రాజ్యం మరియు సమాజం యొక్క సమకాలీన విషయాలను వివరించాయి.

1600 నాటికి గుజరాత్ మరియు రాజస్థాన్ విజయాలతో మొఘల్ సామ్రాజ్య సరిహద్దులను విస్తరించడం ద్వారా అక్బర్ తన అత్యున్నత సామ్రాజ్య కలను సాధించాడు. ఇతడు 1573లో గుజరాత్‌ను స్వాధీనం చేసుకున్నాడు. ఇది మొఘల్ సామ్రాజ్యానికి విలువైన సూరత్ నౌకాశ్రయాన్ని ఇచ్చింది. సూరత్ నౌకాశ్రయం పశ్చిమ ఆసియా మరియు ఐరోపాలకు ప్రవేశ ద్వారం. వాణిజ్యంతో పాటు మక్కాకు యాత్రికులను తీసుకెళ్ళు నౌకలు సూరత్ నౌకాశ్రయం నుండే బయలుదేరుచుండెను. మొఘలులు సూరత్‌కు ఇచ్చిన ప్రాముఖ్యత ప్రశంసించబడాలి. మొఘలాయిలు సూరత్ నగరానికి ఇద్దరు గవర్నర్లను నియమించిరి. ఒకరు నగర గవర్నర్ కాగా, మరొకరు తపతి నదిపై నిర్మించబడిన కోట నుండి నగరాన్ని రక్షించడానికి నియమించబడిన సైనిక గవర్నర్. నగర గవర్నర్ పౌర వ్యవహారాలు మరియు కస్టమ్స్ సుంకాలు వసూలు చేయడం వంటి బాధ్యతలు నిర్వర్తించారు.



సూరత్‌లోని బ్రిటిష్ కర్మాగారం

అక్బర్ బెంగాల్‌ను జయించి బీహారుకు తూర్పున తన సామ్రాజ్యాన్ని విస్తరించడానికి ప్రయత్నించాడు. అయినప్పటికి దాదాపు ముప్పై సంవత్సరాల వరకు కూడా బెంగాల్ మొఘల్ సామ్రాజ్యంతో కలపబడని ప్రాంతంగానే ఉండినది. తరువాత జహంగీర్ పరిపాలన కాలంలో బెంగాల్ మొఘల్ సామ్రాజ్యంలోని మాగాణాలతో (సుబా) కలుపబడినది. అక్బర్ పరిపాలనలో సామ్రాజ్యం యొక్క ఆదాయ వ్యవస్థ తోడర్ మాల్ చేత పునరుద్ధరించబడింది. కాబట్టి, సామ్రాజ్యం అంతటా ఏకీకృత పాలన వ్యవస్థ మరియు ఆదాయ సేకరణ జరిగినది. అక్బర్ మరణించునపుడు ఆర్థికంగా శక్తివంతమైన మరియు సమర్థవంతమైన సామ్రాజ్యమును విడచివెళ్ళాడు.

డచ్ దేశస్థులు, వారికి తరువాత ఆంగ్లేయులు 1600 సంవత్సరం ప్రారంభంలో వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించడానికి సూరత్ చేరుకొన్నారు. వారు వర్తకం చేయడానికి మరియు "కర్మాగారాలు" నిర్మించుకోవడానికి (యూరోపియన్ వ్యాపారుల యొక్క వ్యాపార ప్రాంగణాలు గిడ్డంగులు అని పిలువబడినవి)

11th_History_Telugu_Medium_Unit_16.indd 292 28-02-2023 14:39:42

మొఘల్ గవర్నర్ అనుమతించారు. కానీ, నగరం యొక్క ఏ భాగంలోనూ ప్రాదేశిక అధికారాన్ని కలిగి ఉండటానికి అనుమతించబడలేదు. పోర్చుగీస్‌వారి మాదిరిగా వ్యాపార స్థావరాలను ఏర్పరచు తమ ఆశయాలు నెరవేరకపోవడంతో డచ్‌వారు నిరాశ చెందారు.

ఆంగ్లేయులు 1668లో బొంబాయి ద్వీపాలను సొంతం చేసుకొని, అచ్చట 1687లో ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేసారు. తమ వ్యాపార కార్యకలాపాల కొరకు బొంబాయిని ప్రత్యామ్నాయ స్థావరంగా అభివృద్ధి చేయడం వారి ప్రాథమిక లక్ష్యం. అయితే, మొఘల్ సామ్రాజ్య సంరక్షణలోని సూరత్ అప్పటికే వ్యాపారులకు ప్రధాన వాణిజ్య కార్యకలాపాల కేంద్రంగా ఉండినది.

1600-1650: విజయనగర పాలనకు తర్వాత దక్షిణ భారతదేశం

దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా తమిళ ప్రాంత పరిస్థితులు ఈ కాలంలో మొఘల్ సామ్రాజ్యం యొక్క కేంద్రీకృత స్థిరత్వ రాజకీయమునకు విరుద్ధంగా ఉండినది. రాజకీయపరంగా విచ్ఛిన్నమై, అస్థిరతను కలిగి ఉండిన విజయనగర పరిపాలనకాలంలో తమిళ ప్రాంతంలో మధురై, తంజావూర్ మరియు సెంజి అను మూడు నాయక రాజ్యాలు ఏర్పాటు చేయబడ్డాయి. దీని లక్ష్యం ఆర్థిక మరియు మానవశక్తి వనరులను సామ్రాజ్యానికి అందించడం అగును. 1565లో జరిగిన తళ్ళికోట యుద్ధంలో అహ్మద్‌నగర్, బీజాపూర్ మరియు గోల్కొండ పాలకుల ఉమ్మడిదళాల చేత ఓడించబడిన తరువాత విజయనగర సామ్రాజ్యం చాలా బలహీనంగా మారింది. విజయనగర చక్రవర్తి యొక్క రాజ్యాధికారమును నామమాత్రంగా అంగీకరించినప్పటికీ, వాస్తవంగా నాయక రాజ్యాలు స్వయంప్రతిపత్తి పొందిన రాజ్యాలుగానే చెలామణి అయ్యాయి. నాయక రాజ్యాలతోపాటు ఈ ప్రాంతంలోని అనేక భాగాలు స్థానిక నాయకుల నియంత్రణలో ఉండినది. వారిలో అత్యంత ముఖ్యమైనవారు రామనాథపుర రాజ్యపాలకుడగు సేతుపతి. ఇతడు స్వతంత్ర రాజ్య అధికారం కలిగియుండాలని ఆశించుచుండెను. ఇటువంటి అస్థిర రాజకీయ పరిస్థితుల వలన 1590 మరియు 1649 సం॥ల మధ్య ఈ ప్రాంతంలో అనేక సైనిక సంఘర్షణలు తలెత్తాయి. తమ ఆధిపత్యం స్థాపించడానికి సెంజి, మధురై మరియు తంజావూరు రాజ్యాలు చాలాసార్లు యుద్ధాలు చేసెను. విజయనగర చక్రవర్తికి వ్యతిరేకంగా తిరుగుబాట్లు కూడా జరిగాయి. గొడవలు కొనసాగుతున్న ఈ సమయంలో చోళమండల ప్రాంతాన్ని 1646లో గోల్కొండ దళాలు ఆక్రమించి, పులికాట్ మరియు శాంథోమ్ మధ్య గల ప్రాంతాలను స్వాధీనం చేసుకుంది. ఇది కూడా ఈ ప్రాంతంలో రాజకీయ దృశ్యమును మార్చివేసింది.

ఈ కాలక్రమంలో డచ్ మరియు ఆంగ్లేయులు తూర్పు సముద్రతీరంలో ప్రాదేశిక హక్కులను పొందారు. ఇండోనేషియా ద్వీపాలతో సుగంధ ద్రవ్యాల వ్యాపారం చేయడానికి, కావలసిన చిల్లర వస్తువులను కొనుగోలు చేయడానికి చోళమండల తీరంలో తమకొక వాణిజ్య ఆధారం అవసరమని డచ్‌వారు గ్రహించారు. డచ్‌వారు సెంజి నాయకులతో విజయవంతంగా చర్చలు జరిపి, వారి నుండి పులికాట్ (పళవేర్కాడు) ను పొందడంతోపాటు అక్కడ ఒక కోటను నిర్మించారు.దక్షిణాన స్థానిక నాయకుడు దామర్ల వెంకటాద్రి నాయక్ నుండి ఆంగ్లేయులు కొంత భూమిని తీసుకొని, అచ్చట 1639లో సెయింట్ జార్జ్ కోటను నిర్మించారు. ఈ విధంగా ఆంగ్లేయుల వ్యాపార కేంద్రాలు చెన్నైలో (మద్రాసు) స్థాపించబడి, కాలక్రమాన మద్రాసు మాగాణపు రాజధాని నగరమైనది.



సెయింట్ జార్జ్ కోట

1650-1700: మొఘల్ సామ్రాజ్యం

ఔరంగజేబు చక్రవర్తి తన సామ్రాజ్యాన్ని దక్కన్ మరియు అహ్మద్‌నగర్ రాజ్యాలకు దక్షిణంగా విస్తరించే కార్యక్రమమును ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించాడు. 1680లో బీజాపూర్ మరియు గోల్కొండలను స్వాధీనం చేసుకొన్నారు. తద్వారా

11th_History_Telugu_Medium_Unit_16.indd 293 28-02-2023 14:39:42

దక్కన్ ప్రాంతంలో దక్షిణాన గల చెన్నై వరకు మొఘల్ సామ్రాజ్యాధికారం విస్తరించింది. అతిగా విస్తరించిన మొఘల్ సామ్రాజ్యం యొక్క బలహీనత శివాజీ ఆధ్వర్యంలో మరాఠీయులు ఒక్కటిగా సైనిక బలంలో అభివృద్ధి చెంది, 1664లో సూరత్‌పై దాడి చేసినప్పుడు ఈ బలహీనత చాలా స్పష్టంగా తెలిసింది. సూరత్‌పై దాడి తొందర్లోనే వదిలివేయబడింది. కానీ, మరాఠీయులు రెండవసారి 1670లో చేసిన దాడి వలన ఏర్పడిన సర్వనాశనం నుండి సూరత్ మరియు దాని వాణిజ్యం కోలుకోవడానికి చాలా సంవత్సరాలు అయింది. తమను జయించటానికి వీలుకాదని తలచిన మొఘలాయిలకు సూరత్ పెనుసవాలుగా మారడంతోపాటు, మొఘల్ సామ్రాజ్యం క్రమంగా విచ్ఛిన్నం కావడానికి తొలి సోపానంగా మారింది.

సూరత్‌పై దాడి తరువాత, శివాజీ తన దృష్టిని దక్షిణ భారతదేశం వైపు మరల్చి, సెంజీ మరియు తంజావూరు నాయక రాజులను ఓడించెను. కొన్ని సంవత్సరాల తరువాత మొఘలులు సెంజీని మరలా జయించినప్పటికీ తంజావూరు మరాఠా పాలిత రాజ్యంగానే కొనసాగింది. మరాఠా రాజులు తమిళుల మేధస్సు మరియు సాంస్కృతిక సంప్రదాయాలను స్వాగతించి, గౌరవించుట వలన, తమిళుల సాంస్కృతిక రాజధానిగా తంజావూరును మార్చినారు.

1700-1750: మొఘల్ సామ్రాజ్యం మరియు వారసత్వ రాజ్యాలు (The Mughal Empire and the Successor States)

గొప్ప మొఘలు చక్రవర్తులలో చివరివాడైన ఔరంగజేబు 1707లో మరణించాడు. అతని మరణం తరువాత ఏర్పడిన ప్రధాన పరిణామాలలో రాజ్యాల స్థాపన ఒకటి. ఇవి 'వారసత్వ రాజ్యాలు'గా పిలువబడినవి. దేశంలోని ఔధ్, బెంగాల్, హైదరాబాద్ మరియు కర్ణాటకతోపాటు వివిధ ప్రాంతాలలోని మొఘల్ వైస్రాయిలు తమను స్వతంత్ర పాలకులుగా ప్రకటించుకున్నారు. ఆంగ్లేయులు మరియు డచ్‌వారు మొఘల్ సామ్రాజ్య దుర్బలత్వమును బాగుగా అర్థం చేసుకొని ఉండిరి.

బెంగాల్ మరియు కర్ణాటక నవాబులు ఆంగ్లేయుల నుండి భారీ నగదును రుణముగా తీసుకొన్నారు. ఆ రుణాలు తిరిగి చెల్లించే విధంగా తమ విస్తారమైన భూభాగాలలో భూకందాయ పన్ను వసూలు చేసుకొను హక్కులు ఆంగ్లేయులకు కేటాయించబడినది. భూఆదాయం వసూలు చేయు ఈ అధికారం ఆంగ్లేయుల పరిపాలన ప్రారంభాన్ని సూచించినది.

> కర్ణాటక అనే పేరు మొదట కన్నడ మాట్లాడే ప్రజలు నివసించిన ప్రాంతానికి సూచించబడింది. పద్దెనిమిదవ శతాబ్దంలో కర్ణాటకలో తూర్పు కనుమలు మరియు పశ్చిమ కనుమల మధ్య అమరియున్న ఆధునిక భారత రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక మరియు దక్షిణ ఆంధ్రప్రదేశం చేర్చబడింది. ఆర్కాట్ నవాబ్ ఈ ప్రాంతాన్ని పరిపాలించుచుండెను.

ఈ సమయానికి డచ్‌వారు పులికాట్‌ను వదలి, వారి ప్రధాన కార్యాలయాన్ని మరింత దక్షిణాన గల నాగపట్నంకు తరలించారు. వారు తమ దృష్టిని ఇండోనేషియాలోని సుగంధ ద్రవ్యాలను ఉత్పత్తి చేసే ద్వీపాలకు మార్చాలని నిర్ణయించుకున్నారు. మరియు జకార్తా (బటావియా) వద్ద తమ రాజధానిని స్థాపించారు. ఈలోగా మద్రాసు సంపన్న పట్టణంగా ఎదిగింది. ఆంగ్లేయులు చాలా సంవత్సరాల పోరాటం తరువాత, ఈ ప్రాంతంలో అంగీకరించబడిన అధికారశక్తిగా ఎదిగిరి. సూరత్ అనిశ్చిత రాజకీయ పరిస్థితుల కారణంగా, సూరత్ స్థానిక వ్యాపారులు తమ రక్షణ కొరకు తమను తాము డచ్ లేదా ఆంగ్లేయుల రక్షణలో ఉన్నట్లు 1750 నాటికి ప్రకటించుకున్నారు. అందువల్ల బొంబాయి ఒక ఆచరణీయ ప్రత్యామ్నాయ వాణిజ్య కేంద్రంగా మారింది. సూరత్, గుజరాత్ మరియు ఇతర ప్రాంతాల నుండి వ్యాపారులను ఆకర్షించింది.



1702లో నాగపట్నం

11th_History_Telugu_Medium_Unit_16.indd 294 28-02-2023 14:39:42

16.2 ఆర్థిక వ్యవస్థ (The Economy)

వ్యవసాయం (Agriculture)

భారతదేశం ప్రాథమికంగా వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను కలిగిన దేశమగును. దేశ జనాభాలో ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసించారు. వారు తమ జీవనోపాధి కోసం వ్యవసాయం మీద ఆధారపడ్డారు. ఆహార ధాన్యాలతోపాటు వాణిజ్య పంటలను కూడా పండించాడు. వీటిలో చెరకు, నూనె విత్తనాలు, ప్రత్తి మరియు ఇండిగో ఉన్నాయి. భారతదేశంలో మిగులు ప్రాంతాల నుండి కొరత కలిగిన ప్రాంతాలకు ఆహారధాన్యాలు, నెయ్యి, చక్కెర మరియు ఇతర ఆహార ఉత్పత్తుల సరఫరా వ్యాపారం చురుకుగా జరిగింది. ముఖ్యంగా తమిళ ప్రాంతానికి ఆంధ్ర ప్రాంతం మరియు బెంగాలు నుండి దిగుమతి చేసుకున్న ఆహార ధాన్యాలు పడవలు మూలంగా రవాణా చేయబడినవి. పశ్చిమ తీరంలో, గుజరాత్ నుండి ఆహార ధాన్యాలు మలబార్ ప్రాంతానికి ఎగుమతి చేయబడి, దానికి బదులుగా మిరియాలు, దాల్చినచెక్క మరియు అల్లం దిగుమతి చేయబడ్డాయి. డచ్‌వారి వలస స్థావరాలైన శ్రీలంక మరియు బటావియా (ఇండోనేషియా) లకు కూడా ఆహార ధాన్యాలు రవాణా చేయబడింది.

ప్రత్తి పరిశ్రమ (Cotton Manufactures)

భారతదేశం బలమైన ప్రత్తి ఉత్పాదక స్థావరముగా వెలుగొందెను. ముఖ్యంగా దేశంలోని వివిధ కేంద్రాలలో ఉత్పత్తి చేసిన బట్టలకు ప్రసిద్ధి చెందింది. చేనేత పరిశ్రమ దేశంలో రెండవ ముఖ్యమైన ఆర్థిక కార్యకలాపంగా ఉండినది. దీనికి మద్దతుగా నూలు వడకుట (స్పిన్నింగ్) మరియు అద్దకం (డైయింగ్) వంటి అనుబంధ కార్యకలాపాలు ఉండినవి. హస్తకళా వస్తువుల ఉత్పత్తి పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో జరిగింది. లోహపు పని వంటి ఆడంబర హస్తకళలు పట్టణ ఆధారితమైనవి. నేతపని ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లోనే జరిగింది. భారతదేశంలో ప్రత్తి పండించుట నేతపనికి చాలా అనుకూలమైనది. మన దేశంలో ఆలుమ్ వంటి రసాయనాలను ఉపయోగించి బట్టలకు శాశ్వతమైన రంగు వేయడం గురించి భారతీయ హస్తకళల సమూహాలు ప్రత్యేక జ్ఞానమును, నైపుణ్యమును కలిగి ఉండిరి. చోళమండల ప్రాంతం రంగు పూయబడిన 'కలంకారి' వస్త్రాలకు ప్రసిద్ధి చెందింది. ఈ విధమైన వస్త్రం మీద అలంకార రేఖలు లేదా నమూనాలు మొదట చిత్రించి తర్వాత రంగులు వేసుకున్నారు. ఇవి పదహారవ శతాబ్దం నాటికి ఆగ్నేయ ఆసియా దేశాలలో ముఖ్యంగా ఇండోనేషియా దీవులలో నివసించు వినియోగదారులు ఇష్టపడి కొనుగోలుచేయు ప్రధాన వస్తువు అయినది. భారతదేశం అన్ని ప్రాంతాల నుండి మిగతా ప్రపంచానికి ఎగుమతి చేయబడిన ఉత్పత్తులలో ప్రత్తి బట్టల ఉత్పత్తులు చాలా ముఖ్యమైనవి. ఇది పద్దెనిమిదవ శతాబ్దం వరకు కొనసాగినది.

వాణిజ్య విపణి (మార్కెటింగ్)

బాహ్య సంతల (ఓపెన్ మార్కెట్) కోసం ఉత్పత్తి విస్తృతమైనది. కాబట్టి, జీవనాధార స్థాయిలకు మించి జరిగిన వస్తూత్పత్తి వాణిజ్యీకరణమైనది. దీనికి మార్కెటింగ్ చేయు ఏజెన్సీలు అవసరమైనవి. ఇవి ఉత్పత్తిదారుల నుండి విభిన్నమైన వ్యాపారులతో కూడిన సంస్థ అగును. ఈ విధంగా గ్రామీణ ప్రాంతాల్లో చితికిపోయిన ఉత్పత్తిదారులను దేశంలోని పట్టణ సంతలతో, దేశానికి వెలుపల ఉన్న బహిరంగ (విదేశీ) సంతలతో అనుసంధానించారు. దేశంలో ఉన్న విస్తృతమైన వాణిజ్య సంధానాలు అనేక వలయాలలో పనిచేసాయి. ఉత్పత్తి వస్తువులు గ్రామ సంతల నుండి మండల సంతలకు, తర్వాత పెద్ద పట్టణ వాణిజ్యకేంద్రాలకు చేరి, చివరగా ఓడరేవులను చేరటంతో ముగుస్తుంది. అవియే దేశమునకు వెలుపల ఉన్న సంతలకు ప్రవేశద్వారాలగును.

వ్యాపార సమూహాలు

వేర్వేరు స్థితులలో రూపొందిన వివిధ రకాల సంతలవలె, వ్యాపారులు కూడా ఒకే విధమైన సమూహమునకు చెందినవారు కాదు. చిన్న వ్యాపార కేంద్రాలలో సేవలను అందించడానికి చిల్లర వ్యాపారులు ఉండిరి. వర్తక చర్యలను ఒక పిరమిడుగా మనం భావించినచో, చిన్న వ్యాపారులు పిరమిడ్ యొక్క క్రింది భాగంలో ఉండిరి. దాని పైభాగంలో ప్రధాన వ్యాపారులు ఉండిరి. గొప్ప మూలధనమును నిల్వలుగా కలిగి వీరే సముద్ర వాణిజ్యమును ముందుడి నడపడంతో పాటు, ఓడరేవుల తీరప్రాంతాల్లోని ఉత్పతిదారులను నియంత్రించారు. వారు తమ అధీనం క్రింద దళారులను మరియు ఉప దళారులను పనిలో అమర్చి, వారి సాయంతో

11th_History_Telugu_Medium_Unit_16.indd 295 28-02-2023 14:39:42

దేశంలోపలి ప్రాంతాలు, నౌకాశ్రయ పట్టణాల లోపలి ప్రాంతాల్లో ఉత్పత్తి అయిన వస్తువులను కొనుగోలు చేసారు. ఈ దళారులు పిరమిడ్ యొక్క మధ్య శ్రేణికి చెందినవారని చెప్పవచ్చు.

బ్యాంకింగ్ మరియు వ్యాపార పెట్టుబడిదారుల వృద్ధి

విస్తృతమైన ఇటువంటి వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి వాణిజ్య సంస్థలు కూడా బాగా అభివృద్ధి చెంది ఉండినవి. వివిధ రకాల నాణెములు చెలామణిలో ఉన్నందున వాటి స్వచ్ఛత పరీక్షించడానికి, వాటి విలువను మదించడానికి "ష్రాఫ్‌లు" అనబడు నాణెములు మరియు డబ్బు మార్చేవారు ఉండిరి. వారు స్థానిక బ్యాంకర్లుగా కూడా పనిచేశారు. ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి డబ్బును నగదుగా బదిలీ చేయడానికి బదులుగా వ్యాపారులు మార్పిడి బిల్లులు జారీ చేశారు. హుండిస్ అని పిలువబడిన ఇవి అనేక ప్రదేశాలలోని ష్రాఫ్‌లు వద్ద గుర్తించబడిన తగ్గింపు రేటుతో నగదుగా మార్చబడింది.

బాగా అభివృద్ధి చెందిన మౌలిక సదుపాయాలు మరియు వాణిజ్య విధానాలు ధనవంతులైన వ్యాపారులకు ఇంకనూ అధిక సంపదను పొందడానికి దోహదం చేసింది. ఇటువంటి వ్యాపార రారాజులను లేదా పెట్టుబడిదారులను మనం భారతదేశంలోని అన్ని ప్రాంతాలలో చూడవచ్చును. సూరత్ యొక్క బనియాస్ మరియు పార్సీ వ్యాపారులు, అహ్మదాబాద్ యొక్క నగర సేతులు, బెంగాలు యొక్క జగత్ సేతులు మరియు చోళమండల ప్రాంతానికి చెందిన వర్తక సంఘాలు మొదలగువారిని ఉదాహరణగా చెప్పవచ్చును. వాణిజ్యం నుండి లభించు అన్ని లాభాలను పెద్ద వ్యాపారులైన వీరే భద్రపరచుకోవడంతో, క్రింది స్థాయిలోని రైతులు మరియు చేనేత కార్మికుల ఆదాయాలు మరియు జీవన పరిస్థితులు దయనీయంగా ఉండినది అని సమకాలీన ఐరోపా పరిశీలకులు పేర్కొన్నారు. ఇది వారికి ప్రత్యేకించి కరువు వంటి ప్రకృతి వైపరీత్యాల హానిని కలిగించాయి. ఉదాహరణకు మద్రాసు ప్రాంతంలో 1678 మరియు 1750 సం॥ మధ్య కనీసం పదిసార్లు కరువులు సంభవించింది. కొన్నిసార్లు అవి చాలా సంవత్సరాలు వరకు కొనసాగింది. ఇవి గ్రామీణ పేదలను తమను బానిసలుగా విక్రయించుకోవడానికి దారితీసింది. చోళమండల ప్రాంతం నుండి క్రమం తప్పకుండా బటావియాకు పంపిన సరుకులతోపాటు, పురుషులు మరియు స్త్రీ బానిసల పేర్లు కూడా డచ్ దేశస్థుల దస్తావేజులలో గుర్తించబడినది.

విదేశీ వాణిజ్యం

తూర్పు మరియు పశ్చిమ తీరాల విదేశీ వాణిజ్యం హిందూ మహాసముద్ర వాణిజ్యంలో విలీనం చేయబడి, అభివృద్ధి చెందిన స్థిర నమూనా వాణిజ్యంగా పదహారవ శతాబ్దం నాటికి మారింది. హిందూ మహాసముద్రంలో సరుకుల రవాణా పలు దశలుగా విభజించబడి అనేక చోట్ల కొనసాగింది. చైనా మరియు సుదూర తూర్పు దేశాల నుండి వచ్చిన ఓడలు మలక్కాలో సరుకులను దించి, తిరుగు ప్రయాణంలో పడమటి నుండి వచ్చిన వస్తువులు ఆ ఓడలలో ఎక్కించబడినవి. దిగుమతి చేయబడిన వస్తువులు వేరు ఓడలలో ఎక్కించబడి, అవి మలక్కా నుండి భారతదేశం యొక్క పశ్చిమ తీరంలో ఉండు కాలికట్ లేదా గుజరాత్‌లోని కాంబే లేదా సూరత్ రేవు పట్టణానికి వచ్చి చేరును. ఇటువంటి ఓడరేవులు మధ్యంతర ఓడరేవులు (ఎంట్రెపాట్స్) అని పిలువబడినవి. ఐరోపా మరియు పశ్చిమ ఆసియా నుండి వచ్చిన వస్తువులు ఈ ఓడరేవులలో తూర్పు నుండి వచ్చిన మరియు స్థానికంగా ఉత్పత్తి చేసిన మిరియాలు, సుగంధ ద్రవ్యాలు, రంగులు, బట్టలు మరియు ఆహార ధాన్యాలు వంటి వస్తువుల కొరకు మార్పిడి చేయబడ్డాయి. పదహారవ శతాబ్దంలో కాలికట్ ఓడరేవు క్రమంగా విలువను కోల్పోగా, విస్తృతమైన వస్తువులు ఉత్పత్తి చేసే, తీర ప్రాంతాలను కలిగిన గుజరాత్ ఓడరేవులు ముఖ్యత్వాన్ని పొందినవి. కోరమాండల్ తీరం, మచిలీపట్నం, పులికాట్ మొదలగు ఓడరేవులు, దక్షిణాన గల బర్మా మరియు మలాయ్ ద్వీపకల్ప రేవుల నుండి వచ్చు ఓడలకు మధ్యంతర ఓడరేవులుగా సేవలందించాయి.

16.3 ఐరోపీయుల ఆగమనం (Advent of Europeans)

ప్రణాళికాబద్ధంగా క్రమబద్ధీకరించబడిన భారతీయ వ్యవస్థ పట్ల మొదట విస్మయం చెంది, ఆకర్షితులైన పోర్చుగీసులతో ఐరోపీయుల రాక ప్రారంభమైంది. ఐరోపాకు అవసరమైన సుగంధ ద్రవ్యాలను నేరుగా పొందడమే వారి ప్రధాన లక్ష్యం అగును. ప్రాచీన కాలంలో సుగంధ ద్రవ్యాలను

11th_History_Telugu_Medium_Unit_16.indd 296 28-02-2023 14:39:42

సముద్ర మార్గంలో పెర్షియన్ గల్ఫ్ నౌకాశ్రయాలకు తరలించి, అచ్చటి నుండి భూమార్గంలో మధ్యధరా భూభాగానికి తీసుకువెళ్ళారు. సాధారణంగా ద్వైపాక్షిక మార్పిడి ద్వారా ఆసియా సంతలలో నేరుగా వ్యాపారం చేయడానికి అవకాశం లేదని ఐరోపియన్లు త్వరలోనే తెలుసుకున్నారు. ఎందుకనగా, స్థానిక ఆర్థిక వ్యవస్థలో ఐరోపా ఉత్పత్తులకు (బంగారం, వెండి తప్ప) గిరాకీ లేదు. అయితే, ఆగ్నేయ ఆసియా దేశాల సంతలలో భారతీయ వస్త్రాలకు సార్వత్రిక గిరాకీ ఉండుట కారణంగా, భారతదేశ బట్టలు ప్రత్యామ్నాయ మార్పిడి మాధ్యమంగా పనిచేసింది. ఇండోనేషియా దీవులలో చోళమండల తీర ప్రాంతానికి చెందిన అద్దకం వేసిన బట్టలకు గల గిరాకీ డచ్ మరియు ఆంగ్లేయులను తూర్పు తీరంలో స్థావరాలను ఏర్పాటు చేసుకోవడానికి పురికొల్పింది. అచ్చట నుండి బట్టలను సేకరించి, వాటిని లాభదాయకంగా ఉండే సుగంధ ద్రవ్యాల కొరకు వస్తుమార్పిడి చేసుకొన్నారు.

16.4 భారతీయ వ్యాపారులతో సహకారం (Collaboration with Indian Merchants)

భారతదేశంలోని ప్రముఖ భారతీయ వ్యాపారుల సహాయసహకారాలతో మాత్రమే తాము వ్యాపారంలో విజయం సాధించగలమని ఐరోపియన్లు ప్రారంభం నుండే గ్రహించారు. భారతీయ వ్యాపారులు తమ వ్యాపారమును విస్తరించుటకు దొరికిన క్రొత్త వ్యాపార అవకాశమును చూసి వారితో కలిసి పనిచేశారు. సూరత్ వ్యాపారులు మొఘలుల రాజ్య రక్షణలో, ఏదైనా సమస్యలు ఏర్పడినప్పుడు వారి మద్దతుతో పనిచేస్తూ వచ్చారు. కానీ, తమిళ ప్రాంతంలోని రాజకీయ గందరగోళాల నుండి తమ వ్యాపారాన్ని సురక్షితంగా కొనసాగించుటకు, పులికాట్, ఆంగ్లేయుల అధీనంలోని చెన్నై మరియు ఫ్రెంచ్ అధీనంలోని పాండిచ్చేరి ప్రాంతాలు తమకు సురక్షిత స్థలాలుగా భారతీయ వ్యాపారులు భావించిరి.

ఐరోపియన్లతో భారతీయ వ్యాపారులు చేసిన వ్యాపార వ్యవహారాలు 1700 వరకు అనుకూలంగా ఉండినది. సూరత్‌లో మరాఠీయుల దండయాత్ర భయం కారణంగా వారికి తగిన భద్రత కల్పించడానికి వీలుకాని మొఘలు రాజ్య అసమర్థత వలన పరిస్థితి మారింది. చెన్నైలో బలమైన వ్యాపార శక్తిగా ఎదిగిన ఆంగ్లేయులు ఐరోపాకు వస్త్ర ఎగుమతులను పెంచుటకు, ఆమోదయోగ్యం కాని తమ నిబంధనలను భారతీయ వ్యాపారులు అంగీకరించునట్లు చేయుటకు వీలు కలిగినది. క్రమంగా ఆంగ్లేయులు మరియు స్థానిక వ్యాపారుల మధ్య అధికార సంబంధాలలో మార్పు వచ్చినది. మునుపటి శతాబ్దంనందు వాణిజ్య కార్యకలాపాలలో కథానాయకులైన వ్యాపార రాకుమారులు వాస్తవంగా పూర్తిగా అదృశ్యమైనారు.

ఐరోపా నుండి భారతీయ వస్త్రాలకు గిరాకీ పెరగడంతో, అది దేశీయ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపింది. ప్రారంభంలో, ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరంగా ఉండునట్లు అమరినది. ఉత్పాదక వనరులు (శ్రామికులు, ముడి పదార్థాలు మరియు మూలధనం) సానుకూలంగా స్పందించినవి. అయినప్పటికీ, ఐరోపా నుండి గిరాకీ పెరగడంతో అధిక ఉత్పత్తి కొరకు ఇవ్వబడిన ఒత్తిడి చాలా వేగంగా ఉత్పాదక వనరులను బాధించినవి. దక్షిణాన తరచుగా ఏర్పడిన కరువు మరియు ఆహార ధాన్యాలు మరియు ముడి పదార్థాలు కొరత వంటివి చేనేత కార్మీకులకు అదనపు భారాలైనాయి. ఇట్లు అధికమైన వాణిజ్య అవకాశాలు స్వల్పకాలానికి ప్రయోజనకరంగా ఉండినప్పటికీ, ఆ విధంగానే దీర్ఘకాలం సానుకూలంగా ఉంటుందని భావించాల్సిన అవసరం లేదు.

II

16.5 ఐరోపీయుల రాక మరియు దానికి తర్వాతి కాలము (Arrival of Europeans and the Aftermath)

భారతదేశంలో పోర్చుగీసులు



జామోరిన్

వాస్కోడాగామా తన మొదటి సముద్రయాన ప్రయాణంలో మూడు నౌకలలో 170 మందితో వచ్చినాడు. కాలికట్ పరిపాలకుడు జమోరిన్ యొక్క స్నేహపూర్వక మర్యాదలు

11th_History_Telugu_Medium_Unit_16.indd 297 28-02-2023 14:39:42

వాస్కోడాగామాకు సౌకర్యంగా ఉండినది. 1498 ఆగస్టు 29న తనతో వచ్చిన వారిలో మిగిలి ఉన్న 55 మందితో మరియు మూడింటిలో రెండు నౌకలను భారతీయ వస్తువులతో నింపి తిరుగు ప్రయాణము ప్రారంభించాడు. వాస్కోడాగామా యొక్క విజయం పోర్చుగీసువారిని పెడ్రో అల్వారెజ్ కాబ్రాల్ నాయకత్వాన 13 నౌకలలో 1200 మందిని మరల పంపించునట్లు చేసినది. 1502 అక్టోబర్ 29న 20 నౌకల సమూహంతో వాస్కోడాగామా రెండవసారి కాలికట్‌ను సందర్శించాడు. కొచ్చిన్ నౌకాశ్రయంలో మెరుగైన వసతులు ఉన్నందున కాలికట్ నుండి కొచ్చిన్‌కు చేరాడు. ఐరోపీయుల వాణిజ్యం అభివృద్ధి చెందాలంటే వాణిజ్యంపై అరబ్బుల యొక్క గుత్తాధిపత్యం విచ్ఛిన్నం చేయాలని త్వరలోనే అతను గ్రహించాడు. కొచ్చి మరియు కాలికట్ హిందూ పరిపాలకుల మధ్య ఉన్న శత్రుత్వాన్ని అతను తన ప్రయోజనం కోసం ఉపయోగించుకొన్నాడు. అతను పోర్చుగీసుకు తిరిగి వెళ్ళుటకు ముందు కొచ్చిలో ఒక కర్మాగారాన్ని (గిడ్డంగి) మరియు కన్నూర్ వద్ద ఒక చెరసాల (జైలు) ను స్థాపించాడు.

పోర్చుగీసుల వాణిజ్యం యొక్క ఏకీకరణ (Consolidation of the Portuguese Trade)

పోర్చుగీసువారు వార్షిక యాత్రలను నిలిపివేసి, బదులుగా భారతదేశంలో ఒక వైస్రాయ్‌ని నియమించాలని నిర్ణయించుకున్నారు. మొదటి వైస్రాయిగా నియమించబడిన ఫ్రాన్సిస్కో డి అల్మెయిడా 'నీలి నీటి విధానం' అనుసరించాడు. తదనుగుణంగా, అతను పోర్చుగీసు వలస స్థావరాలను అధికం చేయడానికి బదులుగా, మరిన్ని నౌకలను చేర్చి నావికాదళాన్ని బలోపేతం చేసాడు. అతను జమోరిన్ నౌకాదళాన్ని మరియు ఈజిప్టు సుల్తాన్ పంపిన నౌకాదళాన్ని నాశనం చేశాడు. అతను కొచ్చిన్ పరిపాలకుడితో స్నేహం చేసి కొచ్చిన్, కన్నూర్ మరియు మలబార్ తీరాల వద్ద కోటలను నిర్మించాడు.



అల్బుకర్క్

అల్మెయిడా వారసుడైన అల్బుకర్క్ (1509-1515) భారతదేశంలో పోర్చుగీస్ సామ్రాజ్యం యొక్క నిజమైన వ్యవస్థాపకుడు. అతను 1510లో బీజాపూర్ పాలకుడు యూసుఫ్ ఆదిల్ ఖాన్‌ను ఓడించి, గోవాను స్వాధీనం చేసుకొన్నాడు. అతను అన్ని ఓడలను ఆ మార్గం ద్వారా ప్రయాణించునట్లు చేసి, గోవాను వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చేసాడు. అతను అన్ని మతాల ప్రజలు గోవాలో స్థిరపడునట్లు ప్రోత్సహించాడు. అతను ఐరోపీయులు భారతీయ మహిళలను వివాహం చేసుకోవటానికి మరియు పోర్చుగీసువారి నియంత్రిత భూభాగాలలో వారు వలసపోవుటకు ఆదరణ చూపారు. భారతదేశం-చైనా, మక్కా మరియు కైరోల మధ్య వాణిజ్య మార్గముల మీద ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ వచ్చిన ముస్లిం వ్యాపారులను ఓడించి మలక్కా (మలేషియా)ను స్వాధీనం చేసుకోవడంతో అతని సామ్రాజ్యం విస్తరింపబడినది. అతను అరబ్బులపై దాడి చేసి అడెన్‌ను స్వాధీనం చేసుకొనెను. 1515లో ఆర్మజ్ నౌకాశ్రయమును తన నియంత్రణలోనికి తెచ్చుకొన్నాడు.

మీకు తెలుసా? అల్బుకర్క్ సతి పద్ధతిని నిలపడానికి ప్రయత్నించారు.

భారతదేశంలో పోర్చుగీస్ సామ్రాజ్యాన్ని ఏకీకృతం చేయడంలో మరో ఇద్దరు వైస్రాయిలు ముఖ్యమైన పాత్ర పోషించారు. వారు నినో డా కున్హా మరియు ఆంటోనియో డి నోరోన్హా. డా కున్హా 1534 మరియు 1537లో వరుసగా బస్సీన్ మరియు డయ్యులను ఆక్రమించాడు. డామన్ ఓడరేవు 1559లో ఇమాద్-ఉల్ ముల్క్ చేతిలో నుండి బలవంతంగా లాక్కొనబడినది. పదహారవ శతాబ్దం



ఐరోపా వ్యాపారులతో అక్బర్ సమావేశం

11th_History_Telugu_Medium_Unit_16.indd 298 28-02-2023 14:39:43

మధ్యలో, కొలంబోలో కోట నిర్మాణం పూర్తవడంతో సిలోన్‌పై పోర్చుగీస్ నియంత్రణ పెరిగింది. డి నోరోన్హా (1571) కాలంలో మొఘల్ చక్రవర్తి అక్బర్ గుజరాత్‌లోని కాంబేను సందర్శించాడు. ఇది పోర్చుగీస్ మరియు మొఘల్ చక్రవర్తి మధ్య సంబంధాల ప్రారంభానికి దారితీసింది.

స్పెయిన్ రాజు రెండవ ఫిలిప్ 1580లో పోర్చుగల్‌ను స్వాధీనం చేసుకొన్నాడు. పోర్చుగీసువారిని మొదట సిలోన్‌లో ఓడించిన డచ్‌వారు ఆ తర్వాత మలబార్ తీరంలోని వారి కోటను స్వాధీనం చేసుకున్నారు. దీనివలన పోర్చుగీసువారు భారతదేశంలో వారి స్థావరాలను రక్షించడంకంటే, బ్రెజిలపై ఎక్కువ ఆసక్తి చూపడం ప్రారంభించారు.

భారతదేశంలో పోర్చుగీసువారి ఉనికి ప్రభావం (The Impact of Portuguese Presence)

- భారతదేశం యొక్క రాజకీయ చరిత్రలో మొదటిసారి ఐరోపీయులు భారతదేశ పాలకులను జయించి, వారి భూభాగాలను స్వాధీనం చేసుకున్నారు.
- భారతీయ పాలకులు ఎల్లప్పుడు విభజించబడి ఉండిరి. ఐరోపీయులు దీనిని సద్వినియోగం చేసుకున్నారు.
- యుద్ధం చేయుటలో ఐరోపీయులు క్రొత్త పద్ధతులను అనుసరించారు. తుపాకీ మందుగుండు మరియు అత్యున్నతమైన ఫిరంగి ముఖ్యమైన పాత్ర పోషించాయి.
- పోర్చుగీసువారు అరబ్బుల గుత్తాధిపత్య వాణిజ్యాన్ని కట్టుదిట్టం చేసారు. కానీ, అది నిజంగా వారికి సహాయం చేయలేదు బదులుగా ఆంగ్లేయులకు ప్రయోజనం చేకూర్చినది. బ్రిటిష్‌వారు సముద్ర మార్గాల్లో సముద్రపు దొంగలను నిర్మూలించి, సముద్ర ప్రయాణమును సురక్షితం చేసుకొన్నారు.
- తాము ఆక్రమించిన భూభాగాలలో ఐరోపీయులకు మరియు భారతీయులకు మధ్య వివాహాలను పోర్చుగీసువారు ప్రోత్సహించడంతో ఒక క్రొత్త యురేషియన్ సమూహం సృష్టించబడినది. వీరిని తర్వాత కాలంలో ఆఫ్రికా మరియు ఆసియాలోని పోర్చుగీసువారి వలస రాజ్యాలకు తీసుకువెళ్ళారు.
- పోర్చుగీస్‌వారి ఉనికి చెన్నై యొక్క శాంథోమ్‌లో చాలా స్పష్టంగా కనిపిస్తుంది. పోర్చుగీస్‌వారు మైలాపూరును 'నల్లవారి పట్టణం' (బ్లాక్ టౌన్) అని పిలిచారు. (ఆంగ్లేయుల కాలంలో జార్జ్ టౌన్‌ను నల్లవారి పట్టణం అని పిలిచారు).
- పోర్చుగీసువారి వలస స్థావరాల స్థాపన తరువాత జెస్యూట్ మిషనరీలు భారతదేశాన్ని సందర్శించాయి. వారిలో ముఖ్యంగా పేర్కొనదగినవారు: 1. రాబర్టో డి నోబిల్. అతని భాషా సామర్థ్యం అతనికి తమిళం మరియు సంస్కృతంలో విస్తృత రచనలకు సహాయపడింది. అతన్ని తమిళ గద్య పితామహుడిగా (Father of Tamil Prose) భావిస్తారు. 2. తమిళంలో ముద్రణను ప్రవేశపెట్టిన 'హెన్రిక్సు' తమిళ లిపి ముద్రణా పితామహుడుగా పిలువబడెను.

1530లో చేపలు పట్టుట మరియు ముత్యాల వేట విషయంలో నియంత్రణ హక్కులపై పోర్చుగీసు మరియు ముస్లిం సమూహాలు మధ్య ముత్యాల తీరంలో ఘర్షణలు జరిగాయి. అరబ్ నౌకాదళాలు తమపై చేసిన అకృత్యాలను గురించి పరవాస్ ప్రతినిధి బృందం కొచ్చిన్ పోర్చుగీస్ అధికారులకు ఫిర్యాదు చేసి రక్షణ కోరింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పోర్చుగీసువారు తమ రోమన్ కాథలిక్ గురువులను (పాడ్రేస్) పంపి వేలాది మంది మత్స్యకాయలను కాథలిక్ మతానికి మార్చారు. దీనికి తర్వాత 'జీసస్' సమాజ వ్యవస్థాపకులలో ఒకరైన సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ 1542లో గోవా చేరుకొని, క్రైస్తవాన్ని స్వీకరించిన వారికి బాప్టిజమును అందించడానికి చాలా దూరంలో ఉన్న తూత్తుకుడి మరియు పున్నకాయల్‌కు వెళ్ళాడు. ఇతడు జేస్యూట్


రాబర్టో డి నోబిల్


శాంథోమ్ చర్చి

11th_History_Telugu_Medium_Unit_16.indd 299 28-02-2023 14:39:43

మిషన్ కేంద్రాల సంధాన వ్యవస్థను స్థాపించాడు. చోళమండల తీరంలోని మత్స్యకార గ్రామాలలో రూపొందిన చర్చిలు సెయింట్ జేవియర్ మరియు అత్యున్నత గోపురాలతో ఉన్న చర్చిలు ద్వారా అతని సందర్శన యొక్క గొప్పదనం స్పష్టంగా తెలుస్తుంది.

కార్టాజ్ (*cartaz*) అను పేరున పోర్చుగీసువారు కల్పించు రక్షణను ఇతరులు ఒప్పుకోవాలి. లేకున్నచో హింస ద్వారా వ్యాపారానికి అంతరాయం కలిగిస్తామని బెదిరించారు. కార్టాజ్ వ్యవస్థలో పోర్చుగీసువారు సముద్రపు దొంగల నుండి రక్షణ కల్పిస్తామని చెప్పుకొని వ్యాపారుల నుండి బలవంతంగా డబ్బును వసూలు చేశారు. కానీ, ఆ విధమైన అంతరాయంలలో అనేకమైన వాటిని పోర్చుగీసు సముద్రపు దొంగలే (ఫ్రీ బూటర్లు) చేసినారు. కాబట్టి, ఈ మొత్తం వ్యవస్థ ఒక ఘోరమైన బూటకపు రక్షణ వ్యవస్థ అగును.

డచ్‌వారు (The Dutch)

నెదర్లాండ్స్ లిస్బన్‌లో నివసించిన జాన్ హుఘెన్ వాన్ లిన్స్‌డేన్ అను ఒక వ్యాపారి 1595లో ఆగ్నేయాసియా వైపు మొదటి డచ్ యాత్రను చేపట్టినాడు. ఆగ్నేయాసియా దేశాలతో వ్యాపారం చేయడానికి వ్యాపారులు మరియు వైయక్తిక వ్యక్తుల చేత అనేక కర్మాగారాలు నిర్మించబడి ఉండినది. ప్రభుత్వం జోక్యం చేసుకుని వాటినన్నింటినీ కలిపి 1602లో డచ్ ఈస్ట్ ఇండియా కంపెనీని స్థాపించినది. (యునైటెడ్ ఈస్ట్ ఇండీస్ కంపెనీగా పిలువబడినది). క్రొత్తగా స్థాపించబడిన ఈ సంస్థ ఇండోనేషియాలోని స్పైస్ ఐలాండ్స్ పైన తన పట్టును స్థాపించింది. (VOC కి డచ్‌లో వెరెనిగ్డే ఓస్ట్-ఇండిస్చే అని సంక్షిప్తీకరించబడింది). 1641లో డచ్‌వారు పోర్చుగీసు నుండి మలక్కాను స్వాధీనం చేసుకున్నారు. 1658లో సిలోన్‌ను తమకు అప్పగించమని డచ్‌వారు పోర్చుగీసువారిని బలవంతం చేసారు. డచ్‌వారు స్పైస్ దీవులు స్వాధీనం చేసుకోవడంలో విజయవంతమయ్యారు. కానీ, భారతదేశంలో ఆంగ్లేయుల చేతిలోతో ఘోరంగా వెనకడుగు వేశారు.

తమిళనాడులో డచ్‌వారు

1502 నుండి పులికాట్‌ను తమ నియంత్రణలో ఉంచుకొన్న పోర్చుగీసువారిని పులికాట్ నుండి

అంబాయినా ఊచకోత: 1623 సంవత్సరంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ, పోర్చుగీసు మరియు జపాన్‌కు చెందిన ఇరవై మంది సేవకులను డచ్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఏజెంట్లు ఇండోనేషియాలోని అంబాయినా ద్వీపంలో చిత్రహింసలు చేసి చంపారు.



అంబాయినా ఊచకోత

డచ్‌వారు వెళ్ళగొట్టిరి. చెన్నైకి ఉత్తరాన 60 కిలోమీటర్లు దూరంలోని పులికాట్‌లో డచ్‌వారు గెల్డ్రియా కోటను నిర్మించారు. 400 సంవత్సరాల పురాతనమైన ఈ కోట అవశేషాలను ఇప్పుడు కూడా చూడవచ్చు. ఈ కోట ఒకప్పుడు డచ్‌వారి అధికారిక పీఠముగా ఉండినది. 1605లో మచిలీపట్నంలో తమ అధికారాన్ని స్థాపించిన డచ్‌వారు, 1610లో పులికాట్ వద్ద కొన్ని స్థావరాలను స్థాపించారు. నాగపట్నం, పున్నైకాయల్, పరంగిపేట్టై, కడలూరు (తిరుప్పాదిరి పులియూర్) మరియు దేవనాంపట్టణం అనునవి డచ్‌వారి ఇతర వలసరాజ్య కోటలు మరియు ఆస్తులు రూపొందియుండిన ప్రదేశాలగును.



డచ్ స్మశానవాటిక, పళవేర్కాడు (పులికాట్)

11th_History_Telugu_Medium_Unit_16.indd 300 28-02-2023 14:39:45

పళవేర్కాడు (పులికాట్) డచ్ తూర్పు ఇండియా కంపెనీ యొక్క చోళమండల తీర ప్రధాన కార్యాలయంగా ఉండినది. పళవేర్కాడు నుండి పాశ్చాత్య దేశములకు వజ్రాలు ఎగుమతి చేయబడినది. జాజికాయ, లవంగాలు మరియు జాపత్రి మొదలగునవి భారీ స్థాయిలో ఇక్కడి నుండి ఐరోపాకు పంపబడినది. డచ్‌వారు తూర్పుతీర ప్రాంతాలపై సైనిక నియంత్రణ సాధించుటకు ఒక తుపాకీ మందుగుండు కర్మాగారాన్ని ఏర్పాటు చేసారు.

డచ్‌వారిని గురించి ప్రజలకు అంతగా తెలియని ఒక వాస్తవం, వారు బానిస వ్యాపారంలో పాల్గొనడం. దీనికి పలు ఆధారాలు లభించాయి. బెంగాలు, తేంగాయపట్టణం మరియు కారైకల్ వంటి వలస స్థావరాల నుండి బానిసలను పళవేర్కాడుకు తీసుకొనివచ్చారు. డచ్‌వారు బానిసలను కొనడానికి, వారిని నౌకల్లో తరలించడానికి మద్రాసులో మధ్యవర్తులను నియమించారు. క్షామములు, కరువులు మరియు యుద్ధాల ఫలితంగా ఏర్పడిన ఆహారకొరత బానిస వ్యాపారానికి దారితీసినది.

లీడెన్ విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి. పరిశోధనా విద్యార్థి అయిన విల్ ఓ డిజ్క్ తన పరిశోధనా పత్రాలలో బంగాళాఖాతము నుండి డచ్‌వారి VOC నౌకలలో రవాణా చేయబడిన బానిస ప్రయాణీకుల జాబితా ఇవ్వబడింది. 1621 జూన్ నుండి 1665 నవంబర్ వరకు మొత్తం 26,885 మంది పురుషులు, మహిళలు మరియు పిల్లలు బానిసలుగా పంపబడిరి. వారిలో 1,379 మంది మరణించారు. "విజయనగర సామ్రాజ్య పతనం తరువాత తంజావూరు, మధురై మరియు సెంజి నాయక ప్రభుత్వాల హయాంలో ఏర్పడిన కరువు వంటి కారణాల వలన, చోళమండలంలో బానిసల ఎగుమతి పెరిగినది" అని ఆమె రచనల ద్వారా తెలియుచున్నది.

దీనికి తర్వాత బీజాపూర్ సైన్యం యొక్క దాడులు వలన సారవంతమైన తంజావూరు వ్యవసాయ భూములు నాశనం కావడంతో, ఎక్కువ మంది బానిసత్వంలోనికి నెట్టబడిరి. ఈ కాలం (1646)లో హెచ్చుతగ్గుగా 2118 మంది బానిసలుండగా, అందులో ఆదిరామపట్నం, తొండి మరియు కాయల్పట్టినం వంటి సముద్రతీర ప్రాంతాలకు చెందినవారే ఎక్కువగా ఉండిరి.

ఫ్రెంచివారు (The French)

భారతదేశంతో వ్యాపార సంబంధాలను ఏర్పర్చడానికి ఫ్రెంచివారు 1527లోనే ప్రయత్నించారు. పోర్చుగీస్ మరియు డచ్‌వారి సూచనల మేరకు ఫ్రెంచివారు 1664లో స్థాపించబడిన ఫ్రెంచ్ ఈస్ట్ ఇండియా కంపెనీ మూలంగా వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించారు. భారతదేశంలోని ఇతర ఐరోపా వ్యాపార కంపెనీల వలె వ్యక్తిగత వాణిజ్య సంస్థలుగా కాకుండా, ఫ్రెంచ్ వాణిజ్య సంస్థ 14వ లూయీ రాజు యొక్క ప్రణాళికగా అమరినది. అతని ఆర్థిక శాఖామంత్రి కోల్బర్ట్ ఫ్రెంచ్ ఈస్ట్ ఇండియా కంపెనీని స్థాపించడంలో కీలకపాత్ర పోషించారు. ఫ్రెంచ్‌వారి ప్రయత్నం ప్రభుత్వం యొక్క చొరవగా ఉండటంతో, ఇది సాధారణ ప్రజలను ఆకర్షించలేదు. దీనిని పన్ను వసూలుకు మరో మార్గంగానే ప్రజలు భావించారు.

మడగాస్కర్ మార్గంగా పాండిచ్చేరి

1602లో ఫ్రెంచ్ వ్యాపారులు ఆఫ్రికాలోని మడగాస్కర్‌కు వచ్చారు. మడగాస్కరును తమ వలసరాజ్య ప్రాంతంగా కలిగి ఉన్నప్పటికీ, వారు 1674లో ఒక చిన్న సముద్రతీర వాణిజ్య స్థావరం మినహా మిగిలిన ప్రాంతాలను వదిలివేయవలసి వచ్చింది. భారతదేశంలో ఉండిన ఒక ఫ్రెంచ్ ప్రతినిధి బెర్నియర్ 1666 సెప్టెంబర్ 4న ఔరంగజేబు నుండి అనుమతి (firman) పొంది, తమ మొదటి కర్మాగారమును 1668 డిసెంబర్‌లో డచ్‌వారి వ్యతిరేకతను మీరి సూరత్‌లో స్థాపించారు. ఒక సంవత్సరంలోనే ఫ్రెంచ్ మచిలీపట్నం వద్ద మరొక కర్మాగారమును స్థాపించింది.

ఈ కాలంలో కర్మాగారం (ఫ్యాక్టరీ) అనునది విదేశాలలో వారి యజమానుల కోసం వాణిజ్య ప్రతినిధులు నివసించిన, వ్యాపార లావాదేవీలను నిర్వహించు గిడ్డంగి లేదా కారకాలు ఉన్న ప్రదేశం అను అర్థమును కలిగినది.

భారతదేశంలో అడుగు పెట్టడానికి బలమైన స్థావరం ఉండాల్సిన అవసరాన్ని గ్రహించిన కోల్‌బర్ట్, జాకబ్ బ్లాంకెట్ డి లా హేయ్ నేతృత్వంలో భారతదేశానికి ఒక నౌకాదళాన్ని పంపినారు. ఫ్రెంచ్‌వారు 1672లో మైలాపూరులోని

11th_History_Telugu_Medium_Unit_16.indd 301 28-02-2023 14:39:45

శాంథోమ్ నుండి డచ్‌వారిని వెళ్ళగొట్టటలో సఫలీకృతులయ్యారు. డచ్‌వారికి విరుద్ధంగా బీజాపూర్ సుల్తాన్ యొక్క ప్రతినిధి, స్థానిక గవర్నర్ షేర్ ఖాన్ లోడి మద్దతును ఫ్రెంచ్‌వారు కోరారు. బీజాపూర్ యొక్క సాంప్రదాయ శత్రువు గోల్కొండ రాజుతో డచ్‌వారు స్నేహం చేసారు. ఫ్రెంచ్‌వారికి తగిన వలస స్థావరమని పాండిచ్చేరి(పుదుచ్చేరి)ని షేర్ ఖాన్ లోడి ఇచ్చెను. 1673లో పాండిచ్చేరి ఒక చిన్న మత్స్యకాం గ్రామంగా ఉండినది. మడగాస్కర్‌లో నాలుగు సంవత్సరాలు పనిచేసిన తర్వాత సూరత్ వచ్చిన ఫ్రాన్సిస్ మార్టిన్ పాండిచ్చేరి గవర్నర్ అయ్యారు. అతను భారతదేశంలో ఫ్రెంచ్ వలస స్థావరాలకు అధికారిక కేంద్రంగా పాండిచ్చేరిని మార్చారు.

"మేము వెళ్ళిన మార్గంలో గ్రామీణ ప్రాంతం (పాండిచ్చేరి శివార్లలో ఉన్న ప్రాంతం) బాగుగా సాగు చేయబడింది మరియు చాలా అందంగా ఉంది. వరి పంటలు సమృద్ధిగా కనబడింది. ఎక్కడ నీరు ఉందో అచ్చట ప్రత్తి పండించబడింది" –పాండిచ్చేరి ప్రకృతి దృశ్యం గురించి ఫ్రాన్సిస్ మార్టిన్ అతని దినచర్య పుస్తకంలో వ్రాసినది.

డచ్‌వారితో పోటీ మరియు యుద్ధాలు (Rivalry and Wars with the Dutch)

పాండిచ్చేరిని తమ వలస స్థావరంగా చేసుకొను ప్రయత్నంలో ఫ్రెంచ్‌వారు మిక్కిలి శ్రమ పడినారు. వీరు తమ ప్రధాన ప్రత్యర్థి అయిన డచ్‌వారిని ఎదుర్కొనవలసి ఉండినది. 1672 నుండి ఫ్రాన్స్ మరియు హాలండులు నిరంతరం యుద్ధాలు చేస్తూ ఉండినవి. భారతదేశంలో బెంగాల్ నుండి మరొక ఫ్రెంచ్ స్థావరమైన చంద్రనాగూరుకు వీరులు, డబ్బు మరియు ఆయుధాలను మళ్లించడంతో ఫ్రెంచ్‌వారికి వాటి కొరత ఉండినది. అందువల్ల 1693లో పాండిచ్చేరిని డచ్‌వారు సులభంగా పట్టుకోగలిగారు. పాండిచ్చేరి వరుసగా ఆరు సంవత్సరాలపాటు డచ్‌వారి కట్టుబాటులోనే ఉండినది. 1697లో రిస్విక్ ఒప్పందం ప్రకారం పాండిచ్చేరి ఫ్రెంచ్‌వారికి మరలా పునరుద్ధరించబడిననూ, 1699లో మాత్రమే వారికి అప్పగించబడినది. 1706లో ఫ్రాన్సిస్ మార్టిన్ మరణించేవరకు పాండిచ్చేరి గవర్నరుగా ఉండినారు.

ఫ్రెంచ్‌వారు 1725లో మాహేను, 1739లో కారైకాల్‌ను దక్కించుకున్నారు. బెంగాల్ ప్రాంతంలోని బాలసోర్, ఖాసిం బజార్ మరియు చంద్రనాగూరు ప్రాంతాలలో వలస స్థావరాలను స్థాపించి మరియు విస్తరించడంలో ఫ్రెంచ్‌వారు విజయం పొందినారు. పియరీ బెనాయిట్ డూమాస్ (1668–1745) పాండిచ్చేరి యొక్క మరొక సమర్థుడైన ఫ్రెంచ్ గవర్నరు అగును. అయినను, తమ కంటే చాలా బలంగా ఉన్న ఆంగ్లేయుల బెదిరింపులను ఫ్రెంచ్‌వారు ఎదుర్కోవలసి వచ్చింది. చివరికి వారు కష్టపడి సంపాదించిన మొత్తం సంపదను ఆంగ్లేయులకు ధారపోశారు. ఫ్రెంచ్‌వారి ప్రభావమును ఇప్పటికీ ప్రస్తుత పాండిచ్చేరి, మాహే, కారైకాల్ మరియు చంద్రనాగూరులలో చూడవచ్చును.

డేనియర్లు (The Danes)

డెన్మార్క్ మరియు నార్వే దేశాలు (1813 వరకు కలిసి ఉండినవి) భారతదేశం మరియు తమిళనాడులో వలస స్థావరాలను కలిగి ఉండినవి. తమిళనాడులో తరంగంబాడి (ట్రాంక్యూబార్), పశ్చిమ బెంగాల్‌లోని సెరాంపూర్ మరియు నికోబార్ ద్వీపాలు అనునవి భారతదేశంలో డేనియర్ల వలస స్థావరాలు అగును. 1616 మార్చి 17లో డెన్మార్క్ రాజు నాల్గవ క్రిస్టియన్ ఒక చార్టరును జారీ చేయడంతో డేనిష్ ఈస్ట్ ఇండియా కంపెనీని సృష్టించారు. డెన్మార్క్ వ్యాపారుల నుండి ఈ కంపెనీకి సానుకూల స్పందన రాలేదు. అడ్మిరల్ ఓవ్ గ్జెడ్డే 1618లో సిలోన్ మొదటి సముద్రయాత్రకు నాయకత్వం వహించారు. సిలోన్ వారితో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోడానికి డేనియర్లకు వీలుకాలేదు. డేనియర్లు నిరాశతో తిరిగి వెళ్ళుతున్న మార్గంలో కారైక్కాల్ వద్ద వారి ప్రధాన నౌక పోర్చుగీసువారిచే ముంచివేయబడినది. ఒంటరిగా చిక్కుకొన్న 13 మంది నావికులు మరియు వ్యాపార డైరెక్టర్ రాబర్ట్ క్రాప్పేను తంజావూరు నాయక పాలకుడి దగ్గరకు తీసుకువెళ్లారు. రాబర్ట్ క్రాప్పే తంజావూరు రాజుతో చర్చలు జరిపి, ఒక ఒప్పందం చేసుకొన్నాడు. 1620 నవంబర్ 20న సంతకం చేయబడిన ఒప్పందం ప్రకారం డేనియర్లు తరంగంబాడి (ట్రాంక్యూబారు) గ్రామమును మరియు అక్కడ ఒక కోటను నిర్మించడానికి హక్కును పొందినారు.

నిరంతర సముద్ర అలల ఉప్పెన వలన తరంగంబాడి వద్ద ఉన్న డేనియర్ల కోట, రోడ్లు మరియు

11th_History_Telugu_Medium_Unit_16.indd 302 28-02-2023 14:39:45

ఇళ్ళు నాశనమై రక్షణ రహితంగా ఉండినవి. ముప్పై సంవత్సరాల పాటు జరిగిన యుద్ధంలో ఎక్కువ ఆర్థిక నష్టం పొందినప్పటికీ, డేనియర్ల చేత మచిలిపట్నం వద్ద ఒక కర్మాగారాన్ని ఏర్పాటు చేయడానికి వీలైనది. బాలసోర్ మరియు పిప్లి (హూగ్లీ నది ప్రక్కన) వద్ద చిన్న వ్యాపార కేంద్రాలు స్థాపించబడ్డాయి. డెన్మార్క్‌లోని పెట్టుబడిదారులు డేనిష్ తూర్పు ఇండియా కంపెనీని రద్దు చేయాలనుకున్నారు. కానీ, కింగ్ క్రిస్టియన్ IV దీనిని ప్రతిఘటించారు. చివరికి 1648లో అతని మరణం తరువాత అతని కుమారుడు ఫ్రెడరిక్ ఈ సంస్థను రద్దు చేసారు.



తరంగంబాడి కోట

రెండవ డేనిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ 1696లో ప్రారంభించబడింది. డెన్మార్క్ మరియు తరంగంబాడి మధ్య వాణిజ్యం తిరిగి ప్రారంభమైంది. క్రొత్త వాణిజ్య కేంద్రాలు కూడా స్థాపించబడ్డాయి. తంజావూరు నాయక రాజు డేనియర్లకు తరంగంబాడి చుట్టూ మరో మూడు గ్రామాలను బహుమతిగా ఇచ్చారు. 1706 జూన్ 9న డెన్మార్క్ నుండి మొట్టమొదటిసారిగా ఇద్దరు మత ప్రబోధకులు వచ్చారు. డేనియర్లు 1755లో అండమాన్ మరియు నికోబార్ దీవులలో స్థిరపడ్డారు. కానీ, మలేరియా ముప్పు కారణంగా వారు 1848లో దానిని వదలిపెట్టారు. నెపోలియన్ యుద్ధాల సమయంలో బ్రిటిష్‌వారు డేనియన్ల ఆస్తులకు భారీ నష్టం కలిగించారు. 1839లో సెరాంపూర్ మరియు 1845లో ట్రాంక్యూబారు మరియు ఇతర డేనియన్ స్థావరాలు బ్రిటిష్‌వారికి అమ్మబడింది.

తమిళనాడులో డేనియర్లు

తరంగంబాడిలో నిర్మించబడిన డేనిష్ కోట ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉంది. మొట్టమొదటగా డెన్మార్క్ నుండి భారతదేశానికి వచ్చిన ఇద్దరు మత ప్రబోధకులు బార్తోలోమేయస్ జీగెన్‌బాల్గ్ మరియు హెన్రిచ్ ప్లూట్‌షా 1706 సెప్టెంబరులో ట్రాంక్యూబార్ చేరుకున్నారు. వారు మత ప్రచారం చేయటానికి ప్రారంభించారు. మొదటి పది నెలల్లోపు తమచేత మతమార్పిడి చేయబడిన వారికి బాప్టిజం బోధించారు. దీనిని స్థానిక డేనియన్ అధికారులు మరియు హిందువులు వ్యతిరేకించారు. 1707–08లో జీగెన్‌బాల్గ్ స్థానికుల మతమును మార్చడం ద్వారా తిరుగుబాటును ప్రోత్సహిస్తున్నాడని అభియోగం మోపబడి, అతనిని నాలుగు నెలలు జైలులో ఉంచారు. ది కోపెన్‌హాగన్ మిషనరీ సొసైటీ స్వదేశీ క్రిస్టియన్ చర్చిని ప్రోత్సహించాలనుకుంది. తదనుగుణంగా దాని మిషనరీలను సువార్తను బోధించమని మరియు ఇతర విషయాల గురించి బాధపడకూడదని ఆదేశించింది. అయితే, జీగెన్‌బాల్గ్ ఇతరుల సంక్షేమంలో అక్కర కలిగి ఉండటం అనునది మత బోధనలో అంతర్భాగమని వాదించాడు.



బార్తోలోమేయస్ జీగెన్‌బాల్గ్

జీగెన్‌బాల్గ్ ఒక ముద్రణశాలను స్థాపించాడు. తమిళ భాష మరియు భారతీయ మతాలు, సంస్కృతి గురించి అధ్యయనాలను ప్రచురించాడు. అతను భారతీయ భాషలలోనే మొదటిసారిగా 1715లో తమిళంలోకి క్రొత్త నిబంధనను (New Testament) అనువాదం చేసినాడు. అతను మరియు అతని సహచరులు 1718లో నిర్మించిన చర్చి భవనం నేటికీ వాడుకలో ఉంది. స్థానిక మతాధికారుల శిక్షణ కోసం ఒక శిక్షణ సంస్థను స్థాపించాడు. 1719 ఫిబ్రవరి 23న అతను మరణించు సమయానికి పూర్తి బైబిల్ యొక్క తమిళ అనువాదం మరియు జెనెసిస్ టు రూత్ (బైబిల్ కథల పుస్తకాల ప్రచురణలు), తమిళంలోనికి అనువదించబడిన పలు సంక్షిప్త రచనలు, రెండు చర్చి భవనాలు, శిక్షణ సంస్థ మరియు 250 బాప్టిజం క్రైస్తవులను పూర్తిగా వదలి వెళ్ళినాడు.

బ్రిటిషువారి ఆగమనం

ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ

లండనులోని లీడెన్‌హాల్ వీధి యొక్క సంపన్న వ్యాపారుల సమూహం, ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ తూర్పుదేశాలతో లాభదాయకమైన సుగంధ ద్రవ్యాల వ్యాపారంలో తాము కూడా వాటాను పొందడానికి క్వీన్ ఎలిజబెత్ I నుండి రాయల్ చార్టర్‌ను (హక్కు పత్రం) పొందారు. కంపెనీ ఒక గవర్నర్ నాయకత్వమున 24 మంది డైరెక్టర్‌లు

11th_History_Telugu_Medium_Unit_16.indd 303 28-02-2023 14:39:45



11th_History_Telugu_Medium_Unit_16.indd 304 28-02-2023 14:39:46

కలిగిన కోర్టుచే నిర్వహించబడినది. 1611లో, కింగ్ జేమ్స్ I , విలియం హాకిన్స్ ద్వారా మొఘల్ చక్రవర్తి జహంగీర్ నుండి భారతదేశంలో సాధారణ వాణిజ్యానికి అనుమతి పొందారు. ఆంగ్లేయులు సూరత్‌నందు కొన్ని వాణిజ్య హక్కులను పొందారు. గుజరాత్ వైస్రాయ్, ప్రిన్స్ ఖుర్రం ఆంగ్లేయులకు వాణిజ్య అధికారాలను మంజూరు చేసారు. కానీ, ఈ ప్రాంతంలో పోర్చుగీసువారు శక్తివంతమైన ప్రభావం కలిగి ఉండటంతో ఆంగ్లేయులకు స్వేచ్ఛగా ఉండుటకు వీలుకాలేదు.

1639లో చంద్రగిరి రాజు మద్రాసును తూర్పు ఇండియా కంపెనీకి ఇచ్చి అందులో కోటను నిర్మించడానికి అనుమతి ఇచ్చారు. దానికి సెయింట్ జార్జ్ కోట అని పేరు పెట్టారు. భారతదేశపు నేలలో తూర్పు ఇండియా కంపెనీ మొట్టమొదటిగా పొందిన భూభాగం ఇదియే. 1645లో, గోల్కొండ పాలకుడు మద్రాసులో కంపెనీ అధీనంలో ఉన్న భూభాగాలపై దండెత్తి నాశనం చేసినాడు. 1687లో ఔరంగజేబు గోల్కొండను జయించి, కంపెనీ భూభాగాలను మొఘల్ పరిపాలన క్రిందకు తెచ్చారు. కానీ, ఆంగ్లేయులకు గతంలో మంజూరు చేసిన హక్కులు కొనసాగించబడినది. తక్కువ కాలంలోపల మచిలీపట్నం బదులుగా కోరమాండల్ తీరం ఆంగ్లేయుల ప్రధాన కార్యాలయంగా మద్రాసు మారినది. కింగ్ రెండవ చార్లెస్ వరకట్నంగా పొందిన బొంబాయి దీవి 1668లో కంపెనీకి బదిలీ చేయబడినది. 1683 సం॥ చార్టరు ప్రకటన కంపెనీ తన సైనిక దళాలను పెంచుకోవడానికి మరియు అమెరికా, ఆఫ్రికాలోని దేశాలకు వ్యతిరేఖంగా యుద్ధాన్ని ప్రకటించుటకు లేదా శాంతి ఒప్పందాలను చేసుకొనుటకు హక్కును ఇచ్చినది. 1652 సంవత్సరంలో మద్రాస్ ఒక మాగాణం అయినది. 1655వ సంవత్సరంలో మాగాణ హోదా రద్దు చేయబడింది. 1684లో మద్రాసు తిరిగి మాగాణ అంతస్థును పొందినది. 1688 లో మద్రాసు నగర పురపాలక ప్రభుత్వం ఒక నగర అధ్యక్షుడిని, 10 మందితో కూడిన ఆలోచన బృందమును కలిగి ఉండినది. 1693లో కంపెనీకి మద్రాసు చుట్టుపక్కల మూడు గ్రామాలు, 1702లో మరో ఐదు గ్రామాలు మంజూరు చేయబడినవి.



చంద్రగిరి కోట

బెంగాలు (Bengal)

బెంగాలులో వ్యాపార హక్కులు పొందడానికి ఆంగ్లేయులకు దీర్ఘకాలిక పోరాటమైనది. షాజహాన్ రెండవ కుమారుడు మరియు బెంగాల్ గవర్నర్ అయిన షా సుజా నుండి వ్యాపార హక్కులు పొందారు. కానీ, వాటికి అధికారిక రాజాజ్ఞను పొందలేదు. బెంగాల్‌లో ఆంగ్లేయులు 1680లో మాత్రమే వ్యాపార హక్కులు పొందారు. ఆంగ్లేయులు వ్యాపార హక్కులలో స్థానిక అధికారులు జోక్యం చేసుకొన్న ఫలితంగా కంపెనీ మొఘలులకు ప్రతినిధిగా ఉన్న బెంగాల్ పాలకునిపై యుద్ధం ప్రకటించింది. 1690లో శాంతి పునరుద్ధరించబడింది. కంపెనీ దాని మొదటి వలస స్థావరాన్ని సుతనుతి అనే స్థలంలో స్థాపించెను. ఈ స్థలమే భవిష్యత్తులో కలకత్తాగా మారింది. 1696లో

నోరిస్ మిషన్: బ్రిటిష్ రాజు అయిన విలియం III 1698లో ఔరంగజేబును కలిసి మాట్లాడానికి సర్ విలియం నోరిస్‌ను పంపినారు. భారతదేశంలోని ఆంగ్ల స్థావరాలపై పూర్తి అధికార హక్కులను పొందడం, అప్పటికే ఉన్న అధికారాలను నిర్ధారించడం మరియు వారి వ్యాపార హక్కులను మరింత విస్తరించడం ఈ సమావేశం యొక్క ఉద్దేశాలుగా ఉండినవి. కానీ, ఈ అభ్యర్థనలు 1714-1717 సంవత్సరాలలో సుర్మాన్ ఆధ్వర్యంలో ఒక దూత బృందం మొఘల్ చక్రవర్తి ఫరూఖ్సియార్‌తో సమావేశమైన తర్వాత మాత్రమే అంగీకరించబడింది. సుర్మాన్ దూత బృందం ఫిర్మాన్ (వ్యాపార హక్కులకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తరువులు)ను ఫరూఖ్సియార్ నుండి పొందినారు. ఈ ఉత్తరువులు గుజరాత్, హైదరాబాదు మరియు బెంగాల్ స్థానిక పాలకుల పేరిట ఇవ్వబడి ఉండినవి.

11th_History_Telugu_Medium_Unit_16.indd 305 28-02-2023 14:39:46

అచ్చట బలవర్ధకమైన కర్మాగారం (కోట) కట్టబడినది. కోటను ఫోర్ట్ విలియం అని పిలిచేవారు. 1698లో సుతనుతి, కాలికట మరియు గోవింద్‌పూర్ అను మూడు గ్రామాలపై జమీందారీ హక్కులను కంపెనీ పొందింది. దీనికి ప్రతిఫలంగా సంవత్సరానికి 1200 రూపాయలు చెల్లించినది. కలకత్తాలో కట్టబడిన ఫోర్ట్ విలియం కోట 1770లో కలకత్తా మాగాణం యొక్క ప్రధాన కార్యాలయం అయినది.

కర్ణాటక యుద్ధాలు (The Carnatic Wars)

ఆంగ్లేయులు వారి ఆధిపత్యం స్థాపించడానికి 1746–1763 సంవత్సరాలలో ఫ్రెంచ్‌వారితో మూడు యుద్ధాలను చేసినారు. చరిత్రకారులు ఈ యుద్ధాలను కర్ణాటక యుద్ధాలు అని గుర్తిస్తున్నారు.

NDE19

కర్ణాటక ప్రాంతం దక్షిణ భారతదేశంలో ఉన్న తూర్పు కనుమలు మరియు కోరమాండల్ తీర ప్రాంతం మధ్యన ఉన్నది. ఈ ప్రాంతం నేటి తమిళనాడు, తూర్పు కర్ణాటక, ఈశాన్య కేరళ మరియు దక్షిణ ఆంధ్రప్రదేశములతో కూడుకొన్నది.

మొదటి కర్ణాటక యుద్ధం: 1746-1748

ఐరోపాలో జరిగిన ఆస్ట్రియన్ వారసత్వ యుద్ధం మరియు ఏడు సంవత్సరాల (సప్త వర్ష) యుద్ధం యొక్క పరిణామాలు భారతదేశంలో కూడా ప్రతిఫలించాయి. ఆస్ట్రియన్ పాలకుడు ఆరవ చార్లెస్ 1740లో మరణించాడు. అతని తర్వాత అతని కుమార్తె మరియా థెరిసా పదవిని చేపట్టినది. ఆమె వారసత్వానికి ఫ్రాన్స్ మద్దతు ఇవ్వకుండా, ఫ్రెంచ్ మరియు జర్మన్ భాషలు మాట్లాడే బవేరియా, సాక్సోనీ మరియు స్పెయిన్ వంటి ఆస్ట్రియా సరిహద్దు భూభాగాల ప్రజలతో మరియా థెరిసాకు వ్యతిరేఖంగా చేతులు కలిపెను. రెండవ ఫ్రెడరిక్ (ప్రష్యా యొక్క గొప్ప ఫ్రెడరిక్ అని గుర్తించబడినవారు) రాజకీయ పరిస్థితిని తనకు అనుకూలం చేసుకొని, ఫ్రాన్స్ సహాయంతో ఆస్ట్రియా మాగాణంలో ఒక భాగమైన శైలీసియాపై దాడి చేసి, చేపట్టెను. ఈ సమస్యలో ఇంగ్లాండ్ ఫ్రాన్సుకు వ్యతిరేకంగాను, ఆస్ట్రియాకు మద్దతుగాను ఉండినది. ఐరోపాలో బ్రిటన్ మరియు ఫ్రాన్సులకు మధ్య జరిగిన యుద్ధాలు కూడా ఉత్తర అమెరికా మరియు భారతదేశాల్లో వారి వలస స్థావరాల ఆధిపత్య ఘర్షణలకు దారితీసింది.

యుద్ధం ప్రారంభమైనప్పుడు పాండిచ్చేరి క్రొత్త గవర్నర్ డూప్లెక్స్ మద్రాస్ గవర్నర్ మోర్సుకు తటస్థంగా ఉండమని విజ్ఞప్తి చేశారు. కానీ, నౌకాధిపతి బార్నెట్ నాయకత్వంలో బ్రిటిష్ నౌకాదళ బృందము కొన్ని ఫ్రెంచ్ దళాలతో పాటు భారతీయ వస్తువులను స్వాధీనం చేసుకొని, పరిస్థితిని తలక్రిందులు చేసెను. ఈ సంఘటనతో విభ్రాంతి చెందిన డూప్లెక్స్ ఆంగ్లేయులతో యుద్ధాన్ని నివారించడానికి తనకు సహాయం చేయమని కర్ణాటక నవాబు అన్వర్-ఉద్-దిన్‌కు విజ్ఞప్తి చేశారు. కొంతకాలం ప్రశాంతత నెలకొన్నది.

ఇంతలో డూప్లెక్స్ ఫ్రెంచ్ ద్వీపం యొక్క గవర్నర్ అయిన లా బౌర్డోనాయిసును సంప్రదించాడు. అతను తన ఎనిమిది యుద్ధనౌకలతో భారత సముద్రజలాల్లోకి ప్రవేశించాడు. ఆంగ్లేయుల నౌకాదళ బృందమునకు నాయకత్వం వహించిన పీటన్ తన నాలుగు నౌకలతో ఫ్రెంచ్ యుద్ధనౌకలను అడ్డగించారు. 1746 జూలై 6న జరిగిన యుద్ధంలో పీటన్ యుద్ధ తిరోన్ముఖుడై, బ్రిటన్ నుండి మరికొన్ని నౌకలను ఆశించి కలకత్తా హూగ్లీ తీరానికి తిరిగి వెళ్ళాడు.


డూప్లెక్స్

మద్రాసు పతనం (Fall of Madras)

ఫ్రెంచ్ సైనికదళాలు 1746 సెప్టెంబర్ 15 న మద్రాసును స్వాధీనం చేసుకొని, మద్రాస్ గవర్నర్ మోర్సును లొంగిపోవాలని కోరింది. కానీ, అతను ఆర్కాటు నవాబు అన్వర్-ఉద్-దిన్ సహాయమును అడిగినాడు. డూప్లెక్స్ తెలివిగా బ్రిటీష్ వారి నుండి మద్రాసును చేపట్టి నవాబునకే అప్పగిస్తానని చెప్పి అతనిని సమాధానపరిచాడు. 1746 సెప్టెంబర్ 21న ఆంగ్లేయులు మద్రాసును విడచివెళ్లారు. కానీ, ఇంతకు మునుపు వాగ్దానం చేసినట్లు మద్రాసును తనకి అప్పగించమని కర్ణాటక నవాబు అడిగినప్పుడు, ఫ్రెంచ్ గవర్నర్ తిరస్కరించాడు. దీని వలన నవాబు తన కొడుకు మహఫుజ్ ఖాన్ ఆధ్వర్యంలో 10,000

11th_History_Telugu_Medium_Unit_16.indd 306 28-02-2023 14:39:46

మంది వీరులు కలిగిన ఒక సైనిక దళమును మద్రాసుకు పంపించెను.

శాంథోమ్ మరియు అడయార్ యుద్ధం (The Battle of San Thome and Adyar)

నవాబ్ బలగాలు సెయింట్ జార్జ్ కోటను దిగ్బంధించాయి. అయితే, ఫ్రెంచ్ దళాలు నవాబ్ బలగాలను శాంథోముకు తరిమికొట్టాయి. ఫ్రెంచివారు ఉపబలగాలను అందుకొన్నారు. ఫ్రెంచివారి పురోగతిని అడయార్ నది ఒడ్డున ఆపడానికి మహఫుజ్ ఖాన్ ప్రయత్నించారు. కానీ ఫ్రెంచి దళాలు శ్రమపడి నీటిని దాటి నవాబ్ దళాలపై తీవ్రమైన దాడి చేసింది. ఫలితంగా నవాబ్ దళాలు భారీ నష్టానికి గురైనది.

దీని తర్వాత డూప్లెక్స్ ఆంగ్లేయుల అధీనంలోని కడలూరు వద్ద ఉన్న సెయింట్ డేవిడ్ కోటపై దృష్టి మరల్చెను. ఆంగ్లేయులు ఆర్కాట్ నవాబ్ సహాయంతో ఫ్రెంచిలకు కోల్పోయిన స్థలాలను తిరిగి పొందటానికి ప్రయత్నించారు. కానీ, డూప్లెక్స్ మరల ఒక రాజకీయ దౌత్య ఆట ఆడారు. అతను ఒక వారంపాటు సెయింట్ జార్జ్ కోటపై నవాబు జెండాను ఎగురవేసిన తర్వాత ఆంగ్లేయులకు కోటను అప్పగించేస్తామని నవాబుకు వాగ్దానం చేసాడు. ఇంకనూ ఫ్రెంచివారు నవాబునకు రూ. 40,000/- విలువ కలిగిన బహుమతులను ఇచ్చి, బ్రిటిష్‌వారు ప్రతిపాదించిన సహాయమును ఉపసంహరించుకునేలా చేశాయి. ఇంతలో బ్రిటిష్ దళాలు నౌకాధిపతి రియర్-అడ్మిరల్ బోస్కోవెన్ ఆధ్వర్యంలో పాండిచ్చేరిని చేపట్టడానికి రెండు ప్రయత్నాలు చేసారు. ఈ రెండు ప్రయత్నాలు కూడా విఫలమైనవి. ఈ స్థితిలో 1748లో ఐరోపాలో ఫ్రాన్స్ మరియు ఇంగ్లండు ఐక్స్ లా చాపెల్ ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం భారతదేశంలో బ్రిటిష్ మరియు ఫ్రెంచివారు తమ కలహాలను ముగించుకొన్నారు. ఫ్రెంచివారు ఆంగ్లేయులకు మద్రాసును తిరిగి ఇవ్వడం దానికి బదులుగా ఉత్తర అమెరికాలోని లూయిస్‌బర్గును ఫ్రెంచివారికి ఇవ్వడమని అంగీకరించబడినది.

రెండవ కర్ణాటక యుద్ధం: 1749-1754

ఐరోపాలో బ్రిటిష్ మరియు ఫ్రెంచ్‌వారి మధ్య శాంతి నెలకొన్నది. కానీ, భారతదేశంలో ఈ రెండు వలస రాజ్యాలు ప్రశాంతంగా ఉండటానికి

ఆనందరంగం పిళ్ళై దినచర్య పుస్తకం

ఆనందరంగం (1709-1761) నాటి కాలంలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ వ్యాపారి తిరువేంగడం పిళ్ళైకి కుమారుడిగా జన్మించారు. అతని తండ్రి మరణం తరువాత ఫ్రెంచ్ గవర్నర్లు డుమాస్ మరియు డూప్లెక్స్ ఆదరణతో పాండిచ్చేరిలో గొప్ప వ్యాపారి అయ్యాడు. డూప్లెక్స్ అతన్ని ముఖ్య దుబాషి (రెండు భాషలు తెలిసినవాడు)గాను మరియు ముఖ్య వ్యాపార ప్రతినిధిగాను (1746) నియమించారు. ఇది అతనిని పాండిచ్చేరిలో గణనీయమైన రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తిగా మార్చినది. కానీ, అతని నిజమైన కీర్తి తమిళంలో వ్రాసిన అనేక అంశాలతో కూడిన అతని యొక్క దినచర్య పుస్తకాల మూలంగా వచ్చినది. అతని దినచర్య పుస్తకం 1736 నుండి 1760 కాలం వరకు ముఖ్యంగా డూప్లెక్స్ గవర్నరుగా ఉండిన కాలంలోని చరిత్రకు మిక్కిలి విలువైన ఆధారం. అది సమకాలీన సంఘటనలపై ఆనందరంగం యొక్క దృష్టికి,అభిప్రాయాల ముద్రలకు ఆలవాలం.

వీలుకాలేదు. స్వదేశీ రాజులను ఒకరికి వ్యతిరేకంగా మరొకరిని ఉసిగొల్పినారు. హైదరాబాద్ మరియు ఆర్కాటు ప్రభుత్వాలలో ఏర్పడిన వారసత్వ యుద్ధాలలో పాల్గొనడం ద్వారా డూప్లెక్స్ ఫ్రెంచ్ ప్రభావమును మెరుగుపరచాలనుకున్నాడు.

హైదరాబాద్ నిజాం అసఫ్ జా 1748లో మరణించారు. అతని యొక్క మనవడు ముజ్జాఫర్ జంగ్ తర్వాత నిజాం కావడానికి డూప్లెక్స్ మద్దతు తెలిపెను. కర్ణాటకలో అతను చందా సాహిబ్‌ను ఆదరించెను. ఆర్కాట్ నవాబ్, నిజాం మరియు ఫ్రెంచివారి మధ్య త్రిపక్ష కూటమి ఏర్పడినది.



ఆర్కాటు నవాబు మహమ్మద్ అలీ

మిక్కిలి విలువ కలిగిన మద్రాసును కోల్పోయిన తరువాత సెయింట్ డేవిడ్ కోట మాత్రమే ఆంగ్లేయుల

11th_History_Telugu_Medium_Unit_16.indd 307 28-02-2023 14:39:46

నియంత్రణలో ఉండినది. ఫ్రెంచివారి ఆధిపత్యాన్ని తగ్గించడానికి ఆంగ్లేయులు హైదరాబాద్ నిజాం సింహాసనమునకు ప్రత్యర్థి అభ్యర్థులు అయిన నజీర్ జంగ్‌ను, కర్ణాటక ప్రాంతంనందు 1749 లో జరిగిన ఆంబూర్ యుద్ధంలో అన్వర్-ఉద్-దిన్ చంపబడిన తర్వాత మహమ్మద్ అలీని ఆదరించారు.

ఆంబూర్ యుద్ధం (1749)

హైదరాబాద్ నిజాం వారసత్వ పోటీదారు ముజాఫర్ జంగ్ మరియు కర్ణాటక నవాబు వారసత్వ పోటీదారు చందా సాహిబ్‌లు క్రమశిక్షణ కలిగిన ఫ్రెంచ్ సైనికదళం సహాయంతో నిజాం మరియు అన్వర్-ఉద్-దిన్ దళాలపై దాడిచేసి భారీ ప్రాణ నష్టమును ఏర్పరచారు. యుద్ధంలో అన్వర్-ఉద్-దిన్ చంపబడ్డాడు. చందా సాహిబ్ నవాబుగా ఆర్కాట్‌లోకి ప్రవేశించాడు. ఇదే సమయంలో అన్వర్-ఉద్-దిన్ కుమారుడు మహమ్మద్ అలీ తిరుచ్చిరాపల్లికి తప్పించుకొని వెళ్ళాడు.

ఆంబూరు యుద్ధం తరువాత ఫ్రెంచ్ సైనికదళాలు దక్కనులోకి ప్రవేశించాయి. ఫ్రెంచ్ సైన్యం చేత నజీర్ జంగ్ చంపబడ్డారు. ఫ్రెంచివారు 1750 డిసెంబరులో ముజాఫర్ జంగ్‌ను హైదరాబాద్ నిజాంగా చేశారు. ఫ్రెంచ్ సామ్రాజ్యమును స్థాపించవలెనన్న డూప్లెక్స్ కల కొద్దికాలంలోనే నిజమయ్యేటట్లు ఉండెను. కానీ, డూప్లెక్స్ నిజాం మరియు ఆర్కాటు నవాబ్ నుండి భారీ డబ్బు మరియు భూభాగాలను పొందెను. ముజాఫర్ జంగ్‌కు ఫ్రెంచ్ రక్షణ అవసరమైనప్పుడు డూప్లెక్స్ ఫ్రెంచ్ జనరల్ అయిన బుస్సీతో ఎక్కువ సైనిక వీరులను పంపించారు. కానీ, ముజాఫర్ జంగ్ ఎక్కువ కాలం జీవించలేదు. నజీర్ జంగ్‌ను చంపిన అదే వ్యక్తులు ముజాఫర్ జంగ్‌ను చంపారు. తక్షణమే బుస్సీ నిజాం సింహాసనంపై నజీర్ జంగ్ సోదరుడు సలాబాట్ జంగ్‌ను కుర్చోబెట్టారు. కాలక్రమంలో బ్రిటిషు వారి ప్రభావాన్ని తగ్గించడానికి (అన్వర్-ఉద్-దిన్ చంపబడిన తరువాత తిరుచ్చిరాపల్లికి పారిపోయిన) మహమ్మద్ అలీని ఖైదు చేయాలని, ఫ్రెంచ్ మరియు నిజాం వారి సహాయంతో తిరుచ్చిరాపల్లిని చేపట్టాలని చందా సాహిబ్ నిర్ణయించుకున్నారు.



రాబర్ట్ క్లైవ్ 1725 సెప్టెంబరు 29న జన్మించారు. అతనికి విద్యాభ్యాసంలో ఆసక్తి లేదు. చదువులో అనాసక్తి మరియు క్రమశిక్షణ లేకపోవడం వలన మూడు పాఠశాలలు నుండి బహిష్కరించబడినాడు. ఇంకనూ జగడాలతో అపఖ్యాతిని పెంచుకొన్నాడు. క్లైవ్ ప్రవర్తన ద్వారా విసుగు చెందిన అతని తండ్రి అతనిని తూర్పు ఇండియా కంపెనీలో దస్తావేజులు వ్రాయు ఉద్యోగంలో అమర్చి మద్రాసుకు పంపాడు. తర్వాత క్లైవ్ సెయింట్ డేవిడ్ కోట గవర్నర్‌గా పదోన్నతి పొందాడు. కర్ణాటక యుద్ధాలు మరియు ట్రిచినోపోలీ ముట్టడిలో పాల్గొన్నాడు. మొదటిసారి గవర్నర్‌గా (1755-1760) ఉండినప్పుడు అతను బెంగాల్ ప్లాస్సీ యుద్ధంలో విజయం సాధించి, దాని మూలంగా భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్య స్థాపనకు పునాది వేసినాడు. క్లైవ్ తన గవర్నర్ పదవిని తీసుకోవటానికి మరియు ఓడిపోయిన మొఘల్ చక్రవర్తి నుండి దివానీ హక్కులను దక్కించుకోవడానికి 1765లో భారతదేశానికి తిరిగి వచ్చాడు. రెండవసారి గవర్నర్‌గా (1764-1767) ఉండినప్పుడు బక్సార్ యుద్ధంలో విజయం సాధించి, బెంగాలునందు బ్రిటిష్ సామ్రాజ్యమును బలోపేతం చేసారు. క్లైవ్ భారతదేశాన్ని విడిచిపెట్టి వెళ్ళునప్పుడు భారీ ధనవంతుడుగా వెళ్ళినాడు. అతని వ్యక్తిగత సంపదగా 234,000 పౌండ్లు ఉండినవి. అది కాకుండా బెంగాల్‌లోని అతని జాగీర్ మూలంగా 27,000 పౌండ్లు వార్షిక అద్దె ఆదాయంగా పొందినాడు. అతను ఇంగ్లాండ్ తిరిగి వెళ్లినప్పుడు తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై పార్లమెంటరీ విచారణను ఎదుర్కొన్నాడు. అయితే, క్లైవ్ తనమీద ఉన్న అవినీతి ఆరోపణల నుండి బయటపడినప్పటికీ, ఆత్మహత్య చేసుకున్నాడు.

రెండవ కర్ణాటక యుద్ధంలో క్లైవ్

చందా సాహిబ్ సహాయంతో తిరుచ్చిరాపల్లిని చేపట్టాలని డూప్లెక్స్ కూడా ప్రతిజ్ఞ చేసియుండెను. చందా సాహిబ్ యొక్క సైనిక దళాలతో 900 మంది ఫ్రెంచి సైనికులు చేరారు. మహమ్మద్

11th_History_Telugu_Medium_Unit_16.indd 308 28-02-2023 14:39:46

అలీ 5000 మంది సైనికవీరులను తనకు సహాయంగా 600 మంది ఆంగ్లేయ సైనికవీరులను మాత్రమే కలిగి ఉండెను. రాబర్ట్ క్లైవ్ ఆలోచన చరిత్ర గమనాన్ని మార్చింది. ఫ్రెంచివారు మరియు నవాబు తిరుచ్చిరాపల్లి ముట్టడిలో తీవ్రంగా దృష్టి కేంద్రీకరించినప్పుడు, ఆర్కాట్ మీద తక్షణదాడులు చేపట్టవలెనన్న మెరుపు ఆలోచనను రాబర్ట్ క్లైవ్ సూచించారు.

రాబర్ట్ క్లైవ్ 1752 ఆగష్టు 26న సెయింట్ డేవిడ్ కోట నుండి 200 మంది ఆంగ్లేయ మరియు 300 మంది భారత సైనిక వీరులతో బయలుదేరినారు. ఎదురు చూచిన విధంగా చిన్న భూభాగాలకు చెందిన చాలా మంది పాలకుల సహాయాలను పొందినాడు. మైసూరు మరియు తంజావూరు పాలకరాజులు మహమ్మద్ అలీని ఆదరించారు. తక్షణమే చందా సాహిబ్ తన కుమారుడు రాజా సాహిబ్ ఆధ్వర్యంలో 3000 మంది సైనికవీరులను ఆర్కాటుకు పంపించాడు. 1752 ఆగస్టు 31న ఆర్కాట్‌ను స్వాధీనం చేసుకొన్న క్లైవ్, రాజా సాహిబ్ యొక్క 53 రోజుల ముట్టడిని విజయవంతంగా తట్టుకోగలిగాడు. రాజా సాహిబుకు యుద్ధంలో పాండిచ్చేరిలోని ఫ్రాన్సువారు సహాయపడినారు.

ఆరణి యుద్ధంలో ఆంగ్లేయులు మరియు మరాఠా పాలకుడు మురారిరావు తమ కంటే అధిక సంఖ్యలో ఉండిన ఫ్రెంచి మరియు ఆర్కాట్ నవాబ్ దళాలను ఎదుర్కొన్నారు. క్రమంగా జరిగిన అనేక యుద్ధాలలో ముఖ్యంగా కావేరిపాక్కం వద్ద జరిగిన యుద్ధంలో చందా సాహిబ్‌ను బంధించి ఉరితీశారు. ఆశ్చర్యకరంగా మహమ్మద్ అలీ కర్ణాటక ప్రాంతపు వివాదాస్పద పాలకుడు అయ్యాడు. ఐరోపాలో బ్రిటన్ మరియు ఫ్రాన్సులు ఏ యుద్ధంలోనూ పాల్గొనని స్థితిలో, భారతదేశంలో వారి కంపెనీలు పోరాడుతున్న విధానాన్ని ఆమోదించలేదు. ఫ్రెంచ్ ప్రభుత్వం గవర్నర్ డూప్లెక్స్‌ను వెనుకకు రప్పించుకొన్నది. 1755లో ఫ్రెంచివారు ఆంగ్లేయులతో పాండిచ్చేరి ఒప్పందంపై సంతకం చేశారు. భారతీయుల స్థానిక తగాదాల్లో జోక్యం చేసుకోకూడదని ఇరు దేశాలు అంగీకరించాయి. ఈ ఒప్పందం భారతదేశంలో వీరిద్దరి ప్రాదేశిక ఆస్తులను స్పష్టంగా నిర్వచించింది. ఈ పరిస్థితి దాదాపు రెండు శతాబ్దాలు అనగా భారతదేశం స్వాతంత్ర్యం పొందువరకు ఆచరణలో ఉండినది.

మూడవ కర్ణాటక యుద్ధం: 1756-1763

ఐరోపానందు 1756లో జరిగిన ఏడు సంవత్సరాల యుద్ధం (1756-1763) యొక్కఫలితమే మూడవ కర్ణాటక యుద్ధం అగును. ప్రపంచమంతటా జరిగిన ఈ సంఘర్షణల్లో ముఖ్య ప్రత్యర్థులు అయిన బ్రిటన్ మరియు ఫ్రాన్సులు పోరాడాయి. ఈ యుద్ధం ఉత్తర అమెరికాలో (అమెరికన్ స్వాతంత్ర్య యుద్ధంగా ముగిసినది), పశ్చిమ ఆఫ్రికాలో (ఇది తరువాత ఫ్రెంచ్ పశ్చిమ ఆఫ్రికా అయింది) జరిగినది. భారతదేశంలో ఇది మూడవ కర్ణాటక యుద్ధంగా రూపొందినది. మన దృష్టిని మూడవ కర్ణాటక యుద్ధానికి మళ్లించే ముందు ఈ సమయంలో బెంగాల్‌లో ఏమి జరిగినదో చూద్దాం.

ప్లాసీ యుద్ధం (1757)

బెంగాల్ అంతర్గత వాణిజ్యంలో పాల్గొనడం ద్వారా నవాబుకు చెల్లించవలసిన పన్నును చెల్లించకుండా, తూర్పు ఇండియా కంపెనీ మొఘల్ చక్రవర్తి మంజూరు చేసిన వాణిజ్య అనుమతులను (దస్తక్స్) దుర్వినియోగం చేసింది. దీనితోబాటు బెంగాల్ నవాబ్ సిరాజ్-ఉద్-దౌలాతో శత్రుత్వం కలిగిన అతని సోదరి కుమారుడికి కంపెనీ ఆశ్రయం ఇచ్చింది. తన మేనల్లుడిని తనకు అప్పగించాలనెడి నవాబ్ కోరికను కంపెనీ నిరాకరించింది. దీనివలన నవాబు సెయింట్ విలియం కోటను చేపట్టి ఆంగ్లేయులను చెరసాలలో ఉంచినాడు. విలియం కోటలోని ఆంగ్లేయ అధికారుల సమస్యలను



నవాబ్ సిరాజ్-ఉద్ దౌలా

బెంగాల్ నవాబుచే ఖైదు చేయబడిన 146 మంది ఐరోపీయులును 18 × 15 అడుగులు కొలత గల గదిలో ఉంచారని, వారిలో 23 మంది ఖైదీలు తప్ప మిగతావారు ఊపిరి ఆడకుండా మరణించారని ఆరోపించబడినది. " కలకత్తా యొక్క చీకటిగది దుర్ఘటన " అని బ్రిటిష్ పత్రాల్లో పేర్కొనబడిన ఈ సంఘటన యొక్క నిజానిజాలను గురించి చరిత్రకారులలో పలు చర్చలు జరిగినవి.

11th_History_Telugu_Medium_Unit_16.indd 309 28-02-2023 14:39:46

పరిష్కరించుటకు సెయింట్ జార్జ్ కోటనుండి వాట్సన్ ఆధ్వర్యంలో ఒక బలమైన సైనికదళమును రాబర్ట్ క్లైవ్ పంపించారు. దీని తరువాత జరిగిన యుద్ధం చరిత్రకారులచే ప్లాసీ యుద్ధం అని పిలువబడినది.

ప్లాసీ యుద్ధం వ్యాపార సంస్థగా ఉండిన ఆంగ్లేయ తూర్పు ఇండియా వ్యాపార సంస్థను బెంగాల్ మీద సార్వభౌమాధికారం కలిగిన రాజకీయ శక్తిగా మార్చినది. ఆంగ్లేయులు పొందిన వ్యాపార అధికారాలు దీనిని ధృవీకరించింది. సిరాజ్-ఉద్-దౌలాకు బదులుగా వారికి ద్రోహం చేసిన మీర్ జాఫరు బెంగాల్ నవాబుగా చేయబడెను. తమ యొక్క సైనిక దళాలను నిర్వహించడానికి కంపెనీకి తగినంత భూమి ఇవ్వబడింది. కంపెనీ యొక్క అధికారిని తన సభలో ఉంచుకోవడానికి మీర్ జాఫర్ అంగీకరించారు. తర్వాత మీర్ జాఫరుకు బదులుగా మీర్ ఖాసిమ్ నవాబుగా చేయబడెను. ఇతను తన స్వాతంత్ర్యాన్ని నొక్కి చెప్పడానికి చేసిన ప్రయత్నాలను కంపెనీ అధికారులు ఇష్టపడలేదు.

బక్సార్ యుద్ధం (1764)

బెంగాల్ నుండి పారిపోయిన మీర్ ఖాసిం మొఘల్ చక్రవర్తి రెండవ షా ఆలం, మరియు అయోధ్య (అవధ్) నవాబు సుజా- ఉద్-దౌలాతో పొత్తు పెట్టుకున్నాడు. తమ అంతర్గత వ్యవహారాలలో కూడా కంపెనీ జోక్యం చేసుకోవడంతో వారుకూడా అసంతృప్తిగా ఉండిరి. ఈ త్రిమూర్తులు ఆంగ్లేయ తూర్పు ఇండియా వ్యాపార సంస్థకు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించారు. 1764 లో బక్సార్ అనుచోట జరిగిన యుద్ధంలో ఈ త్రిమూర్తులు వీరావేశంతో పోరాడినారు. తూర్పు ఇండియా వ్యాపార సంస్థ సైనికదళాలు నవీన ఆయుధాలు కలిగి ఉన్నందువలన, వారు యుద్ధంలో విజయం సాధించారు. బక్సార్ యుద్ధంలో ఆంగ్లేయులు సాధించిన విజయం అలహాబాద్ ఒప్పందంపై సంతకం చేయడానికి దారితీసింది. రాబర్ట్ క్లైవ్ మరియు రెండవ షా ఆలం అలహాబాద్ (1765) ఒప్పందంలో సంతకాలు చేసారు. ఈ ఒప్పందం ద్వారా కంపెనీ బెంగాల్, బీహారు మరియు ఒరిస్సా ప్రాంతాలందు దివానీ హక్కులను (భూకందాయ పన్ను వసూలు చేయు హక్కు) పొందినది. బెంగాల్‌లోని బుర్ద్వాన్, చిట్టగాంగ్ మరియు మిడ్నాపూర్ అను మూడు జిల్లాలను, కలకత్తా సార్వభౌమాధికారంను పొందినది. బ్రిటిష్‌వారు వాస్తవంగా బెంగాల్ యొక్క పాలకులయ్యారు.

మూడవ కర్ణాటక యుద్ధం యొక్క వ్యాప్తి

ఐరోపాలో ఏడు సంవత్సరాల యుద్ధం వ్యాప్తి కావడంతో బెంగాల్‌లోని ఫ్రెంచి స్థావరం చంద్రనాగూరును క్లైవ్ స్వాధీనం చేసుకొన్నాడు. ఇంతటితో బెంగాల్‌లో ఫ్రెంచివారి ప్రభావం ముగిసింది. కానీ, వారు దక్షిణాదిలో తమ ప్రభావమును నిలుపుకొన్నారు. ఫ్రెంచి ప్రభుత్వం కౌంట్ డి లాలీని భారతదేశంలోని ఫ్రెంచ్ దళాలకు ముఖ్య దళపతిగా నియమించింది. ఆంగ్లేయులు బెంగాల్‌లో తమ దృష్టిని కేంద్రికరించడంతో, లాలీ కొన్ని రోజుల ముట్టడి తర్వాత సెయింట్ డేవిడ్ కోటను చేపట్టినాడు. తదుపరి తంజావూరును ముట్టడించాడు. ఫ్రెంచ్‌వారు తంజావూరు రాజు నుండి డబ్బును ఎదురు చూచారు. కానీ, అతను ఇవ్వడానికి వీలుకాలేదు. పాండిచ్చేరిపై ఆంగ్లేయ సైనికదళాలు దాడిచేయు ముప్పు ఉన్నందున, ఒక పైసా కూడా లాభం లేని తంజావూరు ముట్టడిని విడచిపెట్టారు. ఒకవేళ పాండిచ్చేరి ఆంగ్లేయ సైనికదళాలచే దాడి చేయబడినచో, తనకు సహాయంగా ఉండటానికి లాలీ హైదరాబాద్ నుండి బుస్సీని రావాలని పిలిచాడు. బుస్సీ హైదరాబాదును వదలి లాలీ దగ్గరకు చేరాడు. ఈ మధ్యలో దక్కన్ రాజకీయ పరిస్థితులలో త్వరితగతిన మార్పులు జరిగాయి. ఫ్రెంచ్‌వారు రాజమండ్రి (1758) మరియు మచిలీపట్టణం (1758) రెండింటినీ కోల్పోయారు. హైదరాబాద్‌కు చెందిన నిజాం సలాబత్ జంగ్ యుద్ధం చేయకుండా ఆంగ్లేయులతో ఒప్పందం చేసుకొన్నాడు. గతంలో నిజాం ఫ్రెంచివారికి ఇచ్చిన మచిలీపట్టణం మరియు ఉత్తర సర్కారు ప్రాంతాలను ఆంగ్లేయులకు బదిలీచేసి ఇచ్చినారు.



బుస్సీ



లాలీ

11th_History_Telugu_Medium_Unit_16.indd 310 28-02-2023 14:39:47

బుస్సీ మరియు లాలీ యొక్క సంయుక్త దళాలు కాంచీపురంను స్వాధీనం చేసుకుని మద్రాసును చేపట్టడానికి ముందుకు సాగాయి. ఆంగ్లేయులు బెంగాల్‌లో తమ దృష్టిని కేంద్రీకరించడంతో మద్రాసులో 800 మంది ఆంగ్లేయుల సైనికులు, 2500 మంది భారతీయ సైనికులు మాత్రమే ఉండినారు. 1758 డిసెంబర్ 12న మద్రాస్ ముట్టడిని ప్రారంభించిన ఫ్రెంచివారిచే, 1759 ఫిబ్రవరి వరకు కొంత కూడా ముందుకు సాగడానికి వీలుకాలేదు. కానీ, రెండు వైపులా భారీ ప్రాణనష్టం ఏర్పడినది. సైనికదళాలకు అవసరమైన వస్తువులు సరఫరా క్షీణించడంతో ముట్టడిని కొనసాగించటానికి ఫ్రెంచివారి వలన వీలుకాలేదు. ఇంతలో మద్రాసును విడిపించడానికి ఆంగ్లేయ దళాధిపతి పోకాక్ ఒక నౌకాదళంతో భారతదేశంనకు వచ్చారు. లాలీ ముట్టడిని వదలి బలవంతంగా కాంచీపురం వెళ్ళునట్లు అయినది.

వందవాసి యుద్ధం మరియు పాండిచ్చేరి పతనం



సర్ ఐర్ కూట్

ఫ్రెంచ్ సైనికదళాలను ఆర్కాట్‌లో వదిలి లాలీ పాండిచ్చేరికి తిరిగివెళ్లాడు. వందవాసి వైపు కదిలిన ఆంగ్లేయ సైనికదళాలు అకస్మాత్తుగా కాంచీపురంపై దాడిచేసి స్వాధీనం చేసుకున్నారు. సర్ ఐర్ కూట్ ఆధ్వర్యంలో కొత్త ఆంగ్లేయ సైనికదళం వచ్చి చేరినది. 1760 జనవరి నెలలో సర్ ఐర్ కూట్ మరియు లాలీల మధ్య చివరి యుద్ధం వందవాసిలో జరిగినది. బుస్సీ ఓడింపబడి, ఖైదు చేయబడెను. లాలీ పాండిచ్చేరికి వెనుదిరిగాడు. అయితే, పాండిచ్చేరిని వెంటనే చేరుకోలేదు. ఈలోగా సెంజిని చేపట్టిన ఆంగ్లేయ సైనిక దళాలు పాండిచ్చేరిని ముట్టడించాయి. లాలీ రక్షణ దళాలను పునర్వ్యవస్థీకరించి వీరోచితంగా పోరాడినారు. చాలా నెలలు సాగిన పాండిచ్చేరి ముట్టడి చివరికి 1761 ఫిబ్రవరి నెల 4 వ తేదిన ముగించబడి, పాండిచ్చేరిలో ఫ్రెంచివారి ఆధిక్యం పతనమైనది. అదే సంవత్సరం పశ్చిమ తీరంలో ఫ్రెంచివారికి సొంతమైన మరొక స్థావరం మాహేపై ఆంగ్లేయులు నియంత్రణ సాధించారు. ఫ్రెంచివారు ఇప్పుడు అన్ని ఆస్తులను కోల్పోయిరి. లాలీని ఖైదు చేసి, ఫ్రెంచి ప్రభుత్వమునకు అప్పగించారు. ఫ్రాన్సు దేశంలో లాలీపై విచారణను చేపట్టి, మరణదండన తీర్పు ఇవ్వబడినది. చివరకు ఏడు సంవత్సరాల యుద్ధం చివరిదశలో పారిస్ ఒప్పందం (1763)పై సంతకం చేయడంతో అన్ని యుద్ధాలు ముగిశాయి. పారిస్ ఒప్పందం ప్రకారం పాండిచ్చేరి మరియు చంద్రనాగూరు ఫ్రెంచివారికి తిరిగి ఇవ్వబడినది. ఫ్రెంచివారు పాండిచ్చేరి, కారైక్కాల్ మరియు యానన్ (యానం) (పాండిచ్చేరిలోని అన్ని కేంద్రపాలిత ప్రాంతాలు), మాహే (కేరళలోని కన్నూర్ జిల్లా), మరియు చంద్రనాగోర్ (బెంగాల్‌లోని చందన్‌నగర్)లతో సంతృప్తి చెందాల్సి వచ్చింది. భారతదేశంలో ఒక వాణిజ్య సంస్థగా ఉండిన ఇంగ్లండు గొప్ప ప్రాదేశిక పరిపాలనా శక్తిగా మారి, తిరుగులేని వలస ఆధిపత్య రాజ్యంగా ఆంగ్లేయులు ఉద్భవించారు.

సారాంశము

I

- గుజరాత్ మరియు బెంగాల్‌లో అక్బర్ సామ్రాజ్యం యొక్క విస్తరణ ఐరోపా వ్యాపార సంస్థలతో సంబంధానికి మార్గమును చూపినది. అక్బర్ మరియు జహంగీరు యొక్క అనుమతితో డచ్‌వారు మరియు ఆంగ్లేయుల వలసస్థావరాల స్థాపనను గురించి వివరించబడినది.
- సంబంధిత కాలంలో దక్షిణ భారతదేశంలో నాయకుల పరిపాలన ఎలా ఉండినదో, ముఖ్యంగా మదురై, తంజావూరు మరియు సెంజీలోని నాయక రాజ్యాలు ఏర్పాటు గురించి వివరించబడింది. సెంజీ నాయక రాజు అనుమతితో పులికాట్‌లోని డచ్‌వారి వలసస్థావరం ఏర్పాటు ఎత్తి చూపబడినది.
- ఔరంగజేబు యొక్క లక్ష్యాత్మక ప్రణాళికలకు అడ్డుగా ఉండిన శివాజీ దక్షిణ భారతదేశంలో తన ప్రభావాన్ని విస్తరించారు. తంజావూరు మరియు సెంజీ నాయక పాలకులపై శివాజీ విజయం సాధించి తంజావూరులో స్థాపించిన మరాఠీయుల పాలన గురించి వర్ణించబడినది.
- ఔరంగజేబు మరణం తరువాత, చిన్న వారస రాజ్యాల స్థాపన, పులికాట్ నుండి నాగపట్నంకు డచ్‌వారి కదలిక మరియు ఆంగ్లేయులు సూరత్ నుండి బొంబాయికి వెళ్ళుట గురించి చర్చించబడినది.

11th_History_Telugu_Medium_Unit_16.indd 311 28-02-2023 14:39:47

- 1600–1750 కాలంలో రాజకీయ పరిస్థితి పరిణామాల లెక్కల ప్రకారం భారతదేశ ఆర్థికాభివృది, వ్యవసాయం క్షేత్రంలో పత్తి సాగుబడి, ఉత్పత్తి రంగంలో వస్త్ర నేత మరియు విదేశీ వాణిజ్యంలో వ్యాపార సమూహాల పాత్ర గురించి ప్రత్యేకంగా వివరించబడింది.
- ఐరోపీయుల ఆగమనం మరియు భారతీయ వ్యాపారులతో వారి సహకారం, ఆంగ్లేయులు వాణిజ్య సామ్రాజ్యం నిర్మించడానికి వేసిన పునాది గురించి చర్చింపబడినది.

II

- గోవాను ప్రధాన కార్యాలయంగా కలిగిన పోర్చుగీసువారి వలసస్థావరాలు మరియు భారతదేశంలో ముఖ్యంగా తమిళనాడులో విస్తృతంగా ఉండిన పోర్చుగీసువారి ప్రభావం గురించి విశదీకరించబడినది.
- డచ్ తూర్పు ఇండియా కంపెనీ వ్యాపార కార్యకలాపాలు, వారి బానిస వ్యాపారంపై ప్రత్యేకంగా చర్చించబడినది.
- పాండిచ్చేరి ఫ్రెంచివారి వలస స్థావరమైనది. ఫ్రెంచి మరియు డచ్‌వారి మధ్య పోటీల కారణంగా దక్షిణ భారతదేశం నుండి వెళ్ళగొట్టబడిన డచ్‌వారి గురించి వివరించబడినది.
- డేనియర్లు ట్రాంక్యూబార్లో లూథరన్ మిషన్‌ను స్థాపించారు. మత ప్రచారకుడిగా జీగెన్‌బాల్గ్ పాత్ర మరియు ఆ ప్రాంతంలో డేనియర్ల ప్రభావం గురించి వివరించబడినది.
- ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ మరియు ఫ్రెంచి వారి మధ్య వ్యాపార శత్రుత్వం ఫలితంగా మూడు కర్ణాటక యుద్ధాలు ఏర్పడినాయి. ఆ కర్ణాటక యుద్ధాలలో ఆంగ్లేయుల వైపున రాబర్ట్ క్లైవ్ మరియు ఫ్రెంచివారి వైపున డూప్లెక్స్ పోషించిన ముఖ్య పాత్రను గురించి సూక్ష్మదృష్టితో వివరంగా తెలుపబడినది.
- ప్లాసీ మరియు బక్సార్ యుద్ధాలలో పొందిన విజయంతో భారతదేశంలో వలసరాజ్య ఆధిపత్యం కలిగిన సార్వభౌమాధికార శక్తిగా మారిన ఆంగ్లేయుల గురించి చెప్పబడింది.

మూల్యాంకనము

5ETWI

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. భారతదేశంలో పోర్చుగీసువారి రాజకీయ కార్యకలాపాలకు ప్రధాన కార్యాలయం _____
   (అ) గోవా (ఆ) డయ్యు
   (ఇ) డామన్ (ఈ) సూరత్
2. పశ్చిమ ఆసియా మరియు ఐరోపాకు ప్రవేశ ద్వారంగా ఉండిన ఓడరేవు _____
   (అ) డయ్యు (ఆ) కలకత్తా
   (ఇ) బొంబాయి (ఈ) సూరత్
3. ఆంగ్లేయులు 1639లో స్థానిక పాలకుడి నుండి పొందిన భూమిలో నిర్మించిన కోట _____
   (అ) సెయింట్ జార్జ్ కోట
   (ఆ) సెయింట్ విలియమ్స్ కోట
   (ఇ) వేలూరు కోట
   (ఈ) గోల్కొండ కోట
4. "నీలి నీటి విధానం"తో ముడిపడినవారు" _____
   (అ) ఫ్రాన్సిస్కో డి అల్మెయిడా
   (ఆ) అల్బుకర్క్
   (ఇ) నినో డా కున్హా
   (ఈ) ఆంటోనియో డి నోరోన్హా
5. " అచ్చు ముద్రణాయంత్రం యొక్క తండ్రి "అని పిలువబడినవారు _____
   (అ) రాబర్టో డి నోబెల్ (ఆ) అల్బుకర్క్
   (ఇ) హెన్రిక్స్ (ఈ) ఫ్రాన్సిస్కో డి అల్మెయిడా
6. "అంబాయినా ఊచకోత"కు కారణం _____
   (అ) ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ
   (ఆ) డచ్ తూర్పు ఇండియా కంపెనీ
   (ఇ) పోర్చుగీసు తూర్పు ఇండియా కంపెనీ
   (ఈ) ఫ్రెంచ్ తూర్పు ఇండియా కంపెనీ
7. ఫ్రాన్సిస్ మార్టిన్ _____ ను భారతదేశంలో ఫ్రెంచ్ స్థావరాల ప్రధాన కేంద్రంగా చేసినాడు.
   (అ) మచిలీపట్నం (ఆ) నాగపట్నం
   (ఇ) గోవా (ఈ) పాండిచ్చేరి

11th_History_Telugu_Medium_Unit_16.indd 312 28-02-2023 14:39:47

8. రెండవ చార్లెస్ వరకట్నంగా పొందిన _____ను తూర్పు ఇండియా కంపెనీకి బదిలీ చేసాడు.
(అ) మద్రాసు (ఆ) కలకత్తా
(ఇ) బొంబాయి (ఈ) డిల్లీ

9. మొదటి కర్ణాటక యుద్ధ కాలంలో పాండిచ్చేరి గవర్నరుగా ఉండినవారు _____
(అ) పీటన్ (ఆ) లా బౌర్డోనాయిస్
(ఇ) డూప్లెక్స్ (ఈ) మోర్స్

10. రాబర్ట్ క్లైవ్ _____ లో గెలవడం ద్వారా బెంగాల్‌నందు ఆంగ్లేయుల పాలనను బలోపేతం చేశాడు.
(అ) కర్ణాటక యుద్ధాలు
(ఆ) ఏడు సంవత్సరాల యుద్ధాలు
(ఇ) బక్సార్ యుద్ధం
(ఈ) ప్లాసీ యుద్ధం

11. వందవాసి యుద్ధం _____ మధ్య జరిగింది.
(అ) ఐర్ కూట్ మరియు లాలీ
(ఆ) రాబర్ట్ క్లైవ్ మరియు లాలీ
(ఇ) ఐర్ కూట్ మరియు బుస్సీ
(ఈ) రాబర్ట్ క్లైవ్ మరియు బుస్సీ

12. ఏడు సంవత్సరాల యుద్ధాలు _____ తో ముగిసినది.
(అ) పాండిచ్చేరి ఒప్పందం
(ఆ) అలహాబాద్ ఒప్పందం
(ఇ) పారిస్ ఒప్పందం
(ఈ) శ్రీరంగపట్నం ఒప్పందం

13. సరియైన కథనమును కనుగొనుము.
(అ) మొఘలు సామ్రాజ్య అధికారం మరియు ఆర్థిక సంపదను గురించి ఐరోపీయులు బాగా తెలుసుకొని ఉండిరి.
(ఆ) ఆంగ్లేయుల తరువాత డచ్‌వారు బొంబాయికి వచ్చారు.
(ఇ) తంజావూరు మొఘలాయిల పరిపాలనలో ఉండినది.
(ఈ) బొంబాయి ఒక ముఖ్యమైన వాణిజ్య కేంద్రంగా ఉండినది. ఇది సూరత్ మరియు ఒడిశాలోని ఇతర ప్రాంతాల నుండి వ్యాపారులను ఆకర్షించింది.

14. సరికాని కథనమును కనుగొనుము.
(అ) భారతీయ పాలకులు విదేశీయులను మెచ్చుకున్నారు మరియు ఐరోపీయులు దీనిని సద్వినియోగం చేసుకున్నారు.
(ఆ) డచ్‌వారు సుగంధ ద్రవ్యాల దీవులలో విజయవంతమయ్యారు.
(ఇ) కోల్‌బర్ట్ ఫ్రెంచ్ తూర్పు ఇండియా కంపెనీని స్థాపించడంలో కీలకపాత్ర పోషించారు.
(ఈ) పాండిచ్చేరిలో ఇప్పటికీ ఫ్రెంచివారి ప్రభావంను చూడటానికి వీలగుచున్నది.

15. క్రింది కథనాల నుండి సరియైన సమాధానము కనుగొనుము.
i. ప్లాసీ యుద్ధం వ్యాపార సంస్థగా ఉండిన ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీని బెంగాల్ సింహాసనం అధిష్టించు రాజకీయ శక్తిగా మార్చివేసినది.
ii. అధిక భూప్రాంతంపై అధికారం చలాయించిన ఇంగ్లాండు వందవాసి యుద్ధం తరువాత, వాణిజ్య సంస్థను పరిపాలించు శక్తిగా ఉద్భవించింది.
(అ) (i) సరైనది
(ఆ) (ii) సరైనది
(ఇ) (i) మరియు (ii) రెండూ సరైనవి
(ఈ) (i) మరియు (ii) రెండూ తప్పు

16. కింది కథనాల నుండి సరియైన సమాధానము కనుగొనుము.
(i) అల్బుకర్క్ భారతదేశంలో పోర్చుగీస్ సామ్రాజ్యం యొక్క నిజమైన స్థాపకుడు.
(ii) అల్బుకర్క్ 'సతి' ఆచారాన్ని ఆపడానికి ప్రయత్నించాడు.
(అ) (i) సరైనది
(ఆ) (ii) తప్పు
(ఇ) (i) మరియు (ii) రెండూ సరైనవి
(ఈ) (i) మరియు (ii) రెండూ తప్పు

17. కథనం (A) : ఐరోపీయులు 16వ శతాబ్దంలో భారతదేశమునకు వచ్చారు.
కారణం (R) : మిరియాలు, దాల్చిన చెక్క, లవంగాలు మరియు ఇతర సుగంధ ద్రవ్యాలను

11th_History_Telugu_Medium_Unit_16.indd 313 28-02-2023 14:39:47

ఐరోపా సంతల కోసం సేకరించడం వారి ఉద్దేశం అగును.

(అ) A సరైనది; R అనేది A యొక్క సరైన వివరణ.

(ఆ) A సరైనది; R తప్పు.

(ఇ) A తప్పు; R సరైనది

(ఈ) A సరైనది; R సరైన వివరణ కాదు.

18. కథనం (**A**): భారతదేశం గట్టి పునాదులు కలిగిన ఉత్పత్తి స్థావరంగా ఉండెను. ముఖ్యంగా వివిధ రకాల ప్రత్తి బట్టలకు ప్రసిద్ధి చెందెను.

కారణం (**R**): భారతదేశ గ్రామాలలో వ్యవసాయం ముఖ్యమైన ఆర్థిక కార్యకలాపం అగును.

(అ) A & R సరైనవి

(ఆ) A సరైనది; R అనేది A యొక్క సరైన వివరణ కాదు.

(ఇ) A సరైనది; R అనేది A యొక్క సరైన వివరణ.

(ఈ) A & R తప్పు.

19. క్రింది వాటిలో సరికాని జత ఏది?

(అ) తరంగంబాడి – డేనిష్

(ఆ) సర్ థామస్ రో – ఫ్రెంచ్

(ఇ) అన్వర్-ఉద్-దిన్ – కర్ణాటక నవాబ్

(ఈ) అల్బుకర్క్ – పోర్చుగీస్

20. కింది వాటిని జతపరచుము.

(అ) జమోరిన్ – 1. ముద్రణా యంత్రం

(ఆ) ఫ్రెడరిక్ హెన్రిక్స్ – 2. హైదరాబాద్ నిజాం

(ఇ) ముజఫర్ జంగ్ – 3. చందా సాహెబ్

(ఈ) ఆర్కాట్ నవాబ్ – 4. కాలికట్ పాలకుడు

(అ) 4, 1, 2, 3 (ఆ) 4, 3, 2, 1

(ఇ) 3, 2, 1, 4 (ఈ) 2, 1, 4, 3

II. సంక్షిప్త సమాధానాలు వ్రాయుము.

1. నాయక రాజ్యాలు ఎందుకు ఏర్పాటు చేయబడ్డాయి? అవి ఏవి?
2. ఆంగ్లేయులు మద్రాసులో వలస స్థావరాలను ఎలా స్థాపించారు?
3. హస్త కళాకృతులు (craft) తయారీపై ఒక పాఠ్య టిప్పణి వ్రాయుము.
4. ష్రాఫ్స్ (shroffs) మరియు హుండిస్ (hundis) గురించి మీకు ఏమి తెలుసు?
5. భారతదేశంలో మొదటి పోర్చుగీస్ వైస్రాయ్ పేరును తెలివి, అతను ప్రవేశపెట్టిన సిద్ధాంతమును వివరించండి.
6. కార్టాజ్ వ్యవస్థ (Cartaz System) అంటే ఏమిటి?
7. భారతదేశంలో డచ్‌వారి కోటలు మరియు ఆస్తులను తెల్పుము.
8. కర్మాగారం అంటే ఏమిటి? 16 వ శతాబ్దంలో స్థాపించబడిన ఐరోపీయుల కర్మాగారాలను తెల్పుము.
9. మొదటి కర్ణాటక యుద్ధ వ్యాప్తికి కారణాలు ఏమిటి?
10. 1765 లో సంతకం చేయబడిన ఒప్పందం ఏది? ఒప్పందం యొక్క నిబంధనలు ఏమి?

III. క్లుప్తంగా సమాధానాలు వ్రాయుము.

1. 1565కు తరువాత దక్షిణ భారతదేశంలో రాజకీయ పరిస్థితి.
2. వ్యాపారులు సజాతీయ సమూహం కాదు– వివరించండి.
3. ఐరోపీయులు తూర్పు సముద్రతీరంలో తమ వలస స్థావరాలను స్థాపించటానికి కారణము ఏమిటి ?
4. "ఐరోపాలో భారతీయ వస్త్రాలకు గిరాకీ (డిమాండ్) అధికరించడంతో అది స్వదేశీ ఆర్థిక వ్యవస్థపై ఏ విధమైన ప్రభావం ఏర్పరిచినది?
5. పులికాట్.
6. తరంగంబాడి.
7. ఆంబూర్ యుద్ధం.
8. ఆనందరంగం పిళ్ళై దినచర్య పుస్తకం.

IV. విపులంగా సమాధానాలు వ్రాయుము.

1. భారతదేశంలో పోర్చుగీసువారి ఆగమనంవలన ఏర్పడిన ప్రభావాన్ని వివరించండి.
2. ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ మద్రాసు,బొంబాయి మరియు కలకత్తా ప్రాంతాలందు వాణిజ్య హక్కులను ఎలా పొందెను?
3. కర్ణాటక ప్రాంతంలో ఆంగ్లో–ఫ్రెంచ్ సంఘర్షణకు కారణాలను ఎత్తిచూపండి.

11th_History_Telugu_Medium_Unit_16.indd 314 28-02-2023 14:39:47

4. “బెంగాల్ యొక్క నిజమైన పరిపాలకులు” గా ఆంగ్లేయులు ఎప్పుడు, ఎలా మారినారు?
5. భారతదేశంలో డూప్లెక్స్ జీవితం మరియు విజయాలు గురించి సమగ్ర కథనం వ్రాయుము.

కృత్యము

1. భారతదేశ రాజకీయ పటమునందు ఐరోపీయుల వాణిజ్య కేంద్రాలను గుర్తించండి.
2. సెయింట్ జార్జ్ కోట మ్యూజియాన్ని సందర్శించండి మరియు మీ సందర్శన గురించి ఒక నివేదిక సిద్ధం చేయండి .
3. చెన్నై దినం మరియు దాని అనుబంధ కార్యకలాపాలు.

నియోజనాలు

1. పోర్చుగీస్ మరియు ఫ్రెంచ్ స్థావరాలకు సంబంధించిన చిత్రాలను సేకరించి ఆల్బమ్‌ను సిద్ధం చేయండి
2. రాబర్ట్ క్లైవ్ జీవిత చరిత్ర రాయండి.

పరిశీలనా గ్రంథాలు

1. Sinnappa Arasaratnam, *Merchants, Companies and Commerce on the Coromandel Coast, 1650-1740*, Oxford University Press, New Delhi, 1986.
2. Om Prakash, *The New Cambridge History of India European Commercial Enterprise in Precolonial India*, Cambridge University Press, 1998.
3. Sanjay Subrahmanyam, *Improvising Empire: Portuguese Trade and Settlement in the Bay of Bengal, 1500–1700*, New Delhi, Oxford University Press, 1990.
4. M. Manickam, *Trade and Commerce in Pondicherry (A.D.1701-1793)*, Unpublished Ph.D. Thesis, Pondicherry University, 1995.
5. Bipan Chandra, *History of Modern India*, Orient Blackswan, New Delhi, 2009.
6. Danna Agmon, *Traders, Missionaries and Tamil Intermediaries in the Eighteenth century French India*. Ph.d thesis submitted in the department of Anthropology and History in the University of Michigan (US) 2011.

A-Z పదకోశము

revamped	changed something again	సవరించబడిన
devastated	destroyed	వినాశనానికి గురైంది
political turmoil	a state of confusion	రాజకీయ గందరగోళం
incursion	a sudden attack	ఆకస్మిక దాడి, మెరుపుదాడి
metamorphosis	a complete change	రూపాంతరం
stranded	struck by a difficult situation	ఒక క్లిష్టపరిస్థితిలో చిక్కుకొన్నారు
invincibility	impossible to defeat	ఓడించడం అసాధ్యం

11th_History_Telugu_Medium_Unit_16.indd 315 28-02-2023 14:39:48



అంతర్జాల కృత్యము

ఐరోపీయుల రాక

'ఐరోపీయుల రాక' గురించి తెలుసుకుందామా!



విధానం

దశ 1 – కార్యాచరణ పేజీని తెరవడానికి URL ను టైప్ చేయండి లేదా QR కోడ్‌ను స్కాన్ చేయండి.

దశ 2 – బిటిష్ కాలాన్ని ఎంచుకోవడానికి క్రింద ఇచ్చిన కాలక్రమంపై క్లిక్ చేయండి.

దశ 3 – ఐరోపీయుల రాక గురించి తెలుసుకోవడానికి క్రింద స్క్రోల్ చేయండి.

దశ 4 – మరొక విధంగా, పేజీ యొక్క కుడి వైపున ఉన్న జాబితాలో 'బ్రిటిష్ ఇండియా' ఎంచుకోండి.

URL:

https://www.timemaps.com/history/south-asia-1837ad/

https://is.muni.cz/do/law/kat/kupp/hrim/index.html

చిత్రాలు సూచనకు మాత్రమే

*బ్రౌజర్‌కు అవసరమైనచో, ఫ్లాష్ ప్లేయర్ లేదా జావా స్క్రిప్ట్‌ను అనుమతించండి.

11th_History_Telugu_Medium_Unit_16.indd 316 28-02-2023 14:39:48

అధ్యాయము

17

బ్రిటీష్ పరిపాలన యొక్క ప్రభావములు

అభ్యసన లక్ష్యాలు

క్రింది వాటిని గురించి తెలుసుకొనుట

- భారతదేశములో బ్రిటీషు తూర్పు ఇండియా వర్తక సంఘము ఒక ప్రాంతీయ శక్తిగా ఆవిర్భవించుట.
- రాబర్ట్ క్లైవ్ ద్వంద్వ ప్రభుత్వ విధానము యొక్క ఓటమి మరియు రెగ్యులేటింగ్ చట్టము (1773) క్రింద వర్తక సంఘమును ప్రత్యక్ష నియంత్రణలోనికి తీసుకొని వచ్చుట.
- కారన్ వాలీస్ బెంగాలులో ప్రవేశపెట్టిన శాశ్వత భూమిశిస్తు విధానం మరియు సర్ థామస్ మన్రో మద్రాసు మాగాణములో తీసుకువచ్చిన రైత్వారి విధానము.
- వెల్లస్లీ సైన్య సహకార పద్ధతి ద్వారాను మరియు డల్హౌసి రాజ్య సంక్రమణ సిద్ధాంతము ద్వారా యుద్ధము లేకుండా భారత భాగములను ఆంగ్ల పాలన క్రింద తీసుకొనివచ్చుటను తెలుసుకొనవచ్చును.
- భారత పాలకులతో బ్రిటీష్ తూర్పు ఇండియాకు గల సంబంధము.
- కారన్ వాలీస్ మరియు వెల్లస్లీ యొక్క పౌర మరియు న్యాయ పరిపాలనా సంస్కరణలు.
- విలియం బెంటిక్ మరియు డల్హౌసి కాలములో ఏర్పడిన సాంఘిక మరియు విద్యా సంస్కరణలు, రైల్వే మార్గము, సమాచార వ్యవస్థ, విద్య, ప్రజాపనుల సంస్కరణలు.
- వలసవాద ప్రభుత్వము నీటి పారుదల వ్యవస్థ కల్పించకుండా అటవీ వనరులను దోపిడీ చేయుట వలన కరువు ఏర్పడి రైతులు మరియు చేతివృత్తి కళాకారులు దేశమును విడిచి వెళ్ళి శ్రామికులుగా మారుట.
- దాదాబాయి నౌరోజి యొక్క సంపద దోపిడి సిద్ధాంతము.

పరిచయం

మొఘలు సామ్రాజ్య పతనముతోపాటు కేంద్ర అధికారము విచ్ఛిన్నమైనందువలన, ఒక ఆంగ్లేయ వర్తక సంఘము భారతదేశమును ఆక్రమించు పరిస్థితి ఏర్పడినది. ప్రారంభములో ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ యొక్క దృష్టి పరిపాలన మీద ఉండలేదు. దానికి బదులుగా సమస్యలు లేకుండా వ్యాపారము చేయుటగానే ఉండినది. అయినను, 1770లో బెంగాలులో ఏర్పడిన తీవ్ర క్షామమునకు తరువాత వెంటనే అధికారమును పొందు బాధ్యత గల వారిగా ఒకవైపు పక్షపాతమైన ఆర్థిక దోపిడీ విధానమును పాటించినను, వారు తాము పరిపాలించు ప్రజల యొక్క సంక్షేమమును మరియు నైతిక వ్యవస్థను సంరక్షించుటకు ప్రయత్నించిరి. పారంపర్య రాజరిక సర్వాధికార సిద్ధాంతమును కలిగినదిగా ఉండినను, ఊహించిన దండయాత్రల చేతను, కలహములచేతను, ప్రజలు కష్టములు అనుభవించినను తమ అధికార వ్యాప్తిని నిరోధించుటకు వీలుకాదని నిర్ధారించుకొనిరి. రైలు మార్గములు మరియు సులభముగా వార్తా ప్రసారము చేయుటకు ఏర్పాటు చేయబడిన టెలిగ్రాఫ్ అనునవి ప్రతిఘటనలను అరికట్టుటకు మరియు స్థానిక ప్రజలను సులభముగా నియంత్రించుటకు తోడ్పడినవి. ఆంగ్లేయుల వ్యవసాయ మరియు వాణిజ్య సిద్ధాంతము భారతదేశము యొక్క ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసినవి. భారతదేశము యొక్క సంపద అనేక రూపములలో హరించబడినవి. దీని ఫలితముగా బాధింపబడిన రైతులు మరియు నేతపనివారు 1830ల తర్వాత అధిక సంఖ్యలో ఆంగ్లేయుల అధీనములోని దేశములలో నున్న తోటలకు కార్మికులుగా వలస వెళ్ళిరి.

11th_History_Telugu_Medium_Unit_17.indd 317 28-02-2023 14:39:52

17.1 బ్రిటీషు పాలన స్థాపన (Establishment of British Raj)

భారతదేశములో ఆంగ్లేయులు కాలుమోపుటకు ముఖ్యకారణము బాక్సార్ యుద్ధమే. బెంగాల్ మరియు అవద్ నవాబులే కాకుండా మొఘలు చక్రవర్తియైన షా ఆలమ్ II కూడా ఆంగ్లేయులను ఎదురించెను. బక్సార్ యుద్ధము చివరిలో తూర్పు ఇండియా కంపెనీ వ్యాపార గుణమును విడిచి ఒక బలీయమైన రాజకీయ శక్తిగా అవతరించినది. యుద్ధము చివరిలో రాబర్ట్ క్లైవ్ ఇంగ్లాండుకు వెళ్ళెను. బెంగాలు నిర్వహణలో అవినీతి జరిగినదని అభిప్రాయపడినందువలన అతడు విలియం కోటకు గవర్నరుగా నియమింపబడెను. అతనికి ముందు గవర్నరుగా పదవి చేపట్టిన 'వాన్‌సిట్టార్ట్' అవధ్‌ను మరలా షాఆలమ్‌నకు అప్పగించుట క్లైవ్‌కు ఆమోదయోగ్యముగా లేకుండెను. దీనివలన అతడు సిరాజ్ ఉద్దౌలతో క్రొత్తగా చర్చలు ప్రారంభించెను. దాని ఫలితముగా రెండు అలహాబాదు ఒడంబడికలు సంతకము చేయబడినవి. బెంగాలు, బీహార్, ఒడిస్సా యొక్క దివానీ (హక్కుల) అధికారమును చక్రవర్తి కంపెనీకి అప్పగించెను. అలహాబాద్, కోరా జిల్లాల యొక్క నిర్వహణతో పాటు, చక్రవర్తి షా ఆలం II బెంగాల్, బీహార్, ఒరిస్సా ప్రాంతముల ఆదాయము నుండి సంవత్సరమునకు 26 లక్షల రూపాయలు పొందునట్లు ప్రకటించబడెను. యుద్ధ నష్టమును చెల్లించి సిరాజ్ ఉద్దౌల అవద్ ప్రాంతమును స్వాధీనము చేసుకొనినట్లు ధృవీకరణ చేయబడింది. బెంగాల్, బీహార్, ఒరిస్సా మొదలగు ప్రాంతముల పాలన నవాబుల వశమయ్యెను.

చక్రవర్తి క్లైవుకు దివానీ బాధ్యతను అప్పగించుటకు ముందే మీర్ జాఫర్ యొక్క వారసునిగా బాధ్యతను స్వీకరించిన నవాబు నిజామత్ ప్రజాపాలన బాధ్యతలను కంపెనీకి అప్పగించెను. కావున, కంపెనీ దివానుగాను మరియు నిజామ్‌గాను పనిచేయవలసియుండెను. దివాను యొక్క కర్తవ్యము పన్ను వసూలు చేయుట, పౌరుల యొక్క న్యాయ వ్యవస్థను అదుపులో ఉంచుకొనుట. నిజామ్ యొక్క కర్తవ్యము సైనిక కార్యకలాపములను, న్యాయమును అందించుట. ఈ విధముగా కంపెనీ నిజమైన సంపూర్ణ అధికారమును తమవద్ద

1772 వరకు తూర్పు ఇండియా కంపెనీ యొక్క పరిపాలన అధిపతిగా గవర్నరు ఉండెను. (విలియం కోటలో లేదా సెయింట్ జార్జ్‌కోటలో నివాసముందురు.) విలియం కోటలో గవర్నర్ పదవిలో నివాసమున్న వారన్‌హేస్టింగ్స్ రెగ్యులేటింగ్ చట్టము 1773 మూలముగా గవర్నర్ జనరల్‌గా పదోన్నతి పొందెను. గవర్నర్ జనరల్ తూర్పు ఇండియా కంపెనీ యొక్క డైరక్టర్ల సంఘము (Court of Directors) ద్వారా ఎన్నుకోబడును. 1883 చార్టర్ చట్టము మూలముగా గవర్నరు పదవి భారతదేశ గవర్నర్ జనరల్‌గా స్థాయిని పొందినది. ఆ పదవి కూడా డైరక్టర్ల సంఘముచే ఎన్నుకోబడుటతోపాటు, ఆ పదవిని నిర్వహించువారు డైరక్టర్‌ల సంఘమునకు కట్టుబడి పనిచేయవలసిన నిబంధన ఉండినది. 1857, గొప్ప తిరుగుబాటుకు తరువాత భారత ప్రభుత్వము యొక్క బాధ్యతను తూర్పు ఇండియా కంపెనీ నుండి బ్రిటీషు ప్రభుత్వము స్వీకరించుటకు మార్గము చూపిన 1858 వ సం॥ విక్టోరియా మహారాణి ప్రకటనలో మొట్టమొదటిసారిగా వైశ్రాయి మరియు గవర్నర్ జనరల్ అను నామము ఉపయోగించబడినది. బ్రిటీష్ పార్లమెంటుకు జవాబుదారీయైన మొదటి వైశ్రాయి మరియు భారత గవర్నర్ జనరల్‌గా కానింగ్ నియమింపబడెను.

ఉంచుకొని కేవలము నిర్వహణ బాధ్యతను మాత్రమే నవాబుకు విడిచిపెట్టెను. ఈ విధమైన పరిపాలన విధానమే ద్వంద్వ పరిపాలన విధానము అనియు, ద్వంద్వ ప్రభుత్వ విధానము అనియు పిలువబడుచున్నది.


వారన్ హేస్టింగ్స్

కానీ ద్వంద్వ పరిపాలన విధానము వెంటనే విచ్ఛిన్నమగుట ప్రారంభమైనది. బాధ్యతలులేని పరిపాలనా విధానము 1770లో బెంగాలులో తీవ్రమైన క్షామమునకు దారి తీసినది. బెంగాల్ జనాభాలో మూడింట ఒక వంతు ప్రజలు నశించిరి. కంపెనీ కార్మికులు బియ్యము వ్యాపారములో కలిగియుండిన గుత్తాధిపత్యము మరియు వారు ఆ సమయములో అవలంభించిన లాభాపేక్ష

11th_History_Telugu_Medium_Unit_17.indd 318 28-02-2023 14:39:52

పరిస్థితులను ఇంకను తీవ్రతరము చేసెను. చివరకు కంపెనీ తన బాధ్యతను గ్రహించిన ఫలితముగా 1773వ సంవత్సరములో రెగ్యులేటింగ్ చట్టమును ప్రకటించెను. వారన్ హేస్టింగ్స్ బెంగాలు గవర్నరుగా నియమించబడెను.

17.2 భూయాజమాన్య విధానాలు: శాశ్వత భూమి శిస్తు మరియు రైత్వారి విధానము (Land Tenures: Permanent Settlement and Ryotwari Settlement)

1773 రెగ్యులేటింగ్ చట్టం ప్రకారము కంపెనీ సేవకుల యొక్క ఆదాయ లావాదేవీల సమాచారము గురించి డైరక్టర్ల సంఘము బ్రిటీష్ ఖజానాకు తెలియజేయుట చట్టబద్ధమైన బాధ్యత అయినది. గవర్నర్ సర్వసైన్యాధ్యక్షుడు మరియు ఇద్దరు కౌన్సిలర్లను కలిగిన సంఘము (Council) రెవిన్యూ బోర్డుగా కూర్చొని ఆర్థిక విషయములను గురించి చర్చించెను. 1784వ సంవత్సరపు పిట్ ఇండియా చట్టము పౌర (సివిల్) మరియు సైనిక బాధ్యతలను విడదీసినది.


కారన్ వాలీస్

స్వయానా ఒక పెద్ద జమీందారుగానున్న కారన్‌వాలిస్ బ్రిటీష్ ప్రభుత్వ తరహాలో భూస్వామ్య విధానమును రూపొందించవలెనని అనుకొనెను. రెవెన్యూ రైతులతో మాట్లాడి అతడు ఒక నిర్ణయమునకు వచ్చెను. ఇది జమీందార్లు అని పిలువబడు మధ్యవర్తులను తయారుచేయుటతోపాటు, సాగుచేయువారిని కేవలము కౌలుదారులుగా మార్చినది. డైరెక్టర్ల సంఘము యొక్క సూచనతో బెంగాలు, బీహార్, ఒరిస్సా ప్రాంతముల జమీందార్లతో అతడు ఏర్పాటు చేసుకొన్న వ్యవస్థయే 'శాశ్వత భూమిశిస్తు విధానము' అని పిలువబడినది. సెటిల్‌మెంట్ అనగా భూవిస్తీర్ణము ఆధారముగా ఒక్కొక్క జమిందారీ ప్రభుత్వమునకు చెల్లించవలసిన భూ ఆదాయమును నిర్ణయించుట అగును. 1793లో బెంగాలు, బీహార్ మరియు ఒరిస్సా (ఒడిస్సా)లలో అది శాశ్వతముగా నిర్ణయించబడినది. ఈవిధముగా పన్నులు వసూలు చేయుచున్న జమీందార్లు ప్రభుత్వము కేటాయించిన భూముల మీద వారసత్వ హక్కులు పొందిరి. నిర్ణయించిన దాని కంటే ఎక్కువగా వసూలు చేసిన పన్నును జమీందార్లు తమ జేబులో నింపుకొనిరి.

19వ శతాబ్దపు మొదటి త్రైమాసికము మద్రాసు మాగాణము భూరెవెన్యూ చరిత్ర యొక్క ప్రారంభకాలము. ప్రారంభములో అనేక చర్చల తర్వాత శాశ్వతభూపన్నువిధానముప్రకటింపబడినది. చెంగల్పట్టు, సేలం, దిండుక్కల్ జిల్లాలు పలు మిట్టాలుగా (*mittahs*) విభజింపబడి అధిక ధరకు అడుగువారికి ఇవ్వబడినవి. ఆ విధముగా కొనుగోలు చేసినవారు రైతులను తరిమివేసినందువలన ఒకట్రెండు సంవత్సరములలో ఓటమిని ఎదుర్కొనిరి. కావున, ఆవిధానము రద్దు చేయబడినది. దాని తర్వాత రెవెన్యూ బోర్డు గ్రామములను కౌలుకు ఇచ్చు విధానమును చేపట్టినది.

> విలియం బెంటిక్ ప్రభువు (1833) కాలములో మహల్‌వారీ విధానము ప్రవేశపెట్టబడినది. దాని ప్రకారము భూపన్ను ఒప్పందము భూహక్కుదారులతో చేసుకొనబడినది. కానీ, భూపన్ను భూమిని సాగుచేయువారి నుండి వసూలు చేయబడినది.

గ్రామకౌలు విధానములో పాత భూపన్ను వసూలు పద్ధతిని ఆధారముగా చేసుకొని ప్రతి యొక్క గ్రామము మూడు సంవత్సరములకు ఇవ్వవలసిన రొక్కము నిర్ణయించబడినది. మిరాసిదారుల విధానము అమలులోనున్న జిల్లాలలో భూమిపన్ను వసూలుచేయు బాధ్యత మిరాసిదారులకు ఇవ్వబడినది. మిరాసిదారులు లేని ప్రాంతములలో గ్రామపెద్దకు ఆ బాధ్యత ఇవ్వబడినది. ఋతుపవనముల వైఫల్యము, ధాన్యముల ధర క్షీణత, స్వల్పకాలిక కౌలు (Lease) విధానము వంటి కారణముల వలన ఈ విధానము విఫలమైనది. తగినంత దిగుబడిలేనప్పుడు మొత్తం గ్రామాలు పన్నులు చెల్లించలేక వలస పోయిరి. ప్రభుత్వము ఆవిధముగా వలసపోయిన రైతులను వెనుకకు తీసుకొని వచ్చుటకు జిల్లాధికారుల సహాయము పొందవలసియుండెను.

1814వ సంవత్సరమున డైరక్టర్ల సంఘము రైత్వారీ విధానమును పరిచయము

11th_History_Telugu_Medium_Unit_17.indd 319 28-02-2023 14:39:53

థామస్ మన్రో 1780లో మద్రాసు వచ్చెను. ఇతడు మొదటి పన్నెండు సంవత్సరములు ఒక సైనికుడిగా మైసూరు యుద్ధములో పాల్గొనెను. అతడు బారామహల్ ప్రాంతములో (సేలంజిల్లా) 1792 నుండి 1799 వరకు మరియు కనారా ప్రాంతంలో 1799 నుండి 1800 వరకు పని చేసెను. విభజింపబడిన కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపూర్, నైజాం జిల్లాలకు కలెక్టరుగా పని చేసెను. ఈ కాలములోనే అతడు రైత్వారీ విధానమును గురించి ఆలోచించెను. అతడు 1820 వ సంవత్సరము మద్రాసు మాగాణమునకు గవర్నరుగా బాధ్యతలు స్వీకరించి 7 సంవత్సరములు సేవ చేసెను. అప్పుడు 1822 వ సంవత్సరము రైత్వారి విధానమును అధికార పూర్వకముగా అమలుపరిచెను. అతడు గవర్నర్‌గా ఉన్న కాలములో విద్యకు ముఖ్యత్వము ఇచ్చుటతోపాటు, విద్య కొరకు చేయు ఖర్చులు భవిష్యత్తు యొక్క పెట్టుబడి అని అభిప్రాయపడెను. అతని పరిపాలనలో భారతీయులు అధిక మొత్తములో పాలుపంచుకొనవలెనని ఉద్ఘాటించెను. అతడు 1827వ సంవత్సరములో కర్నూలు జిల్లాలో గల 'పత్తికొండ' అను ప్రాంతములో కలరా వ్యాధిచే మరణించెను. ప్రజల మధ్య ప్రసిద్ధి చెందిన గవర్నరైన ఇతని జ్ఞాపకార్థముగా అనేక స్మారకములు నిర్మించుటతోపాటు, అనేక మంది పిల్లలకు అతని పేరు పెట్టిరి. ప్రజల నుండి సేకరించబడిన విరాళాల ద్వారా, 1839వ సంవత్సరమున మద్రాసులో అతని శిలా విగ్రహము ప్రతిష్టించబడినది.



థామస్ మన్రో

చేయవలెనని తీర్మానించెను. గవర్నర్‌గా ఉండిన థామస్ మన్రోచే ఈ విధానము రూపొందించబడినది. భూయజమానులు మరియు భూపన్ను చెల్లించువారు అను అర్థము గల 'రైయా' అనబడు అరబిక్ పదము యొక్క ఆంగ్లీకరణయే 'రయత్' (ryot). రయత్ అను పదమునకు రైతు అని అర్థము. ఎటువంటి మధ్యవర్తుల జోక్యములేకుండా ప్రభుత్వమే ప్రత్యక్షముగా పంటలను సాగుబడి చేయువారితో సంబంధము కలిగియుండుటయే రైత్వారి విధానము. భూపన్ను చెల్లించునంతవరకు సాగుచేయు వారి వద్దనే భూమి ఉండునట్లు ధ్రువీకరించబడినది. పన్ను చెల్లించనివారిని భూముల నుండి తరిమివేయబడుటతోపాటు వారి అధీనములో నుండిన పశువులు, ఇండ్లు, గృహ సామగ్రి మరియు వ్యక్తిగత ఆస్తులు జప్తు చేయబడినది. ప్రభుత్వము ప్రతి యొక్క సాగుభూమి నుండి లభించు ఆదాయమును అంచనా చేసెను. ధాన్యపు ధరలు, మార్కెటింగ్ అవకాశములు, నీటి పారుదల వసతులు వంటి అంశములను ఆధారముగా చేసుకొని 30 సంవత్సరములకు ఒకసారి రాబడి అంచనా సమీక్షించబడినది. రైత్వారీ విధానము భూమిలో వ్యక్తిగత ఆస్తి భావనను పరిచయము చేసెను. వ్యక్తిగత హక్కుదారుల పేర్లు నమోదుచేయబడి పట్టాలు ఇవ్వబడినది. వారు భూమిని అమ్ముటకు, తాకట్టు పెట్టుటకు, కౌలుకు ఇచ్చుటకు మరియు భూమి మీద హక్కును బదిలీచేయుటకు అనుమతించబడిరి.

17.3 సైన్య సహకార పద్ధతి మరియు రాజ్య సంక్రమణ సిద్ధాంతము (Subsidiary Alliance and Doctrine of Lapse)



వెల్లస్లీ

గవర్నర్ జనరల్ వెల్లస్లీ (1798–1805) బ్రిటీషు పాలనను సుస్థిరపరచుటకు ఒక ముందంజ వేయు సిద్ధాంతమును అవలంబించెను. అతడు చిన్న రాజ్యములను యుద్ధముల ద్వారా ఆక్రమించుకొనెను. దానికి బదులుగా రాజులకు పేరుకు తగినట్లు మాన్యము ఇచ్చుటతోపాటు మొత్తము పరిపాలనను తన వశము చేసుకొనెను.

వెల్లస్లీకి ముందు కంపెనీ భారత పరిపాలకులతో పొత్తులు కుదుర్చుకొనెను. నిజామ్ మరియు అవద్ నవాబు బ్రిటీష్ దళములను పోషించుటకు మాన్యము పొందుచుండిరి. కానీ, ఆ విధముగా పోషించబడిన దళములు వారి యొక్క రాజ్య సరిహద్దులకు వెలుపలయే నిలుబడియుండెను. పోషణకు అగు ఖర్చులు రొక్కముగానే ఇవ్వబడెను.

11th_History_Telugu_Medium_Unit_17.indd 320 28-02-2023 14:39:53

తగిన సమయములో డబ్బు బట్వాడా జరుగునప్పుడు సమస్యలేర్పడినవి. ఈ విధానమును వెల్లస్లీ సైన్య సహకార పద్ధతి ద్వారా విస్తృతపరచుటతోపాటు, హైదరాబాదు, మైసూర్, లక్నో, మరాఠ పీష్వా, బోన్సెలే (కొల్హాపూర్) మరియు సింధియా (గ్వాలియర్) వంటి రాజ్యములను దాని క్రిందకు తీసుకొని వచ్చెను.

సైన్య సహకార పద్ధతి యొక్క అంశములు: అ) ఈ కూటమికి చెందిన భారత పరిపాలకులు తమ స్వంత సైన్యమును రద్దుచేసి బ్రిటీషు దళములను ఆమోదించుటతోపాటు, వారు పంపు ఒక అధికారిని స్థానికునిగా అంగీకరించవలెను. ఆ) బ్రిటీషు దళముల పోషణ ఖర్చులను భరించవలెను. అది వీలుకానప్పుడు మాగాణములోని ఒక ప్రాంతమును బ్రిటీషు వారికి అప్పగించవలెను. ఇ) సంరక్షణలో ఉన్న రాజు ఇంగ్లాండు తప్ప మిగతా ఐరోపా దేశములతో, ముఖ్యముగా ఫ్రెంచివారితో సంబంధమును తెంచుకొనవలెను. ఈ) బ్రిటీషు వారి అనుమతి లేకుండా ఇతర ఐరోపీయన్లను పనిలో నియమించరాదు. ఉ) కంపెనీ యొక్క అనుమతి లేకుండా ఇతర భారత రాజులతో చర్చలలో పాల్గొనరాదు. ఊ) ఏ ప్రభుత్వము ఇతర ప్రభుత్వముల అంతర్గత వ్యవహారములలో జోక్యము చేసుకోకూడదు.

ఈ విధముగా స్వదేశీ పాలకులు తమ సార్వభౌమత్వమును కోల్పోయి, రాజకీయ మరియు సైనిక వ్యవహారములలో కంపెనీ మీద ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడినది.

> మాగాణము (ప్రెసిడెన్సీ) మరియు ప్రావిన్సు (రాష్ట్రము) లకు మధ్య గల వ్యత్యాసము తూర్పు ఇండియా కంపెనీ యొక్క ప్రధాన పరిపాలన అధికారి యొక్క కార్యాలయము అమరియున్న స్థలము మాగాణము. మద్రాసు, బొంబాయి, కలకత్తా అనునవి మూడు మాగాణములు అగును. తరువాత ఈ మాగాణములను పరిపాలించుటలో ఇబ్బందులు ఏర్పడినందువలన కేంద్ర ప్రావిన్స్ మరియు ఐక్య ప్రావిన్స్‌లు ఏర్పరచబడినవి.

సైన్య సహకార పద్ధతి సైనిక బలమును, ప్రభుత్వము యొక్క సమర్థతను పెంచినది. కంపెనీ యొక్క సత్వర ఫలితము ఏమనగా రాజకీయ శక్తులచే వేలకొలది సైనికులు తమ ఉద్యోగమును కోల్పోవుటయే అగును. ఆ విధముగా చెదరగొట్టబడిన సైనికులు దోపిడిదారులుగా మారిరి. పిండారులు సంఖ్య (దోపిడిదారులు) సైన్యసహకార పద్ధతి తరువాత గణనీయముగా పెరిగినది. రాజులకు మద్ధతుకు హామీ ఇచ్చినను సంరక్షణలో ఉన్న అనేక ప్రభుత్వములు సక్రమ పరిపాలన చేయడం లేదనే నెపముతో వాటిని స్వాధీనము చేసుకొనిరి.

రాజ్య సంక్రమణ సిద్ధాంతము (Doctrine of Lapse)


డల్హౌసీ ప్రభువు

హిందూ సాంప్రదాయం ప్రకారము వారసులులేని రాజు ఒక మగశిశువును దత్తత తీసుకొనవచ్చును. ఆవిధముగా దత్తత తీసుకొన్న కుమారునికి ఆస్తిపై పూర్తి హక్కు ఉండును. ఈ పరిస్థితులలో అత్యున్నత శక్తి (ఇంగ్లాండు) అధీనములో ఉన్న రాజు, ఆ అత్యున్నత శక్తి యొక్క అనుమతి లేకుండా వారసులను నియమించుటకు వీలగునా? అను ప్రశ్న ఉత్పన్నమయ్యెను. డల్హౌసి రాకకు ముందువరకు రాజకుటుంబీకులు కంపెనీ ప్రభుత్వము యొక్క అనుమతిని దత్తతస్వీకారమునకు ముందుగానో లేదా తరువాతనో పొందుచుండిరి. కానీ, ఈ పద్ధతి ఉన్నత అధికారుల దృష్టికి వెళ్ళినచో చట్టపూర్వకమైన సమస్యను ఎదుర్కొనవలసివచ్చును అని డల్హౌసి అభిప్రాయపడెను. ఆ విధముగా ఉన్నను దత్తతకు తీసుకోబడిన వారసులు సింహాసనమును అధిష్టించుటకు కంపెనీ ప్రభుత్వము అనుమతించదు అని ప్రకటించు అవకాశముండెను.

రాజ్య సంక్రమణ సిద్ధాంతము ప్రకారము మొదట ఆక్రమించుకొనబడిన ప్రభుత్వము సతారా అగును. సతారా పాలకుడైన షాజి మరణించిన తరువాత (1848) అతని యొక్క దత్తత తీసుకోబడిన వారసుని డల్హౌసి అంగీకరించలేదు. ఝాన్సీ యొక్క పాలకుడు గంగాధరరావు నవంబర్ 1853 లో మరణించిన మరుక్షణము ఆ ప్రభుత్వము డల్హౌసిచే స్వాధీనము చేసుకోబడెను. (వితంతువైన అతని భార్య రాణిలక్ష్మీబాయి 1857 గొప్ప తిరుగుబాటులో ముఖ్యపాత్ర వహించెను). సంతానము లేకుండానే మూడవ రఘుజీ బోన్స్‌లే 1853 లో మరణించెను. వెంటనే నాగ్‌పూర్ కంపెనీ ప్రభుత్వములో కలుపబడెను. మరాఠాల చివరి పీష్వా 1851 లో

11th_History_Telugu_Medium_Unit_17.indd 321 28-02-2023 14:39:53

మరణించెను. అతడు 33 సంవత్సరములు కంపెనీ ఇచ్చిన రాజభరణము (పిన్షన్)ను పొందెను. కానీ, అతని వారసుడైన నానాసాహెబ్‌కు భరణము ఇచ్చుటకు వెల్లస్లీ నిరాకరించెను. ఈవిధముగా రాజ్య సంక్రమణ సిద్ధాంతము దేశమును ఆక్రమించుకొను యుక్తిగా కార్యరూపము దాల్చినది. 1858 లో బ్రిటీషు ప్రభుత్వము భారతదేశ బాధ్యతను స్వీకరించిన తరువాత ఈ సిద్ధాంతమును ఉపసంహరించుకొనెను.

17.4 స్వదేశీ రాజ్యములు మరియు బ్రిటీషు సార్వభౌమత్వము (Native States and British Paramountcy)

పాన్లీ యుద్ధమునకు (పలాసి –1757) తరువాత కంపెనీ తనను విస్తరించుకొనుటకు ద్వంద్వ ప్రభుత్వ విధానమును స్థాపించెను. ఈ విధానము ప్రకారము బలహీనమైన పరిపాలకుని పేరుతో కంపెనీ వెనుకవైపు నుండి అధికారమును చెలాయించుట అగును. కంపెనీ తనను దివానుగా (పన్ను వసూలుచేయు అధికారి) మాత్రమే చెప్పుకొన్నను పూర్తి అధికారము దానివద్దనే ఉండెను. క్లైవ్‌చే హామీ ఇవ్వబడిన మొఘలు పాలకుడు షా ఆలమ్ II కు చెల్లించవలసిన వార్షిక భత్యమును నిలిపివేయుటు మూలముగా ఈ అధికారము నొక్కి చెప్పబడినది. కారన్‌వాలీస్ లేఖ రూపములో కూడా గౌరవము నిచ్చుటకు నిరాకరించెను. వెల్లస్లీ సైన్య సహకార పద్ధతి ద్వారా బ్రిటీషు ప్రాబల్యమును పెంచు ఉద్దేశముతో చర్యలు చేపట్టారు. ఆ పద్ధతిని హైదరాబాదు, పూనా మరియు మైసూరు ప్రధాన రాజ్యములు అంగీకరించునట్లు చేసెను.

గవర్నర్ జనరల్‌గా 1813 సంవత్సరములో నియమితులైన హేస్టింగ్స్ మొయిరా మొఘలు ముద్రలను చెలామణి నుండి తప్పించెను. కంపెనీ యొక్క ఆస్తుల మీద మొఘలు రాజు 'రెండవ అక్బర్' కలిగియున్న అధికారమును వదులుకోకుంటే అతనిని సంధించుటకు వీలుకాదని చెప్పెను. హేస్టింగ్స్ భారత రాజ్యములను పరిపాలించు అధికారము కంపెనీకి లేదు అను విధానమును పాటించెను. ఆ విధముగా సైన్య సహకార పద్ధతి మూలముగా ప్రజలు పరిపాలకుల మీద అసంతృప్తి కలిగియుండుటగాని, ఇరుగు–పొరుగు పాలకులకు అసూయగాని ఏర్పడలేదు. చిన్న రాజులచే విభజింపబడి పాలింపబడుచున్న కయవార్ ప్రాంతమును మరియు మధ్య భారతదేశ ప్రాంతమును కంపెనీ తన పూర్తి పర్యవేక్షణలో ఉంచుకొనుట అనివార్యమైనది.

సైన్యసహకార పద్ధతి ద్వారా కంపెనీ యొక్క సైన్యము భారత పరిపాలకులను స్థానిక తిరుగుబాటు నుండి, ఇతర సమస్యల నుండి కాపాడినది. హైదరాబాద్‌లో కొన్ని ప్రాంతములు నిజామ్ ఆధీనము నుండి విడిపోయిన అరేబియా సైన్యము యొక్క అధీనములో ఉండినవి. బ్రిటీషు సైన్యము యొక్క సహాయముతో అరేబియా సైనికులు నియంత్రణకు తీసుకోబడిరి. మైసూరు రాజ్యములో 1830వ సంవత్సరములో ఆర్థిక అవినీతిలో రాజు పాలుపంచుకొన్నాడు అను కారణముతో ఏర్పడిన తిరుగుబాటును వెల్లస్లీతో చేసుకొన్న ఒప్పందము ప్రకారము కంపెనీ కలుగజేసుకొని సరిచేసినది. గవర్నరు జనరల్‌గా ఉండిన విలియంబెంటిక్ రాజును అన్ని బాధ్యతల నుండి, అధికారముల నుండి తొలగించి, 'మార్క్‌కబ్బన్' అనునతనికి పరిపాలన బాధ్యతను అప్పగించెను. గ్వాలియర్ యొక్క వారసుడు 'మైనర్' అయినందువలన దర్బారులో అంతర్గత కలహములు ఏర్పడినవి. రాజ్యము యొక్క సైన్యము నియంత్రణలో లేకుండాపోయెను. 'ఎల్లన్‌బరో' బలమైన సైన్యముతో వచ్చెను. అతని సైన్యమును స్థానిక సైన్యము ప్రతిఘటించెను. 'మహారాజ్‌పూర్' యుద్ధములో స్థానిక సైన్యము ఓడింపబడి, 1843వ సంవత్సరములో సైనిక బలమును తగ్గించుకొనవలెననే క్రొత్త నిబంధన విధించబడినది.

డల్హౌసీ యొక్క రాజ్యసంక్రమణ సిద్ధాంతము బ్రిటీషు ప్రభుత్వ నియంత్రణలో యుండిన ప్రాంతములను వ్యాప్తి చేసినది. స్వాధీనపరచుకోబడిన ఒక్కొక్క ప్రాంతములోను భారత పాలకులచే పాలింపబడుచున్న రాజ్యముల మీద కంపెనీ యొక్క ఆధిక్యత పెరిగినది.

17.5 పౌర మరియు న్యాయ పరిపాలన సంస్కరణలు (Reforms in Civil and Judicial Administration)

న్యాయాధిపతి మరియు ప్రాచ్యవాదియైన 'విలియంజోన్స్' యొక్క సేవలను పొంది

11th_History_Telugu_Medium_Unit_17.indd 322 28-02-2023 14:39:53

కారన్‌వాలీస్ కంపెనీ పరిపాలనను నిర్వహించెను. కుట్రలు జరుగుటను కనుగొనుటకు మరియు శిక్షలు విధించుటకు ఒక యంత్రాంగమును ఏర్పాటు చేయుట మూలముగా క్లైవ్ రూపొందించిన ద్వంద్వ ప్రభుత్వ విధానమును ముగింపుకు తీసుకొచ్చెను. పన్ను వసూలు చేయు బాధ్యతను పరిపాలనా మరియు న్యాయ రంగము నుండి విడదీసెను. కలెక్టర్‌లను పన్ను వసూలుచేయుటకు మాత్రమే నియమించి, వారిని న్యాయ బాధ్యత నుండి తప్పించెను. సివిల్ మరియు క్రిమినల్ కోర్టులు పూర్తిగా సంస్కరించబడినవి. న్యాయ వ్యవస్థ యొక్క ఉన్నత నిలయాలు సాదర్ దివానీ అదాలత్ మరియు సాదర్ నిజామత్ అదాలత్ అగును. ఈ రెండు అత్యున్నత సివిల్ మరియు క్రిమినల్ కోర్టులు కలకత్తాలో స్థాపించబడి, గవర్నర్ జనరల్ మరియు అతని కౌన్సిల్ అధ్యక్షతన నడుపబడినవి. వాటి క్రింద నాలుగు ప్రావిన్స్ అప్పీళ్ కోర్టులు కలకత్తా, దక్కను, ముర్షిదాబాద్ మరియు పాట్నాలలో నెలకొల్పబడినవి. ఈ ఒక్కొక్క న్యాయస్థానములోను ముగ్గురు ఐరోపా న్యాయాధిపతులు మరియు వారికి సహాయముగా భారత సలహాదారుడు నియమింపబడిరి. ఈ న్యాయస్థానములకు క్రింద ఒక ఐరోపా న్యాయాధిపతి. అతనికి సహాయముగా కొంతమంది భారతీయులతో కూడిన జిల్లా మరియు నగర న్యాయస్థానములు స్థాపించబడినవి. ఒక్కొక్క జిల్లాలోను మరియు ముఖ్యమైన నగరములోను ఒక న్యాయస్థానం ఏర్పాటు చేయబడినది. వాటి క్రింద భారత న్యాయాధిపతులతో కూడిన మున్సీఫ్ న్యాయస్థానములు స్థాపించబడినవి. సివిల్ కేసులలో ఇస్లామ్ చట్టములు అనుసరించబడినవి. క్రిమినల్ కేసులలో సంబంధము కల్గినవారికి వారి మత ప్రాతిపదికన హిందూ చట్టము మరియు ఇస్లామ్ చట్టము అనుసరింపబడెను.

కారన్‌వాలీస్ యొక్క గొప్ప సేవ సివిల్ సర్వీసుల సంస్కరణలే. అతడు సమర్థులైనవారిని మరియు నిజాయితీగల వారిని పనిలో నియమించుటకు మార్గము చేసెను. కంపెనీ అధికారులకు తక్కువ జీతమును ఇచ్చి వారు స్వంతముగా వ్యాపారము చేయుటకు అనుమతించిన పాత సంప్రదాయమునకు ముగింపు పల్కెను. ప్రతిభ ఆధారముగా ఉద్యోగములు ఇచ్చినను భారతీయులు పనిచేయుటకు అర్హతలేని వారని భావించి, వారిని పనిలో నియమించుటకు నిరాకరించెను. ప్రతి జిల్లా 'తానా'లుగా (పోలీసు వృత్తములు) విభజింపబడెను. ఒక్కొక్క తానా భారత అధికారియైన 'దరోగ' (*daroga*) అధీనములో ఉండెను. కారన్‌వాలీస్ యొక్క పోలీసు వ్యవస్థ వారన్ హేస్టింగ్స్ కాలములో ఇంకను అభివృద్ధి చెందెను. న్యాయ మరియు రెవిన్యూ అధికారాలు విభజన చేయబడెను. కలెక్టరే మెజిస్ట్రేట్‌గా పనిచేయుట ప్రారంభించెను.

సివిల్ మరియు న్యాయ నిర్వహణను అభివృద్ధి చేసిన కారన్ వాలీస్, కంపెనీ ఉద్యోగుల విద్య మీద తగినంత శ్రద్ధ చూపలేదు. వెల్లస్లీ వారి యొక్క విద్య మరియు అభివృద్ధికి ప్రాముఖ్యతను ఇచ్చెను. ఇంగ్లాండ్ యొక్క స్వేచ్ఛావాద విద్యా విధానముతోపాటు భారతీయుల భాషలు, చట్టములు, ఆచారములు, అలవాట్లు మరియు భారతదేశ చరిత్ర మీద పౌరులు అవగాహన కలిగియుండవలెనని భావించెను. ఈ ఉద్దేశముతో కలకత్తాలోని విలియంకోటలో 1800లో ఒక కళాశాల స్థాపించబడినది. కంపెనీ యొక్క ప్రజాసేవకులకు ఇక్కడ 3 సంవత్సరముల శిక్షణ ఇవ్వబడెను. అనేకమంది ఐరోపా అధ్యాపకులు మరియు 80 మంది భారత పండితులు ఇక్కడ పనిచేసిరి. ఇదియే బెంగాలు ఓరియంటల్ పాఠశాలగా మారెను. 1806లో ఇంగ్లాండులో తూర్పు ఇండియా కళాశాల ప్రారంభింపబడెను. విలియంకోట కళాశాల మాదిరిగానే F.W. ఎల్లిస్ సెయింట్ జార్జ్‌కోట కళాశాలను 1812లో స్థాపించెను. ఇక్కడే దక్షిణ భారతదేశ భాషలు సంస్కృతముతో సంబంధములేని స్వతంత్రమైన భాషా కుటుంబమునకు చెందినవి అను అభిప్రాయము మొట్టమొదట ఏర్పడినది.

17.6 కంపెనీ పరిపాలనలో విద్య మరియు అభివృద్ధి (Education and Development under Company Rule)

విద్య

ఒక విద్యావేత్తయైన 'మాళ్వి' యొక్క సహకారముతో వారన్ హేస్టింగ్స్ ఒక 'మదరసా' ను స్థాపించినదే బ్రిటీషువారు విద్యకు చేసిన మొదట సేవ. ఈ మదరసా 40

11th_History_Telugu_Medium_Unit_17.indd 323 28-02-2023 14:39:53

మంది విద్యార్థులతో ప్రారంభించబడి, వారికి ఉపకార వేతనము అందించినది. ముస్లిములకు వారన్ హేస్టింగ్స్ చేసిన సేవమాదిరిగానే, హిందువులకు కూడా చేయుటకు అతనికి తరువాత బాధ్యతలు స్వీకరించినవారు సిద్ధముగా ఉండిరి. కారన్‌వాలీస్ 'వారణాసి'లో ఒక సంస్కృత కళాశాలను (1791) స్థాపించెను. అతని తరువాత వచ్చిన గవర్నర్లు 20 సంవత్సరములలో ఎటువంటి చర్యలు చేపట్టలేదు. కంపెనీ సంక్షేమము కొరకు భారతదేశములో విద్యాభివృద్ధిని చేపట్టుట అవసరములేదని భావించెను. తరువాత 1813 సంవత్సరపు చార్టర్ చట్టములో క్రమమైన విద్యావిధానమును రూపొందించవలెనని నిర్బంధించబడెను. హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా బాధ్యత స్వీకరించిన తరువాత క్రైస్తవ మిషనరీల సహాయముతో మాతృభాషా అభివృద్ధిని ప్రోత్సహించెను. 1817వ సంవత్సరములో కలకత్తాలో ఆంగ్ల భాషను, పాశ్చాత్య విజ్ఞానమును బోధించుట కొరకు భారత ప్రజల సహకారముతో స్థాపించబడిన హిందు కళాశాలకు ఇతడు పోషకుడుగా ఉండెను. అలెగ్జాండర్ డఫ్ వంటి క్రైస్తవ మత ప్రచారకులు కూడా విద్యాభివృద్ధికి కారకులుగా ఉండిరి. హేస్టింగ్స్ ముందుచూపు ఫలితముగా 1799లో పత్రికలకు విధించబడిన నియంత్రణ రద్దు చేయబడెను. ఇటువంటి పరిస్థితులలో 1818వ సంవత్సరములో "సమాచార్ దర్పణ్" అను బెంగాలీ వారపత్రిక ప్రారంభించబడెను.

1833 చార్టర్ చట్టము భారత ప్రజల అభివృద్ధిని మరియు ఆకాంక్షలను ఉద్ఘాటించెను. ఐక్య బ్రిటీషు ఇండియా యొక్క మొదటి గవర్నర్ జనరల్ అయిన విలియంబెంటిక్ ధగ్గీలను (సాంప్రదాయముగా దోచుకొనుట మరియు హత్య చేయుటకు అలవాటు కలిగియున్నవారు) అణచివేయుట ద్వారా, సతీసహగమన నిషేధము ద్వారా పాఠశాలలు మరియు కళాశాలలో ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టుట ద్వారా భారతీయ సమాజమును సంస్కరించెను. బెంటిక్ 1835 మార్చి లో కలకత్తా మెడికల్ కళాశాలను ప్రారంభించెను. ఈ కళాశాల విద్యార్థులు తమ విద్యను పూర్తిచేయడానికి 1844వ సం॥ లండన్‌కు పంపబడిరి. 1845 లో బొంబాయిలో 'గ్రాంట్ మెడికల్ కాలేజి' స్థాపించబడెను. 1847లో 'రూర్కి' (ప్రస్తుత (IIT) రూర్కీ)లో థామ్సన్ ఇంజినీయరింగ్ కళాశాల స్థాపించబడెను. 1849లో కలకత్తాలో బాలికల పాఠశాల ప్రారంభింపబడెను.

చార్టర్ (charter) అనునది ఒక దేశము యొక్క సార్వభౌమత్వ అధికారమును కేంద్రముగా చేసుకొని సర్వహక్కులు మరియు అధికారములు గల ఒక వాణిజ్య సంస్థనో లేదా నగరమునో ప్రారంభించుటకు అవకాశము ఇవ్వబడు చట్టము. ఎలిజబెత్ మహారాణి 1600లో ఇచ్చిన చార్టర్ మూలముగా తూర్పు ఇండియా కంపెనీ ప్రారంభించబడెను. వారన్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా 1773వ సంవత్సరము పదవి చేపట్టినప్పటి నుండి 20 సంవత్సరములకొకసారి ఈ చార్టర్ పునరుద్ధరణ చేయవలసిన అవసరముండెను. బ్రిటీషు రాచరిక ప్రభుత్వము యొక్క ప్రత్యక్షపాలన క్రిందకు భారతదేశమును తీసుకొనివచ్చుటకు ముందు ప్రకటించబడిన 1853 చార్టర్ చట్టమే చివరిదగును.

1835వ సంవత్సరములో మెకాలే ఒక చట్టసభ్యునిగా భారతదేశమునకు వచ్చెను. విద్యాబోర్డుకు అధ్యక్షునిగా నియమించబడెను. స్థానిక విద్య మీద అతనికి గౌరవము లేకుండెను. మెకాలే ఆంగ్ల మాధ్యమ విద్యను సిఫారసు చేసినందువలన, ప్రభుత్వము ఆంగ్ల భాషను అభ్యసనా భాషగాను, అధికార భాషగాను అంగీకరించెను.

డల్హౌసీ విద్యాభివృద్ధిపై ఆసక్తి ంచూపించెను. అతడు వాయువ్య మాగాణము యొక్క లెప్టినెంట్ గవర్నర్ (1843–1853) జేమ్స్ థామస్‌చే రూపకల్పన చేయబడిన మాతృభాషా విద్యా విధానమునకు మద్దతు తెలిపెను. చార్లెస్ ఉడ్ యొక్క 'విద్యా నివేదిక' (1854) ప్రాథమిక విద్య నుండి ఉన్నత పాఠశాలను మరియు కళాశాల విద్యను కలిగియున్న సమగ్రమైన పథకమగును. ప్రజా విద్యారంగము స్థాపించబడి మూడు మాగాణములలోను విశ్వవిద్యాలయములు స్థాపించబడెను. దీని తరువాత 1857లో మద్రాసు విశ్వవిద్యాలయము మరియు బొంబాయి, కలకత్తా విశ్వవిద్యాలయములు స్థాపించబడెను. డల్హౌసీ 'మెకాలే' విధానమును సవరించి మాతృభాషలో కూడా విద్యా సంస్థలు స్థాపించుటను ఆదరించెను.

11th_History_Telugu_Medium_Unit_17.indd 324 28-02-2023 14:39:53



మెకాలే

మెకాలే : భారతీయ సాహిత్యము, తత్వము, వైద్యము మొదలగువాటిలో మెకాలేకు దేనిలోను మంచి విషయము కనబడలేదు. 1835వ సంవత్సరములో విద్య గురించి అతడు రచించిన నివేదికలో ఈ విధముగా తెలిపియున్నాడు నాకు అరబ్బు మరియు సంస్కృత భాషలు తెలియవు. కానీ, అరబ్బు మరియు సంస్కృత భాషలలో గొప్పగా పరిగణింపబడు గ్రంథముల అనువాదములను చదివియున్నాను. నా దేశములోను మరియు ఇక్కడ (ఇండియాలో) తూర్పు భాషలలో ప్రావీణ్యము గల ప్రజలతో సంభాషించియున్నాను. ఒక మంచి ఐరోపా గ్రంథాలయములో ఒక అరలోయుండు గ్రంథములు అరేబియాలోను మరియు ఇండియాలో ఉన్న అన్ని సాహిత్య గ్రంథములకు సమము అనుటను వారిలో ఒకరు కూడా నిరాకరించగు.

ప్రస్తుతము మనకు మరియు మనము పరిపాలించుచున్న లక్షలకొలది ప్రజల మధ్య వ్యాఖ్యాతలుగా ఒక వర్గము తయారుచేయుటకు మన వంతు కృషి చేయవలెను. అది రక్తములోను, రంగులోను భారతీయులుగా; రుచిలోను, అభిప్రాయములలోను, విలువలలోను మరియు జ్ఞానములోను ఆంగ్లేయులుగా ఉండు ఒక వర్గము.

"ప్రాంతీయ భాషలను సంస్కరించి, పాశ్చాత్య పదకోశముల నుండి విజ్ఞాన సంబంధమైన పదములను సేకరించి, సమస్త ప్రజలకు ఏ విధముగా జ్ఞానమును అందించవచ్చునో ఆ విధముగా అందించు బాధ్యతను ఆ వర్గమునకే వదిలివేయవచ్చును".

అతడు జాతిమత భేదములు లేకుండా ప్రైవేటు వ్యక్తుల విద్యా సేవను ఆదరించు విధముగా, విద్యాదానములో పాల్గొను ప్రైవేటు వ్యక్తులకు మాన్యము ఇచ్చెను.

17.7 భద్రతా చర్యలు మరియు అభివృద్ధి కార్యకలాపాలు (Efforts at Safety and Developmental Measures)

పిండారి యుద్ధము

పిండారీలు అను దోపిడిదారులలో హిందువులు మరియు ముస్లిం అను ఇరు మతములకు చెందినవారుండిరి. సైన్య సహకార పద్ధతి కారణముగా ఉపాధిని కోల్పోయిన వేలకొలది వీరులు ఈ దోపిడిదారి కూటమిలో చేరి ఆందోళన కలిగించు విధముగా అభివృద్ధి చెందిరి. ఆంగ్లేయులు పిండారులపై యుద్ధమును ప్రకటించిరి. కానీ అది మారాఠీయులకు వ్యతిరేకమైన యుద్ధముగా మారెను. ఈ యుద్ధము పలు సంవత్సరములు (1811–1818) కొనసాగినను మధ్యభారతదేశ మొత్తముగా చివరిలో బ్రిటీషువారి అధీనములోనికి వచ్చినది.



ప్రజలు నిప్పంటించుకొనుట



విలియం బెంటిక్

థగ్గీల అణచివేత (Suppression of Thuggee)

థగ్గీలు14వ శతాబ్దము నుండి ఢిల్లీ మరియు ఆగ్రాకు మధ్య ప్రాంతములలో కొల్లగొట్టుచున్న దోపిడీదారుల సమూహము. ప్రతిజ్ఞలు చేసుకొంటూ కొన్ని ఆచారములు పాటిస్తూ వారి వ్యవస్థను పటిష్టము చేసుకొని అమాయక బాటసారులను కాళిమాత పేరుతో చంపుతుండిరి. థగ్గీలను పూర్తిగా నిర్మూలించుటకు విలియం బెంటిక్ ప్రభువు ఒక ప్రణాళికను రూపొందించి వారిని నాశనం చేయుటకు విలియం స్లీమన్‌ను నియమించారు. 1831 నుండి1837 వరకు గల మధ్య కాలములో



థగ్గీలు

11th_History_Telugu_Medium_Unit_17.indd 325 28-02-2023 14:39:54

3000 మంది థగ్గీలు ఖైదు చేయబడిరి. 500 మంది ప్రభుత్వ తరపు సాక్ష్యులుగా మారారు. థగ్గీలను అనుసరిస్తూ 1860వ సంవత్సరములో ఏర్పడిన సమస్యలు ముగింపునకు వచ్చెను.

మరణించిన భర్త చితిలో దూకి, భార్య మరణించెడి 'సతి' అనెడి దురాచారాన్ని రూపుమాపడంలో విలియం బెంటిక్ అత్యంత మానవతావాదంతో వ్యవహరించెను. అతనికి ముందు పాలించిన గవర్నర్‌లు 'సతి' వ్యవస్థ మత విశ్వాసంలో భాగమని తలంచి నామమాత్రంగానే తప్ప గట్టి ప్రయత్నాలేవీ చేయలేదు. అయితే, దీనిని ఇంతటితో అంతమొందించుటకు ఒక చట్టమును (సతి నిషేధ చట్టం, 1829) రూపొందించెను. ఈ అమానుష ఆచారాన్ని నిర్మూలించుటలో రాజా రామ్మోహన్‌రాయ్ యొక్క ప్రచారం మరియు ప్రయత్నాలు ముఖ్య భూమికను పోషించెను.

రైల్వే, తంతీ మరియు తపాలా పద్ధతి

మొట్టమొదట రైలు మార్గము అమర్చుటకు ఐరోపా వ్యాపార సంఘములు కోరిక పెట్టిరి. భారతదేశములో విజయవంతముగా రైలుమార్గ రవాణా నెరవేర్చుటకు సాధ్యమగునా? అను సందేహము తూర్పు ఇండియా వర్తక సంఘ నిర్వాహకుల మధ్య ఉండెను. రైలు మార్గ రవాణా మూలముగా ఆర్థికపరమైన అనుకూలములు ఏర్పడునని డల్హౌసి వాదించి ఒప్పించెను. 1857 గొప్ప తిరుగుబాటు కాలం నాటికి మూడు వందల మైళ్ళు దూరము వరకు మాత్రమే రైలు మార్గము అమర్చబడియుండెను.

భారతదేశము మరియు లండన్‌ల మధ్య తంతి తపాలా సేవను ఏర్పరచమని పలు కోరికలు పెట్టినందువలన, 1854 వ సంవత్సరములో భారతదేశములో తంతి తపాలా ప్రారంభమైనవి. 1857వ సంవత్సరము గొప్ప తిరుగుబాటు సమయములో దీని ముఖ్యత్వము గ్రహించబడినది. 1857వ సంవత్సర గొప్ప తిరుగుబాటుకు తరువాత అది ముఖ్యమైన అవసరమను స్థితిని పొందెను. లండన్‌కు కలకత్తాకు మధ్య సందేశం అందడానికి పలు రోజులు అగు సందర్భము మారి, 28 నిమిషాలలోనే సందేశాలు పంపుటకు తంతి మార్గదర్శకమయ్యెను. ఐరోపాకు భారతదేశమునకు మధ్య గల దూరము 1869వ సంవత్సరములో సూయజ్ కాలువ మార్గము ప్రారంభించుట కారణముగా సుమారు 4000 మైళ్ళు తగ్గినది. 1870 నాటికి బ్రిటీషు ప్రభుత్వము లండన్ ఇండియా కార్యాలయములో ప్రభుత్వ కార్యదర్శితో సమర్థవంతమైన సంబంధమును ఏర్పరచుకొనిరి. తదనంతరం, కర్జన్ మినహా ఇతర గవర్నరు జనరల్‌లు తూర్పు ఇండియా వర్తక సంఘ ముఖ్య కార్యాలయముగా వ్యవహరించిన వైట్‌హాలును సంప్రదించకుండా నిర్ణయములు తీసుకోవడానికి ఇష్టపడలేదు.

1853వ సంవత్సరం బొంబాయి నుండి థానా వరకు రైలు మార్గము, 1854–55లో హౌరా నుండి రాణిగంజ్ వరకు రైలుమార్గము అమర్చబడెను. దక్షిణ భారతదేశములో మొదటి రైలు మార్గము 1856వ సంవత్సరము రాయపురం నుండి ఆర్కాటు వరకు నిర్మించబడినది. ఆ సంవత్సరములో ప్రారంభించబడిన రైలు నిలయాలలో రాయపురం రైలు నిలయం ఒకటి.



మొదటి రైలు మార్గము: బొంబాయి – థానా

నీటిపారుదల సౌకర్యము



ఆర్థర్ కాటన్

నీటి పారుదల సౌకర్యములను ఏర్పరచుటను బ్రిటీషు ప్రభుత్వము పూర్తిగా నిరాకరించెను. భారత రాజులు నిర్మించిన కాలువలు, చెరువులు నిరుపయోగముగా ఉన్ననూ వాటిని పనురుద్ధరించేందుకు, నవీనపరచుటకు తూర్పు ఇండియా వర్తక సంఘము ప్రయత్నించలేదు. మద్రాసులో ఆర్థర్ కాటన్ అను ఇంజనీరింగ్ అధికారి వ్యక్తిగత ఆసక్తితో కొన్ని నీటిపారుదల సౌకర్యములు నెరవేరెను. తీవ్ర వ్యతిరేకతల మధ్య కొల్లిడంకు అడ్డముగా 1836లో

11th_History_Telugu_Medium_Unit_17.indd 326 28-02-2023 14:39:54

ఆనకట్టను నిర్మించి, కృష్ణానదికి అడ్డముగా ఆనకట్టను నిర్మించుటకు 1853వ సంవత్సరం పనులను ప్రారంభించారు. బ్రిటన్ ప్రభుత్వ పరిపాలనా అధీనములోనికి భారతదేశం వెళ్ళుటకు ముందుగా ఉత్తర భారతదేశములో 1830లో యమునా కాలువ, 1857 గంగా కాలువను 450 మైళ్ళు వరకు పొడిగించు పనులు పూర్తి అయ్యెను. 1856లో పంజాబు ప్రాంతములో అమరిన బారి దోబ్ కాలువ త్రవ్వు పనులు ముగిసెను. కానీ, కాలువ నీటి మూలముగా మట్టిలో లవణీయత పెరిగి అవసరంలేని ప్రాంతములలో నీరు నిలిచి పర్యావరణ విపత్తుకు దారితీసెను.

అడవులు

బ్రిటీషు ఇండియా ప్రభుత్వమునకు ఆదాయము చేకూర్చు విధముగా సారవంతమైన నేలలు ఉండెను. అందువలన వ్యవసాయ భూములను విస్తరించుటకు ప్రయత్నములు చేపట్టి, దానికోసం అడవులు నాశనం చేయబడెను. జంగల్ మహాల్ అడవుల నుండి జమీనులను ఏర్పరచి, వాటిని వేలం వేసిన తరువాత వ్యవసాయమునకు ఉపయోగించిరి. ఈ నేలలో పూర్వీకముగా నివసించు సాంతాల్ అను గిరిజన ప్రజలను పారద్రోలిరి. అందువలన సాంతాల్ జాతి ప్రజలు బ్రిటీషు ప్రభుత్వమును ఎదురించిన మొదటి గిరిజన ప్రజలుగా ఉండిరి. ఐరోపా కొండ ప్రాంతములలో తోట పంటల వ్యవసాయమునకు భూములను తక్కువ వెలకు అమ్మినారు. భారతదేశ రాజులు మరియు జమీందారులు తోటపంటలను పైరుచేయు ఆసక్తితో అడవులను నాశనం చేశారు, కాఫీ పంటలలో తగిన దిగుబడి రాలేదు. అయిననూ, క్రమముగా అడవులను నాశనంచేసి, కాఫీ తోటల ఏర్పాటుకు ప్రయత్నము చేస్తూనే ఉండిరి. రైలు మార్గ రహదారులను నిర్మించు ఉద్ధేశముతో అధిక మొత్తములో వృక్షములు నరికి వేయబడెను. 1870 లో సరాసరి 10 లక్షల వృక్షములను నరికి రైలు పట్టాలు అమర్చుటకు ఉపయోగించిరి. భారతదేశ వృక్షములలో సాల్, దేవదారు మరియు టేకు వంటి అధిక దృఢత్వం కలిగిన వృక్షములు అధికముగా నరికివేయబడ్డాయి. ఇంగ్లాండులో రైలు మార్గము ఏర్పరచుటకు భారతదేశము నుండి కొయ్య కలప పంపబడెను. భారతీయ అటవీ సంపద నాశనం కాదనే అపోహ బద్ధలైనది. ఈ తరుణములో అడవుల నిర్వహణను అర్థం చేసుకోవడానికి, నియంత్రణలోనికి తీసుకురావడానికి 1865లో భారతీయ అటవీ చట్టమును రూపొందించెను. వివక్షతతో కూడిన ఈ చట్టము స్థానిక ప్రజలు అటవీ వనరులను వినియోగించుటను నిషేధించుట వలన, వారు అసంతృప్తిని తెలిపిరి. వారి వ్యతిరేకతను మరియు నిర్లక్యతను అరికట్టుటకు 1871లో క్రూరమైన గిరిజన నేరాల చట్టమును రూపొందించారు. వలస పాలనలో కాలానుగుణముగా గిరిజన ప్రజలు వలస ప్రభుత్వానికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేశారు. వలస పాలనలో అమలుపరచిన ఈ అటవీ చట్టాలు ఇప్పటికీ ప్రజల మనసులలో భయాన్ని కలిగిస్తున్నాయి.

17.8 పరిశ్రమల క్షీణత మరియు సంపద దోపిడి (Deindustrialization and Drain of Wealth)

ఐరోపా దేశములు తూర్పు నుండి అధిక మొత్తములో చేసుకొన్న దిగుమతులకు సమానముగా ఎగుమతి చేయుటకు వీలుకాలేదు. తూర్పు దేశాల నుండి ఎగుమతి చేయబడిన సుగంధద్రవ్యాలు, ప్రత్తి, ఆభరణాలు మొదలైనవాటికి ప్రత్యామ్నాయంగా ఐరోపా దేశముల నుండి ఏమియూ అవసరం లేకుండెను. ఈ సందర్భములో ఇంగ్లాండులో వస్త్ర పరిశ్రమ ఉత్పత్తిలో ఏర్పడిన పారిశ్రామిక విప్లవము మొదటిసారిగా తారుమారైనది. ఆ తరువాత భారతదేశములోని పరిశ్రమలను ఉద్ధేశపూర్వకముగా నాశనం చేశారు. ప్రపంచములోని వస్త్ర ఎగుమతిలో అగ్రగామిగా వెలసిన భారతదేశము, లాంకాషియర్ (ఇంగ్లాండు) ప్రత్తి వస్త్రములకు మార్కెట్‌గా రూపాంతరం చెందెను. తక్కువ ధరకు యంత్రాల సహాయముతో తయారుచేయబడిన బ్రిటీషు ఉత్పత్తులు భారతీయ మార్కెట్టులో కుప్పలుగా పేరుకుపోయాయి. ఎక్కువ కాలము వాడుటకు అనుకూలముగాను, తక్కువ ధరకు విక్రయించుట వలన భారతీయులచే ఉత్పత్తి చేయబడు హస్తకళా వస్తువులు ఉపయోగించుట బలహీనమై వస్తువుల ఉత్పత్తి నశించుటకు కారణమయ్యెను.

మొదటి 30 సంవత్సరములు కంపెనీ ఎటువంటి దిగుమతి సుంకం లేకుండా బ్రిటన్ నుండి భారతదేశమునకు వస్తువులను దిగుమతి చేయు విధానమును అనుసరించినది. ఈ వస్తువుల ధర

11th_History_Telugu_Medium_Unit_17.indd 327 28-02-2023 14:39:54

స్వదేశీ ఉత్పత్తుల ధరల కంటే తక్కువగా ఉండెను. అదేసమయములో భారతీయ ఉత్పత్తులపై అధిక పన్నులను విధించి, వాటిని బ్రిటన్ మార్కెట్‌లలో అమ్ముటకు వీలుకానట్లుగా చేశారు. ఈ విధానము భారత చేనేత వృత్తులవారిని మరియు వ్యాపారస్తులను ఎక్కువగా బాధించెను. చేనేత వృత్తులవారు ఎక్కువ మొత్తములో తమ వృత్తులను విడిచి, జీవనాధారం కోసం వ్యవసాయ పనులకు వెళ్ళుటకు బలవంతపరచబడిరి. అత్యధిక సంఖ్యలో వ్యవసాయ పనులందు చేనేత కార్మికులు చేరడం వలన, భూమిపై ఒత్తిడి పెరిగి మరింత క్లిష్టమైన పరిస్థితిగా మారెను.

ముస్లీముల పరిపాలనా విధానమును బ్రిటీషు పరిపాలనా విధానము నుండి వేరుపరచిన విలియం బెంటిక్, అంతకు మునుపటి పరిపాలనా విధానము ప్రయోజనకరముగా ఉండెనని భావించెను. బెంటిక్ ప్రకారము: అనేక విధముగా ముస్లీముల పరిపాలన మనల్ని మించిపోయెను. వారు దండయాత్ర చేసి ఆక్రమించిన దేశములలో స్థిరపడ్డారు; వారు స్థానిక ప్రజలతో వివాహ సంబంధములు కలిగియుండిరి, పలు రకములైన అధికారములు కల్పించిరి; ఆక్రమణదారులు మరియు లొంగదీసుకున్నవారు ఏకాభిప్రాయమును మరియు ఆలోచనను కలిగియుండిరి. దీని విరుద్ధముగా మన పరిపాలనా విధానము ఉండినది. శతృత్వము మరియు స్వార్థం కనికరములేనివని దీని అర్థము.

భారతదేశములో బ్రిటీషువారి ఆదాయమునందు మిలిటరీ మరియు సివిల్ పరిపాలనా నిర్వహణకు 80 శాతము మిగిలిన 20 శాతము మాత్రమే ఇతర శాఖలకు వెచ్చించు పరిస్థితి 1855లో ఉండెను. వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం చేయబడెను. నీటి పారుదల సౌకర్యము కల్పించలేదు. వలస ప్రభుత్వము నీటిపారుదలకు ముఖ్యత్వమును ఇవ్వమని రైలుమార్గమునకు చూపు ఆసక్తిని తగ్గించమని ఆర్థర్ కాటన్ చేసిన సిఫార్సు ఇంగ్లాండు ఏకాధిపత్య ప్రభుత్వముచే నిరాకరించబడెను. 19వ శతాబ్ద చివరిలో వరుసగా ఏర్పడిన కరువుల కారణముగా బ్రిటీషు ప్రభుత్వము ఆనకట్టలను నిర్మించుటకు కొన్ని నడవడికలను చేపట్టు విధముగా ప్రేరేపించెను.

రైత్వారి పద్ధతి యొక్క ముఖ్య ఉద్దేశము క్షీణించిన, మోసపూరిత జమీందారుల నుండి వ్యవసాయ భూములను అని చెప్పబడిననూ, వాస్తవానికి పెద్ద భూస్వాములే శక్తివంతులైరి. రైత్వారి ప్రాంతములలో గుత్తాధిపత్య వ్యవసాయ శ్రేయస్సును గురించి ప్రభుత్వము శ్రద్ధ చూపలేదు. భూమిపన్ను ప్రభుత్వమునకు ముఖ్యమైన ఆదాయముగా ఉన్నందున కఠినమైన పద్ధతులను అనుసరించి పన్ను వసూలు సిద్ధాంతమును కలిగియుండెను. కంపెనీ ప్రభుత్వముచే మద్రాసులో నియమించబడ్డ టార్చర్ కమిషన్ నివేదిక ప్రకారం, పన్ను వసూలుచేయు అధికారులు మరియు పోలీసు అధికారులు పన్ను వసూలుచేయు సమయములో వ్యవసాయదారులపై

ఇంగ్లాండు లోక్‌సభ సెలక్ట్ కమిటి 1840వ సంవత్సరపు విభాగమునకు చెందిన చార్లస్ ట్రావెలియన్ క్రింది విధముగా తెలిపెను. "బెంగాలులో గతంలో పండించిన మేలురకపు పట్టులాంటి ప్రత్తి నుండి ఢాకా మస్లీన్ అను నాణ్యమైన బట్టలను నేయుచుండిరి. ఇలాంటి వాటిని చూచుట చాలా అరుదు. ఢాకా నగరపు జనాభా 150, 000 నుండి 30,000 లేదా 40,000 వరకు క్షీణించుటతో సహా ఆ నగరము మలేరియా వ్యాధి మరియు అడవులు వేగముగా ఆక్రమించుకొనెను. భారతదేశపు మాంచెస్టర్ అని పిలువబడిన ఢాకా నగరము, ప్రస్తుతము దాని ముఖ్యత్వమును కోల్పోయి పేదరికములో చిక్కుకుంది. అక్కడ అసాధారణమైన వాతావరణముతో మిక్కిలి భయంకరముగా ఉన్నది."



ఫ్రెంచి క్యాథలిక్ మతాధికారి అయిన అబే దుబాయిన్ 1823లో యూరప్‌కు తిరిగి వచ్చే ముందు ఇలా చెప్పాడు, "మద్రాసు మాగాణములోని వివిధ జిల్లాలందు వేలకొలది నేత కార్మికులు ఆందోళన మరియు ఆకలితో ఎక్కడికక్కడ మరణించుచుండిరి".

"వ్యాపార చరిత్రలో ఇలాంటి విషాదం ఎన్నడూ జరగలేదు. ప్రత్తి చేనేత కార్మికుల ఎముకలతో భారతదేశ గంగా మైదానము వెల్లవేసినట్లు ఉండెను" అని గవర్నర్ జనరల్ విలియం బెంటిక్ చెప్పెను.

11th_History_Telugu_Medium_Unit_17.indd 328 28-02-2023 14:39:54

చేసిన అరాచకములను గురించి వివరముగా చెప్పబడింది. కావున, ఈ టార్చర్ కమిషన్ 1858లో రద్దు చేయబడెను.

17.9 కరువు, మరియు ఒప్పంద కార్మికులు (Famines and Indentured labour)

భారతదేశమునకు కరువు క్రొత్తది కానప్పటికీ, బ్రిటీషు పరిపాలనాకాలములో అప్పుడప్పుడూ ఏర్పడుటతోసహా చాలా భయంకరమైనదిగా ఉండెను. 1800 నుండి 1825 వరకు నాలుగు కరువులు మాత్రమే సంభవించెను. కానీ ఆ శతాబ్దపు చివరి 25 సంవత్సరాల్లో 22 కరువులు ఏర్పడెను. ఈ కరువులలో 50 లక్షలకు పైగా ప్రజలు మరణించారని పరిగణించబడినది. మాజీ సివిల్ సర్వీస్ అధికారియైన రోమేష్ చందర్ దత్ 1901 సంవత్సరపు లెక్కలు ప్రకారము 1860వ సంవత్సరమువరకు 10 భయంకరమైన కరువులు ఏర్పడి, దాని కారణముగా 15 మిలియన్ల మంది ప్రజలు మరణించారని చెప్పబడెను.

లైస్‌జ్ ఫెయిర్ (వాణిజ్యంలో ప్రభుత్వం జోక్యం చేసుకోకుండుట) అను సిద్ధాంతమును పాటించు విధముగా 1833లో వలస ప్రభుత్వము తీసుకొనిన నిర్ణయమును కరువుకాలములలో కూడా కఠినముగా పాటించారు. అనేక సంవత్సరములు పాశ్చాత్య విద్య చదువుతున్న భారతీయ యువత బ్రిటీషు పాలన భారతదేశాన్ని పేదరికంలో ఉంచినదని వాదించారు. ఒరిస్సాలో ఏర్పడిన కరువులో మూడింట ఒక వంతు ఆకలి మరియు వ్యాధి కారణముగా మరణించుట ఆధారముగా చెప్పవచ్చును. ఈ సంఘటన దాదాబాయ్ నౌరోజి జీవితమంతయూ భారతదేశ పేదరికం గురించి పరిశోధన చేయడానికి దారితీసింది.

> అప్పటి మద్రాసు మాగాణములోని గుంటూరు జిల్లానందు 1833వ సంవత్సరం ఏర్పడిన కరువును గురించి ఒక ప్రత్యక్ష సాక్షి (ఆంగ్లేయుడు) యొక్క కథనం:- చాలా క్లిష్టమైన పరిస్థితులలో మానవులు ఎలాంటి అసహ్యకరమైన ఆహారాన్ని తీసుకొంటారో అని ఆలోచించడానికి కూడా మిక్కిలి భయంకరముగా ఉండెను. ఎందుకనగా ప్రాణము గల కొందరు చనిపోయిన కుక్కను మరియు గుఱ్ఱములను ఆత్రుతగా తినడం చూశాను. మరొకరోజు దురదృష్టవశాత్తుగా కోటనుండి బయటకు వచ్చిన గాడిదను చూసి దానిమీద తోడేళ్ళులాగా దూకి ముందటికాళ్ళు, వెనుకటి కాళ్ళు అను వ్యత్యాసము చూడక అచ్చోటనే దానిని చంపి రుచి చూడడం చూశాను.

మద్రాసు మాగాణములో కరువు (1876-78):

మద్రాసు మాగాణములో 1876-78వ సంవత్సరము క్రమముగా రెండు ఋతుపవనాల వైఫల్యము కారణముగా భయంకరమైన కరువు ఏర్పడెను. వైశ్రాయి లిట్టన్ ప్రభువు ఒరిస్సాలో పాటించిన సహాయ విధానమునే అనుసరించెను. కరవు ఫలితముగా మద్రాసు మాగాణములో 35 లక్షల మంది ప్రజలు మరణించారు.

తోట పంటల పరిచయము, కొండ ఏటువాలు ప్రాంతములో పైరుచేయు విధానములో అభివృద్ధి కారణముగా శ్రీలంక, మొరిషియస్, ఫిజి, మలయా, కరేబియన్ దీవులు, నేట్టల్ మరియు దక్షిణాఫ్రికా అధిక కార్మికుల అవసరము ఏర్పడెను. ప్రారంభకాలములో బానిసలను కార్మికులుగా ఉపయోగించిరి. కంపెనీ ప్రభుత్వము 1843 వ సం॥ భారతదేశమునందు బానిస విధానమును నిర్మూలించిన తరువాత ఒప్పంద కార్మిక విధానము పరిచయము చేయబడెను. ఈ విధానములో కార్మికులు 5 సంవత్సరములు పనిలో నియమించబడి, చివరిలో ప్రయాణమునకు డబ్బులు ఇచ్చిన తరువాత స్వదేశమునకు తిరిగి రావచ్చును. పేదరికమునకు నెట్టబడిన కార్మికులు మరియు చేనేత కార్మికులు కొంత డబ్బునైనా సంపాదించగలమని ఆశతో ఈ ఒప్పందమును అంగీకరించి వెళ్ళారు. కానీ, దానికి బదులుగా వారి పరిస్థితి బానిస పద్ధతి కంటే మోసముగా మారినది. వలస ప్రభుత్వము భూమిలేని వ్యవసాయ కూలీలను మోసగించి, అపహరణచేసి తీసుకొని వచ్చుటకు మధ్యవర్తులను నియమించెను. క్రొత్త బానిస పద్ధతి ప్రకారము దాదాపు 150 మంది అమాయక ఒప్పంద కార్మికులు 1828లో తంజావూరు నుండి శ్రీలంకలోని బ్రిటీషువారి కాఫీ తోటలకు ఒప్పంద కార్మికులుగా పంపబడ్డారు. వారందరూ పనుల నుండి తప్పించుకొని పారిపోయిరి. తప్పించుకొని

11th_History_Telugu_Medium_Unit_17.indd 329 28-02-2023 14:39:54



మద్రాసులో కరువు



ఒరిస్సాలో కరువు



ఒప్పంద కార్మికులు

పారిపోవడం నేరముగా పరిగణించి, 1830లో నూతన విధులతో కూడిన చట్టాన్ని ఏర్పరచి నియమించుట ప్రారంభించారు. ఈ విధానము ఇంకనూ మోసంగా మారెను. అయిననూ ఆకలి చావుల నుండి తప్పించుకొనుటకు ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి బానిసత్వ విధానములో చేరారు.

మద్రాసు గవర్నర్ 1815వ సంవత్సరము శ్రీలంక గవర్నరు నుండి కాఫీ తోటలో పనిచేయుటకు కార్మికులు కావలెనని ఒక లేఖను పొందెను. మద్రాసు గవర్నరు తంజావూరు కలెక్టరుకు ఈ లేఖను పంపారు. విచారణ తరువాత ప్రజలు మట్టితో చాలా అనుబంధం కలిగియున్నారని, అందువలన కొంత ప్రోత్సాహం అందించకపోతే వారిని వారి స్వంత నేల నుండి బయటకు వెళ్ళేలా చేయడం అంత సులభంకాదని చెప్పారు. ఆ ప్రాంతములో ఏర్పడిన రెండు కరువులు (1833 మరియు 1843వ సంవత్సరములో) ఎటువంటి ప్రభుత్వ ప్రోత్సహాలు లేదా రాయితీలు లేకుండా శ్రీలంకకు వలస వెళ్ళి, కాఫీ మరియు తేయాకు తోటలో ఒప్పంద కార్మికులుగా పనిచేయు నిర్బంధమునకు రైతులు గురియైరి. సుమారు 15 లక్షల (14,44,407) ప్రజలు 1843–1868వ సంవత్సరపు మధ్యకాలములో మద్రాసు నుండి శ్రీలంకకు ఒప్పంద కార్మికులుగా వెళ్ళారు.

ఒప్పంద కార్మిక విధానము: ఈ రోజుల్లో అమలులో ఉన్న ఒప్పంద కార్మికుల విధానమునకు పూర్తిగా భిన్నమైన శిక్షార్హమైన ఒప్పంద విధానమిది. ఈ విధానములో కూలీలు (భారతదేశ ఒప్పంద కార్మికుని పేరు) జైలు లాంటి పరిస్థితులలో పనిచేయవలెను. పనిలో నిర్యక్ష్యం చేసినచో లేదా పనిచేయడానికి నిరాకరించినచో, పనిచేసి చేయనట్లుగా ఉన్నచో, ఆజ్ఞను మీరినచో, ఒప్పంద కాలము ముగియుటకు ముందే పని నుండి వైదొలగినచో జీతమును తిరస్కరించవచ్చు లేదా జైలు శిక్షకు దారితీయును. ఓ చిన్న సమస్య వచ్చిననూ తోట యజమానులు చట్ట విధుల ఆధారముగా కార్మికులకు వేతనమును నిరాకరించి వారిని జైలులో పెట్టుచుండిరి. వేతనము పెంచుటకు లేదా ఒప్పందమును ఉల్లంఘించుటకు, కార్మిక సంఘములను ఏర్పరచి పోరాడుటకు ఒప్పంద కార్మికచట్టం తోట కార్మికులకు అనుమతిలేదు. భారతి తన 'చెరుకు తోట' పాటలో మహిళా తోట కార్మికుల కష్టాలను గాధగా చిత్రీకరించాడు.

సంపద దోపిడి (Drain of Wealth)



దాదాబాయి నౌరోజి

"భారతదేశములో పేదరికము బ్రిటీషువారి చేతకాని పరిపాలన" (*Poverty and Un-British Rule in India*) అను పుస్తకమునందు ఆంగ్లేయులకు ముందు దండయాత్ర చేసిన పరిపాలకులు ఎట్లు భిన్నముగా ఉండేవారో దాదాబాయ్‌నౌరోజి వివరించారు. ఆంగ్లేయులకు ముందు దండయాత్ర చేసినవారు దోపిడి చేసుకొని వారి దేశములకు తిరిగి వెళ్ళిపోయారు. వారు భారతదేశమును గాయపరుచుటలో మిక్కిలి సందేహములేకున్ననూ, కార్యాచరణతో కూడిన భారతదేశము కొంతకాలములోనే పుంజుకొనెను. ఆ

11th_History_Telugu_Medium_Unit_17.indd 330 28-02-2023 14:39:55

విధముగా కాకుండా, దండయాత్రలు చేసినవారు పరిపాలకులుగా మట్టిలో స్థిరపడినప్పుడు వారి పరిపాలనా విధానము ఎట్లుండిననూ ఇక్కడి నుండి సంపదను అపహరించలేదు; సత్ప్రవర్తన భంగపరచలేదు. ఆంగ్లేయ పరిపాలన ఈ సిద్ధాంతము నుండి వేరుపడును. ప్రజల సొమ్ముతో చేసిన యుద్ధముల కారణముగా అప్పుల భారమై గాయాన్ని నయముకానట్లుగా రక్తాన్ని పీల్చి ప్రాణమును తీయువిధముగా దోపిడీలు చేయుచుండిరి.

నౌరోజి తన వాదనలో, భారతదేశము నుండి అధిక మొత్తము ధనము స్వదేశీ ఖర్చుల రుసుముగా (Home Charges) ఇంగ్లాండుకు చేరెనని వాదించెను. స్వదేశీ ఖర్చుల రుసుమును క్రింది విధముగా తెలుపవచ్చును.

- కంపెనీ వాటాదారులకు ఇచ్చిన లాభము
- ఐరోపా అధికారులు, ఐరోపా వ్యాపారస్తులు, తోట యజమానులులాంటి వారి జీతములు, పొదుపు అను పేరుతో ఇంగ్లాండులో నిల్వపరచిన నగదు.
- సైనిక, సివిల్ సర్వీసు నుండి పదవీ విరమణ పొందినవారికి అందించిన విరమణ ప్రోత్సాహక నగదు.
- లండనులో అమరియున్న భారతీయ కార్యాలయములలో పనిచేయు కార్మికులకు మరియు కార్యదర్శికి వెచ్చించు జీతము.
- భారతదేశములో ఏర్పడిన యుద్ధమునకు వెచ్చించు ఖర్చులు, యుద్ధము కొనసాగించుటకు బ్యాంకుల నుండి పొందిన అప్పులకు వడ్డీ మరియు రైలు రవాణా రహదారులు నిర్మించుటకు చేసిన ఖర్చులు.

ఇంగ్లాండుకు ఇండియా 1837 నాటికి ఇవ్వవలసిన అప్పు130 మిలియన్ల పౌండ్లు అగును. అది కొంతకాలానికి 220 మిలియన్ పౌండ్లుగా పెరిగింది. ఈ పెరిగిన 18 శాతం అప్పు ఆఫ్ఘానులతో, బర్మావారితో యుద్ధముచేసినపుడు వెచ్చించినట్లుగా చెప్పబడెను. ప్రభుత్వ నివేదిక ప్రకారము 1908 సంవత్సరం నాటికి రైలు మార్గములను నిర్మించుటకు మాత్రము భారతదేశపు అప్పు 177.5 మిలియన్ల పౌండ్లు అని చెప్పబడెను. భారతదేశములో పెట్టుబడులు క్షీణించినపుడు బ్రిటీషు ప్రభుత్వము ఇంగ్లాండులోని ప్రైవేటు రంగము నుండి పెట్టుబడులను సేకరించెను. ఈ విధముగా సేకరించిన మొత్తమునకు ఖచ్చితముగా 5 శాతమువడ్డీని ఇచ్చుటకు స్టెర్లింగ్ అంగీకరించినది. ఈ విధముగానే భారతదేశమునకు 220 మిలియన్ల పౌండ్లు వరకు నష్టమేర్పడెను.

భారతదేశములో ఆంగ్లేయుల ఈ సంపద దోపిడి ధోరణిని వర్ణించిన దాదాబాయ్ నౌరోజి, ఈ సంపదలు భారతదేశములోనే ఉండి ఉంటే ఈ దేశము అభివృద్ధి చెందియుండును అనెను. ఇంకనూ గజనీ మహమ్మద్ దోపిడి 18 దండయాత్రలతో ముగియగా, బ్రిటీషువారి దోపిడి నిరవధికంగా కొనసాగించెనని చెప్పెను. ఆర్.సి.దత్ లెక్కల ప్రకారము మహారాణి విక్టోరియా పరిపాలన కాలంలో చివరి పది సంవత్సరముల (1891–1901) మొత్త ఆదాయము 647 మిలియన్ల పౌండ్లలో, 159 మిలియన్ల పౌండ్లు ఇంగ్లాండునకు పంపబడెనని తెలిపెను. ఇది దేశం యొక్క మొత్తము ఆదాయములో 44 శాతముగా లెక్కింపబడినది

సారాంశము

- ఆంగ్ల తూర్పు ఇండియా కంపెనీ బాధ్యతలను విడిచి, అధికారమును మాత్రమే ఉపయోగించినందువలన ఏర్పడిన ఫలితములను వివరించుట.
- దత్తత స్వీకరణ పద్ధతి మరియు సైనిక సహకార పద్ధతుల మూలముగా భారతదేశ రాజ్యములను ఆంగ్లేయ పరిపాలనాధీనములో కలుపుకొనుట.
- బెంగాలులోని శాశ్వత భూమిశిస్తు మరియు జమీందారీ విధానాలు, మద్రాసు మాగాణములోని రైత్వారి సిద్ధాంతమును వివరించుట.
- ప్రజా జీవితములో పౌర మరియు న్యాయపరమైన సంస్కరణముల ద్వారా ఏర్పడిన మార్పులను వివరించుట.
- గవర్నర్ జనరల్ యొక్క అభివృద్ధి పనులు, సామాజిక, సాంస్కృతిక మరియు విద్యా సంస్కరణములను వివరించుట.

11th_History_Telugu_Medium_Unit_17.indd 331 28-02-2023 14:39:55

- ప్రజలతో సన్నిహిత సంబంధాలకు రైలు మార్గము మరియు తంతి తపాలా ఏవిధముగా తూర్పు ఇండియా కంపెనీకి తోడ్పడెనో వివరించుట.
- ఇంగ్లాండునకు భారతదేశపు సిరిసంపదలు దోచుకొనిపోవుటను దాదాబాయ్‌నౌరోజి తన సంపద దోపిడి సిద్ధాంతము నందు వివరించెను.
- తూర్పు ఇండియా కంపెనీ దోపిడి సిద్ధాంతము కారణముగా తీవ్రమైన కరువులు రూపొంది వ్యవసాయదారులు, చేనేత వృత్తి కార్మికులు స్వదేశమును విడిచి, ఇతర ఆంగ్లేయ వలస ప్రాంతములలో ఒప్పంద కార్మికులుగా పనిచేయుటకు నిర్బంధించెను.

మూల్యాంకనము

BCJFZ

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. భారతదేశములో వాస్తవిక బ్రిటీషు ఆధిపత్యానికి పునాది వేసిన యుద్ధము _____
   అ) ప్లాసి యుద్ధం
   ఆ) మొదటి కర్ణాటక యుద్ధం
   ఇ) బక్సార్ యుద్ధం
   ఈ) వందవాసి యుద్ధం
2. _____ ఒడంబడిక ప్రకారము రెండవ షా ఆలం బెంగాలు, బీహార్ మరియు ఒరిస్సా ప్రాంతములందు దివానీ అధికారములను కంపెనీకి కల్పించెను.
   అ) అలహాబాద్ ఆ) మద్రాసు
   ఇ) పూనా ఈ) పాండిచ్చేరి
3. ద్వంద్వ పరిపాలనను బెంగాలులో పరిచయము చేసినవారు _____
   అ) వారన్ హేస్టింగ్స్ ఆ) డూప్లెక్స్
   ఇ) కారన్‌వాలీస్ ఈ) రాబర్ట్ క్లైవ్
4. _____ చట్టము ఆంగ్లేయ కంపెనీ వ్యవహారములను భారతదేశములో ఆమోదించినది.
   అ) రెగులేటింగ్ చట్టము (1773)
   ఆ) పిట్ ఇండియా చట్టము (1784)
   ఇ) చార్టర్ చట్టము (1813)
   ఈ) చార్టర్ చట్టము (1833)
5. భారతదేశమునకు మొదటి బ్రిటీషు వైశ్రాయి మరియు గవర్నర్ జనరల్‌గా _____ బ్రిటీషు పార్లమెంటునందు ప్రకటించబడెను.
   అ) కారన్‌వాలిస్ ఆ) కానింగ్
   ఇ) వెల్లస్లీ ఈ) హేస్టింగ్స్
6. _____ జమిందారులతో కారన్‌వాలీస్ శాశ్వత భూమిశిస్తు విధానమును కుదుర్చుకొనెను.
   అ) మైసూరు ఆ) బొంబాయి
   ఇ) బెంగాలు ఈ) మద్రాసు
7. రైత్వారి పద్ధతిని పరిచయము చేసినవారు _____
   అ) కారన్‌వాలీస్ ఆ) థామస్ మన్రో
   ఇ) రాబర్ట్ క్లైవ్ ఈ) వారన్‌హేస్టింగ్స్
8. థగ్గీలను అణచివేసిన బ్రిటీషు అధికారి _____
   అ) విలియం ఆడమ్
   ఆ) విలియం స్లీమన్
   ఇ) జేమ్స్ హాలాండ్
   ఈ) జాన్ నికోల్‌సెన్
9. దత్తత స్వీకార పద్ధతి కారణముగా మొదట ఆక్రమించుకొనిన రాజ్యము _____
   అ) నాగపూర్ ఆ) అవధ్
   ఇ) ఝాన్సీ ఈ) సతారా
10. బలవంతముగా భూమిశిస్తును వసూలు చేయుటను _____ చట్టము సమర్థించెను.
    అ) రైత్వారి చట్టము
    ఆ) పిట్ ఇండియా చట్టము
    ఇ) శాశ్వత భూమిశిస్తు విధానము
    ఈ) టార్చర్ చట్టము

11th_History_Telugu_Medium_Unit_17.indd 332 28-02-2023 14:39:55

11. భారతదేశములో అధికార భాషగా మరియు బోధనా మాధ్యమ భాషగా ఆంగ్లమును పరిచయం చేసినవారు _____

అ) కారన్‌వాలీస్ ఆ) విలియం బెంటిక్

ఇ) మెకాలే ఈ) థామస్ మన్రో

12. మద్రాసు విశ్వవిద్యాలయము స్థాపించబడిన సంవత్సరము _____

అ) 1837 ఆ) 1861

ఇ) 1844 ఈ) 1857

13. _____ అనునతని ప్రయత్నము వలన భారతదేశములో సతీసహగమన నిషేధ చట్టము అమలుపరచబడినది.

అ) వారన్ హేస్టింగ్స్

ఆ) విలియంజోన్స్

ఇ) రాజా రామ్‌మోహన్ రాయ్

ఈ) దయానంద సరస్వతి

14. దక్షిణ భారతదేశములో మొట్టమొదటి రైలు మార్గము 1856లో మద్రాసు నుండి _____ వరకు అమర్చబడెను.

అ) వాణియంబాడి ఆ) కాట్పాడి

ఇ) విల్లుపురం ఈ) అరక్కోణం

15. సరియైన ప్రకటనను కనుగొనుము.

అ) తూర్పు ఇండియా కంపెనీ గవర్నర్ జనరల్ డైరక్టెర్‌ల బోర్డుచే ఎన్నుకోబడుదురు.

ఆ) సైన్య సహకార పద్ధతి కంపెనీ యొక్క సైనిక వనరులను మరియు సామర్థ్యాన్ని తగ్గించినది.

ఇ) లార్డ్ వెల్లస్లీ స్థాపించిన మదర్సాల వలన బ్రిటీషు ప్రభుత్వం విద్యను ప్రోత్సహించడానికి నాంది పలికింది.

ఈ) 1835 మార్చ్ నెలలో డల్హౌసీ ప్రభువు కలకత్తానందు ఒక వైద్య కళాశాల స్థాపించెను.

16. కథనము: బ్రిటీషు ప్రభుత్వము ఆనకట్టలు నిర్మాణానికి చర్యలు ప్రారంభించెను.
కారణము : 19వ శతాబ్దపు చివరి చతుర్థాకంలో వరుసగా కరువులు వచ్చాయి.

అ) కథనము సరి; కారణము తప్పు.

ఆ) కథనము సరి, కారణము కథనమునకు సరియైన వివరణ కాదు.

ఇ) కథనము సరి, కారణము కథనమునకు సరియైన వివరణ.

ఈ) కథనము తప్పు; కారణము సరి.

17. క్రింది వాటిలో సరికాని జత ఏది?

అ) గంగాధర్‌రావ్ – ఝాన్సీ

ఆ) రఘూజీ బోన్స్‌లే – నాగపూర్

ఇ) షాజి – సతారా

ఈ) సింధియా – కొల్హాపూర్

18. జతపరుచుము.

అ) ఆర్థర్ కాటన్ – 1. సంస్కృత కళాశాల

ఆ) విలియం స్లీమన్ – 2. కొల్లిడం

ఇ) విలియం బెంటిక్ – 3. థగ్గీల అణిచివేత

ఈ) కారన్‌వాలీస్ – 4. సతి నిషేధ చట్టం

(అ) 4, 1, 2, 3 (ఆ) 2, 3, 4, 1

(ఇ) 3, 2, 1, 4 (ఈ) 2, 1, 4, 3

II. సంక్షిప్త సమాధానాలు వ్రాయుము

1. రెగులేటింగ్ చట్టము, 1773ను వివరించుము.
2. థామస్ మన్రో గురించి టిప్పణము వ్రాయుము.
3. ప్రెసిడెన్సీ మరియు ప్రావిన్స్ మధ్యగల వ్యత్యాసములు తెలుపుము.
4. భారత సివిల్ సర్వీసునకు కారన్‌వాలీస్ అందించిన సేవలను గురించి వివరించుము.
5. బ్రిటీషు పాలనలో నీటిపారుదల అభివృద్ధి గురించి వ్రాయుము.
6. ఢాకా మస్లిన్ వస్త్రమును గురించి వ్రాయుము.
7. సంపద దోపిడి కారణముగా భారతదేశము పేద దేశంగా మారెను. – ఎలా?

III. లఘు సమాధానాలు వ్రాయుము.

1. ద్వంద్వ పరిపాలన
2. ప్రభుత్వముచే ఇవ్వబడిన భూములపై జమీందారులు వారసత్వ హక్కులను ఎలా పొందారు?

11th_History_Telugu_Medium_Unit_17.indd 333 28-02-2023 14:39:55

3. దత్తత స్వీకార రద్దు పద్ధతి
4. కారన్‌వాలీస్ యొక్క న్యాయ సంస్కరణలు
5. చార్లెస్ ఉడ్ నివేదిక
6. పిండారీలు మరియు థగ్గీలు
7. భారత చేనేత కార్మికులపై పారిశ్రామిక విప్లవ ప్రభావం
8. ఒప్పంద కార్మిక పద్ధతి.

IV. విపులముగా జవాబులు వ్రాయుము.

1. వెల్లస్లీ ప్రభువు ప్రవేశపెట్టిన సైన్య సహకార పద్ధతిని వివరించుము.
2. తూర్పు ఇండియా కంపెనీ పరిపాలనలో విద్యాభివృద్ధి ఎట్లుండెను?
3. భారతీయ అటవీ చట్టం, 1865 ఆమోదించడానికి దారితీసిన పరిస్థితులను తెలిపి, దాని ప్రభావాలను వివరించండి.

కృత్యము

1. ఆంగ్లేయకాల రైలు మార్గము మరియు తంతి తపాలా పద్ధతులను ఇప్పటి నవీన భారతదేశ రైలు మార్గము మరియు తంతి తపాలా పద్ధతులతో పోల్చుము.
2. భారతదేశములో బ్రిటీషు వలసవాదం యొక్క లాభ, నష్టాలను గూర్చి చర్చ ఏర్పాటు చేయండి.

నియోజనాలు

1. బ్రిటీషువారి భారతదేశ సంపద దోపిడిపై సమగ్ర నివేదికను సిద్ధం చేయండి.
2. "భారతీయ రైల్వే వ్యవస్థ బ్రిటీషు వారి పాలనలో స్థాపించబడినది" భారతదేశంలో ఆధునిక రైలు మార్గపు అభివృద్ధిని వివరించుము.

పరిశీలనా గ్రంథాలు

1. Michael Edwardes, *British India 1772-1947*, Rupa & Co, 1993.
2. Dharma Kumar, *Land and Caste in South India*, Cambridge University Press, 1965.
3. Dharma Kumar and Tapan Raychaudhuri (eds), *The Cambridge Economic History of India*, Cambridge University Press, 2008.
4. L.S.S. O'Malley, *Modern India and the West*, OUP, 1968.
5. Sarada Raju, *The Agrarian Structure of the Madras Presidency: Impact of British Administration*, University of Madras.
6. William Digby, *Prosperous British India*, New Delhi: Sagar Publications, 1969.
7. Geoghegan, *Report on Coolie Emigration from India*, 1874.
8. Madhav Gadgil and Ramachandra Guha, *This Fissured Land*, OUP, 1992.
9. Naoroji, *Poverty and Un-British Rule in India*, Publication Division, Govt. of India.

పదకోశము

A-Z

in pursuance	a follow up	అమలుపరచు విధముగా
scalpel	surgical knife	శస్త్రచికిత్స కత్తి
contingent	a part of a military force	సైనిక విభాగము
ceded	granting of some possessions	వదిలేయుట
paramount	supreme	అత్యున్నతమైన
farrier	a person who makes and fits metal plates for horse's feet	గుఱ్ఱపు పాదాలకు లాడములను అమర్చేవారు
draconian	heartless	క్రూరమైన
insurrection	rebellion	విప్లవము
devoured	to eat or swallow something eagerly	మ్రింగుట
pillage	loot expecially during war	దోపిడి

11th_History_Telugu_Medium_Unit_17.indd 334 28-02-2023 14:39:55

అధ్యాయము
18

ఆంగ్లేయ పాలనకు ప్రారంభకాల ప్రతిఘటనలు

అభ్యసన లక్ష్యాలు

క్రింది అంశాలను గురించి అవగాహన చేసుకొనుట

- ఇంగ్లీషు తూర్పు ఇండియా కంపెనీ పాలనకు వ్యతిరేకంగా మైసూరు సుల్తానుల ప్రారంభకాల నిరసనలు.
- దక్షిణ ఇండియాలో పాలేగార్ల వ్యవస్థ ఏర్పాటు మరియు దక్షిణ పాలేగార్ల తిరుగుబాటు.
- కొంగుమండల ప్రాంతములో ధీరన్ చిన్నమలై పోరాటము మరియు రాజ్యభ్రష్టులైన రాజులు చేపట్టిన వేలూరు తిరుగుబాటు.
- కంపెనీ, వడ్డీవ్యాపారులు మరియు జమీందార్లను వ్యతిరేకించి వ్యవసాయదారులు మరియు గిరిజనులు పోరాడుట.
- 1857 సం॥ గొప్ప తిరుగుబాటు ఫలితంగా కంపెనీ అధికారమును ఆంగ్ల ప్రభుత్వము స్వీకరించుట.

పరిచయం

ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ అనేక పరిపాలన ప్రాంతములను జయించుట, తమ సరిహద్దులను విస్తరించుకొని పోవడం వరుసగా అనేక తిరుగుబాట్లు ఏర్పడుటకు కారణమయ్యెను. అధికారము నుండి తొలగించబడిన రాజులు లేక వారి వారసులు, తమ పరిపాలన ప్రాంతముల నుండి బహిష్కరింపబడిన జమీందార్లు, పాలేగార్లు మొదలగువారిచే ఇటువంటి తిరుగుబాట్లు చేయబడినవి. చరిత్రకారులు దీనిని ప్రారంభకాల తిరుగుబాట్లు అని పేర్కొనిరి. ఇటువంటి నేపథ్యంలో ఆస్తులు కోల్పోయిన రైతులు మరియు గిరిజనుల తిరుగుబాట్లు కూడా కనిపించింది. మునుపటి పాఠంలో వ్యవసాయ సంబంధాలు, రెవిన్యూ విధానము, న్యాయ నిర్వహణలో ఆంగ్లేయులు చేపట్టిన వేగవంతమైన మార్పులను గూర్చి వివరముగా వివరించియున్నది. ఈ మార్పులు వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థలో చాలా పెద్ద సమస్యలను కలిగించాయి. సమాజములోని వివిధ వర్గములకు చెందిన ప్రజలు కూడా బాధపడ్డారు. కాబట్టి, కోపంతో ఉన్న భారత పరిపాలకులు పోరాటంలో దిగునపుడు వారికి రైతులు, హస్తకళాకారుల సహకారం సహజంగానే లభించింది. ఇలాంటి సమయంలో, దక్షిణ భారతదేశములో జరిగిన సంఘటనలు, 1857వ సం॥ జరిగిన గొప్ప తిరుగుబాటును గూర్చి ఈ పాఠములో వివరించబడినది.

18.1 మైసూరు సుల్తానులు మరియు వారి ప్రతిఘటనలు (Mysore Sultans and their Resistance)

హైదర్ అలీ తిరుగుబాటు

మైసూరు విజయనగర సామ్రాజ్యం క్రింద ఒక సామంత రాజ్యంగా ఉండెను. 1565లో విజయనగర సామ్రాజ్యం పతనం చెందిన తరువాత, ఒడయార్ రాజవంశం స్వతంత్ర పాలకులయ్యారు. రాజా ఒడయార్ 1578లో మైసూరు సింహాసనం అధిష్టించారు. 1610లో రాజధాని మైసూరు నుండి శ్రీరంగ పట్టణానికి మార్చబడింది. అప్పటి నుండి 1760 సం॥ వరకు అనగా హైదర్ అలీ అధికారాన్ని చేజిక్కించుకొనేంత వరకు ఒడయార్ల పాలన కొనసాగింది.

11th_History_Telugu_Medium_Unit_18.indd 335 25-03-2023 10:17:32



హైదర్ అలీ

హైదర్ అలీ తండ్రి ఫతే మహ్మద్ కోలారు రక్షక దళాధిపతి (ఫౌజ్‌దార్)గా ఉండెను. తండ్రి మరణానంతరము, హైదర్ అలీ తన నాయకత్వ లక్షణాల వలన సైన్యంలో ఉన్నత పదవులను త్వరగా పొందారు. 1755 నాటికి అతను 100 అశ్విక దళములు మరియు 2000 పదాతిదళాలను నిర్వహించే అధికార బాధ్యతను కలిగియుండెను. ఇతడు మైసూరు వద్ద సైన్యంలో ఏర్పడిన తిరుగుబాటును అణిచివేసి, మరాఠీయులు ఆక్రమించియుండిన మైసూరు రాజ్య భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకొనెను. దీని వలన ఇతడు "ఫతే హైదర్ బహుదూర్" లేదా "సాహసోపేత విజయ సింహము" (the brave and victorious Lion) అను బిరుదును అందుకొన్నాడు. 1760లో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పాండిచ్చేరిలోని ఫ్రెంచివారితో పొత్తు పెట్టుకున్నాడు. కానీ, అతను తన సొంత గడ్డపై మరాఠాలు సృష్టించిన కుట్రను ఎదుర్కోవలసి వచ్చినది. హైదర్ దానిని విజయవంతముగా అధిగమించాడు. ఆ తరువాత అతడు దళవాయి (సైన్యాధిపతి) గా మాత్రమే కాకుండా మైసూరుకు నిజమైన పాలకుడయ్యాడు. 1770లో మైసూరు రాజు నంజరాజా విష ప్రయోగంతో చంపబడ్డాడు. ఇందులో హైదర్ ప్రమేయం ఉన్నట్లు అనుమానించబడినది. ఈ సంఘటన తరువాత ఒడయార్ వంశరాజులు నామమాత్ర పాలకులు కాగా, హైదర్ అలీ నిజమైన పాలకుడయ్యాడు.

హైదర్ అలీ మరియు ఆంగ్లేయులు

తూర్పు ఇండియా కంపెనీ దివానీ హక్కులు (బెంగాల్, ఒరిస్సా మరియు బీహార్‌లో మొఘల్ రాజుల తరపున పన్నులు వసూలు చేసే హక్కు) పొందిన తరువాత ఆంగ్లేయులు తమ పాలనకు లోబడిన ప్రాంతాలను అదనపు జాగ్రత్తలతో రక్షించాల్సి వచ్చింది. భారత రాజ్యాల అంతర్గత వ్యవహారాలలో జోక్యము చేసుకోవడానికి కంపెనీ బలంగా లేదు. వారెన్ హేస్టింగ్స్ యొక్క "రక్షణ కంచె" (Ring Fence) విధానం ఒక నిర్దిష్ట ప్రాంతంలోని తటస్థ రాజ్యాలపై అధికారాన్ని నిలుపుకోవడానికి అనుమతించింది. అయితే, కర్ణాటక రాజకీయ వ్యవహారాల పట్ల కంపెనీ దృష్టిని నిల్పింది. నవాబు వారసత్వ ఘర్షణలు కొనసాగుతుండడమే దీనికి కారణం. ఆంగ్ల వ్యాపారవేత్తలు భారత రాజకీయాల్లో నేరుగా జోక్యం చేసుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశంగా భావించిరి. అయితే, వారి ప్రయత్నానికి హైదర్ అలీ, హైదర్ నిజాంల బలమైన కూటమి శక్తి వలన గట్టిగా ప్రతిఘటనలు ఎదురయ్యాయి.

మొదటి మైసూరు యుద్ధము (1767-69)

మూడవ కర్ణాటక యుద్ధములో కల్నల్ ఫోర్డ్ బెంగాలు నుండి సైన్యమును నడిపించునపుడు 1759లో మచిలీపట్టణమును స్వాధీనం చేసుకొన్నాడు. దీని వలన సలాబత్ జంగ్‌తో ఒప్పందం కుదిరింది. అతను 'ఉత్తర సర్కార్లు' అని పిలువబడే గంజాం, విశాఖపట్టణం, గోదావరి, కృష్ణ మరియు గుంటూరు జిల్లాలను ఆంగ్లేయులకు అప్పగించాల్సి వచ్చింది. ఉత్తర సర్కారుపై ఆంగ్లేయుల ఆధిపత్యమును మొఘలు చక్రవర్తి 1765లో ఏర్పడిన అలహాబాద్ ఒప్పందము ద్వారా అంగీకరించెను. కానీ, 1766లో ఆంగ్లేయులు ఈ ప్రాంతమును ఆక్రమించుకొనుటతో సమస్య మొదలైంది. ఈ ప్రాంతాలను ఆంగ్లేయులు స్వాధీనం చేసుకోవడాన్ని నిజాం అలీ అభ్యంతరం చెప్పకూడదనియూ, దీనికి బదులుగా శత్రువులు దాడిచేయునపుడు నిజాం అలీకి ఆంగ్లేయులు సహాయము చేయబడునని ఇంతకు ముందు చేసుకొన్న ఒప్పందములో పేర్కొనబడినది. తద్వారా హైదర్ అలీకి వ్యతిరేకంగా నిజాం అలీకి సహాయం చేయడానికి ఆంగ్లేయులు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేయబడింది. ఆంగ్లేయులు తరువాతి కాలంలో ప్రవేశపెట్టిన సైన్య సహకార పద్ధతికి ఇది కారణమైనది. నిజాం అలీకి, ఆంగ్లేయులకు మధ్య ఒప్పందం ఉన్నప్పటికీ, 1767లో నిజాం అలీకి, హైదర్ అలీకి మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. కాబట్టి, బ్రిటిషువారు (ఆంగ్లేయులు) హైదర్ అలీపై యుద్ధం ప్రకటించారు. దీనిని 'మొదటి ఆంగ్ల మైసూరు యుద్ధం' లేదా 'మొదటి మైసూరు యుద్ధం' అని అంటారు.

బొంబాయి నుండి వచ్చిన ఆంగ్ల సైన్యము పశ్చిమ తీరములోని మంగళూరు మరియు ఇతర ప్రాంతాలను స్వాధీనం చేసుకుంది. కానీ, హైదర్ వీటిని విజయవంతంగా తిరిగి పొందాడు. బెంగళూరును స్వాధీనం చేసుకోవలెనన్న ఆంగ్లేయుల ప్రయత్నం

11th_History_Telugu_Medium_Unit_18.indd 336 25-03-2023 10:17:32

విఫలమైనది. 1768లో హైదర్ బారామహల్ (సేలం జిల్లా)పై అకస్మాత్తుగా దాడి చేశాడు. కెప్టన్ నిక్సన్‌ను ఓడించి కరూర్ మరియు ఈరోడ్‌లను స్వాధీనం చేసుకున్నాడు. ఇంతలో హైదర్ కమాండర్ పుజులుల్లాఖాన్ మధురై మరియు తిరునల్వేలిపై సైన్యంతో దండెత్తెను. హైదర్ తంజావూరు, తర్వాత కడలూరును స్వాధీనం చేసుకొని ముందుకుసాగాడు. ఆంగ్లేయుల మీద దండయాత్రను నిలుపుటకు హైదర్ అలీ ఇష్టపడకున్ననూ, మరాఠీయుల దండయాత్ర పొంచివున్నదనెడి భయం ఆంగ్లేయులతో హైదర్ శాంతి ఒప్పందము కుదుర్చుకొను స్థితికి నెట్టబడెను. అతనికి ఆంగ్లేయులకు మధ్య ఏర్పడిన మద్రాసు ఒడంబడికలోని కొన్ని నిబంధనలు: రెండు పక్షములు వారు స్వాధీనపరచుకొన్న ప్రాంతములను తిరిగి అప్పగించవలెను. కరూర్ మాత్రము హైదర్ వశములో ఉండును. తమను రక్షించుకొనుటకు జరగబోయే యుద్ధాలలో రెండు పక్షముల వారు ఒకరికొకరు సహాయమందించవలెను. ఇది మరాఠీయులకు వ్యతిరేకంగా ఆంగ్లేయులు హైదర్‌కు సహాయమందించు బాధ్యతను కలిగియున్నారనుటను తెలియజేయుచున్నది. కానీ, హైదర్‌కు మరాఠీయులకు మధ్య జరిగిన యుద్ధంలో ఆంగ్లేయుల సహాయము అందకపోవడంతో, హైదర్ అలీ ఆంగ్లేయులకు శత్రువుగా మారాడు.

హైదర్ అలీ మరియు రెండవ మైసూరు యుద్ధము (1780-84)

అమెరికా స్వాతంత్ర్య యుద్ధమునకు తరువాత ఫ్రాన్స్ అమెరికాతో మైత్రి ఒప్పందము (1778) ను కుదుర్చుకొన్నది. కావున, బ్రిటన్ ఫ్రాన్స్‌కు వ్యతిరేకంగా యుద్ధము ప్రకటించినది. అదేవిధముగా స్పెయిన్ అమెరికాతో మైత్రి ఒప్పందము (treaty of friendship) కుదుర్చుకొని, ఇంగ్లాండుకు వ్యతిరేకముగా యుద్ధములో (1779) దిగినపుడు ఇంగ్లాండు వేరుచేయబడినది. ఇండియాలోను ఫ్రాన్స్ సైన్యము సహాయముతో నిజాం అలీ మరియు మరాఠీయులు చేతులు కలిపిన చర్య ఆంగ్లేయులకు అధిక ఒత్తిడిని కలుగజేసినది. హైదర్ అలీ ఈ సందర్భమును తనకు అనుకూలముగా ఉపయోగించుకొనుటకై కర్ణాటక వైపు కవాతు చేపట్టెను.

హెక్టర్ మన్రో నాయకత్వములోని సైన్యముతో జత చేయుటకు బయలుదేరిన కల్నల్ బెయిలీ హైదర్ అలీ యొక్క మెరుపుదాడిలో తీవ్రముగా గాయపడ్డాడు. ఇది మన్రోను మద్రాసు వైపు వెళ్ళునట్లు చేసినది. హైదర్ అలీ ఆర్కాటును స్వాధీనం చేసుకొనెను (1780). ఇటువంటి సమయములో మద్రాసు ప్రభుత్వము కోరిక మేరకు వందవాసి యుద్ధములో జయము పొందిన సర్ అయర్‌కూట్ మద్రాసును ఆక్రమించుకొనుటకు కలకత్తా నుండి (బెంగాల్) సముద్ర మార్గము గుండా పంపబడెను. హైదర్ అలీపై విజయము పొందిన అయ్యర్ కూట్ పాండిచ్చేరి వైపు కదిలెను. ఈ సమయములో హైదర్ అలీ తంజావూరును తన అధీనంలోకి తీసుకు వచ్చెను. కూట్ పరంగి పేట (Porto Novo) చేరుకొని హైదర్‌పై విజయము పొందెను. హైదర్ అలీ ఆంగ్లేయుల నుండి తృటిలో తప్పించుకొన్నాడు. హైదర్ అలీ కుమారుడు టిప్పు సుల్తాను కల్నల్ బ్రయత్ వెయిట్‌ను కుంభకోణం వద్ద ఓడించి చెరపట్టెను. మైసూరు సుల్తాను దృష్టిని మరల్చుటకు జనరల్ మాథ్యూ మంగళూరుపై దాడి చేసెను. దీనిని ముందుగానే ఊహించిన టిప్పు సుల్తాన్ కర్ణాటకను వదిలి పశ్చిమ తీరము వైపు మరలెను.

క్యాన్సర్ వ్యాధితో బాధపడిన హైదర్ అలీ 1782లో మరణించుట, అమెరికా స్వాతంత్ర్య యుద్ధం ముగింపులో సంతకము చేయబడిన ఫారీస్ ఒప్పందము (1783), దీర్ఘకాలము కొనసాగిన మంగళూరు ముట్టడి మొదలగు సంభవములు టిప్పు సుల్తానుకు వ్యతిరేకముగా ఆంగ్లేయుల దూకుడు చర్యలను మరింతగా ప్రేరేపించెను. కల్నల్ ల్యాంగ్ కరూర్ మరియు దిండుగల్‌ను ఆక్రమించుకోగా, కల్నల్ ఫుల్లర్‌టన్ పాల్‌ఘాట్ మరియు కోయంబత్తూరును ఆక్రమించుకొనెను. అటుపిమ్మట శ్రీరంగపట్టణమును ఆక్రమించుకొనవలెనన్న ఉద్దేశముతో వారు ముందడుగు వేయగా, టిప్పు సుల్తాను శాంతి ఒప్పందమునకు సమ్మతము తెలియజేసి ఆక్రమణను నిరోధించెను. 1784 మార్చి నెలలో శాంతి ఒప్పందముపై సంతకము చేయబడినది. దీని ప్రకారము ఇరు పక్షముల వారు జయించిన ప్రాంతములను తిరిగి అప్పగించుటకు, యుద్ధ ఖైదీలను విడిచి పెట్టడానికి పరస్పరం అంగీకరించిరి.

11th_History_Telugu_Medium_Unit_18.indd 337 25-03-2023 10:17:32

మూడవ మైసూరు యుద్ధము (1790-92)

ఈ తరుణంలో లార్డ్ కారన్‌వాలీస్ గవర్నర్ జనరల్‌గా పదవీ బాధ్యత వహించెను. అతను టిప్పు సుల్తానుపై ప్రతీకారము తీర్చుకొనే విధముగా నడుచుకొనెను. దక్షిణములో రెండు ప్రధాన శక్తులుగా నున్న హైదర్ నిజామ్ మరియు మరాఠీయ సమాఖ్య, ఆంగ్లేయులతో కూటమి ఏర్పరచుకొనిరి. టిప్పుతో యుద్ధమునకు అవసరమైన ఆర్థిక మరియు సైనిక సహాయమును హైదరాబాద్ నిజామ్ ఆంగ్లేయులకు ఒసగెను. 1782లో మొదటి ఆంగ్లో – మరాఠీ యుద్ధం తరువాత మరాఠీయులు మరియు ఆంగ్లేయుల మధ్య సాల్‌బై (Salbai) ఒప్పందం కుదుర్చుకొనబడినది. మరాఠీయులు ఆంగ్లేయులను ఆదరించిరి. ఆంగ్లేయులు స్థానికంగా బలోపేతం పొందారు.



టిప్పు సుల్తాన్

టిప్పు సుల్తాను కాన్‌స్టాంటినోపిల్‌కు, 1787లో ఫారిస్‌కు తన రాయబారులను పంపెను. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తనను బలోపేతం చేసుకోవడానికి టిప్పు సుల్తాను ఈ రాజతంత్ర ప్రయత్నములు చేపట్టెను. ఫ్రాన్స్ రాజు 16వ లూయీ రాయబారులను స్నేహపూర్వకముగా ఆహ్వానించిననూ, టిప్పు ఎదురుచూసిన సహాయమును గూర్చి అస్పష్టమైన వాగ్దానం చేశాడు.

బ్రిటన్‌తో మిత్రత్వం కల్గిన ట్రావెంకూర్ మీద టిప్పు చేపట్టిన ముట్టడి మరియు క్రాంగనూర్ ఆక్రమణ (కొడుంగలూరు) వంటి చర్యలు కంపెనీ ప్రభుత్వంపై ప్రకటించిన యుద్ధముగా భావింపబడెను. ఈ విధముగా మూడవ మైసూరు యుద్ధము ప్రారంభమైనది.

కల్నల్ హార్ట్‌లీ టిప్పు సుల్తాన్ యొక్క సైన్యాధికారి హుస్సేన్ అలీని కాలికట్ యుద్ధములో ఓడించెను. దీనికి బదులుగా టిప్పు సుల్తాన్ తిరువణ్ణామలైను ఆక్రమించుకొనెను. పాండిచ్చేరి ఫ్రెంచి గవర్నర్ సహాయము పొందుటకు టిప్పు సుల్తాన్ చేసిన ప్రయత్నము ఫలించలేదు. కారన్ వాలీస్ తానే స్వయముగా వేలూరు నుండి దండెత్తి వచ్చి బెంగుళూరును చేరెను. దారిలో అతడు శ్రీరంగపట్టణము వద్ద టిప్పు సుల్తాన్‌ను ఓడించెను. అయితే, దండయాత్ర సమయములో నిత్యావసర వస్తువుల కొరత వలన కారన్‌వాలీస్ వెనుదిరగవలసి వచ్చెను. ఇటువంటి సందర్భములో ఆంగ్లేయులకు అవసరమైన వస్తువులను మరాఠీయులు అందించారు. అధిక సైనిక బలమును పెంచుకొన్న ఆంగ్ల సైన్యము మరలా శ్రీరంగపట్టణముపై దాడి చేసి ఆక్రమించుకొనెను. ఆ కఠినమైన దాడిని ఎదుర్కొనలేని టిప్పు శాంతి ఒప్పందమునకు పిలుపునిచ్చెను. ఈ ఒప్పందములో కారన్‌వాలీస్ విధించిన నిబంధనలను టిప్పు అంగీకరించెను.



శ్రీరంగపట్టణము కోట

శ్రీరంగపట్టణము ఒప్పందము ప్రకారము, టిప్పు సుల్తాన్ పాలనలోనున్న సగము ప్రాంతములను ఆంగ్లేయులకు ఇవ్వవలెను. యుద్ధ నష్ట పరిహారముగా మూడుకోట్ల రూపాయలు ఇవ్వవలెను. అతని కుమారులు ఇరువురిని బందీలుగా పంపవలెను. మిత్ర పక్షములు టిప్పు నుండి నష్టపరిహారముగా పొందిన ప్రాంతములను సమముగా పంచుకొనిరి. ఆంగ్లేయులు మలబారు, దిండుగల్ మరియు బారామహల్ ప్రాంతాలను ఆక్రమించుకొనిరి. టిప్పు కుడగును కోల్పోయెను. దాని పాలకుడు కంపెనీ క్రింద పాలించు సామంత రాజయ్యాడు. టిప్పు అధికారములు చాలా వరకు తగ్గించబడినవి. మద్రాసులో బందీలుగానున్న టిప్పు కుమారులు అన్ని నిబంధనలు నెరవేర్చబడిన తరువాత, శ్రీరంగ పట్టణమునకు 1794వ సంవత్సరము మే 29న తిరిగి పంపబడిరి. ఈ ఒప్పందము మూలముగా ఏర్పడిన అవమానాలను, ఆర్థిక నష్టమును టిప్పు సుల్తాన్ తట్టుకోలేకపోయాడు.

మైసూరు రాజు తొమ్మిదవ చామరాజ్ 1796లో చనిపోయెను. తరువాతి రాజును నియమించుటకు

11th_History_Telugu_Medium_Unit_18.indd 338 25-03-2023 10:17:32

టిప్పు సాంప్రదాయ పద్ధతిని పాటించలేదు. అదే సమయములో ఫ్రెంచి వలస పాలనలోని మోరీషియస్ గవర్నర్ జనరల్ మాలర్టిక్ ఒక ప్రకటన విడుదల చేసెను. ఫ్రాన్స్ సహాయము పొందిన తరువాత టిప్పు ఆంగ్లేయులపై యుద్ధము ప్రకటించును అనుటయే మాలర్టిక్ ప్రకటన యొక్క సారాంశము. జూలై 1798లో ఫ్రెంచి పరిపాలన డైరక్టర్‌తో టిప్పు చేపట్టిన ఉత్తర ప్రత్యుత్తరాలు, తదనంతరం ఫ్రాన్సు పగ్గాలు చేపట్టిన నెపోలియన్‌తో సన్నిహిత సంబంధాలు మరియు వెల్లస్లీ ప్రభుత్వంతో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలలో టిప్పు కనబరచిన నాన్చుడు ధోరణి వంటి కారణాలు వెల్లస్లీ ప్రభువు టిప్పు సుల్తానుపై మరలా యుద్ధము ప్రకటించుటకు కారణమయ్యెను.

నాల్గవ మైసూరు యుద్ధము (1779)

టిప్పు తన ఆర్థిక మరియు సైనిక బలమును పెంపొందించుటకు అనేక ప్రయత్నములు చేపట్టెను. 1796లో ఫారిస్‌కు మళ్ళీ రాయబారులను పంపెను. 1797లో విచ్చేసిన రాయబార బృందము మారిషస్ నుండి ఫ్రాన్స్ సహాయమందింపబడునని దృఢపరిచిరి. ఫ్రాన్స్‌లో ఉన్న మాదిరిగానే శ్రీరంగపట్టణములో జాకోబియన్ క్లబ్ ప్రారంభింపబడి, మైసూరు సుల్తానుకు, ఫ్రాన్స్ ప్రభుత్వమునకు మధ్య గల సన్నిహిత సంబంధమును తెలిపే విధముగా ఫ్రాన్స్ దేశ జెండా ఎగురవేయబడినది.

ఫ్రాన్స్‌తో టిప్పు ఏర్పరచుకొన్న మైత్రి వలన కోపగించుకున్న క్రొత్త గవర్నర్ జనరల్ అయిన వెల్లస్లీ సైన్య సహకార పద్ధతికి లోబడి మైసూరులో ఒక నిరంతర సైన్యమును ఉంచవలెనని పట్టుబట్టెను. దీనిని టిప్పు నిరాకరించెను. ఆంగ్లేయులు నాల్గవ మైసూరు యుద్ధమును 1799లో ప్రకటించిరి. జనరల్ డేవిడ్ బియర్డ్ శ్రీరంగపట్టణము మీద ఆకస్మిక దాడి చేసి ఆక్రమించుకొనెను. శాంతి కోసం టిప్పు చేసిన అభ్యర్థన నిరాకరించబడినది. తుది పోరాటములో గాయపడిన టిప్పు ఒక ఐరోపా సైనికునిచే కాల్చి చంపబడ్డాడు.

టిప్పును తొలగించిన తరువాత ఒడయారు వంశము మరలా పరిపాలన చేపట్టడంతో, దక్షిణ ఇండియాలో కంపెనీ వాస్తవిక పాలన ప్రారంభమైనది. టిప్పు కుమారులు మొదట వేలూరులో బంధింపబడిరి. 1806లో వేలూరు తిరుగుబాటు జరిగిన తరువాత కలకత్తాకు మార్చబడిరి. ఈ విధముగా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా మైసూరు సుల్తానుల సాహసోపేత పోరాటము ముగింపుకు వచ్చినది.

18.2 ఆంగ్లేయులపై దక్షిణ పాలేగార్ల ప్రారంభకాల ప్రతిఘటన

పాళయంలు మరియు పాలేగార్ల ఆవిర్భావం

విజయనగర సామ్రాజ్య పతనము తరువాత, రాజ ప్రతినిధిగా మధురైకు వచ్చిన నాగమ నాయక్ మరియు అతని కుమారుడు విశ్వనాథ నాయకుడు తమను మధురై, తిరునల్వేలి ప్రాంతాలకు స్వతంత్ర పాలకులుగా ప్రకటించుకొనిరి. దళవాయ్ అరియనాథ ముదలియార్ యొక్క సమగ్ర మార్గదర్శనంలో ప్రాచీన పాండ్య రాజ్యములోని చిన్న చిన్న రాజ్యములను విభజించి 72 పాళెములుగా మార్చిరి. విశ్వనాథ నాయక్ మధురై చుట్టూ ఒక బలమైన కోటను నిర్మించెను. అందులో 72 బురుజులు ఉండెను. ఒక్కొక్కటి ఒకరి నాయకత్వము క్రింద ఉండెను.

> పాలేగార్ల వ్యవస్థ (పోలిగర్లు) 1530లో ప్రారంభమైనది. వరంగల్‌ను పరిపాలించిన కాకతీయ రాజుల కాలంలో ఈ విధానమును పాటించారని పేర్కొనబడినది. సైనిక అవసరాలకై ఒక సైనిక పటాలము మరియు అధిక భూభాగము కలిగిన వారిని 'పాలేగార్లు' అని పిలిచిరి. ఈ పద్ధతి ప్రారంభమగుటకు మునుపు సేర్‌వైకారర్ మరియు తలైయార్లు రక్షణ చర్యల కొరకు పన్నును వసూలు చేయుచుండిరి. పాళయ విధానం పరిచయం అయిన తరువాత పాలేగార్లు సేర్‌వైకార్లు మరియు తలైయార్లును తమ కట్టుబాటులోకి తీసుకొచ్చారు.

రాజుకు సంవత్సరమునకు ఒకసారి నిర్ణీత మొత్తమును కప్పంగా చెల్లించుట లేదా అవసరమైనప్పుడు సైన్యమును పంపుట మరియు పాళెములలో శాంతిభద్రతలు కాపాడుట మొదలగు బాధ్యతలను పాలేగార్లు కలిగియుండిరి. ఈ విధులను మరియు ఇతర పనులను చేయుటకు అవసరమైన

11th_History_Telugu_Medium_Unit_18.indd 339 25-03-2023 10:17:32

ఆర్థిక ఆధారము పొందుటకు కొన్ని గ్రామాలు వారికి ఇవ్వబడెను. ఆ గ్రామాలలో వారు సుంకము విధించి, రాబడి పొందిరి. దీనితోపాటు అనేక బిరుదులు మరియు ప్రత్యేక హక్కులు పాలేగార్లకు ఇవ్వబడెను. పాలేగార్లు న్యాయ అధికారములు కల్గి, పౌర మరియు న్యాయ సంబంధిత వ్యాజ్యాలను విచారించి, తీర్పును ఇచ్చుచుండిరి.

భౌగోళికముగా పాళెములను పశ్చిమ మరియు తూర్పు పాళెములని విభజింపబడెను. మరవర్ అనెడి సామంత రాజుల పాళెములు అధికముగా పశ్చిమ తిరునల్వేలి ప్రాంతములో నుండెను. తూర్పు భాగములో నున్న నల్లరేగడి భూములందు తెలుగు మాట్లాడే ప్రజలు నివసించుచుండిరి. ఈ ప్రాంతములు నాయక పాలేగార్ల కట్టుబాటులో ఉండెను.

పాలేగార్ల తిరుగుబాటు (Revolt of Palyakkarars)

తమిళనాడులో అనేక ప్రాంతములందలి గ్రామములను ఆంగ్లేయులకు తాకట్టు పెట్టి ఆర్కాటు నవాబు ఎక్కువ మొత్తమును రుణముగా పొందియుండెను. కావున, ఆ ప్రాంతాలలో భూమి పన్ను వసూలు చేసే అధికారము కంపెనీకి ఇచ్చెను. ఖాన్ సాహిబ్ అని పిలువబడే యూసఫ్ ఖాన్ తూర్పు ఇండియా కంపెనీ సైన్యములో భారతీయ సైనిక దళాలకు అధిపతిగా నియమించబడెను. అతనికి సైనిక దళపతి బాధ్యతతోపాటు, పన్ను వసూలు చేసే బాధ్యత కూడా అప్పగించబడినది. ఆర్కాటు నవాబు కోరిక మేరకు, 1755లో అతనికి సహాయము చేయుటకు 500 మంది ఐరోపియన్లు మరియు 200 మంది సిపాయిలు కలిగిన సైన్యము మధురై, తిరునల్వేలి ప్రాంతములలో ప్రవేశించుటకు ఆజ్ఞాపించబడినది. పాలేగార్ల అధికారాలలో కంపెనీ జోక్యము చేసుకొనుట వలన బలమైన వ్యతిరేకత ఏర్పడినది.

ఈ ప్రాంతాలకు మఫూజ్‌కాన్ (ఆర్కాటు నవాబు యొక్క పెద్ద సహోదరుడు) నవాబు ప్రతినిధిగా నియమించబడెను. మఫూజ్‌కాన్ కల్నల్ హెరాన్‌తో కలిసి తిరునల్వేలి వైపు దండయాత్ర చేపట్టెను. వారు మధురైను సులభంగా ఆక్రమించుకొన్నారు. పాంచాలంకురిచ్చి పాళయంను పాలించిన కట్టబొమ్మన్‌ను అణచివేయుటకు ప్రత్యేక సైనిక బృందమును పంపిననూ చివరికి వెనుదిరిగెను. కల్నల్ హెరాన్ వెనుదిరుగునపుడు మార్గమధ్యములోని నెర్కట్టుం సేవల్ కోట మీద ఆకస్మిక దాడి చేయమని ఉత్తర్వు వచ్చినది. ఆ పాళయంను పాలించుచున్న పులిదేవర్ పశ్చిమ పాళెయములందు చాలా పలుకుబడి కలిగివుండెను. అయితే, ఫిరంగి మొదలగు యుద్ధ సామగ్రి కొరత, సైనికులకు ఆహారభత్యం మరియు వేతన చెల్లింపు కొరత వంటి కారణాల వలన, కల్నల్ హెరాన్ ముట్టడి చర్యను విడిచిపెట్టెను. అతని సైన్యము మధురైకు వెనుతిరిగినది.

> యూసఫ్ ఖాన్ నిజమైన పేరు మరుదనాయకమ్. ఇతడు రామనాథపురం జిల్లాకు చెందినవాడు. పాండిచ్చేరిలో ఉన్నప్పుడు ఇస్లాం మతములో చేరాడు. 1752లో క్లైవ్ నాయకత్వములో సైన్యములో చేరిన యూసఫ్ ఖాన్, 1752-54లో జరిగిన తిరుచిరాపల్లి ఆక్రమణలో పాల్గొనెను. ఆర్కాటు నవాబుకు చెందినదైననూ, కంపెనీ నియంత్రణలో ఉండిన మధురై, తిరునల్వేలి జిల్లాలకు ఇతడు ఇన్‌చార్జి గవర్నర్‌గా 1756-1761 వరకు మద్రాసు ప్రభుత్వము క్రింద పనిచేసెను. యూసఫ్ ఖాన్ హైదర్ అలీని ఓడించి, చోళవందాన్‌ను ఆక్రమించుకొనెను. లాల్లీ యొక్క మద్రాసు ఆక్రమణ (1758-59) సమయములో యూసఫ్ ఖాన్ ఎనలేని సేవను అందించాడు. అతడు పరిపాలన బాధ్యతలోనున్నప్పుడు మధురైనందు నేత పరిశ్రమను ప్రోత్సహించెను. మధురైలోని దేవాలయములలో పూజలు నిర్వహించడానికి నిర్ణీత ధనమును విరాళంగా ఇచ్చెను. మత గురువుల నుండి దేవాలయ భూములను (మాన్య భూములను) విడిపించెను. ఆంగ్లేయులు అతడిని ఆర్కాటు నవాబు దగ్గర పనిచేయమని ఆజ్ఞాపించడం వలన, అతడు తిరుగుబాటు చేసెను.

నవాబ్ చందా సాహిబ్ ప్రతినిధులైన మియన్నా, ముదీమియా మరియు నబీఖాన్ ఖటక్ అనెడి ముగ్గురు ఫతాన్ అధికారులు మధురై మరియు తిరునల్వేలిని పర్యవేక్షిస్తూ వచ్చారు. వారు ఆర్కాటు నవాబు మహ్మద్ అలీకి వ్యతిరేకముగా తమిళ పాలేగార్లను ఆదరించిరి. వారికి పులిదేవర్‌తో

11th_History_Telugu_Medium_Unit_18.indd 340 25-03-2023 10:17:32

సన్నిహిత సంబంధముండినది. ఊత్తుమలై, సురండై, తలైవన్ కోట్టై, నడువకురుచ్చి, సింగంపట్టి, ఊర్‌కాడు, సేత్తూర్, కొల్లంకొండాన్, వడకరై మొదలగు పాళెముల పాలకులు పులిదేవర్ సమాఖ్యలో చేరిరి. ట్రావంకూర్ (తిరువనంతపురము) కు కలక్కాడు ఇవ్వబడుననే వాగ్దానం మూలముగా పులిదేవర్ ట్రావెంకూర్ పాలకులను తమ సమాఖ్యలో అంతకుమునుపే చేర్చుకొనెను. మరోవైపు ఆర్కాటు నవాబు మపూజ్‌ఖాన్‌కు అదనపు సైనిక దళమును పంపెను.

నవాబు యొక్క పటిష్టమైన సైన్యము తిరునల్వేలి వైపు పయనించింది. కంపెనీకి చెందిన 1000 మంది సైనిక వీరులతోపాటు నవాబు పంపిన 600 మంది సైనిక వీరులు ఇప్పుడు మాపూజ్‌ఖాన్ దగ్గర ఉండెను. కర్ణాటక నుండి అశ్వదళము, పదాతిదళము వచ్చి చేరినందువల్ల మపూజ్‌ఖాన్ బలము మరింత పెరిగినది. వారు తమ సైన్యమును కలక్కాడు దగ్గర నిలుపుటకు ముందే ట్రావెంకూరు నుండి వచ్చిన 2000 మంది వీరులు పులిదేవర్ సైన్యముతో జతచేరిరి. కలక్కాడులో జరిగిన యుద్ధంలో మపూజ్‌ఖాన్ సేనలు ఓడిపోయెను.

పులిదేవర్ ఇతర పాలేగార్ల కూటమితో కలిసి చక్కని ప్రణాళికతో చూపించిన వ్యతిరేకత, ఆంగ్లేయులను తిరునల్వేలి వ్యవహారములో నేరుగా జోక్యము చేసుకొనుటకు ప్రేరేపించింది. 1756 నుండి 1763 వరకు ట్రావెంకూర్ నుండి లభించిన మంచి ఆదరణ వలన, పులిదేవర్ నాయకత్వములో పాలేగార్లు ఆర్కాటు నవాబుకు వ్యతిరేకముగా తిరుగుబాటును కొనసాగించారు. కంపెనీ తరపున పంపించబడిన యూసఫ్ ఖాన్ తిరుచ్చిరాపల్లి నుండి ఫిరంగులు, ప్రేలుడు మందు వచ్చేంత వరకు పులిదేవర్‌ను తాకడానికి ధైర్యము చేయలేదు. ఫ్రెంచి, హైదర్ అలీ, మరాఠీయుల సమైక్య దళాలతో ఆంగ్లేయులు యుద్ధములో పాల్గొన్నందువలన, 1760 సెప్టెంబరులో మాత్రమే ఫిరంగి దళాలు వచ్చి చేరెను. యూసఫ్ ఖాన్ నెర్‌కట్టుంసేవల్ కోటను ధ్వంసము చేసే ఉద్దేశంతో దాడి చేసెను. ఇది సుమారు 2 నెలలు కొనసాగింది. 1761 మే 16లో నెర్‌కట్టుమ్‌సేవల్, వాసుదేవనల్లూర్ పణయూర్ మున్నగు ప్రాంతాల్లోని పులిదేవర్ యొక్క మూడు ముఖ్యమైన కోటలను యూసఫ్ ఖాన్ కైవశము చేసుకొనెను. పుదుచ్చేరిని ఆంగ్లేయులు ఆక్రమించుకోవడంతో, ఫ్రెంచివారు జోక్యము చేసుకోలేకపోయిరి. ఫ్రెంచివారి నుండి సహాయము అందకపోవడంతో పాలేగార్ల మధ్య ఐక్యత దెబ్బతినింది. ట్రావాంకూర్, సేత్తూర్, ఊత్తుమలై, సురుండై పాలేగార్లు ఆంగ్లేయ పక్షమువైపు మారిరి. కంపెనీ యాజమాన్యానికి తెలియకుండా పాలేగార్లతో సమావేశమయ్యాడనే నేరారోపణ చేయబడిన యూసఫ్ ఖాన్, 1764లో ఉరితీయబడెను.

తన కోటలను యూసఫ్ ఖాన్ ఆక్రమించుకొన్న తరువాత ఎక్కడో తలదాచుకొన్న పులిదేవర్, మరలా పాళెయముకు తిరిగివచ్చి, ఆంగ్లేయులకు వ్యతిరేకముగా పాలేగార్ల కూటమి ఏర్పాటును ప్రారంభించెను. ఈసారి ఆంగ్లేయులు పంపిన కెప్టెన్ క్యాంప్‌బెల్ 1767లో నెర్‌కట్టుమ్ సేవల్ కోటను ముట్టడించి ఆక్రమించుకొనెను. పులిదేవర్ కడపటి రోజులు గురించి ఎటువంటి సమాచారమందలేదు.

వేలు నాచ్చియార్ (Velu Nachiyar)

ప్రస్తుతము రామనాథపురం, శివగంగై, పుదుక్కోట్టై, విరుదునగర్ అని పిలువబడే జిల్లాలను సేతుపతులు పరిపాలించిరి. వేలు నాచ్చియార్ రామనాథపురం పాలకుడైన శెల్లముత్తు సేతుపతి కుమార్తె. ఈమె శివగంగ పాలకుడైన ముత్తు వడుగర్ పెరియ ఉడయార్‌ను వివాహము చేసుకొనెను. వారికి వెల్లాచ్చి నాచ్చియార్ అను కుమార్తె గలదు. వేలు నాచ్చియార్ భర్త నవాబు సైన్యముచే చంపబడినందున, ఆమె తన కుమార్తెతో తప్పించుకొనెను. దిండుగల్ సమీపమున గల విరుపాక్షిలో హైదర్ అలీ యొక్క సంరక్షణలో ఎనిమిది సంవత్సరములు గడిపెను. ఈ సందర్భములో వేలు నాచ్చియార్ ఒక సైన్యమును ఏర్పాటు చేసెను. ఆంగ్లేయులను ఎదుర్కోవాలనెడి ఉద్దేశముతో గోపాల్ నాయక్ మరియు హైదర్ అలీలతో కూటమి ఏర్పరచుకొనిన వేలు నాచ్చియార్, 1780న ఆంగ్లేయుల మీద యుద్ధము చేసి జయించెను.



వేలు నాచ్చియార్

ఆర్కాటు నవాబు వేలు నాచ్చియార్ సైన్యము ముందడుగు వేయుటకు అనేక అడ్డంకులు ఏర్పరచెను.

11th_History_Telugu_Medium_Unit_18.indd 341 25-03-2023 10:17:32

ఆంగ్లేయుల మందుగుండు సామగ్రి గిడ్డంగులను కనిపెట్టుట కొరకు వేలు నాచ్చియార్ ఒక గూఢచారి (నిఘా) సైన్యమును ఉపయోగించెను. నాచ్చియార్‌కు విశ్వసనీయమైన మహిళా గూఢచారి 'కుయిలీ' తనకు నిప్పంటించుకొని ఆంగ్లేయుల మందుగుండు సామగ్రి గిడ్డంగిలోకి ప్రవేశించి నాశపరచెను. నాచ్చియార్ సైన్యములోని మరో గూఢచారి ఆమె యొక్క దత్త పుత్రిక ఉడయాళ్. ఆమె ఆంగ్లేయుల ఆయుధశాలను పేల్చుటకు తనకు తాను నిప్పంటించుకొన్నది. వేలు నాచ్చియార్ మహిళా సైన్యమును ఏర్పాటు చేసియుండెను.

అయిననూ, నాచ్చియార్ అన్ని అడ్డంకులను అధిగమించి శివగంగలోకి ప్రవేశించెను. ఆర్కాటు నవాబును ఓడించి బంధించెను. శివగంగైను ఆక్రమించిన నాచ్చియార్ మరుదు సోదరుల సహాయముతో 'శివగంగై మహారాణి'గా మరలా సింహాసనం అధిష్టించెను.

చిన్న మరుదు నాచ్చియార్‌కు సలహాదారుడుగాను, పెద్ద మరుదు సైన్యమునకు దళపతిగాను నియమింపబడిరి. 1783లో ఆంగ్లేయులు శివగంగై మీద మరలా దండెత్తిరి. ఈసారి మరుదుపాండ్యుడు తన రాజతంత్రముతో శివగంగైను కాపాడెను. వేలు నాచ్చియార్ కూతురు వెల్లాచ్చి నాచ్చియార్ 1790లో అనుమానస్పదంగా మరణించెను. ఈమె వేంగన్ పెరియ ఉడయ దేవర్‌ను వివాహం చేసుకొనియుండెను. దీనికి తరువాత ఆంగ్లేయులతో రాజీ ఒప్పందము కుదుర్చుకొన్న వేంగన్ పెరియ ఉడయ దేవర్ శివగంగైకు రాజయ్యెను. వేలు నాచ్చియార్ వ్యాధి బారినపడి, మూడు సంవత్సరాల తరువాత 1796లో మరణించెను.

వీర పాండ్య కట్టబొమ్మన్



వీరపాండ్య కట్టబొమ్మన్

రామనాథపురం, శివగంగైలలో ఆంగ్లేయులను ఎదురించి వేలు నాచ్చియార్ పోరాడుతుండిన సమయములో, మరోవైపు వీరపాండ్య కట్టబొమ్మన్ యొక్క ఆంగ్ల వ్యతిరేకత పెరుగుతునే ఉండెను. కట్టబొమ్మన్ ఒట్టపిడారమునకు సమీపమున ఉన్న పాంచాలంకురిచ్చిని పాలించిన పాలేగారు. కట్టబొమ్మన్ అనునది అతని ఇంటి పేరు. కట్టబొమ్మన్ తాత జగవీర కట్టబొమ్మన్ కల్నల్ హెరాన్ కాలములో సామంత రాజుగా ఉండెను. 1760లో జన్మించిన కట్టబొమ్మన్ తన తండ్రి మరణానంతరము పాంచాలంకురిచ్చి పాళయం పాలనా బాధ్యతను స్వీకరించెను. కంపెనీకి దక్షిణ ప్రాంత పాలేగార్లు చెల్లించాల్సిన భూమి పన్ను (కప్పము) వివాదము ఒక అపరిష్కృత సమస్యగానే కొనసాగుతుండెను. పాంచాలంకురిచ్చి నుండి రావాల్సిన కప్పం బకాయిలు చెల్లించాల్సిందిగా, 1798 సెప్టెంబరు నందు కలెక్టర్ జాక్సన్ కట్టబొమ్మన్‌కు తనదైన అహంకారపూరిత శైలిలో లేఖను వ్రాసెను.



దేశము తీవ్రమైన కరువుతో బాధింపబడినందున, పాలేగార్లు పన్ను వసూలు చేయుట చాలా కష్టమైన పనిగా మారినది. కలెక్టర్ జాక్సన్ కట్టబొమ్మన్‌ను దండించుటకు ఒక సైన్యమును పంపదలచినను, దీనికి మద్రాసు ప్రభుత్వము అనుమతించలేదు. కంపెనీ సైన్యము తిరునల్వేలి నుండి మైసూరు సుల్తానుపై పోరాడుటకు ఇంతకుమునుపు పంపబడియుండెను. ఈ సమయములో చాలా దూరములో ఉన్న దక్షిణ ప్రాంతములో యుద్ధము చేయుట ప్రమాదకరం అని కంపెనీ అభిప్రాయపడినది. కప్పం బకాయిలకు సంబంధమున్న పాలేగార్లను రామనాథపురమునకు రప్పించి, వారితో సమావేశమై చర్చించమని మద్రాసు ప్రభుత్వం కలెక్టర్‌ను ఆదేశించెను. దాని ప్రకారము జాక్సన్ 1798 ఆగష్టు 18న రెండు వారములలోపు తనను కలుసుకోమని వీరపాండ్య కట్టబొమ్మన్‌కు లేఖను పంపెను. దీని తరువాత జాక్సన్ తిరునల్వేలి పర్యటనకు వెళ్ళెను. జాక్సన్ పాలేగార్ల నుండి కప్పము వసూలుచేయుటకు చొక్కమ్‌పట్టి, శివగిరి, సాత్తూరు, శ్రీవిల్లీపుత్తూరులలో బసచేసినప్పుడు, కట్టబొమ్మన్ జాక్సన్‌ను కలుసుకొనుటకు ప్రయత్నము చేసెను. కానీ, రామనాథపురములో మాత్రమే తనను కలుసుకోవాల్సిందిగా జాక్సన్ ఆదేశించెను.

ఈ అవమానమును దిగమింగి ఇరవై మూడు రోజులు, నాలుగు వందల మైళ్ళు దూరము ప్రయాణించి కలెక్టరును అనుసరించిన కట్టబొమ్మన్

11th_History_Telugu_Medium_Unit_18.indd 342 25-03-2023 10:17:32

విజయనగర సామ్రాజ్య పాలనాకాలంలో పరిచయము చేయబడిన బంగారు నాణెము 'పగోడా' అని పిలువబడినది. ఐరోపా వ్యాపారస్తులు ఇండియాకు వచ్చిన సందర్భంలో ఇది మారకద్రవ్యముగా వినియోగింపడెను. తమిళంలో 'పగోడా'కు 'వరగన్' అని పేరు. టిప్పు సుల్తాను పాలనలో మైసూరునందు ఒక పగోడా అనునది మూడున్నర రూపాయలకు సమముగా ఉండెను. 'పగోడా చెట్టును ఊపడం' అను సామెత ఇంగ్లాండు ప్రజల వాడుకలో నున్నది. భారతదేశానికి వెళ్ళినచో అదృష్టవంతులు అగుదురు అనెడి యూరోపియన్ల నమ్మకం తద్వారా తెలియుచున్నది.

సెప్టెంబర్ 19వ తేదీన రామనాథపురం చేరెను. కలెక్టరుతో సమావేశమగు అవకాశము ఆ రోజే ఏర్పాటు చేయబడెను. 'కట్టబొమ్మన్ సరిగా నడుచుకొన్నాడని, దీని మూలముగా అతడు తనను తాను పతనం నుండి కాపాడుకున్నాడని' జాక్సన్ సంతృప్తితో తెలిపెను. కంపెనీకి చెల్లించాల్సిన కప్పములో అధిక మొత్తము చెల్లించాడని, 1080 పగోడాలు (వరాగన్) మాత్రమే చెల్లించాల్సి ఉన్నదని లెక్కలను సరిచూసి తెలుసుకున్నాడు. ఈ సంధి సమయంలో అహంకార గుణము కలిగిన జాక్సన్ ముందు కట్టబొమ్మన్ మరియు అతని మంత్రి శివ సుబ్రహ్మణ్యం పిళ్ళై నిలుచుకునే సంభాషించవలసి వచ్చినది. సమావేశానంతరం ఈ ఇరువురినీ రామనాథపురం కోటలో బస చేయమని జాక్సెన్ కోరెను. అయితే, అకస్మాత్తుగా సైనికులు కట్టబొమ్మన్‌ను బంధించుటకు ప్రయత్నించగా, వారిరువురూ చాకచక్యంగా తప్పించుకొనిరి. ఈ సమయములో కోట ద్వారం వద్ద చెలరేగిన ఘర్షణలో లెఫ్టినెంట్ క్లార్క్‌తోపాటు మరికొందరు సైనికులు హత్యగావింపబడ్డారు. శివసుబ్రహ్మణ్యం పిళ్ళై బంధింపబడగా, కట్టబొమ్మన్ మాత్రమే తప్పించుకొనుటకు సాధ్యమైనది.

పాంచాలంకురిచ్చికి వెనుదిరిగిన కట్టబొమ్మన్ తనపట్ల జాక్సన్ నడుచుకొన్న విధానమే రామనాథపురంలో జరిగిన ఘర్షణకు కారణమని మద్రాసు కౌన్సిల్‌కు లేఖ వ్రాసెను. అదేసమయములో గవర్నర్ ఎడ్వర్డ్‌క్లైవ్ కంపెనీ పాలనాధికారి ముందు కట్టబొమ్మన్‌ను లొంగిపొమ్మని ప్రకటన విడుదల చేసెను. ఈ విధముగా కట్టబొమ్మన్ లొంగిపోయిన యెడల, సరియైన విచారణ జరుపబడునని, లేనియెడల భయంకరమైన పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుందని తెలియజేసిరి. దీని ప్రకారము కట్టబొమ్మన్ కంపెనీ విచారణ కమిటీ ముందు నేరుగా హాజరై, ఘర్షణకు గల కారణాలను తెలియజేసెను. కట్టబొమ్మన్‌ను నిర్దోషిగా భావించిన కంపెనీ, కలెక్టర్ జాక్సన్ యొక్క దుందుడుకు చర్యలకు అతనిని కలెక్టర్ పదవి నుండి తప్పించెను. జాక్సన్ స్థానంలో క్రొత్త కలెక్టర్‌గా లూషింగ్‌టన్‌ను నియమించిరి.

అయిననూ కట్టబొమ్మన్ తన సమస్య ఇంకనూ తీరలేదనే కోపముతోనే ఉండెను. ఇటువంటి పరిస్థితిలో శివగంగకు చెందిన మరుదు పాండియన్ దిండుగల్ గోపాల్‌నాయక్ మరియు ఆనైమలై యాదుల్ నాయక్‌లతో కలిసి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా కూటమి ఏర్పరచుకొనుటకు ప్రయత్నించుచుండెను. ఇదే కోరికతోనున్న కట్టబొమ్మన్ మరుదు పాండియన్‌కు సన్నిహితుడయ్యాడు.

కట్టబొమ్మన్ శివగిరి పాలేగార్లతో కూడా సత్సంబంధాలను ఏర్పరచుకొనెను. పాంచాలంకురిచ్చి కోట బహిరంగ మైదాన ప్రదేశంలో సులభముగా దాడి చేయుటకు అనువుగా అమరియుండెను. శివగిరి కోట వ్యూహాత్మక స్థానంలో పశ్చిమ కనుమల పాదాల వద్ద బలమైన అడ్డంకులతో శత్రువులను ఎదుర్కొనుటకు మరియు స్వీయ రక్షణకు అనువుగా అమరియుండెను.

కట్టబొమ్మన్‌ను బలపరచుటకు శివగిరి పాలేగారు కుమారుడు వీరపాండ్యన్ తన సైన్యముతో మరియు కూటమిలోని ఇతర నాయకులతో కలిసి దళవాయి కుమారస్వామి నాయక్ నేతృత్వంలో పశ్చిమం వైపు కవాతు చేపట్టెను. శివగిరి కంపెనీ అధీనంలో ఉండిన కారణముగా, వీరపాండ్యుని ఈ చర్యలు మద్రాసు కంపెనీకి అతను విసిరిన సవాలుగా పరిగణించిన కంపెనీ యుద్ధమునకు ఆజ్ఞాపించినది.

1799 మే నెలలో వెల్లస్లీ ప్రభువు తిరుచ్చిరాపల్లి, తంజావూరు మరియు మధురై ప్రాంతములోని సైన్యమును తిరునల్వేలికి వెళ్ళమని ఆజ్ఞాపించెను. తిరువనంతపురం (ట్రావెంకూర్) సైన్యమును ఆంగ్ల సైన్యముతో చేరెను. మేజర్ బన్నెర్‌మాన్ శక్తివంతమైన యుద్ధ ఆయుధాలతో కూడిన సైన్యానికి ముందుండి నడిపించెను.

11th_History_Telugu_Medium_Unit_18.indd 343 25-03-2023 10:17:32

1799 జూన్ 1న కట్టబొమ్మన్ 500 మంది సైనికులతో శివగంగైకి వెళ్ళెను. పళయనూరు అనుచోట మరుదు పాండ్యునితో సమాలోచన గావించెను. అటుపిమ్మట శివగంగైకు చెందిన 500 మంది సాయుధ వీరులతో కట్టబొమ్మన్ పాంచాలంకురిచ్చికి వెనుదిరిగెను.

నాగలాపురం, మన్నారుకోట, పావాల్లీ, కోలారుపట్టి, చెన్నెల్‌కుడి పాలేగార్లు మరుదు సోదరుల ప్రయత్నము వలన ఇంతకుమునుపే కూటమిని ఏర్పరచుకొనియుండిరి. వీరు కంపెనీ ఆధిపత్యంలోని కొన్ని గ్రామములందు పన్నులు వసూలు చేసే హక్కులను పొంది ఉండిరి. కట్టబొమ్మన్ తన పలుకుబడిని, ఆర్థిక వనరులను వినియోగించి, ఆ కూటమితో జతకట్టి, దానికి నాయకుడు అయ్యెను. దీని తరువాత సాత్తూరు, ఏళాయిరమ్ పణ్ణై, కాడల్‌కుడి, కొళత్తూర్ మున్నగు పాలేగార్లను ఈ కూటమిలో చేరుటకు ఒప్పించినాడు.

1799 సెప్టెంబర్ 1న, మేజర్ బన్నెర్‌మాన్ తనను పాళయంకోటలో కలుసుకొమ్మని కట్టబొమ్మన్‌కు తుది హెచ్చరికను పంపెను. కట్టబొమ్మన్ సమావేశానికి నిరాకరించడంతో, అతనిపై యుద్ధమును ప్రకటించెను. సెప్టెంబర్ 5న కంపెనీ సైన్యం పాంచాలంకురిచ్చి వచ్చి చేరినది.

కట్టబొమ్మన్ కోట 500 అడుగుల పొడవు, 300 అడుగుల వెడల్పు కలిగి పూర్తిగా మట్టితో కట్టబడి ఉండెను. ఆంగ్ల సైన్యం కోట యొక్క సమాచార వ్యవస్థను పూర్తిగా తెంచివేసింది. కట్టబొమ్మన్ సైనికులు ధైర్యసాహసములతో పోరాడి ప్రత్యర్థుల దాడిని సమర్థవంతముగా తిప్పి కొట్టారు. కల్నల్ వెల్ష్ ఆనాటి తన స్మృతులను రచిస్తూ, అందులో కట్టబొమ్మన్ సైనికుల ధైర్యసాహసాలను కూడా నమోదు చేశాడు. కంపెనీకి అదనపు సైన్యము కావాల్సిన ఆవశ్యకత ఏర్పడినది. సెప్టెంబర్ 16 నందు ఆంగ్లేయులకు అదనపు బలము చేకూర్చుటకు పాళయంకోట నుండి సైన్య సహాయమందినది. వారి విధ్వంస దాడుల వలన కోటగోడలు ధ్వంసమై, కోట బలహీనమైనది. కోట కాపలాదారులు బయటకు వెళ్ళి కాడల్‌కుడి చేరారు. కాలారుపట్టిలో జరిగిన దాడిలో కట్టబొమ్మన్ మంత్రి శివసుబ్రమణ్యం పిళ్ళై బంధింపబడెను. నాగలాపురంతోపాటు ఆంగ్లేయులను వ్యతిరేకించిన కోట దుర్గాలన్నియు ఆంగ్లేయుల అధీనంలోకి వచ్చినవి. ఆంగ్లేయులను చూసిన వెంటనే పశ్చిమ పాలేగార్లు శరణాగతులైరి.

పుదుక్కోట్టై రాజు విజయ రఘునాధ తొండైమాన్ కళప్పూర్ అడవిలో తలదాచుకున్న కట్టబొమ్మన్ ను బంధించి ఆంగ్లేయులకు అప్పగించెను. కట్టబొమ్మన్ బందీ అయిన వెంటనే అతని అనుచరులు మరుదుపాండియన్ మరియు గోపాల్ నాయక్‌లతో దోస్తీ చేయుటకై శివగంగైకు, అక్కడ నుండి దిండుగల్ కొండలకు పారిపోయిరి.

1799 అక్టోబర్ 16న బన్నెర్‌మాన్ కట్టబొమ్మన్‌ను 'కయత్తారు' అనుచోట పాలేగార్ల సమక్షంలో జరిగిన సభలో విచారణ చేసెను. అది హేళనతో కూడుకున్న విచారణగానే ఉండెను. కట్టబొమ్మన్ చావును కూడా లెక్కచేయక, తనమీద ఆరోపించబడిన అన్ని నేరాలను ఒప్పుకొనెను. అతడు శివగిరికి వ్యతిరేకంగా సాయుధ బలమును పంపినది, పాంచాలంకురిచ్చియందు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడినది కూడా ఒప్పుకొనెను. అక్టోబర్ 16న కయత్తారు పాతకోట సమీపమున కట్టబొమ్మన్ ఉరితీయబడెను. కట్టబొమ్మన్ పరాక్రమమును వర్ణించునటువంటి జానపద గేయములు ప్రజల మధ్య నేటికి సజీవంగా నిలిచి ఉన్నాయి.

మరుదు సోదరులు మరియు 1801వ సంవత్సర దక్షిణ భారతదేశ తిరుగుబాటు

ఆర్కాటు నవాబు 1772వ సంవత్సర ఒడంబడిక ప్రకారం స్థలకావల్, దేశకావల్ మున్నగు పన్ను వసూళ్ళు అధికారములను కంపెనీకి ఇచ్చియుండెను. ఇది పాలేగార్లు మరియు పాలేగారేతర ప్రాంతాలలోని రక్షణ నాయకులను తీవ్రంగా బాధించింది. అసంతృప్తి చెందిన రక్షకులు, వారి నాయకులు నవాబుకు, కంపెనీకి వ్యతిరేకముగా పాలేగార్లతో చేయి కలిపిరి. శివగంగై పెరియ ఉడయ దేవర్ నవాబు సైన్యంతో జరిగిన దాడిలో మరణించగా, పరిపాలన బాధ్యతలు స్వీకరించిన వెల్ల మరుదు మరియు పెరియ మరుదు నవాబు సైన్యమును తరిమికొట్టిరి. పెరియ ఉడయ దేవర్



మరుదు సోదరులు

11th_History_Telugu_Medium_Unit_18.indd 344 25-03-2023 10:17:33

మరియు వేలు నాచ్చియార్ దంపతుల కుమార్తె వెళ్లచ్చి నాచ్చియార్‌ను శివగంగై రాణిగా ప్రకటించారు. మరుదు సోదరులు మంత్రి పదవులను స్వీకరించిరి. అప్పటి శివగంగై అడవి మధ్యలో ఉండిన కాళయర్ కోవిల్ దేవాలయం తిరుగుబాటుదారుల సమావేశ స్థలముగా ఉండెను. వీరపాండ్య కట్టబొమ్మన్‌కు ఉరిశిక్ష విధించిన తరువాత అతని సోదరుడు ఊమదురై 'కముది'కి చేరాడు. అక్కడినుండి అతనిని చిన్న మరుదు తన రాజధానియగు సిరువాయల్‌కు తోడ్కొనిపోయెను.

ఈ సమయంలో నవాబు మహమ్మద్ అలీ ముత్తురామలింగ దేవర్‌ను చెరసాల నుండి విడుదల చేసెను. అతనికి రామనాథపురం సేతుపతిగా పట్టాభిషేకము చేసెను. కానీ, తిరుగుబాటుదారులు ముత్తుకరుప్ప దేవర్‌ను తమ పాలకునిగా ప్రకటించిరి. అంతేగాక రాజ్యము యొక్క దక్షిణ మరియు ఉత్తర భాగమును ఆక్రమించుకొనిరి. తిరుగుబాటుదారులు మధురైలోకి కూడా ప్రవేశించిరి . జూలై నెలలో ఊమదురై తన అనుచరులతో మధురైలోని పళయనాడు అనే ప్రాంతమును ఆక్రమించుకొనెను. 1801లో చిన్న మరుదు కుమారుడు సెవత్త తంబి నాయకత్వంలో శివగంగై, రామనాథపురం సైన్యములు ఒకటిగా కలిసి, తీరప్రాంత మార్గములో తంజావూరు వైపు కవాతు చేసెను . తంజావూరులోని బాధింపబడిన రైతులు సెవత్త తంబి సైన్యములో చేరిరి. తంజావూరులో మకాం వేసిన కెప్టెన్ విలియమ్ బ్లాక్ బర్న్ తన సైన్యముతో 'మాంగుడి' వద్ద సెవత్త తంబిని ఓడించెను. తంజావూరు రాజు సర్‌ఫోజి ఆంగ్లేయులకు తోడుగా నిలిచెను. అయినను, ఆంగ్ల సైన్యము వెంటాడుటనుండి తప్పించుకొనిన సైనికులు, తాము దాటి వెళ్ళిన ప్రాంతములన్నింటినీ నాశనము చేసిరి.

18.3 దక్షిణ భారతదేశ తిరుగుబాటు (South Indian Rebellion, 1801)

టిప్పు సుల్తాన్ మరియు కట్టబొమ్మన్‌ను జయించిన పిదప ఆంగ్ల సైన్యము వివిధ దిశల నుండి రామనాథపురం మరియు శివగంగై వద్ద తిరుగుబాటుదారులను ఎదుర్కొనెను. పుదుక్కోట తొండైమాన్ తూర్పు ఇండియా కంపెనీలో ఇంతకుముందే చేరియుండెను. అంతేకాక శివగంగైలో మాజీ పరిపాలకులు వారసుడు పరమత్తూర్ ఓయ్యదేవర్ మద్దతును కూడా పొందగలిగింది. అతనిని శివగంగై పాలకుడిగా కంపెనీ గుర్తించింది. ఈ విభజన వ్యూహం రాజు మద్దతుదారులలో చీలికకు కారణమై, తిరుగుబాటుదారులను నిరుత్సాహపరిచింది.

1801 మే నెలలో 'P.A. అగ్న్యూ' నేతృత్వంలోని ఒక సైనిక దళము కార్యకలాపాలను ప్రారంభించింది. మానామధురై, పార్థిపనూర్ మీదుగా కవాతు చేపట్టిన ఆంగ్ల సైనిక దళము తిరుగుబాటుదారుల అధీనంలోని పరమకుడి కోటను ఆక్రమించాయి. సంఘర్షణ సమయంలో రెండు వైపులా ఎక్కువ నష్టం జరిగింది. కానీ, తిరుగుబాటుదారుల తీవ్ర వ్యతిరేకత, మరుదు సోదరుల వీరోచిత పోరాటం బ్రిటిష్‌వారి చర్యలను మరింత కఠినపరచింది. చివరికి, ఆంగ్లేయ సైన్యము సమర్థ సైనిక బలం మరియు సేనాధిపతుల నైపుణ్యం వలన జయము పొందెను. ఊమదురైను ఖైదు చేసిన తరువాత మరుదు సోదరులు సింగం పునారి కొండలలోను, సెవత్తయ్య వత్తలగుండు ప్రాంతములోను మరియు వెళ్ళై మరుదు కుమారుడు దురైస్వామి మధురై సమీపంలోని ఒక గ్రామంలోను ఖైదు చేయబడిరి. వెళ్ళై మరుదు మరియు అతని సోదరుడు చిన్న మరుదును 1801 అక్టోబర్ 24న తిరుపత్తూర్ కోటయందు ఉరితీసిరి. ఊమదురై మరియు సెవత్తయ్య సహా వారి అనుచరులను పాంచాలంకురిచ్చి తీసుకెళ్ళి, సెప్టెంబర్ 16, 1801లో శిరచ్ఛేదం చేశారు. 1802లో 73 మంది తిరుగుబాటుదారులు దేశ బహిష్కరణ గావింపబడి, మలయాలోని పెనాంగుకు తరలింపబడిరి.

ధీరన్ చిన్నమలై



ధీరన్ చిన్నమలై

సేలం, కోయంబత్తూరు, కరూర్, దిండుగల్ ప్రాంతములతో కూడిన కొంగునాడు మధురై నాయకర్ పాలనలోని ఒక భాగముగా ఉండెను. దానిని మైసూరు ఒడయార్‌లు ఆక్రమించుకొని తమ అధీనంలో ఉంచుకొంటు వచ్చారు. ఒడయార్‌ల పతనము తరువాత మైసూరుతో ఈ పరిపాలన ప్రాంతములు మైసూరు

11th_History_Telugu_Medium_Unit_18.indd 345 25-03-2023 10:17:33

సుల్తాన్‌చే నియంత్రించబడినవి. మూడవ, నాల్గవ మైసూరు యుద్ధం ఫలితంగా కొంగు ప్రాంతము ఆంగ్లేయుల వశమైంది.

ధీరన్ చిన్నమలై ఆంగ్ల తూర్పు ఇండియా కంపెనీని ఎదురించి యుద్ధం చేసిన కొంగునాడు పాలేగారు. ఇతడు ఫ్రెంచివారి చేతను, టిప్పు చేతను శిక్షణ పొందిన పాలెగార్లలో ఒకరు. చిన్నమలై కోయంబత్తూర్‌లోని ఆంగ్లేయుల కోట మీద దాడి చేయు సమయంలో (1800) శివగంగైకు చెందిన మరుదు సోదరుల సాయాన్ని పొందటానికి ప్రయత్నించాడు. కంపెనీతో చేయుటకు విరూపాక్షి గోపాల్ నాయక్, పరమత్తి వేలూరు అప్పచ్చి గౌండర్, సేలం అత్తూరు జానీ జాన్‌కహాన్, పెరుందురై కుమరాల్‌వెళ్ళై, ఈరోడు, వారణాసి మొదలగు వారితో కూటమి ఏర్పరచుకొనెను.

తన సైన్యమును బలపరచుటకు అవసరమైన సహాయమును మరుదు సోదరుల నుండి పొందుటను కంపెనీ అడ్డగించినందువల్ల చిన్నమలై ప్రణాళిక ఫలించలేదు. అతడు తన ప్రణాళికను మార్చుకొని, ఒక రోజు ముందుగానే కోటపై దాడి చేసెను. కంపెనీ సైన్యము 49 మందిని ఉరి తీయుటకు ఈ ఘటన దారితీసింది. అయితే, చిన్నమలై తప్పించుకున్నాడు. 1800 నుండి జూలై 31, 1805లో ఉరిశిక్ష విధించు వరకు కంపెనీకి వ్యతిరేకంగా పోరాడుతుండెను. అతడి మూడు ముఖ్య యుద్ధములు: 1801లో కావేరీ నది ఒడ్డున జరిగిన యుద్ధము, 1802లో ఒడానిలై యుద్ధము మరియు, 1804లో అరచలూర్ యుద్ధము. ఇతడు చేపట్టిన చివరి యుద్ధము 1805లో జరిగినది. ఈ యుద్ధములో వంట మనిషి చేసిన నమ్మక ద్రోహము వలన ధీరన్ చిన్నమలై పట్టుబడి, ఉరి తీయబడెను.

వేలూరు తిరుగుబాటు (1806)

రాజ్యాన్ని కోల్పోయిన రాజులు, సామంతులు ఆంగ్లేయుల బానిస సంకెళ్ళ నుండి బయటపడుటకు పలు ప్రయత్నాలను చేపట్టిరి. వాటి సమిష్టి కృషి ఫలితమే 1806 సంవత్సరములో జరిగిన వేలూరు తిరుగుబాటు. మరుదు సోదరుల తిరుగుబాటు అణచివేయబడిన తరువాత, వారు వేలూరును కేంద్రముగా చేసుకొని తమ కార్యకలాపాలను కొనసాగించిరి. టిప్పు సుల్తాన్ యొక్క 3000 మంది అనుచరులు వేలూరు మరియు పరిసర ప్రాంతాల్లో స్థిరపడడంతో ఆంగ్ల వ్యతిరేకులు, నిర్వాహకులు అక్కడనుండి తమ రహస్య కార్యకలాపాలను కొనసాగించారు. ఆంగ్లేయుల వలన పదవి, ఆస్తిని కోల్పోయినవారు, చంపబడిన వారి బంధువులు పేదరికం కోరల్లో చిక్కుకున్నారు. అదే విధముగా బాధిత వ్యక్తులు అనేక మంది వేలూరు సైనికదండులో ఉండిరి. ఈ విధముగా వేలూరు కోట దక్షిణ ఇండియా తిరుగుబాటుదారుల సమావేశ స్థలం గా మారింది. సిపాయిలు మరియు శరణార్థులు వేలూరు కోటలో తరచుగా కలుసుకొని, తీవ్రమైన చర్యలు జరిపారు. వారిలో టిప్పు కుమారులు ప్రతినిధులుగా పాల్గొన్నారు.

తక్షణ కారణము (Immediate Cause)

ఈ సమయంలో బ్రిటిష్‌వారు తమ సైన్యములోని సిపాయి దండులందు నూతన నిబంధనలను అమలు చేశారు. సిపాయిలు కులం లేదా మతానికి చిహ్నంగా ధరించెడి అన్ని చిహ్నాలు నిషేధించబడ్డాయి. అందరూ ఏకరీతిగా మీసాలను కత్తిరించుకోవాలని సైనికులకు ఆదేశాలు ఇవ్వబడ్డాయి. డిప్యూటీ జనరల్ ఆగ్న్యూ (Agnew) సిపాయిల కోసం క్రొత్త తలపాగా రూపకల్పన చేసి, తన ప్రత్యక్ష పర్యవేక్షణలో దానిని పరిచయము చేశాడు.

భారతీయుల దృష్టిలో తలపాగాలోని అత్యంత అసహ్యకరమైన అంశము దానిపై ఉన్న రిబ్బన్ మరియు కుచ్చు (కాకెడ్) జంతువుల చర్మంతో తయారు చేయబడింది. పంది చర్మం ముస్లిములకు అసహ్యకరమైన పదార్థము. ఉన్నత వర్గ హిందువులు ఆవుచర్మంతో చేసిన ఏ వస్తువునైనను బహిష్కరించాల్సినదిగా భావించేవారు. భారతీయులలో ఈ మార్పులకు ప్రతిఘటన మరింత పెరిగేలా, సిపాయిలు ధరించే యూనిఫారం ముందు భాగంలో శిలువ అమర్చబడి ఉండెను. మీసాలు, కుల చిహ్నాలు మరియు చెవి దిద్దులు వంటి వాటికి సంబంధించిన ఉత్తర్వులు హిందూ మరియు ముస్లిం సైనికుల మతపరమైన ఆచారములను అవమానపరిచేటట్లు ఉండిననూ, ఇటువంటి చిహ్నములను బహిరంగపరచుట ఇంతకు ముందు ఉత్తర్వులలో నిషేధించబడకున్ననూ, కవాతులో ఈ విధముగా కనబడుట సైన్యము యొక్క సాధనలో

11th_History_Telugu_Medium_Unit_18.indd 346 25-03-2023 10:17:33

ఇంతవరకు ఉండలేదని ఈ మార్పులకు న్యాయము ఆపాదింపబడెను.

మొదటి తిరుగుబాటు సంఘటన 1806 మేలో జరిగింది. వేలూరులో నాలుగవ రెజిమెంటుకు చెందిన రెండవ సైనిక విభాగములోని సైనికులు క్రొత్త తలపాగాను ధరించడానికి నిరాకరించారు. ఈ సమస్యను సైనిక విభాగ కమాండర్ కల్నల్ ఫాన్‌కోర్ట్ గవర్నరుకు నివేదించారు. అతను తిరుగుబాటుదారుల దగ్గరుండి పర్యవేక్షించాలని 19వ అశ్వికదళాన్ని ఆదేశించారు. వారి మీద విచారణ చేయాలని కూడా ఆదేశించారు. వాలాజాబాద్‌లోని 23వ రెజిమెంట్ యొక్క రెండవ సైనిక విభాగము, 4వ రెజిమెంటు యొక్క 2వ సైనిక విభాగమునకు బదులుగా బాధ్యతలు వహించినది. నాయకుని ఉత్తర్వులను వ్యతిరేకించినందుకు దిగువ శ్రేణిలో ఉన్న 21 మంది సైనిక వీరులను మిలిటరీ కోర్టులో విచారించిరి. వారిలో 10 మంది ముస్లిములు, 11 మంది హిందువులు ఉండిరి. సైనిక న్యాయస్థానం తీర్పు మేరకు ఇరువురు సిపాయిలకు (ఒక ముస్లిం, ఒక హిందువు) తలా 900 కొరడా దెబ్బలు ఇవ్వబడి, సిపాయి పదవి నుండి తొలగింపబడిరి.

భారత సైనికుల నుండి నిరసనలు ఉన్నప్పటికీ, వారి మనోవేదనలను లెక్కచేయక ప్రతిపాదిత మార్పులను అమలు చేయాలని ఆంగ్ల ప్రభుత్వం నిర్ణయించింది. గవర్నర్ విలియం బెంటిక్ సైనికులు క్రొత్త తలపాగా ధరించడానికి ఇష్టపడటం లేదు అనే భావన చాలా బలహీనంగా ఉంది అని నమ్మాడు.

1806 జూలై రాత్రి వేలూరు కోట వద్ద, విధుల్లో ఉన్న సైనిక అధికారులు ఎలాంటి అసాధారణ పరిస్థితినీ గమనించలేదని తొలుత చెప్పబడింది. అయితే, ఆనాటి ఇన్‌చార్జి బ్రిటిష్ అధికారి తన పర్యవేక్షణ విధుల్లోలేదని, అతనికి బదులుగా జమేదార్ షేక్ ఖాసిమ్ అనే భారతీయ అధికారి విధులు నిర్వర్తించెనని తరువాత తెలిసింది. వేలూరు తిరుగుబాటుకు తరువాత అతడిని ప్రధాన నిందితుల్లో ఒకడిగా గుర్తించారు. జూలై 10 తెల్లవారుజామున శిక్షణకు హాజరు కావలసిన బెటాలియన్ నాయకులు జూలై 9 రాత్రి కోటలో నిద్రించడానికి దీనిని ఒక సాకుగా ఉపయోగించారు. ఈ పారామిలటరీ అధికారి తన మద్దతుదారులనే సాధ్యమైనంతవరకు కోటలోపల కాపలాదారులుగా నియమించెను.

వేలూరు తిరుగుబాటులో ముఖ్యపాత్ర వహించినవారు జమాలుద్దీన్‌గా భావించారు. ఇతడు టిప్పు కుటుంబములోని 12 మంది యువరాజులలో ఒకడు. ఇతడు భారత అధికారుల వద్ద, సైనిక వీరుల వద్ద రహస్య చర్చలు నడిపినప్పుడు, వారు వేలూరు కోటను ఎనిమిది రోజులు తమ అధీనంలోనే ఉంచుకోవాలనియూ, అంతలోగా 10 వేల మంది మద్దతుదారులు సహాయముగా రాగలరని తెలియజేశారు. బహిష్కరించబడిన స్థిరనివాసులకు సహాయం కోరుతూ లేఖ రాసినట్లు ఆయన చెప్పారు. టిప్పు సుల్తాన్‌తో కలిసి పనిచేసిన పలువురు అధికారులు టిప్పు సుల్తాన్ యొక్క మాజీ మంత్రి పూర్ణయ్యతో సంప్రదింపులు జరుపుతున్నారని, వారు తగిన సమయములో చేయూత ఇస్తారని జమాలుద్దీన్ తెలిపారు.

తిరుగుబాటు ప్రారంభం (Outbreak of Revolt)



వేలూరు కోట

వేలూరు కోటలో జూలై 10వ రోజు ఉదయం 2 గంటలకు ప్రధాన రక్షక దళములో నున్న కాపలాదారు నుండి కార్పరల్ ఫియర్సీకి ఒక వార్త తెలియజేయబడినది. సైనికుల నివాస స్థలముల (బ్యారక్స్) సమీపమున తుపాకీ ప్రేలుడు శబ్దము వినిపించింది అనునదే ఆ వార్త. ఫియర్సీ ప్రతిచర్యను చేపట్టుటకు ముందే సిపాయిలు బ్రిటిష్ కాపలాదారుల మీద, సైనికుల నివాస స్థలములు, అధికారుల నివాస స్థలములు మీద ఒకే సమయంలో దాడి చేసిరి. పియర్సీ కూడా తీవ్రమైన గాయాలకు లోనైనాడు. ఐరోపీయుల నివాసములలో వేసవి సెగలు నుండి తట్టుకొనుటకు రాత్రిపూట వాకిళ్ళు తెరువబడియుండినవి. దీని వలన తిరుగుబాటుదారులు పరుపుల మీద ఎలాంటి భద్రత లేకుండా నిద్రించు ఐరోపీయులను కిటికీల ద్వారా సులభముగా కాల్చుటకు సాధ్యమైనది.

11th_History_Telugu_Medium_Unit_18.indd 347 25-03-2023 10:17:33

ఐరోపీయుల నివాసములకు నిప్పంటించబడినది. ఐరోపా అధికారుల నివాసములను పర్యవేక్షిస్తూ, బయటకు వచ్చు అధికారులు ఎవరిమీదనైనా కాల్పులు జరుపుటకు ప్రత్యేక సైన్యము ఏర్పాటు చేయబడినది. ప్రేలుడు ముందు, తుపాకీ రవ్వలు నిల్వయుంచిన గిడ్డంగి ఒకటవ రెజిమెంట్ యొక్క ఒక విభాగము తన స్వాధీనములో ఉండెను.

అదే రెజిమెంటు నుండి ఎంచుకోబడిన ఒక గుంపు ఐరోపీయులను ఊచకోత కోయుటకు నిరంతరము గమనిస్తూ ఉండినది. 13 మంది అధికారులు హత్య చేయబడ్డారు. ఐరోపా సైనిక నివాసాల్లోని 82 మంది చనిపోయారు. 91 మంది గాయపడ్డారు.

స్థానిక సైనికులతో కూడిన 16వ పదాతిదళమునకు చెందిన మేజర్ ఆంస్ట్రాంగ్ తుపాకి శబ్దమును విన్నప్పుడు కోటకు వెలుపల పల్లకిలో వెళుతుండెను. అతడు పల్లకి నుండి దిగి కోట గోడను ఆనుకొని ఉండు ఏటవాలు ప్రాంతమునకు వెళ్ళి విచారించెను. దానికి బదులుగా ప్రాకార గోడల మీద కాపలాదారుల నుండి తుపాకీ గుండ్ల వర్షము కురియగా తక్షణమే అతడు ప్రాణాలు కోల్పోయాడు. కోటకు వెలుపల విధుల్లో నున్న మేజర్ కోట్స్ తిరుగుబాటును గ్రహించి, కోట లోపలికి ప్రవేశించుటకు ప్రయత్నించగా సాధ్యపడలేదు. ఆర్కాటు అశ్వదళ శిబిం బాధ్యతను వహించిన కల్నల్ గిలెస్పీకి లేఖ వ్రాసి, దానిని 23వ రెజిమెంటుకు చెందిన కెప్టెన్ స్టీవన్‌సన్ అనునతనిచే పంపించెను. ఆ లేఖ వేలూరు నుండి 25 కిలోమీటర్ల దూరములో నున్న ఆర్కాటుకు ఉదయము 6 గంటలకు చేరినది. కల్నల్ గిలెస్పీ వెంటనే వేలూరుకు బయలుదేరాడు తనతో కెప్టెన్ యంగ్ నాయకత్వంలో 19వ అశ్వదళమునకు చెందిన ఒక విభాగమును, లెఫ్టినెంట్ వుడ్‌హౌస్ నేతృత్వంలో 7వ అశ్వదళములోని అతి బలమైన సైనిక విభాగమును తీసుకెళ్ళెను. అతడు అశ్వదళము మీద పయనిస్తున్న సైనికులతో తనను వెంబడించి రమ్మని కల్నల్ కెనడీకి సూచనలు ఇచ్చాడు. ఆర్కాటు సైనిక స్థావరమును కాపలాకాయుటకు, తనతో సమాచార సంప్రదింపులు చేయుటకు ఒక ప్రత్యేక విభాగమును వదిలిపెట్టి వెళ్ళాడు.

వేలూరు కోటకు ఉదయం 9 గంటలకు విచ్చేసిన కల్నల్ గిలెస్పీ వరుసగా తుపాకి కాల్పులు జరుగుతున్నందువలన, ఫిరంగిలు తమ అధీనంలోకి వచ్చునంతవరకు వేచియుండుటకు తీర్మానించెను. వెంటనే ఆర్కాటు నుండి కల్నల్ కెనడీ నాయకత్వంలోని అశ్వదళం పది గంటల సమయంలో వచ్చి చేరినది. లెఫ్టినెంట్ బ్లాకిన్‌టన్ నాయకత్వంలో 19వ అశ్వదళం ఫిరంగి దళముచే కోట తలుపులు బ్రద్దలు కొట్టబడెను. కెప్టెన్ స్కెల్‌టన్ నాయకత్వములోని అశ్వదళ విభాగము కోట లోపలికి ప్రవేశించింది.

గిలెస్పీ సైనికులు ఒక తీక్షణమైన తుపాకీ కాల్పులను ఎదుర్కొనిరి. ప్రతిఘటన దాడిలో గిలెస్పీ గాయాలపాలయ్యాడు. తిరుగుబాటులో పాల్గొన్న సిపాయిలు వెనకడుగు వేసిరి. వందలమంది కోట గోడలపై ఎక్కి తప్పించుకొన్నారు. మరికొందరు ఆయుధాలను క్రింద పడేసి కరుణించమని ప్రాధేయపడ్డారు. అశ్వదళ విభాగాలన్నియు కవాతు మైదానములో గుమిగూడాయి. కోట బురుజుల గుండా ఉండే ఇరుకైన మార్గాల ద్వారా పారిపోతున్న సిపాయిలను వెంబడించి పట్టుకోవాలని నిర్ణయించారు. తప్పించుకొని పారిపోయిన సిపాయిలను అడ్డగించి, పట్టుకొనుటకు స్థానిక అశ్వదళముతోపాటు ఒక అశ్వదళ విభాగము బయలుదేరింది. కోట లోపల అన్ని కట్టడములందు శోధన చేయబడినది. అక్కడ దాగియున్న తిరుగుబాటుదారులను దారుణంగా వధించారు. గిలెస్పీ యొక్క సైనికులు తిరుగుబాటును ప్రేరేపించిన టిప్పు సుల్తాన్ కుమారుల మీద ప్రతీకారం తీర్చుకొనుటకు ప్రయత్నించిరి. కానీ, దీనిని లెఫ్టినెంట్ కల్నల్ మారియట్ అడ్డుకొనెను.

కల్నల్ గిలెస్పీ వేలూరు కోటను 15 నిమిషములలో ఆంగ్లేయుల నియంత్రణకు తెచ్చెనని తెలియుచున్నది. కల్నల్ హార్‌కోర్ట్ (వాలాజబాద్ సైన్యమునకు బాధ్యత వహించినవారు) జూలై 11లో వేలూరు సైన్యానికి తాత్కాలిక బాధ్యతను వహించెను. ఇతడు 1806, జూలై 13న మిలిటరీ చట్ట పరిపాలనను అమలుపరిచెను. కల్నల్ గిలెస్పీ యొక్క వేగవంతమైన, నిజమైన మరియు నిర్ణయాత్మక చర్యల వల్ల కోటను కొన్ని రోజుల లోపు ఆక్రమించి, దాని తరువాత మైసూరు నుండి వచ్చెడి 50000 సైనికుల మద్దతు పొందుటకు వ్యూహము పన్నిన తిరుగుబాటుదారుల ఆలోచన భగ్నం అయ్యెనని భావించబడినది.

సైనికులు వ్యతిరేకత తెలియజేసిన అసహ్యకరమైన మార్పులు ఉపసంహరించబడ్డాయి. విచారణ కమిటీలో మైసూరు యువరాజులు తిరుగుబాటుకు సహకరించారని నిరూపించబడటం వల్ల, వారిని

11th_History_Telugu_Medium_Unit_18.indd 348 25-03-2023 10:17:33

గిలెస్‌ఫీ యొక్క క్రూరత్వమును నేరుగా వీక్షించిన జె.బ్లాకిస్టన్, 800కు పైగా మృతదేహాలు కోట వెలుపలకు తరలింపబడెనని తెలియజేశాడు. W.J. విల్సన్ అంచనా ప్రకారము తిరుగుబాటులో పాల్గొన్నందుకు 378 మంది చెరసాలలో బంధింపబడ్డారు. 516 మంది మీద నేరారోపణ చేసినను, జైలు శిక్ష విధించబడలేదు. విచారణ కమిటీ ముందు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారము మిలిటరీ న్యాయస్థానము కొందరు ప్రత్యేక వ్యక్తులకు మరణదండన విధించింది. కొందరిని దేశ బహిష్కరణ చేసిరి. ఈ దండనలు (శిక్షలు) వేలూరు పాలనా అధికారిచే 1806 సెప్టెంబర్ 23న నెరవేర్చబడినది.
(ఆధారం: W.J. విల్సన్ రచించిన 'హిస్టరీ ఆఫ్ ద మద్రాసు ఆర్మీ', సంపుటం III, 1888-89).

కలకత్తాకు పంపించుటకు ఉత్తర్వులు జారీ చేయబడినది. గవర్నర్ కమాండర్ –ఇన్ చీఫ్ మరియు డిప్యూటీ అసిస్టెంట్ జనరల్ ఈ గందరగోళానికి కారణమని ఉన్నత స్థాయి ట్రిబునల్స్ ఆరోపించింది. వారిని మరల వెనక్కి పిలవాలని ఆదేశించింది.

వేలూరు తిరుగుబాటు యొక్క ప్రభావము హైదరాబాద్, వాలాజబాద్, బెంగళూరు, నంది దుర్గము, పాళయంకోట, బళ్ళారీ, శంకరీ దుర్గం మున్నగు ప్రాంతములకు వ్యాపించినది. 1857వ సంవత్సరములో జరిగిన గొప్ప పోరాటమునకు పునాదిగా వేలూరు తిరుగుబాటు ఉండినది. గొప్ప పోరాటములో క్రొవ్వు పూయబడిన తూటాలకు బదులుగా వేలూరు సంఘటనలోని కుచ్చు (cockade) ను, బహుదూర్ షా మరియు నానాసాహెబ్‌కు మారుగా మైసూరు యువరాజులను మనము పోల్చి చూడవచ్చును.

18.4 రైతులు మరియు గిరిజన తెగల తిరుగుబాట్లు (Peasant and Tribal Revolts)

18వ శతాబ్దము చివర 19వ శతాబ్దము ప్రారంభ కాలంలో కంపెనీ ప్రభుత్వము యొక్క భూయజమాన్యము, భూమిశిస్తు (రెవిన్యూ) వసూలు చేయు పద్ధతి గ్రామీణ సమాజమును ముఖ్యంగా రైతులను ఇంతకుముందు లేనివిధముగా తీవ్రంగా బాధించినది. లాభదాయకమైన వ్యవసాయం యొక్క ప్రారంభ కాలంలో వ్యవసాయదారులకు అధిక మొత్తంలో ఆదాయ లక్ష్యాలను నిర్ణయించినది. అవినీతిగా పన్నులు వసూలు చేసిన ఒప్పందదారులు మరియు అధికారులచే రైతులు చిదిమివేయబడ్డారు. దీనికి పరిష్కారం తెలుపమని ప్రభుత్వమునకు రైతులు ఫిర్యాదు చేశారు. రైతుల అభ్యర్థనను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రైతులు ఏకమై నేరుగా ప్రతిచర్యలలో దిగారు. స్థానిక కచ్చేరిపై (రెవిన్యూ వసూలు చేయు కలెక్టర్ కార్యాలయము పై) దాడి చేసిరి. ధాన్య గిడ్డంగులను దోచుకొనిరి. పన్ను చెల్లించుటకు నిరాకరించింది.

1840 మరియు 1850లలో చేపట్టిన రైతుల ఉద్యమము మలబారు తిరుగుబాటుగా ఉద్భవించినది. ఈ ప్రాంతంలో స్థిరపడి మలబారు మహిళలను వివాహం చేసుకొన్న అరబ్బు వ్యాపారస్తుల వారసులు మాప్పిళ్లైగల్ (అల్లుళ్ళు) అని పిలువబడిరి. క్రమంగా మాప్పిళ్లైలు రైతులుగా మారి, భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసిరి. మరికొందరు వ్యవసాయ కూలీలు, చిల్లర వ్యాపారులు, మత్స్యకారులుగా మారిరి. 1792లో బ్రిటీషువారు మలబారును తమ అధీనములోనికి తీసుకొనివచ్చినప్పుడు, భూయజమాన్య సమస్యలను పునర్‌వ్యవస్థీకరించాలని నిర్ణయించారు. వారు తీసుకోవాల్సిన మార్పు భూమి కోసం వ్యక్తిగత యాజమాన్య వ్యవస్థను సృష్టించడం, మునుపటి సాంప్రదాయం ప్రకారము భూమి యొక్క మొత్తం దిగుబడి జన్మీ ('జన్మం' అనే హక్కు పొందినవారు), కణందార్ (కణం అనే హక్కును పొందినవారు) మరియు రైతు సమానంగా పంచుకొనుటకు అవకాశం కల్పించింది. ఆంగ్లేయులు తీసుకొని వచ్చిన కొత్త పద్ధతి జన్మీయులను భూమికి పూర్తి హక్కుదారులుగా చేసి, అద్దె రైతులను తొలగించుటకు అధికారములు ఇచ్చినది. ఈ పద్ధతి ఇంతకుముందు లేదు. ఇది రైతులను తీవ్రంగా బాధించినది. వీటితోపాటు దిగుబడిని అతిగా అంచనా చేయుట, అక్రమంగా పన్నులు వసూలు చేయుట, న్యాయస్థానములు, పోలీసులు భూ యజమానులకు సహకరించుట మున్నగునవి రైతులను తీవ్రమైన దారిద్ర్యము అంచులకు నెట్టింది.

11th_History_Telugu_Medium_Unit_18.indd 349 25-03-2023 10:17:33

తమ అణచివేతను సహించలేని రైతులు ప్రతిచర్యలకు దిగిన సంఘటనలు మలబారులో 19వ శతాబ్దము అంతనూ జరిగెను. వాటిలో 1849 ఆగస్టు నెలలో మంచేరిలోను (Manjeri), 1851 ఆగస్ట్ కుళత్తూరులో (Kulathur) (ఇవి రెండును దక్షిణ మలబారు లో ఉన్న ప్రాంతములు), 1852 జనవరి నెలలో ఉత్తరమున మట్టనూరులోను జరిగిన తిరుగుబాట్లు మిక్కిలి తీవ్రమైనవి. ఆంగ్ల సాయుధ బలగాలు తిరుగుబాటును అణచివేయుటకు పంపబడెను. ఇక్కడ శాంతిని నెలకొల్పుటకు ఆంగ్లేయులు చేపట్టిన అణచివేత చర్యలు 20 సంవత్సరములకు పైగా కొనసాగినది. అయినను మాప్పిళ్లైలు (ఐరోపా వరులు) 1870లో మరలా వికాసము చెందిరి. కావున, మరలా తిరుగుబాట్లు జరిగినవి.

1857కు పూర్వము ఇండియాలో జరిగిన కొన్ని తిరుగుబాట్లు గిరిజనులచే నడుపబడినవి. స్థానిక వనరులు మీద వారి స్వతంత్రము మరియు నియంత్రణ ఆంగ్లేయుల పరిపాలన మరియు గిరిజనేతరుల వలన బాధింపబడుటయే దీనికి ముఖ్యకారణం. ఈ గిరిజనులు ఇండియాలోని అనేక ప్రాంతములకు వ్యాపించి, 19 వ శతాబ్దములో వందలకొలది తీవ్రమైన ఘర్షణలు, తిరుగుబాట్లు ఏర్పరచిరియ

కోల్ తిరుగుబాటు (1831-32)
(The Kol Uprising (1831-32))

కోల్ అనే గిరిజన తెగకు చెందినవారు బీహార్, ఒరిస్సా ప్రాంతములలోను, చోటానాగపూర్, సింగ్‌బమ్ మున్నగు ప్రాంతములలో నివసిస్తుండిరి. చోటానాగపూర్ రాజు పలు గ్రామములను గిరిజనేతరులకు కౌలుకు ఇచ్చుటయే కోల్ తిరుగుబాటుకు సన్నిహిత కారణము. సోనీపూర్ (Sonepur), ధమర్ ప్రాంతాలలో నివసిస్తున్న కోల్‌లు తికాదార్లకు (పన్ను వసూలు చేయువారు) వ్యతిరేకముగా తిరుగుబాటును నడుపుటకు మొదట ప్రయత్నము చేసిరి. బయటి ఆస్తుల మీద దాడి చేయుట వీరి తిరుగుబాటు లక్ష్యాల్లో ఒక భాగమై ఉండెను. కోల్‌లు ప్రాణ నష్టము ఏర్పరచుట లక్ష్యముగా పెట్టుకొని ఉండలేదు. కొల్లగొట్టుట, ఆస్తులకు నిప్పంటించడం వారి యొక్క తిరుగుబాటులో ముఖ్య రీతులు. 1831 డిసెంబర్ 20వ తేదీ చోటానాగపూర్‌లోని సోనీపూర్ పర్గాణాను 700 మంది తిరుగుబాటుదారులు కలిగిన ఒక సమూహము దాడిచేసి, కొల్లగొట్టి, కాల్చి బూడిద చేసిరి. 1832 జనవరి 26 లోపు కోల్‌లు చోటానాగపూర్‌ను పూర్తిగా తమ అధీనంలోకి తీసుకువచ్చారు. వారి యొక్క తిరుగుబాటు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా జరిగిన ఒక యుద్ధంతో ముగిసింది. ఒక తక్కువ విస్తీర్ణంలో జరిగిన కోల్ తిరుగుబాటులో తిరుగుబాటు నాయకుడు బుద్ధ భగత్ చంపబడెను. త్రుంచబడిన అతని తలను అప్పజెప్పిన అధికారులకు, సైనికులకు వెయ్యి రూపాయలు బహుమానము అందించబడెను. తిరుగుబాటును ప్రేరేపించిన బింద్‌రాయ్ మన్‌కీ (Bhindrai Manki) 1832 మార్చి నెల 19వ తేదీ లొంగిపోయెను. కోల్స్ తిరుగుబాటు విషాదముతో ముగింపుకు వచ్చింది.

శాంతల్ తిరుగుబాటు (1855-56)
(Santhal Hool (rebellion) (1855-56))

గిరిజన తెగకు చెందిన శాంతల్‌లు బెంగాలు, బీహారు, ఒరిస్సా మున్నగు రాష్ట్రములలోని వివిధ అటవీ ప్రాంతములలో నివసిస్తూ ఉండిరి. వీరిని మన్‌జీ (Manji) అని కూడా పిలుస్తారు. తమ మాతృ భూమి నుండి తరిమికొట్టబడిన శాంతల్‌లు, రాజ్ మహల్ కొండల చుట్టూ ఉన్న భూ భాగమును సంస్కరించుకొని, దానిని డామిన్-ఇ-కో (శాంతల్ భూభాగము) అని పిలిచిరి. గిరిజనుల భూములు శాంతల్‌యేతర జమీందారులకు, వడ్డీ వ్యాపారులకు లీజుకు ఇవ్వబడినందువలన, శాంతల్‌ల జీవన పరిస్థితి క్రమక్రమంగా దిగజారింది. దీనికి తోడుగా స్థానిక పోలీసుల అణచివేతకు, రైలుమార్గం నిర్మించెడి ఐరోపా అధికారుల అణచివేతకు గురియైరి. డిక్కులు (బయట నుండి వచ్చినవారు) మొదలగు వారి చొరబాటు వలన శాంతల్ ప్రజల పరిస్థితి తారుమారు చేయబడినది. ఇది వారు కోల్పోయిన ప్రాంతములను తిరిగి స్వాధీనం చేసుకొను చర్యలలో పాల్పడునట్లు ప్రేరేపించినది.

1855 జూలై నెలలో శాంతల్‌లు జమీందారులకు ప్రభుత్వమునకు ఇచ్చిన కడపటి షరతు వారి చెవిలో పడకపోవడం వల్ల, వేలకొలది శాంతల్‌లు విల్లంబులను ధరించి బహిరంగముగా తిరుగుబాటును ప్రారంభించిరి. తమ తిరుగుబాటు తమను అణగార్చిన జమీందార్లు (మహాజన), వడ్డీ వ్యాపారులు మరియు ప్రభుత్వము అను మూడు అపవిత్రమైన త్రిమూర్తుల గుంపుకు వ్యతిరేకముగా చేయబడినది అని వారు పేర్కొన్నారు. మహేశ్‌పూర్ యుద్ధములో అనేకమంది ఎరుపు రంగు దుస్తులు ధరించియుండిరి. రాబోవు కాలంలో అధికార

11th_History_Telugu_Medium_Unit_18.indd 350 25-03-2023 10:17:33



శాంతల్ తిరుగుబాటు



ముండా తిరుగుబాటు

హక్కును కోరడానికి సంకేతమే ఈ రంగు దుస్తులు. తిరుగుబాటు మొదటివారంలో పదిమందితో కూడిన గుంపు మోన్‌కాపారా (Monkaparrah) అను గ్రామంపై దాడి చేసి కాల్చి వేసిరి. ఈ తిరుగుబాటులో మహిళలు కూడా ఉన్నారు.

ప్రారంభములో 'సిడో' (Sido) శాంతల్‌ల నాయకుడిగా ఉండెను. అతన్ని ఖైదు చేసిన తరువాత కానూ (Kanoo) తిరుగుబాటును నడిపించెను. తిరుగుబాటు తరువాతి దశలో రైతులు కూడా పాల్గొనిరి. వేలకొలది రైతులు చార్లెస్ మసెయిక్ (Charles Maseyk's) ఇండిగో ఫ్యాక్టరీ మీద దాడిచేసి, దోపిడీ చేసిరి. దీని ఫలితముగా తిరుగుబాటును అణచివేయుటకు ఆంగ్లేయులు సైన్యమును శాంతల్ గ్రామమునందు నిలిపి ప్రతీకారము తీర్చుకొనుటకు నిప్పంటించిరి. ఒక లెక్క ప్రకారము 30 వేల నుండి 50 వేల మంది తిరుగుబాటుదారులలో 15 నుండి 20 వేల మంది చంపబడ్డారు అని తెలియుచున్నది.

ముండా తిరుగుబాటు (Munda Rebellion)

బిర్సా ముండా నేతృత్వంలో (Birsa Munda) ముండా తిరుగుబాటు (ulgulan) 1899–1900 మధ్య కాలంలో నడచినది. ముండాలు బీహారు ప్రాంతములోని ప్రముఖమైన గిరిజన తెగ. బ్రిటిష్ పాలన కాలంలో వారి భూమిని ఉమ్మడిగా ఉంచుకొనే వ్యవస్థ నాశనం చేయబడింది. ముండాకు సొంతమైన భూములను జాకీర్‌దార్లు, తికాదారులు (గొప్ప రైతులు), వడ్డీ వ్యాపారులు జప్తు చేయుచుండిరి. బిర్సా ముండా ఒక బీద రైతు కుటుంబంలో జన్మించాడు. అతడు ఈ ప్రాంతములోని ఆంగ్లేయులను పారద్రోలుటకు మరియు ముండా పాలనను స్థాపించడానికి వచ్చిన దైవదూత అని తనను తాను ప్రకటించెను. అతని నాయకత్వంలో గిరిజనుల భూములను గిరిజనేతరులు ఆక్రమించడాన్ని ముండాలు వ్యతిరేకించారు. ముండా సమూహాలు జమీందారులకు భూమి పన్ను చెల్లించరాదని బిర్సా ముండా నొక్కి చెప్పాడు.

చోటానాగపూర్ ప్రాంతములో బిర్సా ముండా తిరుగుబాటు ప్రారంభించారు. సైల్ రాకబ్ (Sail Rakab) వద్ద ముండా సమూహానికి చెందిన మహిళలు విచక్షణారహితంగా చంపబడ్డారు. సైల్ రాకబ్ ఊచకోతను బిర్సా మద్దతుదారులు నిరోధించలేదు. ఆంగ్ల అధికారులు బిర్సాను అరెస్టు చేయుటకు ఆదేశించారు. అతన్ని పట్టుకుని అప్పగించిన వారికి బహుమతి ఇవ్వబడునని ప్రకటించారు. ఇవన్నీ జరిగిన తరువాత కూడా మహిళలు తిరుగుబాటులో కొనసాగడాన్ని చూడవచ్చును. రాంచీలో ఖైదు చేయబడిన బిర్సా ముండా జూన్ 9, 1990న అమరవీరుడయ్యాడు. అతని పేరు తరచుగా ఈ ప్రాంతంలోని గిరిజన తెగలను ఆకర్షించుచునే ఉన్నది.

18.5 గొప్ప తిరుగుబాటు 1857 (Great Rebellion, 1857)

పరిచయము

1857వ సంవత్సరంలో జరిగిన తిరుగుబాటు ఆంగ్లేయ మరియు భారతీయ చరిత్రకారుల మధ్య గొప్ప చర్చనీయాంశంగా ఉండినది. ఆంగ్ల చరిత్రకారులు ఈ తిరుగుబాటును సైనిక తిరుగుబాటు (సిపాయిల కలహం) మరియు సైనికుల కోపం యొక్క వ్యక్తీకరణగా కొట్టిపారేశారు. సైనిక పోరాటాన్ని సామూహిక తిరుగుబాటుగా మార్చడంలో ప్రజల పాత్ర గురించి అన్వేషిస్తూ, భారతీయ చరిత్రకారులు రెండు ప్రశ్నలు లేవనెత్తారు. ఆ ప్రశ్నలకు ఆంగ్ల చరిత్రకారుల నుండి బదులు లేదు. ఇది ఒక సైనిక తిరుగుబాటు మాత్రమే అయితే, శిబిరంలో ఉన్న సైనికులు తిరుగుబాటు చేయుటకు ముందుగానే, ప్రజలు తిరుగుబాటు చేయుటను ఎలా భావించాలి?

11th_History_Telugu_Medium_Unit_18.indd 351 25-03-2023 10:17:34

తిరుగుబాటుకు సహకరించారని ప్రజలపై ఎందుకు జరిమానా విధించాలి? మరియు ఉరితీయాలి? "సైనికుల తిరుగుబాటు త్వరలోనే తన స్వభావాన్ని మార్చుకొని జాతీయ తిరుగుబాటుగా మారిందని" బెంగాల్ ఆర్మీకి చెందిన ఇంగ్లీష్ కమాండర్ కల్నల్ మల్లేశన్ "ద మేకింగ్ ఆఫ్ ద బెంగాల్ ఆర్మీ" అనే కరపత్రంలో పేర్కొన్నారు.

చారిత్రక మేధావి కీన్ (Keene) తిరుగుబాటుకు కారణమైన అనేక అంశాలను ముందుంచాడు. డల్హౌసీ యొక్క రాజ్య ఆక్రమణ విధానాలు మరియు సంస్కరణల వేగం వలన బాధింపబడి, రగిలిపోతున్న రాకుమారులు, సైనికులు మరియు పౌరులకు తోడుగా అగ్నిలో ఆజ్యం పోసినట్లు క్రొవ్వు పూయబడిన తూటాల సమస్య జతకలిసింది. ఈ సంఘటనను ఎడ్వర్డ్ జాన్ థామ్సన్ "పెద్ద ఎత్తున జరిగిన నిజమైన స్వాతంత్ర్య పోరాటము" అని వర్ణించెను. 1990లో వెలువడిన V.D. సావర్‌కర్ యొక్క భారతదేశ స్వాతంత్ర్య పోరాటం (*The War of Indian Independence*) అను పుస్తకములో ఆంగ్లేయులచే ఇంతవరకు ఒక సైనిక తిరుగుబాటు అని వర్ణించబడిన ఈ సంఘటన అమెరికా స్వాతంత్ర యుద్ధము మాదిరిగా నిజంగా ఒక స్వాతంత్ర్య పోరాటమే అని వాదించిరి. ఆంగ్లము చదివిన మధ్యతరగతి ప్రజలు ఈ పోరాటం మీద ఎటువంటి స్పందన కనబరచకపోయినను, జాతీయ చరిత్రకారులు ఈ తిరుగుబాటును "భారతదేశపు మొదటి స్వాతంత్ర్య పోరాటము" గా వర్ణించిరి.

గొప్ప తిరుగుబాటుకు కారణములు (Causes of the Rebellion)



గొప్ప తిరుగుబాటు 1857

రాజ్యముల దురాక్రమణ (Territorial Aggrandisement)

డల్హౌసీ తన రాజ్య సంక్రమణ సిద్ధాంతం మూలముగా అవధ్ (Oudh) ఝాన్సీని స్వాధీనం చేసుకున్న తరువాత, చివరి పీష్వా యొక్క దత్తపుత్రుడు నానాసాహెబ్ పట్ల అవమానకరంగా నడుచుకొన్న విధము తీవ్ర అసంతృప్తికి కారణమయ్యెను. సరైన అధికారిక అనుమతి లేకుండా కౌలు చెల్లించని భూములను కలిగియుండు భూస్వాములపై దర్యాప్తు చేయడానికి బొంబాయి ప్రభుత్వం నియమించిన ఇనామ్ కమిషన్ ద్వారా 21 వేలకుపైగా ఎస్టేట్లు జప్తు చేయబడ్డాయి. స్వాధీనమైన ప్రాంతాలలో ముఖ్యంగా అవధ్‌లో చేపట్టిన భూ ఆదాయము (రెవెన్యూ) ఏర్పాట్లు తాలూకాదారుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నందున, వారు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా మారారు. అవధ్‌లోని రాజ కుటుంబముపై ఆధారపడి ఖరీదైన దుస్తులు, అలంకరించిన బూట్లు (పాదరక్షలు), విలువైన ఆభరణములు తయారుచేయు వేలాది మంది తమ జీవనోపాధిని కోల్పోయారు. ఈ విధంగా డల్హౌసీ రాజ్య విస్తరణ సిద్ధాంతము మూలంగా అనేక మంది బాధింపబడిరి.

అధిక భారము కలిగిన భూ రెవెన్యూ విధానము (Oppressive Land Revenue System)

ఇంతకు ముందు ఉండిన భూ ఆదాయ (రెవెన్యూ) ఏర్పాట్ల కంటే, 1857లో ఏర్పాటు చేసిన భూమి పన్ను చాలా అధికము. బ్రిటిష్ వారికి ముందు, భారతీయ రాజులు వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే పన్ను వసూలు చేసిరి. ఆంగ్లేయులు భూ ఆదాయాన్ని పన్నుగా కాకుండా అద్దెగా భావించారు. దీని ప్రకారం భూమిలో వ్యవసాయం చేసినను, చేయకపోయినను ఒకే కొలతలో నేల పన్ను వసూలు చేసిరి. 19వ శతాబ్దం ప్రారంభంలో వ్యవసాయ వస్తువుల ధరలు బాగా పడిపోయాయి. వలస ప్రభుత్వము ఋణ భారమును తగ్గించుటకో, పరిహారమును ఇచ్చుటకో ముందుకు రాకపోవడంతో చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులు చెప్పలేనంత బాధలకు గురైనారు

ముస్లిం దొరలు మరియు మేధావుల మనస్తాపం (Alienation of Muslim Aristocracy and Intelligentsia)

ముస్లిములలో అనేక మంది ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడి ఉండిరి. కంపెనీ పరిపాలనకు ముందటి రాచరిక ప్రభుత్వములలో గౌరవప్రదమైన పదవులలో ముస్లింలు నియమించబడ్డారు. అశ్వదళ దళపతిగా కొందరు ఎక్కువ జీతమును పొందిరి. కానీ, కంపెనీ పాలనలో బాధలకు గురియైనారు. ఆంగ్ల భాష, పాశ్చాత్య విద్య, ముస్లిం మేధావులను ప్రాముఖ్యతలేని

11th_History_Telugu_Medium_Unit_18.indd 352 25-03-2023 10:17:34

వారిగా మార్చినది. న్యాయాలయములలోను, ప్రభుత్వ పరీక్షలలోను పర్షియన్ భాష వాడుక నిషేధించబడినది. ప్రభుత్వ ఉద్యోగములలో ముస్లిములు ప్రవేశించుటకు అవకాశం తగ్గినది.

మతాభిమానాలు (Religious Sentiments)

1856వ సంవత్సర చట్టము బెంగాల్ సైన్యంలో ఉన్నత జాతుల చేరికకు మార్గము కల్పించినది. జాతి భేదము వదిలి సైన్యంలో చేరాలి లేదా సైన్యంలో చేరే అవకాశమును వదులుకోవాలి అను పరిస్థితి ఏర్పడినది. అంతేకాక సతీ నిషేధ చట్టము, వితంతు పునర్వివాహ చట్టము, ఆడ శిశు హత్యకు వ్యతిరేక చట్టములు అమలు మొదలగునవి భారతీయుల మతనమ్మకములలో ఆంగ్ల ప్రభుత్వము జోక్యము చేసుకొన్నది అను అభిప్రాయాన్ని బలపరిచినవి. 1850లో రూపొందించిన లెక్స్‌లోసి చట్టం (Lex Loci Act) క్రైస్తవులుగా మతము మారిన వారికి పూర్వీకుల ఆస్తిలో సమాన వారసత్వ హక్కును ఇచ్చినది. ఇది సాంప్రదాయ హిందువులలో ఆంగ్లేయుల పట్ల ద్వేషమును ఏర్పరచినది.

అంతేగాక తుపాకీ తూటాలయందు ఆవు క్రొవ్వు, పంది క్రొవ్వు పూయబడినది అనే విషయము వ్యాపించినప్పుడు హిందూ ముస్లిముల మతభావాలు గాయపడ్డాయి. క్రొత్తగా పరిచయము చేయబడిన ఎన్ఫీల్డ్ తుపాకుల్లోకి తూటాలను చొప్పించునపుడు, వాటిని సైనికులు నోటితో కొరకవలసి ఉండెను. ఇది సైనికులను క్రైస్తవ మతానికి మార్పిడి చేయు ప్రయత్నము అని పేర్కొనబడినది.

కావున, అన్ని విధములుగా 1857 సంవత్సరం గొప్ప తిరుగుబాటుకు గందరగోళ వాతావరణం నెలకొల్పినది. క్రొవ్వు పూసిన తూటాల సమస్య తిరుగుబాటు అనే మందు గుండు సామాగ్రిలో ఉంచిన రంజకము (నిప్పురవ్వ) అగును. పదవులను కోల్పోయి అసంతృప్తి చెందిన రాజులు, రాణులు, జమీందార్లు, అద్దెదార్లు, చేతివృత్తులవారు, కార్మికులు, ముస్లిము మేధావులు, హిందూ పండితులు, గురువులు మున్నగువారందరూ ఈ తిరుగుబాటు ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకొనుటకు అవకాశము లభించగలదని ఆశించారు.

తిరుగుబాటు క్రమము (Course of the Revolt)

ఈ గొప్ప తిరుగుబాటు కలకత్తాకు సమీపమున ఉన్న బరక్‌పూర్‌లో సైనికుల కలహముగా ప్రారంభమైంది. మంగళ్‌పాండే అను సైనికుడు తన పై అధికారిని కాల్చి చంపెను. తరువాత అక్కడ సైనిక కలహము ఏర్పడినది. మీరట్ నగరములో తూటాలను నింపవలసిన 90 మంది సైనికులలో ఐదు మంది మాత్రమే ఉత్తర్వును పాటించారు. మే నెల 10వ తారీఖు మూడు రెజిమెంట్‌లకు చెందిన సైనికులు తిరుగుబాటులో దిగి తమ పై అధికారిని చంపి, జైలులో బంధించియున్న అందరినీ విడిపించిరి. మరుసటి రోజు ఢిల్లీకి చేరుకొని, ఐరోపీయులను చంపి, నగరమును చేజిక్కించుకొన్నారు. తిరుగుబాటుదారులు రెండవ బహదూర్ షాను చక్రవర్తిగా ప్రకటించారు.



మంగళ్ పాండే



రెండవ బహదూర్ షా

జూన్ నెలలో తిరుగుబాటు రోహిల్‌ఖండ్ ప్రాంతమునకు వ్యాపించింది. గ్రామస్తులు అందరూ ఈ తిరుగుబాటులో పాల్గొనిరి. ఖాన్ బహదూర్ ఖాన్ తనను చక్రవర్తి యొక్క వైశ్రాయిగా ప్రకటించుకొనెను. బుందేల్‌ఖండ్ ప్రాంతము, అంతర్వేది (Doab) (రెండు నదుల మధ్య గల భూభాగము) అంతనూ ఆంగ్లేయులకు వ్యతిరేకముగా ఆయుధములను చేపట్టారు. ఝాన్సీలో ఐరోపీయులు చంపబడి, 22 సంవత్సరములు వయస్సు కలిగిన లక్ష్మీబాయి సింహాసనముపై అధిష్టింపబడెను. కాన్పూర్‌లో నానాసాహెబ్ తిరుగుబాటుకు నాయకత్వం వహించారు. మహిళలు, పిల్లలుతో సహా సుమారు 125 మంది ఆంగ్లేయులు మరియు అధికారులు చంపబడి, వారి మృతదేహములు ఒక బావిలో విసిరి వేయబడెను. కాన్పూరు మారణకాండ అని పిలువబడే ఈ సంఘటన ఆంగ్లేయులకు కోపమును తెప్పించినది. ఈ పరిస్థితిని ఎదుర్కునుటకు పంపబడిన దళపతి హెన్రీ హేవ్‌లాక్, హత్యాకాండకు మరుసటి రోజే నానాసాహెబ్‌ను ఓడించెను. ఆంగ్ల సైన్య అధికారి నీల్ (Neill) క్రూరమైన ప్రతీకార చర్యలను చేపట్టెను. హత్యకు కారణమని భావించబడిన వారందరూ చంపబడిరి. నవంబర్ నెల చివరిలో తాంతియాతోపే కాన్పూర్‌ను ఆక్రమించెను. కానీ, అతి త్వరలో క్యాంప్ బెల్ అనునతనిచే మరల స్వాధీనపరచుకోబడినది.

11th_History_Telugu_Medium_Unit_18.indd 353 25-03-2023 10:17:34



ఝాన్సీ రాణి లక్ష్మీబాయి



నానాసాహెబ్

హెన్రీ లారెన్స్‌చే రక్షించబడిన లక్నో గవర్నర్ అంతఃపురము తిరుగుబాటుదారుల వశమైనది. హేవ్‌లాక్ నానాసాహెబ్‌ను ఓడించిన తరువాత లక్నోను ఆక్రమించుకొనుటకు సేనలను మరల్చెను. కానీ మార్గమధ్యంలోనే అతను వెనుదిరగవలసి వచ్చింది. జూలై నెల ఆఖరిలో జాన్ లారెన్స్‌చే పంపబడిన జాన్ నికల్‌సన్ ఢిల్లీని విజయవంతంగా ఆక్రమించెను. మొఘలాయ చక్రవర్తి రెండవ బహదూర్ షా చెరసాలలో బంధింపబడెను. అతని యొక్క ఇద్దరు కుమారులు మరియు మనుమడు లొంగిపోయిన తర్వాత కాల్చి చంపబడ్డారు.

అవధ్‌లో తాలూకాదారులు రైతులతో చేతులు కలుపుట వలన, అక్కడ మాత్రమే తిరుగుబాటు కొనసాగినది. తాలూకాదారులలో పలువురు అవధ్ నవాబుకు అత్యంత విశ్వాసపాత్రులు. కాబట్టి, వారు లక్నోలో బేగం హజరత్ మహల్‌తో (నవాబు వాజిద్ అలీషా భార్య) కలిసి ఆంగ్లేయులను ఎదిరించిరి. అనేక మంది సైనికులు వ్యవసాయ కుటుంబమునకు చెందినవారు. అందువలన వారు కూడా బాధింపుకు లోనయ్యారు. బెంగాల్ సైన్యమునకు అవధ్‌కు ఎక్కువ కాలము పోషణదారుగా ఉండేది. అవధ్‌కు చెందిన సైనికులు తక్కువ జీతమును గూర్చియు, సెలవు పొందడంలో ఉన్న సమస్యలను గురించి ఫిర్యాదు చేసిరి. వారందరూ బేగమ్ హజరత్ మహల్ వెంట గుంపులుగా చేరిరి. రాజా జయ్‌లాల్ సింగ్ నాయకత్వంలో బ్రిటిష్ సైన్యమునకు వ్యతిరేకంగా పోరాడి లక్నోను ఆక్రమించుకొనిరి. ఆమె తన కుమారుడు బిర్‌జీస్ ఖాద్రా (Birjis Qadra)ను అవధ్‌కు పాలకునిగా ప్రకటించెను. కాన్పూర్ సంఘటనకు ప్రతీకారంగా నీల్ (Neill) లక్నో వీధులలో జరిగిన కలహమునందు కాల్చి చంపబడ్డాడు. 1858 మార్చి నెలలో లక్నోను ఆంగ్లేయులు స్వాధీనం చేసుకొనుటకు సాధ్యమైనది.

ఏప్రిల్ నెల ప్రారంభములో హగ్ రోస్ ఝాన్సీని ముట్టడించి తాంతియాతోపేను ఓడించెను. అయినను, లక్ష్మీబాయి ధైర్యముతో పోరాడి గ్వాలియర్‌ను ఆక్రమించుకొనెను. ఆంగ్లేయుల మద్దతుదారుడైన గ్వాలియర్ రాజు సింధియా తప్పించుకొని పారిపోయాడు. హగ్ రోస్ తన సైన్యముతో లక్ష్మీబాయిని నేరుగా ఎదుర్కొన్నాడు. ఆశ్చర్యపడు విధంగా లక్ష్మీబాయి యుద్ధంలో పోరాడి వీరమరణం పొందెను. స్వాతంత్ర్య పోరాటయోధులందు లక్ష్మీబాయి గొప్ప ధైర్యము కలిగిన నాయకురాలు అని రోస్ వర్ణించాడు.

గ్వాలియర్ త్వరలో స్వాధీనపరచుకొనబడినది. 1858లో లార్డ్ కానింగ్ ప్రభువు (Lord Canning) సైనిక తిరుగుబాటు అణిచివేయబడి, శాంతి నెలకొల్పబడినదని ప్రకటించారు. తాంతియాతోపే ఖైదు చేయబడి, 1858 ఏప్రిల్ నెలలో చంపబడెను.

> చెన్నై మౌంట్ రోడ్డులో పెట్టబడిన నీల్ విగ్రహం ఇండియా జాతీయవాదులకు కోపము తెప్పించెను. దానిని తొలగించుటకు కాంగ్రెస్ సత్యాగ్రహమును చేసినది. రాజాజీ ఆధ్వర్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వము (1937–39) నీల్ విగ్రహాన్ని తొలగించి, చెన్నై మ్యూజియంలో పెట్టినది.

రెండవ బహుదూర్‌షా సెప్టెంబర్ 1857లో ఖైదు చేయబడి, నేరస్థుడని ప్రకటించబడి, రంగూన్‌కు (మయన్మార్) దేశ బహిష్కరణ చేయబడెను. అక్కడే అతడు నవంబర్ 1862లో తన 87వ ఏట మరణించెను. అతని మరణానంతరము మొఘలాయ రాజవంశము అంతమైనది.

గొప్ప తిరుగుబాటు యొక్క ఫలితములు (Effects of the Great Rebellion)

విక్టోరియా మహారాణి ప్రకటన 1858 (Queen's Proclamation 1858)



విక్టోరియా మహారాణి

అలహాబాద్‌లో 1858 నవంబర్ 1వ తేది జరిగిన రాజదర్బార్ సమావేశములో విక్టోరియా మహారాణి వెలువరించిన గొప్ప ప్రకటనను కానింగ్ ప్రభువు చదివెను. అతడే ఇండియా యొక్క కడపటి గవర్నర్ జనరల్ మరియు మొదటి

11th_History_Telugu_Medium_Unit_18.indd 354 25-03-2023 10:17:35

వైశ్రాయి. విక్టోరియా మహారాణి ప్రకటనలోని ముఖ్యాంశాలు:

- ఇటుపిమ్మట ఇండియా ఆంగ్లేయ చక్రవర్తి పేరిట ప్రభుత్వ కార్యదర్శిచే పరిపాలించబడును. 15 మంది సభ్యులు కలిగిన ఇండియన్ కౌన్సిల్ విభాగము ప్రభుత్వ కార్యదర్శికి సహాయము చేయును. దీని ఫలితంగా తూర్పు ఇండియా కంపెనీ కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్ మరియు బోర్డ్ ఆఫ్ కంట్రోల్ రద్దు చేయబడినది. ఆంగ్లేయ చక్రవర్తి, పార్లమెంటు రాజ్యాంగ శాసనము ప్రకారము ఇండియాను పాలించు బాధ్యతను అంగీకరించిరి. తూర్పు ఇండియా కంపెనీ సైన్యమును రద్దుచేసి, ఇంగ్లాండ్ ప్రభుత్వ సైన్యముతో విలీనం చేయబడినది.
- ఆంగ్ల తూర్పు ఇండియా కంపెనీ భారతీయ స్వదేశీ రాజులతో ఏర్పరచుకున్న ఒప్పందములను ఈ ప్రకటన అంగీకరించింది. వారి హక్కులు, గౌరవము, హోదాకు ప్రాధాన్యత ఇవ్వబడునని వాగ్దానము చేయబడినది. అంతేగాక ఇండియాలో ఉన్న ఆంగ్లేయులకు సొంతమైన ప్రాంతములను ఇంకనూ విస్తరించు ఉద్దేశము లేదు అని ప్రకటించినది.
- 1853వ సంవత్సరము శాసనసభలో ఐరోపీయులు మాత్రమే సభ్యులుగా ఉన్నందువలన వారు భారతీయ అభిప్రాయములను తెలుసుకొనుటకు ఆసక్తి చూపక పోవడమే ఈ సమస్యకు కారణం అని తెలిపిన ఈ ప్రకటన, 1861లో ఏర్పాటు చేయబడు శాసనసభలో ఇండియా ప్రతినిధులు నియమింపబడుదురని తెలిపినది.
- దత్త పుత్ర సిద్ధాంతము (రాజ్యసంక్రమణ సిద్ధాంతము) మరియు రాజ్య ఆక్రమణ విధానము రద్దు చేయబడును. ఆంగ్లేయులను నేరుగా హత్య చేసిన తిరుగుబాటుదారులను తప్ప, మిగిలిన తిరుగుబాటుదారులు క్షమించి విడిచి పెట్టబడుదురు.
- అత్యవసర సమయాల్లో సైన్యము యొక్క ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని విద్య మరియు ప్రజా పనులు (రహదారులు, రైలు మార్గాలు, తంతి-తపాలా, నీటి పారుదల) వంటి కార్యక్రమాలు వేగవంతం చేయబడును.
- గడచిన కాలము మరలా వచ్చును అనే నమ్మకం తగ్గిపోయింది. భారతీయ సమాజం యొక్క సాంప్రదాయ నిర్మాణం కుప్పకూలడం ప్రారంభమైనది. పాశ్చాత్య ఆంగ్ల విద్యను అభ్యసించిన మధ్యతరగతి ప్రజల్లో జాతీయ భావము ఉద్భవించింది.

సారాంశము

- కంపెనీ ప్రభుత్వమునకు వ్యతిరేకముగా హైదర్ అలీ, టిప్పు సుల్తాను మొదలగు వారి వ్యతిరేకత ఏ విధంగా ఆంగ్ల-మైసూర్ యుద్ధములకు దారి తీసిందని వివరించబడినది.
- పులిదేవర్, వీరపాండ్య కట్టబొమ్మన్, వేలు నాచ్చియార్, మరుదు సోదరులు, దక్షిణ ప్రాంత పాలేగార్లు, కొంగు ప్రాంతములో ధీరన్ చిన్నమలై మున్నగువారి తిరుగుబాట్లు వివరించబడినవి.
- వేలూరులో బంధించబడి ఉన్న టిప్పు సుల్తాన్ కుమారుల సహకారంతో దక్షిణ ప్రాంత పాలేగార్లు దక్షిణ ఇండియాలో పదవి కోల్పోయిన రాజులతో ఐక్యమై ఆఖరి యుద్ధము నడిపించుట ప్రత్యేకంగా చెప్పబడింది.
- రాచరిక హక్కును కోల్పోయిన రాజులు, పదవి కోల్పోయిన జాగీరుదారులు, జమీందార్లు, వ్యవసాయదారులు 1857లో చేపట్టిన గొప్ప తిరుగుబాటు, అది ఏవిధంగా ఆంగ్లేయ సామ్రాజ్య పునాదులను కదలించినదో వివరించబడినది.
- 1858 సంవత్సరం విక్టోరియా మహారాణి ప్రకటన ఆధారంగా భారతదేశం ఆంగ్ల సామ్రాజ్య పాలనకు మార్పు చెందడం మరియు విక్టోరియా రాణి ప్రకటనలోని విశిష్ట లక్షణాలు పరిశీలించబడినవి.

మూల్యాంకనము

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. ఒడయార్ రాజులకు వ్యతిరేకంగా మరాఠీయులను విజయవంతంగా ఎదుర్కొనిన పిదప _____ మైసూరుకు వాస్తవిక పాలకుడయ్యెను.
   అ) హైదర్ అలీ ఆ) నంబి రాజా
   ఇ) నాగమ నాయక్ ఈ) టిప్పు సుల్తాన్

11th_History_Telugu_Medium_Unit_18.indd 355 25-03-2023 10:17:35

2. టిప్పు సుల్తాన్ _____ ప్రాంతమును ఆక్రమించుకొన్నందువలన మూడవ ఆంగ్ల–మైసూరు యుద్ధము ప్రారంభమైనది.
అ) కాలికట్ ఆ) కుడగు (కూర్గ్)
ఇ) కొడుంగలూరు (క్రాంగనూర్)
ఈ) దిండుగల్

3. పాలేగార్ల విధానము మొట్టమొదటగా _____ సామ్రాజ్యములో ఆచరించబడెను.
అ) విజయనగర ఆ) బహమనీ
ఇ) కాకతీయ ఈ) హోయసల

4. నెర్కట్టుం సేవల్, వాసుదేవనల్లూరు, పణయూర్ అనబడు పులిదేవర్ యొక్క మూడు ముఖ్యమైన కోటలను _____ తన అధీనంలోకి తెచ్చుకొనెను.
అ) మాపూజ్ ఖాన్ ఆ) యూసఫ్ ఖాన్
ఇ) కల్నల్ హెరాన్ ఈ) నబిఖాన్ ఖట్టక్

5. వేలు నాచ్చియార్ _____ రాజు యొక్క కుమార్తె.
అ) శివగంగై ఆ) పుదుక్కోట్టై
ఇ) రామనాథపురం ఈ) పళవనత్తం

6. వీరపాండ్య కట్టబొమ్మన్‌కు సంబంధించిన వ్యవహారములలో తప్పుగా వ్యవహరించి పదవిని కోల్పోయిన బ్రిటిష్ కలెక్టర్
అ) W.C. జాక్సన్ ఆ) A. బన్నెర్‌మాన్
ఇ) S.R. లూషింగ్‌టన్ ఈ) P.A. ఆగ్న్యూ

7. వేలూరు తిరుగుబాటుకు సన్నిహిత కారణముగా ఉన్న సంఘటన _____
అ) ఎన్‌ఫీల్డ్ తుపాకులు
ఆ) డ్రెస్ కోడ్
ఇ) క్రొత్త తలపాగా
ఈ) కొవ్వు పూయబడిన తూటాలు

8. కోల్ తిరుగుబాటుకు కారణమైనవారు _____
అ) బింద్రాయ్ మన్‌కీ ఆ) సిడో
ఇ) బుద్ధ భగత్ ఈ) కానూ

9. 1857వ సంవత్సరపు గొప్ప తిరుగుబాటు సమయంలో భారతదేశ గవర్నర్ జనరల్‌గా ఉండినవారు _____
అ) డల్హౌసి ఆ) కానింగ్
ఇ) మింటో ఈ) జేమ్స్ ఆండ్రూ రామ్‌సే

10. 1857వ సంవత్సరపు తిరుగుబాటు సమయంలో నానాసాహెబ్‌ను ఓడించినవారు _____
అ) హెన్రీ లారెన్స్
ఆ) మేజర్ జనరల్ హావ్‌లాక్
ఇ) సర్ హగ్ వీలర్
ఈ) జనరల్ నీల్

11. సరియైన కథనమును ఎన్నుకొనుము.
అ) వారన్ హేస్టింగ్స్ టిప్పు సుల్తాన్‌పై పగ తీర్చుకొను ఉద్దేశముతో ఉండెను.
ఆ) టిప్పు పరిపాలనను తొలగించుట మరియు మైసూరులో మళ్ళీ ఒడయార్ వంశ పరిపాలనను పునరుద్ధరించుట అనునవి దక్షిణ భారతదేశంలో కంపెనీ యొక్క వాస్తవిక పరిపాలన ప్రారంభమును సూచించుచున్నవి.
ఇ) ఆర్కాటు నవాబు వేలు నాచ్చియార్‌కు మద్దతు ఇచ్చెను.
ఈ) తిరునల్వేలి అడవుల మధ్య భాగములో కాళయార్ కోవిల్ ఉన్నది.

12. **కథనము:** శివగిరి కోట ప్రమాదకరమైన మరియు రక్షణాత్మక కార్యకలాపాలకు అనుగుణంగా ఉండెను.
కారణము: అది పశ్చిమ కనుమల పాదము వద్ద బలీయమైన అడ్డంకులతో కూడి ఉండెను.
అ) కథనము సరైనది, కారణము కథనమును వివరించుట లేదు.
ఆ) కథనము మరియు కారణము రెండును తప్పు.
ఇ) కథనము సరి, కారణము కథనమును వివరించుచున్నది.
ఈ) కథనము తప్పు, కారణము సరి.

13. జతపరుచుము
అ) గిలెస్పీ – 1. శ్రీరంగపట్టణము
ఆ) మంజీ – 2. బరక్‌పూర్
ఇ) జాకోబిన్ క్లబ్ – 3. వేలూరు తిరుగుబాటు
ఈ) మంగల్ పాండే – 4. శాంతల్‌లు
అ) 1,2,3,4 ఆ) 3,4,1,2
ఇ) 3,2,1,4 ఈ) 2,3,4,1

11th_History_Telugu_Medium_Unit_18.indd 356 25-03-2023 10:17:35

II. సంక్షిప్తముగా జవాబులిమ్ము.

1. శ్రీరంగపట్టణ ఒడంబడిక (1792) ద్వారా టిప్పు సుల్తాన్‌పై విధించబడిన అవమానకరమైన షరతులు గూర్చి వ్రాయుము.
2. 'పగోడా' అంటే ఏమిటి?
3. కొంగు ప్రాంతమునకు చెందిన ధీరన్ చిన్నమలై చేపట్టిన తిరుగుబాటు ఎలాంటిది?
4. సైల్ రాకబ్‌ను గూర్చి వివరింపుము
5. కాన్పూర్ మారణకాండ

III. క్లుప్తముగా జవాబులిమ్ము.

1. ఆంగ్లేయులకు మరియు హైదర్ అలీకి మధ్య సంతకం చేయబడిన మద్రాసు ఒడంబడికకు దారితీసిన పరిస్థితులను తెలుపుము.
2. 1801 వ సంవత్సర తిరుగుబాటు.
3. 1806వ సంవత్సరపు వేలూరు తిరుగుబాటు.
4. కోల్ తిరుగుబాటు గురించి చర్చించుము.
5. 1857వ సంవత్సర గొప్ప తిరుగుబాటు ఫలితములు ఏవి?

IV. వివరముగా జవాబులిమ్ము.

1. దక్షిణ తమిళనాడులోని పాలేగార్ల వ్యవస్థను గురించి వివరించుము.
2. 1806వ సంవత్సరపు వేలూరు తిరుగుబాటు కారణాలను, తిరుగుబాటు క్రమమును వివరించుము.
3. 1857 వ సంవత్సరపు గొప్ప తిరుగుబాటుకు కారణములను, క్రమమును చర్చించుము.

కృత్యము

1. యూసఫ్ ఖాన్ యొక్క జీవితమును గురించి వివరించుము.
2. 1857వ సంవత్సరపు తిరుగుబాటులో నానా ఫడ్నవీస్ పోషించిన పాత్రను వివరించుము.

ఉపాధ్యాయుని మార్గదర్శక నియోజనాలు

1. వీరపాండ్య కట్టబొమ్మన్ శీర్షికతో ఒక నాటకము వేయునట్లు ప్రోత్సహించుట.
2. వేలూరు కోటను సందర్శించి, దాని నిర్మాణమునకు సంబంధించిన సమాచారమును సేకరించుము.

పరిశీలనా గ్రంథాలు

1. Bipan Chandra, *India's Struggle for Independence 1857-1947,* New Delhi: Penguin Books, 1989.
2. S. Kadhirvel, *History of Maravas,* Madurai, 1977
3. Manikumar, K.A., *Vellore Revolt, 1806*, Allied Publishers, 2007
4. Gopalakrishnan,S., Dr., ed., *The South Indian Rebellions – Before and After 1800*, Chennai: Palaniappa Brothers, 2007.
5. Sekhar Bandyopadhyay, *From Plassey to Partition and After – A History of Modern India,* Orient BlackSwan, 2004.
6. Framod K. Nayar, *The Great Uprising – India 1857,* New Delhi: Penguin Books, 2007.

పదకోశము

Protracted	lasting for a long time	దీర్ఘకాలిక
Pre-empt	take action in order to prevent	సంభవించుటకు (జరుగుటకు) ముందే నివారించుట
evasiveness	avoidable	అలక్ష్యము
Irked	irritated	ఇబ్బందికి గురియైన
Scuffle	Fight	పోరాటము
Elude	Escape	తప్పించుకొనుట
Obnoxious	Offensive	ప్రమాదకరం
Cockade	a small ribbon on a hat	టోపీ మీద పదవిని తెలిపే రిబ్బన్ లేదా కుచ్చు
Anathema	Detestable	అసహ్యకరమైన
Volley	the discharge of a number fire – arms together	ఫిరంగుల నుండి ఒకేసారి గుండ్లు విసురుట
Shun	avoid	నివారించడం
Parleys	holding discussion	చర్చలు జరుపుట

11th_History_Telugu_Medium_Unit_18.indd 357 25-03-2023 10:17:35

అధ్యాయము
19

ఆధునికత వైపు

అభ్యసన లక్ష్యాలు

0MDQ8

క్రింది విషయములను గురించి తెలుసుకొనుట

- బ్రహ్మ సమాజము, ప్రార్థనా సమాజము, ఆర్య సమాజము యొక్క సాంఘిక మరియు మత సంస్కరణలు.
- రామకృష్ణ మిషన్ మరియు వివేకానందుని బోధనలు
- దివ్యజ్ఞాన సమాజము, సత్య శోధక్ సమాజము, శ్రీ నారాయణ గురు ధర్మ పరిపాలన యోగము.
- ఇస్లామిక్ సంస్కరణ ఉద్యమములు మరియు తమిళనాడులో సంస్కరణ ఉద్యమములు
- క్రిస్టియన్ మిషనరీల తోడ్పాటు.

పరిచయం

భారతదేశము 19వ శతాబ్దము మొదటి త్రైమాసికములో బ్రిటిష్ పరిపాలనతోను లేక బ్రిటిష్ వాణిజ్యముతోను దగ్గరి సంబంధము గల, ఆంగ్ల విద్యను అభ్యసించిన చిన్న మేధావుల సమూహమును తయారుచేసియుండెను. క్రైస్తవ మిషనరీల పనులు మరియు ఆలోచనలు అప్పటికే వాటి ప్రభావమును చూపనారంభించినవి. బ్రిటిష్ అధికారమునకు ప్రభావితమైన మొదటి మాగాణము బెంగాలు అగును. అందువలన అనేక సంస్కరణముల యొక్క ఆలోచనలు అక్కడ నుండియే ఉద్భవించినవి. బ్రిటిష్ పరిపాలన, ఆంగ్ల విద్య మరియు ఐరోపా సాహిత్యము మొదలగునవి క్రొత్త ఆలోచనా తరంగములను భారతదేశమునకు తీసుకొనివచ్చినవి. అవి సాంప్రదాయ జ్ఞానమునకు సవాలు విసిరినవి. హేతువాదము (Rationalism) ఆధారముగా గల నైతిక ఆలోచనలు, మానవ జాతి యొక్క అభివృద్ధి మరియు పరిణామము గురించిన ఆలోచనలు, జ్ఞానోదయమునకు సంబంధించిన సహజ హక్కుల భావన మొదలగు క్రొత్త ఆలోచనలు భారతీయ పునరుజ్జీవమునకు దారి తీసినట్లు చేసెను. ముద్రణా సాంకేతికత (ప్రింటింగ్ టెక్నాలజీ) ఆలోచనల వ్యాప్తిలో ముఖ్య పాత్ర పోషించినది.

19.1 సంస్కరణ ఉద్యమముల ఆవిర్భావము

19వ శతాబ్దములో భారతీయ సమాజము మూఢ నమ్మకములు, సంస్కరణములకు వ్యతిరేకత వంటి దుర్మార్గపు చట్రములో చిక్కుకొని యున్నది అని ఆంగ్లేయులు వివరించియున్నారు. వారి దృష్టిలో విగ్రహారాధన మరియు బహుదేవతారాధన, దానిని గుడ్డిగా పాటించిన ప్రజలను ప్రేరేపించునవిగా ఉండెను. దానికి సమానముగా సాంఘిక పరిస్థితులు కూడా నిరుత్సాహకరముగానే వుండెను. స్త్రీల పరిస్థితి దుర్భరముగా నుండెను. సతీసహగమన ఆచారము చాలా ఖండించదగినదిగా ఉండెను. పుట్టుక ఆధారముగా సాంఘిక విభజన మరియు దాని ఫలితమైన కుల వ్యవస్థ కూడా విమర్శించబడెను. మరీ ముఖ్యముగా, ఆంగ్లేయులు తమ జోక్యము లేకుండా ఈ విధమైన కీడుల నుండి భారతీయులను విముక్తి చేయుటకు సాధ్యము కాదు అని వాదించిరి. ఇది బ్రిటిష్ పరిపాలనను సమర్థించుటకు క్రైస్తవ మిషనరీలు మరియు ప్రయోజనకారుల స్వీయ వాదన అని తెలియజేయనవసరములేదు.

ప్రయోజనకారులు (Utilitarians): అధిక సంఖ్యాకుల గొప్ప ఆనందమును కోరిన ఆధునిక విశ్వాసులు.

11th_History_Telugu_Medium_Unit_19.indd 358 28-02-2023 14:40:14

19వ శతాబ్దము ప్రారంభములో భారతదేశము అతి పెద్ద, చాలా క్లిష్టమైన మరియు విభిన్నమైన దేశముగా ఉండెను. ప్రాంతమునకు, ప్రాంతమునకు మధ్య పరిస్థితులు చాలా విభిన్నముగా ఉండెను. కాలక్రమముగా సాంఘిక మరియు సాంస్కృతిక దురాచారములకు వ్యతిరేకముగా భారత సాంఘిక సంస్కర్తలు పోరాడియుండిరి. కానీ, జ్ఞానోదయ ఆలోచనలతో కూడిన ఆంగ్లేయుల రాక నిస్సందేహముగా క్రొత్త సవాలును విసిరింది. ఈ పాఠ్యభాగము దేశము యొక్క వివిధ భాగములలో సాంఘిక సంస్కరణల ఉద్యమములు ఏ విధముగా ఉద్భవించినవి అను విషయమును వివరించుచున్నది.

పాశ్చాత్య సంస్కృతులు మరియు భావజాలము యొక్క అభివృద్ధి 19వ శతాబ్దములో సాంప్రదాయకమైన సంస్థలు తమను పునరుజ్జీవింపజేసుకొను విధముగా మార్చినది. 19వ శతాబ్దపు చివరి పది సంవత్సరములలో నిరసన వ్యక్తీకరణ మరియు మార్పు కోసం కోరిక వివిధ రకములైన సంస్కరణల ఉద్యమముల మూలముగా వ్యక్తపరచబడినవి. ఈ ఉద్యమములు భారతీయ ప్రజల మత దృక్పథమును మార్చుట మరియు సాంఘిక సంస్థలను సంస్కరించుట మరియు ప్రజాస్వామ్యవాదముగా మార్చుటను లక్ష్యములుగా కలిగియుండినవి. నూతన శక్తుల ఆవిర్భావము, విద్యా వ్యాప్తి, జాతీయవాద భావజాల అభివృద్ధి, ఆధునిక పాశ్చాత్య ఆలోచనలు, భావనలు మరియు సంస్కృతులు ఐరోపాలో సంభవించుచున్న మార్పుల గురించి అవగాహన వంటి అంశాలు సంస్కరణల ఆవశ్యకతను బలపరచుచున్నది.

ఈ సంస్కరణ ఉద్యమములకు సైద్ధాంతిక ఐక్యత ఇచ్చినది హేతువాదము, మానవతావాదము మరియు మత సార్వత్రికత అగును. ఈ దృక్పథము సంప్రదాయానికి హేతుబద్ధమైన విధానమును స్వీకరించుట, సమకాలీన సాంఘిక మరియు మత అభ్యాసములను సామాజిక ప్రయోజనము అనే దృక్కోణముతో చూచుటకు సహాయపడెను. ఉదాహరణకు బ్రహ్మసమాజములో రాజా రామ్‌మోహన్ రాయ్ వేదములలో తప్పులేదనే అభిప్రాయమును తిరస్కరించెను. అలీఘర్ ఉద్యమ సమయములో సయ్యద్ ఆహ్మద్‌ఖాన్ మత సంబంధమైన సిద్ధాంతములు మార్చుటకు వీలుకానివి అను విషయమును ఖండించెను. "మన స్థానము అన్ని మతములలోను సత్యములు వుండవలెను అనే విషయం కాదు. కానీ, ప్రపంచములో ఉద్భవించిన అన్ని మతములు నిజమైనవే" అని కేశబ్ చంద్రసేన్ చెప్పిరి.

భారతీయ సమాజము యొక్క మొత్తము సాంస్కృతిక ప్రవాహమును తమలో ఇముడ్చుకొన్న ఈ ఉద్యమములు భాష, మతము, కళలు మరియు తత్వము మొదలగు రంగములలో గణనీయమైన మార్పులను తెచ్చినవి. ఈ సంస్కరణ ఉద్యమములు రెండు వర్గాలుగా వర్గీకరింపబడినవి.

1. సంస్కరణ ఉద్యమములు
2. పునరుజ్జీవన ఉద్యమములు

ఈ రెండు విధములైన ఉద్యమములు తాము విజ్ఞప్తి చేసిన మతము కోల్పోయిన స్వచ్ఛత గురించిన వివిధ కోణములపై ఆధారపడియుండెను. ఈ సంస్కరణ ఉద్యమాలకు మధ్య గల భేదమేమనగా, ఈ ఉద్యమాలు సాంప్రదాయం లేదా కార్యకారణం మరియు విజ్ఞానముపై ఎంత పరిమాణం ఆధారపడియుండెననుటయే. ప్రాథమికంగా సాంఘిక సంస్కరణ ఉద్యమములు మత సంస్కరణలో అంతర్భాగముగానే వుండెను. ఎందుకనగా సాంఘిక దురాచారములైన జాతి మరియు లింగ ఆధారిత అసమానతలు తమ చట్టబద్ధతను మతముల నుండియే పొందినవి. ప్రారంభములో సాంఘిక సంస్కరణ ఉద్యమములు సంకుచిత సామాజిక ఆధారమును కలిగియుండెను. సమాజము యొక్క ఎగువ మరియు మధ్య స్థానమునకు చెందిన ఈ ఉద్యమములు తమ యొక్క ఆధునిక భావాలకు తగిన సాంఘిక యదార్థములతో కలిసి వెళ్ళుట కొరకు ప్రయత్నించినవి. దాని తర్వాత సాంఘిక సంస్కరణ ఉద్యమములు సమాజమును పునర్నిర్మాణము చేయబడవలెనని జల్లెడ పట్టినవి. బహిరంగ వాదనలు, పరిశోధనా వ్యాసములు మరియు పత్రికలు, మేధావుల మధ్య జరిగిన వాడివేడి చర్చలు క్రొత్త ఆలోచనలను ప్రజల మధ్యకు తెచ్చుటలోను, ప్రాచీన భావనలను క్రొత్త రూపములో సంస్కరించుటలోను పెద్ద పాత్రను పోషించినవి.

ప్రారంభములో సామాజిక సమావేశము (Social Conference), భారతీయ సేవకులు (Servants of India) మరియు, క్రైస్తవ మిషనరీలు మాత్రమే సాంఘిక సంస్కరణ ఉద్యమములను వేగవంతము చేయు కారకాలుగా ఉండెను. దానికి అనేకమైన మేధావులు కూడా సహకారము అందించిరి. వారి గురించి రాబోవు పేజీలలో మనము చూడగలము. తర్వాతి సంవత్సరాలలో,

11th_History_Telugu_Medium_Unit_19.indd 359 28-02-2023 14:40:14

ముఖ్యముగా 20వ శతాబ్దములో భారత జాతీయ ఉద్యమము సాంఘిక సంస్కరణలకు నాయకత్వమును మరియు సంస్థలను అందించినది.

బ్రహ్మ సమాజము (1828)

రాజా రామ్‌మోహన్ రాయ్ ఒక బహుముఖ ప్రజ్ఞశాలి. ఇతను 1828 ఆగష్టులో బ్రహ్మసమాజమును స్థాపించెను. "శాశ్వతమైన, శోధించలేని, మార్పులేని ఈ విశ్వమును సృష్టించి సంరక్షించుచున్న శక్తిని పూజించి, ఆరాధించుటకు బ్రహ్మ సమాజము కట్టుబడియుండెను". హిందూ మతమును పరిశుద్ధము చేయుట, దేవుడొక్కడే అను సిద్ధాంతమును బోధించుట, మానవ గౌరవమునకు ముఖ్యత్వమును ఇచ్చుట, విగ్రహారాధనను వ్యతిరేకించుట, సాంఘిక దురాచారాలైన సతీసహగమనమును వ్యతిరేకించుట అనునవి అతని యొక్క దీర్ఘకాలిక ప్రణాళికలు (agenda)గా ఉండెను. ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనిలో పనిచేసి, విరమణ పొందిన అతను పర్షియన్ మరియు సంస్కృతంతోపాటు అనేక భాషలలో సంభాషణ చేయు సామర్థ్యమును కలిగియుండెను. అతని యొక్క ఆలోచనలు మరియు కార్యకలాపముల లక్ష్యము సాంఘిక సంస్కరణల ద్వారా సమాజము యొక్క రాజకీయ అభ్యున్నతిగా ఉండెను. అతడు అమానవీయ సాంఘిక దురాచారమైన సతీసహగమనమునకు వ్యతిరేకముగా మనస్ఫూర్తిగా పోరాడెను. 1818లో ఇతను రచించిన "వితంతువులను సజీవ దహనముచేయు ఆచారమును పాటించువారికిని, వ్యతిరేకించువారికిని మధ్య జరిగిన సంవాదము" (A Conference Between an Advocate for and an Opponent of the Practice of Burning Windows) అను వ్యాసములో ఏ మతము కూడా వితంతువులను సజీవ దహనము చేయుటను ఆమోదించలేదు అను విషయమును పవిత్ర గ్రంథములను ఉదహరించి నిరూపించెను. కంపెనీ 1829లో ఒక చట్టము చేసి, దాని ప్రకారము సతీసహగమనము ఒక నేరము అని ప్రకటించినందువలన అతని ప్రయత్నము విజయవంతమయ్యెను.



రాజా రామ్‌మోహన్ రాయ్

బ్రహ్మ సమాజము యొక్క సంపూర్ణ సేవా సహకారమును క్రింది విధముగా విశదీకరించవచ్చును.

1. బహుదేవతారాధన, విగ్రహారాధన, దేవుని అవతారముల మీద విశ్వాసము మొదలగువాటిని ఖండించెను.
2. కుల వ్యవస్థ, మత వితండవాదం మరియు మూఢనమ్మకములను ఖండించెను.
3. బాల్య వివాహము, పరదా విధానము, నతీనహగమనము మొదలగువాటిని నిషేధించవలెనని కోరెను.
4. వితంతు పునర్వివాహమును ప్రోత్సహించెను.

ఫ్రెంచి విప్లవము యొక్క ఆదర్శముతో ఉత్తేజితులై ఐరోపా వెళ్ళిన రాజా రామ్‌మోహన్ రాయ్ బ్రిస్టల్ నగరములో మరణించిరి. ఆ సమయములో బ్రహ్మ సమాజానికి దేవేంద్రనాథ్ ఠాగూర్ (రవీంద్రనాథ్ ఠాగూర్ తండ్రి) క్రొత్త జీవితమును ఇవ్వకుండా ఉండినచో ఈ సమాజము త్వరగా క్షీణించియుండును. అతని తర్వాత 1857 నుండి కేశబ్ చంద్రసేన్ ఈ సమాజమును ముందుకు తీసుకెళ్ళిరి. ఈ సమాజము యొక్క బలము 1865లో అది కలిగియున్న 54 శాఖల సంఖ్యను బట్టి తెలుసుకొనవచ్చును. (బెంగాల్‌లో 50శాఖలు, వాయువ్య మాగాణములలో 2, పంజాబులో 1, మద్రాసు (తమిళనాడు) 1 అను మొత్తము 54 శాఖలు). కాలక్రమములో బ్రహ్మ సమాజము రెండుగా చీలిపోయెను. అవి: దేవేంద్రనాథ్ ఠాగూర్ యొక్క "ఇండియా బ్రహ్మ సమాజము" మరియు కేశబ్ చంద్రసేన్ "సదారన్ బ్రహ్మ సమాజము".

తమిళనాడులో బ్రహ్మ సమాజము యొక్క అనుచరుడైన కాశీ విశ్వనాథ మొదలియార్ సమాజము యొక్కభావనలను వివరించుటకు "బ్రహ్మ సమాజ నాటకం" అను శీర్షికతో ఒక నాటకమును రచించిరి. వితంతు పునర్వివాహమునకు మద్ధతుగా ఒక పరిశోధనా వ్యాసమును కూడా వ్రాసెను. 1864లో ఇదే లక్ష్యముతో "తత్త్వబోధిని" అను తమిళ పత్రికను ప్రారంభించెను.

బ్రహ్మ సమాజము బెంగాలు సమాజము యొక్క సనాతనవాదుల నుండియు మరియు హిందూ ధర్మసభ వంటి సంస్థల నుండియు తీవ్ర వ్యతిరేకతను చవిచూసెను. అయినను అక్కడ ఈశ్వర చంద్ర విద్యాసాగర్ వంటి సంస్కర్తలు కూడా ఉండిరి.

11th_History_Telugu_Medium_Unit_19.indd 360 28-02-2023 14:40:15

కానీ, అతడు హిందూ మత పవిత్ర గ్రంథములను ఆధారముగా తీసుకొనెను.

బ్రహ్మ సమాజము అధిక సంఖ్యలో ప్రజలను ఆకర్షించలేకపోయినను, అది మేథావుల మీద పెద్ద ప్రభావమును చూపించినది. ప్రారంభములో విప్లవాత్మక ఆలోచనలతో సతమతమైన యువత ఆసక్తిగా వాటిని ప్రచారము చేసిరి. ఠాగూర్ యొక్క కుటుంబము ఒక బ్రహ్మ సమాజ కుటుంబము. దాని యొక్క ప్రభావమును ఠాగూర్ యొక్క రచనలలోను మరియు ఆలోచనలలోను చూడవచ్చును.

ప్రార్థనా సమాజము (1867)

బ్రహ్మ సమాజము యొక్క శాఖ అయిన ప్రార్థనా సమాజము 1867లో బొంబాయిలో ఆత్మారాం పాండురంగ (1823–98) అనునతనిచే స్థాపించబడినది. ప్రార్థనా సమాజము ఒక సంస్కరణ సంస్థగా బహుళ ప్రాచుర్యం పొందలేకపోయెను. అయితే, M. G. రానడే (1852–1901), R. G. భండార్కర్ మరియు K.T. తెలంగ్ మొదలగువారు మహారాష్ట్రలో 19వ శతాబ్దమునకు చెందిన గొప్ప నాయకులు అగుదురు. తర్వాతి సంవత్సరాలలో వారు సాంఘిక సంస్కరణోద్యమములను స్థాపించిరి.

ప్రార్థనా సమాజము బ్రహ్మ సమాజము వంటిదే అయిననూ అది మహారాష్ట్రకు చెందిన సాధువుల (saints) భక్తి సంప్రదాయములతో సంబంధములను కలిగియుండినది. ప్రార్థనా సమాజము దిగువ తరగతిలోనున్న స్త్రీలు, కార్మికులు మొదలగువారికి విద్యను అందించుట ద్వారా తన పనిని ప్రారంభించినది. సహపంక్తి భోజనము, కులాంతర వివాహము, వితంతు పునర్వివాహము, స్త్రీలు మరియు అణగారిన ప్రజల ఉద్ధరణ వంటి సాంఘిక సంస్కరణలలో శ్రద్ధను చూపించినది.

రానడే యొక్క ప్రయత్నముల వలన ఏర్పాటు చేయబడిన జాతీయ సాంఘిక సమావేశము (National Social Conference) అను సంస్థ ప్రతి సంవత్సరము భారత జాతీయ కాంగ్రెస్ (1885) సమావేశము ముగిసిన వెంటనే సమావేశమగును. వివేకవంతుడైన పండితుడు మరియు గొప్ప తెలివిగల న్యాయమూర్తి అయిన రానడే యొక్క మార్గదర్శకత్వములో ప్రార్థనా సమాజము పశ్చిమ ఇండియా ప్రాంతమున సాంఘిక సంస్కరణల యొక్క చురుకైన కేంద్రముగా మారినది. వితంతు పునర్వివాహ సంఘము (Widow Marriage Association) ను స్థాపించిన వారిలో అతడు కూడా ఒకడు. ఇంకను దక్కను విద్యా సంఘము (*Deccan Education Society*) అనబడు ప్రసిద్ధి చెందిన సంస్థను తీవ్రముగా ప్రసారము చేసెను. దేశమునకు నిస్వార్థ సేవ చేయుటకు ఏ విధమైన విద్య అవసరమో ఆ విద్యను యువతకు అందించుటను ఈ సంస్థ లక్ష్యముగా కలిగియుండెను. రానడే 1901లో మరణించెను. తర్వాత, చందావర్కర్ నాయకత్వము వహించెను.

ఆర్య సమాజము (1875)



దయానంద సరస్వతి

ఆర్య సమాజమును దయానంద సరస్వతి (1824–1883) స్థాపించినారు. గుజరాత్‌కు చెందిన అతను సన్యాసిగా మారవలెనను ఉద్దేశ్యముతో యుక్త వయస్సులోనే ఇంటిని వదిలి వెళ్ళిపోయిరి. పదిహేడు సంవత్సరములు భారతదేశమంతటా పర్యటించిరి. 1863లో మత ప్రబోధకుడుగా మార్పు చెంది, తన సిద్ధాంతాలను బోధించెను. అయిదు సంవత్సరముల తర్వాత కొన్ని పాఠశాలలను స్థాపించెను. 1872లో కలకత్తాలో బ్రహ్మ సమాజ సభ్యులను కలిసిరి. 1875లో "సత్యార్థ ప్రకాష్" అనబడు తన ముఖ్యమైన గ్రంథమును ప్రచురించెను. అతని అభిప్రాయము ప్రకారము సమకాలీన హిందూ మతము క్షీణించినది. కాబట్టి, అతను పురాణములు, బహుదేవతారాధన, విగ్రహారాధన, బ్రాహ్మణ పూజారుల పాత్ర, తీర్థయాత్రలు మొదలగువాటిని తిరస్కరించెను. వితంతు పునర్వివాహమునకు గల నిషేధమును వ్యతిరేకించెను. సంస్కృత భాషలో మంచి పాండిత్యము పొందిన అతడు "వేదములకు తిరిగి వెళ్ళండి" (Go back to vedas) అని పిలుపునిచ్చిరి. వేదములను ఆధారముగా చేసుకొని సమాజమును నిర్మించుటకు ఆశపడిన అతడు, అదే సమయములో పురాణములను విస్మరించెను. ఇతర సంఘసంస్కర్తల వలె అతడు కూడా స్త్రీ విద్య, వితంతు పునర్వివాహము మొదలగువాటిని ప్రోత్సహించెను.

స్వామి దయానంద సరస్వతి పంజాబు ప్రాంతములో తన ప్రభావమును చూపించెను. అక్కడ గల ఖత్రిస్ (Khatris) అనబడు వర్తక సమాజము వలసవాద కాలములో గొప్ప అభివృద్ధిని

11th_History_Telugu_Medium_Unit_19.indd 361 28-02-2023 14:40:15

సాధించియుండెను. కానీ, పంజాబులో హిందు, ముస్లిం, సిక్కుల మధ్య అధికముగా మత ఘర్షణలు జరుగుచుండెను. దయానందుని యొక్క "శుద్ధి " ఉద్యమము హిందుయేతరులను హిందువులుగా మార్చు ప్రయత్నములో వ్యతిరేకతలను, ముఖ్యముగా అహ్మదీయ ఉద్యమము యొక్క వ్యతిరేకతను చవిచూసెను.

ఆర్య సమాజము ఒక పునరుజ్జీవన ఉద్యమముగా పరిగణింపబడినది. దయానంద ఆంగ్లో వేద పాఠశాలలను (DAV), కళాశాలలను స్థాపించుట ద్వారా దయానందుని యొక్క ప్రభావము 20వ శతాబ్దములో కూడా కొనసాగింది.

రామకృష్ణ మిషన్ (1897)



రామకృష్ణ పరమహంస



స్వామి వివేకానంద

సాంఘిక మత సంస్కరణ ఉద్యమముల ఆవిర్భావమును, దానిలో బెంగాలు తీవ్రముగా పాల్గొని దేశములోని ఇతర ప్రాంతములకు ఒక మార్గదర్శిగా అవతరించుటను గురించి మనము ముందుగానే తెలుసుకొన్నాము. దాని పర్యవసానముగా బెంగాలులో రామకృష్ణ పరమహంస యొక్క జ్ఞాపకార్థముగా "రామకృష్ణ మిషన్" ఉద్భవించినది. రామకృష్ణ పరమహంస కలకత్తాకు సమీపమున గల దక్షిణేశ్వర్ అను ఊరిలో గల దేవస్థానములో ఒక పేద పూజారి. అతడు క్రమబద్ధమైన విద్యను అభ్యసించలేదు. కానీ, కఠినమైన ఆధ్యాత్మిక జీవనమును గడిపెను. అన్ని మతములలోను గల స్వాభావిక సత్యముల మీద ప్రగాఢమైన విశ్వాసమును కలిగియుండెను. వేర్వేరు మతముల ఆచారములకు అనుగుణముగా మతపరమైన సేవలను చేస్తూ, ఆ మతములకు సంబంధించిన విశ్వాసములను పరీక్షించి చూచెను. అతని అభిప్రాయము ప్రకారము. " అన్నిమతముల అభిప్రాయములు ఒకే లక్ష్యమునకు తీసుకొనిపోవు వేర్వేరు దారులు" అగును. రామకృష్ణ పరమహంస యొక్క విస్తృత వీక్షణ, ఆధ్యాత్మికత మరియు ఆధ్యాత్మిక ఉత్సాహము తర్వాతి తరములోని పాశ్చాత్య మేధావులను ఆకర్షించెను. తన అభిప్రాయములను కథలు మరియు ప్రశంసనీయమైన ఉపమానాలు మూలముగా వివరించిరి. అతని మీద ఆరాధనా భావము కలిగిన ఒకరు వీటన్నింటినీ "రామకృష్ణ కథామృత" అను శీర్షికలో సంకలనము చేసిరి.

అతని యొక్క శిష్యులలో ప్రసిద్ధి చెందినవారు కలకత్తా విశ్వవిద్యాలయములో పట్టమును పొందిన యువకుడు అయిన నరేంద్రనాథ్ దత్తా ఒకడు. ఇతనే స్వామి వివేకానంద (1863–1902) అని పిలువబడిరి. అతడు తన గురువు యొక్క సందేశమును భారతదేశము మరియు ప్రపంచవ్యాప్తంగా తీసుకొనిపోయెను. అతని యొక్క విద్య, వాగ్ధాటి, ఆధ్యాత్మికత మరియు వ్యక్తిత్వము దేశమంతటా అతనికి శిష్యులను సంపాదించి పెట్టింది. వారిలో అనేకమంది జాతీయ ఉద్యమములో చేరిరి. స్వామి వివేకానంద 1893లో అమెరికాలోని చికాగో నగరములో జరిగిన ప్రసిద్ధి చెందిన ప్రపంచ సర్వమత సమావేశములో పాల్గొని, అక్కడ సమావేశమైన వారి మీద లోతైన ప్రభావమును చూపించెను. రామకృష్ణమిషన్ పాఠశాలలు, వైద్యశాలలు, అనాథ శరణాలయాలు మొదలగువాటిని ప్రారంభించినది. ప్రకృతి విపత్తుల వలన ప్రజలు బాధపడు సమయములలో వారికి సహాయము చేసెను.

> స్వామి వివేకానంద యవ్వనము మరియు ధైర్యము మొదలగువాటికి మారుపేరుగా ఉండిరి. "నవీన భారతదేశము యొక్క ఉదయపు నక్షత్రము" (Morning star of the Modern India) అని పిలువబడిరి. వాలంటైన్ చిరోల్ అను వారి మాటలలో "తన వ్యక్తిత్వము ద్వారా విదేశములలో భారతదేశము యొక్క పురాతన నాగరికతకు, దాని యొక్క క్రొత్తగా పుట్టిన దేశము అనే కోరికకు గుర్తింపును తెచ్చి పెట్టిన మొదటి భారతీయుడు అగుదురు."

దివ్యజ్ఞాన సమాజము (1875) (Theosophical Society)

భారతీయ మేధావులు తమ యొక్క పాశ్చాత్య జ్ఞానోదయము మరియు హేతుబద్ధమైన ఉద్యమముల ద్వారా చైతన్యమును పొందినట్లుగా భావించిన సమయములో, పాశ్చాత్య దేశముల చింతనలో ఒక ఒత్తిడి ఏర్పడినందువలన అది ఆత్మవిమోచనమునకు

11th_History_Telugu_Medium_Unit_19.indd 362 28-02-2023 14:40:15

తూర్పు దేశముల వైపు చూచినది. ఈ చింతన యొక్క ఆవిర్భావముతోనే దివ్యజ్ఞాన సభ ఉదయించినది. ఈ సభ 1875లో మేడమ్ బ్లావట్స్కీ, కల్నల్ ఆల్‌కాట్ అనువారిచే అమెరికాలో స్థాపించబడినది. 1879లో భారతదేశమునకు వచ్చినటువంటి వీరు 1882లో సమాజము యొక్క ప్రధాన కేంద్రమును చెన్నైలోని అడయారులో స్థాపించిరి. 1893లో భారతదేశమునకు వచ్చిన అన్నిబిసెంట్ నాయకత్వములో దివ్యజ్ఞాన సమాజము బలపడి, ముఖ్యముగా అనేక అనుచరులను పొందెను. దక్షిణ భారతదేశములో అనేక ప్రాంతములలో దివ్యజ్ఞాన సమాజము యొక్క శాఖలు ఉద్భవించినవి. కొన్ని వివాదములకు కేంద్ర బిందువులైనను ఈ సమాజము భారతదేశములో బౌద్ధమతము మళ్ళీ జీవము పోసుకొనుటలో ముఖ్యపాత్రను పోషించినది. విప్లవాత్మక దళిత ఆలోచనాపరుడైన అయోధిదాస్ పండితర్ కల్నల్ ఆల్కాట్‌తో గల సాన్నిహిత్యము కారణముగా ఆధునిక బౌద్ధమునకు పరిచయమైనారు. ఆల్కాట్ అయోధిదాస్‌ను శ్రీలంకకు వెంటపెట్టుకొని వెళ్ళెను. అక్కడ వారు ప్రసిద్ధి చెందిన పునరుద్ధరణ వాదులు (revivalists) అయిన అనాగరికా ధర్మపాల మరియు ఆచార్య సుమంగళతో పాటు అనేక మంది బౌద్ధ భిక్షువులను కలిసిరి.

19.2 సత్య శోధక్ సమాజము (1873)



జ్యోతిబా పూలే



సావిత్రి పూలే సావిత్రి బాయ్‌పూలే

ఇంతవరకు చర్చించబడిన ఉద్యమాలన్నియు ఉన్నత జాతులుగా పరిగణింపబడిన వర్గముల మీద ఎక్కువ శ్రద్ధను చూపించినవి. కానీ, కొన్ని ప్రత్యేకమైన ఉద్యమములు అణగారిన వర్గాలను సమైక్యపరచి వారికి తమ యొక్క సిద్ధాంతములను వివరించినవి. వాటిలో అతి ముఖ్యమైన సమాజము జ్యోతిబా పూలే యొక్క "సత్య శోధక్ సమాజము". 1827లో జన్మించిన జ్యోతిబా పూలే మాలి (తోట పని చేయువారు) సామాజిక వర్గానికి చెందినవారు. ప్రాథమిక విద్యను క్రైస్తవ మిషన్ పాఠశాలలో అభ్యసించిన అతడు మధ్యలో చదువును కొనసాగించుటకు వీలుకాక 1833వ సం॥ నిలిపివేసిరి. జ్యోతిబా పూలే ఉన్నత జాతుల వారి దౌర్జన్యమునకు వ్యతిరేకముగా తన జీవితమంతా పోరాటమును చేసిరి. సత్యాన్వేషణము కొరకు వేదములు, మనుసంహిత, పురాణములు, బుద్ధుడు మరియు తీర్థంకరుల ఆలోచనలు, మధ్యకాల భక్తి ఉద్యమమునకు సంబంధించిన సమస్యలు మొదలగువాటి గురించి విస్తృతంగా చదివిరి. పాశ్చాత్య ఆలోచనలతోను, క్రైస్తవము మరియు ఇస్లాం వంటి మతములతోను తనను పరిచయము చేసుకొనెను. సంపూర్ణ సంస్కృతిని మరియు సంప్రదాయములను, హేతుబద్ధత మరియు సమానత్వము అను రెండు ఆత్మల ద్వారా న్యాయపరచెను. సమానత్వము అనే సిద్ధాంతము కులవాదమును, అధికార పూర్వకమైన కుటుంబ నిర్మాణమును, స్త్రీలను తక్కువగా చూచుటను సంపూర్ణముగా తిరస్కరించింది. హేతువాద సిద్ధాంతము మూఢ నమ్మకములను, కర్మవాదమును నిర్మూలించవలెనని కోరినది.

రాజకీయ, సాంఘిక, ఆర్థిక మరియు మత సంబంధమైన సమస్యల మీద అతడు విప్లవాత్మక అభిప్రాయములను కలిగియుండెను. జాతి విధానము (caste system) అనునది బ్రాహ్మణేతరుల నైతికతను తట్టిలేపి, అనేక శతాబ్దాలుగా కొనసాగుచున్న అసమానత, సామాజిక క్షీణత వంటి వాటికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేయు విధముగా వారిని సమైక్యపరచి పోరాటములు చేయునట్లు ప్రేరేపించెను. ఈ లక్ష్యములను నెరవేర్చుటకు సత్యశోధక్ సమాజము (సత్యమును వెదుకు సంఘము) అను సంస్థను 1873లో స్థాపించెను. ప్రజల విద్యయే స్వాతంత్ర్య ఉద్యమమునకు కారణముగా నుండును అని పేర్కొనెను. ఇతడు రచించిన ముఖ్యమైన పుస్తకము "గులాంగిరి (బానిసత్వము)".

సమాజములో స్త్రీలు, వంచించబడినవారు మరియు అణగారిన వర్గముల వారే అధికముగా బాధింపబడినవారు. స్త్రీల స్వేచ్ఛ అనునది సమాజము యొక్క ఇతర వర్గముల స్వేచ్ఛతో ముడిపడియున్నది అని వాదించెను. వర్గములకు మధ్య సమానత్వము మరియు లింగ సమానత్వములను నొక్కి చెప్పెను. వివాహ సమయములో వధువు యొక్క విద్యా హక్కును ఆమోదించునట్లు మరిన్ని ప్రతిజ్ఞలు వరుడు చేయాలని కోరెను.

11th_History_Telugu_Medium_Unit_19.indd 363 28-02-2023 14:40:15

పూలే తన ఆలోచనలను వాస్తవమైన పోరాటములుగా మార్చుటకు ప్రయత్నించెను. ప్రజలకు నిర్బంధ ప్రాథమిక విద్యను వ్యవసాయ వర్గములకు చెందిన ఉపాధ్యాయులచే బోధించునట్లు బ్రిటిష్ ప్రభుత్వమును పూలే కోరెను. అతడు 1851లో పూనెలో బాలికలకు ఒక పాఠశాలను, అణగారిన వర్గములకు ఒక పాఠశాలను తన భార్య అన సావిత్రి సహకారముతో ప్రారంభించెను. అంటరానివారికి ఒక పాఠశాలను, వితంతువుల పిల్లలకు ఒక శరణాలయమును ప్రారంభించెను.

తరువాతి కాలములో మహారాష్ట్రలో బ్రాహ్మణేతర ఉద్యమము ఇతని కార్యకలాపముల వలన ఆరంభమైనది.

పండిత రమాబాయి (1858 - 1922)

పండిత రమాబాయి స్త్రీల స్వేచ్ఛ కొరకు పోరాడిన భారతదేశ నాయకులలో ఒకరు. ఉన్నత విద్య అభ్యసించిన కుటుంబమునకు చెందినవారు. సంస్కృతములో మంచి పాండిత్యమును కలిగియున్నందువలన, ఆమెకు "పండిత" మరియు "సరస్వతి" అను బిరుదులు ఇవ్వబడెను. తల్లిదండ్రుల మరణము తరువాత రమాబాయి మరియు ఆమె యొక్క సహోదరుడు దేశములోని అనేక ప్రాంతములను సందర్శించిరి. 1878లో వారు కలకత్తాకు వెళ్ళిరి. రెండు సంవత్సరముల తరువాత ఆమె సోదరుడు కూడా మరణించెను. 1880లో సమాజములో దిగువ తరగతి కుటుంబమునకు చెందిన ఒక బెంగాలీని వివాహము చేసుకొనెను. ఆ కాలములోనే వేరే కులమునకు చెందిన మరియు వేరే భాషను మాట్లాడే ఒకరిని వివాహము చేసుకొనే ధైర్యము ఆమెకు ఉండెను. రెండు సంవత్సరముల తర్వాత భర్త కూడా మరణించినందువలన, పూనేకు తిరిగి వచ్చిన ఆమె రానడే మరియు భండార్కర్ అను నాయకుల సహకారముతో "ఆర్య మహిళా సమాజ్" అను సంస్థను స్థాపించెను. 1882లో 300 మంది స్త్రీలు ఈ సమాజ్‌లో విద్యను అభ్యసించిరి.


పండిత రమాబాయి

రానడే మరియు భండార్కర్ అను వారి సహకారముతో నిరాశ్రయులైన వితంతువులకు "శారదా సదన్" (ఇల్లులేని వారికి ఆశ్రయము) అను సంస్థను ప్రారంభించెను. అతి త్వరలోనే హిందూ స్త్రీలను క్రైస్తవములోనికి మత మార్పిడి చేస్తున్నారని ఆరోపణలు రావడముతో, తన కార్యకలాపములను పూనేకు సమీపములో గల కేడ్‌గాన్ అను స్థలమునకు మార్చెను. అక్కడ ముక్తి సదన్ (స్వతంత్ర గృహము) అను సంస్థను స్థాపించెను. ఆ సంస్థలో 2000 మంది స్త్రీలు మరియు పిల్లలు నివసించుచుండిరి. వారిని ఆత్మవిశ్వాసం కల్గిన వారిగా మార్చుటకు వృత్తి శిక్షణ ఇవ్వబడినది.

శ్రీ నారాయణ గురు

ఉన్నత కులముల వారికిని మరియు అణగారిన వర్గములకు మధ్య ఏర్పడిన సంఘర్షణల నుండి శ్రీ నారాయణ గురు ధర్మ పరిపాలనా ఉద్యమము కేరళలో ఉద్భవించినది. ఈ సంస్థను స్థాపించిన శ్రీ నారాయణ గురు (1854–1928) కల్లు దింపుట వృత్తిగా కలిగిన కేరళ ఈళవ సమాజము యొక్క ఈటె మొన (spearheading)గా వెలసినారు. ఈళవ జాతి ప్రజలు కేరళ జనాభాలో అతి పెద్ద సమూహముగా 26 శాతము ఉండిరి. మళయాళం, తమిళం మరియు సంస్కృత పాండిత్యం కల్గిన శ్రీ నారాయణ గురు 1902లో "శ్రీ నారాయణ గురు ధర్మ పరిపాలనా యోగం" (SNDP)అను సంస్థను స్థాపించెను. ఈ సంస్థ (i) ప్రజా పాఠశాలలో (public schools) చేరే హక్కు (ii) ప్రభుత్వ ఉద్యోగములో నియమింపబడుట (iii) రహదారులను ఉపయోగించుకొను హక్కు మరియు ఆలయ ప్రవేశ హక్కు (iv) రాజకీయ ప్రాతినిధ్యము వంటి పలు సమస్యలపై ఉద్యమము చేపట్టెను. ఈ సంస్థ సమాజములో అట్టడుగు స్థాయి నుండి ఎగువ స్థాయికి మారుట, సాంప్రదాయ అధికార పంపిణీ, అణగారిన వర్గీయుల సమాఖ్యలను ఏకీకృతము చేసి అతి పెద్ద సమ్మేళనముగా మార్చుట వంటి నిర్మాణాత్మక మార్పులను తీసుకొచ్చెను. ఆలయములోనికి ఈళవ వారు ప్రవేశించుటకు ఉన్న నిషేధమునకు వ్యతిరేకముగా శ్రీ నారాయణ గురు క్రొత్త దేవాలయములను కట్టించుటతోపాటు, ఈళవ సమాజము తమకుతామే ఆధునీకరించుకొను సామర్థ్యమును కలిగినదిగా మార్చెను. కుమరన్ అసాన్ డా.పల్పు మరియు సహోదరన్ అయ్యప్పన్ వంటి గొప్ప వ్యక్తులు ఈ సంస్థ నుండి ఉద్భవించి కేరళ సమాజమును ప్రజాస్వామ్యపరుచుటలో చాలా ప్రభావమును చూపించిరి. వైకం సత్యాగ్రహములో

11th_History_Telugu_Medium_Unit_19.indd 364 28-02-2023 14:40:16

ప్రత్యక్షముగా పాల్గొనకపోయిననూ, గుడి చుట్టూ ఉన్న వీధులలో ఈళవ ప్రజలు ప్రవేశించుటకుగాను ఉన్న నిషేధమునకు వ్యతిరేకముగా పోరాటములను ఏర్పాటు చేసిరి. అవి భవిష్యత్తులో ఆలయ ప్రవేశ ఉద్యమములకు పునాదిగా మారెను.

19.3 ఇస్లామిక్ సంస్కరణ ఉద్యమాలు

1857వ సం॥ గొప్ప తిరుగుబాటు ఆంగ్లేయులచే క్రూరముగా అణచివేయబడుట అనునది దక్షిణ ఆసియాలోని ముస్లిముల మీద ప్రతికూల ప్రభావమును ఏర్పరచినది. 1857 తిరుగుబాటుకు ముస్లిములే కారణమని ఆంగ్లేయులు సందేహపడినందువలన, ముస్లిములు కూడా వలసవాద ఆధునికత (colonial modernity) అవకాశములను ఉపయోగించుకొనకుండా ఇళ్ళకే పరిమితమైరి. దీని కారణముగా ముస్లిములు విద్యలోను మరియు ప్రభుత్వ ఉద్యోగ అవకాశములోను వెనుకబడియుండిరి. ఈ సందర్భములో కొన్ని దశాబ్దముల తర్వాత ముస్లిముల మధ్య కొన్ని సంస్కరణ ఉద్యమములు ఉద్భవించినవి.

అలీఘర్ ఉద్యమము (1875)

అలీఘర్ ఉద్యమము 1875లో సయ్యద్ అహ్మద్ ఖాన్‌చే స్థాపించబడినది. పాశ్చాత్య వైజ్ఞానిక విద్యకు మరియు ఖురాన్ బోధకులకు మధ్య సయోధ్యను ఏర్పరచాలని ఆశపడెను. అలీఘర్ ఉద్యమము యొక్క సిద్ధాంతములు: (i) ముస్లిములు ఇస్లాం మీద కలిగియున్న విశ్వాసమును బలహీనపడకుండా ఆధునిక విద్యను వారి మధ్య వ్యాప్తి చేయుట. (ii) పరదా విధానము, బహు భార్యత్వము మరియు విడాకులు మొదలగు వాటికి సంబంధించిన సాంఘిక సంస్కరణలను చేపట్టుట.


సయ్యద్ అహ్మద్ ఖాన్

అహ్మద్‌ఖాన్ యొక్క పురోగమన సామాజిక భావనలు తన పత్రిక అయిన తహిబ్ -ఉల్-అక్‌లగ్ (అలవాట్లను మరియు నీతి నియమాలను పెంపొందించుట) మూలముగా వ్యాప్తిచేయబడినవి. సయ్యద్ అహ్మద్ ఖాన్ యొక్క విద్యా ప్రణాళిక ప్రారంభము నుండియే ఆంగ్ల భాషలో విద్య యొక్క ప్రయోజనములను బలపరచెను. భౌతిక శాస్త్ర గ్రంథములను ఉర్దూ భాషలో తర్జుమా చేయుట మూలముగా పాశ్చాత్య విజ్ఞానమును పరిచయము చేయుటకు 1864లో ఇతడు అలీఘర్ విజ్ఞాన సంస్థను (Scientific Society) స్థాపించెను. అదే సంవత్సరములో ఘాజీపూర్‌లో ఒక క్రొత్త పాఠశాలను స్థాపించెను. 1868లో ముస్లిముల మధ్య ఆధునిక విద్యను వ్యాప్తి చేయుటకు అనేక జిల్లాలలో విద్యా కమిటీలను ఏర్పాటు చేయుటను ప్రోత్సహించెను.

1869-1870లో ఇతడు ఐరోపాకు వెళ్ళినపుడు, తన జీవితకాల కార్యకలాపాల ప్రణాళికలలో భాగంగా, భారతీయ ముస్లిముల కొరకు అతిపెద్ద విద్యా సంస్థ ఒకదానిని రూపొందించెను. ముస్లిముల మధ్య ఆంగ్ల విద్యను వ్యాప్తి చేయుటకు 1875లో అలీఘర్‌లో ఒక నవీన మహమ్మదీయ పాఠశాలను ప్రారంభించెను. ఇదియే 1877లో మహమ్మదీయన్ ఆంగ్లో-ఓరియంటల్ కళాశాలగా అభివృద్ధి చెందినది. అతని మరణమునకు తర్వాత ఈ కళాశాల ముస్లిం విశ్వవిద్యాలయముగా మారినది. ఇది ముస్లిం రాజకీయ నాయకులను మరియు మేధావులను తయారుచేయు కేంద్రముగా మారినది.

భారతదేశ ముస్లిముల మధ్య స్వతంత్ర భావాలను వ్యాప్తి చేయుటకు 1886లో సయ్యద్ అహ్మద్ ఖాన్ మహమదియన్ ఆంగ్లో-ఓరియంటల్ ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్స్‌ను ప్రారంభించెను. మత చట్టములను గుడ్డిగా అవలంభించుటను అతడు వ్యతిరేకించెను. మారుతున్న కాలానికి అనుగుణంగా వివేచనా భావనల కాంతిలో ఖురాన్‌లో పేర్కొనబడిన సిద్ధాంతములకు క్రొత్త నిర్వచనములు ఇవ్వబడవలెనని చెప్పెను. భారత ముస్లిం మతమును సరళీకృతము చేసి, నూతన సిద్ధాంతములకు, నిర్వచనములకు అనుకూలమైన మార్పులకు ప్రయత్నము చేసెను. ఈ ప్రయత్నములో సాంప్రదాయ వేదాంతవేత్తల నుండి ప్రతిఘటనను అతడు ఎదుర్కోవలసి వచ్చెను.

అహ్మదీయ ఉద్యమము - 1889 (Ahmadiya Movement)

1889లో మిర్జా గులాం అహ్మద్ (1835-1908) అనునతనిచే స్థాపించబడిన ఈ ఉద్యమము ఒక ప్రత్యేక ధోరణిని ఏర్పరచినది. ఖురాన్‌లో పేర్కొనబడిన అసలైన సిద్ధాంతములకు మరలవలెనని పేర్కొన్న అతడు, తననుతాను ప్రవక్త దూత (Messiah)గా ప్రకటించుకొని

11th_History_Telugu_Medium_Unit_19.indd 365 28-02-2023 14:40:16

చర్చను లేవనెత్తెను. అతని ప్రకటన మతమునకు వ్యతిరేకమైనది అని ముస్లిములు అభిప్రాయపడిరి. అయినను అనేకమంది అతని యొక్క సిద్ధాంతమును ఆదరించిరి. అతని యొక్క ముఖ్యమైన విధి ఆర్య సమాజము మరియు క్రైస్తవ మిషనరీలు ఇస్లాంకు వ్యతిరేకంగా చేసిన వాదనలను వ్యతిరేకించి ఇస్లాంను రక్షించుటయే అగును. సామాజిక నీతి నియమాలలో అహ్మదీయ ఉద్యమము, బహుభార్యత్వము, స్త్రీలను వేలం వేయుట వంటి సాంప్రదాయ విధానాలతో విడాకులకు సంబంధించిన శాస్త్రీయమైన విధులను పాటించెను.

దియోబంద్ ఉద్యమము -1866 (The Deoband Movement)

దియోబంద్ ఉద్యమము ముస్లిం ఉలేమాలచే ఒక పునరుజ్జీవన ఉద్యమముగా రెండు లక్ష్యముల కొరకు స్థాపించబడినది. మొదటిది ఖురాన్‌లోని శుద్ధమైన బోధనలను అందించుట, రెండవది హదిస్ సిద్ధాంతమును వ్యాప్తి చేయుట. ఈ ఉద్యమము శరణ్‌పూర్ జిల్లాలోని దియోబంద్ అను స్థలములో మహమ్మద్ ఖాసిం నానోటవి (1833–1877) మరియు రషిద్ అహమ్మద్ గంగోహి (1828–1905) అనువారిచే ముస్లిం సమాజము కొరకు మత నాయకులకు శిక్షణనిచ్చు ఉద్దేశముతో స్థాపించబడినది. అలీఘర్ ఉద్యమము యొక్క సిద్ధాంతములైన ఉన్నత విద్య ద్వారా ముస్లిముల సంక్షేమముపై దృష్టి పెట్టుట మరియు బ్రిటిష్ ప్రభుత్వమును ఆదరించుట మొదలగువాటికి వ్యతిరేకముగా ఇస్లాం సమాజములో మత పునరుజ్జీవనమును ఏర్పరచుటయే లక్ష్యముగా కలిగియుండెను. దియోబంద్‌లో తెలుపబడిన సూచనలు శాస్త్రీయ ఇస్లామిక్ సాంప్రదాయలకు కట్టుబడి ఉండుటయే అగును.

వలీ-అల్లా పాఠశాలకు చెందిన వేదాంత వేత్తలచే (theologians)1867లో దియోబంద్‌లో ఒక సెమినార్ ప్రారంభించబడినది. వారిలో చాలా ముఖ్యమైనవారు మహమ్మద్ ఖాసిం నానోటవి. క్రైస్తవ మిషనరీలు మరియు ఆర్య సమాజము చేసిన వాదనలకు ప్రతి వాదనలు చేయుటలో ఇతడు ముఖ్యపాత్ర పోషించిరి. ఈ సెమినార్ యొక్క అతి ముఖ్యమైన ఉద్దేశ్యము మధ్యతరగతికి చెందిన ముస్లిములకు మరియు వేదాంతవేత్తలకు మధ్య సంబంధమును ఏర్పరచుట, మత మరియు వేదాంత శాస్త్రమును అధ్యయనము చేయించుట. ఒక మత విశ్వవిద్యాలయముగా ఏర్పడిన దియోబంద్, ముస్లిం ఇండియాలో మాత్రమే కాకుండా, ముస్లిం ప్రపంచమునకే అధిక గౌరవమును కలిగిన సంస్థగా మారెను.

నద్వత్ అల్-ఉలేమా (Nadwat al-`ulama)

దియోబంద్ ఉద్యమము కంటే తక్కువ సాంప్రదాయకమైన మరియు ఆధునిక యుగము యొక్క డిమాండ్లకు ప్రతిస్పందించు నద్వత్ అల్-ఉలేమా ఉద్యమమును 1894 సం॥ లక్నోలో సిప్లి నుమాని అనే చరిత్రకారుడు మరియు మరికొందరు పండితులు ప్రారంభించిరి. ఆధునిక పాశ్చాత్య విద్య యొక్క ఆగమనాన్ని అనుసరించిన నాస్తిక విధానము, లౌకిక వాదము వంటి వాటిని ఎదుర్కొనుటకు తేలికగా మతమునకు వివరణ ఇచ్చుటను లక్ష్యముగా కలిగియుండెను.

ఫరంగి మహల్ (Farangi Mahal)

మూడవ ప్రసిద్ధి చెందిన సాంప్రదాయ ముస్లిం పాఠశాల లక్నోలో గల పాత ఫరంగి మహల్ అగును. ఫరంగి మహల్ సూఫీ మతాన్ని చెల్లుబాటు అయ్యే అనుభవముగా మరియు చెల్లుబాటు అయ్యే అధ్యయన రంగంగా అంగీకరించెను. మరొక సాంప్రదాయ ఉద్యమము అహల్-ఇ-హదిత్ లేదా ప్రవక్త యొక్క డిక్షా (ఆదేశాలు) అనుచరులు అగును.

19.4 పార్శీ సంస్కరణ ఉద్యమములు

పర్షియన్ మాతృభూమిలో హింసించబడుచున్న జొరాస్ట్రియన్లు 10వ శతాబ్దములో అధిక సంఖ్యలో భారతదేశము యొక్క పశ్చిమ తీర ప్రాంతములకు వలస పోయిరి. ఒక వాణిజ్య సమూహముగా వారు పలు శతాబ్దాలుగా వర్ధిల్లిరి. ఉద్యమాలకు దగ్గరి సంబంధము గల్గిన ఆ సమాజము 19వ శతాబ్దము యొక్క సంస్కరణ ఉద్యమ ప్రభావం నుండి తప్పించుకోలేదు.

1851లో ఆంగ్ల విద్యను అభ్యసించిన పార్శీల సమూహము "రహ్నుమై మదయాస్నన్ సభ" (మత సంస్కరణ సభ) అను సంస్థను పార్శీల సామాజిక పరిస్థితులను మెరుగుపరుచుటకు మరియు జొరాస్ట్రియన్ మతము యొక్క సహజమైన పరిశుద్ధతను పునరుద్ధరించుటకు రూపొందించబడినది. ఈ సంస్థ నౌరోజీ ఫర్డోన్‌జీ, దాదాబాయి నౌరోజీ, K. R. కామా మరియు S. S. బెంగలీ అనువారిని నాయకులుగా

11th_History_Telugu_Medium_Unit_19.indd 366 28-02-2023 14:40:16

కలిగియుండెను. సంస్కరణ భావాలను వ్యాప్తి చేయుటకు రస్త్-గోఫ్తర్ (సత్యమును చెప్పువాడు) అను వార్తాపత్రిక ప్రచురించబడినది. పార్శీల మత ఆచారాలు మరియు అలవాట్లు సంస్కరించబడినవి. పార్శీ మతమునకు పునర్ నిర్వచనము కూడా ఇవ్వబడినది. సామాజిక గోళములో పార్శీ స్త్రీల పరిస్థితులను మెరుగుపరచుటకు విద్యను అందించుట, పరదా విధానమును రద్దు చేయుట, వివాహ వయస్సును పెంచుట వంటి చర్యలు చేపట్టబడినవి. క్రమక్రమముగా పార్శీలు భారతీయ సమాజములోనే పాశ్చాత్యీకరించబడిన విభాగముగా మారిరి. జాతీయ ఉద్యమములోను, భారతదేశ పారిశ్రామికీకరణలోను వారు ముఖ్యపాత్ర పోషించిరి.

19.5 సిక్కు సంస్కరణ ఉద్యమములు

19వ శతాబ్దములో ఎగిసిన హేతువాదము మరియు ప్రగతిశీల భావనలు సిక్కులను కూడా స్పృశించినవి. 1873లో సింగ్ సభ ఉద్యమము రెండు ముఖ్య లక్ష్యములతో ఏర్పాటయినది. అవి: (i) ఆధునిక పాశ్చాత్య విద్యను సిక్కులకు కూడా అందించుట (ii) క్రైస్తవ మిషనరీల మతమార్పిడి కార్యకలాపములు, హిందూ పునరుజ్జీవనవాదుల కార్యకలాపములను ఎదుర్కొనుట. పంజాబు అంతటా ఖల్సా (Khalsa) పాఠశాలలు ప్రారంభించబడినవి. అకాలీ ఉద్యమము సింగ్ సభ ఉద్యమము యొక్క ఒక శాఖయే అగును. అకాలీ ఉద్యమము సిక్కు గురుద్వారాలను అవినీతిమయమైన ఉదాసి మహంత్‌లు అనబడు మత పూజారుల నియంత్రణ నుండి విముక్తి చేయుటను లక్ష్యముగా కలిగియుండెను. ప్రభుత్వము 1922లో సిక్కుల గురుద్వారా చట్టము (1925లో సవరించబడినది)ను రచించెను. దాని ప్రకారము సిక్కుల గురుద్వారాలు శిరోమణి గురుద్వారా ప్రబంధ కమిటీ (SGPC) అను సంస్థ యొక్క ఆధీనములోనికి వచ్చినది.

19.6 తమిళనాడులో సంస్కరణ ఉద్యమములు

మనము ఇంతకు మునుపే చూచినట్లు, ఉత్తర భారతదేశ సంస్కరణ ఉద్యమములు తమిళనాడు మీద తమ ప్రభావమును చూపించినది. బ్రహ్మ సమాజము మరియు ఆర్య సమాజము తమిళనాడులో తమ శాఖలను కలిగియుండినవి. కేశబ్ చంద్రసేన్ మద్రాసుకు వచ్చి ప్రసంగించిరి. కానీ, తమిళనాడు తనకే సొంతమైన సంస్కరణ ఉద్యమములను ఎదుర్కొనెను.

రామలింగ స్వామిగల్ (వళ్ళలార్) (1823-1874)

రామలింగ అడిగళ్ చిదంబరంనకు సమీపమున ఒక నిరాడంబరమైన కుటుంబములో జన్మించి, తన బాల్య జీవితమును చెన్నైలో గడిపెను. నియమిత విద్యను అభ్యసించకున్నను అతడు మంచి పాండిత్యమును ప్రదర్శించెను. శైవ తేవారం మరియు తిరువాచకం కీర్తనలతో ఉత్తేజితుడైన అతడు మనసును హత్తుకొనే పాటలను సొంతముగా స్వరపరచెను. అతని కాలములో శైవ మతము తిరువాడుతురై, ధర్మపురం, తిరుప్పనండాల్ వంటి శైవ మఠముల ఆధీనములో నుండెను. రామలింగ అడిగళ్ యొక్క గేయములు విప్లవాత్మక భావనలను వ్యక్తపరచెను. అతడు మత ద్వేషమును మరియు హేతువాదమును ఖండించెను. అతడు పొందిన ఆధ్యాత్మికత అనుభవములను తన పాటల ద్వారా వ్యక్తపరచెను. దీని వలన సాంప్రదాయ శైవ మతస్థులు ఆగ్రహమును వ్యక్తము చేసిరి. ఇతడు సత్యధర్మశాలను వడలూరులో స్థాపించి పేదవారికి ఆహారమును ఆదరించు కార్యక్రమమును ప్రారంభించెను. ముఖ్యముగా 1860లో కరువు మరియు అంటువ్యాధులు వ్యాపించినపుడు జాతి, మత భేదములేకుండా ఆహారమును అందించెను. తన అనుచరులను సంఘటితము చేయుటకుగాను సత్య జ్ఞాన సభ అను సంస్థను స్థాపించెను. అందువలన వ్యవస్థీకృత శైవ సంస్థలతో అతనికి సంఘర్షణలు ఏర్పడెను. అతని అనుచరులు అతని యొక్క పాటలను సంకలనం చేసి, "తిరువరుట్పా" అను పేరుతో 1867లో ప్రచురించిరి. ఈ పుస్తకము విడుదలైనప్పుడు వ్యతిరేకత ఉచ్ఛ స్థితిని చేరినది. శ్రీలంకకు చెందిన సాంప్రదాయ శైవ మతస్థులు, సాంఘిక సంస్కర్త అయిన ఆరుముగ నావలర్ యొక్క నాయకత్వములో



రామలింగ అడిగళ్

11th_History_Telugu_Medium_Unit_19.indd 367 28-02-2023 14:40:16

ఇది దైవనింద అని పేర్కొని ఇతనికి వ్యతిరేకముగా వ్యాసము వ్రాయు యుద్ధములో పాలుపంచుకొనిరి. చివరకు రామలింగ అడిగళ్ యొక్క పాత్ర గుర్తించబడినది. అతని యొక్క రచనలు విశ్వవ్యాప్త భావనలను ప్రేరేపించి, శైవ మతములోని వేర్వేరు తెగల అంతర్గత పోరాటాలను అణగద్రొక్కునట్లు చేసెను.

8CKYD

బౌద్ధమత పునరుజ్జీవనము మరియు అయోధిదాస్ పండితర్ (1845 - 1914)

గత పాఠ్యాంశములలో పేర్కొన్నట్లు బౌద్ధమతము తమిళనాడులో రెండువేల సంవత్సరపు ప్రారంభములోనే పూర్తిగా తొలగించబడినది. కానీ, 19వ శతాబ్దము యొక్క చివరలో బౌద్ధ మతము పునరుజ్జీవనము పొందనారంభించెను. సీవగ చింతామణి (1887), మణిమేగలై (1898) అను రెండు సాహిత్య గ్రంథాలు పూర్తిగా ముద్రించబడి విడుదలగుటకు కారణమైన అతిముఖ్యమైన వ్యక్తి అయోధిదాస్ పండితర్ (1845–1914) అగుదురు. ఒక స్వదేశీ డాక్టరుగా పనిచేసినను అతడు వేర్వేరు రంగములలో పాండిత్యమును కల్గియుండెను. ఇతడు దివ్యజ్ఞాన సమాజము (Theosophical Society) కు చెందిన కల్నల్ ఆల్కాట్ ప్రభావమునకు లోనయ్యెను. 1890లో ఆదిద్రావిడుల మధ్య ఒక ఉద్యమమును ప్రారంభించిన అతడు ఆది ద్రావిడులే అసలైన బౌద్ధులు అనియు, వేద బ్రాహ్మణిజమును వ్యతిరేకించినందువలన వారు అంటరానివారుగా మారినారు అని వాదించెను. తన అభిప్రాయములను నిరూపించుటకు శాస్త్రీయ తమిళ సాహిత్యములను మరియు ఇతర సాహిత్యములను పునరధ్యయనం చేసెను. ప్రజలు బౌద్ధమతమునకు మారుటను ప్రోత్సహించెను. ఉత్తర తమిళనాడులోని ప్రజలు మరియు కోలారు బంగారు గనులలో (KGF) పనిచేసిన కార్మికులు అనేక మంది ఇతని సిద్ధాంతములను అనుసరించిరి. ఈ సంస్థలో M. శింగారవేలన్ మరియు ప్రొఫెసర్ P. లక్ష్మీనరసు ముఖ్యపాత్ర పోషించిరి. అయోధిదాస్ పండితర్ 1908 నుండి "ఒరు పైసా తమిళన్" (తర్వాత 'తమిళన్'గా పేరు మారెను.) అను వారపత్రికను ప్రారంభించి, తన జీవితాంతము నడిపెను.



అయోధిదాస్ పండితర్

19.7 క్రైస్తవ మత ప్రచార సంస్థలు

ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ భారతీయుల మత విషయములో తటస్థ వైఖరిని కలిగియుండెను. దీనికి కారణము పోర్చుగీసువారి నిర్బంధ మత మార్పిడి ప్రయత్నములే, వారి పతనమునకు కారణమని వారు నమ్మిరి. దాని ఫలితంగా కంపెనీ తన ఆధీనములోని ప్రాంతములలో క్రైస్తవ మిషనరీలు ప్రవేశించుటను నిషేధించెను.

1793లో బాప్టిస్ట్‌లు అయిన విలియం కేరి మరియు జాన్‌థామస్ అను ఇద్దరు మత ప్రచార సంస్థలను (మిషనరీలను) స్థాపించాలనే ఉద్దేశముతో భారతదేశమునకు వచ్చిరి. మత ప్రచార కార్యకలాపములకు నిషేధము విధించబడినందువలన, వారు డానిష్ వారికి సొంతమైన కలకత్తాకు ఉత్తరమున గల సెరంపూరులో స్థిరపడిరి. కేరి, ఇద్దరు మత ప్రచారకులైన జోషువా మార్ష్‌మాన్ మరియు విలియం వార్డ్ అనువారితో కలిసి 1799లో సెరంపూరు మిషన్ అను సంస్థను స్థాపించెను.

సెరంపూర్ మత ప్రచారకులే మొట్టమొదటిసారిగా భారతదేశమునకు వచ్చిన సువార్తనందించు బాప్టిస్టులు (evangelical Baptist) అగుదురు. వీరి తర్వాత వేర్వేరు ప్రొటెస్టంట్ విభాగములకు చెందిన మత ప్రచారకులు భారతదేశమునకు వచ్చిరి. సెరంపూర్ మత ప్రచారకుల రాకకు కొన్ని శతాబ్దములకు ముందుగానే అనేక క్రైస్తవ మత ప్రచార సంస్థలు పోర్చుగీసుకు చెందిన గోవాలోను, మలబారు తీర ప్రాంతములోను మరియు కోరమండల్ తీర ప్రాంతములోను ఉండినవి. మత మార్పిడి చేయబడిన వారి సంఖ్య తక్కువగానే ఉండినది. అధిక సంఖ్యలో మత మార్పిడిలు 19వ శతాబ్దములో ప్రారంభమయ్యెను.

మత ప్రచార సంస్థలు సాంఘికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన ప్రజల కొరకు పాఠశాలలను స్థాపించినవి. ప్రభుత్వములో వారిని ఉద్యోగస్తులుగా నియమించుట మూలముగా వారి యొక్క ఆర్థిక స్థితిని మెరుగుపరుచుటకు ప్రయత్నించెను. ప్రజా రహదారులను ఉపయోగించుట, వెనుకబడిన వర్గాల స్త్రీలు పై దుస్తులు ధరించుట వంటి "పౌర హక్కులు" కొరకు మత ప్రచార సంస్థలు పోరాడినవి.

11th_History_Telugu_Medium_Unit_19.indd 368 28-02-2023 14:40:16

అనాథ పిల్లలకు మరియు నిరాశ్రయులైన వితంతువులకు తమ మిషన్లలో ఆశ్రయమును ఇచ్చి, తమ బోర్డింగ్ పాఠశాలలలో వారికి విద్యను అందించిరి. 19వ శతాబ్దములో చాలా సాధారణముగా ఏర్పడిన కరువు పరిస్థితులలో క్రైస్తవ మిషనరీలు నివారణ చర్యలు చేపట్టినవి. ఆశ్రయము మరియు సహాయమును అందించునపుడు ప్రజలను మతమార్పిడి చేయు అవకాశము వారికి లభించినది. కరువు కాలంలో, ముఖ్యముగా 19వ శతాబ్దము యొక్క చివరి భాగములో తిరునల్వేలి జిల్లాలో అనేక గ్రామములు క్రైస్తవ మతమును స్వీకరించాయి. ఇదే పరిస్థితిలో ఆంధ్రాలో మాలలు మరియు మాదిగలు అధిక సంఖ్యలో క్రైస్తవములోనికి మారిరి.

కంపెనీ ప్రభుత్వము భారతీయులకు ఆధునిక విద్యను అందించుటకు స్వల్ప ప్రయత్నము మాత్రమే చేసెను. చాలాకాలం వరకు, స్థానిక ప్రజలకు, ముఖ్యముగా గ్రామములో నివసించు హక్కులు నిరాకరించబడిన పేద ప్రజలకు విద్యను అందించు బాధ్యతను క్రైస్తవ మిషనరీలే ఇష్టపూర్వకంగానే చేపట్టినవి. వైద్యశాలలను మరియు ఔషధాలయములను క్రైస్తవ మిషనరీలు ఏర్పాటు చేయుట ముఖ్యముగా గుర్తించదగినది అగును.

19.8 సంస్కరణ ఉద్యమముల ప్రాముఖ్యత

సమాజములోసనాతన(సాంప్రదాయ)వర్గమునకు చెందినవారిచే, సాంఘిక మరియు మత సంస్కరణల యొక్క విజ్ఞాన మరియు సైద్ధాంతిక దాడులను అంగీకరించుటకు వీలు కాలేదు. దీని ఫలితముగా సంఘసంస్కర్తలు అధికార దుర్వినియోగానికి గురయ్యిరి, పీడింపబడిరి, ఫత్వా జారీ చేయబడిరి. ప్రత్యర్థులచే హత్యా యత్నములకు కూడా గురయ్యిరి. అయినను, వ్యతిరేకత ఉన్నప్పటికీ ఈ ఉద్యమములు భయము వలన అణిగియున్న వ్యక్తుల స్వేచ్ఛ కొరకు సహకారమును అందించినవి. మత గ్రంథములను ప్రాంతీయ భాషల్లో అనువాదము చేయుట, మత గ్రంథములలో పేర్కొనబడిన అభిప్రాయములకు వివరణ ఇచ్చు హక్కు, ఆచారములను సరళీకరణము చేయుట అనునవి ఆరాధనను (worship) వ్యక్తిగత అనుభవముగా మార్చినవి. కారణము మరియు ఆలోచనను ప్రోత్సహించిన మానవ మేధస్సుకు సంస్కర్తలు ముఖ్యత్వమును ఇచ్చిరి. మత ఆచారములో నున్న అవినీతిని తొలగించి, తమ మతము మరియు సమాజము వెనుకబడినవి మరియు నాసిరకమైనవి అనే అధికారిక నిందను సమర్థంగా ఎదుర్కొనుటకు తమ అనుచరులకు సంఘసంస్కర్తలు సహాయపడిరి. పెరుగుతున్న మధ్యతరగతి ప్రజలు పాతుకుపోవడానికి కావలసిన సాంస్కృతిక మూలాలను ఈ ఉద్యమములు అందించినవి.

సారాంశము

- బ్రహ్మ సమాజములో రాజా రామ్మోహన్ రాయ్ మరియు కేశబ్ చంద్రసేన్‌ల పాత్ర చర్చించబడినది.
- దయానంద సరస్వతిచే స్థాపించబడిన ఆర్యసమాజము మరియు వివేకానందుడు స్థాపించిన రామకృష్ణ మిషన్ గురించి చర్చింపబడెను.
- అలీఘర్ ఉద్యమము, అహ్మదీయ ఉద్యమము, దియోబంద్ ఉద్యమములు ముస్లిం సమాజములో తీసుకువచ్చిన సంస్కరణలు వివరించబడినవి.
- సిక్కు, పార్శీ, ప్రార్థనా సమాజముల సంస్కరణలు వివరించబడినవి.
- జ్యోతిబా పూలే, పండిత రమాబాయి, శ్రీ నారాయణ గురు, తమిళనాడులో రామలింగ అడిగళ్, అయోధిదాస్ పండితర్ మొదలగువారు తీసుకువచ్చిన సంస్కరణలు వివరించబడినవి.
- క్రైస్తవ మిషనరీల సేవలు విశ్లేషించబడినవి.

మూల్యాంకనము

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము

1. భారతదేశములో సంస్కరణ భావనలు ఉద్భవించిన మొదటి మాగాణము _____ .

   అ) పంజాబు ఆ) బెంగాలు

   ఇ) బొంబాయి ఈ) మద్రాసు

2. భారతదేశము యొక్క "పునరుజ్జీవన పిత" _____

   అ) స్వామి వివేకానంద

   ఆ) దయానంద సరస్వతి

   ఇ) రాజా రామ్మోహన్ రాయ్

   ఈ) ఆత్మారాం పాండురంగ

11th_History_Telugu_Medium_Unit_19.indd 369 28-02-2023 14:40:16

3. జాతీయ సాంఘిక సమావేశము (National Social Conference) _____ అనునతని ప్రయత్నము వలన ఏర్పాటు చేయబడినది.
   అ) M. G. రానడే
   ఆ) దేవేంద్రనాథ్ ఠాగూర్
   ఇ) కేశబ్ చంద్రసేన్
   ఈ) రామకృష్ణ పరమహంస

4. "వేదములకు తిరిగి వెళ్ళండి" అను నినాదము చేసినవారు _____
   అ) రాజా రామ్‌మోహన్ రాయ్
   ఆ) దయానంద సరస్వతి
   ఇ) వివేకానంద
   ఈ) రామకృష్ణ పరమహంస

5. కథలు మరియు ప్రశంసనీయమైన ఉపమానాల ద్వారా తన అభిప్రాయాలను వివరించినవారు _____
   అ) రామకృష్ణ పరమహంస
   ఆ) దేవేంద్రనాథ్ ఠాగూర్
   ఇ) వివేకానంద
   ఈ) జ్యోతిబా పూలే

6. "ఒరు పైసా తమిళన్" అను వారపత్రికను నడిపినవారు _____
   అ) స్వామి వివేకానంద
   ఆ) దయానంద సరస్వతి
   ఇ) రామలింగ అడిగళ్
   ఈ) అయోధిదాస్ పండితర్

7. దివ్యజ్ఞాన సమాజము _____ లో స్థాపించబడినది.
   అ) భారతదేశము
   ఆ) అమెరికా సంయుక్త రాష్ట్రాలు
   ఇ) ఫ్రాన్సు
   ఈ) ఇంగ్లాండు

8. తమిళనాడులో బ్రహ్మ సమాజము యొక్క అనుచరుడు _____
   అ) రామలింగ అడిగళ్
   ఆ) కాశీ విశ్వనాథ మొదలియార్
   ఇ) అయోధిదాస్ పండితర్
   ఈ) పండిత రమాబాయి

9. పాశ్చాత్య విజ్ఞానమును పరిచయము చేయుటకు సయ్యద్ అహ్మద్ ఖాన్ స్థాపించిన సంస్థ _____
   అ) సత్యశోధక్ సమాజ్
   ఆ) సింగ్ సభ ఉద్యమము
   ఇ) విజ్ఞాన సంస్థ
   ఈ) దివ్యజ్ఞాన సమాజము

10. ముస్లిం సమాజము యొక్క మత పునరుజ్జీవనము లక్ష్యముగా కలిగిన ఉద్యమము _____
   అ) దియోబంద్ ఉద్యమము
   ఆ) అహ్మదీయ ఉద్యమము
   ఇ) అలీఘర్ ఉద్యమము
   ఈ) వహాబి ఉద్యమము

11. సరియైన కథనమును ఎన్నుకొనుము.
   అ) డా. ఆత్మారామ్ పాండురంగ శుద్ధి ఉద్యమమును స్థాపించెను.
   ఆ) సత్య ధర్మశాల రామలింగ అడిగళ్‌చే స్థాపించబడినది.
   ఇ) రామకృష్ణ సమాజమును స్థాపించినవారు రామకృష్ణ పరమహంస
   ఈ) అహ్మదీయులు ప్రార్థన చేయుటకు ఒకే మసీదును కలిగియుండిరి.

12. కథనము **(A)** :సయ్యద్ అహ్మద్ ఖాన్ అలీఘర్‌లో స్థాపించిన నవీన పాఠశాల, తర్వాత మహ్మదీయ ఆంగ్లో ఓరియంటల్ కళాశాలగా అభివృద్ధి చెందినది.
   కారణము **(R)**: ముస్లిములు ఆంగ్ల విద్యను అభ్యసించవలెనని అతడు ఆశపడెను.
   అ) కథనము సరియైనది; కారణము కథనమును వివరించుచున్నది.
   ఆ) కథనము తప్పు, కారణము సరి.
   ఇ) కథనము మరియు కారణము రెండును తప్పు.
   ఈ) కథనము సరియైనది; కారణము కథనమును వివరించుట లేదు.

13. జతపరుచుము

అ) ఆంగ్ల మిషనరీలు	–	1) ఉదయపు నక్షత్రము
ఆ) పార్శీ వార్తాపత్రిక	–	2) విలియం కార్వే & జాన్ థామస్

11th_History_Telugu_Medium_Unit_19.indd 370 28-02-2023 14:40:16

ఇ) దియోబంద్ ఉద్యమము – 3) రస్తా – గోప్తర్

ఈ) వివేకానంద – 4) మహమ్మద్ ఖాసిం ననోటవీ

అ) 3,2,1,4 ఆ) 1,2,3,4

ఇ) 2,3,4,1 ఈ) 2,1,4,3

II. క్లుప్తంగా జవాబులు వ్రాయుము.

1. సాంఘిక సంస్కరణలలో రాజా రామ్‌మోహన్ రాయ్ యొక్క పాత్రను తెలుపుము.
2. సామాజిక న్యాయమునకు జ్యోతిబా పూలే చేసిన సేవ ఏమి?
3. శుద్ధి ఉద్యమము ఒక పునరుజ్జీవన ఉద్యమముగా ఎందుకు పిలువబడినది?
4. "శ్రీ నారాయణ గురు ధర్మపరిపాలన యోగము" (SNDP) యొక్క పాత్రను తెలుపుము.
5. రామలింగ అడిగళ్ గురించి నీకేమి తెలియును?

III. సంక్షిప్తముగా జవాబులు వ్రాయుము.

1. M.G. రానడే
2. స్వామి వివేకానంద
3. అహ్మదీయ ఉద్యమము
4. సింగ్ సభ ఉద్యమము

IV. వివరముగా జవాబులు వ్రాయుము.

1. భారతదేశములో క్రైస్తవ మిషనరీలు చేసిన సేవలను గురించి వివరించుము.
2. తమిళనాడులోని సాంఘిక సంస్కరణ ఉద్యమములను వివరించుము.

కృత్యము

1. అడయార్‌లోని దివ్యజ్ఞాన సమాజము యొక్క ప్రస్తుత కార్యకలాపముల గురించి సమాచారమును సేకరించుము.
2. స్వామి వివేకానంద యొక్క చికాగో ఉపన్యాసములోని సారాంశమును గురించి ఒక వ్యాసము తయారుచేయుము.

నియోజనాలు

1. రామకృష్ణ మిషన్ ఏర్పాటు చేసిన సంస్థలకు వెళ్ళి, సమాజమునకు అవి చేయుచున్న సేవలను గురించి ఒక నివేదికను తయారుచేయుము.
2. వేర్వేరు సంఘ సంస్కర్తలు, వారు స్థాపించిన సంస్థలకు సంబంధించిన ఫోటోలను సేకరించి ఒక ఆల్బమ్ తయారుచేయుము.

పరిశీలనా గ్రంథాలు

1. Anthony Giddens, *The Consequences of Modernity*, Stanford University Press, 1990
2. D.P. Chattopadhyaya, *History of Science, Philosophy and Culture in Indian Civilization*, Vol. III, Pearson Longman, 2008.
3. A.L. Basham, *A Cultural History of India*, OUP, 1975.
4. C.B. Firth, *Church History in India*, 1960.
5. Meghnad Desai, *The Rediscovery of India*, Allen Lane (Penguin), 2009.
6. Sumit Sarkar and Tanika Sarkar, *Women and Social Reform in Modern India: A Reader*, Indiana University Press, 2008.

A-Z పదకోశము

vicious circle	continuing unpleasant situation	నిరవధిక సమస్య
erudite	scholarly	పాండిత్యము గల
decry	denounce openly	నిరసన గళం వినిపించుట
iconoclast	a critic of image worship	విగ్రహారాధనను వ్యతిరేకించువారు
skepticism	disbelief	అపనమ్మకము
agnosticism	one who is indifferent to religion or existence of god	నాస్తికత్వము
polemics	a strong verbal or written attack on someone or something	సంవాదము
fatwa	a ruling by a recognized authority according to Islamic law	ఇస్లామిక్ చట్టముల ఆధారముగా ఇచ్చే తీర్పు

11th_History_Telugu_Medium_Unit_19.indd 371 28-02-2023 14:40:17

కాలమాన పట్టిక

1 ప్రమాణము = 10 సంవత్సరాలు

భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సంఘటనలు (1500 - 1900)



11th_History_Timeline_Telugu_Medium.indd 372 28-02-2023 14:40:24



11th_History_Timeline_Telugu_Medium.indd 373 28-02-2023 14:40:24



11th_History_Timeline_Telugu_Medium.indd 374 28-02-2023 14:40:24



11th_History_Timeline_Telugu_Medium.indd 375 28-02-2023 14:40:24

పదకోశము

accountable	బాధ్యత
acculturation	సంస్కృతీకరణ
accumulated	సమీకరించిన
acrimonious	పరుషమైన / చేదైన
adduced	సాక్ష్యాధారం
adversary	శత్రువు
adzes	బాడిస (కొయ్య చేతిపిడి కల్గిన పొడవాటి ఉలి)
agate	విలువైన రాయి
agnosticism	నాస్తికవాది
allegiance	నమ్మకము
amalgamate	విలీనం
anathema	ద్వేషపూరితం
anointment	పట్టాభిషేకం
antithetical	వైరుధ్యం
ascribed	ఆపాదించు (చెందిన)
bard	కవీశ్వరుడు; వాగ్గేయకారుడు
belittle	అవమానించుట
belligerent policy	యుద్ధాభిలాష
bhikshu	బౌద్ధ సన్యాసి
booty	యుద్ధంలో దోచుకున్న సంపద
breach	నిర్లక్ష్యం చేయుట
bustling	ఉత్కంఠ పరిస్థితి
carnelian	ఆభరణాల్లో ఉంచెడి ఎరుపురంగు రాయి
ceded	విడిచిపెట్టిన
chauvinism	సంకుచిత జాతీయ భావన
circa	దాదాపు / సుమారు
cockade	హోదాను తెలియజేయు టోపీపై ఉండే రిబ్బన్ కుచ్చు
coercion	నిర్బంధం
coffer	ఖజానా
collision	పోరాటం
commemoration	ఉత్సవం
conciliatory	రాజీ ధోరణి
conglomerated	మిశ్రమ శిల
connotation	భావము; అర్థము
consensus	ఏకాభిప్రాయం
conspiracy	సమిష్టి కుట్ర

contemplating	ఆలోచించుట
contemptible	అసహ్యకరమైన
contingent	సైనిక పటాలం
corroborate	నిర్ధారించు
cupolas	గుమ్మటం (గోపుర శిఖరం)
daunting	నిరుత్సాహపరచు
decry	ఖండించుట
devastated	నాశనం చెందుట
devoured	ధ్వంసం చేయుట; దిగమింగుట
dissension	అభిప్రాయ భేదాలు
doab	రెండు నదులకు మధ్యనున్న సారవంతమైన భూభాగం; అంతర్వేది
draconian	క్రూరమైన
ecclesiastical head	క్రైస్తవ చర్చి అధిపతి
ecstatic	తాదాత్మ్యం; పరమానందం
edifice	భవంతి
elude	తప్పించుకొనుట
emanating	ఉదయించు; పుట్టుట
embellished	తీర్చిదిద్దుట; సొబగులద్దుట
empathetic	ఇతరుల అభిప్రాయాన్ని గౌరవించుట
endorsement	అంగీకారం
ensued	తర్వాత రూపొందిన
epithet	బిరుదు; సార్థక నామం
eponymous	స్మారకార్థం
esoteric	వాస్తవ జ్ఞానులకు
espousing	ఆదరణ; మద్ధతు
evasiveness	నిర్లక్ష్యం చేయుట
exalted	ఉన్నతమైన
exorbitant	అత్యధికం
extoll	ప్రశంసించు; కీర్తించు
exuberance	అతిశయం; విజృంభణ
erudite	పాండిత్యం కల్గిన
facade	ముఖద్వారం
farrier	గుర్రాలకు లాడము కట్టువారు
fatwa	ఇస్లాం చట్టాల ఆధారంగా ఇచ్చెడి తీర్పు
feudatories	సామంత ప్రభువులు
flintlock	రాతిగుళ్ళ తుపాకీ
forsaking	విడచిపెట్టినందుకు
frugality	పొదుపుగా

11th_History_Telugu_Medium_Glossary.indd 376 28-02-2023 13:45:29

garrison	దుర్గం, రక్షణదండు
gazelle	ఒకజాతి జింక; మృగాక్షి
genealogy	వంశవృక్షం
goblet	గిన్నె; లోతైన పాత్ర
hagiographical	పురాణకర్త; పుణ్యపురుషుల చరిత్ర కర్త
hegemony	ఆధిపత్యం
heretics	సంప్రదాయ వ్యతిరేకం
heterodox	నాస్తికవాదం
hewn	మలిచిన
homogeneity	సజాతి ధర్మం
iconoclast	విగ్రహారాధన వ్యతిరేకి
immolate	అగ్నిలో దహించు
impregnable	దుర్భేద్యమైన
incessant	అవిరామంగా
inciting	ప్రోద్బలం
incursion	చొరబాటు
ingenuity	సూక్ష్మబుద్ధి
ingots	కరిగించిన ఇనుపు కడ్డీ
inpursuance	ఆచరణకు అనుగుణంగా
insignia	అధికార చిహ్నం
insurrection	కలహము
interregnum	మధ్యంతర కాలం
intrigue	కుట్ర
intuitive	అవలీలగా గ్రహించుట; అంతర్భావన
investiture	పట్టాభిషేక ఉత్సవం
invincibility	అజేయమైన
irked	ఇబ్బందులకు గురియగుట
Jasper	పసుపు, ఎరుపు మరియు గోధుమ రంగు కల్గిన శిల
lacqueware	కొయ్యతో చేసిన ఆభరణం
legume	చిక్కుడు జాతి మొక్కలు
lentil	పప్పుదినుసులు
levant	తూర్పు మధ్యదరాప్రాంతం
lexicographer	నిఘంటుకర్త
lineage	వంశము
metamorphosis	రూపాంతరం
magnum opus	కళాఖండం
manoeuvring	కుటిల పన్నాగం; కుట్ర
mercantile	వాణిజ్యానికి చెందిన

moat	కందకం
mundane issue	నిజ్యజీవిత సమస్య
munificence	దాతృత్వం; ఔదార్యం
negate	నిషేధించు; నిరాకరించు
Nilgai	చిన్న కొమ్ములు కల్గిన జింక
nomenclature	నామకరణ పద్ధతి
numismatic	నాణెముల అధ్యయనశాస్త్రం
oblation	కానుక; మొక్కుబడి చెల్లింపు
obnoxious	కోపాన్ని రగిలించు
paramount	పోలిక చేయలేని; అత్యంత శ్రేష్ఠమైన
parleys	చర్చలు జరుపుట
patronise	ఆదరణ
pedagogy	బోధనాకళ
perpetual	శాశ్వతమైన
pervade	వ్యాపించుట
pervasiveness	సర్వవ్యాప్తి
pillage	ధ్వంసం చేయుట
polemics	వాదప్రతివాదాలు
political turmoil	రాజకీయ అశాంతి
preceptor	గురువు/ఉపాధ్యాయుడు
preeminent	ప్రఖ్యాతి చెందిన
pre-empt	నివారించుట
primogeniture	జ్యేష్ఠపుత్రునికి వారసత్వం
proliferated	బహుళైక వృద్ధి
proselytizing	మతమార్పిడి ప్రయత్నం
protagonist	ప్రచారకుడు
protracted	సుదీర్ఘమైన
punitive	శిక్షింపబడు
quartz	పలు రంగుల్లో లభ్యమగు అల్ప విలువ కల్గిన రాయి
quinquennial	ఐదు సంవత్సరాలకు ఒకసారి
ravage	విధ్వంసం
ransack	కొల్లగొట్టుట
ravage	నాశనం చేయుట
reckon	అంచనా
refrain	నిరోధించుట
reeler	సాలెవారు; చట్రంలో నూలు వడికేవారు
relentless	రాజీపడని
revamped	పునర్నిర్మాణం చేయబడిన

11th_History_Telugu_Medium_Glossary.indd 377 28-02-2023 13:45:29

scalpel	చాకు (శస్త్ర వైద్యుని కత్తి)
scepticism	అపనమ్మకం
schism	విభేదం
scuffle	పోట్లాట; జగడం
shipwright	ఓడల నిర్మాణకర్త
shun	విడచిపెట్టు
skepticism	సంశయం; సందేహం
slain	హతమగుట
smother	అణచివేయడం
solidarity	ఐక్యత
spouted vessel	పొడవాటి మూతి కల్గిన పాత్ర
squabble	రగడ; ఘర్షణ
stranded	చిక్కుకొన్న

stratified	వర్గీకృత నిర్మాణం
sublimate	పునీతం కావించు
syncretism	సాంస్కృతిక పరివర్తనం
traitorous	నమ్మకద్రోహం
treacherous	ద్రోహం; మోసం
truncated	అల్పసంఖ్యలోని
vanquished	జయింపబడిన
venerated	పూజ్యనీయమైన
vicious circle	విషవలయం; అపరిష్కృత సమస్య
volley	ఏకకాలంలో ఫిరంగి గుళ్ళను విసరుట
vouch	రూఢిపరచుట; ధృవీకరించుట

ప్రామాణికా నిదర్శనాలు (Illustration Credits)

State Department of Archaeology, Tamilnadu
Chennai Museum
Archaeology Survey of India
Tamil Virtual Academy
Tamil University, Thanjavur
Kerala Council for Historical Research
British Museum
British Library
Ulaga Tamil Sangam, Conference Magazines
http://www.tamilnadutourism.org
en.wikipedia.org
commons.wikimedia.org
www.wikiwand.com
harappa.com
whc.unesco.org
www.frontline.in
https://colnect.com/en
breedingback.blogspot.in
https://www.flickr.com
www.paleophilatelie.eu/description/stamps/nepal_2015.html
https://www.thehistoryhub.com/mehrgarh-facts-pictures.htm
pinterest.com
www.tes.com
http: heidicon.ub.uni-heidelberg.de
http://paadunar.blogspot.in
padmad.org
www.talkativeman.com
www.cngcoins.com
www.thefamouspeople.com
www.quora.com
www.numisbids.com
Coinindia.com
www.numismall.com
http.historicalleys.blogspot.in
immersedimmersed.blogspot.in
Department of State Archaeology, Tamilnadu
www.wikipedia.org
https://commons.wikimedia.org
https://wikitech.wikimedia.org
Google Art Project
metmuseum
Prince_of_Wales_museum
www. himalayanacademy.com
www.historydiscussion.net
Rod Hudson UK
Prof. y.subbarayalu
Prof. R.G. Bednarik
V.N. Misra
Dorian Fuller
Dr.K.Rajan, Prof & head Department of Archaelogy, Pondichery University
K.T.Gandhirajan
K.Sasikala
R.K Lakshimi
Dr.P.J.Cherian and Kerala Council for Historical Research
M. Kenoyer et al. (1983), ‹An Upper Palaeolithic Shrine in India›, Antiquity

11th_History_Telugu_Medium_Glossary.indd 378 28-02-2023 13:45:29

Higher Secondary – Class XI – History
TELUGU MEDIUM
List of Reviewers & Translators

Academic Coordinator

Dr. M.Ethirajulu,
Senior Lecturer,
SCERT,
Chennai-6.

Reviewers

K. Ravindranath Reddy,
P.G.Asst.,
R.V.G.B.H.S.School, Hosur,
Krishnagiri Dist.

R. Murali,
B.T.Asst.,
G.H.School, Onnalavadi,
Krishnagiri Dist.

K.V. Rangasami,
B.T.Asst.,
G.H.S.School, Mullainagar,
Hosur, Krishnagiri Dist.

M. Sukanya,
B.T.Asst.,
G.B.H.S.School, Perambakkam,
Tiruvallur Dist.

V. Iyappa,
S.G.Asst.,
P.U.P.School, Medumuthukota,
Thally Block, Krishnagiri Dist.

Translators

V. Krishnaiah,
P.G.Asst.,
G.H.S.School, Podaturpet,
Thiruvallur Dist.

Kanchi Geetha,
P.G.Asst.,
Dr.R.K.G.B.H.S.School, Tiruttani,
Thiruvallur Dist.

P. Devarajulu,
P.G.Asst.,
G.H.S.School, Athimanjeripet,
Thiruvallur Dist.

D. Jayaprakash,
P.G.Asst.,
G.H.S.School, Pallipattu,
Thiruvallur Dist.

Y. Venkatesappa,
B.T.Asst.,
G.H.School, Mudugurukki,
Krishnagiri Dist.

M. Sivasankar,
B.T.Asst.,
G.H.S, Bommathathanoor,
Krishnagiri Dist.

N. Chandrappa,
B.T.Asst.,
G.H.S.S, Machinayakanapalli,
Krishnagiri Dist.

G. Jayapal,
B.T.Asst.,
G.H.School, Keechalam,
Thiruvallur Dist.

M. Chandru,
B.T.Asst.,
G.H.S.School, Thally,
Krishnagiri Dist.

C. Sivappa,
B.T.Asst.,
G.H.S.School, Perandapalli,
Krishnagiri Dist.

C. Jayapal,
B.T.Asst.,
G.H.S, Dasarapalli Dhinna,
Krishnagiri Dist.

M. Kalavathi,
B.T.Asst.,
G.H.School, Athimugam,
Krishnagiri Dist.

Proof work

P. Thulasiram,
B.T.Asst.,
Presidency Girl's H.S.School,
Egmore, Chennai - 8.

D. Nagalakshmi,
S.G.Asst.,
Chennai Middle School,
V.K.Pillai St., Choolai,
Chennai- 112.

EMIS Technology Team

R.M. Satheesh
State Coordinator Technical,
TN EMIS, Samagra Shiksha.

K.P. Sathya Narayana
IT Consultant,
TN EMIS, Samagra Shikaha

R. Arun Maruthi Selvan
Technical Project Consultant,
TN EMIS, Samagra Shiksha

Layout

S. Ashok Kumar
Pechimuthu
Adaikalam Stephen
Prasanth

Artist

K.T. Gandhi Rajan
S.V.Gokula Krishnan
Deepak Raj

Wrapper Design

Kathir Arumugam

In-House QC

B. Yogesh
Rajesh Thangappan

Co-ordinator

Ramesh Munisamy

This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.

Printed by offset at:

11th_History_Telugu_Medium_Glossary.indd 379 28-02-2023 13:45:29

NOTE

11th_History_Telugu_Medium_Glossary.indd 380 28-02-2023 13:45:29